# C.S.RAO NAVALALU – VASTHU VIVECHANA

A Thesis submitted to the University of Hyderabad in partial fulfillment of the degree of

Doctor of Philosophy
*in*
Telugu

*by*

**Rajaboyina Srinivasa Rao**
**(Reg No. 12HTPH11)**

Department of Telugu
School of Humanities
University of Hyderabad
Hyderabad- 500046
June- 2017

# సి.యస్. రావు నవలలు – వస్తు వివేచన

పిహెచ్. డి పట్టం కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన

సిద్ధాంత గ్రంథం


పరిశోధన

రాజబోయిన శ్రీనివాసరావు

(Reg. No. 12HTPH11)

పర్యవేక్షణ

ఆచార్య ఎస్. శరత్‌జ్యోత్స్నరాణి

తెలుగుశాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు – 500046



జూన్ – 2017

# DECLARATION

I, Rajaboyina SrinivasaRao here by declare that Thesis entitled C.S.Rao Navalalu-VasthuVivechana submitted by me under the guidence and Supervision of Prof.S.Sarat JyothsnaRani is a bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I do here by agree that this can be deposited in Shodganga/ Inflibnet.

Date Name of the Student Signature

Regd.No.12HTPH11

# CERTIFICATE

This to certify that entitled **C.S.Rao Navalalu-Vasthu Vivechana** submitted by mr.R.Srinivasarao bearing Regd.No.12HTPH11 in partial fulfillment of the requirements for the award of Doctor of Philosophy in the school of humanities is bonafide work carried out by him under my Supervision and guidance.

this thesies free from plagiarism and has been submited previ ously in part or in full to this or any other University or Institution for the award of any degree or diploma.

Parts of thesis have been:

**A. Published in the foiiowing publication:**

1.SahitiSamalochanam(ISBN No.978-81-922335-8-1),1chapter, P.no.103-108,Edited by kalavakunta Eswarababu,dr.k.lakshman.

2.Lekhana sahitya parisodaka vyasalu(ISBNno.978-81-920991-32), 1st chapter,page no.113-117,Edited by.Dr.Putla Hemalatha.

**B. Presented in the following Conference/Seminar.**

1. SwathantryanantaramTelugu NavalaSahityam-samajikaSpruha (NationalSeminar)3rd Chapter,23,24,dec2014.Sidhardda Mahila College, Vijayawada,C.S.Rao Navalalu-SamajikaChitrana.

2.AntarjalamloTeluguSahityam(National)PottiSriramuluTelugu University, Rajamandry,A.P.11.Jan,2017,Antarjalamlo C.S.Rao Navala Sahityam Pariselana.

Futher,the student has passed the following coures to wards fulfillment of course work requirement for Ph.D programme as detailed below.

| | **Course code** | **Name** | **credits** | **pass** |
|---|---|---|---|---|
| 1. | HT 700 | Reseach Methodology | 4.00 | pass |
| 2. | HT 701 | History of Telugu Research | 4.00 | pass |
| 3. | HT 702 | Society and literature | 4.00 | pass |
| 4. | HT 703 | Studies in specialized Area | 4.00 | pass |

ResearchSupervisor Head Dean

# కృతజ్ఞతలు

సి.యస్.రావు నవలలు–వస్తువివేచన పి.హెచ్.డి పరిశోధన చేయడానికి అవకాశం కల్పించిన హైదరాబాదు విశ్వవిద్యాలయం....

తెలుగుశాఖలో పరిశోధకునిగా అడుగుపెట్టినప్పటి నుండి సామాజిక స్పృహకల్గిన నవలలపై పరిశోధన చేయాలనే కోరిక రేకెత్తించి నా ఆలోచనలు చూసి "సి.యస్.రావు నవలలు – వస్తువివేచన" అనే అంశం మీద పరిశోధన చేయమని నా కోరికను బలపరచి ప్రోత్సహించడంతోపాటుగా అమ్మలా ఆదరించి,నాకు పర్యవేక్షక భారాన్ని వహించిన ఆనాటి తెలుగుశాఖాధ్యక్షులు,బిడ్డభవిష్యత్తు అమ్మచేతిలోనే, అమ్మచేతల్లోనే ఉంటుందని వారుప్రేమగా దగ్గరకు తీసుకున్న,కోపగించినా ఇవన్నీ కూడా బిడ్డ క్షేమం కోసమే చేసినట్లుగా నన్ను బిడ్డగా ఆదరించి, ఆశీర్వదించి నా పరిశోధన పూర్తిచేసుకోవడానికి అవకాశం కల్పించి,పరిశోధనాంశాన్ని సూచించడం దగ్గరనుండి సిద్ధాంతగ్రంథం పూర్తయ్యేవరకు పరిశోధనా విధానంలో అమూల్యమైన సలహాలను అందిస్తూ, తమ విలువైన కాలాన్ని వెచ్చించి వాత్సల్యంతో నన్ను కార్యోన్ముఖుణ్ణి కావించిన గురువర్యులు,నా జీవితానికి ఒక మార్గనిర్దేశాన్ని సూచించిన గురువులాంటి మా అమ్మ.....ప్రముఖరచయిత్రి,జ్యోత్స్నాకళాపీఠం స్థాపకురాలు... ఆచార్య యస్.శరత్‌జ్యోత్స్నారాణి గారి పాదపద్మాలకు నమస్కరిస్తూ.....

తెలుగుశాఖ ప్రస్తుత అధ్యక్షులు ఆచార్య తుమ్మలరామకృష్ణ గారికి, తెలుగుశాఖ అధ్యాపకులు ఆచార్య జి.అరుణకుమారిగారికి,ఆచార్య రేమిళ్ళ వెంకటరామకృష్ణశాస్త్రిగారికి, డా.పిల్లలమర్రి రాములుగారికి,డా.దార్లవెంకటేశ్వరరావుగారికి,డా.పమ్మిపవన్‌కుమార్‌గారికి, డా.డి.భుజంగరెడ్డిగారికి,డా.డి.విజయలక్ష్మిగారికి,డా.డి.విజయకుమారిగారికి,పూర్వఅధ్యాపకులు ఆచార్య నడుంపల్లి శ్రీరామరాజుగారికి,హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఎప్పుడు ఇంటకివెళ్ళిన ఆప్యాయంగా పలకరించి,మా యోగక్షేమాలుఅడుగుతూ నాప్రగతికి తోడ్పాటును అందిస్తూ తమవంతు సహాయ సహకారాలనందించిన పితృ సమానులు శ్రీ వి.వి.రమణగారికి,

రచయిత సి.యస్.రావుగారు తమపై పరిశోధన చేస్తున్నానని ఫోన్‌లోచెప్పగా ఎంత బిజిగా ఉన్నా తమ విలువైన సమయాన్ని కేటాయించడమే కాకుండా పరిశోధనానిమిత్తం వారి ఇంటికి వెళ్ళినప్పుడల్లా 'శ్రీనివాసరావు'అంటూ ఆప్యాయంగా పలకరించడమే కాకుండా నా పరిశోధనకు అవసరమైన సమాచారంతోపాటుగా పుస్తకాలను అందించిన సి.యస్.రావుగారికి, వారి సతీమణి సూర్యమణిగారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

నన్ను ఆత్మీయంగా పలకరించడమేగాక,నాక్షేమ సమాచారం అడిగే మాశ్రేయోభిలాషి రఘు అంకుల్‌కు కృతజ్ఞతలు.

నాపరిశోధనకు కావాల్సిన పుస్తకాలను అందించిన ఇందిరాగాంధీ స్మారక గ్రంథాలయం హైదరాబాదు విశ్వవిద్యాలయంవారికి,ఆంధ్రవిశ్వవిద్యాలయంవారికి,ఉస్మానియావిశ్వ విద్యాలయం వారికి కృతజ్ఞతలు.

హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో భోధనేతర సిబ్బంది భవానిశంకర్‌గారికి, రాంబాబుకు,గణేష్‌లకు.....

నాకు జన్మనిచ్చి పెంచి,పెద్దచేసి, నేను ఉన్నత స్థితిలోకి రావాలని విద్యాబుద్ధులు నేర్పిస్తూ, నేను పి.హెచ్.డి వరకు చదవడానికి వారి రెక్కలను ముక్కలుచేసుకుంటూ అనుక్షణం నా అభివృద్ధిని చూడాలనుకున్న నా తల్లిదండ్రులు రాజబోయిన సాంబయ్య-మాణిక్యమ్మకు.....

నేను అభివృద్ధిలోకి రావాలని అనుక్షణం ఆశపడే నా అక్క,బావ యామర్తి లక్ష్మీతిరుమల-బ్రహ్మం దంపతులకు....

ఎల్లప్పుడు నాక్షేమాన్ని ఆకాంక్షిస్తూ,కొడుకులా అన్ని విషయాల్లో నన్ను భుజంతట్టి ప్రోత్సహిస్తూ,ఆదరిస్తూ,నాప్రగతిని చూడాలని తపనపడే నా అత్తమామలు సవరం మహాలక్ష్మి -మరియమ్మ దంపతులకు....

కల్లాకపటం ఎరుగనివారు,ఎప్పుడు ఇంటికి వెళ్ళిన ఆప్యాయతానురాగాలను పంచుతూ, ప్రేమనుపంచే నా అన్న,వదినలు ఇందుగపల్లి రాంబాబు-మణికుమారి దంపతులకు.....

హైద్రాబాదులో ఉన్నప్పుడు మా యోగక్షేమాలను చూస్తూ,నాకు,నాకుటుంబానికి,అన్ని విషయాలలో అండగానిలిచి,ప్రేమానురాగాలను,ఆప్యాయతలను పంచిన మాబాబాయి,పిన్నిలు కోటి బస్వరాజు-రేఖ దంపతులకు......

పరిశోధనపట్ల నాకుఎనలేని ఉత్సాహాన్ని కలిగించి,అణువణువునా తోడ్పాటును అందిస్తూ నా పరిశోధనకు సహాయపడిన నాసహధర్మచారిణి ఆర్.జ్యోత్స్నారాణి...

హైదరాబాదు విశ్వవిద్యాలయంలో పరిశోధనలోప్రవేశం పొందే సమయంలో కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల జె.ఆర్.ఎఫ్.సర్టిఫికెట్ రానప్పుడు దానికోసం ఢిల్లీవరకు వచ్చిన ఆరాల సత్యనారాయణకు,ఆప్యాయంగా ఆదరించిన ఆరాలసైదులు -లింగావతి దంపతులకు, లింగమల్లయ్య-ఉమ దంపతులకు......

పరిశోధనా సమయంలో సలహాలను అందించే మిత్రులు డా.పి.చిరంజీవిరావు, రాయమల్లు,లింగరాజు,గుండురవి.ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగుశాఖ పరిశోధక మిత్రులు

డా.కె.రమేష్,డా.వారాది చిన్నారావు,మెయిలిమోహన్‌రావు,యు.సంపతరావులకు....

పరిశోధనలో మరెన్నో సలహాలు,సూచనలు ఇచ్చిన ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యాపకులు ఆచార్య యం.జయదేవ్‌గారికి,ఆచార్య జి.యోహన్‌బాబుగారికి,ఆచార్య జ.ర్రా అప్పారావుగారికి .......

నా పురోభివృద్ధిని కాంక్షించే నా మిత్రుడు గరికె శివప్రసాద్(R.S.I.)–సురేఖ దంపతులకు.....

స్నేహానికి అర్థాన్నితెలిపి కనుమరుగయిన నా ప్రాణమిత్రుడు కీర్తిశేషులు గోనుగుంట్ల సదాశివరాము.....ఇంకా మిత్రబృందం కోట నాగమల్లేశ్వరరావు,కాటేపల్లి శివశంకర్,కె.జగదీష్, ఎన్.జగన్,తాళ్ళ ఆశోక్....

నన్ను ఆప్యాయంగా మామయ్య అంటూ పలకరించే మేనకోడలు ఉషశ్రీ,మేనళ్ళుల్లు శివన్నారాయణ,సాయికిరణ్, బాబాయ్ అని చక్కగా పిలిచే కార్తీక్,మహేష్,వీరంకి ప్రశాంత్, విఘ్నేష్,వైనవి,వైష్ణవిలకు నా అశీస్సులు.

నా పరిశోధనకు ఎంతో ఓపికగా డి.టి.పి చేసిన నా అర్థాంగి శ్రీమతి యస్.జ్యోత్స్నారాణికి...

నాపరిశోధకు ప్రారంభించిన నాటినుండి అనేక విధాలుగా ఆదరించిన ప్రతిఒక్కరికి పేరుపేరున నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

రాజబోయిన శ్రీనివాసరావు.

# ముందుమాట

ఆధునిక తెలుగు సాహిత్యంలో వివిధప్రక్రియల్లో తనకంటూ ఒక ప్రత్యేకతన సంపాదించుకున్న రచయిత సి.యస్.రావు.ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో నవలపై నాకున్న అభిరుచి వల్ల పర్యవేక్షకులైన ఆచార్య యస్.శరత్‌జ్యోత్స్నారాణిగారి సూచనమీర సి.యస్.రావుగారి నవలాసాహిత్యాన్ని పి.హెచ్.డి పరిశోధనకు తీసుకోవడం జరిగింది. బహుముఖప్రజ్ఞాశాలి సి.యస్.రావుగారి విస్తృతమైన రచనావ్యాసంగాలను చూసిన తర్వాత కాలపరిమితి దృష్ట్యా,సమగ్రంగా పరిశోధన జరగాలని భావించి సి.యస్.రావుగారి నవలా సాహిత్యంను పరిశోధనగా స్వీకరించాను.

సి.యస్.రావు నవలలు-వస్తువివేచన అనే పరిశోధనాంశాన్ని అయిదు అధ్యాయాలుగా విభజించాను.

మొదటి అధ్యాయం సి.యస్.రావు జీవనరేఖలులో రచయత జీవితానికి సంబంధించిన వివిధ అంశాలయిన కుటుంబనేపథ్యం,జననం, బాల్యం,విద్యాభ్యాసం, వివాహం,సంతానం, ఆయన తొలిజీవితం,రాజకీయజీవితం,ఉద్యోగజీవితం,సాహితీవ్యాసంగం,ఆయనరాసిన కథలు, నవలలు,నాటకాలు,దృశ్యశ్రవ్యమాధ్యమ రచనలు, ఇతర ప్రక్రియలకు సంబంధించిన రచనలు ఆయన పొందిన అవార్డులు, బహుమతులు,పురస్కారాలు, ఆయన్ని ప్రభావితం చేసిన వ్యక్తులు,ఆయన రచనలపై సాహితీవేత్తల అభిప్రాయాలు, సమీక్షావ్యాసాలు, ఆయన వ్యక్తిత్వం గురించిన అన్ని విషయాలను గురించి వివరించడమయినది.

రెండవ అధ్యాయం సి.యస్.రావు నవలలు - వస్తువిశ్లేషణలో వస్తువును పరిచయం చేసి, వస్తువు దృష్ట్యా తెలుగునవలలను వర్గీకరించిన విధానాన్ని పరిశీలించాను. అలా సి.యస్.రావుగారి నవలలను నాలుగు రకాలుగా విభజించాను.అందులో భాగంగా సాంఘిక నవలలుగా కాంచనకుటీరం, హంసమంజీరాలు,ప్రేమమజిలీలు,శివగంగలు కాగా, స్త్రీనవలలుగా అమ్మకావాలి, రాతిపువ్వు, రవళి, దళితనవలగా కమలమ్మకమతం,అలభ్య నవలలుగా ఉన్న అగ్నిపర్వతం, తపస్వీ, సౌందర్యసంగమం, మొదలయిన నవలల నేపథ్యాలను, కథాపరిచయాన్ని చేసి,విశ్లేషణచేశాను.

మూడవ అధ్యాయం సి.యస్.రావు నవలలు- సామాజిక చైతన్యంలో సమాజం, సాహిత్యం, చైతన్యం, సాహిత్యపు అస్తిత్వం, సామాజిక చైతన్యాల గురించి చర్చిస్తూ, సి.యస్.రావు గారి నవలల్లో ఉన్న సాంఘిక చైతన్యంలో భాగంగా కనిపించిన మహిళలచైతన్యం దళితుల చైతన్యం, రాజకీయ,నైతికచైతన్యాలతోపాటు వేశ్యల అభ్యుదయాన్ని పరిశీలించాను.ఇంకా

సాంస్కృతిక చైతన్యంలో ఉండే కళాకారులైన జానపదప్రదర్శన కళాకారుల,లలితకళాకారుల చైతన్యాలను,సంస్కృతి క్షేత్రాలు,సంప్రదాయాల పరివర్తనాలతోపాటు రచయిత చైతన్యాలను గురించి విపులంగా చర్చించాను.

నాలుగవ అధ్యాయం సి.యస్.రావు నవలలు – పాత్రల చిత్రణలో పాత్రలను పరిచయం చేసి, పాత్రల చిత్రణలో ఉన్న పద్ధతులను పూర్వపరిశోధకులు నవల్లోని పాత్రలను వర్గీకరించిన విధానాలను పరిశీలించిన పిదప, సి.యస్.రావుగారి నవలల్లో ఉన్న మొత్తం 350 పాత్రల్ని ఎనిమిది రకాలుగా వర్గీకరించాను. అవి రాజకీయ,ప్రతినాయక, స్వార్థపుపాత్రలు, అభ్యుదయ, ఆదర్శోన్ముఖపాత్రలు,ఉదాత్తపాత్రలు,వేశ్యలపాత్రలు,పనివారిపాత్రలు,కళలలకు అంకితమైన పాత్రలు,అప్రధానపాత్రలు,పేరులేని పాత్రలుగా విభజించిన పాత్రల గుణ,రూప,స్వభావాలను వ్యక్తిత్వాలను గురించి విశ్లేషించాను.

అయిదవ అధ్యాయం సి.యస్.రావు నవలలు రచనాశిల్పంలో శిల్పంగురించి పరిచయం చేస్తూ శిల్పంలో భాగంగా కనిపించే శీర్షికాశిల్పం,ప్రారంభాలు–ముగింపులు, సన్నివేశాలకల్పనలను,సంభాషణలశిల్పాన్ని,వర్ణనలలో భాగమైన ప్రకృతివర్ణనలు,కట్టడాల వర్ణనలు,ఇతరవర్ణనలను పరిశీలిస్తూ,భాషాశైలిలను,వివరిస్తూ సామెతలు,జాతీయాలు, మాండలికపదాలు,అన్యదేశ్యపదాలు,ధ్వన్యనుకరణపదాలు,జంటపదాల విశిష్టతలను విశ్లేషించి ముగింపును ఇవ్వడమయినది. ఇంకా చివరలో అనుబంధంగా రచయిత సి. యస్.రావుగారితో నేను జరిపిన ముఖాముఖి ప్రశ్నలను కొన్ని ఫోటోలను పొందుపరచడం జరిగింది.

# విషయసూచిక

కృతజ్ఞతలు i–iii

ముందుమాట i–v

**మొదటి అధ్యాయం**

**1.సి.యస్.రావు–జీవనరేఖలు 1–36**

1.0. పరిచయం

1.1. కుటుంబ నేపథ్యం

1.2. జననం–బాల్యం

1.3. విద్యాభ్యాసం

1.4. వివాహం–సంతానం

1.5. తొలి జీవితం

1.6. రాజకీయ జీవితం

1.7. ఉద్యోగ జీవితం

1.8. సాహితీ జీవితం

1.8.1. కథారచయితగా సి.యస్.రావు

1.8.2. నవలాకారునిగా సి.యస్.రావు

1.8.3. నాటకకర్తగా సి.యస్.రావు

1.8.4. దృశ్య,శ్రవ్యమాధ్యమ రచయితగా సి.యస్.రావు

1.8.5. ఇతరప్రక్రియల రచయితగా సి.యస్.రావు

1.8.5.1. నాటికాకర్తగా సి.యస్.రావు

1.8.5.2. వ్యాసకర్తగా/సమీక్షకునిగా సి.యస్.రావు

1.8.5.3. గేయకర్తగా సి.యస్.రావు

1.9. అవార్డులు–పురస్కారాలు

1.10. సి.యస్.రావు వ్యక్తిత్వం

1.11. సి.యస్.రావును ప్రభావితం చేసిన వ్యక్తులు

1.12. సి.యస్.రావు గురించి సాహిత్యవేత్తల అభిప్రాయాలు

1.13. సి.యస్.రావు రచనలపై వచ్చిన వ్యాసాలు

**రెండవ అధ్యాయం**

**2. సి.యస్.రావు నవలలు-వస్తువు విశ్లేషణ 37-96**

2.1. వస్తువు-పరిచయం

2.2. వస్తువు దృష్ట్యా తెలుగు నవలలు-వర్గీకరణ

2.3. సాంఘిక నవలలు

2.3.1. కాంచనకుటీరం

2.3.2. హంసమంజీరాలు

2.3.3. ప్రేమమజిలీలు

2.3.4. శివగంగ

2.4. స్త్రీ నవలలు

2.4.1. అమ్మకావాలి

2.4.2. రాతిపువ్వు

2.4.3. రవళి

2.5. దళిత నవలలు

2.5.1.కమలమ్మకమతం

2.6. అలభ్యనవలలు

2.6.1. అగ్నిపర్వతం

2.6.2. తపస్వి

2.6.3. సమాగమం

**మూడవఅధ్యాయం**

**3. సి.యస్.రావు నవలలు-సామాజికచైతన్యం 97-195**

3.1.సమాజం-సాహిత్యం-చైతన్యం

3.2.సాహిత్యపు అస్తిత్వం-సామాజిక చైతన్యం

3.3.సాంఘిక చైతన్యం

3.3.1.మహిళా చైతన్యం

3.3.2. దళితుల చైతన్యం

3.3.3.వేశ్యల అభ్యుదయం

3.3.4.నైతిక చైతన్యం

3.3.5.రాజకీయ చైతన్యం

3.4.సాంస్కృతిక చైతన్యం

3.4.1.కళాకారుల చైతన్యం

3.4.1.1.జానపద ప్రదర్శన కళాకారుల చైతన్యం

3.4.1.2.శాస్త్రీయ/లలిత కళాకారుల చైతన్యం

3.4.2.సంస్కృతి క్షేత్రాలు,సంప్రదాయాలపరివర్తనం

3.4.3.రచయిత చైతన్యం

**నాలుగవ అధ్యాయం**

**4. సి.యస్.రావు నవలలు–పాత్రలచిత్రణ 196–361**

4.1.పాత్రలు–పాత్రలచిత్రణ–పాత్రలురకాలు

4.2.సి.యస్.రావు నవలలు–పాత్రలు పరిచయం–వర్గీకరణ

4.3.రాజకీయ ప్రతినాయక స్వార్థపు పాత్రలు

4.4.అభ్యుదయ ఆదర్శోన్ముఖ పాత్రలు

4.5.ఉదాత్త పాత్రలు

4.6.వేశ్యల పాత్రలు

4.7.పనివారి పాత్రలు

4.8.కళలకు అంకితమయిన పాత్రలు

4.9.అప్రధాన పాత్రలు

4.10.పేర్లులేని పాత్రలు

**అయిదవ అధ్యాయం**

**5. సి.యస్.రావు నవలలు-రచనాశిల్పం 362-425**

5.1.శిల్పం పరిచయం

5.2.శీర్షికాశిల్పం

5.3.ప్రారంభాలు-ముగింపులు

5.4.సన్నివేశాల శిల్పం

5.5.వర్ణనల శిల్పం

5.5.1.ప్రకృతి వర్ణనలు

5.5.2.కట్టడాల వర్ణనలు

5.5.3.ఇతర వర్ణనలు

5.6.భాషాశైలి

5.6.1.సామెతలు

5.6.2.జాతీయాలు

5.6.3.మాండలిక పదాలు

5.6.4.అన్యదేశ్యపదాలు

5.6.5.ధ్వన్యనుకరణ-జంటపదాలు

5.7.సంభాషణల శిల్పం

5.8.రచయిత అనౌచిత్యాలు

ముగింపు 426-427

ఉపయుక్త గ్రంధాలు 428-430

అనుబంధాలు 431-451

1

మొదటి అధ్యాయం

# 1. సి.యస్.రావు–జీవనరేఖలు

## 1.0.పరిచయం:–

తెలుగునేలలోనే గోదావరి ప్రాంతం ఒక విశిష్టతను సంపాదించుకుని అభివృద్ధికి, చైతన్యానికి,మార్పుకుమారుపేరుగా నిలిచింది.ఆ ప్రాంతం అన్ని రంగాల్లోనూ చైతన్యానికి ప్రతీకగా వుంది.దానికి కారణం ఆప్రాంతంలో కవులు,రచయితలు,కళాకారులు,మేధావులు, విద్యావంతులు ఎక్కువగా ఉన్నారు.వారిరచనలు,ప్రసంగాలు,పాటలు ద్వారా ప్రజలలో సామాజిక చైతన్యాన్ని కల్గిస్తున్నారు.అలా ప్రజలను సాహిత్యం ద్వారా ఉత్తేజితుల్ని చేస్తున్న రచయితలలో సి.యస్.రావుగారు ఒకరు.

## 1.1.కుటుంబనేపథ్యం:–

ఒక రచయిత యొక్క సాహిత్యసేద్యాన్ని తెలుసుకోవాలంటే ఆరచయిత యొక్క సామాజిక వర్గాన్ని,రచయిత పెరిగిన పరిసరాలను,వారి కుటుంబనేపథ్యాన్ని తెలుసుకోవటం ద్వారా ఆనాటి దేశ,కాల,సామాజికపరిస్థితులు అవగతం అవుతాయి.తద్వారా వారి రచనల్లో ప్రతిబింబించే సామాజిక స్పృహను అంచనావేసి సమాజానికి తెలపటం జరుగుతుంది.

సి,యస్.రావుగారి ఇంటిపేరు చింతపెంట.అసలుపేరు సత్యనారాయణరావు.ఆ రెండింటిని కలుపుకొని సాహిత్యంలో సి.యస్.రావు అనే పొట్టిపేరును కలంపేరుగా మార్చుకుని రచయితగా స్థానాన్ని సంపాదించారు.వారి పూర్వీకుల స్వగ్రామం"తూర్పుగోదావరిజిల్లా ద్రాక్షారామం దగ్గరలోని కేసవరం అనే గ్రామం.బ్రాహ్మణ కుటుంబీకులు,నియోగిశాఖీయులు, భారధ్వజస్య గోత్రం."[1]బ్రాహ్మణులకు జన్మతహ:వచ్చే పురోహిత్యాన్నికాదనుకుని వ్యవసాయం చేసారు.

చింతపెంట సత్యనారాయణరావుగారి ముత్తాత చింతపెంట రామచంద్రరావు–సీతమ్మ దంపతులు.వారికి ఉన్న భూములలోనే వ్యవసాయం చేసారు.ఆ దంపతులకు పుట్టిన ఏకైక సంతానం కొడుకు బుచ్చిరాజు.బుచ్చిరాజుకు చిన్నతనంలోనే తండ్రి రామచంద్రరావు అకాలమరణం చెందటంతో తల్లి సీతమ్మ కొడుకును తీసుకుని తన పుట్టింటికి గండేపల్లి గ్రామానికి వచ్చింది.అక్కడే మేనమామగారింట్లో ఉంటూ బుచ్చిరాజు విద్యాభ్యాసం చేసారు. ఆతర్వాత ద్రాక్షారామంలోని తన మేనమామ దినవహిభీమశంకరంగారి కూతురు

---

1. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది: 8–10–2012

సుబ్బమ్మను,బుచ్చిరాజుకు ఇచ్చి వివాహం చేసారు.బుచ్చిరాజు–సుబ్బమ్మ దంపతులకు నలుగురు కొడుకులు,ఒక కూతురు జన్మించారు.వారిలో పెద్దవాడు రామారావు1905సంవత్సరంలో జన్మించగా వరుసగా బాపిరాజు,సూర్యనారాయణ,సత్యనారాయణ,కూతురు సీతమ్మ.

రామారావు గండేపల్లిలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నాక ఆతర్వాత పై చదువు కొరకు మాతామహూలైన దినవహి భీమశంకరం దగ్గర వుంటూ ద్రాక్షారామంలోని తొమ్మిదవతరగతి వరకు రామకృష్ణ పరమహంస హైస్కూల్‌లో(జిల్లాబోర్డు హైస్కూల్)చదువును పూర్తిచేసాడు.అది జాతీయోద్యమకాలం యావత్ భారతజాతి స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలకోసం ముమ్మరంగా పోరాటంచేస్తున్నారు.బ్రిటిష్‌వారు ఆదాయం వచ్చే ప్రతిమార్గాన్ని వదిలిపెట్టేవారుకారు.చిట్టచివరకు రోడ్ల ప్రక్కన ఉన్నచెట్లకు కాసేఫలాలమీద కూడా శిస్తును వసూలు చేసారు.అలా బ్రిటిష్‌వారు ద్రాక్షారామం,రామచంద్రాపురం వరకు రోడ్డుప్రక్కనవున్న చెట్లకు నెంబర్లు వేయించి,అవి కాచే ఫలాలను బట్టి వేలంపాటవేసి ఆదాయాన్ని పొందేవారు. జాతీయోద్యమనాయకుల పిలుపువిని రైతులు,మేధావులు,విద్యార్థులు,స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు.అలా ద్రాక్షారామంలోని జిల్లాబోర్డు హైస్కూల్ విద్యార్థులు పాల్గొని,బ్రిటిష్‌వారికి ఆదాయాన్ని ఇస్తున్న చెట్లను,వాటి కొమ్మలను,పండ్లను ధ్వంసం చేసారు.దానితో పోలీసులు విద్యార్థులను అరెస్ట్ చేసారు.అలా అరెస్ట్ అయిన విద్యార్థులలో రామారావుగారు వున్నారు. కొన్నిరోజులు జైలుశిక్షను అనుభవించారు.రామారావు జైలునుండి వచ్చిన తర్వాత టీచర్ ట్రైనింగ్ పూర్తిచేస్తారు.ఆ తర్వాత మాధవరాయుడుపాలెం వచ్చి సొంతంగా పాఠశాలను
1 స్థాపించారు.అప్పుడే "రామారావుకు తన(తల్లి సుబ్బమ్మ తమ్ముడి కూతురు) మేనమామ కూతురు సత్యవతితో1920సంవత్సరంలోవివాహంజరిగింది.ఆ దంపతుల నూతన దాంపత్య జీవితం మాధవరాయుడుపాలెంలో ప్రారంభమవుతుంది"[1]

రాజమండ్రికి ఏడు కిలోమీటర్లు దూరంలో వున్న కడియం గ్రామానికి శివారు గ్రామంగా మాధవరాయుడుపాలెం గ్రామం ఉంది.దానిని మాధవరాయుడు అనే ఒక జమీందార్ కొంత స్థలాన్ని పేదలకు పంచిపెట్టగా,వారు అక్కడే నివాసం ఏర్పాటు చేసుకోవడంతో క్రమక్రమంగా గ్రామంలా రూపుదిద్దుకుని మాధవరాయుడుపాలెం గ్రామంగా ఉనికిలోనికి రావడమేగాక ఒక గ్రామంలా అభివృద్ధి చెందింది.ఆ వూరు ఒకక్రమపద్ధతిలో నిర్మించినట్లు కన్పిస్తుంది.ఒక ప్రధాన వీధి,దానికి ఆనుకొని ఎనిమిది వీధులు ఉండేవి.ఒక రామాలయంగుడి,ఆ గుడిపక్కన బడి వుంది.అక్కడి ప్రజల్లో కాపుకులం సామాజిక వర్గం ప్రజలసంఖ్య ఎక్కువ.ఒకపక్కశెట్టి బలిజపేట, ఊరికిఉత్తరంగాచివర(మాలపేట)హరిజనపేటలు వున్నాయి.ఆఊరికాపులలో అన్నందేవులవారనే

---

1. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది: 17-11-2012

ఇంటిపేరుగలవారు ఎక్కువ,ఆధిపత్యం కూడా వారిదే.ఆఊరిపెద్దగా అన్నందేవులసూరయ్య అక్కడి ప్రజలనుఅన్ని విధాలుగా కష్టసుఖాలలో ఆపన్నహస్తంగా ఆదుకునేవారు.

రామారావు మాధవరాయుడుపాలెం వచ్చిన తర్వాత అన్నందేవుల సూరయ్య ఇచ్చిన తాటాకులఇంటిని రెండుభాగాలుగా విభజించుకుని,ఒక భాగంలో తన కుటుంబం నివాసం, మరొకభాగంలో పాఠశాలను ఏర్పాటుచేసారు.అప్పుడు సహాయనిరాకణోద్యమంలో భాగంగా స్వదేశి దుస్తులవాడకం,స్వహస్తాలతోరాట్నం ఆడించటం,నూలువడికి,రీలుచుట్టడం దానిని తీసుకునివెళ్ళి ఖద్ధరువస్త్రాలు తయారుచేసి వాటినే రామారావు ధరించేవారు.ఇతరులచేత కూడా ధరింపజేయించి తన దేశభక్తిని చాటిచెప్పాడు.ఆఊరి మొత్తానికి రామారావుకుటుంబం ఒకటే బ్రాహ్మణకుటుంబం.అక్కడి ప్రజలు అందరూ పంతులుగారుఅనే పిలిచేవారు.

## 1.2.జననం-బాల్యం:-

మాధవరాయుడుపాలెంలో రామారావుగారు ఉపాధ్యాయుడుగా ఆ ఊరి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ తన నూతనజీవితాన్ని ఆనందంగా గడుపుతున్నారు.చింతపెంట రామారావు-సత్యవతి దంపతులకు 15 సంవత్సరాల తర్వాత కాని ఒకకొడుకు జన్మించాడు. భారతీయ సంప్రదాయంలో వివాహమైన స్త్రీ మొదటి రెండు ప్రసవాలనుతన పుట్టింటిలో ప్రసవం జరపటం మన ఆచారం.అలా "సత్యవతిగారి పుట్టినిలైన ద్రాక్షారామంలో తన తండ్రి ఇంటిలో 1935సంవత్సరం డిసెంబర్ 21న ఒక మగబిడ్డను ప్రసవించింది.ఆ బాలుడి జన్మ జాతకం ప్రకారం చిత్త నక్షత్రం మూడవ పాదం తులారాశి మేషలగ్నం. ధనుర్మాసం డిసెంబరు నెల 21వ తేది శుక్రవారం మధ్యాహ్నం 3.00-4.00గంటలమధ్య సమయం.ఆ బాలునికి పదకొండు రోజుల తర్వాత సత్యనారాయణ అని పేరు పెట్టారు".[1]వీరే మన రచయిత చింతపెంట సత్యనారాయణరావు అనే పెద్దపేరును సి.యస్.రావు అనే చిట్టిపేరుగా చేసుకున్నారు.

రామారావు-సత్యవతి దంపతులకు లేకలేక కలిగిన సంతానం కారణంగా రావుగారిని అల్లారుముద్దుగా గారాబంగా పెంచారు."దెబ్బ తగిలిందంటే అమ్మా ! అంటాం.అమ్మకి కష్టానికి దగ్గర సంబంధం వుంది.నా తరంవరకు అమ్మంటేనే అభిమానం.ఐదేళ్ళపాటు అమ్మపాలు తాగినబలం నా ఆరోగ్యరహస్యం అంటూనే ఆతరం అనేకాదు,ఏ తరానికైనా అమ్మంటేనే ప్రతి ఒక్కరికి ప్రేమాభిమానం"[1]అంటారుసి.యస్.రావు.రామారావు-సత్యవతి దంపతులకు సి.యస్.రావుగారి తర్వాత11సంవత్సరాలకు ఇద్దరు తమ్ముళ్ళు పుట్టారు.పెద్దతమ్ముడు 1946లో బుచ్చిరాజు,చిన్నతమ్ముడు 1950లో రామచంద్రరావు జన్మించారు.

---

1. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది: 7-12-2012

బుచ్చిరాజు ఆర్మీలో అంబాలాకంటోన్మెంట్ ఉద్యోగిగా పనిచేసారు.సిగ్నల్ వ్యవస్థ దగ్గర ఉండేవారు.పాకిస్తాన్,బంగ్లాదేశ్‌యుద్ధాలలో పాల్గొన్నాడు.ఆతర్వాత బూరుగుపూరు హరిజన ఎం.ఎల్.ఏ.భత్తినసుబ్బారావు సహాయంతో సోల్జర్‌బోర్డు నుండి కంపాక్షినరిలో బుచ్చిరాజును వెనక్కి తీసుకురావటం జరిగింది.గ్రాడ్యుయేట్ అయిన బుచ్చిరాజు బ్యాంక్‌ఆఫ్‌బరోడాలో వుద్యోగిగా చేరాడు.అందులో స్టేట్‌యూనియన్ లీడర్‌గా ఎదిగి దానికి సెక్రటరీగా కూడా పనిచేసి ఉద్యోగ విరమణచేసాడు.బుచ్చిరాజు భార్య శైలజ కూడా సంస్కృత అధ్యాపకురాలు.వారికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు సత్యదీపిక జన్మించారు.పెద్దకొడుకు పేరు సిరాశ్రీ కూడా రచయిత.'హద్గావిత్‌వర్మ' పేరుతో పుస్తకంరాసారు.మరికొన్ని సినిమా పాటలు రాసారు. రెండవ కొడుకు పేరు సి.రా.కె.నా.సి.యస్.రావుగారి రెండవ తమ్ముడు రామచంద్రరావు.

సి.యస్.రావుగారు తన "తండ్రి రామారావు నడుపుతున్న పాఠశాలలో ఐదవతరగతి వరకు చదువుకున్నారు.లేకలేక సంతానం కారణంగా రావుగారిని గారాబంగా పెంచారు.దానితో తమబిడ్డ ఎక్కడ ప్రయోజకుడుకాకుండాపోతాడని రామారావు ముందుచూపుతో తన ఇంటిదగ్గర పళ్లంరాజు అనే టీచర్ చేత రావుగారికి ట్యూషన్‌లు పెట్టించగా,వారు ఐదుబడులు అ కారాంతం నుండి క్ష కారాంతం వరకు తెలుగు ఇతరసబ్జెక్టులను నేర్చుకున్నారు.చల్లాబ్రహ్మాజీరావు దగ్గర ఇంగ్లీషును నేర్చుకున్నారు.ఆ ఊరిప్రజలు రామారావును పంతులుగారు అంటుంటే రావుగారిని 'పంతులుగారాబ్బాయి'అని ఆప్యాయంగా పిలిచేవారు.భారతీయులు బానిససంకెళ్ళను త్రెంచుకుని స్వాతంత్ర్యాన్ని పొందిన సమయంలో దేశమంతటా జాతీయజెండాలను ఎగురవేసారు.ఆ సమయంలో ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు దేశ ప్రజలు నిర్వహించారు.ఆ సందర్భంలో రామారావుగారు తమ పాఠశాలలో గ్రామప్రజల సమక్షంలో హెడ్మాష్టర్‌హోదాలో జెండాను ఎగురవేయగా విద్యార్థిగారావుగారు గురజాడ'దేశభక్తి' గేయాన్ని పాడినానని చెప్పారు.ఆయన బాల్యంలోనే ఒక నాటకంలో బాలకృష్ణుని వేషంవేశారు"[1]

భారతదేశపు విద్యావిధానం గురుకులాల ద్వారానే జరిగింది.ఆనాడు తల్లి,తండ్రి తర్వాత గురువుదే ప్రముఖస్థానంగా వుంది.ఆనాడు గ్రామాలలో ప్రత్యేకంగా పాఠశాలలు లేవు.వేద వేదాంగాలు నేర్చుకున్న బ్రాహ్మణులు దేవాలయాల్లో పూజారులుగా ఉంటూ,విద్యార్థులకు విద్యను నేర్పించేవారు.అలా గ్రామప్రజలు తమ గ్రామాలలో ఒక పాఠశాలను ఏర్పాటుచేసి,తమ పిల్లలకు విద్యాభ్యాసం నేర్పించుకునేవారు.ఆ గురువుల కుటుంబఅవసరాలను ఆ ప్రజలే తీర్చేవారు.ప్రతి కుటుంబం నుండి పాలు,పెరుగు,పొలాల్లో,పెరట్లో,తోటల్లో పండే కూరగాయలు మొదలైనవి ఉచితంగానే ఇచ్చేవారు.అలాప్రజలు ఐకమత్యంగా ఒకేమాటపై నిలబడి తమపిల్లలకు

---

1. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది: 2-05-2013

విద్యాబుద్ధులతోపాటు గ్రామాభివృద్ధిని చేసుకునేవారు.ఆ విధంగానే రామారావు మాధవరాయుడుపాలెంలో ప్రాథమిక పాఠశాలను స్థాపించినప్పుడు ప్రజలప్రోత్సాహం లభించింది.ఆ తర్వాత రాష్ట్రప్రభుత్వం ఆ పాఠశాలను గుర్తింపునిచ్చి,తమ ఆధీనంలోకి తీసుకుని అక్కడ పనిచేసే ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వటం ప్రారంభించింది.రామారావు ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికి,ఎప్పటిలాగే ఆ గ్రామప్రజలు పాలు,పెరుగు,ధాన్యం,కూరగాయలు ఇస్తూనే వుండి తమ అభిమానాన్ని చాటుకునేవారు.

## 1.3.విద్యాభ్యాసం:-

సి.యస్.రావుగారి తండ్రి రామారావుగారు స్థాపించిన ప్రాథమిక పాఠశాలలో 5వతరగతి వరకు మాత్రమే వుంది.ఆ పై చదువు కొరకు రాజమండ్రికాని, కాకినాడకాని వెళ్ళాలి."సి.యస్.రావుగారు తన స్వగ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోనే 5వ తరగతి వరకు చదువుకున్నారు.తన తండ్రి దగ్గరే శిష్యునిగా చేరి చదువుకునే అదృష్టం తనకే వచ్చిందంటారు.ఆ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు రామారావుగారు ఆ పాఠశాలలో ఇంగ్లీష్‌మాష్టారుగా మూలస్తాన అగ్రహారం నివాసియైన చల్లాబ్రహ్మాజీరావు వున్నారు.అప్పటికే వారు బి.ఏ. చదవటంతో అందరూ బి.ఏ.మాష్టారు అనేవారు.పళ్లంరాజు అనే మరొక మాష్టారు వున్నారు. అప్పుడు ఉపాధ్యాయులకు నెలజీతం మూడురూపాయలు.రావుగారు అయిదవ తరగతి పూర్తి అయిన తర్వాత పై చదువుల కోసం రవాణా సౌకర్యాల దృష్ట్యా రాజమండ్రిని ఎంచుకున్నారు."[1]

రాజమండ్రిలో ఇన్నీసుపేటలో ఉన్న మోడల్‌స్కూల్‌లో ఎంట్రన్స్ పరీక్షరాసి ఉత్తీర్ణతను పొంది ఆస్కూల్‌ల్లో చేరారు.ఆనాడు మోడల్‌స్కూల్స్‌లో పరీక్షలు వుండేవి.అన్ని రకాల సబ్జెక్టులలోని ప్రశ్నలు ఇచ్చేవారు.రావుగారు ఐదవతరగతి పూర్తిఅయిన తర్వాత చల్లాబ్రహ్మాజీరావుగారి దగ్గర ఇంగ్లీషును,పళ్లంరాజు దగ్గర జనరల్‌నాలెడ్జ్ అంశాలను నేర్చుకున్నారు.దీనివల్ల రావుగారికి ఎంట్రన్స్ పరీక్షల్లో మంచిమార్కులు రావటంతో ఆ స్కూల్‌లో సీటును సంపాదించుకున్నారు.

రాజమండ్రి నుండి మాధవరాయుడుపాలెం గ్రామం 8కి.మి.దూరం.ఈనాడు వున్న రవాణాసౌకర్యాలు ఆనాడు అంతగాఅభివృద్ధి చెందలేదు.ఎంత దూరమైనా కాలినడకనే ప్రయాణం. అప్పుడప్పుడే దేశాభివృద్ధికి పునాదులు పడ్తున్నాయి.మాధవరాయుపాలెం నుండి కడియం రైల్వేస్టేషన్‌కు 2 కి.మి.దూరం మధ్యలో పెద్దకాలువ బల్లకట్టుద్వారా దాటాలి.అక్కడి నుండి రైలులో రాజమండ్రి రైల్వేస్టేషన్‌కు,అక్కడ నుండి ఇన్నీసుపేటలోని మోడల్‌స్కూల్ రెండు

---

1. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది: 12-09-2013

కి.మీ.దూరం వుంది.కాకినాడ నుండి ప్రతిరోజూ ఉదయాన్నే పాసింజర్ రైలు విజయవాడకు వెళ్తుంది.అన్నిగ్రామాలనుండి పాలవ్యాపారులు పాలబిందెలను తీసుకుని ఆ రైలులో ప్రయాణించి పట్టణానికివెళ్ళి అమ్ముకునేవారు.ఆ రైలు ఆగిన ప్రతీ స్టేషన్‌లోనూ,పాలవాళ్ళతో,పాలబిందెలతో కోలాహలంగా వుండి తిరునాళ్ళను తలపించేది.ఆరైలును'పాలబండి పాసింజర్' అని పిలిచేవారు.

సి.యస్.రావుగారు ఇంటిదగ్గర ఉదయం అయిదు గంటలకులేచి అన్నీ సర్ధుకుని అయిదున్నరకు బయలుదేరి,కాలినడకన బల్లకట్ల ద్వారా కాలువ దాటి కడియం రైల్వేస్టేషన్‌కు ఆరున్నరకు చేరుకుని,ఏడుగంటలకు రైలెక్కి రాజమండ్రికి  తొమ్మిది గంటలకు చేరుకుని,అక్కడ నుండి రెండుకిలోమీటర్లు నడుచుకుంటూ హైస్కూల్‌కి 9.30నిమిషాలకు చేరేవారు.స్కూల్ టైమింగ్9.45నుండి సాయంత్రం 5గంటల వరకు సాయంత్రం పాఠశాల విడిచిపెట్టిన తర్వాత నడుచుకుంటూ రాజమండ్రి రైల్వేస్టేషన్‌కు వచ్చి,5.45కు రైలుఎక్కి,రాత్రి 9.00గంటలకు ఇంటికి చేరుకునేవారు.అలా రావుగారు రెండు సంవత్సరాలు రాజమండ్రిలో విద్యాభ్యాసం కొనసాగించారు.చివరి సంవత్సరం యస్.యస్.ఎల్.సి.కి మాత్రం రాజమండ్రిలో పోలయ్య అప్‌స్టేర్స్‌లో రూమ్‌ను అద్దెకు తీసుకున్నారు.భోజనం ప్రక్కహోటల్లో నెలకు రూ10,టికెట్స్‌కు 30రూ.రూమ్ అద్దె నెలకు మూడు రూపాయలతో కొన్ని నెలలు గడిపారు.

సి.యస్.రావుగారి తల్లిసత్యవతిగారి అమ్మమ్మకామేశ్వరమ్మను(అప్పటికే కామేశ్వరమ్మకు యనభై సంవత్సరాలు వుంటాయి.ముదుసరి అయి నడుం వంగిపోయి నడుస్తున్నదని రావుగారు చెప్పారు.)తోడుగా ఇన్నీసుపేటలోని శ్రీపాద కామేశ్వరరావు ఇంటిలో అద్దెకు దిగారు.అప్పటికే శ్రీపాదవారు గతించగా,వాళ్ళ అబ్బాయి  శ్రీపాద పినాకపాణిగారు అక్కడే వుండేవారు.పినాకపాణి శిష్యుడు నరసింహారావు రోజూ వచ్చి వారి దగ్గర సంగీతసాధనచేస్తుండేవారు.అప్పుడప్పుడు రావుగారు కూడా సరదాగా వారివద్ద సంగీతసాధనచేసి,సంగీతంలో కొద్దిపాటి పరిజ్ఞానాన్ని సాధించారు.

రాజమండ్రిలో వున్న మోడల్‌స్కూల్‌లో బాలురు మాత్రమే వుండేవారు.ఆ పాఠశాలకు అనుసంధానంగా వున్న కళాశాలలో బి.ఈ.డి.,ఎం.ఈ.డి.,తెలుగుపండిట్ శిక్షణని (టి.పి.టి.) తరగతులలోని మూడుకోర్సులు నిర్వహిస్తారు.ఛాత్రోపాధ్యాయులకు బోధనా శిక్షణలో భాగంలో సూక్ష్మ,స్థూల బోధనా తరగతులకు పాఠశాల  విద్యార్ధులకు ప్రతిపాఠాన్ని అనేకసార్లు వింటూనే వుంటారు.ఈ నాటికీ ఆ పాఠశాలలో అదే పద్ధతి అక్కడ నిరంతరం కొనసాగుతూనే వుంది.అక్కడి విద్యార్ధులకు పరీక్షపెట్టి మెరిట్ మార్కులు వచ్చిన వారికి ఇచ్చే మెరిట్ స్కాలర్‌షిప్ 5రూపాయలను రావుగారు సాధించారు.స్కూల్ ఫీజు కూడా ఐదురూపాయలే వుండేది.దానికి అది సరిపోయిందని

తెలిపారు రావుగారు.దసరా నవరాత్రి ఉత్సవాలలో వేసేఎన్నో నాటకాలను చూసారు.కందుకూరి వీరేశలింగంపంతులుగారి ఇంటిలోకివెళ్ళి ఆ ఇంటిని ఎన్నోసార్లు చూసివచ్చారు.కొండపల్లి సన్స్ పబ్లికేషన్స్ స్థాపకుడు కొండపల్లి వీరయ్యతో ఎన్నోసార్లు పుస్తకాల కోసంవెళ్లి,మాట్లాడిన సందర్భాల్లో పరిచయాన్ని పెంచుకున్నారు.అలా చిన్ననాటి నుండి నాటకాలపై మక్కువ కలగటం, పెద్దవారితో పరిచయాలు ప్రారంభమయ్యాయి.భారతదేశం1947వ సంవత్సరంలో స్వాతంత్ర్యాన్ని పొందింది.అదే సంవత్సరంలో రావుగారు యస్.యస్.సి.లోపాసైన వారిలో సి.యస్.రావు ఒకరుకాగా,మరొకరు కొవ్వూరులో చదివిన అన్నందేవులవీరాస్వామి.

తూర్పుగోదావరి జిల్లాలో విద్యాకేంద్రాలుగా రాజమండ్రి,కాకినాడలు విలసిల్లాయి. రావుగారు డాక్టర్ కావాలని తలచికాకినాడలో పి.ఆర్.కాలేజిలో ఇంటర్మీడియేట్‌లో బై.పి.సి. గ్రూపును తీసుకున్నారు.ఆ రెండేళ్ళలో రావుగారికివిశాల ప్రపంచం పరిచయమైంది. క్రమంగా మానసిక వికాసం పెరిగింది.అప్పటికే వర్ణ వ్యవస్థను పాటించడం తగ్గుముఖం పట్టసాగింది. జువాలజి లెక్చరర్ ముత్తుస్వామి,బోటనీ లెక్చరర్ చాకో వంటి వారి ప్రభావం రావుగారి పైవుంది. కాకినాడలో మంగళత్తమేడలో అద్దె రూములో రావుగారు, వీరస్వామిలు కలిసి వుండేవారు. కొమ్మిరెడ్డివారివీథిలో పతివాడసూర్యనారాయణ ఉండేవారు. వీరంతా సహాధ్యాయులు. వీరందరూ కలసి అనేక సాంస్కృతికకార్యక్రమాలలో పాల్గొనేవారు.అప్పటికే ప్రత్యేకాంధ్ర ఉద్యమం బలపడసాగింది.

తెలుగుభాషా వికాసం కోసం ఆంధ్రవిశ్వకళాపరిషత్ విశాఖపట్టణం అధ్వర్యంలో ఆంధ్రభాషావారోత్సావాలు ఏడురోజులపాటు రాష్ట్రం అంతటా జరిపేవారు.అలా పి.ఆర్.ఆర్ట్సుకాలేజిలోగల క్వార్టర్‌ర్యాగింగ్ హాల్‌లో క్లాసుల వారిగా నాటకపోటీలు జరిగేవి.విద్యార్థులే నటించాలి.ఆ కార్యక్రమాలకు ఆ నగరంలోని పెద్దలు,ప్రముఖులును ఆహ్వానించేవారు.అలా ఆ ఏడురోజులకు ఏడుగురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా వచ్చేవారు. అలా వచ్చిన వారిలో యస్వీ.రంగారావు(పి.ఆర్.కాలేజి పూర్వవిద్యార్థి),రచయితలు రాంషా, ఆవంత్స సోమసుందర్,ఆరుద్ర,కృష్ణశాస్త్రి,శ్రీశ్రీ మొదలైనవారు వచ్చారు.

ఆ కార్యక్రమాల్లో భాగంగా ఒక నాటకంలో వేషధారిగా రావుగారు వారిలో కొందరితో కలవటం,మాట్లాడటం జరిగాయి.అలాఒకసారి ఆరుద్రను ఆటోగ్రాఫ్ అడుగగా ఆయన నవ్వి,ఏమి రాయను అని అడిగారు.రావుగారు ఏదో ఒకటి రాయండి అన్నారు. సహజంగా ప్రముఖులు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చేటప్పుడు తమ సంతకంతోపాటు,ఒక మంచిమాటను, నీతివాక్యాన్ని రాస్తారు.కాని ఆరుద్ర మాత్రం రెండు పాదాల కవితను ఆటోగ్రాఫ్‌గా ఇచ్చారు.

8

" కౌగిటిలో కనుమూసిన ప్రియురాలి పెదవి

కలకాలం కోరదగ్గ దేవేంద్ర పదవి "[1]అని రాసారు.ఆ కవితను ప్రతి విద్యార్థి చదువుకుని కొంతకాలం పాటు అదే కవితను కాలేజిల్లో కూడా మాట్లాడుకుంటూనే ఉన్నారని, ఆ కవితను ఇప్పటికి భద్రంగా దాచుకున్నానని చెప్పారు సి.యస్.రావుగారు. అప్పటి ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కె.వి.గోపాలస్వామిగారు తొలిథియేటర్ ఆర్ట్సుకోర్సును ప్రవేశపెట్టారు.అప్పుడు ఆవిశ్వవిద్యాలయం పరిథిలో అంతరకళాశాలల నాటకపోటీలు జరిగాయి.కాకినాడ పి.ఆర్.కాలేజి తరుపున బి.ఏ.కోర్సు నుండి పతివాడ దర్శకత్వంలో కొర్రపాటి గంగాధరరావు 'గుడ్డిలోకం'నాటకం నాగేశ్వరరావు దర్శకత్వంలో ఆత్రేయ'కప్పలు'నాటకాలను పోటిలో పాల్గోనటానికి రిహాల్స్‌ను రావుగారు దగ్గరుండిచూసారు.ఆ పోటిలకోసం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి నటీనటులతోపాటు రావుగారు కూడా వైజాగ్ వెళ్ళారు.కాని ఆ పోటీల్లో ఆంధ్ర విశ్వకళాపరిషత్తు విద్యార్థులు వేసిన నాటకాలకు రాజేంద్రప్రసాద్,హరనాథ్‌లనే వారికే అవార్డు వచ్చింది.రావుగారి సహాధ్యాయిలంతా ఎస్.ఎఫ్.ఐ.తోనూ,కమ్యూనిష్ట్ పార్టీతోనూ సంబంధాలు కల్గివుండడంతో క్రమంగా సి.యస్.రావుగారు కూడా ఎస్.ఎఫ్.ఐ.సభ్యునిగా, కార్యాకర్తగా క్రియాశీలకంగా పనిచేస్తూ సాంస్కృతికకార్యక్రమాలలో పాల్గొనటం,నాటకాలలో విస్తృతంగా నటించసాగారు.

1952లో ప్రత్యేకఆంధ్రోద్యమం తీవ్రరూపం దాల్చింది.అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ ముఖ్యమంత్రి సి.రాజగోపాలాచారి మీద ఎన్నోరకాల స్లోగన్‌లు,గోడలమీద పత్రికల్లో రాసాగాయి.కాకినాడ పి.ఆర్.కాలేజిలో విద్యార్థులఎలక్షన్స్‌లలో ఎస్.ఎఫ్.ఐ తరుపున పతివాడ,డి.యస్.యు.తరుపున డి.వి.కె.శర్మలు పోటిపడగా శర్మ గెలిచారు. కాకినాడలో ఆంధ్రోద్యమం ఉధృతం కానందున గుంటూరు నుండి రాజమండ్రి,కాకినాడల్లోని స్టూడెంట్స్ యూనియన్స్‌కు గాజులు,పసుపు కుంకుమలు ఉన్నపెట్టెను బహుమతిగా పంపారు.దాంతో విద్యార్థి సంఘాలురెచ్చిపోయి పోరాటాన్ని ఉధృతంగా నిర్వహించసాగారు.

"నల్ల కళ్ళద్దాల నామాల కాకి డౌన్ డౌన్-సి.రాజగోపాలచారి గురించి 'we డిమాండ్ ఆంధ్రాstate,'ఆంధ్ర రాష్ట్రం ఆంధ్రుల సొత్తు' అంటూ స్లోగన్‌లతో ర్యాలీలు నిర్వహిస్తుండగా వారితో డాక్టర్లు కలిసారు.అప్పటికే ఆంధ్రరాష్ట్రం అంతటా మద్రాసు నుండి వచ్చిన మలబార్ పోలీసులుఉద్యమాన్ని అణచటం కోసం ముఖ్య నగరాలలో వున్నారు.కాకినాడ టౌన్‌హాల్ గ్రౌండ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీసులు టియర్‌గ్యాస్‌ను ప్రయోగించారు. దానినుండి కాపాడుకోవటం కోసం డాక్టర్లు సలహా ప్రకారంముందస్తుగానే ఉల్లిపాయలతోపాటు

---

1. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది:15-02-2014

నీళ్ళదగ్గర వుంచుకుని ఆపోగబారి నుండి తమను కాపాడుకున్నామని సి.యస్.రావుగారు అన్నారు."[1]కాకినాడలో వారం రోజులపాటు ఆంధ్రోద్యమం ఉధృతంగా కొనసాగుతుంది.కాని కొందరు ప్రజాప్రతినిధులు పేకాట్ల క్లబ్‌లో పేకాట ఆడుకునేవారు.ఆ వారంరోజులు పోలీసులకు భోజనం పెట్టకుండా,ఆహారందొరక్కుండా హోటల్స్‌ను మూసివేసారు.తర్వాత పోలీసులను అక్కడి నుండి వెనక్కి పిలవటం,ఉద్యమ వాతావరణంకాస్త తగ్గుముఖం పట్టింది.అంతలోకి విద్యార్థులకు ఫైనల్ పరీక్షలు ఆరంభమైనాయి.దానితో విద్యార్థులు పరీక్ష కోసం సన్నద్ధం అవుతున్నారు.అప్పట్లో ఇంగ్లీషు పరీక్షలో మూడు ఉపవాచకాలు నుండి ప్రశ్నలు వచ్చేవి. మూడు రాయవలసి వుండగా రెండు మాత్రమే రాయటంవల్ల ఇంగ్లీషులో రావుగారు ఫెయిల్ అయ్యారు.ఆ వెంటనే సెప్టెంబర్‌లో రావు ఫస్ట్‌క్లాసులో పాసయ్యారు.

సి.యస్.రావుగారు తన తల్లి సత్యవతితో డాక్టర్ చదువు ఇష్టంలేదని చెప్పి బి.ఎలో చేరారు.ఆ మధ్య ఏడునెలల కాలంలో తండ్రి రామారావు పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించారు.అలావిద్యాబోధనతో పరిచయం ఏర్పడి, ఉపన్యాసకునిగా స్థిరపడాలని నిర్ణయించుకున్నారు.ఆసమయంలోరామారావుగారురాజమండ్రిలోస్థలంకొనడంతో ఇల్లుకట్టాలని నిర్ణయించారు.కాలేజిలో చేరడానికి కొంతసమయంవున్నందున ఇంటినిర్మాణాన్ని మొదలుపెట్టగా,దానిబాధ్యతలనురావుగారుతీసుకున్నారు.అప్పటివారి వయస్సు 18సం॥రాలు. ఇంటికి కావాల్సిన ఇటుకల కోసం సొంతంగా కూలీలను పెట్టుకుని ఇటుకబట్టీని ఏర్పాటుచేసి ఇటుకలనుతయారుచేయించారు.వారి ఇంటికి సరిపోగా మిగిలిన ఇటుకలను అమ్మగా యాభై వేలరూపాయిలు లాభం వచ్చింది.ఇటుకలతోకట్టేఇండ్లను'రేడియోటైప్‌బిల్డింగ్'లుఅని పిలిచేవారు.ఆఇంటినిర్మాణఅనుభవంతో గృహనిర్మాణపదజాలంపెరిగింది.భవననిర్మాణ కార్మికుల కష్టనష్టాలును,సాదకబాధలను తెలుసుకున్నారు.ఇంటి నిర్మాణంపూర్తయిన తర్వాత డిగ్రీలో బి.ఎ.ను ఎంచుకుని రాజమండ్రి ఆర్ట్సుకాలేజిలో చేరారు.

సి.యస్.రావు రాజమండ్రి కళాశాలలో జరిగిన అంతర కళాశాలల నాటకపోటీల్లో 'కాళరాత్రి'నాటికలో పాల్గొన్నారు.అక్కడ జరిగే ప్రతి సాంస్కృతిక పోటిల్లో పాల్గొనటం సాధారణం అయింది.అప్పుడు కమ్యూనిష్టునాయకులు బాలాజీదాస్,చిత్తూరుప్రభాకర్‌చౌదరి,ఏలూరి సూర్యరావులతో బాగా సాన్నిహిత్యం పెరిగింది.చౌదరి ఎం.ఎల్.ఏగా పోటిచేసినప్పుడు వారి తరుపున ఏజెంట్‌గా రఘునాధపురం గ్రామానికి రావుగారు వెళ్లారు.అప్పుడే గోవా విమోచనం వుద్యమం గురించి శ్రద్ధానంద్‌ఘాట్‌లో సమావేశానికి ఎస్.ఎఫ్.ఐ.లీడర్‌గా పాల్గొని, ప్రసంగించి నందుకుగాను పోలీసులచేత అరెస్టుకాబడ్డారు.ఆ మర్నాడు ఫోటోతో సహా పత్రికల్లో వచ్చింది.

---

1. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది: 21-04-2014

అప్పటికే సి.యస్.రావుకు సమాజాన్ని బాగా పరిశీలించటం ఆరంభమైంది. సాహిత్యకారులతో,కళాకారులతో,ఉద్యమనాయకులతో పరిచయాలు ఏర్పడ్డాయి. నటునిగా,వక్తగా బాగా రాణించగలుగుతున్నారు.ఏదో రాయాలి,సమాజానికి ఏదోచెప్పాలి అనిపిస్తూ ఉండేదని గుండె గొంతుకలోనకొట్లాడుతూ ఉంటుండగా "బి.ఏ.రెండవసంవత్సరంలో రావుగారి కలం నుండి వెలువడిన అగ్నిపర్వతంబ్రద్ధలై లావాలా బయటపడింది.అదే రావుగారి తొలి రచన పేరు అగ్నిపర్వతం నవల.దానిని కొండపల్లి వీరయ్యసన్స్‌వారు ముద్రించారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్‌కాలేజి తెలుగులెక్చరర్ జమలగిరిశర్మగారు క్లాసులోకిరాగానే అగ్నిపర్వతం రచయిత రావయ్యా!అని పిలిచేవారు.పదేపదే..అదేపేరుతో సి.యస్.ను పిలుస్తుండడంతో ఇబ్బందికిగురై ఒకసారి ఆ లెక్చరర్‌ను కలవగా ఆయన బాగా చదివితే ఎక్కువ రాయలేవన్నారు!ముందు బాగాచదువు తర్వాతరచయిత అవుతావని దీవించారు."[1]

ఒకసారి కాలేజిలో విద్యార్థిసంఘాల మధ్య గొడవ జరగడంతోసి.యస్.రావును, లీలాభాస్కరనారాయణరావును కాలేజినుండి సస్పెండ్ చేసారు.నారాయణరావు కాలేజి నుండి టి.సి.ని తీసుకునిఎం.ఎల్.ఏ.రికమండేషన్‌తో శ్రీకాకుళంకాలేజిలో చేరారు.రావుగారు ఒకవారం తర్వాత కాలేజి ప్రిన్సిపాల్‌కు క్షమాపణచెప్పగా,ఆయన ఒక చిరునవ్వునవ్వి,దగ్గరకుతీసుకుని భుజంమీద చేయివేసి,మందలిస్తూ,మంచిభవిష్యత్తునునాశనం చేసుకోవద్దనిచెప్పి,తిరిగి కాలేజిలో జాయిన్‌చేసుకున్నారు.అలాఆరెండవసంవత్సరంనుపూర్తిచేసుకున్నారు.రావుగారు బి.ఎ. చివరి సంవత్సరంలోఉండగా వేసవికాలంలో మేనమామ కూతురు సూర్యమణితో రామచంద్రపురంలో వివాహంజరిగింది.బి.ఏ.మొత్తంఒకేసారిపాసయ్యారు.ఆతర్వాత రామచంద్రపురం నాటక సమాజాలతో పరిచయంఏర్పడి,విరివిగాఎన్నో నాటకాలలో నటించారు.

సి.యస్.రావుగారు డిగ్రీ పూర్తయిన తర్వాత ఎం.ఏ(ఎకనామిక్స్)ను మధ్యప్రదేశ్‌లోని సాగర్‌యూనివర్సిటిలో చేరారు.ఎం.ఏలో40సీట్లువుంటే 35మందితెలుగువిద్యార్థులే వుండేవారు.తనసహాధ్యాయులుగా పోరంకిదక్షిణామూర్తి,తాళ్ళూరినాగేశ్వరరావు,రమేష్‌రెడ్డి, విజయరామరాజు,నవీన్‌కుమార్,గరికయ్య,వంటి వారితో ఎంతో పరిచయంఏర్పడింది. ఎం.ఏ.లోవుండగా సాహిత్యపరంగా ఒక్కఅక్షరం కూడారాయలేదు.అప్పటికే తాళ్ళూరి నాగేశ్వరరావు'సులోచన'పేరుతో కథలురాసేవారు.ఆ సాగర్‌యూనివర్సిటీలో ఉన్న ఎన్.సి.సి.లో సి.యస్,రావుగారుచేరారు.అయిదునెలలు ఎన్.సి.సి.క్యాడర్‌గావున్నారు.వారికి ఐదవ బెటాలియన్‌ఆర్మీ ట్రైనింగ్ ఇచ్చారు.అప్పుడుసి.యస్.రావు మీద ఎంక్వయిరీ చేసారు.అందులో

---

1. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది: 29-08-2014

రావుగారు ఎస్.ఎఫ్.ఐ తరుపున అరెస్టు అయినట్లు తెలియడంతో అక్కడి కెప్టెన్ పిలిచి ఎన్.సి.సి. నుండి తొలగించారు. అలా21సంవత్సరాలకు ఎం.ఏ.నుపూర్తిచేసుకున్నారు. ఆ తర్వాత రావుగారి తొలిజీవితం ఆరంభించారు.

సి.యస్.రావుగారు బి.ఇ.డి.నిరాజమండ్రిలోని ప్రభుత్వఉపాధ్యాయశిక్షణాకాలేజిలో చదువుకున్నారు. అక్టోబర్2నజరిగే గాంధీజయంతి సందర్భంగా సామూహికంగా విద్యార్థులు నూలువడకటం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆ కార్యక్రమాన్ని విద్యార్థినాయకుడిగా సి.యస్.రావుగారు వుంటారు. ఆకాలేజి ప్రిన్సిపాల్ దీన్‌దయాళనాయుడు విద్యార్థులకు బెస్ట్ వాలంటరీ సర్టిఫికేట్‌ను సి.యస్.రావుకు ఇస్తాడు. విద్యార్థినుల తరుపున ఉన్నలీడర్‌కు సర్టిఫికేట్ ఇవ్వలేదని,ఆమె సి.యస్.రావునుఅడుగగా,ఆయన ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్ళి మహిళా లీడర్‌కు ఒక సర్టిఫికేట్ ఇవ్వమని అడగ్గావారు అడిగితే ఇచ్చేది సర్టిఫికేట్‌కాదు అంటారు. చివరకు ఆమెకు కూడా సర్టిఫికేట్‌ను రావుగారు ఇప్పిస్తారు.

## 1.4. వివాహం-సంతానం:-

సి.యస్.రావుగారికి1956 మే 5వ తేదీన తన మేనమామగారి కూతురు సూర్యమణితో వివాహం జరిగింది. సి.యస్‌రావుగారి నాయనమ్మ సుబ్బమ్మ, తల్లి సత్యవతి, భార్య సూర్యమణిలు కూడా దినవహివారి ఆడపడుచులు. దినవహివారి గోత్రం హరిదన:,దినవహి భీమశంకరం-కామేశ్వరి దంపతులకు కొడుకు చినబాపిరాజు,కూతురు సత్యవతి జన్మించారు. చినబాపిరాజు- భుజంగమాంబ దంపతులకు అయిదుగురు సంతానంలో కొడుకులు భీమశంకరరావు,వెంకట్రావు. కూతుళ్ళు కామేశ్వరి, సూర్యమణి,దేవకీరాణి. భుజంగమాంబ తన తల్లిపేరును కూతురు సూర్యమణికిపెట్టుకున్నారు. సూర్యమణికి మొదట అనుకున్న పేరు సూర్యప్రకాశంకాగా సూర్యమణిగా మార్చారు. ఆ దంపతులకు నాల్గవ సంతానంగా,రెండవ కూతురుగా “సూర్యమణిగారు11-11-1938 శుక్రవారంనాడు మాతామహుల ఇంటిలో మేడపాడులో జన్మించారు. సూర్యమణిగారు కోటరామచంద్రాపురం మిషనరీ స్కూల్‌లో 8వతరగతి వరకు చదువుకున్నారు. వివాహం నాటికి సి.యస్.రావుగారి వయస్సు 20సంవత్సరాలుకాగా సూర్యమణిగారి వయస్సు 17సంవత్సరాలు. వారిద్దరిది మేనరికం వివాహం. నేటి కాలానికి అది బాల్యవివాహం అయినప్పటికి ఆనాటి కాలానికి ఆలస్యంగా జరిగిన వివాహమేనని చెప్పవచ్చు. తనభర్తకు వచ్చిన పేరు తనకు వచ్చినట్టే భావించే ఇల్లాలు సూర్యమణిగారు.”[1]

---

1. రచయిత సి.యస్.రావు భార్య సూర్మమణిగారితో ముఖాముఖి తేది: 21-11-2014

సి.యస్.రావు-సూర్యమణి దంపతులకు ఒక కుమార్తె,ఇద్దరుకుమారులు కలిగారు. వారిది కాంపాక్ట్ కుటుంబం.కొడుకులు,కోడల్లు,కూతురు, అల్లుడు, మనువల్లు, మనవరాళ్లతో అన్యోన్యంగా ఉంటూ ఇంటికి వచ్చే స్నేహితులతో,సాహితీవేత్తలతో,పరిశోధకులతో, నటులతో, నాటకకళాకారులతో,నిరంతరాయంగా చర్చలు జరుపుతూ కావాల్సిన వారికి కావాల్సిన సలహాలు ఇస్తూ ఆనందంగా ఉన్నారు.

పెద్దకూతురు సత్యాదేవి బి.కాం చదువుకుని భర్త మైత్రావరుణ్ అమెరికాలో స్థిరపడి గృహిణిగా బాధ్యతలు నెరవేర్చుతున్నారు.పిల్లలు రమేష్,రమ్యలు.

పెద్దకొడుకు సి.వి.రామన్(సైంటిస్ట్ పేరుపెట్టుకున్నారు)బిటెక్ కంప్యూటర్స్ చదువుకుని సింగపూర్ ప్రభుత్వానికి టాక్స్కన్సల్టెంట్గా ఉన్నారు. పెద్దకోడలు అనూరాధ బియస్.సి మ్యాథ్స్ చదువుకుంది. పిల్లలు గౌతమ్.

చిన్నకొడుకు రాజేష్,బికాం ఎల్ఎల్బి,చదివికొన్నాళ్ళు లాయర్గా పనిచేసారు.ప్రస్తుతం అకౌంట్ మేనేజ్ ఆడ్మినిస్ట్రేమేనేజర్గా గీతాంజలి స్కూల్లో పనిచేస్తున్నారు.చిన్న కోడలు అరుణ ఎంఏ.మ్యాథ్స్ చదువుకుని ప్రస్తుతం గృహిణిగా భాధ్యతలు నిర్వర్తిస్తుంది.పిల్లలు శ్రేయశ్రీ.

సి.యస్.రావుగారి మనమళ్ళుగౌతమ్,రమేష్,మనుమరాళ్ళు శ్రేయశ్రీ,రమ్యలు.అలా సి.యస్.రావుగారు తనభార్య,కొడుకులు,కొడళ్ళు,మనమళ్ళు,మనమరాళ్ళతో ఉమ్మడి కుటుంబంగా కలిసివుంటూ ఇంటి నెంబరు-409,మంజరి అపార్ట్మెంట్స్,6-3-1102, సోమాజిగూడ,హైదరాబాదులో తన విశ్రాంత జీవితం గడుపుతున్నారు.

## 1.5.తొలి జీవితం:-

సి.యస్.రావుగారు ఎం.ఏను చదువును పూర్తిచేసుకున్నతర్వాతకొంతకాలం స్వగ్రామంలో నిరుద్యోగిగా వున్నారు.ఎస్.ఎఫ్.ఐ.లీడర్గా వున్నప్పుడే రావుగారికి ఎంతోమంది రాజకీయనాయకులతో పరిచయాలు వున్నాయి.అలా ఏదైనా ఉద్యోగంచేయాలని తలచివారిని కలిసారు.రావుగారు తొలిసారిగా MLCమెండుసూర్యారావు దగ్గరసెక్రటరీగా,ట్రాన్స్లేటర్గా రెండునెలలు పనిచేసారు.అప్పుడు పెద్దపెద్ద రాజకీయనాయకులతో పరిచయాలు పెరిగాయి. ఆ రాజకీయనాయకుల జీవితాలు దగ్గరగా చూసారు.సి.యస్.రావుగారికి పరిచయం ఉన్న రాజకీయ నాయకులలోMLA కేశవలక్షీనారాయణ,రామచంద్రపురం MLA రాజారాం, మహిళా MLAఅమ్మనరాజా,ఎ.సి.సుబ్బారెడ్డిలే కాకుండా అప్పటి C.M.కాసుబ్రహ్మానందరెడ్డిగారితోనూ, మరియు నీలంసంజీవయ్య,పి.వి.నరసింహారావులతోనూ పరిచయం వుంది.MLAలు వావిలాల గోపాలకృష్ణయ్య,తెన్నేటివిశ్వనాథం,మంత్రి వెంకటరాజులతో(బాపట్ల)చాలాస్నేహంవుంది.ఆ

తర్వాత ప్రభుత్వఉద్యోగాలకు అనర్హత వేటుపడటం జరిగింది.మరల హైద్రాబాద్‌కి వచ్చి రామచంద్రాపురంMLAరాజారాంగారి రూమ్‌లో కొంతకాలం వున్నారు.

జేగురుపాడు,కడియం గ్రామాల మధ్యన వున్న మాధవరాయుడుపాలెం,కొంతభాగం జేగురుపాడులో,కొంతభాగం కడియంగ్రామంలో కలిసివుండేది.అప్పట్లో రెండువేలకుపైగా జనాభావుంటే పంచాయితీగా,ఐదువందలకుపైగా జనాభా వుంటే గ్రామపంచాయితీగా గుర్తింపునిచ్చేట్లు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.దాంతో మాధవరాయుడుపాలెంను గ్రామపంచాయితీగా గుర్తించడానికి మెండుసూర్యారావుతో కలిసి సి.యస్.రావు ఆ నియోజకవర్గ MLAబత్తినసుబ్బారావు చేతులమీదుగా అప్పటి పంచాయితీ మంత్రి నీలంసంజీవయ్యకు ఆ జీవో ప్రకారం తమ గ్రామానికి,గ్రామపంచాయితీగా గుర్తింపునిప్పించమని వినతిపత్రాన్ని సమర్పించారు.సి.యస్.రావు ఇచ్చిన వినతిపత్రం,దానికి సంబందించిన డైరెక్టర్‌మంత్రి సింహాద్రినాయుడు దగ్గరికి వెళ్ళింది.బత్తినవారితో కలిసి రెండుసార్లు ఆమంత్రిని కలిసి రావడంతో ఆ గ్రామానికి గ్రామపంచాయితీగా గుర్తింపునిస్తున్నట్లు జీవో వచ్చింది.దానికోసం జేగురుపాడు గ్రామంవారు హైకోర్టులో రిట్ వేసారు.వారికి వ్యతిరేకంగా విజయరామారావు,కాంతారావుల సహాయంతో సి.యస్.రావులు తమ గ్రామం తరుపున ధనుర్భాసు అనే లాయర్‌ద్వారా కేసును గెలిచారు.మాధవరాయుడుపాలెం గ్రామపంచాయితీగా గుర్తింపురావటం,అదే సమయంలో రాష్ట్రం మొత్తం పంచాయితీ ఎలక్షన్స్‌ల కోసం నోటిఫికేషన్‌రావటం ఒకేసారి జరిగాయి.

## 1.6.రాజకీయజీవితం:-

మాధవరాయుడుపాలెం గ్రామానికి తొలిసారిగా గ్రామపంచాయితీ హోదారావటం, సర్పంచ్‌కోసం ఎలక్షన్స్ తొలిసారి కావటం జరుగుతుంది.దానితో ఆ గ్రామం రెండుపార్టీలుగా చీలిపోయి పోటిపడే పరిస్థితిఏర్పడింది.మెండుసూర్యారావు సలహాప్రకారం “గ్రామంలోని రెండు పార్టీలు ఏకాభిప్రాయానికివచ్చి పంచాయితీబోర్డుప్రెసిడెంట్‌గా సి.యస్.రావును ఎన్నుకునేందుకు అనుమతి కోసం వారి తండ్రి రామారావు వద్దకు ఆ గ్రామ ప్రజలు వెళ్లారు.అప్పట్లో అందరూ రావుగారిని‘అబ్బాయిగారు’అని పిలిచేవారు.అబ్బాయిగారిని మీరు ప్రెసిడెంటుగా ఒప్పుకుంటే ఊరు రెండుముక్కలయిపోకుండా ఐక్యమత్యంగా వుంటుంది.మాస్టారూ...కొత్తగాఏర్పడిన పంచాయితీబోర్డు కాబట్టి చదువుకున్నాయన మాకు తెలిసినాయిన అబ్బాయిగారుంటే బావుంటుందని మేమంతా అనుకున్నాం.తమరు మా కోరికను కాదనరనే నమ్మకంతో వచ్చాం అన్నారు.రామారావుగారు ఒక్కక్షణం ఆలోచించివాడు పుట్టినఊరికివాడు ఉపయోగపడుతున్నాడు అంటే అంతకంటే నాకు ఆనందం ఏముంది?మీరందరూ వాడే ఈ ఊరికి ప్రెసిడెంట్ కావాలని

కోరుకోవటంకూడా నాకు ఆనందంగానే ఉంది అని అన్నారాయన."[1]సి.యస్.రావుగారిని అప్పటికప్పుడే వారంతా జేజేలు కొట్టడంతో ఆయన ఉక్కిరిబిక్కిరి అయ్యారు.ఎన్నో ఉద్యోగాల్ని కోల్పోయిన ఆయనకి ఒక పంచాయితీకి ప్రెసిడెంట్‌గా ఎన్నకోడానికి ప్రజలే వచ్చి కావాలని కోరుకోవటం ఎంతో తృప్తినిచ్చిందని,ఉద్యోగానికి పనికిరాని వ్యక్తిని పుట్టిన ఊరుకే వుపయోగపడుతున్నందుకు ఏంతో ఉప్పొంగిపోయారు.ఒక ప్రభుత్వ ఉద్యోగం కంటే మరింత పెద్ద బాధ్యతే తనకు దక్కిందని మురిసిపోయారు.

సి.యస్.రావుగారికి ఇక్కడే ఒక తిరకాసు జరిగింది.ప్రజలందరితో కలిసి నామినేషన్ వేయడానికి వెళ్ళగా ఓటర్‌గా రావుగారి పేరు నమోదు కాలేదు.దానితో ఆ గ్రామస్థులు అందరూ ఏమి చేయాలో అని ఆలోచించుకుని రావుగారినే సలహాఅడిగారు.ఎవరూ నామినేషన్ వేయకుండా వుంటే ఆ ఎలక్షన్‌ను వాయిదా వేస్తారని అనడంతో ఆ విధంగానే ఎవరూ నామినేషన్ వేయనందుకు ఆ ఎలక్షన్‌ని కొద్దిరోజులు వాయిదా వేసారు.ఆ తర్వాత రావుగారు ఒక రూపాయికట్టి ఓటర్‌గా అప్లయిచేయగా అది 21రోజులకు రావడంతో నామినేషన్ వేయడం,ఆ సాయంత్రానికే సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అలాసి.యస్.రావుగారు తన 21వఏటనే ఆగ్రామానికి తొలిసర్పంచ్‌గాఎన్నుకోబడ్డారు.1959నుండి1964వరకు ఐదేళ్ళు సర్పంచ్‌గాపనిచేసారు.గ్రామజీవితాలని ఆకళింపు చేసుకోవడానికి ఆ పదవీకాలం ఎంతగానో ఉపయోగపడిందిఅంటారు.గ్రామరాజకీయాలు ఎంతమొండిగా,పట్టుదలగా,ఉంటాయో అర్థమయింది రావుకు.ఆఅయిదేళ్ళూ ప్రెసిడెంట్‌గాబాధ్యతలు నిర్వహిస్తుంచడానికి సహాయంగా ఉన్నమిత్రులు గుర్రాలరాములు,బ్రహ్మాజీరావు,సత్యనారాయణ,సంగీతసూరన్న,చంద్రరావు వంటి సాన్నిహిత్యం తనభావిజీవితం మీద భావిరచనావ్యాసంగం మీద ఎంతోప్రభావం వుంది.

సి. యస్.రావు సర్పంచ్‌గాఒకసారి కాకినాడ కలెక్టర్‌ప్రతాపరెడ్డిని కలవటానికి వెళ్ళారు. "విజిటింగ్‌కార్డు పంపగా,లోపలికి రమ్మని పిలవగా రావుగారువెళ్ళితే,కలెక్టర్‌చూసి,వేర్ ఈజి యువర్ సర్పంచ్?అన్నారు.నేనే అనగానే కలెక్టర్ వెల్ కమ్ యంగ్‌మేన్ అని కుర్చీలోంచి లేచి షేక్‌హ్యాండ్ ఇచ్చి కూర్చోబెట్టారు.అప్పట్లో పంచకట్టకుండా ఫ్యాంటూ,షర్టువేసుకున్న సర్పంచ్‌ను నేనే మరి!అలా కలెక్టర్‌తో బాగా సాన్నిహిత్యం పెరిగింది."[2]సి.యస్.రావు మాధవరాయుడుపాలెం గ్రామాన్ని అభివృద్ధిపథంలోకి నడిపించి ప్రజలనమ్మకాన్ని నిలబెట్టారు.అప్పట్లో పంచాయితీ, సమితి,జిల్లాపరిషత్‌లుగా వుండేవి.తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ తోటరామస్వామి,

---

1. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది: 4-06-2015
2. రచయిత సి.యస్.రావుతో ముఖాముఖి తేది:12-09-2015

రాజానగరం సమితి అధ్యక్షుడు బొడ్డుముత్యాలరావు 1960లో ఆ సమితిలో వున్న హరిజన్ వసతిగృహాలకు కమిటికి సభ్యునిగా రావుగారుఎన్నుకోబడ్డారు.

మన దేశానికి 1964లోచైనాతోయుద్ధంరావడంతో ఎందరోయువకులను ఆర్మీలోకి చేర్చుకున్నారు.యంగ్ఎఫెక్ట్ పి.జి విద్యార్హతగల సర్పంచ్గావున్న సి.యస్.రావుగారు దగ్గర నుండి ఎందరోయువకులను ఆర్మిలోకి చేర్పించి తనదేశభక్తిని చాటుకున్నారు.సి.యస్.గారు మాధవరాయుడుపాలెం గ్రామంకోసం ఎన్నో సంక్షేమకార్యక్రమాలు చేసారు.ఫిషరిస్ డిపార్ట్మెంట్వారి దగ్గర నుండి ఓపెన్ టాప్పోర్ట్ కార్ అనే రెండుచేపలు తీసుకొచ్చి తమ ఊరి చెరువులోవేసి పెంచారు. ఆ చెరువులోని చేపలకు వేలంపాట నిర్వహించారు.రోడ్డుకిరుప్రక్కల కొబ్బరిమొక్కలు నాటించి వాటికి రక్షణగాతీగచుట్టించారు.ఒకటిన్నర కి.మి.గ్రావెల్రోడ్డు,అన్ని వైపులకు మట్టిరోడ్డులను పంచాయితీనే సొంతంగావేసింది.

మాధవరాయుడుపాలెం గ్రామపంచాయితీలోబ్రహ్మాజీరావు,ఎమ్.రాములు, గంగరాజు,చంద్రరావు,హరిజనసభ్యులు దానయ్య ,కాకిలేటివీరయ్య,ఒకమహిళాసభ్యురాలు వార్డుసభ్యులుగావున్నారు.అందరూసమానంగానేకూర్చునేవారు.ఆఊరిలో వున్న రామాలయంలో శ్రీరామనవమి పండుగకు సీతారామకళ్యాణం జరిపించిన సంవత్సరంలోనే రావుగారికి ఒకకూతురుపుట్టింది.ఆపండుగకు మురమండలోని భోగంవారిచేత మేజువాణి చేయించారు.పెద్దవాళ్ళ వివాహానికి,అమ్మవారి తీర్థాలలో,గ్రామజాతరలలోనూ,పెద్దింటివాళ్ళ ఇండ్లలో జరిగేవివాహాలకు కూడా మేజువాణిఉండేది.వారికితాంబూలంపేరుతోడబ్బులిచ్చేవారు. మురమండ గ్రామంలోఉన్న రూరల్బ్యాంక్కమిటీలో ఒక భోగంకులస్తురాలైన ఒక మహిళ సభ్యురాలుగా ఉండేది.ఆ మురమండ జిల్లాపరిషత్ హైస్కూల్లో ఆగష్టు15న ముఖ్యఅతిధిగా సి.యస్.రావు పాల్గొన్నారు.ఆ పాఠశాలలో భోగంపిల్లలు చదువుకునేవారు."మురమండ గ్రామానికి ప్రక్కనవున్న ఏడిదగ్రామంలో కమ్యూనిష్టునాయకులను అణచడానికి మలబార్ పోలిసులు వస్తారు.వారు మురమండలోని భోగంవారిపై దాడిచేస్తారు.రావుగారు కలక్టర్ ప్రతాపరెడ్డిసహాయంతో రాజమండ్రిAspతో మాట్లాడిSIద్వారాభోగంవారికి రక్షణ కల్పించారు."[1] రాజమండ్రి మిషనరీ హాస్పిటల్ డాక్టర్ ఇరామ్స్తో తనఊరిలోనే ఎన్నోసార్లు వైద్యక్యాంపులు నిర్వహించారు.

రాజకీయాలు కులప్రాతిపదికన ఆరంభమైనాయి.ఆర్థికస్థోమత వున్నవారు మాత్రమే రాజకీయాలకు పనికివస్తారు అనే భావన కలగటం ప్రారంభమైంది.ఆ సమయంలో రావుగారు బి.ఈ.డి.ని పూర్తిచేసారు.రావునుఅబ్బాయిగారు అని పిలిచేవారే ఎక్కువ,ప్రెసిడెంట్గారు అని

పిలిచేవారు తక్కువ.గ్రామప్రజలు వారి సొంతపనుల నిమిత్తం ప్రభుత్వఆఫీసులకు రావుగారిని తీసుకెళ్ళేవారు.వారిదారిఖర్చులు,భోజనఖర్చులు కూడా రావుగారే పెట్టుకోవలసి వచ్చేది.దాంతో ఆదాయం ఇబ్బంది అవడంతో నాలుగువేలరూపాయల అప్పు మిగిలింది.ఏనాడూ ఎవరికి లంచంఇవ్వలేదు,తీసుకోలేదు.అప్పటికే రావుగారి సర్పంచ్ పదవీకాలం ముగిసింది.1964లో వేసవికాలంలో జరిగిన ఎలక్షన్‌లో కాపుకులస్థుడైన సంగీతసూరన్న గెలిచాడు.ఆనాటి నుండి రావుగారు రాజకీయాలకు దూరంగా వున్నారు.అలారావుగారు ఎన్నోరకాల కార్యక్రమాల ద్వారా తన గ్రామాన్ని అభివృద్ధిపరిచారు.ఆసంవత్సరమే తండ్రి రామారావు హెడ్మాష్టారుగా వుద్యోగ విరమణ చేయటంతో కుటుంబం మొత్తం రాజమండ్రికి మకాం మార్చారు.

# 1.7.ఉద్యోగజీవితం:-

సి.యస్.రావుగారి తండ్రి రామారావుగారు ఉద్యోగవిరమణచేయటంతో పెద్దకొడుకైన రావుగారిపైనే కుటుంబభారం పడింది.తన చదువుకుతగ్గ ఉద్యోగంకోసం ప్రయత్నాలు ఆరంభించారు.ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో తన BA,MA.Bedలను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.దానిద్వారా ద్రాక్షారామం పైడాజమిందారీస్కూల్‌లో,మురమండలోహైస్కూల్‌లో టీచర్‌గా ప్రయత్నంచేసినా కూడా ఆ రెండుచోట్ల ఉద్యోగంరాలేదు.తనకి కూడా ఆ ప్రాంతాలలో పనిచేయటం ఇష్టంలేనందున వంద రూపాయిలతో హైదరాబాద్ వచ్చారు.గరిమెళ్లకృష్ణమూర్తి ఇండస్ట్రియల్ఏరియాలో ఓల్డ్‌మైసూర్‌కేఫ్‌లాడ్జ్‌లో నెలకు రూమ్అద్దె నాలుగురూపాయలకు దిగారు.ఉద్యోగం కోసం అన్వేషణ ఆరంభించారు.సి.యస్.రావుగారికి సహధ్యాయుడు, బి.ఈ.డి.లోమిత్రుడు చారి (బి.ఈ.డి.లోస్టూడెంట్స్‌సెక్రటరిగా పోటీచేసి గెలిచాడు)అతని భార్య కాన్పుకోసం రాజమండ్రి నుండి పుట్టింటికి హైద్రాబాద్‌కు వచ్చిన విషయం తెలుసుకుని పలకరించడానికి వారింటికి వెళ్ళారు.ఆ సమయంలో ఆవిడ సలహా ప్రకారం కేశవమెమోరియల్ హైస్కూల్‌లో ఇంటర్వ్యూకు వెళ్ళారు.ఆస్కూల్ ప్రిన్సిపాల్ కండేరావ్ కులకర్ణి(మహారాష్ట్ర) ఇంగ్లీషువాచకంలోని కింగ్ఆఫ్‌క్రికెటర్ సి.కె.నాయుడు పాఠంచెప్పమనగా,నేను బి.ఈ.డీచేసిన అభ్యర్థిని ప్రిపేర్‌అవ్వకుండా చెప్పకూడదని అనడంతో వారు నవ్వి,తన ధైర్యానికి మెచ్చుకుని ఆపుస్తకం రేటురూ.8వుండగా,పదిరూపాయిలు ఇచ్చి కొనుక్కుని ప్రిపేర్ అయి రేపువచ్చి చెప్పమన్నారు.ఆ మర్నాడు చక్కగాపాఠంచెప్పి పిల్లల్ని,టీచర్స్‌ను మెప్పించడంతో ఆ ఉద్యోగానికి ఎంపికయ్యారు.1964జూలైలో ఇంగ్లీషు టీచర్‌గా చేరారు.ఆ తర్వాత తన పెద్దతల్లి అన్నపూర్ణగారి అల్లుడు ఇంటిలో ఒక నెలరోజులు వున్నాడు.తొలిజీతం అందుకున్నాక పాఠశాలకు దగ్గరగా,

తన సహాధ్యాయి చావలివిశ్వనాథం ఇంటిలో చిక్కడపల్లిలో అద్దెకు నెలకు నలభైరూపాయిలకు దిగారు.రాజమండ్రి నుండి తన భార్య సూర్యమణి,కూతురును తీసుకుని రెండుగోనేసంచుల సామన్లతో మాత్రమే ఆఇంటిలోకి తననూతన దాంపత్యజీవితాన్ని రావుగారు ఆరంభించారు.

సి.యస్.రావు పనిచేస్తున్న పాఠశాలలో తనకు సూపర్‌వైజర్‌గా భుజంగరావు,సహా ఉద్యోగులుగా నిఖిలేశ్వర్, లింగమూర్తి(ఆంధ్ర విశ్వహిందూపరిషత్ అధ్యక్షుడు)వున్నారు. రావుగారికి ఒక సంవత్సరం వరకు బి.ఏ.,బి.ఈ.డి.స్కేల్ జీతం ఇచ్చారు.ఇక్కడే నిఖలేశ్వర్ ద్వారా దిగంబరసాహిత్యం పరిచయం అయింది.నారాయణగూడలో త్రిపురనేనిగోపిచంద్‌గారి ఇల్లు వుండేది.వాళ్ల అబ్బాయి రమేష్‌గారు'గోపిచంద్‌ఆర్ట్స్'అనే సంస్థను స్థాపించి దాని ద్వారా నాటకపోటీలు నిర్వహిస్తూ,నాటకాలను,నాటకకళాకారులను ప్రోత్సహిస్తుండేవారు.రమేష్‌గారి అబ్బాయి రాంగోపాల్,సి.యస్.రావుగారి విద్యార్థే,అలాక్రమంగా త్రిపురనేని రమేష్‌తో ఏర్పడింది.ఆవీధిలో చంద్ర,మరికొద్ది దూరంలో శ్రీపతి ఉండేవాడు.

## 1.8.సాహిత్య వ్యాసంగం:-

తెలుగుసాహిత్యంలో ఆధునిక యుగారంభదశ కందుకూరి వీరేశలింగంపంతులుగారు, గురజాడఅప్పారావులతో ప్రారంభమై నూతనమార్గాల్లో పయనిస్తు సమకాలీనసాంఘికజీవితాన్ని స్వీకరిస్తూ,ప్రజాజీవనానికి దర్పణంపడుతూ సామాజికసంస్కరణేధ్యేయంగా ఆరంభమైంది. సాంఘికసంస్కరణోద్యమంగా అది తెలుగుసాహిత్యానికి ఆరంభదశకాగా,రాయప్రోలు సుబ్బారావు,దేవులపల్లికృష్ణశాస్త్రీవంటి కవులతో భావకవిత్వోద్యమంతో క్రొత్త అలంకారాలు కూర్చడం రెండవదశ,భావకవిత్వానికి వ్యతిరేకంగా శ్రీరంగంనారాయణబాబు,శ్రీ శ్రీ,పఠాభి,వంటి కవులు ప్రపంచ సాహిత్యవిధానాలకు ప్రభావితులైఅభ్యుదయ కవిత్వఉద్యమాన్ని ప్రచారం చేయటం మూడవదశ కాగా,ఆ తర్వాత దిగంబరకవిత్వోద్యమం,విప్లవకవిత్వోద్యమం,స్త్రీవాద సాహిత్యం,దళితవాదసాహిత్యోద్యమం,ప్రాంతీయవాదం,బి.సి.వాదం,ముస్లిం-మైనారిటీవాదం, మొదలైన ఉద్యమాలతో తెలుగుసాహిత్యం ప్రకాశించింది.

ఆనాటి నుండి ఈనాటి వరకు తెలుగురచయితలు,తమకు నచ్చిన కవిత్వోద్యమాలకు ప్రాతినిథ్యంవహిస్తూ,అన్నిరకాల సాహిత్య ప్రక్రియల ద్వారా తమ భావాలను వ్యక్తీకరిస్తూనే వున్నారు.కవి లేదా రచయితల యొక్క రచనావ్యాసంగాలను పరిశీలించిన వారుఏదో ఒక కవితోద్యమాలకు అనుకూలంగానూ,సానుభూతికలవారుగాను కనిపిస్తారు.కాని కొందరు రచయితలు ఏ కవితోద్య ఛత్రంలో ఇరుక్కోకుండా సమకాలీన సామాజికస్పృహతోనే రచనలు చేస్తున్నారు.అలాంటి వారిలో సి.యస్.రావుగారు ముఖ్యుడు.

సి.యస్.రావుగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. నవలాకారునిగా,కథారచయితగా, నాటకకర్తగా, దృశ్యమాధ్యమరచయితగా,సంపాదకునిగా,నటునిగా, వ్యాసకర్తగా, ఇతరప్రక్రియల రచయితగా సి.యస్.రావుగారు అన్ని ప్రక్రియల్లోనూ,రచనావ్యాసంగాన్ని సృజించారు.

## 1.8.1.కథారచయితగా సి.యస్.రావు:-

తెలుగులో సంపూర్ణమైన ఆధునిక కథాలక్షణాలు కలిగిన తొలికథానికగా1910లో గురజాడఅప్పారావు రాసిన'దిద్దుబాటు'కథనుగుర్తించారు.దానికన్నా ముందు బండారు అచ్చమాంబ రాసిన'స్త్రీవిద్య'కథను నేటి విమర్శకులు,స్త్రీవాదులు,తొలితెలుగుకథానికగా గుర్తిస్తున్నారు.పైరెండింటిలో ఏకథముందు అనే వాదాన్ని పక్కనపెట్టి,తెలుగుకథను పరిశీలిస్తే ఎందరో రచయితలచేతుల్లోపడి రోజరోజుకు కొత్తరూపాలను దిద్దుకుంటూ ఎన్నోమార్పులతో ఎంతోఎత్తుకుఎదిగి అంతర్జాతీయకీర్తిని అందుకుంది.తెలుగు కథాసాహిత్యాన్ని వస్తువు,ఇతివృత్తం దృష్టా పరిశీలిస్తే సుమారు యనభై రకాలకథలుగా విమర్శకులు,పరిశోధకులు వర్గీకరించారు.

ప్రతి కథారచయిత వెనుక ఒకకథ వుంటుంది.ప్రతికథ వెనుక ఒకకథ వుంటుంది. వారు ఆ కథలు రాయడానికి నాంది ఎప్పుడు,ఎక్కడ?కథ ఎప్పుడుమనస్సులోబీజంగా నాటుకుని, మొలకెత్తిపెరిగి పుష్పిస్తుంది.అప్పుడు అదికథగా పాఠకులకు కనిపిస్తుంది.ఆకథలకు ఆలంభమైన సన్నివేశాలు,పాత్రలు,వాటిమధ్య సంఘర్షణలు అన్నింటిని రచయిత ముందుగా ఊహించుకుని కథానిర్మాణం చేస్తారు.రచయిత జీవితానుభవాలనుండే కథలు వెలువడతాయి.అవి సామాజిక స్పృహను కలిగివుండాలి.అలా సామాజికస్పృహతో కథలురాసే అతి కొద్దిమంది రచయితలలో సి.యస్.రావుఒకరు.

సి.యస్.రావుగారు సుమారు నూటికి పైచిలుకు కథలు రాసారు. వారికథలన్నీ జీవితానుభవం నుండే పుట్టాయి.'నాకథలు కాలక్షేపంకోసం రాసినవికావని ఆయనే మనసువిప్పి చెప్పుకున్నారు.వారి కథలు ఒకలక్ష్యం ఒకప్రయోజనం కొరకేరాసినవనిఅర్థం.ప్రతిఊరికీ, నగరానికీ,రాష్ట్రానికీ,దేశానికీ,సరిహద్దులు,చుట్టుకొలతలు వున్నట్లు ప్రతిరచయితకు మానసికమైన పరిమితులతోపాటు,భౌగోళికమైన పరిధులు కూడా వుంటాయి.ఆ విధంగానే సి.యస్.రావుకూడా తూర్పుగోదావరిజిల్లా మనిషి కాబట్టి వారికథల్లో గోదావరి వరదపొంగు కనిపిస్తుందని పురాణంసుబ్రహ్మణ్యశర్మ'అన్నారు.వారికి గోదావరిజిల్లాల ప్రజలజీవితం గురించి క్షుణంగా తెలుసు.ఆ కథల్లో రావుగారికి భాషమీద అధికారంతోపాటు కథకథనశక్తి కంటే లక్ష్యశుద్ధి,సాంఘికన్యాయం కొరకు పోరాడటంపట్ల వారికిగల ప్రగాఢమైనవాంఛ ఆ కథల్లో ప్రత్యక్ష్యంగా ద్యోతకమౌతుంది.

సి.యస్.రావు కథల్లోని వస్తువు,శిల్పం,రూపందృష్ట్యా ఎనిమిదిరకాలుగా వర్గీకరించడం జరిగింది.ఆ కథల్లోని వస్తువు రచయిత వ్యక్తిత్వానికి ప్రత్యక్షరూపాలు.ఇది స్థూలదృష్టితో చేసిన విభజన మాత్రమే.ఈ కథల్లోని ఒక్కొక్క కథ రెండు లేక మూడువర్గాలకు చెందేలాగా కూడా వుండవచ్చు.వారికథలు 'ఊరుమ్మడిబతుకులు','గుమ్మడిగింజలు',అనే రెండు సంపుటాలను నవయుగ,దేశకవితామండలివారు ప్రచురించారు.ఇప్పుడు ఆ సంస్థలులేవు. ఆ సంపుటాలలోని కథలను,మరికొన్ని కథలను కలిపి విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్‌వారు సి.యస్.రావు కథలు పేరుతో,రెండవసంపుటాలుగా ముద్రించారు.ఇంకా కొన్నికథలు అముద్రణారచనలుగా వున్నాయి.సి.యస్.రావు కథలు మొదటి సంపుటిలో 31కథలు,మొదటి ముద్రణ మార్చి2000కాగా,రెండవముద్రణ డిసెంబర్2010లో ముద్రించారు.సి.యస్.రావుకథలు రెండవసంపుటిలో 15కథలు నవంబర్2013లో ముద్రించారు.

**1.రాజకీయకథలు:-** భస్మసింహాసనం
మంచికళ్ళజోళ్ళు కొనుక్కోండి
అబద్ధం అధికారం
కోడికేసు
దారితప్పిన తెలివి
గవర్నమెంట్ గిత్త

**2.దళితకథలు:-** పావులు పాములుగా మారినవేళ
మార్పుకిమార్గం
ఇప్పుడు వీస్తున్నగాలి

**3.వేశ్యలకథలు:-** గంజాయిగొట్టాలు
పారిజాతం
కుసుమయజ్ఞం
మళ్ళీఎప్పుడొస్తారు?

**4.దోపిడికథలు:-** మంత్రసాని
గుమ్మడి గింజలు
ముసలెద్దు
రాజనీతి
మల్లెమొగ్గ

**5. జీవితపోరాట కథలు:-** రాజీ
పరదా
పూలపిల్ల
రాళ్ళెత్తిన వాళ్ళు
గుర్రం ఓడిపోయింది.

**6. బడుగులచైతన్య కథలు:-** కొరడా
లాంగ్‌బెల్
కొండమీద పెళ్ళి
ఊరుమ్మడి బతుకులు
బంగారమ్మ కమతం

**7. సంస్కరణ కథలు:-** ప్రశ్న
తీర్థం
అర్పణ
మనీషి
నీడలేని దేవుడు
దేవుడితో ఇంటర్వ్యూ

**8. మానవసంబంధ కథలు:-** చాలా
వేట
ఆయన
దోసెడు మల్లెలు
తీయని చేదుపుట
తీయని ఆకలి
మనుషుల్లో దేవుడు
ఖాళీ కుర్చీ
తొలి రాత్రి
పెవ్‌మెంట్
నమ్మకం
తెగినసాలెగూడు

## 1.8.2.నవలాకారునిగా సి.యస్.రావు:-

ఆధునిక తెలుగుసాహిత్య ప్రక్రియల్లో నవల ఒక అపూర్వసృజన.ఇది వచన కవితా వికాసానికి ఎంతో దోహదం చేసిన ప్రక్రియ.వ్యవహారికభాషను,మధ్యతరగతి ప్రజలజీవిత సమస్యలను తొలిసారిగా సాహిత్యంలోకి ప్రవేశపెట్టిన ప్రక్రియ నవల.తెలుగులో1878లో కందుకూరి వీరేశలింగంపంతులుగారు రాసిన'రాజశేఖరచరిత్ర'తొలినవలగా గుర్తింపు పొందింది.ఆ తర్వాత నవల అనేక శాఖోపశాఖలుగా విస్తరించి,చివరకు రావూరిభరధ్వాజగారి నవల 'పాకుడురాళ్ళు'2013 జ్ఞానపీఠపురస్కారాన్ని అధిరోహించింది.నవలలో ఏ కాలంలోని జీవితాన్నైనా తీసుకోవచ్చు.నవలల్లోని వస్తువునుబట్టి నవలలను 12 రకాలుగా వర్గీకరించారు.

కథారచయితగానేగాక,నవలాకారునిగా కూడా సి.యస్.రావుగారు గొప్పపేరు సంపాదించారు.సి.యస్.రావుగారు 12 నవలలు రాసారు.ఆ నవల్లోని వస్తువు దృష్ట్యా నాలుగు రకాలుగా విభజించాను.

1. **దళిత నవల:-** కమలమ్మ కమతం.
2. **స్త్రీ నవలలు:-** రవళి,రాతిపువ్వు,అమ్మకావాలి.
3. **సాంఘికనవలలు:-** సమాగమం,శివగంగ,ప్రేమమజిలీలు, కాంచనకుటీరం,హంసమంజీరాలు.
4. **అలభ్య నవలలు:-** అగ్నిపర్వతం,తపస్వీ,సౌందర్యసంగమం.

## 1.8.3.నాటకకర్తగా సి.యస్.రావు:-

సాహిత్యప్రక్రియలన్నింటిలోకి నాటకం అత్యంత శక్తివంతమైన సాధనం ప్రజా హృదయాన్ని సూటిగా స్పందింపజేసే శక్తి ఒక్క నాటకానికే వుంది.అలాంటి తెలుగునాటకానికి మహోజ్వలమైన చరిత్ర వుంది.ఎందరో నాటకకర్తలు తమ నాటక రచనలద్వారా తెలుగు నాటకసాహిత్యాన్ని సుసంపన్నం చేసారు.కాలానుగుణంగా తెలుగునాటకం సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నోమార్పులకులోనై ఏకాంకికలు,నాటికలుగా రూపాంతరం చెందింది.నాటకాలను దృశ్యనాటకాలు,శ్రవ్యనాటకాలు అని రెండురకాలుగా పిలుస్తారు. దృశ్యనాటకం ప్రదర్శించబడేది,శ్రవ్యనాటకం అనగా రేడియోనాటికలు.

కథారచయితగా,నవలాకారునిగానే కాకుండా నాటకకర్తగా సి.యస్.రావుగారికి తెలుగు నాటకసాహిత్యంలో ప్రత్యేకమైన స్థానంవుంది.వారి నాటకాలన్నీ సామాజికచైతన్యంతోనే రాసారు.రాసిన ప్రతినాటకం కూడా ప్రదర్శించబడింది.ఆ నాటకాలన్నీ ప్రేక్షకుల మన్ననలు

పొందాయి.ఎన్నో అవార్డులను సాధించాయి.వారి నాటకాలు ఇతివృత్తాన్నిబట్టి ఐదురకాలుగా వర్గీకరించాను.

**1.పద్యనాటకాలు:–** అన్నసూక్తమ్,

**2.రాజకీయనాటకాలు:–** రాళ్ళకినోళ్ళువస్తే, ఇప్పుడువీస్తున్నగాలి, కళ్ళుతెరండిరా?

**3.చారిత్రకనాటకాలు:–** జాతీయజ్యోతి,శ్రీకృష్ణదేవరాయవిజయం, తిరగబడ్డతెలుగుగడ్డ, భాగవతపోతన.

**4.హాస్యనాటకాలు:–** విష్ణుశర్మ ఇంగ్లీషుచదువు,గవర్నమెంట్‌గిత్త. సమాధికడుతున్నాంచందాలివ్వండి.తోలుబొమ్మలు

**5.సాంఘికనాటకాలు:–** ఊరుమ్మడిబ్రతుకులు,మానాన్నకావాలి ప్రాణంఖరీదు,ప్రశ్న,దుర్గ,కొటేల్లో.మనిషికొసంమనిషి.

## 1.8.4.శ్రవ్యదృశ్యమాధ్యమ రచయితగా సి.యస్.రావు:–

సి.యస్.రావుగారిని ప్రసారమాధ్యమాలవారు 'మీడియారైటర్'అని పిలుస్తారు. ఎందుకంటే వారు రాసిన రచనలు అన్నీ మీడియా మాధ్యమాలకే సంబంధించినవి.సినిమాలకు, టి.వి.సీరియల్స్‌కు,రేడియోలకు నాటకాలను,నాటికలను,కథలు రాసారు.అవి రావుగారికి ఎంతో పేరును తీసుకురావడమేకాక,ఎన్నో అవార్డులువరించాయి.

సి.యస్.రావుగారు ప్రాణంఖరీదు1978,ఊరుమ్మడిబ్రతుకులు,తరంమారింది, యజ్ఞం,నాయకుడు–వినాయకుడు,కమలమ్మకమతం1979,కుక్కకాటుకుచెప్పుదెబ్బ. మల్లెమొగ్గలు వంటి సినిమాలకు కథలు రాసారు.అందులో ఊరుమ్మడి బ్రతుకులు సినిమా బంగారునందిఅవార్డుతోపాటు ఉత్తమప్రాంతీయచిత్రంగాపురస్కారాన్ని పొందింది.

సి.యస్.రావుగారు15టి.విసీరియల్స్ దాదాపు 10 సినిమాలకు కథలు రాసారు. అయితే టి.విమాధ్యమానికి మాత్రం విస్తృతంగా రచనలు చేసారు.

1.కందుకూరివీరేశలింగంపంతులుగారి రాజశేఖరచరిత్ర నవలను అదే పేరుతోనాటకీకరణ చేసారు.దానిని దూరదర్శన్‌లో ఆరుభాగాల ఎపిసోడ్స్‌గా ప్రసారం చేయగా దానికి బెస్ట్ఎడ్యుకేషన్ ఫిలిమ్ అవార్డు లభించింది.

2.శ్రీశైలం దేవస్థానం గురించి 'శిఖరదర్శనం'పేరుతో రాసిన రచనను డాక్యుమెంటరీగా ప్రసారమైంది.

3.దూరదర్శన్‌టి.విలో 'జాతక కథలు' పేరుతో కొన్ని ఎపిసోడ్స్‌ను రాసారు.

4.చిలకమర్తిలక్ష్మీనరసింహం రాసిన 'గణపతి' నవలను అదే పేరుతో నాటకీకరణ చేయగా దానిని దూరదర్శన్‌లో ప్రసారంచేసారు.

5.పింగళిసూరన రాసిన'కళాపూర్ణోదయం'కావ్యాన్ని నాటకీకరణ చేయగా దానిని స్పాన్సర్ సీరియల్‌గా రూపొందించారు.

6.'ఏ గూటి చిలక' అనే నాటికను దూరదర్శన్ సింగిల్ ఎపిసోడ్‌ప్రోగ్రామ్‌గా ప్రసారం చేసారు.

7.'డామిట్ కథ అడ్డంతిరిగింది'అనే టి.వి.సీరియల్‌గా ప్రసారమైంది.దానికి టి.వి.సీరియల్‌లో ఉత్తమకథగా నందిఅవార్డును పొందింది.

8.కవిసమ్రాట్ విశ్వనాథసత్యనారాయణ రాసిన 'విష్ణుశర్మ ఇంగ్లీషుచదువు'అనే నవలను అదే పేరుతోనాటకీకరణం చేసారు.దానిని దూరదర్శన్‌కుప్రొడ్యూస్ చేసారు.అది ఆ తర్వాత నాటకంగా పుస్తకం రూపంలోకి వచ్చింది.

9.గురజాడఅప్పారావుగారి'కన్యాశుల్కం'నాటకంలో మొదటి సీనునూ దూరదర్శన్ కోసం టి.వి. సీరియల్‌గా రూపొందించారు.గురజాడ వర్ధంతి సందర్భంగా ప్రసారంచేసారు.

10.మీరూఆలోచించండి!పేరుతో టి.వీ.సీరియల్‌గా బ్యాలెట్ అనేనాటికను రూపొందించారు. ఇది రేడియోలో కూడా ప్రసారమైంది.

11.జాతీయటి.వికోసం'ఆంధ్రప్రదేశ్‌లోదేవాలయాలు'పేరుతోరాసారు.

12.దూరదర్శన్‌లో నవ్వులు-పువ్వులు','రాజీ-బుజ్జీ',పేరుతో కొన్ని బాలగేయాలు రాశారు.

13.కోటేట్లో అనే తిలక్ కథను నాటకీకరణం చేయగా దానిని దూరదర్శన్ ప్రసారం చేశారు.

14.సి.యస్.రావు రాసిన అన్నసూక్తమ్ పద్యనాటకాన్ని శ్రీవెంకటేశ్వరభక్తి ఛానల్‌వారు 'మహిమాన్వితుడు'పేరుతో 26ఎపిసోడ్స్‌గా ప్రసారంకాబడింది.

15.కాళ్ళకూరి నారాయణరావు రాసిన 'వరవిక్రయం'నాటకంలోని ఒక సన్నివేశాన్ని సి.యస్‌రావు నాటకీకరణం చేయగా దానిని దూరదర్శన్‌వారు ప్రసారంచేసారు.

## 1.8.5.ఇతర ప్రక్రియలరచయితగా సి.యస్.రావు:-

1 సి.యస్.రావుగారు కథారచయితగా,నవలాకారునిగా,నాటకకర్తగా,దృశ్యశ్రవ్య మాధ్యమరచయితగానే కాకుండా,అన్నిరకాల ప్రక్రియలను సృజించారు.నాటికారచయితగా, సంపాదకునిగా,వ్యాసకర్తగా,పాటలు,గేయాలు కూడా రాసారు.

### 1.8.5.1.నాటికాకర్తగా సి.యస్.రావు:-

సి.యస్.రావు నాటకాలేకాక,ఎన్నో నాటికలు రాసారు.నాటక ప్రదర్శనసమయం చాలా ఎక్కువగా వుంటుంది.ఒక నాటకాన్ని ప్రదర్శించే సమయంలో సుమారు నాలుగు లేక ఐదు

నాటికలను ప్రదర్శించవచ్చు.నాటిక కాలపరిమితి 15 నిమిషాల నుండి ఒకగంట మధ్యలో ప్రదర్శన పూర్తవుతుంది.నేటి కంప్యూటర్ యుగంలో నాటకాల ప్రాబల్యం పూర్తిగా తగ్గిపోవడంతో నాటికలు రూపంలో వెలుగులోకి వచ్చి ఎంతో ప్రాచుర్యాన్ని పొందాయి. అప్పటి నుండి నాటక అకాడమీలు కాస్త నాటికల అకాడమీలుగా మారాయి.అతి తక్కువసమయంలో ఎంతో విషయాన్ని సూటిగా,క్లుప్తంగాచెప్పడం,ప్రదర్శించటం జరుగుతుంది.కొందరు పెద్దలు, కళాభిమానులు నాటికపరిషత్తులుపెట్టి ప్రతిఏటా నాటికపోటీలు నిర్వహించి బహుమతులను ఇస్తూ,నాటికలనూ,నాటికా రచయితలనేకాక నాటకకర్తలను,ఇతర రంగస్థల కళాకారులను, నటులను ప్రోత్సహిస్తున్నారు.

సి.యస్.రావు మంచి నాటికారచయితగా పేరును సంపాదించుకున్నారు.వారు సుమారు 25పైగా నాటికలు రాసారు.పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం'వందగ్రంధాలు –సౌజన్యప్రచురణలు'అనే పథకంలో భాగంగా 2002ఫిబ్రవరిలో 13నాటికలను ఒక సంపుటిగా'సి.యస్.రావునాటికలు'గా ముద్రించారు.అందులో'ఊరుమ్మడిబ్రతుకులు'అనే నాటికను గోదావరి,రాయలసీమ,తెలంగాణా మాండలీకాల్లోరాసి,ముద్రించారు. దానిని పోరంకి దక్షిణామూర్తిగారు గోదావరిమాండలికంలోవున్న నాటికను తెలంగాణా,రాయలసీమ మాండలికాల్లో మాండలీకరణంచేసారు.అన్ని మాండలికాల్లో దానిని ప్రదర్శించారు.ఇది ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ అవార్డునేకాక ఎన్నో పురస్కారాలను గెలుచుకుంది.

అవి 1.ఊరుమ్మడిబ్రతుకులు(గోదావరి,రాయలసీమ,తెలంగాణ మాండలికాలు)
2.రాథామాధవీయం
3.కళ్ళు తెరండిరా
4.ప్రాణంఖరీదు
5.ఇప్పుడు వీస్తున్నగాలి
6.మానాన్న కావాలి
7.లవ్‌పాఠాలు
8.మాతో సహకరించండి
9.కోతికొమ్మబ్బరికాయ
10.బ్యాలెట్
11.మళ్ళీ ఎప్పుడొస్తారు?
12.మధురానగరిలో
13.సమాజానికి ఓ ప్రశ్న

## 1.8.5.2.వ్యాసకర్తగా సి.యస్.రావు:-

సి.యస్.రావు రాసిన తొలివ్యాసం‘చూపులు’అది బెంగుళూరు నుండిప్రజామిత్ర అనే పత్రికలో ప్రచురితమైంది.దానిని బి.ఎ చదివేరోజుల్లో రాయడంతో కాలేజిలో తన గ్లామర్ పెరిగిందని చెప్పుకున్నారు.ఆ వ్యాసంలో“అప్పుడే భూమ్మీదపడి కన్నుతెరచిన పసిపాపచూపుల దగ్గరనుండి జీవితయానం పూర్తిచేసుకుని తనవారిని వదలలేక,వదలలేక కన్నుమూయటానికి సిద్దంగా వున్న ఒకవ్యక్తి చివరి చూపువరకు తనకు తెలిసినన్ని,చూపులు,రావుగారు చూసినన్ని చూపులు”ఆవ్యాసంలో పొందుపరిచారు.ఆ వ్యాసంలో తెలియనితనం,అమాయకత్వం,తెలిసి తెలియనితనం,ప్రేమ,ఆత్మీయత,అనురాగం,అభిమానం,అవమానం,క్రోధం,ద్వేషం,ఈర్ష్య, పగ,ఓటమి,గెలుపు,నిస్సహాయత,నిస్పృహ...... ఆ స్థితులలోవున్న చూపులన్నీ అందులో వున్నాయి”[1]

తెలుగులో తొలినవలా మాసపత్రికగా చతుర వెలువడగా అందులో తొలినవలగా రావుగారి నవల ముద్రితమైంది.ఆ పత్రిక స్థాపించి 2014ఫిబ్రవరికి,ముప్పైసంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా చతురపత్రిక గురించి చతురలోనే ఒకవ్యాసాన్ని రావుగారు రాస్తూ “ఆ పత్రికకు కొన్ని ప్రమాణాలు విలువలు ఉన్నాయని చతురకు కావాల్సింది,కాలక్షేపనవలలు కాదని ఆలోచింపచేసేటువంటి వైవిధ్యమైన నవలలు కావాలని”[2]తన అభిప్రాయాన్ని తెలియచేసారు.

విపులపత్రిక 2012మే సంచికలో అడవిబాపిరాజుగారి‘వాన’ కథగురించి తెలియపరుస్తూ “అది కథకాదు అక్షరచిత్రం,గ్రామీణ జనజీవితాన్ని పల్లెవాతావరణాన్ని,అక్షర చిత్రాలుగాచిత్రించారని,కథ విషాదఛాయలతో ప్రారంభమైఆనందంగా,ఉల్లాసంగా, ముగుస్తుందని”[3]తన అభిప్రాయాన్ని వ్యాసంగా తెల్పారు.

జయంతి మాసపత్రికలో విశ్వనాథసత్యనారాయణ మీద‘ఆయన’అనే కథ రాసారు. విశ్వనాథసత్యనారాయణ రాసిన కథలన్నింటిని చదివి ‘చిన్నకథలు-నాఅనుభూతి’ అనే వ్యాసం రాసారు.ఇంకా‘ప్రతిభకుబందీ’ అనే వ్యాసంలో విశ్వనాథ వారి వ్యక్తిత్వాన్ని,సాహిత్యాన్ని, తీర్థప్రసాదాల్లా చక్కగా ఆవిష్కరింపజేసారు సి.యస్.రావుగారు.

---

1. సి.యస్‌రావు చతుర నవలలు-ముందుమాట
2. చతుర పత్రిక 2014 ఫిబ్రవరి సంచిక,పుటం24
3. విపుల పత్రిక 2012 మే సంచిక పుట:12

సి.యస్.రావుగారు ఇంకా గ్రంథాలకు సంపాదకునిగా,వ్యాసకర్తగా వున్నారు.అవి

1.తెలంగాణ,రాయలసీమ,మాండలికాల్లో పోరంకి దక్షిణామూర్తి .

2.ఆధునిక తెలుగు సాహిత్యంలో హాస్యం.

3.రసరంజని పత్రిక 25సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా'25వసంతాలరసరంజని' పేరుతో వ్యాసం రాసారు.

4.భమిడిపాటి కామేశ్వరరావుగారి ప్రహసనాలకు ముందుమాటలు రాసారు.

5.సప్తస్వరాల వీణాపాణి శ్రీపాద పినాకపాణి పేరుతో మిసిమి పత్రికలో వ్యాసం రాసారు.

6.కాళీపట్నం రామారావుగారి 90వ పుట్టినరోజు సందర్భంగా 'తెలుగు కథకు 90వ వసంతోత్సవం' పేరుతో తన అభిప్రాయాన్ని తెలిపారు.

ఇంకాఎన్నో గ్రంథాలకు,సంపాదకునిగా,సంకలనకర్తగా,సమీక్షకునిగా,వ్యాసకర్తగా, సి.యస్.రావుగారు తన ప్రజ్ఞను చాటుకున్నారు.

### 1.8.5.3.గేయకర్తగా సి.యస్.రావు:-

సి.యస్.రావుగారు పాటలు,గేయాలు కూడా రాసారు.పతివాడ సంపాదకీయంలో వెలువడిన'నవ్వులు-పువ్వులు'పత్రికలో కొన్నిపాటలు,పిల్లలగేయాలు రాసారు.తన రచనల్లో సందర్భానుసారంగా కొన్ని చోట్ల పాత్రలచేత కొన్ని గేయాలను పాడించారు.

**ప్రేమమజిలీలు** అనే నవలలో ఒక పాటను రాసారు.

"కవ్వించే కన్నుల దానా
సొట్టలబడే బుగ్గల దానా
నువ్వంటే నా కెంతో ఇష్టం
నువ్వు లేకుంటే నా బతుకే కష్టం..."

**కళ్ళు తెరవండిరా?** నాటికలోఅయిదేళ్ళకు ఒక్కసారివచ్చే ఓట్లపండుగ గురించి, రాజకీయనాయకుల అధికారదాహాన్ని వారి అవినీతిని ఎండగడుతూ రాసిన గేయం ఇది.

"దింపుతామురోయి-గద్దెదింపుతామురోయ్
నిన్ను దింపుతామురోయ్-
దుక్కలాగ బలిసిపోయి-గద్దె మీద కూకున్నావ్
రోడేత్తనని చెప్పి-కంకరు గుట్టలు పెట్టి
రాళ్ళనెక్లెసు నువ్వు-పెళ్ళానికి చేయించావు
రోడ్డంతా బూడిదగా-బుగ్గయి పోయిందిరోయ్

తింటే తిన్నావు గాని – కంకర కూడా తింటావా

ఏ ఓటంటే మాటలా – దాగుడు మూతలా!.......”

**బ్యాలెట్** అనేనాటికలో 7రంగాలు కలది.అందులో ప్రతిరంగం చివరలో రెండుపాదాల కవితలను పాటలుగా,గేయాలుగా రాసారు.అవి

మొదటిరంగం చివరలో శ్లోకం

‘పరిత్రాణాయ సాధూనాం........

సంభవామి యుగే యుగే.

రెండవరంగం చివరలో

‘ప్రజలంతా ఏకమైన – పరాజయము లేదురా

సంఘ సమైక్యంలోనే – నవధర్మం గెలుచునురా’

మూడవరంగం చివరలో

‘శ్రమజీవుల సుఖంకోరి – పాటుపడేవీరుడే

దైవసమానుడు ప్రజలకు – వేరే దేవుడేలరా!’

నాలుగోరంగం చివరలో

‘విప్లవచైతన్యధార – కద్దుకట్లులేవురా

ఆగదురా పోరాటం – అవనీస్థలినిండురా’

అయిదవరంగం చివరలో

‘ఉదయించే రవితేజం – అడ్డగించు నెవడురా

విప్లవాగ్ని ప్రజ్వరిల్ల ఆర్పగలుగు నెవడురా’

ఆరవరంగం చివరలో ఎటువంటి గేయంలేదు.

ఏడవరంగం చివరలో నాటికాంతంలో గేయం స్లోగన్లుతో ముగుస్తుంది.

“ధూర్తలోక దోపిడీల – కాల్చు అగ్ని కెరటమై
ఆర్తనాద మికలేదని – చాటుశక్తి ఇదేరా
స్వార్థపరుల మాయవలల పడని వాడే ధీరుడై
నవ సమాజ న్యాయముకై – నిలిచే మొనగాడురా
ప్రజలంతా ఏకమైన పరాయజము లేదురా
సంఘసమైక్యతలోనే – నవధర్మం గెలుచురా
బ్యాలెట్ జిందాబాద్ – బ్యాలెట్ జిందాబాద్”

# 1. 9. అవార్డులు –పురస్కారాలు: –

సి. యస్. రావుగారి సాహిత్యకృషికి ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలలోని సాహిత్యసంస్థలు ఎన్నో అవార్డులు,పురస్కారాలతోపాటు సన్మానాలను,సత్కారాలను పొందారు. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే బంగారు నంది నాటకోత్సవ అవార్డులు పొందారు.

1. 1991ఉత్తమ తెలుగు టీ. వీ. చిత్రాలకు రాష్ట్రప్రభుత్వం నంది బహుమతి అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి చేతుల మీదుగా 1-7-1992రవీంద్రభారతిలో సి. యస్. రావుకు అందించి సన్మానించారు.

2. 1998. 1997,1996సంవత్సరాల నంది నాటక నవదినోత్సవమ్ 1999మే23–31వరకు రవీంద్రభారతిలో జరిగిన నాటకపోటీలలో ఉత్తమ రచయితగా సి. యస్. రావును అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును సన్మానించారు.

3. 1999నంది నాటక సప్తాహం 2000మే22–28వరకు లలితకళాతోరణంలో జరిగిన పోటీల్లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేతుల మీదుగా సన్మానంపొందారు.

4. 2000నంది నాటకోత్సవంలో మళ్లీఎప్పుడొస్తారు? నాటికకు నందిబహుమతి వచ్చింది.

5. 2005నందినాటకొత్సవంలో తిరుపతిలో2006జనవరి18–24ఆంధ్రప్రదేశ్ రాష్ట్రచలన చిత్ర టి. వి. &నాటకరంగ అభివృద్ధి సంస్థ నాటకపోటీలు జరుగగా ఉత్తమరచయితగా రావుగారు నంది అవార్డును గెలుచుకున్నారు.

6. 2006నందినాటకోత్సవాలు 2007జనవరి18–24వరకు రాజీవ్‌గాంధీ ఆడిటోరియం నిజమాబాద్‌లో జరుగగా సి. యస్. రావుగారు రచయితగా నంది అవార్డును గెల్చుకున్నారు.

7. 2007నందినాటకోత్సవం నాటకపోటీలు 2008జనవరి18–24వరకు రాజమండ్రి శ్రీవేంకటేశ్వర ఆనంకళాకేంద్రంలో జరగ్గా రావుగారు నంది బహుమతి పొందారు.

8. 2008ఆంధ్రప్రదేశ్ రాష్ట్రచలన చిత్ర టి. వి. &నాటకరంగ అభివృద్ధి సంస్థ నాటకపోటీలు జరుగగా టి. వి. సినిమారచయితగా సి. యస్. రావుగారు నందిఅవార్డు పొందారు.

9. 'డామిట్‌కథఅడ్డంతిరిగింది'టి. వి. సీరియల్‌కు ఉత్తమకథగా నందిఅవార్డు వచ్చింది.

10. ఆరాధనసంస్థ 20వ వార్షికోత్సవం సందర్భంగా 7–8–2015నడా౹౹కొర్రపాటి గంగాధరరావు స్మారక నాటకరచయిత పురస్కారం అందిస్తూ సి. యస్. రావును త్యాగరాయ గానసభ,చిక్కడపల్లిలో సన్మానించారు.

11. వంశీఆర్ట్స్‌థియేటర్స్ సంస్థవారు 2014లో'వంశీబంగారు తెలంగాణ పురస్కారం'ఊరుమ్మడి బ్రతుకులు నాటికకు అందిస్తూ రావుగారిని సన్మానించారు.

12.'ఊరుమ్మడిబ్రతుకులు'అనే కథను,నాటకంగా,నాటికగా,సినిమాగా రూపొందింది.ఇదిఎన్నో అవార్డులను,పురస్కారాలను కైవసం చేసుకుంది.అవి బెస్ట్‌రీజనల్‌ఫిల్మ్ అవార్డును,ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ ఉత్తమరచయితగా,ఉత్తమనాటకఅవార్డులను,ఉత్తమ నాటకరచయితగా,ఆంధ్ర నాటకకళాపరిషత్ ఉత్తమనాటిక అవార్డును,ఉత్తమ నాటికరచయితగా,పొట్టిశ్రీరాములుతెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ నాటకరచయిత బహుమతిని పొందారు.1976లోఉత్తమప్రాంతీయ చలనచిత్రంగాను,ఉత్తమ కథారచయితగానూ బహుమతి వచ్చింది.

13.2014జూన్2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సాంస్కృతిక శాఖ అధ్వర్యంలో 'బంగారుతెలంగాణ నాటకాల తొలిపండుగ'పేరుతో 2014 సెప్టెంబరు12,13,15నరవీంద్రభారతిలో నిర్వహించిన నాటకాల పోటీల్లో ఊరుమ్మడి బ్రతుకులు నాటిక రచయితగా అవార్డును సి.యస్.రావు పొందారు.ఆ బంగారు తెలంగాణ నాటకాల తొలిపండుగగు సి.యస్.రావు సలహాదారునిగా నియమించబడ్డాడు.ఆ సందర్భంగా ఆ రాష్ట్ర సాంస్కృతికశాఖ మంత్రిచేత సి.యస్.రావును సత్కరించారు.

14.ఆంధ్రజ్యోతి నవలాప్రియదర్శినిపోటిలో 'రాతిపువ్వు నవలకు ప్రథమబహుమతి వచ్చింది.

15.ఆంధ్రజ్యోతి నవలాప్రియదర్శిని కథలపోటిలో'ప్రశ్న'కథకు ఉత్తమకథాపురస్కారాన్ని, యువమాసపత్రికవారు అవార్డును సాధించింది.

16.'అమ్మకావాలి'నవలకు చక్రపాణిఅవార్డు,యువమాసపత్రిక అవార్డు.

17.'ప్రాణంఖరీదు'సినిమాకథకు మద్రాస్‌వారి కళాసాగర్‌అవార్డు.

18.1991లోఉత్తమసీరియల్ కథకునిగా నందిఅవార్డు.

19.అంధ్రప్రదేశ్ థియేటర్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌నుండి నాటకరచయితగా కందుకూరి వీరేశలింగం స్మారకపురస్కారం.

20.నిజమాబాద్‌శ్రీనటరాజకళానిలయంవారి నుండి భమిడిపాటిరాథాకృష్ణపురస్కారాన్ని నటునిగాఅందుకున్నారు.

21.అక్కినేనివెంకటరత్నం స్మారకసాహిత్యం పురస్కారాన్ని అందుకున్నారు.

22.రామచంద్రాపురం నాటకపరిషత్‌వారి నాటకపురస్కారం అందుకున్నారు.

23.రసమయి సంస్థవారి లైఫ్‌టైంఅచీవ్‌మెంట్ అవార్డును పొందారు.

24.కాకినాడ యంగ్‌మన్స్‌హ్యాపిక్లబ్‌చేత సత్కారాన్ని అందుకున్నారు.

25.తెలుగు నాటకరంగందినోత్సవంనాడు టి.వి.ఫిల్మ్‌డెవలప్‌మెంట్ చేతసన్మానాన్నిపొందారు.

26.యవనిక ఎంటర్‌ప్రైజెస్ హైద్రాబాద్‌వారు సన్మానించారు.

27.ఆచార్యయస్.శరత్‌జ్యోత్స్నారాణిగారి ఆధ్వర్యంలో నడిచే'జ్యోత్స్నాకళాపీఠం'సంస్థచేత 2012లో ఉత్తమనాటకరచయిత పురస్కారాన్నిపొందారు.

28.నాల్గవతెలుగుప్రపంచమహాసభలలో నాటకరచయితలుకు పురస్కారాలసందర్భంగా సి.యస్.రావును సన్మానసత్కారాన్ని అందుకున్నారు.

29.కాళీపట్నంరామారావుగారి యజ్ఞం కథను,నాటకంగామలచి రవీంద్రభారతిలో వేసారు. అందులో క్రూరుడు(విలన్)గా సి.యస్.రావువేసారు.ఆనటనకుగానుఉత్తమక్రూరుడు/విలన్ బహుమతిలభించింది.

30.పొట్టిశ్రీరాములుతెలుగు విశ్వవిద్యాలయం హైద్రాబాద్ వారుఇచ్చే ఉత్తమనాటకరచయితగా సి.యస్.రావును ఘనంగా సన్మానించారు.

31.కోనప్రభాకరరావు నాటకపరిషత్ బాపట్లవారు నిర్వహించిన పన్నెండవ రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటికపోటీలు సందర్భంగా సి.యస్.రావును సన్మానించారు.

## 1.10.సి.యస్.రావు వ్యక్తిత్వం:-

కథ,నవల,రేడియోనాటకం,స్టేజినాటకం,టి.వీ,ప్రసారమాధ్యమాలరచయిత అనగానే చప్పునస్ఫురించేరచయిత సి.యస్.రావుగారి పేరుతోపాటు ఆయనరూపం కూడాకళ్ళముందు కదలాడుతుంది.'మెన్ ఈజ్ బ్లాక్‌లాగా,ఆయన మెన్ ఈజ్ వైట్.తెల్లనిడ్రస్సు,తెల్లనిచెప్పులు డ్రెస్‌కోడ్‌తో నవ్వుతూ పలకరించే ఈ కలంయోధుడు మనసును పిండేసేవాక్యాలను కొరడా దెబ్బలాగా కురిపిస్తారు.ఇప్పుడేం రాస్తున్నారు.అంటే మాత్రం ఏంరాయట్లేదు ఆఖరుకి తలకు నూనె కూడా మా ఆవిడేరాస్తోంది' అంటూ...తన మీద తనే హాస్యాన్ని పండించేటంతటి హాస్యచతురప్రియుడు సి.యస్.రావు.

మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా,తన కుటుంబసభ్యులను మరచినా తన కన్నతల్లిని మాత్రం ఎవ్వరూ మరవరు.దెబ్బ తగిలితే అమ్మా అంటాం.అమ్మకి కష్టానికి దగ్గరసంబంధం వుంది.ఎవరికైనా అమ్మంటేనే అభిమానం.ఐదేళ్ళుపాటు అమ్మపాలు తాగిన బలం నా ఆరోగ్య రహస్యం అంటారు రావుగారు.

సాహిత్యప్రక్రియలన్నీ మనోవికాసానికి తోడ్పడేవే ఏ సాహిత్యప్రక్రియ అయినా మనిషి మనోవికాసానికి తోడ్పడుతుంది.సమాజంలో మంచిని నీతిసూత్రాలుగాచెబితే,వినరు,చదవరు, అప్పుడు ఈ సాహిత్యప్రక్రియలు అవసరం.రకరకాల ప్రక్రియలు ఉన్నప్పటికీ అన్నిటికంటే మించింది నాటకం.హృదయానికి హత్తుకునేది.కథ,నాటకం,సినిమా,టి.వీ.....వీటిని రాయడంలో ఏది కష్టం అనిపించలేదు.కథ ఎప్పుడూ గింజలాంటిది.అది మొలకెత్తినప్పుడు మొక్కగా

మారినప్పుడు గింజ మరుగునపడుతుంది. కానీ గింజలేకుండా మొక్కరాదు. అది చెట్టుగామారదు కదా. 'అక్షరరూపంలోఉన్నకథకు చదువరుల సంఖ్య పరిమితం. రేడియోనాటకమైతే చదువులేని వారూ ఆస్వాదిస్తారు. నాటకంలో దృశ్యంబలంగా హత్తుకుపోతుంది. కాబట్టి నాటకం గొప్పదని నేను భావిస్తాను'అంటారు సి. యస్. రావు.

సి. యస్. రావుగారిని మీకథలన్నీ అట్టడుగు బతుకుజీవులకథలనే రాసారు. ఎందుకని అడిగితే 'కథ రాసేటప్పుడు మనకు తెలిసినజీవితాన్ని,చూసిన జీవితాన్నిరాయాలికానీ ఊహించి రాయకూడదు. మధ్యతరగతి జీవితంనుండి వచ్చినవాడిని,గ్రామాలలోఉన్న కులాలమధ్య వ్యత్యాసాన్ని,వర్గాలమధ్యఉండేపోరు. తిరగబడలేని స్త్రీవ్యవస్థ,స్త్రీపురుషసంబంధాల్లో వ్యత్యాసాలు, గ్రామరాజకీయాలు ఎంతమొండిగా,పట్టుదలగా ఉంటాయా కళ్ళారా చూసినవాడిని కాబట్టి నా కథలన్నీ రూరల్ ఓరియెంటేషన్‌గా ఎక్కువగా వుంటాయి'అని అంటారాయన.

## 1.11. సి. యస్. రావును ప్రభావితంచేసిన వ్యక్తులు:-

శిశువుకు తొలిబడి అమ్మఒడి. అమ్మకు బిడ్డకు దగ్గర సంబంధం ఉంటుంది. శిశువు తొలి గురువు అమ్మ. ఆ ఆమ్మ నోటినుండి వెలువడే ధ్వనులు,శబ్ధాలు తొలి పాటలు,గేయాలు, కథలువినే శిశువులో జ్ఞానేంద్రియాలు త్వరగా అభివృద్ధి చెందుతాయి. అలానే సి. యస్. రావుగారి మాతృమూర్తి సత్యవతి వద్ద ఎన్నో పురాణకథలు,ఇతిహాసాలగాథలను,పుణ్యపురుషులచరిత్రలను కథలుగా విన్నారు. ఆ కథలనుండి స్ఫూర్తినిపొందాడని రావుగారే అన్నారు.

సి. యస్. రావుకు ఆ తర్వాత స్థానం తండ్రి రామారావు. రావుగారు ప్రాథమికపాఠశాల విద్యాభ్యాసం తన తండ్రిస్థాపించిన పాఠశాలలోనే చదివారు. తండ్రివద్ద శిష్యునిగాచేరి చదివుకునే అదృష్టంతనకే వచ్చిందంటారు. ఒకవైపుతండ్రిగా,గురువుగా,రెండు విభిన్నపార్శ్వాలనుతనతండ్రి వద్ద నేర్చుకున్నారు రావుగారు. తన తండ్రే,గురువుకావటం ఆశ్చర్యం అవుతుంది. తండ్రివద్ద అన్ని విషయాలను నేర్చుకున్నారు. ప్రపంచచరిత్రను,జాతీయోద్యమం గురించి నాయకుల గొప్పతనాలను,చరిత్రలను,కూలంకషంగా తెలుసుకున్నారు. సామాజికఅవగాహనచేసుకున్నారు.

సి. యస్. రావు రాజమండ్రిలో యస్. యస్. ఎల్. సి. చదివేరోజుల్లో శ్రీపాదపినాకపాణి వద్ద కొద్దిపాటి సంగీతజ్ఞానాన్ని తెలుసుకున్నారు. కాకినాడ పి. ఆర్. కాలేజిలో ఇంటర్‌మీడియట్ చదివేరోజుల్లో రాంషా,ఆవంత్ససోమసుందర్,వంటి రచయితలు,సి. వి. కె. రావు,డి. వి. ఎన్. శర్మ వంటి రాజకీయనాయకుల ఉపన్యాసాలకు ప్రభావితంఅయ్యారు. తొలిసారిగా ఏటుకూరి బలరామమూర్తి'ఆంధ్రులచరిత్ర'గ్రంథాన్ని చదివి,నేను ఆంధ్రుణ్ణి అని గర్వపడిన సమయమది. అలా తొలిప్రత్యేకాంధ్రాఉద్యమంలో డి. వి. ఎన్. శర్మ,పతివాడసూర్యనారాయణవంటి మిత్రుల

సహచర్యం ఏర్పడింది. ఆ తర్వాత రాజమండ్రి ఆర్ట్సుకాలేజిలో డిగ్రీక్లాస్‌మేట్,రూమ్మేట్ అయిన పి.వి.రత్నం,ఏలూరులోని'రత్నగర్భ'దినపత్రిక ఎడిటర్. అతను'మచ్చుతునకలు'అనే కథాసంపుటిని వెలువరించారు. వారి కథలను చదివి సి.యస్.కూడా రాయటం ఆరంభించారు. సి.యస్. చెప్పిన కథనువిని,కాగితంమీదపెట్టమని రత్నం ప్రోత్సహించి,రాయించారు. అలా రాసిన తొలి నవల'అగ్నిపర్వతం'గావెలువడగా,దానిని1955లో కొండపల్లివెంకయ్యసన్స్‌వారుప్రచురించారు అదేతొలిరచన.

సి.యస్.కు చిన్నప్పటినుండి సామాజికస్పృహ ఎక్కువగాఉండేది. కమ్యూనిష్టుభావాలు కలవాడు. అలా చిట్టూరుప్రభాకరచౌదరి,బాలాజీదాస్,ఏలూరుసుబ్బారావు వంటి కమ్యూనిష్టు పార్టీనాయకులతో,చిట్టూరుజగపతిరావు,టి.ఎల్.బి.నారాయణరావులాంటి విద్యార్థిసంఘాల నాయకులతో సన్నిహితసంబంధంఏర్పడి,వారితో కలసిమెలిసి పనిచేసారు. అప్పటికేఉపన్యాసాలు ఇవ్వడం దినచర్యగా మారడంతో విస్తృతంగా చదవటం ఆరంభించారు. ఎం.ఏ.చదివేరోజుల్లో తాళ్ళూరినాగేశ్వరరావు,పోరంకిదక్షిణామూర్తివంటి సాహిత్యవేత్తలతోరావుగారికి పరిచయం ఏర్పడింది.

సి.యస్.రావు తనస్వగ్రామానికి అయిదేళ్ళు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించేటప్పుడు మిత్రులు గుర్రాలరాములు,బ్రహ్మాజీరావు,సత్యనారాయణ,సంగీతసూరన్న,చంద్రరావు మొదలైన వారి సాన్నిహిత్యంవలన తన భావిజీవితంమీద,భావి రచనావ్యాసంగం మీద ఎంతోప్రభావాన్ని చూపిందని రావుగారే చెప్పారు. హైద్రాబాద్‌లో కేశవమెమోరియల్‌హైస్కూల్‌లో లెక్చరర్‌గా చేరిన తర్వాత త్రిపురనేని'గోపిచంద్‌ఆర్ట్సుబ్యానర్'పై ఎన్నోనాటకాలను ప్రదర్శిస్తున్నారు. అందులో సభ్యుడై కొన్ని నాటకాలలో నటించారు. ఒకసారి కారామాష్టారు 'యజ్ఞం'కథను నాటకంగామలచి రవీంద్రభారతిలో ప్రదర్శించారు. ఆ యజ్ఞం నాటకం రివిజనిస్ట్ సాహిత్యానికిప్రతీక అవుతుందని, విరసం అభ్యంతరం చెప్పడంతో వారికి మరొకనాటకం అవసరమైంది. అప్పుడు ఆంధ్రప్రభలో బహుమతిపొందిన'ఊరమ్మడిబ్రతుకులు'కథను నాటకంగా మలిచారు. అప్పటినుండి నాటకాలు విస్తృతంగా ఆడడంతో నాటకంపట్ల అవగాహన ఏర్పడింది. ఆ తర్వాత కథకులు శ్రీపతి, డి.వెంకట్రామయ్య,చంద్ర,శ్రీకంతమూర్తి,రాజారామమోహన్‌రావు,త్రిపురనేనిరమేష్,నిఖిలేశ్వర్, జ్వాలాముఖి,నగ్నముని,మహాస్వప్న,చెరబండరాజు వంటి దిగంబరకవులతో పరిచయం ఏర్పడింది. శ్రీశ్రీ అధ్యక్షతన ఖమ్మంలో విరసం ఆవిర్భవించిన దానిలో సభ్యుడైనారు రావుగారు, శ్రీ శ్రీ,కొడవటిగంటికుటుంబరావు,రాచకొండవిశ్వనాథశాస్త్రీ,పురాణంసుబ్రహ్మణ్యశర్మ, చలసానిప్రసాద్‌రావు,కాళీపట్నంరామారావు వంటి రచయితలతో సన్నిహితంగా మసలే

అవకాశాలుకలసివచ్చాయి.అలా ఎంతోమందికవులు,కళాకారులతో పరిచయాలు ఏర్పడటమే కాక,వారిప్రభావానికిలోనైనారు.అలా రావుగారు కూడా రాయసగాడై తీవ్రంగా రచనలు చేయటం ఆరంభించారు.అలా నాటకకర్తగా,రచయితగా సి.యస్.రావుగారు ప్రసిద్ధిచెందారు.

## 1.12.సి.యస్.రావు గురించి సాహిత్యవేత్తల అభిప్రాయాలు:-

సి.యస్.రావుగారు బహుముఖప్రజ్ఞాశాలి.వారి గురించి తెలిసినవారు,వారి సాహిత్యాన్ని గురించి తెలిసిన సాహిత్యవేత్తలు,రావుగురించి,వారిసాహిత్యంపైన ఎన్నో అభిప్రాయాలు వెలిబుచ్చిన వాటిల్లో కొన్నింటిని చూద్దాం.

**1.డా.సి.నారాయణరెడ్డి:-**

విశ్వనాథవారి విష్ణుశర్మఇంగ్లీషుచదువు నవలను సి.యస్.రావు నాటకీకరణంలో మూల గ్రంథంలోని ప్రతిభామయపార్శ్వాలన్నీ ఎంతో ఆసక్తికరంగా ఆవిష్కరించారని కీర్తిశేషులు కవిసమ్రాట్ విశ్వనాథవారే జీవించిఉంటే ఈ నాటకాన్ని చదివి,'ఒరేయ్.....ఈ రచయిత సి.యస్. ఓ.యస్.అనిపించుకుంటున్నాడే'అంటూ ముచ్చటగా మెచ్చుకునేవారు అని సినారెగారు ప్రశంసించారు.

**2.డా.వెలిచాలకొండలరావు:-**

సి.యస్.రావుగారు సుప్రసిద్దకథకులు,నాటకరచయతలు,సంభాషణారచయితలు, సి.యస్.రావులో నాకు చాలా నచ్చింది.వారి హాస్యప్రియత్వం,నిశితదృష్టి,తెలుగుభాషా సంస్కృతులపై తెలుగుదనంపై వారికున్న అపారమైనఅవగాహన,అభిమానం,రక్తేకాదు,భక్తి కూడా సి.యస్.రావు అసలు సిసలైనఅచ్చతెలుగువారు.

**3.కీ.శే.డా.రాళ్లబండికవితాప్రసాద్:-**

సి.యస్.రావు అనగానే నాటకాలు,కథలు,నవలలు,మూసపోసినట్లుండే ఈమూడు ప్రక్రియలకు కొత్తనుడిని,కొత్తనడవడిని,కలిగించినవారు సి.యస్.రావు.వీరికిగల ఆంగ్ల సాహిత్యంలోపరిజ్ఞానఅభినివేశాలవల్ల తెలుగుజీవనవిధానంలోని కొత్తకోణాలు చూశారు.ఆ చూపువల్ల కొత్తఅభివ్యక్తి కొంగ్రొత్త మానవీయదృక్పథాలు తమ రచనల్లో ఆవిష్కరించారు.

**4.సినీనటుడు తనికెళ్లభరణి:-**

ఆంధ్రనాటకరంగంలో శ్రీ.సి.యస్.రావుగారిపేరు తెలీనివారు ఉండరు.ఇంక సినిమా అభిమానులకైతే.......మెగాస్టార్చిరంజీవి కెరీర్ని మలుపుతిప్పిన'ప్రాణంఖరీదు'చిత్రరచయిత. ఆయన రెండువైపులా పదునూ....పాళీలూవున్నకలం.ఇంక సంగతేంటంటే,ఆయన వ్రాసిన నాటకాల్లో నేను నటించా.మాగురువుగారికి(రాళ్లపల్లి)అపారమైనకీర్తిప్రతిష్టలు,నంది,వగైరా

సంపాదించిపెట్టింది. ఈయన రాసిన'ఊరుమ్మడిబ్రతుకులు'సినిమాలో హరిశ్చంద్రుడి పాత్ర. ఈయనది రెండువైపులా పదునున్న కలమేకాదు,కత్తెరకూడాను. లేకపోతేమాధవరాయుడుపాలెం ప్రెసిడెంటుకొన్నాళ్లా?.... తర్వాత ఎకనామిక్స్‌లెక్చరర్..... ఎక్కడైనపొంతనఉందా...!ఆవైవిధ్యమే శ్రీయస్. రావుగారు.....!కలంతాకిస్తేచాలు బంగారంఅయిపోతుంది. ఏదైననూ.... నవలని నాటకం చేయడంసాహసం..... అలాంటిసాహసాన్ని అవలీలగా...... అలవోకగా..... అద్భుతంగా తయారుచేస్తున్న రావుగారికి ప్రణామాలు.

**5. వతివాడసూర్యనారాయణ: –**

నేను,సి. యస్. రావు,డి. వి. ఎన్. శర్మ కాకినాడ పిఠాపురంరాజాకాలేజిలో సహవిద్యార్థులం. రాజమండ్రిఆర్ట్‌కాలేజిలో బి. ఎ. చదువుతుండగా అతనిలోని రచనావ్యాసంగం మొగ్గతొడిగింది. తర్వాత నాటకరచయితగా,నటుడుగా,దర్శకుడుగా,కథా,నవలా,రచయితగా సి. యస్. రావు ప్రసిద్ధికెక్కాడు.

**6. డి. యన్. దీక్షిత్: –**

డెభైఒక్కసంవత్సరాల వయస్సులో ఒక్కసారిగా ఆపకుండా2006లో ఓమూడునెలలలో రెండునాటకాలు,రెండునాటికలు,రాసిన రావుగారి ఓపిక,పట్టుదల,అనుకున్న పనిపట్ల ఆయనకున్ననిబద్ధత నాబోంట్లు మర్చిపోరానివి. ఎన్నో ప్రక్రియల్లో వాస్తవక్షేత్రాల్లో పయనిస్తున్న హలంగా తనకలాన్ని కదిలిస్తున్న రచయిత సి. యస్. రావు.

**7. అంపశయ్యనవీన్: –**

సి. యస్. రావు అనగానే మనకువెంటనే గుర్తుకువచ్చేరచనఊరుమ్మడిబతుకులు. అది మొదటకథగా,తర్వాతనాటకంగా,చివరలోసినిమాగా,రూపొంది అనేకఅవార్డుల్ని గెల్చుకుంది. ఈ రచనతో సి. యస్. రావు అట్టడుగువర్గాలప్రజలసమస్యల్నిగొప్పఅవగాహనతో,సానుభూతితో, విప్లవదృష్టితో,చిత్రిస్తాడన్నఖ్యాతిని తన సొంతం చేసుకున్నాడు. ఇందులోముగింపుపాఠకులను సంభ్రమాశ్చర్యాలకుగురిచేసి,గొప్పకొసమెరుపుగా కథానికాసాహిత్యంలో నిలిచిపోయింది.

**8. పురాణంసుబ్రహ్మణ్యశర్మ: –**

సామాజికస్పృహతో కథలు రాసే కొద్దిమంది రచయితలతో శ్రీసి. యస్. రావుగారు ముఖ్యులు. వారిరచనలు జీవితానికి దగ్గరగా ఉండటంకాదు,అవి జీవితవాస్తవాలనుంచేపుట్టాయి. సి. యస్. రావుకథలు అనే సంపుటానికి ముందుమాట రాస్తూ,ఆకథలన్నీ నిప్పురవ్వలు. రచయిత ప్రేలనున్నఒకఅగ్నిపర్వతంమీద కూర్చుని రాసిన కథలివి. అని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. అని అన్నారు.

**9. పోరంకిదక్షిణామూర్తి: –**

సి. యస్. రావు రచనావ్యాసంగం ఎప్పుడో అరవైఏళ్ళక్రిందట అగ్నిపర్వతంతో మొదలయినట్టుగుర్తు. కాలేజిలో మేమిద్దరం సహాధ్యాయులం. అక్కడవేసేనాటకాలలో పాత్రధారులం. వచనరచన అలా ఇద్దరిఅభిరుచుల్లో సమానధర్మాలున్నాయి. ఇద్దరిరచనా వ్యాసంగాలు కొనసాగుతూనే వున్నాయి. కాలేజివిడిచిపెట్టిన తర్వాత నేనుమాత్రంనాటక ప్రదర్శనల్లోపాల్గొనడం మానేశాను. అతను నాటకపాత్రధారణను కొనసాగించడమేకాక, నాటికా నాటకరచనలుచేస్తూ, తనకార్యరంగాన్నిచలనచిత్రాలకు కూడావిస్తరింపజేశాడు. మొత్తంమీద కథానిక, నవల, నాటిక, నాటకం, అన్నిప్రక్రియలను చేపట్టినవాళ్ళతో, ప్రశస్తమయిన రచనలతో ఉన్నతమైన స్థితినందుకున్న మిత్రుడు సి. యస్. రావుగారు.

**10. ఆచార్య యస్. శరత్‌జ్యోత్స్నారాణి: –** సి. యస్. రావుగారు బహుముఖప్రజ్ఞాశాలి. ఆయన రచనలన్నీ సామాజికస్పృహతోనే రాయబడ్డాయి. ముఖ్యంగా పల్లెల్లోని గ్రామీణ మహిళల సమస్యలను తన రచనల్లో చిత్రించారు. ఆయన సాహిత్యంనిండా పల్లెపదాలు ఎన్నో వుంటాయి. రావుగారి రచనల్లో బడుగుజీవులవెతలు, పేదవారి కష్టాలు, కన్నీళ్ళు, ఆకలికేకలు, అస్తిత్వ పోరాటాలు, సంఘంలో పేదింటి మహిళలపై జరిగే అకృత్యాలుమొదలైన సాంఘికసమస్యల్ని తన కథల్లో, నాటకాల్లో, నవలల్లో చిత్రించారు.

**1.13. సి. యస్. రావు రచనలపై వచ్చిన వ్యాసాలు, ఎంపికలు, సమీక్షల వివరాలు: –**

1. డా. ముక్తేవిభారతి 'ఆపాత్రమధురం' పేరుతో నవలలమీద నదిపత్రికలో అరవైఎనిమిది నవలలను విశ్లేషించారు. అందులో సి. యస్. రావుగారి 'రాతిపువ్వు' నవలను విశ్లేషించారు.

2. తెలుగుకథ తన నూరేండ్లజయంతిని జరుపుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, గొల్లపూడి మారుతీరావుగారి ఆధ్వర్యంలో HMTVలో 'వందేళ్ళకథకువందనాలు' అనే కార్యక్రమాన్ని నూరు ఎపిసోడ్‌లు నిర్వహించింది. అందులో 80వఎపిసోడ్‌లో సి. యస్. రావుగారిని ఇంటర్వ్యూచేస్తూ 'గుమ్మడిగింజలు' కథను విశ్లేషించారు.

3. TV1వారు 'జీవన్నాటకం' పేరుతో తెలుగునాటకసాహిత్యం గురించి నిర్వహించిన కార్యక్రమంలో సి. యస్. రావుగారిని ప్రముఖ నాటకదర్శకుడు, నటుడు శ్రీడి. విజయభాస్కర్‌గారు ఇంటర్వ్యూ చేసారు.

4. వనిత టి. వి. వారు 'మనసేజతగా' అనే కార్యక్రమంలో సి. యస్. రావు – సూర్యమణి దంపతులను ఇంటర్వ్యూ చేసారు.

5. నూరేళ్లనూర్గురుకథకులు – నూరుకథలుశతజయంతి పుస్తకాన్ని సంకలనం, సంపాదకులు

జయంతిపాపారావు,ఆచార్యయస్.యస్.శేషారత్నంలు,సి.యస్.రావుగారి గుమ్మడిగింజలు కథను ఎంపికచేసారు.

6.'ప్రఖ్యాతనాటికలు'పేరుతో విశాలాంధ్రపబ్లికేషన్స్ ముద్రించినదానిలో సి.యస్.రావుగారి ఊరుమ్మడిబ్రతుకులు నాటిక ఎంపిక చేసారు.

7.వంశీకి నచ్చినకథలు అనే పుస్తకంలో సి.యస్.రావుగారి మళ్ళీఎప్పుడొస్తారు?అనేకథఎంపిక చేసారు.

8.వర్గపోరాటాన్నిచిత్రించిన సి.యస్.రావుకథలు అనేపేరుతో వ్యాసాన్ని అంపశయ్యనవీన్ రాసారు.

9.సి.యస్.రావు చతురనవలలు అనే పుస్తకానికి ముందుమాటలు అంపశయ్యనవీన్-పఠనీయతా గుణం పుష్కలంగా కల్గిన నవలలు పేరుతో వ్యాసం రాశారు.

10.పోరంకిదక్షిణామూర్తి 'చతుర రచయిత చైతన్య స్ఫూర్తి'పేరుతో ముందుమాటలు రాసారు.

11.సి.యస్.రావుకథలు మొదటిసంపుటికి నిప్పురవ్వలు పేరుతో పురాణంసుబ్రహ్మణ్యశర్మ ముందుమాటలు రాసారు.

12.సి.యస్.రావుకథలు రెండవసంపుటికి ముందుమాటలు నానుడి పేరుతో కె.వి.రమణాచారి, ఉన్నమాటపేరుతో కె.ఐ.వరప్రసాద్‌రెడ్డిగారు రాసారు.

13.సాహితీసమాలోచనం పేరుతో వచ్చిన వ్యాసాలసంకలనం పుస్తకంలో18వవ్యాసంగా రాజబోయిన శ్రీనివాసరావు రాసిన 'సి.యస్.రావు కథల్లో-బడుగుజీవులవెతలు' రాసిన వ్యాసం ముద్రించారు.

13. లేఖినీయం-1 పేరుతో వచ్చిన వ్యాసాల సంకలనం పుస్తకంలో 9వవ్యాసంగా రాజబోయిన శ్రీనివాసరావు రాసిన 'బహుముఖప్రజ్ఞాశాలి సి.యస్.రావు'వ్యాసం ముద్రించారు.

## రెండవఅధ్యాయం

# 2. సి. యస్. రావునవలలు–వస్తువువిశ్లేషణ

## 2. 1. వస్తువు పరిచయం:–

రచయిత తాను చూసిన సమాజాన్ని తనకు నచ్చిన ప్రక్రియలో అభివ్యక్తంచేయడానికి ప్రయత్నం చేస్తాడు. ఏరచన అయినా రచయిత అనుభవాల మేరకుపరిమితమై ఉంటుంది. ప్రతి రచయిత తాను రాయలనుకున్న భావాలను మనసులో నిర్థిష్టంగా రూపొందించుకుని రచనకు ఉపక్రమిస్తాడు. రచయిత మొదట స్వీకరించేది ఇతివృత్తాన్ని మాత్రమే. ఆ ఇతివృత్తాన్ని వస్తువుఅనీ,కథాంశంఅనీ,ఇతివృత్తముఅనీ,కావ్యకథ అనీ,కథావిషయంఅనీ,ప్లాట్అనీ,వివిధ రకాలపేర్లుతో పిలుస్తారు.

సాహిత్యం అనేది మానవసమాజం కోసమే కాబట్టి కవులు తీసుకునే ముడిసరుకుఅనే వస్తువు కూడా మానవజీవితంలో నుండే తీసుకుంటారు. రచయితముందుగా ఎన్నుకున్న వస్తువునుఎలాచెపితే బాగుంటుందోనిర్ణయించుకుని,ప్రక్రియలను ఆశ్రయిస్తాడు. అలా రచయితలు ఎన్నుకున్నవస్తువునుబట్టి,ప్రక్రియలనుబట్టి,సృజనాత్మకసాహిత్యసేద్యాన్ని చేస్తాడు. సాహిత్యంలోఉన్న కవిత్వం,కథ,నవల,నాటకం,మొదలైన ప్రక్రియల్లో రచయితలు ఒక్కదానిని మాత్రమే తీసుకుని అనుకున్న విధంగా వస్తువును కథారూపంలో రచించటంజరుగుతుంది.

రచయితలు తన జీవితఅనుభవంలో నుండికాని,తనకు పరిచయంవున్న వ్యక్తుల అనుభవాలలోనుండికాని,తనను ప్రభావితంచేసిన వ్యక్తులనుండికాని,గ్రంథాలనుండికాని, తనను ఎంతో తీవ్రంగా స్పందింపచేసిన సంఘటనలు నిజజీవితంలోనుండికాని, ప్రసారమాధ్యమాలనుండికాని,కథావస్తువును ఎంపిక చేసుకుంటారు. దానిని యధాతథంగా చెప్పితే ఆసక్తి కల్గించదు కాబట్టి ఒక స్వరూపాన్ని క్రమపద్ధతిని అమర్చుకుని ఆకర్షణీయంగా చెపుతారు. అలా రచయితలు చెప్పాలనుకున్న విషయాన్ని సూటిగా తెలియజేస్తారు.

రచయితలు ఎంచుకున్న ఇతివృత్తాన్నిబట్టి ప్రక్రియల్లో రచనవుంటుంది. అన్ని ప్రక్రియల్లో కెల్లా,సమాజాన్నివున్నది ఉన్నట్లుగా,చక్కగా చిత్రించడానికి అవకాశం వున్న ప్రక్రియ నవల. ఆధునిక వచనసాహిత్యప్రక్రియలలో అశేషపాఠకాదారణ పొందిన ప్రక్రియ నవలది అగ్రస్థానం. నవలలో వస్తు,శిల్పాలు రెండూ సమప్రాధాన్యాన్ని కల్గివున్నాయి. వాటిలో ఏదిలోపించినా నవల లోపభూయిష్టంగా కన్పిస్తుంది. వస్తువు,శిల్పాలు రెండూ సమానంగా చిత్రించబడిన నవలలు అన్నివర్గాల పాఠకుల్ని ఆకట్టుకుంటాయి.

నవలారచయిత తనకిష్టమైన ఇతివృత్తాన్ని స్వీకరిస్తాడు. అందుకు నియమనిబంధనలు వుండవు. అయితే ఇతివృత్తస్వీకారంఅనేది రచయిత జీవితానుభవంమీద,రచయితకువున్న ప్రాపించికదృక్పథం మీద ఆనాటి సామాజికఅవసరాల మీద ప్రధానంగా ఆధారపడి వుంటుంది. రచయితకు బాగా తెలిసివున్న జీవితంలో నుండే ఇతివృత్తాన్ని ఎన్నుకున్నప్పుడే సఫలీకృతుడు అవుతాడు. ఇతివృత్తంలో ప్రధానంగా మూడు లక్షణాలైన కాలం,స్థలం,కార్యంలు వుండాలి. అవి ఒకదానితో మరొకటి కలిసిపోతేనే ఇతివృత్తానికి జీవితం. దానినుండే కథకు పరిపూర్ణత చేకూరుతుంది. సమగ్రఇతివృత్తంలో ప్రారంభం,వికాసం,ముగింపులు,వుంటాయి. నవలలో ఒక దానితోకానీ,రెండు లేదాఅంతకంటే ఎక్కువకథలతోకాని కలిపిరాస్తారు. నవలల్లో ఇతివృత్త సంవిధానం అనేకరూపాలుగా కన్పిస్తుంది. కొన్ని నవలల్లో పరస్పరంసంబంధం కలిగిన రెండు ఇతివృత్తాలు కన్పిస్తాయి. వాటి నిర్మాణాన్ని పరిశీలిస్తే రెండురకాల నవలలున్నాయి. అవి శిథిలేతివృత్తంగలనవల, సుసంఘటితేతివృత్తంగలనవల అని విలియంహెన్రీహాడ్సన్ అభిప్రాయపడ్డాడు.

నవలకు కథ శరీరఅయితే,కథావస్తువు ప్రాణంఅవుతుంది. ఇతివృత్తంఅనేదిఅస్థిపంజరం వంటిది,ఆకర్షణీయంగా వుండదు. కాని,మొత్తం నవలాశరీరానికి అదే ఆధారం అవుతుంది. నవలల్లోవస్తువూ,సంవిధానాన్ని దృష్టిలో వుంచుకుని చూస్తే స్థూలంగా,నవలల్లో వస్తువు, పాత్రచిత్రణ,సన్నివేశం,సంఘటన,వాతావరణం,కాలం,స్థలం,సంవాదం,కథాకథనం, ఉద్ధేశ్యం భావచిత్రాలు,ప్రతీకలు,వర్ణనలువంటి ముఖ్యాంశాలు వుంటాయి. నవలల్లోని ఆ అంశాలన్నీ అవినాభావసంబంధాన్ని కల్గినవిగావున్నాయి. ఇంకా ఆఅంశాలను నిశితంగా వస్తు విశ్లేషణచేస్తే నిర్థిష్టరచన ఏ వర్గజీవితాన్ని ప్రతిబింబిస్తోంది అనేది తెలుస్తుంది.

## 2.2. వస్తువు దృష్ట్యా తెలుగు నవలలు–వర్గీకరణ :–

ప్రపంచసాహిత్యంలోనే విస్తృత ప్రచారంపొంది ప్రభావితమైనప్రక్రియ నవల. ఆంగ్లభాషా ప్రభావంతో తెలుగుసాహిత్యంలోకి నవల ప్రక్రియ ప్రవేశించి,బహుళ జనాదరణను పొందింది. అలాంటి తెలుగునవలల్లోని ఇతివృత్తాన్ని పరిశీలించి,కథావస్తువునుబట్టి అనేకభేధాలుగా సాహిత్యకారులు,విమర్శకులు,పరిశోధకులు వర్గీకరించారు. వారి వర్గీకరణను చూద్దాం.

**1.** ఆచార్య జి. యోహన్‌బాబుగారు'బలివాడకాంతారావు నవలలు పరిశీలన'అనేగ్రంథంలో బలివాడకాంతారావురాసిన 26నవలలను వస్తువు దృష్ట్యా మూడురకాలుగా వర్గీకరించారు.

1. కుటుంబజీవనచిత్రణాత్మకనవలలు
2. సామాజికజీవనచిత్రణాత్మక నవలలు
3. సాంస్కృతిక నవలలు

**2.**బొడ్డుపాటి వేంకటకుటుంబరావు'ఆంధ్రనవలా పరిణామము'అనే గ్రంథంలో నవలలను ఆరురకాలుగావర్గీకరించారు. వాటినిసహజావబోధప్రధానములు అంటారు.

1. శీలపాత్రప్రధానములు 4. ఇతిహాసప్రధానములు
2. సంఘచిత్రణప్రధానములు 5. మన:ప్రవృత్తినిరూపణప్రధానములు
3. ఘటనాప్రధానములు 6. కౌతుహలప్రధానములు/ఆసక్తిజనకములు/కాల్పనిములు

**3.**ముదిగంటిసుజాతారెడ్డి'తెలుగునవలానుశీలనం'అనే గ్రంథంలో నవలలను పదకొండు రకాలుగా వర్గీకరించారు.

1. సాంఘిక నవలలు 5. చారిత్రక నవలలు 9. పౌరాణిక నవలలు
2. డిటెక్టివ్‌నవలలు 6. విజ్ఞానశాస్త్ర నవలలు 10. బాలలనవలలు
3. మంత్రతంత్రాల నవలలు 7. వినోదాత్మక నవలలు 11. రాజకీయనవలలు
4. మనోవిశ్లేషణాత్మకనవలలు 8. హాస్యవ్యంగ్యాత్మక నవలలు

**4.**ఆచార్య మన్ననసత్యనారాయణగారు'అడవిబాపిరాజు నవలాసాహిత్యానుశీలనము'అనే గ్రంథంలో నవలలను పది రకాలుగా వర్గీకరించారు.

1. చారిత్రక నవలలు 5. సాంఘిక నవలలు 9. పౌరాణిక నవలలు
2. ప్రబంధ నవలలు 6. ప్రయోగాత్మక నవలలు 10. రాజకీయ నవలలు
3. ఆపరాధపరిశోధకనవలలు 7. చలనచిత్రసంభాషణ నవలలు
4. పాత్రచిత్రణప్రధాన నవలలు 8. మనస్తత్వవిశ్లేషణ నవలలు

**5.**మొదలి నాగభూషణశర్మ తన'తెలుగునవలావికాసం'గ్రంథంలో నవలలను మూడురకాలుగా విభజించారు. అవి 1. పౌరాణికనవలలు 2. సాంఘికనవలలు 3. చారిత్రకనవలలు.

అలాగాక కథలలోవుండే నాయకపాత్రను,ఇతరపాత్రలనుబట్టి నార్త్‌రోప్‌ఫ్రై అనే పాశ్చాత్య విమర్శకుడు ఇతివృత్తాలను నాలుగువిధాలుగా విభజించాడు.

1. ఉన్నతమానవుడు నాయకుడుగాగలనవలలు 4. మానవుడు నాయకుడుగాగల నవలలు
2. దేవుడునాయకుడుగాగలనవలలు
3. మానవప్రకృతికన్నాఅధమమైనప్రకృతిగలవారు నాయకులుగాగల నవలలు

అలానే ఇతివృత్తాలను సుఖాంతాలు,విషాదాంతాలుగా విభజించారు.

**6.**వల్లంపాటివేంకటసుబ్బయ్య తన'నవలాశిల్పం'అనేగ్రంథంలో నవలలను అయిదు రకాలుగా విభజించారు.

1. సమాజంప్రధానమైన నవలలు 3. తాత్త్వికనవలలు 5. చారిత్రకనవలలు.
2. వ్యక్తి ప్రధానమైన నవలలు 4. రాజకీయనవలలు

**7.** డా॥పుల్లాబొట్లవేంకటేశ్వర్లుగారు రాసిన'తెలుగునవలాసాహిత్యవికాసం' గ్రంథంలో నవలలను వర్గీకరించాల్సి వచ్చినప్పుడు పుల్లాబొట్లగారు మూడుపద్ధతులను అనుసరించారు. అవి

➔నవలల్లోని వస్తుపోషణానుకూల విభజనం అనుసరించి మూడువిధాలుగా వర్గీకరించారు.

1. ఐతిహాసికపద్ధతి 2. ఉత్తమపురుషలో కథను నడుపుపద్దతి 3. లేఖాపద్ధతి

➔కథావస్తువునుబట్టి స్థూలంగా నవలలను అయిదురకాలుగా విభజించవచ్చు.

1. అపరాధపరిశోధక నవలలు 2. సాంఘిక నవలలు 3. రాజకీయ నవలలు
4. చారిత్రాత్మక నవలలు 5. పౌరాణిక నవలలు

➔రచనాప్రక్రియను అనుసరించి నవలలను పదమూడు రకాలుగా చూపారు.

1. మన:ప్రవృత్తినిరూపణ ప్రధానములు
2. పౌరాణికసంబంధమైన నవలలు
3. చలనచిత్ర సంభాషణ నవలలు
4. డైరీలపద్ధతిలోనడచిన నవలలు
5. లేఖారూపక నవలలు
6. కౌతుహలప్రధానములు
7. నిర్దుష్టప్రయోజనములనుబట్టి ప్రధానములు
8. ఘటనాప్రధానములు
9. శీలప్రధానములు
10. ఇతిహాస ప్రధానములు
11. ప్రబంధ నవలలు
12. సంఘచిత్రణ ప్రధానములు
13. పరిస్థితులప్రభావమును చిత్రించు నవలలు

**8.** డా॥మంచికలపాటిప్రసన్నాంజనేయులు రాసిన 'విశ్వనాథ నవలాశిల్పము'అనేగ్రంథంలో నవలల్లో బేధాలు ప్రధానంగా 22 అనితెల్పివిశ్వనాధసత్యనారాయణ రాసిన నవలలను విశ్వనాధ నవలాభేదసూచికను 15రకాలుగా విభజించారు.

1. కార్యప్రధాన నవలలు
2. పాత్రప్రధాన నవలలు
3. ఉభయప్రధాన నవలలు
4. నటనప్రధాన నవలలు
5. ఆవిచారప్రధాన నవలలు
6. సమయప్రధాన నవలలు
7. చారిత్రక నవలలు
8. సాంఘిక నవలలు
9. వాస్తవిక నవలలు
12. సమయప్రధాన నవలలు
13. ఆత్మాకథా నవలలు
14. వెసెక్సు నవలలు
15. వైజ్ఞానిక నవలలు
16. అవరాధపరిశోధక నవలలు
17. ఉపదేశాత్మక నవలలు
18. నిదాన నవలలు
19. స్మృతిపవాహా నవలలు
20. అంతర్గత సామార్థ్య నవలలు

| | |
|---|---|
| 10.అద్భుతగాథ నవలలు | 21.హాస్య నవలలు |
| 11.పరిణామచారిత్రిక నవలలు | 22.మనస్తత్వప్రధాన నవలలు |

**9.**డా॥ద్వానాశాస్త్రి రాసిన'తెలుగు సాహిత్యచరిత్ర'గ్రంథంలో తెలుగునవలన్నీ ఇతివృత్తాన్నిబట్టి, నవలల్నివర్గీకరిస్తున్నామనిఅందరూఅంగీకరించేదిప్రధానంగా సీరియల్‌నవలలు, కాలక్షేపం నవలలు.అని విమర్శకోణం నుండి చూస్తే నవలల్ని తొమ్మిది రకాలుగా విభజించారు.

| | | |
|---|---|---|
| 1.సాంఘిక నవలలు | 4.చారిత్రక నవలలు | 7.డిటెక్టివ్ నవలలు |
| 2.రాజకీయ నవలలు | 5.ఉద్యమనేపథ్య నవలలు | 8.పౌరాణిక నవలలు |
| 3.విజ్ఞానశాస్త్ర నవలలు | 6.హాస్యవ్యంగ్య నవలలు | 9.బాలల నవలలు |

**10.**ఆచార్య వెలమలసిమ్మన్న రాసిన'తెలుగు సాహిత్యచరిత్ర'గ్రంథంలో తెలుగు నవలల్లోని భేదాలను 12 రకాలుగా వర్గీకరించారు

| | | |
|---|---|---|
| 1.సాంఘిక నవలలు | 5.అనువాద నవలలు | 9.చారిత్రక నవలలు |
| 2.మనోవైజ్ఞానిక నవలలు | 6.పౌరాణిక నవలలు | 10.హాస్య నవలలు |
| 3.రాజకీయ నవలలు | 7.వైజ్ఞానికాభ్యాస నవలలు | 11.పిల్లల నవలలు |
| 4.వేశ్యసంబంధినవలలు. | 8.అశ్లీల నవలలు | 12.డిటెక్టివ్ నవలలు |

**11.**బి.యస్.రాములురాసిన'కథలబడి–కథాసాహిత్యఅలంకారశాస్త్రం'గ్రంథంలో 41రకాలుగా నవలలుగా ఉన్నాయని విభజించారు.

| | | |
|---|---|---|
| 1.అభ్యుదయనవలలు | 2.దళిత నవలలు | 3.కులవృత్తిజీవితాల నవలలు |
| 4.విప్లవ నవలలు | 5.గ్రామీణనవలలు | 6.అంబేద్కరిస్టు,దళితవాద నవలలు |
| 7.డిటెక్టివ్ నవలలు | 8.పట్టణ నవలలు | 9.పాపులర్‌వ్యాపార నవలలు |
| 10.చారిత్రక నవలలు | 11.పిల్లల నవలలు | 12.రాజకీయసామాజికఉద్యమ నవలలు |
| 13.మనోవిజ్ఞానిక నవలలు | 14.సినిమా నవలలు | 15.విజ్ఞానశాస్త్ర నవలలు |
| 16.దేశభక్తి నవలలు | 17.గాంధీవాద నవలలు | 18.కార్మికజీవితాల నవలలు |
| 19.సెక్షనల్ నవలలు | 20.ఉత్తరాంధ్ర నవలలు | 21.ఇన్‌వెస్ట్‌గేటివ్ నవలలు |
| 22.మార్క్సిస్టు నవలలు | 23.కోస్తాంధ్ర నవలలు | 24.రాయలసీమనవలలు |
| 25.గిరిజనజీవితాలనవలలు | 26.ఉత్తమపురుష నవలలు | 27.బి.సి.జీవితాల నవలలు |
| 28.ఉత్పత్తిసంబంధాలనువిశ్లేషించే నవల | | 29.ఉద్యోగ,ఉపాధ్యాయ నవలలు |
| 30.మానవసంబంధాలపరిణామ నవలలు | | 31.బహుళపాత్రలకేంద్రనవలలు |
| 32.అగ్రకుల,మధ్యతరగతిజీవితాల నవలలు | | 33.ప్రవాసఆంధ్ర నవలలు |

34.విద్యార్థియువజనులనుఉద్దేశించిన నవలలు35.మహిళా పాఠకులకోసంరాసే నవలలు 36.సామాజికఆర్థికచారిత్రకపరిణామాల నవలలు 37.ఏకపాత్రకేంద్రకనవలలు 38.రామాయణ,భారత,ఇతిహాస,ప్రబంధసాహిత్య నవలలు39.తెలంగాణఉద్యమనవలలు 40.స్త్రీలజీవితాలనవలలు–కుటుంబసంబంధాలనవలలు 41.చైతన్యస్రవంతి నవలలు

పైన తెలిపిన సాహిత్యకారులు,విమర్శకులు,పరిశోధకులఅభిప్రాయాలు,తెలుగు నవలలకు వారు చేసిన వర్గీకరణలను పరిశీలించిన నేను **తెలుగు నవలలను 30 రకాలుగా** వర్గీకరించటం జరిగింది.అవి

1.రాజకీయ నవలలు 2.చారిత్రక నవలలు 3.సాంఘిక నవలలు
4.పౌరాణిక నవలలు 5.బాలలనవలలు 6.వేశ్యసంబంధిత నవలలు
7.అశ్లీలనవలలు 8.అనువాద నవలలు 9.ఉద్యమనేపథ్యపోరాటనవలలు
10.హేతువాదనవలలు 11.విజ్ఞానశాస్త్రనవలలు 12.సినిమాచిత్రణనవలలు
13.స్త్రీవాద/స్త్రీలనవలలు 14.దళితనవలలు 15.కుటుంబచిత్రణ/సామాజిక నవలలు
16.అస్తిత్వనవలలు 17.అనుసరణనవలలు 18.తాత్త్వికప్రయోగాత్మకనవలలు
19.గొలుసుకట్టునవలలు 20.ఆధ్యాత్మికనవలలు 21.హాస్యవ్యంగ్యాత్మక నవలలు
22.కాల్పనిక నవలలు 23.కాలక్షేప నవలలు 24.ముస్లింమైనారిటీవాదనవలలు
25.ఆత్మకథానాత్మక/స్వీయచరిత్ర నవలలు 26.మాండలికనవలలు/ప్రాంతీయవాద నవలలు
27.డిటెక్టివ్/అపరాధపరిశోధకనవలలు 28.మంత్రతంత్రాలుక్షుద్ర నవలలు
29.వృత్తికులాల నవలలు/బి.సి.వాద నవలలు 30.మనోవిజ్ఞాన/చైతన్యస్రవంతినవలలు.

పైన పేర్కొన్న నవలాభేధాలను పరిశీలించిన పిదప సి.యస్.రావుగారి నవలలను వర్గీకరించవచ్చు.వారి నవలల్లో ఇతివృత్తసంవిధానం చక్కగా కూర్చబడింది.నాటకంలో పంచ సంధులను విడదీసి చూడటం ఎంతకష్టమో సి.యస్.రావుగారి నవలల్లో ఇతివృత్తాన్ని విడదీసి చూడటం అంతే కష్టంగా భావించవచ్చు.సి.యస్.రావు నవలల్లో సామాజికప్రధానమైన వస్తువు కన్పిస్తుంది.ఈనాటికాలంలోని సామాజికసమస్యలైన స్త్రీల సాధకభాదలు,దళితులపై అకృత్యాలు,ప్రేమవివాహాలకలిగేసమస్యలు,జమిందారీవ్యవస్థలోని చీకటికోణాలు,పేద,ధనికుల మధ్య ఉన్నతారతమ్యాలు కులాలమధ్య వుండే భేధభావాలు మొదలైన విషయాలనువస్తువుగా స్వీకరించారు.

సి.యస్.రావుగారు రాసిన12నవలల్లోని కథావస్తువును పరిశీలించిన పిదప నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.

1.స్త్రీలనవలలు:- రాతిపువ్వు,రవళి,అమ్మకావాలి.

2.సాంఘికనవలలు:- కాంచనకుటీరం,హంసమంజీరాలు, ప్రేమమజిలీలు,సమాగమం, శివగంగ.

3.దళితనవల:- కమలమ్మకమతం.

4.అలభ్యనవలలు:- అగ్నిపర్వతం,తపస్వి,సమాగమం.

సి.యస్.రావుగారి నవలలను పైవిధంగానేకాకుండా నవలల్లో ముగింపులో వున్న విషయాన్నిబట్టి **సుఖాంతాలు,విషాదాంతాలు**గా కూడా వర్గీకరించవచ్చు.ఈ వర్గీకరణలు సమగ్రమని భావించనవసరంలేదు.విషయాన్ని వర్గీకరించడంలో సౌలభ్యంకోసం చేసిన విభజన మాత్రమే.ప్రతి నవలకు ఉన్న నేపథ్యాన్ని,ఆ నవలారచనకు రచయిత రాయడానికిగల కారణాలను విశదపరుస్తూ,కథాసారాంశాన్ని పరిచయంచేసి,నవలావస్తువులోని తారతమ్యాలను లోటుపాట్లను విశ్లేషణను చేయదలచాను

## 2.3.సాంఘిక నవలలు:-

సంఘం అంటే వ్యక్తులకూడిక.సంఘసంబంధమైనిది సాంఘికం.ప్రతిసంఘానికి కొన్ని విలువలు,ప్రమాణాలు,ఆచారవ్యవహారాలు,కట్టుబాట్లు,భాషాసంస్కృతులు ఉంటాయి.వీటివల్ల ఆ సంఘం యొక్క ఉనికిని తెలియజేస్తాయి.కవి కూడా సంఘంలో జీవిస్తున్న వ్యక్తే కాబట్టి ఆ సంఘం యొక్క పరిస్థితులను,పరిణామాలను,రచనల్లో వ్యక్తీకరిస్తాడు.

ఒక నిర్థిష్టప్రదేశంలో,నిర్థిష్టకాలానికి చెందిన మానవుని జీవితంమీద సాంఘిక,ఆర్థిక ప్రభావాలను ప్రతిబింబించే నవలలు సాంఘికనవలలు.దీనిని రెండుమార్గాలద్వారా గుర్తిస్తారు. అవి సమస్యాత్మకనవలలు,ప్రచారకనవలలు,వరకట్నం,వివాహాలు,విడాకులు,వంటి కుటుంబ సంబంధితవ్యవహారాలు,జాతివిచక్షణ వంటి సమస్యలను,చిత్రించినప్పుడు సమస్యాత్మక నవలలుగానూ,ఒక వర్గాన్ని ఖండించి,మరొక వర్గాన్ని సమర్థించటమే రచయిత ఉద్ధేశ్యమైనప్పుడు ప్రచారకనవలగానూ ఉన్నప్పుడు మాత్రమే సాంఘికనవలలకు గుర్తింపునిస్తాము.

సమకాలీన రాజకీయాలు,వివిధ వర్గాల ప్రజల దైనందికజీవితవ్యవహారాలు, భిన్నమనస్తత్వాలు,సంఘర్షణలు,కాలంతోపాటు మార్పుకు లోనవుతున్న విలువలు,ప్రభుత్వ యంత్రాంగం మొదలైన అంఖ్యాకఅంశాలనుసాంఘిక నవలల్లో మాత్రమే చెప్పగలం.వర్తమాన సంఘజీవితాన్నిఉన్నది,వున్నట్లుగా యధార్థంగా చిత్రించటం అనేది సాంఘిక నవలలకు ప్రాణంవంటిది.

సాంఘికనవల పారిశ్రామికవిప్లవం ఆరంభం రోజుల్లోనేప్రాముఖ్యాన్ని సంతరించుకుని, పరిమితఇతివృత్తంతోపాటు,తక్షణస్థానికతను కలిగివుంది.తొలితరం నవలారచయితలు సంఘ జీవితానికి మాత్రమే పరిమితమైనారు.కాని తర్వాతకాలంలో ఎన్నో రకాల ఇతివృత్తాలల్లో నవలాకారులు సంఘాన్ని విడిచిపెట్టి రచనచేయటం ఆరంభించారు.

నవల అనేది ఆ కాలపుసంఘాన్ని,కాలాన్ని విడిచిన నడవదు అని సాహిత్యవేత్తలు అంటారు.కాని నవలల్లో చిత్రించిన సంఘం సార్వకాలికంకాదు అనే విషయాన్నిగుర్తించుకోవాలి. సాంఘికనవల చిత్రించే దేశం,కాలానికి చెందిన పాత్రలతో రచించిన సమస్యలను,వాటి నివారణోపాయాలను చూపిస్తారు.అందుకే మనిషి జీవితసర్వస్వాలను వ్యక్తంచేసే బలమైన సాధనంగా విశ్వసాహిత్యంలో సాంఘికనవలల స్థానం అగ్రగణ్యమైంది.

## 2.3.1.కాంచనకుటీరం:-

**నేపథ్యం:-**సి.యస్.రావు రాసిన'కాంచనకుటీరం' నవలను యువ మాస పత్రికలో ధారావాహికగా ప్రచురించారు.ఆ తర్వాత ఆ నవలలను ఆదర్శగ్రంథమండలి స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా మే1981లో'కాంచనకుటీరం'నవలను ముద్రించారు.

**కథాపరిచయం:-**కాంచనకుటీరం అనే నవల ఒక జమీందారీకుటుంబంలో నాలుగు తరాల వ్యక్తులయొక్క సాంఘికజీవితాన్ని తెల్పుతుంది.

గోదావరి నదీకి తూర్పువైపునఉన్న చైతన్యపురీ సంస్థానంలోని 200సంIIరాల కాంచనకుటీరం అనే చిన్నకోటకు దివాణం అనే పేరుంది.దాని జమిందార్ మహేంద్రవర్మకు పుట్టిన కొడుకు రాజారాజశేఖరం.ఆదివాణంలో పనిమనిషికి,మహేంద్రవర్మకు పుట్టినవాడు రాఘవయ్య.అక్కడ దివాన్‌జీ కృష్ణశర్మ శ్రోతికుడు.ఆయన దగ్గర రాజశేఖరం,రాఘవయ్యలు సకలధర్మశాస్త్రాలు,పురాణపుణ్యగాథలు,విద్యలను అభ్యసిస్తారు.మహేంద్రవర్మదానధర్మాలు, ధర్మకార్యాలూ,వీరోచితకృత్యాలు చేయటం ఒకఎత్తుకాగా తనుపెంచుకుంటున్న తెల్లగుర్రంతో ఉన్న అనుబంధం ఒకఎత్తు.ఒకసారి ఒక దొర కోరికమేర మహేంద్రవర్మను తనఏనుగుమీద వేటకు తీసుకువెళతాడు.అప్పుడు ఆ నాలుగైదు రోజుల్లో తిరిగి వచ్చేవరకు ఆ గుర్రందానా, గడ్డితినదు,నీళ్ళుతాగదు.ఆయనవచ్చి దాని దగ్గరికివెళ్ళి బ్రతిమిలాడి బుజ్జగించగా తింటుంది.ఆ తెల్లదొర ఆ గుర్రంమీద స్వారీచేయాలని ముచ్చటపడిఎక్కగా,అది ముందుకాళ్ళు రెండుపైకెత్తి సకలించి కిందపడేయగా'ఇది పిచ్చిగుర్రం'అంటాడు.కాదు,నా ప్రాణం,విశ్వాసానికి మారుపేరు అని గర్వంగా చెప్తాడు మహేంద్రవర్మ.ఆయన తన50ఏటనే గుండెపోటుతో మరణిస్తాడు.ఆయన చనిపోయిన నాలుగురోజుల్లోనే గుర్రం కూడా చనిపోతుంది.దివాన్‌జీ కృష్ణశర్మ దివాణం

అధికారాలను వారసుడైన రాజారాజశేఖరంకు అప్పగిస్తాడు. అప్పుడు అతని వయసు 20సం॥రాలు. దివాన్‌జీగా రాఘవయ్యను నియమిస్తాడు.

రాజారాజశేఖరంకు 21సం॥రాలునిండినతర్వాత తనమేనమామకూతురు రాజేశ్వరితో వివాహం అవుతుంది. ఆమె వయస్సు18సం॥రాలు. వీణావాయిద్యకారిణి. దానిమీద ఎన్నో అష్టపదులను ఆలపిస్తూ భర్తకు ఆనందాన్ని కల్గిస్తుంది. అలా వారు దాంపత్యజీవితాన్నిఆనందంగా గడుపుతుంటారు. రాజేశ్వరి గర్భవతిఅవడంతో పుట్టింటివారు సీమంతాన్ని జరిపించి,పుట్టింటికి తీసుకెళ్తారు. అక్కడ ఆమె ఒక పండంటి మగబిడ్డకు జన్మనిస్తుంది. ఆ తల్లిబిడ్డనుకాంచనకుటీరానికి తీసుకొచ్చి పిల్లవాడికి రాజేష్ అనే నామకరణోత్సవాన్ని అన్నప్రాసకార్యక్రమాన్ని జరిపిస్తారు. ఆ దివాణంలో పనిచేసే ఆయాకి,రాజేష్ బాధ్యతలు అప్పగిస్తారు. రాజశేఖరం-రాజేశ్వరిలు కాశ్మీర్‌యాత్రకు వెళ్తారు. వారు కాశ్మీర్‌లో దాల్‌సరస్సు దగ్గర ఉన్న శ్వాన్ అనే బోటుహౌస్‌లో దిగుతారు. ఆ ప్రాంతంలో అనాథగా ఉండే శ్రావణితో,రాజేశ్వరికి పరిచయం ఏర్పడి గాఢమైన స్నేహంగా పరిఢమిల్లుతుంది. శ్రావణికి మంచితెలుగుభాషను,వీణను వాయించటం నేర్పుతుంది. రాజేశ్వరి అలా కొద్దిరోజులకే తన కుటుంబంలోని మనిషిలా,ఆత్మీయురాలు అయిన శ్రావణిని కూడా వారితోపాటే కాంచనకుటీరానికి తీసుకువస్తారు. అక్కడి ఆచారాలు,పద్దతులు,మర్యాదలు వింతగా తోచేవి. అవేవి తెలియని శ్రావణి,ఆ భార్యభర్తలు ఏకాంతంగా ఉన్నప్పుడు చనువుగా లోపలికి వెళ్ళేది. ఆమె తీసుకుంటున్న చనువుదివాన్‌జీకి,అక్కడి పనివారికి ఎబ్బెట్టుగా తోచేవి.

ఒకరోజు రాజీఆయమ్మ ఉండబట్టలేక జమిందారీ సంప్రదాయాల గురించి శ్రావణికి చెప్పుంది. కొన్నిరోజులు శ్రావణి,రాజేశ్కరి వద్దకువెళ్ళదు. తన దగ్గరకు శ్రావణి రాకపోవటానికి కారణం ఆయానే అని తెలుసుకున్న రాజేశ్వరి'చూడుఆయా,ఆయాబాధ్యత పిల్లన్ని పెంచడం వరకే,పెద్దవాళ్ళకు బుద్ధులు చెప్పడంకాదు'అంటుంది. మనద్దిరం స్నేహితులం స్నేహానికి అంతస్తులు,గోడలుకట్టలేవు అని శ్రావణి భుజంమీద చేయివేసి దగ్గరకు తీసుకుంటుంది. అలా శ్రావణి కాంచనకుటీరానికి వచ్చి ఒక ఏడాదిఅవుతుంది. రాజేష్‌కు3సం॥రాలు నిండుతాయి. రాజేశ్వరి రెండోకాన్పులో చైతన్యనుకంటుంది. రెండోబిడ్డనుకన్న 6నెలలకు బ్రెస్ట్‌క్యాన్సర్‌తో రాజేశ్వరి మరణిస్తుంది. భార్య వియోగంతో రాజారాజశేఖరం క్రుంగిపోతాడు. ఆమె జ్ఞాపకాలలోనే గడుపుతూ దివాణం విషయాలను పట్టించుకోదు. రాఘవయ్య సూచనమేర శ్రావణి ఆయనకు చేరువవుతుంది. రాజశేఖరంకు సపర్యలు తానే స్వయంగాచూస్తూ అతని మనస్సుబాగోలేనప్పుడు తన గానంతో ఉపశమనాన్నికలిగిస్తూ మామూలు మనిషిని చేయడానికి ప్రయత్నించసాగింది. అలా వారిద్దరూ కొంతకాలానికి శారీరకంగా కూడా దగ్గరవుతారు.

రాజశేఖరం ఒకసారి మద్రాసుకు తనవెంట శ్రావణిని తీసుకెళ్ళతాడు. అక్కడ రెండు నెలలుఉంటారు. వారుసర్కస్ చూడటానికివెళ్ళగా అక్కడ రాజశేఖరం స్నేహితులుకలసి వీరెవరు? అన్నప్పుడు ఈమె శ్రావణి నా పర్సనల్‌సెక్రటరీ!అని చెప్తాడు. దానికి శ్రావణి బాధపడ్తుంది. అలా చెప్పడానికి కారణం జమిందారీ వంశస్థులు మరోజమిందారీవంశంలోని పిల్లనేపెళ్ళాడాలి అలా కానిపక్షంలో చిన్నచూపు చూస్తారని,అది వంశానికిమచ్చ అని ఆమెకు చెప్తాడు. శ్రావణి గర్భందాల్చడంతో దేశమంతా విహారయాత్రలు చేసుకుంటూ చివరకు కాశ్మీర్‌కువెళ్తారు. అక్కడ ఆమె ఆడపిల్లను ప్రసవిస్తుంది. ఒక నెలరోజుల తర్వాత శ్రావణిని అక్కడే విడిచిపెట్టి ఆ పసిబిడ్డను తీసుకుని తన కాంచనకుటీరానికి తీసుకువస్తాడు రాజశేఖరం. ఆ పాప ఆదివాణంలోని వారికి తన రక్తం పంచుకు పుట్టినబిడ్డ అని చెప్పకుండా అనాథబిడ్డగా చేరతీస్తాడు. తన భార్య రాజేశ్వరికి ఇష్టమైన కళ్యాణిరాగం కాబట్టి కళ్యాణి అనే పేరుపెట్టాడు.

రాజేష్,చైతన్య,కళ్యాణిలుపెద్దవాళ్ళు అవుతుంటారు. కలిసిమెలిసి ఆడుకుంటుంటారు. వారిలో రాజేష్ చురుకైనవాడు కాదు కాస్త మందకొడిగా ఉంటాడు. ఎప్పుడూ ఒంటరిగా కూర్చొని కాగితంమీద ఏవేవో పిచ్చిగీతలుగీస్తూ ఉంటాడు. వాటిని చూసి కళ్యాణి మెచ్చుకునేది. వారిద్దరూ ఒక జట్టుగా ఉంటారు. చైతన్య తాను అనుకున్నది చేస్తాడు. ధైర్యంగా తనకు కావల్సింది రాఘవయ్యనో,రాజశేఖరంనో అడుగుతాడు. ఆటల్లో,పాటల్లో కళ్యాణిని ఆటపటిస్తూ వుంటాడు. కాబట్టి విడిగావుంటాడు. రాజేష్‌కు బొమ్మలుగీయడమంటే సరదాఅని గ్రహించి బొంబాయినుండి చిత్రకారుడిని పిలిపించి చిత్రలేఖనంనేర్పిస్తారు. చైతన్యను ఊళ్ళోఉన్నహైస్కూల్‌లో చేర్పిస్తారు. కళ్యాణికి దివాణంలోనే విద్యాభ్యాసంతోపాటు,సంగీతం నేర్పిస్తుంటారు.

విజయపురిజమిందార్ జిల్లాబోర్డుప్రెసిడెంట్‌గా జస్టిస్‌పార్టీ తరుపునఉంటాడు. అయిదారునెలల్లో జిల్లాబోర్డుఎన్నికలొస్తున్నాయని జిల్లాబోర్డులోనిమెంబరులమద్దతును కూడగట్టుకోడానికి అన్ని దివాణాల జమిందార్‌లను కలవటానికితిరుగుతుంటాడు. కాని ఈసారి ఆ పదవినీ,అధికారాన్నీహస్తగతంచేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీప్రయత్నం చేస్తుందని,జిల్లాబోర్డులో మెంబర్‌గా వున్న రాజశేఖరంను కలుస్తాడు. ఆ ప్రాంతంలో కాలేజిని కట్టించడానికి కలెక్టర్ విల్సన్‌దొర ఒప్పుకొన్నాడని దానికి స్థలం,జనం నుండి యాభైవేలు రూపాయలు చందాలుగా ఇస్తే కట్టిస్తానన్నారని చెప్తాడు. ఆస్థలం,డబ్బులు రాజరాజశేఖరం ఇస్తాడని కాలేజీకి మాత్రం రాజారాజశేఖరంఆర్ట్స్ అండ్‌సైన్సుకాలేజీ పేరుపెట్టడానికి కలెక్టర్‌ను ఒప్పించానని చెప్తాడు. దానికి రాజశేఖరంసరేననడంతో ఆ కాలేజినిర్మాణం ఒక సంవత్సరంలో పూర్తవుతుంది. దానితో ఆ ప్రాంతంలో సినిమాహాలు,హాస్టల్స్,ఏర్పాటుకాగా చైతన్యపురీ గ్రామం పెద్దదై తాలూకా కేంద్రం

అవుతుంది. రాజేష్ బొంబాయినుండి కాంచనకుటీరానికి తిరిగివస్తాడు. చిత్రలేఖనం, పెయింటింగ్‌లో నిష్ణాతుడౌతాడు. చైతన్యస్కూల్‌ఫైనల్‌పాసయి తన తండ్రి కట్టించిన కాలేజిలో చేరతాడు. కళ్యాణి రజస్వలకార్యక్రమాన్ని దివాణంలో వైభవంగాజరిపిస్తారు. కళ్యాణి వీణను చేతబూనిఆలపిస్తుంటేదివాణంలోనిపరివారంబొమ్మల్లానిలబడేవారు. రాజశేఖరంప్రతి వేసవికికాశ్మీర్‌లోఉన్నశ్రావణిదగ్గరకివెళ్తుండేవాడు. అలానాలుగైదు సంవత్సరాలువెళ్తాడు. ఆ తర్వాత అక్కడ శ్రావణి జాడతెలియపోవడంతో కాశ్మీర్ వెళ్ళటంమానుకుంటాడు.

రాజేష్,కళ్యాణిల మధ్య స్వచ్ఛమైన ఆత్మీయతానురాగం వుంటుంది. వారిమధ్య జరిగిన రెండు సంఘటనలు దివాణంనుండి కళ్యాణి కన్పించకుండా చేస్తాడు దివాన్‌జీరాఘవయ్య. రాజేష్‌కు కావలసినసదుపాయాలు,అవసరాలనుకళ్యాణియే చూసుకునేది. అతనికిరాత్రిపూట నిద్రలోలేచినడిచే అలవాటువుంది. ఒకరాత్రి అలా నడుస్తూ సోఫాకికొట్టుకుని ముందుకుపడ్డాడు. ఆ శబ్ధానికి పక్కగదిలో ఉన్న కళ్యాణికి మెలకువవచ్చి,అతని మోకాలికికట్టుకట్టి అతన్ని గదిలో పడుకోబెట్టి,గదికి బయటగడియపెట్టివెళ్తుండగా రాఘవయ్యచూసి,ఇంతరాత్రిదాకా మెలకువగా వున్నావేమిటమ్మా? అనగా పెదబాబు బొమ్మలుగీస్తుంటేతోడుగాఉన్నాను అంటుంది కానిజరిగింది చెప్పదు. అలాచెప్పకపోవటానికి కారణం అదొక రకమైనవ్యాధి అని ఆమెకు తెలియదు. ఒకసారి తోటలో రాజేష్ కాన్వాస్‌మీద కళ్యాణిబొమ్మను గీస్తుంటాడు. ఆమెను నవ్వమంటాడు. నవ్వకుండా వున్న కళ్యాణి దగ్గరికివచ్చి గిలిగింతలుపెడ్తాడు రాజేష్. అప్పుడు కళ్యాణి ముఖంలో కన్పించిన అందాన్నిచూసి,సొట్టపడిన ఆమె బుగ్గమీద ముద్దుపెట్టుకుంటాడు రాజేష్. ఆ దృశ్యాన్ని మేడపైన ఉన్న రాజారాజశేఖరం,రాఘవయ్యలు చూస్తారు. దానితో రాజశేఖరం ఉగ్రుడై గన్ తీసుకుని "అది నా రక్తాన్నిపంచుకుపుట్టినా నా వంశానికే మచ్చతెస్తే నేను సహించలేను దాన్ని బ్రతకనిస్తే ఈ వంశచరిత్రే మలినమవుతుంది. అది బ్రతకడానికివీల్లేదు'అంటూ కళ్యాణికి గురిపెట్టిన రాజశేఖరాన్నివద్దని వారించి కళ్యాణి ఎవరికికనిపించదు. ఆ విషయం నాకు వదిలేయండి అని రాఘవయ్య అనడంతో సరేనంటాడు. ఆమర్నాడు దివాణంలో కళ్యాణి కన్పించదు. కళ్యాణికోసం రాజేష్ కోటంతావెతుకుతాడు. ఆయమ్మను,రాఘవయ్యను,తండ్రిరాజశేఖరంను,ఎక్కడికి వెళ్ళింది కళ్యాణిఅని అడుగుతాడు. వారందరుతమకుతెలియదు అనడంతో రాజేష్ ఆమె జ్ఞాపకాలతోనే జీవిస్తూంటాడు.

చైతన్యఇంటర్మీడియేట్‌పాసై బి.ఏ.లోచేరినతర్వాత కాలేజీప్రిన్సిపాల్ మార్గదర్శకత్వంలో పరిపూర్ణమైనమనిషిగాఎదుగుతాడు. ఆటల్లో,పాటల్లో,చదువుల్లో,సాహిత్యంలో కూడా మంచి జ్ఞానాన్ని సాధిస్తాడు. ఆ కాలేజీలో విద్యార్థుల్లో,లెక్చరర్స్‌దగ్గర ఉత్తమవిద్యార్థి అనే గుర్తింపు

పొందుతాడు. అతనికి అన్నివిషయాల్లో సరియైనపోటిగా,స్రవంతి అనే అమ్మాయిఉండేది. ఏ పోటీ జరిగినప్రథమ,ద్వితీయ స్థానాలు వారిద్దరివే. ఒకసారి స్రవంతి ప్రథమస్థానం అయితే మరొకసారి చైతన్యది ప్రథమస్థానంగా ఉండేవారు. ఒకరోజు కాలేజిలో స్రవంతి వేగంగా మేడమెట్లుఎక్కుతుండగా స్లిప్పయికాలుబెణకడంతో అడుగుతీసి అడుగువేయలేదు. చైతన్య ఆమె స్నేహితురాళ్లసహాయంతో స్రవంతిని తన కారులో హాస్పటల్‌కు తీసుకువెళ్తారు. ఆమె హాస్పటల్ ఉండగా ప్రతిరోజు అక్కడికివెళ్ళి పలకరించి వచ్చేవాడు చైతన్య. అలా వారిరువురి మంచిస్నేహం అయి ఒకరినొకరు ఇష్టపడుతుంటారు కాని ఒకరినొకరుతమ ఇష్టాన్ని బహిర్గతం చేసుకోరు.

ఆ కాలేజీవార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగాపాల్గొని,అధ్యక్షుడిస్థానంలోఉన్నరాజా రాజశేఖరం చేతులమీద,ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందిస్తాడు. మొదటి బహుమతి చైతన్యకు,రెండవబహుమతి స్రవంతికి అందిస్తూ ఆమెనుమెచ్చుకుంటాడు. తర్వాత అక్కడ ఏర్పాటుచేసిన అల్పాహారవిందులో పాల్గొన్నప్పుడు స్రవంతి గురించిన వివరాలను ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకుంటాడు రాజశేఖరం. డిగ్రీపబ్లిక్‌పరీక్షలు పూర్తయినతర్వాత వేసవి సెలవుల్లో స్నేహితులతోకలిసి చైతన్య ఉత్తరభారతదేశయాత్రకు వెళ్తాడు. ఆ సమయంలో రాజా రాజశేఖరం తనపెద్దకొడుకు రాజేష్‌కు,స్రవంతితోవివాహంచేయాలని నిశ్చయించుకుంటాడు. స్రవంతి తెలివితేటలను,గుణంనచ్చిఆమె తండ్రి తాశీల్దారు వెంకటపతిరాజును పిలిపించి వివాహంను నిశ్చయిస్తాడు. స్రవంతి తల్లిదండ్రులు జమిందారులతో సంబంధంఅని ఆనందంగా ఉంటారు. స్రవంతి కూడా తనకు చైతన్యతో వివాహం అని మురిసిపోతుంది. కాని శుభలేఖలో ఉన్నపేరునుచూసి వారిపెద్దబ్బాయి రాజేష్‌తో అని తెలుసుకుని హుతాశనురాలవుతుంది. రాజేష్, స్రవంతిల వివాహం వైభవంగా జరుగుతుంది. ఎన్నోఆశలతో తొలిరేయి గదిలోకి అడుగుపెట్టిన స్రవంతికి,తనభర్త రాజేష్ ప్రవర్తనవింతగాతోస్తుంది. అలా వారంరోజులు గడిచాక ఒకరోజు రాఘవయ్య“రాష్‌బాబు వయస్సు పాతికేళ్ళయి, అయిదేళ్ళ పసివాడికంటే అన్యాయమమ్మా.. వయస్సుపెరిగిందేకానీ వయస్సుకుతగ్గ మేధస్సుపెరగలేదు. ఈ ప్రపంచం అతనికిపట్టదు. అతని లోకంవేరు. పసిపాపలాంటి రాజేష్‌బాబును మీరు మామూలుమనిషిని చేయగలరనే నమ్మకం తోటే రాజశేఖరంగారు తమర్ని ఈ యింటికోడలుగా చేసుకున్నారు. స్త్రీకిఅసాధ్యమన్నదిలేదమ్మా!” అని స్రవంతికి చెప్తాడు. తర్వాత ఆయాద్వారా రాజేష్,కళ్యాణిల మధ్యఉన్నఅనుబంధాన్ని తెల్సుకుంటుంది. ఈజిల్‌ముందు రాజేష్ నిలబడిగీస్తున్న కళ్యాణిచిత్రపటాన్నిచూస్తుంది. రాజేష్ రాత్రిపూట బొమ్మలా నడిచివెళ్ళటంవంటి విషయాలుతెలుస్తాయి. తనపై మామగారినమ్మకాన్ని నిలబెట్టకోవాలని నిర్ణయించుకుని,కళ్యాణిధరించినదుస్తులు,నగలు స్రవంతిధరించి,అచ్చుమచ్చు

కళ్యాణిలా అలంకరించుకుని భర్త రాజేష్‌కు దగ్గరవడంతో గర్భందాల్చి,మగబిడ్డక్రాంతిబాబుకు జన్మనిస్తుంది.ఆ బిడ్డను,తనబిడ్డఅంటున్నారని రాజేష్‌చిరాకుతో ఆకోటను విడిచిపెట్టిపోయిన నెలరోజులతర్వాత నిద్రలోలేచి నడవవడంతో మేడమీదనుండి పడిపోయిచనిపోయాడని బొంబాయి నుండి వచ్చిన టెలిగ్రామ్‌ద్వారా తీసుకుని అతనిభౌతికదేహాన్ని తీసుకొచ్చికర్మకాండను జరిపిస్తారు రాజశేఖరం.

చైతన్య విహారయాత్రనుండి తిరిగొచ్చిన తర్వాత తానుఇష్టపడినస్రవంతికి తన అన్న రాజేష్‌తోవివాహంజరగడాన్నిభరించలేకపోతాడు.అన్నివ్యసనాలకు బానిసవుతాడు.లైబ్రరీగా వుండే అతని గదిని రకరకాలవైన్‌డ్రింక్స్‌తో సెల్లార్‌గా మార్చేస్తాడు.ఒకనాటి సాయంత్రం ముగ్గురు ఆడవాళ్ళతో ఆకోటలో అల్లరిచేస్తుంటాడు.చైతన్యలాంటి మేధావి తనమూలంగా పతనంకావటం ఇష్టంలేక అతనివద్దకువెళ్తుంది.మత్తులోఉన్న చైతన్య అనరానిమాటలుఅనడంతో అతనిచెంప చెళ్ళుమనిపించడంతో బొమ్మలానిలబడిపోతాడు.'నువ్విప్పుడుపశువ్వు!నీలో మనిషిఎప్పుడో చచ్చిపోయాడు.ఒకబిడ్డగానిన్నులాలించడానికొచ్చి,పశువుకు బుద్ధిచెప్పినట్లు చేయిచేసుకోవాల్సి వచ్చినందుకు బాధపడుతున్నాను.ఎప్పటికైనాతిరిగిమనిషివైతే సంతోషిస్తాను"అని బయటకు వస్తుంది.కళ్యాణి మేడమెట్లు దిగుతుండగా అప్పటికే వారిమధ్య జరిగినసంభాషణలు వింటున్న రాజారాజశేఖరం నిలబడిఉన్నాడు.మామగారినిచూసి'చైతన్యకు స్నేహితురాల్నేకాని ప్రియురాల్ని మాత్రంకాలేదన్నది.నిన్నుచూసిగర్వపడుతున్నానమ్మా,నువ్వు చైతన్యకు తల్లితర్వాతతల్లి అంతటి దానవు.ఇహనుంచి ఈ కాంచనకుటీరానికే తల్లివి'అని తనచేతిలోవున్న తాళాలగుత్తిని ఆమెకు అందిస్తాడు రాజశేఖరం.స్రవంతి చేతిదెబ్బతిన్న చైతన్యఅవమానాన్నిభరించలేక కాంచనకుటీరాన్ని విడిచిపోతాడు.చైతన్యకోసం ఎన్నోచోట్ల వెతికిస్తాడు దివాన్‌జీరాఘవయ్య.అప్పటినుండి ఆ కాంచనకుటీరానికి జమిందార్‌గా స్రవంతిదేవియే వ్యవహరిస్తుంది.దివాణంలోని అన్ని కార్యక్రమాలనుతానేజరిపించేది.తనకు పుట్టినబిడ్డ క్రాంతిబాబునుమద్రాస్‌లోవుంచిచదివిస్తుంది.

కాంచనకుటీరంలో రాజారాజశేఖరం తన వంశమర్యాదలకోసం శ్రావణిని వదిలేశానని, వంశప్రతిష్టకోసం కళ్యాణిని కన్పించకుండా చేసానని,స్రవంతి మనస్సుతెల్సుకోకుండా రాజేష్‌కు ఇచ్చివివాహంజరిపించానని,తాళికట్టినభర్తే అయినా రాజేష్ దగ్గరకి కళ్యాణిరూపంగావెళ్ళి క్రాంతిబాబుకు స్రవంతి జన్మనివ్వటం.'వాడు నా బిడ్డకాదని రాజేష్ ఇల్లువదిలి బొంబాయిలో మరణించటం,చైతన్యదివాణాన్నివదిలిపోవడం మొదలైన సంఘటనలుఅన్నింటికి తానే కారణం అని మానసికంగా,క్షోభఅనుభవిస్తూ తనకుతానేశిక్షను వేసుకుంటాడు.క్రాంతిబాబుకు 12 సంవత్సరాల వయసులో రాజారాజశేఖరం మరణిస్తాడు.

క్రాంతిబాబు మద్రాసులోనేఉండి చదువుకోవటంవల్ల కాంచనకుటీరం గురించిన విషయాలు ఏమి అతనికి తెలియవు.క్రాంతిబాబు21సంవత్సరాలు పూర్తికావటం ఎం.ఎ ఫస్ట్‌క్లాస్‌లోపాసయి ఆ దివాణానికి వస్తాడు.తనతల్లి స్రవంతి జమిందారిగా ఉంటుంది.స్రవంతి ఆ దివాణంలోని అధికారాలను అతనికిఇస్తుంది.అప్పటినుండి ఆ కాంచనకుటీరానికిక్రాంతిబాబు జమిందారుగా ఉంటాడు.తనస్నేహితుడైన రఘువిదేశాలువెళ్ళేందుకు ధనంసహాయంచేస్తాడు. ఆ కాంచనకుటీరం గురించి,తనతండ్రి,తాత,ముత్తాతల ద్వారా ఎంతోమంది అనాధలైన శ్రావణి, కళ్యాణిలు అభాగ్యులుగాఉండిపోయారని అనుకుంటారు.

క్రాంతిబాబు మద్రాస్‌లో చదుకునేటప్పుడు భారతి అనే అమ్మాయిని ప్రేమిస్తాడు.ఆమెనే వివాహం చేసుకోవాలని వారింటికి నీలగిరికి వెళ్తాడు.భారతికి తల్లిదండ్రులు,అమ్మమ్మ,బాబాజీ అనేవారు ఆమెకుటుంబంగాచెప్తుండేది.అక్కడికి వెళ్ళిన క్రాంతిబాబుకుతనతాత రాజారాజశేఖరం అన్యాయంగా విడిచిపెట్టిన శ్రావణికుటుంబమే ఈ కుటుంబం అని తెలుసుకుంటాడు.భారతి తల్లిదండ్రులుకళ్యాణి-మాధవరావు,అమ్మమ్మశ్రావణి,బాబాజీచైతన్యలు అని తెలుసుకుంటాడు. అలావారందరిని నీలగిరికిచేర్చి ఇన్నాళ్ళు కాపాడుకుంటూ వచ్చినది తన దివాన్‌జీ రాఘువయ్య అని ఆశ్చర్యపోతాడు.క్రాంతిబాబు,భారతిల వివాహంవిషయమై చైతన్య కాంచనకుటీరానికి వస్తాడు.స్రవంతి ఆ వివాహాన్నిఒప్పుకాదు.దాంతోక్రాంతిబాబు-భారతిలు వివాహం చేసుకుని కాంచనకుటీరానికి వెళ్తారు.తన తాతముత్తాతల గురించి,కాంచనకుటీరం పద్దతులు,ఆచారాలు వంటి విషయాలేకాక ఇంతవరకు తన ముత్తాత రక్తంపంచుకునిపుట్టినా కూడా లోకమందు చెప్పుకోకుండా మిగిలిపోయిన దివాన్‌జీ రాఘువయ్య తన చిన్నతాత అని,ఈ కాంచనకుటీరం ద్వారా రాఘువయ్య,శ్రావణి,కళ్యాణిలు అనాథలయ్యారనీ,ఈ వంశంవల్ల,ఈ వంశీకులవల్ల ఎందరికో అన్యాయంజరిగిందనీ,ఎందరో అనాథలుగా సృష్టించబడ్డారనీ,తెలుసుకుని చివరకు తన యావదాస్తిని అనాథలపరంచేస్తున్నానని,దాని ధర్మకర్తలుగా మీరు,చిన్నతాత రాఘువయ్య, నాయనమ్మశ్రావణి,మేనత్తకళ్యాణి,బాబాయిచైతన్యలను నియమినస్తున్నానని,తనతల్లిస్రవంతికి చెప్తాడు.క్రాంతిబాబు ఆనాటినుండి కాంచనకుటీరం ఒక అనాథాశ్రమం.

రాజ్యాలుపోయాయి,రాజులుపోయారు,జమీందార్లుపోయారు,జమీలుపోయాయి, వంశప్రతిష్ట,పరువు అనే సంకెళ్ళు మధ్యఖైదీగాబ్రతకటంనాకిష్టంలేదని,అందరూ జనంతోకల్సి, జనంలోజనంగా కలిసి మేమిద్దరంబ్రతకదలచామని,మోకాళ్ళమీద మేంబ్రతకగలమనే నమ్మకంతో తనతల్లిస్రవంతిదేవి దగ్గర ఆశీర్వాదం తీసుకుని సెలవుఅని క్రాంతిబాబు-భారతిని తీసుకుని కాంచనకుటీరం సింహద్వారం చివరిసారిగాదాటడంతో ఈ నవల ముగుస్తుంది.

**విశ్లేషణ:–**కాంచనకుటీరం నవల జమిందారివ్యవస్థనుచిత్రించింది.జమిందారులు అనుభవించి అధికారులు,వారి అకృత్యాలను కళ్ళకుకట్టినట్లుగా చిత్రించారు రచయిత.ఈనవలలో నాలుగుతరాలువారు జమిందారుల,యొక్క చరిత్రను తెలుపుతుంది.వంశం,పరువు,ప్రతిష్టఅనే బందికానాలలోపడి సాధారణ సమాజానికి దూరంగాఉండే జమిందారుల జీవితాలను తెలిపింది. జమిందారులైనమహేంద్రవర్మ,రాజారాజశేఖరంల స్వార్థానికిబలైపోయిన రాఘవయ్య,శ్రావణి, కళ్యాణి,స్రవంతిల విషాదజీవితాలను తెలిపింది.

జమిందారులు అధికారాన్నిఅడ్డుపెట్టుకుని, వంశగౌరవంపేరుతో ఎందరికో అన్యాయం చేసారు.తనతాత,ముత్తాతలుచేసినఅన్యాయాలను సరిదిద్దినక్రాంతిబాబు నిజమైనమానవత్వం వున్నమనిషి.ఎందరినోఅనాథలనుచేసిన కాంచనకుటీరాన్నిచివరకు అనాధాశ్రమంగామార్చడం ఈ నవలాంతంలో కొసమెరుపు.

అధికారం,వంశగౌరవంలు అడ్డుపెట్టుకుని ఆ కృత్యాలు చేసిన జమిందారులకు గొడ్డలిపెట్టుగా ఈ నవలను సి.యస్.రావుగారు చక్కని సంభాషణలతో, అద్భుతంగా రచించారు. జమిందారుల పాలనాకాలంలో తెలుగుగడ్డపైనెలకొన్న సాంఘికపరిస్థితులకు అద్దంపట్టిన నవల కాంచనకుటీరం.

### 2.3.2.హంసమంజీరాలు:–

**నేపథ్యం:–**హంసమంజీరాలు అనే నవల యువమాసపత్రికలో ధారావాహికగా ప్రచురించబడింది.ఆ తర్వాత ఆ నవలను 50సంవత్సరాల సాహితీసేవలో ఆదర్శగ్రంథమండలి విజయవాడసంస్థవారు జనవరి1983లో ముద్రించారు.ఆ నవలను సి.యస్.రావుగారు రాసారు.కాని నవలాముఖచిత్రం మీద సి.యస్.రావు&శివదత్త్ అనే పేర్లుముద్రించబడివున్నాయి. సి.యస్.రావుగారు చెప్పినహంసమంజీరాలు కథను శివదత్త్‌గారు కొద్దిగా మార్పులుచేసారు. కాబట్టి ఇరువురిపేర్లను వేసుకున్నామని సి.యస్.రావుగారు చెప్తారు.ప్రముఖ సినిమా సంగీత దర్శకుడైన ఎమ్.ఎమ్.కీరవాణిగారి తండ్రి శివదత్త్.శివదత్త్‌గారురచయితగా,సంగీతదర్శకునిగా తెలుగుసాహిత్యలోకానికి పరిచితమైన వ్యక్తి.

**కథాపరిచయం:–**మాధవగిరిగ్రామంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయానికి దగ్గరగా ఉన్నమేడను అక్కడిజనం దివాణం అంటారు.ఆ ఊరికి మునుసుబు,ఆ మేడకు యజమాని25సంవత్సరాల కృష్ణమరాయడు.అతనితల్లిపార్వతి.ఆఇంటిలోఉన్న నలుగురైదుగురు పనివారిలోపెద్ద కొండయ్యఒకడు.'కృష్ణమరాయుడుతాతముత్తాతలు యేనాడు జమిందారులుగా లేరు.రాజ్యాలుయేలినవారుకాదు.కృష్ణమరాయుని ముత్తాత,తండ్రికి నాలుగువేలఎకరాల భూమి

ఉండేదని ఆయన కాలంనుంచీ కూడా దానధర్మాలూ,ధర్మకార్యాలు,దైవకార్యాలూ,కళాపోషణా నిరంతరంసాగుతూనేఉండేవట.ఆవిధంగా కృష్ణమరాయుని ముత్తాత,తాత,తండ్రి,చివరకు కృష్ణమనాయుడు కూడా సాగిస్తూనేవచ్చారు.కృష్ణమరాయుని ముత్తాత మాధవరాయలంగారి పేరుమీద మాధవగిరికి ఆ పేరు వచ్చింది.ఆయన వేణుగోపాలస్వామి ఆలయాన్నికట్టించి చెరువునుత్రవ్విస్తాడు.ఆనాటి నుండి ఆ కుటుంబం ఇలవేల్పుగా వేణుగోపాలస్వామిని పూజిస్తుంటారు.ఆ దేవాలయంలో పూజారి పూర్ణయ్య.ఆలయానికి చెందిన ధర్మసత్రం,దానికి వచ్చే దారిలో అంగడి దాని వెనకవీధిలో ఆలయమాన్యాలతో బతికే దేవదాసీలవాడ ఉంటుంది.

మాధవగిరి గ్రామంలోఉన్న వేణుగోపాలస్వామి ఆలయంలోఉన్న వేణుగోపాలస్వామి విగ్రహంపక్కకువంగడం,మెడదగ్గర బీటవారడంచేత పున:ప్రతిష్ట చేయవలసివుంది. శిల్పాచార్యుడు విష్ణుశర్మచేత చెక్కించి,దానిప్రతిష్ట రోజున జరిగే కార్యక్రమానికి వెంకటసెట్టి దగ్గర సంతర్పణకు కావల్సినసామాగ్రిని, అంతాసత్రంలోని నిలువచేస్తాడు కృష్ణమరాయుడు. ప్రతిష్ట జరిగేరోజు వేణుగోపాలస్వామి ముందు దేవదాసీఅయిన రాధ తొలిసారిగా నృత్యప్రదర్శన చేసేందుకు ఏర్పాట్లుపూర్తిచేస్తారు.రాధతల్లి పుష్పావతి.రాధ చెలికత్తెలు సంపంగి,చంద్రికలు.రాధ మేనమామ భీముడు ఎప్పుడు రాధకు రక్షణగా ఉంటాడు.రాధ నృత్యాన్ని చూడటానికి ప్రజలందరితోపాటు పక్కఊరి జమిందారులైన వీరేంద్రరావు,రాజాజగపతిరావు సకుటుంబంగా వస్తారు.ఆమె నృత్యాన్నిచూసివీరేంద్రరావు భేష్,భేష్అంటూ డబ్బులునోటుకట్టలు ఆమెమీద విసురుతాడు.ఆమెవాటివైపుకన్నెత్తికూడా చూడదు.కృష్ణరాయడు ఆమె దగ్గరికివెళ్ళి తనమెడలోని పచ్చలపులిగోరుపతాకాన్ని ఆమె మెడలోవేసి,నీలాంటినర్తకి మా గ్రామంలో ఉండటం మా గ్రామానికే గౌరవం అని అభినందిస్తాడు.అలా వారిద్దరిమధ్య స్వచ్ఛమైన ప్రేమచిగురించి వారిరువురుబాగా చేరువవుతారు.కృష్ణమరాయుడు,రాధలు ఒకనొకరు విడిచిఉండలేకపోతారు.ఆ విషయం ఆనోటా ఈనోటా తల్లిపార్వతమ్మకు,తమ పక్కంటిసావిత్రమ్మ,కనకమ్మలద్వారా రాధ ఇంటికి కృష్ణమరాయుడు వెళ్తున్నాడని తెలుసుకుంటుంది.అతడికి వివాహంచేయాలని తన ఆడపడుచు కామాక్షమ్మనుఆమెకూతురులక్ష్మీనిఇంటికిరప్పిస్తుంది.లక్ష్మీతోమొదటవివాహం ఒప్పుకోకపోవడానికి కారణం రాధ కారణం అని తెలుసుకుని పార్వతమ్మ,వేణుగోపాలస్వామి ఆలయంలో రాధను కలిసి తనకొడుకును పెళ్ళికిఒప్పించమని అడుగుతుంది,దానికి రాధ కూడాప్రయత్నం చేస్తానని హామీనిస్తుందిరాధ.తనఇంటికికృష్ణమరాయుడు వచ్చినప్పుడు మీఆవిడ హంసమంజీరాలు కావాలనికోరుతుంది.ఆమెకోరికమీదకృష్ణమరాయడు,లక్ష్మిని పెళ్ళి చేసుకుని శోభనంనాటిరాత్రి తనభార్యలక్ష్మీ కాళ్ళకిఉన్నహంసమంజీరాలను తీసుకుని రాధవద్దకు చేరతాడు.

కృష్ణమరాయుడు,లక్ష్మీలపెళ్ళిఅయిన రెండుసంవత్సరాలు నిండినా మూడురాత్రులు జరగలేదని లక్ష్మితల్లికామాక్షమ్మ,రాధను తిడుతుంది.తన నుండికృష్ణమరాయున్ని ఎలాదూరం చేయాలా అని ఆలోచించుకుని అతడువచ్చేసమయానికి వీరేంద్రరావుతోరాధ ఏకాంతంగా వుండటంచూసి ఏకాంతంగా ఉండటంచూసి ఏవగించుకుని వెళ్ళిపోతాడు కృష్ణమరాయడు. 'రాధ మనసునిండా కృష్ణమరాయడే.కృష్ణమరాయని మనసునిండారాధే లేకపోతే రాధమనసు నిండా ఆతనిపైప్రేమా,భక్తీ,కృష్ణమరాయని మనసునిండా రాధపైజుగుప్స,యేవగింపు తర్వాతరాధ 'కృష్ణమరాయడుగారిని నాయింటికి రాకుండా చేయడానికే నామీద అసహ్యంకలిగించడానికీ మిమ్మల్ని పిలిపించాను అనగా వీరేంద్రరావు ఇంటికిపిలిచిఅవమానిస్తావా నీసంగతీతేలుస్తానని చిందులుతొక్కుతూ వెళ్ళిపోతాడు'అదేసమయంలో కృష్ణమరాయడు మీదకోపంతో,పగతో రగలిపోతుంటాడు వీరేంద్రరావు.

ఆ మరుసటిసంవత్సరం వేణుగోపాలస్వామి కళ్యాణానికి రాధ నృత్యంచేయదు.ఆ వేణుగోపాలస్వామివారి కళ్యాణంకోసం వెంకటశెట్టిదగ్గర10వేలుఅప్పుచేస్తాడు కృష్ణమరాయడు. అతనికి వివాహం అయి12సంవత్సరాలైననూ లక్ష్మికిమాత్రం దగ్గరకాలేదని పార్వతమ్మద్వారా తెల్సుకున్నరాధ,అతడు పనిమీద వేరే ఊరువెళ్ళాడని,తెలుసుకుని అతడిఇంటికి రాధ వస్తుంది.నాలుగురోజులు గడిచేసరికి లక్ష్మీలో సంపూర్ణమైనమార్పును తీసుకురావడమేగాక, పలకరింపులో,వేషంలోమార్పునుకొట్టొచ్చినట్లు కన్పిస్తుంది.ఊరినుండితిరిగివచ్చిన కృష్ణమ రాయడుకి,తనభార్యలక్ష్మీలో వచ్చినమార్పు స్పష్టంగా తెలుస్తుంది.దానితో అతడు లక్ష్మీకి దగ్గరవడంతో గర్భవతి అయి,ఆడపిల్ల శాంతిని ప్రసవిస్తుంది.తర్వాతమగపిల్లాడు నాగార్జునను కంటుంది.తల్లి మీనాక్షమ్మ చనిపోయినఆరునెలలకు అత్తపార్వతమ్మ చనిపోతుంది.

వీరేంద్రరావు ప్రతీకారంతోరగిలిపోతూ వేణుగోపాలస్వామి ఉత్సవాలకు తెచ్చినఅప్పును, వడ్డీతోసహాతొంభైవేలఐదువందలు రూపాయలుఅయ్యాయని,అప్పువంకతో కృష్ణమరాయుడుపై ఒత్తిడినితెచ్చి యాభైఎకరాల మాగాణీ రాయించుకుంటాడు.కృష్ణమరాయుడిభూమిలోఉన్నధాన్యం కుప్పలనుతగలబెట్టించటం,పశువులనుమాయంచేయించటంపనులు చేయిస్తుంటాడు.ఒకరోజు రాత్రి వీరేంద్రరావు తనమనుషులచేత రాధను ఎత్తుకుపోతుండగా వారి నుండి రాధను కృష్ణమరాయడు కాపాడతాడు.

కృష్ణమరాయుడు భార్య లక్ష్మికి జబ్బుచేస్తుంది.డబ్బులులేక మంచివైద్యాన్ని అందించలేదు. కూతురు శాంతి ఊళ్ళోఉన్నపాఠశాలలో అయిదవతరగతి వరకు చదువుకుని మానేస్తుంది.ఆమె వయస్సు15సంవత్సరాలు.కొడుకు నాగార్జున అన్నసంతర్పణకోసం వెంకటశెట్టి దగ్గరచేసిన25

వేలు అప్పుకోసం కృష్ణమరాయడిని రోడ్డుమీద నిలబెట్టి అడుగుతాడు. ఉన్నఆస్తి తరిగిపోతుంది. లక్ష్మీ చనిపోయేముందు తన కూతురుశాంతికి ఒకపొట్లాన్ని,ఒక ఉత్తరాన్నిఇస్తూ,వాటిని రాధకు అందించమని చెప్పుంది. తనను ఓదార్చడానికి వచ్చినరాధకు వాటిని ఇస్తుంది శాంతి. రాధ 'ఇంటికివచ్చి ఆ పొట్లాన్నివిప్పిచూడగా,అందులో లక్ష్మీమంగళసూత్రాలు,చూసినతర్వాత అక్కా! నా కోసం నువ్వు ఏమిత్యాగంచేసావో నాకు మొదటతెలీదు. అత్తయ్య చెప్పాకతెలిసింది. నీ ఋణం తీర్చుకోలేనుఇక యివినేవే,ఇకనుండి శాంతికి,నాగార్జునకు నువ్వేఅమ్మవి'అనిరాసివునఉత్తరంను చదివిచలించిపోతుంది.

లక్ష్మీ చనిపోయిన ఆరునెలల తర్వాత ఆఊరికి కాశీనుండి వచ్చి పండితునిచేత15రోజుల యాగం చేయిస్తాడు కృష్ణమరాయుడు. ఆయాగం చివరిరోజుదైవదర్శనం,స్వామిజీదర్శనం చేసుకునేందుకు పక్కఊరి జమీందార్ చంద్రశేఖరం కుటుంబసమేతంగా వస్తాడు. ఆ ప్రాణంంలో అందంగా,చలాకిగా తిరుగుతున్న శాంతినిచూసి,తనమనమడు కిషోర్‌కుతగినభార్య అని భావిస్తాడు. పూజారి పూర్ణయ్యను మధ్యవర్తిగాఉండి చంద్రశేఖరం,కృష్ణమరాయుడు సంబంధాన్ని ఒప్పుకొని,వివాహాన్ని నిశ్చయించుకుంటారు. కృష్ణమరాయుడు దగ్గర డబ్బులులేని కారణంగా అప్పుకోసంప్రయత్నం చేసినా ఫలించలేదనే విషయం పూజారి పూర్ణయ్యద్వారా తెలుసుకున్న రాధ తన15ఎకరాలభూమిని,ఇల్లును,అమ్మగా వచ్చిన డబ్బులను పూజారిద్వారానే అతడికి అందజేస్తుంది. అంతకుమునుపే వెంకటశెట్టికి ఇవ్వాల్సిన25వేలరూపాయలబాకీని రాధ తీర్చివేస్తుంది. శాంతి,కిషోర్‌ల వివాహంఘనంగా జరుగుతుంది. తొలిసారిగా మేనాలో అత్తారింటికి రాజవీధిలో వెళ్తుండగా దేవదాసీవాడలో ఉన్న రాధ ఇంటిముందు ఆపించి, ఆమె వద్దకు వెళ్తుంది శాంతి. రాధదగ్గర తనప్రాణంకన్నా ఎక్కువగా దాచుకుంటున్న మూడువస్తువులలో కృష్ణమరాయుడు బహుకరించిన పులిగోరుపతకం,లక్ష్మీ హంసమంజీరాలు,తన చేతికి ఇచ్చిన లక్ష్మీ మంగళసూత్రాలు. రాధ దగ్గరకు వచ్చిన శాంతిని ఆత్మీయంగా కౌగిలించుకుని తనదగ్గర హంసమంజీరాలను శాంతి కాళ్ళకు అలంకరించి మేనాదాకావచ్చి సాగనంపుతుంది.

వేణుగోపాలస్వామి పుట్టినరోజైన ఆ ఉత్సవానికి ఒకప్రత్యేకతవుంది. అప్పటివరకుజరిగిన ప్రతిసంవత్సరం ఉత్సవాలకు అయ్యేఖర్చును మొత్తం కృష్ణమరాయుడు ఒక్కడే భరించేవాడు. ఈసారి అలాకాకుండా"కృష్ణమరాయుని తాతలు ఏర్పాటుచేసిన సత్రం మాన్యాలనుండి కొంత సొమ్ము,వేణుగోపాలస్వామి ఆలయమాన్యం నుండి కొంతసొమ్ము,స్వామిసేవలకై ఏర్పాటు చేసిన మాన్యాలనుండి మరి కొంతసొమ్మును జన్మాష్టమి ఉత్సవాన్ని జరిపించడానికి తీసుకోవటం జరుగుతుంది. అతని చేతులమీదుగానే జరుగుతుంది. కృష్ణాష్టమి మరుసటిరోజు ఆ ఊరిలోని

రాజవీధిగుండా రథోత్సవం జరుగుతుంది.అదేరోజు ఆ ఊరివీధిగుండా చంద్రగిరికి కలెక్టర్ రాబర్ట్సన్ వెళ్తున్నాడని రథోత్సవాన్ని వాయిదావేయాలని తాహసీల్ధారు,రెవెన్యూఇన్స్పెక్టరులు చెప్తారు.అనుకున్న విధంగానే రాజవీధిగుండా రథోత్సవంసాగుతూవుంటుంది.ఆదారిగుండా కలెక్టర్రాబర్ట్సన్దొర ఎక్కినకారు,పోలీస్జీపులు ఎదురుగా వస్తాయి.కలెక్టర్ పక్కనేవున్న దుబాసి రామన్నపంతులు వేణుగోపాలునిరథోత్సవము,ఇది ఇక్కడిసంస్కృతిలో అంతర్భాగము"[1]అని వారికి చెప్తాడు.తమటూరుప్రోగ్రాం ఈ గ్రామానికి మునుసుబు అయిన కృష్ణమరాయుడుకు తెలియజేసామనికాని అతడు లక్ష్యపెట్టలేదని,కలెక్టర్కు చెప్పడంతో,అతడు అధికారదర్పంతో, పోలీసులకు ఫైరింగ్ఆర్డర్ఇస్తాడు.దానికి కృష్ణమరాయుడు స్టాఫ్ అనిఅరచి రథంనుండి దిగివచ్చి కలెక్టర్కు నమస్కరిస్తాడు.

"ఈ విశాలప్రపంచంలో ఒక్కోమూల ఒక్కోమతంపుట్టి వుండవచ్చు.మానవకళ్యాణం కోసం పుట్టినమతాలు మానవమారణహోమానికి దారితీయకూడదు.మీ మతాన్ని మీరు నామతాన్ని నేనూ గౌరవించడంలోనూ,ప్రేమించడంలోనే మానవతఉంటుంది.నీ దేవుడు క్రీస్తుకావచ్చు, నాదేవుడు కృష్ణుడుకావచ్చు,మరొకనిదేవుడు మరొకడుకావచ్చు,ప్రతివాడికి ఒక దేవుడున్నాడు. దేవుడన్నా,మతమన్నానమ్మకమేఒకరినమ్మకాలనుఒకరుమన్నించడంసంస్కారం.తుపాకులుపేల్చి నీవీదారిని వెళ్ళగలననుకుంటున్నావు.నా బొందిలో ప్రాణముండగా,నీతుపాకీగుండు నా జనం గుండెల్లోకి చొరనివ్వను,సర్వజీవరాశులను ప్రేమించడమేతప్ప ద్వేషించడంచేతగాని జాతిమాది. నీకు ఈదారినేవెళ్ళటంముఖ్యం అనుకుంటే నన్నొక్కడినేకాల్చి,నీకారుని,నీదారినపోనీ ఇంత మందిని కాల్చవలసిన అవసరంలేదు"[1]అని ఆవేశంగా మాట్లాడి ఒక కలెక్టర్ముందు పర్వతం లాగానిలబడతాడు కృష్ణమరాయుడు.అతని ధైర్యసాహసాలకు ముగ్ధుడైన కలెక్టర్ కారుదిగి ఆ ఉత్సవానికి నేనే మీఅతిథినని కృష్ణమరాయుడు తన ప్రక్కన రథంపైన రాబర్ట్సన్ను కూర్చోబెట్టుకుంటాడు.ఉత్సవం ముగిసిన తర్వాత తనఇంటికి కలెక్టర్ను,వారి పరివారాన్ని తీసుకెళ్ళి చక్కనివిందును ఏర్పాటుచేస్తాడు.కలెక్టర్ రాబర్ట్సన్ ఆయనఇంటిని పరిశీలనగా చూస్తాడు.కృష్ణమరాయుడి గురించి,వారి తండ్రి,తాత,ముత్తాతల ఔదార్యాన్ని,ధర్మకార్యాలను గురించినవిశేషాలను రామన్నపంతులుద్వారా తెలుసుకుంటాడు.వారికి ఇచ్చినవిందుకోసం కృష్ణమరాయుడి చేతికిఉన్న ఉంగరాన్ని,కుదువపెట్టిన విషయాన్ని కలెక్టర్కు చెప్తాడు. రామన్నపంతులు కృష్ణమరాయుడు దీనస్థితిలో ఉండకూడదు ఉంటే మానవతకీ,మంచితనానికీ, అవమానం అనుకున్నాడు రాబర్ట్సన్ మనసులో తెల్లవారాక ఫలహారాలు సేవించి అందరూ

---

1. హంసమంజీరాలు నవల పుట:78

వెళ్ళిపోతారు.ఆ మర్నాడు సాయంత్రం మాధవగిరి చుట్టుప్రక్కలఉన్న20గ్రామాలకుజమిందార్‌గా కృష్ణమరాయుడికి అప్పగిస్తూ,అంతకుముందు జమిందారుగాఉన్న వీరేందర్‌రావును,ఆజమీన్ నుండి తొలగిస్తూ కలెక్టర్‌గారు జారీచేసిన ఆర్డర్‌నుఇస్తూ,రావుబహద్దూర్ అనే బిరుదునుఇచ్చినట్లు ఉండే ఫర్మానాను తాశీల్థారు,రెవెన్యూఇన్‌స్పెక్టర్లు తీసుకువచ్చి కృష్ణమరాయుడికి అందిస్తారు. ఆ వార్తఊరంతా తెలుస్తుంది.రాధకు తెలిసి ధర్మంచావలేదు అనుకుని ఆవేణుగోపాలునిపాదాలను కన్నీటితో అభిషేకం చేస్తుంది.

జమీందారైన కృష్ణమరాయుడు తన కూతురుశాంతి,కొడుకునాగార్జునలతో కలిసి ఏకాదశినాడు వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆ స్వామికి అభిషేకం,సహస్రనామార్చనను జరిపిస్తారు.పూజపూర్తయిన తర్వాత తిరిగివస్తుండగా వారికి రాధ ఎదురుపడుతుంది.ఆశ్రమ జీవితం గడుపుతున్న రాధగురించి,తనకుటుంబంకోసంరాధచేసిన త్యాగాలన్నింటిని ఒక్కొక్కటిగా పూర్ణయ్య,శాంతిలు చెప్తారు.కృష్ణమరాయుడి అంతావిన్నతర్వాత అతను సిగ్గుతో బాధపడుతూ “పిచ్చిరాధా ఇంత చేసావా..నాకోసం!ఇంతచేసిన నిన్ను అవమానించానా?అనుమానించినా! నేను ఎప్పుడూ యేంకావాలని అడిగినా నేను తప్పు ఇంకేది అక్కరలేదనేదానవు,ఏంకావాలోకోరుకో నేనిప్పుడు జమిందారుని కోరుకోరాధా”[2]అంటాడు కృష్ణమరాయుడు.ఆనందాశ్రువులు నిండిన కళ్ళతో రాధ తనగుప్పిట్లోఉన్న మంగళసూత్రాన్నిచూపించగా,దానిని తీసుకుని ఆమెమెడలోకట్టగా అతని గుండెలమీద వాలిపోయి చివరిశ్వాసను విడుస్తుంది.కృష్ణమరాయుడు ఆమె తలను నిమురుతూ‘పిచ్చిరాధ చివరఘడియల్లో నీ మెడలో తాళి కట్టించుకుని సంస్కర్తవు చేసావు రాధా .....అని పిలుస్తూ,హృదయానికి హత్తుకోవడంతో ఈ నవల ముగుస్తుంది.

**విశ్లేషణ:–**హంసమంజీరాలు అనే నవల కృష్ణమరాయడు యొక్క చరిత్రను వివరిస్తుంది.ఈ నవల మొత్తం వేణుగోపాలస్వామి ఆలయంచుట్టూనే తిరుగుతుంది. కృష్ణమరాయుడు,రాధలు ప్రేయసిప్రేమికులు.జన్మతహ:దేవదాసీవాడలో పుట్టినతులసిమొక్క రాధ.మనసావాచా కృష్ణమరాయుడినేప్రేమిస్తూ,ఆరాధిస్తూ,చివరకు అతని ఒడిలోనే,అతని భార్యగానే మరణిస్తుంది.అతనికోసం తనసర్వస్వాన్ని అర్పిస్తుంది.రాధాకృష్ణల స్వచ్ఛమైన ప్రేమలానే కృష్ణమరాయుడు,రాధల ప్రేమ కూడా అలాంటిదే.

## 2. 3. 3. ప్రేమ మజిలీలు:–

**నేపథ్యం:–** ప్రేమమజిలీలు అనే నవల చతుర మాసపత్రికలో ముద్రితమైన మూడవ నవల. చతుర పత్రికలో ప్రచురితమైన అయిదు నవలలను చతుర నవలలు పేరు పుస్తకంగా సి. యస్. రావుగారు ముద్రించారు. ప్రేమమజిలీలు అనే నవలాపేరుతో ఉన్నప్రేమ అనే పదం ఉదాత్తమయిన అర్థంలో వాడలేదు. ఇంగ్లీషులో అలవోకగావాడే'లవ్'అనే మాటనుసమానార్థకంగా వాడబడింది. అంటే ప్రేమకు కామం, మోహం అనే అర్థంలో చెప్పవచ్చు. కొందరు ధనవంతులైన వ్యక్తుల కాముకత్వానికి పరస్త్రీల వ్యామోహంతగదని, దానివల్ల కలిగే అనర్థాలను ఈ ప్రేమమజిలీలు అనేనవలద్వారా తెలపాలనే లక్ష్యమే రాయడానికి ప్రేరణను ఇచ్చిందని తెల్పారు.

**కథాపరిచయం:–** ఒక గ్రామానికి మునుసుబు రాఘవయ్య. అతనికి50ఎకరాలవున్న భూస్వామి. అతడి కొడుకు నారాయణరావు. అతన్ని ఆ గ్రామప్రజలు చినమునసబుగారు అని చిన్నబ్బాయిగారు అని పిలుస్తారు. నారాయణరావు ఆ గ్రామంలో ఉన్న హైస్కూల్‌విద్యను పూర్తిచేసుకుని ఇంటర్మీడియేట్ కాకినాడలోని కాలేజిలో చేరతాడు. అప్పుడు అతని వయస్సు 17సంవత్సరాలు. పల్లెటూరినుండి రావటంవల్ల బెరుకుబెరుకుగా ఉండేవాడు. ఎవరితో చనువుగా మాట్లాడలేకపోతాడు. సిగ్గుకొంచెంఎక్కువ, లోకజ్ఞానంతక్కువ. అప్పుడు తన రూమ్మేట్‌ప్రసాద్ సహృదయంతో అర్థంచేసుకుని నారాయణరావుకి మాటల్లోనూ, భాషలోనూ, డ్రస్‌విషయంలోను ఎన్నోమార్పులుచేస్తాడు. దాంతో నారాయణరావుకి ఎంతోమంది స్నేహితులవుతారు. తర్వాత ఎన్. సి. సి. లో, టెన్నిస్ ఆటలోశిక్షణనుపొందుతాడు. ప్రతిసంవత్సరంలాగానే ఆ కాలేజిలో ఆంధ్ర సాంస్కృతిక వారోత్సవాలు ఆరంభిస్తారు. తొలిరోజు సభకు వచ్చిన అతిధులకు విద్యార్థి సంఘం అధ్యక్షుడు శర్మ స్వాగతంపలుకుతాడు. ఆ సభకు ఉదయం కృష్ణశాస్త్రీ, మధ్యాహ్నంశ్రీశ్రీ కవులు అతిథులుగా హాజరవుతారు. వారిద్దరూ కవులే. ఒకరు భావకవి, మరొకరు అభ్యుదయకవి. ఒకరు మనిషియొక్క హృదయవేదనలనువర్ణిస్తే, మరొకరు మనిషి మనుగడ గురించి, తరతరాల వర్గ సంఘర్షణను గురించి తెలియజేస్తారు. అలా ఆ వారోత్సవాలు ముగిసేనాటికి సాహిత్యం నారాయణరావుకు అభిమానంపెరుగుతుంది. సైన్సు విద్యార్థులకోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న తెలుగు క్లాసులకు హాజరవుతాడు. తన క్లాసులో నారాయణరావుకు, గోపాలం, రాంబాబు స్నేహితులు. ఒకరోజు ఆముగ్గురుస్నేహితులు, అమ్మాయిలు కూర్చున్న వెనుకబెంచీలో కూర్చుంటారు. ఆ ముందుబెంచీలో రాజకుమారి, కస్తూరిలు కూర్చున్నారు. కస్తూరి తలలోగులాబీని తీయమని రాంబాబు సవాలుతో నారాయణరావు అహందెబ్బతిని ఆ గులాబీని తీస్తాడు. ఆ మర్నాడు కెమిస్ట్రీప్రాక్టికల్స్‌లో ఇద్దరూ ఒకేల్యాబ్‌లో వుంటారు. అక్కడ ఎదురుపడిన కస్తూరి

'గులాబీలు అంటే అంత ఇష్టమా?మాపెరట్లో నాలుగైదుగులాబీమొక్కలున్నాయి.నేనే రోజూఒకటి తెచ్చియిస్తాను.అంతేగానీ,తలలోపెట్టుకున్న వాడిన పువ్వులకోసం ఆశపడకండి.మీకోసం ఇదిగో గులాబీ'అని నారాయణరావు చేతికిఇస్తుంది.అలా వారిద్దరూ స్నేహితులవుతారు.మొదటి సంవత్సరం పూర్తిఅయి వేసవిసెలవులు తర్వాత రెండవసంవత్సరంలోకి అడుగుపెట్టిన వెంటనే మరల ఆంధ్రసాంస్కృతవారోత్సవాలు జరుగుతాయి.అప్పుడు కస్తూరివీణనుచక్కగా వాయిస్తుంది. విద్యార్థులు ఆడిననాటకంలో వృద్ధునిగానటించి,ప్రేక్షకులను మెప్పించి,స్టేజీమీదపాటపాడతాడు నారాయణరావు.అతనికితెలియకుండానే సాహిత్యంపట్ల,కళలపట్లఆకర్షితుడైరచనలు చేస్తూంటాడు.ఇంటర్మీడియట్పబ్లిక్పరీక్షలుపూర్తిఅవడంతో ఎవరిదారినవారు వెళ్ళిపోతారు.

నారాయణరావు ఇంటర్మీడియెట్ను పూర్తిచేసుకుని విశాఖపట్నంలో డిగ్రీలోచేరతాడు. ఆకాలేజిలో జరిగే ఎన్నికల్లో కల్చరర్సెక్రటరీకి పోటిచేస్తాడు.ప్రచారంలో భాగంగా ఒకసభలో శివాజీ ఏకపాత్రాభినయాన్నిచేసి,తనకు కల్చరర్రంగంలో అనుభవంఉంది అనిచెప్పి,అర్థున్ని ఎన్నుకోమని విద్యార్థులను కోరతాడు.ఆ పోలింగ్లో భారీమెజార్టీతో గెలుపొందటం, ఆ సంవత్సరం గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని ఎన్నో కార్యక్రమాలను చేపడతాడు.ఆ తరువాత కన్యాశుల్కం నాటకంలోని మొదటిసీను వెంకటేషం పాత్రనువేసి రక్తికట్టిస్తాడు.నలుగురు అమ్మాయిలు కలిసి బృందగానంగా'దేశభక్తి'గీతాన్నిపాడగా,అభినేత్రి చేత'పుత్తడిబొమ్మపూర్ణమ్మ' గేయాన్ని పాడిస్తాడు.అలా అభినేత్రితో పరిచయంఏర్పడి,ఆమె ఇంటికివెళ్ళివస్తూ,వుండేవాడు నారాయణరావు.ఒకసారి నారాయణరావు యొక్క చిన్నాన్నగారి అమ్మాయిపెళ్ళికోసం రాజమండ్రిలో ఏర్పాట్లుచేస్తుంటాడు.కుర్చీలకోసం షామియానాల దగ్గరకువెళ్తుండగా పెద్దవానజల్లురావటంతో తడుస్తూ,ఒక ఇంటివసారాకింద నిలబడగా ఆ ఇంటిలోవున్న 20సంవత్సరాల అమ్మాయి బయటకువచ్చి,అతన్ని లోపలకు పిలిచి కాఫీఇస్తూ,టవల్తో అతని తలను తుడుస్తుంది.ఆమె స్పర్శకు పరవశించి,ఆమెతో తొలి అనుభవాన్ని పొందుతాడు. ఆమె బెజవాడసత్యవతి అనే వేశ్య అని తెలుస్తుంది.అదే నారాయణరావుకు తొలిమజిలీ అవుతుంది. నారాయణరావు తనచిన్నాన్నగారి అమ్మాయి పెళ్ళయిన తర్వాత తిరిగి విశాఖపట్నం వస్తాడు. అప్పుడు కాలేజి విద్యార్థులవార్షికోత్సవాలు ఆరంభమౌతాయి.నారాయణరావు బృందం నాటక ప్రదర్శన పూర్తిఅయిన తరువాత,అభినేత్రి నృత్యం,గానాన్ని అద్భుతంగా ప్రదర్శిస్తుంది.ఆమర్నాడు నారాయణరావు,అభినేత్రి కలిసి బీచ్కు వెళ్తారు.జనసంచారంలేని చోటుకువెళ్ళి ఒకరిలోమరొకరు ఒదిగిపోతారు.అది నారాయణరావుకు రెండోమజిలీ.

నారాయణరావు పబ్లిక్ పరీక్షలురాసిన తర్వాత త్వరలోనే తిరిగివస్తానని,అభినేత్రికి

మాటఇచ్చి,తన ఊరికివచ్చి,తన తండ్రికి ప్రేమవిషయాన్నిచెబుతాడు. తండ్రి సరేననిచెప్పి"ఆపిల్ల ఎవరో కులగోత్రాలు ఏమిటో,జాతకమేమిటో కనుక్కొని వస్తాననిచెప్పి అడ్రసుతీసుకుని అభినేత్రి ఇంటికివెళ్తాడు. ఆరాత్రికే తిరిగివచ్చి,మండపేటతాసీల్దార్ తిమ్మరాజు,ఉంపుడుగత్తె తిలకం అనే భామావేషగత్తె యొక్క కూతుళ్ళే నరసమ్మా,అభినేత్రులు. నరసమ్మ పేరుమార్చుకుని వనజగా విశాఖపట్నంలోని కె.జి.హెచ్.లో నర్సుగాపనిచేస్తుంది. ఆమెచెల్లెలు అభినేత్రి. నారాయణరావుతో కలిసిచదువుకుంటుంది. లేనిపోని ఆశలుపెట్టుకోకు,అలాంటి కులం,గోత్రంలేని పిల్లను నీకిచ్చి పెళ్ళిచేయను మనకికాస్తపరువు,ప్రతిష్టలు వున్నాయి'అని తండ్రి అంటాడు నారాయణరావుతో. దానితో అతను ఏమీ చేయలేక నాన్నమాటను జవదాటలేక మేనమామ కూతురు లక్ష్మిని పెళ్ళి చేసుకుంటాడు.

నారాయణరావు డిగ్రీని సెకండ్‌క్లాస్‌లోపాసై ఎం.ఎస్.సి. కోసం సాగర్‌యూనివర్సిటిలో మధ్యప్రదేశ్‌లో చేరతాడు. అది సిటీకి దూరంగా ఉండటంవల్ల టాంగాలమీద గుర్రాలబండిలో వెళ్ళేవారు. అక్కడ చేరిననాటినుండి చదువు మీదనే శ్రద్ధపెడతాడు. ప్రొఫెసర్‌మిశ్రా పెట్టినపరీక్షలో మొదటిస్థానం సాధించడంతో ప్రొఫెసర్స్,తోటి విద్యార్థులదృష్టిలో బాగా చదివేవిద్యార్థిగా గుర్తింపు వస్తుంది. మిశ్రా దగ్గర రీసెర్చ్‌స్కాలర్ ఇందిరతో పరిచయం ఏర్పడుతుంది. వారిద్దరూ కలిసి, వాకింగ్‌లకువెళ్ళటం,సిటిలోసినిమాలకు,షికారులకు,పార్కులకు వెళ్ళటం,సబ్జెక్టులను గురించి, చర్చించుకుంటారు. ఒకనాడు రాత్రి వారిద్దరూ సినిమాకువెళ్తారు. హాలులోవుండగావర్షంవస్తుంది. బయటకు వచ్చిన కుండపోతగావర్షం,ఈదురుగాలులు వీస్తుండడంతో టాంగాలోవెళ్ళటం మంచిదికాదని దగ్గరలోవున్న హోటల్‌రూమ్‌తీసుకుని,ఆ రాత్రికి అక్కడే ఇద్దరూ వుండటంతో ఇద్దరూ ఏకమౌతారు. అలా మరోనాలుగురాత్రిళ్ళు వాళ్ళరాత్రుల్లాగగడుపుతారు. నారాయణరావు MSCపరీక్షలు పూర్తికావటం ఇందిర థీసెస్‌ను సబ్మిట్‌చేసి ఇద్దరూ కలిసి నాగపూర్ హోటల్‌లో దిగుతారు. అక్కడే అతనికిపెళ్ళైనవిషయంతెలుసుకుని"నీవు ఇంతమోసగాడివి అనుకోలేదు. యు ఆర్ ఏ క్రూక్,ఛీట్,నిలువెల్లా విషమే!నన్నుమోసంచేసావు,నాజీవితాన్ని నాశనం చేసావు. నేనే తలుచుకుంటే నిన్ను సర్వనాశనం చేయగలనుకానీ,ఒకనాడు నిన్ను మనసారా ప్రేమించిన,పాపానికిశాపంగా భరించదలచుకున్నాను ప్లీజ్‌గెటవుట్"[1]అని అరుస్తూ భోరున ఏడుస్తుంది. అక్కడనుండి మెల్లగాజారుకున్న నారాయణరావుకు అదే మూడవమజిలీ.

నారాయణరావు MSCఫస్ట్‌క్లాసులోపాసయిన తర్వాత హైద్రాబాద్‌లో ఒక పెయింట్స్ ఇండస్ట్రీలోకెమిస్ట్‌గా ఉద్యోగంలో చేరతాడు. తనభార్యలక్ష్మితో హైద్రాబాద్‌లో నూతనగృహస్థ

---

2. సి.యస్.రావు చతురనవలలు,ప్రేమ మజిలీలు పుట:-245.

జీవితాన్ని ఆరంభిస్తాడు.అక్కడి యజమానికి కంపెనీకిచెందిన అన్నివిషయాల్లో నమ్మకస్తునిగా వుంటాడు.ఆ యజమాని మనుమరాలు షీలా స్టేట్స్‌లోచదువుకునివస్తుంది.హైదరాబాద్‌లోని కంపెనీ వ్యవహారాల్ని షీలాకు అప్పగించిన తర్వాత అతను గుజరాత్‌లో వేరే కంపెనీని స్థాపించబడానికి వెళ్తాడు.యజమానిగాషీలా అన్నిరకాలుగా ఆదేశాలుజారీచేసేది.నారాయణరావు ఆమె కోరికపైనే కొన్నిరాత్రులు ఆమెతోగడుపుతాడు.అలా ఆమె తనవినోదాలకు,విలాసాలకు కోరికలకు,సరదాలకు,సంతోషాలకు నారాయణరావును విచ్చలవిడిగావాడుకుంటుంది.దానితో అతనికి విసుగువచ్చి బయటపడాలనుకుంటాడు.షీలా తనవ్యాపారాన్ని విస్తృతపరచాలనుకుని నారాయణరావుకు మూడులక్షలరూపాయల చెక్కుయిచ్చి కొత్తవ్యాపారాన్నిపెట్టుకోమని బయటకు పంపించేస్తుంది.షీలా అంతకుముందు అతనిభార్య లక్ష్మీని కలుస్తుంది.'లక్ష్మీచక్కనిరూపాన్ని, ఆప్యాయతనూ,అభిమానాన్ని,చూసి పండువెన్నెలలాంటి మీ దాంపత్యజీవితంలోకి కారుమబ్బులా ప్రవేశించకూడదని నిర్ణయించుకుని మిమ్మల్ని దూరంగా పంపిస్తున్నాను.మీ జీవితంలోకి నాలాంటి వాళ్ళు ఎవరైనాప్రవేశించాలని ప్రయత్నిస్తే నిగ్రహం వహించండి.మీ భార్యకుఅన్యాయం చేయకండి'అని హితబోధచేస్తుంది.అది నారాయణరావుకు నాలుగవమజిలీ.

నారాయణరావు తనభార్యపేరుమీదుగా'లక్ష్మిమార్క్ఎరువులకంపెనీ'ని ప్రారంభిస్తాడు. దాని ప్రారంభానికి షీలావచ్చి త్వరలో పెద్దపారిశ్రామికవేత్తవి కావాలనిదీవిస్తుంది.వ్యాపారంలో నారాయణరావు గడించిన అనుభవం,కార్యదీక్షచేత ఫ్యాక్టరీలో తయారుచేస్తున్న ఎరువులకు దేశం అంతా ప్రచారంలభిస్తుంది.ఏజెన్సీలకోసం ఎంతోమంది పోటీపడుతుంటారు.అలా నిడదవోలుకు చెందిన వెంకటపతిరాజు ఆ ఎరువులకంపెనీఏజెన్సీనిపొందటం,దానిప్రారంభానికి నారాయణరావును ఆహ్వానిస్తాడు.ఆ రాత్రికి అతనికి ఆతిథ్యంలో భాగంగా సంపంగి,రాజ్యం, కనకాంబరం అనే మగువులను ఏర్పాటుచేస్తాడు.వారి మధ్యలో మూడుపువ్వులుఆరుకాయలుగా ఒదిగిపోతాడు నారాయణరావు ఆ సమయంలో అతనికి'ఆడది యెంత చౌక'అని మనసుకు తోస్తుంది.నారాయణరావు వ్యాపారంలోపట్టిందల్లా బంగారం అవుతుంది.తనప్రత్యేకంగా ఒకవిలాసమందిరాన్ని ఏర్పాటుచేసుకుంటాడు.అవకాశాలు ఉన్నప్పుడు అనుభవించని జీవితం ఒక జీవితమేకాదు అని సిద్ధాంతీకరిస్తాడు.ఒకసారి ఊటీలోని గెస్ట్‌హౌస్‌లో దిగుతాడు. వర్షం రావటం,చీకటిపడడంతో ఒంటరిగాకూర్చొని తాగుతుండటంతో మనసుచపలత్వం చెంది అక్కడి వాచ్‌మెన్‌కూతురు లతను బలాత్కరించపోతాడు.ఆమె"తొకతొక్కిన తాచులా కస్సుమని ఒక్కఉదుటున విదిలించుకుని,సీసాను తీసుకుని నీనెత్తినపగుల్తుంది.సీసాఎన్నిముక్కలౌవుతుందో నీబుర్ర అన్నిముక్కలౌవుతుంది అని గర్జిచడంతో ఖంగుతింటాడు.మర్నాడు వెళ్ళిపోతూ లత

తం(డ్రికి డబ్బులిస్తే,తం(డ్రిచేతిలోని డబ్బుతీసుకుని నారాయణరావు దగ్గరకువచ్చి మీడబ్బు మీరు తీసుకువెళ్ళండి.దేవుడు డబ్బుఇవ్వకపోయినా డబ్బుసంపాదించుకోవడానికి కాళ్లుచేతులుఇచ్చాడు. అవి చాలు మాకు అని అతనిచేతిలోపెట్టి వెళ్ళిపోతుంది.ఒకప్పుడు కొనడానికి ఆడది ఎంతచౌక అనే తన అభి(ప్రాయం తప్పనితెలుసుకుని,కొనడానికి అందనిది ఆడదిఅనేనిజాన్ని (గ్రహిస్తాడు' అది నారాయణరావు అయిదవమజిలీ.

నారాయణరావు స్నేహితుడు మాధవరావు సుగంధిసోప్‌ఫ్యాక్టరీయజమాని.అది లాభాల్లో ఉన్నందువల్ల'సుగంధీనైట్'పేరుతో రవీం(ద్రభారతీలో ఏర్పాటుచేసినపెద్దఫంక్షన్‌లో కిన్నెర అనేనర్తకి నృత్యం ఏర్పాటుచేస్తారు.ఆ ఫంక్షన్‌కు నారాయణరావు హాజరవుతాడు.కిన్నెరనృత్యం అక్కడి (పేక్షకులను మం(త్రముగ్ధుల్నిచేస్తుంది.ఆనృత్యంగురించి పొగిడి,నాలుగుమాటలుచెప్పి ఆమెకు మెమెంటోనుఇస్తాడు నారాయణరావు.అలా నర్తకితో పరిచయంపెరుగుతుంది.అతని కోసమే ఏకాంతంగా జావళీనాట్యంచేస్తుంది.ఆ నాట్యాన్నిచూస్తూ,దేవలోకంలోఉన్నట్లు అనుభూతి చెందుతూ,ఆమె ఒంపుసొంపులకులొంగిపోతాడు.అలా వారిద్దరూ ఊటీ,కాశ్మీర్,ఆగ్రా,కొచ్చిన్, అజంతా వంటి నగరాలకుతిరుగుతూ చివరకు తిరుపతివస్తారు.తిరుపతికాటేజిలో స్వామి దర్శనానికి వెళ్తారు.తిరుపతికి తల్లిదం(డ్రులతోకలిసి అతనిభార్య లక్ష్మి కూడావెళ్తుంది.అక్కడ 'తనభర్త మరోఅమ్మాయి భుజంమీద చెయ్యివేసి నిలబడిదైవదర్శనంచేసుకోవటం కళ్ళారాచూసి, ఇరవైయేళ్ళు మీతో కాపురంచేసి మీకివ్వలేని తృప్తినిఅందించలేనిసుఖాన్ని ఈ శేషజీవితంలో మా(త్రం ఇవ్వగలనా!మీ(పేమ నాకు పరిపూర్ణంగా లభించింది అనుకున్నానుకానీ మరో అమ్మాయితో తిరుపతిలో మిమ్మల్ని చూసినతర్వాత నా అభి(ప్రాయాన్ని మార్చుకున్నాను'అని ఉత్తరంరాసిపెట్టి, ని(ద్రమా(త్రలుమింగి శాశ్వతంగా ని(ద్రపోతుంది.ఆ ఉత్తరం చదివిన నారాయణరావుకు కనువిప్పుకలిగి తనతప్పును తెలుసుకుంటాడు.అదే అతని చివరిమజిలీ.

నారాయణరావు కొడుకు మురళి వయస్సు22సంవత్సరాలు.అతను నీరజ అనే అమ్మాయితో (పేమవ్యవహారాన్ని నడిపి చివరకు ముఖంచాటేస్తాడు.ఆ అమ్మాయి స్వయంగా నారాయణరావు దగ్గరకువచ్చి తనను పెళ్లిచేసుకుంటానన్నాడని,తనకి న్యాయంచేయమని వేడుకుంది.తను చేసిన తప్పే తనకొడుకుచేస్తున్నాడని (గ్రహించి,తన (పేమమజిలీలను కొడుకుకు వివరిస్తూ,"మీ అమ్మను నేనే హత్యచేసానని దు:ఖపడతాడు.నిజంగా నువ్వు ఆ అమ్మాయిని (పేమించి,పెళ్లిచేసుకుంటానని మాటిస్తే నేను అడ్డుపడను నువ్వు నాలా వుండవద్దని చెప్తాడు నారాయణరావు.తం(డ్రి తిరుగుబోతూ,తాగుబోతూ అయినా తన కొడుకు నీతిమంతుడుకావాలని, తల్లిపచ్చివ్యభిచారి అయినా తనకూతురు మంచిఇల్లాలు కావాలని కోరుకోవటంసహజంకదా!

నీ జీవితం నా జీవితంలా వరదలా కాకుండా నిర్మలనదీ ప్రవాహంలా పవిత్రంగాసాగాలి. నీప్రవర్తన వలన మరొకరి జీవితం ఒడిదుడుకులకుగురై మోడుకారాదని తన కొడుక్కి హితవు పలికిన నారాయణరావునిచూసి,మనిషిని మలిచేవిపరిస్థితులూ,పరిసరాలు."[1]అని మురళి అనుకోవడంతో ఈ నవల ముగుస్తుంది.

**విశ్లేషణ:–**ప్రేమమజిలీలు నవలలో నారాయణరావు అనే వ్యక్తి యొక్క మోహవ్యాపార యాత్రలో కలిగిన అనుభవాలను మజిలీలుగా ఎంచుకున్నాడు.తన ప్రేమమజిలీలన్నింటిని ఏకరువుపెట్టడానికి కారణం తనకొడుకు మురళీ,నీరజ అనే అమ్మాయిలతో ప్రేమవ్యవహారాన్ని నడిపి,మోసంచేస్తున్నాడని గ్రహించి,అతన్ని సరిదిద్దటంకోసం తన మజిలీలకారణంగా తనభార్య మరణానికి కారకుడుఅయ్యానని పశ్చాత్తాపపడ్డాడు.తప్పుదోవపడుతున్న కొడుకుని సరిదిద్దుకోవడానికి హితబోధ చేస్తాడు.ఈ నవలలో కొన్నిచోట్ల యాదృచ్ఛికతపాలు కొంచెం ఎక్కువయినట్లు అనిపిస్తుంది.ఇంకా కాముకత్వం,శృంగారపుచేష్టలు,వర్ణనలుపాలు కూడా ఎక్కువగానే ఉండిననూ,నవలాంతంలో హితబోధచేయడంతో సాంఘికప్రయోజనంకల్గింది.

సమాజంలోవున్న సప్తవ్యసనాలలో ఒకటైన వేశ్యాలోలత్వంను,ఆధునికంగా ఎలా రూపాంతరంచెందిందో,దానివలన కలిగిన పర్యావసానాలను రచయిత సి.యస్.రావుగారు చక్కగా చిత్రించారు.నేటికాలంలో ఉన్న ఆధునికపోకడలు ఎక్కువగాచిత్రితమైనాయి.

## 2. 3. 4. సమాగమం:–

**నేపథ్యం:–**సి.యస్.రావుగారు రాసిన'సమాగమం'నవల చతుర పత్రికలో ముద్రితమైన అయిదవనవల.రావుగారు రాసిన'మళ్ళీఎప్పుడొస్తారు?' అనే నాటికను ప్రదర్శనను అట్లూరిరామారావుగారు చూస్తారు.ఆనాటికను నవలగారాసి చతురకు ఇమ్మనిఅడుగుతారు.అలా వారిప్రేరణతో ఆ నాటికను'సమాగమం'అనే నవలగారాసి ప్రస్తుతం ఎడిటర్ చంద్రప్రతాప్‌కు ఇస్తారు.అలా సమాగమం నవల ముద్రితమౌతుంది.సి.యస్.రావు నవలలు చతురపత్రికలో ప్రచురితమైన వాటిని సి.యస్.రావు చతురనవలలు పేరుతో 2012మార్చ్‌లో ఒక పుస్తకంగా సమాగమం నవల వుంది.

**కథాపరిచయం:–**మాధవరాయుడుపాలెం గ్రామంలో ఒక సంపన్నకుటుంబం పెద్ద వేణుగోపాలరాయుడు.అతని భార్య వరలక్ష్మీ.ఆ దంపతులకు కొడుకు సీతారామయ్య కూతురు వర్ధనమ్మలు సంతానం.ఆయన ఊరిలోఉన్న వేణుగోపాలస్వామి ఆలయానికి ధర్మకర్తగా

---

**1.సి.యస్.రావు,చతుర నవలలు–ప్రేమమజిలీలు,పుట:62.**

ఉంటూ సంగీతకచేరిలు,హరికథలు,తోలుబొమ్మలాటలు,పురాణపఠనాలు ఏర్పాటు చేయిస్తుంటాడు.రాయుడు1955లోనే గ్రాడ్యుయేట్ చదువుకున్న ఉద్యోగాలుచేయకుండా,వారికి ఉన్న భూములలో వ్యవసాయాన్నే చూసుకున్నారు.వేణుగోపాలరాయుడు రామాయణ,భారత, భాగవతాలేకాకుండా షేక్స్పియర్నాటకాలను క్షుణ్ణంగా చదివాడు.ఇంటికివచ్చేపెద్దలను స్వయంగావారే ఆహ్వానించి తమతోపాటు లోపలికితీసుకెళ్ళటమేకాక,మంచినీళ్ళు,కాఫీలుఇచ్చి అతిథిసత్కారంతో గౌరవిస్తుంటాడు.సీతారామయ్య భార్య సీతాదేవి.వారికి పుట్టిన మగబిడ్డకు తన తండ్రిపేరు వేణుగోపాల్ అని పెట్టుకుంటారు.ఎప్పుడు కొడుకునుపేరుపెట్టి పిలవకపోవడానికి కారణం ఆ ఇంటిపెద్ద వేణుగోపాలరాయుడుపేరుకావటమే వేణుగోపాల్పైన తాతప్రభావం చాలా వుంటుంది.తాత వెంటదేవాలయాలకు,అ గ్రామకచేరీలకు వెళ్తుంటాడు.వేణుగోపాల్ “ఆరడుగుల మనిషి అందంగా ఉంటాడు.చిన్నప్పటి నుంచి చలాకీగా ఉంటాడు.కవితలురాస్తాడు. చక్కగా పాడతాడు.పెద్దచదువు చదువుకుంటాడు.వర్ధనమ్మ భర్త ఆదినారాయణ వారికి పుట్టిన ఆడపిల్ల దుర్గ పదవతరగతి వరకు చదువుతుంది.ఆమెను చిన్నప్పటినుండి వేణుగోపాల్కుఇచ్చి పెళ్ళిచేయాలనుకుంటారు.కాని వేణుగోపాల్ ‘నాలాగే మనింట్లోపెరిగినఅమ్మాయి.ఎందుకో దుర్గను భార్యగా ఊహించలేకపోతున్నాను.దానిపద్ధతికి నేను సరిజోడు కాదనుకుంటున్నాను అంటాడు తాతతో.ఒకసారి పక్కఊరిలోవున్న రామాలయంలో సప్తాహం ముగింపురోజున శ్రీమతిపారిజాతం సంగీతకచేరి ఏర్పాటుచేసిన పెద్దల ఆహ్వానంమేర వేణుగోపాలరాయుడు కుటుంబసమేతంగా వెళ్తారు.పారిజాతం కచేరి గణపతిస్తోత్రంతో ఆరంభించిపంచరత్నాలు, కృతులు,కీర్తనలు ఎన్నింటినో మధురంగా గానంచేస్తుంది.‘నాలుగుపదులపైనే వయసుగల అందమైనస్త్రీ చాలా ఆకర్షణీయంగావుంది.చక్కనిఛాయ,నిండైన విగ్రహం నడివయసులో వున్న ఆమెలో ఏదో ఒక ప్రత్యేకమైన ఆకర్షణవుంది.ఆమె కళ్ళుమూసుకుని,తంబూరా శృతికి అనుగుణంగా వినసొంపైనగాత్రం రాగాలాపచేస్తుంటే ఒక అపురూపమైదేవతామూర్తిలా అనిపిస్తుంది’ఆవిడసంగీతం అక్కడిఉన్నప్రేక్షకులనేకాక,వేణుగోపాలరాయుడికి నచ్చుతుంది. కచేరి పూర్తయిన తర్వాత నిర్వాహకులు రాయుడి దంపతులచేత ఆమెకు శాలువాకప్పి పదివేలురూపాయలు ఇచ్చి సత్కరిస్తారు.

వేణుగోపాల్ రాజమండ్రి ఆర్ట్స్అండ్సైన్స్కాలేజిలో ఎం.ఏ.ఫస్టియర్లో చేరతాడు. అప్పుడు విశ్వవిద్యాలయం అంతర్కళాశాలల సాంస్కృతికపోటీలు జరుగుతాయి.అందులో నాటకాలు,నృత్యాలు,సంగీతంపోటీలు జరిగేవి.కాలేజిస్థాయిలోఎంపికయినవారు యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొంటారు.అలా ఒక్కోయూనివర్సిటీ నుండి మొదటిరెండుటీమ్స్లను ఎంపిక

చేసిన బృందాలను హైదరాబాద్‌లో ఫైనల్‌పోటీ జరుగుతుంది. ఈ పోటీల్లో ఒక వ్యక్తి తనేపాట అల్లుకోవాలి ఆ పాటను తనకు నచ్చినట్యూన్‌లో పాడగలగాలి. ఆ పాటకు అనుగుణంగా అభినయిస్తూ,నర్తించే నర్తకికావాలి. ఇదంతా అశువుగా జరగాలి దీనికి రిహార్సల్స్‌కాని,ప్రాక్టీస్‌కాని ఉండదని కాలేజిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ డా॥రామకృష్ణ ప్రాథమికస్థాయిలో అభ్యర్థులను ఎంపికచేయటానికి ఇచ్చిన విషయాన్ని గురించి విద్యార్థులకుచెప్తాడు. ఆ పోటీల్లో వేణుగోపాల్ పాల్గొని ఫైనల్‌కు ఎంపికఅవుతాడు. ఆఫైనల్‌పోటీలను రామోజీఫిల్మిసిటీలోప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌సాంస్కృతికశాఖఅధ్యక్షుడు శ్రీరమణ ఆధ్వర్యంలో జరుగుతాయి. ఆపోటీల్లో పాల్గొనేటీమ్స్‌ను నర్తించేటీమ్స్,పాడేటీమ్స్‌గా విభజించి నెంబర్స్‌ద్వారా లక్కీడ్రాతీసివారికి అరగంటముందు ఏ విషయం మీదపాడాలో తెలుపుతారు. ఆ పాటను లలిత సంగీతంలోపాడి,అభినయనృత్యం చేయాలి. అదే పాటను జానపదరీతిలోపాడి జానపదరీతిలో నర్తించాలి. ఆంధ్రవిశ్వవిద్యాలయం నుండి ఎంపికయిన రెండుటీముల్లో న్యాయనిర్ణేతలుగా గీతరచయిత సుందరామ్మూర్తి,సంగీతదర్శకులు యశోనాథ్,నృత్యకారుడుఅర్జున్‌లు ఉంటారు. ఒక్కొక్కటీమ్ తమప్రదర్శనను ఇస్తున్నాయి. ఒకరు జానపదంబాగాచేస్తే,మరొకరు శాస్త్రీయ సంగీతంలో చక్కగా చేస్తున్నారు. ఏఒక్కటీమ్ కూడా రెండింటిలో రాణించలేకపోతాయి. చివరగా వేణు,శ్రావణిలటీమ్ జానపదంలోను,శాస్త్రీయనృత్యంలో లలితసంగీతంలో కూడా నర్తించి, పాడి ప్రేక్షకులనేకాక న్యాయనిర్ణేతలనుమెప్పించి,ప్రథమబహుమతిపొందుతారు. వారికి ప్రెస్‌మీట్ పెడతారు. ఆప్రోగ్రామ్‌మొత్తాన్ని ఫోటోలుతీసి,వారిద్దరికి చెరొకటి ఆల్బమ్‌ను తయారు చేసుకొచ్చిన కెమెరామెన్‌ను అభినందించి,డబ్బులిచ్చిపంపుతారు. వేణుగోపాల్ రాష్ట్రస్థాయిలో కాలేజికిపేరు వచ్చిందని ప్రిన్సిపాల్ అభినందిస్తాడు. ఎం.ఏ. పరీక్షలుపూర్తవటం,ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌విశ్వనాథం దగ్గర పి. హెచ్.డి. స్కాలర్‌గా దేవాలయాల మీద పరిశోధనకు పూనుకుంటాడు. వేణుగోపాల్ ఆ విశ్వవిద్యాలయంలో లా విద్యార్థినిగా శ్రావణి వుంటుంది.

వేణుగోపాల్ పాల్గొన్న ఆల్బమ్‌ను వారిఇంటిలోని వారందరూచూసి ఫోటోలు చాలా బాగున్నాయని మెచ్చుకుంటారు. అతని ప్రక్కనఉన్న అమ్మాయి. తన మనమడికి సరిజోడిగా వుందని అనుకుంటాడు రాయుడు. రాణిద్వారా సెల్‌నెంబర్ తీసుకుని శ్రావణితో ఫోన్‌లో మాట్లాడతాడు వేణుగోపాల్. తర్వాత వారిద్దరూ ముందుగా అనుకున్నవిధంగా రామకృష్ణబీచ్‌లో కలుస్తారు. అలా వారి పరిచయం ప్రేమగామారి పెళ్ళికిదారితీస్తుంది. మొదటవారి పెళ్ళికిపెద్దల ఆమోదం లభిస్తుంది. కాని సీతారామయ్యకు శ్రావణి తండ్రి భీమశంకరంకాదని వేశ్యపారిజాతం యొక్క కూతురుఅని తెలుసుకున్నందున వివాహానికి అంగీకరించడు. అప్పుడు ఆ కుటుంబానికి భీమశంకరం తనగాథనుచెబుతాడు.

భీమశంకరం,మాణిక్యంలు అన్నాచెల్లెళ్ళు.వారికి చిన్నతనంలోనే తల్లిదండ్రులు వరదల్లో కొట్టుకుపోవడంతో మేనమామదగ్గరేపెరుగుతారు.మాణిక్యానికి రెండవపెళ్ళైన వ్యక్తితో వివాహాన్ని చేస్తాడు.భీమశంకరం అవిటివాడు.మేనమామదగ్గరే బి.ఎ.వరకు చదువుకుంటాడు.తర్వాత ఆయన ఇంట్లోంచి బయటికివచ్చి ఓ స్నేహితుడి రూమ్‌లోఉంటూ ట్యూషన్స్ చెప్పుకుంటూ లా పాసయి,జూనియర్‌లాయర్‌గా ప్రాక్టీసును ప్రారంభించి నిలదొక్కుకుని ఢిల్లీ సుప్రీంకోర్టులో న్యాయవాదిగా స్థిరపడతాడు.కాలికి ఆపరేషన్ చేయించుకుని,ఆర్టిఫిషియన్‌లెగ్‌ను పెట్టించు కుంటాడు.వేసవికాలం సెలవులకు తానుపుట్టిపెరిగిన కాకినాడ,ద్రాక్షారామం ప్రాంతాలను చూడాలనివస్తాడు.భీమేశ్వరుని దర్శించుకుని,కాకినాడవీధుల్లో రిక్షామీద తిరుగుతుండగా పాతజ్ఞాపకాలు గుర్తుకొస్తాయి.గణపతి,దేవీనవరాత్రులకు జరిగే మేజువాణి, భోగంమేళాలువారు జరిపేకచేరీలు ఇప్పుడు అవన్నీఉన్నాయా?అని అడగ్గారిక్షావాడువాటన్నింటిని ప్రభుత్వం ఆపు చేసిందనిచెప్తూ'సరదాగా కావాలంటే గుంపుగాకాకుండా అక్కడక్కడ బాగా పాడేవాళ్ళు,ఆడేవారు ఒక్కరిద్దరూ ఉన్నారని,'పారిజాతం ఇంటికి తీసుకువెళ్తాడు.పారిజాతం ఇచ్చిన పంచెకట్టుకుని, రెండేళ్ళపాపనిద్రపోతున్న మంచంమీదపక్కగా,కూర్చుని వేసవికాలంకదా గ్రేప్‌వాటర్‌పట్టండి. పిల్లలకి మంచిది.తనకిపెళ్ళికాలేదని,లాయర్‌నని చెప్తాడు.భీమశంకరం ఆమె మాటలు, శ్రావ్యమైనపాటలువిని,ఆమెపేరు పారిజాతంఅని బి.ఎ.వరకు చదివినా ఆమెగతాన్ని చెప్పితను ఎందుకు ఇలా దిగజారిందో చెప్తుండగా పోలీసులురైడ్‌చేస్తారు.వారిబారినుండి కాపాడుతాడు.నా గతం నావ్యవస్థ నాతోనే ముగిసిపోవాలంటే నాబిడ్డ మీద నాఛాయపడకూడదు.మీకు పెళ్ళి కాలేదన్నారు.కనుక ఈ బిడ్డను తీసుకెళ్ళి మీబిడ్డనుచేసుకునిపెంచుకొండి.దానికి ఓ కొత్త బతుకును,సమాజంలోనూ,ఒక గౌరవమైన అడ్రసును ప్రసాదించమని వేడుకుంటుంది. ఆ బిడ్డను తీసుకెళ్ళి సమాజానికి తనకూతురుశ్రావణిగాపెంచుకుంటాడు.భర్తచనిపోయిన తన చెల్లెలు మాణిక్యాన్ని తీసుకువచ్చి,శ్రావణికి సంరక్షకురాలుగా తనఇంటిలోనే ఉంచుకుంటాడు.

శ్రావణిచక్కగాచదువుకుంటూ,నృత్యం,సంగీతం,నేర్చుకుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో లాకోర్సులో చేరుతుంది.అంతర్ కళాశాలల పోటీల్లో పాల్గొని ఫైనల్‌కు ఎంపిక అవుతుంది. శ్రావణిటీమ్,ఆ టీమ్‌లో శ్రావణితోపాటు రాణిఉంటుంది.హైదరాబాద్‌లో వేణుగోపాల్‌టీమ్‌తో కలిసి ప్రథమబహుమతిపొందుతుంది.ఆప్రోగ్రాం ఆల్బమ్‌లోని వేణుగోపాల్‌నుచూసి తనకూతురు శ్రావణి తగినజోడి అని భీమశంకరం అనుకుంటాడు.అందులోని ఒకటి శ్రావణిఫోటోను పారిజాతానికి తనస్నేహితుడు శేషగిరిరావుద్వారా పంపిస్తాడు.దానిని తనపూజాగదిలో ఎదురుగా ఉంచుకుంటుంది.పారిజాతంచేత తనఊరిలో కచేరిఏర్పాటుచేయించాలని వచ్చిన సీతారామయ్య

ఆఫోటోనుచూసి శ్రావణి అని నిర్ధారించుకుంటాడు.ఆప్రాంతంలోని ఒకముసలమ్మ ద్వారా పారిజాతం గురించిన వివరాలు తెలుసుకోవటంవల్ల వివాహానికి అడ్డుపెడతాడు.అప్పుడు భీమశంకరం,వేణుగోపాల్,శ్రావణిలు అందరూ మాధవరాయుడుపాలెం చేరుకుంటారు.ఆయన శ్రావణి పుట్టుక గురించి చెప్పగా అందరితోపాటు శ్రావణి కూడా తెలుసుకుంటుంది.అప్పుడు శ్రావణి"నేను సిగ్గుపడటంలేదండీ.....గర్వపడుతున్నాను.తొమ్మిదినెలలుమోసి,ఏడాదిపెంచి, తన నీడ నామీద పడకూడదని తన కుటుంబచరిత్ర,నాచరిత్రకాకూడదని,నన్ను దూరంచేసుకుని ఒక మంచివ్యక్తిచేతిలోపెట్టి నన్నుమరచిపోగలింది.మా అమ్మా ఎందుకు?నాభవిష్యత్తు ఆశించి, ఆ త్యాగంచేసిన నాతల్లినిచూస్తే నాకిప్పుడు పారిజాతం నాతల్లి,అని చెప్పటానికి నేను ఎప్పుడూ భయపడను అంది.నా తల్లిత్యాగంలో కొంతస్వార్థంఉంది.ఈ మహానుభావుడు నాకు నాన్నయి, ఇన్నేళ్ళుపెంచాడు.ఎంతో ఉన్నతమైన ఆలోచనలిచ్చి,ఇంత దాన్నిచేసి,ఇంత ధైర్యాన్ని ఇచ్చిన ఈయన రుణం నేను ఎలా తీర్చుకోగలను"[1]అంటూ భీమశంకరాన్ని పట్టుకునిఏడుస్తూ కౌగిలించుకుంటుంది.శ్రావణి ఆత్మవిశ్వాసానికి,కన్నతల్లి,పెంచిన తండ్రియొక్క గొప్పతనాన్ని గురించి చెప్పిన మాటలకు అందరూకరిగిపోయారు.వేణుగోపాల్ కూడా తాను ప్రేమించిన అమ్మాయి,వేశ్యకూతురని తెలిసి కూడా ఆమెనే పెళ్ళిచేసుకావడానికే సిద్ధపడతాడు.

వేణుగోపాలరాయుడు కుటుంబసభ్యులు కూడా వేణు-శ్రావణిలవివాహాన్ని వేణుగోపాలస్వామి ఆలయంలో చేయటానికినిశ్చయిస్తారు.అక్కడ పారిజాతం కచేరిపెట్టిస్తారు. వివాహంఅయిన తర్వాత నూతనవధువరులు వేణుగోపాలరాయుడు-వరలక్ష్మి, సీతారామయ్య-సీతాదేవిదంపతుల పాదాలకు నమస్కరించిన తర్వాత పారిజాతంపాదాలకు నమస్కరిస్తారు.కృతజ్ఞతతో మాటలురాని మౌనిగా వుండిపోతుంది పారిజాతం.21సంవత్సరాల తర్వాత తల్లి,కూతుళ్ల సమాగమం ఇద్దరికి గొప్పఅనుభూతి.రంగరంగవైభవంగా జరిగిన ఆపెళ్లికి ఊరంతాఆహ్వానితులే.అందరి ముఖంలోనూ ఆనందం పరవళ్లుతొక్కుతుంది."అనడంతో ఈ నవల ముగుస్తుంది.

**విశ్లేషణ:-**సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ సంస్కారంఉన్న ఇంటిలోకి ఒక వేశ్యకూతురుని కోడలుగా స్వీకరించిన ఒక కుటుంబంకథ ఇది.వేణుగోపాలరాయుడు, ఆలయానికి ధర్మకర్తగాఉండి,అతిథులను గౌరవించటం,కాలానుగుణంగా మారుతున్న సంస్కరణలను కుటుంబంమారుపేరుగా నిలుస్తుంది.అలాంటి ఇంటపుట్టిన వేణుగోపాల్ కూడా అభ్యుదయభావాల్ని పుణికిపుచ్చుకున్నాడు.ఒక వేశ్యగావుండి తన జీవితప్రభావం తన

---

**1.సి.యస్.రావు,చతుర నవలలు-సమాగమం,పుట:146.**

కూతురుమీదపడకూడదని కన్నబిడ్డనే ఇచ్చివేసిన ఒక తల్లి పారిజాతం కథ.తనకు ఎవరూ లేకపోయినా,తనకు ఎటువంటి సంభంధంలేని,వేశ్య కూతురుని దత్తతతీసుకుని,తన కూతురుగా పెంచుకున్న ఒక తండ్రి భీమశంకరం కథ.తాను ఒక వేశ్య కూతురునని,ఒక మంచి తండ్రినిపొందానని,తనకు ఎంతో గర్వంగా ఉన్నదని,అసలు సిగ్గుపడటంలేదని, నన్ను కాదనుకున్న వ్యక్తిని నేను వివాహంచేసుకోనని,కావాలనుకున్న వ్యక్తినే పెళ్ళిచేసుకుంటానని మిక్కిలి ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించిన ఒక యువతి శ్రావణి కథ.ఆ విధంగా ఈ నవలలో ఒక కుటుంబం సంఘసంస్కరణ,ఒక తల్లిత్యాగం,ఒక తండ్రిపెంపకం,అభ్యుదయభావాలుఉన్న యువకుడి హృదయం ఆత్మవిశ్వాసంతో సమాజానికి ఎదురునిలిచి బతకగలిగే యువతి కథతో ఈ నవల చిత్రతమైంది.సాంఘిక దురాచారాలలో ఒకటైన వేశ్యావృత్తిని కనుమరుగుచేసేటువంటి సమాగమం నవలను అద్భుతంగా రచయిత చిత్రించాడు.

## 2.3.5.శివగంగ:-

**నేపథ్యం:-**శివుడు,గంగ అనే ఇద్దరిప్రేమికుల ఇతివృత్తంగా రాసిన నవల శివగంగ. దానిని ఉషాకిరణ్‌మూవీస్‌సంస్థవారు వి.మధుసూధనరావు దర్శకత్వంలోమల్లెమొగ్గలు సినిమాగా నిర్మించారు.చతురమాసపత్రికలో ప్రచురితమైన సి.యస్.రావుగారి నాల్గవనవల శివగంగ. చతుర పత్రికలో ప్రచురితమైన నవలలను చతురనవలలు పేర సి.యస్.రావుగారు ముద్రించారు. అందులో కూడా వరుసక్రమంలో నాల్గవనవలగా వుంది.

**కథాపరిచయం:-**ఒక గ్రామంలోని ఒకభూస్వామి భార్యనాగమ్మ.ఆమెను వారికంటే తక్కువ ఆస్తిఉన్నమేనత్తకొడుకుతో వివాహంచేస్తారు.ఆభార్యభర్తలు కష్టపడివారికిఉన్న రెండెకరాలను వందఎకరాలు చేస్తారు.వారికి పుట్టిన ఇద్దరుకొడుకులకు చెరొకయాభైఎకరాలు ఇవ్వడంతోవారు మోతుబరిరైతులు అవుతారు.ఆ ఊరిని శాసించేస్థాయికివారు ఎదుగుతారు. నాగమ్మ పెద్దకొడుకు శ్రీరాములు,చిన్నవాడుదొరయ్య.పాలెంపంచాయితీ సమితిఅధ్యక్షుడు భూషణానికి ఉన్న ఒక్క అక్కను శ్రీరాములుకు ఇచ్చి వివాహం చేస్తారు.ఆమెకు పెళ్ళి అయిన నాలుగేళ్ళుకాపురంచేసి ఇద్దరిపిల్లల్నికని,జబ్బుతో చనిపోతుంది.ఆపిల్లలు గంగ,చిన్నాలు. భూషణం భార్య ధనమ్మ.భూషణానికి బాడీగార్డులుగా బండోడు,దుక్కోడులు ఉంటారు. తనమేనకోడలు,మేనళ్ళుడును ప్రతిచిన్నపండక్కి,పెద్దపండక్కి కూడా తల్లిలేనిపిల్లలనే జాలితోను, వారి మీదప్రేమతోను వాళ్ళింటికి తీసుకెళుతుంటాడు.శ్రీరాములు ఆ ఊరిలో పెద్దమనిషిగా తీర్పులు ఇస్తుంటాడు.అతని తమ్ముడు దొరయ్య కోపిష్టి,అహంకారం,దురుసుతనంకలపోసిన మనిషి.అతని భార్య వర్ధనమ్మ.ఆ ఇంటి చాకలి చుక్కమ్మ.

సింహాద్రి,రత్తి భార్యభర్తలు.రత్తిని తన భర్తచక్కగాఏటుకోవటంలేదని ఊరిపెద్ద శ్రీరాములు దగ్గరకు పంచాయితీకి వస్తుంది.సింహాద్రితో ముండనను వదిలేసిపెళ్ళాన్ని బుద్ధిగా ఏలుకోమని తీర్పుచెప్పాడు శ్రీరాములు.కాని ఇంటిలో ఉన్నతమ్ముడుదొరయ్య భార్యతో సఖ్యంగా ఉండకపోవడానికి కారణం పారిజాతం అనే వేశ్య దగ్గరకువెళ్తాడని తెలిసికూడాఏమిఅనడు. న్యాయం ఎదుటివానికి చెప్పటమేగానీ ఆచరించే అలవాటులేదు.పెద్దవారు చెప్తారు తప్పచెయ్యరు అనేది వారిస్వభావం.దొరయ్య ఎక్కడికి వెళ్ళానన్నా గుర్రంబండిమీద వెళ్తానంటాడు.వీథిలో ఆడపిల్లలు పెట్టుకున్నముగ్గులను తొక్కించుకుంటూవెళ్తాడు.తమ జామతోటల్లో జామకాయలు కోసుకున్న పోలిగాడి చెయ్యిపట్టుకుని విరిచేస్తాడు.వర్ధనమ్మ అందంగా తయారయితే ఈ లంజ వేషాలుఏమిటే?అని తిడతూకొడతాడు.పారిజాతంతో సంబంధాన్నిపెట్టుకున్న తర్వాత తను గర్భవతిఅయ్యాననిచెప్పగా“నాకుపెళ్ళయి పదిసంవత్సరాలు అయింది.నా భార్యకురాని కడుపు నీకువచ్చింది.నన్నుపెద్దమగాడికింద సర్టిఫికేట్ ఇచ్చావని మురిసిపోను నీలాంటి దానికి పిల్లలెందుకే!పిల్లాపాపల్తో సంసారం చేసుకోవాలంటే ఇంట్లోఫ్యామిలీస్‌లేవూ,నీతోనాకుపనిలేదు అని వదిలిపెట్టేయగా తన కడుపులో వున్న బిడ్డకోసం పారిజాతం బతకడానికి సిద్ధపడుతుంది.”[1]

శ్రీరాములు ఇంటిఎదురుగా శాంతమ్మ ఇల్లు ఉంటుంది.అతని కొడుకుశివుడు.తండ్రి చనిపోవడంతో తల్లేఅన్నీఅయి పెంచిపెద్దచేస్తుంది.శివుడు తన ఇంటిముందు మిషన్‌పెట్టుకుని దర్జీపని చేసుకుంటాడు.ఆ పనిలో ఎంతోనైపుణ్యాన్నికలిగి మోడ్రన్‌గాజాకెట్‌లు కుడుతుంటాడు. అతని స్నేహితులు సుబ్బారావు,కిట్టప్ప,అబద్దం,పుల్లయ్యలు.వారిలో కిట్టప్పపాటపాడగా, సుబ్బారావు హార్మోనియంవాయిస్తుండగా,నెత్తినబట్టలుమూటపట్టుకుని చాకిరేవుకుపోతూ జాకెట్టు ముక్కఇవ్వడానికి అక్కడికి చుక్కమ్మ వస్తుంది.శివుడు చక్కగాపాటపాడుతుంటే విన్నవారు పరవశించిపోతారు.శివుడు మృదుస్వభావి,సిగ్గుపడుతుంటాడు.లోకజ్ఞానంతక్కువే, ఆడపిల్లలునవ్వారని ఇంటిలోకి వెళ్ళిపోతాడు.అలా తల్లికితోడుగా,జీవితాన్ని కొనసాగిస్తుంటాడు.

శ్రీరాములు కుటుంబంలోని సభ్యులకు,దుస్తులు కుడుతుంటాడు శివుడు.ఒకసారి గంగ వాళ్ళింటి ముందువేసిన ముగ్గునుచూసి,ముగ్ధుడై గంగ ఇచ్చిన జాకెట్‌పై దానిని చక్కగా కుడతాడు.దానినిచూసి గంగమెచ్చుకుంటుంది.అలా గంగ,శివుడు మధ్యపరిచయం పెరుగుతుంది.వారిద్దరూ ఇచ్చిపుచ్చుకునే బట్టల్లో జాకెట్‌ముక్కల్లో డబ్బులు,మిఠాయి,లడ్డులు, సున్నుండలు తీసుకెళ్ళేది గంగతమ్ముడు చిన్నా,ఒకసారి పక్కఊరి చింతలూరులో నూకాలమ్మ తీర్థానికి నాగమ్మ,చిన్నా,గంగలు అక్కడవుంటారు.అక్కడికి శివుడు అతని స్నేహితులు వస్తారు. ఆ తీర్థంలో జరిగే ఎనుబోతు బలికార్యక్రమాన్ని ఇన్‌స్పెక్టర్ ఆపివేస్తాడు.ఆఎనబోతు రంకెలేస్తూ,

రెచ్చిపోయి జనంమీదకు పరిగెత్తుతూ నాగమ్మ,గంగ,చిన్నాలుఉన్నవైపు పరిగెత్తుకొస్తుంది. దానినిచూసి శివుడు ఒక్కపరుగులోవెళ్ళి నాగమ్మను పక్కకునెట్టి గంగ,చిన్నాలను తన సందిట్లోకి తీసుకుంటాడు. దాని కొమ్ముగీసుకుని గాయం అవుతుంది. ఎనబోతుపారిపోతుంది. ఆ సంఘటనకు జనం అందరూ చెదిరిపోతారు. తర్వాత నాగమ్మ వారిద్దరిని తమ బండివద్దకు తీసుకుపోతుంది. చీకటిపడిన తర్వాత గంగ నడుచుకుంటూ శివుడు దగ్గరికివెళ్ళి వీపుమీది గాయాన్ని మృదువుగా స్పృజిస్తుంది. అలా ఇద్దరూ కలిసి జనంలేనివైపుకు పొలాలలోకివెళ్ళి ఒకరి ఒడిలోకి మరొకరు ఒదిగిపోతారు.

శివుడు,గంగలు తీర్థంనుండి వచ్చినతర్వాత ఒకరిని చూడకుండా మరొకరు వుండలేకపోతారు. బట్టలుఇచ్చిపుచ్చుకునే వంకతో ఒకరికొకరు లవ్‌లెటర్స్‌రాసుకుంటారు. అలా రాసుకున్న ఒకప్రేమలేఖ శివుడు తల్లి శాంతమ్మకు దొరుకుతుంది. పెద్దింటితోసంబంధం అంటే అంతస్థులు అడ్డొస్తాయి. నువ్వు ఆ పిల్లను కన్నెత్తిచూసినట్లుతెలిస్తే ఆ దొరయ్య బతకనివ్వడురా అంటుంది. కొంతకాలం ఎటువంటి సంబంధం కలిగిఉండదు. గంగ నుండి వచ్చినకబురును తెలుసుకుని రాత్రిపూట గోడదూకి వారి ఇంటికి శివుడువెళ్తాడు. వారిద్దరూలోకాన్ని మరచిపోయి హాయిగానవ్వుకుంటూ,గుసుగుసలు ఆడుకుంటుంటారు. అప్పుడే బయటినుండి వచ్చిన దొరయ్య దగ్గరికివెళ్ళి గంగనుకొట్టగా,స్పృహలేకుండా పడిపోతుంది. శివుడ్ని పట్టుకుని,చావబాది,గుర్రం బండికికట్టిలాక్కుపోయి ఏటిలోపడేస్తాడు. అటువైపు లాంచీవేసుకుని వచ్చిన ఒక ఇంజనీర్ కాపాడతాడు. కొంతకాలం అక్కడేవుండి ఒకషాపులోదర్జీగా పనికికుదురుతాడు. ఒకసారి తన మనుమడు చిన్నాకు జ్వరంరావడంతో పట్టణంలోని హాస్పటల్‌లో చూపించడానికి నాగమ్మ వెళ్తుండగా,శివుడు ఎదురవగా యోగక్షేమాలు అడిగితెలుసుకుంది. శివుడు ఊరిలో కనిపించకుండాపోయినప్పటి నుండి తల్లి శాంతమ్మ పిచ్చిదయిపోయి రోడ్డునవెళ్ళే ప్రతిఒక్కరిని ఆపి మా శివుడు కనిపించాడా? అని అడిగేది. ఒకరోజు దొరయ్య గుర్రంబండికి వెంటపడుతుంది. తన పాలేరునుపిలిచి పిచ్చిదాన్ని పిలుచుకురా ఎన్నిరోజులక్రితం భోజనం చేసిందోపాపం. ఆమెకు భోజనం పెట్టమనిచెప్తాడు దొరయ్య. అప్పటికే ఆ భోజనంలో ఎలుకలమందుకలిపి ఉంచుతాడు. దానిని తిన్న శాంతమ్మ చనిపోతుంది. ఆ శవాన్ని మురికికాలువలోపడేస్తారు. శివుని స్నేహితులు ఆశవానికి కర్మకాండ జరిపించేటప్పుడు శివుడువచ్చి తలకొరివిపెడతాడు. ఈ విషయం తెలుసుకున్న దొరయ్య తన మనుషులచేత శివున్ని వెతికించటంచేస్తుంటాడు.

శ్రీరాములు తన కూతురుగంగకు పెళ్ళిచేయదలచి బావమరిదిభూషణం ఇంటికి పంపించి వివాహం ఏర్పాట్లుచేస్తుంటాడు. అప్పటికే చాకలిచుక్కమ్మకు,భూషణం ఇంటి పాలేరు

దుక్కోడితో పెళ్ళిఅవుతుంది. భూషణం ఇంటిలోఉన్న గంగనుకలుసుకుని శివుని గురించివివరాలు తెలియజేస్తుంది. చుక్కమ్మ,గంగను గుడిలోకలిసినప్పుడు శివున్నిపట్టుకుని బందీనిచేసి గోదావరిలంకలోని ఒకచోట మనుషులను కాపలాఉంచుతాడు. చుక్కమ్మవేషాన్ని గంగవేసుకుని మేనమామ ఇంటినుండి చుక్కమ్మ సహాయంతో పారిపోయి శివుడ్ని కలుసుకుంటుంది. ఇద్దరూ కలిసి గోదావరిలో రాత్రిపూట పడవమీదపారిపోతారు. తెల్లవారేసరికి దొరయ్య మనుషులు పడవలు వారిపడవను చుట్టుముడతారు. నది ఒడ్డునశ్రీరాములు,దొరయ్యలు వుంటారు. అప్పుడు గంగ బతికితే ఇద్దరం కలిసేబతుకుతాం,ఛస్తే ఇద్దరంకలిసేఛస్తాం. మీ చేతికి చిక్కితే ఒకర్ని చంపుతారు. ఒకర్ని బతికించి నిత్యంచంపుతారు. నాన్నా.....నాకు నచ్చినవాడితో నన్ను బతకనిమ్మన్నాను. ఈ చిన్నకోరిక కూడా తీర్చలేవా నాన్నా అంటుంది. ఒకరిద్దరు వారి పడవలోకి చేరడంతో లాభంలేదనుకుని ఇద్దరూ కౌగిలించుకుని గోదావరిలోకి దూకేస్తారు. ఈతగాళ్ళచేత ఎంత వెతికించినా వాళ్ళిద్దరూ దొరకలేదు. ఆ వార్తవిన్న నాగమ్మ కొడుకులిద్దరి దగ్గరికివెళ్ళి "మనసారా కట్టుకున్నోడ్నికాదని మరొకటి కట్టబెడితే ఓ సంసారిని వ్యభిచారిగామార్చడమేకదా! ఆడే తనమొగుడనుకుంది. అతనితోనే బ్రతుకైనా,చావైనా అని సిద్ధపడి,తప్పుచేయకుండానే ఒప్పేచేసుకుంది. నా మనమరాలురా....గంగ"[1]అని ఆవేశంగా అంటుంది. ఆమె మాటలువిన్న కొడుకులిద్దరూ ఆ ఇంటిలోనిసభ్యులు,వారి కథ తెలిసినవారందరూ వాళ్ళు ఇద్దరూ బతికేవుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంటే వాళ్ళు బతికేవుంటారు ఎక్కడో! అనే వాక్యంతో ఈ నవల పూర్తవుతుంది.

**విశ్లేషణ: –**శివగంగ నవల విషాదాంతమైననవల. ఇది ఒక మూగమనసులులాంటి ఒక విషాదాంతప్రేమకథ. భూస్వామి కూతురుకు,దర్జీపనివాడికి మధ్య చిగురించిన ప్రేమచివరకు విషాదంగా ముగుస్తుంది. ధనవంతునికి,పేదవానికి మధ్య జరిగే వర్గపోరాటాన్ని చక్కగా చిత్రించబడింది. పెత్తందార్ల క్రూరత్వం,వంశగౌరవప్రతిష్టలకోసం,బంధుత్వాలతో,అంతస్తులతో పేదవారిని తమ కబంధహస్తాలకింద అణగద్రొక్కుతారు. ఒక పెద్దింటిపిల్ల,ఒక పేదింటికుర్రాడిని ప్రేమించిన కారణంగా కొడతారు,చివరకు చంపి గోదావరిలో పారేస్తారు.

శివుడి స్నేహితులను హింసించడమేగాక,తల్లిని మందుపెట్టి చంపేస్తారు. మనసా,వాచా, కర్మణా,నమ్మినవ్యక్తితోనే జీవించాలనుకుని తమపెద్దలు కలిసి బ్రతకనివ్వరని,ఆలోచించుకుని, చావులోనే కలిసి బ్రతకాలనుకున్న జంట శివుడు,గంగలు.

---

1. సి.యస్.రావు చతురనవలలు,శివగంగ,పుట:397

ఈ నవలలో భూస్వాములు,వారి యొక్క విలువలు,పద్ధతులు పరువు,ప్రతిష్టలు,వాటి కోసంవారుపడేతపనను,వారి కఠినహృదయాలను పెద్దవారు నీతులుచెప్పడానికేకాని, అమలు చేయటానికికాదు అనే నగ్నసత్యాన్ని రచయిత చక్కగా కళ్ళకు కట్టినట్టుగా చిత్రించారు.

దర్జీపనివాడుఅయినశివుడు భూస్వాములచేతిలోదెబ్బలుతినిచావుతప్పి బయటపడతాడు, బ్రతుకుతాడు.వారి భయంవల్ల కన్నతల్లిని విడిచిపెడతాడు.రాత్రిపూట చివరక్షణంలో తల్లిశవానికి తలకొరివిపెడతాడు.శివుడు పిరికివాడై సరైనసమయంలో సరైననిర్ణయాన్ని తీసుకోలేకపోతాడు. ఎలాంటి ప్రణాళికాలేకుండా ఏదారిలేకపోతే గోదావరే అన్నట్లుగా శివుడు,గంగలు గోదావరిలోకి దూకి ఆత్మహత్యచేసుకుంటారు.కథసుఖాంతమవుతుందో,కాదోచెప్పలేని,పరిస్థితి ఏర్పడింది.

## 2.4.స్త్రీల నవలలు:-

ఆధునిక మహిళలు భారతదేశచరిత్రను తిరగరాస్తారు అనిచెప్పిన గురజాడ వెంకట అప్పారావుగారి మాటలను నేటి మగువలు నిజంచేస్తున్నారు.జనాభాలో సగంమంది మహిళలు, అందుకే అంతర్జాతీయంగా పురుషులతోపాటు మానవహక్కుల కోసం,ఓటుకోసం,వేతన క్రమంలో సమానత్వం కోసం మహిళలు అనేకపోరాటాలు చేస్తూనే వున్నారు.ఆ క్రమంలో 'ఫెమినిజం'అనేపేరు తెరమీదకెక్కింది.ఆ భావజాలాన్ని అందిపుచ్చుకున్న స్త్రీలను స్త్రీవాదులని, ఫెమినిస్టులని పిలవసాగారు.ఆ భావజాలం సాహిత్యంలోకి ప్రవేశించి ఒక ప్రత్యేక ఉద్యమంగా కొనసాగుతూ వుంది.

అంతర్జాతీయ ఫెమినిస్టుల ఆదర్శంలో తెలుగునేలలో కూడా ఆ ఫెమినిజం భావజాలాన్ని తెలుగు మహిళలు కూడా అందిపుచ్చుకున్నారు.అలా తెలుగుసాహిత్యంలోకి కూడా ప్రవేశించి ఒక ఉద్యమంస్ఫూర్తితో స్త్రీవాదకవిత్వోద్యమంగా అవతరించింది.ఆ ఇన్పిరేషన్‌తో కవిత్వం, నవల,కథ,నాటకాలు వంటి ప్రక్రియలల్లో ఫెమినిజం భావజాలం విస్తృతంగావుంది.ఆప్రభావంతో తెలుగుసాహిత్యంలోకి ఎంతోమంది రచయిత్రులు వెలుగులోకివచ్చి,తెలుగుసాహిత్యాన్ని సుసంపన్నం చేసారు.తెలుగులోని స్త్రీవాదరచయిత్రులు ఎక్కువభాగంసోషలిస్టుఫెమినిస్టులుగానే చెప్పుకున్నారు.కాని కొందరు రచయిత్రులు ఎక్కువభాగంసోషలిస్టుఫెమినిస్టులుగానే చెప్పుకున్నారు కాని కొందరురచయిత్రులు మాత్రం పురుషులపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.దాంతో కొందరు రచయిత్రులు మహిళా సమస్యలకోసం రచనలుచేసే రచయిత్రులుగా మాత్రమే వున్నారు. మిగిలినవారు తీవ్రంగా నిరసించే స్త్రీవాదరచయిత్రులు అయ్యారు.

స్త్రీ ఒక వ్యక్తికాదు,ఒక శక్తి స్త్రీ మాతృమూర్తియేకాదు,మానవతాశక్తి అని భావించి స్త్రీలసమస్యల మీద రచయిత్రులేకాకుండా,రచయితలు కూడా రచనలు చేసారు.అలాంటివారిలో

కందుకూరి వీరేశలింగంపంతులు,గురజాడఅప్పారావు,చలం,కొడవటిగంటి కుటుంబరావు ముఖ్యులు.సమాజంలోనేకాకుండా'సాహిత్యాకాశంలో సగం' భాగాన్ని అన్నిప్రక్రియలలోను ఆక్రమించారు.స్త్రీపాత్రలేకుండా కవిత్వం చెప్పవచ్చు,నాటకం ప్రదర్శించవచ్చు కాని కావ్యం,కథ, నవల,వంటి ప్రక్రియలలో స్త్రీల పాత్రలులేకుండా రాయటం సాధ్యంకాదు.స్త్రీయే ఒక సమస్యగా చిత్రించిన రచనలు లెక్కకు మిక్కిలిగావున్నాయి.సహజంగా స్త్రీ సహనశీలతను కలిగి ఉంటుంది. స్త్రీ హృదయంలొంగేది ప్రేమకే.తన కుటుంబంకోసం తల్లిదండ్రుల ఇష్టప్రకారం నడుచుకుంటుంది.వివాహం తర్వాత భర్తే సర్వస్వంగా భావిస్తుంది.తనకు సంతానం కలిగిన తర్వాత తన దృష్టిమొత్తం వారి అభివృద్ధికే తపిస్తుంది.

మన సౌరకుటుంబంలోని గ్రహాలు వాటిస్థానాల్లో పరిభ్రమించడానికి గరిమనాభి ఎంత అవసరమో,కుటుంబంలో స్త్రీపాత్ర కూడా అంతే.పిల్లల్నికనటంపెద్దవిశేషమేమీకాదు,ఆ పని జంతువులు కూడా చేస్తాయి.కానీ వారినిపెంచి,పెద్ద చేయటమేవిశేషం.ప్రపంచంలో అతి పెద్దకష్టమైన క్లిష్టమైన బాధ్యత పిల్లల్ని మంచిపౌరులుగాతీర్చిదిద్దటమే.అది ఒకనెలలోనో,ఒక సంవత్సరంలోనో జరిగేపనికాదు.కొన్ని సంవత్సరాలపాటు అంటే పిల్లలుపెరిగి,చదువుకుని, స్థిరపడేంత వరకూ ప్రతినిత్యం ఆలోచిస్తూ వారి కార్యకలాపాల్లో పాలుపంచుకుంటూ వారిని సక్రమమైన మార్గంలోపెట్టడం ప్రధానంగా తల్లి బాధ్యత.

తల్లి తనపిల్లలకోసం తన ఉనికిని సహితంమరిచిపోతుంది.భర్తచనిపోయినా,తనను విడిచిపెట్టిపోయినా పిల్లల్నిపెంచి పెద్దచెయ్యటానికి తన జీవితాన్నిపణంగాపెడుతుంది.అదే భార్య చనిపోతే భర్త వెంటనే వివాహనికి సిద్దపడతాడు.ఎందుకంటే పిల్లలనుపెట్టుకుని,ఒంటరిగా బ్రతుకంతా గడపలేడు.అందుకే స్త్రీప్రేమమూర్తి,త్యాగమూర్తి.సహనశీలి కనుక మొదటిప్రాధాన్యం స్త్రీకే ఇస్తారు.కూతురుగా,భార్యగా,అమ్మగా,తన బాధ్యతలను అన్నింటిని నెరవేరుస్తుంది.ఇలాగ వున్నందుకు భారతీయమహిళలను యావత్ప్రపంచం గౌరవిస్తుంది.పాశ్చాత్యదేశాలల్లో స్త్రీలకు సమానత్వంవుందికానీ,గౌరవించడం,పూజించడం తెలియదు.భారతీయ సాంప్రదాయంలో మాతృదేవోభవా,పితృదేవోభవా,ఆచార్యదేవోభవా,అన్నప్పుడు మొదటి నమస్కారం తల్లికేనని చెబుతుంది.

తెలుగుసాహిత్యంలో స్త్రీలసమస్యలను చిత్రించని రచయితలు,రచయిత్రులు లేరంటే అతిశయోక్తికాదు.ప్రతి రచయిత సమాజంలోని సభ్యుడే.ప్రతి వ్యక్తిజీవితం స్త్రీ పురుషుల సంధానంగా మిళితమై ఉంటుంది.స్త్రీ,పురుషుల మధ్య సంబంధాలు,భార్య,భర్తల భాందవ్యాన్ని, కుటుంబపరిస్థితులను,అనేక జీవితసంఘటలను,వస్తువులుగా తీసుకుని,అనేక ప్రక్రియల్లో

రచనలు చేస్తున్నారు.అలాంటి స్త్రీ సంబంధితసమస్యలును వస్తువులుగా స్వీకరించి ఎందరో నవలారచయితలు నవలలనురచించారు.ఆకోవకు చెందిన రచయితసి.యస్.రావుగారు.

సి.యస్.రావుగారు రాసిన మూడునవలలు స్త్రీలప్రాముఖ్యతతోనే రాయబడినవి.అవి 1.అమ్మకావాలి 2.రవళి 3.రాతిపువ్వునవలలు.భర్తమరణంతోతనబిడ్డలపెంపకంబాధ్యతను తనభుజస్కంథాలపైన వేసుకున్న ఒక అమ్మకథ,మోసగాళ్లైనపురుషులచేతిలో మోసపోకుండా, విద్యావంతురాలై తనజీవితాన్ని అభ్యుదయపథంలోకి నడిపించుకున్న ఒకయువతికథ,తన కుటుంబంకోసం బ్రహ్మచారిణిగా ఉండితనజీవితాన్ని త్యాగంచేసిన ఒకస్త్రీమూర్తిగాథలు పై నవలల్లో చిత్రించబడ్డాయి.అందుకే వివేకానంద'స్త్రీలభుజస్కంధాలపైన జాతిభవిష్యత్తుఆధారపడి వుంది అన్నారు.ఆ నవలల నేపథ్యం,కథాపరిచయం,వస్తువువిశ్లేషణను పరిశీలిద్దాం.

## 2.4.1.అమ్మకావాలి:-

**నేపథ్యం:-**అమ్మకావాలి,రాతిపువ్వు అనే రెండు నవలలను బహుమతి నవలలు పేర ముద్రించారు.ఈ రెండు నవలలు సి.యస్.రావుగారిని తెలుగుసాహిత్యంలో నవలాకారునిగా ఒక ప్రముఖస్థానాన్ని సంపాదించారు.అమ్మకావాలి నవలకు1970లో చక్రపాణి అవార్డులలో ద్వితీయ అవార్డుపొందిన నవల.దీనిని1980జనవరి నెలలో యువ సచిత్ర మాస పత్రిక 41వసంపుటి,ఒకటవ సంచికలో ప్రచురించారు.

**కథాపరిచయం:-**వాసుకు తల్లిదండ్రులు లేనందునఅనాథాశ్రమంలోపెరిగి,చక్కగా చదువుకుని ఇంజనీర్ఉద్యోగాన్ని సాధించి,తన కాళ్ళమీద తానునిలబడతాడు.జూనియర్ ఇంజనీర్గా చేరిన మూడేళ్ళలో అసిస్టెంట్ఇంజనీర్గాప్రమోట్అవుతాడు.అలా అయిదు సంవత్సరాల తర్వాత విశాఖపట్టణందగ్గరలోఉన్న అరకులోయలోగల సిరిగంగ జలపాతానికి డ్యాంనిర్మాణానికి ఇంజనీర్గా వాసును ప్రభుత్వంనియమిస్తుంది.అతనివద్ద సూపర్వైజర్గా రాంబాబు ఉంటాడు.అది అరకులోయ అడవిప్రాంతంకావడం,తొలిసారిఅక్కడికి వెళ్ళడంవల్ల,ఆ ప్రాంతంలో కాంట్రాక్టర్గోవిందరావుతో పరిచయంఅవుతారు.కొన్నిరోజులు గోవిందరావు ఇంట్లోనే వుంటాడు.ఆ తర్వాత డ్యాంకట్టే ప్రాంతంలో చెక్కలతో ఇల్లుకట్టించుకుని అక్కడికి వెళ్తాడు.ఒకరోజు ఆప్రాంతంలో సర్వేచేస్తున్న వాసుకు,నాగులచవితి పండుగరోజు పుట్టలోపాలు,పోయటానికి వెళ్తున్న గోవిందరావు చెల్లెలు పద్మావతిని పులిబారినుండి కాపాడుతాడు.రెండునెలల్లో సర్వేపూర్తిచేసి ప్రభుత్వానికి రిపోర్టునుఅందిస్తాడు.ప్రభుత్వం టెండర్లు పిలుస్తుంది.గోవిందరావు టెండర్వేస్తాడు.అతనికే ఆటెండర్ మంజూరవుతుంది.పనులు ప్రారంభించాల్సిన సమయందగ్గరపడడంతో తనవద్దడబ్బులుతక్కువఉన్న కారణంగాతన భార్య

కనకమహాలక్ష్మీ ఇచ్చినసలహానువిని ఆ ప్రాంతంలోఉన్న లక్షాధికారి అప్పలస్వామిదగ్గరికి అప్పు కోసంవెళ్తాడు.అప్పలస్వామి"తనకొడుకు నరసింహంకు గోవిందరావుచెల్లెలు పద్మావతితో వివాహంజరిపిస్తే ఇస్తానంటాడు.దానికి మొదటగోవిందరావు ఒప్పుకోడు.మరల అతనిభార్య కనకమహాలక్ష్మి కార్యసాధకత్వంవల్ల మీకోకూతురు,కొడుకు ఉన్నారు.భవిష్యత్తు కూడా ఆలోచించాలిగా మీరు అనిచెప్పి,చెప్పనట్లుగా సలహాఇస్తుంది.ఇంకా చేసేదిఏమీలేక అప్పలస్వామిని కలిసి డబ్బులుతీసుకుని వివాహంనిశ్చయిస్తాడు.నరసింహం అంటే ఆప్రాంతంలో జనకంటకుడిగా పేరుంది.అతని అకృత్యాలకు అడ్డులేకుండాఉండేది.

నరసింహంతో తన వివాహం అని తెలుసుకున్న పద్మావతి ఇంటినుండి పారిపోయి అడవిలో ఉన్న వాసువద్దకువెళ్ళి'మనిషి రూపంలోఉన్న ఒక పులినా మెడలో తాళికట్టడానికి తరుముకొస్తుంది.మాఅన్నయ్య ఆ పులికిలైసెన్సు ఇచ్చాడు ఆ పులినుండి నన్ను కాపాడమని అర్థించడానికి వచ్చాను అంటుంది.వాసు తాను ఒకఅనాథఅని తనకు ఎవరూలేరుఅని చెప్తాడు. ఆ రాత్రి అక్కడి నుండి వారిద్దరూ వెళ్ళిపోయి సింహాచలం కొండమీద పెళ్ళిచేసుకుంటారు. పెళ్ళిజరగాల్సిన ఇంటిలో గోవిందరావు,అప్పలస్వామి ఒకరినొకరు తిట్టుకుంటారు.పెళ్ళికొడుకు నరసింహం తనకు దక్కాల్సినసొత్తును తన్నుకుపోయిన వాసుమీదపగనుపెంచుకుంటాడు.వాసు, పద్మావతి నూతన దంపతులు పసుపుబట్టలతోనే జీపులోవర్క్‌స్పాట్‌లోని కాటేజీకివస్తుండగా, మార్గమధ్యలో రోడ్డుమీద పెద్దచెట్టుపడివుండడంతో జీపును ఆపుతారు.అప్పటికే అక్కడ గోవిందరావుపెట్టిన జనంపొదలచాటుననుండి,చెట్ల చాటునుండి కర్రలతో వచ్చి వాసుపైదాడి చేస్తారు.ముందస్తుగా వాసు పోలిస్‌స్టేషన్‌లో కంప్లయింట్ ఇవ్వడంతోవారి వెనుకే వచ్చిన పోలిసులజీపులో నుండి దిగి దాడిచేసిన వారందరిని అరెస్టుచేసి కేసు రిజిష్టర్‌చేస్తారు.వాసుక ఏదైనా ప్రమాదంజరిగితే గోవిందరావు బాధ్యుడని పోలీసులు హెచ్చరిస్తారు.

వాసు కొత్తకాపురం అడవిలో ఆనందంగా ఉంటుంది.ఒకసారి వర్క్‌స్పాట్‌లో వాసుమీద గురిచూసి వేసినబాణం రెప్పపాటులో తప్పిపోతుంది.మరోసారి వాసు వుంటున్నకాటేజీకి నిప్పుపెట్టడానికి ప్రయత్నం జరుగుతుంది.ఈ రెండుపనులు చేసిన నరసింహంఅని తెలుసుకున్న గోవిందరాజు,వాసుకు ఏదైనా ప్రమాదం జరిగితే తనచేతులకు బేడీలువేస్తారని వాసుకు తెలియకుండా తన మనుషులచేత ఆ దంపతులకు రక్షణకల్పిస్తూంటాడు.తనకుఉన్నపలుకుబడిని ఉపయోగించి అక్కడినుండి వాసును ధవళేశ్వరానికి బదిలీచేయిస్తాడు గోవిందరావు.వాసుకి రాజమండ్రిలో నిర్మించే రోడ్డుకంరైల్వేబ్రిడ్జికి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్‌గా ట్రాన్స్‌ఫర్అవుతుంది.మకాం రాజమండ్రికి మార్చుతాడు.వర్షాకాలంవచ్చే సమయానికి బ్రిడ్జిని పూర్తిచేయాలని వర్క్‌స్పాట్‌లో

నిలబడి కాంట్రాక్టర్లను,కూలీలను పనిచురుగ్గా సాగేలాచూస్తాడు.రెండుస్తంభాల మధ్య అమర్చే గడ్డరులనుఎత్తి అమర్చడానికి ఉన్న ఒక్కక్రేనుసరిపోదని మరోరెండింటిని తెప్పిస్తాడు.ఒకసారి క్రేన్‌గడ్డరుకు తగిలించిన గొలుసులింకులు వదులవటం దూరంనుండి చూసినవాసుకూలీలలను తప్పుకోండి అని అరుస్తూ వచ్చిన వారిని రక్షించేక్రమంలో అతడే దానికిందపడి నలిగిపోతాడు. ఆగడ్డరును అక్కడి కూలీలందరూ పైకిలేపి అతడ్ని ఆస్పత్రిలోకి చేర్పుతారు.కొద్దిసేపటికి స్పృహలోకివచ్చి పద్మావతిని దగ్గరకి పిలిచి మనబాబులిద్దర్ని నేనుండగా యెలాపెంచానో తర్వాత కూడా నువ్వు అలాగే పెంచి,పెద్దవాళ్ళని చెయ్యాలి,చేస్తావు కదూ! అంటూ తన చేతిలోని ఆమెచేతిని గట్టిగానొక్కి వాసు ప్రాణంవిడవడంతో భార్యగాచనిపోయి,తల్లిగామిగిలిపోతుంది పద్మావతి.

పద్మావతి తన భర్త వాసుచనిపోయి ఏడేళ్ళునిండుతాయి.ఈ పదేళ్ళలో ఎన్నోమార్పులు జరుగుతాయి.కారునుఅమ్మేస్తుంది.ఒకచిన్నఇంటిలోకిమారుతుంది.ఇంట్లోవిలువైనసామానులను అమ్మివేయగా వచ్చినడబ్బును,ప్రభుత్వం ఇచ్చినడబ్బును పిల్లలచదువులకే ఖర్చుపెట్టేది.పిల్లలను రాజమండ్రికిరానివ్వకుండాతానే వేసవిసెలవులకు హైదరాబాద్‌వెళ్ళి దేవాలయాలకుక్షేత్రాలకు రవి,చంద్రలను తీసుకెళ్ళేది అలా తీసుకెళ్ళడానికి కారణం తండ్రిలేని కొరత తెలియకూడదని తనపేదరికంబిడ్డలకు తెలియకూడదని ఆమెఉద్ధేశ్యం.స్కూళ్లుతెరిచినతర్వాతపిల్లల్ని పాఠశాలలో చేర్పించి రాజమండ్రికివచ్చేది.ధనవంతులఇళ్ళల్లో పనిపాటలుచేసేది.పద్మావతి అక్షరజ్ఞానంలేని స్త్రీ, గోవిందరాజు సవతితల్లికూతురు కాబట్టి చదువు నేర్పించలేదు.అందుకే కొన్నిరోజులు కూలీపనులకు వెళ్ళేది.ఒకనాడు తన అందాన్నిచూసి తనభర్త ఇద్దరిపిల్లలతల్లివైనా యిప్పటికీ కన్నెపిల్లలాగే వున్నావు.అన్నప్పుడు అదోకవరం అని ఆనాడు భావించింది.నేడు అదే యవ్వనం శాపం అవుతుంది.ఒకరోజు ఒక ఇంటియజమాని బలాత్కారంచేయబోతాడు.చెల్లెమ్మ అనిపిలిచిన కాంట్రాక్టర్ ఆనందం దగ్గరకు సహాయంకోసంవెళితే‘రవి,చంద్రలు నా మేనల్లుళ్ళు అనుకొని సహాయంచేయమంటే చేయలేను.నా కొడుకులుగా భావించి,చేయమంటావా..!వయసుపెరిగినా అందము తరగలేదు అంటాడు.

పద్మావతి పక్కింట్లోఉండే టీచర్ పేపర్లో అమ్మకావాలి!అనే ప్రకటనను సారంగధరమెట్ట దగ్గరి రాజావిశ్వసుందరరావు ఇచ్చారని దానిని ప్రయత్నించమని చెప్తుంది.ఆ మరుసటిరోజు దివాణానికివెళ్ళగా అప్పటికే అక్కడ పదిమంది ఆడవాళ్ళువచ్చి ఉంటారు.వారందరిలోపద్మావతినే అక్కడి దివాన్‌జీ,పురోహితుడు సెలెక్టుచేస్తారు.ఆమెను రాణీవద్దతీసుకెళ్ళగా ఈ వంశానికి ఒక వారసుణ్ణి మా రాజావారి ద్వారా ఒక బిడ్డనుకనియిచ్చే అమ్మకావాలి అంటుంది.దానికి పద్మావతి

మొదట అంగీకరించదు.పద్మావతి తన పిల్లలచదువుఖర్చులు మొత్తంభరిస్తాం అన్నారని,పిల్లల చదువుకు ఆటంకంకలిగించరాదని భావించి చివరకు రాజావారికి వారసుణ్ని కనిఇవ్వడానికి ఒప్పుకుంటుంది.పద్మావతి భార్యగా మరణించి అమ్మగాభాధ్యతనిర్వర్తించడానికి వచ్చిన మరఅమ్మ అవుతుంది.ఆవిడను డాక్టర్లు పరీక్షచేయగా పురోహితులు శుభముహూర్తంపెడతారు.అలా నెలరోజులు గడిచిన తర్వాత పద్మావతినెలతప్పుతుంది.రాణీఅనుమతితో హైద్రాబాద్వెళ్ళి రెండేళ్ళుచదివితే రవిఇంజనీర్గా,చంద్రండాక్టరు అవుతారని తెలుసుకుని వారి చదువులు పూర్తిఅయ్యేవరకు రాజమండ్రికిరావద్దని నేనూ రాననిచెప్పి తిరిగి దివాణానికివస్తుంది.అక్కడ పద్మావతిని పనివారు,రాణీగారు అందరూ చక్కగా చూసుకుంటారు.

రాజావిశ్వసుందర్రావు చెల్లెలు కళ్యాణి విదేశాలలో చదువుకునివస్తుంది.ఆమె పూర్తిగా పాశ్చాత్యాభావాలు అలవరుచుకున్న అభ్యుదయస్త్రీ.పద్మావతి కాంట్రాక్ట్నుతొలుత వ్యతిరేకించినా, తర్వాత మౌనంగా వుండిపోతుంది.నెలలు నిండిన పద్మావతి ఒక మగబిడ్డకు జన్మనిస్తుంది. ఆమెకు స్పృహవచ్చి చూసేసరికి శిశువు రాణిఒడిలోకి తీసుకువెళతారు.పద్మావతి తల్లిగా తల్లడిల్లిపోతుంది.దివాణంలోని జనంఅంతా వద్మావతిని పట్టించుకోవటంమానేశారు.పద్మావతి బాధను అర్థంచేసుకున్న కళ్యాణి ఒకరోజు రాత్రి శిశువును తీసుకురాగా దగ్గరకు తీసుకుని తనవితీరా అక్కునచేర్చుకుని పాలుఇస్తుంది.ఆరురోజుల తర్వాత ఆ బిడ్డకు అదే తొలి అనుభూతి. కాసేపటి తర్వాత ఆ బిడ్డనుతీసుకెళ్ళి రాణివద్దనే వుంచుతుంది కళ్యాణి.పురిటిశుద్ధి అయిన తర్వాత రాణివచ్చి పదివేలరూపాయలు పద్మావతి చేతిలోపెట్టి “మొత్తానికి నావంశం నిలబెట్టావమ్మా,నీకు నీబిడ్డకు రుణంతీరిపోయింది.ఈ పదివేలతోనే నీ రుణం తీర్చుకోలేను.నీ పిల్లల చదువులకి ఎప్పుడూ ఎంత డబ్బుకావాలన్నా,కబురుపంపితేచాలు,దివాన్జీ పట్టుకొచ్చి ఇస్తారు అంటుంది.”[1]రాణివద్ద సెలవుతీసుకుని ఒంటరిగానే ఇంటికివస్తుందిపద్మావతి.తనభర్తకు ఇచ్చినమాటనునిలబెట్టుకోవడానికి తనఇద్దరుబిడ్డలను ప్రాజ్ఞుల్ని చేయడానికి మరోబిడ్డనుకని అమ్ముకోవల్సివచ్చిందని అమ్మభాధ్యతనునెరవేర్చడానికి కాంట్రాక్టుఅమ్మనుఅయ్యాననే వ్యథతో మనోవేధనకుగురై కృశించిపోతుంది.

రవి,చంద్రలు చదువును పూర్తిచేసుకునియోగ్యులై రాజమండ్రిలో అమ్మదగ్గరకు వస్తారు. వాళ్ళఅమ్మఉంటున్న ఇంటినిచూసి అమ్మ ఎంత కష్టపడి తమను చదివించిందో అర్థమైంది వారిద్దరకూ.నిద్రపోతున్నవాళ్ళ అమ్మనులేపుతారు.అప్పటికే పద్మావతి మరణిస్తుంది. రవి,చంద్రలు వాళ్ళ అమ్మపక్కనఉన్న ఉత్తరంలో“మీనాన్నకు ఇచ్చినమాటప్రకారం మిమ్మల్ని పెద్దవాళ్ళను చేసాను.దానికోసం ఒకపెద్దఇంటికి నేను అమ్మగా అమ్ముడుపోయాను.ఏ తల్లీ

తన పిల్లలు లోకందృష్టిలో చిన్నవాళ్ళగా వుండటం సహించలేదు రా....!మీరొచ్చేవేళకు నేను ప్రయాణమై మీ నాన్నగారినిచేరడానికి సిద్ధంగావుంటాను.ఇహ అమ్మను మరచిపోండి,నాన్నపేరే చెప్పండి.నాన్నపిల్లలుల్లాగే,నాన్నలాగే తలఎత్తుకుని బ్రతకండి-మీ అమ్మ"[2]అనిరాసి మాటలను చదువుకుని అమ్మా!అమ్మా!అంటూ వెక్కి,వెక్కిఏడుస్తారు.రవి,చంద్రలకువాళ్ళఅమ్మ మరణానికి కారణంతెలియదు.తమకోసం పెద్దింటిలో పెట్టుకున్నసంబంధం అంతుచిక్కలేదు.కానీపెద్దింటిలో అమ్మపెట్టుకున్న సంబంధం ఫలితంగా ఆ ఇంటిలో పుట్టినబిడ్డఅమ్మతోపాటే ఆదేక్షణంలో రాలిపోయిందనే విషయం వాళ్ళిద్దరికీతెలియదు.అనేవాక్యంతోఈ నవల ముగుస్తుంది.

**విశ్లేషణ:-**జీవితం అనే బండికి భార్యభర్తలు రెండుచక్రాలవంటివారు.భార్య చనిపోతే, బిడ్డలనుపెంచలేక మరొకరిని వివాహంచేసుకుంటాడు పురుషుడు.అదే భర్తమరణిస్తే, తనబిడ్డలనుపెట్టుకుని,అనుక్షణం వారి అభివృద్ధికోసమే పరితపిస్తూ,జీవితాన్నిసాగిస్తుంది.

అమ్మకావాలి నవలలో పద్మావతి కూడా అదే పరిస్థితి.తనకడుపునపుట్టిన బిడ్డల బాగుకోసం,మరొక బిడ్డకు జన్మనివ్వాల్సివస్తుంది.పుట్టినబిడ్డను కళ్ళారాచూసుకుని,అక్కున చేర్చుకున్నది లేదు.ఆ తప్పును తలుచుకంటూ కృశించిపోతుంది.తన సర్వస్వాన్నిచివరకు తన ప్రాణాన్నే పణంగాపెట్టిన అమ్మ పద్మావతికథే అమ్మకావాలి నవల.

## 2.4.2.రాతిపువ్వు:-

**నేపథ్యం:-**ఆంధ్రజ్యోతి దినపత్రికవారు నవలలపోటీలతోను,ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో నవలాప్రియదర్శిని నవలల పోటీలలో మూడవపథంలో 4వనవలగా సి.యస్.రావుగారి రాతిపువ్వు నవల ఎంపిక అయింది.ఆ నవలను నవభారత్‌బుక్‌హౌస్ జనవరి1977లో పుస్తకంగా ప్రచురించారు.రాతిపువ్వు,అమ్మకావాలి నవలలను 2015 సంవత్సరంలో'సి.యస్.రావు బహుమతినవలలు'అనే పేరుతో పుస్తకంగా ప్రచురించారు.

**కథాపరిచయం:-**రాతిపువ్వు నవలలో తన వారందరికోసం తనలాంటి వారికోసం జీవితాన్ని త్యాగంచేసిన మంజల అనే నాటకరంగస్థలకళాకారిణి కథ.

రాజయ్యకు ఇద్దరుకుమార్తెలు,ఇద్దరుకొడుకులు ఉంటారు.పెద్దకూతురు శారద. చిన్నమ్మాయి మాణిక్యం,మగపిల్లలిద్దరూ చిన్నవయసువారు.రాజయ్య తాగుడుకుబానిసయి, కుటుంబబాధ్యతలను విడిచివేస్తారు.అతను మొదటమిలటరీలో పనిచేసిన తర్వాత ఇంటికి తిరిగివచ్చి,లారీకి డ్రైవర్‌గా పనిచేస్తాడు.కుర్రాడొకడు లారీ కిందపడిచనిపోవడంతో జీవితంలో స్టీరింగ్‌ను పట్టుకోనని ఇంట్లోనేఉంటాడు.వయసులో పెద్దదైన శారద బలహీనంగా వుండడంతో

మాణిక్యం కాస్తబలంగా,పుష్టిగా కనిపించేది.కుటుంబాన్నిపోషించే బాధ్యత మాణిక్యం,ఆమెతల్లి మీదపడుతుంది.వారిద్దరూ వ్యవసాయకూలీలుగా,పొగాకు కంపెనీలో కార్మికులుగా పనిచేసి, సంపాదించిన డబ్బుల్ని తండ్రిలాక్కొని సారాత్రాగటంకోసం తీసుకెళ్ళేవాడు.అలా రాజయ్యకు, అతనిభార్యతో పెద్ద గొడవరావడంతో ఇల్లువిడిచిపెట్టివెళ్ళిన తర్వాత స్నేహితునిద్వారా కుస్తీపోటీల్లో పాల్గొని గెలవగా వచ్చినడబ్బులుతీసుకుని తన కుటుంబం దగ్గరికివస్తాడు.వారు వున్న ప్రాంతంలోనే తాలింఖానాపెట్టి,పిల్లలకు కుస్తీలునేర్పటంవల్ల అందరూ 'వస్తాదురాజయ్య'అనే పిలిచేవారు.రెండవసారి కుస్తీపోటీల్లో ఓడిపోవటమేకాక,శరీరం లోపలిభాగాలకు బలమైన దెబ్బలుతగలటంవల్ల కదిలినా,గట్టిగా మాట్లాడిన పొత్తికడుపులో నొప్పికలగడంతో ఎప్పుడూ సారామత్తుమైకంలోనే వుంటాడు రాజయ్య.అతనికి రోజూ సాయంత్రం సారాయికొట్టు సముద్రం దగ్గరికివెళ్ళి,సారాపాకెట్లుతెచ్చే బాధ్యత మాణిక్యంపైనే వుండేది.ఎప్పుడైనా ఆలస్యంఅయితే ఆపిల్లనుజుట్టుపట్టుకునిచావబాదుతాడు.కొంతకాలం తల్లి,కూతురులిద్దరూ హోటల్లోపనిచేస్తారు. దానిని ఎత్తేయమంతో కుటుంబపరిస్థితి మరీదిగజారుతుంది.మాణిక్యం తల్లిపళ్ళుఅమ్మితెచ్చిన డబ్బులు ఒకపూట నూకలజావకి సరిపోయేది.మరోపూట మంచినీళ్ళుత్రాగి పస్తులు ఉండేవారు. ఆకలిబాధను తట్టుకోలేక ఊహతెలియని మగపిల్లలిద్దరూ డస్ట్‌బిన్‌లలో పడేసిని ఇస్తరాకులను విప్పిఅన్నంమెతుకుల్నీ,కూరముక్కల్ని తింటారు.తనతల్లి అదే పనిచేస్తుండటాన్ని మాణిక్యం చూసి బాధపడుతుంది.

ఆ కుటుంబానికి ఎన్ని ఆకలిబాధలుఉన్ననూ ఆడపిల్లలిద్దరూ పాఠశాలకువెళ్తుండేవారు. ఇద్దరికి మధ్యాహ్నంపూటతినడానికి అల్యూమినియం కేరియర్‌పెట్టిన భోజనాన్ని శారద ఒక్కతే తినడంతో మాణిక్యంకు అన్నం ఉండేదికాదు.క్లాసులో మంచిమార్కులువస్తాయని మాణిక్యాన్ని అభిమానించే అరుణాటీచర్ తెచ్చుకున్న కేరియర్‌ల్లోంచి,కొంచెం అన్నంఆమెకుపెట్టేది.ఆ పాఠశాలలో వేయించిన శకుంతలనాటకంలో హెడ్‌మాష్టార్‌గారిఅమ్మాయి శకుంతల వేషం వేయగా,చెలికెత్తెప్రియంవద వేషాన్ని మాణిక్యం వేస్తుంది.అందరూ ప్రియంవదవేషం, నటనబాగున్నాయని మెచ్చుకుంటారు.అక్కాచెల్లెళ్ళిద్దరూ చదవటం,రాయటం నేర్చుకోవటంతో పాటులోకజ్ఞానం తెలుస్తుంది."పదమూడుసంవత్సరాలు నిండిన తర్వాత పెద్దమనిషి అవుతుంది. చాలీ,చాలని చిరుగులగుడ్డలతో ఉబికేవయస్సునుదాచటం కష్టంగాఉండేది.రోడ్డునపోతుంటే కొన్నికళ్ళు తినేసేలాచూసేవి.ఆ చూపులు అర్థమయ్యేవికావు"[1]మాణిక్యంకు.రాజయ్య ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండంతో వైద్యం చేయించాలని భావించిన అతని భార్య డబ్బులకోసం తన తోటికోడలు ఇంటికి కూతురును పంపిస్తుంది.ఆ ఇంటిలో ఖరీదైనసోఫాలూ,రేడియో,సీలింగ్

ఫేనూ,కిటికీలు,గుమ్మాలకు రంగురంగుల తెరలను ఆశ్చర్యంగా చూస్తుండగా లోపలినుండి వస్తున్న ఆడమనిషిని చూసి'ఆడదంటే ఇలా అందంగా ఉండాలి' అని మనస్సులో అనుకుంటూ నిలబడివుండిపోతుంది.మాణిక్యాన్ని చూసిన రజని'అమ్మాఎవరు వచ్చారోచూడు'అని లోపల ఉన్నతల్లిని పిలవగా ఎవరూఅంటూ బయటికివచ్చి'మనవస్తాదురాజయ్య కూతురే!ఇది రెండొది, పెద్దదింకా అలాగేఉంది గిడసబారినవంకాయలా...ఏమే వచ్చావు'అడుగుతుంది.నాన్నకి మందిప్పించడానికి అమ్మ పదిరూపాయలుతీసుకురమ్మంది.దానికి ఆమె చిరాకుపడుతుండగా రజనీ ఆపిల్లయవ్వనంవైవు ఆశగాచూస్తూ,పదిరూపాయలను మాణిక్యంచేతిలోపెడుతుంది. ఆ డబ్బులు తీసుకెళ్ళి అమ్మకిచ్చి జరిగిన సంగతిచెప్పగా,బొంబాయి నుండి రజనీ వచ్చిందా! అని అంటుంది.

రజనీ బొంబాయిలో వేశ్యగా జీవితాన్నికొనసాగిస్తుంది.రజనీ,వాళ్ళమ్మతో కలిసి రెండు బిస్కెట్ప్యాకెట్లు,ప్లాష్టిక్బ్యాగ్లనిండా ఆపిల్పళ్ళుపట్టుకుని,బాబాయిరాజయ్యఇంటికివెళ్ళగా నీతినిపట్టుకునిపస్తుండాల్సిన అవసరంలేదనిచెప్పి వెయ్యిరూపాయలును రాజయ్య చేతిలోపెట్టి తనవెంట మాణిక్యాన్ని బొంబాయికి తీసుకువెళ్తుంది.వేశ్యగృహం నాయకురాలైన యాస్మిన్కు అయిదువేలకు మాణిక్యాన్నిఅమ్మేస్తుంది.అక్కడ పనిచేసే జార్జ్కి తనకథనంతాచెప్పగా,జాలిపడి ఆమె పారిపోవడానికి అవకాశంకల్పిస్తాడు.మాణిక్యం తెల్లవారుజామున పారిపోయి పోలీస్స్టేషన్కువెళ్ళి ఇష్టంవచ్చినట్లు అరుస్తుంది,ఏడుస్తుంది.ఆ బొంబాయి పోలీసులకు ఆమెభాష అర్థంకాదు ఆమెమాటల్లో తెలుగు,బెజవాడమాటలు మాత్రమే తెలుస్తాయి,వారు తెలుగు ఆఫీసర్నుపిలిపించి ఆమెకథనంతావింటాడు.ఆచోటును చెప్పమనగా గుర్తుపట్టలేనంటుంది. పోలీసులు ఆమె వాజ్మూలాన్ని తీసుకుని డబ్బులుఇచ్చి రైలుఎక్కించగా,రెండోరోజుకు విజయవాడకు చేరుతుంది.ఇంటికివెళితే తిరిగి తనని అమ్మేస్తారని భావించి అరుణాటీచర్ ఇంటికివెళ్ళి జరిగినదంతా చెప్తుంది.నీకేంభయంలేదమ్మా!నువ్వు నా దగ్గరవుండిపో అంటుంది. అలా వారంరోజుల తర్వాత అరుణాటీచర్ తమ్ముడు రవిబాబువస్తాడు.అతడు నాటకాలకు దర్శకత్వం చేస్తుంటాడు.వారి నాటకంలో హీరోయిన్దొరక్క ఇబ్బందిపడుతున్నాంఅని,అక్క అరుణను ఒప్పించి,మాణిక్యాన్ని తీసుకువెళ్తాడు.మాణిక్యం అన్నయ్య అనిపిలుస్తుంది.రవిబాబు కూడా అతను ఆమెను ఆప్యాయంగానేచూస్తాడు.నూతనరంగస్థలనటిగా మాణిక్యం పేరును మరుగుపరచి'మంజుల'పేరుతో తెలుగునాటకసమాజాలకు నూతననటిగాపరిచయంఅవుతుంది.

మంజుల నటించిన తొలినాటకంతోనే ఉత్తమనటిబహుమతితోపాటు,ఉత్తమప్రదర్శన నాటకంఅవార్డును సాధిస్తుంది.ఆమెపేరు అన్నినాటకసమాజాలకు తెలుస్తుంది.ఒక్కోనాటకానికి

నూరురూపాయలు ఇచ్చేవారు.ఒక సంవత్సరం తర్వాత పళ్ళబండితోవస్తున్న వాళ్ళమ్మకు మంజుల ఎదురుపడగాగుర్తుపట్టి వచ్చి కౌగిలించుకుంటుంది.తనను ఇంటికి తీసుకెళ్తాననగా ఇప్పుడిప్పుడే తనకాళ్ళమీద నిలబడగలుగుతున్న నా మంజుల బొంబాయి నుంచి వాళ్ళెవరయినా మళ్ళీరావచ్చు నీ(పాణాన్నిఒడ్డి అయినా నా మంజులని కాపాడతానంటే తీసుకెళ్ళమంటుంది అరుణాటీచర్.నటిగామంజుల సంపాదించిన అయిదువందలరూపాయల డబ్బులను ఆమెతల్లికి ఇస్తుంది.మంజుల తనతల్లి వెంట తన ఇంటికివెళ్తుంది.తండ్రి చనిపోయాదని అక్క శారదకు రావుడుబావతో పెళ్ళిజరిగిందని తల్లిచెప్తుంది.అప్పటివరకు అల్లుడికి జరగని మర్యాదలు జరిపి, కొత్తబట్టలుపెడుతుంది.మంజుల తల్లి వారిద్దరూ రెండురోజులు ఉండివెళ్తారు.మరో రెండు రోజుల తర్వాత అక్కశారద ఒంటరిగావస్తుంది.దానికి కారణం తన భర్త మంజుల అందాన్ని కోరుకుంటుంన్నాడని తల్లితో ఏడుస్తూచెప్పడంతో ఆమె కూడా మంజులనువెళ్ళమని నానా మాటలు అంటూ తిడుతుంది.మంజుల చావుకేతెగించి,సింహంనోట్లోంచిపారిపోయివచ్చిన నేను దేనికి తెగించలేను చెప్పండి.కావాలంటే నేను సంపాయించి,దాన్ని,నిన్నూ,తమ్ముళ్ళనీ పోషిస్తాను. అంతేకాని నాకిష్టంలేని పనిచెయ్యను ఇష్టం అయితే తినిపడుండండి.కాదంటే నా దారినేపోతాను అని హెచ్చరిస్తుంది.చిన్నచిన్నవేషాలకు అక్కను స్టేజ్‌మీద ఎక్కించడానికి ప్రయత్నంచేసినా ప్రేక్షకులకు నిండుగా కనిపించకపోవడంతో ఎవరూ అవకాశాలుఇచ్చేవారుకాదు.రోజులు గడుస్తుండగా మంజులదగ్గరకు నాటకాల్లో బుక్‌చేసుకునేందుకు రకరకాల వ్యక్తులు వచ్చేవారు. వారితో నవ్వుతూ,కలుపుగోలుతనంగా మాట్లాడేది.అలా శారదకు తనకాపురంచెల్లివల్ల చెడిపోయిందని,తనకు అవకాశాలను ఇప్పించటంలేదని,బాగాసంపాదించుకుని మంచిబట్టలు కుట్టుకుంటుండాన్ని ఈర్ష్య,అసూయ,ఎక్కువై పైకిరావాలన్నా తపనతో,సంపాదించాలనే పట్టుదలతో ఇంటిలోఎవరికీచెప్పకుండావెళ్ళిపోతుంది.రెండేళ్ళ తర్వాత చెదిరినమనసులో శరీరం పాడుచేసుకుని,కుష్ఠురోగంతో ఇంటికిచేరుతుంది.అప్పటికే మంజుల మంచినటిగా ఎంతోపేరు సంపాదించుకుని,మంచినటి అన్న గుర్తింపును పొందుతుంది.

మంజుల ఒక పల్లెటూరులో నాటకప్రదర్శన అయిన తర్వాత ఆ ఊరి ప్రెసిడెంట్‌గారి అబ్బాయి తనకు ఒక్కదానినే పార్టీకి ఆహ్వానించాడని తెలుసుకుని తనకు ఇవ్వాల్సినడబ్బునుకూడా వదులుకుని రాత్రివేళ ఒంటరిగా మైలున్నరదూరంనడిచి మెయిన్‌రోడ్డుకువెళ్ళి విజయవాడ చేరుతుంది.మంజులవాళ్ళ మామయ్య మద్రాస్‌లో సినిమాకంపెనీకి ప్రొడక్షన్‌మేనేజర్‌గా వుంటాడు.తనుకాస్తఎర్రగాబుర్రగా తయారైన తర్వాత నన్ను సినిమాల్లోకిచేరుస్తానని,అమ్మకి ఆశలురేపుతూ తయారయ్యాడు.అతను సినిమాల్లో ఛాన్సిప్పిస్తానన్నవంకతో తీసుకువెళ్ళి

సిల్కుచొక్కాలవాళ్ళకితార్చి తనుసొమ్ముచేసుకోవాలని అతని ఆశ,అని ఆమెకుతెలుసు.మంజుల ఎన్నోరకాలమాటలు,అవమానాలు పొందినప్పటికి కొంతమందిలేనిపోనిఆశలను,ప్రలోభాలను కల్పించినప్పటికి మనసును చలించకుండా తనగుప్పెట్లోనేఉంచుకుంది.రావూజీ హైదరాబాద్‌లో డాక్టర్‌కాగా ప్రవృత్తిరీత్యా నాటకదర్శకునిగా ఉంటాడు.అతని భార్య జానకమ్మ.వారి కూతురురాధ చిన్నతనంలోనే చనిపోతుంది.అతని స్నేహితుడు కృష్ణమూర్తిలాయర్‌ప్రాక్టీసునుహైదరాబాద్ నుండి రాజమండ్రికి మకాంమారుస్తాడు.తన కొడుకుమోహన్ చదువుకి ఆటంకం కల్గించరాదని, ఎం.ఏ.కోసంయూనివర్సిటీలోచేరి స్నేహితుడుప్రసాద్‌తో కలిసివిడిగా రూమ్‌తీసుకుని ఉంటాడు. రావూజీసంరక్షణలో ఉన్న మోహన్ అభ్యుదయభావాలుగలయువకుడిగా,పరిపూర్ణమైన మనిషిగా తయారవడమేకాక రంగస్థలనటునిగా కూడా పేరొందుతాడు.

రాజమండ్రిపరిషత్తు నాటకపోటీలకు రావూజీ నాటకసమాజం పాల్గొనాలని అనుకుని హీరోగామోహన్,హీరోయిన్‌గా మంజులను బుక్‌చేసుకుంటాడు.మంజులకు తన ఇంటిలోనే విడిదిఏర్పాటుచేయగా జానకమ్మ ఎంతో ఆప్యాయంగా ఆదరంగా చూసుకుంటుంది.రెండు మూడురోజులకే ఇంట్లోపిల్లలకీ,రావూజీకి తలలోనాలికఅవుతుంది.అంతకముందు గూడూరు పరిషత్తులో నాటకాలపోటీలలో మోహన్ వేసిన ఆచారివేషాన్నిచూసి,ఆటపట్టిస్తుంది మంజుల. ఆ తర్వాతవారిద్దరూ రావూజీనాటకంలో నటించడానికి కలుస్తారు.అలా వారివురిస్నేహం బాగాపెరిగి ఒకరికొకరు ఆకర్షితులవుతారు.రావూజీనాటకం ప్రాథమికప్రదర్శనకు ఎంపిక అవడంతో నటులందరూ ఎక్కువగారిహార్స్‌లోపాల్గొంటారు.మంజుల తన జీవితం గురించి, కుటుంబపరిస్థితులు బొంబాయి వేశ్యాగృహం నుండి ఎలా బయటపడినవి,నటిగా తనప్రస్థానం గురించి,మోహన్ ప్రేమిస్తున్నాడని,పెళ్ళిచేసుకుంటానన్నాడని రావూజీకి తెలియజేస్తుంది.రావూజీ 'ఒక లక్ష్యంతో ప్రేమించి,ఒకలక్ష్యంకోసంనిర్ణయం తీసుకుని చేసుకున్నపెళ్ళిళ్ళేపదికాలాలపాటు నిలుస్తాయి.అందుకే నీ కాళ్ళు మీద నువ్వు నిలబడగలిగిన తర్వాత మంజులని పెళ్ళిచేసుకోవడం మంచిది.ఈ సంఘం నిన్నువేలెత్తి చూపడానికి వీల్లేనంతస్థాయికి నువ్వుఉండాలని,ఐ.పి.ఎస్. అవ్వాలని,మోహన్‌కు చెప్తాడు.ఆయనచెప్పినవిధంగానే ఐ.పి.ఎస్.పరీక్షకోసం శ్రద్ధగాచదువుకుని, ఉద్యోగంసాధించుకుని ట్రైనింగ్‌కు వెళ్తాడు మోహన్.ఆకాశరామన్న ఉత్తరంద్వారా మోహన్ మంజుల మధ్య ప్రేమవ్యవహారం కృష్ణమూర్తికి తెలుస్తుంది.రావూజీతో వారిద్దరి వివాహం ఒప్పుకున్నట్లుగా నమ్మించి మంజుల ఇంటిఅడ్రస్‌ను తీసుకుని బెజవాడలో తనపలుకుబడి వుపయోగించి,ఒక పోలీస్ఇన్‌స్పెక్టర్‌కు లంచంఇచ్చి మంజుల వేశ్య అనే పబ్లిసిటీఇప్పించమని అడ్రస్ అతనికిచ్చివెళ్ళిపోతాడు కృష్ణమూర్తి.నాలుగైదురోజుల తర్వాత విజయవాడలో ఒక నాటక

సమాజంలో రిహార్సల్స్ చేసుకుని రాత్రిపూటరిక్షాలో ఇంటికివెళ్తున్న మంజులనుపట్టుకుని వేశ్య అనేనెపంతో పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్ళి కటకటాల్లోవేస్తారు పోలీసులు. ఆ స్టేషన్‌ఇన్‌స్పెక్టర్ అటూ, ఇటూ,పచార్లుచేస్తుండగా మంచిపరువంలోఉన్న మంజుల అతని కంటికి సదురుగా ఆనింది. అధికారం,అనువైనచోటూ అవకాశాలూ అతని కోరికకి సై అనడంతో కానిస్టేబుల్స్‌కు అందరికి పనిపురమాయించి పంపించివేసి మంజులనుబలాత్కరించి ఉదయాన్నే ఇంటికిపంపివేస్తాడు. ఆ రోజు నుండి మంజుల రాతిబొమ్మ అయి"ఇన్నాళ్ళకి ఈ అందాన్ని కుక్క ముట్టుకుంది. బొంబాయిలో తనమానాన్ని పోలీసులే రక్షించేరు. సొంతవూళ్ళో తనమానాన్ని పోలీసులేభక్షించేరు. ఇది వృత్తిదోషంకాదు. మనుషుల్లోని మనుషులదోషం"[1]అనుకుంటుంది. అలా రోజులుగడుపుతూ నాటకాలల్లోపాల్గొనినటిస్తూ,రాతిమనిషిగా భారంగా జీవితాన్ని కొనసాగిస్తూనే ఉంది మంజుల.

మోహన్‌ట్రైనింగ్‌ను పూర్తిచేసుకునిఐ. పి. ఎస్. అధికారిహోదాలో మంజులఇంటికి వస్తాడు. మంజుల తనతల్లిని,అక్క శారద,తమ్ముళ్ళను చూపిస్తుంది. మోహన్‌ని తీసుకుని ఒక పచ్చని విశాలమైన ప్రదేశంలోకి తీసుకువెళ్తుంది. తనకు జరిగిన అన్యాయంగురించి చెప్పకుండా అనాథులకీ,పతితులకీ,భ్రష్టులకీలోటులేని దేశం మనది,నా ఒక్కర్తినీ ఉద్ధరిస్తే ఏం సాధించినట్లు నువ్వు?అందుకే వాళ్ళందర్నీ ఉద్ధరించడానికి నువ్వాలోచించాలి. ఈ వ్యవస్థనే సంస్కరించడానికి నువ్వు పూనుకోవాలి. నా మీద ఆధారపడి ఉన్నవాళ్ళనువదిలేసి నీతో జీవిత భాగస్వామిగా జీవించడానికి చేతులు చాచలేను అని రోడ్డునపోతున్న కారును ఆపి,ఎక్కమని మోహన్‌ను పంపివేస్తుంది. త్యాగం తన బాధ్యత నిర్వర్తించడానికి తనవాళ్ళకోసం కలకాలం అందరికోసం ఒంటరిగానే ఉండిపోతుంది మంజుల. అనే వాక్యంతో ఈ నవల పూర్తవుతుంది.

**విశ్లేషణ: –**రాతిపువ్వు నవలలో తన కుటుంబంకోసం తన జీవితాన్నిత్యాగం చేసిన యువతి మంజులగాథ. ఆకలితో,దరిద్రంతో,పేదరికంలో కొట్టుమిట్టాడుతూ సగం ఆకలిబాధను తీర్చుకుని తన వారందరికోసం చిన్నతనం నుండే కష్టాలకుగురైన మంజుల కథ తెలుసుకుంటే కన్నీటిపర్యంతం అవుతాము. ప్రజల మానప్రాణాన్ని రక్షించాల్సిన పోలీసులే అధికారంతో మంజుల జీవితాన్ని నాశనంచేస్తారు.

మంజుల జీవితాన్ని మొదటగా తల్లిదండ్రులు వేశ్యాగృహానికి అమ్ముతారు. అక్కడి నుండి తప్పించుకుని అరుణాటీచర్‌సహాయంతో,నాటకాలలో స్థిరపడి సంపాదించుకున్నసొమ్మును తల్లి విచ్చలవిడిగా ఖర్చుచేస్తుంది. పెద్దకూతురు కాపురంకోసం చిన్నకూతురు మానాన్ని పణంగా పెడుతుంది తల్లి. మంజుల రూపురేఖలను,అందాన్నిచూసి ఎంతోమంది వశపరుచుకోవాలని

---

**1. సి. యస్. రావు బహుమతి నవలలు – రాతిపువ్వు, పుట: 24.**

చూస్తారు.కాని తన మనసును అర్థంచేసుకున్న మోహన్నేకోల్పోయి,చివరకు ఒంటరిగా మిగిలిపోతుంది.మంజుల త్యాగాన్ని సమాజపు దుర్మార్గాన్ని తల్చుకుని రాతిపువ్వుగా మారిన కళాకారిణి కథ.నాటకకళాకారులను ఆదరించి,గౌరవించాల్సిన అవసరం సమాజానికి వుండదనే భావనను కల్గింపజేసి,ఆలోచింపచేసిన నవల రాతివువ్వు.

## 2.4.3.రవళి:–

**నేపథ్యం:–**రవళి అనే నవల చతురమాసపత్రికలో ప్రచురణపొందిన సి.యస్.రావు రెండవనవల.ఈ నవలా రచనకు ముందు సమాజంతో ఒక సంఘటన జరిగింది.పాపులర్ నవలారచయితగా పేరొందిన ఒక రచయిత.కళాశాలలోని విద్యార్థినుల అభిమానాన్ని,ఆసరాగా, తీసుకుని ఒక యువతిని వశపరుచుకున్నాడు.ఆ యువతి తల్లిదండ్రులు ఆ రచయిత పై పోలీస్‌స్టేషన్‌లోకేసుపెట్టారు.ఆ మర్నాడు ఆ వార్త అన్ని వార్తాపత్రికల్లో అదే ప్రధానశీర్షికను ఆక్రమించింది.ఆ సంఘటనను ఆధారంగా తీసుకుని అలాంటి రచయితలు,సినిమాహీరోలు, క్రికెటర్స్,సెలబ్రిటీలవిషయంలో మహిళలు జాగరూకులై వుండాలని తెలియజేస్తూ'రవళి'నవలను సి.యస్.రావుగారు రాసినట్లు తెలిపారు.సెలబ్రిటీలు ఎవరైనా మనకన్నాగొప్పవారేమికాదని వారికి అంత క్రేజిఇవ్వాల్సినపనిలేదని,వారివారి రంగాలలో వారొక ముఖ్యస్థానాన్ని సాధించారు, తప్పఅంతకుమించి వారిలో గొప్పతనం ఏమిలేదనే విషయాన్ని తెలియజేసారు.వారూ మామూలు మనుషులే,ప్రజలకు కనిపించే వ్యక్తివేరు.కన్పించని మనిషివేరు,వారికి మానవ సంబంధమైన కోరికలు,ద్వేషాలు,అసూయలేకాకుండా క్రూరత్వం కూడా ఉంటుంది.కాబట్టి విద్యార్థినులు,స్త్రీలు అలాంటి వారివిషయాలలో ఎంతో జాగ్రత్తగా మసులుకోవాలని సి.యస్.రావుగారు'రవళి' నవల ద్వారా తెలియజేసారు.

**కథాపరిచయం:–**రవళి అనే నవలలో అభ్యుదయభావాలున్న రవళి అనే విద్యార్థిని యొక్క చైతన్యవంతమైన విజయగాధ.రవళి తాత రాఘవేంద్రరావు వయస్సు 60 సంవత్సరాలు. రవళికి చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో అన్నీతానైపెంచాడు.తన ఊరు పెద్దపల్లిగ్రామంలో పాఠశాలవిద్యను పూర్తిచేసుకున్న రవళిని హైద్రాబాద్‌లో ఉన్న యూనివర్సిటీ ఉమెన్స్‌కాలేజిలో డిగ్రీలో చేర్పిస్తాడు. ఆడపిల్లలకు చదువు ధైర్యాన్ని,సంస్కారాన్ని,చైతన్యాన్ని ఇస్తుందని భావించే రాఘవేంద్రరావు తన మనమరాలను డిగ్రీ చదువుకోసం హైదరాబాద్‌లోచేర్పిస్తాడు.సోమాజిగూడలో ఒక చిన్నపోర్షన్‌ను అద్దెకుతీసి వంటమనిషి యాదమ్మను సహాయంగా ఉంచుతాడు.రవళి అభ్యుదయ భావాలుకల యువతి. స్త్రీకిస్వేచ్ఛా,

స్వాతంత్ర్యాలు ఉండాలని కోరుకునేస్వభావంకలది.పుస్తకాలంటే ఇష్టం, మార్కెట్‌లోకి వచ్చే ప్రతికొత్తనవలలను,వివిధమాసపత్రికలలో వచ్చేఅన్ని సాహిత్యాంశాలను చదువుతుంది. కొన్నిరచనలకు ఉత్తరాలద్వారా రచయితలకు తనస్పందనను తెలిపేది.అలారవిఅనే ఒకనవలారచయితతోఉత్తరాలద్వారా పరిచయంపెరిగి అతనిరచనలకు ఆకర్షితురాలై అభిమాని అవుతుంది.

రవళి డిగ్రీచివరిసంవత్సరంలోఉండగా హైద్రాబాద్‌లోని ఓకాలేజీఫంక్షన్‌కు రవిని ఆహ్వానిస్తారు.అప్పుడు రవళి అతనివెంటే ఆ రోజంతాఉంటుంది.రవి రచనలలోనిలోపాలు, ఇతరసాహిత్యపుఅంశాల మీద వారిమధ్య చాలా చర్చలుసుదీర్ఘంగాసాగుతాయి.ఆ తర్వాతకాలేజి ఫంక్షన్‌లో రవి ఇచ్చిన ఉపన్యాసం,ప్రేక్షకులను,విద్యార్థులను బాగా ఆకట్టుకునగా దాంతో విద్యార్థినులు రవిచుట్టూచేరి షేక్‌హ్యాండ్స్‌లివ్వటం,ఆటోగ్రాఫ్‌లు,ఫోటోలు తీసుకుంటారు.రవిని కలవడంకోసం ఉదయాన్నే వచ్చిన రవళి అతనిమీదఉన్న అభిమానం కొద్దీసాయంత్రంవరకూ అతనితోనే ఉంటుంది.ఆ సాయంత్రం రవి,అతని స్నేహితుడు హరి,రవళి ముగ్గురు కలిసి హోటల్‌కువెళ్తారు.హరి తన బంధువుల ఇంటికివెళ్తున్నాననిచెప్పివెళ్ళిపోడంతో రవి,రవళిలు మాత్రమే ఉండిపోతారు.రవి తన మాటకారినేర్పుతోవశపరుచుకుని రవళిని అనుభవించాలని ఆమె చేతిని తనచేతిలోకి తీసుకుంటాడు.

రవళి ధైర్యంఉన్నయువతి,సంస్కారం,విమర్శతోపాటుమంచిచెడులను గ్రహించగలిగేశక్తి ఉన్నస్త్రీ.రవిమోసపూరితపు మాటలకులొంగిపోకుండా తనమనస్సులోనిమాటను నిర్భయంగా చెప్తుంది."అందరి ఆడవాళ్ళలాగా నేను కూడా మీచేత తాళికట్టించుకుని మీరెక్కడ తిరిగొచ్చినా, మీకోసం ఎదురుచూస్తూ,పిల్లల్నికని,పెంచుకుంటూ ఉండటం కాదు నాఉద్దేశ్యం మీ ఆలోచనల్లో మీ రచనావ్యాసంగంలో ఇంటాబయటా కూడా మీ నీడలాఉండాలని,మీ నవలలు కాలక్షేపంకోసం కాక,ప్రయోజనకరంగా ఉండాలని ఆశ.దీనికి మీరు ఔనంటే ఈ క్షణం నుంచే నేను మీదాన్నే, నాకు తాళిప్రధానంకాదు,మనస్సు,మనిషీ,నాసొంతం కావాలి.నాకుహక్కుఅక్కర్లేదు,కోరుకున్న మనిషితో కలిసిజీవించే అవకాశంకావాలి.జాపాల్‌సార్త్రే-గోనెల జీవితంలా కలిసి ఉండాలని, మీరు వివాహితుడైనా నాకుఇష్టమే అనిచెప్తుంది.దానికి రవి ఫ్రెండ్‌గా మీతో కలవడానికి మనిద్దరం ఏకాంతంగా ఒకటి,రెండ్రోజులు గడపడానికి నేనుసిద్ధమే.అంటుండగా మీరు ఆశించే దానికినేను రెడీకాదు.నేను మీనుంచి ఆశించే దానికిఔనంటేమాత్రం జీవితమంతా నేనుమీదాన్నే."[1]అని రవళి స్పష్టంచేస్తుంది.

రవళి ఆవేశం,నిర్ణయం,పట్టుదలచూసిన రవి లోపలభయపడుతూపైకి గాంభీర్యాన్ని

ప్రదర్శిస్తూ అక్కడినుండి రవళిని పంపించాలని మనమధ్యజరిగినఈ సంఘటన ఆధారంగా ఒక నవలను రాస్తాను.అందులో నీప్రశ్నకు సమాధానం దొరుకుతుందనిచెప్తాడు.అప్పుడు రవళి అతన్ని అసహ్యించుకుంటూ కోపంతో అక్కడి నుండి వెళ్ళిపోతుంది.రవి చెప్పినట్లుగానే ఒకవారపత్రికలో'మోహం'అనే నవల ధారావాహికగా వస్తుంది.దానిని చదువుతుంటే ఇద్దరిమధ్య జరిగినసంభాషణలు,సంఘటనలే తన కళ్ళముందు కన్పిస్తాయి.చివరకునవలాంతంలో నాయకుడ్నిమంచివాడిగాచిత్రించి,కథానాయికను ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రిస్తాడు.ఆవిధంగా రవళిని ఆత్మహత్యచేసుకోమని డైరెక్టుగా నవలద్వారా చెప్పడం రవళిని కోపానికి గురిచేస్తుంది. 'వీడుచెప్పినంత తేలికకాదు జీవితంఅంటే!వీడుఇచ్చే పరిష్కారం ఇదా!ఇలాంటి చవకబారు మనిషినా నేనుఆరాధించినది.అసలు ఈఆకర్షణకు కారణం అతని రచనాశక్తేనని గ్రహిస్తుంది.' అతనిపట్ల తనకున్న రచనాగ్లామరే తన్నీస్థితిని దిగజార్చిందనిభావించి,చదవాలి,చదవాలి, బాగారాయాలి రచయిత్రిని కావాలని నిర్ణయించుకుంటుంది.

రవళిని స్నేహితులైన రాణీ,వనజ,మంజులతో కాలక్షేపం కబుర్లనుకట్టివేస్తుంది.ఎప్పుడూ లైబ్రేరీలోని పుస్తకాలను చదవటంఆరంభిస్తుంది.తనకు డిగ్రీపబ్లిక్‌పరీక్షలుపూర్తిఅయిన తర్వాత కూడా లైబ్రేరీని వదలలేదు.ఆ ప్రాంతంలో జరిగే సాహిత్యసభలకు,సదస్సులకు సమావేశాలకు హాజరవుతూవుండేది.ఒకసారి తన ఇంటర్మీడియేట్ స్నేహితురాలు కళ్యాణి కలుస్తుంది.కళ్యాణిభర్త మోహన్‌రావు ఒక పత్రికలో పనిచేస్తుంటాడు.అతని ద్వారా'పూర్ణిమ'పేరుతో రచనలు ఒకరచయిత పరిచయం అవుతాడు.రవి అంత బాగాపాఠకులను ఆకర్షించలేకపోయినా,రచనల్లోమాత్రం ఆడంబరాలు మాత్రమే ఆడంబరాలు మాత్రంఎక్కడాకన్పించవు.పూర్ణిమ సహచర్యంతోసలహాలు తీసుకుంటూ రచనలుచేస్తూ రచయిత్రిగా రవళి తొలిఅడుగులు వేయనారంభిస్తుంది.రవళికి తాతరాఘవేంద్రరావు చనిపోయిన తర్వాత పూర్ణిమదంపతులు అండగానిలబడతారు, జరిపించాల్సిన కార్యక్రమాలను పూర్తిచేసిన తర్వాత వారింటికి రవళిని తీసుకెళ్తారు.ఒకరోజు హైద్రాబాద్‌ఇండస్ట్రీయల్‌ఎగ్జిబిషన్‌కు ఆదంపతులతోపాటు రవళి కూడా వెళ్తుంది.అక్కడ రవళి డిగ్రీస్నేహితురాలు మంజు కన్పించి వారింటికితీసుకెళ్తుంది.మంజు అన్న ప్రసాద్‌ఎం.బి.ఏపూర్తి చేసి సొంతంగా ఇండస్ట్రీపెట్టుకుంటాడు.బిజినెస్‌లో బాగానే సంపాదిస్తుంటాడు.అతనికి కాలేజిడేస్ నుండి కల్చరర్‌ఏక్టివిటీస్ అంటే అభిరుచి ఎక్కువ.సాహిత్యం అంటే ఆసక్తి.మార్కెట్‌లోకి వచ్చే కొత్తనవలలనుకొని చదువుతాడు.అలాఒకసారి రవళి పుస్తకంకొని చదువుతాడు.అది నచ్చడంతో అప్పటినుండి ఆమెరాసేపుస్తకం రవళి నవలలనుకొనటం ఆరంభిస్తాడు.ఆమె రాసిన పుస్తకాలన్నీ అతని దగ్గర ఉన్నాయి.

ప్రసాద్‌కు తన చెల్లి మంజు ద్వారా రవళి పరిచయంఅవుతుంది. రవళి రచనల మీద సమగ్రమైన పరిచయం ఉన్నందువల్ల ఆ రచనల్లోని లోపాలను సద్విమర్శచేస్తాడు. అలా వారి మధ్య రచయిత్రి అభిమానపాఠకుడుగా ఉన్న పరిచయం చక్కనైనస్నేహంగా పరిఢవిల్లుతుంది. రవళి ఆదిలాబాద్‌జిల్లాలోని గోండుల జీవితంగూర్చి నవల రాయాలని సంకల్పించుకుని వారి గురించి తెలుసుకోవడానికి అక్కడికి వెళ్ళడానికి సహాయంగా ప్రసాద్‌ను తీసుకెళ్తుంది. గోండుల ఆచారఅలవాట్లు,వృత్తి,సాంఘికఆచారాలు, పెళ్లివృత్తాంతాలు మొదలైన అంశాలను పరిశీలించి హైద్రాబాద్‌కు వస్తారు. ప్రసాద్ ఇచ్చినప్రోత్సాహంతో గోండుల మీద రెండునవలలు రాస్తుంది. ఆ రెండు నవలలు ఆమెకు మంచిపేరుతోపాటు అకాడమీఅవార్డులను తీసుకొస్తాయి. అలా 32 సంవత్సరాలు నిండని రవళికి అకాడమిఅవార్డుగ్రహీతలలోకెల్లా పిన్నవయస్కురాలు.

రవళి అవార్డును ఢిల్లీలో అందుకుంటుంది. ఆ అవార్డులకార్యక్రమాన్నికవర్‌చేయడానికి రేడియోరిపోర్టర్‌గా రవి ఇంటర్వ్యూకోసం రవళి వద్దకువస్తాడు. పాతపరిచయాన్ని అడ్డంపెట్టుకుని తనకోసమే కుమారిరవళిగా మిగిలిపోయిందని తెలుసుకుని నన్ను మీమనిషిని చేసుకోండి. జీవితాంతం మీవాడిగా ఉండిపోతాను. అందరూ ఉన్నా నా అన్నవాళ్లు నాకెవ్వరూలేరు. తనలోని రచయిత ఎప్పుడో మరుగునపడిపోయాడని రాయాలనిఉన్నా నాచేత రాయించేప్రేరణలేదని చెప్తారు. దానికి రవళి నా సమాధానం నాతో మా ఊరు పెద్దపల్లికి రండిఅంటుంది. ఆమె మీద ఆశతో రవి అక్కడికి వెళ్తాడు. రవికి"తానుఉంటున్న హవేలిగురించి,తనతాతగురించి,తల్లిదండ్రులు తనఆస్తిగురించిన అన్నివివరాలను రవళి చెప్తుంది. తన బాల్యస్మృతులను తాను చిన్నప్పుడు పడుకున్నఊయల,ఆడుకున్నకొయ్యగుర్రంబొమ్మ,ఇష్టంగాదాచుకున్న అన్నివస్తువులను చూపిస్తుంది. హంగుఆర్భాటాలకు ఇష్టపడని రవళి తనఅధికారాన్ని,దర్పాన్ని అతనిముందు ప్రదర్శిస్తుంది. తనకు ఇంతపేరురావడానికి కారకులైన,గురువులైన పూర్ణిమదంపతులను తనకు కాబోయేశ్రీవారుప్రసాద్‌ను పరిచయంచేయటంకోసం నిన్నుతీసుకువచ్చానని చెప్తుంది. అప్పుడు రవి పదిహేనేళ్ళక్రితం నువ్వుఎదగనప్పుడు నేను కావాలి. ఈవేళ నువ్వుఎదిగాక నాతోఅవసరం లేదు. నేను అక్కరలేదు."[1]అని తెలుసుకుని వెళ్ళిపోతాడు. ఒకప్పుడు రవి ఆఆలోచనల్లో,రచనల్లో, ఇంటాబయటా తనదానిలాఉండాలనీ అతని రచనలు సామాజికప్రయోజనంకల్గాలని రవళి ఆశించింది. దానిని రవి వేరేవిధంగా అన్వయించుకున్నాడు. అదే రవళి తనరచనల్లో తప్పనిసరిగా సమాజాభ్యుదయం ఉండాలని అనుకుంది. అలా తనకు అన్నివిధాలుగా రచనా వ్యాసంగంలో ప్రోత్సహించిన అతన్ని జీవితభాగస్వామిగా స్వీకరించాలని రచయిత్రిరవళి ముందడుగు వేయడంతో నవల పూర్తవుతుంది.

**విశ్లేషణ:–**ఈ నవలలో విద్యార్థిదశనుండి అభ్యుదయభావాలున్నయువతిరవళిగా కన్పిస్తుంది.రవళిలాంటి అమ్మాయిలు ఉన్నసమాజంలో మహిళలపట్ల గౌరవమర్యాదలు పెరుగుతాయి.నేడు సెలబ్రెటీలవిషయంలో కొందరు స్త్రీలు ఎలా దగాపడిమోసపోతున్నారో పత్రికల్లో,టీవీల్లో,ప్రసారమాధ్యమాల్లో చూస్తూనేఉన్నాం.అభిమానంలో రచయిత రవి దగ్గరికి వెళ్ళిన రవళినిలోబరుచుకోవాలనుకున్న వాడినుండి చక్కని సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తుంది. సెలబ్రెటీస్ అనే అహంకారభావంలో రవళిని తృణప్రాయంగాచూస్తూ తిరస్కరిస్తాడు.అదే రవి జీవితంలో అన్నీకోల్పోయి తనదగ్గరకు వచ్చినప్పుడు అవమానించకుండా,కనువిప్పును కల్గిస్తుంది. అలా రవళి ప్రతి యువతికి ఆదర్శమహిళగా నిలుస్తుంది.

## 2.5.దళిత నవలలు:–

తరతరాలుగా అగ్రకులాలచేత,సాంంఘికంగా,ఆర్థికంగా అణచివేయబడ్డవర్గాల ప్రజలు దళితులు.అలా కులప్రాతిపదికన అణచివేతకు గురైనవారిఆక్రందనల అక్షరరూపమే దళితసాహిత్యం.తెలుగులో దళితసాహిత్యం ఆవిర్భవించి,సమాజాన్ని దళితుడిని నాయకునిగాచేసి, దళితరచయితలులేకాక అగ్రకులరచయితలు కూడా రచనలుచేస్తూ,తెలుగుసాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నారు.దళితసాహిత్యం గుర్రంజాషువా రచనలతో ప్రారంభమై1910లో 'మాలవాంఢ్రపాట'తో వెలుగులోకివచ్చి,నేడు ఒక ఉద్యమంగా ఏర్పడి,అనేక శాఖోపశాఖలుగా విస్తరించింది.

దళితసాహిత్యం తొలుతపాటతోఆరంభమై,అన్ని సాహిత్య ప్రక్రియల్లోకి ప్రవేశించింది. అన్నిప్రక్రియల్లోనూ దళితులే కావ్యనాయకులుగా అగ్రస్థానాన్నేపొందుతున్నారు.అనేకమంది దళితకవులు దళితుల అభ్యున్నతికోసంపాటుపడిన దళితనాయకుల్ని దళితఉద్యమనిర్మాతల్ని, దళితసంస్కర్తలను,స్తుతిస్తూ,కీర్తిస్తూ,దళితులపై జరుగుతున్న అన్యాయాల్ని,అణచివేతలను ఎదురిస్తూ,ఏకకంఠంతో నినదీస్తూ,లోకానికిఎలుగెత్తి చాటుతున్నారు. బ్రాహ్మణుల అస్పృశ్యతను, అగ్రకులాలదౌర్జన్యాలకూ,దోపిడీలకు నిత్యం బలవుతున్న వారికి అండగా నిలబడి వారిలో చైతన్యాన్నికల్గిస్తుంది దళితసాహిత్యం.మానవులంతా సమానమేఅని,ఉద్యమస్థాయిలో పోరాటాలనుచేస్తూ,గాంధీదృక్పథాన్ని తిరస్కరిస్తూ,అంబేద్కర్ దృక్పథాలను,ఆశయాలను, అంగీకరిస్తూ,ఆచరిస్తూ,దళిత ప్రజలకు ప్రభోదాన్నికల్గిస్తూ,దళితకవులు,రచయితలు, సాహిత్యసేద్యాన్ని చేస్తున్నారు.

దళితులకోసం దళితరచయితలు సృష్టించే సాహిత్యమే దళితసాహిత్యం అనే భావన సరైనదికాదు.వారి అభివృద్ధికోసం అగ్రవర్ణాల రచయితలు సృష్టించిన సాహిత్యం కూడా

దళితసాహిత్యమే అవుతుంది.కానీ దళితేతరులు సృష్టించిన సాహిత్యంకన్నా,దళితులు సృష్టించిన సాహిత్యంలోవాస్తవరూపం,సహజత్వానికి,అద్దం పడుతుంది.వచనకవిత్వం,కథలు,నవలలు, నాటకం,ఏకాంకికలు,నాటికలువంటి ప్రక్రియల్లో దళితసమస్యల్ని ఇతివృత్తాలుగా తీసుకుని, రచనలు చేస్తున్నారు.అలా దళితుల్ని నాయకులుగా తీసుకుని,దళితులసమస్యల్ని సాధ్యమైనంత ఎక్కువగా చిత్రించబడడానికి అవకాశం ఉన్న సాహిత్యప్రక్రియగా నవలది అగ్రస్థానం.తెలుగులో తొలిదళితనవలగా 1913లో తల్లాప్రగడసూర్యనారాయణ రాసిన'హేలావతిని'పేర్కొంటారు. తర్వాత వేంకటపార్వతీశ్వర కవులు రాసిన'మాతృమందిరం'1919లో ఉన్నవలక్ష్మీనారాయణ రాసిన'మాలపల్లి'నవలలు ముఖ్యమైనవిగా తెలుగునవలావికాసంప్రారంభకాలంలో చెప్పుకుంటారు.ఆ తర్వాత దళితసాహిత్యోద్యమంరావడంతో దళితుల అభ్యుదయానికి సంబంధించిన సాంఘిక,రాజకీయ,ఆర్థిక,వైజ్ఞానికరంగాల్లో చైతన్యంకోసం రాయబడిన దళిత నవలలు ఎన్నోవచ్చాయి.అలా రాసిన వారిలో సి.యస్.రావుగారిని కూడా ఒకరిగా చెప్పుకోవచ్చు.

సి.యస్.రావుగారు రాసిన నవలల్లో దళితులసమస్యలను పరోక్షంగా చెప్పబడిననూ, దళితుడినే ప్రధాననాయకునిగా చేసుకుని ప్రత్యక్షంగానే వారిసమస్యలని చిత్రించబడిన నవల కమలమ్మకమతం.

## 2.5.1.కమలమ్మ కమతం:-

**నేపథ్యం:-**సి.యస్.రావుగారు కమలమ్మకమతం నవల రాయడానికిముందుఎంతో నేపథ్యంవుంది.సి.యస్.రావురాసిన'బంగారమ్మకమతం'అనే కథను ముప్పాళ్ళరంగనాయకమ్మ గారి సంపాదకత్వంలో వసుధమాసపత్రికలో ఆచ్చయింది.ఈనాడు దినపత్రిక పత్రికారంగంలో అగ్రస్థానంలో ఉంది.ఆ యాజమాన్యం నవలల కోసం చతుర,కథలకోసం విపుల,రైతులకోసం అన్నదాత,తెలుగు భాషాభివృద్ధికోసం తెలుగువెలుగు,వంటి మాసపత్రికలు వెలువరిస్తున్నారు. తెలుగులో తొలి నవలా మాసపత్రికగా చతుర పత్రిక రికార్డు సొంతంచేసుకుంది.ప్రతి నెల ఒకనవలను పాఠకులకు అందించటం దాని లక్ష్యంగా వుంది.

అప్పట్లో నవలాసాహితీలోకాన్ని రచయిత్రులు ఏలుతున్నారు.రచయిత పేరునుబట్టి పత్రికబ్రతకకూడదు.కంటెంట్విలువలనుబట్టి పత్రికబ్రతకాలి.అందుకే కొత్తరచయితచేత కొత్త నవలలను రాయించాలను ఉద్దేశ్యంతోఈనాడుసంపాదకుడైనచలసానిప్రసాద్ ఆదేశానుసారం సి.యస్.రావుగారు'బంగారమ్మకమతం'అనే కథను ప్రథమనవలగా ఆరంభసంచికలో వెలువడింది.ఈ నవలే చతురపత్రికలో ప్రథమనవలగా ఆరంభసంచికలో వెలువడింది.ఆతర్వాత దానిని ప్రసాద్ఆర్ట్స్ప్రొడక్షన్స్వారు ప్రత్యగాత్మ దర్శకత్వంలో సినిమాగా నిర్మితమైంది.ఇప్పటికీ

ప్రతి నవలాకారుడు చతుర పత్రికలో తన నవలముద్రణకావటం గొప్పగాభావిస్తారు. చతురపత్రిక స్థాపించి30సంవత్సరాలు నిండినసందర్భంగా ముద్రించబడిన ప్రముఖుల అభిప్రాయాలు ప్రశంసలలో తొలి చతుర నవలారచయితగా సి.యస్.రావుగారు గుర్తింపుపొందారు.

**కథాపరిచయం:**–కమలమ్మకమతం అనే నవలలో దళితుడైన పాలేరు రాముడు చైతన్యవంతమైనగాథ.

ఒక చిన్నేటినది ఒడ్డున రామన్నపాలెంగ్రామంలో రాజవీధిని ఆనుకుని ఎనిమిది చిన్న వీధులు,తూర్పున పెద్దచెరువు,పడమర చిన్న ఏరు ఆ ఏటికి అవతలగూడెం,పేటలు వుంటాయి. ఆ గూడెంకానిపేటప్రజలు గ్రామంలోకి రావాలంటే ఏరును ఈదుకుంటూ రావాల్సిందే. ఆ గ్రామంలో50ఎకరాలభూస్వామి రాయలందొర. అతడు ఈ ఊరికి సర్పంచ్, ఆఊళ్ళోని ఇళ్ళంన్నింటి కంటే అతని ఇల్లేపెద్దది. ఆ ఇంటిస్త్రీలు బయటిమనుషులకు కన్పించకుండా మధ్య మండువా గుమ్మానికి వేళాడుతూఉండే తెరవెనుక నుండే మాట్లాడతారు. అలా తరతరాలుగా వస్తున్నతెరను గౌరవిస్తూనే ఉంటారు. ఆ ఊరి పూజారిఅప్పలాచారి పెళ్ళిసంబంధం చూసి రాయలుకు,కమలమ్మతో వివాహం జరిపిస్తారు. వారికి ఒకబిడ్డ పుట్టిన తర్వాత జబ్బుచేసి రాయలు చనిపోతాడు. ఆ ఆస్తినికాపాడటంకోసం,అజమాయిషీ చేయడానికి కమలమ్మ దగ్గరకి అన్న నరసింహం వస్తాడు. అతనికి ఉన్నచెడువ్యసనాలకు,అవసరాలకు ఆస్తికరిగిపోవటమే కాక,ఒక సంవత్సరంలోనే అప్పు చూపించడంతో,ఆస్తి వ్యవహారాలకు, వ్యవసాయం పనులు చూసుకోవటంవంటి వాటిని కమలమ్మ తన చేతిలోకి తీసుకుంటుంది. ఆమె కాపురానికివచ్చి ఎనిమిదేళ్ళు అవుతుంది. ఆమె వచ్చేనాటికే ఆ ఇంటిలో వంటమనిషిగా చుక్కమ్మ, పనిమనిషిగా పుత్రమ్మ,పాలేరుగా రాముడు,చాకలిగా మంగమ్మలు ఉంటారు. రాయలు చనిపోయే నాటికి రాముడు వయస్సు25సంవత్సరాలు పొలాలకు,పశువులకు,ఇంటిలో పాలేరుగారాముడు నమ్మకస్తునిగా ఉండడంతో అతని ఆధారంతో కమలమ్మ ఆస్థిని,కమతాన్ని అభివృద్ధి చేనుకుంటూ పిల్లాడిని పెంచుతుంది.

కమలమ్మ ఆస్తిని,ఆమె యవ్వనాన్నిదోచుకోవాలని ఆ ఊరి ప్రెసిడెంట్ వెంకటయ్య, మునసబురంగారావు,పూజారి అప్పలాచారిలు కలిసి ఎన్నోరకాలుగా రాయబార ప్రయత్నాలు చేస్తారు. ఆ ముగ్గురూ చిల్లరదేవుళ్లుగామారి ఆ ఊరిని దోచుకోవటంఆరంభించారు. కమలమ్మను లొంగతీసుకోవాలని నరసింహాన్నిచేరదీసి బాగాతాగించి,అతని చేత రెండుప్రాంశరీనోట్లు మీద 20వేలరూపాయలు తీసుకున్నట్టుగా రాయించుకుంటారు. దానితో అన్నాచెల్లెళ్ళ మధ్య గొడవ అవుతుందని భావిస్తారు. కమలమ్మ ఆరెండు ప్రామిసరీనోట్లను తీసుకుని,వారికి డబ్బులుఇస్తుంది.

తన అన్న వల్ల కుటుంబగౌరవం చెడిపోతుందని భావించి మరొక 20వేలుడబ్బులుఇచ్చి,ఇల్లు వదిలివెళ్ళిపొమ్మంటుంది. చూడడానికి తిరిగిరావద్దు. డబ్బు అవసరంవుంటే ఉత్తరంరాస్తే పంపిస్తానని చెప్తుంది. నరసింహం ఆ డబ్బుతో పట్టణంలో క్లబ్బుల్లో పేకాటఆడుతూ,గుర్రపు పందాలుకు బెట్టింగులువేస్తూ,లాటరీ టికెట్లుకొంటూ జీవితాన్ని కొనసాగిస్తూండగా అదృష్టం కలిసివచ్చి,లక్షన్నర డబ్బుల లాటరీ తగలటంతో బేబీ అనే వేశ్యను ఉంచుకుంటాడు. బేబి ఆ డబ్బుకోసం చలపతి అనే వ్యక్తితో కలిసి నరసింహాన్ని హత్యచేస్తాడు.

కమలమ్మపై మోజుపెంచుకున్న ప్రెసిడెంట్,ఇంటి చాకలిమంగమ్మద్వారా రాయబారం నడుపుతాడు. దానికి కమలమ్మ'ఒకచేత్తో మంగికొప్పుపట్టుకుని,రెండోచేత్తోకాలుకుఉన్నజోడు తీసి,ఆదవడా,ఈ దవడా తగిలేచోటూ,తప్పేచోటూ అని కాకుండా శక్తి కొద్ది మంగిని చితక బాదుతుంది'. దాంతో మంగమ్మ ప్రతీకారం కోసం ఎదురు చూస్తూంది. ఆ ముగ్గురు చిల్లర దేవుళ్ళు వేసిన రెండుఎత్తుగడలు పారకపోవడంతో కమలమ్మకమతాన్ని అంటిపెట్టుకుని ఆమె అభివృద్ధికికారకుడై నిజాయితీగా పనిచేస్తున్న ఆ ఇంటిపాలేరు రాముడిని తమవైపుకు మళ్లించు కోవాలని పన్నాగాలు పన్నుతుంటారు.

రామన్నపాలెం గ్రామానికి చివరన ఉన్నగూడెంలోని ప్రజలు దళితులు. వారు ఆ గ్రామంలోకి రావాలంటే ఏరుదాటుకుని వస్తారు. ఆ గూడెంవాడు అయిన రామునికి చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో తండ్రి మరొకపెళ్లి చేసుకుంటాడు. రాముడిని తన అమ్మమ్మ పుత్రమ్మ పెంచుతుంది. పుత్రమ్మ పనిచేసే ఇంటిలో రాయలు ఇంటిలో రాముడిని చిన్నవయస్సులోనే పశువులకాపరిగా చేర్పిస్తుంది. రాముడు పనిలోకి చేరిన నాలుగేళ్ళకు కమలమ్మ ఆ ఇంటికి కోడలుగా వస్తుంది. రాయలు మరణంతో పుట్టిన మగబిడ్డను పెంచిపెద్దచెయ్యాలని ఆస్తిని రాబందుల పాలవుకుండా అభివృద్ధిలోకిరావాలని భావించి,ఆ ఇంటి వ్యవహారాలు అన్నింటినితన చేతిలోకి తీసుకున్న కమలమ్మకు పాలేరురాముడి అండతో50ఎకరాలభూమిని 60ఎకరాల కమతానికి పెంచుతాడు. పుత్రమ్మ తన చివరసమయంలో తన అక్కకొడుకు అప్పలరాయుడు కూతురు రత్నాన్ని పెళ్లిచేసుకోమని రాముడిని కోరుతుంది.'మా మామ్మసావుబతుకుల్లో వుందండీ, నన్ను పక్కలో కూసోబెట్టుకుని అది కన్నుమూసేలోపునే నిన్నుపెళ్లిసేసుకోమని,బతిమిలాడిందడీ. గూడెంలోని వాళ్ళందరూ కూడా ఆ ముసల్ది నిన్నుపెంచిపెద్దసేసిందిరా!దాని కడసారపుకోర్కె తీర్చడం నాయెంరా,అన్నారని తాను రత్నాన్ని పెళ్లిచేసుకున్నాననే విషయాన్ని కమలమ్మకు చెప్తాడు'రాముడు. వారిపెళ్ళైనతర్వాత పుత్రమ్మ చనిపోతుంది. రాముడు,రత్నం భార్యభర్తలిద్దరూ అన్యోన్యంగా జీవిస్తూ,కమలమ్మకమతంలోనే పనిచేసుకుంటూ బ్రతుకుతుంటారు.

ప్రెసిడెంటు,మునుసుబు,పూజారులు కలిసి కమలమ్మకోసం,ఆమె కమతంకోసం గుంటనక్కల్లాగ కాచుకూర్చుంటారు.ఆమె కమతంనుండి రాముడ్ని తప్పించాలని పథకాన్ని పన్నిఅమలుపరుస్తాడు.కమలమ్మపొలంలోఉన్న మోటారును దొంగతనం చేయిస్తాడు.పొలంలో వేసిన వరికుప్పకు నిప్పుపెడతారు.దానిని కాపాడేప్రయత్నంలో రాముడిశరీరంకాలి,గాయాల పాలవుతుంది.దానిని ఆసరాగ తీసుకుని ప్రెసిడెంట్ సానుభూతినిచూపిస్తూ కమలమ్మ దగ్గరకువచ్చి,కేసుపెడదామని రాముడ్ని,పాలేరులందరినీ కలిపి తిడతాడు.రాముడు నేను పడిన యాడాది కస్తమూ,బుగ్గయిపోయిందమ్మగారు అంటూ భోరునఏడుస్తూచేతులెత్తి కమలమ్మకి దండంపెడుతూ ఆమె పాదాల దగ్గర కుప్పలా కూలిపోతాడు.కమలమ్మ'కాలిన రాముడి శరీరాన్ని చూస్తూ కాలినగాయాలమీద నిమురుతూ,పోనీలేరా!పంటతగలపెట్టేరు కానీ చేను తగలబెట్టలేదుగా,వచ్చే యేటికి మళ్లీ పండుతుంది.ఎవరో కిట్టని వెధవలుచేసి ఉంటారు.మనం పచ్చగా ఉండటంచూసి కిట్టనివాళ్ళు కళ్ళల్లో నిప్పులుపోసుకుని ఉంటారు.పంటకోసం ప్రాణాలను పణంగాపెడతావా అని ఓదార్చుతుంది'ఆమె అలా అనడంతో ప్రెసిడెంట్ ఖంగుతింటాడు.

ప్రెసిడెంట్ ఏవిధంగానూ కమలమ్మను కబలించలేమని తెలుసుకుని చివరిఅస్త్రంగా రాముడికి,కమలమ్మకి మధ్య అక్రమసంబంధం ఉందని మంగమ్మచేత ప్రచారం చేయిస్తాడు.ఆ విషయాన్ని ఆ నోటా,ఈ నోటా విన్న రత్నం తన భర్త రాముడిని నిలదీస్తుంది.దానితో రాముడు ఆ విషయాన్ని ప్రచారంచేస్తున్న మంగమ్మను చాకిరేవువద్దపట్టుకుని తిడతాడు,కొడతాడు, చంపుతానని అంటాడు.ఆ మర్నాడు మంగమ్మ హత్యకు గురౌతుంది.ఆ హత్యానేరాన్ని రాముడే చేసాడని ప్రజలు,పోలీసులు నమ్ముతారు.కాని మంగమ్మ చేసిన రంకుతనాన్నికళ్ళారా చూసిన ఆమె కొడుకే చంపానని పోలీసుల ముందు నిజాన్ని ఒప్పుకుంటాడు.అలా రాముడు నిర్ధోషిఅని తెలిసిపోవడంతో మరొకసారి చేతికి అందివచ్చిన అవకాశం తప్పిపోయిందని ప్రెసిడెంటు బాధపడతాడు.

కమలమ్మ తనకొడుకును పట్టణంలో చదువుకోసం గురుకులంలో చేర్పిస్తుంది. కొంతకాలం తర్వాత కమలమ్మ చవకబారు అశ్లీలసాహిత్యాన్ని చదవడంతో మనసుఅదుపుతప్పి, శారీరకమైనవాంఛలు ఆరంభమవుతాయి.రకరకాల చిలిపిమాటలతో,చిత్రమయినప్రవర్తనతో, అల్లరచిల్లరచేష్టలతో రాముడిని గిలిగింతలుపెట్టినా,వాడి అచంచలమైననిగ్రహానికి నీతిముందు కమలమ్మ ఓడిపోతుంది.దానితో రాముడిని అసహ్యించుకోవటం ప్రారంభిస్తుంది.తనకులేని దాంపత్యసుఖం రత్నానికి ఉన్నందుకు ఆమెమీద ఈర్ష్యపడి,సూటిపోటి మాటలతో బాధ పెడుతుండేది.రాముడు భార్య రత్నానికి నెలలునిండుతాయి.కమలమ్మ'గొడ్లపాకలోవున్న

కొత్తగౌడుగేద,ఈనమోపుకొస్తుంది.ఒకరోజు వర్షం కురుస్తుంది.గూడెంలో రత్తికి......ఈయాలో రేపోపురుడొచ్చేలా వుంది.వంటరిగా వుంటదని ఆ రాత్రికి ఇంటికి వెళ్తానంటాడు రాముడు.దానికి కోపం వచ్చిన కమలమ్మకు నువ్వు ఇంటికివెడితేతీరా ఆ గేదె ఈని మాయి ఎవరు తీస్తారు?దూడకి గోళ్లెవరు గిల్లుతార్రా?మాయితినేస్తే గేదె ఎందుకేనా పనికొస్తుందా?నువ్వెళ్లకపోతే దాని పురుడు జరగదా?గూడెంలో ఇంక జనంలేరు.నీఇల్లుతప్పమరోఇల్లులేదు.తప్పునీదికాదురా...నీకు పెళ్లయిన తర్వాత పెళ్లాంతప్పమేం,ఎవరం కనబడ్డంలేదు.నా రెండువేలరూపాయల గేదె ఎలాపోతేనీకేం?నీపెళ్లాం బాగుంటే నీకుచాలు'అనడంతోఏమీ అనలేక ఎదురుచెప్పలేకరాముడు ఆ రాత్రి అక్కడే ఉండిపోతాడు.ఆ రాత్రికి గేదె ఈనగా దూడకు గోళ్ళుతీసి దంచినవడ్లుగేదెకు తినిపిస్తాడు.గేదెవేసిన మాయిని బయట పారేసి జున్నుపాలు పితికిఇంట్లోకి ఇస్తాడు. తెల్లవారుజామునే ఏరుదాటి గూడెంలోకి వెళ్ళేసరికి తన ఇంటిముందు జనం గుమిగూడి వుండటాన్ని చూసి పరిగెత్తుకుంటూవెళ్తాడు.చాప మీద పడుకోబెట్టి ఉంచిన రత్నాన్నిచూసి భోరునఏడుస్తూ పడిపోతాడు రాముడు.

ఆగూడెంలోని 80ఏళ్ళవృద్ధుడు,కులపెద్ద నారయ్య ఏడుస్తున్న రామునితో రాత్రి రత్నానికి ప్రసవనొప్పులు వచ్చాయి.శిశువు అడ్డంతిరిగిందని పట్నానికి పంపిద్దామని గూడెంలోని మనిషిని రాత్రి నీ దగ్గరికిపంపగా వెళ్ళినమనిషి తిరిగొచ్చాడు.'నువ్వు పట్నంఎల్లేవని లోగిట్లోలేవని మీ అమ్మగారు సెప్పిందట.నువ్వుగూడెంలోని ఉంటే మంచం సవారీకట్టేనా దాన్నియేరు దాటించి ఊళ్ళోకి తీసుకెళ్ళి వొయిద్యం చేయించేవాళ్ళం.మడిసిదక్కులోలేదో,నీకు కడసారి సూపేనాదక్కేది, సివరికి దానిక్కూడా నోసుకోలేదు రా నువ్వు'అంటాడు.రాత్రి తనకోసం మనిషివచ్చాడని,తన యజమాని పట్నంవెళ్ళానని అబద్ధంచెప్పటం తను ఉంటే రత్నంబతికేదని,కనీసం చివరిచూపుకు కూడా నోచుకోలేకపోవడానికి కమలమ్మ కారణం అని తెలుసుకున్న రాముడు కత్తిపట్టుకుని, ఏరుదాటి కమలమ్మ ముందు నిలబడ్తాడు.'నేను రాత్రి పట్నంఎళ్లేనా?లోగిట్లోలేనూ,నీ రెండు వేలరూపాయల గేదెకోసం నా పెళ్లాంపేనం బలిగొంటావా?గొప్పింటి గేదె పానంకంటే పేదోడి పెళ్లాంపానంచవకమ్మా! నా కండలు కరిగించి ఏభైఎకరాల కమతాన్ని అరవైఎకరాల సేసేను.'అందుకే నీకళ్ళు డబ్బుతోపొరలు కమ్మేశాయి.నీ కళ్ళు ఎలా తెరిపించాలో నాకు తెలుసు అని కత్తిని ఎగరేసిపట్టుకుంటాడు.కమలమ్మ భయపడి కెవ్వనకేకవేసి తనని చంపవద్దని దీనంగా చేతులు జోడిస్తుంది.ఛ..నిన్ను చంపుతాననుకున్నావా అమ్మా!అన్నంపెట్టే తల్లిమీదకత్తిఎత్తేంత ఎదవనికాన్నేను.నిన్ను కన్నతల్లిగా చూసుకునేవోణ్ణి,కామించేబుద్ధి,ఆడికొంపకూల్చేబుద్ధి నీదమ్మా, నాకలాటియిసేతకాదు,నీకెలా బుద్ధిచెప్పాలో నాకు తెలుసు.'అనిచెప్పి పొలంవైపుకి రాముడు

వెళ్ళిపోతాడు.తానుపెంచిన చెరుకుతోట,అరటి తోటలను కత్తితో నరుకుతూనే ఉంటాడు. అందులోనే కమలమ్మ పతనాన్ని చూస్తాడు.ఆ మర్నాటినుండి రాముడు ఆ కమతంలోగాని గూడెంలోగానీ ఎవరికి కనిపించలేదు.

కమలమ్మకు తనదగ్గరపాలేరుగా బ్రతికినరాముడు పరశురాముడునిగా కనిపించేసరికి చంపుతాడనే భయంతో గజగజవణికిపోతూ,స్పృహతప్పిపడిపోతుంది.దానితో మానసికక్షోభకుగురై వ్యాధిగ్రస్తురాలౌతుంది.అవకాశం కోసం ఎదురుచూస్తున్న ప్రెసిడెంటు,మున్సబు,పూజారీలు నాటువైద్యంపేరుతో రోజుకొకరు చొప్పున కమలమ్మ దగ్గరికివెళ్ళి ఆమె శరీరాన్ని మర్ధనాచేస్తుంటారు.అలా ముగ్గురు గుంటనక్కలకీ,చివరకు కమలమ్మ,కమలమ్మ కమతం గుప్పిట్లోకి చిక్కాయని సంబరంగా ఉంటారు.'కృష్ణుడిలా,బ్రతకరా అని చిలక్కి చెప్పినట్టుచెప్తే విన్నాడుకాదురాముడు.రాముడిలాగే బతుకుతానని అడవులపాలైపోయాడు.కమలమ్మ, కమలమ్మకమతం మన పాలయ్యింది.మధ్యగుమ్మం తెరవాలిపోయిందని'ఆచారి అనడంతో ఈ నవల ముగుస్తుంది.

**విశ్లేషణ: –**కమలమ్మకమతం నవలలో గ్రామీణవాతావరణంచక్కగాచిత్రించబడింది. మనదేశప్రజలు వ్యవసాయరంగంమీద ఎంతగా ఆధారపడ్డారో అందరికి తెలిసిన విషయమే. పల్లెల్లో అన్నిరకాల అధికారాలను చెలాయించే భూస్వాములతోపాటు వారికింద అణగద్రొక్కబడే బలహీనబడుగుజీవులు దళితప్రజలకుఎదురయ్యే సమస్యలు,వాటి నుండి తప్పించుకోవడానికి పరిష్కారమార్గాలుకోసం వారుచేసేప్రయత్నాలు తీరుతెన్నులను అత్యంత సహజంగా చిత్రించిన నవలఇది.

కమలమ్మకమతం నవలలో ప్రధానపాత్రలు కమలమ్మ,రాముడుస్వార్ధచింతనకూ లోలోపల అసూయకుమనిషిరూపం కమలమ్మ.యజమాని చేసినమోసాన్ని,స్వార్థాన్ని,ద్రోహాన్ని గ్రహించిన రాముడు.వారికిఆదాయమిచ్చేపంటలనునాశనంచేసివారినిఆర్థికంగాదెబ్బతీస్తాడేగాని, వారిపైదాడిచేయలేదు.కోపంతో ఉన్నా విచక్షణజ్ఞానాన్ని కోల్పోలేనివివేకి రాముడు.ఈ విధంగా దళితుడైనరాముడు ఆమె కమతాన్ని నాశనంచేసి అందులోనే ఆమె పతనాన్నికాంక్షించినటువంటి చైతన్యవంతుడైన రాముడిగాథ.

నిజాయితీకి,నిఖార్సయిన మనిషికిమారురూపం రాముడు.రాముడిఅండతోతన అభివృద్ధికికారకుడయ్యాడని తెలిసికూడా అతనికి తీరనిద్రోహం చేసింది కమలమ్మ.అలాంటి కమలమ్మ,కమలమ్మకమతం కూడా చివరకు గుంటనక్కలపాలయి పతనమైపోతుంది.మనం ఎదుటివారిలో మంచినికోరుకుంటే మనకు మంచే జరుగుతుందికాని అసూయ,ద్వేషాలతో

పతనాన్నికోరుకుంటే అదే మనకు జరుగుతుంది.అదే మనకు జరుగుతుంది.అదే విషయం అవగతమయ్యేట్లు రచయిత ఈ నవల చిత్రించినట్లు తెలుస్తుంది.

భూస్వాములు,అగ్రకులాల వారిదగ్గర పనిచేసే దళితబహుజనులారా జాగ్రత్త...వారు చూపే పెదాలపై మాటలను,చూపించే మోసపుఆప్యాయతలకు లొంగిపోకండి.తమ జీవితాలను తమ వారిని కాపాడుకొమ్మని బానిసగాఆత్మాభిమానాన్ని వదులుకొని బతకవద్దనే విషయాన్ని సి.యస్.రావుగారు కమలమ్మకమతం నవలలో చక్కగా చిత్రించటంజరిగింది.

## 2.6.అలభ్యనవలలు:–

సి.యస్.రావుగారు రాసిన మూడు నవలలు అలభ్యంగా వున్నాయి.అవి 'అగ్నిపర్వతం','తపస్వి','సౌందర్యసంగమం.'

## 2.6.1.అగ్నిపర్వతం:–

సి.యస్.రావుగారు రాజమండ్రిఆర్ట్సుకాలేజీలో డిగ్రీలో చదువుకుంటున్నసమయంలో రాసిన నవలఇది.డిగ్రిలో విద్యార్థిగా ఉన్నప్పటికే రావుగారు నాటకకళాకారుడునిగా,నటునిగా, SFIలో ఉద్యమనాయకునిగా,వక్తగా మంచిపేరును సాధించారు.తన మనసులో ఏదో రాసి సమాజానికి అందించాలని అనుకునేవారు.తన స్నేహితుడుపి.వి.రత్నం ఏలూరులో రత్నగర్భ దినపత్రికకు ఎడిటర్గాఉండి 'మచ్చుతునకలు'అనే కథాసంపుటి వెలువరించారు.ఆ కథలను చదివి తనుకూడా ఒక కథను రత్నంకు వినిపించగాకాగితంమీదపెట్టమని ఆయన సలహాఇస్తారు రావుగారికి. అలా పి.వి.రత్నం ప్రోత్సహించి,రాయించిన తొలిరచనగా 'అగ్నిపర్వతం' నవలగా వెలువడగా దానిని1955లో కొండపల్లివెంకయ్యసన్స్ రాజమండ్రివారు ప్రచురించారు.

రాజమండ్రిప్రభుత్వఆర్ట్సుకాలేజీలో తెలుగు ఉపన్యాసకుడు జమ్మలగిరిశర్మగారు తన తెలుగుక్లాసులోకి వెళ్ళినప్పుడు అగ్నిపర్వతం రచయిత ఏదయ్యా?అగ్నిపర్వతం రచయిత రావయ్యా?అని సి.యస్.రావుగారిని అడుగుతుండేవారు.ఆలెక్చరర్ పదేపదే ఆ పేరుతో పిలవడంతో ఇబ్బందికిగురై వారిని స్టాఫ్‌రూమ్‌లో కలవగా,బాగాచదివితేఎక్కువరాయలేవన్నారు. ముందు చక్కగాచదువుకో తర్వాత రచయితవు అవుతావని సి.యస్.రావును దీవించారు.ఆదీవెనే తర్వాతకాలంలో నిజంఅయింది.అందుకే గురువులవాక్కు వేదవాక్కు అని భారతీయగ్రంథాలు, ధర్మశాస్త్రాలు,వేదాలు ఘోషిస్తున్నాయి.ఈవాక్కులే తర్వాతకాలంలో రచయితగా ఎంతోపేరును సాధించుకున్నారు సి.యస్.రావుగారు.

సి.యస్.రావుగారు రాసిన అగ్నిపర్వతం నవల ఒక ప్రేమకుసంబంధించిన నవల. యువతీయువకుల మధ్య ఉండే ప్రణయాన్ని వర్ణించారు.అగ్నిపర్వతం గుండెరగిలినప్పుడు నిప్పులుకక్కుతుందని మంటలురేపుతుందనీ,లావాపారిస్తుందనీ మనకుతెలుసు.జ్వాలాఝరులు మాత్రమేకాక,వజ్రపుశిలాఖండాలు కూడా సాగివస్తాయని శాస్త్రవేత్తలు చెబుతారు.అంటే అగ్నిపర్వతం రగలకపోతే వజ్రపుతునకలు పుట్టుకువచ్చేవి కావన్నమాట.అరవైఏళ్ళ కిందటరాసిన అగ్నిపర్వతంతో మొదలుపెట్టిన రచయిత సి.యస్.రావుగారు అని పోరంకిదక్షిణామూర్తిగారుతన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

## 2.6.2.తపస్వి:–

సి.యస్.రావుగారు రాసిన తపస్వినవల.మార్క్సిజాన్ని ప్రోత్సహిస్తుంది.పెట్టుబడిదారీ వర్గాలు,ధనికులకు వ్యతిరేకంగా పేదవారిని చైతన్యంచేసే నవల.

తపస్వి అనే యువతి కొద్దిగా చదువుకుని తన కాళ్ళమీద తాను నిలబడి స్వతంత్రంగా ఒంటరిగా జీవించగలిగే అభ్యుదయభావాలుగల యువతి.పల్లెటూరిలో పుట్టిపెరిగి,చదువుకుని, తన తల్లితండ్రులను చూడవలసిన బాధ్యత తనపైన ఉందని గ్రహించి,వారిని విడిచిపెట్టి పట్టణంలో ఉద్యోగంకోసం వస్తుంది.ఎన్నోచోట్ల తిరిగిననూ ఉద్యోగాలు దొరకవు.చివరకు ఒకగదిని అద్దెకు తీసుకుని ఒంటరిగా ఉంటుంది.తపస్వి ఉదయం11గంటలకువెళ్ళి అర్థరాత్రి12గంటలకు రూమ్‌కు చేరుకునేది.దానితో ఆ చుట్టుప్రక్కల వారితోపాటు,కొందరు యువకులు ఆమెను ఒక వేశ్యలాగా భావిస్తూచూసేవారు.రోడ్డుమీద ఆకతాయిలు కూడా ఆమెను ఇబ్బందిపెట్టేవారు.నానామాటలు అంటుంటే ఒక్కోసారి నవ్వుకుంటూ,మరొసారికోపంగానూ, ఇంకోసారిబాధగానూ తలవంచుకుని నడుచుకుంటూనే ఇంటికి వెళ్ళిపోయేది.ఒకసారి ఒక ఆకతాయిచేసిన అల్లరికిచాలాఇబ్బందిపడిపోయినా సరే ధైర్యంగానే మాటలతోనే సమాధానం చెప్పింది తపస్వీ.

తపస్వీ పనిచేసే సినిమాథియేటర్‌లో కొత్తసినిమా రిలీజ్ అవుతుంది.కొందరు యువకులు క్యూలైన్‌లో నిలబడిటిక్కెట్లు తెచ్చుకుని బయటబ్లాక్‌లో అమ్ముతుండగా వారిని పోలీసులు అరెస్టులుచేసి,మేనేజర్‌కు కబురుపంపుతాడు.మేనేజర్‌గా తపస్వి వారిదగ్గరకిరావడంతో, ఆ యువకులు అవాక్కవుతారు.ఎందుకంటే వారు ప్రతిరోజు రాత్రి తపస్విని అల్లరిచేసినవారే,ఆ ఆకతాయిలు.అప్పుడు తపస్వి వారి దగ్గరకి వచ్చి రెండుటిక్కెట్లు ఉన్నాయి.కాబట్టి వారు కొన్ని గంటలు క్యూలో నిలబడితెచ్చుకున్నారు.క్యూలో నిలబడిన ప్రతివ్యక్తికి రెండు టిక్కేట్లు ఇస్తాం. కాబట్టి ఆ టిక్కెట్లును అమ్ముకోవచ్చు.అది నా దృష్టిలో తప్పుకాదు అంటుంది తపస్వి.డబ్బులు

ఎక్కువ ఉన్నవాడు మాత్రమే ఎక్కువ ధరకుకొంటాడు. అంటేవాడు డబ్బును ఎక్కడో దోచుకునివచ్చే ఉంటాడు. కష్టపడి,శ్రమపడి సంపాదించుకున్నవాడు,అంతరేటుకుకొనలేదు,పేదవాడుకొనలేదు కాబట్టి ధనవంతుడేకొంటాడు. కాబట్టి వాడిని ఆర్థికంగా పేదవాడు కూడా దోచుకోవచ్చు అంటుంది. ప్రభుత్వవ్యవస్థ ప్రకారం బ్లాక్‌లోటిక్కెట్లు అమ్మకూడదు. కాబట్టి వారుశిక్షార్హులే అని ప్రభుత్వచట్టాలను తపస్వి గౌరవిస్తుంది.

తపస్వి అభ్యుదయభావాలు కలిగి,సంపదంతా అందరికి సమానంగా పంచాలి అనే కమ్యూనిజం,మార్క్సిజాన్ని వ్యక్తిగతంగా అనుకుంటుంది. కాని ప్రభుత్వాలను,ప్రభుత్వ వ్యవస్థలను, వ్యతిరేకించదు,వాటిని గౌరవిస్తుంది. వ్యవస్థ మంచిదేకాని వ్యక్తుల స్వార్థంవల్ల పేదవారు, ధనికులు అనే భావన బయలుదేరుతుందని భావించే యువతిగా తపస్విని చిత్రించినట్లు'తపస్వి' నవలగా రచయిత సి. యస్. రావుగారు రాసినానని చెప్పారు.

## 2. 6. 3. సౌందర్యసంగమం:-

సి. యస్. రావుగారు సౌందర్యసంగమం పేరుతో రాసిన నవల అలభ్యంగావుంది. ఈ నవలకు మొదటపెట్టిన పేరు సమాగమంకాగా తర్వాత దానిని సౌందర్యసంగమం పేరును మార్చారు. ఎందుకంటే సమాగమం పేరుతో రెండునవలలు రాసారు. మొదట రాసిన నవల అలభ్యంగా వుండడంతో రెండవసారి రాసిన నవలకు సమాగమం పేరునుపెట్టారు. దీనిని చతుర మాసపత్రికలో నవలగా ప్రచురణ కొరకు రాయబడింది. ఇదే చతురలో రావుగారు రాసిన ఐదవనవలకాగా,అదే వారి చివరినవలగా చెప్పారు.

ఈ అధ్యాయంలో వస్తువును గురించి వివరించి,వస్తువుదృష్ట్యా నవలలను వర్గీకరణను తెలిపిన తర్వాత సి. యస్. రావుగారు రాసిన12నవలలను4రకాలుగా వర్గీకరించటం జరిగింది. ఆ నవలలయొక్క నేపథ్యాలను వివరిస్తూ,కథాపరిచయంచేస్తూ,చివరగా విశ్లేషణ చేయటమైంది.

మూడవఅధ్యాయం

# 3. సి. యస్. రావునవలలు–సామాజిక చైతన్యం

## 3. 1.సమాజం–సాహిత్యం–చైతన్యం:-

భూమిపై పుట్టిన ఏఒక్కప్రాణికూడ ఒంటరిజీవికాదు. తన స్వజాతితోనో,విజాతితోనో మిత్రత్వంగానో,శతృత్వంగానో కలిసిజీవిస్తూనే ఉంటాయి. అలా మానవుడు కూడా ఒంటరిగా పుట్టినా భూమిమీద మాత్రం సంఘజీవిగానే జీవిస్తుంటాడు. అందుకే మానవుడు సంఘజీవి అంటాడు అరిస్టాటిల్.మనిషి తనతోటిమానవులతో సంఘటితంగా కలిసి ఉన్నప్పుడేచక్కగా జీవిస్తాడు. సంఘీభావంతో సమస్యలను చక్కగా పరిష్కరించుకుంటాడు.

మానవుడు ఒక్కడిగాఎన్నో ఆలోచనలుచేసినా,సూత్రాలు తయారుచేసినా,సమాజాభివృద్ధి దృష్టితో,ఆచరణలోపెట్టడానికి ఒకవ్యక్తిగా సరిపోదు. అతని కార్యచరణపనులకు ఇతరుల సహాయం అవసరకాబట్టి జంటలు,జంటలుగాకాని గుంపులు,గుంపులుగాఏర్పడిఅనుబంధాలను కలిగిఉంటూ స్థిరమైననివాసాన్ని ఏర్పాటుచేసుకున్న ఒక స్థిరమైనవ్యవస్థనే సమాజం అంటాం.

సమాజానికి కుటుంబం మూలస్తంభం. వివాహం ద్వారా ఒక్కటైసంయోగం ఫలితంగాకల్గిన సంతానంతో కలిసిఏర్పడికుటుంబంగాపరిణామంచెందుతుంది. అలా కొన్ని కలిసినప్పుడు సమూహాలుగా, సంఘాలుగా ఏర్పడినవాటినే సమాజంగా పిలుస్తాం. సమాజానికి కుటుంబం జీవకరణం వంటిదేగాక కుటుంబంమీద ఆధారపడిఉంది.

సమాజానికీ,వ్యక్తికీ అవినాభావ సంబంధం ఉంది. వ్యక్తులయొక్క కుటుంబాల అన్యోన్య సంబంధాల మొత్తంపైనే సమాజం ఆధారపడి వుంది. సమాజంయొక్క సర్వవిషయాలను తెలిపే సమాజశాస్త్రంకూడా,చరిత్రలోఅంతర్భాగంగానే వుంది.

చరిత్రరచనచేసేటప్పుడు రాజులకాలం,పరిపాలనతోపాటుసామాజిక పరిస్థితులన్నింటినీ కూడా లిఖతంచేస్తారు. దానివల్లఆయాదేశకాలపరిస్థితులను అర్థంచేసుకోవచ్చు. రాజుల ఆస్థానంలో కవులనుపోషించటంవల్ల వారిసాహిత్యంలో కూడాప్రత్యక్షంగానో,పరోక్షంగానో ఆనాటి సామాజికపరిస్థితులుతెలుస్తాయి. అందుకే సమాజానికీ,సాహిత్యానికీఉన్న అనుబంధాన్ని పరిశీలించటంఅవసరం.

సాహిత్యంఅంటేఏమిటి? అనిప్రశ్నించుకున్నప్పుడు'సహితస్యభావ:సాహిత్యమ్. హితేన సాహితసాహిత్యం'అనే భారతీయఆలంకారికుల నిర్వచనాలుఉన్నాయి. సాహిత్యంఅనేపదం ఎంతో విస్తృమైంది. నేడుఎక్కువగావాడుతున్నాం. హితాన్నిచేకూర్చి,మేలునుకోరుకునేది సాహిత్యం

అన్నప్పుడు ఏదిహితం?ఎవరికిహితం?అనేప్రశ్నలు వస్తాయి.వాటికి సమాధానాలుకాలాన్నిబట్టి, దేశాన్నిబట్టి,సంస్కృతినిబట్టి మారుతూఉంటాయి.సకలశాస్త్రవిషయాలతోకూడుకుని,ఉంటూ సమాజానికి చరిత్రరచనచేసేటప్పుడు రాజులకాలం,పరిపాలనతోపాటుసామాజిక పరిస్థితులు అన్నింటినీకూడా లిఖతంచేస్తారు.దానివల్ల ఆయాదేశకాలపరిస్థితులను అర్థంచేసుకోవచ్చు.రాజుల ఆస్థానంలో కవులనుపోషించటంవల్ల వారిసాహిత్యంలో కూడా ప్రత్యక్షంగానో,పరోక్షంగానో ఆనాటి సామాజికపరిస్థితులు తెలుస్తాయి.అందుకే సమాజానికీ,సాహిత్యానికీ ఉన్న అనుబంధాన్ని పరిశీలించటంఅవసరం.

సమాజానికీ,సాహిత్యానికీకూడాఅవినాభావసంబంధమేఉంది.సమాజంనుండేసాహిత్యం పుడుతుంది.ఆసాహిత్యాన్ని సృష్టిచేసేవాడు కూడా సమాజంలోనివ్యక్తే కదా.సాహిత్యం మనుగడ సమాజంపైనే ఆధారపడి ఉంది.కాబట్టిసాహిత్యంసమాజంకోసమే అంటారు.ఒక సాహిత్యరచనని అంచనావేయడానికి ఆనాటిసామాజికస్థితిగతులుఎంతో తోడ్పడతాయి.అంటే సామాన్యంగా సాహిత్యంలోని సమకాలీనసాంఘికపరిస్థితులు ప్రతిఫలిస్తాయి అందుకే సాంఘిక చరిత్రకు సాహిత్యం బాగా తోడ్పడుతుంది.

సమాజంసజీవమైంది,శాశ్వతమైంది,ఉన్నతమైంది,విలక్షణమైంది.అది క్రమ పరిణామాలకు లోనవుతుంది.సమాజంఎప్పుడూ ఒకేరకంగా ఉండదు.మార్పుచెందటం సమాజంలక్షణం.ఆవిధంగానే సాహిత్యంకూడా మారుటం తప్పనిసరి అవుతుంది.సమాజానికి, సాహిత్యానికి,విడదీయరానిసంబంధంఉంది.అవి ఒకదానితోఒకటి పరస్పరసంబంధంకలిగి ఉంటాయి.

సమాజంపెడదారినపోతుంటే దాన్నిగురించి నిరంతరంఆలోచిస్తూ,దాన్నిసరియైన మార్గంలోపెట్టడానికి ప్రయత్నించడంద్వారా సాహిత్యం అనే కొత్త వ్యవస్థను ప్రక్రియను కనుగొన్నారు.సమాజంలోవచ్చే పరిణామాలకుఅనుగుణంగామారటంసాహిత్య స్వభావం. సాహిత్యంనూటికి నూరుపాళ్ళు సమాజానికిహితంచేకూర్చేదిగాఉంటుంది.సమాజానికి పరిణామంఉంది.కాబట్టి సాహిత్యానికిపరిణామం ఉంది.

సాహిత్యసృష్టికి సమాజమేఆధారం.సమాజం నీరు అయితే సాహిత్యంఅందులో జీవించే చేపవంటిది.ఏకాలంలోనైనా,ఏదేశంలోనైనా,సమాజానికి హితాన్నిచేకూర్చేది సాహిత్యం.ఏ కవి అయినా దేశకాలాదులను విచ్ఛిన్నంగా రాయకపోతే,అది నాలుగుకాలాలపాటు నిలువదనటంలో సందేహమే మాత్రంఉండదు.సంఘాన్నియథాతథంగాచిత్రించేది చరిత్రయితే, కవితాస్పుర్శతో భౌతికరూపాన్నేకాక సంఘంలోని వ్యక్తుల మానసికవిజ్ఞానాన్ని ప్రవర్తనలను మౌళికమైనభావాలలోని వైవిధ్యాన్ని పరోక్షంగా అందించేది సాహిత్యం.

సాహిత్యంసమాజాన్నిప్రభావితంచేస్తుండగా,రాజకీయవ్యవస్థసమాజాన్ని నడిపిస్తుంది. సమాజంఆత్మవంటిది. రాజకీయవ్యవస్థ దానికి శరీరంవంటిది. సాహిత్యంఆంతరికంగా ప్రవహించే జీవశక్తి. రాజకీయంబహిరంగంగాకార్యరూపంలోకనిపించే ప్రజాశక్తి. ఇవి అన్యోన్యమైన సంభంధాలు కలవి. సమాజకలుషితమైన సమాజంపతనమవుతుంది.

సాహిత్యం సమాజాన్ని ప్రభావితంచేయడం వలన సమాజంచైతన్యం అవుతుంది. అసలు చైతన్యం అంటే ఏమిటి?అనేది పరిశీలిద్దాం.

'చిత్'అనే ధాతువునుండి వచ్చిందే చైతన్యం. చైతన్యం అనే మాటకుప్రాణం,జీవం,తెలివి, ప్రకృతి,అనే అర్థాలను సూర్యరాయాంధ్రనిఘంటువు ఇస్తుంది.

చైతన్యము అంటే కదలిక,చేతనము,చిచ్ఛక్తి,జీవము,ప్రకృత్తి,బ్రహ్మణి,సంజ్ఞ,స్పందనము, స్పృహ,స్ఫురణఅనే పర్యాయపదాలు నిఘంటువులో ఉన్నాయి. (తెలుగు పర్యాయపద నిఘంటువు –జి. ఎన్. రెడ్డి.,)

చైతన్యం అనే మాటకు తెలివి,అవగాహన,కదలిక,మార్పు,అనేఅర్థాలుఉన్నాయి. ఇవేకాక చైతన్యం అంటే సంకల్పం,భావం,పరిజ్ఞానం. ఈమూడింటి యొక్క సమిష్టి అని చారిత్రక వాస్తవిక వాదంలో కెల్లీ&కోవల్‌సన్‌లు నిర్వచించారు.

చైతన్యాన్ని కలిగించటం అంటే జ్ఞానాన్నికలిగించటం,వివేకవంతులనుచేయడం,అన్న అర్థాలనుతీసుకోవచ్చు. ఇంకా కదలిక,మార్పు,అని కూడాచెప్పుకోవచ్చు. చైతన్యపూరితవ్యక్తికి ఒక ప్రపంచదృక్పధంఅంటూఉండాలి. చైతన్యంఅనేదిప్రతిసమాజంలోనిప్రతివ్యక్తికిసంబంధించినది.

మనిషిజీవితం అతని చైతన్యాన్ని నిర్ణయిస్తుంది. కానీచైతన్యమే అతని జీవితాన్ని నిర్ణయించదుఅంటూ మార్క్స్,ఏంగెల్స్‌లు జీవితప్రాధాన్యాన్ని నిర్వచించారు. సమాజం విభిన్న కార్యక్రమాలతో నిరంతరంచైతన్యవంతంగా ఉంటుంది. ఈనిరంతర కార్యనిర్వహణలో ఎక్కడో ఒకచోట చిన్నమార్పుజరిగి చైతన్యప్రవాహంలో కొత్తనీరువచ్చి చేరినట్లే కొత్తపనులు కార్యక్రమాలు మొదలవుతాయి. వ్యక్తిజీవితంతోపాటు,సామాజికజీవితం కూడాక్రమక్రమంగా విస్తరించబడుతూ సామాజికచైతన్యాన్ని నిర్ణయించబడుతుంది.

సమాజాన్ని ప్రభావితంచేసిన సాహిత్యంలో చైతన్యం తప్పనిసరి అయినఅంశం. సాహిత్యంద్వారా సమాజాన్నిచైతన్యం చేయాల్సిఉంది. దానితో సాహిత్యమే సమాజాన్నిచైతన్యం చేస్తుంది. కాబట్టి చైతన్యవంతమైన సమాజంకావాలంటే ముందుగా సామాజికఅస్తిత్వాన్ని సాహిత్యపుఅస్తిత్వంద్వారా సామాజికచైతన్యం పొందుతుంది.

# 3. 2. సాహిత్యపు అస్తిత్వం-సామాజికచైతన్యం:-

ఈనాడు అస్తిత్వం,అస్తిత్వవాదం,ఆస్తికులు అనేపదాలు ఎక్కువ వింటున్నాం

సామాజికఅస్తిత్వం,సాహిత్యపుఅస్తిత్వం,సామాజికచైతన్యం అనే పదాలు సాహిత్యంలో విరివిగా వాడబడుతున్నమాటలు.అవి ఒకదానికొకటి విడదీసిచూడలేము కాబట్టి ముందుగా సామాజికఅస్తిత్వం గురించి చర్చిద్దాం.

మనిషి ఎప్పుడు ఒంటరివాడుకాదు.సమాజంలోఉన్న ఇతరులతోతప్పనిసరిగా కొన్ని సంబంధాలను ఏర్పరచుకుంటాడు.తినడానికితిండీ,తాగడానికినీరూ,కట్టుకోవడానికిబట్టా, వుండటానికిఇల్లూ,సమకూర్చుకోవడంకోసం ఇతరులసహకారాన్నికోరతాడు.తానుకూడా ఇతరులకు సహకరిస్తాడు.ఉత్పత్తిసాధనాలను సృష్టించుకోవడంతననొక్కడివల్ల సాధ్యపడదు కాబట్టిఇతరులపైఆధారపడతాడు.దానితోతనకూ,ఇతరులకూమధ్య ఏర్పడే ఉత్పత్తిసంబంధాలు కీలకమై పునాదిని ఏర్పరుస్తుంది.దాని ఆధారంగా మనుషుల్లో ఆలోచనలు పుడుతున్నాయి.

మానవుడు,సకల ప్రాణికోటికి ప్రధానమైనది మనుగడ.ఆ మనుగడ వ్యక్తితోపాటు జాతికి వర్తిస్తుంది.ఆజాతి నిలవడానికి,పెరగడానికి మనుషులమధ్య అనివార్యంగా ఉండే స్త్రీ పురుషుల సంబంధాన్ని పునరుత్పత్తి సంబంధం లేదా సంతాన సంబంధం అంటాం.

పైన పేర్కొన్న ఉత్పత్తిసంబంధం,పునరుత్పత్తి సంబంధాల సమాహారాన్ని సామాజిక అస్తిత్వంగా పరిగణిస్తారు.

నేడు అత్యాధునికయుగంలో ఒక వస్తువును తయారుచేయటానికి కావల్సిన ముడి పదార్థాలను శ్రమవస్తువులు అని,వాటిద్వారా ఉత్పత్తి అయిన పరికరాలను శ్రమపరికరాలు అని,వాటిని ఉపయోగించుకోవటాన్ని శ్రమసాధనాలు అంటాం.ఈ పైమూడింటిని కలిపి వుత్పత్తి సాధనాలు అంటాం.సమాజంచే నిర్మించబడినఉత్పత్తిసాధనాలనూ,శ్రామికులను కలిపి సమాజపు ఉత్పాదకశక్తులు అంటారు.ఈ ఉత్పాదకశక్తులే సమాజ సంబంధాలను నిర్ణయిస్తాయి. కాబట్టి సామాజిక అస్తిత్వానికి ఆధారమైనది,ఉత్పాదకశక్తులే అని చెప్పవచ్చు.

సామాజికఅస్తిత్వం పొందిన తర్వాతే సాహిత్యంలో ఆఅస్తిత్వపువిలువలు చొరబడతాయి. సామాజిక అస్తిత్వంద్వారా సాహిత్యపు అస్తిత్వాన్ని సాధించవచ్చు.సాహిత్యపు రచనల్లో అస్తిత్వం ఏవిధంగా ఉందో పరిశీలిద్దాం.

భూమిపైఉన్న ప్రతి ప్రాణికీ,వ్యక్తికీ,జాతికీ,అస్తిత్వం ఉంటుంది.జ్ఞానవంతుడైన మానవుడు మాత్రమే అస్తిత్వంను పొందగలదు.నేనవరిని?అని ప్రశ్నించుకోవటం వలన సమాజంలో తనకు ఉన్న గుర్తింపును తెలియజేస్తుంది.

వ్యక్తికి రెండు రకాల ధర్మాలు ఉంటాయి.అవి స్వధర్మం,పరధర్మం,స్వధర్మమంటే వ్యక్తి ధర్మం.పరధర్మం అంటే వ్యవస్థ నిర్దేశించిన ధర్మం.స్వభావనియతమైన విధంగా వ్యక్తితనధర్మాన్ని నిర్వర్తిస్తే దానిలో దోషంలేదనే అంటాడు.ఇది మానవుని యొక్క నైజాన్ని వ్యక్తిలో పెరుగుదల వికాసం ఎలా అయితే సాధ్యమో ఆ జీవరహస్యాన్ని తెలుసుకుని అన్నమాట.

అస్తిత్వం గురించి పాశ్చాత్యులైన కర్క్‌గార్డ్,నీట్షే,మార్టిన్‌హైడెగర్,యాస్పర్స్,సాత్రే,కేమూ, పాల్‌టిల్లచ్,గేబ్రియల్,మార్సెల్,బార్త్‌మార్టిన్ బూబర్ వంటి ప్రముఖులుఎన్నోనిర్వచనాలుఇచ్చారు.

కర్క్‌గార్డ్ నిర్వచనం వ్యక్తి అంతరాంతరాల్లోంచి ఉద్భూతమై,వ్యక్తిని ముందుకు నడిపించే అతని వైశిష్యాన్నిఅస్తిత్వం అన్నాడు.

సాత్రే అస్తిత్వాన్ని మూడు పొరలుగా విశ్లేషిస్తాడు.తనతో తను,తనకై తాను,ఇతరుల కోసం తను అని చెప్తాడు.తనలో తను అస్తిత్వంలో ఏకత్వం అద్వైతం ఉంది.తనకై తనలో ద్వైతంఉంది.అంటే తనకు వేరుగా ఒక వస్తువుగా చూడటం,తననుగురించి ఆలోచన, ఊహకల్పనలకు అవకాశం ఉంది.ఇక్కడే ఆత్మజ్ఞానానికీ,ఆత్మవంచనకీ అవకాశం ఉంది. ఇతరుల కోసంతనలో ఇతరుల దృష్టిలో తనను గురించిన అభిప్రాయం ఏమి ఉన్నదో దానిని ఊహించడం వల్ల,దాని ప్రభావం వల్ల ప్రవర్తనను అలా రూపొందించుకోవటం జరుగుతుంది.ఇక్కడ స్వేచ్ఛపోయి వ్యక్తికి బానిసత్వం,వినాశం,శైధిల్యం,జడత్వం లభిస్తాయి.వ్యక్తి తనలో తను స్థాయి నుండి జీవించినప్పుడే చిత్తశుద్ధి,బాధ్యత,స్వేచ్ఛ,అనే విలువలు సిద్ధిస్తాయి. సామాజికుడైన మానవునిలో ఈ మూడుపొరల అస్తిత్వం ఉంటూనే ఉంది.ఎవరూ దానిని తప్పించుకోలేరని చెప్తారు.

వ్యవస్థ కంటే వ్యక్తి ధర్మానికి అంటే వ్యక్తి వైశిష్ట్యానికీ,స్వేచ్ఛకూ,సహజవికాసానికి ప్రాధాన్యాన్ని ఇస్తుంది అస్తిత్వవాదం.

పాల్‌టిల్లిచ్ చెప్పిన అస్తిత్వవాదంలో మూడు రకాలైన అస్తిత్వ వేదనలనుపేర్కొని వాటికిప్రాముఖ్యం ఇస్తాడు.అవి

1.విధి-మృత్యువు-ఎప్పుడు ఏమౌతుందో అన్న భయం,మృత్యువు తప్పదన్న స్పృహ.
2.శూన్యము-నిరర్ధకత-ఎప్పుడూ ఏదోచెయ్యాలనే ఆదుర్ధాచేస్తున్న దానికిఅర్థమేమిటన్న ప్రశ్న.
3.పాపము-శిక్షచేస్తున్నది తప్పు,పాపం అనే ఆదుర్ధా దానికి శిక్ష ప్రత్యాఖ్యానము అనే భయం.

ఈ మూడురకాల వేదనలు వ్యక్తి అస్తిత్వానికి బంధనాలు.విముక్తిమార్గం నమ్మకం-ధైర్యమూ ఒకటై వేదనల్ని ఎదుర్కోవటంద్వారా అస్తిత్వాన్ని భగవత్తత్త్వంవైపు మళ్లించడంతో అప్పుడు అస్తిత్వవేదనల ద్వారం తెరిచి భగవత్సాక్షాత్కారం చేయిస్తాయి.వేదనాజన్యమైన

నిరతిశయ దైన్యాన్ని ఆకలించుకుని దానితో తాదాత్మ్యం పొందటంద్వారాదాన్ని అధిగమించి అస్తిత్వం భగవత్తత్త్వాన్ని చేరుకుంటుంది. భగవన్మూర్తిని ధ్యానించే స్థితికేవలం మానసికమైనది. భగవదైక్యంపొందేఅస్తిత్వంమనస్సునుఅథిగమించిమనస్సుకు ఆవలేవుంటుంది.

వ్యక్తిలో స్వేచ్ఛ,బాధ్యత,నిజాయితీలు ప్రధానంకాగా,నైతికసూత్రాలు,మానవత్వపు విలువలుకాని వ్యక్తి తనఅస్తిత్వంనుండి సృష్టించుకున్నవే. ఏకాలంలోనైనా ఒక రచనకు విలువకట్టే విమర్శకుడు దాని అస్తిత్వాన్ని గురించి ముందుగా నిర్ణయించవలసివస్తుంది. నిజానికది సాహిత్య మౌలికసమస్య. రచనకు ఉండేది ఒకే ఒకఅస్తిత్వంకాని ఆ ఒక్కటీ మూడురకాలుగా గోచరించటం లోకసహజం అవి.

1. రచయిత తన రచనకున్నదని చెప్పుకుంటున్న అస్తిత్వం.

2. పఠితగాని,విమర్శకుడుగాని ఆ రచనకున్నదని చెప్పుతున్న అస్తిత్వం.

3. ఆ రచనకున్న అసలైన అస్తిత్వం. ఈ మూడురకాల వింగడింపులు ఒక రచనకెంతవర్తిస్తాయో, ఒక కావ్యానికీ,రచయితకూ సాహిత్యానికీ కూడా అంతే అనువర్తిస్తాయి.

రచనయొక్క అస్తిత్వం విమర్శకుని యొక్క దృక్పథం మీద కూడా ఆధారపడి ఒక్కొక్కసారి తీవ్రవాదోపవాదాలకు నిలయంఅవుతుంది. ఉదాహరణకు కవిత్రయం రాసిన ఆంధ్రమహాభారతం మతప్రచారకోసం రాశారా,సాహిత్యస్పృహతోరచించారా!అనే దానిమీద ఈనాటికీ చర్చ కొనసాగుతూనే ఉంది. రచన యొక్క సాహిత్యపుఅస్తిత్వాన్ని సాహిత్యేతర ప్రమాణాలతో నిర్ణయించేవారు ఆంధ్రమహాభారతం సాహిత్యవ్యక్తిత్వాన్ని గుర్తించరు.

రచనయొక్క అసలైన అస్తిత్వం నిర్ణయించటం అంత తేలికైన పనికాదు. ప్రబంధాలలో సమగ్రఅస్తిత్వ సందర్శనంకోసం,పదకవిత్వఅస్తిత్వ,వ్యక్తిత్వాలకోసం,కవిత్వంలో ఛందశ్శిల్పం, లయాత్మకతలను గురించి ఎన్నోవాదోపవాదాలు నడుస్తున్నా,పరిశోధనలు జరుగుతూనే వున్నాయి. ఇంకా సాహిత్యంలో లోచూపును,లోతుల్ని తవ్వుతూనే ఉన్నాం.

సామాజిక చైతన్యం అన్ని రంగాల్లో సాహిత్య అస్తిత్వాన్ని నియతం చేస్తుందా? సాహిత్య అస్తిత్వం సామాజికచైతన్యపరిధిని తనలో విలీనం చేసుకుని కళాత్మకంగా,సమున్నతంగా, విలక్షణంగా,ప్రతియుగంలోఉండగలుగుతుందా? సాహిత్యఅస్తిత్వానికి ముఖ్యమైనది. సాహిత్య పరమైనఅస్తిత్వమా? సాహిత్యేతరమైనఅస్తిత్వమా? అనేప్రశ్నలకు సమాధానాలు అన్వేషించే రచయితలు,పఠితులు,విమర్శకులు,కళాకారులుఅనుసరించేవారివారి దృక్పథాలను బట్టి రచనల అసలైన అస్తిత్వాలను,నిర్ణయించటం జరుగుతుంది. అందుకే ఇన్ని అభిప్రాయభేదాలు,ఇంత వైవిధ్యం,అయినా మూడువిధాల ఏకత్వంకోసం ముందుకుసాగుతున్నాం. అసలైన అస్తిత్వాన్ని,

ఏకత్వాన్నిదర్శించి నిర్ణయించటం సాహిత్యేతరదృక్పధాలతో ఎన్నటికీ సాధ్యంకాదు. కాని, సాహిత్యస్పృహతో నిర్ణయించటం మాత్రం అసాధ్యం కాదు. కాని,అపూర్వం అందుకే సాహిత్యానికీ, రచనకూ సమాజజీవితంలో విలువ కట్టలేనంత విలువ!.

సామాజిక చైతన్యం అంటే ప్రజలలో సామాజిక అవగాహన కల్పించడం,సమాజంలో మార్పునుతీసుకురావడం,సమాజాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించడంగా భావించవచ్చు.

మానవజీవితంపట్ల ఆ జీవితాన్ని ప్రభావితంచేసే సాంఘిక,ఆర్థిక, రాజకీయఅంశాలపట్ల, విలువలపట్ల,వెలుగునీడలపట్ల,కష్టసుఖాలపట్ల,పాపపుణ్యాలపట్ల,మంచిచెడులపట్ల,సామాజిక వుత్పత్తులపట్ల, ఉత్పత్తి సంబంధాలపట్ల,సాంఘిక చరిత్రపట్ల,సామాజిక వికాసంపట్ల,ఒకటేమిటి సమస్తవిషయాలపట్ల ఒక స్పష్టమైనఅవగాహన కలిగించి సమాజంలో ఒక మార్పును తీసుకురావడానికి ప్రయత్నంచేయడమే సామాజికచైతన్యం.

సామాజికచైతన్యంలో మనిషిభావాలు,అభిప్రాయాలు,నైతిక,రాజకీయ సైద్ధాంతిక దృక్పథాలు,సౌందర్యదృష్టి,తాత్త్విక,మతభావాలు,సాహిత్యాదికళలుఅంతర్భాగాలుగా వుంటాయి. వాటిల్లో దేనిద్వారానైనా మానవులమనోగతభావాలు వ్యక్తమవుతాయి. మానవునిఆలోచనలు, ఆవేశాలు,ఆవేదనలకు అభివ్యక్తి లభిస్తుంది.

సామాజికచైతన్యం ప్రధానంగా ఏడురూపాలద్వారా వెలువడుతుంది. ఆరూపసప్తకాన్ని ఏడురంగులతో పోల్చవచ్చు. అవి

"1.రాజకీయ సిద్ధాంతాలు

2.న్యాయసంబంధమైన చైతన్యం

3.నీతి

4.మతం

5.విజ్ఞానశాస్త్రం

6.సౌందర్యాత్మక భావాలు(సాహిత్యం-కళలు)

7.తత్త్వశాస్త్రం."[1]

ఈ సామాజిక చైతన్యరూపాలు ఆయా సమాజాల ఆధ్యాత్మిక,బౌద్ధికజీవితాన్ని ప్రతిబింబిస్తాయి. ఇవి సమాజానికి సంబంధించిన వేర్వేరు అవసరాలనుతీరుస్తూ,అభివృద్ధి చెందుతాయి. వీటిమధ్య అక్కడక్కడా అంతర్గతసంబంధాలు కనబడినా దేనిలక్షణాలుదానివే. ఒక్కొక్క సామాజికదశలో ఒక్కొక్క సామాజికచైతన్యరూపం అగ్రిమంగానూ,మిగతావి

---

1.తెలుగులో ఉద్యమగీతాలు,ఆచార్య యస్.వి.సత్యనారాయణ,పుట:1

అనుషంగికంగానూ కనిపిస్తాయి.ఉత్పత్తిసంబంధాలు,పునరుత్పత్తిసంబంధాలను పునాదిగా భావించాం.కాబట్టి వాటిని ఆర్థికపరమైన అంశాలతో ముడిపెట్టడంవల్ల చివరకు ఆర్థికభూమిక నిర్ణాయకమైనపాత్రను పోషిస్తుంది.

"సామాజికచైతన్యం స్వరూపాన్ని విశ్లేషించేందుకు రెండు వద్ధతులు ఉన్నాయి.అవి 1.చారిత్రక పద్ధతి. 2.సమాజశాస్త్రీయ పద్ధతి.

**చారిత్రకపద్ధతి:–**చారిత్రకదృక్పథంతోచూస్తే సామాజికచైతన్యం చరిత్రలో మూడురకాలైన సమాజ పరిణామదశలలో మూడువిధాలుగా కనిపిస్తుంది.వర్గసమాజపూర్వచైతన్యం,విరుద్ధవర్గ సమాజపుచైతన్యం(రాచరిక,పెట్టుబడిదారీసమాజాలచైతన్యం),సోషలిస్టుసమాజపుచైతన్యం.

**సమాజశాస్త్రీయపద్దతి:–**ఈపద్దతి దృష్టిలోచూస్తే నైతికచైతన్యం,రాజకీయన్యాయశాస్త్రభావ చైతన్యం,తాత్త్వికచైతన్యం,విజ్ఞానశాస్త్రసంబంధితచైతన్యం,కళాసౌందర్యశాస్త్రదృష్టిచైతన్యం, వ్యక్తిచైతన్యం మొదలైన రూపాలలో వ్యక్తంఅవుతాయి."[1]

ఆధునిక సాహిత్యవిశ్లేషణకు అనుసరించాల్సిన పద్ధతులను,కొన్నిప్రమాణాలను జయంతిపాపారావుగారు సూచించారు.అవేమిటంటే

"1.సామాజికచైతన్యం

2.రాజకీయ ఆర్థిక సాంస్కృతిక చైతన్యం

3.ఉద్యమ చైతన్యం

4.శాస్త్రీయతా చైతన్యం

5.సృజనాత్మక చైతన్యం

6.చారిత్రక చైతన్యం"[2]

చారిత్రక చైతన్యంలో భాగంగా గతితార్కికపద్ధతిని విశ్లేషణ పరికరంగా వుపయోగించుకోవడం జరిగింది.

పైనపేర్కొన్న సాహిత్యకారులు,పరిశోధకులు,అభిప్రాయాలు పరిశీలించి చూడగా సాహిత్యంలో సామాజిక చైతన్యం ప్రధానంగా రెండు మార్గాల ద్వారానే జరుగుతుంది.అవి 1.సాంఘికచైతన్యం2.సాంస్కృతికచైతన్యం.సాంఘిక చైతన్యంలో భాగంలో దళితులు,మహిళలు, వేశ్యలు,నైతిక విలువలు,మతం,రాజకీయ,ఆర్థిక, న్యాయసంబంధాలు మొదలైనవిఉంటాయి.

---

1. తెలుగు నవలల్లో సామాజిక చైతన్యం,డా॥పి.సంజీవమ్మ,పుట:142.

2.జయంతిపాపారావు కధానికాతత్త్వం,ఆచార్యయం.సి.రాజమౌళి,పుట:24

సాహిత్యంలోని ప్రక్రియలైన కవిత్వం,నవల,కథ,నాటకాలలో రచయిత ఏదో ఒకదానిని ఎంచుకుని తనదైన పద్ధతిలో సమాజాన్ని అక్షరబద్ధం చేస్తాడు.కాని ఏ రచయిత అయిన సమాజాన్ని ఉన్నది ఉన్నట్లుగా చిత్రించాడు.తన అనుభవంలోని సమాజ స్వరూపాన్ని అవగాహన చేసుకుని,చిత్రీకరిస్తూ భవిష్యద్దర్శనాన్ని కూడా ప్రతిఫలింపజేస్తాడు.రచయిత అభ్యుదయ భావాలు కలవాడైతే పురోగమనానికీ,ఛాంధసభావాలు కలవాడైతే తిరోగమనానికీ,పలాయనవాది అయితే సామాజిక పతనానికి దారి తీస్తుంది.

తెలుగుకవులు,రచయితలు తమ రచనలన్నింటిన్ని సామాజికచైతన్యాన్ని కల్గించేందుకే సాహిత్యసృజనను చేసారు.కాని భావకవితోద్యమకవులు మాత్రం ఊహ,స్వైరకల్పనకు, అనుభూతికి,తాత్కాలిక ఆనందాన్ని కల్గించేందుకు మాత్రమే రచనలు చేసారు. అభ్యుదయకవులు, విప్లవరచయితలు ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించే రచనలుచేసారు.కాబట్టే సాహిత్యప్రయోజనం అంటే సాహిత్యం నిర్వహించే సామాజికపాత్ర అని చెప్పగలం.

అభ్యుదయభావాలుకలిగి,తన రచనల్లో కూడా సామాజికాభివృద్ధి,చైతన్యాన్ని పొందాలనుకున్నారు కాబట్టే సి.యస్.రావు కూడా తనరచనల్లో సామాజికచైతన్యాన్ని నిండుగా ప్రవహించేట్లు సృజించాడు.సి.యస్.రావు సమాజంలోని అస్తిత్వాన్ని తన అవగాహనమేర తనసాహిత్యములో ఆ అస్తిత్వాన్ని చక్కగా చొరబెట్టించి సామాజిక చైతన్యాన్ని కల్గింపజేస్తున్నారు. వారి నవలల్లో ప్రధానంగా సాంఘిక చైతన్యం,సాంస్కృతిక చైతన్యం పుష్కలంగా కన్పిస్తున్నాయి. వాటిని ఆయన ఏ విధంగా ప్రతిఫలింపచేసారో చర్చిద్దాం.

### 3.3.సాంఘిక చైతన్యం:-

నిత్యజీవనవిధానంలో పరస్పర సహకారాన్ని అందించుకునే మానవసమూహంలోని వ్యక్తుల మధ్యఇచ్చిపుచ్చుకునే ధోరణిగల గుంపునే సాంఘికసమూహం అంటాం.ఈ సమూహంలో మనం అనే భావన ప్రధానంగా ఉంటుంది.వారిమధ్య మనం అనే భావనవల్ల ఆత్మీయత, అనురాగాలు,బంధాలు వికసించినప్పుడు గొప్ప సాంఘికసంబంధాలు ఏర్పడతాయి.ఒక వ్యవస్థలో మతం,కులం,వర్గం,జాతి,గ్రూపు,సాంఘిక,మానసిక,వ్యక్తిగత,ఆర్థిక,రాజకీయ సంబంధాలు అన్నీ కలగలిపినప్పుడే సమాజం యొక్క సాంఘిక స్వరూపంగా చెప్పబడుతుంది.

ఆధునిక తెలుగుసాహిత్యం సాంఘికోద్యమ చైతన్యంతోనే ఆరంభమైంది.కందుకూరి వీరేశలింగంపంతులువంటి రచయితలు తమకు ఉన్న సాంఘికచైతన్యాన్ని నలుగురిసొత్తుచేసి సాంఘికపరిస్థితులలో అవసరమైనమార్పులు తీసుకురాగలిగారు.సాంఘికచైతన్యంలో సాహిత్యం ఒకశాఖ.జీవుడై ఉన్న ప్రాణికి నాడులు ఆడటమూ,ఊపిరితిత్తులు,గుండె పనిచేయటమూ

ఎంతతప్పనిసరో సజీవమైన సంఘానికి కూడా చైతన్యం అంత తప్పనిసరి అయిన చైతన్యం సంఘంలో మార్పుకుదారితీస్తుంది. సాహిత్యంలో ఉండే సాంఘికచైతన్యం ప్రభుత్వంఉత్తర్వులనూ, చట్టాలనూ,పోలీస్‌అరెస్టులను లక్ష్యంపెట్టదు.

కొందరు రచయితలలో వారిసాహితీశక్తే సాంఘికచైతన్యాన్ని పెంపొందించింది. వారు తమ తమ రచనలద్వారా ప్రజలకు సన్నిహితంగాఉంటూ తమలోని సాంఘికచైతన్యాన్ని పెంచుకున్నారు. అటువంటి వారిలో ప్రధానంగా చెప్పుకోదగినవారు పోతన,ధూర్జటిలు,అలాంటి ఉత్తమసాహిత్యమూర్తుల సాంఘికచైతన్యం ముందుండటమేకాక,ముందుకు నడుస్తూ,సంఘాన్ని నడిపిస్తూ వస్తుంది.

నిజానికి గొప్పరచయితలందరికీ సాంఘికచైతన్యం ఒక్కటే గీటురాయిగా ఉండలేదు. సాంఘికచైతన్యం సమగ్రంగా ఉన్న రచయితలందరూ కలాలు,ఘంటాలుపట్టలేదు. కొందరు రాజకీయాలలో పనిచేసారు,మంత్రిత్వాలు నిర్వహించారు,కొందరు యుద్ధాలు చేసారు. తిక్కన వంటివారు తమ సాంఘికచైతన్యాన్ని ఇటు సాహిత్యానికీ,అటు రాజకీయాలకూ,కూడా వినియోగించారు. సాహిత్యంమీద అభిలాషా,సాహిత్యంతో పరిచయంరచనానైపుణ్యం సాహితీకృషి కలిగిన వారేరచయితలైనారు. ఇలాంటి సంప్రదాయాలన్నీ ఇటీవలకాలంలో తారుమారవడానికి కారణం సంఘంలో వచ్చినమార్పులే అని తెలుస్తున్నాయి.

దేశంలో రెండుశతాబ్ధాల బానిసత్వ ప్రభావంవల్ల ప్రజలలో చదువుకున్నవారికి కూడా రాజకీయాలతో ఎట్టిసంబంధంలేకుండాపోయింది. దీనితోపాటు జీవితంమీద రాజకీయశాసనం కూడా గతకాలంలోనూ లేనంతగాపెరిగిపోయింది. జీవితం స్తంభించి సాంఘికచైతన్యం కూడా చాలావరకు కరడుగట్టుకుపోయింది. అత్యధిక సంఖ్యాకులకు జీవితాన్నిశాసించేశక్తులను గురించిన జ్ఞానంగాని,ఆ శక్తులను మార్చేశక్తిగాని లేకుండాపోయింది. ఈ పరిస్థితిలో ఎన్నో విశ్వాసాలు,మూఢనమ్మకాలుగానూ,ఎన్నోఆచారాలు,దురాచారాలుగానూ పరిణమించాయి. మన సమాజానికి ఆధునికప్రపంచంలో విలువలేకుండాపోయింది. ఈఅంధకారంనుండి బయటకు వచ్చేదశలో వీరేశలింగంవంటివారు బానిసత్వంమీదగాక,అదితెచ్చిపెట్టిన సాంఘికదుష్ఫలితాలపై ధ్వజమెత్తి సాహిత్యంసృష్టించారు వీరేశలింగంపంతులు సాహిత్యంలో సాంఘికచైతన్యం చాలా కనిపిస్తుంది. కాని ఆయనలక్ష్యం సంఘసంస్కరణదాటిపోలేదు. ఆకాలపు సాహిత్యంలో విప్లవ బీజాలుగల సాంఘికచైతన్యం గురజాడ రచనలు ఇంకాహెచ్చుగా కనిపిస్తుంది. గురజాడ 'దేశభక్తి'లోఉండే సాంఘికచైతన్యం వీరేశలింగంపంతులు రచనలలో ఏమూలా కనిపించదు.

రచయితలందరూ మధ్యతరగతి చెందినవారు కళ్ళఎదుట ప్రత్యక్షంగా జరుగుతున్న సాంఘికవిప్లవపరిణామాంలో మధ్యతరగతి ప్రముఖపాత్ర నిర్వహించటంలేదు. నిజానికి మధ్యతరగతికి ఈ అవకాశం దాటిపోలేదు. మధ్యతరగతిలో విప్లవశక్తులున్నంతమేరకు సాంఘిక చైతన్యంసాహిత్యంలో ప్రతిబింబిస్తూనే ఉంది. కాని ఇది ఎంతమాత్రమూ చాలదు. మధ్యతరగతికి చెందవలసిన సాంఘికపరిణామం ఇంకా ఎంతో ఉంది. ఉదాహరణకు రచయితగానూ, కళాకారులుగానూ,పొట్టపోసుకోగలిగిన వారు నూటికి ఒకరిద్దరు కూడాలేరు. మనకవులూ, కథకులూ,చిత్రకారులూ,గాయకులూ,తమ జీవనోపాదులకు ఇతరత్రాచూసుకుంటారు.

ఈకాలపు రచయితలలో సాంఘికచైతన్యం లోపించడంతో వారికి సాంఘికచైతన్యం అంటేనే భయంకూడాఉంది. రాజకీయాలను దూరంగాఉంచటంవారి నినాదం. రాజకీయవిధానం లేకుండా ఈనాడు,ప్రజాస్వామికపద్ధతి అవలంబించిన స్వతంత్రదేశంఏదీలేదు. ఎవరికీ సరి అయిన సాంఘికచైతన్యం సాధ్యంకాదన్న భావంవారి రాజకీయాలంటేభయమైనట్లేమన్నా వారికి భయం. దేనియందైనా ప్రజలమైనవిశ్వాసంగల రచయిత దాన్ని ప్రచారంచెయ్యకుండాఉండలేదు. వీరేశలింగంపంతులుగారు ప్రచారమంటే భయపడలేదు కాని,మన రచయితలలో చాలా మందికి ప్రచారమంటేనే భయం. నిజానికి ఈరచయితలకు ప్రచారంచేయటానికైనా ఏమీలేదు వారి గొప్పతనం తప్పిస్తే అంటారు కొడవటిగంటి కుటుంబరావు. ఆయుగపు సాంఘిక పరిస్థితులను మార్క్సుసిద్ధాంతాలనుండి వేరు చేయడం సాధ్యంకాదు. మార్క్సిస్టుసాహిత్యం కొంతయినా చదవకపోతే ఈనాటి సమాజాలను,ఆర్ధికపరిస్థితులనూ,రాజకీయాలనూ, వీటిమధ్యగల సంబంధాలను సమగ్రంగా అర్ధంచేసుకోవటం సాధ్యంకాదు. అయితే ఈనాటి మనరచయితలతో మార్క్సిస్టుదృక్పథం గురించి తెలిసినవారు చాలా తక్కువమంది ప్రపంచంలో సగభాగం మార్క్సిస్టు సిద్ధాంతం ఆధారంమీద రాజకీయ,ఆర్ధిక,సాంఘిక వ్యవస్థలను ఏర్పాటుచేసుకున్నది.

కొందరు రచయితలు రాజులకో,ధనికులకో,తనపైఅధికారులకో,గొప్పవారిని తనవారిని చేసుకోవటానికో,తనకులంలోని పెద్ధరాజకీయనాయకునికో,ఇతరుల నుండో ఏదో ఆశించో తనగ్రంథాలను అంకితమిస్తుంటారు. అలాంటి రచయితలను కూపస్థమండుకాలు అని కొడవటిగంటి కుటుంబరావుగారు అన్నారు.

నేటి యుగపురచయితలలో కూపస్థమండూకాల సంఖ్య ప్రమాణంపెరగడానికికారణం అచ్చుయంత్రాల పెరుగుదలా,పత్రికలసంఖ్య పెరగడమూ,చవకబారుసాహిత్యంలేనివారిని వున్నవారితోనూ,చాలావరకు సమంగాచేసాయి. ముద్రణారంగాలు,జర్నలిజంసాహిత్యాన్ని వెళ్ళగొట్టింది. చవకబారు నాణాలనువెళ్ళిగొట్టినట్లు పఠనం నిత్యవినోదాలలో ఒకటిగా,మారగా,

సినిమాలు చూడటం నీతిగాతయారయింది. పెట్టుబడిదారీవ్యవస్థ చవకబారుసాహిత్యానికి అండగా నిలిచింది. ప్రకటనలు,పత్రికలకు ఆర్థికంగా సహాయపడ్డాయిగాని సాహిత్యగ్రంథాలకు తోడ్పడలేదు.

మనిషి-సంఘం,వ్యక్తి-సమిష్టి,కవిత్వం-కవి,పాఠకుడు వంటి ఆలోచనలు సాంఘిక చైతన్యం చుట్టూనే తిరుగుతాయి. నేటి యుగంలో వ్యక్తిచైతన్యమేసాంఘికచైతన్యంగా విస్తరిల్లింది. ప్రస్తుతం ఉన్న సమాజం ఎన్నో అంతరాలు కలిగినసంఘం. అందులో వివిధ వర్గాలు,వృత్తులు, కులాలు,అంతస్తులుఉన్నాయి. వివాహాలు,కుటుంబాలు,ఆర్థికఅవసరాలు,సాంఘిక సంబంధాలు ఎక్కడ ఉంటాయో అక్కడసమస్యలుఉత్పన్నమౌతాయి. రచయిత సంఘంలోని వ్యక్తి కనుక అతని వ్యక్తిత్వం ఆలోచన ఎంత స్వతంత్రించినా సాంఘికమైనవే. కాబట్టి సమస్యలయొక్క పరిపక్వత పరాకాష్టదశను సూచించేచైతన్యం,ప్రతిఘటన ఈ రెండూ ఎక్కడఉంటాయో అక్కడఉద్యమాలు ఊపిరిపోసుకుంటాయి. ఆఉద్యమాలప్రభావంసాహిత్యంలోప్రతిబింబించడమేగాక ప్రతిఫలిస్తాయి.

సాహిత్యప్రక్రియలన్నింటిల్లోకెల్లా వ్యక్తులజీవితాన్ని ప్రధానంగా తీసుకుని సామాజిక జీవితాన్నిప్రతిఫలింపజేస్తూ,ఉన్నదిఉన్నట్లుగా చిత్రింపజేసేప్రక్రియగానవలను చెప్తాం. నవలా రచయిత ధ్యేయం కథచెప్పడంకానీ,మనలను ప్రాధాన్యతను మనంఅర్థంచేసుకొని ఆలోచించేటట్లు చెయ్యగలగాలి అని మొపాసా అభిప్రాయపడ్డాడు. ఒక కాలానికి చెందిన నవలలన్ని చదివిస్తే ఆ కాలపు సాంఘికచరిత్ర చాలావరకు తెలిసిపోతుంది. ఈ చరిత్ర ఏఒక్కనవలల్లో ఉండటానికి వీల్లేదు. ఎందుచేతనంటే నవలాకారుడు తనకు పరిచయమైన వాతావరణాన్ని,జీవితాన్ని, పాత్రలన్నీ మాత్రమే సృష్టించగలడు అని కొడవటిగంటికుటుంబరావుగారి అభిప్రాయం.

శతవసంతాలను పూర్తిచేసుకొని,సుదీర్ఘమైనచరిత్ర కలిగినతెలుగునవల. క్రమక్రమంగా ఎదుగుతూ తెలుగుసాహిత్యాన్ని శాసించేస్థాయికి చేరింది. తెలుగునవలావికాసంలో మొదటి తరంలో వ్యక్తిజీవితం ఆలంబనంగా చూపిన సంఘజీవితం,రెండవతరంలో సంఘజీవితం ఆలంబనంగా చూపిన వ్యక్తిజీవితం మూడవతరంలో సంఘజీవితానికి వ్యక్తిజీవితానికి మధ్య ఉన్న అంతరం. నాల్గవతరంలో సంఘజీవితానికి అతీతమైనమనిషి. వైయక్తికజీవితాలను రచయితలు చిత్రీకరించారు.

నవలాకారులు వ్యక్తి సంస్కరణ పొందితే సంఘంవికాసం పొందుతుందని భావించి వ్యక్తిప్రాధాన్యంగా ఉన్న సంఘాన్ని చిత్రించగా,తర్వాత క్రమక్రమంగా మధ్యతరగతి జీవితాలకు ప్రతిబింబంగా,వారిసమస్యలను,నీతినియమాలను,సంప్రదాయబద్ధమైన ఆచారవ్యవహారాలను నవలల్లో చిత్రీకరించారు. ఆ తర్వాత వచ్చిన నవలల్లో సాంఘికఔన్నత్యానికి,మానవుని వ్యక్తిగత

ఔన్నత్యానికిగల వ్యత్యాసాలనుసూచిస్తూ,సాంఘిక చైతన్యాన్ని ప్రబోధిస్తూ,వ్యక్తిస్వేచ్ఛకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. అలా సాంఘికచైతన్యాన్ని ప్రభోధించిన నవలాకారులలో సి. యస్. రావుగారిని కూడా ప్రముఖంగా చెప్పవచ్చు.

సి. యస్. రావుగారి నవలాసాహిత్యంలో కులాలసమస్యలు,మహిళలు,దళితులపై దోపిడీలు,పారిశ్రామికీకరణం,నగరీకరణం వలన విలువలలో వచ్చే ఘర్షణలు,కులవృత్తులపై వాటి ప్రభావం,పాతఅలవాట్లుపద్దతులుమధ్య అంతరాలు,జీవితంలో హెచ్చుతగ్గుదల ఫలితంగా ఏర్పడిన బాంధవ్యాలు,పేదరికం,కనీస అవసరాల కోసం వెంపర్లాటలు, నిరుద్యోగిత, నేరాలు, మురికిపేటలు,ప్రభుత్వ అధికారుల అవినీతితనం, స్త్రీలసమస్యలు,వేశ్యావృత్తి, కులాల మధ్య సంఘర్షణలు,పేద,ధనిక విభేదాలు, భూస్వాములకు శ్రామికుల ఘర్షణలు,సాంస్కృతిక స్థితిలో వచ్చినమార్పులు,దోపిడీ వ్యవస్థలు, మతం సంబంధాలు,గృహ,కుటుంబ సమస్యలు, గ్రామాలలో పట్టణాలలో ఉండే రాజకీయాలు,ఫ్యాక్టరీయజమానుల చీకటికోణాలు,దాష్టీకాలు,ఉంపుడుగత్తెల వ్యభిచారవృత్తిలోవున్న వ్యవహారధోరణులు,వంటి మొదలైన సామాజిక అవ్యవస్థల సమస్యలను చక్కగా చిత్రీకరించారు.

సి. యస్. రావుగారి నవలల్లో ప్రధాన సాంఘిక సమస్యలు అయిన మహిళలసమస్యలు, దళితులపైదౌర్జన్యాలు,దోపిడీలు,వేశ్యలస్థితిగతులు,నైతికత విలువలు,శ్రమదోపిడీ వ్యవహారాలు చిత్రీకరించిన విధానాన్ని తెలియపరుస్తూ,ఆ వ్యక్తులు ఏవిధంగా చైతన్యాన్ని సాధించుకున్నారో పరిశీలిద్దాం.

### 3.3.1.మహిళల చైతన్యం:-

'ఆడజన్మ'కథలో మన సమాజంలో కొందరు తక్కువ కులాల్లో పుడతారు. మరికొందరు ఆడవాళ్ళుగా పుడతారు. అంటారు కొడవటిగంటికుటుంబరావు.

ప్రకృతిలో స్త్రీ,పురుషులు ఇద్దరూభాగమే. స్త్రీ లేకపోతే పురుషుడు లేదు. పురుషుడులేకపోతే స్త్రీలేదు. ఇద్దరిలో ఏ ఒక్కరులేకున్ననూ సృష్టిలేదు. భారతీయ సంస్కృతిలోస్త్రీ,పురుషుల సంబంధం వివాహంఅనేబంధంతోఒక్కటైకుటుంబంగాఏర్పడతుంది. బండికిరెండుచక్రాలుఎంత అవసరమో సంసారానికీ,సమాజానికీ,స్త్రీ,పురుషసమాజంభావిస్తుంది. నేటి ఆధునికయుగంలోస్త్రీలు పరిస్థితులలో,పురుషుల ఆలోచనల్లో మార్పులువచ్చాయి.

తెలుగునేలలోనే స్త్రీజనోద్ధరణకు కంకణంకట్టుకుని సమాజంలో స్త్రీలపట్ల వ్యవహరిస్తున్న విధానంమారాలని సమాజంలోచైతన్యం కల్గించిన వారిలో అగ్రగణ్యుడు శ్రీకందుకూరి వీరేశలింగంపంతులుగారు,ఆయన బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ,వితంతువివాహాలుజరిపిస్తూ,

వేశ్యావృత్తిని నిర్మూలించాలని ప్రచారంచేస్తూ,మూఢనమ్మకాలపై ఒంటరిగా పోరాటంచేస్తూ, మహిళలఅభ్యున్నతికోసం,స్త్రీల చైతన్యంకోసం అన్ని రకాల రచనలుచేసారు.అందుకే ఆ మహానుభావుడికి తెలుగుమహిళలు ఎంతో ఋణపడిఉంటారు.తెలుగు స్త్రీలందరికీ కందుకూరి వీరేశలింగంపంతులుగారు ప్రాత:స్మరణీయుడు.

మహిళలు పురుషునికి నాలుగుదిక్కులై తల్లిగా,సోదరిగా,భార్యగా,కూతురిగా నిత్యం పరిరక్షించే త్యాగమూర్తిస్త్రీ.పురుషుడు తల్లిలో మాతృత్వాన్ని,తోడబుట్టిన సోదరిలో స్నేహాన్ని, భార్యలో దాంపత్యభావాన్ని,కూతురిలో వాత్సల్యాన్ని కలిగిఉండాలి.సంబంధభాంధవ్యాలను కలిగి ఉండడంలో,ప్రేమను పంచడంలో స్త్రీకి స్త్రీయేసాటి.

ఒక దేశఅభివృద్ధికీ,అభ్యుదయానికీ, జరిపేకృషిలో ప్రతి అడుగులో కూడా ఆ దేశ స్త్రీలశక్తిని,సామర్థ్యాలను వాడుకున్నప్పుడే ఆదేశం అభివృద్ధిపథంలోకి నడుస్తుంది అని మహాత్మాగాంధీ విశ్వాసం వెలుబుచ్చారు.

స్త్రీలసమస్యలు ప్రధానంగా ఆడపిల్లలపట్ల వివక్ష,వివాహసమస్యలు,వరకట్నవేధింపులు, భ్రూణహత్యలు,అత్యాచారాలు,నిరక్షరాస్యత,అనారోగ్యం,ఉపాధిఅవకాశాలులేకపోవటం, వ్యభిచారం,ఇంటిచాకిరి,మూఢనమ్మకాలు,స్త్రీనికించపరిచే మతం,పునరుత్పత్తి,శిశుపోషణ చట్టాలు అమల్లోకిరాకపోవటం,భర్తచే వదిలివేయబడటం,ఆర్థికస్వాతంత్ర్యంలేకపోవటం, వితంతువుగా,వృద్ధురాలిగా ఉండే సమస్యలు,భర్త పిల్లలచే అనురాగం పొందకపోవటం, వుద్యోగాలుచేసేఆఫీసుల్లోవేధింపులు,వ్యవసాయరంగం,కర్మాగారాలలోశ్రమదోపిడీ, యువతులపై వేధింపులు,హత్యలు,యాసిడ్‌దాడులు,ఆస్తిలోసమానత్వంఇవ్వకపోవడం,రక్షణ, రాజకీయరంగాలలో సరైన అవకాశాలు కల్పించకపోవటం,అన్నింటా అసమానతలు వంటి అంశాలు ఉన్నాయి.ఈ సమస్యలను స్త్రీలు అధిగమించాలంటే విద్య అవసరం.దానివల్ల ఆత్మ విశ్వాసం కలిగి స్వతంత్రంగా నిలబడి సమస్యలను పరిష్కరించుకోగలరు.

ప్రపంచంలో వెనుకబడ్డ జాతులలోకెల్లా అతిపెద్దజాతి స్త్రీజాతి.సమానప్రతిపత్తి సమానత్వం,సాధికారత వల్లనే స్త్రీలస్థాయికి గుర్తింపు,గౌరవం కలుగుతుంది.అని మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు అభిప్రాయపడ్డారు.

తెలుగు సాహిత్యంలో మహిళాభ్యుదయం కందుకూరివీరేశలింగంపంతులుగారితోనే ఆరంభమైంది.ఆయన రాసిన 'సత్యవతీచరిత్రము'నవల మహిళాచైతన్యాన్ని కాంక్షించినదే. కందుకూరివీరేశలింగం అడుగుజాడల్లోనే గురజాడ వంటి ఎందరోరచయితలేకాక,రచయిత్రులు కూడా మహిళాచైతన్యాన్ని కాంక్షిస్తూ రచనలుచేసారు.అలా సాహిత్యంలో స్త్రీవాదసాహిత్యకవిత్వం

ఉద్యమంగా ఒకశాఖను ఏర్పరుచుకుంది.అలా స్త్రీ సమస్యలను తీసుకుని సి.యస్.రావుగారు కూడా తన నవలల్లో చిత్రీకరించారు.స్త్రీసమస్యలపట్ల మహిళలు,ఏ విధంగా సి.యస్.రావుగారి నవలల్లో చైతన్యవంతులైనారో చూద్దాం.

సమాజంలో అతినిస్సహాయస్థితిలో వున్నది ఆడవాళ్ళు–చలం అంటాడు.

ఆడవాళ్ళ సమస్యలు ప్రధానంగా నాలుగు రకాలుగా వున్నాయి.అవి

1.ఆడవాళ్ళు స్వతంత్రంగా తమనితాము పోషించుకునే స్థితిలోలేరు.మగవాళ్ళసంపాదనమీదే బ్రతుకుతున్నారు.(కంప్యూటర్‌యుగంలో కొద్దిగా మార్పువచ్చింది.)

2.ఆడవారి శ్రమ ఇంటిపనులకే పరిమితం.

3.పిల్లలపెంపకం ఒక బాధ్యత ఒక శ్రమ.

4.ఆడవాళ్ళు తమనుతాము రక్షించుకోవడం ఒక అవసరం.

సి.యస్.రావుగారి నవలల్లో ఉన్న ఆడవారి సమస్యలు కూడా ఇవే.కాబట్టి వాటిని మహిళలు ధైర్యంగా ఎదుర్కొని చైతన్యాన్ని పొందినక్రమాన్ని వివరిద్దాం

'అమ్మకావాలి'నవలల్లో నలుగురుఅమ్మలు తమకుటుంబాలను చైతన్యంచేసి అభివృద్ధిలోకి తీసుకువస్తారు.వారిలో కనకమహాలక్ష్మి,పద్మావతీ,కళ్యాణీ,రాణీగారు(రాజావిశ్వసుందరంభార్య)

కనకమహాలక్ష్మి భర్త గోవిందరావుకాంట్రాక్టర్.ప్రభుత్వంనిర్మించే ప్రాజెక్ట్‌టెండర్‌ను గెలుచుకుంటాడు.పనిప్రారంభించాల్సిన సమయం దగ్గరపడడంతో డబ్బులకోసం,అప్పుకోసం సతమతమవుతున్నాడని గ్రహించిన కనకమహాలక్ష్మి.ఉయ్యాలో బిడ్డనుపెట్టుకుని ఊరంతా వెదికినట్టు అప్పుఎవరిస్తారు,అప్పెవరిస్తారు అనుకుంటారెందుకు?మనపక్కఊళ్ళోఉన్న అప్పలస్వామిగారు బాగా డబ్బున్నవాడని అంటూ వుండేవారుగా అడిగిచూస్తేపోలా?అని సలహా ఇస్తుంది.మొత్తానికి కార్యేషుమంత్రి అనిపించుకున్నావోయ్ అంటూ భార్యను అభినందించిన గోవిందరావుతో తక్కినవికానాయేమిటి?అని చమత్కరిస్తుంది.ఆ సలహాప్రకారం గోవిందరావు అప్పుకోసం అప్పలస్వామి దగ్గరకువెళ్తాడు.అతను తన కొడుకుకు గోవిందరావుచెల్లెలు పద్మావతిని ఇచ్చివివాహంచేస్తే పెట్టుబడిపెడటమేగాక,భాగస్వామి అవుతాననిచెప్తాడు.దానికిమొదటఒప్పుకోని గోవిందరావు ఇంటికితిరిగొొచ్చిన తర్వాత భార్యపైన చిరాకుపడుతూఉండడంతోవెళ్ళిన పని అవ్వలేదనిగ్రహిస్తుంది కనకమహాలక్ష్మీ.ఆమెతనభర్తలా ఆవేశపరురాలుకాదు,కార్యసాధకురాలు, ఆక్షణంలో భర్తకు ఎదురుచెప్పకుండా,రాత్రికి తాంబూలంఅందిస్తూ తానుచెప్పదలచుకున్నది చెప్తుంది.పద్మావతి మీచెల్లెలేకావచ్చు.ఆమె అంటే మీకు పంచప్రాణాలేకావచ్చుకానీ మీకోకూతురు, కొడుకుకూడాఉన్నారు.భవిష్యత్తు కూడాఆలోచించాలిగా అనిసలహాఇస్తుంది.రెండురోజుల తర్వాత

భార్యఇచ్చినసలహాను అనుసరించి ఎవ్వరికీచెప్పకుండా వివాహాన్నినిశ్చయించుకునితాంబూలాలు పుచ్చుకుంటాడు గోవిందరావు.

ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న భర్తకు తనఆలోచనలతో ఒకపరిష్కారమార్గాన్ని చూపిస్తుంది. తన సంతానంకోసం భర్తనుకూడా తనమాటలతో ఒప్పించి మరదలు వివాహానికి నిశ్చయింపజేస్తుంది. అలా కార్యేషుమంత్రీ అనేవాక్యాన్ని చక్కగా కుదిరిన మహిళగా కనకమహాలక్ష్మీ కనిపించడమేగాక ఇతరమహిళలకుచైతన్యాన్ని కల్గిస్తుంది. అలా రెండుసార్లు మంత్రిత్వాన్ని జరిపి భార్యగా,తల్లిగా,మహిళాచైతన్యాన్ని కాంక్షించింది.

పద్మావతి సవతిఅన్న గోవిందరావు. తన సొంతచెల్లెలుగానే చూసుకున్న గోవిందరావు తన అవసరంకోసం ఎవరికితెలియకుండానే వివాహాన్నినిశ్చయించాడు. ఆపెళ్ళికొడుకు ఒక నరహంతకుడని తెలుసుకున్నపద్మావతి అతనిబారినుండి కాపాడుకునేందుకు అంతకుమునుపే అడవిలోపులిబారినుండి తనను రక్షించిన వాసు దగ్గరకువెళ్తుంది. మనిషిరూపంలోఉన్నపులి తనమెళ్లోతాళికట్టడానికి వస్తున్నాడని,ఆపులికి అన్నయ్యలైసెన్సుఇచ్చాడని,ఆపులి బారినుండి కాపాడమని అర్థించడానికివచ్చానని,అతని సమాధానంకోసం దేవునిముందు భక్తురాలిలా నిలబడుతుంది పద్మావతి. వాసు తననివివాహంచేసుకుంటేకష్టాలనుకొని తెచ్చుకున్నట్లవుతుందని మీరు మరొకసారి ఆలోచించండి అంటాడు. అప్పుడు పద్మావతి అన్నింటిని ఆలోచించే ఈ నిర్ణయానికొచ్చాను. ఆదరించి మీనీడనయింతచోటిస్తే జీవితాంతం ఆదమరిచిబతుకుతాను. కాదంటే నన్నేకావాలనుకునే పులివుండనేవుంది అనడంతో వివాహం చేసుకుంటాడు. వివాహం అయిన తర్వాత ఇద్దరూ జీపులోవస్తుండగా మార్గమధ్యలో గోవిందరావు,తన మనుషులచేత దగ్గరఉండి వాసు దంపతులమీద దాడిచేయిస్తాడు. తనఅన్నేస్వయంగా దగ్గరవుండి తనభర్తమీద అఘాయిత్యాన్ని జరిపిస్తున్నాడని తెలియగానే తనుధైర్యంతెచ్చుకుని తనభర్తకుఅండగా నిలబడుతుంది పద్మావతి. అంతలోకి అక్కడికి పోలీసులురావడంతో గోవిందరావు అతని అనుచరులందరినీ అరెస్ట్‌చేస్తారు. ఒకరోజు వర్క్‌స్పాట్‌లో పనిచేస్తున్న వాసుపై ఎవరోగురిచూసి బాణంవేసారని అది తృటిలోతప్పిపోయిందని తెలుసుకున్న పద్మావతి తన అన్నేఆపనిచేసాడని ఇంటికివెళుతుంది. సింహద్వారం ముందు నిలబడి బంగళాఅంతాప్రతిధ్వనించేలాఅన్నయ్యా! అనికేకవేస్తుంది. ఆకేకలోయెంతో ఆవేశం,అంతులేనికోపం,అణచుకోవటం చేతకానంతదు:ఖం మిళితమైఉన్నాయి. ఆకేకకు గోవిందరావు,కనకమహాలక్ష్మీలు బయటకువస్తారు. 'నీకు తోబుట్టువు లేదనుకుంటూ కూడా ఆమె భర్తమీద హత్యాప్రయత్నం చేయడం న్యాయమాఅన్నయ్యా? పుట్టింటివారు పుట్టెడుపసుపుకుంకుమలుపెట్టి ఆడపడుచుగాసాగనంపుతారని విన్నానుకానీ

ఇంటిఆడపడుచు తనకుతానుగా సంపాదించుకున్న చిటికెడు పసుపుకుంకుమలనీ తడిచెయ్యాలని తాపత్రయపడే అన్నను యిప్పుడే చూస్తున్నాను అని నిలదీసున్తంది.

ఈ మూడుసంఘటనల ద్వారా పద్మావతి ధైర్యాన్నిచూపించింది. తనకు కాబోయేభర్త దుష్టుడని,నరహంతకుడని తెలుసుకుని,మంచిగుణాలుఉన్న వాసు దగ్గరకివెళ్ళి తన కథంతాచెప్పి అతనిని వివాహానికి ఒప్పించుకుంటుంది. భర్తపై దాడిచేసినప్పుడు అతనికి అండగా నిలబడటమేగాక,భర్తపైహత్యాయత్నం అన్నచేయించాడని అతని ఇంటికి వెళ్ళి ధైర్యంగా ఎదుర్కొంటుంది. అలా పద్మావతి చైతన్యాన్నిపొంది,తనను తాను రక్షించుకోవటమేకాక,భర్తకు అండగానిలబడి ఇతర మహిళలకు స్ఫూర్తినికల్గింపజేసింది.

రాజావిశ్వసుందరంగారి(భార్య)రాణీగారు తనకు సంతానంకలగలేదని తెలుసుకుని రాజావారి ద్వారా బిడ్డను కనియిచ్చే అమ్మకావాలి అనేపేపర్‌ప్రకటనను చూసి వచ్చిన పద్మావతిని ఒప్పిస్తుంది. ఆమెబిడ్డల్నిచదివిస్తామని,నువ్వు మాకొకబిడ్డనిస్తే,నీబిడ్డల్ని నాబిడ్డలుగా చూసుకుంటామని వారి బరువుబాధ్యతన్నీ మాదివాణమే భరిస్తుందని రాణిచెప్తుంది. తర్వాత రాణియే దగ్గరుండి పద్మావతిని డాక్టర్లచేత పరీక్షచేయించి,పురోహితులచేత శుభముహుర్తాన్ని నిశ్చయంచేస్తుంది. ఆరోజున రాణీగారు స్వయంగా పద్మావతిని అలంకరిస్తుంది. తనభర్తవిస్కీ సేవించాడని ఈ ఒక్కరోజుకీ మానకూడదూ?కసురుకుని స్నానంచేయిస్తుంది. వారిద్దరినీదగ్గరుండి గదిలోకివంపిస్తుంది. నెలరోజుల తర్వాత పద్మావతి నెలతప్పిందనితెలుసుకుని,రాణి ఆనందపడుతుంది. ఆమే స్వయంగా దగ్గరుండి పద్మావతికి కావాల్సినన్నింటిని అందేట్లు చూస్తుంది. పండంటి బిడ్డనుప్రసవించిన తర్వాత పద్మావతికి కనిపించకుండా,పాలివ్వకుండా ఆ బిడ్డను తనఒడిలోకి తీసుకుని ఆలనాపాలనాచూస్తుంది. ఆబిడ్డకు పద్మావతిపాలిస్తే మమకారం పెరుగుతుందనీ,ఆబిడ్డను జమిందారిపద్ధతుల ప్రకారంపెంచాలని రాణిగారుభావిస్తుంది.

అలా తమరాజవంశీకుల వారసత్వాన్నినిలబెట్టినమహిళగా,తమ వంశాన్ని తన భర్త ద్వారానే వారసున్నిపొంది మాతృత్వాన్ని,వారసత్వాన్ని,వంశంపేరును అభివృద్ధిచేయించిన మహిళగా రాణీగారుకన్పిస్తారు. అలా రాజవంశీకుల కుటుంబాన్ని,వంశాన్ని వృద్ధిచేసుకున్న చైతన్యవంతురాలైన రాణీగారి కథ.

రాజావిశ్వసుందరం చెల్లెలు కళ్యాణి. విదేశాల్లో చదువుకునివచ్చినస్త్రీ. పద్మావతితో తన అన్నావదినలుపెట్టుకుంటున్న చిత్రమైనకాంట్రాక్టును అంగీకరించదు. మనిషితోపాటే వంశాలు వస్తాయి,చస్తాయి. మనవంశం మనతోపాటే ఛస్తేవచ్చేనష్టమేమిటి?అని వదిననునిలదీస్తుంటుంది. పిచ్చినమ్మకాలువద్దు అని వారిస్తుంది. అలా ఆదర్శభావాలు,హేతువాదభావాలుగల కళ్యాణి

ఇతరమహిళలకు మార్గదర్శకురాలైంది.

రాతిపువ్వు నవలలో మంజుల కథ చైతన్యవంతమైంది.మంజుల మూడు సంఘటనల ద్వారా మహిళాలోకానికి చైతన్యాన్ని కల్గింపజేసింది.

1.మంజులను తల్లిదండ్రులు డబ్బుకోసం ముంబాయి వేశ్యాగృహానికిఅమ్ముతారు.ఆమె అక్కడ నుండి తెల్లవారుజామున తప్పించుకుని పరుగుతీస్తూ,పోలిస్‌స్టేషన్‌కు చేరుతుంది.అక్కడ భాష రాకపోయినా సైగలద్వారా తమది బెజవాడ అని చెబుతుంది.పోలీసులు ఆమెను బెజవాడకు పంపిస్తారు.ఇంటికివెళితే మరలాఆమురికికూపంలోకిదింపుతారనిముందుఆలోచనతో చిన్నప్పుడు స్కూల్‌లో తనను ఇష్టపడిన అరుణాటీచర్ ఆశ్రయాన్నిపొందుతుంది.సొంతంగా తనకాళ్ళమీద తానునిలబడి రంగస్థలనటిగాతెలుగునాటకకళారంగానికి నటిగాపరిచయంఅవుతుంది.

2.కొంతకాలం తర్వాత మంజులను వాళ్ళమ్మ తమఇంటికి తీసుకువెళ్తుంది.మంజుల సంపాదనను ఆమెతల్లి తీసుకుని పెద్దకూతురుశారద,అల్లుడు రావుడులను ఇంటికి తీసుకువచ్చి కొత్తబట్టలుపెట్టి మర్యాదలుచేసి వంపిస్తుంది.రెండురోజుల తర్వాత శారద తిరిగివచ్చితనభర్త రావుడు కన్ను మంజుల మీదపడిందని,అక్కాచెల్లెళ్ళిద్దరూ వచ్చి నాతోకాపురంచేయండి ఒంటరిగా మాత్రంవద్దు అని పంపేశాడని తల్లితోమొరపెట్టుకుంది.దానికి వాళ్ళఅమ్మ సరేననిచెప్పి మంజులను,శారదనుకూర్చోపెట్టి'వాడసలే మొండిపీనుగే నువ్వు ఒప్పుకొని అక్కతోవెళితేనేగాని దానికాపురం కుదుటపడదుఅంటుంది.దానికి మంజుల ఒప్పుకోనందున తల్లి నానావిధాలుగా తిడుతుంది.ఆమెమాటల్లో తనుచెడిపోయిందన్న నమ్మకం అప్పుడు మంజులచావుకే తెగించి సింహంనోట్లోంచి పారిపోయి వచ్చిన నేను దేనికితెగించలేను.కావాలంటే నేనుసంపాదించి అక్కనూ,తమ్ముళ్ళనూ,నిన్నూ పోషిస్తానుకాని నాకిష్టంలేని పనిచెయ్యను.ఇష్టంఅయితేతిని పడుండండి.కాదంటే నా దారిననేపోతాను అని తల్లితోగట్టిగాచెప్తుంది.

3.మంజుల ఒకపల్లెటూరిలో నాటకం ప్రదర్శనకువెళ్తుంది.ఆనాటకంలో హీరోయిన్ అయిన మంజులఖర్చును మొత్తం ఆ ఊరిప్రెసిడెంట్‌గారి అబ్బాయి భరించాడని,ఆమెకు మాత్రమే అతని పొగాకుబేరన్‌లో పార్టీఇస్తానన్నాడని,ఆమెను మాత్రమే రమ్మన్నాడని,ఆయనమాట కాదంటే ఏ హీరోయినయినా ఈఊరిదాటి బయటపడటంకష్టం అని బెదిరిస్తారు.దానితో మంజులకు కోపంవచ్చి నాకు అసలుడబ్బక్కర్లేదు,హీరోయిన్‌కు ఇచ్చేడబ్బు ఆయన్నే తీసుకొమ్మనిచెప్పి ఆరాత్రి వేళ ఒంటరిగా మైలున్నరనడిచివెళ్ళి తనఊరు విజయవాడకు చేరుకుంటుంది.

అలా మంజుల ఒంటరిగానే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ సులభంగా డబ్బు సంపాదించే అవకాశం ఉన్నప్పటికీ,నీతికి నిలబడి మంచిప్రవర్తనను కలిగి ఉండి తనకష్టాన్నీ నమ్ముకుని మంచిమనసుతో తనవారికోసం ఎన్నో అవమానాలనుపొందినప్పటికీ నటిగా రాణిస్తూ

సత్ప్రవర్తనతో ధైర్యంగా తన జీవితాన్నిగడుపుతూ,మంచిమార్గంలోనడుస్తూ అన్యాయాలను ఎదిరిస్తూ ఇతర మహిళలకు చైతన్యాన్ని కల్గించిన యువతిమంజుల.

కమలమ్మకమతం నవలలో కమలమ్మ యొక్క చైతన్యం రెండు సంఘటనల ద్వారా బహిర్గతమవుతుంది.

1.ఒక పెద్దింటికికోడలిగా వచ్చిన కమలమ్మకు ఒకమగబిడ్డ పుట్టిన తర్వాత భర్త మరణించడంతో ఆ బిడ్డకోసం బతుకుతుంది.మొదట్లో ఆమె అన్ననరసింహం చెల్లిలి ఆస్తిమీద అజమాయిషీ చేస్తాడు.అతని వ్యసనాలకు ఒక సంవత్సరం అయ్యేసరికి అప్పుచూపించడమేగాక,ప్రెసిడెంట్, మున్సబ్‌ల దగ్గర చెరొక10వేలు తీసుకున్నట్లుగా రెండుప్రాంశరీ నోట్లమీద సంతకం చేసిన వాటిని కమలమ్మకు ఇస్తారు.అదే పరిస్థితి కొనసాగితే తనఆస్తినీ,కుటుంబగౌరవాన్ని నాశనం చేస్తున్నాడని గ్రహించిన కమలమ్మ వారిదగ్గర ప్రాంశరీనోట్లు తీసుకుని వారికి డబ్బులిచ్చి పంపివేస్తుంది.మరొక20వేలుపుచ్చుకుని అన్న దగ్గరకివెళ్ళి ఇప్పుడు నేను నీచెల్లెల్నిమాత్రమేకాదు, ఈఇంటికోడల్ని.ఈఇంటిపరువుకు మచ్చరావడం నేను సహించలేను.ఈడబ్బుతీసుకుని ఈఇల్లూ, ఊరు వదిలివెళ్ళిపొమ్మని చెల్లిలిగావేడుకుంటున్నాను.ఇంటియజమానురాలిగా ఆజ్ఞాపిస్తున్నాను. ఈరోజే నీప్రయాణం నీఇష్టం వచ్చినచోటుకివెళ్ళు ఎప్పుడూ కూడ ఇంటివైపుకు,ఊరివైపుకు రావొద్దు డబ్బుకావాలంటే ఉత్తరంరాయి పంపిస్తాననిచెప్పి,ఇంటినుండి పంపివేస్తుంది.

2.కమలమ్మ అత్తింటిగౌరవాన్నిపెంపొందించుకుంటూ,కుటుంబమర్యాదలను కాపాడుకుంటూ ఇంటివ్యవహారాలను అన్నింటిని తనచేతిలోకి తీసుకుంటుంది.ఆ ఇంటిపాలేరు రాముడి అండదండలతో తనఆస్తిని పెంచుకుంటుంది.తనను,తనఆస్తిని దోచుకోవడానికి కాచుకూర్చున్న గుంటనక్కలపాలవకుండా కాపాడుకుంటుంది.కమలమ్మను ఆమె ఆస్తినిలోబరుచుకోవాలని ఊప్రెసిడెంట్,ఆఇంటిచాకలి చేత కమలమ్మకు రాయబారం పంపిస్తాడు.దానికి కమలమ్మ ఓచేత్తో చాకలి కొప్పుపట్టుకుని రెండోచేత్తోకాలికి ఉన్న చెప్పుతీసి,ఈదవడా ఆదవడాతగిలేచోటూ, తప్పేచోటూ అనికాకుండా కొట్టడంతో అక్కడి నుండి ప్రాణాల్తో బైటపడితేచాలనిపిస్తుంది.వాడు కబురంపితేనువొస్తావా?నువ్వుచెడిందికాకుండా,ఊళ్లో అందరాడాళ్ళనీ చెరచడమేనేమిటే నీ పని?......ఇంకొకసారి ఇలాంటి గొడవలు నా దగ్గరఎత్తినా ఈవిషయం ఊళ్లోఎవరికైనా తెలిసినా, ప్రాణాల్తో ఉండవు!ఫో అవతలికి?అని మెడపెట్టిగెంటివేస్తుంది.

పైరెండుసంఘటనలద్వారా కమలమ్మ తనకుటుంబ గౌరవంకోసం అన్నను ఇంటినుండి గెంటివేస్తుంది.చేసిన అప్పులు తీరుస్తుంది.ఇంటివ్యవహారాలను తనచేతిలోకి తీసుకుని వృద్ధిచేసుకుని ఆస్తిని పెంచుకుంటుంది.నీతి,నియమాలు తప్పకుండా ఇతర ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా నిలబడి ఇతరమహిళలకు స్ఫూర్తిదాయకంగా కమలమ్మ నిలిచింది.

రవళి నవలలో రవళి అనే యువతి చైతన్యవంతురాలైన కథ.

రవళి అభిమానిగా దగ్గరికి చేరిన ఒక రచయిత తనను లొంగదీసుకోవాలని చూస్తాడు. కాని అతనిబారినుండి తప్పించుకుంటుంది. తన అభిమానాన్ని ఆసరాగా తీసుకుని లోబరుచుకోవాలనుకున్న రచయితకు బుద్ధిచెప్పాలని భావించటమేగాక తనే ఒక ప్రముఖరచయిత్రిగా గొప్పపేరును సంపాదించుకుని ఆ రచయితకు బుద్ధిచెప్తుంది. తన అభిమానానికి కారణమైన అతని రచనావిధానం,శైలి అని తెలుసుకుని సాహిత్యాన్ని చదువుకుని ఎంతో కృషిచేసి రచయిత్రిగా మారుతుంది. అలా రవళి కృషితోనాస్తిదుర్భిక్షం అన్నట్లుగా పేరు సంపాదించుకుని సమాజంలోని యువతులకు చైతన్యాన్ని కల్గించిన ఆదర్శవంతమైన మహిళ రవళి.

ప్రేమమజిలీలు అనే నవలలో లత,కస్తూరి,షీలా,నీరజలు వారిచుట్టూవున్న పరిస్థితులకు ఎదురొడ్డి ధైర్యంగానిలబడి,తమ సమస్యలను చక్కగా పరిష్కరించుకుని ఇతర మహిళలకు ఆదర్శవంతంగా నిలిచారు.

లత వాచ్‌మెన్ కూతురు. ఆ ఇంటి యజమాని నారాయణరావు దగ్గర పనిచేస్తారు. సర్వవ్యసనాలకు నిలయంగా ఉన్న నారాయణరావు యజమానిని అనే అహంకారంతో, మద్యం మత్తులో ఉంటాడు. భోజనం వడ్డించడానికి వచ్చిన లతకు డబ్బులు చూపించి దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేస్తాడు. కానీ లత తోకతొక్కినతాచులాకస్సుమని,ఒక్కఉదుటున వదిలించుకుని పక్కన ఉన్న మందుసీసాను తీసుకుని ఈ సీసా నీనెత్తిన పగులుతుంది. సీసాఎన్నిముక్కలవుతుందో నీ తల అన్ని ముక్కలవుతుందని గర్జిస్తుంది. మర్నాడు ఉదయాన్నే వెళ్ళిపోతూ నారాయణరావు వాచ్‌మెన్‌కు డబ్బులుఇచ్చి కూతురు పెళ్ళిచెయ్యమనిచెప్పి కారు దగ్గరకువెళ్తాడు. అప్పుడు లత తండ్రిచేతిలో డబ్బుతీసుకుని యజమాని దగ్గరికివెళ్ళి డబ్బుసంపాదించుకునేందుకు కాళ్ళు చేతులుయిచ్చాడు మాకు,దేవుడు డబ్బివ్వడు బాబూ దీవెనలిస్తాడు. తమరు పెద్దవారు,డబ్బు కలవారు మీపెద్దరికంతోటీ,డబ్బుతోటి ప్రతి ఆడదాన్ని కొనేయవచ్చుననుకోకండి అని ఆ డబ్బు తిరిగి అతని చేతిలోపెడుతుంది.

పేదరికంలోఉన్నాడబ్బుకు ఆశపడకున్నా,ధనంకన్నా గుణమే కొండంత ధనమని, నీతిమాలిన పనిచేయటానికి వచ్చిన యజమానిని సైతం చంపడానికి వెనకాడని యువతి లత ధైర్యసాహసాలు ఇతరస్త్రీలకు చైతన్యాన్ని కల్గించాయి.

కస్తూరి కళాశాలలో విద్యార్థిని. ఈమె సహాధ్యాయిగాఉన్న నారాయణరావు స్నేహితులతో పందెంకాసి కస్తూరితలలో ఉన్న గులాబీని తీస్తాడు. ఆ విషయాన్ని గ్రహించిన కస్తూరి అతడు ఒంటరిగా ఉన్నప్పుడు గులాబీలంటే మీకిష్టమా? కావాలంటే మాపెరట్లోనాలుగైదు

మొక్కలున్నాయి.మా ఇంటికొచ్చి రోజూ ఓ పువ్వుకోసుకున్నా అభ్యంతరంలేదు.కాదంటేనేనేరోజూ ఒకటితెచ్చియిస్తాను.అంతేకాని తలలోపెట్టుకున్న వాడిన పువ్వులకోసం ఆశపడకండి అంటుంది. మర్నాడు ఓగులాబీతెచ్చి అతనికి ఇస్తూ సాధారణంగా మగవాళ్ళు పువ్వులుతెచ్చి ఆడవాళ్ళకి యిస్తారు.అలాంటిది నేనుతెచ్చి మీకుఇవ్వడం మనద్దరిలోఎవరు..అనిచురకకూడాఅంటిస్తుంది.

కస్తూరి కాలేజిలో యువకులుచేసే అల్లరికిగురౌవుతుంది.ఆ అల్లరి మరొకఅమ్మాయికి జరగకుండా,ఆ యువకుడు అలాంటి పనిని మరొకసారి చేయకుండా చక్కగాబుద్ధిచెప్తుంది. అందుకే కాలేజివిద్యార్థినులకు,యువతులకు తెలివితోపాటు,ధైర్యం సమయస్ఫూర్తిలు ఉండాలని కస్తూరిద్వారా ఇతరఅమ్మాయిలకు చైతన్యాన్ని కల్గించారు రచయిత సి.యస్.రావుగారు.

షీలా విదేశాలలో చదువుకుని వచ్చిన యువతి.తాతగారి ఫ్యాక్టరీ వ్యవహారాలను చూసుకుంటుంది.ఆ ఫ్యాక్టరీలో ఉద్యోగిఅయిన నారాయణరావును ఆమె సంతోషాలకు, వినోదానికి ఆటబొమ్మలావాడేసుకుంటుంది.వారిద్దరూ శారీరకంగాదగ్గరయిననూ మానసికంగా దూరంగాఉంటారు.షీలా అతని ఇంటి వ్యవహారం తెలుసుకుందామని అక్కడికి వెళుతుంది. నారాయణరావు భార్య లక్ష్మీరూపాన్ని,గుణాన్నిచూసి చేతులెత్తి నమస్కరిస్తుంది షీలా.అందుకే అతన్ని దూరంగా ఉంచడమే తనకంపెనీ బయటకి,పంపి సొంతంగా ఫ్యాక్టరీపెట్టుకోమనిచెప్తూ మీజీవితంలోకి నాలాంటి వాళ్లు ఎవరైనా ముందుముందు ప్రవేశించడానికి ప్రయత్నిస్తే దయచేసి నిగ్రహం వహించండి.మీభార్యకి అన్యాయం చేయకండి అని హెచ్చరిస్తుంది.

షీలా విదేశాలలో వున్నప్పటికి అక్కడి సంస్కృతిని వంటపెట్టించుకున్నప్పటికి భారతీయ సాంప్రదాయంలో వున్నటువంటి కుటుంబజీవితానికి అంకితమైన నిజమైన గృహిణిల గొప్పతనాన్నితెలిపి,భార్యలకు అన్యాయం చేయవద్దని ఇతర స్త్రీలకు మార్గదర్శకంగా వుంది.

నీరజ అనే అమ్మాయి మురళీ ఆకర్షణలోపడి కలిసి తిరుగుతారు.మురళి ఆమెను ప్రేమించానని,పెళ్ళిచేసుకుంటాననిమాటఇస్తాడు.కానీమరోఅమ్మాయితో వివాహానికి సిద్ధపడ్డాడని తెలుసుకుని మాటఇస్తాడు.కానీ మరోఅమ్మాయితో వివాహానికి సిద్దపడ్డాడనితెలుసుకునిఅతని తండ్రినారాయణరావు దగ్గరకువెళ్ళి తమ కథనంతాచెప్పి,న్యాయం చేయమని నిలదీస్తుంది.తండ్రి బాధ్యతనూ గుర్తుచేయించి,మోసం చేసిన మురళీ తప్పును ధైర్యంగా చెప్తుంది.

నీరజ వంటి యువతులు నేటితరానికిమార్గదర్శకులు,తెలిసో,తెలియకో ఆకర్షణలోపడి ప్రేమఅని భావించి విచ్చలవిడిగా షికారులకు తిరుగుతుంటారు.పెళ్ళిచేసుకుంటాను అన్నాడని భావించిగుడ్డిగానమ్మి సర్వస్వాన్ని అతనికి అర్పిస్తారు.అవసరం తీరాక వేరొకరితో వివాహానికి తయారవుతారు.ఆ యువతులుచివరకుఎవరికి చెప్పుకోలేకపిరికిగాఆత్మహత్యలకు పాల్పడుతారు

కానీ,నీరజ మోసపుచ్చినవాడి తండ్రి దగ్గరకువెళ్ళి ధైర్యంగా కొడుకుమోసాన్ని తెలియజేయడంతో తనను తాను చైతన్యవంతురాలై తనలాంటి అమ్మాయిలకు చైతన్యాన్ని కల్గింపజేసింది.

శివగంగ నవలలో నాగమ్మ,గంగ,రత్తిలు చైతన్యవంతులైన మహిళలు.

గంగకు చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో తండ్రి శ్రీరాములు పెంచి పెద్దచేస్తాడు.గంగ ఎదురింటిదర్జీవాడైన శివుడును ప్రేమిస్తుంది.ఆమెను మేనమామ దగ్గర ఉంచి వివాహ ఏర్పాట్లు చేస్తారు.గంగదగ్గరకు శివుడువెళ్ళి కలుసుకున్నప్పుడు శివుడ్ని పట్టుకుని లంకలో బందీనిచేస్తారు. రాత్రిపూట గంగ ఇంటి నుండి పారిపోయి శివున్ని కలుసుకుని,ఇద్దరూ కలిసిపడవెక్కి గోదావరిలో పారిపోతుండగా తండ్రి మనుషులు వెంబడిస్తూ వాడిని గోదావరిలోకి తోసేసి అమ్మాయిని తీసుకురండని ఆమె బాబాయి అరుస్తూంటాడు.అప్పుడు గంగ,శివాని గట్టిగా కౌగిలించుకుని మమ్మల్నిద్దర్నీ మీరెవ్వరూ వేరూ చెయ్యలేరు బతికితే ఇద్దరం కలిసే బతుకుతాం చస్తే ఇద్దరం కలిసేచస్తాం.

గంగ మనసావాచాకర్మణా మనసుపడి ఇష్టపడి ప్రేమించినవాడినే వివాహం చేసుకోవాలనుకున్న గంగకు పరిస్థితులు అనుకూలించవు.కాని తండ్రిని మా బతుకులు మమ్మల్ని బ్రతకనిమ్మని వేడుకుంటుంది.తన మనిషిని బంధించారని తెలుసుకుని రాత్రిపూట ధైర్యంగా అతని దగ్గరకువెళ్ళి కలుసుకుంటుంది.

ఈ రెండుసన్నివేశాలద్వారా ప్రేమించిన మనిషి కోసం,అతనితో కలిసి బ్రతకలేనప్పుడు చావులోనే బ్రతకాలనుకున్న గంగ.తండ్రిని ధైర్యంగా ఎదిరించి నిలబడుతుంది.గంగవంటి ధైర్యస్థురాలు నేటి మహిళలకు ఆదర్శంగానిలుస్తుంది.

నాగమ్మకు ఇద్దరుకొడుకులు.పెద్దకొడుకు శ్రీరాములు,కూతురు గంగ,చిన్నకొడుకు దొరయ్య.దొరయ్య భార్య వర్ధనమ్మ.శివుడు,గంగలు ప్రేమించుకుంటారు.వారిద్దరూ ఏకాంతంగా కలిసివున్నప్పుడు దొరయ్యకు పట్టుబడతారు.శివుడినికొట్టి లంకలోపడేస్తారు.గంగను చెంపమీద దెబ్బవేస్తాడు.ఆ మర్నాడు ఉదయం ఆ సంగతి అన్నశ్రీరాములుకు చెప్పగా అతడు ఇంటిచూరులో ఉన్నపనసకత్తి తీసుకొని గంగను చంపడానికి వెళ్తుండగా అతని ముందుకు వచ్చిన నాగమ్మ నేను బతికుండగా దాన్ని నరకనివ్వనురా!నన్ను నరికాకే దాన్ని నరకాలి అని అడ్డుపడుతుంది.

నాగమ్మ నవలాంతంలో గంగశివుడులుకలిసిగొదావరిలో దూకి చనిపోతారు.అప్పుడు వారిచావుకు కారకులైన కొడుకుల దగ్గరికివెళ్ళి'నా మనమరాలు తప్పుచెయ్యదురా! దానికి తప్పుచెయ్యడం రాదు.ఆడే తన మొగుడనుకుంది.అది మనసారా కట్టుకున్నోడ్నికాదని మరొకడికి కట్టబెడితే ఓ సంసారిని వ్యభిచారిగామార్చడమేకదా!ఆమాత్రం జ్ఞానంమీకు లేకపోయింది.నా బిడ్డకుంది'అని ఆవేశంగా వారిద్దరినీ నాగమ్మ నిలదీస్తుంది.

నాగమ్మ చిన్నకోడలు వర్ధనమ్మ.తనభర్త దొరయ్య ఒక వేశ్యదగ్గరకువెళ్తూంటాడు.తను కూడా అందంగా ముస్తాబైతే ఇంటిపట్టునఉంటారేమో అనేఆశతో నాజుగ్గా ముస్తాబౌతుంది.దానికి అతడు ఏమిటే ఈసానివేషాలు అని తిట్టి,కొట్టి పుట్టింటికి పొమ్మంటాడు.ఆవిషయం తెలుసుకున్న నాగమ్మ కోడల్ని ఓదార్చి కొడుకునులక్ష్మీదేవిలాంటి పెళ్లాం ఇంట్లో ఉండగా తెల్లారగట్టదాకా ఉంచుకున్న దానితోపడుకుని గుర్రమెక్కి ఊరేగే నీలాంటి జులాయివోడికి పెళ్ళాంవిలువ ప్రేమవిలువ ఏంతెలుస్తుందని నిలదీస్తుంది.

ఈమూడుఘటనల ద్వారా నాగమ్మ ఇంటిపెద్దగా,అత్తగా,నాయనమ్మగా,తల్లిగా, కొడుకులదౌర్జన్యాలను,దుర్మార్గాలను,వారి తప్పులను ఎత్తి చూపిస్తుంది.మనమరాలిని కోడలిని కడుపులో పెట్టుకుని చూసుకుంటుంది.నాగమ్మవంటి మహిళలు ఉంటే ప్రతిఇంటిలోకుటుంబంలో సమస్యలు దూరంఅవటమేగాక,సుఖసంతోషాలు ఉంటాయి.అందుకే నాగమ్మ మహిళాలోకానికి మార్గదర్శకమై చైతన్యాన్ని కల్గిస్తుంది.

శివగంగ నవలలో రత్తి తనభర్త సింహాద్రి ఏలుకోవటంలేదని,పక్కఊరిలోఒక ఉంపుడు గత్తెతో కలిసిఉంటాడు.ఊరిలో కూలిపనిమానేసి అరటిగెలలు,కూరగాయలు పట్నం తీసుకెళ్ళి అమ్మగా వచ్చినడబ్బుతో దాని దగ్గరేఉంటున్నాడని,తాళికట్టించుకున్న భార్యను మరిచిపోయాడనీ, ఒకేఇంటిలో తనతో కలిసి ఏడాదిఅవుతుందనీ,నామొగుడు నాతోనే మొగుడులా ఉండాలి. అని ఊరిపెద్దలు దగ్గర పంచాయితీ పెట్టిస్తుంది.వారు రత్తిని ఏలుకోమని కాపురం చేయమని, మళ్ళీ నీఉంపుడుగత్తె దగ్గరకు వెళ్ళినట్టు తెల్సిందో.....కాలోచెయ్యో విరిచేస్తామని బెదిరిస్తారు.

ఆవిధంగా రత్తి తనభర్తకాపురం చేయటంలేదని పెద్దలద్వారా పంచాయితీ పెట్టించుకుని తనకాపురాన్నిదిద్దుకుని,భర్తనుమార్చుకుని తద్వారా మహిళలకు ధైర్యాన్నికల్గించటమేగాక చైతన్యాన్ని కల్గించింది.

హంసమంజీరాలు అనే నవలలో పార్వతమ్మా,కామక్షమ్మ,అనే ఇద్దరితల్లులు తమ సంతానం యొక్క అభివృద్ధి ఎలా దోహదపడ్డారో చూద్దాం.

పార్వతమ్మ,కామాక్షమ్మలు వదినా,ఆడపడుచులు.పార్వతమ్మ కొడుకు కృష్ణమరాయుడు. అతన్ని వివాహంచేసుకోవడానికి ఎన్నోసార్లు అడిగిననూ,ఒప్పుకోకపోవడానికి కారణం దేవదాసీ రాధతో అనుబంధాన్నిపెంచుకున్నాడని పార్వతమ్మకు తెలిసి,రాధ దగ్గరికివెళ్ళి తమ వంశాన్ని నిలబెట్టమని,కొడుకును ఒకఇంటివాడిని చేయమని కోరుతుంది.తోటిఆడదానిగాఆలోచిస్తే నేను అడిగినవరం నీ పాలిటిశాపం అని నాకు తెలుసుకాని తల్లిగా అడక్కుండాఉండలేకపోతున్నానని పార్వతమ్మఅని,రాధ దగ్గరనుండి మాటను తీసుకుంటుంది.

కామాక్షమ్మ కూతురులక్ష్మీని కృష్ణమరాయుడుతో వివాహం అవుతుంది. మొదటిమూడు రాత్రులు అల్లుడు తనకూతురు దగ్గరలేదని,కూతురి పాదాలకున్న హంసమంజీరాలు తీసుకువెళ్ళి దేవదాసీకి ఇచ్చాడని తెలుసుకున్న కామాక్షమ్మ తనకూతురు కాపురం నాశనం చేస్తున్నది రాధ అనిగ్రహించి ఆమెనునానావిధాలుగా తిడుతుంది. నాకూతురు నీకు ఏమిఅపకారంచేసిందనీ,దాని మొగుడ్ని దానికి కాకుండా చేస్తున్నావూ అని విరుచుకుపడుతుంది కామాక్షమ్మ.

ఆవిధంగా పార్వతమ్మ,కామక్షమ్మలు తమబిడ్డలకాపురాలనుదిద్దుకోవటంకోసం కారణమైన దేవదాసీలను నలుగురిలోతిట్టడం,బెదిరించటంచేసి పిల్లలకాపురాలను చక్కగా వుండేటట్లు చూసుకున్నారు. ఇలాంటి తల్లులుఉన్న పిల్లలకాపురాలు విడిపోకుండాఉంటాయి. అనుక్షణం వారినడకను,పనులనుగమనిస్తూఉండే ఈ తల్లులులాంటి తల్లులుఉంటే కుటుంబంలో గొడవలుఉండవు. అందుకేఈ ఇద్దరమ్మలు తల్లులైన ప్రతి ఒక్క స్త్రీలకు మార్గదర్శకంగా నిలుస్తారు.

కాంచనకుటీరం నవలలో స్రవంతి,భారతిలు ఆదర్శవంతమైన జీవితాలను గడిపారు.

స్రవంతిచదువులోప్రజ్ఞావంతురాలై కాంచనకుటీరంఅనేదివాణానికికోడలుగావస్తుంది. తనభర్తరాజేష్ చిత్రకారుడు. ఎప్పుడూ కుంచెపట్టుకుని బొమ్మలు గీస్తుంటాడు. అతనికి వయస్సు పెరిగిందేకాని వయస్సుకు తగ్గ మేధస్సు పెరగలేదని,ఈ ప్రపంచం అతనికి పట్టదని తెలుసుకుంటుంది స్రవంతి. అతనికి చిన్నప్పటి నుండి ఇష్టమైన కళ్యాణి అని తెలుసుకుని ఆమె ధరించిన చీరలు,ఆభరణాలను తాను ధరించి,రాజేష్‌కు దగ్గరై,ఒక మగబిడ్డకు జన్మనిస్తుంది. స్రవంతి వ్యవసపరుడైన మరిదిచైతన్య ప్రవర్తనకు మండిపడి అతని చెంపచెళ్ళుమనిపిస్తుంది స్రవంతి చేతిలో అవమానంపొందిన చైతన్య ఇల్లు వదిలిపోతాడు. తన భర్త రాజేష్,మామగారు రాజారాజశేఖరంలు మరణించడంతో ఆదివాణం అధికారాలను చేపడుతుంది. జమిందారిణిగా దివాణం వ్యవహారాలను చూసుకుంటూ,తనబిడ్డను దూరంగా ఉంచిచదివిస్తుంది. కొడుకుకు ఇరవైఒక్కసంవత్సరాలు నిండినతర్వాత సర్వాధికారాలు అప్పగిస్తుంది.

స్రవంతి భర్తకు నచ్చినరూపంలో దగ్గరై వంశోద్ధారకుడికిజన్మనిచ్చింది. వారసులు ఎవరూ లేనప్పుడు దివాణంఅధికారాలనుచేపట్టి జమిందారిణిగాదివాణాన్ని కాపాడుతుంది. అలా భార్యగా, కోడలిగా,తల్లిగా,వదినగా,జమిందారిగాస్రవంతీ తనబాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ స్త్రీలు ఎప్పుడూబాధ్యతలకు దూరంగాఉండరాదనితెలియజూస్తూఇతరమహిళలకుచైతన్యాన్నికల్గిస్తుంది.

భారతి ఆధునికభావాలుగలయువతి. తన సహపాఠి క్రాంతిబాబున ప్రేమిస్తుంది. ఆ విషయాన్ని బాబాజీ,అమ్మమ్మ,అమ్మనాన్నలకు ధైర్యంగా చెప్తుంది. తాను ప్రేమించినఅబ్బాయిని ఇంటికితీసుకెళ్ళి తనవారందరికీ పరిచయంచేస్తుంది. క్రాంతిబాబుతల్లి వారిపెళ్ళికి అంగీకరించ

నందుకు ఇద్దరూభయటకువెళ్ళిపోయి వివాహం చేసుకుని ఆ దివాణాన్ని విడిచిపెట్టి సాధారణ జనజీవనంలో కలిసిబతకదానికి భర్తఅడుగుజాడల్లో నడవడానికి సిద్ధపడిన మహిళగా భారతి కన్పిస్తుంది.

భారతి ఎంతోఆస్తిని,అధికారాన్ని వదులుకుని సామాన్యపౌరులుగా బ్రతకాలనుకున్న భర్తనేఅనుసరించి,భర్త ఆదర్శమే తనఆదర్శంగా.భర్త దారే తనదారిగా,అతని అడుగులోఅడుగై భర్తతోటే తనసుఖం అని భావించిన భారతి మార్గం మహిళలకు ఆదర్శప్రాయం అని తెలుస్తుంది.

సమాగమం నవలలో శ్రావణి తాను ఒక వేశ్య కూతురని తెలిసినప్పటికీ తన కుటుంబ చరిత్ర,నాచరిత్రకాకూడదని,నన్ను దూరం చేసిన ఒక మంచివ్యక్తిచేతుల్లోపెట్టి మరచిపోగలిగిన నాతల్లినిచూస్తే నాకెప్పుడూ నాతల్లి అని చెపితేనే నాకుగర్వం అనిచెప్తుంది.అలా కూతురుగా శ్రావణి మహిళాచైతన్యాన్ని కల్గిస్తుంది.

అలా పైన పేర్కొన్నకళ్యాణీ,పద్మావతీ,కనకమహాలక్ష్మీ,రాణీగారు,మంజుల,కమలమ్మ, రవళి,లత,కస్తూరి,నీరజ,షీల,గంగ,నాగమ్మ,రత్తి,పార్వతమ్మ,కామాక్షమ్మా,స్రవంతీ,భారతీ, శ్రావణీలు తమకుటుంబాలలోబాధ్యతలనునిర్వర్తిస్తూ సమాజంలో వారికి ఎదురైనఇబ్బందులను, సమస్యలను ఎదుర్కొంటూ ధైర్యంగా నిలబడి వాటిని పరిష్కరించుకోగలిగారు.అలా అనేక రకాలుగా తమఉనికినిచాటుకుని సంఘంలో మహిళాచైతన్యాన్ని కల్గిస్తున్నారు.

పురాణాలలో పేర్కొన్న విధంగా

"కార్యేషుదాసీ,కరణేషుమంత్రీ
భాగ్యేషుమాతా,శయనేషువేశ్యా(రంభా)
రూపేషులక్ష్మీ,క్షమయాధరిత్రీ
షట్కర్మయుక్తా కులధర్మపత్నీ"[1]

ఆవిధంగా మహిళలు పనిపాటలుచేయడంలో దాసిలా,ఆలోచనచెప్పేటప్పుడు మంత్రివలె,భర్తకు ఆహారంపెట్టేటప్పుడు తల్లితో సమానంగా,శయనంలోవేశ్యకుదీటుగా, రూపంలోలక్ష్మీలా,ఓపిక,సహనంలో భూమినిపోలి ఉంటూ ఈ ఆరు రకాల సేవలను(షట్కర్మలను) చేస్తూ,కులధర్మపత్నిగా(భార్య)సంచరించాలని చెప్తున్నారు.

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించినా సాంఘికశిఖరాన్ని అధిరోహించలేకున్నది.నేటి మహిళాలోకం అనిచెప్పిన మల్లాదిసుబ్బమ్మగారి మాటల్లో వాస్తవం ఉన్నప్పటికీ నేటి స్త్రీలకు సామాజికస్పృహపెరిగింది.కుటుంబానికిబానిస,సమాజానికిబానిస అనే బంధనాలనుత్రెంచుకుని

---

1.పద్మపురాణం,అధ్యాయం47,శ్లోకం:55,పుట:98

వారి హక్కులను గుర్తించారు.వారు సమాజంలో తమపాత్రను మదింపు చేసుకొనఆరంభిస్తూ, చైతన్యాన్ని పొందుతున్నారు.

ప్రస్తుతం స్త్రీలు తల్లి,చెల్లి,అక్క,భార్య,కూతురు,కోడలు,అమ్మమ్మ,నాయనమ్మ మొదలైన బంధుత్వాలమూసలో నుండి బయటకు వస్తున్నారు.విద్యార్థినులుగా,ఉద్యోగినులుగా, కళాకారిణులుగా,రచయిత్రులుగా,అనువాదకులుగా,కవయిత్రులుగా,విమర్శకులుగా, గాయకులుగా,నటీమణులుగా,నృత్యకళాకారిణులుగా, సంగీతదర్శకులుగా, క్రీడాకారిణులుగా, దౌత్యవేత్తలుగా,రాజకీయనాయకులుగా,శాస్త్రవేత్తలుగా,ఉపాధ్యాయులుగా,మంత్రులుగా, జర్నలిస్టులుగా,పోలీసులుగా,రక్షణశాఖ ఉద్యోగినిలుగా,చివరకు రాష్ట్రపతిగాకూడా తమఉనికిని చాటుకుంటున్నారు.

## 3.3.2.వేశ్యలఅభ్యుదయం:-

అతి పురాతనకాలంనుండి మానవుల మనుగడకుపట్టిన గ్రహణం వేశ్యావృత్తి.ఇదిఅనాది నుండీ సమాజానికీ అతి బాధకరమైనసమస్యగా తయారయింది.ఇది సమాజజీవితంలో బలంగా వేళ్ళూరుకున్న జుగుప్సాకరమైనవ్యవస్థ.దుర్భరమైన రోగాల దుర్గంధాలను జాతిశ్వాసలోకి పంపించే భయంకరరోగాలకు ఆయువుపట్టుగావున్న వేశ్యావృత్తి చాలా ప్రాచీనమైనది.

"స్వలాభంకోసం అలవాటుగాగాని లేక అప్పుడప్పుడుగాని వివాహేతరమైన లైంగిక సంబంధాన్ని కలిగి ఉండటమే పడుపువృత్తి అని జాఫ్రీమే నిర్వచించాడు.స్వలాభాపేక్ష,ఇచ్చి పుచ్చుకునే పద్ధతి,స్వైరితము,ఐచ్ఛికలైంగికసంబంధం అనే మూడు ముఖ్య లక్షణాలు"[1] వేశ్యవృత్తిలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

సామాజిక సమస్యలన్నింటిలోనూ అతిజటిలము,దు:ఖదాయకము, అవాంఛనీయము,అనర్థదాయకమైనదేగాక,ఎంతోపాపంగారూ,హీనంగానూ,నీచంగాను పరిగణించబడి సమాజ విచ్ఛిన్నానికి ఎక్కువగా దోహదంచేసేదిగా వేశ్యవృత్తి పరిణమించింది. సమాజంలో ఈ పడుపువృత్తికి పాల్పడిన వేశ్యలపై సమాజం అనేక ఆంక్షలను విధించి తిరస్కారభావంతో చూస్తుంది.అందుచేత ఈ సమస్య సాంఘికసమస్యగా ఫరిఢవిల్లింది.

సమాజంలో వేశ్యావృత్తి పూర్తిగా నిర్మూలం కావాలి.లేకపోతే సమాజంలో దురవ్యవస్థ ఏర్పడి అన్ని రంగాలనువ్యాధిగ్రస్తం చేస్తుంది.అందుకే ఈ సమస్యను అరికట్టిరూపుమాపడానికి మతప్రవక్తలు,సంఘసేవకులు,ఎంతో కృషిచేసారు.అయిననూ కొద్ధిగామాత్రమే అరికట్టగలిగారు కాని పూర్తిగా నిర్మూలించలేకపోయారు.ఎందుకంటే వేశ్యవృత్తి కాలానుగుణంగా తన రూపురేఖలను ఎప్పటికప్పటికి మార్చుకుంటూనే ఉంటుంది.

---

1. విజ్ఞానసర్వస్వం,సంపా,మల్లంపల్లి సోమశేఖరశర్మ,పుట:187

సమాజంలో వేశ్యవృత్తిని పాల్పడేవారిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

1.బాహాటంగా పడుపువృత్తిని అవలంబించేవారు.

2.రహస్యంగా పడుపువృత్తిని అవలంబించేవారు.

1.బాహాటంగా వేశ్యవృత్తిని అవలంబించేవారు వంశపారంపర్యంగా స్వీకరిస్తారు.వారికి తమ వృత్తియెడల అగౌరవంగానీ,అసహ్యభావంగాని,అవమానంగాని కొంచెం అయినా ఉండదు. వారిలో చాలామంది సంగీతం,సాహిత్యం,గానం మొదలైన లలితకళలలో ప్రావీణ్యంసంపాదించి విటులను,రసజ్ఞులను అలరిస్తూ,తమ వృత్తిని జయప్రదంగా కొనసాగిస్తూవచ్చారు.భారతదేశంలో ఈ తరగతికి చెందిన వారిని ఒక ప్రత్యేక కులంగా పరిగణించారు.ఈ వృత్తిలో విశేషానుభవం కలిగివుండి,వయస్సు మళ్ళిన కొందరు స్త్రీలు పెద్దగా వ్యవహరిస్తూ వ్యభిచారగృహాలను నడుపుతుంటారు.ఆ గృహాలకు అమాయకులైన స్త్రీలను ఉద్యోగాలపేరుతోనే,పెళ్ళిపేరుతోనే నమ్మించి మోసగించి,ఆ గృహాలకు యువతులను,వేశ్యలను సరఫరాచేసే కూర్పుగాళ్ళువుంటారు. వేశ్యసంపర్కం వాంఛించే పురుషులకు ఆ గృహాలకు తీసుకువచ్చే తార్పుడుగాళ్ళు ఉంటారు. ఈ వ్యభిచారగృహాలను ఉత్తరభారతదేశంలో ఘర్‌వాలీ,చౌదరాని అని,దక్షిణభారతదేశంలో నాయికలని పిలుస్తారు.

2.రహస్యంగా వేశ్యవృత్తిని అవలంభించేవారు పెద్దపెద్ద ఫ్యాన్సీషాపులలో,కిరాణాబట్టల దుకాణాలలో,హస్పిటల్‌లలో,ఇళ్ళల్లో పనిమనుషులుగా,విదేశాలకు పనిమనుషులుగా,పనిచేసే స్త్రీలకు నెలవారి వేతనం సరిపడక పడుపువృత్తికి పాల్పడుతున్నారు.నిరుద్యోగిత,అధికధరలు, పెరుగుతున్న జీవనవ్యయ ప్రమాణాలు తట్టుకోలేక కొందరు గృహిణులు పడుపువృత్తికి పాల్పడుతున్నారు.కొందరు స్త్రీలు ఉంపుడుగత్తెలుగా,మరికొందరు స్త్రీలు రెండవ వివాహాలకు సిద్ధపడటం వంటివి చేస్తుంటారు.కొందరు యువతులు విలాసాలకు అలవాటై ఈ వృత్తిలోకి దిగుతున్నారు.

వేశ్యవృత్తికే పడుపువృత్తి,ఉంపుడుగత్తెలవృత్తి అనే మారు పేరులు వున్నాయి.ఈవృత్తిని అవలంబించే వారిని పూర్వం భారతదేశంలో దేవదాసీలు,గణికలు,కులతలు,జపాన్‌లో గైషాలు, గ్రీకుదేశంలో హెటీరియా,పశ్చిమాఫ్రికాలో త్రకోసి,అని పాశ్చాత్యదేశాలలో స్ట్రీట్‌వాకర్స్ అని పిలుస్తారు.వీరిని నేడు కాల్‌గర్ల్స్(ద్వందార్థంలో)అంటున్నారు.

భారతదేశంలో వేశ్యవృత్తిని అవలంభించే వారిని వివిధ రాష్ట్రాలతో వివిధ పేర్లుతో పిలుస్తారు.ఉత్తరప్రదేశ్‌లో నృత్యగత్తెలని;కర్ణాటకలో దేవదాసీ,బసవి,రంగసాని,నాయక్‌సాని, జోగినీలుగాను,కేరళలో తెవిడిచ్చిన్,నంగైనర్,మహరిగాను,అస్సాంలో కుర్మపాస్,కడిపన్,

నాటిగాను,మహారాష్ట్రలో దేవాళి,మురళిగాను,తమిళనాడులో దేవర్అడిగళర్,తెవర్డియర్గాను, గోవాలో కళావంత్,బవిన్,ఒరిస్సాలో మహరి,మోహననారి.అనే వివిధపేర్లతో పిలుస్తారు.

మన తెలుగు రాష్ట్రాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవున్న 23జిల్లాలలో వేశ్యవృత్తిని చేసేవారిని వివిధపేర్లతోపిలుస్తారు.శ్రీకాకుళం,విజయనగరం,తాయారమ్మ,గుడిసెటులుగా, విశాఖపట్టణం పెద్దమ్మలుగా,తూర్పుగోదావరిలో దేవదాసీలు,భోగంమేళంవారు,పశ్చిమ గోదావరిజిల్లాలో గణికలు,కళావంతులు,భోగంవారు,కృష్ణాలో నాట్యగత్తెలుగా,గుంటూరుజిల్లాలో మాతలు,ప్రకాశంలో మాతంగి,చిత్తూరుజిల్లాలో మాతమ్మ,

తెలంగాణరాష్ట్రంలో జోగినులు,బసివిరాండ్రు,సతులు,మాతంగులు,బసివినులు, తమ్మమ్మలు,ఆడబాపలు,దాసీలు,పార్వతిలు.అంబాబాయిలు,గడీసానులుగా పిలుస్తారు.

ఆదిలాబాద్లో బసవనిలు,నిజామాబాద్లో పార్వతులు,మెదక్లో తమ్మమ్మలు, మహబూబ్నగర్లో బసవిజోగిని,రంగారెడ్డిలో అంబాబాయి,కరీంనగర్లో ఆడబాపలు, వరంగల్లో శివసత్తులు,హైదరాబాద్లో జోగినులు,గడీసానులు,నల్గొండలో మాతంగులు, దాసీలు,ఖమ్మంలో సతులుగా పిలుస్తారు.

భారతదేశంలో రాజులు,సంస్థానాదీశులు,జమిందార్లు,జాగీద్దార్లు,వారి ఆస్థానాలలో మతంపేరుతో,మోక్షపేరుతో,దేవుడిపేరుతో సృష్టించబడిన దేవదాసీ వ్యవస్థను నిర్వహించారు.ఈ వ్యవస్థను ఎన్నో తరాలుగా అనేక కుటుంబాలలో కొనసాగుతూనేవస్తుంది.దేవదాసీలోచాలా మందికి జావళీలు,నృత్తం,సంగీతం,మొదలైన లలితకళలలో ప్రావీణ్యాన్నిసాధిస్తారు.ఈ పద్ధతి ప్రకారం ఆ కుటుంబాలకు చెందిన స్త్రీలకువివాహంచేయకుండాదేవాలయాలకుఅంకితమిస్తారు.

దేవదాసీల పోషణను వారి నిత్యావసరాలను,దేవాలయాల ధర్మకర్తలు,పూజారులు చూసేవారు.కొందరు దేవదాసీలు ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా దేవుళ్ళకు అంకితం చేయబడ్డ దేవదాసీలు తమ ప్రకృతి సహజమైన లైంగికావసరాలను సవ్యంగా తీర్చుకోవటం సాధ్యపడక చాటుమాటుగా తీర్చుకోవవలసి వచ్చింది.దానిని ఆసరాగా తీసుకుని కొందరు రాజోద్యోగులు,అధికారులు,ధనికులు,జమిందారులు కాలక్రమేణా దేవదాసీలను ఉంపుడు గత్తెలుగా,పడుపుగత్తెలుగా మార్చివేసారు.

ఆంధ్రదేశంలోని కొన్ని ప్రాంతాలలో పెళ్ళిళ్లకు,పేరంటాలకు,దేవాలయాల్లో జరిగే కళ్యాణోత్సవాలకుఆడి,పాడి నృత్యగానాలతో ఆ బాలాగోపాలాన్ని అలరించి ఆనందింపజేసే వారిని భోగంమేళాంవారు అని పిలిచేవారు.ఆకులంలో పుట్టిన ప్రతి ఆడపిల్ల ఆటపాటలు నృత్యగానరాగాలతో నేర్చుకోవడంతోపాటు వయసొచ్చీరాగానే కన్నెరికపు సుంకం చెల్లించిన

మగవాడికి మొదటిరాత్రి శరీరాన్ని అప్పగించిపోషించినంత కాలం అతన్నే నమ్ముకుని తర్వాత మరొక మగాడి ఆశ్రయంపొందుతూ ఉంపుడుగత్తెలుగా ఉండిపోయేవారు.కాలక్రమేణా వీరు పడుపుగత్తెలుగామారి వేశ్యలుగా,రూపాంతరం చెందారు.

జోగినీ లేదా బసివి ఆచారం 12వశతాబ్ధంలో కర్ణాటక ప్రాంతంలో బసవేశ్వరుడు ప్రారంభించిన వీరశైవంతో ముడిపడి ఉంది.వీరశైవంలోని జోగినీ వ్యవస్థలో శూద్రులు తమకంటే వెనుకబడి,అణగబడిఉన్న,అంటరానివారి నుండి ఆడపిల్లలను వారు కొలిచే గ్రామదేవతలకు అంకితం చేస్తారు.అదే భోగంమేళాలు19వశతాబ్ధంలో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి.ఒక కులానికి చెందినవారు వ్యభిచారం చేయటం ఒక కులవృత్తిగా కొనసాగించారు.ఏ పండుగ, పబ్బం,జరిగినా ఇళ్ళల్లో,వీధుల్లో బహిరంగసమావేశాల్లో,దేవుని ఊరేగింపులముందు, దేవాలయాలల్లో సంగీతానికి అనువుగా నాట్యంచేసేవారు.వారు దళాలుగా ఉండి మేళం జరిపేవారు.నాట్యగత్తెపేరునగాని,సంగీతం ఆలపించే వ్యక్తిపేరునగాని ఆ దళాన్నిపిలిచేవారు. అలాంటి మేళాలను సంఘపెద్దలు పోషించారు.ఆపెద్దలప్రాపుకోరేవారు ఆ మేళాల నాయకురాండ్రకు,నాట్యగత్తెలకు ఆయా సందర్భాలలో బహుమతులు చదిపించటం ఆనవాయితీ ఉండేది.మొదట్లో జమీందారులప్రాపకంలోఉన్నదేవదాసీలు,భోగంమేళాలవారు తర్వాతికాలంలో రాజకీయనాయకులకు,ధనవంతులకు,వ్యాపారస్తుల విలాసాలకు,వినోదాలకు, ఆడంబరాలకు, ఆటవస్తువులుగా నృత్యంచేసే నాట్యగత్తెలుగా మారిపోయారు.సాంఘిక దురాచారంగా తయారయిన వేశ్యావృత్తిని నిర్మూలించాలని సంఘసంస్కర్తలు ఎందరో కృషిచేసారు.

ఆంధ్రదేశంలో సాంఘికోద్యమ రథసారథి అయిన శ్రీకందుకూరివీరేశలింగంపంతులు సర్వతోముఖ సంఘసంస్కర్తగా ఖ్యాతిగాంచారు.సమాజం మొత్తంగా సంసారాలను, కుటుంబాలను నాశనం చేసుకోవడానికి కారణమైన వేశ్యవృత్తి నశించాలని భావించి రాజమండ్రిలో ఉన్న వేశ్యల నృత్యగానాదులకోసంఉన్న పాఠశాలలను మూసివేయించి,వారిని స్వస్థలాలకు పంపించివేస్తారు.వేశ్య వివాహాలు జరిపించారు.పెళ్ళిళ్ళల్లో భోగంమేళాలు పెట్టించటం ఆపివేయించాడు.వేశ్యల వల్ల భార్యల స్థానాన్ని కించపరుస్తున్నారని దానివల్ల కుటుంబాలు నాశనంఅవుతున్నాయని కంకణం కట్టుకుని వారి అభివృద్ధికి ఎంతో కృషిచేసారు.

కందుకూరివీరేశలింగంగారు సంఘసంస్కరణను సాహిత్యంలోకూడా ప్రవేశపెట్టారు. వేశ్యావృత్తి నిర్మూలన కోసం వివేకవర్ధిని పత్రికలో ఎన్నో వ్యాసాలు రాసారు.తెలుగులో తొలి నవలగా ప్రసిద్ధిచెందిన'రాజశేఖరచరిత్ర'నవలలో భోగంమేళాల వల్ల కలిగేనష్టాలను వివరించారు.

రాజశేఖరచరిత్రము నవలలో రాజశేఖరం వ్యర్థమైన విషయాలను నిరసించాలని చెప్పే

వ్యక్తిగా కన్పిస్తాడు.తన కూతురు వివాహం కోసం భోగముమేళము లేకపోయిన యెడల వివాహము శోభగాంచదని యెందరు చెప్పిననూ వారి మాటల నాదరింపక,ప్రాతిప్రత్యము బోధింపదగిన యుత్తమ దినములలో పొత్తుకూడదని భోగస్త్రీల పాటలకై విశేషధనమును వ్యయపెట్టకయల్ల ధనముతో గాయకశిఖామణులతో హరికీర్తనలు పాడించింది.అది కందుకూరి వారి అభిప్రాయమే.తర్వాత ఆయన అడుగుజాడల్లో ఎందరో రచయితలు దేవదాసీలు,వేశ్యలు, భోగంమేళావారు,బసివిరాండ్రు,గణికలు గురించి తమ రచనలలో చిత్రించారు.

అన్ని సాహిత్య ప్రక్రియలలోకంటే విశేషంగా ఉన్నది ఉన్నట్లుగా చిత్రించబడే నవలా ప్రక్రియలోనూ నవలాకారులు వేశ్యావృత్తిని,దేవదాసీలకు చెందిన సంఘజీవితాలను స్వీకరించి నవలలురాసారు.అలా రాసిన సి.యస్.రావు తన నవలలో దేవదాసీలను,భోగంమేళాంవారిని, తార్పుడుగాళ్ళుగా,వేశ్యలను,వారి జీవితాలను సాంఘిక పరిస్థితులను చక్కగా వివరిస్తూ,వారు చైతన్యులై అభ్యుదయంవైపు ఎలా పయనించారో పరిశీలిద్దాం.

హంసమంజీరాలు నవలలో దేవదాసీల సంఘజీవితచిత్రణ కన్పిస్తుంది.దేవదాసీల వ్యవహారాలు,పద్ధతులు,వారు చేసే వృత్తిలక్షణాలను చక్కగా రచయిత సి.యస్.రావుగారు తెలియజేసారు.

మాధవగిరి గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన దేవదాసీవాడ వుంది. ఆలయమాన్యాలతో బతికే దేవదాసీలు ఉన్నారు.ఆ దేవుని కళ్యాణోత్సవాలకు పండుగలు, పబ్బాలకు దేవునిముందు గజ్జెకట్టి నృత్యంచేసే దేవదాసీలు ఉంటారు.వేణుగోపాలస్వామి ఆలయం ధర్మకర్తలయిన కృష్ణమరాయుడి ముత్తాత,తండ్రికాలంలో దైవకార్యాలు,కళాపోషణా నిరంతరంకొనసాగుతూనే వుంది.వంశపారంపర్యంగా ధర్మకర్తగా కృష్ణమరాయుడు ఉన్న సమయంలో వేణుగోపాలస్వామివిగ్రహం పున:ప్రతిష్టను జరిపిస్తాడు.ఆప్రతిష్ట చేసిన రోజున తొలిసారి దేవదాసీలు నృత్యం ప్రదర్శిస్తారు.ఆ దేవదాసీ వాడలలో పెద్దదేవదాసీ పుష్పావతి. ఆమె కూతురు రాధకు పద్దెనిమిది సంవత్సరాలు నిండాయని,ప్రతిరోజూ సూర్యోదయానికి ముందే ఆలయానికివచ్చి స్వామిని దర్శించుకుని వెళ్తుంది.పుట్టింటి దేవదాసీగానైనా నిష్టాగరిష్టురాలు,భాగవతోత్తమురాలు.అన్నింటికీ మించి సకలశాస్త్రాలూ అధ్యయనం చేసి మేటి నర్తకి అని గురువుల చేత మెప్పుపొంది సకలకళావిశారద ఇంతవరకూ ఎవరి ముందు గజ్జెకట్టి ఆడలేదు.వేణుగోపాలస్వామిప్రతిష్ట తర్వాత జరగబోయే దేవదాసీ నృత్యప్రదర్శనకు ఏర్పాటుచేసిన సభకు భక్తులు,ప్రజలతోపాటు శిల్పకారుడువిష్ణుశర్మ, ధర్మకర్తకృష్ణమరాయుడు, పూజారిపూర్ణయ్యలేకాక జమిందార్లువీరేంద్రరావు,రాజా జగపతిరావులు వస్తారు.రాధ

పదేళ్ళనుండి నేర్చుకున్నవిద్యను స్వామిముందు ప్రదర్శించపోతుంది.తొలిసారి గజ్జెకట్టి నాట్యంచేయడానికి ఇద్దరు చెలికత్తెలతో కలిసిమేనాలో బయలుదేరిపోతుంది.వారివెంట తల్లి పుష్పావతి,నాట్యంనేర్పిననాట్యాచార్యుడు,ఇతర వాయిద్యకారులు,రక్షకుడైన భీముడు వుంటారు. పుష్పావతి తలనిండా పువ్వులుపెట్టుకుని చక్కగా ముస్తాబైసభలోని పెద్దలకు కనిపించాలని పేరుపేరున జమిందారులందరికీ నమస్కారాలుపెడుతుంది.నాట్య ప్రారంభానికి రాధ ముందుగా గురువుకు నమస్కరించి,సభలోని పెద్దలకు,వందనాలుచెప్పి,గజ్జెకట్టి ప్రార్థనపూర్తిచేసి చక్కని జావళీ ఆరంభిస్తుంది.ఆమె అభినయానికి,పదవిన్యాసానికి సభ పులకించిపోతుంది.వీరేంద్రరావు భేష్,భేష్అంటూ నోట్లకట్టలు చల్లగా,కృష్ణమరాయదులేచి నీలాంటి నర్తకి మాగ్రామంలో వుండటం మాగ్రామానికి గౌరవం అని మెచ్చుకుంటూ,ఆమె మెడలో పచ్చలపులిగోరుపతకం బహుమతిగా ఇస్తాడు.అలా రాధ అతన్ని ఇష్టపడుతున్నదని తెలుసుకున్న చెలికత్తె చంద్రిక 'ఆలయధర్మకర్త, ఊరికిపెద్ద,పైగానిష్ఠగా బతికేవాడు యెవడు మాత్రం తెగించి మనవాడకు రాగలడు? అంటుంది. చివరకు రాధ,కృష్ణమరాయదు మధ్య అనురాగం కలుగుతుంది.

దేవదాసీ వ్యవస్థలోబతికే దేవదాసీ యువతులు వయస్సుకు వచ్చిన తర్వాత వారికి కన్నెరికాలు జరిపించడం ఆనవాయితీ అనీ,తన కూతురు రాధ వయస్సుకు వచ్చిందని,నా కూతురు కన్నెరికం యెప్పుడూ అని వాడవాడంతా ఎదురుచూస్తుందనీ,ఈవాడకు నేనే పెద్దననీ రాధ కన్నెరికం వీరేంద్రరావు అడగాడనీ మరొక నడివయసు దేవదాసీ పంకజంతో అంటుంది పుష్పావతి.వీరేంద్రరావు తనకు రాధ కన్నెరికంకావాలని,దానికోసం ముహూర్తం నిర్ణయించాలని కానుకలు,సకలలాంఛనాలతో పుష్పావతి దగ్గరికి తన పురోహితుడ్ని పంపిస్తాడు.వీరేంద్రరావు ఇరవైకన్నెరికాలు జరిపించాడని,ఇరవై ఒకటవది రాధది.ఆ ఇరవైమంది చక్కగా మేడలుకట్టుకుని ఏడువారాల నగలు చేయించుకుని సాటివారిలో మేటిసానులుగా చలామణి అవుతున్నారని పురోహితుడు అంటున్న సమయంలో కృష్ణమరాయుడు,రాధ గదిలోకి వెళ్ళటంచూస్తారు.అలా కృష్ణమరాయుడు ఉంపుడుగత్తెగా రాధ ఉన్నదని,ఆమె కన్నెరికం అతనికే చెల్లించిందని గ్రామస్థులు అనుకుంటారు.కృష్ణమరాయుడు దేవదాసీతో కలిసితిరుగుతున్నాడనీ,రాత్రిపగలు ఆమెతోనే కాలక్షేపం చేసుకున్నాడనే తెలిసుకున్న అతని తల్లి పార్వతమ్మకు తెలిసి రాధ దగ్గరకు వెళ్ళి,తన కొడుకు ఒక ఇంటివాడుకావాలని రాధ దగ్గరమాట పుచ్చుకుంటుంది.అపుడు రాధ ఒక దేవదాసీకి దాసుడయ్యేడన్న మచ్చవారికి రాకూడదు.ఒక వేశ్యతో ఒక మగవాడు తిరగడం అతిసామాన్యమైన విషయం.తిరిగినన్నాళ్ళు తిరిగి వదిలేసి పెళ్ళిచేసుకోవడం అతిసాధారణవిషయం.తినిపారేసిన విస్తరి సానిబతుకు అని బాధపడుతుంది.

ఒకనాడు తన దగ్గరికి వచ్చిన కృష్ణమరాయుడితో దేవునిపూజకుఉపకరించని పుష్పం దేవేరినే కావాలనుకోవటం దురాశ అనిపించుకుంటుందేగాని సమంజసమైనకోరిక అనిపించుకోదు.దేవదాసీ అయిన నేను వివాహానికి అర్హురాలినికాదు.నేనుపెళ్ళి నీపవిత్రమైన మాంగళ్యాన్ని ఆశించడం దురాశ.దేవుడి పేరుమీద నైవేద్యంపెట్టే ప్రసాదం భక్తులు అనేవారు, పంచుకు తినడమే చివరగా జరిగేది?దేవదాసీలు దేవుడిపేరుమీద జనదాసీలుగా ఉండిపోతాం. నాకుపెళ్ళిఅక్కరలేదు.మీ నీడ నాకు లేకుండా చేయకండి,కలికాలం మీనీడనే బతికి మీ నీడనే కన్నుమూయాలని ఉంది అని రాధకోరుతుంది.రాధముఖంలో జాణతనం కంటే నిర్మలత్వం, నిష్కలత్వం ఎక్కువగా కనిపిస్తున్నాయని దేవదాసీలకు నిత్యసుమంగళిలా బతకమని దేవుడే వరమిచ్చాడని వారిచేతులతో  నల్లపూసలు గుచ్చినదండను ధరించిన ఇల్లాలుసుమంగళిగా ఉంటానని భావించి తన కోడలికి నల్లపూసలను రాధచేతగుచ్చిస్తుంది పార్వతమ్మ.

కృష్ణమరాయదు,లక్ష్మిల వివాహం ఘనంగాజరుగుతుంది.ఆసందర్భంగా బాణసంచాను, బేండుమేళం,డోలుసన్నాయి,ముత్యాలపల్లకి,ఇంకా నౌబత్ఖానా ఊళ్ళోనిమేజువాణిని,ఏర్పాటు చేస్తారు.మేజువాణి,భోగంమేళాలకు నాయకురాలుగా పుష్పావతి ఆధ్వర్యంలో ప్రదర్శనను ఇస్తారు.దానిలో రాధపాల్గొనదు.తనకూతురుతో చక్కగా కాపురంచేయటంలేదని దానికి రాధే కారణం అని తెలుసుకున్న కామాక్షమ్మ,వేణుగోపాలస్వామిఆలయంలో,పూజారిసమక్షంలో దేవదాసీలది చీడపురుగులజాతి,వాళ్ళు పట్టుకున్న మనిషి,వళ్ళూ,ఇల్లూ,గుల్లయ్యేదాకా వదలకు అంటుంది.రాధను చూస్తూ చెప్పేవి శ్రీరంగనీతులూ దూరేవి దొమ్మరిగుడిసెలు అన్నట్టు పొద్దున్నే గుడిలోని లింగాలను కొలవడం రాత్రిళ్ళు తోటి ఆడదానికొంపను ముంచడమూను,నా కూతురు నీకు ఏమి అపకారం చేసిందని తిడుతుంది.దానికి పూజారి తొందరపడకూడదమ్మా అనగా మీరూ  దేవుడి మీద బతికే వారేగా,ఒకే జాతి అందుకే దాన్ని అంతగా వెనకేసుకొస్తున్నారు అంటుంది.

కృష్ణమరాయడి కాపురం నిలబడాలని అతనువచ్చేవేళకి వీరేంద్రరావుతో రాధ తనగదిలో ఏకాంతంగా ఉన్నట్లు నటిస్తుంది.అలా వారిద్దరిని చూసిన కృష్ణమరాయడు మెరిసేదంతా బంగారంకాదని తెలిసి కూడా నీ గడప తొక్కిననాడే నా సభ్యతసంస్కారాలు మట్టికలిసాయి. నీలాంటి దానితో పరిచయం పెట్టుకోవడం నాదే తప్పు అనివెళ్ళిపోతాడు.అలా వారిద్దరి మధ్య చెడిపోయిందని అందరూ అనుకుంటారు.రాధ దేవదాసీగా పుట్టినా పతిత మాత్రంకాదు. కృష్ణమరాయుడితో మాత్రమే జీవితాంతం సంపర్కం పెట్టుకుంటుంది.అతన్నికాదని మరొక పురుషునితో సంపర్కంపెట్టుకుంటే పతిత అనిపించుకుంటుంది.ఆ సంవత్సరం రాధ దేవుడి

ముందు గజ్జెకట్టి నృత్యం చేయనంటుంది.కొందరు పెద్దలు దేవునిమాన్యాలమీద బతికేదేవదాసీలు ఏడాదికోసారివచ్చే కళ్యాణానికి గజ్జెకట్టననడానికి గుండా,చెరువా?అని కొందరు ప్రశ్నిస్తారు. దానికి కృష్ణమరాయడు ఆమెకు యిష్టంలేనప్పుడు మనం బలవంతంచేయడం సబబుకాదుకదా? నృత్యగానాలు ఆదేశిస్తే లభించేవికావు.మన:స్ఫూర్తిగా కళాకారులు ఇష్టపడినప్పుడేవాటిరాణింపు. మనసు రాయిచేసుకున్నవాళ్ళు ఆ కళలకు అందివ్వలేదు.నేర్చుకున్న విద్యను తొలిసారిగాస్వామి ముందేప్రదర్శించింది.అంతా భేష్ అన్నారు.ఇప్పుడు గజ్జెకట్టలేనంది.మరెవరి ముందైనా కట్టి స్వామి వారిముందు కట్టనంటే దండించాలిగాని అసలు గజ్జెకట్టకపోతే ఆమెను మనం ఏమి అనలేము మాన్యాలు,లాక్కోనూలేము అంటాడు.

కృష్ణమరాయడు భార్య లక్ష్మీ లోకజ్ఞానంలేని మహిళ.ఆమెను పూర్తిగా మారుస్తుంది.రాధ త్యాగం,తన అత్తద్వారాతెలుసుకున్న లక్ష్మీ జబ్బుపడి తనచివరిసమయంలో తనమంగళసూత్రాన్ని ఇకనుండి తనకూతురుశాంతి,కొడుకునాగార్జునులకు నీవే అమ్మవు.అనే రాసిన ఉత్తరాన్ని రాధకు అందిస్తుంది.లక్ష్మీమరణంతో వారికి రాధ తల్లి అవుతుంది.కృష్ణమరాయడి తాత,ముత్తాతలు చేసిన అప్పులకుతోడు విగ్రహప్రతిష్టకోసం చేసిన అప్పులు అన్నీ కలిసి,అధికమైననందున వున్నపొలంలోసగాన్నికోల్పోవటమేగాక ఇంట్లో ఉన్నధాన్యాన్ని అమ్మి అన్ని అప్పులుతీరుస్తాడు.కానీ ఇంకా శెట్టిదగ్గర అప్పుతీర్చనందున కృష్ణమరాయడిని రోడ్డుమీద నిలదీసాడని తెలిసుకున్న రాధ,శెట్టిని ఇంటికి పిలిపించి తాను ఉంటున్న ఇల్లును,కృష్ణమరాయుడితాత,ముత్తాతలు దేవదాసీలకు ఇచ్చిన భూములు ఉన్నాయి.అవి వారసత్వంగా తన స్వాధీన హక్కు భుక్తాలతో సంక్రమించిన భూమినిఅమ్మివేయగా వచ్చిన ధనాన్ని కృష్ణమరాయడి అప్పులుకోసం,అతని కుటుంబంకోసం,శాంతి వివాహంకోసమే ఖర్చుచేస్తుంది.రాధ మనసారా ప్రేమించిన మనిషి కోసం,తననేకాక తనయావదాస్తీని అర్పిస్తుంది.సమాజంలో కృష్ణమరాయడి గౌరవం తగ్గరాదనీ, వివాహానికి ఒప్పిస్తుంది.అతనికి దూరంగా ఉంటూనే,ఒక్కపూటే భోజనంచేస్తూ ఉపవాసదీక్ష చేస్తూ అలంకరణ,ఆడంబరాలు పెదాలపై చిరునవ్వు,వేళకు స్నానపానాలు లేకుండా యోగినిలా ఉంటుంది.అలా రాధ చేసిన త్యాగాలన్నింటినీ తల్లి,పూజారులద్వారా తెలుసుకున్న శాంతి ఆ విషయాలు తండ్రికి తెలియపరుస్తుంది.అప్పటికే జమిందార్ అయిన కృష్ణమరాయడు.రాధ దగ్గరికి వచ్చి రాధ నా కోసం ఇంత చేసిన నిన్ను అనుమానించినా?అవమానించినా?పోనీలే కన్నుమూసే లోపున మబ్బులు తొలగించుకుని నిజాన్నిచేసే అవకాశం వచ్చింది.నేను ఎప్పుడు యేం కావాలని అడిగినా నేను తప్ప ఇంకేవీ అక్కరలేదనే దానవు.నేనిప్పుడు జమిందారుని కోరుకో అనగా తన గుప్పెట్లో ఉన్న మంగళసూత్రాన్ని తీసి చూపిస్తుంది రాధ.నువ్వు చేసిన

త్యాగాల ముందు ఇది చాలా చిన్నకోరిక అంటూ,దానిని ఆమె మెడలోకట్టి చివరఘడియల్లో నాచేత నీ మెడలో తాళి కట్టించుకుని సంస్కర్తవు చేసావు రాధా...!అంటూ హృదయానికి హత్తుకుంటాడు.

దేవదాసీలు ఒకరిచేత కన్నెరికాన్ని పోగొట్టుకుని మరొకరికి ఉంపుడుగత్తెలుగా,మేజువాణి స్త్రీలుగా,భోగంమేళంవారిగా,వేశ్యలుగా ఉండక దేవునికి అంకితమైన దేవదాసీగానే రాధ వుంది కాని కృష్ణమరాయడితో అనురాగాన్ని పొందిన తర్వాత తనకు దేవుని ముందు నృత్యం చేసే అర్హత లేదని భావించి అతన్ని నమ్ముకుని,ఆరాధిస్తూ,అతని అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ కులపత్నిగామారి,భార్యగా,తల్లిగా సంతానాన్ని కనకుండానే అమ్మగా తన బాధ్యతలను నెరవేర్చి చివరికి కృష్ణమరాయడిచేత తాళికట్టించుకుని కులస్త్రీగా మారుతుంది.

ఆవిధంగా దేవదాసీ అయిన రాధ,చివరకు కృష్ణమరాయడి భార్యగా,ఇల్లాలుగా,సంసార స్త్రీగా,కులపత్నిగామారి దేవదాసీలకు మార్గదర్శకంగా నిలిచిపోయింది.

శివగంగ నవలలో పారిజాతం అనే ఉంపుడుగత్తె యొక్క త్యాగజీవితమైన కథ.

ఒక ఊరిభూస్వాములలో ఒకరైన దొరయ్యకు ఉంపుడుగత్తెగా పారిజాతం వుంటుంది. ఆమె ఇంటికి రాత్రిపూట మాత్రమే వస్తాడు.మరల తెల్లవారుజామునే వెళ్ళిపోతాడు.అలా చేయడానికి చెప్పించుకునే వాళ్ళంగాదు అనీ,అందుకే చీకట్లో సరసం అంటాడు.అతని రాకకోసం ఎదురుచూస్తూనే ఉంటుంది.అతడు నీ మాటలు పారిజాతాలు,మాటలతో మనిషిని కట్టిస్తావ్, చేష్టలతో మనసును సొంతంచేసుకుంటావ్ అంటూ పొగడ్తలతోదొరయ్య ముంచెత్తుతాడు.అతనికి తనఇంట్లోనే విస్కీని త్రాగిస్తుంది.కొంతకాలం తర్వాత పారిజాతం నెలతప్పాననిచెప్తుంది.దానికి దొరయ్య విస్కీనితాగుతూ,నీ కడుపులోఉన్న బిడ్డ నా బిడ్డేనని నన్ను నమ్మమంటావా?ఒకసానిని నా అండర్‌లో పదేళ్ళ నుంచి పెట్టుకున్న మాత్రంచేత ఈ పదేళ్ళబట్టిరాని కడుపుఈవేళవచ్చేసింది అని చెబితే నమ్ముతాననుకున్నావా?నా పెళ్లయి పదిహేనళ్ళయింది.నీతో పరిచయం అయ్యి పదేళ్ళుగడిపాను.అంతకు ముందు ఐదేళ్ళు కట్టుకున్నపెళ్ళాంతో నికార్సుగానే కాపురం చేసాను.ఆ అయిదేళ్ళలో అక్కడరాని కడుపు ఈపదేళ్ళలోనూ ఇక్కడరాని కడుపు చటుక్కున ఈవేళ నీకు వచ్చింది అంటే నన్ను పెద్దమగోడి కింద సర్టిఫికేటు ఇచ్చానని మురిసిపోను.నానైజం ప్రకారం నువ్వు సానివి కాబట్టి అనుమానిస్తాను.అది కాకపోయినా నీలాంటి దానికి పిల్లలెందుకే! పిల్లాపాపల్తో సంసారం చేసుకోవాలంటే ఇంట్లో ఫ్యామిలీసూ లేవూ?ఏ అడ్డూ బాదరబందీలేకుండా ఉంటుందనే గదా నీలాంటి దాని ఇంటికి రావడం ఇక నీతో నాకు పనిలేదు.ఇక ఈ వ్యభిచారం మానేసి ఎవరైనా దొరికితే సంసారంచేసుకో,ఈపాతహార్మోనియంపెట్టెతో ఇంకాఎన్నాళ్లు అంటూ లేచి వెళ్ళిపోతాడు.

అప్పుడు పారిజాతం విరిగిననవ్వు పెదవులపై నన్ను ప్రేమించావని నమ్మాను,నేనువేశ్యనే అయినాఆడదాన్ని,తనువు మనసు అర్పించాను, నీరూపం నాలో పెరుగుతోందంటే నన్నే అనుమానించావు,అనుమానించడం నీహక్కు,అనుమానింపబడటం నాకు తలరాత, నాపాలిటశాపం అని కళ్ళుతుడుచుకుంది.పోతేపోనీ తాళికట్టినవాడే కన్నుమూస్తే కన్నబిడ్డల్ని చూసుకుంటూ వారికోసం ఎంతమంది తల్లులు బతకడం లేదు,నిన్నటిదాకా స్త్రీని.ఈ వేళనుంచి తల్లిని!ఇంక అమ్మగా బతుకుతాను,ఒక వేళ నేను ఆడపిల్లనే కంటే నాగతి దానికి పట్టకుండా ఉండడానికి నా రక్తమాంసాలయినా ధారపోస్తాను.అవసరమైతే తూకానికి అమ్ముడుపోతాను. ఇకనుంచి నేను అమ్మను అనుకుంటుంది.

అలా వేశ్యగా,ఉంపుడుగత్తెగాఉన్న పారిజాతం తల్లి అయిన తర్వాత తనతప్పును తెలుసుకుని ఆ వృత్తిని విడనాడాలని భావించి అమ్మగామారి,బిడ్డలకోసం తన జీవితాన్ని త్యాగం చేయడానికి సిద్ధపడిన వేశ్య పారిజాతం జీవితం తొలిమెట్టు అయి మార్పుకు,చైతన్యానికి ప్రతీకగా మారింది.

సమాగమం నవలలో కూడా పారిజాతం అనే వేశ్య ఆదర్శజీవితంను తెలుపుతుంది.

1950ప్రాంతంనాటి వేశ్యావాటికలో అది ఆలయమాన్యాలతో బతుకుతూ దేవదాసీలుగా పేరుపెట్టబడినవారు ఆ వీధిలో ఉన్నారు. నృత్యం, సంగీతం,సాహిత్యంలో కొంతపరిచయం కలవారు ఆవీధిలో నివసించేవారు.ఆనాటి వారందరూ గణపతి నవరాత్రులకు,దేవీనవరాత్రులకు ఆలయాల్లోనూ,పెళ్ళిళ్ళలోనూ పదిపదిహేనుమంది కలిసి మేజువాణీలు కూడా చేసేవారు. ముఖ్యంగా ఆధ్యాత్మికకీర్తనలు,జావళీలు,దశావతారాలు మొదలైన దైవసంబంధిత ఆటపాటలను ప్రదర్శించేవారు.సామాన్య జనాకర్షణకోసం మామూలు సినిమాపాటలు,ప్రవేట్‌సాంగ్స్ కూడా పాడుతూ నర్తిస్తారు.మేజువాణీలు ప్రభుత్వం నిషేదించిన తర్వాతఆకార్యక్రమాలుకొన్నేళ్ళపాటు చాటుమాటుగాసాగినా ప్రస్తుతం లేవనే చెప్పాలికానీ ఆ వీధికి గతంలో పడినముద్ర ఆతరం మనుషుల మనసుల్లోంచి చెరిగిపోలేదు.ఇప్పుడు ఆవీధుల రూపురేఖలే మారిపోయాయి.ఒక వర్గంవారు కాకుండా అనేకరకాలజనం అక్కడ నివసించడం చేస్తున్నారు.ఆ వీధిలోనే ఉండి పారిజాతం అనే వేశ్యఇల్లువుంది.పారిజాతం కూడా ఒక వేశ్యకూతురు.ఆమె తల్లిని ఉంచుకున్న పెద్దమనిషి మంచివాడని అతను ఆమెను కాలేజిలో చేర్పించి,కొంతవరకూ చదివించానని ఆ తర్వాత చనిపోతాడు.కొంతకాలానికి తల్లికూడా పోవడంతో మధ్యలో చదువుమానేసి,ఉద్యోగ ప్రయత్నంచేస్తుంది.ఏఉద్యోగానికి వెళ్ళినా తనగతాన్ని ఎరిగినవారు ఆపాతరొచ్చులోనే ఆమె స్థిరపడటానికి ప్రయత్నించారు.కొత్తబతుకు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు.అప్పుడు

తల్లి వృత్తిలోనే పారిజాతం కూడా స్థిరపడి రెండేళ్ళుగడపగా,అప్పుడో బిడ్డపుడుతుంది. మొదట్నుంచి చక్కగాపాడేపారిజాతానికి సంగీతంమీద అభిరుచి ఎక్కువగా ఉండేది. పారిజాతానికి పాతవృత్తిని విడిచిపెట్టి పూర్తిగా సంగీతంమీదే మనసు కేంద్రీకరించిందని భక్తిసంగీతకచేరీల ద్వారా ఆనాటి నుంచీ పొట్టపోసుకుంటుంది.

గణపతి,దేవీనవరాత్రులకు,ఏడెనిమిదిమందితో మేజువాణీలతో దేవుడ్ని వీధిలో ఊరేగించేవారు.తర్వాత కాలంలో మేజువాణీలో పదిహేను ఇరవైమంది ఆడవాళ్ళు ఉండేవారు. వారిలో మద్దెల,ఫిడేల్,డోలక్‌లు వాయించేవారు ఉన్నారు.దేవీనవరాత్రులలో ప్రత్యేకంగా సరస్వతి గానసభలో కచేరిలుకూడా జరిగేవి.కాలక్రమేణా ఆ సంగీతకచేరిలు,మేజువాణీలు, భోగంమేళాలను ప్రభుత్వం నిషేధం విధించడంతో రికార్డు డాన్సులుగా అవతరించాయి. తర్వాత కాలంలో వాటినీ నిషేదించారు.గుంపుగా కాకుండా అక్కడక్కడ బాగా పాడేవాళ్ళు, ఆడేవాళ్ళు ఒక్కరిద్దరు ఉన్నారు.వారిలో పారిజాతం ఒకటి.

భీమశంకరం పుట్టిపెరిగినది కోస్తాప్రాంతంలోనే కాని స్వయంకృషితో చదువుకుని ఢిల్లీలోని సుప్రీంకోర్టులో లాయర్‌గా స్థిరపడతాడినా వివాహం చేసుకోడు.వేసవికాలం శెలవులకు ద్రాక్షారామంవస్తాడు.ఆదేవుని దర్శనం తర్వాత ఆపరిసరాలుచూస్తేంటేచిన్నతనంనాటి మేజువాణీ, భోగంమేళాలు గుర్తుకువచ్చి సంగీతం వినాలని ఆసక్తికలిగి ఒకరిక్షావాడిద్వారా పారిజాతం ఇంటికి వస్తాడు.భీమశంకరం సమక్షంలో పారిజాతం సంగీతంతో,పాటలు ఆలపిస్తుండగా పోలీసులురైడ్‌చేసి,ఆమెను అరెస్టుచేయబోతుంటే లాయర్ తెలివితేటలతో నిజమైన మానవత్వం గలమనిషిగా వ్యవహరించి పోలీసులతో ఇమ్మోరల్‌ట్రాఫిక్‌ఆక్టుకింద ఒకస్త్రీపైకేసుపెడితే ఆమెకి శిక్షవిధించడంతోపాటు ఈరొంపిలోకి మళ్ళీరాకుండా బతికేమార్గం చూపించాలి ప్రభుత్వం. అంతేకాని ఒకవ్యక్తిమీద కేసులుమీద,కేసులుపెట్టి జరిమానా వేస్తారు.ఆ జరిమానాలు ప్రభుత్వానికి సోర్స్‌ఆఫ్‌ఇన్‌కమ్.ఆలంచాలు మీకు ఒక సోర్స్‌ఎక్స్‌ట్రాఇన్‌కమ్ కాకూడదు.అని హెచ్చరించడంతో పోలీసులు వెళ్ళిపోతారు.ఆ సంఘటనకు పారిజాతం'ఇలాంటిచోటుకి పోలీసులు వస్తే మగవారు పరువుపోతుందని గోడదూకిపారిపోవడం,మంచం కింద దూరడమో పోలీసులకులంచంఇచ్చి తప్పించుకోవడమో చేస్తారు.అలా కాకుండా నా పక్కనే నాకు అండగా నిలబడివాళ్ళకి సమాధానం చెప్పి,నన్నుకాపాడారు.నాపాటకు డబ్బులిచ్చి,దానికి ఓ విలువ ఉందని తెలియజేసారు.నేను ఎన్నిమెట్లెక్కినా నాగతం చెరిగిపోదు.నాగతం నావ్యవస్థ నాతోనే ముగిసిపోవాలంటే నాబిడ్డమీద నాఛాయ పడకూడదు.మీకు పెళ్ళికాలేదన్నారు.ఈబిడ్డను తీసుకెళ్ళి మీబిడ్డను చేసుకుని పెంచుకోండి.దానికి ఓ కొత్తబ్రతుకును,సమాజంలోనూ ఒకగౌరవమైనఅడ్రస్సునుప్రసాదించండి.

నేను తనతల్లినన్న సంగతి దానికి ఎప్పటికిచెప్పకండి,మీరు తండ్రిగా నిలబడండి.మీ అడ్రస్సు కూడా నాకు తెలియవద్దు.ఎప్పుడైనా నాబిడ్డని చూడాలనివస్తే దాని భవిష్యత్తుకే ప్రమాదం అనిచెప్తూ భీమశంకరంకు నమస్కరిస్తూ నిలబడుతుంది.

భీమశంకరం ఆపసిబిడ్డను తీసుకెళ్ళి శ్రావణిపేరుతో పెంచిపెద్దచేస్తాడు.చదువుతోపాటు సంగీతం,నాట్యగానాలతో చక్కనిప్రజ్ఞను సాధిస్తుంది.కళాశాలలోపెట్టిన సాంస్కృతికపోటీలలో వేణుగోపాల్‌తో కలిసి ప్రథమబహుమతిని సాధిస్తుంది.తర్వాత యూనివర్సిటీలో ఇద్దరూవేరు,వేరు కోర్సుల్లో చదువుకుంటారు.అలా వారిద్దరిమధ్య పరిచయం ప్రేమగామారి పెళ్ళికిదారితీస్తుంది. ఇరువురివైపు కుటుంబీకులు వివాహాన్ని నిశ్చయిస్తారు.కాని చివరిక్షణంలోశ్రావణి వేశ్యకూతురని తెలుస్తుంది.అప్పుడు భీమశంకరం తనకూతురు శ్రావణి జన్మవృత్తాంతాన్ని వేణుగోపాల్ కుటుంబీకులతోపాటు శ్రావణికి తెలియజేస్తాడు.

వేణుగోపాల్ తాత వేణుగోపాలరాయుడు మీరు ఒక సాంఘికదురాచారానికి ఆతరంతో తెరదింపటంకోసం ఆమె బిడ్డనే తెచ్చిపెంచారు,అభిమానించారు,ఆదరించారు,ఆతల్లి నీడనే ఆపిల్లమీద పడనివ్వలేదు.చెప్పింది చేసినవాడు సంఘసంస్కర్త.గతించినవారి గురించివిన్నాం కానిమిమ్మల్ని కళ్ళముందు చూస్తున్నాం.మీనిజాయితీకి మానవీయతకూ మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నాను.అనగా భీమశంకరం నేనుపెంచి,పెద్ద చేసినంత మాత్రంచేత ఈ సంస్కరణ పూర్తికాదు.శ్రావణి ఒకఇంటిఇల్లాలైనప్పుడే పారిజాతంతో ఆతరానికి తెరపడినట్టు,శ్రావణితో కొత్తతరానికిమార్గం ఏర్పడినట్టు అవుతుంది అంటాడు.శ్రావణి'మా అమ్మ ఎందుకు?నా భవిష్యత్తు ఆశించి,తననీడ,నామీదపడకూడదని తన కుటుంబచరిత్ర నా చరిత్రకాకూడదని నన్ను త్యాగం చేసిన నాతల్లినిచూస్తే నాకెప్పుడూ పారిజాతం నాతల్లి అని చెప్పటానికి నేను ఎప్పుడు భయపడను, సిగ్గుపడను,గర్వపడుతున్నాను అంటూ అందరిముందు చెప్తుంది.

వేణుగోపాల్ కుటుంబీకులు సమక్షంలో వేణుగోపాల్,శ్రావణీల వివాహం జరుగుతుంది. ఆపెళ్ళికి పారిజాతం సంగీత కచేరి ఏర్పాటుచేస్తారు.నూతన దంపతులు ఆమె పాదాలకు నమస్కరించడంతో మాటలురాని మౌనిగా ఉండిపోయిన పారిజాతం తర్వాత భీమశంకరం పాదాలకు నమస్కరిస్తుంది.

పారిజాతం పుట్టుకతోనే ఒక ఉంపుడుగత్తె కూతురుగా ఉన్ననూ,చదువుని తనకాళ్ళమీద తాను నిలబడాలని ఆశించినా,సమాజతిరస్కారాన్నే ఎదుర్కొంది.చివరకువంశపారంపర్యంగా ఉన్నమేజువాణీలు,భోగంమేళాలు,రికార్డింగ్‌డాన్సింగ్‌లతోపాటు వేశ్యగా జీవించాల్సి వస్తుంది. అలా ఆమెకు పుట్టినబిడ్డ శ్రావణి మీద తన నీడపడకూడదని తనదగ్గరకు వచ్చిన లాయర్

భీమశంకరంకు ఇచ్చివేస్తుంది.'నాగతం నావ్యవస్థ నాతోనే ముగిసిపోవాలని అతనికి చెప్తుంది.అలా పారిజాతం తన వ్యవస్థ ఆమెతోనే నిర్మూలించబడాలని తను వ్యభిచారి అయినా తన కూతురు మంచిఇల్లాలుకావాలని కోరుకుని ఒకతరం దేవదాసీ,వేశ్యజీవితాలకు ముగింపును పలికింది.

వేశ్యల అభ్యుదయానికి,పురోభివృద్ధికి పునాదిగా నిలిచి ఆ వ్యవస్థను నిర్మూలించేటట్టుచేసి వేశ్యలసంస్కరణకు తోడ్పడి ఒక సాంఘికదురాచారానికి ముగింపు పలికి సాంఘిక చైతన్యాన్ని పారిజాతం సాధించి వేశ్యలకు పడుపువృత్తి చేసేవారికి,దేవదాసీలకు,ఉంపుడుగత్తెలకు మార్గదర్శకంగా నిలిచింది.

ప్రేమమజిలీలు అనే నవలలో వేశ్య సత్యవతి, భామావేషంవేస్తూ ఉంపుడుగత్తెగావున్న తిలకం,నాట్యగత్తె కిన్నెర,వేశ్యలక్షణాలుగల షీలా,తార్పుడుగాళ్ళు మొదలైనవారి వ్యభిచారం చేసిన పరిస్థితులను తెలియపరుస్తుంది.

ఈనవలలో నాయకుడు నారాయణరావు యొక్క జీవితపర్యాంతంలో ఎదురైన వ్యభిచార సంబంధిత వ్యవహారాలు,మోహకామయాత్రలో జరిగిన సంఘటనలు తెలుస్తాయి.కొందరు వేశ్యలుగా,మరికొందరు ఉంపుడుగత్తెలుగా,భామావేషగత్తెలుగా,ఇంకొందరు తార్పుడుగాళ్ళ ద్వారాతయారుచేయబడిన,బలవంతంగా మార్చబడిన వేశ్యలుగా,మిగిలినవారు నాట్యగత్తెలుగా చలామణి అవుతూ ఉంపుడుగత్తెలుగా మారిన స్త్రీల జీవితాలను తెలుపుతున్నాయి.

తిలకంపేరుతో మండపేటలో భామావేషంకట్టే ఆడమనిషిఉంది.ఆవిడ కూతురు తిమ్మరాజు అనే తాసీల్ధారుగారి ఉంపుడుగత్తె అలా వారిద్దరికి పుట్టిన కూతుళ్ళు నరసమ్మా, అభినేత్రిలు.ఆమె తనకూతుర్లిద్దర్ని,తనవృత్తిలోకిదింపకుండా విశాఖపట్టణంలోఉంచి చదివిస్తుంది.నరసమ్మ చదువు పూర్తిచేసి నర్సుగా ఉద్యోగం చేస్తుంది.అభినేత్రి విశ్వవిద్యాలయంలో చదువుకుంటుంది.అభినేత్రి సహవిద్యార్థిగా ఉన్న నారాయణరావుతో ప్రేమలోపడి బాగాదగ్గరవుతుంది.అతడు చదువుపూర్తయిన తర్వాత తనప్రేమవిషయాన్ని తండ్రికి చెప్తాడు. ఆయన ఆ పిల్లెవరో,కుల,గోత్రాలేమిటో,జాతకమేటిటో కనుక్కొస్తానని,అడ్రసుతీసుకుని వారింటికి వెళ్ళివస్తాడు.అలాంటి కులం,గోత్రం,లేనిపిల్లతోవివాహానికిఒప్పుకోను,వేశ్య కుటుంబంలో పుట్టిన పిల్లలను వివాహం చేసుకుంటే సమాజంలో చిన్నచూపు చూస్తారని చెప్పిన తండ్రి మాటలకు ఎదురు చెప్పకుండా తండ్రి ఇష్టప్రకారంగానే వివాహాన్ని నారాయణరావు చేసుకుంటాడు.కాని అభినేత్రి మరొకరితో వివాహం చేసుకోకుండా బ్రహ్మచారిణిగానే వుండిపోతుంది.

తిలకం తన పిల్లలు తనలావేశ్యవృత్తిలో ఉంచకుండా వారిని తనకు దూరంగా వుంచుతుంది.బాగా చదువుకుని,వారి కాళ్ళమీద వారు నిలబడేటట్టు ఉండాలని ఆశిస్తుంది.

అభినేత్రి,నరసమ్మలు,ఇద్దరూ చక్కగా చదువుకుని ఉద్యోగంచేస్తారు.అలా తిలకం ముందు చూపుతో తన బిడ్డల భవిష్యత్తును చక్కగాతీర్చిదిద్ది,వేశ్యలకు ఆదర్శంగా నిలిచింది.

కిన్నెర ఒక నర్తకి.నారాయణరావు మిత్రుడు మాధవరావు సుగంధిసోపుయజమాని. ఆఫ్యాక్టరీ బాగా అభివృద్ధి చెందడంతో సుగంధీనైట్‌పేరుతో ఏర్పాటుచేసినఫంక్షన్‌లో కిన్నెర నృత్యాన్ని ఏర్పాటుచేస్తాడు.ఆమె నృత్యం ప్రేక్షకులను ఆనందపరవశులను చేస్తుంది.అతిథిగా పాల్గొన్న నారాయణరావు ఆమెను సభాముఖంగా ఆశీర్వచనాలు ఇస్తాడు.అలా వారిద్దరూబాగా దగ్గరవుతారు.అప్పుడు కిన్నెర తనకు చిన్నప్పటినుండి డాన్స్‌ఇష్టం అని గురువు దగ్గర చేరిన ఆమెను లొంగదీసుకున్నాడని,తర్వాత ఒకస్థాయికి చేరడానికి అంతస్తు నిలబెట్టుకోవడానికి పెద్దవాళ్ళకి,ధనవంతులకు లొంగిపోయానని,ఏ ఒక్క మగాడికీ మొదటి ఆడదాన్ని కాలేకపోయానని,తనగతాన్ని నారాయణరావుకు చెప్తుంది.మీ నుండి కోరుకునేది క్షణికమైన సుఖంకాదు కలకాలం నిలిచే సాంగత్యంకావాలనికోరి,అతని ఎదుట మాత్రమే ఒంటరిగానృత్యం చేస్తూండేది.ఆవిధంగా నారాయణరావుకు ఉంపుడుగత్తెగా ఉంటూ,అతని పలుకుబడిని వుపయోగించుకుని ఆర్థికంగా ఎదుగుతూ,పెద్ద సినిమానటిగా పేరు ప్రఖ్యాతలను కిన్నెర సంపాదించుకుంటుంది.

కిన్నెర మొదట డాన్స్‌కోసం తర్వాత ఒకస్థాయికి రావటంకోసం,ఎందరికో పడుపుగత్తెగా ఉంటుంది.అలా వారికి విలాసవస్తువుగా ఉంటూ,ఒక స్థాయికి చేరుకుంటుంది.కాని చివరకు ఒకవ్యక్తికి మాత్రమే ఉంపుడుగత్తెగా ఉండిపోయి,పెద్దనటిగాపేరును సాధించుకుంటుంది. ధనవంతులు,పెద్దవాళ్ళ విలాసాలను తనకు అనుకూలంగా మలుచుకుని ఒక స్థాయికి చేరిన కిన్నెర ఎప్పటికి ఒక ఇల్లాలుగా మారలేకపోవటం,చివరకు ఉంపుడుగత్తెగానే ఉండిపోవటం దురదృష్టకరం.

బెజవాడ సత్యవతి ఒక వేశ్య.ఒక పట్టణంలోని వీధిలో జీవిస్తుంటుంది.కొందరు వ్యక్తులు ద్వారా,రిక్షావాళ్ళ ద్వారా తీసుకువచ్చే పురుషులతో వ్యభిచారం చేస్తుంది.ఒకనాడు వర్షానికి తనఇంటి చూరుకింద నిలబడిన నారాయణరావును లోపలికిపిలిచి,తలతుడుచుకోమని టవల్ ఇచ్చి,తర్వాతవేడికాఫీని అందిస్తుంది.ముక్కూముఖంతెలియని మనిషి అలా చేయడంలో సిగ్గుపడుతున్న అతన్నిచూసిమగాళ్ళకు సిగ్గుబావుండదు అంటూ నవ్వుతూ తడిచిపోయిన తలను దువ్వనా?అని టేబుల్ మీద ఉన్న దువ్వెనతో తలదువ్వుతుంటే ఆమె శరీరం అతనికి దగ్గరగా రావడంవల్ల ఆమెను గట్టిగా కౌగిలించుకుని తొలి అనుభూతిని పొందుతాడు.తర్వాత ఆమెపేరు బెజవాడ సత్యవతి అని తెలుసుకుని తప్పుచేసానని నారాయణరావు బాధపడతాడు.

సత్యవతి పూర్తిగా వ్యభిచారంచేసే మహిళ.

షీలా ఒకఫ్యాక్టరీ యజమాని మనుమరాలు. ఆ ఫ్యాక్టరీలోనే నారాయణరావు ఉద్యోగిగా ఉంటాడు. షీలా విదేశాలలో పుట్టిపెరిగి, అక్కడి సంస్కృతిని తనలో జీర్ణించుకున్న స్త్రీ. ఆమె తాత వేరొక ఫ్యాక్టరీ వ్యవహారాలు చూడటంకోసం వెళ్ళిపోవడంతో ఈ ఫ్యాక్టరీని ఆమెకు అప్పగిస్తాడు. యజమానిగా షీలా తన అవసరాలకు, ఆనందాలకు, ఆడంబరాలకు, విలాస వస్తువుగా నారాయణరావును వాడుకుంటుంది. శారీరకంగా కూడా దగ్గర చేసుకున్ననూ మానసికంగా దగ్గర చేసుకోలేకపోతుంది. ఆమెకు కావాల్సినది అడిగే ధైర్యం, పచ్చిగా కవ్వించే చనువూ, ఓపెన్‌గా స్మోక్ చేయటం, డ్రింక్‌తీసుకోవటం షీలా అలవాట్లుగా ఉంటాయి. అలాషీలా ఒక వ్యభిచారికి ఉండాల్సిన లక్షణాలను కలిగి ఉంటుంది. కాని చివరకు నారాయణరావుభార్య లక్ష్మీరూపాన్ని, గుణగణాల్ని, భారతీయ స్త్రీ ప్రాతివత్యానికి ఆశ్చర్యంచెంది, తనను తాను మార్చుకుని నారాయణరావుకు దూరంగా ఉండి, సన్యాసినిగా షీల మారుతుంది.

షీల పాశ్చాత్య అలవాట్లుపెంపొందించుకుని మగవాడిని ఆటబొమ్మలా భావించిననూ భారతీయ ప్రాతివత్యపు ఇల్లాలిని చూసి, అందులోని గొప్పతనాన్ని తెలుసుకుని గౌరవించటమే గాక ఆమెకూడా ఆధ్యాత్మిక చింతనలోకి మారిపోతుంది.

వెంకటపతిరాజు అనే వ్యక్తి తార్పుడుగాడు. నారాయణరావు సొంతంగా పెట్టుకున్న లక్ష్మీమార్కుఎరువులకంపెనీకి మంచి పేరువస్తుంది. బియ్యేపాసైఉన్న కొడుకుకోసం నిడదవోలులో ఏజెన్సీషాపుపెట్టాలని వెంకటపతిరాజు ప్రయత్నం చేసి సఫలం పొందుతాడు. ఆ షాపు ప్రారంభం కోసం నారాయణరావును తీసుకువస్తారు. ఆ రాత్రి ఆతిధ్యాన్ని ఊరి చివరి గెస్టుహౌస్‌లో ఏర్పాటు చేస్తాడు. ఆతిధ్యంలో భాగంగా మందు, విందులతోపాటు, వేశ్యల పొందును ఏర్పాటుచేస్తాడు. జున్ను, వైను, రమ్ము, షాంపేను, స్కాచి, వంటి రకరకాలవైన్‌లతోనూ, రకరకాలచికెన్, పిట్టమాంసం, ఫిష్‌చిప్స్ వంటి వాటితో విందును, రాజ్యం, సంపంగి, కనకాంబరంవంటి మగువులతో పొందును అనుభవించిన నారాయణరావు ఆడది యెంత చౌక అనే అభిప్రాయాన్ని కలిగి ఉంటాడు. ఆ రాత్రి అతను అనుభవించిన దానికి కాలుజారి పాతాళానికి దిగజారిపోతాడు. ఆ వేశ్యల్లో ఉన్న ఆకర్షణ వీరు మగతనాన్నితట్టి లేపేశక్తి ఉంటుందని, వారి పేర్లు, ముస్తాబూ, మాటతీరు ఏదో గమ్మత్తుగా ఉందని ఆకర్షించిందని నారాయణరావు అనుకుంటాడు. అలా నారాయణరావులోని చపలత్వానికి ఎందరో వేశ్యలపొందును, ఉంపుడుగత్తెలను ఉంచుకుంటాడు.

తనస్వలాభం కోసం, తనవారి వృద్ధికోసం వెంకటపతిరాజు తనపై అధికారులకు, ధనవంతులకు, యజమానులనుమాటలతో ఆకట్టుకుని సర్వవ్యసనాలను వారికి అంటకట్టిస్తాడు.

ఆతిథ్యంపేరుతో మగవాడిబలహీనతను ఆసరాగా తీసుకుని వారికి వేశ్యలతో సంపర్క సంబంధాలు కల్గిస్తాడు. అలా రాత్రిళ్ళు వేశ్యలను మగవారి దగ్గరకు తీసుకువెళ్ళిన వెంకటపతిరాజు తార్పుడుగాడుగా కన్పిస్తాడు. అలాంటి తార్పుడుగాళ్ళు ఉంటారు జాగ్రత్త! అనే హెచ్చరికను పురుషులకు తెలియజేస్తూ తద్వారా సమాజాన్ని చైతన్యవంతులను రచయిత సి.యస్.రావుగారు చేస్తున్నారు.

కమలమ్మకమతం నవలలో వేశ్యలుగా బేబి,మంగమ్మలు వ్యభిచారం చేస్తుంటారు.

బేబి ఒక పట్టణంలోఉండే వేశ్య. తన దగ్గరకువచ్చే వ్యక్తికి అన్నిరకాల సుఖాలు ఇస్తుంది. అలావచ్చే వ్యక్తి రాత్రికి రెండువందల రూపాయలు ఇచ్చేవాడినే రానిస్తుంది. తన దగ్గరకు పురుషులను తీసుకురావటంకోసం తార్పుడుగాడుగా బార్‌షాపులో పనిచేసే కిష్టిగాడుఉంటాడు. నరసింహాన్ని తనచెల్లెలు20వేలరూపాయలు ఇచ్చి ఇంటి నుండి వెళ్ళగొట్టినతర్వాత పేకాట క్లబ్‌లోచేరిఆడుతూ కొంతడబ్బులు గెలిచాక కాస్తవిశ్రాంతి తీసుకోవాలని, సుఖపడాలని భావించి బేబి దగ్గరకు చేరతాడు. నరసింహం దగ్గర డబ్బులు ఉన్నసంగతి తెలుసుకుని తనమాటలతో కట్టిపడేయటంతో ఆమెను ఉంపుడుగత్తెగాఉంచుకుంటాడు. ఆరునెలలుఅయ్యేసరికి తెచ్చుకున్న, గెలుచుకున్న డబ్బులు అన్నింటిని లాగేసుకుని ఇంటినుండి నరసింహాన్ని గెంటివేస్తుంది. మరల నరసింహంపేకాటలో డబ్బులుగెలిచాడనితెలుసుకున్న బేబి మీరు నామెడలో తాళికట్టకపోయినా, తాళికట్టించుకున్న భార్యలాగే ఉన్నానుగాని అలా వారిద్దరి మధ్య అరమరికలు,వ్యాపారం కోరికలులేనట్లు కన్పించినా,బేబి అగుపించే మనిషికీ,అగుపించని మనసుకీ చాలా తేడా వుంటుంది. ఈ మధ్య మీ చెయ్యిబాగుందట,ఏ మనిషికైనా లక్కీపిరియడ్ కొంతకాలమే వుంటుందంటారు,అలాంటి సమయంలో చిన్నపట్టణంలో చిన్నాటకంటే పెద్దనగరాలలో రేసుల్లో పాల్గొంటేమంచిది అని చెప్పిన బేబి సలహావిని వారిద్దరూ గుర్రంరేసుల్లో పాల్గొంటారు. అలా నరసింహానికి ఎందరితోనో పరిచయాలు ఏర్పడతాయి. అందులో అందమైన ఆడది ప్రక్కన ఉన్నప్పుడుపరిచయాలు మరీసులువుగా ఏర్పడతాయి. బేబి అక్కడవున్న వారితో చూపుతోనో, మాటలతోనో పరిచయాలుపెంచుకుంటుంది. అలా చలపతికి దగ్గరౌతుంది. లాటరీటికెట్ కొన్న నరసింహానికి లక్షాఏభైవేలు జాక్‌పాట్ రావడంతో ఊరిచివర గెస్ట్‌హౌస్‌లో పార్టీ పేరుతో చలపతి, బేబిలు కలిసిపోయి నరసింహాన్ని చంపేస్తారు. ఆనాటి నుండి చలపతికి ఉంపుడుగత్తెగా బేబీ వుంటుంది. అతనితో ఎంతకాలమో కాలమే నిర్ణయించాలి.

నాగరికత అభివృద్ధి చెందుతున్న కొద్దీవ్యభిచారం కూడా తనరూపురేఖల్ని మార్చుకుంటూ ఎన్నో కుటుంబాలను,మగవారిని నాశనంచేస్తూ,సాంఘిక సమస్యగా పరిధమించింది.

సమాజంలోని చెడువ్యసనాలున్న మగధీరుల్లారా! బేబీలాంటి వేశ్యలతో జాగ్రత్త అని హెచ్చరికతో రచయిత చైతన్యాన్ని కల్గిస్తున్నారు.

ఒక పల్లెటూరిలోని వేశ్యగా మంగమ్మ వుంటుంది.ఆ గ్రామంలో చాకలి మంగమ్మ వుంటుంది.మంగమ్మ పెళ్ళిచేసుకుని భర్తతో చక్కగా కాపురం చేస్తుండేది.మంగమ్మ దాని భర్త, అత్త ఊరందరిబట్టలు ఉతికినా,చాలీచాలని,తిండితో బతుకుతూకడుపేదరికాన్ని అనుభవిస్తారు. అందమైన కోడలు గుమ్మడిపువ్వులా ఉండడంతో అత్తగారు,మంగమ్మకు ఇష్టంలేకపోయినా ఆఊరిప్రెసిడెంటు దగ్గరికి పంపిస్తుంది.అలా ఎన్నోసార్లు అతడు అనుభవిస్తాడు.పట్నానికి తీసుకెళ్ళిసినిమాలు,చూపిస్తుండేవాడు.కాస్తఆడదానిబలహీనతఉన్న ఆఫీసర్లకీ,అధికారులకీ, మంగమ్మను పంపిస్తుండేవాడు.ఆవిధంగా అత్తద్వారా ప్రెసిండెంటుకు,మున్సుబుకు, అధికారులకు,కొందరు కుర్రవాళ్ళు చివరకు పూజారికి అలవాటయి,అందరి మగవాళ్ళకు విలాసవస్తువుగా మారిపోతుంది.చివరకు మంగితోసరసం అంటేగతిలేనిసరసంలా హేళన అవుతుంది.మంగమ్మ చెడిందిగాక కొందరుఆడవాళ్ళను చెడగొట్టి వ్యభిచారంలోకి పడుపువృత్తి లోకి దించేట్టుచేస్తుంది.ఆమె భర్త,కొడుకునుతీసుకుని పట్నానికి వెళ్ళిపోతాడు.కొడుకుపెద్దవాడైతల్లి దగ్గరికి వచ్చేసరికి తల్లి వేరొకమగాడితోపడుకుని ఉండటంచూసి తట్టుకోలేకకత్తితోతల్లిని చంపేసి పోలీసులకులొంగిపోతాడు.

పేదరికంవల్ల అత్తగారి బలవంతంవల్ల మంగమ్మలాంటి వృత్తి పనిచేసుకునే మహిళలు గౌరవించబడకపోవడం వలన,ఇతరఅవసరాలకోసం పడుపువృత్తిలోకి దించబడుతున్నారు. ప్రెసిడెంట్‌లాంటి వారికి విలాసవస్తువుగా మారిపోయి,అతని స్వార్థానికి బలైపోయింది.మంగమ్మ లాంటి స్త్రీలు బలవంతంగా వ్యభిచారాలుగామార్చబడి,తమ జీవితాలను,కుటుంబాలను కోల్పోవటమేగాక,చివరకు ప్రాణాన్ని విడవాల్సివచ్చింది.అందుకే ఆ నీచమైన పడుపువృత్తిలోకి దిగబడేముందు ఆ మహిళలు ఒక్కసారి ఆలోచించుకోవాలి అనే సందేశాన్ని రచయిత సి.యస్.రావుగారు ఈ నవలద్వారా చైతన్యాన్ని కల్గించారు.

రాతిపువ్వు నవలలో బొంబాయిలోవున్న రజని అనే వేశ్యతోపాటు అక్కడవున్న వేశ్యల బతుకు జీవితాలను తెలియపరుస్తుంది.

రజనీ బొంబాయిలో ఉన్న వేశ్యగృహంలో ఉంటుంది.మంజుల అనే అమ్మాయిని వెయ్యిరూపాయలకు ఆమె తల్లిదండ్రులవద్దకొంటుంది.ఆవేశ్యగృహంలో అయిదువేలకు కొన్నానని ఎంతపెద్దమొగాడొచ్చినా చిటికెలోమెప్పించిపంపించడంతో మళ్ళీ రప్పించటంలోనూ దిట్టఅని ఆకంపెనీసేటుకు అమ్మేస్తుంది.ఆ వేశ్యగృహంలో విశాలమైనగదులూ అమర్చిన అందమైనఫర్నిచరూ,కొన్నిగదుల్లో పరిచిఉన్న మెత్తనిపరుపులూ,ముఖమల్‌దిళ్ళూ అక్కడ మసిలే

రకరకాల భాషలు మాట్లాడేరకరకాల వయస్సులో అందమైన ఆడవాళ్ళు మేకలమందని కాపలాకాసేవేటకుక్కల్లా వీళ్ళందరిని కాపలాకాస్తూ,చూడ్డానికి ఎంతోక్రూరంగా అగుపించే జార్జివంటివారు ఉంటారు.ఎక్కణ్ణించో ఫోనులొచ్చినప్పుడల్లా ఇరవైమందిలోనూ ఎవర్నో ఒకర్ని తీసుకెళ్ళిటాక్సీఎక్కించేవాడు.వారంతా రాత్రి రెండుమూడుగంటలకు ఒక్కొక్కళ్ళుగా తిరిగి వస్తారు.వారు ధరించే వస్త్రాలుప్రత్యేకంగాఉంటాయి.రోజుకి అయిదుబేరాలు చేసినా ఇంకా సంపాదించాలనుకున్న ఆశతోనే రజనీ అలా ఆడపిల్లల్ని కొనుక్కుని వేశ్యగృహాలకు అమ్మేస్తుంటుంది.అక్కడ చెప్పినమాటవినకపోయిన ఆడవాళ్ళనుదళారీలకుఅమ్మివేస్తారు.వాళ్ళకి దయా,దాక్షిణ్యాలు ఉండవు.దున్నపోతుల్లా ఉంటారు.ఇద్దరూముగ్గురు కలిసి బలవంతంగా చెరిచేస్తారు,కొడతారు,తొడలమీద వాతలు వేస్తారు.మనిషిని ఎందుకూ పనికిరాకుండాచేస్తారు. ఎంత అందమైనముఖం అయినా లెక్కచెయ్యకుండా సిగరెట్టుఎర్రగాకాల్చిబుగ్గమీదచుక్కచుక్కల కిందపెడ్తారు.చివరికి ఓగుడిసెలోపెట్టి ఎంతఖరీదైనఆడదాన్నయినా రూపాయిరేటుకిదించేస్తారు. రోజూవచ్చేఆదాయాన్నివాళ్ళొచ్చితన్ని పట్టుకుపోతారు.చావనివ్వకుండా ఉంచడానికి మధ్యాహ్నం ఛాయ్,రొట్టిమాత్రంఇస్తారు.సాధారణంగా ఏడాదిలోపునే ఆ గుడిసెలోనేఎవత్తయినా చస్తుంది. చచ్చేక కార్పొరేషన్‌వాళ్ళు ఈడ్చేస్తారు.అక్కడి వేశ్యగృహంలో మహిళలుపడుతున్నఇబ్బందులను, ఆడవారి శరీరాలపై జరిగే వ్యాపారాలను జార్జి ద్వారా తెలుసుకున్న మంజుల అక్కడనుండి పారిపోయి పోలీసులరక్షణలోఉంటుంది.

ఆకలికీ,దరిద్రానికీ తట్టుకోలేక వెయ్యిరూపాయలకే అమ్మిసిన కన్నతల్లిదండ్రులు, అయిదువేలుకుకొన్నానని చెప్పిన రజనీ వేశ్యగృహంసేటు,దళారీలు అందరూ కలిసి ఆడదాని కళేబరాల మీద వ్యాపారంచేస్తూ,ఆడదాన్నికొని దాన్నిచెరిచి చిత్రహింసలుపెట్టడం,తమ విలాసాలకు ఆటబొమ్మగా మార్చుకుని ఆనందించే మనుషులు,సమాజాలు ఉన్నంతకాలం వేశ్యవృత్తి దినదినమానంగా వృద్ధిచెందుతూనే వుంటుంది.

నాటకరంగస్థలంలో హీరోయిన్‌లుగా మంజుల,మీనాలు పేరు సంపాదించుకున్నారు. వారి నిండైనఆకర్షణరూపాన్ని నటననుచూసిన కొందరుమోసగాళ్ళు,తార్పుడుగాళ్ళు తయారయి మద్రాసులోని సినిమారంగంలో హీరోయిన్ అవకాశాలు ఇప్పిస్తామని తీసుకెళ్ళి వారిని ధనవంతులకు,పడుపుగత్తెలుగా మార్చేస్తారు.కాని వారి బారినపడకుండాజాగ్రత్తగావ్యవహరిస్తూ, వారిజీవితాలను నాటకకళామతల్లికే అంకితంచేసారు.అలా వారు తార్పుడుగాళ్లకు దొరక్కుండా, చిక్కకుండా వేశ్యలుగామారకుండా తమజీవితాలను వృద్ధిపథంలోకి పయనిస్తూ చైతన్యవంతులను చేసుకున్నారు.

ఆవిధంగా దేవదాసీ రాధ,ఉంపుడుగత్తెలు పారిజాతం,తిలకంవేశ్యఅయినపారిజాతంలు మిక్కిలి త్యాగమూర్తివంతమైన మహిళలు ఇలాంటి వారివల్ల ఒక వ్యవస్థను సమూలంగా నిర్మూలనంచేసారు. వీరివల్ల వేశ్యలు అభ్యుదయాన్నిపొందుతారు. కానీ వేశ్యలైన బేబీ,మంగమ్మ, రజనీ,బెజవాడసత్యవతి ఉంపుడుగత్తెలైన కిన్నెర,షీలావంటి మహిళలేకాక తార్పుడుగాళ్ళు వలన పురుషులు,తమకుటుంబాలు,జీవితాలునాశనంకావటమేకాకుండా సమాజవిచ్ఛిన్నానికి దోహదం అవుతున్నారు.

షీలావంటివారివల్ల విలాసాలకు,ఆడంబరాలకు భారతీయస్త్రీలు ప్రభావితం అయ్యే అవకాశంఉంది. కానీనారాయణరావులాంటివారిలో లోపలదాగున్న కోరికలు బయటకువస్తాయి. షీలాలాంటి పాశ్చాత్యభావాలు ఉన్నవారు కలిసినప్పుడు నిగ్రహాన్ని పాటించలేరు. కిన్నెర వుంపుడుగత్తెగా నారాయణరావుకు ఉండటంవల్ల అతని భార్య లక్ష్మీ మరణానికి కారణం అవుతుంది. బెజవాడసత్యవతివల్ల సమాజంలోని పురుషులను రోగాల బారినపడేట్టుచేస్తారు. రజనీవంటి వేశ్యలు అమాయకులైన ఆడపిల్లలు వేశ్యగృహాలకు అమ్మివేస్తుంటారు. బేబివంటి వేశ్యలవలన ధనంతోపాటు మగవారు తమ ప్రాణాలను కోల్పోవాల్సివస్తుంది. మంగమ్మవంటి వ్యభిచారులవల్ల సమాజం అస్తవ్యస్తమై సంఘం విచ్ఛిన్నానికి దారితీస్తుంది.

అదే రాధ,పారిజాతం,తిలకం,పారిజాతం(శ్రావణితల్లి)వంటి వారివల్ల సంఘం చక్కగా అభివృద్ధిలోకి వస్తుంది.

అందుకే రచయిత సి. యన్.రావుగారు తమ నవలల్లో అలాంటి వ్యక్తులు తారసపడినప్పుడు స్త్రీ,పురుషులిద్దరికీ జాగ్రత్త వహించండి,నిగ్రహంపాటించండి,సమయస్ఫూర్తిని అలవరుచుకుని ఎవరి బారినపడకుండా,కష్టాలకుక్రుంగిపోకుండా, పేదరికానికి భయపడవద్దని కృషితోనాస్తిదుర్భిక్షమ్ అనేవిధంగా శ్రమచేస్తే అభివృద్ధిలోకి వస్తారని,అలాంటి వ్యక్తులవిషయంలో అజాగ్రత్తవద్దని అవసరమైతే పోలీసుల రక్షణనుపొంది తమనుతామురక్షించుకోవాలని,ధైర్యంగా నిలబడిమార్గదర్శకులై చైతన్యాన్ని కల్గించాలని సి. యస్.రావుగారు తెలియపరిచారు.

సాంఘికదురాచారమైన దేవదాసీ,మేజువాణీ,భోగంమేళాలను,వేశ్యవృత్తులను రాధ, పారిజాతం,తిలకం,పారిజాతం(శ్రావణితల్లి)వంటి వారిత్యాగాలవల్ల ఒకనాటి దురవ్యవస్థలను, వారితోనే ఆ వ్యవస్థలకు మంగళం పాడించి సమాజం నుండి వాటిని పూర్తిగానిర్మూలించే అవకాశాలువారే కల్పించి సమాజంచైతన్యం పొందడానికి మార్గాలను చూపించటమేకాక వేశ్యల అభ్యుదయాన్నిపొందేటట్టు,సంస్కరణకు మార్గాలనుచూపించిన రచయిత సి. యస్.రావుగారు.

### 3.3.3.దళితుల చైతన్యం:-

దళితులు అంటే సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా దోపిడికి,పీడనకు గురి అవుతున్నారు.వీరు కులం పేరిట వివక్షకు గురిఅవుతూనే ఉన్నారు.కాలక్రమంగా దళితుల సామాజికజీవితంలో ఎన్నోమార్పులువస్తున్నాయి.ఎందరో దళిత మేధావులు ఎన్నో పోరాటాలను చేస్తూ,వాటిని ముందుకు నడిపించుకుని అద్భుతమైన చైతన్యాన్ని రగిలించారు.దళితులు విద్య నేర్చుకోవటం ఎక్కువ కావడంతో చైతన్యస్థాయి పెరుగుతూ వచ్చింది.

దళితులు ఆత్మగౌరవంకోసం అస్తిత్వంకోసం ప్రతిఘటనకు సిద్ధమయ్యారు.అందులో భాగంగా గేయాలు,పాటలు, కూడా విస్తృతంగా వెలుగులోకి వచ్చాయి.అలా తెలుగు సాహిత్యంలో ఒక ఉద్యమంగా దళితసాహిత్యోద్యమంవెలువడింది.అన్ని ప్రక్రియల్లోనూ,దళితుల సమస్యలను చిత్రస్తూ వారిని చైతన్యవంతులను చేస్తున్నారు రచయితలు.ఆ విధంగానే సి.యస్.రావుగారు కూడా తనరచనాసాహిత్యంలో దళితసమస్యలని చిత్రించి,వాటిని పరిష్కారమార్గాలను చూపిస్తూ దళితుల చైతన్యాన్ని కాంక్షించారు.

దళితసమస్య పరిష్కారానికి బుద్ధుడు చాలడు,అంబేద్కర్ చాలడు,కారల్‌మార్క్స్ కావాలి అంటారు ముప్పాళ్ళరంగనాయకమ్మగారు.ఆమె ఇదే పేరుతో ఒక గ్రంథాన్ని కూడా రచించారు.

దళితులు ప్రధానంగా వ్యవసాయకూలీలు,దళితులకు మొదట బ్రిటీష్ ప్రభుత్వం భూములు ఇచ్చింది.ఆతర్వాత స్వతంత్ర భారతదేశం ప్రభుత్వం కూడా భూములు ఇచ్చే విధానాన్ని కొనసాగించింది.తర్వాతి కాలంలో ఎక్కువ శాతం భూమి అగ్రకులాలకు అన్యాక్రాంతమైంది. అలా సన్నకారు రైతులుగా ఉన్న దళితులు క్రమేపి వ్యవసాయకూలీలుగా,చర్మకార వృత్తికారులుగా,పాలేరులుగా,దగ్గరి పట్టణాలకు వలసలుపోయి రోజువారీ కూలీలుగా కొనసాగుతున్నారు.ప్రభుత్వాలు దళితులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల యువతరం చదువుకుని వారికాళ్ళపైవాళ్ళు నిలబడుతున్నారు.ఇంకా గ్రామీణ ప్రాంతాలలో కూలీలుగా,పాలేర్లుగానే నిరక్షరాస్యులై కొందరు దళితులు తమ జీవితాలను కొనసాగిస్తున్నారు.అలాంటి వారిని ఏ విధంగా చైతన్యులను చేసారో పరిశీలిద్దాం.

కమలమ్మ కమతం నవలలో గ్రామాలలోని దళితుల ప్రజాజీవనాన్ని తెలుపుతుంది. దళితవర్గానికి చెందిన పాలేరైన రాముడు,అతని భార్య రత్నం,దళితగూడెం పెద్ద నారయ్య, గంగయ్య అనే వ్యక్తుల ఆధారంగా వారి చైతన్యాన్ని రచయిత తెలియజేసారు.

చిన్నేటి నది ఒడ్డున ఉన్న రామన్నపాలెం గ్రామం మధ్యలో రామాలయం దాని ఎదురుగా రాజవీధికి ఆనుకుని వరుసగా ఎనిమిదిచిన్నవీధులు,తూర్పునపెద్దచెరువు,పడమటచిన్నయేరు.

ఏటికి అవతలగూడెం,పేటా అది ఆ గ్రామం రూపం.ఊరికి దూరంగా ఏరుకు అవతలగూడెంలో పూరింట్లో బ్రతికేవారు దళితులు,హరిజనులు.దళితులు గ్రామాలలోకి రావాలంటే ఏరును ఈదుకొని,దాటుకునిరావాలి.ఊరిలో అగ్రకులాలవారి ఇళ్ళల్లో,పొలాల్లో,పాలేర్లుగా, వ్యవసాయకూలీలుగా,పనిమనుషులుగా బతుకుతుంటారు.దళితస్త్రీలు సైతం ఏరును ఈదుకొని దాటిరావాల్సిందే.అగ్రకులాలవారు,యజమానులు,భూస్వాముల దగ్గర పనిచేసే పాలేర్లకు ఉగాది పండుగ షరతుగా ఉంటుంది.ఆ రైతాంగానికీ,రైతాంగం దగ్గర ఏడాదికి పనిచేసే పాలేర్లకూ పండుగ రోజు రైతులు ఆ పండుగను సంవత్సరాంఅనీ,రైతుకూలీజనం,పాలేర్లు కొత్తమాసం అంటారు.ఆరోజునే కొత్తగా పాలేర్లు రైతుల దగ్గర చేరుతుంటారు.ఉగాది పండుగరోజు రామాలయంలో పూజారి పంచాంగ శ్రవణంచేస్తుంటాడు.దానిని వినడానికి కొందరు హరిజనులు, పంచాయితీ బోర్డు హరిజన మెంబర్ గంగయ్య వస్తాడు.అలా వచ్చిన వారందరిలో గంగయ్య ఈ సంవత్సరం తనకు ఎలాగుందో అని పూజారిని అడగ్గా,ఆ ప్రక్కన కూర్చున్న ప్రెసిడెంటు అందుకొని నీకేం రా..మనం రిజర్వు సీటు,ఒత్తే ఎమ్మేల్యే టికెట్టు కూడా రావచ్చు నీకు అంటాడు.అప్పుడు దూరంగా చింతచెట్టుకింద కూర్చున్న హరిజనులిద్దరు మనందరిలో గంగయ్య పంచాయితీబోర్డుమెంబర్.కాస్తంత పెద్దోడయ్యేడు గాబట్టి ఇంకా ఎంతెదిగిపోతానో అని అడిగాడని,మనమేం ఎదగంలేంద్రా,మన చేతిలో ఈ కొడవలీ,కర్రాతప్పదు.పంటలు బాగుంటాయన్నాడు.వరసాలు కురుత్తాయన్నాడు.సాల్లేండి పోదాంపదండి అంటూ అక్కడి నుండి వెళ్ళిపోతారు.గూడెంలోని హరిజనులందరిలోకెల్లా గంగయ్య పెద్దవాడై వృద్ధిలోకి వచ్చాడని, మనం కూడా ఎదగాలనే,కసి వారి మాటల్లో కన్పిస్తుంది.కాబట్టి గంగయ్య జీవితం హరిజనులకు మార్గదర్శకం.

రాముడు పాలేరుగా కమలమ్మ దగ్గర ఉంటాడు.కొత్తమాసం రోజు ఏరువాక సాగడానికి వెళ్ళేటప్పుడు యజమాని గ్లాస్కోమల్లుపంచీ,సిల్కుజబ్బా బట్టలు పెడుతుంది.ఎనిమిదేళ్ళకే రెండు బస్తాలగింజలజీతానికి,పశువులకాపరిగా,పాలేరుగా ఆ ఇంటిలో చేరతాడు.రాముడు చిన్నప్పుడు తల్లి చనిపోతే వాడి తండ్రి మరొకపెళ్ళిచేసుకోవడంతో పుత్రమ్మ తన మనమణ్ణి తనదగ్గరకు తీసుకువచ్చిపెంచి పెద్దచేసింది.నిజానికి రాముడికి ఊహ తెలిసేసరికి ఆ ఇంటిలోనే పెరిగాడు.ఆ ముసలిదానికి రాముడు,రాముడికి ఆముసల్దీనే.నాలుగురోజులకు ఒకసారి గూడెంలోని ఇంటికి వెళ్తుంటాడు.వాడురాగానే గుడిసెలో ఉట్టిమీదకుండలోని పేలాలు,బెల్లంతీసితినమని పెడుతుంది. వాడికి ఆకలి లేకపోయినా అమ్మమ్మ తృప్తికోసం తింటాడు.పుత్రమ్మ చనిపోబోయే ముందు తనఅక్క మనుమరాలు,రత్నంతో రాముడికి పెళ్ళిచేస్తుంది.ఆ దంపతులిద్దరూ పొలమే ఇల్లుగా,

ఇల్లే పొలంగా ఎంతో అన్యోన్యంగా బతుకుతుంటారు.పాలు,నీళ్ళలా కలిసిపోతారు.ఆ ఊరి అధికారులు కమలమ్మను ఆమె కమతాన్ని వశంచేసుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తూ రాముడిని తమ వైపుకు తిప్పుకోవడానికి ప్రయత్నించి విఫలం అవుతారు.

కమలమ్మ చవకబారుసాహిత్యం చదవడంతో కోరికలు ఆరంభమై రాముడిని లొంగదీసుకోవాలని మాటలతో,చూపులతో,రెండుఅర్థాలువచ్చేలా మాట్లాడం,వీలైనప్పుడు రాముడిని తాకడానికి ప్రయత్నించేది.కాని రాముడి అచంచలమైన నిగ్రహానికి నిజాయితీ ముందు ఆమె ఓడిపోతుంది.ఒకరోజు రాత్రికి ఇంటికి వెళ్తానని,రత్నానికి పురుడొచ్చేలా ఉందని,ఒంటరిగా ఉంటుందని అనడంతో కమలమ్మ కోపంతో గొడ్లపాకలో కొత్త గేదే ఈతకు వచ్చేలా ఉంది.అది నేడో,రేపోఈనేస్తుందని రాత్రికి అక్కడే ఉండమని ఆజ్ఞాపిస్తూ,నీ పెళ్ళామే నీకు ముఖ్యం నువ్వెళ్ళక పోతేదానికి పురుడు జరగదా?గూడెంలో నీఇల్లూ తప్ప మరొక ఇల్లు లేదు,జనం కూడా లేదా?అని కోప్పడంతో అక్కడే ఉండిపోతాడు.రాముడు ఆరాత్రి గేదెదగ్గరే ఉన్నా మనస్సు అంతా రత్తిదగ్గరే వుండిపోతుంది.తెల్లవారుజామున గేదేఈనగా,దూడకు గోళ్ళుగిల్లి,దించిన వద్దు తినిపించి, జున్నుపాలు పితికి ఇంట్లోఇచ్చి గూడానికి వెళ్ళిపోతాడు.ఆరాత్రే రత్నానికి నొప్పులు వచ్చాయని, ప్రసవం కష్టం అయిందని,తన కోసం మనిషి వచ్చాడని,పట్నంవెళ్ళాడని యజమానికమలమ్మ చెప్పిందని,తానువచ్చిఉంటే తన భార్యకు వైద్యం అందేదని,కనీసం చివరిచూపు అయినా దక్కేదని తెలుసుకున్న రాముడి కళ్ళల్లో కన్నీళ్ళు లేవు నిప్పురవ్వలు చెలరేగుతుంటాయి.ఏరుదాటి మకాంలోకి వచ్చి కత్తిని బిగించి,పిడికిట్లోకి తీసుకుని యజమాని ముందుకు వస్తాడు.నేను రాత్రిపట్నం ఎళ్ళేనా?లోగిట్లోలోనూ,నీ గేది కోసం పెళ్ళం,పేనం బలిగొంటావా?గేదెపోతే మళ్ళీ సంతలోకొనుకుంటాను.నేనుపోతే నాలాంటి పాలేరుని నీదగ్గరున్న డబ్బుతో కొనుక్కుంటావు.కాని నారత్తిని మళ్ళీ నేను తెచ్చుకోగలనా?నా దగ్గర డబ్బులేదు.నీ దగ్గర డబ్బుతో రత్తిని తెచ్చి నాకు ఇవ్వగలవా?నీకళ్ళు డబ్బుతో పొరలు కమ్మేశాయి.వాటిని ఎలా తెరిపించాలో నాకు తెలుసుకుని చేతిలోని కత్తిని ఎగరేసి పట్టుకుని మకాం దగ్గరికి వెళ్ళిపోతాడు.చుట్టూ తను పెంచిన చెరుకు తోట,అరటితోటను కసిగా నరుకుతూ ఉంటాడు.చీకటి పడిన తర్వాత కమ్మలమ్మ ఇంటిలోని ఇనపెట్టను చూస్తాడు.వాడిని ఎవరూ అడ్డుకోలేరు.చివరికి చీకట్లో కలిసిపోతాడు.ఆనాటి నుండి రాముడు మకాం దగ్గరకానీ,గూడెంలోకానీ,లోగిట్లోకానీ,ఎవరికీ కనిపించలేదు.

తనను పెంచిపెద్ద చేసిన లోగిలిలోనే బతుకుతూ వారి అభివృద్ధికి కారకుడైన,తన సర్వశక్తులుఒడ్డుతూ,తనసర్వస్వాన్ని కోల్పోయిన రాముడిలో తన భార్య మరణంతో చైతన్యవంతుడు అవుతాడు.ఎవరికోసమైతే తన కండలు కరిగించి శ్రమపడ్డారో వారే తనకు

తిరిగి తీసుకురాలేని ద్రోహాన్ని తలపెట్టడంతో వారి దౌర్జన్యాలను తెలుసుకుని వారిమీద దాడి చేయకుండా వారి అహంకారానికి కారణమైన ధనాన్ని తీసుకుని,వారి పంటలను నాశనంచేసి ఊరువిడిచివెళ్ళిపోయిన వ్యక్తిగా రాముడు కన్పిస్తాడు.అందుకే పేదవారైన దళితులు, ధనవంతులైన అగ్రకులాలవారి ధనదాహానికి,స్వార్థానికి బలైపోతారని జాగురుకులై ఉండమని చెప్తూ,అవసరమైతే పరశురాముడిలా ఎదురతిరిగాలని తెలియపరుస్తూ రాముడుద్వారా దళితులకు చైతన్యాన్ని కల్గిస్తున్నాడు.

రత్నమ్మ భర్త రాముడు.పెళైన తర్వాత భార్యభర్తలిద్దరూ కమలమ్మ దగ్గరే పనిచేసుకునే వారు.రాత్రివేళ తన భర్త ఇంటికి రాకపోయినా తనే ఏరుదాటి అతని దగ్గరికి వెళ్తుంది.పొలమే ఇల్లు,ఇల్లే పొలంగా అన్యోన్యంగా జీవిస్తున్న దంపతులు.కమలమ్మకు,రాముడికీ అక్రమసంబంధం ఉన్న విషయాన్ని చాకలి ప్రచారం చేస్తుంది.అది ఆ నోటా ఈ నోటాపడి రత్నం చెవినబడడంతో భర్తను నిలదీస్తుంది.రాముడు దేవునిమీద ఒట్టువేసితనకూ ఆమెకు ఎలాంటి సంబంధంలేదని రత్నంతోచెప్పి,నమ్మకాన్ని కల్గిస్తాడు.భర్తమీద హత్యానేరం మోపినప్పుడు,యజమాని చేలో ధాన్యం కుప్ప తగలబడిపోయినప్పుడూ భర్తకు అండగా నిలబడుతుంది.నెలలు నిండి ప్రసవించేటప్పుడు కూడా తన భర్త రాముడు వచ్చాడా?అని చివరివరకు అడుగుతూనే ఉంటుంది.

ఒకనాటితరంలో పాలేరులైన దళితపురుషులకు,రత్నమ్మవంటి స్త్రీలు ధైర్యవంతులై భర్తలకు అండదండలుగా నిలబడ్డారు.ఎంతటిదూరం అయినా,రాత్రి సమయంలోనైనా ఒంటరిగానే ఏరుదాటి పొలంలోఉన్నరాముడు దగ్గరకు చేరుతుంది.అతనికి ఎప్పుడు తోడునీడగా వెన్నంటి ఉండే దళిత మహిళగా రత్నమ్మ ఇతర దళిత స్త్రీలకు ధైర్యాన్ని కల్గించి ఆదర్శవంతంగా నిలుస్తుంది.

పుత్రమ్మ కూతురు కొడుకు రాముడు.అతను పుట్టిన కొద్దిరోజులకే తల్లి చనిపోవడంతో తనదగ్గరకు మనమణ్ని తీసుకునివచ్చి పెంచి పెద్దచేస్తుంది.తను పనిచేసే ఇంటిలో పశువుల కాపరిగా,పాలేరుగారాముడినిచేర్పిస్తుంది.నాలుగురోజులకు ఒకసారి ఇంటికి వచ్చిన మనమడితో ప్రేమగా పలకరిస్తూ,దగ్గర ఉండి భోజనంపెడుతుంది.ఎప్పుడూ మనవడికి ఎన్నో జాగ్రత్తలు చెపుతూంటుంది.రోజూఇంటికి రమ్మని,పొలంలో పడుకోవద్దని చెప్తుంది.తన చివరి సమయంలో రత్నంతో రాముడికి పెళ్ళిచేసి ఒక ఇంటివాడిని చేస్తుంది.

అలా అమ్మమ్మగా,ఒకరకంగా సొంత తల్లిగా ప్రేమను పంచుతూ మనమడిని పెంచి పెద్దచేసి,ఒక ఇంటివాడిని చేసిన పుత్రమ్మ జీవితం దళిత మహిళలకు మార్గదర్శకం.

నారయ్యఅనే వ్యక్తి దళితగూడెంలో ఎనభైఏళ్ళవృద్ధుడిగా,దళితులపెద్దగాఉంటాడు. పాలేరుల బతుకు చిత్రణను దానివల్ల వారు ఏం కోల్పోతారో తెలియజేసే అనుభవశాలిగా కన్పిస్తాడు.

దళితగూడెంలో రాత్రికి రత్నం ప్రసవ బాధను తెలుసుకుని రాముడి దగ్గరికి మనిషిని పంపించామని,అక్కడ నువ్వులేవని మీఅమ్మగారు సెప్పిందని,నువ్వుంటే కనీసం మంచానికి సవారీకట్టి ఊళ్ళోకి వైద్యంచేయించడానికి తీసుకోళ్ళేవారం.నీకుచివరచూపు అయినా దక్కేదని, మనబతుకులే అంతరా కన్నబిడ్డల్ని కట్టుకున్న పెళ్ళాల్నిచూసుకునే అదృష్టం మనకు లేదురా...ఏ కమతంపెట్టెడు మెతుకులు పెడతుందో ఆ కమతానికి మనకు పుట్టిన సంతతీ కూడా బలైపోవడానికి పుట్టిన జాతిరా మనం అంటూ రాముడికి,మిగిలిన హరిజనులకు తన అనుభవాన్ని జీవితసారాన్ని తెలుపుతాడు.

అలా దళితపెద్ద నారయ్య పాలేరుల జీవితాలచిత్రణతోపాటుదళితులకు,జరిగే అన్యాయాలను,అవమానాలను రాముడికి,ఇతర దళిత యువకులకు,పాలేర్లలకు మాటలద్వారా తెలియపరుస్తూ దళితులలో చైతన్యాన్ని కల్గిస్తున్నాడు.

దళిత స్త్రీలుగా పుత్రమ్మ,రత్నం,పాలేర్లు అయిన మగవారైన రాముడు,నారయ్య, గంగయ్యల దళితచైతన్యం స్పష్టంగా కన్పిస్తుంది.

తనకుటుంబాన్ని నాశనంచేసి భార్య మరణానికి కారణమైన యజమానిపై తిరుగుబాటు చేసిన వ్యక్తిగా రాముడు,భర్తకు కష్టసుఖాలలో తోడుగా నిలిచిన భార్యగా రత్నం,మనమడిని ఒక ఇంటివాడిని చేసిన మహిళగా పుత్రమ్మ,తమ రక్షణకు ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్‌ను ఉపయోగించుకుని దానిద్వారా పంచాయితీలో మెంబర్ స్థానాన్ని సాధించిన వ్యక్తిగా గంగయ్య, దళితుల సమగ్ర జీవితాన్నేగాక పాలేరుల జీవితక్రమాన్ని విడమరచి చెప్పిన నారయ్యవంటి వ్యక్తుల అనుభవపాఠాలు ప్రభోదాత్మకాలు.

పైన పేర్కొన్న దళితుల సమస్యల ఒక్కొక్కరివి ఒక్కొక్క విధంగా ఉన్నాయి.వాటిని పరిష్కరించుకుంటూ పాలేరులబతుకుల నుండి విముక్తినిపొందుతూ,రాజకీయంగా ఎదుగుతూ, దళితస్త్రీలు ధైర్యంగాఉంటూ సమాజంలో ఉన్న దళితప్రజల సమస్యలకు పరిష్కారాలను చూపెట్టూతూ తమ నవలలో పాత్రల ద్వారా దళితుల చైతన్యాన్ని కల్గించడమేగాక కాంక్షించిన రచయిత సి.యస్.రావుగారు అభినందనీయుడు.

## 3.3.4.నైతిక చైతన్యం:-

స్వాతంత్ర్యానికి ముందుకాలంలో సంఘసంస్కరణోద్యమం,జాతీయోద్యమం భారతదేశ వ్యాప్తంగా అల్లుకున్న కాలంలో సామాజిక చైతన్యం ఆ ఉద్యమాన్ని అంటిపెట్టుకున్నది ముఖ్యంగా నైతికచైతన్యం,రాజకీయ చైతన్యాలు.నైతిక చైతన్యంలో భాగంగానే ఆర్థిక సంబంధితమైన అంశాలు కలగలపి ఉంటాయి.

సమాజానికి కొన్ని కట్టుబాట్లు నియమాలతో నడిపించేది నైతిక చైతన్యం.సమాజ పరిణామ క్రమంలో నైతిక విలువలు కూడా మారుతూనే ఉంటాయి.ఆదిమకాలంలో అంతా గుంపు,గణము నైతికత ఉండేది.తెగ మొత్తం ఒకే రకమైన నియమనిష్టలు పాటిస్తుండగారాను,రానూ,వివాహ వ్యవస్థలో కుటుంబ జీవితం ఏర్పడడంతో సామాజిక సంబంధాలు మారాయి.కులవ్యవస్థ పటిష్టమై నైతికవిలువలు ఈ వ్యవస్థను అంటిపెట్టుకుని ఉన్నాయి.నైతికతలో విలువలు,నీతి, నియమాలు,ప్రవర్తన,మానవులు పుట్టిపెరిగిన తర్వాత పెట్టిన సంఘం విధివిధానాలు ఉంటాయి. సంఘంలోని ప్రతి వ్యక్తికి కొన్ని విలువలు ఉంటాయి.సమాజంలో ఏ చర్యలు నైతికంగా ఆపేక్షనీయమో,ఏవి శిరోధార్యమో,ఏవి ఆదర్శపూరితమైనవో ఆ చర్యలను విలువలు అంటాం.

ఒక సమాజం అనుసరించే విలువలు సువ్యవస్థితమై ఉంటూ వ్యక్తిగత సమూహాల విలువలు, సామాజికవిలువలతో అనుసంధానమై ఒక సమగ్రమైన కట్టుదిట్టమైన సామాజిక విలువల వ్యవస్థ రూపొందుతుంది.అలాంటి వ్యవస్థలోసామాజిక ప్రమాణాలు,ఆదర్శాలు, విశ్వాసాలు,ప్రవర్తనను విశ్లేషించడానికి ఉపయెగపడతాయి.

నీతి సంఘానికి సంబంధించినది.సంఘంలో వివిధ జీవనరీతులు,నీతిమార్గాలకు కట్టుబడి ఉంటాయి.సంఘం ఏర్పరచిన కట్టుబొట్లు వ్యక్తిలోని విశృంఖలత్వాన్ని అదుపులో పెడుతూ,అతనికి సంఘ భాధ్యతను గుర్తుచేస్తుంటాయి. వ్యవస్థనుబట్టి కాకుండా వ్యక్తిని బట్టి నైతికత మారుతుంటుంది.బ్రాహ్మణునికి ఒక నీతి,రాజుకు ఒక నీతి,శూద్రునికి ఒకనీతి,భూస్వామికి ఒక నీతి,రైతుకు ఒకనీతి,వ్యాపారికి ఒకనీతి,పురుషునికి ఒకనీతి,స్త్రీకి ఒకనీతి,కులానికిఒకనీతి, మతానికి ఒకనీతి,ప్రాంతానికి ఒకనీతిగా ఉన్న పరిస్థితులు జాతీయపోరాటం కాలం వరకు కొనసాగిన తర్వాత స్వాతంత్ర్యానంతరం గుణాత్మకమైన మార్పులకులోనైంది.

గ్రామవ్యవస్థలో కుటుంబం ఒక ఆదర్శంగా భావించబడింది.సంసార శకటానికి ప్రేమ, నైతికజీవనం రెండు ఇరుసులు.వాటిల్లో ఏది కొరవడినా శకటం కూలిపోక తప్పదు.గ్రామ వ్యవస్థకు ఆత్మ వంటి కుటుంబం కూడా పగుళ్ళు వారింది.కుటుంబ గమనం కుంటుపడడానికి కొత్తగా ప్రవేశించిన ఆర్థిక విలువలు ఒక ముఖ్యకారణం కాగా అప్పటికే సంఘంలో శవాలై

కుళ్ళిపడి ఉన్న నైతికవిలువలు కూడా ప్రధాన దోహదకారులైనాయి.కుటుంబ వ్యవస్థను గాఢంగా ప్రభావితం చేసిన వ్యభిచారం.కూడా సమాజంలో నైతిక పతనానికి మతాలు కూడా ఏదో ఒక పేరుతో హేతువులైనాయి.కుటుంబ వ్యవస్థను గాఢంగా ప్రభావితం చేసిన వ్యభిచారం కూడా సమాజంలో నైతిక పతనాన్ని కారణమౌతుంది.

మన సమాజంలో నీతి పాటించడంలో వ్యత్యాసాలున్నా జాతి అంతా ఒకటి.అందరికీ శత్రువు సామ్రాజ్యవాదం అనే భావన జనంలో వ్యాపించింది.జనాన్ని కదిలించిన మొదటి వుద్యమం జాతీయోద్యమం రైతులు, వెనుకబడిన తరగతులవారు,దళితులు, స్త్రీలుమొదలైన వారంతా ఈ ఉద్యమంలో పాల్గొనడంతో వీరిని వెలివేసే పాత నీతులు మారసాగాయి.నూతన చైతన్యం వికసించటం ఆరంభమయింది.

స్వాతంత్ర్యానంతరం జాతీయోద్యమ కాలంనాటి చైతన్యం గట్టిగా నిలబడలేదు. ముఖ్యంగా సామాజికసమస్యల పట్ల చైతన్యం వెనకడుగు వేసింది.జాతీయ ఆర్థిక విధానం ఫలితంగా విద్యావ్యాప్తి ఫలితంగా మధ్యతరగతి జనం పెరిగారు.వారి సమస్యలు ముఖ్యంగా నవలా ప్రక్రియ.ఈప్రక్రియ మధ్యతరగతి ప్రజల భావాల అభివ్యక్తికి మాధ్యమంగా రూపం సంతరించుకుంది.వీరి నైతిక,అనైతిక చర్యల ప్రతిబింబం స్వాతంత్ర్యోంతర నవలలో బాగా కనిపిస్తుంది.కట్నం వంటి సామాజిక దురాచారాన్ని వ్యతిరేకించే ధైర్యంలేని సంప్రదాయవాద మధ్యతరగతి మనస్తత్వం నవలలో ప్రతిబింబించింది. మరోవైపు సంప్రదాయ శాసితమైన మన సమాజానికి ప్రేమపెళ్ళిళ్ళు నవలల్లో సంప్రదాయమైనాయి.

వాస్తవపరిస్థితి భిన్నంగా ఉన్నప్పటికి భిన్నకులాల ప్రేమికుల మధ్య ప్రేమ,పెళ్ళి ఒకప్పుడు అనైతికం.ఈనాడు నైతికమే కాదు.ఆదర్శం కూడా.ఈ నైతిక చైతన్యాన్ని కల్గించటంలో సామాజిక పరిస్థితితోపాటు నవలా సాహిత్యానికి కూడా పాత్ర ఉంది.ధనస్వామ్య సంస్కృతిలో నైతికవిలువలు ఏవిధంగా దెబ్బతింటున్నదీ కూడ నేటి నవలలు చిత్రిస్తున్నాయి.

సామాజికవికాసంలో నైతికచైతన్యం పాత్ర ఎంతో ఉంది.వికసిత సామ్యవాద సమాజంలో నైతికతఉన్నతస్థాయిలోఉంటుంది.స్వారజనీనమైన,సార్వకాలికమైన నైతికవిలువలకుసాపేక్షికమైన స్థానికమైన నైతిక విలువలకూ మధ్య సంతులనం సాధ్యమని సోషలిస్టు సమాజ వ్యవస్థ నిరూపించింది.వర్గసమాజంలో వర్గనైతికతను గురించి మార్క్సువాదం చర్చిస్తుంది.పీడితుని నైతికతకూ,పీడకుని నైతికతకూ వారి మధ్య నలిగే మధ్యతరగతి నైతికతకూ తేడా ఉంటుంది. సాహిత్యానికి నైతిక విలువల ఘర్షణ ఆసక్తికరమైన విషయం.కాబట్టి నవలలో కళాత్మకంగా ఈ విలువల ఘర్షణ,విలువలరాహిత్యాస్థితి,నూతన నైతికవిలువల ఆవిర్భావంచిత్రితమవుతాయి.

ఒకనాటి సమాజంలో ఆదర్శ నీతి ఉండేది కాదు. ఉన్న నీతి నియమాలు అనుల్లంఘ నీయంగాఉండేది. వాటిని అతిక్రమించిన వారిని చాలా తీవ్రంగా దండించటమో,చంపెయ్యటమో, సంఘంలో నుంచి వెళ్ళగొట్టటమోజరిగేది. నీతినియమాలను సంఘంలోప్రతివాడుపాటించేవాడు. ఎందుచేతనంటే మిగిలిన సంఘమంతా ఆ నీతినియమాలను బలపరిచేది. ఎవడైనా ఒక నియమాన్ని ఉల్లంఘించినట్లయితే వాడికి శిక్షఇవ్వటం గురించి రెండుఅభిప్రాయాలుండేవికావు.

మన ఆదర్శ నైతిక సిద్ధాంతాలతో పోల్చి చూస్తే ఒకప్పటి నీతి నియమాలు చాలా అనాగరికంగా కనిపిస్తాయి. కాని వాటి వెనుక ఉండిన జీవిత విధానంలో మాత్రమే ఈ నీతి ఉండేది. ఆనాటి సంఘంలో నీతి నియమాలకు ప్రత్యక్ష ప్రయోజనం ఉండేది. వాటికి వారి జీవిత పథాలకు అవినాభావ సంబంధం ఉండేది. ఎవరైనా ఒక నియమాన్ని ఉల్లంఘిస్తే దాని దుష్ఫలితం సంఘంలో ఉన్న అందరికీ కలిగేది. ఆనాటి సంఘంలో వర్గ భేదాలు లేవు. అయితే అప్పట్లో కూడా జీవితం నిలకడగా ఉండలేదు. పరిస్థితులు మారడంతో ఒక్కొక్క నియమం క్రమంగా సంఘానికి ఉపయోగపడకపోవటమేగాక సంఘంలోని కొందరు వ్యక్తులు ఆ నియమాలను చాటుమాటుగా ఉల్లంఘించడంతో ఆ నియమాలు కాలక్రమంలో కలిసిపోయేవి.

సంఘంలో వర్గవ్యవస్థ ఏర్పడ్డాక నీతి నియమాలకి ప్రాముఖ్యం తగ్గటమేగాక,వాటి గురించి సంఘం యొక్క వైఖరిలో కూడా మార్పు కలిగింది. సాంఘిక వ్యవస్థ కొన్ని వర్గాలకు అనుకూలంగానూ,కొన్నివర్గాలకు ప్రతికూలంగానూ ఏర్పాటై ఆచారవ్యవహారాలూ,నీతి, నియమాలు,వాటిని అమలుజరిపే న్యాయమూ,చట్టమూ,పైవర్గాలకు అనుకూలంగా ఏర్పడేసరికి ప్రవర్తనగురించి సంఘంలోని ప్రజలలో విభేధాలు,ఏర్పడ్డాయి. పైవర్గంవాళ్ళు తమ లాభాల కోసం ఏర్పరచిన నీతి నియమాలను,కింది వర్గంవాళ్లు వ్యతిరేకించేవారు. వర్గరహిత సమాజంలో నీతి,నియమోల్లంఘన చేసినవాడు సంఘద్రోహి అనే విషయంపై రెండుఅభిప్రాయాలువుండేవి కావు. ఇప్పుడు నీతి,నియమాలను ఉల్లంఘించిన వాడు సంఘద్రోహికావచ్చు,విప్లవవాది కావచ్చు. ప్రవర్తన గురించి రెండు రకాల అభిప్రాయాలు ఉన్న సంఘంలో ఒక విచిత్ర పరివర్తన తీసుకురాసాగింది. మొదటిగా ప్రవర్తనను గురించి కేవలమూ విశ్వాసాలేకాక వైజ్ఞానిక దృష్టి కూడా పెరిగిరాసాగింది. సంఘంలో కొందరు బుద్ధిమంతులైనా వర్గ ప్రయోజనాలకు అతీతంగా పెరిగి ప్రవర్తనను గురించి తమ న్యాయ నిర్ణయాలు ఇవ్వటం జరిగింది. ఈ వైజ్ఞానిక దృష్టి వర్గ సమాజంలో ముసలం అని చెప్పవచ్చు. అది క్రమంగా పెరుగుతున్నది కానీ,తరగడం లేదు. ఎందుచేతనంటే కిందివర్గాల వాళ్ళు పై వర్గాల మీద విప్లవం చేయడానికి ప్రయత్నించినప్పుడల్లా పై వర్గంలోవాళ్ళు కొందరు సత్యంపేరిటనో,ధర్మంపేరిటనో,న్యాయంపేరిటనో,విజ్ఞానం పేరిటనో,

విప్లవానికి అనుకూలంగా పనిచేస్తూవచ్చారు ఈమార్పు వెంటనే మరో మార్పు కూడా వెంటనే జరిగింది. అదేమిటంటే మనుషుల దుష్ప్రవర్తన దండించే భారం సంఘం మీద నుంచి తొలిగిపోయి నీతి,నియమాలు ఏర్పాటుచేసే వర్గంమీదనేపడింది. చట్టశాసనాలూ, న్యాయస్థానాలు, పోలీస్‌సంరక్షణ సంస్థలు ఏర్పాటైనాయి. ఇవన్నీ మొత్తం మీద అధికారం చలాయించేవర్గాల ఉపకరణాలుగాపరిణమించడంవల్ల ఇతరవర్గాలకు వీటి మీద ఆదరగౌరవాలు ఉండేవికావు.

వర్గసంఘర్షణ పెరుగుతున్న కొద్ది దోపిడి ద్వారా అధికార బలం అమలు జరుపుతూ వచ్చినవర్గాలు ఆత్మరక్షణకు ఇతర సాధనాలను కూడా ఏర్పరచుకున్నారు. సంస్కారమూ, మతం,నాగరికత,కలలు,మొదలైనవాటిని దోపిడి సాధనాలుగా వినియోగపరచడానికి పై వర్గాలు చాలావరకు జయప్రదంగా కృషిచేసాయి. చివరకు విజ్ఞానాన్ని కూడా దోపిడి సాధనంగా వినియోగపరచడానికి వర్గాలు ప్రయత్నించాయి. నిజానికి మతంగాని,సంస్కారంగాని,తమంతట తాము సంఘంలో ఉండే వర్గ భేధాలను తొలగించి దోపిడి విధానాన్ని అంతమెందించలేవు. పైపెచ్చు ఇవి దోపిడీ సాధనాలుగా కూడా ఉపయోగపడతాయి. అందుకే విప్లవవాదులు వీటి మీద ఎక్కువగాఆధారపడరు. ఈ మతాలు,కలలు,సంస్కారమూ విప్లవానికి,అభ్యుదయానికి వుపయోగపడవని చెప్పడానికివీల్లేదు. దోపిడి విధానాన్ని క్రూలదోసే బీజాలు దోపిడి సాధనాలన్నింటి వెంటవుంటాయి. అవే ఈ మతాలలో,కలల్లోనూ ఉంటాయి. వాటి ఆయా సంస్కర్తలు,మేధావులు ఎప్పటికైనా గుర్తించడం జరుగుతుంది.

ఆధునిక మానవుడికి ప్రవర్తన గురించి ఆదర్శదృష్టి కల్పించినవి ఈమతాలే,ఈకళలే, ఈసంస్కారాలే. వాటిని పరిపూర్ణమైన విశ్వాసంతో ఆరాధించే వారికి ఎప్పటికైనా వాటి ఆరాధనలో వైఫల్యం గోచరించక తప్పదు. వర్గచైతన్యంతో కూడిన సాంఘిక ప్రవర్తనకు ఆదర్శ నీతి నియమాలు సరిపడవు. ఈ విషయం మధ్యతరగతి గుర్తించుతున్న కొద్దీ వర్గాలు నిర్మూలనం కావటానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. స్వాతంత్ర్యానంతరం భారతీయ సమాజంలో అన్నిరంగాల్లో చాలా మార్పులు వచ్చాయి. అనేక రకాల ఉద్యమాల చైతన్యం ఫలితంగా సంస్కరణోద్యమ నైతికచైతన్యం వెనుకబడిపోయింది. ప్రజాస్వామ్య యుగంలోపెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ ఎక్కువగా విజృంభించడంతో పరిశ్రమలు,నూతన వ్యవసాయపద్ధతులలో వుత్పత్తులు పెరగడంతో సామాన్యుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పు వస్తుంది. దానితో పేదల కొనుగోలు శక్తి తరిగిపోయి ఆర్థిక వ్యత్యాసాలు స్పష్టంగా పెరిగాయి.

జాతీయ ఆర్థిక విధానం పేదల్ని నిరుపేదలుగా,లక్షాధికారుల్ని,కోటీశ్వరులుగా ఎదిగేందుకు తోడ్పడింది. అలాంటి పరిస్థితులలో మధ్యతరగతి వ్యవస్థ ఒకటి ఆవిర్భవించింది.

చదువుకుని ఉద్యోగాలు చేస్తూ బ్రతికే జనం మధ్యతరగతిలో ఎక్కువ అవడంతో స్త్రీ పురుషుల మధ్య తారతమ్యాలు తగ్గటం ఆరంభించాయి. చదువుకున్న మహిళలుఉద్యోగినులుగాఉన్నారు. ఈ మధ్యతరగతి సమస్యలు క్రొత్తవి.ప్రత్యేకమైనవి తయారయ్యాయి. అవి ముఖ్యంగా ఆర్థికానికి సంబంధించినవే అయినా దానిని అంటిపెట్టుకుని నైతిక సామాజిక సమస్యలూప్రత్యేకమైనవి ఉంటాయి. వారి మనస్తత్వాలు,బలహీనతలు వేరుగా ఉంటాయి,క్రింది వర్గంపట్ల సానుభూతిలేని వీరికి ఎప్పుడూ పైవర్గంవారివైపే చూస్తూంటారు. వారిలాగా ఆర్థికంగా మధ్యతరగతివారు పైకి ఎదగాలనే దృష్టివలన అబద్ధపు విలువల్ని ఆశ్రయిస్తారు.

నవలల్లో స్వాతంత్ర్యానికి ముందు కొంత తర్వాత అధికంగా మధ్యతరగతి సమస్యలు వస్తువులయ్యాయి. నిరుద్యోగం, చాలీచాలనిఉద్యోగజీతాలు, తీరనిసమస్యలు, అవినీతి, లంచగొండితనం,స్త్రీల సమస్యలు,వరకట్నాల సమస్యలు,విడాకుల చట్టాలు,ప్రేమ వివాహాలు, కులాంతర,మతాంతర వివాహాలు,వ్యభిచార వ్యాపారం,శ్రమదోపిడికీ,సామాజిక పీడనకూ రకరకాలుగా క్రింది వర్గం అవుతుంది. సాంఘిక న్యాయం క్రింది వర్గంవాళ్ళకు కరువైంది. సంస్కరణోద్యమం ద్వారా ఈ సమస్యకు సంబంధించిన నైతికచైతన్యం సమాజంలో మేల్కొల్పటానికి ప్రయత్నం జరిగింది.

నైతికచైతన్యం కలిగించినంత మాత్రాన అది పరిష్కారం అయ్యే సమస్యకాదు. ఆర్థిక వ్యవస్థతో ముడిపడిఉన్నటువంటి విశ్లేషణ చైతన్యవంతులైన సామాజికదృక్పథం కలిగిన రచయితల రచనల్లో ఉంటుంది. సమస్యల్ని ఎదుర్కొని,పరిష్కరించుకొని చైతన్యాన్ని కలుగజేసే దానికి బదులు వాటి నుండి పారిపోయే మనస్తత్వాన్ని కొందరురచయితలు కలుగజేస్తున్నారు. కాని చక్కని సమాజంకోసం సామాజిక దృక్పథం,చైతన్యం కలిగి ఉన్న రచయిత సి.యస్.రావు గారు వారి నవలలనిండా నీతి,నియమాలు,సత్ప్రవర్తన,ఆదర్శం,విలువలు,నిజాయితీలు కలిగిన వ్యక్తులుకనిపిస్తున్నారు. ఆ వ్యక్తులు చక్కని నడవడికను కలిగి ఉండి,వారి కుటుంబాలనేగాక, సమాజానికి నైతికతనుపెంపొందిస్తున్నారు. వారు ఏవిధంగా నైతికచైతన్యాన్ని కల్గించారో చూద్దాం.

కమలమ్మ కమతం నవలలో నైతిక విలువలు కలిగిన వ్యక్తిగా రాముడు కన్పిస్తాడు.

రాముడు పాలేరుగా కమలమ్మ దగ్గర పనిచేస్తుంటాడు. చిన్నప్పటి నుండి ఆ ఇంటిలో మనిషిగా ఉన్ననూ ఎప్పుడూ తన హద్దును దాటి ప్రవర్తించలేదు. కమతాలలో ఎంతో పంటను పండించి,దాన్ని అమ్మి డబ్బులుతెచ్చి యజమానికి ఇవ్వటమేగాక చక్కగా పొలాలను,పంటలనే గాక,పశువుల పెంపకాన్ని చూసుకుంటాడు. కమలమ్మఆస్థిని వృద్ధిచేస్తున్న రాముడిని లోబరుచు కోవాలనిప్రెసిడెంటు,మునసబు,పూజారిలుప్రయత్నంచేస్తారు. కాని రాముడు వారికి లొంగకుండా నిజాయితీగానే ఉంటాడు. రాముడిలో నైతికత మూడు సంఘటనల ద్వారా రుజువుఅవుతుంది. అవి

1.ఏకాదశినాడు రామాలయానికి అరటిగెలఒకటి కావాలని పూజారి అడుగుతాడు.మీ అమ్మగారు ఏమన్నా  అంటారేమో?ఈ విషయం ఆవిడకి చెప్పాల్సిన పనిలేదని,ఇంత పండినస్తున్నావ్,ఇంత వ్యవసాయం చేస్తున్నావు నీవు సరేనంటే రెండేళ్ళు తిరిగేసరికి పది ఎకరాల భూమి,డాబాయిల్లుతో పెద్ద భూస్వామి అవుతావని,లారీలతో  చెరుకు షుగర్ ఫ్యాక్టరీ తొల్తున్నావని నీవు సరేనంటే రెండు లారీలు ప్రెసిడెంట్ చేలో వేసావంటే పదివేలు సంపాదిస్తావు,నీవు సై అంటే సిద్దమే అని మాటలతో తమవైపుకు తిప్పుకోవాలని పూజారి ప్రయత్నిస్తాడు.దానికి రాముడు నిప్పులా మండిపోతూ తమాయించుకుని పూజారిని చూస్తూ బాబు దేవుణ్ణి కొలవడానికొచ్చేవాళ్ళు పాపాలు చేయెచ్చు.రోజూ దేవుడి మనిషిగా చెలామణి అయ్యే మీలాంటి పెద్దోళ్లు నాలాంటి తెలీనోడికి     మంచి చెప్పాలగానీ,ఇలా చెడు బోధించకూడదు,ఆ దేవుడేవొచ్చి సెప్తే మాత్రం నా తల్లిని మోసం జేత్తానా?నన్ను నమ్మి ఈ సేరీ అంతా నాకప్పజెప్పింది.డబ్బుకోసం గడ్డి తినడం నా చేతకాదు అని ముఖం మీద కొట్టినట్టు చెప్తాడు.

2. రాముడికి కమలమ్మకు అక్రమ సంబంధాన్ని అంటగట్టి ప్రచారం చేస్తున్న చాకలి మంగమ్మను చాకిరేవు దగ్గర జుట్టు పట్టుకుని ఆ దవడా ఈ దవడా వాయిస్తాడు.ఈ మాట యింకెవరి దగ్గరైనా ఎత్తేవంటే ఉప్పు పాతర  ఏసేత్తాను జాగ్రత్త అనిరాముడు హెచ్చరిస్తాడు.

3.యజమానిగా ఉన్న కమలమ్మ చవకబారు పుస్తకాలు చదవటం వలన శారీరకమైన వాంఛలు,కోరికలు,చెలరేగుతాయి.ఒకరాత్రి తనగదిలో ఏదోబుసకొడుతుందనీ, భయపడుతున్నట్టు భావించి రాముడిని పిలుస్తుంది.అక్కడికి వచ్చిన రాముడిని గట్టిగా కౌగిలించుకుంటుంది.అతని చెయ్యిని తనచేతిలోకి తీసుకుని గట్టిగా నొక్కుతుంది.దానితో రాముడు ఆమె పట్టునుండి వదిలించుకుని మీమీద ఏదో దెయ్యం వాలినట్టుంది.పొద్దున్నే రచ్చరేకు తెత్తానుండండి అమ్మగారూ అంటాడు.

ఈ మూడు సంఘటనల ద్వారా రాముడు చక్కని నీతి నియమాలుగలవాడిగా కన్పిస్తాడు. రాముడిలో నైతికత ఎక్కువగా ఉంది.స్వార్థానికి లోనుకాకుండా నమ్మిన వారిని మోసం చేసే గుణం లేనివాడిగా అవకాశం కల్పించిననూ దానిని ఆసరాగా తీసుకుని అనుభవించకుండా చెప్పుడు మాటలు,నీతి తక్కువ మాటలు చెప్పిన పూజారికి,చాకలికి చక్కగా బుద్ధిచెప్పి నైతిక విలువలకు,ఆదర్శంగా నిలిచిన రాముడి చైతన్యం సమాజానికి మార్గదర్శకం.

రవళి అనే నవలలో రవళి అనే యువతి ఆధునికమైన జీవన విధానంతోపాటు నైతిక విలువలు పాటించే మహిళగా కన్పిస్తుంది.

హైద్రాబాద్‌లో డిగ్రీ చివరిసంవత్సరం చదువుతున్న రవళికి సాహిత్యం అంటే విపరీతమైన అభిమానం.పత్రికలలో వచ్చే నవలలు,కథలు అన్నింటినీ చదవటమేగాక స్పందనకు ఉత్తరాల ద్వారా రచయితకు తెలియజేస్తుంది.అలా రవి అనే యువ రచయియతకు అభిమానంగా మారుతుంది. ఒకసారి ఒక కాలేజి ఫంక్షన్‌కు వచ్చిన రవినికలుస్తుంది.ఆ రోజంతా అతనితోనే గడుపుతుంది. రాత్రికి కూడా అతని దగ్గరే ఉంటుంది.ఆ అభిమానాన్ని,అవకాశాన్ని, ఆసరాగా చేసుకుని రవళిని అనుభవించాలనుకుని తన చేతిలోకి ఆమె చేతిని తీసుకున్న రవితో నేను జీవితాంతం నీతో సహజీవనం చేస్తానని,మీ ఆలోచనల్లో రచనా వ్యాసంగంలో,ఇంటా బయటా కూడా మీనీడలా ఉండాలని,నీతో జీవితాంతం కలిసుండాలని కోరుతుంది.అందుకు నీవు సరేనంటే నేను సిద్దమేనని చెప్పిన రవళితో,రవి ఫ్రెండ్‌గా మీతో కలవడానికి,మనిద్దరం ఏకాంతంగా ఒకటి రెండ్రోజులు గడపడానికి సిద్దమే అంటాడు.అప్పుడు రవళి నీవు ఆశించిన దానికి నేను రెడీ కాదు.నేను మీ నుంచి ఆశించే దానికి ఔనంటే మాత్రం జీవితమంతా నేను మీదాన్నే అని స్పష్టం చేస్తుంది.

అభిమానాన్ని,ఆసరాగా చేసుకుని అనునభవించాలనుకున్న రవిలాంటి వ్యక్తులకు లొంగకుండా నీతిమాలిన పనిచేయకుండా తననుతాను రక్షించుకున్నయువతిగా రవళి మహిళా అభిమానులు నైతికవిలువలను మరచిపోవద్దు అనే సందేశాన్ని ఇస్తుంది.

ప్రేమమజిలీలు అనే నవలలో నారాయణరావు జీవిత పర్యంతం సమాజం ఆమోదించని పనులనుచేస్తూ,చీకటి బతుకు బతుకుతూ నైతికతను మరచిపోయి ప్రవర్తిస్తూ చివరకు భార్య మరణంతోతనప్రవర్తనలోమార్పుతెచ్చుకుని నైతికత కలిగిన వ్యక్తిగా మారతాడు.కొడుకు కూడా తనలాగే ఆడవారిని జీవితాలతో,మోసంచేస్తున్నాడని తెలుసుకుని తన కథను అతనికి చెప్పి అతడిలో మార్పును కల్గిస్తాడు.

నారాయణరావును యవ్వనంలో ప్రేమగా నమ్మి తమ సర్వస్వాన్ని అర్పించిన అభినేత్రి, యూనివర్సిటీలో ఇందిర,ఉద్యోగంలో షీలా వంటి మహిళలతో శారీరకసంబంధాలను పెట్టుకుంటాడు.అతనికి పెళ్ళి అయిందనే సంగతి తర్వాత వారందరికీ తెలుస్తుంది.

నారాయణరావును యవ్వనంలో ప్రేమగా నమ్మి తమ సర్వస్వాన్ని అర్పించిన అభినేత్రి, యూనివర్సిటిలో ఇందిర,ఉద్యోగంలో షీలా వంటి మహిళలతో శారీరక సంబంధాలను పెట్టుకుంటాడు.అతనికి పెళ్ళి అయిందనే సంగతి తర్వాత వారందరికీ తెలుస్తుంది.కాని తర్వాత జీవితంలో వారు ఎవరూ వివాహాలు చేసుకోకుండా సంఘసేవకురాలుగా అభినేత్రి, విద్యాదానమూర్తిగా ఇందిర,అనాథ స్త్రీ జనోద్దరణకు తన జీవితాన్ని అంకితం చేసిన షీలలు, సమాజం కోసమే తమ జీవితాలను అంకితం చేసారు.

భారతీయ సనాతనధర్మాన్ని అనుసరించి భర్తే సర్వస్వంగా భావించే మహిళలు మనస్ఫూర్తిగా నమ్మిన వ్యక్తితోనే శారీరకంగా,మానసికంగా దగ్గరౌతారు.కాని నమ్మినవ్యక్తిమోసం చేసాడని తెలుసుకుని,కొంతకాలం బాధపడిననూ వేరొకరిని వివాహం చేసుకోకుండా అతన్నే భర్తగామనసులోనే ధ్యానిస్తూ జీవితాంతంఒంటరిగానేజీవిస్తుంటారు.సంఘంలో ఎందరో మగవాళ్ల మధ్య తిరుగుతున్నా,వారి శీలాన్ని గురించి మాట్లాడగలిగి వేలెత్తి చూపగలిగేవారు వుండరు.

అలా ఆ ముగ్గురు మహిళలు అభినేత్రి,ఇందిర,షీలాలు చక్కని నీతి నియమాలను, విలువలను పాటిస్తూ,సంఘానికి జీవితాలను అంకితం చేసి ఆదర్శమూర్తులుగా ఉంటూ సమాజానికి నీతి బోధలుచేస్తూ,నైతిక చైతన్యాన్ని కల్గిస్తున్నారు.

శివగంగ నవలలో శివుడు,గంగలు ప్రేమించుకున్నారని తెలుసుకుని గంగ తండ్రి, బాబాయి మనుషుల చేత శివుడిని కొట్టించి గోదావరిలో పడేస్తారు.గంగకు వేరే వివాహం చేయాలని సంకల్పించి బంధువుల ఇంటిలో ఉంచి వివాహానికి ఏర్పాట్లు చేస్తుంటాడు.గోదావరిలో కొట్టుకుపోతున్న శివుణ్ని ఒక టూరిస్ట్ కాపాడతాడు.తర్వాత శివుడు వెళ్ళి గంగను కలుసుకుని రాత్రిపూట గోదావరిలో పడవ వేసుకుని పారిపోతారు.వారిని గంగ తండ్రి బాబాయిల మనుషులు వెంబడిస్తారు.వారికి దొరకకూడదని గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంటారు.ఆ విషయం తెలుసుకున్న గంగ నాయనమ్మ నాగమ్మ తన కొడుకుల దగ్గరికి వచ్చి నా మనమరాలకు తప్పుచెయ్యడం రాదు.ఏడడుగులు నడిస్తేనే పెళ్ళయినట్టుంటాడు.ఆ శివాతో అంతకంటే ఎక్కువ సంబంధమే ఆడే తన మొగుడనుకుంది.మనసారా కట్టుకున్నోడ్ని కాదని మరొకడకి కట్టబడితే సంసారిని వ్యభిచారిగా మార్చడమే.ఆ మాత్రం జ్ఞానం మీకు లేకపోయింది.ఒప్పే చేసిందని అంటుంది.గంగ మనసారా కట్టుకున్నోడ్ని కాదని వేరొకరితో పెళ్ళికి ఒప్పుకోలేదు.ప్రేమించిన వ్యక్తితోనో బతకాలని ఆశించి అతనితోనే కలిసి చావులోనే బతుకును కోరుకుంది.

చావైనా,బ్రతుకైనా జీవితాంతం ఒకే భర్త అనే మన ఆచారాన్ని అనుసరించి చావులోనే బతుకును చూపిన శివుడు గంగ అనే ప్రేమికులు చక్కని నైతికతను పాటించే వారిగా కన్పిస్తారు.

సమాగమం నవలలో భీమశంకరం నైతిక విలువలతోపాటు సమాజం సంస్కరణాభివృద్ధి కావాలని భావించిన లాయరు.వేసవి సెలవులకు తను పుట్టి పెరిగిన ద్రాక్షారామం రావటం, చిన్నప్పటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ సంగీత కచేరీలు,మేజువాణీ పాటలు వినాలని ఒక వేశ్య ఇంటికి వెళ్తాడు.ఆమెతో హాయిగా సరదాగామాట్లడతాడు,పాటలు వింటాడు.కొన్ని అతిథి సత్కారాలు పొందుతాడు.ఆమె నవ్వులను ఎంజాయ్ చేస్తాడు.ఆమె దగ్గర ఉన్న పసిబిడ్డకు

వేసవికాలం కాబట్టి గ్రేప్ వాటర్ పట్టించమని సలహా ఇస్తాడు.పోలీసులు రైడ్ చేసినప్పుడు వారి నుండి ఆమెను కాపాడతాడు.అతని మంచితనాన్ని చూసిన ఆవిడ తన బిడ్డను ఇచ్చివేస్తుంది.భీమశంకరం బిడ్డను తీసుకెళ్ళిపెంచి,పెద్ద చేయటమేగాక ఉన్నతవిద్యను చదివించటమేగాక ఒక సాంప్రదాయ కుంటుంబంలోకి కోడలిగా పంపిస్తాడు.

ఆ విధంగా భీమశంకరం ఒక వేశ్య దగ్గరికి శారీరకమైన వాంఛల కోసం వెళ్ళలేదు. మాసనికమైన ఆనందాన్ని,ఉల్లాసాన్ని పొందాడు.బిడ్డను తీసుకుని ఒక సంఘ సంస్కరణకు నాంది పలికాడు.వేశ్యలను ఆ వృత్తి నుండి తప్పించాలని,ఆ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని తెలపటమేగాక వేశ్యసంపర్కం కోరుకోకుండా చక్కని నీతి నియమాన్ని పాటించిన భీమశంకరం చక్కని నైతిక చైతన్యాన్ని కల్గించాడు.

అమ్మకావాలి నవలలో పద్మావతికి తన భర్త చనిపోయిన తర్వాత ఇద్దరు కొడుకుల చదువు బాధ్యతలను తీసుకుంటుంది.వారి చదువుల కోసం ఉన్న ఆస్తిని,ఇంటిని వస్తువులను అమ్మివేస్తుంది.ఇంకా డబ్బులుఅవసరం అయినప్పుడు తన భర్త బతికి ఉన్నప్పుడు చెల్లెమ్మా..! అంటూ బంధుత్వం కలుపుకుని ఒక కాంట్రాక్టర్ దగ్గరకు వెళ్తుంది.అతను నిన్ను చెల్లెమ్మా అనిన మాట నిజమే.అలా తొంభై మందిని తొంభై వరుసల్లో పిలుస్తాం.అంతమాత్రం చేత ఆ వరుసలే పర్మినెంటు అనుకుంటే ఎలాగ? పిల్లలకు సహాయం చేయననటంలేదు.నీ బిడ్డలిద్దరినీ మేనళ్ళుల్లు అనుకొని మాత్రం సహాయం చేయలేను.నా కొడుకులుగా భావించి చేస్తాను.వయసు పెరిగినా అందం తరగలేదు.అని ఆశగా ఆమె వైపు చూస్తాడు.దానికి పద్మావతి నా బిడ్డలకు తండ్రి ఉన్నాడు.మరొకడు తండ్రి కాలేడు.ఆయన ఉన్నప్పుడు నన్ను చెల్లెమ్మా అని పిలిచి,వారు కన్నుమూశాక నన్ను కొనచూసే నీలాంటివాడు నా బిడ్డలకి ఏమి కాలేడు.అని విసురుగా వెళ్ళిపోతుంది.అలా బిడ్డల అవసరాలను ఆసరాగా తీసుకుని తనను లోబరుచుకోవాలనుకున్న వ్యక్తులకు లొంగకుండా నీతిగానే బతికిన వ్యక్తిగా పద్మావతి కనిపిస్తుంది.డబ్బులు కోసం తన శరీరాన్ని మలినం చేసుకోకుండా నీచమైన వ్యక్తులకు దగ్గరవకుండా తన కష్టాన్నే నమ్ముకుని బిడ్డల చదువు కోసమే తన జీవితాన్ని ఫణంగా పెడుతుంది.

ఆ విధంగా నీతి తప్పకుండా కష్టాలకు లొంగకుండా ఆదర్శంగా నిలిచిన పద్మావతిలో చక్కని నైతికచైతన్యం కనిపిస్తుంది.

రాతిపువ్వు నవలలో మంజులరంగస్థలనటిగా పేరుప్రఖ్యాతలు సంపాదించుకుంటుంది. ఎంతోమంది నటుల మధ్య తిరుగాడుతూ ఉన్ననూ,ఎందరో ఎన్నో రకాలుగా ప్రలోభ పెట్టిననూ, సినిమాలలో హీరోయిన్ వేషాలు ఇప్పిస్తామని కొందరు చెప్పిననూ డబ్బులు ఆశ చూపించి

లొంగదీసుకోవాలని ఆశ పెట్టిననూ ఎన్నోఅవమానాలు పొందిననూ,చుట్టూ పులులు వంటి మగవారి మధ్య ఉన్ననూ అదరక,బెదరక,చలించకుండా వేటికి లొంగకుండా నీతిగా తన కష్టాన్నే నమ్ముకుని బ్రతికిన వ్యక్తిగా మంజుల కనిపిస్తుంది.

ఎందరో మగనటుల మధ్య ఉన్నా శీలవతిగా,నీతి తప్పని మనిషిగా మంజుల ఉంటూ నైతికతను కలిగి ఉండి,దానిని పెంపొందించుకుని నైతిక చైతన్యాన్ని సాధించారు.

హంసమంజీరాలు అనే నవలలో రాధ దేవదాసీగా వుంటుంది.తొలిసారి వేణుగోపాలస్వామి ముందు నాట్యప్రదర్శన చేస్తుంది.అప్పుడు కృష్ణమరాయడితో పరిచయం అవడమేగాక బాగా సన్నిహితమౌతుంది.అలా వారిద్దరూ ఒకరిని విడిచి మరొకరు వుండలేకపోతారు.అతనిముందు ఏకాంతంలో నృత్యప్రదర్శన చేస్తుంది.ఆ తర్వాత ఎప్పుడూ దేవుడిముందు గజ్జెకట్టి ఆడలేదు.కృష్ణమరాయడు తనతోనే ఉంటే గౌరవాభిమానాలు తగ్గుతాయని,వివాహానికి ఒప్పించడమేగాక తన దగ్గరకు రాకుండా వుండే ఏర్పాట్లుచేస్తుంది. ఎప్పుడు అతని కంటపడకుండా అతని కుటుంబఅభివృద్ధికి తోడ్పడుతుంది.చివరకు అతనిచేత తాళికట్టించుకుని చివరిశ్వాస విడుస్తుంది.

ఆ విధంగా రాధ ఎప్పుడు నైతికతను కోల్పోలేదు. దేవదాసీగా పుట్టినందుకు దేవుని ముందు ప్రదర్శననుఇచ్చింది.మనసుకు నచ్చిన వ్యక్తి ముందు నృత్య ప్రదర్శన చేసిన తర్వాత దేవుని ముందు ప్రదర్శన ఇవ్వలేదు.అతని గౌరవం కోసం తననే త్యాగం చేయటమేగాక మరొక పురుషుని పంచనకుచేరలేదు.చివరకు అతని ఒడిలోనే విడిచి నీతిని పెంపొందించటమే గాక రాధ నైతిక చైతన్యాన్ని కల్గించింది.

కాంచనకుటీరం నవలలో నైతికతలేని వ్యక్తులు ఎక్కువ మంది కన్పిస్తారు.జమిందారీ వ్యవస్థలోని చీకటికోణాలను తెలుపుతుంది.జమిందారులైన వ్యక్తుల అవసరాలకు,ఆడంబరాలకు, విలాసాలకు ఎందరో మహిళలుబలైపోవటమేగాక ఒంటరిగా జీవితాలను వెలదీస్తుంటారు. చివరకు ఆ కాంచనకుటీరాన్ని అనాధాశ్రమంగా మార్చిన క్రాంతిబాబు సంస్కరణ సంబంధమైన నైతికచైతన్యం కల్గిన వ్యక్తిగా కన్పిస్తాడు.

పైన నమ్మిన వారిని మోసంచేసే గుణంలేని వ్యక్తిగా రాముడు, అభిమానాన్ని ఆసరాగా చేసుకుని అనుభవించాలనుకున్న వ్యక్తికి బుద్ధి చెప్పిన యువతిగా రవళి, సమాజానికి అంకితమైన నీతిబోధలుచేస్తూ,ఆదర్శమూర్తులైన అభినేత్రి, షీలా, ఇందిరలు;మనసా వాచా మనసు ఇచ్చిన వ్యక్తితో కలిసి మరణించిన గంగ,సంస్కరణోద్యమం నైతిక చైతన్యంగల వ్యక్తిగా భీమశంకరం, బిడ్డల కోసం నీతి తప్పని వ్యక్తిగా పద్మావతి,కుటుంబం కోసం నీతి తప్పని నటిగా మంజుల;

దేవదాసి అయిననూ ఒక్కొరితోనే జీవితాన్నిచాలించి నైతికతను పెంచిన రాధ, నైతిక చైతన్యాన్ని కల్గించిన క్రాంతిబాబు,వంటి వ్యక్తులు సమాజంలో నీతి నియమాలు తప్పకూడదని తెలుపుతున్నాయి.

సమాజం ఆమోదించని పనులు చెయ్యకూడదని ఎన్నటికి సమాజ వ్యతిరేకమైన విలువలను ఆచరణంలో పెట్టరాదని,మంచి నీతి,నియమాలు కలిగిఉండి,కష్టాన్నే నమ్ముకోవాలని నైతికతను కలిగిఉండి మంచివిలువలు ఉండాలని తెలయపరుస్తూ నైతిక చైతన్యాన్ని కల్గించిన రచయిత సి.యస్.రావుగారు అభినందనీయుడు.

### 3.3.5.రాజకీయ చైతన్యం:-

ప్రజల సామాజిక చైతన్యం వివిధ వికాస దశల స్థాయి ననుసరించి స్వతస్ఫూర్తంగానూ, సంఘటితరూపంలోను రాజకీయ చైతన్యం రూపం సంతరించుకుంటుంది.సామాజిక ఆర్థిక అసంతృప్తి పీడన మూలంగా వెలువడే తార్కిక లేక భావత్మక ఉద్వేలనం వర్తమానవ్యవస్థను లేక శాసనాన్ని ప్రశ్నించి ఉన్న స్థితిని మార్చే దిశగా సాగితే దానిని రాజకీయ చైతన్యం అనవచ్చు.

రాజకీయచైతన్యం సమాజం యొక్క వివిధ వికాస దశల్లో,వివధ స్థాయిల్లో ఉంటుంది. రచన వ్యాసంగంలో రాజకీయ చైతన్యం ఎన్నో రకాలుగ చిత్రించవచ్చు.రాజకీయం కావచ్చు లేక రాజకీయ భావాలున్న పాత్రలు సృజింపబడవచ్చు లేక రాజకీయ భావజాలం ద్వారా రచన సంచాలితం కావచ్చు లేక భావజాలం ఎలా ఉద్భవిస్తుందో కళాత్మకంగా చిత్రింపబడవచ్చు లేక సమకాలిక రాజకీయ పరిస్థితులలై పాత్రల ప్రతి క్రియలు ఉండవచ్చు.

రాజకీయ భావాలన్నింటినీ ఎన్నికలు,స్థానిక నాయకుల చదరంగాలు,తిరుగుబాట్లు, నాయకుల ఎత్తుకు పై ఎత్తులు వేసే కుట్రలు,కుతంత్రాలు,అధికారం కోసం అగచాట్లు పాట్లు,వారి రక్షణకు వెంటసెక్యూరిటీ దళాలు,పార్టీలు,పొత్తులు,కులం,మతం,ప్రాంతంపేరుతో ప్రజల మధ్య మనస్పర్థలు కలిగించటం వంటి మొదలైన విషయాలన్నింటిని సాహిత్యంలో ప్రతిబింబిస్తాయి. ప్రధానంగా ఆయా విషయాల మీద ప్రత్యేకంగా నవలలు ఎక్కువగా వచ్చాయి.అంటే వాటిల్లో రాజకీయ భావాలన్నింటినేగాక చైతన్యాన్ని కల్గించినవిగా ఉంటాయి.

ఆ విధంగా సి.యస్.రావుగారి నవలలల్లో కూడా రాజకీయ పరిస్థితులు భావజాలం, నాయకుల మాటలు విన్యాసాలు,వారి దౌర్జన్యాలు,మోసాలు,పీడితజనంపై దుర్మార్గాలు వంటి అంశాలను చిత్రించారు.వాటిని ఏ విధంగా చిత్రించారో పరిశీలిద్దాం.

కమలమ్మ కమతం నవలలో గ్రామాలలో ఉండే రాజకీయాలను,వారి అధికారాలు,వారి బలాత్కారాలు వంటి దుర్మార్గాలను చిత్రించబడింది.వారిలో రాయలు,ప్రెసిడెంటు వెంకటయ్య,

ముస్సబ్‌లు,దళిత నాయకులైన గంగయ్యలు,వంటి రాజకీయ నాయకుల జీవిత చిత్రణలతోపాటు సామాన్యుల రాజకీయ చైతన్యం కన్పిస్తుంది

ఆ ఊరి భూస్వామి రాయలు దొర.తండ్రి చనిపోయిన తర్వాత తండ్రిలాగే ఆ ఊరికి ప్రెసిడెంట్ అవుతాడు.దాంతో చీటికీ,మాటికి పక్కనున్న పట్నానికి వెళ్ళడం సమితి మీటింగులకి వెళ్తుంటాడు.అలాంటి వారికి వెనక ఎవరో ఒకరు తోకలా ఉంటారు.ఆ తోకగా వెంకటయ్య అవుతాడు.వెంకటయ్య పొలం,రాయలు పొలం సరిహద్దుగా ఉంటుంది.అలా రాయలు దగ్గర అతి వినయాన్ని ప్రదర్శిస్తూ,అణుకువతో ఉండడంతో వెంకటయ్యను చేరదీస్తాడు.దానితో రాయలుకు బేగ్ పట్టుకెళ్ళటం,ప్రయాణం చేసేటప్పుడు బస్సు,రైలు టిక్కెట్లు కొనడం,సినిమాకి వెళితే టికెట్లుతీయటం,రాయలు చెప్పే పనులు చేయటం వెంకటయ్య కార్యకలాపాలుగా వుంటాయి.కొంతకాలం తర్వాత రాయలు తన దగ్గర చిన్న,చిన్న కాంట్రాక్టులు వెంకటయ్యకు ఇప్పించడమేగాక,పంచాయితీ బోర్డు మెంబరును చేస్తాడు.దానితో కాస్త హొదా పెరిగి,ఖద్దరు పంచి,లాల్చీ వేసుకోవటమేగాక,సిగరెట్లు తాగడం మొదలుపెడతాడు రాయలు పక్కన కూర్చునే స్థాయి రాయలు ఇచ్చిన చనువు మూలంగానే వచ్చిననూ దానిని నిలబెట్టుకోవాలనే తాపత్రయం పెరుగుతుంది.వెంకటయ్య రాయలు వెంట సమితి ఆఫీసులకి,పట్నానికి వెళ్ళినప్పుడు అధికార్లతో పరిచయాలు పెంచుకుంటాడు.సమస్కారాలుపెట్టడం,పొందికగా మాట్లాడటం,మాటల్లో నాజూకుతనం,ఆఫీసర్లకీ ఇచ్చేవిందుల తోటి పరిచయం కల్గటమేగాక ఆ విందులను ఏర్పాటుచేసే వాడిగా ఉండి,నెమ్మదిగా పాల్గొనేవాడవుతాడు.దానితో మందు అలవాటవుతుంది.

వెంకటయ్య ఆఫీసర్లతో పరియాలతో కాంట్రాక్టు దక్కించుకునేవాడు అడ్డదార్లో డబ్బు సంపాదించడానికి మార్గాలు తెలుసుకున్నాడు.విందు,మందు,మగువలతో ఎలాంటి పనులనైనా సాధించడానికి తారకమంత్రాలని గ్రహిస్తాడు.దానిని జపిస్తూ ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కసాగాడు. అలాంటి సమయంలో రాయలు చనిపోవడంతో అధికార్లుతో ఉన్న పరిచయాన్ని అడ్డుపెట్టుకుని ఊరికి ప్రెసిడెంటు అవుతాడు. ప్రెసిడెట్‌గా వెంకటయ్య అయ్యేసరికి నడమంత్రపు సిరి వచ్చిన వాడి ప్రవర్తనలా జనకంటకంగా ఉంటాడు.అధికారం చెలాయించాలన్న కోరిక పెరుగుతుంది. కొత్తగా మనిషి నెత్తురు చవిచూసిన పులిలా ఊరి మీద పడతాడు.పాఠశాలలో పనిచేసే పంతులమ్మలను కాస్తకంటికి అందంగా కనిపించే ఆడ కూలీలను వేటాడడం మొదలుపెడతాడు. అధికారానికి తలఒంచి,కొందరు లొంగేవారు.మరి కొందరు తెలివిగా తప్పించుకునేవారు.తన పొలంలో పనిచేసే వీరిగాడి పెళ్ళాన్ని పిలిచి బలత్కారం చేస్తాడు.ఆ ఊరి చాకలి మంగమ్మను లొంగదీసుకుంటాడు.రాయలు మరణంతో అతని భార్య కమలమ్మను,వారి ఆస్తిని దోచుకోవాలని

ప్రయత్నిస్తాడు. ఆ ఊరికి ప్రెసిడెంట్‌గా కమలమ్మ నిలబడాలని తన మాటలతో ఆశపెట్టాడు. కమలమ్మ కమతంలో వేసిన పంటకుప్పను తగల బెట్టినప్పుడు మంగమ్మ హత్య జరిగినప్పుడు అధికారాన్ని ఉపయెగించి పోలీసులకు ఆ రెండింటికి కారకుడు పాలేరురాముడు అని చెప్తాడు. హరిజనులకు ఇళ్ళ స్థలాల కోసం మనసబు పొలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుంది. దానికి వెంకటయ్య,తాసీల్ధారుని ఒప్పించి ఒక చిన్న రైతుపొలాన్ని స్థలాలుగా ఇప్పించేటట్లు చేస్తాడు. రాజ్యాంగం కల్పించిన రిజేర్వేషన్‌ద్వారా ఎన్నికైన హరిజన పంచాయితీ బోర్డు మెంబరు గంగయ్యను మాటలతో తూలనాడతాడు.

అలా వెంకటయ్య మొదట్లో రాయలుకు పనివాడిగా ఉంటూ,కాంట్రాక్టులు దక్కించుకుని, పంచాయితీ మెంబరై రాయలుకు సమాన స్థాయిని పొందుతాడు. అధికార్లతో,ఆఫీసర్లతో ఉన్న పరిచయాలను వారికి ఉన్న వ్యసనాల ద్వారా వారిని లోబరుచుకుని తనకు కావల్సిన పనులను చక్కబెట్టటమేగాక రాయలు మరణంతో ఆ ఊరికి ప్రెసిడెంట్ అయి జన కంటకునిగా మారిపోతాడు. ఈ విధంగా వెంకటయ్య నేటి రాజకీయ నాయకులకు సరిగ్గా సరిపోతాడు. కాని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటు చివరి గమ్యం అయిన రాజకీయ అధికారాన్ని పొందుతాడు.

గంగయ్య అనే హరిజనుడు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ద్వారా పంచాయితీ బోర్డులోమెంబర్‌గా ఎన్నికఅవుతాడు. దానితో అగ్రకులాల వారితో సమానంగా కూర్చొంటాడు. అది సహించలేని ప్రెసిడెంట్ ఇంకా అదృష్టంబాగుంది. ఎమ్మెల్యే సీటు రిజర్వడ్ అయితే ఎమ్మెల్యే టికెట్టు కూడా వస్తుంది. అని అంటాడు.

నిజమే గంగయ్య వంటి హరిజనులు తమకు ఉన్న అవకాశాలను ఉపయోగించి రాజకీయంగా ఎదగటానికి ప్రయత్నిస్తుంటారు. అందుకే దళితులకు రాజకీయ అధికారం వున్నప్పుడు మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యం సాధ్యపడుతుంది. సమన్యాయం జరుగుతుంది అన్నారు అంబేద్కరు.

శివగంగ నవలలో రాజకీయాల గురించి ప్రస్తావన ఉంటుంది. పాలెం పంచాయితీసమితీ అధ్యక్షుడు భూషణం అతని చెల్లెల్ని శ్రీరాములుకు ఇచ్చి పెళ్ళి చేస్తాడు. ఆమె ఇద్దరు బిడ్డల్ని కని చనిపోతుంది. పండగలకి ఆ ఇద్దరు పిల్లల్ని తన ఇంటికి తీసుకెళ్ళడానికి భూషణం,శ్రీరాములు ఇంటికి వస్తాడు. భూషణానికి రక్షణగా ఇద్దరు వ్యక్తులు ఉంటారు. ఒకడి చేతిలో తుఫాకీ,మరొకడి చేతిలో బల్లెముఉంటుంది. మీ సమితి రాజకీయాలెలాఉన్నాయని అడిగిన శ్రీరాములుతో ఈనాటి రాజకీయాలు ప్రాణాల్తోచెలగాటం పొడవడాలు,నరకడాలు,చంపడాలు,తుపాకులు,బాంబులు ఇవే నిత్యకార్యక్రమాలయిపోయాయి అని భూషణం చెప్తాడు.

భూషణం మాటల్లో ఈనాటి రాజకీయాలలో ఉన్న హత్యా రాజకీయాలు దౌర్జన్యాలను, కళ్ళకు కట్టినట్టు చూపించడం జరిగింది.అందుకే కదా ప్రజలను రక్షించాల్సిన నాయకులకు ముందుగా వారే పోలీసులద్వారా రక్షణను పొందుతున్నారు.

రాజకీయ నాయకులు స్వార్థంగా ఉండకూడదూ, అనే సందేశాన్ని ఈ నవలలో రచయిత సి.యస్.రావు తెలియజేసాడు.

కాంచనకుటీరం నవలలో స్వాతంత్ర్యోద్యమకాలంలో వున్న రాజకీయాలలో ఆనాటి జమిందారులు ఎలాంటి పాత్రను పోషించారో తెలుపుతుంది.

ఈ నవలలో స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఉన్న కాంగ్రెస్,జస్టిస్‌పార్టీ మధ్య విభేదాలను, స్వరూపస్వభావాలను తెలియజేసింది.ఆనాటి కాంగ్రెసు పార్టీలో రైతాంగం, విద్యావంతులూ, మధ్యతరగతి ప్రజలూ,మేధావులు,కార్మికులు,మహిళలు,ప్రజలందరూ వున్నారు.త్వరలోనే స్వాతంత్ర్యంవస్తుందని అనుకుంటారు.ఆసమయంలో దేశపరిస్థితులు మారుతున్నాయి. రాజులు, జమిందార్లు,సంస్థానాదీశులు,దివాణాల అధికారులందరూ తెల్ల దొరలకు అండగా ఉండేందుకు జస్టిస్‌పార్టీనిబలపరుస్తారు.వారు ఆ పార్టీని బలపరచడానికి కారణం స్వాతంత్ర్యంవస్తే జమిందార్లు,సంస్థానాధీశులు,చిన్నచిన్న స్వతంత్ర్య రాజ్యాలూ రద్దవుతాయని భయపడతారు. అలాంటి పరిస్థితులలో ఎన్నికలు జరుగుతుంటాయి.అప్పుడు జమిందారులు అందరూ ఒకరితో ఒకరు మాట్లాడుకుని పెద్దవాళ్లు పెద్దవాళ్లు ఐక్యమత్యంగా ఉండాలని ప్రచారం చేసుకుంటారు. అలా ప్రచారం చేసిన వారిలో విజయపురి రాజా అనే జమిందార్ జిల్లా బోర్డులో ప్రెసిడెంటుగా ఉంటాడు.ఆ జిల్లా బోర్డు ఎలక్షన్‌లు వస్తాయి.ఈసారి ఎలాగైనా ఆ బోర్డును కాంగ్రెసు పార్టీ వాళ్ళు కైవసం చేసుకోవాలని ప్రయత్నిస్తూంటుంది.కాని జమిందారులందరూ ఒక్కటై జస్టిస్ పార్టిని బలపరిచి విజయపురిరాజాను ఎన్నుకుంటారు.తిరిగి తాను మరలాజిల్లా బోర్డు ప్రెసిడెంటు కావడానికి తమ సహకారాన్ని అర్థించడానికి జమిందార్ రాజారాజశేఖరం దగ్గరికి వస్తాడు. అప్పుడు మనబోటివాళ్ళ ఉనికీ,అంతస్థూ చెక్కు చెదరకుండా ఉండటం కోసం దొరలకు కొమ్ము కాస్తున్నాంగానీస్వాతంత్ర్యంకావాలని ఏ మనిషి కోరుకోడంటావు?మన వెర్రిగానీ కాలచక్రానికి ఎవరో కొందరు వ్యక్తులు అడ్డుతగిలినంత మాత్రాన స్వాతంత్ర్యాన్ని రావడాన్ని ఆపడం కష్టం. కాలమానపరిస్థితుల్నిబట్టి మనమూ మారడం మంచిది అంటాడు.అయిదారు నెలల్లో జిల్లా బోర్డు ఎన్నికలొస్తున్నాయి.ఈసారి కూడా విజయపురిరాజాగారే ప్రెసిడెంటుగా ఉండాలని జిల్లా పెద్దలు,కలెక్టరు పట్టుబడుతున్నారని మీరు జిల్లా బోర్డులో ఓ మెంబర్‌గా ఉండటానికి అంగీకరిస్తే నాకూ అండగా ఉంటారు.ఏదో విధంగా మన జస్టిస్ పార్టీని ఓడించి జిల్లా బోర్డు ప్రెసిడెంటు

పదవినీ,అధికారాన్నీ చేజిక్కించుకోవాలని కాంగ్రెసు వారు తాపత్రయపడుతున్నారు.అది జరగని పని అనుకొండి.ఒకవేళనిజంగా కాంగ్రెసుకే అంత బలంవస్తే మనమూ కాంగ్రెసులోనే చేరదాం. జిల్లాబోర్డు అధికారం మనలాంటి పెద్దవంశీకుల చేతుల్లో ఉండాలిగాని,మామూలు జనం చేతుల్లోకి ఎందుకు పోనిస్తాం చెప్పండి అంటాడు.దానికి రాజా రాజశేఖరం నవ్వుకుని ఈ రంగంలో మీరు ఆరితేరిన వారు నాన్నగారి కాలం నుంచి కూడా ఈ రాజకీయ రంగంలో మాకు ప్రవేశమూ లేదు.అనుభవమూ లేదు అంటాడు.తన పేరు మీద ఒక కాలేజిని స్థాపిస్తామని ఆశ చూపెట్టిన విషయాన్ని అతనికి గుర్తు చేస్తాడు.

ఈ విధంగా రాజకీయధికారం కోసం జమిందార్లు సొంత దేశాన్ని తాకట్టు పెట్టినట్లుగా, భారతజాతి సామాన్య ప్రజలపైన చిన్నచూపు కన్పిస్తుంది.జాతీయోద్యమ కాలంలో కాంగ్రెస్‌పార్టీ వాళ్ళు ఎందరో నాయకుల ప్రభావాలతో రాజకీయ చైతన్యాన్ని కల్గించింది.కుల నిర్మూలనను, మతాల మధ్య సఖ్యత,అంటరానితనం నిషేదం వంటి సాంఘిక దురాచారాలను ప్రాలదోలటానికి ప్రయత్నం చేయటమేగాక ఎందరినో రాజకీయ నాయకులుగా మలిచింది.రాజకీయ రంగంలో ప్రతి ఒక్కరూ పాల్గొనే చైతన్యాన్ని కల్గించింది.

పైన తెలిపిన విధంగా జాతీయోద్యమ కాలంనాటి కాంగ్రెస్ పార్టీ సామాన్య ప్రజలందరికి చేరువగాఉండటమేగాక వారిలో రాజకీయచైతన్యాన్ని కల్గించింది.రాజకీయనాయకుల దౌర్జన్యాలను,దుర్మార్గాలను వెంకటయ్య ద్వారా తెలియపరుస్తూ,అధికారాన్ని పొందిన నాయకులు తమ ప్రాణరక్షణకు సొంతంగా సెక్యూరిటీని ఉంచుకోవటమేగాక రౌడీలను,గుండాలను ప్రోత్సహిస్తున్నట్లు భూషణం మాటల్లో తెలుస్తుంది.

రాజకీయ నాయకులు అధికారాన్ని పొందటం కోసం ఎలాంటి పనులకైనా,చర్యలకైనా, వెనుకాడరు.అలాంటి వారితో జాగ్రత్త అని తెలుపుతూ నిస్వార్థంగా ఉన్న నాయకులను ఎన్నుకోమనిచెప్తూ,ప్రతి ఒక్కరూ రాజకీయ రంగంలోకి ప్రవేశించాలని తెలియజేస్తూ ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కల్గించిన రచయిత సి.యస్.రావుగారు అని చెప్పుకోవచ్చు.

## 3.4.సాంస్కృతిక చైతన్యం:-

సమాజం అభివృద్ధి చెందడానికి తోడ్పడే వాటిల్లో సాంస్కృతిక వ్యవస్థ ముఖ్యమైనది. సమాజం సాంస్కృతిక వ్యవస్థను వృద్ధి చేయడానికి తగిన ఏర్పాట్లు పొందుపరచాలి.సంప్రదాయ సిద్దంగా వచ్చే పద్దతులేగాక నూతన పద్దతులను అవసరం ప్రకారం ప్రోత్సహించడం సమాజం ముఖ్యవిధిగా ఉండాలి.అలా చేయడం వలన సమాజంలోమారుతున్నపరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు జరుగుతుంది.సమాజంలో వ్యక్తిగతమైన లౌకిక,ఆధ్యాత్మికాభివృద్ధికి స్థానం వుండి

తీరాలి. వ్యక్తికి ఇతరుల నుంచి వచ్చే ప్రతి ఘటన వలన భంగంకాని రీతిలో తాను చివరకు సంపూర్ణంగా సంతృప్తిచెందడానికి సరి అయిన ఏర్పాట్లు సమాజం కల్పించుకుంటూ ఉంటుంది.

ప్రతి మానవ సమాజానికి సంస్కృతి ఉంటుంది.ప్రజల భాష విద్యావ్యవస్థలు,ఆచార వ్యవహారాలు,నీతి నియమాలు,కళలు మొదలైనవి సమాజ సంస్కృతిలో రూపొందే అంశాలుగా చెప్తారు.సమాజంలోని ప్రజలందరు ఒకే రకమైన భౌగోళిక పరిస్థితుల్లో నివశిస్తూండటం వలన కలిగిన భౌతిక,జైవిక ఫలితాలను పంచుకుంటారు.వారి చరిత్ర,శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానం ఒకటిగా ఉంటుంది.వారి అలవాట్లు ఆచారాలు,కట్టుబాట్లు ఒకే రకం ఉంటాయి.వీటిఅన్నింటి వల్ల సమాజసంస్కృతి ఒకటిగానే ఉండి తద్వారా సమైక్యానికి తోడ్పడుతుంది.

సంస్కృతి మానవుల కార్యాచరణ పద్ధతిని జీవిత విధానాలను తెలుపుతుంది.మానవ నిర్మితాలైన కళలు,సాంకేతిక విజ్ఞానం,మతం,చట్టం,ఆహార సంపాదన,వ్యక్తికి,వ్యక్తికి,సమూహానికి సమూహానికి,వ్యక్తికి సమూహానికి మధ్యగల పరస్పర క్రియలు మొదలైన విషయాలలో మానవుని పాత్రను స్పష్టం చేసేది సంస్కృతిచరిత్ర.

మానవుడు సమాజంలో సభ్యుడిగాఉంటూ ఉపార్జించేజ్ఞానం,నమ్మకం,కళ,నీతి,చట్టం, ఆచారం,ఇంకా ఇతర సామర్థ్యాలు నిపుణతలు అన్నీకలిపి సంస్కృతి అవుతాయి.

సంస్కృతి లక్షణాలు వ్యాపించేటప్పుడు వాటి స్వరూపాలలోఎన్నో కూర్పులు,మార్పులు, చేర్పులుకలుగుతాయి.ఆ విధంగా ఒక లక్షణం కొంతకాలం విస్తరించేసరికి దాని అసలు స్వరూపమే మారిపోతుంది.సంస్కృతి లక్షణంవ్యాప్తి చెందేటప్పుడు దాని అసలు స్వరూపం ఎక్కడయితే సంపూర్ణంగా మారిపోతుందో అంతవరకు గల ఆప్రాంతాన్ని ఆ లక్షణానికి చెందిన సంస్కృతిక్షేత్రంగా నిర్ణయిస్తారు.

కాలక్రమేణా సంస్కృతికి సంబంధించిన దానిని సాంస్కృతికంగా పరిణమిస్తుంది.ఈ సాంస్కృతిక పరివర్తనంప్రధానంగా మూడురకాలుగా జరుగుతుంది.అవి 1.పరిణామం 2.కొత్త విషయాలను కనిపెట్టడం 3.వ్యాప్తి.

మానవసమాజంలో సాంఘిక,సాంస్కృతిక ప్రయోజనాల కోసం చిన్న చిన్న ప్రామాణికాంశాలుఏర్పడతాయి.వాటిని సంస్థలు అని పిలుస్తారు.సంస్థలు లేకుండా ఏ మానవ సమాజమూ ఉండదు.మానవులకోర్కెలను,అవసరాలను తీర్చడమే ఈ సంస్థల ప్రధాన కర్తవ్యం. కొన్ని సంస్థలు సమాజభివృద్ధి క్రమంలో మటుమాయం కావచ్చు.మరికొన్ని ఎల్లప్పుడు వుండవచ్చు.కొన్ని మార్పులకు లోనుకావచ్చు.కొన్ని నిదానంగా కొన్ని త్వరత్వరగా అభివృద్ధి కావచ్చు.సంస్థలలో కొన్ని రకాలు ఉన్నాయి.అవి ఈ విధంగా ఉన్నాయి1.మతపరమైన సంస్థలు

2.ప్రభుత్వపరమైన సంస్థలు 3.ఆర్థిక సంస్థలు 4.కుటుంబం దాని అనుబంధ సంస్థలు 5.లలితకళలు వాటి అనుబంధ సంస్థలు 6.విద్యాసంస్థలు 7.రిక్రియేషన్ సంస్థలు మొదలైనవి వుంటాయి.

సమాజంలోని భాగంగా ఉన్న సాంస్కృతిక చైతన్యాన్ని కలిగింపజేసే విద్యా,లలితకళలు, జానపదకళలు,సాహిత్యాం,కళాకారులు,రచయితలు,చిత్రలేఖనం,సంస్కృతి,సంస్కృతికి సంబంధిత క్షేత్రాలుగా ఉండే దేవాలయాలు,గుడులు,పండుగలు,జాతరలు,తీర్థాలు,కొలువులు, ఉత్సవాలు,ఆచారవ్యవహారాలు సంప్రదాయాలు,వ్రతాలు,పూజలు మొదలైనవి ఉంటాయి.

సామాజిక జీవితంలో ఉన్నటువంటి సాంస్కృతిక పరివర్తనం సంఘంలోని ప్రతి వ్యక్తిని ప్రభావితంచేస్తుంది.రచయితైనా,కళాకారులైనా సమాజంలోని వ్యక్తులే కాబట్టి వారి రచనల్లో సమకాలీనమైన సమాజ జీవితంలోసాంస్కృతిక పరిణామం స్పష్టం చేయబడుతుంది.

ఆధునికయుగంలో వివిధ సాహితీకళాప్రక్రియల్లో సాంస్కృతిక చైతన్యం చక్కగా చోటు చేసుకుంది.ఎందరో రచయితలు,కళాకారులు తమ సాహిత్య వ్యాసంగాలలో,కళాప్రదర్శనలలో సాంస్కృతికపరిణామాలను విశదీకరించారు.సాంస్కృతిక పరిణామాలను చక్కగాచిత్రించే ప్రక్రియ సాధనలో నవలది అగ్రస్థానంగా కన్పిస్తుంది.సాంస్కృతిక పరివర్తనను నవలలో వివరించినట్లుగా మరే ప్రక్రియలోనూ చిత్రించటం జరగదు.సాంస్కృతికపరిణామక్రమాన్ని నవలల్లో చెప్పినవారిలో విశ్వనాధసత్యనారాయణ,అడవిబాపిరాజు వంటి కవులను ప్రముఖంగాచెప్పవచ్చు.వారు జమిందారీవ్యవస్థలో జరిగినటువంటి సాంస్కృతికపరిణామాలను చక్కగా వివరించారు.వారిలాగే సి.యస్.రావు కూడా జమిందారీవ్యవస్థలోనిపరిణామాలను చిత్రిస్తూ రాసిన నవలల్లో సాంస్కృతిక వికాసాభివృద్ధికితోడ్పడుతుంది.సాంస్కృతికవికాసాన్ని సి.యస్.రావు కళాకారులచైతన్యం, రచయిత చైతన్యం,సాంస్కృతిక క్షేత్రాలు అభివృద్ధి అనే మూడు అంశాల ద్వారా సాంస్కృతిక చైతన్యాన్ని కాంక్షించారు.

### 3.4.1.కళాకారుల చైతన్యం:-

జీవిత వాస్తవికతలతో సమస్యలతో సంబంధంలేని కళ నిరూపయోగం.ఇంద్రియాల యొక్క ఆనందం కళకు పరమావధికాదు.జీవిత సమరంలో మానవునికి దారి చూపటం ముఖ్యకర్తవ్యం-జవహర్‌లాల్ నెహ్రు.

సమాజంలో చాలా మంది రకరకాల వ్యక్తులు ఏదో విధంగా ప్రజలకు సేవ చేస్తుంటారు. ఎవరికి వారు వారికి ఉన్న జీవితపు పరిమితుల్లో మాత్రమే సేవా దృక్పథాన్ని కలిగిఉన్నారు. వారిలో ఉపాధ్యాయులు,డాక్టర్లు,ప్లీడర్లూ,రకరకాల గుమస్తాలూ,పోలీసులు,సైనికులు,

వైమానికులు,దుకాణందార్లు,తమ తమ పరిమితమైన ప్రపంచంలో మాత్రమే నిమగ్నులై సఫల జీవులుకావచ్చు.కాని కళాకారుడికి ఎంత మాత్రం కుదరదు.మిగిలిన సాంఘిక కార్యకలాపాలు సంఘ శరీరం తాలూకు అంగాలూ,ఉపాంగాలూ,అయితే కళలు హృదయ కోశమూ,మెదడు,నాడీ మండలమూ లాంటివి.

కళలు మానవ జాతి వైజ్ఞానిక సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తాయి.కళ అనేది ప్రజలకు చెందిన ఆస్తి.అది గనిలో నుండి తీసిన బంగారం అది ప్రజల హృదయకుహరాల్లోనాటుకుపోయి వారి అభ్యుదయానికి మార్గదర్శకం కావాలి అంటాడు లెనిన్.

కళాకారులకి జీవితం యొక్క శాఖోపశాఖలన్నింటిని గురించి పట్టించుకునే ఓపికా,వాటి తాలూకు మంచి చెడ్డలను అర్థం చేసుకునే సమర్థతా ఉండాలి.అంటే సంఘతత్వం తెలియాలి. ఆనవాయితీలనూ,ఆచారాలనూ,సంప్రదాయా సిద్ధాంతాలను అధిగమించి కళాకారుడు ఆలోచించగలగాలి.సమర్థుడైన వైద్యుడు రోగ నిదానం చేసినట్టుగా కళాకారుడు సమకాలీక జీవితాన్ని చూసి అందులో కలిగే మార్పులతో వాంఛనీయమైనవి ఏవో,కానివి ఏవో,ఏ మార్పులతో జీవితం ముందుకుపోతున్నదో ఏ మార్పులు సంఘాన్ని వెనక్కు తీసుకుపోతున్నాయో స్పష్టంగా గ్రహించగలిగి ఉండాలి.

దేశ వ్యాప్తంగా సమాజంలో సాంస్కృతిక శైథిల్యం బాగా కన్పిస్తుంది.రాజకీయ పార్టీల అండతో ఆర్థికంగా కప్పలు,పాములూ ఒకే చోట కన్పిస్తున్నాయి.సాంస్కృతికంగా గతించిన కళలకు పులికాపు జరుగుతుంది.అలాంటి పరిస్థితులను నిజమైన కళాకారుడెవ్వడూ సహించలేడు.కళాకారులు కొన్ని వందలమంది నడుముకట్టి ఈ దుర్గమారణ్యాన్ని ఛేదించుకుంటూ పోతేగాని జీవితంలోకి వెలుగు ప్రవేశించదు.

బహుముఖమైన జీవిత విమర్శతో కూడుకొన్న కళలు ఈనాడు ఎంతైనా అవసరం. కందుకూరి వీరేశలింగం వంటి వారు మొదలైన రచయితలు ఘాటుగా సంఘాన్ని విమర్శించిన మాట నిజమేగాని ఈనాటి విమర్శ అంతకన్న విస్తృతంగా ఉండాలి మూఢాచారాలు,మూఢ విశ్వాసాలూ ఒకప్పుడు సంఘ పురోగమనానికి ముఖ్య ప్రతి బంధకాలుగా ఉండేవి.పరతంత్ర్యం ఒక్కటే బాహ్య శత్రువుగా ఉండేది.

ఈనాడు అభ్యుదయ నిరోధక శక్తులు అన్ని రంగాలలోనూ అనేక రూపాలలో పొడగట్టుతున్నాయి.ఈనాటి దారిద్ర్యం,నిరక్ష్యరాస్యత మొదలైనవి కృత్రిమమైనవి.ప్రజా జీవితం ముందుకు పరుగులు తీయటానికి తగిన టెక్నాలజీ, సహజ సంపదా లభ్యంగా ఉన్నాయి.వాటి లాభాన్ని ప్రజలు పొందటంలేదంటే ఆ తప్పు మన సాంఘిక,ఆర్థిక,రాజకీయవ్యవస్థలో వున్నవి.

కళాకారులు ఈ కనీస సత్యాన్నయినా గుర్తించినట్టయితే జీవితాన్ని సరి అయిన విధంగా విమర్శించగలుగుతారు.

నిర్ధుష్టమైన బూర్జువా వ్యవస్థలో విస్పష్టమైన వర్గ విభజన కనిపిస్తుంది.బూర్జువా సంస్కృతి,మత సంస్కృతినీ, జమిందారీ సంస్కృతినీ తుడిచిపెట్టి ధనవంతులు,పేదవారు,మధ్య తరగతివారు అనేవి మాత్రమే ఉండేటట్టు చేయగలదు.ఎక్కువ తక్కువ కులాలూ,వంశాలూ వుండవు.మనకు ఏ వ్యవస్థ ఉండాలో మన సంస్కృతి నిర్ణయిస్తే మనం ఏ సంస్కృతిని అవలంబిం చాలో చరిత్ర నిర్ణయిస్తుంది.

ఏ కాలంలోనైనా ఉత్తమ కళాకారుడు తన పూర్వ సంస్కృతి విడిచిన కుబుసంగా వుండేకన్న భవిష్యత్తుకు బీజంగా ఉండగోరుతాడు.నిన్న తిన్న తిండి తాలూకు త్రేన్పుతో తృప్తిపడక రేపటిని గురించి కలలు కనుగోరుతాడు.తన కళ్ళ ఎదుట ఉన్న సమాజంలో రేపు ఉండనిదేదో మొగ్గ తొడిగేదేదో నిరూపించగోరుతాడు.

కళాకారుడిలోని కళ యొక్క ఆశయం చరిత్రగతికీ,భావి సంస్కృతికి దోహదకారిగా వుండటం తప్పనిసరి. నిజమైన కళ యొక్క ప్రమాణం వాస్తవికత కళలు ఎప్పుదు రాజకీయ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూనే ఉంటాయి.

సంఘాన్ని మతాలు నడిపించినప్పుడు కళల నిండా మతావేశం కన్పిస్తుంది.రాజుల పాలనలో ఉన్నప్పుడు కళలు సృష్టించే వారు రాజులు సంస్కృతినీ,అభిరుచులను,తమ కళలలో ప్రతిబింబింపజేస్తారు.జమిందారులు,సంస్థానాధీశులు ఉన్నప్పుడు వారి సంస్కృతినీ తమ కళలలో చిత్రించారు.కాలక్రమంగా రాజులు,జమిందారులు, సంస్థానాధీశులు పరిస్థితులు క్షీణించి వారు ప్రజా శత్రువులుగామారేదశలో కవులు వారిని తిట్టిపోస్తారు.సంఘధర్మం కాల ప్రభావం చేత పరివర్తన చెంది కొత్తధర్మం ప్రజల ఎదుట సాక్షాత్కరించినప్పుడు కళాకారులు కొత్త ఆదర్శాలను పై కెత్తుతారు.

గాంధీజీ జాతీయోద్యమ ప్రభావంతో దీనులనూ,అస్పృశ్యులనూ,దేవతల కింద చిత్రిస్తూ రచనలూ,కవిత్వాలు బయలుదేరాయి.యంత్ర నాగరికత వలస విధానరూపంలో మన పైకెక్కి సవారీ చేసిన కారణంచేత ఆ నాగరికతను గర్హిస్తూ కళలు పుట్టాయి.జాతీయ భావాలు తలెత్తేసరికి మన కవులకు గత చరిత్రలోని సువర్ణ ఘట్టాలపైనా, జానపద గేయాలపైనా, పల్లె జీవితంపైనా అపారమైన ప్రేమ పుట్టుకొచ్చింది.ఇందులో అస్వాభావికమైనది ఏదీలేదు. అటువంటి కళలు ప్రజలకు చేయవలసిన మేలుచేయటమేగాక జాతి యొక్క సాంస్కృతికచరిత్రలో మైలురాళ్ళు లాగా నిలిచిపోయాయి.

రాజకీయాలకన్నా సంస్కృతి రెండు అడుగులు ముందుకు ఉండటం పరిపాటి మనకు రాజకీయంగా ప్రజాస్వామ్యం సిద్ధించక మునుపే ప్రజాస్వామ్య సంస్కృతి అలవడింది. దేశం స్వాతంత్ర్యాన్ని పొంది ప్రజా ప్రభుత్వాలు ఏర్పడటానికి దాదాపు అర్ధ శతాబ్దం ముందుగానే గురజాడ,వీరేశలింగంగారూ సామాన్య ప్రజలనూ నాటికలు, కథలూ,నవలలు మొదలైనవి రచించారు.

దేశం స్వాతంత్ర్యం సంపాదించిన అనంతరం చాలా రకాల ప్రజాస్వామ్మ వ్యతిరేకశక్తులు ఒక్కొక్కటే తలయెత్తినట్టుగా కనిపిస్తుంది. వీటి ప్రభావం కళలలో కనిపిస్తూ వస్తుంది. ప్రజాస్వామ్యంపైన ధనికస్వామ్యం పెత్తనం సంపాదించుకున్నది. కళలు వ్యాపారస్తులకు అమ్ముడు కావటం భారీ ఎత్తునసాగింది. కళలకూ,సినిమాలూ,పత్రికలూ,అతి ముఖ్య వాహకాలైనాయి.

పెట్టుబడిదారులు,కళాకారులకూ ప్రజలకూ మధ్య పెట్టనిగోడగా తయారుకావటమే గాకుండా కళాకారులకు కళా ప్రయోజనం లేకుండానూ ప్రజలకు కళలు,వినోదానికి తప్ప సాంఘికప్రయోజనానికి ఉపకరించకుండానూ చేశారు. సంఘానికీ,వ్యక్తులకూ ఎలాంటి సంబంధంలేని సాంఘిక చిత్రాలు బయలుదేరాయి.

కళ కళ కోసం కాదు ప్రజల కోసం అనే భావనను అభ్యుదయ సాహిత్యోద్యమం బాగా ప్రచారం చేసింది. ఆ ఉద్యమానికి ప్రభావితులైన రచయితలు ఎందరో ఆ మార్గంవైపు వెళ్ళారు. అలా ప్రభావితమైనసి. యస్.రావు. గారు తన రచనలలో, ప్రధానంగా నవలల్లో కూడా కళాకారుల చైతన్యాన్ని చిత్రించారు.

సి. యస్.రావుగారు చిత్రించిన కళాకారులను రెండురకాలుగా విభజించిచూపారు. వారు శాస్త్రీయ/లలిత కళాకారులు,జానపద కళాకారులుగా వర్గీకరించారు. లలితకళలను ప్రదర్శన కళాకారులు శాస్త్రబద్ధంగా నృత్య,గాన,సంగీతం నేర్చుకునేవారు ఉన్నారు. అదే జానపద ప్రదర్శన కళాకారులు వంశపారంపర్యంగాగాని,కులం,ప్రాంతం,మతం,ఆధారంగా చేసుకుని ప్రజలకు ఆనందాన్నిపంచే కళాకారులు. ఈ రెండు రకాల కళాకారులు ఇచ్చే ప్రదర్శనలు ప్రజలు జన స్రవంతిలోకి ప్రవేశించి వారికి ఆనందాన్ని కల్గించటమేగాక సాంస్కృతిక చైతన్యాన్ని సాధిస్తున్నారు. మన సంస్కృతిలో మిళితమై ఉన్న ఆ కళాకారుల ప్రదర్శనల ద్వారా కల్గించిన ప్రయోజనాలకు, చైతన్యాన్ని సి. యస్.రావుగారు తమ నవలల్లో చిత్రించి ప్రజలకు సాంస్కృతిక చైతన్యాన్ని ఏ విధంగా సాధించారో పరిశీలిద్దాం.

### 3.4.1.1.జానపద ప్రదర్శన కళాకారుల చైతన్యం:-

జానపద కళలు అతి ప్రాచీనమైనవి.వీటిని ఆంగ్లంలో Folk Artsఅంటారు.ఆ కళలు మానవుల యొక్క అనుభూతులకూ,ఆనందానికి,మానసిక చైతన్యానికీ,విజ్ఞానవినోదాలకూ, ఆనందోత్సాహాలకు ప్రతీకలై నిలిచాయి.అన్ని కళలకూ పునాదులై అగ్రభాగాన నిలిచాయి.

"జానపద కళారూపాలు అంటే శాస్త్రీయమైనవి కావనీ,అవి కేవలం పామరుల కళారూపాలనీ,పనికి మాలినవనీ,ఏ మాత్రం శాస్త్రీయత లేనివనీ,కొంతమందిలో దురభిప్రాయం ఉంది కాని సంగీతానికీ,నృత్యానికీ,ఎలాంటి శాస్త్రీయత ఉందో అలాంటి శాస్త్రీయతే వీటికివుంది. సంగీతం,తాళం,లయ,నృత్యం,అభినయం,ఆహార్యం,వాయిద్యం,లయబద్ధమైన కలయిక క్రమశిక్షణ ఉంది"[1]అని మిక్కిలిలేని రాధాకృష్ణమూర్తిగారు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

కంప్యూటర్,ఇంటర్నెట్,సెల్‌ఫోన్,సినిమా,టీవీ,రేడియో,ఆడియో,నాటకం లేని కాలంలో పల్లె ప్రజలనుఅలరించి,ఆనందపర్చి,ఆనందడోలికలలో ఊగిసలాడించి ఈనాడు కాలగర్భంలో కలిసిపోతున్న ఆనాటి జానపద కళారూపాలు వాటి ప్రదర్శనలు రాత్రి, తెల్లవార్లూ కూర్చుని చూసేవారు.పదిరూపాయలకోసం పట్టెడన్నంకోసంవారుఎంతో నిస్వార్థంగా కళకుసేవచేసారు.

శతాబ్ధాలుగా ఉన్న రాజ్యాలు మారినా,రాజులు పోయినా జానపద కళలుకు మాత్రం ఆదరణ నేటికి ప్రజా హృదయాలలో అలాగే నిలిచి ఉన్నాయి.ఎన్ని ఆటు పోటులు వచ్చినా ప్రజలు వాటిని పోషిస్తూనే ఉన్నారు.కళలనూ,కళాకారులను కన్న బిడ్డలుగానే చూసుకున్నారు.కాని ఆధునిక సాంకేతికలు విస్తృతంగారావడంతో ఈనాడు వాటికి ఆదరణ తగ్గింది.ఆ జానపద కళలను పోషించేవారు తగ్గిపోయారు.కళాకారులు ఆ కళలనే నమ్ముకుని దేశ సంచారులుగా తిరుగుతూ కళాప్రదర్శనలుఇస్తూ,చాలీచాలని ఆదాయంతో కడుపు నింపుకుంటూ జీవిస్తున్నారు.

ఒకప్పుడ సమిష్టి బృందాలుగా ప్రదర్శనలు ఇచ్చినవారు క్రమంగా వ్యక్తిగత పాత్రలు పేరుతోఇస్తూ,చిల్లర వేషాలుగా మిగిలిపోతున్నాయి.కాని అప్పుడప్పుడు పండుగలు,పబ్బాలు, వుత్సవాలు,ప్రభుత్వ పథకాల ప్రచారాలలో కళల ప్రదర్శన జరుగుతుంది.వాటిద్వారా ప్రజలను చైతన్యవంతులనుచేస్తున్నారు.ఉదాహరణకు బుర్రకథ ద్వారా కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రచారం చేయటం.

జానపద ప్రదర్శన కళల పట్ల ప్రజలు,రచయితలు మక్కువగానే ఉంటారు.రచయితలైతే ఆ కళల మీద ఉన్న అభిమానాన్ని తమ సాహితీ వ్యాసంగాలలో చోటు కల్పిస్తారు.మరి కొందరు రచయితలు ఆ కళాకారుల జీవితాల పైననే రచనలు చేస్తారు.అలా తన నవలా సాహిత్యంలో

---

1.తెలుగులో జానపద కళాసంపద,మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి,పుట:124

సి.యస్.రావు కొన్ని జానపదకళారూపాల ప్రదర్శనలను కొన్నిసందర్భాలలో వినియోగించారు. ఆ కళాకారుల తమ కళారూపాలద్వారా ప్రజలకు ఏ విధంగా చైతన్యాన్ని కల్గించారో విశ్లేషిద్దాం.

సి.యస్.రావుగారి నవలాసాహిత్యంలోని జానపద ప్రదర్శన కళారూపాలను చూద్దాం. హంసమంజీరాలు నవలలో దొమ్మరులఆట,శివగంగ నవలలో గరగఆట,డప్పులవాళ్ళు, సాతానిజియ్యరు/హరిదాసులు ఉన్నారు. ఆ నవలల్లో ఉన్న కళారూపాలకు ఉన్న ప్రాధాన్యతలను, విశేషాలను తద్వారా వారు కల్గించిన చైతన్యాన్ని విశ్లేషిస్తాను.

హంసమంజీరాలు అనే నవలలో దొమ్మరి వాళ్ళ జీవితాలను వారి జానపద కళా ప్రదర్శనను తెలుపుతుంది.

దొమ్మరివాళ్ళు సంవత్సరం పొడుగునా ఏదో ఒక ఊరిలో జానపద ప్రదర్శనలను ఇస్తూనే వుంటారు.అలా మాధవగిరి అనే ఊరిలోఉన్న వేణుగోపాల స్వామి ఆలయంలో ఆట కట్టడానికి వచ్చి,ఏర్పాటుచేసుకుంటారు. ప్రతి సంవత్సరం వారు ఆ గ్రామానికి రావటం జరుగుతూనే ఉంటుంది.ఆ కళాకారులలో ఉన్న పెద్ద,దొమ్మరి సానీ,ముందుగానే ఆ గ్రామంలోని పెద్దల ఇళ్ళుకు వెళ్ళి తమ ఆటను చూడటానికి దయ చేయమని ఆహ్వానించిన తర్వాత సామాన్య ప్రజానీకానికి డప్పు కొడుతూ చాటింపు వేయిస్తారు.

దొమ్మరివాళ్ళు ఆడే ఆటలో గెడను పాతి దాని మీద ఆడే స్త్రీ దొమ్మరిసాని గెడఎక్కి దాని మీద రకరకాల విన్యాసాలు చేయటం ప్రత్యేకత.ఆ ఊరి పెద్దలు వచ్చేంత వరకు చిన్న చిన్న విన్యాసాలు చేస్తుంటారు.ధర్మకర్తలు, పెద్దలు,జమిందార్‌లు రావడంతో దొమ్మరివాళ్ళకు నూతనోత్సాహం వస్తుంది.వారందరికీ పేరుపేరున మ్రొక్కిన దొమ్మరివాళ్ళు రకరకాల మొగ్గలు వేయడం,రాళ్ళను ఎత్తడం,బండిని జుట్టుకి కట్టుకుని లాగడంవంటి ఎన్నోరకాల విన్యాసాలు చేస్తుండడంతో జనం చప్పట్లుకొడతారు. కాని చివరకు ప్రేక్షకులు అంతా ఎదురుచూసే సన్నివేశం దొమ్మరిసాని గెడ ఎక్కి ఆడటం ఆరంభిస్తుంది.డప్పుశబ్ధం బాగా జోరందుకోవడంతో దొమ్మరిసాని సభకు సమస్కారం చేసి భూదేవికి,ఆకాశానికి మ్రొక్కి గెడ ఎక్కుతుంది.గెడ కొనమీద రకరకాల మొగ్గలు వేసింది.శరీరం రబ్బరులా ఎలా కావాలంటే అలా వంచుతుంది.గెడకొనకు బొడ్డును చేర్చి,కొనమీద ఆని చేతులూ,కాళ్ళూ సాచి గిర్రున తిరగడం మొదలుపెట్టింది.జనం అంతా ఆకాశం వైపు చూస్తూ చప్పట్లు కొడుతూ ఉన్నారు.ఆట పూర్తైన తర్వాత జోలపట్టి పెద్దలు దగ్గరికివెళ్ళి మాకు మంచి యినాం ఇవ్వాలి దొరా అని అడుగుతారు.మిగిలిన జనం దగ్గర వారు ఇచ్చింది పుచ్చుకుని ఆనందపడతారు దొమ్మరివాళ్ళు.దొమ్మరివాళ్ళు కళా ప్రదర్శననూ ఊరూరా తిరుగుతూ ప్రజలకు మానసిక ఆనందాన్ని, చైతన్యాన్ని కల్గిస్తుంటారు.

శివగంగ నవలలో సాతానిజియ్యరు/హరిదాసులు,గరగఆటగాళ్ళు,డప్పులవాళ్లు అయిన జానపద కళాకారుల కళానైపుణ్య పదర్శనలు తెలుపబడ్డాయి. ఈ కళాకారుల గురించి సంక్షిప్తంగా వివరించడం సమంజసం. ఇందులో ముందుగా "పాటపాడడమే వృత్తిగా,వ్యవసాయ కూలిపనులు చేసుకుంటూవున్నా పాడడమే జీవనాధారంగా ఉన్నవాళ్ళు పురాతనకాలం నుండి తెలుగుగడ్డమీద వున్నారు. వారిని జీనపద వృత్తి గాయకులుగా పిలుస్తారు. వారిలో 34మంది వున్నారిని అందులో సాతానిజియ్యరు కూడా ఒకరు. వీరు కుల,మత,ప్రాంత ప్రమేయం లేకుండా అందరినీ యాచిస్తారు. ఈ వృత్తి గాయకులు రెండు రకాలుగా వున్నారని 1.నియతాశ్రయంలేనివారు 2.నియతాశ్రయంవున్నవారుగా కన్పిస్తున్నారని"[1]ఆచార్య పులికొండసుబ్బాచారి తెలిపారు. సాతానిజియ్యరును హరిదాసులు,సాతానిఅయ్యర్లు అని కూడా పిలుస్తారు.

సాతానిజియ్యర్లు లేక హరిదాసులు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మాత్రమే ప్రత్యక్షమవుతారు. వారి చేతిలోని చిడతలచప్పుడు,తంబురనాదం,గొంతెత్తి పాడుతున్న గానానికి సగంగ్రామంలోని ప్రజలు మేల్కొంటారు. సూర్యోదయానికి ముందే కన్నెపిల్లలు,ముతైయిదువులు వీధి వాకిళ్ళ ముందు రోడ్డు మీద కళ్ళాపు చల్లి ముగ్గులు వేస్తుంటారు. ఆ ముగ్గులలో వుంచిన గొబ్బెమ్మల అలంకరణల అందాలను చూస్తూ వాటి ముందు నిలబడి హరిదాసులు కీర్తనలు పాడుతూంటే ఆ ఇంటిగృహిణి వారికి బియ్యాన్ని ఇస్తుంది. అప్పుడు హరిదాసులు పాడే పాటలకు రామగాన స్తోత్రాలకు మానసికోల్లాసంతోపాటు ఆనందం కూడా ఆ గ్రామీణులకు కల్గిస్తారు.

గ్రామాలలో జరిగే ఉత్సవాలు,జాతరలు,తీర్థాలు,కొలువులు కార్యక్రమాలలో జానపద కళాకారుల ప్రదర్శనలు ఎక్కువగాఉంటాయి. అందులోనూ గరగాటవాళ్ళు,డప్పులవాళ్ళు, ప్రదర్శనలు తప్పనిసరిగా ఉంటాయి. ఈ కళాకారుల కళాప్రదర్శనలు సి.యస్.రావుగారు తన శివగంగ నవలలో చిత్రించిన విధానాన్ని చూద్దాం.

చింతలూరులో నూకాలమ్మ తీర్థానికి జనం ఎక్కువగా వస్తారు. అమ్మవారి ఆలయం ముందు గరగాటవాళ్ళ, డప్పులవాళ్ళు తమ విద్యలను ప్రదర్శిస్తుంటారు.

గరగాటలో ఆ ఊరి చాకళ్ళు ఆ చుట్టుప్రక్కల మంచి పేరున్నవాళ్ళు. నాలుగు గరగలు ఆడుతున్నాయి. రెండు పూలగరగలు,రెండు సాదాగరగలు. పూల గరగలు పొడుగ్గా శంఖు ఆకారంలో ఉంటాయి. మామూలు గరగలు చీర కట్టి పడగ ఆకారంలో ఉంటాయి. చాకళ్ళు ఈ గరగలను తమ నెత్తిపైన చుట్టుకున్న తలపాగాల పై నుంచీ డప్పు దరువుకు అనుగుణంగా అడుగులేస్తూ, అభినయిస్తూ, ఆడతారు. అది చక్కనైన జానపద నృత్యం. అలా ఆడుతున్న వారిలో

---

1. రుంజ మ్రోగుతూనే ఉంది,ఆచార్య పులికొండసుబ్బాచారి,పుట: 2.

ఒకరికి శివమెత్తి పూనకమొస్తుంది. ఆ పూనకం వచ్చినప్పుడు సాంబ్రాణీ పొగ వేస్తారు. హారతి కర్పూరం ముద్ద వెలిగించి ఇస్తే నోట్లో వేసుకుని మింగేస్తాడు. ఆ పూనకం వచ్చినప్పుడు కోడిని చేతికి అందిస్తే మెడ ఇవతలి పక్కకూ,మొండెం అవతలి పక్కకూ గిల్లిపారేస్తాడు. ఇది ప్రతి సంవత్సరం జరిగే సంబరం ఆ సంబరాన్ని చూడటానికి ప్రజలు,భక్తులు వారి చుట్టూ మూగుతారు. ఆ గరగాలకు అక్కడికి మూగిన భక్తులు భక్తి పారవశ్యంతో ఆనందాన్ని పొందుతారు.

డప్పులవాళ్లు సమిష్టిగా ప్రదర్శన చేస్తారు. ప్రజలను,భక్తులను ముఖ్యంగా కుర్రకారును ఉర్రూతలూగిస్తుంది. చిందులు వేయటం,డాన్సులు ఆడటం చేస్తుంటారు. గరగల ముందు కూడా డప్పులు వాయిస్తుంతారు. తీర్థాలలో జంతు బలులు ఉంటాయి. కాబట్టి వాటి ముందు ఈ కళా ప్రదర్శన ఉంటుంది. అందులో ఎనబోతులను బలిచ్చే సమయంలో దాన్ని చక్కగా అలంకరించి తీసుకువస్తూ,దాని ముందు డప్పుల చప్పుళ్ళతో నృత్యాలతో అరుపులు, కేకలూ,ఈలలూ వేసుకుంటూ కోలాహలంగా నూకాలమ్మ దేవత ముందుకు వస్తారు. ఆ డప్పు కళాకారులు వాయించే డప్పుల శబ్దానికి (జజ్జనక....జజ్జనక...జనరే) ప్రజలలో ఎప్పటికీ ఆనందం కలుగుజేస్తూనే ఉంటుంది.

ఆ విధంగా దొమ్మరివాళ్ళు శారీరక విన్యాసాలకు,గరగాటగాళ్ళ గరగల నృత్యానికి, హరిదాసుల నాద గానాలకు,డప్పుల వాళ్ళ శబ్ధ లయాత్మకత విన్యాసాలకు ప్రజలలో,భక్తులలో ఆనందమేగాక మానసిక చైతన్యమూ కలుగుతుంది అని సి.యస్‌రావు చిత్రికరించారు.

### 3.4.1.2. శాస్త్రీయ/లలిత కళాకారుల చైతన్యం:-

మానవుడు జన్మచేత పశువు అయినా సాధన బలంచేత,సంస్కార సంపాదన చేత, పశుదశావరణాన్ని (పశులక్షణాల్ని) అతిక్రమించి,మానవత్వంలో స్థిరపడి మాధవత్వాన్ని కూడా అధిగమిస్తున్నాడు. ఈ విధమైన సంస్కారానికి ఉపయుక్తమయ్యే సాధనాల్లో చాలా సుకరమైనవి లలితకళలు అని బొడ్డుపల్లి పురుషోత్తంగారు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

కళాకారులు,రచయితలు సమాజంపట్ల,మానవాభ్యుదయంపట్ల విశ్వాసాన్ని ప్రజల్లో కల్గించాలి. వారిలోని నైరాశ్యాన్ని చీల్చి చెండాడి ఆశాజీవులుగా తీర్చిదిద్దాలి.

శాస్త్రీయత అంటే లాక్షణికులు నిర్ధేశించిన నియమ నిబంధనలకు కట్టుబడిఉండేది. శాస్త్రీయ కళలనే లలిత కళలు అని కూడా పిలుస్తాం. వాటిని ఆంగ్లంలో FineArts అంటాం. అందులో సంగీతం,సాహిత్యం,శిల్పం,చిత్రలేఖనం,నృత్యం,నాటకం,సాహిత్యంలాంటి మొదలైనవి. వాటిల్లో సాహిత్యం అనేది ఒక ప్రత్యేకమైన శాఖగా ఫరిడమిల్లింది.

భారతదేశం సంస్కృతిసాంప్రదాయాలకు పుట్టినిల్లుగా చెప్పుకుంటే ఆ సంస్కృతిలో భాగమైన కళలను గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సి ఉంది. భారతీయ కళలు సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవులేగాక వినోద విజ్ఞానసారస్వతాలుగా రూపుసంతరించుకున్నాయి. ఆ కళలను లలితకళలుగా చెప్తాం. ఆ కళలలో ఆయా దేశ జానపద జీవన శైలి, వాతావరణాలని దర్శించవచ్చు.

కవిత్వంరాసినా, పాటపాడినా, చిత్రంగీసినా, నాట్యంచేసినా, శిల్పంచెక్కినా, గానం చేసినా, రూపకాన్ని ప్రదర్శించినా అది కళే, ఆ వ్యక్తి కళాకారుడే. కళాకారుడు చాతుర్యంతో చేసే కళాసృష్టి చతుర్ముఖుని సృష్టి కన్నా మిన్న అనడం సాహసం కాదు. కళాసాధనకై తమ జీవితాల్ని అంకితం చేసిన కళారాధనా తత్పరులెందరో! వారుధన్యులు. వారి ప్రతిభ ప్రశంసార్హం. వారి కీర్తి చిరస్మరణీయం. నిజమైన కళాకారుడు తనకు ఎదురయ్యే సాధక బాధకాల్ని కష్టనష్టాల్ని గణింపక కళారాధనా నిమగ్నుడై తద్వారా అనిర్వచనీయమైన ఆనందాన్ని అనుభవిస్తూ, పలువురికి అందజేస్తాడు. కళాజగత్తులో జీవిస్తుంటారు, కళ వారిలో జీవిస్తుంటుంది.

శిల్పకారులు, చిత్రలేఖకకర్తలు, నాట్యనృత్యకారులు, సంగీతకర్తలు, గానకళాకారులు, వాయిద్యకారులు, నాట్యగత్తైలు, నాటకకర్తలు, సాహిత్యకారులు మొదలైన వారిని శాస్త్రీయ కళాకారులు లేక లలిత కళాకారులుగా పేర్కొంటారు.

పూర్వకాలం నుండి తెలుగువారు లలిత కళలన్నింటిలో మహోన్నత స్థానం వహించి ఇతర దేశాల వారికి మార్గదర్శకులై ఉన్నారు. శిల్పంలో, చిత్రలేఖనంలో, సంగీతంలో, నాట్యంలో, కవిత్వంలో, ఆలయ నిర్మాణంలో, ఇతర కళా వాస్తు నిర్మాణ పరిశ్రమలో ప్రాచీనకాలం నుండి తమ ప్రత్యేకతను, ప్రతిభను, ప్రజ్ఞను ప్రదర్శించారు.

లలిత కళా స్వరూపాలు సంగీతం, కవిత్వం, చిత్రలేఖనం, శిల్పం, నృత్యం, నాట్యం, ఆలయ నిర్మాణాలుగా ఉన్నాయి. ఈ విద్యలు పూర్వకర్మ సముపార్జిత శక్తి వలన జనించాయి. అందరికి భగవంతుని నీడయైన ప్రకృతినిచూసి ఆనందించే లక్షణం ఉంది. ఆ ప్రకృతి భౌతికరూపంగా మనోమాయరూపంగా, బుద్ధిపూర్వకంగా, ప్రత్యక్ష్యమవుతూ ఉంటుంది. ఆసమయంలోఆప్రకృతిలో తన మనస్సుకిగాని, హృదయానికిగాని, ఆత్మకుగానీ, ఆనందం కలిగించితే ఒక దృశ్యం, ఒక రూపం, ఒక జీవితం, ఒక భావం, కళా శక్తి కలిగిన రసజ్ఞునికి గోచరించినప్పుడు అతనిలో వుండే కళాశక్తి పైకి ఒక స్వరూపంగా జన్మించాలని ఆ వేదన పొందటం చేత కళా స్వరూపం ఉద్భవిస్తుంది. ఆ కళాస్వరూపంలో ముఖ్యలక్షణం ఆనందం. కళాసృష్టి భావ స్వరూపమైతే కవిత్వం, వర్ణ స్వరూపమైతే చిత్రలేఖనం, మూర్తి స్వరూపమైతే శిల్పం, అంగవిక్షేప స్వరూపమైతే నృత్యము, గాన రాగ స్వరూపమైతే సంగీతం, భావన స్వరూపమైతే ఆలయం అవుతుంది.

అంతర్జాలం ప్రభావంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిపోయింది. దానితో ప్రజల జీవితాలలోనేగాక, లలితకళల్లో కూడామార్పును కల్గించింది. ఆ మార్పు విశృంఖలంగా తయారయింది. దాని బారినుండి మన యువలోకాన్ని కాపాడవలసి బాధ్యత లలిత కళాకారుల భుజ స్కంధాలపైననే మోపబడింది. ఆ యువజనాన్ని ఉద్ధరించే, ప్రభోదించే రచనల ద్వారా ప్రశాంతంగా, ప్రసన్నంగా కళాప్రదర్శనల ద్వారానే జరుపవలసి ఉంది.

చిత్రకారులు, శిల్పకారులు, నాట్యగత్తెలు, నృత్యకారులు, సంగీతకర్తలు, నాటక కళాకారులు, వాయిద్యకారుల యొక్క కళా నైపుణ్యాలను, కళా ప్రదర్శనలను వాటి గొప్పతనాలను గురించి సంక్షిప్త పరిచయం చేసిన తర్వాత రచయితలు తమ సాహితీ రచనల్లో ఎంత చక్కగా చిత్రీకరించారో చూపించి, రచయిత సి. యస్. రావుగారు కూడా తన నవలల్లో ఎంతగా వివరిస్తూ చైతన్యాన్ని కల్గించారో చర్చిద్దాం.

**చిత్రకారులు: -**

చిత్రకారులు తన చిత్రలేఖనంలో వివిధ రంగులను ఉపయోగించి రకరకాల చిత్రాలను, కాన్వాసుపైన, గోడలపైన, గచ్చువేసిన నేలపైన, చెక్కలపైన, వస్త్రాలపైన, లోహపు రేకులపైన, చర్మాలపైన, కాగితంపైన, ప్లాస్టిక్ షీట్స్‌పైన, అద్దాలపైన చిత్రీకరిస్తారు.

ఒక వ్యక్తి రూపాన్ని రేఖలతో, రంగులతో భుజాల వరకు గీయటం, ప్రకృతి దృశ్యాలను చిత్రించటం, ఒక ఘటనను, దృశ్యాన్నిగాని సూక్ష్మవివరాలతో వర్ణనాత్మకంగా చిత్రించటం, అచేతనమైన వస్తువులను గీయటం, దేవతామూర్తుల చిత్రాలు, మతపరమైన విగ్రహాలు గీయటం, రాజకీయ, సాంఘిక, ఆర్థికరంగాల్లో దురాచారాలను వ్యక్తుల పోకడలను సున్నితమైన రీతిలో విమర్శిస్తూ, వ్యంగ్య ధోరణిలో కార్టూన్ చిత్రాలు చిత్రించటం, అసలు విషయాలను చిత్రీకరించక వాటికి ప్రతీకలను చూపి భావాన్ని ఊహించుకునేటట్లు చేసే సింబాలిజాలను చిత్రించటం జరుగుతుంది.

తెలుగు చిత్రకారులు సంస్కార భావాలున్న చిత్రాలను అద్భుతంగా ప్రదర్శిస్తారు. బాపూ రేఖా చిత్రాలు, గిరీశాన్ని, మధురవాణీని, కిన్నెరసానినీ, ఎంకినీ తన చిత్రాల్లో ప్రదర్శిస్తూ ప్రేక్షకులకు సంస్కారభావాలు కలిగేటట్లు చేస్తారు.

ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో ఒక కమ్యూనిస్టు. తాను నమ్మిన విలువలకోసం పోరాడటంలో కళ ఆయుధమని నమ్మాడు. అందుకే నా డ్రాయింగులు, నా పెయింటింగ్‌లు నా ఆయుధాలు అని చెప్పగలిగాడు. నిజమైన విప్లవకారుడిగా నా కళ ద్వారా పోరాడాను అని ప్రకటించాడు.

**శిల్పకారులు: -**

శిల్పకారులు తయారుచేసే శిల్పాలు ఒక జాతి సంస్కృతి నాగరికతా కళావైభవాన్ని వెల్లడిచేస్తాయి. ప్రకృతి దృగ్గోచర విషయాలకు,మానవుల హృదయంలో ఉదయించే భావాలకూ రూపకల్పనచేయటం శిల్పకళలో విశిష్టత శిల్పాలు తయారుచేసే విధానాలనుబట్టి మూడు రకాలుగా తయారుచేస్తారు. అవి

**1.కార్వింగ్:** శిలలతోనూ, కొయ్యతోనూ, దంతపు ముక్కలను చెక్కి, విగ్రహాలు తయారుచేస్తారు.

**2.కాస్టింగ్:** కంచు,బంగారం,వెండి,రాగి,ఇనుము,మొదలగు లోహాలు కరిగించి,అచ్చులోపోసి బొమ్మలు తయారుచేస్తారు.

**3.మౌల్టింగ్:**మట్టి,పింగాణి,గాజుబొమ్మలనుచేతితోచేసిగాని,అచ్చులసహాయంతోగాని, ఆవములోకాల్చి తయారుచేస్తారు.

శిల్పాచార్యులు శిల్పాలు తయారుచేసిన తర్వాత నగిషీ పనిచేయడంతో ఆశిల్పం అత్యంత మనోహరంగా ఉంటుంది. శిల్పకళలో తెలుగువారి శిల్పకళ(ఆంధ్రులశిల్పం,అమరావతీశిల్పం, కాకతీయులశిల్పం)దేశీయుల్నేగాక విదేశీయుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. శిల్పకారులు శిల్పాలు సృష్టించేటప్పుడు అవి తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేటట్లుగా ఉండాలి.

**నృత్యకారులు-నాట్యగత్తెలు: -**

నృత్యకారులు,నాట్యగత్తెలు తమ నృత్యకళాప్రదర్శనల ద్వారా ఉత్తేజితుల్ని చేస్తారు. అది

1.నృత్యంలో సంగీతం,పాటలులేకుండా అభినయించుతూ పక్కవాయిద్యాలు మాత్రంవుంటాయి.

2.ఒక ప్రసిద్ధమైన కథను కలిగివుంది,అందలి పాత్రలను,గానమును అందుకు తగిన అభినయంతో పోషించుట.

3.ఒక పాట యొక్క అర్థంను తెలుపుటకు తాళ,లయబద్ధంగా హావ,భావయుక్తంగా అంగ విన్యాసముల ద్వారా అభినయించుట.

ఒక వ్యక్తి పాల్గొంటే సోలో ఫెర్ఫార్మెన్స్,ఇద్దరు ఉంటే జంట నృత్యం,పెక్కుమంది పాల్గొంటే సామూహికబృందం/గ్రూప్ డాన్స్‌గా పిలుస్తాం.

శాస్త్రీయనృత్యకళ మార్గ,దేశీ అనే రెండు రకాల పద్ధతులు ఉన్నాయి. నృత్యకళకు ప్రాచుర్యం కల్పించింది దేవదాసీలు. భగవంతున్ని నృత్య సంగీతాదులతో ఆరాధించు కళారాధాకులు దేవదాసీలు. వారు ప్రదర్శించే నృత్య కళకు నాట్యధర్మి,లోకధర్మి అనే రెండు విధాలుగా ఉంటుంది.

నాట్యధర్మి మార్గపద్ధతికి,ఆరాధన నృత్యాలు దేశీపద్ధతికి చెందినది.దేవాలయాలలో దేవుని సాన్నిధ్యములలో చేయబడేనృత్యాలు,ఆరాధనానృత్యాలు.ఇవిశాస్త్రీయపద్ధతుల అనుసరించి దేవదాసీలచే చేయబడుతుంది.దేవాలయాలలో ఆయా దేవతలను అనుసరించి వారి ప్రీత్యర్థమై ప్రత్యేక కరణాంగహారాలు ప్రదర్శించుట.

లోకధర్మి దేశీపద్ధతి.వినోద నృత్యాలు దేశీపద్ధతికి చెందినదై ఉంది.కళ్యాణ మండపంలో స్వామికొలువైఉండగా చేసే కేళికయు,ఆలయం వెలుపల ఆరాధనకై వచ్చిన భక్తుల వినోదార్థము చేసేటువంటి కలాప,యక్షగాన,భాగవతములు మొదలైనవి ఈ పద్ధతికి చెందినవే.

నాట్యగత్తెలు,నృత్యకారులు తమ నృత్య,నాట్య ప్రదర్శనకు కొన్ని సమయాలను వివిధ లాక్షణీకులు తమ గ్రంథాలలో నిర్ధుష్టంగా పేర్కొన్నారు.అందులో

"1. భరతుడు తన 'నాట్యశాస్త్ర' గ్రంథంలో 4వ అధ్యాయంలో 266-267 శ్లోకాలలో

2. నందికేశ్వరుడు 'అభినయ దర్పణం' గ్రంథంలో 23-25 శ్లోకం

3. జాయపసేనాని 'నృత్య రత్నావళి' గ్రంథంలో మొదటి అధ్యాయం 18 శ్లోకం

4. పోలూరి గోవిందకవి 'రాగ తాళ చింతామణి' గ్రంథంలో 13వ పద్యంలో

5.మాతృభూతయ్య 'అభినయదర్పణం'గ్రంథంలో 13వ పద్యంలో"[1]వివరించారు.

ఆ ప్రకారంగా సహజంగా సర్వలోకానికి నృత్యం ఇష్టమైనది.మంగళ ప్రధానమైనది. వివాహం,పుత్రపుత్రికా జననం,ఆవాహం (భార్యతో కలిసి అల్లుడు మామ గారింటికి వెళ్లటం) ప్రమోదం,అభ్యుదయం,రాజులపట్టాభిషేకం,గొప్పఉత్సవం,పురప్రవేశం,గృహప్రవేశం, పండుగలు,పబ్బాలు,దేవోత్సవాలలో,యజ్ఞంపరీక్ష,విజయానందం,దేవాలయాదిప్రతిష్ట, ఇష్టార్థసిద్ధి,దేవపూజ,దేవతలు రాజులు నరుల ఊరేగింపుల్లో అన్ని సమయాల్లో శుభాలను కోరుకునే వాళ్ళు ఈ సందర్భాలలో నృత్య నాట్యప్రదర్శనలను ఏర్పాటు చేసుకోవటం సర్వ కాలాలలో శుభ ప్రదర్శనమైనదని చెప్పటం జరిగింది.

ఈ విధంగా లక్షణకర్తలు నిర్దేశించిన నృత్య,నాట్య సమయాలను దృష్టిలో పెట్టుకుని తెలుగు సాహిత్యంలో కవులు వివాహం,పుత్రజననం,పరీక్ష,దైవసన్నిది,రాజసన్నది,పురప్రవేశం, విజయోత్సవం,ప్రమోదం,పట్టాభిషేకం,యజ్ఞం మొదలైనవేకాక దైవస్తుతుల్లోనూ,వివిధ వర్ణనలతోను,వేశ్యలు మునుల తపోనిష్టకు భంగం కలిగించే సందర్భాలలో నృత్య,నాట్య ప్రస్తావనలు చేసారు.

---

1.తెలుగు నృత్యకళాసంస్కృతి,ఆచార్య కె.కుసుమారెడ్డి,పుట:121-124

తెలుగు సాహిత్యంలో నృత్య నాట్య ప్రస్తావనలు చేయని కవులు లేరని చెప్పవచ్చు. నన్నయ్య నుండి నేటి వరకు ప్రతి రచయిత ఏదో ఒక సందర్భంలో కొద్దో గొప్పో నృత్య నాట్య ప్రస్తావనను చేసే ఉన్నారు. అందులో నవలా ప్రక్రియలో విరివిగా నృత్య ప్రదర్శనను గురించి విపులీకరించడానికి చక్కని వేదిక అని చెప్పవచ్చు.

**సంగీతకారులు: –**

ఓ గాయకా ! ధనికుల అలంకృత నాట్య గృహాల్లోని అమృతపు సోనలు కురిపిస్తే ఏం ప్రయోజనం? దీనులు,కోట్లాది ప్రజలను నీ పాటలతో ఉత్తేజపరుచు,మేల్కొలుపు,వారిలో చైతన్యాన్ని ప్రేరేపించు నీ గొప్పతనానికి రాచబాట అదే అంటాడు మాక్సిమ్ గోర్కి.

సంగీతకారులు అంటే రాగ తాన గాయకులను వాయిద్యకారులుగా కూడా పేర్కొంటాం. మానవులకు ఆనందాన్ని,ఉత్తేజాన్ని,ప్రశాంతతను కలిగించెడి మధురకళను సంగీతం అంటాం. కళాకారులు తమ సృజనాత్మక శక్తిచే విశ్వ జన మనోరంజకంగా శృతులను సమ్మేళనం చేసి గాత్రమునందుగాని,వాద్యమునందుగాని ప్రదర్శించేది సంగీత కళ. సంగీతంలో ఏడు స్వరాలేగాక రాగము,లయ,స్థాయి,నాదము,శృతి,తాళము,బాణీలు ఉంటాయి. ఈ సంగీతం ద్వారా ప్రజలలో అత్యంత సలువుగా చైతన్యాన్ని కల్గించవచ్చు. సంగీతానికి ప్రాముఖ్యత లేకుండా భక్తి రస ప్రధానమైన రచన కీర్తన.

తరతరాలుగా తెలుగు వారి సంగీత వాద్య పరికరాల్లో ఒకటైన వీణ తెలుగు సంస్కృతిపై ఒక చక్కటి ముద్ర వేసింది. ఇప్పటికీ అందమైన సరస్వతి వీణలను తయారుచేసే కళాకారులు మననేలపైన వుండి అలనాటి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, ఈ తరం వారికి అందిస్తూనే వున్నారు. సంగీతకారులునే వాయిద్యకారులు అని పిలుస్తారు. అందులో వీణ,వేణువు, మృదంగాలను వాద్యత్రయమంటారు. ఈ మూడింటిలోనూ వీణకు విశిష్టత ఉంది. ఒక్కో వీణకు ఒక్కో పేరుంది. వీణను వాయించే వారిని వైణికులు అంటారు. తెలుగు నేలలో విజయనగరం, పిఠాపురం, బొబ్బిలి, నూజివీడు సంస్థానాలు వీణకు పెద్ద పీట వేసి, వైణికులను ప్రోత్సహించారు.

**నాటకకళారులు: –**

నాటక కళాభ్యుదయం ఆధారంగా ఒక జాతి సంస్కృతి యొక్క ఔనత్యం నిర్ణయించవచ్చు. నాటకం అనేది సంఘంలోని అవకతకలను దుయ్యపట్టడానికి ప్రయోగించేవి. ఇది ప్రజల నిత్య జీవితంలో మిళితమై ఉంటుంది. ప్రజల సాంఘిక సాంస్కృతిక జీవితాల్లో తేడాలు ఉండటం వల్ల నాటకాల్లో కూడా రకాలు ఏర్పడ్డాయి. లలిత కళలన్నింటిని కూడా ఇందులో ప్రదర్శించవచ్చు.

మన తెలుగు సాహిత్యంలో లలితకళలు ప్రస్తావనలు చేయని రచయితలుకాని, కవులుకాని లేరని చెప్పవచ్చు.వారు తమ రచనా వ్యాసంగాలలో ఏదో ఒక రూపంగా లలితకళలను సృజిస్తూనే ఉన్నారు.అన్ని రచనా ప్రక్రియల్లో ఏదో ఒక సందర్భాన్నిబట్టి,విశేషాలనుబట్టి,వాటిని ఏదో ఒక రకంగా సృష్టిస్తూనే ఉంటారు.లలిత కళా స్వరూపాలైన చిత్రలేఖనం,శిల్పం,నృత్య నాట్యాలు,సంగీతం,నాటక కళా ప్రదర్శనలను రచయితలు తమ నవలల్లో వివరించటం జరిగింది.అందులో కవిసామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణ నవలల్లో నృత్య నాట్యాలను,అడవిబాపిరాజు నవలల్లో భావుకత, చిత్రలేఖనం,శిల్పాలు,వర్ణనలు ఉంటాయి. అలానే సి.యస్.రావుగారి నవలల్లో కూడా చిత్రలేఖనం,శిల్పం,నృత్యనాట్యాలు,సంగీతకర్తల ప్రదర్శనలు,నాటక కళాకారుల నటనా విశేషాలు వాటి ద్వారా యువ లోకానికి(యువ కళాకారులకు)చైతన్యాన్ని కల్గిస్తున్నారు.

సి.యస్.రావుగారి నవలల్లో లలిత కళాకారులు కళానైపుణ్య ప్రదర్శనలు ఇలా వున్నాయి.

1.హంసమంజీరాలు నవలలో శిల్పాచార్యుడు విష్ణుశర్మ,నృత్యగత్తై రాధ.

2.కాంచనకుటీరం నవలలో చిత్రకారుడు రాజేష్,

వీణా వాయిద్య కారిణులు రాజేశ్వరి,శ్రావణి, కళ్యాణిలు.

3.ప్రేమమజిలీలు నవలలో నాట్యగత్తై కిన్నెర నృత్యం.

4.రాతిపువ్వ నవలలో నాటకకళాకారిణి మంజుల చైతన్యాలు కన్పిస్తాయి.

1.హంసమంజీరాలు అనే నవలలో శిల్పాచార్యుడు విష్ణుశర్మ ఉంటాడు.వేణుగోపాల స్వామి ఆలయంలోని విగ్రహం పక్కకు వరగటంచేత,మెడ దగ్గర బీటలు వారటం చేత పున:ప్రతిష్ట కోసం ద్వారక నుండి తెప్పించిన నల్లరాయినిచెక్కి విగ్రహాన్ని తయారు చేస్తుంటాడు శిల్పాచార్యుడు. ప్రతిష్ట జరిగేదాకా ఎంత తీర్చిదిద్దిన మూర్తి అయినా రాయే కదా!ప్రతిష్ట జరిగాక రాయి కూడా స్వామేకదా!అన్నీ తెలిసిన వారు నరుడి కంటపడితే నల్ల రాయి కూడా పగులుతుందంటారు. అందుకే మేలు ముసుగులు కప్పి శిల్పాన్ని చెక్కుతుంటారు.కాని పూజారి, ధర్మకర్తలు రావడంతో శిల్పచౌర్యం జరిగిందని అంటాడు.కారణం ఆ మూర్తి ముఖంలో ఆ దేవాలయంలోని దేవదాసీ ముఖకవళికలు కన్పించాయని చెప్తాడు.శిల్ప సాంప్రదాయం ప్రకారం నేత్రాలు దిద్దిన తర్వాత పున:ప్రతిష్ట జరిగేదాకా ఎవరి కంటా పడనివ్వకుండా చూడటం,విగ్రహంపై పట్టు పీతాంబరాలు కప్పి,పాదపీఠాలకు నగీషీలుచెక్కుతుంటారు.శిల్పాలుచెక్కే కళాకారులు రూపాన్నిబట్టి,వ్యక్తినిబట్టి, దేవున్నిబట్టి చెక్కుతుంటారు.అలా వేణుగోపాలుని విగ్రహాన్ని చెక్కేముందు ఆ ముఖ కవళికలులో

స్త్రీరూపాన్ని చెక్కుతారు.ఎందుకంటేశిల్పాలలో స్త్రీ,పురుషులిరువురూ సమానమే,అని స్త్రీ లేకుండా పురుషుడు,పురుషుడు లేకుండా స్త్రీ అనేది ప్రకృతిలో భాగమే అనే భావాన్ని కల్గించి ఇరువురూ సమానమే అనే అర్థాన్ని కల్గిస్తారు.

హంసమంజీరాలు అనే నవలలో దేవదాసీ అయిన రాధ అనే నృత్యగత్తె ప్రదర్శన తెలుపుతుంది.దేవాలయంలో ఆరాధనకోసం విడువబడిన వారు దేవదాసీలు.కాబట్టి వేణుగోపాల స్వామి ఆలయంలో విగ్రహపునఃప్రతిష్ట జరిగిన తర్వాత స్వామి సన్నిధిలో నిండుసభముందు పదిసంవత్సరాలు నుండి నేర్చుకున్న విద్యను తొలిసారిగా గజ్జెకట్టిఆడబోతుంది.నృత్యానికి కావల్సిన నటవంగం పలికే గురువు,ఇతర హంగుదారులు తమతమవాయిద్యాలతో సిద్ధంగా ఉంటారు.దేవదాసీరాధ,ఆమె చెలికత్తెలు మేలిముసుగులతో మేనాదిగి దేవాలయంలోకి ఉత్తర గోపురం నుండి ప్రవేశించి సభాస్థలికి చేరుకుంటారు.దేవదాసీ వెంట నాట్యాచారులు,ఇతర వాయిద్యకారులూఉంటారు.చక్కని జావళితో నృత్యాన్ని ప్రారంభిస్తుంది.అప్పుడు కృష్ణమరాయుడు దేవదాసీ పాదాలకి పారాణీ కెంపులు పొదవినట్లుంది అనగా గానానికి నాదం నృత్యానికి పాదమేగా ప్రాణం అని పూజారి అంటాడు.

2.కాంచన కుటీరం నవలలో చిత్రకారుడు రాజేష్ ద్వారా చిత్రలేఖనంలో మెలుకువలు, భావాలును తెలియజేయబడ్డాయి.గొప్ప చిత్రకారులు ఎప్పుడూ పరధ్యానంగా,ఏకాంతంగా వుండటం,ఆ పరధ్యానంలో రాత్రి పూట ప్రకృతి సౌందర్యం ఎలా ఉంటుందో చూడ్డానికి నిద్రలోనేలేచి వెళ్ళుతుండటం చిత్రకారుల లక్షణం.

రాజేష్ గొప్ప చిత్రకారుడు.ఎప్పుడూ ఒంటరిగా కూర్చొని కాగితం మీద ఏవేవో పిచ్చి గీతలుగీస్తూ,బొమ్మలు వేస్తుంటాడు.అతని అభిరుచిని తండ్రి గమనించి ఒక చిత్రకారుణ్ణి పిలిపించి చిత్రలేఖనం నేర్పిస్తారు.బొంబాయి స్కూల్ఆఫ్ఆర్ట్స్‌లో చిత్రలేఖనం, పెయింటింగ్ నేర్చుకుంటాడు. ఎప్పుడూ పరధ్యానంగా తన లోకంలో తాను వుంటూ ఎవరితో ఎక్కువ మాట్లాడకుండా, కుంచెలతో,టీరంగులతో అతని గదిలో గీసిన బొమ్మలు ఉన్నచిన్నఆర్ట్స్‌గ్యాలరీలా ఉంటుంది. ఆ బొమ్మలను,వర్ణచిత్రాలను కళ్యాణి ఎంతగానో మెచ్చుకునేది.ఒకసారి రాజేష్ ఈజిల్‌కు కాన్వాస్‌ఫ్రేంను తగిలించి,కళ్యాణిని నిలబెట్టి చూస్తూ స్కెచ్ గీస్తుంటాడు.తన బొమ్మ గీయించుకోవటం కోసం కదలని బొమ్మలా నిలబడిన కళ్యాణి ముఖంలో నవ్వుకోసం గిలిగింతలు పెట్టడంతో కొత్తకొత్త వింత అందాలు చూస్తాడు.బొంబాయిలో ఎందరో మోడల్ గరల్స్ చిత్రాలు గీసిన ఏ ఒక్కరిలోనూ ఈ క్షణంలో కళ్యాణి ముఖంలో కన్పించిన అందాలు కన్పించలేదని అనుకుంటూ కుంచెతో ఆమె చిత్రపటానికి జీవాన్నిపోయటానికి ప్రయత్నం చేస్తుంటాడు. కొంతకాలం తర్వాత కళ్యాణి కనిపించకపోవడంతో తాను గీసిన కళ్యాణి అసంపూర్ణ చిత్రాన్ని

కుంచెతో దిద్దుతూనే ఉంటాడు.రోజులో ఒక గంటా,రెండు గంటలో కాదు,ఆమె అదృశ్యమైన నాటి నుండి తన మనస్సులో ఉన్న కళ్యాణి సంపూర్ణ రూపాన్ని తన కుంచెలో కాన్వాన్ మీదకి దించడానికి తాపత్రయపడుతూనే ఉంటాడు.ఆ చిత్రపటాన్ని పదేపదేచూస్తూ ఆమె ఒంపుసొంపుల్ని తన కుంచెతో సరిచేస్తూ,కాలంగడుపుతూనే ఉంటాడు.

కాంచనకుటీరం అనే నవలలో వీణ వాయిద్య కారిణులు రాజేశ్వరి,శ్రావణి,కళ్యాణిలు ఉంటారు.వారెవ్వరూ కూడా వేదికల మీద కళాప్రదర్శనలు చేసినవారు కాదు.కాని భారతీయ సంప్రదాయం అనుసరించి భర్తకు ఏకాంతమందిరంలో వున్నప్పుడు భార్య అనుకూలంగానే వుండాలని,వారికి మానసికానందాన్ని కల్గిస్తుండాలి.అలా రాజేశ్వరి కూడా తన భర్తకు ఏకాంతంలో,తమ పడకగదిలో వీణను వాయిస్తూ,అష్టపదులు ఆలపిస్తూ,గానాలాపన చేస్తుంటే తన భర్త కన్నులు మూసుకుని తన్మయత్వంతో వినేవాడు.వారిరువురికి నచ్చిన రాగం కళ్యాణి రాగం రాజేశ్వరి వీణనుచేపట్టి వాయిస్తుంటే సరస్వతినే మురిపిస్తున్నానని భర్త పొగుడుతాడు.

రాజేశ్వరి తనకు తోడుగా కాశ్మీర్ నుండి తీసుకుని వచ్చిన శ్రావణికి వీణను నేర్పిస్తుంది.శ్రావణి కూతురు కళ్యాణికి చదువుతోపాటు సంగీతం నేర్చుకుంటుంది.బాలీసుమీద వున్న వీణ దగ్గరకు వెళ్ళి దాని మీద కప్పిఉన్న ముఖమల్ గుడ్డ కప్పును తీసి శుభ్రంచేసి,వీణను తీసుకుని శ్రుతి చేస్తూ స్వరాలు ఆలపించేది.

అలా రాజేశ్వరి,శ్రావణి,కళ్యాణిలు వారు నివశిస్తున్న కాంచనకుటీరం అనే దివాణంలో మాత్రమే వీణవాయిస్తూ జమిందారికీ,పరివారానికి ఆనందాన్ని ఉల్లాసాన్ని కల్గించేవారు.

3.ప్రేమమజిలీలలు అనే నవలలో కిన్నెర అనే నర్తకి నృత్యాన్ని ప్రదర్శిస్తుంది.వ్యాపారి మాధవరావు ఫ్యాక్టరీవార్షికోత్సవంలో సాంస్కృతికకార్యక్రమలలో భాగంగా కిన్నెర అనే నర్తకిచేత నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేస్తాడు.ఆ ప్రదర్శనకు అతిథిగా వచ్చిన నారాయణరావు,ఆమె నృత్యప్రదర్శనను గురించి తన స్పందనను తెలియజేస్తాడు.కిన్నెర శాస్త్రీయనృత్యంలో నిధిఅని, తారాశశాంక నృత్యనాటిక చూస్తున్న ప్రేక్షకులలోని ప్రతి పురుషుడు ఆమెను వేదిక మీద చూస్తూ,చంద్రుడైపోయాడని,ఆమె కళ్ళతోటే ప్రేమకావ్యాలనూ,శృంగార సూక్తులను ప్రేక్షకులకు చవిచూపించింది.నృత్యకళావాహినిలో తనివి తీరా జలకాలాడి,ఇప్పుడిప్పుడే తనువులను తడియార బెట్టిన రసజ్ఞులైన ప్రేక్షకులకు నమస్కారాలు అంటాడు.గాయకుడు గుడ్డివాడైనా ఫరవాలేదు. చిత్రకారుడు చెవిటివాడైనా ఫరవాలేదు.వైణికుడు కుంటివాడైనాఫరవాలేదు.కాని నటుడు,నర్తకీ, ఏఅంగవైకల్యమున్నా పనికిరారు,రాణించరు.కిన్నర,కింపురుష,గంధర్వకన్యలు ఆటపాటలకూ, అందచందాలకూ ఆటపట్టని పురాణాలు,కావ్యాలు చెప్పగా విన్నాం.కాని నేడు కిన్నెర నృత్యాన్ని

చూసాం అని పొగుడుతాడు. తర్వాత కిన్నెర తన ఇంటికి నారాయణరావును ఆహ్వానించి అతని ముందు ఏకాంతంగా నృత్యం చేస్తుంది. చక్కటి జావళితో నృత్యం ప్రారంభించి,అభినయంలోకి శృంగారాభినయం,విరహావిన్యాసాలూ,మత్తెక్కించేటట్లు చేస్తుంది. ఆనృత్యం దేవలోకంలోని దేవ నర్తకి గజ్జెకట్టినట్లు ఉంది అని నారాయణరావు అంటాడు. అలా నాట్యగత్తెలు,నృత్యగత్తెలు నేడు ఫంక్షన్‌లలో,ఉత్సవాలలోనేగాక ధనవంతులు,వ్యాపారుల ముందు కూడా ప్రదర్శనలు ఇస్తూ మానసికొల్లాసాన్ని కల్గిస్తూ తాము నేర్చుకున్న కళను బ్రగికించుకుంటున్నారు.

4. రాతిపువ్వు నవలలో మంజుల అనే రంగ స్థల నటి జీవితాన్ని తెలుపుతుంది. నాటక కళాకారిణి మంజుల పేదింట్లో పుట్టి పెరిగి పదమూడో సంవత్సరం నుండి రంగస్థలంలోకి నటిగా ప్రవేశించి నాటక సమాజంలో నటిగా, నటిస్తూ,కుటుంబాన్ని పోషిస్తుంది. నాటకాల్లో చేరిన తొలిరోజుల్లో మాటలు బాగా పలకలేక,ఉచ్ఛారణ స్పష్టంలేక సమాజ సభ్యుల చేత ఎన్నో మాటలు,అవమానాలు పడుతుంది. వాటిని భరిస్తూనే ఉత్తమ నటిగా ఎదుగుతుంది. ప్రలోభాలకు లొంగకుండాఎన్నడూ చేయకూడదని పనులు చేసేదికాదు. ఎన్నో సమాజాల వారి చేత మంచి నడవడిక కలిగిన నటిగా ప్రశంసలను అందుకుంది. నాటక కళాకారులు ఎప్పుడూ సమాజాభివృద్ధికే పాటుపడుతుంటారు. తమ నటన ద్వారా సమాజానికి ఎప్పుడూ కూడా చైతన్యాన్ని కల్గిస్తూనే వుంటారు. నాటకం ఒక కళ,నటీ నటులు కళాకారులు వారిని ఆదరించాల్సిన అవసరం సమాజానికి ఉందని తెలుస్తుంది.

పైన పేర్కొన్న లలిత కళాకారులు తమ కళలలో నైపుణ్యాన్ని పొంది దానిని ప్రజానీకానికి అందిస్తూఉత్తమసంస్కార భావాలు,విలువలను కల్గింపజేస్తున్నారు. శిల్పాచార్యులు, చిత్రకారులు, నృత్యగత్తెలు,వీణావాయిద్యకారిణులు,నాటకకళాకారిణిలు తమ కళలను లోకానికి చూపిస్తూ, ప్రతిభను కనబరుస్తూ తద్వారా ప్రజలకు,యువతీ,యువకులకు,కళారాధకులకు,కళాభిమానులకు మానసికానందం ద్వారా ఉల్లాసాన్ని,ఉత్తేజాన్ని కల్గిస్తూ వారిలో ఉన్న నిరాశ నిస్పృహలను తొలగించుకుని మానసికమైన ఉల్లాసాన్ని నూతనోత్సహాన్ని పొందుతూ చైతన్యాన్ని కలిగిస్తున్నారు.

ఆ విధంగా తన నవలలో శాస్త్రీయ/లలితకళాకారుల ద్వారా యువకులకు,పాఠకులకు, యువకళాకారులకు ప్రజలకు చైతన్యాన్ని రచయిత సి. యస్. రావు కల్గించారు.

### 3. 4. 2. సంస్కృతి క్షేత్రాల చైతన్యం-సంప్రదాయాల పరివర్తనం:-

సంస్కృతికి ఎన్నో రకాల నిర్వచనాలున్నాయి. భారతదేశ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణగారు 'సహనమేసంస్కృతి'అన్నారు. 'సహనమే సంస్కృతి'అనడంవల్ల మనోవికాసం, మానవతాదృక్పథం,సంస్కృతికి ప్రతీక అని భావించినట్లుంది. మానవశాస్త్రజ్ఞులు మానవుని

ప్రగతిలో ప్రతి సోపానమూ సంస్కృతిలో భాగమే అని భావిస్తారు.ప్రాథమికదశలో మనిషి చేసిన పనులు కూడా సంస్కృతిలో భాగం.

సంస్కృతి అంటే జీవన విధానం.జీవన విధానంలో మానవసంబంధాలు ముఖ్యం. అందులో మన సాంస్కృతిక వారసత్వాన్ని పరిక్షించడం ముఖ్యం.కవులు,కళాకారులు, రచయితలు,గురువులు,మేధావులు,ఉత్తమ సంస్కార భావాలు ప్రదరిస్తూ,ప్రబోధక రచనలు, బోధనలు చేయిస్తూ సంప్రదాయాలను పరివర్తనం చేయిస్తూ ప్రజల చైతన్యాన్ని కల్గించాలి.

తెలుగువారి సంస్కృతి అంటే కొన్ని వేలసంవత్సరాలనాటిది.ఈనాటి వరకు అది ప్రతి ఒక్క తెలుగు వారికి వారసత్వంగా సంక్రమించింది.ఏ జాతికైనా తమ సంస్కృతి పట్ల అవగాహన గౌరవం,అభిమానం ఉండాలి.మన వెనుకటి తరాలకు చెందిన రాజులు,అధికారులు,కవులు, కళాకారులు,తత్త్వవేత్తలు వంటి వారు మనకు అవగాహన కల్గించారు.

సాంస్కృతిక పరిరక్షణలో భాగంగా సంస్కృతికి నిలయాలైన క్షేత్రాల వైభవాలను, సంప్రదాయాలను పరివర్తింపజేస్తూ,ఆధ్యాత్మిక పెంపొందింపజేస్తూ నైతిక విలువలను,ధర్మం, సత్యం అనే మాటలు పలికేటట్లు చక్కని నీతివంతమైన సమాజాన్ని నిర్మించడానికి పాటుపడాల్సి ఉంది.తరతరాలుగా వంశపారంపర్యంగా వస్తున్న సంస్కృతిని పరివర్తింపజేసి రాబోవు తరాలకు సంస్కృతి సంప్రదాయాలను అందించి చక్కటి సమాజాన్ని నిర్మించాలి.

సంస్కృతి క్షేత్రాలు చైతన్యం-సంప్రదాయాల పరివర్తనం అనే భావనల్లో ఆధ్యాత్మికత దేవాలయాలు,పండగలు,ఉత్సవాలు,విగ్రహ ప్రతిష్ఠలు,జాతరలు,తీర్థాలు,కొలుపులులోని పూజా విధానాలేగాక దానాలు,ఆతిథ్యాలు,ఉమ్మడికుటుంబాలు,తిథులు,వారాలు,నక్షత్రాలు, నామకరణోత్సవాలు,వివాహం,ఆచారవ్యవహారాలు,సంప్రదాయాలు,శుభఘడియలు, నమ్మకాలు,గురువులు,పెద్దలదీవెనలు,విద్యాభ్యాసం,వాస్తుశాస్త్రాలు మొదలైన విషయాలు అన్నీ అందులో కలగలిపి ఉంటాయి.

ఈ భావాలన్నింటినికవులు,రచయితలు తమసాహిత్య వ్యాసంగాలలో ఇముడింపజేశారు. దానివలన పాఠకులలో చక్కని భావాలేగాక సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షించుకోవడానికి తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడానికి తోడ్పడతాయి.విస్తృతమైన నవలా ప్రక్రియలలో రచయిత చెప్పదలుచుకున్న భావాలన్నింటిని సమగ్రంగా చెప్పడానికి అవకాశం ఉంటుంది. రచయిత సి.యస్.రావుగారు తన నవలా సాహిత్యంలో తమ పాత్రల ద్వారా సంస్కృతీ క్షేత్రాలలో వెల్లువిరిసిన చైతన్యం,సంప్రదాయాలు పరివర్తనం చెందడాన్ని తెలియజేసారు.

సంస్కృతి క్షేత్రాలు చైతన్యంలో దేవాలయాలు ప్రముఖ పాత్రను వహిస్తాయి.అందులో భాగంగా జాతరలు,తీర్థాలు,విగ్రహప్రతిష్ఠలు,స్థాపనలు,వాస్తుశాస్త్రం,రథోత్సవాలు కాగా సంప్రదాయాల పరివర్తనంలో పండుగలు,ఉత్సవాలు,దానాలు,ఆతిథ్య సేవలు,వివాహ,విద్యా జననానామకరణోత్సవాలు,మరణ క్రతువులు,నమ్మకాలు,శుభఘడియలు,ముహూర్తాలు వస్తాయి.

తెలుగువారి సంస్కృతికేగాక యావత్ భారతీయ సంస్కృతి సభ్యతలకు నెలవులైనవి దేవాలయాలు.భారతీయఆధ్యాత్మిక వైభవానికి,ఆర్షసంప్రదాయ తాత్త్విక ఆలోచనా విధానానికి, లలితకళావికాసానికి సామాజిక నేపథ్యంలో విరాజిల్లుచున్న అక్షర శిలాసాక్ష్యాలు దేవాలయాలు. ప్రాంతీయ భాషా బేధాలు,కుల,మత విచక్షణ, ధనిక పేద తారతమ్యాలు లేనటువంటి ఆధ్యాత్మిక వేదికగా ఆలయ వ్యవస్థ నిలిచింది.ప్రజలందరికీ ఆలయ వ్యవస్థలో భాగస్వామ్యం ఉంది.కాని సాంఘిక వ్యవస్థలోని కొన్ని దుర్లక్షణాలు ఈ వ్యవస్థలో చోటు చేసుకోవటం బాధాకారం.

మన సంస్కృతిసారం,ఆధ్యాత్మికం దానిని ప్రతిబింబించు రూపకల్పనలు దేవాలయ వాస్తుశిల్పాలు.దేవాలయాలలో మన,దారు,శిలా రూప విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించే గృహం కాబట్టి దానిని నిర్మించాలంటే పవిత్ర రమణీయ స్థలాలలో నిర్మించాలని వాస్తుశాస్త్రం చెపుతుంది. ఒక దేశ వాస్తు నిర్మాణం ఆ దేశస్థుల మేధస్సును ప్రతి ఫలించును అని ఒక మహాశయుడు అంటాడు.

“తీరాన్తే తటనీతటే జలనిధేస్తీరే సరిత్సంగ
శైలాగ్రే ద్రితటే వనో పవన యోరు ద్యాన దేశీ తథా
సిద్ధాద్యాయత నేషువా గురుతరే గ్రామేపురే పతన్తే
దేశీ అన్యత్ర మనోరమే సుర వసత్యర్థం క్షితంకల్పయే”[1]

పుణ్యక్షేత్రసమీపంలో,నదీతీరంలో,సముద్రతీరంనందు,నదీసంగమస్థానంలో, పర్వతాగ్రమునందు,అరణ్యంనందు,ఉపవనమునందు,పురంలో,పట్టణంలో,రమ్యమైన ప్రదేశంలో దేవాలయాలను నిర్మించడానికి సంకల్పించాలి.దేవాలయాలలో ప్రతిష్ఠ చేసే మన, దారు,శిలారూప విగ్రహాలను స్థాపించి పురోహితుల చేత ప్రతిరోజు పూజపునస్కారాలు చేయిస్తూ ఆధ్యాత్మకతను పెంపొందిస్తూ,మంచి ఉత్తమ భావాలు కలిగింపజేస్తున్నారు.

ఇంకా తరతరాలుగా వస్తున్న పండుగలు,జాతరలు,తీర్థాలు జరిపిస్తూ,భక్తి,ముక్తిలు కల్గింపజేస్తూ మన జాతి సంస్కృతిని మనం నిలబెట్టుతున్నారు.పండుగలు వలన తరతరాల సంస్కృతిని మనం దర్శించవచ్చు.మన పండుగలు గ్రామీణ సంస్కృతి వెల్లడవుతుంది.మన

---

1.మన ఆలయాలు మన పండుగలు,పుట:12

పండుగల్లో కొన్ని ఆరోగ్యవర్ధకాలు,కొన్ని ఆనందవర్ధకాలు,కొన్ని ప్రకృతికి సంబంధించినవి, కొన్నిదేవతలకు,కొన్ని స్త్రీలకు సంబంధించినవిగా ఉన్నాయి.ఈ పండుగలు నేడు క్రమక్రమంగా ఆదరణ కోల్పోతున్నాయి.ఆదరణ తగ్గకుండా సంస్కృతి తెలియగలదు.

పరివర్తనం జాతి జీవనం అంటారు గురువులు.నిజమే కాలంతోపాటు ప్రకృతిలో ప్రతీది మారుతూనే ఉంటుంది.చెడును విసర్జించి మంచిని ఎంచుకుని అభివృద్ధిలోకి మానవులు రావాలి.కానీ వ్యసనాలతో జీవితాలను నాశనం చేసుకోరాదు.

తెలుగువారి సంస్కృతిలో భాగంగా ఉండే పండుగలే గాక మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ,అతిథిదేవోభవ అనే మన సంస్కారాలను,సంప్రదాయాలను,ఆచారాలను మరిచిపోకుండా ఉత్తమ సంస్కారాలు కలిగేటట్లు ఉండాలి.తల్లి,తండ్రి,గురువును పూజించిన తర్వాత అతిథిని గౌరవించటం మన సంస్కృతిలో భాగం.దగ్గరివారుకాని,దూరంవారుకాని, అతిథులు ఇంటికి వస్తే ఆ ఇంటిలోని వారు ఎదురువెళ్ళి ఆహ్వానించి ఆసనాన్ని ఏర్పాటుచేసి, ఇంటిలోకి తీసుకువచ్చి ఇంటిల్లిపాదిసంతసించేవారు.అతిథులు ఆదమరిచేటట్లుగా తిరిగివెళ్ళేంత వరకు మర్యాదలు,ఉపచారాలుచేసి తృప్తిపరిచేవారు.అందుకే అతిథిని దైవంతో సమానంగా భావిస్తారు.అతిథులను ఎంతో గొప్పగా సత్కరించి సాదరంతో సాగనంపే సంస్కృతి ఇంటింటా కనిపించేది.మరి నేడు ఆతిథ్యం అంటే ఏమిటో తెలియని స్థితిలో ఉన్నాం.

ఈ ఆధునిక యుగంలో సాంఘిక,రాజకీయ,ఆర్థిక,నైతిక,ధార్మిక పరిస్థితులు మారిన కారణంగా సంస్కృతి క్షేత్రాలు వెలవెలబోవటం,సంప్రదాయాలు పరివర్తనం జరగకపోవటం, జీవనవిధానంలో మారిన శైలి ధోరణిల వలన,ఆచార వ్యవహారాలు విడిచిపెట్టడం,తెలుగువారి కట్టుబొట్టుమారటం,ఆడంబరాలకుపోవటం,ఆతిథ్య సేవలను మరిచిపోవటం,వంటి మార్పులు రావడంతో మంచి జీవన సంస్కృతిని పెంపొందించడానికి కవులు,రచయితలు,కళాకారులు, తత్త్వవేత్తలు,గురువులు,మేధావులు తమ ఉపన్యాసాలు ద్వారా గ్రంథ రచనల ద్వారా సమాజంలో పాటుపడుతున్నారు.

కవులు,రచయితలు చెప్పే విషయాలు తమ అనుభవం నుండి ఇతరుల అనుభవాల నుండి స్వీకరించి కావ్యాలలో, గ్రంథాలలో అక్షరబద్ధం చేస్తారు.అలా రచయిత సి.యస్.రావుగారు కూడా తన నవలల్లో సంస్కృతి క్షేత్రాలలో చైతన్యాన్ని తెలియజేస్తూ సంప్రదాయాలను రాబోవు తరాలకు పరివర్తనం ఎలా చేయించారో చూద్దాం.

హంసమంజీరాలు అనే నవలలో దేవాలయాలలో ఉత్సవాలు,విగ్రహప్రతిష్ఠలు,ధ్వజ స్తంభంస్థాపన,రథోత్సవం,ఆతిథ్యం ఇచ్చిన విశేషాలను,ఆచారాలు,నమ్మకాలను తెలుపుతుంది.

మాధవగిరి అనే పెద్ద గ్రామంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంతో జరిగే వుత్సవాలు,పండుగలు గురించి తెలుపుతుంది.ఆ ఆలయానికి దూప దీప నైవేద్యాలకు ధర్మకర్తలు కొంత భూమిని ఏర్పాటుచేస్తారు.ఆలయధర్మకర్తలు కొంత భూమిని ఏర్పాటు చేస్తారు.ఆ దేవుడి ముందు నాట్యం చేసే దేవదాసీలు బతకడానికి ఆలయమాన్యాలతో ఏర్పాటుచేసారు.ఆలయ ధర్మకర్తగా కృష్ణమరాయుడుకు వంశపారంపర్యంగా వస్తుంది.ఆలయంలో మూలవిరాట్ విగ్రహం పక్కకు ఒరగటం వలన మెడదగ్గర బీటలువారటం వలన విగ్రహం పుసఃప్రతిష్టను ఏకాదశినాడు జరిపిస్తాడు.ఆ వేణుగోపాలస్వామి విగ్రహాన్ని విష్ణుశర్మ అనే శిల్పాచార్యుడు చెక్కుతుంటాడు.ఆ ఆలయం పురోహితుడుగా పూర్ణయ్య ఉండగా,ఆ ప్రతిష్టకు తొలిసారి దేవదాసీ రాధ ఆ దేవుని ముందు నృత్యం చేస్తుంది.ప్రతి సంవత్సరం వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవానికి,దేవదాసీల నృత్యోత్సవంఉండేవి.ఒక సంవత్సరం నృత్యం లేకుండానే స్వామి కళ్యాణం జరుగుతుంది. వేణుగోపాలస్వామి పుట్టినరోజు జన్మాష్టమిరోజున ఆలయప్రాంగణంలో ఉట్టెలపండుగ జరుపుతారు.కృష్ణజన్మాష్టమి పండుగరోజున ఆ గ్రామంలో ఏదోశోభజరుపుకుంటున్న ఇల్లులా హడావిడిగా ఉంది.ఆలయప్రాంగణంలో విశాలమైన చలువపందిళ్ళు వేసారు.ఆ ఆలయానికి ముందున్న ఖాళీస్థలంలో మిఠాయి గాజులదుకాణాలు,చిన్నచిన్నదుకాణాలు వెలిశాయి.కాస్త ఎడంగా రంగులరాట్నం,చిన్నసర్కసు ఏర్పాటుచేశారు.వీధులన్నీ పచ్చని మామిడితోరణాలతో కళకళలాడుతున్నాయి.మాధవగిరిలోని కుటుంబీకులుకొత్తఅల్లుళ్లునూ,ఆడబడుచులనూ,దగ్గరి బంధువులను ఆ వేడుకకు ఆహ్వానిస్తారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో ధ్వజస్తంభం పక్కకు వంగుతుంది.అలా ఉండటం గ్రామానికిఅరిష్టం అని భద్రాచలం రామాలయంలోని పూజారిరాఘవచారి ఆ ఆలయధర్మకర్తకు చెప్పగా అతడు గ్రామక్షేమంతలచి దాని పునఃప్రతిష్టకు ఏర్పాట్లుచేస్తాడు.వరిగినస్తంభం నిలబెట్టడం కంటే కొత్తస్తంభం తెప్పించడం శ్రేయస్కరం అని నిర్ణయించి అరణ్యానికి మనుషుల్ని పంపిస్తారు.పాతస్తంభం కంటే ఈ నూతనస్తంభం భారంగాను,లావుగాను ఉంటుంది.ఆ ధ్వజస్తంభం చితికిపోకుండా ఉండేందుకు దానిచుట్టూ కంచురేకు కప్పిస్తారు.ఆచుట్టుప్రక్కల గ్రామాల నుండి పుణ్య క్షేత్రాల నుండి,బ్రాహ్మణుల్ని,పండితశ్రేష్ఠుల్ని పిలిపిస్తారు.ఊరు అంతా పందెళ్ళ తోటి,అలంకరణ తోటి ధ్వజ స్తంభ ప్రతిష్టకై జరిగిన ఏర్పాట్లతో కలకలలాడుతోంది. పెట్టినముహూర్తం ప్రతిష్టజరుగుతుంది.చాలామంది జనంవస్తారు.సంతర్పణలూ, సమారాధనలూ మూడురోజులపాటు ఎడతెరిపిలేకుండా జరిగాయి.నూతనధ్వజస్తంభం మెరిసిపోయి ఆలయానికే కొత్తఅలంకరణలా ఉంది.ఇంకా ఆ ఆలయంలో కాశీ నుండి వచ్చిన స్వామీజీ

15రోజులపాటు యాగం చేస్తాడు. డబ్బాలతో ఆవునెయ్యి,మంచిగంధపుచెక్కలు,పూజాద్రవ్యాలు, రోజూ హరికథాకాలక్షేపం. ఆచుట్టుప్రక్కల అనేక వేదపండితులరాక వారికి కావాల్సిన భోజనవసతి సదుపాయాలు,రోజూ మూడువేళలా పూజాపునస్కారాలు,ఊరంతా ఎంతో హడావిడిగా వుంటుంది. పదిహేనవరోజు అన్నదానం సంతర్పణ చేస్తారు.

వేణుగోపాలుని రథోత్సవం ఇక్కడి సంస్కృతిలో అంతర్భాగము. హిందూమత సాంప్రదాయం ప్రకారం దేవుడు రథంమీద ఊరేగుతాడు. రథోత్సవం ఆలయం నుండి బయలుదేరి రాజవీధి వెంబడిఊరేగి ఊరుకి ఉత్తరానఉన్న వసంతమండపందాకా వెళ్ళి తిరిగి వస్తుంది. ఆఆలయంలో ఆటపాటలూ,వినోదాలూ,వేడుకలూ జరుగుతాయి. రథానికి అలంకరణలుచేయడమేగాక ఉత్సవవిగ్రహాలకు పులికాబుచేయిస్తారు. చాకళ్ళుకాగడాలు తయారుచేసుకుని రథానికి ఇరువైపుల నడుస్తుండగా అలంకరించిన రథంమీద వేణుగోపాలుని విగ్రహంకు చెరొకవైపు పూజారి పూర్ణయ్య,కృష్ణమరాయడు కూర్చుని ఉండగా రథం బయలు దేరుతుంది. రథానికికట్టిన లావుపాటి మోకులనుచేబట్టి గోవిందబొబ్బలు మిన్నుముట్టుతుండగా జనంరథాన్ని లాగుతున్నారు. భక్తులు అరటిపండ్లు,నారింజపండ్లను రథంమీదికి విసురుతున్నారు. టెంకాయలుకొట్టడం,హారతిపళ్ళాలతోభక్తులు,మహిళలు హారతిపడుతున్నారు. ప్రతిసంవత్సరం వేణుగోపాలస్వామికి జరిగేఉత్సవాలకు అయ్యేఖర్చును అంతా ధర్మకర్త కృష్ణమరాయడు ఒక్కడే భరించేవాడు. తర్వాత అతను అప్పులుపాలై బాగాచితికిపోవడంతో అక్కడినుండి జరిగేఉత్సవాలకు అయ్యేఖర్చును గ్రామంలోని నలుగురుభరిస్తున్నారు. నలుగురు అంటే గ్రామప్రజలుకాదు. కృష్ణమరాయని తాతలు ఏర్పాటుచేసిన సత్రం మాన్యాలనుంచి కొంతసొమ్ము,జన్మాష్టమి జరిపించడానికి తీసుకోవడం జరిగింది. ఉట్లుకట్టి ఒకకుర్రాడికి కృష్ణునివేషం ఉట్లాట ఆడుకుంటారు.

కార్తీకమాసంలో వనసంతర్పణ కార్యక్రమం ఏర్పాటుచేస్తారు. కార్తీకమాసంలోఆడవారు ఎంతోపవిత్రను కలిగిఉంటారు. ఉదయాన్నేలేచి అభ్యంగనస్నానం చేసిన తర్వాత సొంతంగా దీపపువత్తులుచేసుకొని సూర్యోదయానికి ముందే దేవాలయాలలో దీపాలువెలిగిస్తారు. దేవదాసీలజాతి నీచజాతి అని తిట్టుకునే ఇల్లాళ్ళు వారి చేతులతో నల్లపూసలు గుచ్చినదండను ధరించినఇల్లాలు దీర్ఘసుమంగళిగా ఉంటుందని ఆచారాన్ని,నమ్మకాన్నికలిగిఉంటారు. కార్తీకమాసం తర్వాతవచ్చే మాఘమాసంలో చలిగాలులు వీస్తుంటారు. ఆసమయంలో సాయంత్రంపూట ఆడపిల్లలు తొక్కుడుబిళ్ళ ఆడుకుంటారు. వాలుజడలు వేసుకుని జడగంటలు పెట్టుకుని,నెత్తినబిళ్ళపెట్టుకుని పడిపోకుండా జాగ్రత్తగా ఒకగదిలోంచి మరోగదిలోకి నేర్పుగా గెంతుతూ ఉంటారు.

వివాహసమయంలో వధువు,వరుడు ఇద్దరి జాతకాలు చూస్తారు.శుక్రవారం అనేది ఏదోతెలియని మమకారం పుట్టుకొస్తుంది ప్రజలకు.

మనపరిస్థితి ఎలాంటిదైనా వచ్చిన అతిథుల గౌరవాన్నిబట్టి మర్యాదలుచేసి పంపించటం బాధ్యత,ఆలయధర్మకర్త కృష్ణమరాయడు ఇంటికి రాబర్ట్సన్‌దొర,దుబాసీ రామన్నపంతులు వస్తారు.అప్పుడు కృష్ణమరాయడు పేదరికంలోఉన్ననూ చేతికిఉన్న ఉంగరాన్ని తాకట్టుపెట్టి వచ్చిన అతిథుల గౌరవాన్నిబట్టి నా గతించిన గౌరవానికి తగ్గట్టుగా మర్యాదలుచేసి పంపించవలసిన బాధ్యత తనమీద ఉంది అని భావిస్తాడు.వారికి ఫలహారాలు,విశ్రాంతి మందిరాలు ఏర్పాటుచేస్తారు.

ఈవిధంగా ఈ నవలలో రచయిత సి.యస్.రావుగారు వేణుగోపాలస్వామి ఆలయంలో విగ్రహప్రతిష్టలు,స్థాపనలు,ధ్వజస్తంభం స్థాపించటం,కళ్యాణోత్సవాలు,యాగాలు,రథోత్సవాలను, కార్తీకమాసంలో మహిళలు దీపాలతోచేసే పూజలు,జాతకాలు,నమ్మకాలు,ఆతిథ్యసేవలువంటి మొదలైన వైదికమతసంస్కృతి సాంప్రదాయాలను పరివర్తింపజేసారు.

కాంచనకుటీరం నవలలో జమిందారీవ్యవస్థను కళ్ళకుకట్టినట్టుగా చిత్రించారు రచయిత సి.యస్.రావు.జమిందారీ వ్యవస్థలోని సంస్కృతి సంప్రదాయాలను వారి ఆచార వ్యవహారాలను తెలుపుతూ సాంప్రదాయాల పరివర్తనంచేయించారు.గోదావరిఒడ్డున చైతన్యపురీ చిన్నపట్టణంలో కాంచనకుటీరం అనే దివాణానికి రాజామహేంద్రవర్మ,రాజారాజశేఖరం,స్రవంతీదేవీ, క్రాంతిబాబులు వంశపారంపర్యంగా జమిందార్‌లు అవుతారు.ఆవంశసంప్రదాయం ప్రకారం వ్యక్తులు మధ్య కొన్నిఅడ్డుగోడలు కట్టబడతాయి.భార్యకి,భర్తకి,తల్లికి,బిడ్డకు,యజమానులకు పనివారికి మధ్యసంబంధాలు ఉండవు.జమిందారీ అనుమతిలేకుండా ఎక్కడికి ఎవ్వరూ వెళ్ళరాదు.వారి మాటలకు ఎవరూ ఎదురు చెప్పరాదు.ప్రతినెలవచ్చే రాబడి,చేసేఖర్చుఆదాయం లెక్కలుచూడాలి.

రాజామహేంద్రవర్మ దేహి!అనివచ్చిన బ్రాహ్మణులకు,పండితులకు దోసెళ్ళలోవెండి రూపాయలు ఇచ్చేవారు.రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని కట్టించడమేగాక నిత్యాన్నదానసత్రం ఏర్పాటుచేసాడు.నిత్యంనృత్యసంగీతసాహితీసమావేశాలు,అష్టావధాన,శతావధానాలు,పండిత పరిషత్తులు జరుపుతూ,సత్కారాలు,దానధర్మాలు చేయటమేగాక తెల్లగుర్రాన్ని పెంచుకుంటాడు. రాణీవాసం భయటి జనానికికనపడకుండా మేనాలోవెళ్ళాలి.వారు దిగేసరికిపరిచారికలు అటుఇటు చీరలతోగోడలుకట్టి నిలబడేవారు.స్వామికళ్యాణం జరిపించేవారు.ఆస్థానపండితుడు కృష్ణశర్మ సకలధర్మశాస్త్రాలూ,సకలపురాణ పుణ్యగాధలు నేర్పేవాడు.రామలింగేశ్వరస్వామి ఆలయ నిర్వహణకుఅయ్యే ఖర్చు,నిత్యదానధర్మాలకీ,పరివారానికీ ఖర్చులెక్కలు ఉంటాయి.

ఓ కాలంనాటి ధర్మం అన్ని కాలాల్లోనూ ధర్మంగా చెలామణి కావాలని ఎక్కడాలేదు. మనిషి ఆలోచనావిధానాన్నిబట్టి,కాలపరిమాణాన్నిబట్టి,ధర్మమూ మారుతుంది.

రాజారాజశేఖరం,రాజేశ్వరి దంపతులు. భార్యాభర్తలు ఇద్దరూకానీ,కుటుంబంతోగానీ, తీర్థయాత్రలు దర్శించటం మనసంస్కృతిలో భాగంగానే ఉంది. ఈదంపతులు ఇద్దరూ కంచి, మధుర,చిదంబరం,తంజావూరు,రామేశ్వరం,కన్యాకుమారి,మద్రాస్,కాశ్మీర్‌వంటి ప్రదేశాలకు వెళ్ళివస్తారు.

తెలుగుసంస్కృతిలో ఆడపిల్ల పుడితే ఆఇంటిమహాలక్ష్మిలా చూస్తాం. వివాహం అయిన స్త్రీగర్భిణి అయిన తర్వాత పుట్టింటినుండి చూడిదలుతెచ్చి సీమంతం జరిపించటం మనఆచారం. రాజేశ్వరికి నెలలునిండాక పుట్టింటివారు చూడిదలు తెస్తారు. అందులో సీనాలడ్డు,పూతరేకులు, కజ్జికాయలు,పంచదార,అరిసెలులాంటి తొమ్మిదిరకాల పిండివంటలు తెస్తారు. సీమంతం జరిపించి ఊళ్ళోని ముత్తయిదువులందరూవచ్చి ఆశీర్వదిస్తారు. తొలికాన్పు పురుడు పుట్టింటి వారింట్లోపోసుకోవటం ప్రతిచూలింతా కోరుకుంటుంది. అది కన్నవారికీ,అత్తవారికీ గౌరవం. నెలతిరగకుండానే నామకరణోత్సవం,మగబిడ్డ పుట్టినందుకు ప్రతిఇంటికి పుత్రఉత్సవం జరిపిస్తాడు. రాజేశ్వరికి ఇద్దరు మగబిడ్డలకు జన్మనిచ్చిన తర్వాత జబ్బుతో మరణిస్తుంది. కాశ్మీర్ నుండివచ్చిన శ్రావణికి,రాజశేఖరం దగ్గరౌతాడు. ఆవంశసాంప్రదాయం ప్రకారం ఒక జమిందారి,మరొకజమిందారుతోనే వియ్యంఅందుకోవాలి. అలా కాకుండా శ్రావణిని రెండవ పెళ్ళిచేసుకోకుండా ఆమెను ఉంపుడుగత్తెను చేసుకుంటాడు.

ప్రతి సంవత్సరంలాగానే రామలింగేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణోత్సవం వైభవం జరుగుతుంది. ఆఉత్సవంలో భాగంగా ఆలయప్రాంగణంలో శాకుంతలనాటకప్రదర్శన ఏర్పాటు చేస్తారు. శ్రావణికి పుట్టిన ఆడపిల్లకు సంగీతంలో చక్కనైనరాగం కళ్యాణి పేరునుపెడతారు. ఎంతపెద్ద దివాణం అయిన నట్టింటఆడపిల్ల మసులుతూంటేనే గదా అందం. లేకపోతే సిరిలేని వైకుంఠంలా వెలవెలపోతుంది అంటారు.

పైనతెల్పిన నవలలో సి. యస్. రావుగారు జమిందారీలవ్యవస్థలోఉన్న సంప్రదాయాలను, రాణీవాసంలోని వ్యవహారాలను,జమిందారుల కళాపోషణను,వారిదాతృత్వాలను,దంపతుల క్షేత్రదర్శనాలు,మహిళలసీమంతం,పిల్లలనామకరణోత్సవాలను,ఆడపిల్లను మహాలక్ష్మిలా భావించటం వంటి ఆచార వ్యవహారాలను సంప్రదాయాలను పరివర్తనం చేయించారు.

తెలుగువత్సరాది ఉగాది పండుగ తెలుగు జాతిసంస్కృతి ప్రతిబింబించే పండుగ. ఆ పండుగనాడు వసంతోత్సవం జరుపుకుంటారు. వసంతం చల్లుకునే సాంప్రదాయం తరతరాల

నుండి వస్తుంది.ఇలాంటి ఉగాది పండుగ విశేషాలను రచయిత సి.యస్.రావుగారు తన 'కమలమ్మ కమతం'అనే నవలలో తెలియజేసారు.

ఉగాది రైతాంగానికీ,రైతాంగం దగ్గర ఏడాది పొడుగునా పనిచేసే పాలేర్లకూ కూడాఅది పండుగరోజు.ఏటిపట్టున ఉన్న ఆ వూళ్ళోని రైతాంగం ఆరోజున సంవత్సరంఅనీ,పనిపాట్లు చేసుకునే రైతుకూలీజనం కొత్తమాసం అంటారు.వ్యవసాయంపనులు అన్నీపూర్తయితిరిగి కొత్త సంవత్సరంలో కొత్తపంటలు పండించడానికి ఉగాది నాంది.గ్రామాలలోని ప్రజలందరూ వేపపువ్వుపచ్చడి చేసుకుంటారు.ఆ పచ్చడి పులుపు,చేదు,తీపి,వగరులాంటి నవరుచి సమ్మేళనం. మానవజీవితాలకొక హెచ్చరిక,మనిషి జీవితంలోకూడా ఆశలు,ఆనందాలు,నవ్వులు కులాసాలు,నిరాశలు,విషాదాలు,కన్నీళ్ళు,వియోగాలు ఉంటాయి.ఆరోజునే రైతాంగం దగ్గర పనిచేసే పాలేర్లుకు జీతాలు పెంచడం,కొత్తబట్టలుఇవ్వడం,కొందరురైతులు పాతపాలేర్లనుతీసేసి కొత్తవాళ్ళనుపెట్టుకుంటారు.సాధారణంగా రైతాంగానికి ఆరోజు ఏరువాక పండుగ.ఏరువాక అంటే కొత్తనాగలికి,గిత్తలనుకట్టి నూతనసంవత్సరంలో కొత్తవ్యవసాయానికి అంకురార్పణ చేయడం కొన్ని కుటుంబాలకు ఇది ఆనవాయితీ.ఆనవాయితీ ఉండి ఏరువాకసాగినవాళ్ళు ఆరోజున ఎవ్వరికీ ఏమిఇవ్వరు.ఎవరు దగ్గర్నుంచి ఏమీతీసుకోరు.ఆఖరికిచుట్టని కూడాకాల్చరు. ఇది వ్యవసాయదారులకు మాత్రమే పరిమితం.

ఉగాది రోజున గ్రామదేవతలకి అందరూ నైవేద్యాలు పెట్తారు.అలాపెడితే ఆటలమ్మ, మశూచి,కలరా,పొంగువంటి వ్యాధులురావని జనంనమ్మకం. ఈ రోగాలకు గ్రామాల్లో మరోపేరు అమ్మవార్లే.అలా అమ్మవారికిపెట్టిన నైవేద్యం ఇంటిచాకలికి ఇచ్చేస్తారు.

ఉగాది పండుగ తెలుగు సంస్కృతిలోభాగం.ప్రజలలోఉన్న నమ్మకాలకు,ఆచార సంప్రదాయాలకు,నూతన సంవత్సరం ఆరంభానికి హద్దుగా నిలుస్తుంది.ప్రజలజీవితాలలో మార్పుకునాంది అవుతుంది.

ఈవిధంగా తెలుగువారి సంస్కృతి పండుగైన ఉగాదివైభవాన్ని,ఆ సమయంలోప్రజలు, రైతులు,నమ్మకాలను,జీవితంలో ఉండే సుఖదు:ఖాలను గురించి రచయిత సి.యస్.రావుగారు చక్కగా వివరించారు.

తెలుగువారి పండుగలలో అతి ముఖ్యమైన పండగ సంక్రాంతి.ఇది మూడురోజుల పండుగ.భోగి,మకరసంక్రాంతి,కనుమ.భోగిరోజు పిల్లల తలలపై రేగి పళ్ళుపెట్టిస్నానాలు చేయిస్తే పిల్లలు ఎక్కువ బలంగా పెరుగుతారు అనే నమ్మకం.సంక్రాంతి రోజు కొత్తఅల్లుళ్ళు మామగారింటికి రావటం,కనుమరోజు గోపూజ,వృషభ పూజచేస్తూ వాటిని అలంకరణలు

చేస్తారు. రకరకాల ముగ్గులు వేస్తారు. చలిమంటలుకాచుకుంటారు,హరిదాసులు,కాటికాపరులు మొదలగు జానపద కళాకారుల ప్రదర్శనలు ఉంటాయి. రకరకాల పిండివంటలు చేసుకునే సంప్రదాయం అనాది నుండి వస్తుంది. ఈ విషయాలన్ని తెలియపరుస్తూ తీర్థాలలో జరిగే విశేషాలను రచయిత సి. యస్. రావుగారు 'శివగంగ' నవలలో వివరించారు.

పుష్యమాసం సంక్రాంతి పండుగ సమయంలో పెళ్ళికాని ఆడపిల్లలు ఇళ్ళముందు ముగ్గులువేస్తుంటారు. చలి బాగాముదరడంతో సూర్యుడు రాకమునుపే చలిని లెక్కచేయకుండా లేచినకన్నెపిల్లలు వీధివాకిళ్ళముందు కళ్ళాపుచల్లి ముగ్గులువేస్తుంటారు. ఇంద్రునిరథంముగ్గు, హంసముగ్గులు వేస్తుంటారు. ఆ సమయంలోఆవీధిలో గుర్రంబండివెళ్ళడంతో మాయదారి గుర్రంబండి అని తిట్టుకుంటూ చెరిగిపోయిన ముగ్గులను వేసుకుంటారు. అందుకే ఈ రంగవల్లులను చూసిన

"ఈ రంగవల్లిక లేమి తెల్పిడినయా

తెలుగు నారీ కళాధీన బుద్ధి "[1]అన్నాడు తుమ్మల సీతారామశాస్త్రి.

ఈసంక్రాంతి ముగ్గులపండుగఅయి ధనుర్మాసం నెలరోజులూ ఇంటిముంగిళ్ళేగాక,గ్రామాలలో, పల్లెల్లో వీధులకు వీధులే తీర్చిదిద్దిన చిత్రశాలలైపోతాయి.

చింతలూరులో నూకాలమ్మ తీర్థానికి గ్రామాలనుండి,పట్టణాలనుండి జనం వస్తారు. రోడ్లుఎడ్లబండ్లతోటి,స్కూటర్,సైకిల్‌ల తోటి రద్దీగాఉంటాయి. గుడికివెళ్ళే దారికి రంగురంగుల కాగితాలతోటి,మామిడిఆకులతోరణాలు కడతారు. రోడ్డుకు ఇరువైపులాహోటల్లు,గాజులు, మిఠాయిదుకాణాలు,గుండాటకవర్లాట,చక్రంఆటలాంటి జూదాలు ఏర్పాటుచేయబడతాయి. చిన్నపిల్లలబుడగలు,ఈలలు,బెలూన్లు,కుర్రకారుకేరింతలు,ఆడవాళ్ళ కొనుగోళ్ళు కోలాహలాలు ఉంటాయి. అమ్మవారిముందు డప్పులవాళ్ళు,గరగాటగాళ్ళ,కళాప్రదర్శనలు ఉన్నాయి. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగేతీర్థంలోఎనబోతును బలివ్వటం తరతరాల ఆచారంగా వస్తుంది. ఆమూఢాచారాన్ని సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆపివేస్తారు.

వివాహం నిశ్చయం తర్వాత తొలిసారి పుట్టింటి నుండి పెళ్ళికూతురుముస్తాబుతర్వాత వివాహంకార్యక్రమం దగ్గరకువెళ్ళేముందు తమకులదేవతలకుకాని,ఆఊరిలోని ప్రసిద్ధ దేవాలయానికివెళ్ళటమేగాక వారి చేతులమీదుగా దేవునికి నూతన వస్త్రాలుఇచ్చి రావటం తెలుగువారి సంస్కృతిలో భాగంగా కన్పిస్తుంది.

---

1. తుమ్మలసీతారామశాస్త్రి సాహిత్యసర్వస్వం,పుట: 46

ఈ నవలలో రచయిత సి.యస్.రావుగారు సంక్రాంతి పండుగ విశేషాలు,మహిళల రంగవల్లుల చిత్రకళానైపుణ్యం,తీర్థాలలో జరిగే మూఢాచారాలు,బలులు,నూతనవధువుచేతి నుండి వస్త్రాలు ఇప్పించేటువంటి ఆచారాలను,సాంప్రదాయాలను గురించి తెలియజేయడం జరిగింది.

సమాగమం అనే నవలలో వేణుగోపాలరాయడు వరలక్ష్మీ దంపతులు.వారి కొడుకు సీతారామయ్య కోడలు సీతాదేవి.వారిది ఉమ్మడికుటుంబం.ఆ కుటుంబానికి సంగీతం, సాహిత్యాలంటే ప్రాణం.దైవకార్యాలంటే ఇష్టం.ఆచుట్టుప్రక్కల గ్రామాలలో జరిగే దైవ,సాహిత్య కార్యక్రమాలకు వెళ్తుంటారు.ఒకసారి పారిజాతం ఆనే గానకళాకారిణి గానకచేరివిని, ఆనందపడిపోతారు.వేణుగోపాలరాయడు ధర్మకర్తగా ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగే ఉత్సవాలకు ఆమె కచేరీని ఏర్పాటుచేస్తాడు.ఆతని ప్రభావం మనమడు వేణుగోపాల్‌పై చాలా ఎక్కువగా ఉంటుంది.దానితో వేణుగోపాల్ కాలేజీ,విశ్వవిద్యాలయాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలపోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమబహుమతి పొందుతాడు.

ఈ నవలలో రచయిత సి.యస్.రావుగారు తెలుగువారి జీవనవిధానంలోని ఉమ్మడి కుటుంబాల ఆవశ్యకతను తెలియపరిచారు.

సి.యస్.రావుగారు తన నవలల్లో సంస్కృతిక్షేత్రాలకు నిలయాలుగా ఉన్న దేవాలయాలు గురించి,తెలుగువారి పండుగలైన సంక్రాంతి,ఉగాదిలను,ఉమ్మడికుటుంబాలఔన్నత్యాన్ని, దేవతలకళ్యాణోత్సవాలు,విగ్రహప్రతిష్టలు,ధ్వజస్తంభంస్థాపనలు,రథోత్సవాలు,యాగాలు,కార్తీకమాసంలో మహిళలపూజావిధానాలు,ఇల్లాళ్ళ నమ్మకాలు,వివాహవిషయాలు,జన్మ,నామకరణోత్సవాలు, పుత్రోత్సవాలు,దంపతులు,పుణ్యక్షేత్రాలదర్శనాలు,ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి అనే నమ్మకాన్ని, స్త్రీలసీమంతం,చూడిదలు,రైతులు,గ్రామీణులఆచారాలు,తీర్థాలలోజరిగే మూఢాచారాలు,గ్రామ దేవతలకు,సమర్పించేనైవేద్యాలు,మహిళల ముగ్గురు కళానైపుణ్యం,నూతనవధూవరుల జాతకాలు,సంప్రదాయాలు వంటి విషయాలను చక్కగా వివరిస్తూ రాబోవుతరాలకు ఇది మన తెలుగువారిసంస్కృతి అనేభావనను కలుగజేస్తూ,సంస్కృతిసంప్రదాయాలను పరివర్తనంచేసారు.

మనస్సులు నిండుగా ఉంటే పండుగలకు కరువేమిటి?అనే సామెత మన తెలుగువారిని చూసేవచ్చింది.అందుకే నిత్యకళ్యాణం పచ్చతోరణం తెలుగువారి ఇల్లు అంటారు.సముద్ర స్నానాలు,నదీస్నానాలు,చేయటం పవిత్రమైన కార్యక్రమంఅనీ,కులదేవతలకు,తీర్థాలు,జాతరులు, కొలుపులు,చేయిస్తే సామాన్యప్రజానీకానికి శాంతిలభిస్తుందనీ,సంసారం అనే క్రతువు నిర్వహించాలంటే దైవబలంకావాలని,దానిని వ్రతాలద్వారా మహిళలు,ముత్తైదువులు,

సమకూర్చుకుంటారని,పండుగల పరమార్థం పరిశుభ్రత గృహాన్ని,దేహాన్ని చక్కగా అలంకరించుకునే అవకాశం ఏర్పడుతుందనీ,పెళ్ళిళ్లు,ఉపనయనాలు,పురుళ్లు,బారసాలు, సీమంతాలు,పుత్రోత్సవం,పుత్రికాజననాలు,వారి నామకరణాలు,జీవితమహోత్సవాలుగా జరుపుకోవటం,పిల్లలపండుగలు,కేశఖండన,అక్షరాభ్యాసాలు,సంక్రాంతికి కొత్త అల్లుళ్ల రాజసత్కారాలు,బావమరదళ్ల సరసాలు,ముసలిదంపతుల చమత్కారసంభాషణలు,రకరకాల పిండివంటలు,వడ్డనలు,అందం,అలంకారం,వయ్యారాలు,దానధర్మాలు,అతిథి సేవలు, దేవాలయాలలోని విగ్రహప్రతిష్టలు,స్థాపనలు,యాగాలు,అన్నీప్రజలలో ఐక్యమత్యత,ఉగాది పండుగనరుడిజీవితంలోని షడ్రుచులను తెలుపుతూ ఉగాది పొద్దు,వెన్నెలహద్దుగా మారాలని ఆశిస్తూ మానవజీవితం నిత్యకళ్యాణంగా సాగడానికి కారణమైన సంస్కృతిక్షేత్రాలు, సాంప్రదాయాలు,ఆచారవ్యవహారాలు కారణంగానే జరుగుతుందని భావించిన రచయిత సి.యస్.రావుగారు తననవలల్లోవాటినిచక్కగా చిత్రించి సాంస్కృతికచైతన్యాన్ని కాంక్షించారు.

### 3.4.3.రచయిత చైతన్యం:-

"సమాజంలో అసహాయులుగా ఉన్నవారిలో చైతన్యమూ,బెదిరిఉన్నవాళ్ళకు ధైర్యమూ, వ్యక్తిత్యంకోల్పోయిన వాళ్ళకు వ్యక్తిత్వము ఇవ్వడంకన్నా రచయిత తన రచన ద్వారా చేయగల ఉత్తమమైనది ఏమన్నాఉన్నదా?అంటే లేదనుకుంటాను"[1]అంటారు కొడవటిగంటి కుటుంబరావు.

రచయిత అయిన వ్యక్తిని తనకుఅంటూ ఓ ప్రపంచ దృక్పథంలో భాగంగా పరిశీలన, అనుభవాలు,అధ్యయనం,ఆలోచన,మనస్తత్వం,తాత్త్వికతలపై ఆధారపడుతుంది.ఆ దృక్పథం శాస్త్రీయంగా ఉండవచ్చు లేక తప్పుడు అవగాహననైనా కలిగిఉండవచ్చు.

రచనలో రచయిత యొక్క దృక్పథం,భావజాలమేగాక సమాజ మనస్తత్వాన్ని కూడా చూడగల.సమాజమనస్తత్వం సాధారణ చైతన్యానికి సంబంధించినది.జన సమూహాలను చిత్రిస్తున్నప్పుడు సమాజ మనస్తత్వాన్ని కూడా రచయిత గమనంలోకి తీసుకుంటాడు.ముఖ్యంగా ఉద్యమాల చిత్రణలో సమాజమనస్తత్వాన్ని చిత్రించే ప్రయత్నం నవలాకారులు చేసారు.

రచయిత కూడా ఒక వ్యక్తేకాబట్టి వ్యక్తి చైతన్యాన్ని రచయిత చైతన్యాన్ని ప్రభావితం చేసేవి వారివారి వర్గచైతన్యాలు,సాధారణంగా సమాజంలో ఏవర్గానికి చెందిన వ్యక్తికి ఆ వర్గపు ఆలోచనలు ఉంటాయి.కాని కొన్ని మినహాయింపులు కూడా ఉంటాయి.ఎందుకంటే ప్రగతిశీలయైన రచయితకు స్పందనతో కూడిన సమగ్రమైన సామాజిక అవగాహన చాలా అవసరం.రచనలో రచయిత యొక్క మానసిక పరిణతి ప్రతిభా సామర్థ్యాలు,అతని ప్రపంచ

---

1.కొడవటిగంటి కుటుంబరావు సాహిత్యవ్యాసాలు;సంపా.తిరుమలరామచంద్ర,పుట:124

దృక్పథం ప్రతిఫలిస్తాయి.ఇవన్నీ అతనికి సమాజంతో ఉండే సంబంధాల నుండీ,అధ్యయనం నుండి సంక్రమించినవి కాబట్టి రచయితకున్న ఈ సామాజికచైతన్యం అతని రచనలు సాంఘిక, ప్రయోజనాత్మకంగా ఉండటానికి దోహదంచేస్తుంది.

రచయిత రచనలపట్ల పాఠకుని చైతన్యాన్ని ప్రభావితం చేయాలన్నా,గాఢంచేయాలన్నా అతనికి ఉన్న ఆ చైతన్యం మాత్రమే చాలదు.రచనలో తన చైతన్యాన్నిఎలా అభివ్యక్తంచేశాడనేది ముఖ్యం అంటే రచనా సంవిధానం,శిల్పసౌందర్యం కూడా చాలా ముఖ్యమైన అంశం అని అర్థం.పాఠకుని చైతన్యాన్ని మొట్టమొదట సూటిగతాకేది.రచనలోని యీ కళాత్మక అంశమే.కాబట్టి రచయిత ఈ అంశంపట్ల శ్రద్ధ వహించాలనేది వేరుగ చెప్పనవసరంలేదు.

రచయిత యొక్క పరిజ్ఞానాన్ని రచనలో వాస్తవికతా చిత్రణద్వారా వ్యక్తమవుతుంది.ఇతర సామాజికసంబంధాలను అర్థం చేసుకోవటానికి రచయిత యొక్క సొంతసామాజికసంబంధాలు, అనుభవాలు తోడ్పడతాయి.ఇక సౌందర్యశాస్త్రసంబంధాలు రచయిత యొక్క సౌందర్య దృష్టిని నిశితం చేస్తాయనటంలో సందేహంలేదు.

రచయిత యొక్క సామాజికచైతన్యంలో అతని ప్రపంచ దృక్పథంతోపాటు చెప్పుకోదగిన పాత్ర వహించేది భావజాలం.అందులో సాంఘికం,సాంస్కృతిక సంబంధితఅంశాలను గురించిన అభిప్రాయాలు,భావాలు,మిళితమై ఉంటాయి.రచయిత భావజాలంలో సరియైన అభిప్రాయాన్ని చెప్తున్నాడా లేక ఎలాంటి ప్రాతినిధ్యంలేని వాస్తవికతకు సాధ్యంకాని విధంగా చెప్తున్నాడా?అనేది రచయిత యొక్క నిబద్ధతపై ఆధారపడి ఉంటుంది.

రచయిత భావజాల ప్రసారం ఎక్కువగా నవలల్లోనే చక్కగా వివరించబడుతుంది. సాంస్కృతికానికి చెందిన విషయాలను సి.యస్.రావుగారు కూడా తన నవలల్లో చక్కగా అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ చైతన్యాన్ని సాధించారు.

తెలుగులో జనసామాన్యానికి చెందిన సాహిత్యం పుష్కలంగానే వచ్చింది.అందులోకొంత పాశ్చాత్యప్రభావజనితంకావచ్చు.అయినప్పటికీ రాజురాణులకథలూ,అపూర్వవ్యక్తుల అద్భుతగాధలు,భక్తిరచనలూ,అలౌకికసాహిత్యమూ వెనుకపడ్డాయి.వర్తమానసాహిత్యమంటే ప్రజాజీవితానికి చెందినదేనని మాట స్థిరపడిపోయింది.దీనికి భిన్నంగా కొంతసాహిత్యం వెలువడినప్పటికీ దానిగురించి అంతగా పట్టించుకున్నవారు లేరు.

రచయిత రచనలో కొన్నిపాత్రలచేత,అవసరాలకు అనుగుణంగా,సందర్భానుసారంగా కొన్ని మాటలను పలికిస్తాడు.వాటిని చదివిన పాఠకుడు,విన్నశ్రోతమనసుల్లో ఆలోచనాతరంగాలు బయల్పడతాయి.తద్వారా చక్కనైన సంస్కారవంతమైన మార్గాన్నిఎంచుకుంటాడు.ఆవిధంగానే

సి.యస్.రావుగారు తన నవలల్లో మతంపైన,జననమరణాలమైన,వ్యక్తికన్నా సమిష్టిదైన ప్రజా సమూహంపైన,దేవదాసీలు,వేశ్యావృత్తినిఅవలంభించేవారిపైన,జమిందారివ్యవస్థ పైన, ధనవంతులు,భూస్వాములపెత్తనంపైన,దళితప్రజలపైన,పాలేరులపైన,నాటకకళాకారులపైన చక్కనిఅభిప్రాయాలను వెలిబుచ్చారు.అవే రచయిత సమాజానికి అందించిన ఉపన్యాసాలను చైతన్యపుబాణాలు అని తెలపవచ్చు.

సి.యస్.రావుగారు అమ్మకావాలి నవలలో వంశంగురించి,హంసమంజీరాలు నవలలో మతాలు,దేవుళ్ళు,ఆచారాలు,భారతజాతిగురించి,రవళి నవలలో ధర్మం,రచయితలు గురించి, సమాగమం నవలలో త్యాగాలుచేసే తల్లిదండ్రుల వ్యక్తిత్వాలను గురించి,కమలమ్మకమతం నవలలో పాలేరులజీవితాలగురించి,వ్యక్తులచేత పలికించిన ప్రసంగాలు పాఠకులలో చైతన్యాలను కలిగించిన విధానాన్ని చూద్దాం.

అమ్మకావాలి నవలలో రాజావిశ్వసుందరం అనే జమిందారికి సంతానం కలగని కారణంగా అతని భార్య ఇచ్చిన పేపర్ ప్రకటన చూసివచ్చిన పద్మావతితో తనభర్తద్వారానే ఒక బిడ్డనుకని,ఇవ్వాలనే విచిత్రఒప్పందాన్ని చేసుకుంటుంది.దానికి ఆ జమిందార్ చెల్లెలు కళ్యాణి అంగీకరించదు.తన వదినతో "ఈవంశం మాఅన్నయ్యగారితోటే ఆగిపోతే ఏమవుతుంది? మొట్టమొదట ఈభూమిమీద పుట్టినప్పుడు వంశం అనే పదంవుందోలేదోతెలీదు.మనిషి కోతిలోంచివచ్చాడని కొంతమందిఅంటారు.ఎలా వస్తేనేం?ఈభూమిమీదకు ప్రతిమనిషీ వచ్చాడు.అలాగే మనిషితోబాటే వంశాలూవచ్చాయి.మనవంశం కూడా మనతోబాటేచస్తే వచ్చేలాన్ ఏమిటి?భూమి తలకిందులవుతుందా?సముద్రాలు యింకిపోతాయా? సృష్టిఆగిపోతుందా?అని ప్రశ్నిస్తుంది."

తమకు సంతానకలగదేదని,వారసుడు కావాలని వేరొకమహిళతో విచిత్రఒప్పందం పెట్టుకుంటున్న అన్నావదినలను వద్దనివారిస్తూ,ఈకాంట్రాక్టు మంచిది కాదనిహెచ్చరిస్తూ,వున్న వ్యక్తిగా కళ్యాణిచేత చెప్పబడింది.

హంసమంజీరాలు అనే నవలలో వేణుగోపాలస్వామి దేవాలయానికి ధర్మకర్త కృష్ణమరాయడి ఆధ్వర్యంలో రథోత్సవం జరుగుతుంది.ఆరథం నడిచే దారిలోనే కలెక్టర్‌రాబర్ట్‌సన్ వస్తాడు.తనదారికి అడ్డుగా ఉన్న రథాన్నివెనక్కి మళ్ళించమని,రథోత్సవం ఒక మూఢనమ్మకం అని హేళనచేస్తూ,అధికారదర్పంతో పోలీసులను కాల్పులు జరపమని ఆర్డర్‌వేస్తాడు.ఈ మాటలన్నీవింటున్న కృష్ణమరాయుడు స్టాఫ్‌అని పెద్దగా అరచి రాబర్ట్‌సన్ దగ్గరికివచ్చి"ఏమతమైనా మనిషిమనుగడను క్రమబద్ధంచేసి జీవనవిధానాన్ని రూపొందించడానికీ పుట్టింది.ఈవిశాల

ప్రపంచంలో ఒక్కోమతంపుట్టిఉండవచ్చు.మానవకళ్యాణంకోసం పుట్టినమతాలు మానవ మారణ హోమానికి దారితీయకూడదు.మీమతాన్ని మీరూ నామతాన్ని నేనుగౌరవించడంలోనూ, ప్రేమించడంలోనే మానవత ఉంటుంది.ద్వేషించడం ప్రారంభిస్తే మానవత మరణించి రాక్షసత్వం రాజ్యంచేస్తుంది.నీదేవుడు క్రీస్తుకావచ్చు.నాదేవుడు కృష్ణుడుకావచ్చు.మరొకరిదేవుడు మరొకడు కావచ్చు.ప్రతివాడికిఒకదేవుడున్నాడు.దేవుడన్నా మతమన్నా నమ్మకమే ఒకని నమ్మకాలను ఒకరుమన్నించడం సంస్కారం.నాగరికులనిపించుకునే అనేక దేశాల ప్రజలలో మతయుద్ధాలు చెలరేగి ఒకమతంలోనే అంతరాత్మ యుద్ధాలుచెలరేగి మానవతనే మరచిపోయి మారణహోమాలు కొనసాగాయి.సర్వజీవరాసులను ప్రేమించడమేతప్ప ద్వేషించడంచేతకాని జాతిమాది"అని అంటాడు.

మతాలపుట్టుక అనేది మానవుల జీవితాల క్రమబద్ధం కోసమేననితెల్పుతూ,మన మతాన్ని ప్రేమిస్తూ,ప్రక్కవారి మతాన్ని గౌరవించాలని తెల్పుతూ వేరొకమతంలో ప్రజలనమ్మకాలను, ఆచారాలనుహేళనచేయరాదని,ఏమతమైనా మానవత్వంకోసమే ఉన్నదనే భావనను కల్గింపజేస్తూ ఎవరిని ద్వేషించని,అందరినీప్రేమించి,గౌరవించే జాతి భారతజాతి అని భారతీయుల ఔనత్యాన్ని సహనభావాన్ని అలవరుచుకోవాలని రచయిత సి.యస్.రావు చక్కగా తెలియజేసారు.

రవళి నవలలో రచయితలు వ్యక్తిత్వాలు,ధర్మం,ధైర్యం వంటి విషయాలు తెలుపబడ్డాయి. "రచయిత కూడా మనిషేగదా!సాధారణంగా మనిషికుండే ప్రలోభాలన్నీ రచయితకు కూడా వుంటాయి.మామూలు మనిషిలాగే రచయితల ఆలోచనలుంటాయి.రకరకాలవ్యూహాలుంటాయి. మామూలుమనిషి ఈ ఆలోచనల్నీ,ఊహల్నీ మాటల్లో చెప్పలేదు.రచయిత వాటిని మాటల్లో చెప్పగలడు.ఊహల్నీ మాటల్లో చెప్పగలిగిన రచయిత అన్నీ నిజమే చెబుతాడా అంటే అతనిప్రవృత్తి మీద ఆధారపడిఉంటుంది.బాగాపేరు వచ్చాక ఏదోగొప్పగా చెప్పాలనే తాపత్రయంతో జరిగింది ఒకటయితే,వేరొకటి చెప్పవచ్చు.తాను చెప్పింది ఆకర్షణీయంగా ఉండటంకోసం నిజం చెప్పకుండా కల్పించి చెప్పొచ్చు.ఒక్కొక్కసారి నిజమే చెప్పొచ్చు."

ధర్మం కాలాన్నిబట్టి మారుతూ ఉంటుంది.పూర్వకాలంలో క్షేత్రప్రాధాన్యం కంటే బీజప్రాధాన్యం ఎక్కువ అంటే ఏస్థలంలో నువ్వు విత్తు నాటినా విత్తనాన్నిబట్టే మొక్కవస్తుందిగానీ స్థలాన్నిబట్టికాదు.ఆనాడు స్త్రీక్షేత్రంగా పరిగణించబడింది.పురుషుడుబీజంగా పరిగణించ బడ్డాడు.మేనక దేవతావేశ్య.మేనక,విశ్వామిత్రునికి పుట్టిన కూతురు శకుంతల.ఒక వేశ్యకూతురు శకుంతలను,దుష్యంతుడు గాంధర్వ వివాహం చేసుకుంటాడు.అలాంటి వేశ్యల పిల్లలను అధికారం,హోదాఉన్నవారు చేసుకుంటే సమాజం ఏమీఅనదు.ఈనాడుకూడా డబ్బు

పరువుగలవ్యక్తి దుష్యంతుడిలాగే ఒకవేశ్యకూతుర్ని పెళ్ళిచేసుకుంటే సమాజం ఏమీ చేయలేదు గదా. డబ్బు,హోదా,కంటే సమాజాన్నిఎదిరించడానికి ధైర్యంఎంతోగొప్పది.ధైర్యవంతుడికి అన్ని శక్తులు దాసోహంచేస్తాయి.

పైనతెల్పిన రచయిత అనుభవాన్నిబట్టి,అనుభూతినిబట్టి,వృత్తి ప్రవృత్తినిబట్టి అతనిరచనా విధానం ఉంటుందని,రచయితలు చెప్పేది నిజంకావచ్చు,లేకపోవచ్చుకాని ఒక సమస్యను తెలపటం,దానికి పరిష్కారమార్గాన్నిచూపటం మాత్రం ఖచ్చితంగాఉంటుదని,కాలాన్నిబట్టి ధర్మం మారుతుందని,డబ్బు,దర్పం,అధికారాలు ఎన్నిఉన్ననూ ధైర్యంలేనివాడికి అవి ఎందుకూ పనికి రానివేఅవుతాయి.ఎంతటివాడైనా సరే నిజాయితీగల వ్యక్తి ధైర్యానికి సలామ్ చేయాల్సిందేనని రచయిత  సి.యస్.రావుగారు యువకులకు ధైర్యం,ఆత్మవిశ్వాసం కలిగిఉండాలని ఉద్బోధ చేస్తున్నారు.

సమాగమం నవలలో వేశ్యఅయిన పారిజాతంకు పుట్టిన ఆడపిల్లశ్రావణిపై తననీడ పడకూడదని తనదగ్గరకు వచ్చిన భీమశంకరం అనేలాయర్‌కుఇచ్చివేస్తుంది.శ్రావణి పెరిగిపెద్దదై వివాహంసందర్భంలో తనజన్మపుట్టుకను తెలుసుకుని తనతల్లి వేశ్యపారిజాతంఅని,పెంచిన తండ్రి భీమశంకరం త్యాగాలను,తలుచుకుని,తెలుసుకుని ఆవిషయాలను సగర్వంగా సమాజం ముందుచెప్తుంది."తొమ్మిదినెలలుమోసి,ఏడాదిపెంచి తననీడ,నామీదపడకూడదని తనకుటుంబ చరిత్ర నాచరిత్రకాకూడదని నన్ను దూరంచేసుకుని ఒకమంచివ్యక్తిచేతుల్లోపెట్టి నన్ను మరచిపోగలిగింది మాఅమ్మ నాభవిష్యత్తు ఆశించి..నాహితవుకోరి నాకోసంత్యాగంచేసింది నాతల్లి'.'నాతల్లిత్యాగంలో కొంతస్వార్థంఉంది.కన్నబిడ్డభవిష్యత్తు బాగుండాలి అనే ఆశ వుంది. నాకు నాన్నయి ఇన్నేళ్ళుపెంచి,ఎంతో ఉన్నతమైన ఆలోచనలు ధైర్యంఇచ్చి,ఇంతదాన్ని చేశాడు. ఈయన రుణం నేను ఎలా తీర్చుకోగలను?మరోజన్మఉంటే ఆయన కూతురుగానేపుట్టి నారుణం తీర్చుకోవాలనుకుంటున్నాను"అంటుంది.

తల్లితండ్రులు తమసంతానం అభివృద్ధికోసం ఎన్నోత్యాగాలుచేస్తూ,వారి ఉనికినిసైతం మర్చిపోతారు.కాని పిల్లలు వృద్ధిలోకి వచ్చిన తర్వాత తల్లిదండ్రులను చిన్నచిన్నవిషయాలకోసం వదిలిపెడుతుంటారు.కానిశ్రావణివంటి సంతానం ఉన్న తల్లిదండ్రులు వారు చేసిన త్యాగాలను గుర్తించుకుని సగర్వంగా చెప్పుకోవటం జరిగినప్పుడు ఆ తల్లితండ్రులకు అంతకుమించి ఏమి కావాలి.తమసంతానం తమను తల్లిదండ్రులుగా గుర్తించి,గౌరవించి,ప్రేమిస్తేచాలు అనుకునే తల్లిదండ్రులకు,తల్లిదండ్రులను విడిచిపెట్టే పిల్లలకు బుద్ధివచ్చేలా శ్రావణిద్వారా పలికించిన రచయిత సి.యస్.రావు మాటలు మిక్కిలి ఆదర్శనీయం.

కమలమ్మకమతం నవలలో హరిజనులు పాలేర్లుగా జీవితాలను కొనసాగిస్తారు. పాలేర్లుగా యజమానుల వృద్ధికోసంశక్తీనీ,యుక్తీనీ కుటుంబాలను కోల్పోతుంటారు.రాముడు కూడాపాలేరుగానే వుంటూభార్యను పోగొట్టుకుంటాడు.దళితులపెద్ద నారయ్య అనే వ్యక్తి రాముడితో'మనబతుకులే అంతరా!కన్నబిడ్డల్ని కట్టుకున్నపెళ్ళాని చూసుకునే అదృష్టం మనకు లేదురా...ఏ కమతంపట్టెడు మెతుకులు పెడుతుందో ఆ కమతానికి మనకు పుట్టినసంతతీకూడా బలైపోవడానికి పుట్టినజాతిరా!మనం అంటాడు.

గ్రామాలలో భూస్వాముల దగ్గర పనిచేసే పాలేర్లు,కూలీలు శారీరక కష్టంచేస్తారు.వారు నిరక్ష్యరాసులైనందువల్ల పేదరికం,దారిద్ర్యం కారణంగా పట్టెడన్నంకోసం పాలేర్లుగా చేరతారు. అలా తరతరాలుగా వంశపారంపర్యంగా పాలేరుతనం తమసంతానానికి చుట్టుకుంటుంది. దానినుండి బయటపడాలంటే తమ సంతానానికి విద్యాబుద్ధులు నేర్పించటంవల్ల ఆబంధనాల నుండి వారిని అయినా రక్షించుకోగలరని చెపుతూ పాలేర్లకు,దళితులకు,కూలీలకు చైతన్యాన్ని కల్గించిన రచయిత సి.యస్.రావుగారు అని చెప్పవచ్చు.

పైనపేర్కొన్నవిధంగా రచయిత సి.యస్.రావుగారు తన నవలల్లో వ్యక్తులచేత వుపన్యాసాలుద్వారా వంశం,మతాలు మధ్యవైరం ఆచారాలు,భారతీయ ఔన్నత్యాన్ని,తల్లిదండ్రుల త్యాగాలనూ,పాలేరులజీవితాలను,ధర్మం,రచయితలుగురించి,ధైర్యం ఉండాలని తెలియజేస్తూ రచయిత చైతన్యాన్ని కాంక్షించారు.అలా ఉద్వేగభరితమైన పలుకులు పలికించిన రచయిత సి.యస్.రావుగారు పాఠకులకు చైతన్యాన్ని కల్గిస్తున్నారు.

**ముగింపు:-**

సి.యస్.రావు నవలలు సామాజికచైతన్యం అంటూ కొనసాగిన ఈ అధ్యాయంలో సమాజం,సాహిత్యం,చైతన్యం అనే భావాలను,సాహిత్యపుఅస్తిత్వం,సామాజికచైతన్యంలను తెలియజేస్తూ,సామాజికచైతన్యంలో రెండుభాగాలుగా ఉండే సాంఘికచైతన్యం,సాంస్కృతిక చైతన్యాలను వివరించటమైంది.

సాంఘికచైతన్యం అనే స్వరూపంలో మహిళలు,దళితులు,నైతిక,రాజకీయచైతన్యాలతో పాటు,వేశ్యలుఅభ్యుదయం కొరకు రచయిత సి.యస్.రావు చూపించిన మార్గాలను పరిశీలించటం జరిగింది.

సాంస్కృతికచైతన్యంలో భాగంగా పాటలు,ప్రదర్శనలు ద్వారా కళాకారులు చైతన్యం, అందులో జానపదప్రదర్శనకళాకారులచైతన్యం,శాస్త్రీయ/లలితకళాకారుల చైతన్యాలు చూపటం జరిగింది.పాత్రలచేత ఉపన్యాసాలు ద్వారా రచయిత చైతన్యాన్ని తరతరాల నుండి వస్తున్న

సంస్కృతికి సంబంధించిన క్షేత్రాలచైతన్యం,సంప్రదాయాలను పరివర్తింపజేసిన క్రమాన్నిరచయిత సి.యస్.రావు చూపించిన మార్గాలను,చైతన్యాన్ని కల్గించిన విధానాలను విశ్లేషించటమైంది.

ఎన్నో వైరుధ్యాలతో,సంఘర్షణలతో సంక్లిష్ట స్వరూపం అయిన సమాజం యొక్క వాస్తవ స్వరూపాన్ని అర్థంచేసుకుని,సమస్యాత్మకమైన వివిధ అంశాలను,వివిధకోణాలను,తన ప్రతిభా, సంస్కారాలచేత తన నవలల్లో చిత్రిస్తూ సామాజికస్పృహ,బాధ్యత కలిగిన రచయితగా ప్రయత్నపూర్వకంగా కొంత పాత్రలద్వారా అప్రయత్నంగా పాఠకులకు,ప్రజలకు,విన్నశ్రోతలకు సమాజానికి రచయిత సి.యస్.రావు తన నవలల ద్వారా సామాజికచైతన్యాన్ని కల్గిస్తున్నారు.

## 4.1.పాత్రలు-పాత్రలు రకాలు-పాత్రల చిత్రణ:-

పాత్ర అంటే ఏమిటి?అని ప్రశ్నించినప్పుడు గృహిణి భోజనాదులు వండటానికి ఆధారమైన ఒక వస్తువునే పాత్ర అంటాం.ఆ విధంగానే రచనావ్యాసంగంలో కూడా సాహిత్యసృష్టికి కూడా పాత్ర అనేది ఆధారమై వుంటుంది.సాహిత్యకారులు,విమర్శకులు,పరిశోధకులు రచనలో వుండే వ్యక్తులను పాత్రలుగా పిలుస్తారు.

ప్రాచీనవాఙ్మయంలో పాత్రలుగా దేవతామూర్తులు,బ్రాహ్మణులు,రాజులు వున్నారు. పంచతంత్రం వంటి కావ్యాల్లో జంతువులు,పక్షులు పాత్రలుగా వున్నాయి.ఆధునిక సాహిత్యం ఆరంభంలో జమిందారులు,జాతీయనాయకులు,గొప్పవ్యక్తులు పాత్రలుగా వున్నప్పటికి క్రమంగా సామాన్యమైన ప్రజలే పాత్రలుగా రూపొందింపబడ్డారు.

తెలుగు ప్రక్రియల్లో అత్యంత విస్తృత పరిధి ఉన్న నవలను పరిశీలించడానికి నవల ప్రధానాంగాలుగా చెప్పబడే కథ,కథావస్తువు,పాత్రలు,నేపథ్యాలలో కూడా పాత్రలు అత్యంత ముఖ్యమైన అంగంగా చెప్తారు.

కథలేని నవలలు,కథావస్తువు లేని నవలలు ఉంటాయి.కానీ పాత్రలు లేకుండా నవలలు రాయటం సాధ్యం అయ్యే పనికాదు.

1.కథావస్తువును భరించేవారు,కథను నడిపించేవారు పాత్రలు-వల్లపాటివెంకటసుబ్బయ్య (నవలాశిల్పం-పుట:27)

2.నవలకు ప్రాణభూతమైనవి పాత్రలు.పాత్రలులేని నవలలు ఉండవు.నవల అనే సాహితీప్రక్రియ పాత్రలకోసమేఉద్భవించింది అని వర్జీనియావుల్ఫ్ మాటలు ఈవిషయాన్ని బలపరుస్తున్నాయని మృణాళినిగారు పేర్కొన్నారు.(సాంఘికనవల-కథనశిల్పం-పుట:50)

నవలకు ఇతివృత్తం అస్థిపంజరమైతే పాత్రలు జీవం వంటివి కాబట్టి పాఠకుడిలో సానుభూతిని రేకెత్తించి,రసానందాన్ని కల్గించేందుకు ప్రధానంగా పాత్రలే తోడ్పడతాయి.అందుకే నవలల్లో రచయితల భావప్రకటనకు పాత్రలు కేంద్రాలు.చక్కటిశిల్పి అయిన నవలాకారుడు ప్రతిపాత్రను ప్రయోజనాపేక్షతో చిత్రిస్తాడు.

పాత్రచిత్రణ నవలకు జీవం.నవలలోని కథకు మానవ జీవితం ఆధారమైనట్లే పాత్ర చిత్రణకు వ్యక్తులే ఆధారం.కథాగమనానికి,వ్యక్తీకరణకు పాత్రలే సాధకాలు.నవలలోని పాత్రలను బట్టి కథ ఉంటుంది.ఆపాత్రల గుణగణాలకు అనుగుణంగానే సన్నివేశ కల్పనలు కూడా చేయబడతాయి.నవలకు ఒకరూపాన్ని సార్థకతను చేకూర్చేవి పాత్రలే.నవలలో ఇతివృత్తానికి, సన్నివేశచిత్రీకరణకూ ఎంత ప్రాధాన్యత ఉందో పాత్రచిత్రణకూ అంతే ప్రాముఖ్యంవుంది.

వ్యక్తులు లేకుండా జీవితం లేదు,సమాజం లేదు.సమాజాన్ని సమాజంలోని వ్యక్తుల జీవితాలను చిత్రించేది నవల.కాబట్టి నవలలోని కథకు పాత్రలు ప్రధానతత్త్వం.నవల సమాజాన్ని మాత్రమే చిత్రించేదే కాదు.వ్యక్తిని,వ్యక్తి సమస్యలను కూడా నవల చిత్రిస్తుంది.వ్యక్తికి సమాజానికి నడుమ జరిగే ఘర్షణను,ఆ ఘర్షణల నుంచి లేచే సమస్యలను నవల చిత్రిస్తుంది.వ్యక్తి సమాజం నడుమ సంబంధాలను నవల వివేచిస్తుంది.సమాజాన్ని చిత్రించే నవలలో వ్యక్తులు పాత్రలుగా ప్రధానఅంగంగా చిత్రింపబడ్డాయి.

నవల ప్రధానంగా సమకాలిక యదార్ధ జీవితాన్ని చిత్రించేది కాబట్టి పాత్రలు సజీవంగా యధార్ధంగా కనిపించాలి.సామాన్యంగా రచయిత నిత్యజీవితంలో తాను ఎదుర్కొనేవ్యక్తులను నవలలో పాత్రలుగా చిత్రిస్తాడు.అప్పుడు నవలలోని ఇతివృత్తం ఆపాత్రల చర్యలేకాని వేరేకాదు. అంటే రచయిత యధార్ధ వ్యక్తులను వాళ్ళ చర్యలను సంఘటనలను నవలేతిఇతివృత్తంగా మలచవచ్చు.ఇతివృత్తం నవలారచయిత కల్పన అయినా అందులో కొన్నిపాత్రలను నిత్య జీవితంలో తాను చూచిన తనకు తటస్థపడిన వ్యక్తులకు ప్రతిబింబంబంగా చిత్రించవచ్చు.

నవలల్లోని పాత్రలు నిత్యజీవితంలోని వ్యక్తులుగా యధార్ధ చిత్రణతో కూడి కనిపించాలి. ఒక రచయిత సజీవపాత్ర చిత్రణ చేతనే ఒక మంచి నవలాకారుడు కాగలుగుతాడు.నవలలోని పాత్రలు,పాఠకులకు తమ చుట్టూ ఉండే వ్యక్తులలాగా అనిపించాలి.నవలల్లోని పాత్రలు సజీవ వ్యక్తులమీద ఆధారపడినా రచయిత కల్పనలు అయినా ఆ పాత్రలు పాఠకులకు నిత్యజీవితంలో ఎదురుపడే వ్యక్తులుగా గోచరించాలి.అప్పుడే పాఠకులు ఆపాత్రలతో తాదాత్మ్యం చెందడం కాని సానుభూతి చూపడంగాని జరుగుతుంది.అదేగాక నవలలోని ఇతివృత్తంలో వాస్తవికతకు తేవాలంటే సజీవ పాత్రచిత్రణ చాలా అవసరం.

నిత్యజీవితంలో ఒక వ్యక్తిని కొద్దికొద్దిగా అర్థం చేసుకుంటాం.కాలం గడిచిన కొద్దీ అభివృద్ధి చెందినసంబంధంవల్ల మరికొంత అవగాహనకలుగుతుంది.అలాగే నవలలోని పాత్రను గూర్చి మొదట్లో కొద్దిగా తెలిసినా,కాలక్రమంలో పాఠకుడి అవగాహన పెరుగుతుంది.అంటే పాత్ర క్రమంగా ప్రాణం పోసుకుంటున్నదన్న మాట.ఈప్రాణం పోసుకోవడం వెనుక ఉండే కీలకమే రచయిత శక్తి.అదే పాత్రపోషణాశక్తి జీవితంలోని వ్యక్తిలాగానే నవలలో కూడా పాత్ర పరిణామం చెందుతుంది.

జీవితమంటే సుఖదు:ఖాలు ఒక మనిషి జీవితంలో అవి ఎలాసంప్రాప్తిస్తున్నవి?ఆయా సందార్భాలలో ఆ మనిషి ఎలా ప్రవరిస్తున్నాడు?ఈ విషయాల్నిబట్టి మనిషిలో వ్యక్తివైశిష్ట్యం గోచరమౌతుంది.జీవితాన్ని కథగామలిచేప్రక్రియమైన నవలలో నిరూపింపబడే వ్యక్తి వైశిష్ట్యాన్నే పాత్రచిత్రణం అంటారు అని ఆర్.యస్.సుదర్శనం అభిప్రాయం(సమాజం-సాహిత్యము, పుట:104).

- నవలల్లో పాత్రచిత్రణని విశ్లేషించడానికి కొన్ని అంశాలను చర్చించాలి.అవి
- నవలల్లో పాత్రలు ఎన్ని రకాలుగా ఉంటాయి?
- పాత్రల స్వరూప స్వభావం ఏమిటి?
- పాత్రల పోషణలో ఉన్న వివిధ పద్దతులు ఏమిటి?
- పాత్రల వలన పాఠకులకు కలిగే ప్రయోజనం ఏమిటి?అని ప్రశ్నిస్తే పాత్రలచిత్రణకు, నవలాశిల్పానికి ఉన్న సంబంధం బయల్పడుతుంది.

నవలల్లో పాత్రలు అన్ని చూడడానికి ఒకటిగా అనిపించిననూ వ్యక్తులలో ఎట్లు వైవిధ్యముంటుందో అట్లే పాత్రలలో కూడా అనేక రకాలు ఉన్నాయి.ఇవి అన్ని వారివారి స్వభావాలనుబట్టి సాహిత్యకారులు,పరిశోధకులు,విమర్శకులు,పాశ్చాత్యులు ఆయారకాలుగా విభజించారు.

- ఆంగ్ల పాశ్చాత్యుడు ఇ.ఎమ్.ఫార్‌స్టర్ పాత్రలను రెండు విధాలుగా చెప్పాడు.అవి ఫ్లాట్‌కారెక్టర్స్(Flat Characters),రౌండ్‌క్యారెక్టర్స్(RoundCharacters)గా చెప్పిన వాటిని తెలుగులో సమానార్థక పదాలుగా క్లిష్టతలేనిపాత్రలు,క్లిష్టతఉన్నపాత్రలు,గాను ఇంకా పరిణామ శీలమైనవిగా,పరిణామరహితమైనవిగా కూడా చెప్తారు.

ఒక భావాన్ని,గుణాన్ని ఆధారంచేసుకుని రూపొందింపబడేపాత్రలు క్లిష్టతలేనిఈపాత్రలు నవలారంభం నుండి చివరి వరకు ఒకే పద్ధతిలో,ఒకే మనస్థత్వంతో కొనసాగుతాయి.ఈపాత్రల ప్రవర్తననుచూసి పాఠకులు ఆశ్చర్యపడే అవకాశం ఉండదు.ఒకేగుణం వుండడంచేత మనస్తత్వంలో మానసికసంఘర్షణ అశాంతి ఉండదు.అనేక ముఖాలు లేకపోవటంచేత ఈ పాత్రలు క్రమపరిణామం కూడా చెందవు.తామెలాంటి వారో ఈ పాత్రలకు చక్కగాతెలుసు.

క్లిష్టతలేనిపాత్రలకు అన్నిగుణాల్లోనూ క్లిష్టతఉన్నపాత్రలు వ్యతిరేకమైనవి.వాటిలో భిన్న వ్యక్తిత్వాలు ఉండడంచేత అంత:సంఘర్షణ ఉంటుంది.పరిస్థితులప్రభావితం చేయటంవల్ల ఈ పాత్రలు మార్పుచెందుతాయి.పాత్రల్లో మార్పునుచూసి పాఠకులు ఆశ్చర్యపడుతూ, ఆమార్పుకుగల కారణాలు ఉన్నాయని వాటిని గ్రహిస్తాడు.

చివరగా సహజమైన పాత్రకు క్లిష్టతఉంటుంది.క్లిష్టతలేనిపాత్రలు రచయిత చేత సూక్ష్మీకరించబడి ఉంటాయి.క్లిష్టతలేనిపాత్రల్ని పాఠకులు గుర్తించటం,గుర్తించుకోవటం చాలా తేలిక.తమ మనస్సులకు ఇబ్బందిపెట్టనిపాత్రల్ని అభిమానిస్తారు.మన తెలుగునవలా సాహిత్యంలో చాలా ఎక్కువసంఖ్యలో క్లిష్టతలేనిపాత్రలే కనిపిస్తాయి.మనం గొప్పనవలలు అని భావించిన వాటిల్లో కూడా క్లిష్టతలేనిపాత్రలు మాత్రమే కన్పిస్తాయి.

ఉదాహరణకు విశ్వనాథ సత్యనారాయణ వేయిపడగలు నవలలో ధర్మారావు,రావిశాస్త్రి రాసిన అల్పజీవి నవలలో కిరీటరావు,అడవిబాపిరాజు రాసిన నారాయణరావు నవలలో నారాయణరావులాంటి పాత్రలు క్లిష్టతలేనిపాత్రలు.

బుచ్చిబాబు చివరకుమిగిలేది నవలలో దయానిధి,రావిశాస్త్రి అల్పజీవి నవలలో సుబ్బయ్య,త్రిపురనేని గోపీచంద్ రాసిన అసమర్థుని జీవనయాత్ర నవలలో సీతారామారావు, విశ్వనాథ సత్యనారాయణ ఏకవీర నవలలో వీరభూపతి,కుట్టాన్,ఏకవీర,మీనాక్షిలు లాంటి పాత్రలు క్లిష్టతఉన్నపాత్రలు.

➔ నవలల్లో పాత్రల్ని టైప్స్,ఇండివిజువల్స్ అనే వర్గీకరణ ఉంది.వాటిని తెలుగులో నమూనా పాత్రలు వ్యక్తులుగా పిలుస్తారు.

నమూనా పాత్రల విభజనను ఆర్కిటైప్స్ ఆంటారు.ఆర్కిటైప్ అంటే అంత:శ్చేతన (కలెక్టివ్అన్‌కాన్షస్)నుండి ఉద్భవిస్తుంది.వంశపారంపర్యంగా మానవులకు సంక్రమిస్తాయి. మానవ జీవితానికి సంబంధించిన ఆర్కిటైప్‌లు పుట్టుక,పెరగటం,ప్రేమించటం,కుటుంబ సామాజికజీవితాలు,చావు,అన్నదమ్ముల మధ్యకలహాలు,తరాలఅంతరాలు ఉంటాయి.

ఆర్కిటైప్ పాత్రలు అంటే వ్యభిచారి,విప్లవకారుడు,తాగుబోతు,భగ్నప్రేమికుడు,గ్రామీణ అమాయకుడు,జీవితంలోపైకొచ్చినవాడు,జీవితంలోదెబ్బతిన్నవాడు,కృతఘ్నుడు,డాంభికుడు, పతివ్రత,ద్రోహి,ఆవదలోనిఅబల,అన్యాయాలకుగురైనవాడు.మానవుల్లోనేకాక జంతువుల్లో కూడా సింహం,నక్క,ఆవు,తాబేలు,కుందేలు,పాము మొదలైనవి ఆర్కిటైప్‌పాత్రలు ఉన్నాయి.

ఈ నమూనా పాత్రల విభజనపద్ధతిమీద ఆధారపడి ప్రధానంగా నాయకుడు,నాయిక, ప్రతినాయకుడు(విలన్)ఉంటారు.వాటికి సాంప్రదాయిక లక్షణాలు ఉంటాయి.ఆ లక్షణాలకుకాస్త భిన్నంగా ఉన్నా పాఠకులు బెంబేలుపడిపోతారు.నాయకుడికి అన్నీ మంచిగుణాలుఉండాలి.అతని వ్యక్తిత్వంలో ఒక బలహీనత ఉన్నా సామాన్యపాఠకుడు ఆమోదింలేదు.

పాత్రల్ని వ్యక్తులనీ,సామాజికశక్తులనీ విభజిస్తారు.సమాజాన్ని గురించి సమాజంలో సభ్యులైన మానవుల్ని గురించి రచన చేయాల్సిన అవసరంలేదని భావించే రచయితలూ, విమర్శకులూ తెలుగులో ఉన్నారు.

➔ నవలలోని పాత్రలను విలియంహార్వే అనే ఆంగ్ల పాశ్చాత్యుడు నాలుగు విభాగాలుగా పేర్కొన్నాడు.అవి నాయికీనాయకులు,ఆసంఘజీవితప్రతినిధులు,మధ్యవర్తులు,సహాయకపాత్రలు.

నాయికా నాయకులపైనే కథాగమనం ఆధారపడి ఉంటుంది.వీరి ఆవేశాలు, అనుభూతులు,ప్రవర్తనలే కథలో పరిణామానికి కారణమౌతాయి.నవల ప్రారంభం నుంచి ముగింపు వరకు చెక్కుచెదరని ప్రాధాన్యం ఉండే పాత్రలవే.

నాయికా,నాయకులు నివశించే సంఘం,దాని కట్టుబాట్లు,ఆచారవ్యవహారాలు వారి ప్రవర్తనపై,జీవనగతిపై ఎప్పటికప్పుడు ప్రభావం చూపుతూ ఉంటాయి.ఈసాంఘికవ్యవస్థకు ప్రతినిధులరూపంలో ఉన్న పాత్రలద్వారా సంఘసంబంధమైన నిషేదాలు,ఆక్షేపణలు,విమర్శలు వెల్లడిఅవుతాయి.ఈపాత్రలకు ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఉండదు.సంఘశక్తులకు సంప్రదాయాలకు ఇది ప్రతీకలవంటివి.

ఈ రెండురకాల పాత్రల మధ్యనిలిచేవి మూడవరకం పాత్రలుగాచెప్పే మధ్యవర్తులు. ఇవి కొన్నిరకాలుగా ఉంటాయి.మొదటిరకం పాత్రలు కథాగమనానికి తోడ్పడే ఏదో ఒక కార్యనిర్వహణకు ఉపకరించేవి.కార్యపరిసమాప్తితో వాటి ప్రాధాన్యం కూడా నశిస్తుంది.రెండవ రకపుపాత్రలు వ్యక్తిత్వం కలిగి పరిణామరహితంగా ఉంటాయి.వాటిలోని లోతుపాతులను, సంఘర్షణను పాఠకుడు గ్రహించినా ఆపాత్రలు గ్రహించవు.కథానాయకుడికి,పాఠకుడితోపాటు తనపరిస్థితి అర్థమౌతుంది కానీ ఈపాత్ర తన స్థితిగతులను గ్రహించదు.చాలావరకు ఈపాత్రకు నాయకుడితో సమానప్రాధాన్యం ఉంటుంది.కాని నాయకుడి నుంచి వేరుగా తనజీవితాన్ని ఈపాత్ర జీవిస్తుంది.

ఈపైమూడుగాక సహాయకపాత్రలు కూడా ఏదో ఒక కార్యనిర్వహణకు తోడ్పడవచ్చు.లేక నాయక,సంఘాలకుమధ్యవర్తులుగా ఉండవచ్చు.నాయకుడిలోని విభిన్నదృక్పథాలకు, సంఘర్షణలకు బాహ్యరూపంగా ఉండవచ్చు.

➔ డా॥సి.మృణాళినిగారు'సాంఘిక నవల–కథనశిల్పం'(పుట:113)అనే గ్రంథంలోపాత్రల స్వభావాలను అనుసరించి సూక్ష్మంగా పరిశీలించి 12రకాల పాత్రల్లో విభేదాలు ఉన్నాయి.అవి

1. పరిణామశీలక పాత్రలు.
2. పరిణామరహిత పాత్రలు.
3. సమకాలీన సమాజానికి ప్రతినిధులు.
4. రచయిత ఆదర్శానికి ప్రతినిధులు.
5. స్వతంత్ర ప్రతిపత్తికల పాత్రలు.
6. సామాజిక వైయక్తిక జీవితాల సంఘర్షణకు ప్రతినిధులు.
7. మనోవైజ్ఞానిక శాస్త్రంతో అన్వయంపొందే పాత్రలు.
8. సిగ్మండ్ఫ్రాయిడ్ సిద్ధాంతాలైన ఇడ్,ఈగో,సూపర్ఈగో,ఈడిపస్కాంప్లేక్స్ భాగాల ఆధిపత్యానికి నిదర్శనంగా నిలిచేపాత్రలు.
9. అడ్లర్ సిద్ధాంతాలు ఆత్మన్యూనత,ఆత్మాధిక్యతభావాలకు బానిసలుగా తీర్చిదిద్దినపాత్రలు.

10. యంగ్ సిద్ధాంతభాగమైన బాహ్య,అంతర్వర్తనుల,భావాలకు అన్వయించేపాత్రలు.

11. యూంగ్ పేర్కొన్న మూలరూపప్రతీకలు,సాంస్కృతికప్రతీకలకునిదర్శనంగా వుండేపాత్రలు.

12. అపసామాన్యప్రవృత్తులకు అన్వయించే పాత్రలు.

స్వీయసౌందర్యాతిశయం,అధికలైంగికేచ్ఛ,నాడీరుగ్మత,ఉన్మాదం,అకారణభీతి,నియంత్రీభావన మొదలైనవి అపసామాన్యప్రవృత్తులు.

➔ విశ్వనాధనవలాశిల్పం అనే గ్రంథంలో డా॥ఎమ్,ప్రసన్నాంజనేయులు విశ్వనాథ సత్యనారాయణగారు రాసిన నవలల్లోని పాత్రలు 14రకాల బేధాలున్నాయని తెలిపారు.

1. చారిత్రక పాత్రలు(Histonial Characters)
2. అభౌమిక పాత్రలు(Super-Natural Characters)
3. సంప్రదాయ పాత్రలు(Traditional Characters)
4. వాస్తవికపు పాత్రలు(Realist Characters)
5. కల్పితపాత్రలు(Romantic Characters)
6. సంక్లిష్ట పాత్రలు(Flat Characters)
7. సరళ పాత్రలు
8. వర్గసంబంధపాత్రలు
9. వ్యక్తి సంబంధపాత్రలు
10. నిదానపాత్రలు(Symbolic Characters)
11. పరివర్తన పాత్రలు(Dynamic Characters)
12. అవరివర్తన పాత్రలు(Static Characters)
13. ధనాత్మక పాత్రలు(Positive Characters)
14. వ్యతిరేకపాత్రలు/ఋణాత్మకపాత్రలు.(Negative Characters)

➔ ఆచార్య జి.యోహన్‌బాబుగారు రాసిన 'బలివాడ కాంతారావు నవలలు పరిశీలన' (పుట:178)అనే గ్రంథంలో బలివాడకాంతారావుగారు రాసిన మొత్తం నవలల్లో ఉన్నటువంటి పాత్రలను 10రకాలుగా వర్గీకరించారు.అవి

1. ఆదర్శోన్ముఖ పాత్రలు
2. ఉదాత్త పాత్రలు
3. సంప్రదాయోన్ముఖాలు-సంప్రదాయవిరుద్ధాలు
4. సందేశాత్మక పాత్రలు

5. గాంధీ ప్రభావాత్మకాలు
6. కళలకు అంకితమయిన పాత్రలు
7. తీవ్రవాద భావాలుగల పాత్రలు
8. ప్రతినాయక రాజకీయ పాత్రలు
9. అప్రధాన పాత్రలు
10. మనోవిశ్లేషణాత్మక సిద్ధాంతగత పాత్రలు.

పైనపేర్కొన్న విధంగా పరిశోధకులు,విమర్శకులు,సాహిత్యకారులు,పాశ్చాత్యులు చెప్పిన పాత్రల వర్గీకరణేకాకుండా స్త్రీపాత్రలు,పురుషపాత్రలు అనే రెండు రకాలుగా కూడా చెప్పే వర్గీకరణ కూడా వుంది.ఇవేగాక ఆయా పాత్రల ప్రాముఖ్యాన్ని బట్టి ప్రధానపాత్రలని, అప్రధానపాత్రలని చెప్పబడే మరో రెండు రకాల విభజన కూడా ఉంది.ఇవేగాకుండా ప్రధానస్త్రీపాత్రలు,అప్రధానస్త్రీపాత్రలు,ప్రధానపురుషపాత్రలు,అప్రధానస్త్రీపాత్రలుగా కూడా వర్గీకరించటం జరుగుతుంది.

ఈ విధంగా పాత్రలలో ఉండే వైవిధ్యం,విభజన ఎంతో విస్తృతమైనది.అందుకే రచయిత యొక్క జీవితానుభవాన్నిబట్టి,చిత్రించినవిధానాన్నిబట్టి,నవలాచిత్రణనుబట్టి పాత్రలను విభజించటం జరుగుతుంది.

➔ పాత్రల స్వరూప స్వభావాలు ఏమిటి?అనే అంశం ప్రధానంగా రచయిత ప్రతిభపై ఆధారపడి ఉంటుంది.

ఏ రచయిత ఎప్పటికీ కొత్త పాత్రలను సృష్టిస్తూ ఉండలేడు.కానీ అతను ముఖ్యంగా చేయవలసిన పని పాత్రల ద్వారా పాఠకుడి హృదయంపై తన సామర్థ్యం కొలదీ ఒక గాఢమైన ముద్రవేయడం అంటారు.పాఠకులహృదయాలపై గాఢముద్ర వేయడంలోనేపాత్ర చిత్రణ అనే సమస్య ఇమిడిఉంటుంది.వస్తువును ఎన్నుకుని తగిన ఇతివృత్తాన్ని అంటే కార్యకారణ సంఘటిత కథాక్రమాన్నినిర్ణయించుకున్న తర్వాత రచయిత పాత్రల సంఖ్యను,వాటి తరతమ ప్రాధాన్యాన్ని నిర్ణయించుకుంటాడు.ఆ తర్వాత తన కథాప్రణాళిక,రచనాసిద్ధాంతాల ఆధారంగా పాత్ర చిత్రణకు పూనుకుంటాడు.కాని ఈపాత్రలెప్పుడూ తన అధీనంలో ఉండవని, వాటిని సృష్టించడం వరకే తన బాధ్యత అనీ,ఆ పాత్రలే తమ నడవడికని తీర్చిదిద్దుకుంటాయి.అసంకల్పితంగా ఆయా పాత్రల ప్రవర్తన,స్వభావం కథాక్రమాన్నిబట్టి మారడం అసంభవంకాకపోయినా సాధారణంగా పాత్రచిత్రణ పూర్తిగా రచయిత ఆధీనంలోనే ఉంటుంది.ఈఅసంకల్పిత పరిణామాలు కూడా రచయిత సుప్తచేతనలోని భావాల ఫలితాలే.

➔ పాత్రచిత్రణలో ఉన్న వివిధ పద్దతులు ఏమిటి? అని ఆలోచిస్తే పరిశోధకులు,విమర్శకులు చెప్పిన విధానాలు చూద్దాం.

❖ బొడ్డుపాటి వేంకటకుంటుబరావు గారు ఆంధ్రనవలా పరిణామము అనే గ్రంథంలో (పుట:115)పాత్రపోషణము ప్రధానంగాద్వివిధమైనది. 1.విమర్శనాత్మకం 2.అభినయాత్మకము.

మొదటిది విమర్శనాత్మకము.దీనిలో రచయిత పాత్రల యందే ప్రవేశించి భావములను, స్వభావములను,రాగద్వేషములను వెల్లడించి దానిని వ్యాఖ్యానించి కారణమును తెల్పిపిమ్మట తన విమర్శనము అభిప్రాయం గూడా వెల్లడించును.

రెండోది అభినయాత్మకము.దీనిలో రచయిత పాత్రకు దూరముగ నుండి వాని వాని సంభాషణా వ్యాపారము వలననే ఆయా పాత్రల గుణశీలములను స్ఫుటితము చేయును. ఇది యుత్తమకోటి శిల్పజ్ఞత.

❖ డా౹౹ఎమ్.ప్రసన్నాంజనేయులుగారు విశ్వనాథనవలాశిల్పము అనే గ్రంథంలో పాత్రపోషణమునందు మూడు ప్రధానపద్ధతులు కలవు. అవి వర్ణనాత్మకము,విశ్లేషాత్మకము, సంభాషణాత్మకము.

మొదటి వర్ణనాత్మక పద్ధతి యందు రచయిత ఒక పాత్రలో స్వరవిషయములను తానై స్వయంగా చెప్పును.

రెండవ విశ్లేషాత్మకపద్ధతి యందు రచయిత ఒక పాత్రల మానసిక ప్రవర్తనాదులను మనస్తత్వశాస్త్రానుసారముగ విశ్లేషించి చెప్పును.

మూడవ సంభాషణాత్మక పద్ధతియందు పాత్రల పరస్పర సంభాషణ మూలమున పాత్రచిత్రణ మొనర్చును.

ఈ మూడు పద్ధతులు శ్రేష్ఠమైనవేగాని సంభాషణాత్మక పద్ధతి సర్వశ్రేష్ఠమైనది. మహారచయితలు అందరు వరప్రసాదంగా ఈపద్ధతినే అనుసరించి పాత్రచిత్రణ చేయుట గమనార్హం.స్వగతము అందును ఇతర పాత్రలతో సంభాషించుట యుందును,ఇతర పాత్రలు ఒక పాత్రను గూర్చి చర్చించు సందర్భములందును పాత్ర వ్యక్తిత్వము మనకు అవగతమౌతుంది. ఈ మూడు చోటులందు కవి జాగురూకుడై పాత్రలను తీర్చిదిద్దును.

❖ ఆచార్య ముదిగంటి సుజాతారెడ్డి గారు రాసిన తెలుగు నవలానుశీలనం అనే గ్రంథంలో నవలల్లో వున్నటువంటి వివిధ రకాల పాత్రల చిత్రణ గురించి W.H.హడ్సన్ అనే పాశ్చాత్యుడు చెప్పిన Descriptive Method,Indiret(or)Dramatic Method అనే రెండు రకాల పద్ధతులను గురించి తెలియజేసాడు.

పాత్రచిత్రణలో మొదటిదాన్ని ప్రత్యక్ష లేక వర్ణనాత్మక పద్ధతిఅని,రెండోదాన్ని పరోక్ష లేక నాటకీయపద్ధతి అని అనవచ్చును.

ప్రత్యక్ష పద్ధతిలో రచయిత స్వయంగా పాత్రల మనోభావాలను, గుణస్వభావాలను, వేషభాషాదులను ప్రత్యక్షరూపంగా పనిగట్టుకొని వర్ణించి చెప్పడం.ఒక్కొక్కసారి పాత్రల గుణగణాలను వాఖ్యానిస్తూ చెప్పడంకూడా ఉంటుంది. ప్రారంభదశలో వచ్చిన నవలల్లో పాత్రల గుణశీలాదులను వాచ్యంగా చెప్పడమే జరిగేది.

పరోక్షపద్ధతిలో పాత్రల చిత్రణ నాటకశిల్పాన్ని పాటించడంతో జరుగుతుంది. నవలలోని రచయితలు నాటక శిల్పంతో కూడిన పరోక్షపద్ధతిని అవలంబించి పాత్రల చిత్రణచేస్తారు. ఈ పద్ధతిలో పాత్రగుణ స్వభావాదులకు సంబంధించిన చాలా విషయాలు రచయిత వాచ్యంగా చెప్పకపోవడం చేత పాఠకుల ఊహకు, వ్యాఖ్యానానికి వదిలివేయవలసి వుంటుంది.

నవలలోని పాత్రచిత్రణలో వ్యక్తిత్వచిత్రణ,బౌద్ధికచిత్రణ,చారిత్రకచిత్రణలను రచయిత చేయవలసి వుంటుంది.

వ్యక్తిత్వచిత్రణ అంటే పాత్రల స్వరూప వేషభాషాదుల వర్ణన,దీనివల్ల పాఠకులకు ప్రతిపాత్ర ఒక్కొక్క రూపంతో పరిచయమౌతుంది.

బౌద్ధిక చిత్రణలో పాత్రల గుణగుణాల వర్ణనవుంటుంది.ఈవర్ణనలు ప్రారంభ దశలోని నవలాకారులు వాచ్యంగా పక్షపాతవైఖరితో అఖ్యానాభిప్రాయాలతో వర్ణించి చెప్పగా తర్వాత నవలాకారులు తటస్థవైఖరిని ప్రత్యక్ష పద్ధతిని అవలంబించి చెప్తారు.

చారిత్రకచిత్రణ వర్ణనలో పాత్రలభావాలు,ఆలోచనలు, మనస్తత్వచిత్రణలు ఉంటాయి.ఈ చారిత్రకవర్ణనకు ప్రారంభదశలోని నవలాకారులు ఎక్కువ ప్రాధాన్యదమియ్యలేదనేచెప్పాలి.

❖ వల్లంపాటి వేంకటసుబ్బయ్య రాసిన నవలా శిల్పం గ్రంథంలో పాత్రపోషణలో రెండు ప్రధాన ధోరణులున్నాయన్నారు.అందులోమొదటిది రచయితపాత్రల ప్రవర్తనను వర్ణిస్తూ, ప్రవర్తనను గురించి వ్యాఖ్యానం కూడా చేస్తూపోవటం.రెండోది పాత్రల ప్రవర్తనను మాత్రమే పాఠకుడి ముందుంచి అతడే ఆ పాత్రను గురించి ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకునే స్వాతంత్ర్యాన్నివ్వటం.

కొంతమంది రచయితలు పాత్రలు ఆకారవికారాలనూ, చేష్టలనూ, కళ్ళకుకట్టేలా వర్ణిస్తారు. మరికొందరు పాత్రను వర్ణించకుండా పాఠకుడిమనసులో పాత్రకు సంబంధించిన రూపకల్పన చేస్తారు.

ఇతివృత్తమందలి పాత్రలలో రచయిత తాను సృష్టించబోయే పాత్రలకు ఆకృతిని, నిర్మాణాన్ని ఇచ్చేవిధానాన్ని పాత్ర అంటారు. దీన్నే పాత్రసృష్టి,పాత్రపోషణ అంటారు. రచయిత భావాలను,రచనాశిల్పాన్ని తెలుసుకోవడానికి రచయిత చిత్రించిన పాత్రలనను పరిశీలించవలసి ఉంది. రచనలో “కథాగమనమందలి వివిధ సన్నివేశములలో ఆయా పాత్రముల మన:ప్రవృత్తులలోగలుగు క్రమోన్మీలమును పూర్వాపద సందర్భముగా ప్రవచించి నిరూపించుట పాత్రపోషణ”[1]అని పేర్కొన్నారు.

పాత్రచిత్రణకు కావలసిన విషయసేకరణకు రెండు మార్గాలున్నాయి. అందులో మొదటిది బాహ్యప్రపంచ పరిశీలనము.రెండవది ఒక వ్యక్తిని భిన్న మార్గములలో పరిశీలించుట.

రచయిత తన వ్యక్తులను రెండు మార్గముల మూలమున చిత్రింపవచ్చును. అందు మొదటిది ప్రత్యక్షపద్ధతి. ఈపద్ధతి యందు రచయిత పాఠకునకు తన పాత్రలను గూర్చి దాని లక్షణములను గూర్చి స్వయంగా చెప్పును.రెండవది కార్యవిధానము. కార్యమనగా పాత్రల మాటల మూలమునకు ప్రవర్తనమూలమునకు తెలియవచ్చు అంశము లేక విషయం.

❖ డా॥మృణాళినిగారు ‘సాంఘికనవల–కథాకథనశిల్పం’ అనే గ్రంథంలో పాత్ర చిత్రణలో నవలారచయిత నాలుగు పద్ధతులను అవలంబిస్తున్నారని తెల్పారు. అవి 1. వర్ణనాత్మకపద్ధతి 2. నాటకీయపద్ధతి 3. క్రమవికాసపద్ధతి 4. చారిత్రక పద్ధతి.

వర్ణనాత్మక పద్ధతిలో రచయిత పాత్ర స్వభావంలోని వివిధాంశాలను తన మాటల్లో, వ్యాఖ్యానాలలో పేర్కొంటాడు. పాత్రబాహ్యరూపం నుండిపాత్ర ప్రతి స్పందనల వరకు అన్నింటినీ వర్ణిస్తాడు. రచయిత మొదటగా పాత్రలగత చరిత్రను బహిర్గతపరచడం,వాటిరూపం ఎలాంటిది అని వర్ణించడం,వారు ఎటువంటి వ్యక్తులు అని చిత్రీకరించటం. అనే మూడింటిని తన మాటల్లో తన అధీనంలో పాత్రలు చరించే విధంగా చిత్రీకరిస్తాడు.

నాటకీయపద్ధతిలో రచయిత పాఠకులకు ఆయా పాత్రలను ప్రవేశపెడుతున్నప్పుడు పరిచయంచేసి,వాటినివ్యాఖ్యానించటంచేయడు. ఒక్కొక్కసారి పాత్రలప్రవేశం కూడా సన్నివేశాలు, సంభాషణల ద్వారా నాటకీయంగానే జరుగుతుంది. పాత్రల మనస్తత్త్వాన్ని,స్థితిగతులను,పరస్పర సంబంధాలను,నమ్మకాలను,అనుభూతులను,మానసిక పరిణామాన్ని పూర్తిగా వాటి సంభాషణలు ఆలోచనలు,చర్యలద్వారా రచయిత సూచిస్తాడు. పాత్రమానసిక జీవితాన్ని, చేష్టలను కళ్ళకుకట్టినట్లు చిత్రించి పాఠకుడి ముందు తెరిచినప్పుడు ఈ పద్ధతికి సమగ్రరూపం వస్తుంది.

క్రమవికాస పద్ధతిలో పాత్రస్వీయ వ్యక్తిత్వం చెందే వికాసం ఆధారంగా ఇతివృత్తం నిర్వహింపబడుతుంది.పాత్ర ప్రధానమైన నవలల్లో ఈ పద్ధతిని రచయితలు అవలంబిస్తారు.

చారిత్రకపద్దతిలో ఇతివృత్తం అభివృద్ధి చెందుతున్న నిర్ణీత సమయంలో దానికి లోబడి పాత్ర వ్యక్తిత్వవికాసం చిత్రింపబడుతుంది.కథాప్రధానమైన నవలల్లో ఈ పద్ధతిని రచయితలు నిర్వహిస్తారు.

పాత్రచిత్రణపద్ధతులల అన్నిరకాలుగా వున్నప్పటికీ విమర్శనాత్మకము,సంభాషణాత్మకము ప్రత్యక్షపద్ధతీ,పరోక్షపద్ధతి,నాటకీయపద్ధతి,వర్ణనాత్మకపద్ధతి,క్రమవికాసపద్ధతి,చారిత్రకపద్ధతులు ఉన్నప్పటికి రచయిత అనుభవాన్నిబట్టి,స్వీకరించిన ఇతివృత్తాన్నిబట్టి పాత్రలను ఎంపిక చేసుకుని వాటిని చిత్రీకరిస్తాడు.

పాత్రల ఎంపికలో,వాటిచిత్రణలో రచయిత వాస్తవికతను ఎంత చిత్రిస్తున్నాడో గమనించాలి.సాధారణంగారచయిత నిత్యజీవితంలో ఎదురుపడిన వ్యక్తుల,స్వభావంలోని వైశిష్ట్యాల ఆధారంగా, కథావస్తువునుఅనుకూలమైన పాత్రసృష్టికి పూనుకుంటాడు.తను సృష్టించినపాత్రలు నిద్రావస్థలో, స్వప్నావస్థలో,జాగృతిదశలో రచయిత కూడా ఉండాలి. ఆ పాత్రలను గాఢానుభూతితో భావిస్తూ, అసహ్యించుకోవచ్చు,ప్రేమించవచ్చు అంటే రచయిత కొంత ఆత్మాశ్రయత్వంతోను,అనుభూతితోను తన పాత్రలను తిలకించాలని సూచిస్తున్నాయి.

నవలాచనలో పాత్రచిత్రణకు అగ్రస్థానం లభించడానికి ప్రధానహేతువునవలాగతమైన ఇతర అంశాలనన్నింటికీ పరిపూర్ణరూపం పాత్రల సహకారంతో సంభవించడమే దృక్కోణ నిర్వహణకు,సన్నివేశకల్పనకు ఆధారభూతాలు పాత్రలే.శైలికూడ పాత్రోచితమై వాటి స్వభావాలను అనుసరించి ఉంటుంది.రచయిత సిద్ధాంత ప్రతిపాదనకు, సందేశవ్యాప్తికి అతనిచారిత్రకచిత్రణ అధీనంలోవున్న సమగ్రమైన సాధనంపాత్ర.అందువల్లనే పాత్రచిత్రణలో రచయితఅధికశ్రద్ధ వహిస్తాడు.

➔ పాత్రల వలన పాఠకులకు కలిగే ప్రయోజనం ఏమిటి?అన్నప్పుడు పాఠకుల వ్యక్తిత్వానికి పాత్రలు మార్గనిర్దేశాన్ని ఇస్తాయి.

పాత్రలు మంచివై వుండాలి.జీవితానికి దగ్గరగా ఉండాలి. సహజంగా ఉండాలి. ఏకరూపత అనే గుణాన్ని కలిగి ఉండాలి.అంటే ఒక వ్యక్తి చపలుడైనా, ఆ చపలత్వం స్థిరంగా ఉండడమే ఏకరూపత.ఆ గుణం పాత్రల్లోఉండాలి అంటాడుఅరిస్టాటిల్ (సాంఘికనవల-కథాకథన శిల్పం, పుట:-53).

ఏ సాహితీ ప్రక్రియయైన సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి కలిగి వుంటుంది. ఆ కథకు ప్రాణాధారమయిన పాత్రలలోని మంచిని సామాజికులు గ్రహించడానికి అవకాశం వుంటుంది. ప్రతి వ్యక్తిలోను కొంతమంచి, కొంతచెడు ఉండటం సహజం. సమాజాన్ని ప్రభావితం చేయగల పాత్రలు,పాఠకులు మంచిచెడు మధ్యవిభేదాన్ని చెడునిఅధిగమించి,మంచిని అలవరచుకోవలసిన అవసరాన్ని సూచించాలంటే అవి మంచిచెడుల సమ్మేళనాలై ఉండాలి. ఒక పాత్రలోనిచెడు అతనికిఅధోలోకానికి నెట్టివేస్తూ ఉండగా అతనిలోని మంచి మేల్కొని ఆ చెడుని ఓడించి వ్యక్తిని సత్క్రమమార్గగామిగా చేయడం అంటే అంతిమ విజయం మంచికి లభించే విధంగా చిత్రించడం సమాజశ్రేయస్సునుకోరే రచయిత చేసేపని. ఈ మంచి చెడుల సమ్మేళనమే పాత్రలను సజీవంగా లోపింపజేసేగుణం. అందుకే కట్టమంచిరామలింగారెడ్డి "ప్రాణము అనుగుణము లేని పాత్రములు రిత్తములు. పాత్రల చరిత్రములు శుద్ధముగ మంచిగానో,శుద్ధముగ చెడ్డవిగాననో యుండునట్లు దీర్చుట శిల్పదోషములలో నొకొటి"(కవిత్వత్త్వవిచారము. పుట-37)అని భావించారు.

సాధారణంగా నవలలో నాయకుడిలో మంచి అధికంగానూ,ప్రతినాయకుడిలో చెడు అధికంగా కనిపిస్తుంది. మంచిచెడుల సంఘర్షణ జీవిత వాస్తవాలలో ఒకటి కనుక ఒక్కొక్క భావానికి కేంద్రంగా ఒక్కొక్క పాత్రను ఎన్నుకుని వాటి మధ్య అలజడి రచయిత సృష్టిస్తాడు. కథావస్తువును బట్టి పాత్రలు స్వాభావికంగాగాని,కల్పన అధికమైనచోట ఆదర్శప్రాయంగాలేక అతినీచ స్వభావులుగా ఉండవచ్చు.

సాధారణంగా నిత్యజీవితంలో, సమకాలీన సమాజంలో తటస్థపడే వ్యక్తుల వంటివారే పాత్రలుగా రూపొందించినప్పుడు ఆ పాత్రలద్వారా రచయిత అందించవలసిన సందేశం పాఠకుడికి సత్వరంగా స్పష్టంగా అందగలదు.

తెలుగు కావ్యాలలో మహాకవులు తీర్చిదిద్దిన పాత్రలు అన్నీ సజీవమూర్తులు.

నన్నయ్య -శర్మిష్ట,దేవయాని,కచుడు,యయాతి.

తిక్కన్న -ద్రౌపది,అభిమన్యుడు,కృష్ణుడు,ఉత్తరకుమారుడు,కర్ణుడు,అర్జునుడు, దుర్యోధన,దుశ్శాసనులు,వికర్ణుడు,స్వల్పప్రాముఖ్యం పాత్రలు అయిననూ ఆ చిత్రణ యందుగల శ్రద్ధఎంతయో బృహత్తరమైనవి.

ఎర్రన -శ్రీకృష్ణుడు,కుంతి,వామదేవభరద్వాజుడు,హిరణ్యకశిపుడు.

శ్రీనాథుడు -గుణనిధి,

అల్లసానిపెద్దన -ప్రవరుడు,వరూధిని,

నందితిమ్మన -సత్యభామ,రుక్మిణి.

చేమకూరవేంకటకవి -సుభద్ర,

మొదలైన పాత్రలు తెలుగు వారి స్మృతి పథమున నిత్యం తారాడుతూనే ఉంటాయి.పాఠకులు, శ్రోతలమన:ఫలకములపై చెరగని ముద్రవేస్తాయి.

ఆవిధంగానే తెలుగునవలాకారులు చిత్రించిన పాత్రలు నిత్యరమణీయములు. నిత్యచైతన్యమూర్తులు.సంంఘ సంస్కరణాభి నిర్దేశక పథమూర్తులు.అందులో ప్రధానంగా కందుకూరి వీరేశలింగంపంతులు రాజశేఖరచరిత్ర -రాజశేఖరుడు,మాణిక్యాంబ,రుక్మిణి,సీత. ఉన్నవలక్ష్మీనారాయణ మాలపల్లి -రామదాసు,సంగదాసు,వెంకటదాసు,రంగడు,జ్యోతి. విశ్వనాథసత్యనారాయణ వేయిపడగలు-ధర్మారావు,అరుంధతి,గిరిక,పసరిక,గణాచారి. ఏకవీర -వీరభూపతి,ఏకవీర,కుట్టాన్‌సేతుపతి,మీనాక్షి. చెలియలికట్ట -రంగారావు,రత్నావళి తెరచిరాజు -వాసంతి,సారధి;అడవిబాపిరాజు -నారాయణరావు,హిమబిందు,గన్నారెడ్డి,కోనంగి చిలకమర్తి లక్ష్మీనరసింహం -గణపతి,రామచంద్రుడు. చలం దైవమిచ్చినభార్య-పద్మావతి, రాధాకృష్ణ,మైదానం-రాజేశ్వరి;ఇంకా అమీనా,అరుణ; మొక్కపాటి నరసింహారావు -పార్వతీశం, గోపీచంద్ అసమర్థుని జీవితయాత్ర- సీతారామారావు,రామయ్యతాత.పరివర్తన -రాజారావు. మెరుపులమరకలు-ఉషారాణి;బుచ్చిబాబు చివరకుమిగిలేది-దయానిధి,కోమలి,అమృతం, సుశీల,ఇందిర.;జి.వి.కృష్ణారావు-పుల్లయ్య,శేఖరం.;వట్టికోట ఆళ్వారుస్వామి-గంగు;
నోరిసింహాశాస్త్రి -మల్లారెడ్డి,రుద్రమదేవి,నారాయణభట్టు;
రావిశాస్త్రి అల్పజీవి-సుబ్బయ్య,వెంకట్రావుగవరయ్య,సావిత్రి.
కొడవటిగంటికుటుంబరావు చదువు -సీతమ్మ,సుందరం,జానకి,శేషగిరి; మొదలైన పాత్రలు తెలుగువారికి కెంతెయో పరిచితములు.

తెలుగు నవలా రచయితల పాత్రచిత్రణా విధానాలను పరిశీలిస్తేఎన్ని రకాల పాత్రలు ఈ నూటనలభై అయిదు సంవత్సరాల నవలాచరిత్రలో వెలువడ్డాయో స్పష్టమౌతుంది.నవలా రచనలో పాత్రచిత్రణకు ఉన్న ప్రాముఖ్యాన్ని కందుకూరి వీరేశలింగం నుండీ నేటినవలాకారులు వరకు అందరూ గుర్తించారనే చెప్పవచ్చు.ఒక పాత్ర బాగుందనిగానీ, బాగోలేదనిగానీ, పాఠకులు భావించాల్సిన ఆధారం రచయిత పాత్రను చిత్రించితీరే దృక్పథం ఎటువంటిదైనా పాత్రను నడిపించేది రచయితలే. రచయిత చిత్రించిన పాత్రల చిత్రణలోనే పాత్ర స్వభావం, ప్రయోజనం, వైశిష్ట్యం, వైవిధ్యం ఇమిడి ఉంటాయి.

నవలలో పాత్రల సంఖ్య ఇతిమిద్ధమని చెప్పడానికి వీలులేదు.కథానిర్వాహణకు అవసరమైన సంఖ్యలో పాత్రలను రచయిత ఎన్నుకుంటాడు. అది ఒకటికావొచ్చు. ఇరవై కావచ్చు.కానీ ప్రతిపాత్రకు ఒక నిర్ధిష్టమైన ప్రయోజనం ఉండడం అభిలాషణీయం. పాత్రల కోసం పాత్రలనుకాక, కథకోసం పాత్రలను సృష్టించడం వలన రచయిత ప్రతి పాత్రకూ న్యాయం చేకూర్చగలుగుతాడు. ప్రతి ప్రాద్యాంశాన్ని బట్టి ప్రధాన ప్రాత్రలు తక్కువగా, సహాయక పాత్రలు అధికంగా ఉండవచ్చు లేక ప్రధానపాత్రలు ఎక్కువగా, అనుషంగిక పాత్రలు తక్కువగా వుండవచ్చు.

సాధారణంగా రచయితలు పాత్రలపేర్లు,ఆకారవిశేషాలు,హావభావాలూ,వస్త్రధారణా, అలవాట్లు,స్వభావంలోని ప్రత్యక్షతా మొదలైన అంశాలను సంభాషణద్వారాగాని,వర్ణనల ద్వారాగాని, స్పష్టంచేస్తుంటారు.పాత్రల మధ్యన తేడాను అర్థం చేసుకోవటానికి ఈ పాత్రచిత్రణ తోడ్పతుతుంది.చిన్న పాత్రలు కూడా చాలా కాలం గుర్తుండే విధంగా చిత్రణ జరిగినప్పుడు రచయిత సామర్థ్యం వెల్లడవుతుంది.

సి.యస్.రావుగారు నవలల్లోని పాత్రల చిత్రణలో సిద్ధహస్తుడు.ఆయన పాత్ర చిత్రణమున లోకంలోని వివిధ మనస్తత్తం గల వ్యక్తుల మనోభావాలను పరిశీలించి ఆ వైవిధ్యాన్ని అంతా పాత్రలలో నిక్షిప్తం చేస్తాడు. ఆయన తన నవలల్లో సృష్టించి చిత్రించిన ఎన్నోపాత్రలను సృష్టించుట కొన్నిలోకంలో చూసిన వ్యక్తులకు ప్రతిబంబములగు పాత్రలను నిర్మించుట,కొందరు వ్యక్తులను యథాతథంగా అవే నామాలతో పాత్రలుగా ఉంచటం మొదలైన విధానాలద్వారా ఆయన తన పాత్రసృష్టిని సర్వాంగీణంగా తీర్చిదిద్దెను.పాత్రలు మాట్లాడుమాటలు చేయు ప్రవర్తనలు,వ్యక్తపరచు మనోగత భావాలు,ఆయా పాత్రలస్వభావాల అనుగుణంగా తీర్చిదిద్దిన విధానం పరమరమణీయంగా ఉండి వాస్తవిక లక్షణాన్ని పుణికి పుచ్చుకున్నట్లుంది.ఈ పాత్రలలో కథను సాగించిన తీరు బహురమ్యం అని చెప్పవచ్చు.

## 4.2.సి.యస్.రావు నవలలు-పాత్రలపేర్లు-వర్గీకరణ

సి.యస్.రావు సృష్టించిన పాత్రలు ఎక్కువగా సామాజిక జగత్తుకు సంబంధించినవి. ఎక్కువ పాత్రలు ఉదాత్తంగాను,గంభీరంగాను,ఆదర్శవంతంగాను,నైతికతనుకోల్పోయినవిగాను ఉంటాయి.సి.యస్.రావుగారి నవలల్లో ఉన్నటువంటి పాత్రల సంఖ్యను,వాటి పేర్లును తెలియపరిచి,ఆ పాత్రల వర్గీకరణను చూద్దాం.

సి.యస్.రావుగారి నవలల్లో వున్న పాత్రల పేర్లు,వాటి సంఖ్యను ముందుగా పరిశీలిద్దాం.

1.కాంచనకుటీరం నవలలో వున్న మొత్తం పాత్రలు 31.అందులో పేర్లువున్న పాత్రలు 20.అవి రాజామహేంద్రవర్మ,కృష్ణశర్మ,ఆయారాజీ,రాజారాజశేఖరం,రాజేశ్వరి,శ్రావణి,రాఘవయ్య, రాజేష్,స్రవంతి,చైతన్య,కళ్యాణి,మాధవరావు,క్రాంతికుమార్,భారతి,రఘు,వెంకటపతిరాజు, లక్ష్మీ,విజయపురిరాజా,విల్సన్‌దొర,డాక్టర్‌మైనర్. పేర్లులేని పాత్రలు 11.అవి ముత్తవ్వ, రాజీపెద్దమ్మ,రాజేశ్వరితండ్రి,తెల్లగుర్రం,తెల్లదొరలు,పూసపాటివారు,రామాపురంతాసీల్దారు, రఘుతల్లి,కాలేజీప్రిన్సిపాల్,డ్రాయింగ్‌మాష్టార్,తోటమాలి.

2.హంసమంజీరాలు నవలలో వున్న మొత్తం పాత్రలు 41.పేర్లువున్న పాత్రలు 26.అవి మాధవరాయలు,పార్వతమ్మ,కామాక్షమ్మ,కృష్ణమరాయడు,లక్ష్మీ,శాంతి,నాగార్జున,కొండయ్య, రాజాచంద్రశేఖరం,కిషోర్,రాజాజగపతిరావు,పుష్పావతి,రాధ,భీముడు,సంపంగి,చంద్రిక, సావిత్రమ్మ,కనకమ్మ,పంకజం,పూర్ణయ్య,విష్ణుశర్మ,రాఘవాచారి,వీరేంద్రరావు,వెంకటశెట్టి, రాబర్ట్‌సన్‌దొర,రామన్నపంతులు. పేర్లులేనిపాత్రలు 15.అవి రాజాచంద్రశేఖరంభార్య, రాజాచంద్రశేఖరంపరివారం,వీరేంద్రరావుపరివారం,స్వామీజీ,తాసీల్దారు,దొమ్మరివాళ్ళు, రెవెన్యూఇన్‌స్పెక్టర్,వెంకటశెట్టిమనమడు,కంసాలి,నాట్యాచార్యుడు,డాక్టర్లు,పూర్ణయ్యమేనల్లుడు, సత్రపుగుమస్తా,అత్తగారు,బోయిలూ.

3.రాతిపువ్వు నవలలో మొత్తం పాత్రలు 31.అందులో పేర్లువున్నపాత్రలు21.అవి రావూజీ, జానకమ్మ,రాధ,రంగారావు,రాణి,కృష్ణమూర్తి,మోహన్‌రావు,కమల,ప్రసాద్,రాజయ్య,శారద, రావుడు,మంజుల,అరుణ,రవిబాబు,మీనా,రజనీ,యాస్మిన్,జార్జి,సముద్రం,నర్సింహులు. పేర్లులేనిపాత్రలు 10.అవి మంజులతల్లి,రజనీతల్లి,మీనాతల్లి,మంజులతమ్ముళ్ళు, మంజులమామయ్య,మోహన్‌రావుతల్లిఅక్క,పోలీసులు,ప్రెసిడెంట్‌గారమ్మాయి, హెడ్మాష్టర్‌గారమ్మాయి,కాంపౌండర్‌కూతురు.

4.అమ్మకావాలి నవలలో మొత్తం పాత్రలు 24. అందులో పేర్లువున్న పాత్రలు 16. అవి వాసు,పద్మావతి,రవి,చంద్ర,గోవిందరావు,కనకమహాలక్ష్మీ,సముద్రం,కోటయ్య,కొండడు, రాంబాబు,అప్పలస్వామి,నరసింహం,ఆనందం,రాజావిశ్వసుందరం,రాణీగారు,కళ్యాణీ. పేర్లులేనిపాత్రలు 8.అవి దివాన్‌జీ,పురోహితుడు,పోలీసులు,టీచర్,ఇద్దరుగిరిజనపెద్దలు, రాజమండ్రిచౌదరిగారబ్బాయి,వాచ్‌మెన్,ఇద్దరుఫారెస్టుగార్డులు.

5.కమలమ్మకమతం నవలలో మొత్తంపాత్రలు 44.అందులో పేర్లువున్న పాత్రలు 30.అవి రాయలు,కమలమ్మ,నరసింహం,బేబి,చలపతి,రాముడు,రత్నం,పుత్రమ్మ,అప్పలరాయుడు,నారయ్య, గంగయ్య,వీరిగాడు,సీతాలు,కొండమ్మ,నారాయుడు,వెంకటయ్య,రంగారావు,అప్పలాచారి,

నాంచారమ్మ,కిష్టిగాడు,రమణయ్య,వెంకన్న,పుల్లి,మంగమ్మ,చుక్కమ్మ,కనకాంబరం,సుబ్బన్న, లక్ష్మయ్య,వీరన్నచౌదరి,కోటయ్యకాపు. పేర్లులేని పాత్రలు 14.అవి కమలమ్మకొడుకు, కమలమ్మతండ్రి,బేబిపిన్నిగారు,మంగమ్మఅత్త,మంగమ్మభర్త,మంగమ్మకొడుకు,పోలీసులు, రాముడుతండ్రి,డాక్టరు,ఇద్దరుహరిజనపెద్దలు,ఇద్దరుహరిజనస్త్రీలు,పేకాటరాయుళ్ళు, బేరర్, రిక్షావాడు.

6.రవళి నవలలో మొత్తం పాత్రలు 33.అందులో పేర్లువున్నపాత్రలు 18.అవి రాఘవేంద్రరావు, రవళి,యాదమ్మ,దస్తయ్య,కొండయ్య,రవి,హరినాథ్,యశోదమ్మ,ప్రసాద్,మంజు,మురళీ, వనజ,రాణి,మోహనరావు,కళ్యాణి,పూర్ణిమ,శ్రీలేఖ,మురళీ. పేర్లులేనిపాత్రలు 15.అవి రాణీనాయనమ్మ,రాణీతండ్రి,కలెక్టర్,జాయింట్‌కలెక్టర్,లాయరు,ప్రిన్సిపాల్,డాక్టరు, పత్రికాసంపాదకుడు,విద్యార్థిసంఘనాయకుడు,మంజూభర్త,రూంబాయ్,వంటమనిషి, దొంగకుర్రాడు,బేరర్.,రవళికారుడ్రైవరు.

7.ప్రేమమలీలు నవలలో మొత్తం పాత్రలు 62.అందులో పేర్లువున్నపాత్రలు 42.అవి రాఘవయ్య,వెంకటపతి,నారాయణరావు,లక్ష్మీ,మురళీ,నీరజ,ప్రసాద్,సుబ్బారాయుడు,శర్మ, గోపాలం,రాంబాబు,రామకృష్ణ,వాసుదేవరావు,రెడ్డి,హరి,భూషణం,కృష్ణశాస్త్రి,శ్రీశ్రీ,మిశ్రా, రాజకుమారి,కస్తూరి,విశాల,రాణీ,తిమ్మరాజు,తిలకం,వనజ/నరసమ్మా,అభినేత్రి,షీలా, ఇందిర,లత,కిన్నెర,బెజవాడసత్యవతి,బాబూలాల్,వెంకటపతిరాజు,మస్తాన్,రాంబాబూ,రాజ్యం, సంపంగి,కనకాంబరం,కాంతమ్మ,ఎంకటస్వామి,మాధవరావు. పేర్లులేనిపాత్రలు 20.అవి లక్ష్మీతల్లి,కరణంగారబ్బాయి,ప్రిన్సిపాల్,డాన్స్‌గురువు,డిమాన్‌స్ట్రేటర్,చినాన్నగారిఅమ్మాయి, గుజరాతీఫ్యాక్టరీయజమాని,వెంకటపతిరాజుకొడుకు,ప్రవేట్‌సెక్రటరీ,డ్రైవర్,నౌకరు,బేరర్, వాచ్‌మెన్,కాటేజీకుర్రాడు,ఇద్దరుకెమిస్టులు,ఇద్దరులాబ్‌అసిస్టెంటులు,తిమ్మరాజుఉంపుడుగత్తె, పిన్నిగారు,రిక్షావాడు,సప్లయర్.

8.శివగంగ నవలలో మొత్తం పాత్రలు 48.అందులో పేర్లువున్నపాత్రలు 28.అవి నాగమ్మ, శ్రీరాములు,గంగ,చిన్న,దొరయ్య,వర్ధనమ్మ,గన్నిగాడు,కొండయ్య,పారిజాతం,భూషణం,ధనమ్మ, బండోడు,దుక్కోడు,చుక్కమ్మ,శాంతమ్మ,శివుడు,సుబ్బారావ్,కిట్టప్ప,పుల్లయ్య,అబద్ధం, సాతానయ్య,రామాచారి,వీరాస్వామి,రుద్రయ్య,రాజు,సింహాద్రి,రత్తి,పోలిగాడు. పేర్లులేని పాత్రలు 20.అవి సబ్‌ఇన్‌స్పెక్టర్,ఇంజనీర్‌దొర,ముగ్గులేస్తున్నఅమ్మాయి,దొరయ్యగుర్రం,ఆడకూలీలు, పదేళ్ళకుర్రాడు,వీరస్వామిగారమ్మాయి,బస్తీకుర్రాళ్ళు,నాగమ్మభర్త,చుక్కమ్మతండ్రి,కాటికాపరి, ఇద్దరు సరంగులు,డాక్టర్&డాక్టరమ్మ,పచ్చబొట్టుమనిషి,కొజ్జామనిషి,కిట్టప్పపాలేరు,ఊరికాపరి,

ఇద్దరుకాపలాదారులు,చిన్నపూజారి,పెళ్ళికొడుకు&పెళ్లికొడుకుతండ్రిఅక్కలు.

9.సమాగమం నవలలో వున్న మొత్తంపాత్రలు 36.అందులో పేర్లువున్నపాత్రలు 27.అవి వేణుగోపాలరాయుడు,వరలక్ష్మీ,సీతారామయ్య,సీతాదేవి,వేణుగోపాల్,రాజా,రాణీ, భీమశంకరం, మాణిక్యాంబ,శ్రావణి,పారిజాతం,శేషగిరిరావు,పెద్దచౌదరి,చంద్రయ్య,రాములమ్మ,విశ్వనాథం, రామకృష్ణ,రంగనాథం,రమేష్,శ్రీరమణ,సుందరరామ్మూర్తి,యశోనాథ్,అర్జున్,బిస్మిల్లాఖాన్. పేర్లులేనిపాత్రలు 9.అవి భీమశంకరంమేనమామకూతురు,జూనియర్‌లాయర్,పోలీస్ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్,చౌదరిగారితమ్ముడు,పారిజాతంతల్లి,ఫోటోగ్రాఫర్,రిక్షావాడు,ముసలమ్మ.

సి.యస్.రావుగారి నవలల్లో మొత్తం వున్న పాత్రల సంఖ్య 350.అందులో పేర్లువున్న పాత్రలు 228 కాగా పేర్లులేని పాత్రలు 122 వున్నాయి.

నవలాసాహిత్యంలో పాత్రలచిత్రణలో సి.యస్.రావుగారికి ప్రత్యేకస్థానం ఉంది.ఆయన సజీవసంపన్నమైన పాత్రలను సృష్టించుచూ,వాటి స్వరూపస్వభావాలను,మనోవృత్తులను, వేషభాషలను,ఆచారవ్యవహారాలు,నాగరికతా వైభవాన్ని,ఆర్థికస్థోమతలను చక్కగా పరిశీలించి లోకానుభవంతో సజీవపాత్రలుగా సృష్టించి లోకానికి అందించారు.సి.యస్.రావుగారి నవలలను చదవటం పూర్తయిన తర్వాత ఆ నవలలోని పాత్రలు మనలను వెంటాడుతూ,తమ కష్టసుఖాలను మనతో చెప్పుకుంటాయి.మన కన్నుల ముందు అవి తిరుగుతూ వాటిని గురించి మనం ఆలోచించునట్లుగా చేస్తాయి.అవి మనతో తమ బాధలను,గాథలను,మోహమాటం లేకుండా చెప్పుతున్నట్లుగా ఉంటాయి.వాటికి మనం ఆప్తమిత్రులం అనేట్లుగా ప్రవర్తిస్తాయి. అందుకే ప్రతిభావంతుడైన నవలారచయిత అయిన సి.యస్.రావుగారి చిత్రణలో పాత్రల సృష్టి జరగటం విశేషం.

సి.యస్.రావుగారి నవవల్లో వున్న మొత్తం పాత్రలు 350.ఆ పాత్రల గుణగణాల్ని వ్యక్తిత్వాన్ని బాగా పరిశీలించి 8 రకాలుగా వర్గీకరించాను. అవి 1.రాజకీయప్రతినాయకస్వార్థపు పాత్రలు,2.అభ్యుదయఆదర్శోన్ముఖపాత్రలు,3.ఉదాత్తపాత్రలు,4.వేశ్యలపాత్రలు,5.కళలకు అంకితమయినపాత్రలు,6.అప్రధానపాత్రలు,7.పేర్లులేనిపాత్రలు.ఈ వర్గీకరణ సమగ్రమని భావించాల్సిన అవసరం లేదు.పాత్రల వైశిష్ట్యాలను తెలపటం కోసమేనని భావిస్తున్నాను.

## 4.3.రాజకీయప్రతినాయకస్వార్థపు పాత్రలు:-

సమాజంలోని వ్యక్తులలో వుండే స్వార్థపూరితంగా వుండేవారు,రాజకీయనాయకులు, ప్రతినాయక లక్షణాలున్న వ్యక్తులు ఈ రకం పాత్రల కోవకు చెందుతారు.రాజకీయాలలో ఎత్తుకు పైఎత్తులు వేయటం అధికారం కోసంప్రాకులాడటం,అధాకారాన్ని పొందాక

అహంకారంతో ప్రవర్తిస్తూ ప్రజలకు ఇబ్బందుల్ని కలుగజేయటం చేస్తుంటారు. ప్రతినాయకులు అంటే సప్తవ్యసనాలు కల్గివుంది,దోపిడీలు,దొంగతనాలు,హత్యాకాండనునెరపటం. ఆత్మస్తుతి, పరాయణత,చపలచిత్తత,కామాతురత,పరనింద ఔద్ధత్యం వంటి గుణాలు ప్రతినాయకులకు వుండాలని శాస్త్రకారులు నిర్దేశించారు. స్వార్థపూరిత వ్యక్తులు తమ ఆనందం తప్ప ఎదుటివారి మనసు గురించి ఏ మాత్రం పట్టించుకోరు. దానివల్ల ఎదుటి వారి జీవితాలు నాశనం అయిపోతున్నా వాళ్ళలో ఏ మాత్రం చలనం అనేది వుండదు. ఆడవాళ్ళు అయివుండి తమ పిల్లలకోసం,కుటుంబంకోసం ఎదుటి స్త్రీలజీవితాలను ఫణంగాపెట్టి ఆనందపడుతుంటారు. అలా తమస్వార్థంకోసం ఇతరుల్నిబలిచేయటం,వారిని నానారకాలుగా హింసలకుగురిచేయటం, అధికారం కోసం నానారకాల పనులు చేసేటువంటి మనస్తత్వాలు వున్న పాత్రలకు రాజకీయ ప్రతినాయకస్వార్థపు పాత్రలుగా నామకరణం చేసాను.

సి.యస్.రావుగారి నవలల్లో రాజకీయప్రతినాయకస్వార్థపు పాత్రలు 34 వున్నాయి. అవి కాంచనకుటీరం నవలలో రాజామహేంద్రవర్మ,రాజశేఖరం,విజయపురిరాజా,వెంకటపతిరాజు.
హంసమంజీరాలు నవలలో రాజావీరేంద్రరావు,వెంకటశెట్టి.
రాతిపువ్వు నవలలో కృష్ణమూర్తి,రాజయ్య,శారద,రావుడు,నర్సింహులు,రంగారావు.
అమ్మకావాలి నవలలో గోవిందరావు,కనకమహాలక్ష్మి,అప్పలస్వామి,నరసింహం,ఆనందం, రాణీగారు.;
కమలమ్మకమతం నవలలో రాయలు,కమలమ్మ,వెంకటయ్య,రంగారావు, అప్పలాచారి, నరసింహం,చలపతి.; రవళి నవలలో రవి.
ప్రేమమజిలీలు నవలలో రాఘవయ్య,నారాయణరావు,మురళీ, వెంకటపతిరాజు.
శివగంగ నవలలో శ్రీరాములు,దొరయ్య,భూషణం.
సమాగమం నవలలో ఆదినారాయణ.

కాంచనకుటీరం నవలలో రాజామహేంద్రవర్మ,రాజశేఖరం,విజయపురిరాజా, వెంకటపతిరాజు.

**రాజామహేంద్రవర్మ: –**

రాజామహేంద్రవర్మ చైతన్యపురి దివాణంలోని కాంచనకుటీరానికి జమిందార్. మహేంద్రవర్మ కొడుకు రాజారాజశేఖరంకాగా దాసీవల్ల పుట్టినమరొక కొడుకు రాఘవయ్య. రాజామహేంద్రవర్మపేరు చెబితేఈచుట్టుపక్కల పరగణాల్లో ఎరగనివారులేరు. దానధర్మాలకు, పుణ్యకార్యాలకు మహేంద్రవర్మపెట్టిందిపేరు. 'దేహి' అని వచ్చిన బ్రాహ్మణులకూ, పండితులకూ

దోసెళ్ళతో వెండిరూపాయలు ఇచ్చేవాడు. ఆఊరిలో నిత్యాన్నదానసత్రాన్ని, రామలింగేశ్వర ఆలయాన్ని కట్టిస్తాడు. మహేంద్రవర్మ దివాణంలో నిత్యంనృత్య సంగీతసాహితీ సమావేశాలు, అష్టావధాన శతావధానాలు, పండిత పరిషత్తులూ జరుగుతూవుండేవి. వారురసజ్ఞులని వారిచేతికి ఎముకలేదనేపేరు. దానధర్మాలు జరగని రోజంటూ ఉండదు. తన దగ్గరకు వచ్చేతెల్లదొరలు, నల్లదొరల్ని వచ్చినవారి అర్హతలనుబట్టి సత్కరించేవారు.మహేంద్రవర్మ ఇష్టంగా పెంచుకునే తెల్లగుర్రంమీద రామలింగేశ్వరస్వామి ఆలయానికి, వేటకు వెళ్తుంటాడు.

రాజామహేంద్రవర్మ ప్రజలందరికీ ఎంత ధర్మపరుడుగానూ, ఎంతధార్మికుడుగానూ అగుపించేవారో కాంచనకుటీరంలోవారి జీవితం అంత భోగలాలసమూ, అంతశృంగార మయమైనదీనూ, వారికి సప్తవ్యసనాలూ ఉండేవి.అవిపాలకులహక్కని చెప్తుండేవాడు. తన దగ్గర దివాన్‌గా ఉన్న కృష్ణశర్మ దగ్గర తన కొడుకురాజశేఖరంతోపాటు రాఘవయ్యకు సకల ధర్మశాస్త్రాలూ నేర్పుతాడు. రాఘవయ్య తన కొడుకు అయినప్పటికీ ఒక అనాధగా పెంచిపెద్దచేస్తాడు. మహేంద్రవర్మ యాభైఅయిదోయేట గుండెపోటుతో మరణిస్తాడు.

రాజామహేంద్రవర్మ జమిందార్‌గా,గొప్పదానధర్మాలుచేసే వ్యక్తిగా,వైదికసంస్కృతి సంప్రదాయాలుపాటించే వ్యక్తిగా ఉన్నప్పటికి దాసీలతో అక్రమసంబంధం పెట్టుకున్నవ్యక్తిగా, తన ద్వారా పుట్టిన కొడుకును బాబూ అని పిలవలేని తండ్రిగా,ఒక వ్యక్తిని అనాధను చేసిన పెద్దమనిషిగా,నైతికతలేనివాడిగా,భోగలాలసకునిగా,స్వార్థపరునిగా,రాజామహేంద్రవర్మ పాత్రవుంది.

**రాజారాజశేఖరం:–**

రాజారాజశేఖరం తండ్రి మహేంద్రవర్మ, భార్యరాజేశ్వరి, పెద్దకొడుకురాజేష్ చిన్నకొడుకు చైతన్య, పెద్దకోడలు స్రవంతి, మనమడుక్రాంతిబాబు.రాజశేఖరంకు 20సంవత్సరాలు వచ్చేసరికి తండ్రిమరణించడంతో తన గురువు, దివాన్‌కృష్ణశర్మ పెద్దల సమక్షంలో జమిందార్ రాజశేఖరంకు, దివాన్‌గా రాఘవయ్యకు బాధ్యతలు అప్పగిస్తాడు.

రాజశేఖరం "నెత్తినకోరతలపాగా, తలపాగామీద కలికితురాయి.తీక్షణమైనచూపులు, పులికోరల్లా మెలితిరిగిన బుగ్గమీసాలు, కొనతేలినముక్కు, విశాలమైననుదురు, రెండుగా చీలినట్లుకనబడే బలమైన చుబుకముగలవ్యక్తి" రాజశేఖరంకు ఆమరుసటి సంవత్సరం మేనమామకూతురురాజేశ్వరితో వివాహం అవుతుంది. వారి అన్యోన్యదాంపత్యం చక్కగావుంటుంది.రాజశేఖరం తనభార్యతోకలిసి మద్రాస్‌వెళ్ళగాఅక్కడ నెలతప్పుతుంది.నెలలు నిండి తొలిబిడ్డరాజేష్‌ను కంటుంది.మరల రాజశేఖరంతన భార్యతోకలిసికాశ్మీర్‌వెళ్ళగా నెలతప్పి రెండోబిడ్డ చైతన్యకు జన్మనిస్తుంది.కాశ్మీర్‌లో తనభార్యకు శ్రావణిపరిచయం అయ్యి స్నేహితురాలు

కావటం రాజశేఖరంను ఒప్పించి కాంచనకుటీరానికి తీసుకువస్తుంది. రెండోకాన్పుతర్వాత రాజేశ్వరి చనిపోవడంతో రాజశేఖరం భార్యవియోగంతో వున్నప్పుడు దివాన్, ఆయాలుకలిసి మెల్లగా శ్రావణిని ఆయనకు దగ్గరచేస్తారు. అలా రాజశేఖరంలో మార్పురావడంశ్రావణిని వశపర్చుకుంటాడు. తనవెంటమద్రాస్, కాశ్మీర్‌కు తీసుకెళ్తాడు. తనకు శ్రావణికి పుట్టినబిడ్డ కళ్యాణిఅని ఎవరికీచెప్పడు. రాజశేఖరం తన పెద్దకొడుక్కి ముంబాయిలో చిత్రలేఖనంనేర్పించగా, చిన్నకొడుకును కాలేజిలో డిగ్రీచదివిస్తాడు.కళ్యాణికి దివాణంలో సంగీతం నేర్పిస్తుంటాడు. ఒకసారి రాజేష్ కాన్వాస్‌మీద బొమ్మగీస్తూ కళ్యాణికి ముద్దుపెట్టడంచూసి, అదినా రక్తాన్నిపంచుకునిపుట్టినా నా వంశానికే మచ్చతెస్తే నేను సహించలేనన దాన్ని బ్రతకనిస్తే ఈవంశచరిత్ర మలినమవుతుందని అవి బతకడానికి వీల్లేదని దివాన్‌కు ఆదేశిస్తాడు. రాజశేఖరం ఆనాటినుండి కళ్యాణి ఆ దివాణంలో కనిపించదు.

రాజశేఖరం తన పేరుతోఒక కాలేజిని కట్టిస్తాడు. ఆకాలేజి వార్షికోత్సవంలో తెలివిగల విద్యార్థిని స్రవంతినిచూసి, ఆమె తండ్రిద్వారా తన పెద్దకొడుకుతో పెళ్ళిచేస్తాడు. అయినప్పటికీ తన కొడుకులో మార్పురాలేదని బాధపడ్తాడు. స్రవంతి వ్యసనపరుడైన చైతన్యను చెంపదెబ్బకొట్టి మందలించిందని ఇల్లువదిలిపోతాడు. అప్పుడు రాజశేఖరం తనకోడల్ని మెచ్చుకుని జమిందార్‌గా అధికారాల్ని, తాళాల్ని ఇస్తాడు. తర్వాత కోడలు తనకొడుక్కి నచ్చినకళ్యాణిలా మారిచేరువై వారసుడ్ని క్రాంతిబాబుకు జన్మనిచ్చానని, మామగారైనరాజశేఖరంకు చెప్పగా 'నువ్వునిజంగా దేవతవమ్మఅని పుట్టినబిడ్డ తనకు మనమడని ఈ వంశానికి వారసుడని ప్రకటిస్తాడు. బాబాయిలో పెద్దకొడుకు చనిపోవడంటం, చిన్నకొడుకు ఇల్లువదిలివెళ్ళడంతో తానే కారకుడని రాజశేఖరంనేలమీద పడుకోవటం, మూకిట్లో భోజనంచేస్తూ తనకుతానే శిక్ష విధించుకుంటాడు. తన మనమడిని ఈ దివాణంలో వుంచిపెంచడం ఇష్టంలేదనిచెప్పి మద్రాస్‌లోవుంచి చదివిస్తారు. తన మరణానంతరం కర్మకాండ తన మనమడిచేత పెట్టించమనికోరతాడు. అలాగే రాజశేఖరం మరణించాక క్రాంతిబాబుచేత తలకొరివిపెట్టిస్తారు.రాజశేఖరం తన తండ్రికి, దాసీకిపుట్టిన రాఘవయ్యను తమ్ముడిగా పిలవకపోయినా తమ్ముడిగా చూసుకుంటాడు.రాజశేఖరం కారణంగా తయారైన పతితశ్రావణికాగా,ఆమెకు పుట్టినబిడ్డ కళ్యాణి కళ్ళముందే వున్నప్పటికీ నాన్న అని పిలిపించుకోలేని వ్యక్తిగా రాజశేఖరం వుంటాడు.

రాజశేఖరం జమిందార్‌గా,భర్తగా,తండ్రిగా,తాతగా,తనభార్యనుఆప్యాయతతో చూసుకున్నభర్తగా,పుట్టిన కొడుకులిద్దర్ని చక్కగాపెంచినతండ్రిగా,భార్యమరణంతో వియోగం చెందినభర్తగా,తనను మార్చడానికి దగ్గరైన శ్రావణినిలొంగదీసుకున్న వ్యక్తిగా,వంశప్రతిష్టత

కోసం తనద్వారా పుట్టిన బిడ్డను తల్లినుండి వేరుచేసి అనాథగాపెంచిన దుర్మార్గపు తండ్రిగా, వంశంపురువుకోసం కన్నకూతుర్ని చంపడానికి సిద్ధపడిన తండ్రిగా,కొడుకు ద్వారా అన్యాయమైన కోడల్ని ఆదరించిన మామగారిగా,తనతప్పుకారణంగా తన కొడుకులిద్దరూ తనకుదూరమయ్యారని కుమిలిపోయిన తండ్రిగా కన్పిస్తున్నప్పటికీ ప్రేమాప్యాయతలు అనురాగాలకన్నావంశంపరువు ప్రతిష్టలే ముఖ్యమని భావించిన జమిందార్‌గా,తన స్వార్థంకోసం తనకు సర్వస్వాన్ని అర్పించిన శ్రావణిని మోసంచేసిన వ్యక్తిగా,అత్యంతస్వార్థపరునిగా రాజశేఖరం పాత్రచిత్రణ జరిగింది.

**విజయపురిరాజా: –**

విజయపురిరాజా ఒక జమిందార్.విజయపురిరాజావారు జస్టిస్‌పార్టీ సభ్యునిగా జిల్లాబోర్డు ప్రెసిడెంట్‌గా ఎన్నికకాబడతాడు.ఆపదవి అయిదారునెలల్లో పూర్తిఅవుతుందని మరల తననిఎన్నుకోమని అడగడానికి అందరి జమిందార్‌ల దగ్గరకువెళ్లి తమ అండగావుండమని కోరతాడు.అలా రాజారాజశేఖరం దగ్గరికివెళ్లి జిల్లాబోర్డు ప్రెసిడెంట్ కాంగ్రెస్‌పార్టీ గెల్చుకోవాలను కుంటుందని అదిజరగనిపని అని జిల్లాబోర్డు అధికారం మనలాంటి పెద్దవంశీకుల చేతుల్లో వుండాలని మామూలు జనంచేతుల్లోకి ఎందుకు పోనిస్తాం అంటాడు.ఒకవేళ జస్టీస్‌పార్టీ ఓడిపోయి కాంగ్రెస్‌గెలిస్తే మనం కాంగ్రెస్‌లో చేరదాం అంటాడు.తర్వాత రాజశేఖరం ఏర్పాటుచేసిన విందు పూర్తిచేసాక విజయపురిరాజా 'చైతన్యపురిలో కాలేజికట్టడానికి ఒప్పుకున్నాడని కాలేజీకి కావాల్సినస్థలం,జనంనుండి యాభైవేలుఇస్తే ఏడాదిలో కట్టిస్తానని మాటఇచ్చాడని చెప్తాడు.ఆస్థలం,డబ్బులు,తానేఇస్తానని చెప్పినరాజశేఖరంతో 'మీరిలా అంటారని తనకుముందే తెలుసునని,కలెక్టర్‌తోమాట్లాడి ఆ కాలేజికి రాజశేఖరం ఆర్ట్స్అండ్‌సైన్సు కాలేజిగా పేరుపెట్టాలని కలెక్టర్‌ను ఒప్పించి ఏర్పాట్లుచేసానని చెప్తాడు.ఈసారికూడా తానే ప్రెసిడెంట్‌గా వుండాలని జిల్లాపెద్దలు,కలెక్టర్‌పట్టుపడుతున్నారని మీరు జిల్లాబోర్డులో ఓమెంబరుగా వుండటానికి అంగీకరిస్తే తనకు అండగా వుంటుందని విజయపురిరాజా కోరతాడు.

విజయపురిరాజా జమిందార్‌గా,జిల్లాబోర్డుప్రెసిడెంట్‌గా,స్వాతంత్రంలోపాల్గొనని వ్యక్తిగా,పెద్దవంశీకులమనే గర్వంగలవ్యక్తిగా,తనమాటలతో తోటిజమిందార్‌లను తమవైపుకు తిప్పుకునే నాయకునిగా,జిల్లాబోర్డు అధికారాల్ని ఎప్పుడూ తానే పొందాలనుకునే వ్యక్తిగా, ఏపార్టీఅధికారంలో వుంటే ఆ పార్టీలోకిమారే రాజకీయనాయకునిగా,స్వార్థపరునిగా, విజయపురిరాజా పాత్రవుంది.

**వెంకటపతిరాజు: –**

వెంకటపతిరాజు భార్య లక్ష్మీ.కూతురు స్రవంతి.అతని స్వస్థలం విజయనగరం.తాసీల్దారు ఉద్యోగం వచ్చాకచైతన్యపురి పట్టణానికి వస్తాడు.రాజరాజశేఖరంకాలేజిలో తనకూతురిని చదివిస్తాడు.తమకు బంధువులయిన పూసపాటివారి రాజశేఖరంకు బంధువులేనని తెలుస్తుంది. ఆ ఊరికి వచ్చిమూడేళ్ళయినా కాంచనకుటీరంలో మొదటిసారి అడుగుపెట్టినప్పుడు ఆ దివాణంలోని కొలను,తోటను చూసి భూతలస్వర్గంలా ఉంది అంటాడు.రాజశేఖరం తన కొడుక్కి వెంకటపతిరాజు కూతురితో వివాహం జరిపిద్దామని పిలిపించి అడిగినప్పుడుక్షణంపాటు తన బిడ్డకు కలిసివచ్చిన అదృష్టానికి మనస్సులోనే ఉప్పొంగిపోతూ తమతోతాను తూగలేనని సంశయిస్తూనే చదువుకున్న పిల్లకాబట్టి అమ్మాయి అభిప్రాయాన్ని కనుక్కుని తెలియజేస్తా నంటాడు.వెంకటపతిరాజు ఇంటికివెళ్ళి ఈ విషయమై భార్యతో,కూతురితో చెప్పి ఒప్పించి తన అంగీకారాన్ని తెలియజేస్తాడు.అప్పుడు జమిందార్‌తో వెంకటపతిరాజు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంటాడు.ఆదివాణానికి తనకూతురు కోడలయిన తరువాత తన కూతురన్న సంగతి మర్చిపోవాలని,తనఇంటికిరాదని,కాంచనకుటీరంసాంప్రదాయం ప్రకారమే నడుచుకుంటుందని చెప్తాడు.ముహూర్తంవేళకు తన కూతురు బంధుమిత్రులతో రావటమేనని అన్నిఖర్చులను తామే భరిస్తామని జమిందార్‌చెప్పడంతో వెంకటపతిరాజు ఒప్పుకుంటాడు.

స్రవంతి శుభలేఖలో వరుడుపేరు రాజేష్ అని ఉండటంచూసి తన తండ్రి వెంకటపతిరాజు దగ్గరకు వచ్చి ఈపెళ్ళి ఇప్పుడు కాదంటేఏమంతుందినాన్నా అని అడగ్గా, వెంకటపతిరాజు'ఈ ఉద్యోగాన్ని అమ్మను,నిన్ను,వదిలేసి,ఎక్కడికైనా పారిపోవాలి లేదా ఎవ్వరికీ కనిపించకుండా ఎమైయ్యానో ఎవ్వరికీ తెలియకుండా ఈ భూమిమీదనుంచే మాయంకావాలి అంటాడు.రాజశేఖరం మాటనిలబెట్టుకోవడంకోసం ప్రాణం ఇవ్వడానికైనా ప్రాణంతీయడానికైనా సిద్ధమేననిచెప్తాడు.చివరకు తనకూతురిపెళ్ళి వైభవంగా జరగడం చూసి వెంకటపతిరాజు ఎంతోగర్వంతో ఉప్పొంగిపోతాడు.

వెంకటపతిరాజు భర్తగా,మంచితండ్రిగా,ఇంటియజమానిగా,తాసీల్దార్‌గా పెళ్ళివిషయంలో కూతురి అభిప్రాయాన్ని అడిగిన తండ్రిగా,ఒక్కగానొక్క కూతుర్ని చక్కగా చదివించిన తండ్రిగా కన్పిస్తున్నప్పటికీ సిరిసంపదలకు,జమిందారీహోదాలకు ఆశపడే వ్యక్తిగా, కూతురిఇష్టాన్ని తెలుసుకోని తండ్రిగా,జమిందార్‌లతో వియ్యంఅందుకోవాలని అశపడి ఆ హోదాను పొందాలనుకున్న వ్యక్తిగా ధనాశకలవాడిగా,స్వార్థపరుడిగా వెంకటపతిరాజు పాత్ర వుంది.

హంసమంజీరాలు నవలలో రాజావీరేంద్రరావు,వెంకటశెట్టి.

**రాజావీరేంద్రరావు: –**

వీరేంద్రరావు ఒక ఊరి జమిందార్.ఆచుట్టుప్రక్కల ప్రాంతానికి పెద్దరసికుడని పేరు. జమిందారులకు సహజంగా వుండవలసిన అన్ని వ్యసనాలనూ ఉగ్గుపాలపోసి పెంచుకుంటున్న మనిషి.రాధ తొలిసారిగా దేవుడిముందు నృత్యప్రదర్శనను చూస్తున్న వీరేంద్రరావు మనస్సు పిచ్చిపిచ్చి ఊహలతో ఉక్కిరిబిక్కిరైపోతాడు.నాట్యం పూరైనాక వీరేంద్రరావు 'భేష్‌భేష్ అని అరుస్తూ నోట్లకట్టలు ఆమె మీదకు చల్లుతాడు.తర్వాత రాధతల్లి పుష్పావతితో 'పిల్లనాకు నచ్చింది నువ్వు సై అంటే నేను సై'అంటాడు.తన దివాన్,పురోహితుడ్ని ద్వారా నూరు గుర్రపుకాసులూ,బెనారస్ చీరా,అత్తర్లు నజరానాగా పంపుతూ రాధ కన్నెరికం తనతో జరిపించాలని రాయబారం పంపుతాడు."వీరేంద్రరావు మామూలు మనిషికాదు.ఇప్పటికి ఇరవై కన్నెరికాలు జరిపారని,ఇది ఇరవైఒకటోదని,ఆ ఇరవైమంది చక్కగా మేడలు కట్టుకొని ఏడువారాల నగలూ చేయించుకొని సాటివారిలో మేటిసానులుగా చలామణి అవుతున్నారు.వారి హస్తవాసి అలాంటిది.కాస్త తెలివిగా నీపిల్ల మీరులేందే నేను బతకలేను అని వారి ముఖంమీద అంటే చొక్కాగుండీలు విప్పేసి ప్రాణాలు యెక్కడున్నాయో వెతుక్కొని తీసేసుకో అనేటువంటి మనిషి వీరేంద్రరావు'అని పురోహితుడు చెప్తాడు.రావుగారు రాధమీద మరీఎక్కువ మక్కువ పెంచుకున్నారని చిల్లరఖర్చులు,కానుకలు వారికి పెద్ద సమస్యకాదని దివాన్ అంటాడు.కాని రాధ కృష్ణమరాయడితో వున్నప్రేమానుబంధాన్ని వారికి తెల్పుతుంది.

కొంతకాలానికి కృష్ణమరాయడు తనకు దూరం కావాలని రాధ బాగా ఆలోచించి వీరేంద్రరావును ఆహ్వానించి,తన ఏకాంతమందిరంలో వుండటంచూసి కోపగించుకుని కృష్ణమరాయడు ద్వేషంతో వెళ్లిపోతాడు.తర్వాత రాధ తనపైన కృష్ణమరాయడుకి అసహ్యం కల్గించడానికే పిలిపించానని చెప్పడంతోవీరేంద్రరావు"ఇంటికి పిలిచి నన్నింతగా అవమానిస్తారా? ఈ పొగరంతా ఆ కృష్ణమరాయడి అండచూసుకునేగా?వాడెంత వాడిబతుకెంత? వాడి తాత మానాన్నగారి దగ్గరచేసిన అప్పు,వాడి నాన్న నాదగ్గరచేసిన అప్పు ఇంకా అలాగే వుంది.నీసంగతి వాడి సంగతి తేలుస్తాను అంటూలేచి చిందులు తొక్కుతూ వెళ్ళిపోతాడు."

వీరేంద్రరావు ఆ జిల్లాకు కొత్త కలెక్టర్ దొరగారి గౌరవార్థం విందు ఏర్పాటుచేసినప్పుడు కృష్ణమరాయడును కూడా ఆహ్వానిస్తాడు.ఆకార్యక్రమం పూరైనాక కృష్ణమరాయుడితో మాట్లాడుతూ 'మనకుటుంబాల మధ్య మీతాతలనాటి నుండి స్నేహమేగాని ఏనాడు అపార్థాలు లేవంటాడు.వేటంటే తనకు సరదాఅంటాడు.లేనివాళ్ళని ఆదుకుంటూపోతే ఉన్నవాడు కూడా

లేనివాడు అయిపోయే ప్రమాదం ఉందంటాడు.మీపెద్దలు మాటకోసం,మనిషికోసం ప్రాణంపెట్టేవారని మాటకు కట్టుబడినిలబడే వంశంఅని,ఏనాడో మీతండ్రిగారు చేసిన అప్పు పత్రాలు చూపిస్తూ అప్పువడ్డీతో కలిపి తొంభైవేలఅయిదువందలుకాగా,దానికై కృష్ణమరాయడు తనకువున్న తూర్పుపొలం యాభైయకరాలు రాసివ్వడంతో వీరేంద్రరావు ఆనందంతో వారిలో నిజాయితీ మరొకరైతే పత్రంకాలదోషం పట్టిందని తప్పించుకునేవారు అంటాడు.ఆనాటినుండి వీరేంద్రరావు కృష్ణమరాయడి పొలానికి సరిహద్దు భూస్వామి కావడంతో పొలంలో వ్యవసాయం పనులకోసం అతని కూలిజనంరావడంతో ప్రతిచిన్న విషయానికి గొడవకు దిగేవారు.వారిచేత కృష్ణమరాయడి పొలంలో ధాన్యంకుప్పను తగలబెట్టించడం,పశువులను మాయంచేయటం చేస్తుంటారు.వీరేంద్రరావు రాధ తనను అవమానించిందని కక్షబూని కృష్ణమరాయన్ని ఆర్థికంగా నష్టంకల్గించి దెబ్బతీసి బికారిగా నిలబెట్టాలని అనుకుంటాడు.తన మనుషులచేత రాధను ఎత్తుకువచ్చే ప్రయత్నం చేసినప్పుడు కృష్ణమరాయడు కాపాడతాడు.చివరకు ఆచుట్టుప్రక్కల గ్రామాలకు జమిందార్‌గావున్న వీరేంద్రరావును తొలగించి కృష్ణమరాయడ్ని జమిందార్‌గా కలెక్టర్ నియమిస్తాడు.

వీరేంద్రరావు ఒక జమిందార్‌గా,సప్తవ్యసనాలున్నవ్యక్తిగా,వేశ్యాలోలత్వంకల వ్యక్తిగా, దేవదాసీల కన్నెరికాలు కోరుకునే నీచునిగా,రాధపై మోజుపెంచుకున్నవ్యక్తిగా,కృష్ణమరాయడిపై పగనుపెంచుకున్నవ్యక్తిగా,మోసంతో కృష్ణమరాయడి పొలాలను బాకీకింద రాయించుకున్న దుర్మార్గునిగా,ఒంటరిగావున్న స్త్రీలను తన మనుషులచేత కిడ్నాప్‌చేయించేవ్యక్తిగా,అత్యంత స్వార్థపరునిగా,అసలుసిసలుప్రతినాయకునిగా వీరేంద్రరావు పాత్ర వుంది.

**వెంకటశెట్టి: –**

వెంకటశెట్టి ఒక వ్యాపారి,వైశ్యుడు.వయస్సు 50సంవత్సరాలు.ఆగ్రామంలో పప్పుదినుసులు అమ్మడమేగాక వడ్డీకి డబ్బులు అప్పులు ఇస్తుంటాడు.వెంకటశెట్టి దగ్గర కృష్ణమరాయడు పాతికవేలు అప్పుచేస్తాడు.వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా రాధ నాట్యం చేయటంలేదని ‘ఇదేమైనా వేళాకోళమా?దేవుడి మాన్యాలమీద బతుకుతున్నప్పుడు యేడాదికోసారి వచ్చే కళ్యాణానికి గజ్జెకట్టననడానికి గుండెచెరువా?అని వెంకటశెట్టి అనడంతో కృష్ణమరాయడు కోపంతో చూడడంతో ‘బాబుగారు వప్పుకొంటే సరి’ అంటూ అక్కడినుండి వెళ్ళిపోతాడు.

దొమ్మరివారి ఆటను చూడటానికి వెంకటశెట్టి తనమూడేళ్ళ మనమడితో చూడటానికి వస్తాడు.మనమడు అడిగే ప్రశ్నలకు చిరాకుపడుతూ అందుకే నిన్ను ఎక్కడికి తీసుకెళ్ళనంటాడు.

దొమ్మరిసాని గెడఎక్కేసమయంలో మనమడు తుమ్ముతున్నాడని వెంకటశెట్టి గట్టిగా ముక్కుమూస్తాడు. ఎందుకు ముక్కు మూశావని ఏడుపు మొదలుపెట్టగా బతిమిలాడి వూరుకోబెడతాడు. దొమ్మరివారి ప్రదర్శన అయ్యాక వెంకటశెట్టి తన మనమడిచేత అర్థరూపాయి ఇప్పిస్తాడు. వారికి కృష్ణమరాయడు నూరు రూపాయలు ఇవ్వడంచూసి వెంకటశెట్టి 'వెనకాముందూ చూడకుండా దానాలూధర్మాలూ సంతర్పణలు సమారాధనలు ప్రతిష్టలు చేసుకుంటూపోతున్నారీయనగారు ఉండిచేస్తే అందమే. అప్పులుచేసి మరీ చేస్తున్నారు. ఉన్న కొంద్ర కరిగిపోతూనేవుంది. మిగిలిన కొంద్ర కూడా ఈదానధర్మాలకింద హారతికర్పూరంలా కరిగిపోతే చివరకు నష్టపోయేది అప్పిచ్చిన నేనేగా,నాసొమ్ము ఈయనగారు దానం చేసినట్టేగా, సొమ్ము నష్టపోయేది నేను దానకర్ణుడని పేరుతెచ్చుకొనేది ఆయనగారునూ ఇక లాభంలేదు. ధైర్యంతెచ్చుకుని ఏదో సమయంలో పత్రాలన్నింటిమీద జమచేసెయ్యాలని అడిగేస్తానని నిర్ణయించుకుంటాడు. మర్నాడు కృష్ణమరాయడు రోడ్డునపోతుంటే ఎదురుగావచ్చి దండాలు బాబు అంటూ వెంకటశెట్టి నామీద తమకింకా దయ కలగలేదు నన్ను మర్చిపోకండి అని అప్పుగురించి అడుగుతాడు.

వెంకటశెట్టి దగ్గర కృష్ణమరాయడు అప్పు గురించి రాధకు తెలిసి శెట్టినిఇంటికిరమ్మని కబురుపంపుతుంది. వెంకటశెట్టి ఆనందంతో ఊపిరి ఆడటంలేదని కృష్ణమరాయడుకు రాధకు చెడిందన్న సంగతి తెలుసు ఇప్పుడు రాధ ఎవరి వద్దీలోను లేదని రికామిగా వుంది. చీకటిపడేటప్పటికి శెట్టి ముస్తాబై సెంటు రాసుకుని అన్నివేళ్ళకూ ఉంగరాలు పెట్టుకుని సిద్ధంగావుంటాడు. భీముడివెంట రాధ ఇంటికి వెళ్ళగా రాధా నమస్కారం పెట్టగా ప్రతినమస్కారంపెట్టిన శెట్టిని పెద్దలు దీవించాలి నమస్కారం పెట్టకూడదని చెప్పిన రాధతో పెద్దలు అని ముసలాళ్లతో జమకట్టకు,మనమల్ని ఎత్తినా నాకింకా యాభైదాటలేదంటాడు. నీవు కబురంపినప్పటి నుండి ఏమీ తోచలేదంటాడు. రాధ కృష్ణమరాయడు మీకెంత బాకీ వున్నారనగా? రావణకాష్టంలా ఆ బాకీ మొత్తం పదేళ్ళనుండి రగులుతూనే వుందని మొత్తం పాతికవేలు వుందని,పుచ్చుకోవడమేగాని ఒక్కరూపాయన్నా జమచేస్తే నాబాకీ తీరేది అడిగితే కోపం, అడక్కపోతే పరాకు అంటాడు. రాధ తన నగలన్నింటినీ వెంకటశెట్టికి ఇచ్చి కృష్ణమరాయడు బాకీ తీర్చేస్తుంది. ఈవిషయం మనిద్దరి మధ్య ఉండాలంటుంది. నా కడుపులో రహస్యం అంటే సముద్రంలో పారేసిన రూపాయబిళ్ళే అంటాడు. కృష్ణమరాయడి కూతురు శాంతి పెళ్ళి ఆగిపోయిందని రాధకు తెల్సి తన స్వాధీన పొలం మొత్తం పదిహేనుయకరాల భూమి,ఇల్లుకలిపి మొత్తం యాభైవేలకు వెంకటశెట్టికి అమ్మేస్తుంది. వాటిని వెంకటశెట్టికి రిజిస్ట్రర్ చేయడంకోసం

సాక్షిగా పూజారిపూర్ణయ్య రావడంచూసి 'నాకు కొండంత ధైర్యం వచ్చింది లేకపోతే ఆడమనిషినిమోసంచేసి రాయించుకున్నానంటారు మాయదారిజనం అని వెంకటశెట్టి అంటాడు.

వెంకటశెట్టి వైశ్యునిగా,తాతగా,వడ్డీవ్యాపారిగా,దానధర్మాలుమంచివికావనే అభిప్రాయంకల వ్యక్తిగా,వయస్సుపెద్దదైనా దేవదాసీ దగ్గర తక్కువవయస్సు అని చెప్పుకునే వ్యక్తిగా,అందమైన రాధను అనుభవించాలనే కోరికవున్న వ్యక్తిగా,పిసినారిగా,అత్యంత స్వార్థపరునిగా వెంకటశెట్టి పాత్రవుంది.

రాతిపువ్వు నవలలో కృష్ణమూర్తి,రాజయ్య,శారద,రావుడు,నర్సింహులు,రంగారావు.

**కృష్ణమూర్తి:-**

కృష్ణమూర్తి ఒక లాయరు.స్నేహితుడు రావూజీ,కృష్ణమూర్తి భార్య,ఒక కూతురు,కొడుకు మోహన్‌రావు ఉంటాడు.కృష్ణమూర్తి లాపాసై హైకోర్టులో ప్రాక్టీస్ మొదలుపెట్టినా,క్లైంట్ సరిగ్గా రాకపోవడంతో స్వగ్రామానికి మకాం మారుస్తాడు.కొడుకు చదువుకు అంతరాయం కల్గించడం ఇష్టంలేక స్నేహితుని సరక్షణలో వదిలేస్తాడు.తన కొడుకు నాటకాలువేసే పిల్లనుప్రేమించి, పెళ్ళి చేసుకోవాలను కుంటున్నాడని తెలిసి 'నాటకాలేసుకునే బజారుమనిషిని తీసుకొచ్చి ఈ ఇంటికి కోడల్ని చేస్తావా?ఈయింటి పరువేం కావాలి.ఈపెళ్ళి జరిగితేఈ ఇంటిలో సంబంధాలు తెగతెంపులు చేససుకోవాలని కొడుకును హెచ్చరిస్తాడు.తర్వాత స్నేహితుని దగ్గరికి వెళ్ళి జేబులోంచి చెక్‌తీసిఇస్తూ నా కొడుక్కి ఏమాత్రం ఖర్చుపెట్టేవోయ్?ఈదేశంలో ఆడపిల్లలేకరువైనట్టు నాటకాలేసుకునే పిల్లనిప్రేమించటమేమిటోయ్ వీడు?ప్రేమిస్తేప్రేమించాడు పెళ్ళంటాడేమిటోయ్? కళ్ళుమూసుకుని ఎవర్నైనా ప్రేమించొచ్చుగానీ,పెళ్ళిమాత్రం కళ్ళుతెరిచిచేసుకోవాలి.పిల్లదేవూరూ, ఎలా ఉంటుంది.అసలు పేరేమిటి?స్టేజ్‌పేరేమిటి?పతితా?పతివ్రతా కాస్త వివరంగా చెప్పవోయ్... ఆపెళ్ళేదో నిశ్చయమైతే నాక్కాస్త తెలియబర్చు,నామీదున్న కోపంకొద్దీ వాడు నాగొడవ పట్టించుకోడని అంటూ ఆపెళ్ళికి తాను ఒప్పుకున్నట్లుగా నటించి,మంజుల అడ్రస్సు తీసుకుని,తన పలుకుబడిని ఉపయోగించి ఒక పోలీస్‌ఇన్‌స్పెక్టర్‌కు లంచం ఇచ్చి 'మంజులని నాటకాలేసుకునే అమ్మాయి... అవసరమైతే ఎంతైనా ఖర్చుపెట్టు గుట్టుగా జరిగిపోవాలి మళ్ళీ తెలెత్తుకోకుండా వేశ్య అని పబ్లిసిటి జరగాలని కృష్ణమూర్తి ఆదేశిస్తాడు.వేశ్య అనే పబ్లిసిటి జరిగితే తన కొడుకు ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోడని కృష్ణమూర్తి భావిస్తాడు.

కృష్ణమూర్తి ధర్మాన్ని కాపాడాల్సిన వృత్తిలో లాయర్‌గా ఉన్నప్పటికే నాటక కళాకారులంటే అసహ్యభావనతో చిన్న చూపు చూసే వ్యక్తిగా, తన స్నేహితుడు ఉపన్యాసాలతో తన కొడుకు ప్రభావితున్ణ్ని చేసి చెడుమార్గంకి పంపించాడని భావించే తండ్రిగా, నాటకాలు వేసే అమ్మాయిని

పెళ్లిచేసుకుంటే ఇంటిపరువుపోతుందని కొడుకును ఇంటి నుండి గెంటెయ్యడానికి సిద్ధపడిన యజమానిగా,లాయర్ తెలిపి ఉపయోగించి పెళ్ళికి ఒప్పుకున్నట్లు నటిస్తూ, మంజుల అడ్రస్ తీసుకుని ఇన్‌స్పెక్టర్ చేత వ్యభిచారి అనే ముద్రపడేటట్లు చేసిన పలుకుపడిన కల్గిన వ్యక్తిగా దుర్మార్గపు ఆలోచనలు కలగిన నీచేనగి ప్రతినాయకుని లక్షణాలు కల్గిఉండి స్వార్థపూరితమైన పాత్రగా కృష్ణమూర్తి కనిపస్తాడు.

కృష్ణమూర్తి లాంటి వ్యక్తులు సంఘంలో గొప్పపదవిలో ఉన్ననూ, సుంకుచిత భావాలతో అకృత్యాలకు పాల్పడతారు. కళాకారులను చిన్నచూపు చూస్తూ, సన్మార్గంలో బతుకుతున్న ఆడవారిని బలవంతంగా చెరిపేస్తారు. తమ స్వార్థంకోసం అరాచకాలను చేయిస్తూ, ఎందరో జీవితాలకు నాశనం చేస్తారు. నేటి సమాజంలో కూడా కృష్ణమూర్తి వంటి వ్యక్తులు ఉన్నతస్థానంలో హోదాలో ఉండి స్వార్థం కోసం ఎంతకైనా తెగబడతారని అలాంటి వారికి దూరంగా ఉండి చాలా జాగ్రత్తగా మసులుకోవాలని తెలియజేస్తూ కృష్ణమూర్తి పాత్రను రచయిత సి.యస్.రావు చిత్రించారు.

**రాజయ్య: –**

రాజయ్యను అందరూ వస్తాదురాజయ్య అంటారు.వయస్సు 45 సంవత్సరాలు. రాజయ్యకు భార్యతోపాటు పెద్దకూతురు శారద,చిన్నకూతురు మాణిక్యం(మంజుల) ఇద్దరు కొడుకులు ఉన్న కుటుంబం.రాజయ్య బాగా కసరత్తులు చేసి కండలుపెంచి చిన్నవస్తాదులా చెలామణి అవ్వుతూ కుస్తీలుపెట్టేవాడు.తాలింఖానాపెట్టి పిల్లలకు నేర్పేవాడు.కొంతకాలం మిలటరీలో పనిచేయగా,సంపాదించిన డబ్బుతో పిల్లల్ని బాగాచూసుకుంటా కాన్వేంట్‌చేర్పిస్తాడు. తర్వాత లారీడ్రైవర్‌గా పనిచేసి ఇంటికి వచ్చేటప్పుడు తాగివచ్చినా ఎవర్నీ ఏమీఅనేవాడు కాదు. రాజయ్య నడిపే లారీకిందపడి ఒక కుర్రాడు చనిపోవడంతో స్టీరింగ్‌ను పట్టుకుని ఒట్టుపెట్టుకుని ఏపనీచేయకుండా ఇంట్లోనే ఉండడంతో కుటుంబం కష్టాలపాలౌవుతుంది.

రాజయ్య కొంతకాలానికి ఇంటినుండి వెళ్ళిపోయి స్నేహితునిద్వారా కుస్తీల పోటీల్లో పాల్గొని గెలవడంతో డబ్బురాగా భార్యపిల్లల దగ్గరకు వస్తాడు. తాలింఖానా కుస్తీలునేర్పుతూ ఉండేవాడు.రెండేళ్ళతర్వాత కుస్తీ పందాలు పోటీల్లో ఓడిపోవడంతో రాజయ్యకు బలమైనదెబ్బలు తగుతాయి.కదిలినా,గట్గిగామాట్లడినా కడుపులో విపరీతమైననొప్పితో విలవిలలాడడంతో ఏపని చేయలేకుండా సారామందుమత్తులో వుండేవాడు.రాజయ్య యవ్వనపు మాజీప్రియురాలు సముద్రం సారాకొట్టునుండి చిన్నకూతురు రోజూ రెండుసీసాలు తెచ్చిచ్చేది.'నీఅయ్య ఆడుండి నిన్నిలాపంపటమెందుకూ..నాకాడపడుందమను,ఓ గుక్కెడుతాగి గుక్కెడు మెతుకులు తిని ఈడనే

పడుంటాడు'అనిన మాటలను కూతురు చెప్పగా దానిమనసు మంచిదని అంటాడు.రాజయ్య అన్న కూతురు రజని ముంబయిలో వేశ్య వృత్తిలో ఉంటుంది. తనతో చిన్నకూతురిని పంపిస్తే వెయ్యిరూపాయలు ఇప్పిస్తానన్నా రజనీతో 'ఆ నీతిమాలిన కూడు నాకొద్దు అని పౌరుషంగా' అన్నప్పటికి పేదరికం ఆకలిబాధలను తట్టుకోలేక చిన్నకూతురిని అమ్మివేస్తాడు.ముంబాయి వెళ్ళనని మారం చేస్తున్న కూతుర్ని తన్నడమేగాక కత్తితీసి మీ అమ్మని నరికేయమంటావా అని భార్య జుట్టుపట్టుకునిపడేసి,పీకమీదకత్తినిపెట్టి బెదిరించి పంపివేస్తాడు.కూతురిని అమ్మినతరువాత జబ్బుచేసి మంచాన్నపడ్డ రాజయ్య ఆకలిదరిద్రం భరించలేక,నిన్ను అమ్ముకున్నానని కుమిలి, కుమిలీ ఏడుస్తూ కూతుర్ని తలచుకుంటూ పశ్చాత్తాపంతో చనిపోతాడు.

రాజయ్య మలిటరీ ఉద్యోగిగా,లారీడ్రైవర్గా కుస్తీయోధునిగా,స్థిరత్వంలేనివ్యక్తిగా, పిరికివానిగా,తాగుడుకుబానిసైనవ్యక్తిగా,బాధ్యతలనుమరచి కుటుంబాన్నివదిలిపెట్టి,భార్య పిల్లలనుపోషించుకోలేని యజమానిగా,డబ్బుచేతికి అందితే జల్సాగాబతికినవ్యక్తిగా,ముందు చూపులేని వ్యక్తిగా,భార్యాపిల్లల్ని కొట్టడడం తిట్టడం చేసేవ్యక్తిగా,కన్నకూతురిని వేశ్యాగృహానికి అమ్మినతండ్రిగా,జబ్బుపడి మంచాన పడ్డాక పశ్చాత్తాపంచెందిన తండ్రిగా,డబ్బుకోసం కూతురిని వేశ్యగా మార్చిన అత్యంతదుర్మార్గునిగా,నీచపుతండ్రిగా,స్వార్థపరునిగా రాజయ్యపాత్ర వుంది.

**శారద:–**

శారద చెల్లెలు మంజుల.రాజయ్య పెద్దకూతురు శారద.శారద భర్త రాముడు.శారద తన చెల్లెలు కంటే రెండేళ్ళు పెద్దది అయినను పీలగా,నీరసంగా,బలహీనంగా ఉన్న ఆకలి ఎక్కువగా ఉండేది.స్కూల్లో అక్కచెల్లెళ్ళు ఇద్దరికి మధ్యాహ్నం భోజనంకోసం పెట్టి క్యారియర్లోని అన్నాన్ని శారద ఒక్కతే తినేది.పదిహేను సంవత్సరాలు నిండినప్పటికి వడిలిపోయి గిడసబారిన వంకాయలా కృసించికిపోతుంది.16ఏళ్ళకు రావుడుతో పెళ్ళి అవుతుంది.ఇంటికి తిరిగివచ్చిన చెల్లెల్ని చూడడానికి భర్తతో కలిసివచ్చి రెండురోజులు ఉండి వెళుతుంది.మరో రెండు రోజుల తరువాత శారదఒంటరిగా పుట్టింటికి వచ్చి,తనభర్తకు తాను ఎందునక్కలా ఉన్నానని,తనతో సుఖములేదన్నాడని,నీ చెల్లెలు చూడు లేత కొబ్బరిముక్కలా ఉందని,దాన్ని ఒప్పించిఅక్కచెల్లెళ్ళ వచ్చి కాపురంచేయమన్నాడని ఒంటరిగారావద్దన్నాడని,తల్లీ,చెల్లెలతో తనబాధనుచెప్పుకుంటుంది. శారద కంటికిపుష్టిగానిండుగా లేకపోయినా మల్లెమొగ్గలా నాజూకూగా అందంగానే కనిపిస్తుందని, బావలాంటి మొరటువాడికి నచ్చలేదోమోనని అని చెల్లెలు అనుకుంటుంది.

శారద భర్త దగ్గరకు వెళ్ళకుండా పుట్టింటిలోనే ఉంటూ విచారంగా ఆలోచిస్తూ చెల్లెల్ని చూస్తూ ఈర్ష్య పడటమేగాక, పుట్టింటిలో విలువలేదని భావించేది. చెల్లెలు తన అక్కశారదను

నాటకాలల్లోకి దింపడానికి ప్రయత్నంచేసినా స్టేజ్‌మీద నుదురుగా కనిపించకపోవడంత ఎవరూ అవకాశాలు ఇవ్వకపోవడంతో చెల్లెలు పై అసూయ ఎక్కువై పైకి రావాలనే తపనతతో సంపాదించాలనే పట్టుదలపెరిగి, పాడైపోయిన మనసుతో ఎవరికీ చెప్పకుండా ఇంటిలోనుండి వెళ్ళిపోతుంది. రెండేళ్ళతరువాత ఒళ్ళుపాడుచేసుకుని చెవితమ్మెలు, ముక్కుకొనలు పుండ్లుతో, వంటినిండా మచ్చలతో చేతివేళ్ళు, కాలివేళ్ళుచిక్కిపోయి, ముఖంనిండా కంతులతో, కుష్టి జబ్బుతో ఇంటికి చేరుతుంది శారద. పుట్టింటిలోనే ఉంటూ ఎవరికంటా పడకుండా బ్రతుకుతూ కొత్తలో ప్రతిమగాడూ మోజుగానే ఉంటాడని మోజు తగ్గుముఖం పట్టేకొద్ది మగాడి అసలు రంగు బయటపడుతుందని, పక్కనుంటే కవిత్వం మాట్లాడతారని చాటునుండి మాట్లాడుతుంటుంది శారద. చెల్లెలు చీరలు, జాకెట్‌లను శారద కట్టుకుంటుంది.

శారద శారీరకంగానేకాక,మానసికంగా కూడా బలహీనురాలిగా, ఈర్ష్యా, అసూయలు కలిగిన స్త్రీగాతన కాపురం బాగుండాలని చెల్లెల్ని తీసుకువెళ్లాలని సిద్ధపడిన అక్కగా, సమాజం గురించి అవగాహన లేనిస్త్రీగా, పురుషులకల్లబొల్లి మాటలను నమ్మి, మోసపోయిన మహిళగా, అత్యంత స్వార్థపరురాలైన అక్కగా, స్త్రీగా, శారద పాత్ర కనిపిస్తుంది.

**రావుడు: –**

రావుడు భార్య శారద.మరదలు మంజల.ఎన్నోఏళ్ళతరువాత ఇంటికితిరిగివచ్చిన మరదలను చూడడానికి రావుడు భార్యతో కలిసివచ్చి రెండురోజులు ఉండిపోతారు.తన మరదలి అందాన్ని చూసి, చపలత్వంకలిగిన రావుడు తన భార్యతో ‘నీవు ఎండునక్కలా ఉన్నావని, నీతో సుఖంలేదని నీచెల్లెలు చూడు లేతకొబ్బరి ముక్కలా ఉందని,నీచెల్లెల్ని ఒప్పించి అక్కాచెల్లెళ్ళు ఇద్దరూ వచ్చి తనతో కాపురం చేయమని లేకపోతే నీవు నీపుట్టింలోనే ఉండిపొమ్మని పంపించివేస్తాడు’ రావుడు భార్య మల్లెమొగ్గలా నాజూగా అందంగా ఉన్నప్పటికి రావుడులాంటి మొరటువాడుకంటికి ఎండునక్కలా కనిపించిందని మనసులో అనుకుంటుంది. వీడి ముచ్చట ముక్కలైపోనరు వాడసలే మొండిపీనుగే నీవు ఒప్పుకుని అక్కతోనే వెళితేనే అక్క కాపురం కుదుటపడుతుం తల్లీ అనడంతో అలాంటివాడికి అక్కను ఇచ్చి దానిబ్రతుకును నాశనం చేసింది కాక,నాబ్రతుకునాశనం చేసుకోమంటావా అని మంజుల తన తల్లిని,అక్కను తిడుతుంది.

రావుడు మొరటివాడిగా, మొండివాడిగా, భార్యను చక్కగా చూసుకోలేనివాడిగా, మరదలి అందాన్ని చూసి ఆశపడిన స్త్రీ చపలత్వం కలిగినవాడిగా, ప్రేమాప్యాయతానురాగాలు తెలియని వాడిగా, దుర్మార్గమైన నీచపులక్షణాలు ఉన్న వ్యక్తిగా,బందుత్వాలకు బంధాలకు విలువనివ్వని అత్యంత స్వార్థపరునిగా రావుడిపాత్రచిత్రణ జరిగింది.

**నరసింహులు:-**

నరసింహులు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ నాటకం, రిహార్సల్స్ పూర్తిచేసుకుని రాత్రిపూట రిక్షాలో ఇంటికి వెళుతున్న మంజులను ఆపి, పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్ళగా, దీన్ని బొక్కలోకితోసే అనే ఇన్‌స్పెక్టరు ఆదేశాన్ని విని జైలులో వేసినవాడు నరసింహులు. మంజుల అందానికి మోహితుడైన ఇన్‌స్పెక్టరుకోసం కటకటాల తాళాలలను తీసి, మంజులతచేతులను కట్టేసి, బయట కాపలా ఉంటాడు నరసింహులు. ఇన్‌స్పెక్టరు మంజులను హత్యాచారంచేసాక, లాడ్జీరైడ్‌లో తెచ్చిన పదిమందివేశ్యాలతోపాటుకలిపి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచమని ఆదేశాన్ని నరసింహులు అమలుపరుస్తాడు. మనిషికి అత్యంత మచ్చికైనవిశ్వాస జంతువు కుక్క అందులో పెంచుకునే కుక్కలో అల్‌సేషిన్‌డాగ్ మరింత విశ్వాసమైన డాగ్. అందుకే కానిస్టేబుల్ అయిన నరసింహుల్ని ఆల్సేషియన్ డాగ్‌తోపాల్చడం జరిగింది.

నరసింహులు ప్రజలను రక్షించవలసిన పోలీసువృత్తిలోఉండి లంచాలకుఆశపడి పైఅధికారి ఇన్‌స్పెక్టరుకు విశ్వాసపాత్రునిగా ఉంటూ తానుస్వయంగా పోలీసుస్టేషన్‌లోని జైలులో దగ్గరుండి ఇన్‌స్పెక్టరు మెప్పుకోసం అమ్మాయి శీలాన్ని పాడుచేయించినవ్యక్తిగా,దుర్మార్గునిగా, స్వార్థపువ్యక్తిగా నరసింహుడు పాత్ర కనిపిస్తుంది.

**రంగారావు:-**

రంగారావు రంగస్థల నటుడు,నాటకాల దర్శకుడైన రావూజిదగ్గర అసిస్టెంట్.రావూజి లేనప్పుడు రావడం ఆలస్యం అయినప్పుడు, నటులచేత రిహార్సల్స్ చేయించడం, కొత్తనటుల ఉచ్చారణను సరిచేయడం, మాడ్యులేషన్ సెట్‌చేయడం, రంగారావు బాధ్యతలు.రావూజి ందర్శకత్వం వహిస్తున్న నాటకంలో కథానాయికా, నాయకులుగా మోహన్,మంజులలు నటిస్తున్నప్పుడు చనువుగా ఉండడంతో కరంగారావుకి కన్నెరగా ఉంటుంది. రంగారావుకి 'డైలాగ్‌లు చెప్పేటప్పుడు 'ష' కి బదులు 'స' అని పలుకుతున్న మంజులను చూసి, 'అక్షరాలు రాని ప్రతిదీ నాటకాల్లో హీరోయిన్‌పాత్రను వేయడానికి తయారవ్వడం డైరెక్టరు ప్రాణాలు తీయడం, ఉచ్చారణ అన్నది జన్మతహ: వస్తుంది.మధ్యలో ఎంత పునుముకున్నా ఎక్కడోఅక్కడ ఇలాగే చీదేస్తుందని తన మనసులో ఉన్న కోపంకొద్దీ తిడతాడు రంగారావు. తరువాత మోహన్‌చూసి 'నిన్న మొన్నా నాటకాలు వేయడం ఎమొదలుపెట్టినవారుకూడా రంగస్థలంగురించి, నటనగురించి, మాట్లాడడమే. అందుకే నాటకరంగానికి నివ్వెక్కడున్నావు అంటే ఇక్కడున్నానోయ్ అంటూ పాతాళంలోంచి కీచుగొంతుతోపలుకుతుందని,నాటకఫక్కీలో ఓ విసురువిసురుతతాడు రంగారావు.ఆ సమయానికి అక్కడకు వచ్చిన రావూజి ఆమాటలు విని రంగారావు మనం

నాటకాలు వేస్తున్నది కులాసాగా కాలంగడపడానికి నిజానికి దీనివల్ల మన ఎవరికి ఆదాయం రాదు. సాధ్యమైనంతవరకు ఎవర్నీ నొప్పించకుండా మాట్లాడడం మంచిదండి.ఏదిమైనా లేడీ ఆర్టిస్టును గౌరవంగా చూడడం నాటకసమాజానికి గౌరవం అని మందలిస్తూనే రంగారావుకు కాస్త తొందరపాటు ఎక్కువని మనసుచాలా ఎక్కువని పొగుడుతాడు.

రంగారావు నటునిగా రావూజి దగ్గర అసిస్టెంట్‌గా, ఇతర నటులు, మహిళా నటులన ఉచ్చారణను చులకనచేసి మాట్లాడే వ్యక్తిగా తొందరపాటు,కోపం ఎక్కువగా ఉన్న వ్యక్తిగా అసూయపరునిగా, స్వార్థపూరితమైన నటునిగా, రంగారావుపాత్ర ఉంది.

అమ్మకావాలి నవలలో గోవిందరావు,కనకమహాలక్ష్మీ,అప్పలస్వామి,నరసింహం, ఆనందం,రాణీగారు.

**గోవిందరావు: –**

గోవిందరావు భార్య కనకమహాలక్ష్మి. ఇద్దరు పిల్లలుఉంటారు. పెద్దఇల్లు, సొంతజీపు ఉంటుంది. గోవిందరావు ఒక కాంట్రాక్టరు. అరకులోయప్రాంతంలో భూస్వామి. ఆ ప్రాంతంలో పేరుమోసిన చిన్న జమిందారీ కుటుంబం అతనిది, జమీన్‌లు, జమిందారులు కాలగర్భంలో కలిసిపోవడంతో జమిందార్లుగా ఉన్న వ్యక్తులు ఏదో ఒక వృత్తిని చేపట్టే కుటుంబాలను పోషించుకుంటారు.అలాపాతహోదాను మరచిపోలేక ఆ హోదాను జీవితాన్ని నిలబెట్టుకోవడంకోసం తాపత్రయపడే వాళ్ళలో గోవిందరావు ఒకడు. గోవిందరావు ప్రభుత్వం ప్రాజెక్టులకు చిన్న చిన్న టెండర్లు వేసి కాంట్రాక్టలు చేస్తుంటాడు. ఆయన తాత తండ్రులు కాంట్రాక్లులు చేసినవారు కాదు. గోవిందరావు ఫారెస్టుగార్డులకు, గిరిజనులకు, ప్రజలకు, కొందరి అధికారులకు జమిందార్‌గా, కాంట్రాక్టర్‌గా, మంచిమాటకారిగా కన్పించటమేగాక ప్రభుత్వపు పనులన్నీ తన ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు జనంముందుప్రవర్తిస్తాడు. ఆ ప్రాంతానికి వచ్చే ఇంజనీర్లను రైల్వేస్టేషన్‌నుండి తన జీపులో ఇంటికి తీసుకువెళ్ళి ఆతిథ్యం ఇచ్చి, అక్కడి అధికారులకు చక్కటి కాఫీ కావాలంటే తన ఇల్లు ఒక్కటేనని గొప్పలు చెప్తుంటాడు గోవిందరావు.

గోవిందరావు ఆప్రాంతానికి వచ్చిన ఇంజనీర్‌వాసును తన ఇంటికి తీసుకువెళ్ళి ఆతిథ్యం ఇస్తున్నప్పుడు వాసుకు అలవాటులేదని మెచ్చుకుంటూనే అవసరాన్ని బట్టి అన్నీ అలవాటవుతాయని ధైర్యం మందు సేవించటం వలనే వస్తుందని ఉపన్యాసం ఇస్తాడు. తనచెల్లెలును పులిబారినుండి కాపాడిన వాసుకు కృతజ్ఞతలు పేరుతో బాగా పరిచయం అవడానికి కారణం సిరిగంగప్రాజెక్టు టెండర్‌ను పొందాలనే ఆశతోనే దగ్గరవుతాడు. ఆప్రాజెక్టు టెండర్ టర్నోవర్‌కు తనదగ్గర ఉన్న రెండుమూడు లక్షలరొక్కం సరిపోదని, ఆకాంట్రాక్టు చేసేంతపెట్టుబడి

ఆర్థికస్తోమతలేదని, దానినిసాధించి తనతరానికి, పిల్లలకు ఏలోటులేకుండా నిలదొక్కకోవాలనే, ఆశతో, అప్పుకోసం భార్యనుసలహావిని అప్పలస్వామి దగ్గరకు వెళ్తాడు. అప్పుకావాలంటే తనకొడుక్కి, చెల్లెలునిచ్చి పెళ్ళిచేస్తే అప్పుఇస్తానన్న అప్పలస్వామితో 'నాఅవసరంకోసం పదికాలాలపాటు పచ్చగా, సాగాల్సిన నా చెల్లెలి జీవితాన్ని నాశనం చేయడం చేతకాదని' పౌరుషంగా వెళ్ళిపోతాడు గోవిందరావు. టెండర్‌మంజూరు కావటం పనులుప్రారంభించాల్సి రావటం, అప్పుఎక్కడా దొరక్కపోవడంతో ఎవరికీ, తెలీకుండా పెళ్ళిసంబంధం ఖాయం చేసుకుంటూడు గోవిందరావు. ఆ పెళ్ళిఇష్టంలేని అన్ని చోట్లవెతికినా ప్రయోజనంలేదు. మగపెళ్ళివారువచ్చి గోవిందరావు నానారకాలుగా దుర్భాషలాడండంతో తట్టుకోలేక, పట్టరాని కోపంతో మీ అందరి ముందుచెబుతున్నా' నాచెల్లెలు ఎక్కడికి వెళ్ళిందోతెలీదు. వాసుసామన్లు పట్టుకెళ్ళడానికి వచ్చినప్పుడు వాడి శవాన్ని తీసుకొచ్చి నీ కాళ్ళముందు పడేసి లెంపలేసుకుంటాను. నా చెల్లెలి మెడలో తాళికట్టినా నామాట నిలిబెట్టుకుంటానిని ఆవేశంగా అంటాడు.పెళ్ళిచేసుకుని వస్తున్న చెల్లెల్ని ఆమె భర్తపై తన అనుచరులతో దగ్గరఉండి గోవిందరావు దాడి చేయిస్తాడు. ఆ సమయానికి పోలీసులు వచ్చి దౌర్జన్యానికి దిగిన గోవిందరావును అతని అనుచరులను అరెస్టుచేసి, కేసుపెట్టమేగాక, ఆ దంపతులకు ఏవిధమైన ప్రమాదం జరిగినా గోవిందరావు బాధ్యుడని హెచ్చరించి పూచీకత్తు తీసుకుంటారు.చెల్లెలు భర్తపై రెండుసార్లు నరసింహం హత్యాప్రయత్నం చేసాడని తెలుసుకున్న గోవిందరావు తన చేతులకు బేడీలు పడకుండా ఉండేందరుకు తన మనుషులను కాపలాఉంచి,తనపలుకుబడిని ఉపయోగించి చెల్లెలి భర్తను బదిలీచేయిస్తాడు.తనభర్త చనిపోయాడని చెల్లెలు కబురుపంపినా,సానుభూతిని చూపకుండా చెల్లెల్ని మేనల్లుల్ని చూడటానికి రాకుండా నిర్లక్ష్యాన్ని కాఠిన్యాన్ని ప్రదర్శిస్తాడు.

గోవిందరావు తాతతండ్రుల జమిందారీ హోదాను నిలబెట్టుకోవాలని తాపత్రాయపడే వారసునిగా, అనురాగాన్ని పంచినఅన్నగా, పలుకుబడిని ఉపయోగించే వ్యక్తిగా, మాటకారిగా, ప్రజలముందు తన దర్జాను ప్రదర్శించేవ్యక్తిగా కనిపిస్తున్ననూ తన కుటుంబం స్వార్థంకోసం కాంట్రాక్టును దక్కించుకోవడం కోవడంకోసం చెల్లెల్ని బలిపశువును చేయబోయిన అన్నగా, పరువుకోసం చెల్లెల్ని ఆమె భర్తను చంపడానికి సిద్దపడిన దుర్మార్గునిగా, ప్రతీకారం తీసుకోవాలనే వ్యక్తిగా, వ్యసనపరునిగా, స్వార్థపరునిగా, ప్రతినాయకునిగా, గోవిందరావు పాత్రను రచయిత సి.యస్.రావు చిత్రించారు.

**కనకమహాలక్ష్మి: –**

కనకమహాలక్ష్మి భర్తగోవిందరావు.వారికి కొడుకు,కూతురుఉంటారు.ఆఇంటి ఆడపడుచు పద్మావతి. తనభర్త అప్పుకోసం ఎవరిని అడగాలో తెలీక తికమకపడుతుంటే 'ఉయ్యాల్లో బిడ్డను పెట్టుకుని ఊరంతా వెదికినట్టు అప్పెవరిస్తారు అనుకుంటారెందుకు? మన పక్క ఊళ్ళో డబ్బున్న అప్పలస్వామిని అడిగి చూస్తేపోలా అని చక్కని సలహానివ్వగా మొత్తానికి కార్యేషు మంత్రి అనిపించుకున్నావోయ్ అని అభినందించిన భర్తతో తక్కినవి కానాయేమిటి? అని చమత్కరిస్తుంది

కనకమహాలక్ష్మి. తనభర్త అప్పుకోసం వెళ్ళగా వియ్యంకావాలని అన్నాడని కోపంతో ఇంటికి వచ్చి కనకమహాలక్ష్మి పై చిరాకుపడతాడు. కనకమహాలక్ష్మి ఆవేశపరురాలు కాదా, కార్యసాధకురాలు.రాత్రికి భర్తకు తాంబూలం అందిస్తూ 'లక్షల ఆస్థిఉంది. ఒక్కగానొక్క కొడుకుపాడైపోతుంటే ఏ తండ్రికైనా కొడుకును బాగుచేసుకోవాలనుకోవటం సహజమేగా, మీకు ఆవేశమేగాని ఆలోచన తక్కువనీ అంటూ మెల్లగాభర్తను పొగుడుతూ 'పద్మావతి మీ చెల్లెలేకావచ్చు. ఆమె అంటే మీకు పంచప్రాణాలే ఉండవచ్చు. కానీ మీకో కూతురు, కొడుకు ఉన్నారు. వారిభవిష్యత్తు కూడా ఆలోచించాలిగా మీరు' అనిచెప్పీ చెప్పనట్లుగా అంటుంది. గోవిందరావు ఆలోచనలో పడి తనభార్య ఇచ్చినసలహాలను ఆచరణలో పెట్టేస్తాడు. దశమి శు క్రవారం రోజు ఉదయాన్నే ఆడపడుచు పద్మావతిని నిద్రలేపి తలంటుపోసి పెళ్ళికూతురిగా సిద్ధంచేస్తూ, మీ అన్నయ్య నీకోసం యాభై చీరలు తెప్పించాడని చూపిస్తూ, శుభలేఖ చూడుఎంత అందంగా వేయించాడు మీ అన్నయ్యఅని ఆనందంగా చెప్తూనే చివరకు తానుసెలెక్టు చేసిన చీరను కట్టుకోమని కనకమహాలక్ష్మి అంటుంది.పెళ్ళిరేపనగా ఆడపడుచు ఇల్లంతావెదికినా కనిపించలేదని భర్తను పిలిచి మెల్లగా చెప్పడంతోకనిపించకపోవడమేమిటి? ఎక్కడికి పోతుంది అని చిరాకుపడిన భర్తను 'మీకన్నిటికీ చిరాకే.ఇల్లంతా వెతికాను ఎక్కడాజాడలేదు వెతికించండి అని 'ఆజ్ఞాపిస్తుంది కనకమహాలక్ష్మి ఆచుట్టుపక్కల ప్రాంతం అంత ఆడపడుచు కోసం వెతికిననూ దొరకలేదని ఇంటికి వచ్చినభర్తకు తోడుగా తలపట్టుకుని కూర్చుంటుంది కనకమహాలక్ష్మి పెళ్లి చేసుకున్న తర్వాత ఇంటికివచ్చిన తన ఆడపడుచు పద్మావతిని చూసి,'అత్తెయ్యొచ్చింది' అంటూ ఆమె దగ్గరకు వెళ్ళబోతున్న కూతురును ఆపి, నీ అత్తయ్య ఈగడపదాటి వెళ్ళిననాడే మనకిలేదని నిష్కర్షగా, కర్కశంగా కనకమహాలక్ష్మి అనేస్తుంది.

కనకమహాలక్ష్మి చక్కనిభార్యగా, తనభర్తకు సలహాలిచ్చే ఇల్లాలిగా తనబిడ్డల భవిష్యత్తును మాత్రమే ఆలోచించగలిగే తల్లిగా, తాను చేయాలనుకున్న పనిని ఆవేశపడకుండా సావధానంగా చేయించుకునే శక్తి ఉన్న మహిళగా, కార్యసాధకురాలిగా, ఆడపడుచును దుర్మార్గుడైన

దుర్మార్గుడైన వ్యక్తికిచ్చి పెళ్ళిచేసి తద్వారా తనకుటుంబం వృద్ధిలోకి రావాలని భావించిన స్వార్థపు స్త్రీగా కనకమహాలక్ష్మిపాత్ర చిత్రించటమైంది.

**అప్పలస్వామి:-**

అప్పలస్వామి ఒకలక్షాధికారి, భూస్వామి, ఒక్కగానొక్క కొడుకు నరసింహం వ్యసనపరుడై విచ్చలవిడిగా తిరుగుతున్నాడని బాధపడుతుంటాడు. గోవిందరావు అప్పుకోసం తన దగ్గరకు వచ్చినప్పుడు వాలు కుర్చీలోపడుకుని కాంట్రాక్టుగొడవలు తనకు తెలీదని, వాటాలుచేరడం అలవాటులేదని, వడ్డీవ్యాపారం తన ఇంటావంటాలేదని అప్పలస్వామి చెప్తాడు. తన కొడుకు ఒక ఇంటివాడిని చేసి,తన ఆస్థినంతా అప్పచెప్పాలని ఆదే తన చివరి కోరికని మీ చెల్లెలు పద్మావతిని తన కొడుక్కిఇచ్చి పెళ్ళిచేస్తే తన దగ్గర ఉన్న పదిలక్షల డబ్బు నీఇష్టం వచ్చినట్టువాడు కోవచ్చునీ,నీబావను వాటాదారునిగా చేర్చుకుంటావో లేక అప్పుగా తీసుకుంటావో నీఇష్టం అని నీచెల్లెలికి నువ్వు అన్యాయం చేయవని తన నమ్మకం అని మనసులోని మాటను అప్పలస్వామి చెప్తాడు.ఆ మాటవిన్న గోవిందరావు పైకి ఏమీ అనలేక నేనిప్పుడొచ్చింది వ్యవహారానికి వచ్చినా నేను వియ్యం సంగతి కదిపాను. మా అమ్మాయితో కూడా ఆలోచించి, కబురుచచేయి తొందర లేదని అప్పలస్వామి అంటాడు.గోవిందరావు తన స్వార్థంకోసం వివాహానికి ఒప్పుకుని ముహర్తం పెట్టేస్తాడు.అప్పలస్వామి తన కొడుకును పెళ్ళికొడుకును చేసి ఆర్భాటంగా మండపానికి వస్తాడు. పెళ్ళికూతురు నిన్నటినుండి కనిపించటంలేదన్న వార్త ఆనోటా ఈనోటా పొక్కుతూ అప్పలస్వామి చెవినపడుతుంది.ముహుర్తం దగ్గరపడడంతో అప్పలస్వామి, అతనికొడుకు ముందు దోషిగా గోవిందరావు నిలబడతాడు.తనను తన కొడుకుని అవమానించాడని గోవిందరావును నానావిధాలుగా తిడుతూ అనేక నిందలువేస్తూ తన బంధుజనంతో అప్పలస్వామి తిరిగి వెళ్ళిపోతాడు.

అప్పలస్వామి భూస్వామిగా,లక్షాధికారిగా,ఒక్కకొడుకు వ్యసనాలపాలై తిరుగుతున్నాడని బాధపడే తండ్రిగా,కొడుక్కు పెళ్ళిచేయాలనుకునే తండ్రిగా,బంధుత్వాలను కలుపుకుని మాట్లాడే మాటకారిగా,కాంట్రాక్టులు తనకు తెలీవని వడ్డీకి అప్పుఇవ్వనని చెప్తూ వియ్యమందితే నీ ఇష్టం అని పరోక్షంగా తనమాటను చెప్పిన యజమానిగా,కొడుకును అదుపులో పెట్టలేని తండ్రిగా, దుర్మార్గుడైన కొడుకును కన్నతండ్రిగా,మిక్కిలి స్వార్థపరునిగా అప్పలస్వామి పాత్రనుచిత్రించారు.

**నరసింహం:-**

నరసింహంతండ్రి అప్పలస్వామి.నరసింహం వట్టి తిరుగుబోతు.తాగుబోతు. పొట్టకోసినా అక్షరం ముక్కలేనివాడు.లక్షల ఆస్థిఉన్న వ్యసనాలకు లోనై చెడిపోతాడు.ఆ

ప్రాంతంలో గిరిజన పడుచుల్ని చాలామందిని చెరుస్తాడు. జనకంటకుడిగా పేరుతెచ్చుకుంటాడు. ఆస్థిఉన్నవాడైనప్పటికీ కల్లుముంతకీ,సారాసీసాలకు కక్కుర్తిపడి చిన్నచిన్న దొంగతనాలు కూడా చెయ్యడానికి వెనుకాడని మనిషి. లక్షలుకుక్క సంపాదిస్తుంటే కానీ నీతి,జాతి,అన్నవి పుట్టుకతో వస్తాయని,నడమంత్రపు సరిపట్టిందికదా...ఆపోరంబోకు నరసింహంగాడికి ఈగడపతొక్కే అర్హత యెక్కడుందని ...అలాంటిలుచ్ఛానకి...ఆసన్యాసిగాడికి...నాచెల్లెలును ఇవ్వనని తిట్టిననూ, స్వార్థంతో తనచెల్లెల్నిచ్చి వివాహానికి గోవిందరావు ఒప్పుకుంటాడు.

పెళ్ళిశుభలేఖలో వరునిపేరు నరసింహంఅని చదవగానే పద్మావతి గుండె ఝుల్లుమంటుంది. ముఖానముచ్చెటమలు పోయటం, పెదవులు వణికి ముఖం ఎర్రబడుతుంది. ఒళ్ళంతా తనస్వాధీనం తప్పుతున్నట్లనిపిస్తుంది. నరసింహం పేరులో పేరుకనబడలేదు, పెళ్ళికొడుకు కనపడలేదు. అతని గురించివిన్న ఆమెకు అతనిపేరులో భయంకరమైన క్రూరమృగంకనిపిస్తుంది. ఆమృగానికి తానుబలైపోతున్నానని అనుకుని,రాత్రిపూట పారిపోయి వాసుదగ్గరికి వచ్చి'నాలుగురోజుల్లో నేనొకపులికి బలికాబోతున్నాను. మనిషి రూపంలో వున్నపులి నామెళ్ళో తాళికట్టడానికి తరముకొస్తుంది. మాఅన్నయ్య ఆ పులికి లైసెన్సుఇచ్చాడు. ఆపులిలాంటి మనిషి నుండి తనను కాపాడమని అర్థిస్తుంది. తనమాటలతో వాసును ఒప్పించి పెళ్ళి చేసుకుంటుంది పద్మావతి. నరసింహం పెళ్ళికొడుకకుగా ముస్తాబై ఆడంబరంగా,బంధువులతో కలిసి పెళ్ళిమండపానికి వస్తాడు. పెళ్ళికూతురు లేచిపోయిందని తెలుసుకుని గోవిందరావును నానా రకాలుగా దుర్భాషలాడి తిరిగివెళ్ళిపోతారు. నరసింహం తనగుండెల్లో తనకు దక్కాల్సిన సొత్తును తన్నుకుపోయిన వాసుమీద,ఇచ్చినమాటను నిలబెట్టుకోలేకపోయిన గోవిందరావు మీద పగను పెంచుకుంటాడు. వాసుని హతమార్చి ఆకేసును గోవిందరావు మీదకు నెట్టాలని ప్రణాళిక వేసుకున్న నరసింహం విషంపూసిన బాణాన్ని వాసుపై వేయగా తృటిలో తప్పిపోతుంది. వాసు ఉంటున్న కాటేజికి నిప్పుపెట్టాలని నరసింహం ప్రయత్నిస్తున్నాడని తెలిసి గోవిందరావుతన మనుష్యులను కాపలాపెడతాడు.

నరసింహం లక్షలఆస్థి ఉన్ననూ సప్తవ్యసనాలున్న వ్యక్తిగా,ఎంతోడబ్బుఉన్నా కల్లుముంతకూ,సారాసీసాకు కక్కుర్తిపడేమనిషిగా,తాగుబోతుగా,తిరుగుబోతుగా,గిరిజన యువతులను చెరిచే దుర్మార్గుడిగా,దొంగగా,మనిషిరూపంలో ఉన్న క్రూరమైనజంతువుగా, జనంకంటకుడిగా, తానుపెళ్ళిచేసుకోవాల్సిన అమ్మాయిని తనకు దక్కకుండా చసాదని కోపంతో వాసును చంపాలనుకునేవ్యక్తిగా, తనచెల్లెలితో పెళ్ళిజరిపిస్తానని ఇచ్చినమాటను నిలబెట్టుకో లేకపోయిన గోవిందరావును నాశనం చేయాలనుకుని పగతోరగిలిపోయే వ్యక్తిగా వాసునుచంపి

ఆ నేరాన్ని గోవిందరావు మీదవేసి పద్మావతిని తాను వశపర్చుకోవాలనుకుని రెండుసార్లు హత్యాప్రయత్నాలు చేసిన దుర్మార్గునిగా నరసింహంపాత్ర కన్పిస్తుంది. మనతెలుగు సినిమాలలో కనిపించే దుర్మార్గుడైన ప్రతినాయకుని పాత్రలా నరసింహం పాత్రను రచయిత సి. యస్.రావు చిత్రించారు.

**ఆనందం:-**

ఆనందం కాంట్రాక్టర్ ధవళేశ్వరంలో ఉంటాడు. ధవళేశ్వరానికి ట్రాన్స్ఫర్ అయిన వాసుకు ఆనందం పరిచయం అవుతాడు. తనభార్య పద్మావతికి చెల్లెమ్మా అనిపిలుస్తూ,బాలింతగా ఉన్నప్పుడు పువ్వులు,పండ్లు తీసుకురావడం చేస్తుంటాడు ఆనందం. వాసుపిల్లలు రవిచంద్రలను మేనళ్ళుళ్ళు అంటూ,వారిపుట్టినరోజుకి కొత్తబట్టలు మిఠాయిలు తెచ్చిస్తాడు ఆనందం. వాసుతో మీపద్ధతి నాకేమీనచ్చలేదు బావగారూ మాఅల్లుళ్ళకీ ఇక్కడి వానాకాలం చదువులేమిటండి? ఇంగ్లీషుచదువులు కావాలని,హైద్రాబాద్పబ్లిక్స్కూల్లో వేద్దామని తన పలుకుబడిని ఉపయోగించి ఆ స్కూల్లో సీట్లు సంపాదించి దగ్గరుండి ఆనందం చేర్పిస్తాడు.

వాసుచనిపోయాక పద్మావతి తన పిల్లలచదువుల కోసం డబ్బు సహాయంకోసం ఆనందం దగ్గరకు వెళ్ళినప్పుడు 'వాసు ఉన్నప్పుడు నిన్ను చెల్లెమ్మా అన్నమాటనిజమే. అలా తొంభైమందిని తొంభైమందిని తొంభైవరుసల్లో పిలుస్తాం. అంతమాత్రంచేత ఆవరుసలే పర్మినెంట్ అనుకుంటే ఎలాగ, రవిని చంద్రనూ మేనళ్ళులనుకుని సహాయం చేయలేనని నాకొడుకులని భావించి చేస్తానని, వాళ్ళకీనీకూ అడ్డుఉండదని ఎంతకావాలంటే అంతపట్టుకెళ్ళవచ్చునీ, పద్మావతి కళ్ళల్లోకి ఆకలిగాచూస్తూ,వయసుపెరిగినా అందం తరగలేదని అంటూ జేబులోంచి వెయ్యి రూపాయలు తీసిటేబుల్మీద పడేస్తాడు ఆనందం. అతన్ని ఆడబ్బునూ చీడపురుగుల్లా అసహ్యంగా, చూసి విసురుగా వెళ్తున్న పద్మావతిని చూసిచింతచచ్చినా పులుపు చావలేదని, రాకయెక్కడికి వెడతావులే నువ్వేవస్తావని ఆనందం అంటాడు.

ఆనందం కాంట్రాక్టులు చేసుకుంటూ బిల్లులు సాంక్షన్కాకుండా అడ్డుపడతారేమోనని ఇంజనీర్లకు దగ్గర అయ్యేవ్యక్తిగా,ఇంజనీర్భార్యలను చెల్లెమ్మాఅని,వారిపిల్లల్ని మేనల్లుళ్ళు అని బంధుత్వాలను కలుపుకునేవ్యక్తిగా,ఎంతోమందిని ఎన్నో రకాల వరుసలతోపిల్చినా అవన్నీ పర్మినెంట్కాదని చెప్పేవ్యక్తిగా,సహాయంకోసం వచ్చినపద్మావతిని చెల్లెమ్మాఅని పిలిచిన వరుసను మరచికొత్తవరసఉంపుడుగత్తె)కోసం పాకులాడేవ్యక్తిగా,స్త్రీలను వయసుపెరిగినా అందం తరగలేదని కామెంట్ చేసేమగాడిగా,వావివరుసలు లేనివ్యక్తిగా,ధనదాహంవున్న దురాశ పరునిగా,మాయమాటలు చెప్పేమాటకారిగా,మనుషులగుణాన్ని బట్టిగాక హోదాన్ని బట్టి ప్రవర్తించే

వ్యక్తిగా,ఏఎండకు ఆ గొడుగుపడుతూ అందితేజుట్టు అందకపోతేకాళ్ళు అనే చందంగా అత్యంత స్వార్థపరుడైన పాత్రగా ఆనందం పాత్రచిత్రణ కన్పిస్తుంది.

**రాణీగారు :-**

అమ్మకావాలి నవలలో పేరులేనిప్రధానపాత్ర రాజావిశ్వసుందరంగారి భార్య రాణిగారు. నవల మొత్తం రాణిగారు అని పిలువబడింది.రాణిగారు పుట్టెడు పసుపుకుంకుమలతో లక్ష్మీదేవిలా ఉంది.నడివయస్కులు.చూడటానికి నిండుగా,గంభీరంగాఉంటుంది.అంత గంభీరతలోనూ, యేదోసౌమత్య,ఆప్యాయత,మొగలిరేకుకి ముళ్ళతోబాటుఅబ్బినసువాసనలా ఉన్నాయి.

రాణిగారిలో నిండుశృంగార వదనంలో వెన్నముద్దలాంటి జాబిలిలోని గందులోఏదో అసంతృప్తి తొణికిసలాడుతుంది. పచ్చనిఆకులతో పళ్ళులేని చెట్టుతాననుకుంటుంది.పైకి మేడుపండులా మెరుస్తూన్నా తల్లినయ్యే అర్హతశారీరకంగా కోల్పోతుంది. తన కడుపుపండటం కల్లని ఈ వింశం నిలబడడం కష్టసాధ్యమని తెలుసుకున్న రాణిగారు తనభర్తకు రెండోపెళ్లి చేసుకొని వంశాన్ని నిలబెట్టుకోమని కోరినా ఒప్పుకోకవోవడంతో దివాన్‌జీ, పురోహితులను పిలిచి సలహాఅడగ్గా ఒక కులసతిని ఎంచుకుని రాజావిశ్వసుందరం ద్వారా వారసున్ని కని వంశాన్ని నిలబెట్టవచ్చునడంతో పేపర్‌లో అమ్మకావాలి ప్రకటనను ఇప్పిస్తుంది రాణిగారు. ప్రకటన చూసి వచ్చని ఆడవాళ్లందరిలో పద్మావతిని సెలెక్టుచేసుకుని, ఆమెవివరాలు తెలుసుకుని కోటను చూపిస్తూ, తనభర్త వంశంగురించి, కోటలోని విశేషాలను చెప్తూ తనభర్త ద్వారా ఒకవారసుడ్ని కనియిచ్చే అమ్మకావాలని చెప్తుంది. ‘తండ్రిలేని నీ ఇద్దరు బిడ్డల్ని చదివిస్తున్నావు, నువ్వు మాకొక బిడ్డను కనిస్తే, నీబిడ్డల్ని నా బిడ్డలుగా చూసుకోవటమేగాక వారి బరువుబాధ్యతలు,ఫీజలన్నింటిని దివాణమే భరిస్తుందని రాణిగారు హామినివ్వడంతో పద్మావతి ఒప్పుకుంటుంది.

రాణిగారు పురోహితుడిచేత శుభముహుర్తం పెట్టించి,దగ్గరుండి పద్మావతిని అలంకరించి భర్తగదిలోకి పంపిస్తుంది. భర్తవిస్కీ తాగాడని కసురుకుంటుంది.నెలతప్పిన పద్మావతి దగ్గరకు వచ్చి నీ దయవల్ల ఇన్నాళ్ళకు నాకోరిక నెరవేరబోతుందిని,నువ్వింక యెక్కడికి వెళ్ళకూడదని, నువ్వు కనియిస్తున్న పుట్టబోయే బిడ్డ మహోన్నతమైన వంశానికి వారసుడు కాబట్టి చక్కటి ఆహారం తీసుకుని డాక్టర్లు ఇచ్చే ఖరీదైన మందులువాడాలని,ఈ వంశానికి అన్ని విధాల తగినవారసుణ్ని కని ఇవ్వాలని రాణీగారు అటుంది. పద్మావతి నెలలునిండి ప్రసవించిన మగబిడ్డను రాణీగారు తన ఒడిలోకి తీసుకుని బాలింతకాకుండానే బాలింత అనుభూతులను రాణిగారు పొందుతుంది. బాబును నీదగ్గర వదిలితే పాలివ్వకుండా నువ్వు ఉండలేవని

మమకారం పెరిగి బిడ్డనివ్వడానికి మనసొప్పక బాధపడడం మంచిదికాదని, ఎవరిపాలు తాగితే బిడ్డకు వాళ్ళపద్దతులే అబ్బుతాయని నీ పద్దతులు చెడు అనికాదని మా పద్దతులువేరని, పదిదవేలరూపాయలు ఇచ్చినీకూ మాకు నీ బిడ్డకు నీకూ ఋణంతీరిందని, మొత్తానికి మా వంశాన్ని నిలబెట్టావని ఈ డబ్బుతోటే నీ ఋణం తీర్చుకోలేం అని నీ పిల్లల చదువులకు ఎప్పుడు ఎంతడబ్బు కావాలని కబురంపినా దివాన్‌జీ పట్టుకొస్తాడని చెప్తూ పద్మావతికి వీడ్కోలు పలుకుతుంది రాణీగారు.

రాణిగారు ఒకఉన్నత వంశానికి కోడలిగా వచ్చినా సంతానం కలగని స్త్రీగా, మెట్టినింట వారసత్వాన్ని నిలబెట్టాలని తాపత్రపడిన కోడలిగా, తనకు సంతానం కలగదని తెలుసుకుని పెద్దల సలహాలు ప్రకారంగా వారసత్వాన్ని నిలబెట్టేరాణిగా, తన మాటలచాకచక్యంతో పద్మావతిని ఒప్పించిన మాటకారి మహిళగా కన్పిస్తున్నప్పటికీ తల్లిబిడ్డలను వేరుచేసిన దుర్మార్గపుస్త్రీగా, డబ్బులు ఆశచూపించి ఒక నీచపుకార్యాన్ని దగ్గరుండి చేయించినస్త్రీగా, మెట్టినింటి వారసత్వాన్ని నిలబెట్టాలనే స్వార్థంతో ఆలోచించేస్త్రీగా, తల్లిపాలను బిడ్డకు ఇవ్వకుండా దూరంచేసి వారిద్దరి మరణానికి కారణమైన దుర్మార్గపుస్త్రీగాఅత్యంత కఠినాత్మురాలిగా, స్వార్థపుస్త్రీగా, రాణీపాత్ర చిత్రించబడింది.

కమలమ్మ కమతం నవలలో రాయలు,కమలమ్మ,వెంకటయ్య,రంగారావు,అప్పలాచారి, నరసింహం,చలపతి.

**రాయలు: –**

రాయలు భార్య కమలమ్మ. రామన్నపాలెంగ్రామంలో 50యకరాల భూస్వామి. ప్రజలు అందరూ రామలుదొరాఅని పిలుస్తారు. పుట్టుకతోనే సంపన్నుడు. 25సంవత్సరాలు వచ్చేసరికి తల్లితండ్రులు చనిపోతారు. ఇంటిమీద పెత్తనంతోపాటు తనతండ్రి చెలాయించిన ఊరి అధికారం చేతికి వస్తుంది. తండ్రిలా ఊరికి ప్రెసిడెంట్‌గా ఎన్నికవుతాడు. సమితి మీటింగ్‌లకు పట్నానికి వెళ్తుంటాడు. ఆపెద్దవాళ్ళకువెనక ఎవరోఒకరుసహాయకులుగా,(పర్సనల్‌సెక్రటరి) తోకలా వుండటంరివాజు. రాయలు తన సరిహద్దుపొలం రైతు వెంకటయ్యను చేరదీసి తన సహాయకునిగా చేసుకుంటాడు. ఇంకా మరెందరినో తన కిందిపనిచేసే మనుషులుగా తయారుచేసుకుంటాడు.

రాయలు అంటే ఊరంతా గడగడలాడుతూ గౌరవిస్తుంటారు. తనవాళ్ళను తనను ఆశ్రయంపొందిన వారిని ఎవరైనా ఏ విషయంలోనైనా మాటఅనగలిగే ధైర్యం ఎవరికి ఉండేదికాదు. ఒకవేళ ఎవరైనా ఏమాటైనా అన్నట్లు తెలిస్తే వారి అంతుచూసేవాడు. అందంగా ఉన్న కమలమ్మను పెళ్ళిచేసుకున్న తర్వాత మగబిడ్డ పుట్టగా తండ్రి అవుతాడు. అయిదు

సంవత్సరాలు దాంపత్యజీవితం గడిపేసరికి గుండెపోటుతో మరణిస్తాడు.

రాయలు ఇంటియజమానిగా,భూస్వామిగా,పెద్దగా,ప్రెసిడెంట్‌గా అధికారాలను చెలాయించడమేగాక,ఎందరో ఆశ్రయం అయ్యివారి ఎదుగుదలకు పునాదిఅవుతాడు. వ్యసనాలవల్ల భర్తగా,తండ్రిగా ఎక్కువకాలం జీవించకుండా అర్థాంతరంగా చనిపోయి, భార్య,బిడ్డలను అనాథలను చేస్తాడు.తనవారిని ఎవరైనా ఎదిరించినా, తిరగబడినా వారి అంతుచూసేవ్యక్తిగా, ప్రతినాయక లక్షణాలు ఉన్న వారిగా రాయలుపాత్ర చిత్రించబడింది.

**కమలమ్మ:-**

కమలమ్మ కమతం నవలలో అతిప్రధానమైన పాత్ర కమలమ్మ.కమలమ్మ భర్త రాయలు.కమలమ్మ చిన్నపట్టణంలో పుట్టిపెరిగిన స్త్రీ. అందంగా ఉన్న కమలమ్మకు చిన్నతనంలో తల్లి, తండ్రి చనిపోతారు.అన్న నరసింహం దగ్గరే ఉంటుంది.స్కూల్‌ఫైనల్ దాకా చదువుకుంది.ఆడపిల్లకు చదువు అనవసరం అని తండ్రి పైచదువులు చదివించక పోవడంతో ఇంటిలోనే ఉంటుంది.తండ్రికి వచ్చేపెన్షన్ డబ్బులు అన్నఖర్చుపెడుతున్నా,వయసు చిన్నతనంచేత ఏమీ అనేదికాదు.కమలమ్మకు తన అందాన్నిచూసి రాయలు పెళ్ళిచేసుకున్నానని చెప్పినపుడు కమలమ్మకు తన అందాన్ని చూసి రాయలుపెళ్ళిచేసుకున్నానని చెప్పినప్పుడు, తనఅందమె పెద్దింటి కోడలిని చేసిందని గర్వపడేది. ఒకమగబిడ్డకు జన్మనిచ్చిన తర్వాత భర్త హఠత్తుగా మరణించడంతో ఆస్తి వ్యవహారాలపై పెత్తనం ఎవరు చెలాయించాలని బంధువులలో గొడవలు చెలరేగగా తోడబుట్టిన వాడికంటే ఎవరుముఖ్యమని అన్న చేతికి అందిస్తుంది. కాని ఏడాదికే పాతికవేలు అప్పుచూపించడంతో,తాను తనబిడ్డ పామునోట చిక్కిన కప్పలమైపోతామని గ్రహించి స్వయంగా తానే అధికారాన్ని స్వీకరిస్తుంది.పసివాడ్ని పెంచిపెద్దచేసి ఆస్తిమొత్తాన్ని వాడికి అప్పగించే బాధ్యతను తీసుకుంటుంది. వాడిని పట్నంలో స్కూల్‌లో చేర్పిస్తుంది. వారంవారం వెళ్ళిచూసివస్తూ రకరకాల పిండివంటలు ఇచ్చివస్తుండేది. ఆ ఇంటి సంప్రదాయం ప్రకారం తరతరలుగా వస్తున్న వీథిగుమ్మానికి మధ్య మండువాలో తెర ఉంటుంది.కమలమ్మ ఆ ఇంటిస్త్రీలు బయటివారితో దానివెనుకనుండే ఇతరులలతో మాట్లాడే ఆచారాన్ని తాను కూడా గౌరవిస్తూ పాటిస్తుంది.

కమలమ్మ తన వ్యవసాయం అభివృద్ధి చేసుకోవటం కోసం పాలేరు రాముడిని తనకు ఉన్న ఆధారంగా భావిస్తుంది. వాడి సహాయంతో 50 ఎకరాల భూమిని 60ఎకరాలు వృద్ధి చేస్తుంది. ఆ ఇంటిలో పనిచేసే పుత్రమ్మ, చుక్కమ్మ, రాముడిని తప్ప మరెవరిని నమ్మేదికాదు. కమలమ్మ కూలీలను, పనివారిని ఆదరాభిమానాలతో చూస్తుంటదని “ఆ తల్లిబంగారు

తల్లిపెదోళ్ళని ఓ కంటకనిపెడుద్ధిరా, నేనెప్పుడెళ్ళినా నీకెంకాకాలె అడిగి పట్టుకెళ్ళే ముసలి.... ఇదంతా నీ మనుమడు పండించిన పంటె అంటుందని"పుత్రమ్మ మాటల్లో తెలుస్తుంది.

కమలమ్మను,ఆమె ఆస్తిని స్వాధీనం చేసుకోవాలని ఆ ఊరి ప్రెసిడెంట్ మున్సబు, ఆచారిలు ముగ్గురూ కలిసి ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. కమలమ్మ ఇంటిలో గొడవలు సృష్టించి సహాయం కోసం తమ దగ్గరికి వచ్చేట్లు చేయాలని భావిస్తారు. ఆ ముగ్గురు నరసింహం చేత 20వేలు అప్పు తీసుకున్నట్లుగా దొంగప్రాంశరీ నోటు రాయించుకుని ఆ అప్పుతీసుకున్నట్లుగా దొంగప్రాంశరీ నోటు రాయించుకుని ఆఅప్పు విషయం కమలమ్మ చెప్పగా ఆ నోట్లు తీసుకుని వారికి డబ్బులిచ్చేస్తుంది. అన్నకు మరికొంత డబ్బులిచ్చి "ఈఇంటి కోడలిగా ఈ ఇంటిపరువూ, ప్రతిష్టలు కాపాడ్డం నాబరువూ బాధ్యతా, ఇంటి యజమానిరాలిగా ఆజ్ఞాపిస్తున్నా, చెల్లెలుగా వేడుకుంటున్నా ఈ ఇంటిని,ఊరిని వదిలిపెట్టి వెళ్ళిపొమ్మని ఆజ్ఞాపిస్తుంది".

కమలమ్మ ఇంటి చాకలి మంగమ్మ చేత రాయబారం పంపుతారు. దానికి కమలమ్మ **"**ఓచేత్తో మంగికొప్పు పట్టుకుని రెండోచేత్తో కాలుకున్న జోడుతీసి ఈ దవడా ఆదవడా తగిలేటట్లు కొడుతుంది. వాడు కబురంపితే నువ్వొస్తావా? నువ్వు చెడింది కాకుండా ఊళ్ళోఅందరాడాళ్ళనీ చెరచడమే నేమిటి నీపని?..... ఇంకొక్కసారి ఇలాంటి గొడవలు నాదగ్గర ఎత్తినా, ఈవిషయం వూళ్ళో ఎవరికేనా తెలిసినా ప్రాణాల్తో ఉండవు! ఫో అవతలకి? అని గెంటివేసి వేరొక చాకలిని పెడుతుంది**"**పాలేరు రాముడు వ్యవసాయం చక్కగా చేయటంలేదని ప్రెసిడెంట్ చెప్పుడుమాటలు విని కమలమ్మ స్వయంగా పొలంలోని పంటలను చూడటానికి వెళ్తుంది. ఆ ప్రాంతంలో ఉన్న రైతులపంటపొలాలకంటే తన పంటపొలాలు మెరుగ్గానే ఉన్నాయనే గ్రహించి రాముడిని మెచ్చుకుంటుంది. కమలమ్మపొలంలో మోటార్‌ను దొంగతనం చేయించటం, పంటకుప్పను తగలబెట్టించి రాముడికి, కమలమ్మకు మధ్య గొడవపెట్టించాలని చూసిననూ రాముడు నిరపరాదని తనకు తెలుసుకుని కమలమ్మ చెప్తుంది.కమలమ్మ కమతాన్ని ఆక్రమించుకోవాలని ఆ ముగ్గురూ ఆశించి కమలమ్మకు, పాలేరు రాముడికి గొడవపెట్టాలని చేసిన పన్నాగాలు బెడిసిగొట్టడం, మంగమ్మ రాయబారం విఫలం కావటం, నరసింహం చేత దొంగ ప్రాంశరీ నోట్లు సృష్టించటం వంటి పనులను, కుయుక్తులను పటాపంచలు చేసింది.

కమలమ్మ ఒంటరిగా ఉండటం,ఏవ్యాపకం లేకపోవడంతో చవకబారు అశ్లీలసాహిత్యం పుస్తకాలు చదవడంతో శారీరకమైన వాంఛలు ఆరంభమై "చిలిపి మాటల్తో,చిత్రమైన ప్రవర్తనతో, అల్లరి చిల్లరి చేష్టలతో, చూపులతో రాముడిని గిలిగింతలు పెట్టినా వాడి మొక్కవోని మనస్సు వజ్రంలా నిలబడడంతో" అసహ్యించుకోవడం మొదలుపెడ్తుంది. తనకులేని శారీరకసుఖం

రాముడు భార్య రత్నంకు ఉన్నందుకు ఈర్ష్యపడి చిరాకుగా,విసుగుగా తిడుతూ మాట్లాడుతుంది. రాముడు తన భార్యరత్నంకు నెలలు నిండాయని ఇంటికి వెళ్తానని అడగ్గా,కమలమ్మ "గడ్లపాకలో ఉన్న కొత్తగేదె ఈనమోపును వచ్చిందని, నువ్వు ఇంటికి వెడితే గేదె ఈని మాయి ఎవరు తీస్తారు?....అవున్రా నీ పెళ్ళామే నీకు ముఖ్యం. నువ్వెళ్లకపోతే దాని పురుడు జరుగదు.నీకు పెళ్ళయిన తర్వాత నీ పెళ్ళాం తప్ప మేం ఎవరం కనబడ్డం లేదని" అనడంతో రాముడు వుండిపోతాడు. ఆ రాత్రి రత్నంకు నొప్పులు వస్తాయి. ఆ విషయం రాముడికి చెప్పాలని గూడెంనుండి వచ్చిన మనిషికి రాముడు పట్నం వెళ్ళాడని అబద్ధం చెప్తుంది కమలమ్మ.మర్నాడు ఇంటికెళ్ళిన రాముడికి ఈ విషయం తెలిసి కత్తిచేత పట్టుకుని కమలమ్మ ముందు నిలబడి కోపం మాటలతో భయపెడ్తాడు.రాముని చేతిలోని కత్తిని,కోపాన్ని చూసి చంపుతాడనే భయంతో కమలమ్మ పణికిపోతూ,తనను కాపాడమని దీనంగా చేతులు జోడిస్తూ, అణువణువు కంపిస్తూ ఫిట్స్ వచ్చిపడిపోతుంది.తెలివివచ్చినప్పుడు రాముడు కత్తి అని అరుస్తూ మళ్ళీ స్పృహకోల్పోతుండటం చేత మానసిక రోగిగా అవుతుంది.వైద్యం పేరుతో ప్రెసిడెంట్,మున్సబు, ఆచారిలు రోజుకొక్కరు చొప్పున కమలమ్మ పడగ్గదిలోకి వెళ్తుంటారు.అలా కమలమ్మ,ఆమె కమతం వారి స్వాధీనంలోకి వెళుతుంది.

కమలమ్మ చెల్లెలుగా,భార్యగా,కోడలిగా,తల్లిగా, యజమానిగా అన్ని బాధ్యతలు చక్కగా నేరవేర్చింది.ప్రత్యర్థులు పన్నినకుట్రలు,కుతంత్రాలు,దొంగతనాలు,రాయబారాలు చేయించినా వాటివలలోచిక్కకుండా రక్షించుకోగలిగింది. కాని శారీరకమైన కామవాంఛలను జయించలేక అసూయ,ద్వేషాలతో చక్కగా సాగిపోతున్న జీవితాన్ని నాశనం చేసుకుంది.చెడ్డవారికి దూరంగా నిలబడిందేగాని అశ్లీలపుస్తకాలను చేతపట్టుకుని చదవటం ఆరంభించడంతో శారీరక కోరికలను, మనస్సును అదుపులోకి పెట్టకపోవడంచేత, చివరకు పతనం చెందింది.కమలమ్మ పాత్ర స్వార్థ చింతనకూ,లోలోపలి అసూయకూ మనిషి రూపంగా కన్పిస్తుంది.నమ్మిన వారిని, ఆశ్రయించి బ్రతుకుతున్నవారిని అణగద్రొక్కేపాత్ర.స్త్రీచపలత్వానికి మారురూపంగానిలిచి,మరొక స్త్రీమరణానికి కారణమౌతుంది.'ఆడదానికి ఆడదేశత్రువు'మాటలకు అక్షరరూపంగా కమలమ్మ కన్పించటమేగాక అత్యంత స్వార్థపరురాలిగా కమలమ్మ పాత్రచిత్రణ జరిగింది.

**వెంకటయ్య: –**

రాజకీయ ప్రతినాయకుని పాత్రధారి వెంకటయ్య.ఆ ఊరి ప్రెసిడెంట్ వెంకటయ్యగా వుంటాడు. వెంకటయ్య పుట్టుకతో శ్రీమంతుడుకాదు. అలా అని తిండికీ బట్టకీ లోటులేదు. పదియకరాల పొలం.ఐదుయకరాల మెరక, తాతతండ్రులిచ్చిన ఆస్తి ఉంది. వ్యవసాయం

చేసుకుంటూ ఆ ఊరిలోనే 30ఏళ్ళు ఉన్నాడు. వెంకటయ్య సరిహద్దు పొలం రాయలుది కావటంతో మెల్లగా పరిచయం చేసుకుని వ్యవసాయపనుల్లో రాయలు ఎడ్లనూ, నాగళ్ళనూ వాడుకునేవాడు. వెంకటయ్యలోని అణుకువ మంచితనం చూసి రాయులు చేరదీయడంతో రాయలు ఇంటి అరుగులు ఆశ్రయం అవుతాయి. ప్రెసిడెంట్ రాయలు బ్యాకుపట్టకోసం, బస్సు,రైలు, సినిమా టిక్కెట్లుకొనడం, వంటిపనులు చేస్తూ, రాయలును అంటిపెట్టుకుని తోకలా,సహాయకునిగా వెంకటయ్య వుంటాడు.

రాయలు దయతో వెంకటయ్య పంచాయితీ బోర్డుమెంబర్ అవ్వడంతో ఖద్దరు పంచీ, ఖద్దరు లాల్చీ వేసుకోవటం,చుట్టమానేసి సిగరెట్టు తాగడం మొదలుపెట్టాడు.చిన్నచిన్న కాంట్రాక్టులు చేయటం,అధికారులకు విందులు ఏర్పాటుచేయటం,మగువముందు ఎలాంటి పనులకైనా సాధించడానికి తారకమంత్రాలకి గ్రహిస్తాడు.అలా ఒక్కొక్కమెట్టు ఎక్కుతూఉండగా రాయలు మరణంతో ఆ ఊరికి ప్రెసిడెంట్ అవుతాడు.వెంకటయ్య ఆ గ్రామాన్ని ప్రజల్ని ఎలా ఉద్ధరించాలనే ఆలోచన అతనికెప్పుడూ ఉండదు.ఆపదవిలో తానుఎలా ఉద్ధరించబడాలన్నదే అతని ఆలోచన డబ్బు సంపాదించటం,అధికారాన్ని చెలాయించాలనే కోరికతో ఎన్నో అకృత్యాలు చేస్తాడు.స్కూల్‌లో పనిచేసే పంతులమ్మల్ని, పొలాలలో పనిచేసే ఆడకూలీలను,కంటికి అందంగా కనిపించే స్త్రీలను బలవంతంగా మానభంగం చేస్తాడు.తన పొలంలోనే పనిచేసే సీతాలును అత్యాచారంచేయగా ఆమె బావిలోకిదూకి ఆత్మహత్య చేసుకుంటుంది.ఆమె భర్త వీరగాడికి ఈ విషయం తెలుస్తుంది.వేసవికాలంలో ఓరైతుకుప్ప అంటుకోగా దానికి నిప్పుపెట్టింది వీరగాడని దొంగసాక్ష్యం పుట్టించి మున్సబ్‌చేత రాయించి జైలుకు పంపిస్తాడువెంకటయ్య.అలా చేసినందుకు మున్సబ్‌కు వెయ్యిరూపాయిలు ఇస్తాడు.వెంకటయ్యకు డబ్బుంటే అధికారం దానంతట అదే వస్తుందని నమ్మకం.అతని వ్యసనాలకు మున్సబురంగారావు,పూజారిఅప్పలాచారి జతకలుస్తారు. ఈ ముగ్గురునిచూస్తే ఊరంతా గజగజలాడుతుంది.వీరిస్నేహానికి మూలాధారం వాళ్ళకు ఉన్న వ్యసనాలు, తాగడం, పేకాటఆడటం, అందమైనఆడదాన్ని అనుభవించటం,వాళ్ళఅవసరాలకు ఆడదాన్ని వాడుకోవడం చేస్తారు.

ఈముగ్గురిలో వెంకటయ్యపెద్దపులి,కొత్తగా మనిషి నెత్తురు చవిచూసిన పులిలా ఊరిమీదపడి అనేక అరాచకాలు చేస్తుంటాడు. మనుసుల్ని ఎలా లొంగదీసుకోవాలో ఏమి ఎరవేస్తే లొంగిపోతారో తెలుసుకున్న మనిషి. మనుషుల్ని మాటల్తో మాయచేయటమేగాక వ్యంగ్యార్థాలు వచ్చేట్లు తిడతాడు.పంచాయితీబోర్డు మెంబర్‌గా హరిజనుడైన గంగయ్య ఉ గాదినాడు తన జాతకం చూడమని ఊజారిని అడగ్గా “నీ తస్సదియ్యా ! నీక్కూడా కావల్సివచ్చిందా

జాతకం? నీకేంరా....మనం రిజర్వుసీటు ఒత్తే ఎమ్మేల్యే టికెట్టుకూడా రావచ్చు నీకు ...." అని వెంకటయ్య సమాధానమిస్తాడు. కొత్తబట్టలు కట్టుకున్న రాముడిని చూసి 'ఊరకుక్కకి మెడలో పటకాకట్టినంతమాత్రాన్న జాతికుక్క అయిపోద్దేటి? కమలమ్మ సరదాపడి కుర్రాడుకదాని.... కొత్త ఖరీదైనబట్టలిచ్చుంటది" అని తిడుతూ వెంకటయ్య అంటాడు. వెంకటయ్య ఆశ్రయంఇచ్చి, తాను ఇంతవృద్ధిలోకి రావడానికి కారణమైన రాయలు ఆస్తీనీ, అతని భార్యకమలమ్మను స్వాధీనం చేసుకోవాలనే తలంపుతో ఆ ఇంటిలోని వ్యక్తులను తనవైపుకు తిప్పుకుని, రకరకాల కుట్రలు, ప్రయత్నాలు చేస్తుంటాడు. అందులో భాగంలో కమలమ్మ అన్న నరసింహానికి బాగా దగ్గరై, స్నేహం చేస్తున్నట్లునటిస్తూ అతనిచేత దొంగతనంగా అప్పుతీసుకున్నట్లుగా రెండుప్రాంశరీనోట్లు రాయించుకుని ఆ డబ్బులు కమలమ్మ దగ్గర తెచ్చుకునేవాడు వెంకటయ్య. రాముడికి డబ్బు ఆశ చూపించిననూ తన వైపుకురాలేదని రకరకాలుగా తిడుతుంటాడు. కమలమ్మ పొలంలో మోటార్ దొంగతనం చేయించటమేగాక పంటకుప్పను తగలబెట్టించి పోలీస్‌కేసుపెట్టాలని "ఈ లేబర్ని ఎప్పుడూ నమ్మకూడదండీ! మనం ఏమైపోతే ఆళ్లకేం? మనపంటనాశనమైపోతే ఆళ్లకేం? ఆళ్ల సుకం ఆళ్ళు సూసుకుంటారు....." వెంకటయ్య పాలేర్లందరికి కలిపి తిడుతాడు. పోలీస్‌కేసువద్దని కమలమ్మ అనడంతో వెనుదిరుగుతాడు.

వెంకటయ్య ఎంతమనిషికైనా పదవిఎరవేస్తే సులువుగా ఆకర్షిస్తుందని భావించి కమలమ్మ ఇంటికివచ్చి, బాబుకి జ్వరం వచ్చిన విషయం తెలిసివచ్చానని క్షేమసమాచారం అడుగుతూ ఈ ఇంట్లో ఏమిజరిగినా వచ్చివాలిపోవాల్సిందేనని, లేకపోతే మనసొప్పదనిచెప్తూ, మీరు ఈ ఊరి ప్రెసిడెంట్‌గా నిలబడితేబావుంటుందని, పంచాయితీకి కొత్తకళవస్తుందని, మాఅందరికీ ముఖ్యంగా నాకు చాలా బావుంటుందనీ అంటాడు. కమలమ్మ తనకు రాజకీయాలుఅక్కర్లేదని ఖచ్చితంగా చెప్పడంతో తాను పన్నినపన్నాగంపారలేదని అనుకుంటాడేగాని నిరుత్సాహపడకుండా ఏదోవిధంగా ప్రయత్నాలు చేస్తునే ఉంటాడు. వెంకటయ్య ఆ ఊరిచాకలి మంగమ్మను ఆమె అత్తచేత బలవంతాన తన దగ్గరికి రప్పించుకుని డబ్బు ఆశ చూపించి అనుభవిస్తాడు. తనవెంట మంగమ్మను పట్నానికి తీసుకెళ్ళి సినిమాలు, పేషన్లు చూపిస్తాడు. ఆఫీసర్లకు ఒక విలాసవస్తువుగా పంపేవాడు. ఆమె భర్త మంగమ్మ కొట్టాడని వాడిని కొట్టిస్తాడు. మంగమ్మద్వారా కమలమ్మకు రాయబారంజరిపితే బంగారుగాజులు, పట్టుచీరకొనిస్తానని ఆశపెడ్తాడు. ఆప్రయత్నం విఫలం అవుతుంది. మంగమ్మ హత్యకావడంతో ఆహత్యను రాముడే చేసాడనేనెపంవేస్తాడు.

వెంకటయ్య ఎప్పుడూతాగుతూ, పేకాటాడుతూ, తిరుగుళ్ళతో బతుకుతుంటాడు. వ్యవసాయం గురించి పట్టించుక పోవడంతో పొలాల్లోని పంట ఎండిపోతుంది. కార్తీకమాసంలో

వనభోజనాలు పూర్తైన తర్వాత రాత్రికి రికార్డింగ్‌డాన్స్ ఏర్పాటు చేయిస్తాడు.పంచాంగ శ్రవణం వినకుండా పేకాట ఆడుతున్న వెంకటయ్యను "ఏట్రా? ఊరుపెత్తనంచేసేవాడిలా ఉంటే ఊరు కట్టుబొట్టు ఏమి ఉంటుంది" అని ఆ ఊరి పెద్ద వెంకన్న అంటాడు.కమలమ్మ యౌవనోద్రేకంలో చేసిన ఒక పిచ్చిపనికారణంగా నమ్మకస్తుడైనరాముడు ఆమెకు దూరంగా ఊరివిడిచి వెళ్ళిపోతాడు. దానిని ఆసరాగా తీసుకుని వెంకటయ్య మిగిలిన ఇద్దరూ కలిసి కమలమ్మను,కమలమ్మ కమతాలను స్వాధీనంచేసుకోవడంలో వెంకటయ్య అగ్రభాగాన నిలుస్తాడు.

వెంకటయ్య ప్రెసిడెంట్‌గా,స్వార్థపుమనిషిగా,తనఅవసరాలకోసం ఎదగడంకోసం ఇతరులను నమ్మించి మోసంచేసేవ్యక్తిగా,ఆశ్రయంకల్పించిన వారికి నమ్మకద్రోహంచేసినవాడిగా, గౌరవించాల్సిన స్త్రీని కామించినవ్యక్తిగా,గుడిదగ్గరే పేకాటఆడటం,సిగరెట్‌తాగటం,మందు పార్టీలు,రికార్డింగ్‌డాన్సులు ఏర్పాటుచేసే అధికారిగా,తనప్రెసిడెంట్ అధికారాన్ని వుపయోగించుకుని అరాచకాలు సృష్టించేవాడిగా,రక్షించాల్సిన ప్రెసిడెంట్ పదవిలో ఉందికూడా భక్షించే వ్యక్తిగా,తననుకాదన్న స్త్రీలను బలాత్కరించటం,ఎదురుతిరిగిన మగాళ్ళనుఏదో ఒక కేసు బనాయించి జైలులో వేయించటం,అధికార్లకు లంచాలు మగువుల విందులను ఏర్పాటుచేసి కాంట్రాక్టులను దక్కించుకునే దుర్మార్గునిగా,అసలుసిసలు రాజకీయప్రతినాయకస్వార్థపు పాత్రగా వెంకటయ్య పాత్ర వుంది.వెంకటయ్య వంటి వ్యక్తులు గ్రామాలలో ప్రెసిడెంట్‌లు అయితే ఆ గ్రామాలలో నుండే మనుషుల మధ్య ఉండే స్వచ్ఛమైన అప్యాయానురాగాలు కల్మషంచేసారని, అలాంటివారిని అధికారంలోకి రానివ్వకూడదని ప్రజలకు ప్రబోధిస్తూ ఈ పాత్రను రచయిత సి.యస్.రావుగారు చిత్రించారు.

**రంగారావు: –**

కమలమ్మకమతం నవలలో మొదటగా పరిచయం అయ్యేపాత్ర మున్సబ్‌ది. "రామాలయం అరుగుమీద పేకాట ముమ్మరంగా సాగుతుంది.పేకలోంచి ముక్క గుంజుకుని చేతిలోని ముక్కల్లో పెట్టుకున్నాడు మనసబు"అంటూ ఈ పాత్ర ప్రవేశంతోపాటు నవలారంభం కూడా పరిచయంఅవుతుంది.రామన్నపాలెంలో మన్సబురంగారావు గ్రామప్రజలందరూ మున్సబుగారు అనిపిలుస్తారు.మున్సబ్‌గా ఆఊరిలోని వారిదగ్గర ఇంటిపన్నులు,పొలంశిస్తులు కట్టించుకుంటాడు.రంగారావు ఆ ఊరివాడే.వారసత్వంగా వచ్చిన భూముల్లో వ్యవసాయం చేస్తుంటాడు.కమలమ్మ పొలానికి తూర్పుదిక్కుగా మున్సబుపొలం ఉంటుంది.సమయానికి పిండివెయ్యక,మోటార్ లేకపోవడంతో నీటితడిదొరక్క పంటచేలు ఎదగకుండాఉంటాయి. ముస్సబురంగారావు ఎలుగుబంటి వంటివాడు.పైకి సాధారణంగా కనిపించే క్రూరజంతువు

లాంటివాడు.ఎవరు ప్రెసిడెంట్ అయితే వారి పంచనచేరిపోతాడు.అలా రాయలు తర్వాత ప్రెసిడెంట్ అయిన వెంకటయ్య దగ్గరకు చేరతాడు.రంగారావుకు ఊరికి ఆనుకుని ఉన్న పొలాలను హరిజనులను ఇళ్ళస్థలాలుగా కేటాయించడానికి అధికారులు తనిఖీచేసివెళ్తారు. తనపొలం ఇళ్ళస్థలాలుగా ఇవ్వటం ఇష్టంఉండదు.ఆవిషయంలో ప్రెసిడెంట్‌ను ఆశ్రయించగా, తన పొలాన్నిగాక మరొక చిన్నరైతుపొలాన్ని ఇళ్ళస్థలాలుగా ఇప్పించేటట్లుచేసుకుంటాడు.ఆ విధంగా రంగారావుకు ప్రెసిడెంట్‌వెంకటయ్యతో,పూజారిఅప్పలాచారితో స్నేహం ఏర్పడుతుంది.

రంగారావుకు ఉన్న వ్యసనాల కారణంగా ప్రెసిడెంట్ చెప్పినట్లు ఆడతాడు.ప్రెసిడెంట్ కారణంగా చనిపోయిన సీతాలుకు శవపరీక్ష జరిపించకుండానే దహనంచేయిస్తాడు.వీరిగాడిని జైలుకు పంపించినందుకు వెయ్యిరూపాయల బహుమానం అందుకుంటాడు.పేకాటఆడుతూ పేకతో వచ్చిన రాణిపేకను చూసి కమలమ్మకు అరకురాణి అని పేరుపెడతాడు.నరసింహాన్ని బాగా తాగించి"నలుగురిదృష్టిలో నువ్వు పలచబడిపోవడంలే?సరదాగాపేకాడుకుందుకు ఒక వందరూపాయలు కావలిస్తే ఆడదాని ముందు చేతులుకట్టుకుని నిలబడిఅడగాలీ అంటే తలకొట్టేసినట్టు అన్పించదు మగాడికి"అంటూ రెచ్చగొట్టే మాటలుచెప్తూ,పదివేలు పుచ్చుకున్నట్లు దొంగప్రాంశరీనోటు తన పేరుమీద మీద రాయించుకుంటాడు.రంగారావు ఎప్పుడూ పూజారిని ఆటపట్టిస్తుంటాడు.పూజారి అశ్లీలనవలలు చదువుతున్నాడని'ఏటయ్యా ఆచారి భారతమో, భాగవతవో చదువుకోవాలిగాని ఈ బొమ్మలపుస్తకాలు .... ఈ నవల్సు పుత్తకాల్లో యావుంటదీ?.. దీంతస్సాదియ్యా అంతరంజుగా ఉంటాయన్నమాట" అంటాడు.పూజారి ఎప్పుడు గుడివెనుక మంగమ్మతో సరసాలాడుతున్నాడని తెలిసి'ఊరికే గోలారోష్టూ తప్ప నువ్వు మిణికేందుందా, ఏడిసేదుందా?పెద్దమొగోడిలా గుళ్లోకి ఆ మంగినిరమ్మనడం కొబ్బరికాయసెక్కలూ అరటిపండ్లు ఇచ్చిపంపడం'అని రంగారావు అంటాడు.

రంగారావు ఆ ఊరి ప్రెసిడెంట్ సుఖాల్లో,వినోదాల్లో ప్రతిచోట వాటాపొందుతాడు. అతనినుండి కొత్తకొత్త మైకాలు,అలవాట్లు నేర్చుకుంటాడు.ప్రెసిడెంట్ అనుభవించిన తర్వాత మంగమ్మను రంగారావుఅనుభవిస్తాడు.చివరకు రంగారావు, ప్రెసిడెంట్ కలిసి బాగా ఆలోచించి విడివిడిగా రోజుకొక్కరు చొప్పున ఏదో ఒక పనివంకతో కమలమ్మ ఇంటికివెళ్ళటంఆరంభిస్తారు. రంగారావు మునసబులుహోదాలో'పొలాలకు కట్టాల్సినపన్నులు ముందుగా తానే కట్టేసి రశీదులు పట్టుకెళ్ళడం,ఏచేనుబాగా పండిందో,ఎంతెంత పండిందో మాట్లాడటంలాంటి కల్పించుకుని కమలమ్మతో మాట్లాడుతూ పాలేరు రాముడిమీద అభాండాలువేస్తూ వ్యవసాయంనిర్లక్ష్యం చేస్తున్నాడని నూరిపోస్తాడు.'ఆవిధంగా రంగారావు,ప్రెసిడెంట్‌లు ఎన్ని రోజులు వెళ్ళినా వారికి

కమలమ్మ ముఖం కనిపించలేదని గ్లాసులో మందుపోస్తూ రంగారావు'ఇదెక్కడి ఆడదయ్యా బొత్తిగా కొరకరాని కొయ్య అయిపోయింది.నేను గట్టిగా నాలుగుసార్లు పలకరిస్తే పలకమారని ఆడది నామొత్తం సర్వీసులో కనబడలేదు.మొగుడుపోయి ఇన్నేళ్ళయింది.బంగినపల్లి మామిడి పండులావయసులో ఉంది.మనల్ని ఊరిస్తేమేగాని ఆ తెరదాటి బయటికిరాలేదు.మనం తెగించి ఆతెరబత్తిగించి లోపలికెళ్ళదానికి పరువుఅడ్డొత్తుంది'అని ప్రెసిడెంట్‌తో అంటాడు.

కమలమ్మను స్వాధీనం చేసుకోవాలని ప్రెసిడెంట్ వేసిన పథకాలన్నింటికి రంగారావు అండవుంది.వారు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమౌతాయి.కాని కమలమ్మ చేసిన ఒక తప్పటడుగు పనివలన మానసికరోగిగామారుతుంది.'ఆమెజబ్బుకుభర్తలాంటోడుకుదిరితే జబ్బుకుదిరిపోతాడా అని పూజారిని అడుగుతూ,ఈయాల డూటీనువ్వేసుకో రేపు రాత్రి డ్యూటీ నేనేసుకుంటాను. పదవయ్యా ఆచార్లు'అంటూ అతడిని వెంటబెట్టుకుని మున్సబ్‌రంగారావు వెళ్ళిపోతాడు.తొలిరోజు ప్రెసిడెంట్ కమలమ్మ పడగ్గదిలోకి అడుగుబెట్టగా,ఆమర్నాటిరోజు రాత్రి మున్సబు రంగారావు వెళ్ళాడు.అలా కమలమ్మ,కమలమ్మకమతంలోని వాటాను మునసబ్‌రంగారావు పొందుతాడు.

రంగారావు మునసబ్‌గా,వ్యసనపరునిగా,మున్సబుహోదాలో ఉండి ఎన్నో అరాచకాలు చేస్తూ, వ్యసనాలకు బానిసై,ప్రెసిడెంట్‌చేతిలో కీలుబొమ్మగామారి,సొంతనిర్ణయాలు చేయలేని స్థితిలోకిచేరి,ఎందరోస్త్రీలమానాలను దోచుకుంటూ,ఒక పశువుగామారి బాధ్యతలు మరచిపోయి, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ,స్వార్థంతో తన భూమిని కాపాడుకుని,ఇతరులనాశనాన్ని కోరుకునే వ్యక్తిగా,మందుకు,మగువపొందుకు ఆశపడి ప్రెసిడెంట్ పంచనచేరి,అతనికి అండగాఉంటూ లంచాలుతీసుకునే అధికారిగా,చివరకుకమలమ్మ,కమలమ్మకమతాన్ని ఆక్రమించుకున్న దుర్మార్గునిగా,స్వార్థపరునిగా,ప్రతినాయకునికి అండగా నిలబడే పాత్రగా రంగారావు పాత్రచిత్రణ కన్పిస్తుంది.

**అప్పలాచారి: –**

రామాలయంలోని పూజారి అప్పలాచారి.బ్రాహ్మణుడు.జన్మతహ:వచ్చిన పురోహిత్యాన్ని చేసుకుంటూ జీవనంసాగిస్తుంటాడు.ఆ ఊరిప్రజలు అతన్ని పూజారి,ఆచారి అని పిలుస్తారు. అతనిభార్య నాంచారమ్మ.పూజారికి ఆఊరిప్రెసిడెంట్,మున్సబ్‌లతో మంచిస్నేహం కుదురుతుంది.ఆ గ్రామంలో ఆ ముగ్గురు మూడు ఉత్సవవిగ్రహాలనీ,ప్రెసిడెంట్ పెద్దపులి, మున్సబుఎలుగుబంటి అని పూజారిని గుంటనక్కగా రచయిత అభివర్ణిస్తాడు.'ఆ ఊరి మొత్తానికి అవసరం ఉన్న మనిషి అటుసంప్రదాయాన్ని, ఇటు నవనాగరికతనీ ఉగ్గుగా రంగరించి తాగేసి జీర్ణంచేసుకున్నమనిషి.తేలుకుట్టిన వాడికి మంత్రాలువేయగలడు.మంత్రంమీద నమ్మకం

లేనివాడికి మందే ఇవ్వగలడు. ఊళ్ళో ప్రాంశరీ నోటుదగ్గర్నించి క్రమదస్తావేజులదాకా అతనికి తెలియకుండా అతని దగ్గరికి రాకుండా జరగవు. అతనే రాయాలి. ఎవరికీ ఎంత హక్కున్నదీ ఎంత ఆస్తి ఉన్నదీ అతనికి కరతలామకం. ఆఊరికి అతనే పోస్ట్‌మాష్టర్, స్థూలంగా చెప్పాలంటే అప్పలాచారీ, పూజారి, పురోహితుడు, పోస్టుమాష్టరు, వైద్యుడు, లైసెన్సు పొందిన లేఖరి మరియు పెళ్ళిళ్ళపేరయ్య. అప్పలాచారికి ప్రెసిడెంట్, మున్సబ్‌లు ఎంతోదగ్గరి స్నేహితుడు. పూజారి పనులకు, అతని ఆదాయానికి మిగిలిన ఇద్దరూ అడ్డురారు. వాళ్ళిద్దరికీ నష్టం కలిగించే పని తలపెట్టడుసరికదా, చెయ్యడు. ఒకవేళ అలాంటి పరిస్థితే వస్తే హెచ్చరిస్తాడు. పూజారి, వారిద్దరితో కలిసిపేకాటఆడటం, మందుపుచ్చుకోవటంచేస్తాడు. వాళ్ళిద్ధరితో చేరనిదల్లా ఆడదాన్నితాకి సంతోషించడమే అతని సరదా. అప్పలాచారిది వారిద్దరి వయసుకాదు తలనెరిసినవాడే అయినా వాళ్ళతో ఏవిషయంలోనైనా జతకలుస్తాడు. ముగ్గురూ కలిసి రామాలయం గుడి అరుగుమీద కూర్చోనిపేకాటఆడుతూ ఊరిలోని వారందరి విషయాలు మాట్లాడుకుంటారు. ముగ్గురి ఆశయం కమలమ్మను, కమలమ్మ కమతాన్ని స్వాధీనం చేసుకోవాలనుకుంటారు. కమలమ్మ ఇంటి చాకలి మంగమ్మ ద్వారా ఆ ఇంటి విషయాలు తెలుసుకుని మిగిలిన ఇద్దరికీ చేరవేస్తాడు అప్పలాచారి. అతనికి మంగమ్మతో సరసాలాడటం సరదా. ఆమెకు రోజు ఒక అరటిపండు, కొబ్బరిచిప్ప, నేతిగారెలు, ఉగాదిపచ్చడి, నైవేద్యంపెట్టడమేగాక రాత్రివేళ గుడివెనుక యవ్వారం సాగిస్తుంటాడు.

అప్పలాచారి గుంటనక్కలా ప్లాన్‌లు వేస్తుంటాడు. కమలమ్మకు ఆమె అన్న నరసింహానికి గొడవపెట్టాలని దొంగప్రాంశరీ నోట్లురాయిస్తాడు. పొలంలో మోటార్ దొంగతనంచేయించమని, పంటకుప్పను తగలబెట్టించమని, రాముడురత్నాలను విడగొట్టించాలని, కమలమ్మకు రాముడుకి మధ్యతగాదాఅయ్యేట్లుచెయ్యాలని, వారిద్దరికి అక్రమసంబంధం ఉందని ప్రచారం చేయించమని, రాముడికి డబ్బు పొలం, ఇల్లు, ఆశచూపించి తమవైపుకు తిప్పుకోవాలని ఎన్నో ప్రయత్నాలు ప్రణాళికలు వేసిననూ అన్ని విఫలంఅవుతాయి. దానితో అప్పలాచారికి కోసం పెరిగి రాముడిని రకరకాలుగా తిడుతుంటాడు. కొత్తబట్టలు వేసుకున్న రాముడ్నిచూసి 'ఏరారాముడు! నీ సిగదరగ...ఇప్పేటు జాకీలాంటివాడివి అరకురాజులా మెర్సిపోతున్నావు. పెదకామందులా ముస్తాబయ్యేవు. కొన్నాళ్ళుపోతే ఈ ఊరిప్రెసిడెంట్‌కే పోటి చేసేలా ఉన్నావ్! అంటూ వెకిలిగా నవ్వుతాడు పూజారి. 'కృష్ణుడిలా బ్రతకరా అని చిలక్కిచెప్పినట్టు చెప్తేవిన్నాడు కాదు రాముడు. రాముడిలాగే బతుకుతానని అడవులపాలైపోయాడు. కమలమ్మ, కమలమ్మకమతం మన పాలయ్యింది. మధ్యగుమ్మం తెరవాలిపోయింది' అని అప్పలాచారి చివరిమాటలతో నవల పూర్తవటం గమనించదగిన విషయం.

అప్పలాచారి పూజారిగా,బ్రాహ్మణుడిగా,భర్తగా,పురోహితుడిగా,వున్నప్పటికి వ్యసనాలకు అలవాటుఅయ్యి వ్యసనపరుల పంచనచేరి కుట్రలు,కుతంత్రాలు జరిపే వ్యక్తిగా,అప్పలాచారి పాత్ర వుంది.జన్మత:సత్‌బ్రాహ్మణకులంలో పుట్టిననూ,నవగారికతలను జీర్ణంచేసుకున్న ఆధునికతరం పూజారిగా,దొంగస్వామిజీగా మనకు కన్పిస్తాడు.వ్యసనాలను,తనస్వార్థానికి, అసూయకు,దుర్మార్గాలకు,ఆలంబనంగా ఆలోచనలుఇస్తూ,గుంటనక్కలా అవకాశంకోసం ఎదురుచూసే పాత్రగా రచయిత సి.యస్.రావు చిత్రించాడు.ధర్మాన్ని కాపాడుతూ,మంచిబుద్ధులు చేప్పేవ్యక్తి దుర్మార్గుడిలామారి సమాజాన్ని వ్యక్తులను కల్లోలపరచి, సమాజనాశనాన్ని పూనుకున్న వ్యక్తిలా అప్పలాచారి పాత్ర కన్పిస్తుంది.పవిత్రమైన స్థలంలో నివసిస్తూ నీచమైనపనులు చేసే పూజారిగా, స్వార్థపరునిగా తాతముత్తాల నుండి వచ్చిన మంచిపేరును చెడగొట్టిన వ్యక్తిగా అప్పలాచారి పాత్రచిత్రణ మనకళ్ళముందు సాక్షాత్కరింపజేయబడింది.

**నరసింహం:-**

నరసింహం చెల్లెలు కమలమ్మ.నరసింహం పట్నంలోపుట్టిపెరిగి, ఇంటర్మీడియెట్ వరకు చదువుకున్నాడు.తల్లితండ్రి చనిపోవడంతో తండ్రి పెన్షన్ డబ్బులు తీసుకుని విచ్చలవిడిగా తిరిగేవాడు.క్లబ్బుల్లోపేకాటఆడటం,తాగటం,వయసులో ఉన్నతనకు కోరికను తీర్చుకోవటంతో ఉన్న డబ్బులు అయిపోయేవి. ఎన్నో ఉద్యోగాలలో చేరినా, అతని ప్రవర్తనకు ఉద్యోగంనుండి తీసివేసేవారు. చివరకు సినిమా ప్రజెంటెంవిగా చేరాడు. చెల్లెలు పెళ్ళిచేస్తే తాను స్వతంత్ర్యుడిని అవుతానని భావించి అప్పలాచారికి ముడుపులు చెల్లించి కట్నం లేకుండా రాయులుతో, కమలమ్మకు పెళ్ళిచేస్తాడు. చెల్లెలు భర్త చనిపోవడంతో చెల్లిసంసారం చక్కదిద్దటం తన బాధ్యత అని భావించి ఆ ఇంటి వ్యవహారాలను భుజానికెత్తుకుంటాడు. నరసింహం వ్యసనాలకు ఏడాది తిరిగేసరికి ఇరవై ఐదువేలు అప్పుచూపించడంతో చేసేదిలేక కమలమ్మ అన్ని విషయాలు చూసుకుంటుంది.

నరసింహకు ఉన్న వ్యసనాలను ఆసరాగా చేసుకుని ప్రెసిడెంట్, మున్సబ్ ఆచారిలు మెల్లగా స్నేహితురాలౌతారు. వారితోకలిసి పేకాట, తాగుడు, పట్నం వెళ్ళి జల్సాలు చేస్తుండేవాడు. తాగివున్న నరసింహం చేత అప్పుగా 20వేలు రూపాయలు తీసుకున్నట్లుగా దొంగప్రాంశరీ నోట్లు రాయించుకుంటారు. దానితో అన్నా చెల్లెళ్ళకు గొడవవస్తుందని భావిస్తారు. కానీ కమలమ్మ ఆ అప్పుతీర్చి, ఇంటిపరువు మచ్చరాకూడదని అన్న నరసింహంకి మరొక ఇరవై వేలు డబ్బులిచ్చి ఇంటినుండి, ఊరినుండి వెళ్ళగొట్టడంతో పట్నానికి చేరతాడు. స్వతసిద్దంగా కష్టపడే అలవాటు లేని నరసింహం పేకాట క్లబ్‌లో చేరతాడు. ఆటలో రెండువేలు

గెలవడంతో, జేబులో అతనికి గౌరవాన్ని తెచ్చిపెడ్తుంది. ఆ క్లబ్‌లె పనిచేసే కుర్రాడిద్వారా వేశ్య అయిన బేబి దగ్గరకు చేరతాడు. బేబీవలలో పడగా ఆరుమాసాలు చక్కగా సాగుతుంది. తాను తెచ్చుకున్నడబ్బు,గెలిచినడబ్బు మొత్తంఅయిపోతుంది.దానితో నరసింహాన్ని వదిలించుకోవాలని, బేబిఇంటికి తాళంపెట్టి హైద్రాబాద్ వెళ్లడంతో క్లబ్బ్ నరసింహం నివాసంఅవుతుంది. ఆటఆడటానికి డబ్బు లేకపోవడంతో అందరూ అసహ్యించుకుంటారు.

నరసింహం దిక్కుతోచని స్థితిలోవున్నసమయంలోప్రెసిడెంట్ కనిపించడంతో ప్రాణం లేచివస్తుంది. అతని సహాయంతో ఆటలో కూర్చుని కొంతడబ్బు గెలుస్తాడు. మరికొంత డబ్బు ప్రెసిడెంట్ దగ్గరతీసుకుని, జాగ్రత్తగా ఆడుతూ ఇరవైవేలుగెలుస్తాడు. ఎంతడబ్బు వచ్చినా ఆడదాని ముఖం చూడకూడదనుకుంటాడు. కాని స్త్రీ చపలత్వం వల్లవేశ్య యొక్క కన్నీళ్లకు కరిగిపోయి ఇన్నాళ్ళు ఏకాకిని బేబీ! ఇప్పటికి నాకు ఒక జంట దొరికిందనిపించింది అంటాడు. వారిద్దరి మధ్య అప్యాయత, అనురాగం ఉందని నరసింహం నమ్ముతాడు. "చిన్ననటన్నలో చిన్నాటకంటే పెద్ద నగరాలలో రేసులు ఆడుకోవటం మంచిదని, ఏ మనిషికైనా లక్కీ పరియడ్ కొంతకాలమే ఉంటుందంటారు. అని బేబీ సలహావిని రేసుకోర్సులకు వెళ్తారు. మిస్టర్ అండ్ మిసెస్ నరసింహంగా శని, ఆదివారాల్లో హోటల్స్‌లో ఉండటం, రేసుల్లో, పేకాటల్లో, బుక్కీస్‌మీద పందాలు వేస్తాడు. అదృష్టం కలిసిరావడంతో లక్షాడబ్బయ్‌వేలు వస్తాయి." నరసింహంకు తన సర్వస్వం అదృష్టం అని బేబిని అనుకుంటాడు. అతని దగ్గర డబ్బులు ఉన్నాయని బేబి, చలపతితో కలిసి పార్టీపేరుతో ఊరిచివర గెస్ట్‌హౌస్‌కు నరసింహాన్ని తీసుకెళ్తారు. కొత్తగా నాగరికతలు జీర్ణం చేసుకున్న నరసింహానికి ఆ నాగరికత నిషాలో ఉన్న మోసాన్ని గ్రహించలేదు. ఆ రాత్రిబాగా తాగుతూ, సిగరెట్లు కాలుస్తూ, విదేశీ సంగీతం వింటూ కులాసాగా నవ్వుతూ, ఉల్లాసంగా మత్తుతో శాశ్వత నిద్రలోకి పోతాడు. నరసింహం తాగినమందులో మత్తును ఎక్కువగా కలిసి అతడ్ని వారిద్దరూ చంపివేస్తారు. అలా నరసింహం జీవితం ముగుస్తుంది. కాని అతని చెల్లెలు కమలమ్మ దృష్టిలో తన అన్న ఎక్కడో బతికేఉన్నాడు. మంచిమార్గాన్ని ఎంచుకోడు, తిండికూడా దొరకని సమయంలో తనను వెతుకుంటూ వస్తాడని ఆశిస్తుంది.

నరసింహం సప్తవ్యసనాలున్న వ్యక్తి,బాధ్యతలు తీసుకోకుండా తిరిగే వ్యక్తి.తండ్రి పెన్షన్ డబ్బులు విచ్చలవిడిగా ఖర్చుచేయటం, చెల్లెలు కుటుంబాన్ని ఆదుకోడానికి వచ్చి తన బాధ్యతను మరచిన వ్యక్తిగా కన్పిస్తాడు. ఎక్కడవున్నా పేకాట ఆడటం, తాగటం మాననివ్యక్తి. శత్రువులతో చేతులు కలిపి చెల్లెలిని ఆర్థికంగా నాశనం చేయటానికి పావుగా మారతాడు. స్వతహాగా కష్టపడి పనిచేయలేని వ్యక్తి డబ్బుసాంపాదించాలి. అంటే పేకాట క్లబ్‌లు, రేసుకోర్సులే అని

భావించిన వ్యక్తి తన దగ్గర డబ్బులు లేనప్పుడు బేబీ ఇంటికి తాళం వేసివెళ్ళినప్పుడు. వారంరోజులుపాటు నిలువనీడలేకుండా చేసిననూ, పేకాట క్లబ్‌లలో ఉంటాడు. తనను అందరు అవమానించిననూ, చీత్కారాలు చేస్తున్ననూ పౌరుషం లేకుండా అక్కడే ఉండిపోతాడు. మరల పేకాటలో డబ్బు సంపాదించిన తర్వాత ఆడదాని ముఖం చూడకూడదనుకుంటాడు కాని తన ఎదుటకు వచ్చి దొంగకన్నీళ్ళు కార్చిన బేబీవెంట పెంపుడు కుక్కలా వెళ్ళిపోతాడు. బేబీని తన ప్రియురాలిగా, భార్యగా, ఉంపుడుగత్తెగా, తన అదృష్టంగా, సర్వస్వంగా భావించిన నరసింహం చివరకు ఆమె తన మృత్యువని గ్రహించలేక జీవితాన్ని సగంలోనే ముగిస్తాడు.కానిప్రేమఉన్న చెల్లెలు మాత్రం అన్న ఎక్కుడున్నా క్షేమంగా ఉంటాడని భావిస్తుంది.

**చలపతి:–**

చలపతి ఆధునిక నగరాలలో నివశిస్తున్న వ్యక్తి. పేకాటక్లబ్‌లు,రేసుకోర్సుల్లో పందెలు కడుతూ జీవిస్తున్నవ్యక్తి. క్లబ్‌లలో లాటరీ టికెట్‌లు గెలుచుకున్న వారికి కొంతలాభం ఇచ్చివాటిని కొనుక్కుని బ్లాక్‌మనీగా వాటిని మార్చుకునే పనిచేసుకునేవ్యక్తి.అలా నరసింహం సరదాగా రెండువేలతో కొన్న లాటరీ టికెట్‌కు లక్షాఏభైవేల లాటరీ వస్తుంది.దానికి పాతికవేలు లాభం ఇచ్చిచలపతి కొనుక్కుంటాడు.ఆ సమయంలో బేబితో పరిచయమవుతుంది.బేబిలో ఉన్న ఆకర్షణను తనవశం చేసుకోవాలని ఆమెకు దగ్గరవడానికి ప్రయత్నిస్తాడు.చలపతి మర్యాదకోసం రాత్రిపార్టీకి నరసింహం బేబిలను ఊరిచివర ఉన్న తన గెస్ట్‌హౌసుకు తీసుకెళ్తాడు.చలపతి ప్రక్కనే కూర్చున్న బేబి తన కాళ్ళతోతొక్కడం,మునివేళ్ళతో తొడమీదగిల్లడంతో చలపతి నవ్వి మరింత ఎడ్వాన్స్ అవుతాడు.అలా చలపతికి బేబిదగ్గరౌవుతుంది.ఆ రాత్రి గెస్ట్‌హౌస్‌లో నరసింహం,బేబి,చలపతిలు తాగుతూ,తూలుతూ,సంగీతం వింటూ సరదాగా,కూలాసాగా ఉంటారు.చలపతి మనసులో కోరికలుచిగురిస్తాయి.నరసింహం బాత్రూమ్‌కువెళ్ళగా,బేబి ఇచ్చిన తొలికానుక అయిన తొలిముద్దుకు పరవశిస్తాడు చలపతి.దానితో వారిద్దరూకలిసి నరసింహాన్ని చంపడానికి సిద్ధమౌతారు.

ప్రియురాలు బేబి ఒడిలో పడుకున్న నరసింహంతో'మీరు నిజంగా అదృష్టవంతులు నరసింహంగారూ?బేబిలాంటి భార్య దొరకడం నిజంగా ఒక వరం?అని పొగుడుతూ బేబిని చూస్తూ చలపతి అందించిన మందు గ్లాసును నరసింహం తీసుకుని దానిని ఖాళీచేసి తానుఖాళీ అయిపోతాడు.తెల్లవారుజామున ఐదుగంటలకు చలపతి,బేబిలు కలిసికారులో నగరంవైపు వస్తుంటారు.చలపతి పక్కనే బేబి ఎప్పటికి విడిపోనంత దగ్గరగా కూర్చుంటారు.చలపతికి బేబి సంగతి తెలుసుకాబట్టి కొత్త వలపన్ని బేబిని ముగిస్తాడో లేక బేబియే చలపతిని ముగిస్తుందో

కాలానికి తెలియాలిఉంది.

చలపతికూడా సప్తవ్యసనాలు ఉన్న వ్యక్తీగా,పేకాటక్లబ్స్,రేసుకోర్సులవెంట తిరుగుతూ, జాక్‌పాట్ తగిలిన టిక్కెట్స్‌కు కొంతలాభం ఇచ్చి కొనుక్కుని,వాటిని బ్లాక్‌మనిగా మార్చేవృత్తిని ఎంచుకున్నవ్యక్తిగా,స్త్రీచపలత్వంగలవాడిగా,బేబీ అందానికి ముగ్ధుడై,ఆమె ప్రియుడు నరసింహానికి దగ్గరై అతన్ని బాగా పొగుడుతూ బేబికి చేరువైనవ్యక్తిగా,బేబి కూడా అడ్వాన్ అవడంతో మరింత రెచ్చిపోయి పార్టీపేరుతో నరసింహాన్ని బాగా తాగించి,అతన్ని హత్యచేసిన వ్యక్తిగా,చలపతి పాత్ర కన్పిస్తుంది.అలా చలపతి,బేబితో కలిసి తమదైన కొత్తజీవితాన్ని ఆరంభిస్తారు.చలపతి గురించి బేబికి పూర్తిగా తెలుసు ఎవరికి ఎవరు ముగింపచేస్తారో కాలానికీ తెలియాల్సి ఉంటుంది.అందుకే వ్యసనపరులు కావద్దు వ్యసనాలకులోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని రచయిత సి.యస్.రావు ఈ చలపతి పాత్ర ద్వారా తెలిపారు.

రవళి నవలలో రవి.

**రవి:–**

రవి వయస్సు 30సంవత్సరాలు.యువరచయిత మంచివక్త. రచయితగా ఎందరో పాఠకుల అభిమానాన్ని పొందుతాడు. పాఠకులు రాసిన ఉత్తరాలు ప్రతిస్పందనను ఇస్తాడు. రవికి ఉత్తరాలద్వారా పాఠకురాలిగా రవళి అభిమాని అవుతుంది. రవి స్నేహితుడు హరినాథ్. ఎప్పుడూ తన వెంట ఉండటమేగాక, చెప్తుంటే రాసే నవలల్లో కథల్లో ఆ సమస్యలను కూలంకషంగా చర్చించి మన ఊహకందని పరిష్కారాన్ని స్నేహితుడని మెచ్చుకుంటాడు.రవి ఒక కాలేజి ఫంక్షన్‌లో పాల్గొనడానికి హైద్రాబాద్ వస్తాడు. పత్రికల్లో చూసిన ఫోటోలోని వేళ్ళల్లో కనిపించిన చురుకుదనం మనిషిలోనూ, ప్రవర్తనలోనూ,, కన్పిచడమేగాక చూసేకొద్ది చూడాలనిపించే రూపంకాకున్నా చూపులు తప్పించాలనిపించని ఆకర్షణ రవిలో ఉందని రవళి అనుకుంటుంది.రవళి అభిమానిగా రవిని కలవటమేగాక ఆ రోజంతా అతని వెంటే ఉంటుంది. రవి ఆఅభిమానాన్ని ఆసరాగా తీసుకనిఅనుభవించడానికి చూస్తాడు.రవళి ధైర్యంగా ఎరుర్కొవడంతో ఆ సంఘటన ఆధారంగా నవలరాస్తానని చెప్పి తప్పించుకుంటాడు. ఒక వార పత్రికలో మోహం పేరుతో ధారావాహికగా రాసిన నవలలో 'కథానాయికగా ప్రతీకగా రవళిని ఉంచటమేగాక వారిమధ్య జరిగిన సంభాషణలు సంగతులు రాస్తూ, నవలాంతంలో నాయిక ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రించి పరోక్షంగా రవళిని చేసుకోమని సలహాను ఇస్తాడు.

రవిపై పెంచుకున్న అభిమానగల కారణాన్ని తెలుసుకుని రవళి పట్టుదలతో మంచి రచయితగా ఎదిగి, ఢిల్లీలో అకాడమీ అవార్డును అందుకునే ఫంక్షన్‌కు రేడియో రిపోర్టర్‌గా

రవి వస్తాడు. వేదికమీద రచయిత్రిగా కూర్చున్న రవళిని పరిశీలనగా చూసి గతంలో తనను బాగా అభిమానించిన రవళి అని గుర్తిస్తాడు. అప్పటికి రవి "చెంపలు మెరిశాయి, కొత్తగా కళ్లజోడు వస్తుంది.ద ముఖంలో కొద్దిగా ముడతలు కనిపిస్తుంటాయి. మనిషి కాస్త లావెక్కుతాడు. గతంలో మనిషినికి ప్రస్తుత రూపంలో ఉన్న మనిషికి చాలా మార్పువస్తుంది" రవికి భార్య,కొడుకు, ఉన్ననూ దూరంగా ఒంటరిగానే జీవిస్తుంటాడు.రవికిరాని అకాడమీ అవార్డు రవళికి వచ్చిందని లోలోపల ఈర్ష్యపడుతూ అసూయ చెందుతాడు.రవళికి పెళ్ళికాలేదని తెల్సుకుని దగ్గరవటానికి ప్రయత్నిస్తూ తనకథంతాచెప్తూ'నేను మీ ముందున్నాను మీరింకా కుమారిగానే ఉన్నారు కాబట్టి మీకు అభ్యంతరం లేకపోతే మీ మనిషిని చేసుకోండి.జీవితాంతం మీవాడిగా ఉంటానంటాడు.' రవళి అప్పుడు రవి మాటల్లోని అంతరార్థాన్ని గ్రహించి తనవెంట వూరుకుతీసుకువెళుతుంది. రవి ఆ ఇంటిని చూసి చిన్నకోటలా ఉందని రవళి పెద్దింటి అమ్మాయిని, సొంతకారు నలుగురైదుగురు నౌకర్లు, ఎంతో ఆస్తితోపాటు, లైబ్రెరి కూడా ఉందని అనుకుంటాడు.రవికి తన ఇంటిలోని వస్తువులను చిన్నప్పుడు తాను ఆడుకున్న సైకిల్,కొయ్యగుర్రంబొమ్మలు చూపిస్తూ,'మనిషి ఎదగనప్పుడు కొన్ని వస్తువులకు విలువనిస్తాడు.ఎదిగాక వాటి సంగతులు పట్టించుకోకపోవచ్చు.వాటి అవసరం లేకపోవచ్చని'రవళి చెప్తుంది.రవికి తనను ఆభినందంచడానికి వచ్చిన గురువును,కాబోయే శ్రీవారిని పరిచయం చేస్తుంది రవళి.ఆ మాటలు విన్న రవి'నువ్వు(రవళి)ఎదగనప్పుడు నేనుకావాలి.ఈవేళనువ్వు ఎదిగాక నాతో అవసరంలేదు నేను అక్కరలేదు'అనుకుంటూ రేడియో రిపోర్టర్‌గానే జీవితాన్ని కొనసాగించాలని నిరాశతో తిరుగుపయనం అవుతాడు.

రవి రచయితగా,స్నేహితునిగా,సలహాదారునిగా కుటుంబయజమానిగా ఉన్ననూ స్త్రీలోలత్వం వల్ల అభిమాని అయిన రవళిని అనుభవించాలనుకున్న దుర్మార్గపు పురుషునిగా, సమాజానికి ప్రయోజనకరంకాని రచనలుచేసే రచయితగా,ఈర్ష్య అసూయా ద్వేషాలు కలవ్యక్తిగా, మోసకారిగా,అత్యంత స్వార్థపరునిగా రవిపాత్రను రచయిత సి.యస్.రావు చిత్రించారు.'అందితే జుట్టు అందకపోతే కాళ్ళు'అనే సామెత రవి పాత్రను చక్కగా వర్తిస్తుంది.

ప్రేమమజిలీలు నవలలో రాఘవయ్య,నారాయణరావు,మురళీ, వెంకటపతిరాజు.

**రాఘవయ్య: –**

రాఘవయ్య కొడుకు నారాయణరావు.రాఘవయ్య ఆఊరిలో ఏభైయకరాల అస్థిగల భూస్వామిని పిలుస్తారు.రాఘవయ్య అనే పేరుపత్రాల్లో మాత్రమే ఉంటుందిగానీ జనం అంతా మనసుబుగానే పిలుస్తారు.రాఘవయ్య అనేపేరు పత్రాల్లో మాత్రమే ఉంటుందిగానీ జనంపెదాల

మీద మునసబుగారనే పేరుఉంది.చదువు విలువ తెలిసినవ్యక్తి కావడంతో కొడుకును పై చదువులకు పంపుతాడు.రాఘవయ్య మాటశాసనమే ఆయన ఎప్పుడు అబద్ధంఆడలేదు మాట తప్పలేదు.బాగా లోకజ్ఞానంఉన్నమనిషి.పేపర్లో రాసినవార్తలు నమ్మక్కర్లేదని వర్షం వస్తుందన్న రోజున ఎండకాస్తుంది.ఎండకాస్తుందన్న రోజున వర్షంవస్తుందని అంటాడు.

రాఘవయ్య తన కొడుకు ఒక అమ్మాయిని ప్రేమించానని చెప్పగా,నువ్వు ఎవర్నిబడితే వాళ్లని ప్రేమించినదానినల్లా ఈ ఇంటికోడల్ని చేసుకోలేమని అంటూ ఆపిల్లెవరో,కుల గ్రోతాలేమిటిలో,జాతకమేమిటో కనుక్కొస్తానని అడ్రస్ తీసుకుని,వెళ్ళోచ్చి ఆఅమ్మాయి ఒక వుంపుడుగత్తె కూతురని కులం,గోత్రంలేని పిల్లని నీకిచ్చి పెళ్లిచేయనని,మనకిపరువు ప్రతిష్టలు వున్నాయని,ఆడేవాళ్ళు,పాడేవాళ్ళు,మనకెందుకురా సంసారం చేసుకునే పిల్లకావాలనిచెప్తూ తన బావమరదికూతురితో పెళ్లిఅవుతుందని,పిచ్చిపిచ్చి ఊహాలు పెంచుకోవద్దని గట్టిగా హెచ్చరిస్తాడు.

రాఘవయ్య భూస్వామిగా,మోతుబరిగా,మునసబుగా,లోకజ్ఞానంఉన్నమనిషిగా, మాటకారిగా,చదువు విలువతెలిసిన వ్యక్తిగా,పరువు ప్రతిష్టతలకు విలువనిచ్చే యజమానిగా, కొడుకుప్రేమను ఒప్పుకునని తండ్రిగా,కొడుకుకి బలవంతగా,పెళ్ళిచేసినతండ్రిగా,స్వార్థపరుడైన వ్యక్తిగా,తండ్రిగా రాఘవయ్య పాత్రకనిపిస్తుంది.

**నారాయణరావు: –**

నారాయణరావు భార్యలక్ష్మి,కొడుకు మురళి.తండ్రి రాఘవయ్య.తన తండ్రి మునసబు కావడంతో నారాయణరావు కూడా చినమునసబుగారని, చిన్నబ్బాయిగారని గ్రామస్తులు పిలుస్తారు పల్లెటూరిలో పదవతరగతి పాసై ఇంటర్మీడియేట్ కాలేజిలో చేరిన నారాయణరావు ఎవరితోనూ, చనువుగా మాట్లాడేవాడుకాదు. ఆడపిల్లలంటే భయంతోపాటు సిగ్గుపడేవాడు.తన క్లాస్‌మేట్స్ సహాయంతో టక్‌చేయటం, షూస్ వేసుకోవటం కలిసితిరగడం, ఆటలు ఆడటం, ఎన్.సి.సిలో చేరటం ఫోటోలు తీసుకుని ఆల్బమ్‌లో దాచుకోవటం, అమ్మాయిల తలలోని పువ్వులు.తీయటంచేస్తాడు. ఆకాలేజిలో జరిగిన సాంస్కృతిక వారోత్సవ్వవాల్లో సాహిత్యవేత్తల ప్రసంగాలు విని ఉత్తేజం పొందితెలుగు సాహిత్యంపై అభిమానంపొందటంతో చదివించి నాటకాల్లో వృద్ధునిగా నటించడం, పాటలు పాడుతాడు.

నారాయణరావు ఇంటిర్మీడియేట్‌పూర్తనాక డిగ్రిలో చెరొక ఆ ఆకాలిజిలో సూడ్టెంట్ యూనియన్ ఎన్నికల్లో కల్చరర్ సెక్రటరీగా పోటిచేసి గెలుస్తాడు ఒకసారి నారాయణరావు తన చిన్నాన్నగార కింద నిలబడిగా ఆ ఇంటిలోనున్న సత్యవతి లోపలికి పిలిచి టవల్ ఇచ్చి దువ్వెన

తో తలదువ్వడానికి దగ్గరవ్వడంతో వారిద్దరూ ఏకమవుతారు. తర్వాత ఆమె ఒక వేశ్య అని తెల్సుకుని బాధపడ్తాడు. నారాయణరావు కాలేజిలో గురజాడ వర్ధంతి అమ్మాయిలచేతగ్రూప్ సాంగ్‌గా, పుత్తడి బొమ్మపూర్ణమ్మ గేయాన్ని పాటిస్తాడు. అభినేత్రి చేత నృత్య ప్రదర్శన చేయించి తాను కన్యాశుల్కంలోని గిరీశం మొదటి సీనును నటిస్తాడు. నృత్యన్ని మెచ్చుకుంటూ అభినేత్రి ఆకర్షితుడై పెళ్లిచేసుకుంటానని మాటిచ్చి శారీరకంగా దగ్గరౌవుతాడు. అభినేత్రి వేశ్య కులంలో పుట్టినమ్మాయని తెలుసుకుని, తండ్రి ఒత్తిడితో మేనమామ కూతుర్ని వివాహమాడగా కొడుకు మరళి పుడతాడు. యూనివర్సిటిలో యం.యస్.సికోర్సులో చేరగా స్కాలర్ ఇందిరతో పరిచయం ఏర్పడి, సినిమాలకు షికారులకు తిరుగుతూ లాడ్జిల్లో అనేక రాత్రులుగడుపుతాడు. చదువుపూర్తయినాక ఒక కంపెనీలో పెయింట్ కెమిస్టు ఉద్యోగిగా, చేరి యజమానికి నమ్మకస్తుడౌతాడు.యజమాని మనమరాలు షీలాతో చవువు ఏర్పడి శారీరకంగా కలుస్తాడు. కొంతకాలనికి ఆకంపెనీలో ఉద్యోగాన్ని వదిలిసే తనభార్య పేరుమీద సొంతంగా ఎరువుల కంపెనీ స్థాపించగా ఆనతికాలంలోనే అదిమంచి గుర్తింపురావడంతో ఏజెన్సీషాపులనుతెరుస్తాడు. ఒక ఏజెన్సీషాపు ఓపెనింగ్‌కు గెస్ట్‌గా వెళ్ళిన నారాయణరావుప్రత్యేకంగా ఒక గెస్ట్‌హౌస్‌లో రాజ్యం, సంపంగి,కనకంబరంఅనే వేశ్యస్త్రీలతో సమాగమం ఏర్పాట్లు చేస్తారు. ఆ ఆడవారిని చూసి ఆడదిఎంతోచౌక అనే చులకన భావాన్ని ఏర్పరచుకుంటాడు. అప్పటినుండి విచ్చలవిడిగా స్త్రీలతో శారీరకసంబంధాలు కొనసాగిస్తాడు. తన గెస్ట్‌హౌస్ వాచ్‌మెన్ కూతురు లతను బలాత్కారం చేయబోగా ఆమె ధైర్యంతో ఎదుర్కోవడంతో కొనవడానికి అందనిది ఆడది అనే నిజాన్ని తెలుసుకుంటాడు.

నారాయణరావుకు ఒక ఫంక్షన్‌లో నాట్యగత్తె కిన్నెరతో చెలిమికలగడంతో బాగా దగ్గరై తన ఉంపుడుగత్తెగా, చేసుకుని అనేక విహార ప్రదేశాలకు తరిగొస్తారు. చివరకు తన వెంట కిన్నెరను తీసుకుని తిరుపతికి వెళ్లారు.అక్కడికి అతనిభార్య, ఆమె తల్లిదండ్రులతో వస్తుంది. తన భర్త వేరొక స్త్రీతో కలిసి ఉండటంచూసి, తట్టుకోలేక ఉత్తరం రాసిఆత్మహత్య చేసుకోవడంతో తన భార్య మరణానికి తనే కారణమని తెల్సుకుని తనలాగే తనకొడుకు చెడుమార్గాలలో పయనిస్తున్నాడని తెల్సుకుని తన వ్యసనాలను తన అక్రమమైన సంబంధాలను ఒక్కొక్కటిని వివరిస్తాడు. తండ్రి తాగుబోతు, తిరుగుబోతూ అయిననూ కొడుకు నీతిమంతుడు కావాలని బాధ్యతగల తండ్రిగా కోరుకుంటున్నానని  నారాయణరావు తన కొడుకును మందలిస్తాడు.

నారాయణరావు  పల్లెటూరివ్యక్తిగా,భూస్వామికొడుగ్గా,పిరికివాడిగా,చదువువిలువ తెలిసినవ్యక్తిగా,కన్పిస్తున్నా ఎందరో స్త్రీలతో అక్రమసంబందాలుకల్గి వేశ్యలసాంగత్యాన్నికాంక్షించే

తిరుగుబోతుగా,తాగుబోతుగా,స్త్రీలంటే చులకన భావంఉన్న పురుషునిగా,భార్యఉన్ననూ వుంపడుగత్తెతో విహారయాత్రలుచేసే మగాడిగా,భార్య మరణానికి కారణమైన భర్తగా, వ్యసనపరునిగా,ప్రతినాయకుడి లక్షణాలున్నవ్యక్తిగా నారాయణరావు పాత్ర కన్పిస్తున్నప్పటి తన కొడుకు బాగుకోసం తన నీచపు కథను చెప్పిన కథనుచెప్పిన తనలాగ తనకొడుకు చెడిపోకూడదని కోరుకునే బాధ్యతగల తండ్రిగా ఈపాత్రచిత్రణ జరిగింది.

**మురళీ: –**

మురళీ తండ్రి నారాయణరావు,తల్లి లక్ష్మీ. తాత రాఘవయ్య.నారాయణరావు లక్ష్మీలకు ఒక్కగానొక్కకొడుకు మురళీ వయసు 22సంవత్సరాలు.యుక్తవయస్కుడుకావడంతో నీరజఅనే అమ్మాయిని ప్రేమించిపెళ్లిచేసుకుంటాననే మాటఇవ్వడంతో చెట్టపట్టాలూ వేసుకుని తిరుగుతాడు. మురళీ కొంతకాలానికి మరోఅమ్మాయితో సంబంధం పెట్టుకుని పెళ్ళికి సిద్దమవుతాడు.ఆ విషయం తెలుసుకున్న ఆ ఆమ్మాయి మురళీతండ్రి దగ్గరికి వచ్చి మురళీ మోసాన్ని చెప్తుంది. అప్పుడు కొడుకును పిలిచి తన అసహ్యమైన తిరుగుబోతుకథను తనభార్యమరణానికికారణం తానేనని తండ్రిగా చెప్పాల్సిన బాధ్యత తనకుందని, తన అనుభవాన్ని గుణపాఠంగా తీసుకుంటావో,"నేను నీకొడుకని నీలో ప్రవహించేదినీరక్తమేనని స్వైరవిహారం చేస్తావో నువ్వే నిర్ణయించుకో,తన జీవితం తన కొడుక్కి గుణపాఠంకాకపోయినా మీఅమ్మత్యాగం, ఆత్మార్పణం నీకు తప్పకుండా గుణపాఠలవుతాయని తననమ్మకం"అని మురళి అనుకుంటాడు.

మురళీ యుక్తవయస్సుకుర్రాడిగా,ప్రేమికుడిగా,వ్యసనపరుడైన తండ్రికితగ్గకొడుగ్గా, అమ్మాయిలవెంట తిరగాలనుకునే తిరుగుబోతుయువకునిగా,అమ్మాయిల్ని చిన్నచూపుచూసే స్వార్థపరుడైన ప్రియుడిగా మురళి పాత్ర ఉంది.

**వెంకటపతిరాజు: –**

వెంకటపతిరాజు తెల్లకోర తలపాగా, వెండిలా మెరుస్తున్నబుగ్గ మీసాలు,కోటేరులాంటి ముక్కు.ఖద్దరు పంచె, మోకాళ్ళదాకా ఖద్దరు లాల్చీ, ప్రమీద కండువా, చూడగానే ఎవరైనా సరే గౌరవించాల్సిందే. అతనికి బి.ఏ చదివిన కొడుకు నిరుద్యోగిగా, ఉంటాడు. తమ ప్రాంతంలో నారాయణరావు స్థాపించిన కంపెనీలోని ఎరువులకు మంచిగిరాకీ లభించడంతో, దాని ఏజెన్సిషాపు కోసం ప్రయత్నం చేయదల్చి, రైలులో వెళ్తున్న నారాయణరావు వివరాలు తెల్సుకుని, అతనిదగ్గరికి వచ్చి తనను తానుపరియచం చేసుకుని ఓ చక్కరకేళి అరటిపండుగెల, పనసపండును,స్టెయిన్‌లెస్ స్టీల్ టిఫిన్‌క్యారియర్ అందిస్తాడు. తిరిగి వెళ్ళేటప్పుడు అలానేచేస్తాడు. తన కొడుక్కి ఏజెన్సిషాపు ఇప్పించమని వెంకటపతిరాజుకోరగా ఆకుర్రాడి అడ్రస్ తీసుకున్న

నారాయణరావు వారంరోజుల్లో ఏజెన్సీఇస్తున్నట్లు ఆర్డర్ పంపగా మరోవారంరోజుల్లో షాపు ఓపెన్‌కు రమ్మని వెంకటపతిరాజు ఆహ్వానించడంతో పెద్దయాన, మాటకొట్టేయడం, బావుడందని నారాయణరావు వస్తాడు. షాపుఓపెన్ చేసిన తర్వాత రాత్రికి అతిథ్యం స్వీకరించాలని,నారాయణరావును పట్టబడడంతో ఉండిపోతాడు. వెంకటపతిరాజు రాత్రికి తన సొంతగెస్టుహౌస్‌కు నారాయణరావు తీసుకెళ్ళి, హడావిడి చేసిస్నానం చేయించి ధర్మవరం పట్టులుంగీలు కట్టించి,స్కాచ్‌పార్టీనీఇప్పించి,చివరకు ముగ్గురు వేశ్యలపొందువిందును ఏర్పాటు చేస్తాడు. ఆముగ్గురు ఆడవాళ్ళను నారాయణరావు మీదకి ఉసుగొల్పి బయటకు వెళ్ళితనవెంట ఉండే కుర్రకారుకు మందుపార్టీని వెంకటపతిరాజు ఇస్తాడు.

వెంకటపతిరాజు ఆహార్యంలో పెద్దమనిషిగా,మాటకారిగా,కోడుకుకు ఏజెన్సీషాపు వచ్చేట్టు చేసిన తండ్రిగా కన్పిస్తున్నప్పటికీ తాగుబోతుగా,మాటలతోమనుషులను తమవైపుకు తిప్పుకునేవ్యక్తిగా,తార్చుడుగాడిగా, పెద్దవారికి వేశ్యలసాంగత్యం చేయించేవ్యక్తిగా,యువకులును తాగుబోతులుగా తయారుచేసేవ్యక్తిగా,వ్యసనాలను అంటగట్టించి తన స్వార్థానికి వాడుకునే స్వార్థపరునిగా,వెంకటపతిరాజుపాత్ర చిత్రణ ఉంది.

శివగంగ నవలలో శ్రీరాములు,దొరయ్య,భూషణం.

**శ్రీరాములు:-**

శ్రీరాములు తల్లి నాగమ్మ, తమ్ముడు దొరయ్య. కూతురు గంగ. కొడుకుచిన్న. మరదలు వర్ధనమ్మ. బావమరది భూషణం.

శ్రీరాములు ఊరికి గ్రామపెద్ద మోతుబరిగా ఉంటాడు. శ్రీరాములు ఆఊరిలో నడుచుకుంటూ వెళుతుంటే అరుగులమీద కూర్చున్న చిన్నపెద్దకూడా గౌరవంగాలేచి నిలబడతారు. ఆడవారు తలుపుచాటుకు తప్పుకుంటారు. పనిచేసుకుని బ్రతికేకూలిజనం పక్కకు వత్తుగిలిఆగడం,ఆ గ్రామంలోని జనానికి ఆయనపట్లగల గౌరవంగా భావిస్తారు. శ్రీరాములు చేతిలోఎప్పుడూ కర్రనుచంకలోపెట్టుకుని జేబులోఉన్నఅగ్గిపెట్టెతీసి చుట్టనుముట్టించుకుంటాడు. ఆ ఊరిలోని భార్యాభర్తలగొడవలు,కుటుంబతగాదాలు,ఊళ్ళోగొడవలకు తీర్పులను తీరుస్తూ వ్యవసాయాన్ని వృద్ధిచేసుకుంటాడు శ్రీరాములు. తన ఇంటికివచ్చిన బావమరదిని రాజకీయాలు ఎలాఉన్నాయని అడుగుతాడు. శ్రీరాములు తమ్ముడు తప్పుడుపనులుచేస్తున్నవారించడు సరికదా వాటిని చూసిచూడనట్టు ప్రవర్తిస్తాడు. తమ్ముడు విరిచేసిన పోలిగాడిచేతికి పట్నంపోయి కట్టుకట్టించుకోమని డబ్బులు ఇస్తాడు.

శ్రీరాములు పొలంనుండి వచ్చి గుమ్మంలో చెప్పులువిప్పి చేతిలోని కర్రను మూలనపెట్టి ఏడుస్తూ విచారంగా కూర్చునివున్న కూతురుని చూసి ఏమైందని తమ్ముడ్ని అడగ్గా రాత్రి

గంగ,శివుడు ఒకే గదిలో ఉన్నారని శివుడ్ని మాయంచేసానని,గంగను కొట్టానని,నాకూతురు అయితే నరికేద్దునని చెప్పడంతో తమ్ముడు ముఖాన్ని చూస్తూ నిశ్శబ్ధంగా నిండుకుండలా చిలించకుండా నరికేయాలి. తప్పుచేసినప్పుడు నరకకపోవడమే తప్పుకదా అని తమ్ముడిని చెంపమీద కొట్టి, నీకూతురు నాకూతురు అన్నతేడా నీకుంటే నువ్వు ఈ విషయంలో కలుగజేసుకోకూడదు. నువ్వుచేసినది నేనుఎప్పుడైనా కాదన్నానా? ఈ ఇంటిపరువు ప్రతిష్టతలకంటే నాకూతురే ఎక్కువనుకున్నావా? తప్పుచేసినప్పుడు తగిన శిక్ష విధించనందుకే కొట్టాను నువ్వుచెయ్యనిపని నేనేచేస్తానంటూ చూరులోఉన్న కత్తిని తీసుకుని కూతుర్ని చంపడానికి శ్రీరాములు సిద్ధపడగా తల్లి అడ్డుపడడంతో ఆగిపోతాడు.

శాంతమ్మ తన కొడుకు శివుడు కనిపించటంలేదని ఊరిపెద్దగా శ్రీరాములు దగ్గరకురాగా 'నీకొడుకుని ఎవడైనా కొట్టినా, తిట్టినా, నాముందు తగవుపెడితే వాళ్ళనుపిలిపించి తగువు తీర్చగలను. నీకొడుకుపసిపిల్లాడనుకాదు తప్పిపోయాడనుకోవడానికి కనిపించకపోతే నన్నేం చేయమంటావు. పోలీస్ రిపోర్ట్ ఇచ్చినంతమాత్రాన అర్జంటుగా వెతికి తీసుకొచ్చి ఇచ్చేస్తారా.వయసులో ఉన్న కుర్రాడు సినిమాలకి పోయాడో,షికార్లకే పోయాడో లేకపోతే పేటలోంచి ఏ పిల్లను తీసుకుపోయాడోనని అంటాడు. కొంతకాలానికి శాంతమ్మ పిచ్చిదైపోయి మరలశ్రీరాములుకు ఎదురొచ్చి తనకొడుకు కనిపించడంలేదనగా'పాపం కొడుకు కనపడకపిచ్చిదైపోయిందంటూ బరువుగా నిట్టూర్చి, నడివీధిలో పిచ్చిదానిముందు నిలబడాల్సినందుకు సిగ్గుపడుతూ వేగంగా నడుచుకుంటూ వెళ్ళిపోతాడు.

శ్రీరాములు తన కూతురు గంగను బావమరిదిఇంట్లో ఉంచివేరే వివాహం ఏర్పాట్లు చేయిస్తాడు. అక్కడినుండి తప్పించుకుని శివుడిని చేరాలని గంగ ఆపెళ్లి ఇష్టంఅని ప్రవర్తించి పారిపోవాలనుకుంటుంది. తనదగ్గరికి వచ్చి కూర్చుని చక్కగా మాట్లాడుతున్న కూతురి ప్రవర్తనలో వచ్చిన మార్పును, మనసుకాస్త వూరటగా అనిపించి నువ్వు సుఖంగా ఉండాలనేనమ్మా మా ఆరాటం అని శ్రీరాములు 'కట్నకానుకలు చీరా సారె పెట్టమనలేదునాన్నా, నాకునచ్చినవాడితో నన్ను బతకనిమ్మాన్నాను. ఈచిన్న కోరిక కూడా తీర్చలేవా నాన్నగా....' అంటూ కూతురు ప్రశ్నించి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకోవడంతో బావురుమంటూ,ఏడుస్తూ ఎక్కడున్నా బతికుంటే చాలని తల్లితో శ్రీరాములుఅంటాడు.

శ్రీరాములు ఊరిలో తగాదాలు తీర్చేగ్రామపెద్దగా,యాభై ఎకరాలున్న మోతుబరిగా, భూస్వామిగా,తమ్ముడుచేసేదుర్మార్గాలనుకాపుకాసేఅన్నగా,కూతురుప్రేమించినవ్యక్తిని చంపడానికి సిద్దపడినతండ్రిగా,కూతురుకంటే ఇంటిపరువుప్రతిష్ఠలు ఎక్కువని భావించి కూతురిని చంపడానికి సిద్దపడిన యజమానిగా,పొగతాగేఅలవాటుఉన్న వ్యక్తిగా,కొడుకు కనిపించలేదని వచ్చిన తల్లిని

అగౌరవంగా మాట్లాడినపెద్దగా,కూతురుపై ప్రేమనుకాకుండా ద్వేషాన్ని చూపించినతండ్రిగా, ఎంతటిదుర్మార్గానైనా కోపాన్ని,ముఖంలో కనిపించకుండా నిండుకుండలా చలించని మేకవన్నె పులిలా ఉండే వ్యక్తిగా,పైకి గౌరవస్తునిగా,లోపలదుర్మార్గునిగా, ప్రతినాయకునిగా శ్రీరాములు పాత్ర ఉంది.

**దొరయ్య:–**

దొరయ్య భార్య వర్ధనమ్మ.తల్లి నాగమ్మ.అన్న శ్రీరాములు.దొరయ్య నాగమ్మకు రెండవ కొడుకు,చివరివాడు.దొరయ్య పుట్టినప్పుడు దబ్బపండులాంటి బిడ్డను కన్నాని మురిసిపోయానని వయసుపెరిగాక పశువైపోయాడని లక్ష్మీదేవిలాంటిపెళ్ళాం ఇంట్లో ఉండగా తెల్లారేదాక వుంచుకున్న దానితో పడుకుని గుర్రమెక్కి ఊరేగే నీలాంటి జులాయివాడికి తప్పొప్పులు ఎంచే హక్కు లేదని తల్లితిడుతుంది.దొరయ్య వాడసలే దుర్మార్గుడని,కూలీనలను, పాలేరులను చెవల్లంజాకొడకా... ఒరేయ్...కాలోచెయ్యో విరిచేసి గుర్రంచేత తొక్కించేస్తానాకొడకా.... అని తిడుతుంటాడు.దొరయ్య ఎద్దుకు చుట్టబెణికిందని తోముతుంటే అది గిలగిలలాడిపోతుంది. తన పొలంలోని జామతోటలో కాయల్నికోస్తున్న పోలిగాడిని పట్టుకుని చేయివిరిచేస్తాడు. ఎక్కడకు వెళ్ళాలన్న గుర్రంమీద వెళ్తుంటాడు. గుర్రంచేత ఆడపిల్లలువేసిన ముగ్గుల్ని తొక్కిస్తూపోతాడు. భార్యను ప్రేమగాచూడకుండా ఆదేశాలిస్తాడు. తన అన్నకు ఎదురుసమాధానం చెప్పినసింహాద్రికి ‘తస్సాదియ్యా...నువ్వు తీర్పు చెప్పేస్తున్నావు ఊరికి పెద్దమా అన్నయ్యా...నువ్వా అని చేతిలోని కర్రను విసిరేస్తాడు. అన్నదగ్గరకు వచ్చిన తగులోని తీర్పుకు ఇద్దరంఉండాలంటాడు. పెద్దవారు చెబుతారుతప్పా చెయ్యరనేది దొరయ్యసిద్ధాంతం.

దొరయ్య వూళ్ళో ఇంటిలోఉన్నప్పుడు పట్టపగలుమందు తాగనని పొరుగూరిలో రాత్రివేళ ఉంపుడుగత్తె పారిజాతం పక్కన ఉన్నప్పుడే తాగుతానని చెట్టంతమనిషిని పట్టుకుని నల్లపూస అని ముద్దొస్తే మంచానికి సరిపోయే మనిషిని బుజ్జిబాబువి అని మాటలతో తనను కట్టిపడేస్తుందని పారిజాతాన్ని పొగుడుతాడు. దొరయ్యవల్లే తనకు కడుపువచ్చిందని చెప్పినపారిజాతంతో తనకు పెళ్ళయి పదిహేనేళ్ళయిందని, నీతోపరిచయం పదేళ్ళని, అంతకుముందు ఐదేళ్ళు పెళ్లాంతో నిక్కార్సుగా కాపురంచేసిన అక్కడరానికడుపు ఈపదేళ్ళలో ఇక్కడరానికడుపు ఈవేళనీకు వచ్చిందంటే నేనుపెద్ద మగోడికింద సర్టిపికేట్ ఇచ్చావని మురిసిపోనని, నీవు సానివికాబట్టి అనుమానిస్తున్నాను. పిల్లలు కావాలంటే ఇంట్లో ఫ్యామిలీస్ లేవు...ఏ అడ్డూ బాధరబంధీలు లేకుండా ఉంటావని నిన్ను ఉంచుకున్నానని నీతోపనిలే.వ్యభిచారం మానేసి ఎవరైనా దొరికితే సంసారం చేసుకోమని సలహాను ఇచ్చి ఆతాగిన మత్తులో ఇంటికి వెళ్ళగా సింగారించుకుని ఉ

న్న భార్యను చూసి ఈ సానివేషాలేమిటని చెంపమీద కొట్టి చెయ్యిపట్టుకుని పడకగదిలోకి లాక్కెళ్ళి జాకెట్‌ను చింపి పుట్టింటికి వెళ్ళిపోఅని దొరయ్య అరుస్తాడు.

దొరయ్య తన అన్న కూతురు గంగ. టైలర్ శివుడితో ఏకాంతగాఇంటిలో ఉండడం చూసి గంగను చెంపమీదకొట్టి అరవకుండా శివుడినోటిలో బట్టలను కుక్కి,చెయ్యికాలు విరిచి, గుర్రంమీద వేసుకుని మైలుదూరంలో ఉన్న కాలువగట్టుకు వెళ్లి నీళ్లలోకి విసరివేస్తాడు. తెల్లారకా ఇంటికి వచ్చిన అన్నతో టైలర్‌గాడిని నామరూపాల్లేకుండా చేసానుకానీ, నీకూతురని ఆగానని అంటాడు. దొరయ్య తన ఆలోచనతో గంగను ఆమె మేనమామ ఇంటికి పంపించి మంచి సంబంధంచూసి పెళ్ళిజరిపించేబాధ్యత మీదేనని భూషణాన్ని కోరతాడు.

శాంతమ్మతన కొడుకు కనిపించకపోవడంతో పిచ్చిదై రోడ్డున గుర్రంమీద వెళుతున్న దొరయ్యను ఆపి'బాబు ఎక్కడ నాకొడుకు' అని వెంటపడగా ఆమెను తన మకాంలోకి తీసుకువెళ్లి తన కేరేజిలోని అన్నంలో ఎలుకలమందు కలిపి తనపాలేరుచేత ఆమెకుపెట్టించి, చంపించి మురికికాలువలోకి పడేస్తాడు. శాంతమ్మకు తలకొరివిపెట్టడానికి ఆమె కొడుకువచ్చాడని తెలుసుకున్న దొరయ్య అతని ఆచూకి చెప్పమని శివుడి స్నేహితులను తిట్టికొడతాడు. గంగ చేతిమీద శివుడిపేరును పచ్చబొట్టుపొడిపించుకుందని ఆపేరును కత్తితో చీరేస్తాడు.

గంగ పెళ్ళిఇంటినుండి పారిపోవాలనుకుని ఆపెళ్ళి తనకు ఇష్టమేనన్నట్టు నమ్మించాలను తండ్రితో చక్కగా మాట్లాడినతరువాత బాబాయి దొరయ్యకు మంచినీళ్ళు, కాఫీ ఇస్తూ, నువ్వు తెచ్చిన చీరాలు అన్నీ బాగున్నాయ్‌బాబాయ్ జరిగింది మనసులో ఉంచుకోకుబాబాయ్ నేను ఎక్కడ ఉన్నా నువ్వునన్ను చూడ్డానికి వస్తూండాలి అనడంతో దొరయ్య కళ్ళు చెమ్మగిల్లి నిజమో అబద్దమో నమ్మలేని స్థితిలోఉంటాడు. తనంటే గంగకు కోపమని, అసహ్యమని తెలుసు.'పిచ్చిపిల్లా నీ మీద నాకు ఎప్పుడూ కోపంలేదమ్మా నువ్వు సుఖంగా బ్రతకాలని మా తాపత్రయం తల్లీ' అంటాడు.చివరకు గంగ,శివుడుపడవవేసుకుని గోదావరిలోపారిపోతుండా తన మనుషులచేత పడవలద్వారా చుట్టుముట్టించి వాడ్ని గోదాట్లోకి తోసేసి అమ్మాయిని తీసుకురండని దొరయ్య ఆదేశించగా వారిద్దరూ నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంటారు.గంగ,శివుడు ఇద్దరూ తనవల్లే చనిపోయారని దొరయ్య తలవంచుకుంటాడు.

దొరయ్య భూస్వామిగా,మోతుబరిగా,అన్నచాటుతమ్ముడిగా,తిరుగుబోతుగా, వేశ్యలపొందుకోరే మగాడిగా,తనను నమ్మిన సానినిసైతం అనుమానించేవ్యక్తిగా,కూలీలను పాలేరులను,పనివారిని భూతులుతిట్టే యజమానిగా,దొంగతనం చేసేరనే నెపంతో పాలేరుచేతిని విరిచేసినవ్యక్తిగా,భార్యను ప్రేమగా చూసుకోకుండా నిర్ధాక్షణ్యంగా తిట్టికొట్టే భర్తగా,అన్న కూతురి

ప్రేమను అంగీకరించనివ్యక్తిగా,ప్రియుడిపేరును చేతిమీద పచ్చబొట్టువేయించుకున్నదని ఆ చేతినికత్తితో చీరేసినబాబాయ్‌గా,శివుడ్ని,శాంతమ్మలను సైతం చంపినదుర్మార్గుడిగా,పెద్దవారు చెబుతారు తప్పా పాటించరని నమ్మేవ్యక్తిగా అహంకారిగా,పూర్తిప్రతినాయకునిపాత్రగా దొరయ్య పాత్రచిత్రణవుంది.

**భూషణం: –**

భూషణం భార్య ధనమ్మ. భూషణం పాలెంపంచాయితీ సమితీ అధ్యక్షుడు అతనికి రక్షణగా తుపాకీతో బండోడు, భల్లెంతో దుక్కోడు ఉంటారు. ఈనాటిరాజకీయాలు ప్రాణాలతో చలగాటంగా ఉన్నాయని, పొడవటం, నరకడం, చంపడం, తుపాకులు, బాంబులతో నిత్యకార్యక్రమాలయి పోయాయిన బావతో అంటాడు. భూషణంకు ఉన్న ఒకేఒకఅక్కను శ్రీరాములకిచ్చి పెళ్ళిచేస్తాడు. ఆమె నాలుగెళ్ళక్రితం చనిపోవడంతో అక్కకు పుట్టినకూతురుగంగ కొడుకుచిన్నా అంటే భూషణానికి ఎంతోగారాభం. ప్రతిచిన్నపండక్కి, పెద్దపండగకు కూడా తల్లిలేని పిల్లలనే జాలితో మేనకోడలు మేనల్లుడుపట్లగల ప్రేమతో వాళ్ళఇంటికి తీసుకువెళు తుంటాడు. అలా ప్రతిపండగకి పిల్లలిద్దర్ని తన ఊరుతీసుకువెళ్ళడానికి కారణం తన అక్కపోయిననాటినుండి తన ఇంటికివచ్చి గంగమసులుతూ ఉంటే తనఅక్కే తన ఇంటిలో మసులుతున్న తృప్తి తనకుంటుందంటాడు భూషణం. మేనమామరావడం వీలుకాకపోతే గంగఒక్కతే నరెడ్లసవారిబండిలో మేనమామగారిఇంటికి వస్తుంటుంది. గంగొక్కర్తేరావడం చూసి ఏమ్మా చిన్నాను తీసుకురాలేదని భూషణం అడగ్గా వాడ్ని బామ్మ తనకుతోడుకావాలని ఉంచేసుకుంది మామయ్య అనడంతో పట్టుమని పదేళ్ళనినిండని కుర్రకుంక అరవైఏళ్ల ముసలావిడకు తోడేమిటమ్మా అని నువ్వుతూ అంటూ తనఅక్క పోయినతరువాత బావగారు బ్రతుకుతుంది వాళ్ళిద్దర్నీ చూసుకునేనని అంటాడు. భూషణం అతనిభార్యకూడా గంగా, చిన్నాలను అల్లారుముద్దుగానే చూస్తుంది.

శివుడ్ని ప్రేమించిందని గంగను మేనమామ ఇంటిలో ఉంచి పెళ్ళిసంబంధాలు చూడటం పెళ్ళిచేసే బాధ్యతకూడా భూషణంమీదనే పడడంతో హౌస్‌సర్జన్ అయ్యే పెళ్ళికొడుకుతో వివాహం నిశ్చయం చేస్తాడు. గంగ ఎందుకు పెద్దగా చదువుకోలేదని అడిగిన పెళ్ళికొడుకుతరుపు బంధువలకు మాబావగారింటిలో పెద్దఘోషా అండి, ఆడవాళ్ళుపొరుగూరువెళితే ఇప్పటికి బండికి వెనుకాముందు తెరలుకట్టుకుని వెళతారని ఆఊరిబడిలో అయిదోతరగతివరకే ఉందని అంతవరకే చదువుకున్నాని గంగచదువును సమర్థించుకుంటూ కట్నకానుకలగురించి మీరు ఆలోచించనక్కర్లేదని అబ్బాయి చదువుకు మీహోదాకు తగ్గట్టుగా అన్నీజరిపిస్తాము. అబ్బాయి

అమ్మాయినికూడా విదేశాలకు తీసుకువెళితే ఆఖర్చుంతాకూడా మేమే భరిస్తామని భూషణం హామీ ఇవ్వడంతో పెళ్లిసంబంధం ఖాయంఅవుతుంది.

భూషణం ఇల్లుపెళ్ళిపనులతో కళకళలాడుతుండగా గంగపారిపోయి గుడిలోఉన్న శివుడ్ని కలవడంచూసిన భూషణం తనమనుషులచేత శివుడ్ని లంకపొలాల్లో బంధించి గంగను ఇంటికి తీసుకువచ్చి పెళ్ళికూతురిని చేసాక అమ్మాయికితెలియక బయటకువెళితే చూసుకోనక్కరలేదా నువ్వు పెళ్లికూతుర్ని చేసాక గడపదాటి బయటకువెళ్ళకూడాదని అమ్మాయికి చెప్పడంమరచిపోయావాని భార్యకు అర్థమయ్యేలా చెబుతాడు. పెళ్ళిఇంటినుండి గంగతప్పించుకుని శివుడ్ని కలుసుకుని పడవలోపారిపోతుండగా, భూషణంకూడా దగ్గరుండి తన మనుషులచేత వెంబడించిన వారిద్దరూ నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంటారు.

భూషణం భర్తగా, అక్కంటేప్రేమఉన్న తమ్ముడిగా, బావఅంటే గౌరవంఉన్న బావమరదిగా,మేనల్లుడు,మేనకోడలంటే ఆప్యాయతకలిగిన మేనమామగా, మేనకోడలి గంగపెళ్ళిని చేసే బాధ్యతను భుజానకెత్తుకున్నమేనమామగా, గంగప్రేమించిన శివుడ్ని పట్టుకుని బంధించి తన మనుషుల ఆధీనంలో దాచివుంచిన యజమానిగా, సమయానుకూలంగా మాటలతో మాయచేసే మాటకారిగా, పాలెంపంచాయితీ అధ్యక్ష్యునిగా రక్షణలోఉండే రాజకీయనాయకునిగా భూషణం పాత్రచిత్రణవుంది.

సమాగమం నవలలో ఆదినారాయణ.

**ఆదినారాయణ:–**

ఆదినారాయణ భార్య వర్ధనమ్మ. కూతురుదుర్గ. అత్తమామలు వేణుగోపాలరాయుడు వరలక్ష్మీ,బావమరిదిదంపతులు సీతారామయ్య సీతాదేవి.మేనల్లుడు వేణుగోపాల్.ఆదినారాయణ పట్టుదలమనిషి పైగా కోపిష్టి మొండివాడు దురుసుగా వ్యవహరిస్తాడు. కాని మామగారి ముందు అణకువగానే ఉంటాడు.ఆదినారాయణ వ్యవసాయంతోపాటుచిన్నచిన్నవ్యాపారాలు చేస్తుంటాడు. కూతురిపెళ్ళి విషయమై తొందరపెడుతున్న భార్యతో 'దుర్గ నీ ఒక్కదానికే కూతురైనట్టు నాకు కానట్టు మాట్లాడతావేంటి?వేణుపరాయిపిల్లాడా?సొంతమేనల్లుడుకదా,చిన్నప్పటినుండి దుర్గని వాడికే ఇచ్చి చేద్దామనుకున్నాం,మంచిరోజు చూసుకుని మాట్లాడదాంలే'అంటాడు.అన్నట్లుగానే ఆదినారాయణ భార్యను వెంటపెట్టుకుని మామగారి ఇంటికివెళ్లి ఈ వేసవి కాలంలో వేణుదుర్గల పెళ్లిజరిగితే బాగుండుననగా మామగారు తన మనమడిని కనుక్కుని చెపుతానంటాడు.

ఆదినారాయణ తన కూతుర్ని కాదని వేణు శ్రావణిల నిశ్చితార్థం పెట్టుకున్నారని తెల్సి అవమానంగా భావించి తనకేమి తక్కువని నాపిల్లనుకాదని, చిన్నప్పటి నుండి అనుకుంటున్న

సంబందంకాదని ఢిల్లీ సంబంధానికి ఎగబడతారా?అని అత్తగారింటిమీద ఉక్రోషంగా వుంటాడు. ఇది ఇంట్లో ఎవరికి పుట్టిన బుద్ధి అయ్యుంటుందని ఆలోచిస్తూ మామగారికా? బావమరిదికా? అని మదనపడుతుంటాడు. నిశ్చితార్థానికి ఢిల్లీకి రమ్మని ఆహ్మానించడానికొచ్చిన బావమరిదితో 'మేము ఎవ్వరం రాము అని ముఖానే కోపంగా అంటాడు ఆదినారాయణ. తర్వాత శ్రావణి వేశ్యకూతురని తెల్సుకుని తనకూతురినిచ్చి పెళ్ళిచెయ్యాలనే ఆలోచనతో మామగారితో తేల్సుకోవాలని గుమ్మందాకా వచ్చిన ఆదినారాయణ అతనిభార్య కూడా శ్రావణి గతచరిత్ర తెల్సుకుని శ్రావణి మాటలకు కరిగిపోయి జాలిపడి మౌనం దాల్చుతాడు.

ఆదినారాయణ కూతురుపెళ్ళి చేయానలుకుని తొందరపడే తండ్రిగా,భార్యపై కోపంగా అరిచేభర్తగా,కోపిష్టిగా,పౌరుషంగా మాట్లాడేవ్యక్తిగా తనకూతుర్ని పెళ్ళిచేసుకోలేదని మామ ఇంటిపైకోపాన్నిపెంచుకున్నఅల్లుడిగా,ఇంటికివచ్చి నిశ్చితార్థానికి ఆహ్వానించిన బావమరిదితో దురుసుగామాట్లాడినబావగా,స్వార్థపరునిగా,ఆదినారాయణ పాత్ర కనిపిస్తుంది.

## 4.4. అభ్యుదయ ఆదర్శోన్ముఖ పాత్రలు:-

అభ్యుదయ భావాలు కల్గివుండి,మంచి నడవడిక గుణాలతో ఆదర్శంగా నిలిచే పాత్రలు అభ్యుదయ ఆదర్శోన్ముఖపాత్రలు. సాధారణంగా ఈ రకం పాత్రలన్నీ కూడా నవలల్లో ప్రధాన నాయకుడు,నాయిక పాత్రలుగా వుంటాయి. కుటుంబక్షేమంకోసం,దేశంకోసం,ధర్మకోసం,నీతి నిజాయితీలకోసం,ఇచ్చిన మాటకోసం,పాటుపడే పాత్రలు ఆదర్శపాత్రలుగా అంటాం. కుటుంబంలో ఒక మనిషి ఉద్యోగం చేస్తూ ఆర్థికంగా,మానసికంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటుంటే పాత్రలు ఆదర్శపాత్రలు. తాము ఎన్ని కష్టాలు ఎదుర్కొన్న ఇతరులకు ఇబ్బంది పెట్టరాదని,ఎన్ని కష్టాల వచ్చిన ధైర్యంగా ఎదర్కొంటారు. ఈ రకం పాత్రలు రచయిత ఆదర్శాలకు ప్రతిబింబంగా నిలుస్తాయి. సమాజాన్ని ధిక్కరించడానికో,ఎదిరించడానికో,మార్పును కోరడం కోసమో ఈ రకం పాత్రల సృష్టి జరుగుతుంది.

సి.యస్.రావుగారి నవలల్లో అభ్యుదయఆదర్శోన్ముఖ పాత్రలు 27 వున్నాయి. అవి

కాంచనకుటీరం నవలలో రాఘవయ్య,క్రాంతిబాబు,భారతి,

హంసమంజీరాలు నవలలో మాధవరాయలు,కృష్ణరాయలు.

రాతిపువ్వు నవలలో మంజుల,మోహన్‌రావు.

అమ్మకావాలి నవలలో వాసు,పద్మావతి.

కమలమ్మకమతం నవలలో రాముడు,రత్నం,పుత్రమ్మ,సీతాలు.

రవళి నవలలో రవళి,ప్రసాద్.

ప్రేమమజిలీలు నవలలో అభినేత్రి,ఇందిర,షీలా,లత,నీరజ.

శివగంగ నవలలో శివుడు,గంగ,రత్తి.

సమాగమం నవలలో వేణుగోపాలరాయడు,భీమశంకరం,వేణుగోపాల్,శ్రావణి.

కాంచనకుటీరం నవలలో రాఘవయ్య,క్రాంతిబాబు,భారతి,

**రాఘవయ్య:–**

రాఘవయ్య ఒక అనాథ.కాంచనకుటీరం దివాణానికి దివాన్‌గా ఉంటాడు. రాఘవయ్య "తెల్లటిగ్లాస్కోమల్లుపంచె దానిమీద నల్లటి జోథ్‌పూర్ కోటు, నెత్తినతలపాగా కళ్ళకు గోల్డుఫ్రేం కళ్ళజోడు, నెరిసిన ఒత్తయినమీసాలు, మీసాలమాటున తొణికిసలాడే చిరునవ్వు. చూసిన ప్రతివ్యక్తికీ రాఘవయ్య ఆ కాంచనకుటీరం దివాణంలో అతిముఖ్యమైన వ్యక్తిఅనే భావం కలుగుతుంది.రాఘవయ్యతల్లి ఒకదాసీ, ఆమెద్వారా జమిందార్ రాజామహేంద్రవర్మకు పుడతాడు. పుట్టినవెంటనే తల్లిచనిపోవడంతో ఆ దివాణంలో అనాథగా పెరుగుతాడు. మహేంద్రవర్మ తన సొంతకొడుక్కు రాజశేఖరంకు తోడుగా రాఘవయ్యకు విద్యనేర్పిస్తాడు. తర్వాత దివాన్‌గా నియమిస్తాడు. రాజశేఖరం తమ్ముడని పిలవకపోయినా తమ్ముడిగానే చూస్తుండడంతో రాఘవయ్యకు స్నేహంమమకారం కట్టపడేసి తానుపెళ్ళిచేసుకుని ఒక ఇంటివాడైతే కాంచనకుటీరానికి ఎక్కడదూరం కావాల్సివస్తుందోనని పెళ్ళిసంగతిమర్చిపోయి ఎంతో నిస్వార్థంగా తానే కాంచనకుటీరం, కాంచనకుటీరమే తానుగా ఆ వంశాన్ని వంశప్రతిష్టనూ కంటికి రెప్పలా కాచుకుంటూ తలనెరసిన వయస్సుదాక బ్రతుకుతాడు.

జమిందార్ రాజశేఖరం కొడుకులు రాజేష్, చైతన్య,కళ్యాణిలు ఏమికావాలన్నా రాఘవయ్యనే అడిగేవారు. తన జమిందార్ భార్యమరణంతో వియోగంలో ఉన్నప్పుడు శ్రావణిని దగ్గరగా అయ్యేట్లు చేస్తాడు. రాజశేఖర్ శ్రావణిలకు పుట్టినబిడ్డఅనాథగా ఆ దివాణంలో పెరుగుతుంటే కళ్యాణి అనిపేరురాఘవయ్య పెడ్తాడు. దివాణంనుండి వెళ్ళిపోయిన చైతన్యను వెతికిపట్టుకుని, రాజశేఖరంవల్ల అన్యాయంకాబడిన శ్రావణిని, కళ్యాణిని తీసుకుఒచ్చి చైతన్యకు అప్పగించి నీలగిరిలోఉంచి, వారికి నెలనెలా డబ్బులు పంపిస్తుంటాడు. ఈవిషయాలు కాంచనకుటీరంలో ఎవరికీ తెలియకుండా చూస్తాడు.

రాఘవయ్య దివాన్‌గా రాజారాజశేఖరం,స్రవంతి,క్రాంతిబాబులదగ్గర మూడుతరాల వారిదగ్గర పనిచేస్తాడు.రాజశేఖరం స్నేహంతోకూడిన అధికారంకాగా,స్రవంతిహోదాతో ఇచ్చే ఆర్డర్స్‌గా,క్రాంతిబాబు అనురాగాలతో,ఆప్యాయతతో ఇచ్చే ఆర్డర్స్‌గావుంటాయి.దివాణంలోని ఖర్చులన్నీ నెలనెలా రాజశేఖరం,స్రవంతిలు చూస్తుండగా క్రాంతిబాబు నేను మిమ్మల్ని చెక్

చెయ్యాలన్న మాటఅంటూ నెలనెలాఖర్చులన్నీ చూడాల్సినపనిలేదు.ఏడాదికొకసారి చివరిపేజిలో సంతకంచేస్తాను అంటాడు.ఆమాటలతో రాఘవయ్యకు ఎంతోతృప్తి,ఆనందంతోపాటు కొండంత నమ్మకం,బరువు మోపినట్లు సంతోషపడ్డాడు.క్రాంతిబాబుకు తన పూర్వీకులగురించి,ముత్తాత, తాత,తండ్రి,బాబాయి,క్రాంతిబాబుపుట్టుక గురించి ఆ దివాణంలోని సంఘటనలు అన్నీ రాఘవయ్య వివరించి చెప్తాడు.రాఘవయ్య తన జమిందార్లగురించి చెడుగా,మాట్లాడినా, మాటతూలినా సహించలేదు.

క్రాంతిబాబు తానుప్రేమించిన భారతిని పెళ్ళిచేసుకోవడానికి వారిపెద్దలతో మాట్లాడడానికి వెళ్ళినప్పుడు భారతతల్లికళ్యాణి,అమ్మమ్మశ్రావణి,బాబాజిచైతన్యలు తన బంధువులని తెలుసుకుంటాడు.రాజశేఖరం వల్లతనకు,తనబిడ్డకు జరిగిన అన్యాయంగురించి శ్రావణి బాధపడ్తూ ఉక్రోషాన్ని వెళ్ళగక్కుతుంది.అప్పుడు రాఘవయ్యవచ్చి 'నీకోణంనుండి నువ్వు మాట్లాడిన మాటలు సబబేకాని నీబిడ్డ సుఖంకోసం,కళ్యాణి కాంచనకుటీరంలో ఉన్నప్పుడు కాశ్మీర్‌లోని నీ యోగక్షేమాలు తాను చూశానని చివరకు శ్రావణి,కళ్యాణి,చైతన్యను ఒకచోటుకు చేర్చానని వివరిస్తాడు.భారతిక్రాంతిబాబులపెళ్ళికి స్రవంతి ఒప్పుకోదని తెల్సుకుని చైతన్యను రాయబారంపంపినా ప్రయోజనం లేకపోవడంతో రాఘవయ్య'కొన్ని సమస్యలు పెద్దవాళ్ళు పరిష్కరించడంకంటే పిన్నలే పరిష్కరించగలరని క్రాంతిబాబుకు చెప్పివెళ్ళిపోతాడు.చివరకు క్రాంతిబాబు భారతిని పెళ్లిచేసుకుని దివాణానికి వచ్చి తనముత్తతద్వారా పుట్టినబిడ్డ రాఘవయ్యగారని,తనకు చిన్నతాత అవుతారని అందరికి చెప్తాడు.ఆ కాంచనకుటీరాన్ని అనాథాశ్రమంగా మార్చివేసి దానికి దివాన్‌రాఘవయ్యను ధర్మకర్తగా నియమిస్తాడు.

రాఘవయ్య అనాథగా,తల్లిలేనికొడుకుగా,కంటిముందు తండ్రిఉన్నప్పటికీ నాన్నా అని పిలువలేని కొడుగ్గా,రాజశేఖరంకు నమ్మినబంటుగా,కాంచనకటీరానికి దివాన్‌గా,ఆ దివాణానికి తన జీవితాన్ని అర్పించినవ్యక్తిగా,కాంచనకుటీరమే తనజీవితంగా భావించిన అధికారిగా, జమిందారివల్ల అన్యాయమైన ఆడువారిని కాపాడి ఆదరించినవ్యక్తిగా,జమిందార్ల మనస్సులను బాగాయెరిగిన దివాన్‌గా,ఆకాంచనకుటీరపు జమిందార్లవంశం,పరువు,ప్రతిష్టలు గౌరవాన్ని అన్నింటిని కాపాడుకుంటూ వచ్చినదివాన్‌గా,ఆదర్శోన్ముఖమైనపాత్రగా రాఘవయ్య పాత్రచిత్రణ జరిగింది.

మహాభారతంలో ధృతరాష్ట్రుడు దగ్గరవున్నవిదురుడిపాత్రనుపోలి రాఘవయ్యపాత్రవుంది. ధృతరాష్ట్రుడిమనస్సుయెరిగి ప్రవర్తించినవ్యక్తిగా, ధర్మాన్నికాపాడినవ్యక్తిలావున్న విదురుడిలానే జమిందార్ల మనస్సుకు నచ్చేట్లుప్రవర్తిస్తూనే ఆజమిందార్లవల్ల అనాథలైనవారిని కాపాడి ధర్మాన్ని రక్షించిన వ్యక్తిలా రాఘవయ్యపాత్ర కన్పిస్తుంది.

**క్రాంతిబాబు: –**

క్రాంతిబాబును అందరూ క్రాంతి అని పిలుస్తారు.క్రాంతిబాబు తల్లి స్రవంతి,తండ్రి రాజేష్,తాత రాజారాజశేఖరం,నాయనమ్మ రాజేశ్వరి,రెండవ నాయనమ్మ శ్రావణి,మేనత్త, కళ్యాణి,బాబాయి చైతన్య,ముత్తాత మహేంద్రవర్మ,చిన్నతాత రాఘవయ్య.స్నేహితుడు రఘు, మరదలు భారతి,తల్లివైపు తాత వెంకటపతిరాజు,అమ్మమ్మ లక్ష్మీ,పెంచిన స్త్రీ ఆయారాజీ.

క్రాంతితన ఐదవఏట నుండి మద్రాసులో కాన్వేంట్‌లో చేరి,ఎం.ఏ వరకు అక్కడే చదవటంవల్ల సాధారణ జనంలో జనంలో బతుకుతాడు. క్రాంతి చిన్నప్పుడు దివాన్‌జీ రాఘవయ్య దగ్గర నేర్పిందని,తాను ఎప్పుడు తల్లిఒడిలో కూర్చున్నట్టు.అక్కునచేర్చుకుని అన్నం తినిపించినట్లు గుర్తులేదంటాడు.తనకు తల్లిప్రేమ అసలుదక్కలేదని ఆవేదనచెందుతాడు.క్రాంతికి ఇరవైఒక్క సంవత్సరాలు వయసురావటం,ఎం.ఏలో ఫస్టుక్లాసులో పాసవుతాడు.అప్పుడు స్రవంతితన జమిందారీ అధికారాల్ని కొత్త జమిందార్‌గా క్రాంతికి అప్పగిస్తుంది.క్రాంతి ఎం.ఏలో స్నేహితుడు రఘుకు విదేశాలలో చదువుకోవడానికి ధనసహాయంచేస్తాడు.మరోక్లాస్‌మేట్ భారతిని ప్రేమించి పెళ్ళాడతానంటాడు.కాని భారతితన బాబాజీ అనుమతిలేకుండా పెళ్ళిచేసుకొనని చెప్పగా, తానువచ్చి పెద్దలతో మాట్లాడి ఒప్పించి వివాహం చేసుకుంటానని మాటిస్తాడు.

క్రాంతిబాబు జమిందార్ హోదాలో వున్నప్పుడు దివాన్‌జీ రాఘవయ్య అకౌంట్ పుస్తకాలు తెచ్చి నెలవారిలెక్కలు చూడాలనగా అంటే నేను మిమ్మల్ని చెక్‌చేయాలన్నమాట నెలవారీ చెకింగ్‌లు అవసరంలేదు.ఏడాదికొకసారి ప్రతిఅకౌంట్ పుస్తకంలో చివరిపేజి తెరవండి సంతకం చేస్తానంటాడు.క్రాంతితర్వాత దివాన్‌జీ దగ్గర తన ముత్తాత,తాత,తండ్రి,తల్లి,బాబాయి,తన పుట్టుక గురించి అన్ని విషయాలు తెల్సుకుంటాడు.తన ముత్తాత జనానికి కన్పించేమంచి ధర్మాత్ముడుకాదని భోగలాలసుడని అతనికి దాసీకి పుట్టినవాడు దివాన్‌జీ రాఘవయ్య అని ఆయాద్వారా తెలుసుకుంటాడు.తన తాతవల్ల శ్రావణికి అన్యాయం జరిగిందని,తాతగారివల్లే పుట్టినప్పటికీ కళ్యాణి అనాథగా దివాణంలో బతికిందని,తన తండ్రి రాజేష్,కళ్యాణికి దగ్గరవుతున్నాడనే ఆలోచనతో కళ్యాణిని మాయంచేయటం,తన తల్లిస్రవంతి బాబాయి చైతన్యను ఇష్టపడిందికాని అనుకోని పరిస్థితుల్లో తనతండ్రి రాజేష్‌తో పెళ్లికావటం,తనతండ్రి స్రవంతి భర్త రాజేష్‌కు దగ్గరవ్వాలని కళ్యాణిలా రూపందాల్చి చేరువై తరకు జన్మనిచ్చిందనేటువంటి ఎన్నో విషయాలు క్రాంతిబాబు తెల్సుకుంటాడు.

క్రాంతితాను ప్రేమించిన భారతి ఇంటికి వెళ్లి వారిపెద్దలను కల్సుకుంటాడు.భారతి కుటుంబసభ్యులందరూ తనవంశీకులవల్ల అన్యాయంకాబడినశ్రావణి,కళ్యాణిలని తెల్సుకుని

సంతోషపడ్తాడు.తనతల్లి ఈపెళ్ళికి ఒప్పుకోలేదని భారతిని వివాహమాడి ఆ వస్త్రాలతోనే ఆ కాంచనకుటీరానికి వెళ్తాడు.క్రాంతిబాబు తాను తెల్సుకున్న కుటుంబీకుల చరిత్రనంతా తల్లికి చెప్తాడు.తన వంశంవల్ల ఎందరో అన్యాయానికిగురై అనాథలు అయ్యారని,తన యావదాస్థిని అనాథాశ్రమంగా చేసి దానికి ధర్మకర్తలుగా,రాఘవయ్య,చైతన్య,స్రవంతి,శ్రావణి,కళ్యాణిలను నియమిస్తాడు.క్రాంతిబాబు తాను తనభార్య చక్కగా చదువుకున్నామని,వంశప్రతిష్టపరువు అనే సంకెళ్ళు మధ్య ఖైదీగా బతకటం ఇష్టంలేదనిచెప్పి జనంలో జనంగా కలిసి తమ కాళ్లమీద తాము బ్రతకగలం అని చెప్పి ఆ దివాణాన్ని వదిలివెళ్తాడు.

క్రాంతిబాబు జమిందార్ వంశంలో పుట్టినవ్యక్తిగా,జమిందార్‌గా,బాగాచదువుకున్న యువకునిగా,తనపూర్వీకుల గురించి తెల్సుకున్నవ్యక్తిగా,తన వంశీకులవల్ల ఎందరికోఅన్యాయం జరిగిందని అనాథలుగా సృష్టించబడ్డారని తెల్సుకున్నవ్యక్తిగా,కన్నతల్లి ప్రేమను పొందలేని కొడుకుగా,ప్రేమించిన భారతిని వివాహమాడిన ప్రేమికునిగా,వంశప్రతిష్టపరువు అనే సంకెళ్ళను తెంచుకున్న వ్యక్తిగా,సాధారణప్రజానీకంలో కలిసి బతకాలని ఉన్న యావదాస్తిని,దివాణాన్ని అనాథాశ్రయంగా మార్చినవ్యక్తిగా,స్నేహితుని చదువుకోసం ఆర్థికసహాయం చేసిన మిత్రునిగా, దానధర్మాలు చేసే జమిందార్‌గా, అభ్యుదయభావాలున్న యువకునిగా,ఆదర్శోన్ముఖమైన పాత్రగా క్రాంతిబాబు పాత్రచిత్రణ జరిగింది.

**భారతి: –**

భారతి తల్లి కళ్యాణి.తండ్రి మాధవరావు,మేనమామ చైతన్య,అమ్మమ్మ శ్రావణి. భారతితనతల్లి తండ్రిఅమ్మమ్మ మేనమామతో కలిసి వుంటుంది.భారతి తనమేనమామను బాబాజీఅని పిలుస్తుంది.బాబాజీ చాలా స్ట్రీట్‌మాన్ అని ఆయన మాట జవదాటనని భారతి అంటుంది.భారతి తన చదువును ఎం.ఏవరకు మద్రాస్‌లో చదువుతుంది.తన క్లాస్‌మేట్ క్రాంతిబాబును ప్రేమిస్తుంది.క్రాంతిబాబు జమిందార్‌గా బాధ్యతలు చేపట్టిమద్రాసువచ్చి భారతికి వైరివ్వగా రైలులో మద్రాస్‌కు వస్తుంది.క్రాంతిబాబు స్టేషన్‌కు కారులోవచ్చి తనవెంట తీసుకువెళు ్తంటే భారతి తనపరియాన్ని పురస్కరించుకుని చనువుగా బిగ్గరగా నిస్సంకోచంగా నిర్భయంగా మాట్లాడుతుంది.గెస్ట్‌హౌస్‌కు వెళ్ళాక క్రాంతిహోదాని చూసిభారతి ఆశ్చర్యపోతుంది. భారతి తన భవిష్యత్తు గురించి తాను ఒక్కతైనా ఆలోచిస్తే చాలదని,ఆ ఆలోచన చెల్లదని, తనగురించి తన భవిష్యత్తు గురించి ఆలోచించే అమ్మారాజీ, అమ్మమ్మలతోపాటు అందరికీ మించి బాబాజీ ఉన్నాడని చెప్తుంది.ఆ మర్నాడు భారతితనవెంటక్రాంతితీసుకుని వెళ్తుంది.అక్కడ భారతికి తనతల్లి అమ్మమ్మబాబాజీలతోపాటు,వరుసకు బావక్రాంతిఅని తెలుస్తుంది.అక్రమసంబంధంవల్ల పుట్టిన

కళ్యాణియొక్కకూతురు భారతిని కోడలిగా క్రాంతిబాబు తల్లి స్రవంతి వివాహం చేయడానికి ఒప్పుకోదు.చివరకు భారతి క్రాంతిబాబులు పెళ్ళిచేసుకుని కాంచనకుటీరానికి వెళ్లారు.ఆ దివాణాన్ని అనాథాశ్రమంగా దానంచేసి ఇరువురు కలిసి సాధారణ జనంలో జనంలా బతకాలని నిర్ణయించుకుంటారు.

భారతి మంచికూతురిగా,మనమరాలిగా,మేనకోడలిగా,బాగాచదువుకున్న అమ్మాయిగా, తన జీవతభాగస్వామిని ఎంపికచేసుకున్న స్త్రీగా,ఇంట్లో పెద్దలను గౌరవించే బిడ్డగా,పెద్దలకు విలువనిచ్చివారి అనుమతితో తమ వివాహం జరగాలని భావించిన యువతిగా,మంచి మాటగారిగా,ఆధునిక కాలపు భావాలు కల్గిన యువతిగా,భర్త ఆశయాలను గౌరవించే భార్యగా, ఆదర్శోన్ముఖమైన పాత్రగా భారతి పాత్రవుంది.

హంసమంజీరాలు నవలలో మాధవరాయలు,కృష్ణరాయలు.

**మాధవరాయలు:-**

మాధవరాయలు కోడలు పార్వతమ్మ,కూతురు కామాక్షమ్మ.మనమడు కృష్ణమరాయడు. మనమరాలు లక్ష్మీ.మాధవరాయలు పెద్దజమిందారి కావడంతో ఆయనపేరుమీద ఆ ఊరికి మాధవగిరి అనే పేరువస్తుంది.మాధవరాయలు ఆఊరిలో వేణుగోపాలస్వామి ఆలయాన్ని కట్టిస్తాడు.ఆదేవునికి ధూపదీపనైవేధ్యాలకు,పండుగలకు ఉత్సవాలకోసం కొంతభూమిని, దేవదాసీలకు ఇల్లు,స్వాదీనహక్కులతో భూమిని ఇస్తాడు.మాధవరాయలు ఆఊరి పేదప్రజలకోసం పెద్దచెరువును తవ్విస్తాడు.ఇంకా అనేక ధానధర్మాలు చేస్తాడు.

మాధవరాయలు పెద్దజమిందారునిగా,దానధర్మాలు చేసేవ్యక్తిగా,సంప్రదాయవాదిగా, ఆదర్శోన్ముఖమైనదిగా ఈపాత్ర కనిపిస్తుంది.

**కృష్ణమరాయలు:-**

కృష్ణమరాయలు భార్య లక్ష్మీ.కూతురు శాంతి.కొడుకు నాగార్జున.తల్లి పార్వతమ్మ, అత్తగారు కామాక్షమ్మ.కృష్ణమరాయడు'ఆరడుగుల ఎత్తు పసినిమ్మపండుఛాయ,ఉంగరాలజుట్టు, నిరంతరం పెదవులపై చిరునవ్వు.గ్రీకుశిల్పంలాంటి చక్కని శరీరసౌష్టవం.ఒక్కమాటలో చెప్పాలంటే కృష్ణమరాయడు నిజంగా రాయడే'కృష్ణమరాయుడు వయసులో చిన్నవాడేకానీ ఆ ఊరికి పెద్ద.వేణుగోపాలస్వామి ఆలయానికి ధర్మకర్త.పైగా ఆఊరికి మునసబుకూడా.అతడు బి.ఎ.వరకు చదువుకున్నాడు.అటు ఆంగ్లసాహిత్యంలో,ఇటు తెలుగుసాహిత్యంలో పాండిత్యం కలిగి ఉండి పండితులను,కవులను,స్వామీజీలను,పూజారులను,నాట్యగత్తెలను ఎంతో గౌరవిస్తాడు.మంచి రసజ్ఞుడు.అన్నింటికీ మించిదాత.ఊరిని,ఊరిప్రజలను కంటికి రెప్పలా

చూసుకుంటాడు.వయస్సులో పాతికేళ్ళేకావాచ్చుకానీ,మనసుచాలా పెద్దది.కృష్ణమరాయడు వేణుగోపాలస్వామి ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చేస్తాడు.ఆకార్యక్రమానికి అతడు చుట్టుజరీ సిల్కుధోవతిని ధరించి,పైన మిసమిసలాడే తెల్లటి పట్టులాల్చీ వేసుకుంటాడు. భుజంమీద ఖరీదైన జరీకండువా ఠీవిగా వేలాడుతుంది.ఆ ఉత్సవంలో దేవదాసీ రాధ నృత్యాన్ని మెచ్చుకుని పులిగోరుపతకం బహుకరిస్తాడు.తర్వాత రాధరూపలావణ్యాలకు చేరువై ఉంపుడు గత్తెగా చేసుకుంటాడు.ఆవిషయంతెలిసి అతనితల్లి ఆ రాధదగ్గరకు వెళ్ళి, తనకొడుకును ఒక ఇంటివాడిని చేయమని కోరగా,ఆమె వేరోక జమిందారితో సంబంధంఉన్నట్లుగా నటించడంతో తనను మోసంచేసిందని కృష్ణమరాయుడు భావించి,తన మరదలు లక్ష్మీని వివాహమాడగా,వారికి కూతురు శాంతి,కొడుకు నాగార్జునులు పుడతారు.

కృష్ణమరాయుడు ప్రతిసంవత్సరం వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్టామి ఉత్సవాలు వేణుగోపాలస్వామి విగ్రహం బీటబారిందని మరో కొత్త విగ్రహాన్ని పున:ప్రతిష్టచేయిస్తాడు. గుడిలో ధ్వజస్థంబం జరగడం గ్రామానికి అరిష్టమని భావించి, కొత్త స్థంబాన్ని ఏర్పాటు చేయిస్తాడు.కాశీనుండి స్వామీజిలనురప్పించి,15రోజుల యాగంచేయిస్తాడు.ఈ కార్యక్రమాలకు కావాల్సిన ఆవునెయ్యి, మంచిగంథంచెక్కలు,పూజాద్రవ్యాలను అందిస్తూ,అక్కడకు వచ్చే భక్తులకు కావాల్సిన భోజనవసతి సదుపాయాలు,హరికథాకాలాక్షేపాలు,పూజాపునస్కారాలు తన సొంత ఖర్చులతోనే జరిపిస్తాడు.తుఫానుకు ఇంటిపైకప్పులుపోయి ఇళ్ళు కూలిపోయిన ప్రజలను సత్రాలలోకి తరలించి,భోజనపార్పాట్లు చేస్తాడు.దొమ్మరివాళ్ళ ఆటను చూసి మెచ్చుకుని కొంత డబ్బును దానమిస్తాడు.తననుమోసం చేసిన రాధను దొంగలబారినుండి కాపాడతాడు.తనతండ్రి అప్పుచేసాడని,దొంగపత్రంచూపించిన వీరేంద్రరావుకు తనదగ్గర ఉన్న పొలంలో యాభైఎకరాలు అప్పుకింద రాసిస్తాడు.దైవకార్యాలకోసం కృష్ణమరాయుడు అప్పుడప్పుడు వెంకశెట్టిదగ్గర చేసిన అప్పుతీర్చమని శెట్టి గట్టిగా నిలదీయడంతో కృష్ణమరాయుడు బాధపడతాడు.

కృష్ణమరాయడు భూమిమీదవచ్చే ఆదాయం తగ్గిపోవడం,ఖర్చుపెరగడం,దానధర్మాలు, దైవకార్యాక్రమాలు ఎప్పటిలానే కొనసాగిస్తాడు.ఆ పరిస్థితుల్లో తల్లికి జబ్బుచేసి,చనిపోవడం, తరువాత భార్యకూడా క్షయరోగంతో చనిపోవడంతో కూతురు శాంతిపెళ్లిచేయడంకోసం,వున్న భూమిమెత్తాన్ని అమ్మేసి,ఘనంగా జరిపించి,అత్తింటికి పంపిస్తూ,కళ్ళవెంట నీరుకారుస్తూ, 'క్షేమంగా వెళ్ళి రామ్మా'అని దీవిస్తాడు.కృష్ణమరాయుడు ఆర్థికంగా బాగాచితికిపోవడంతో గ్రామంలోని పెద్దలుకల్పించుకుని సత్రం మాన్యాలనుంచి కొంతసొమ్ము,ఆలయమాన్యంనుంచి కొంతసొమ్ము,స్వామిసేవకై ఏర్పాట్టుచేసిన మాన్యంనుంచి కొంతసొమ్ముతో దేవాలయంలోని

కార్యక్రమాలు ఏర్పాట్టుచేస్తారు. వాటన్నింటిని కృష్ణమరాయుడు దగ్గరుండి పర్యవేక్షిస్తాడు. కృష్ణాష్టమిలోభాగంగా రథోత్సవం జరుగుతుండగా,కలెక్టరు రాబర్ట్సన్ద్వారా పోలీసుపరివారంతో జీపులలో ఎదురొస్తారు. రథోత్సవం మూఢాచారం అంటూ పోలీసులను ఫైర్ చేయమని ఆజ్ఞాపిస్తాడు. అప్పుడు కృష్ణమరాయుడు స్టాప్ అని అరచి,కలెక్టరుదగ్గరకు వచ్చి మీమతాన్ని మీరు,నామతాన్ని నేను గౌరవించడంలోనూ,ప్రేమించడంలోనూ,మానవత్వం ఉంటుంది. ఒకరి నమ్మకాలను ఒకరు మన్నించడం సంస్కారం. నాశరీరంలో ప్రాణంఉండగా,ఒక్కతుపాకీగుండు నా జనంగుండెల్లోకి చొరనివ్వను. ననొక్కడినే కాల్చి,ఈ దారిన నీవు వెళ్ళవచ్చని పౌరుషంగా మాట్లాడంతో ఆ ధైర్యానికి కలెక్టర్ ముగ్దుడై ఆ ఉత్సవంలో పాల్గొంటాడు. తర్వాత కృష్ణమరాయడు తనవెంట కలక్టర్ను,పోలీసు పరివారాన్ని ఆతిథ్యం కోసం ఇంటికి తీసుకెళ్తాడు. ఆ ఆతిథ్యం కోసం తన వేలి ఉంగరాన్ని కుదవపెడతాడు. ఆ కలెక్టర్,తన దగ్గరున్న దుబాసీద్వారా కృష్ణమరాయుడు గురించి,అతని పూర్వీకుల గురించి తెల్సుకుని 'మంచితనం చావకూడదని' భావించి ఆచుట్టుపక్కల ఇరవై గ్రామాలకు జమిందార్గాచేసి,రావు బహుద్దూర్ బిరుదునిచ్చే ఫర్జానా జారీచేస్తాడు. కృష్ణమరాయడు జమిందారైన తర్వాత కూతురు,పూజారిద్వారా తనకుటుంబానాకి ఎంతో సహాయంచేసిన రాధ గొప్పతనాన్ని త్యాగాన్ని తెల్సుకుంటాడు. చివరి ఘడియల్లో రాధ మెడలో తాళికట్టి తన హృదయానికి హత్తుకుంటూ కృష్ణమరాయుడు బాధపడ్తాడు.

కృష్ణమరాయడు మంచికొడుకుగా,ఉత్తమభర్తగా,గొప్పతండ్రిగా,కుటుంబబాధ్యతలను తీర్చే యజమానిగా,విద్యావంతునిగా,ఆలయధర్మకర్తగా,పండితులను,కళాకారులను గౌరవించే వ్యక్తిగా,దైవకార్యక్రమాలు నిర్వహించేవ్యక్తిగా,ధానధర్మాలుచేసేవ్యక్తిగా,మంచిమాటకారిగా, ఆపదలోఉన్నవారిని రక్షించేవాడిగా,కష్టంలోఉన్న పేదవారిని ఆదుకునే గ్రామపెద్దగా,భక్తులపై పోలీసుల ఫైరింగ్ జరపకుండా అడ్డుకుని కలెక్టరును ఎదిరించినవ్యక్తిగా,ఆతిథ్యాన్ని ఘనంగా ఇచ్చినవ్యక్తిగా,దేవదాసీని పెళ్ళిచేసుకున్న సంస్కర్తగా,గొప్పఅభ్యుదయవాదిగా,ఆదర్శోన్ముఖమైన పాత్రగా కృష్ణమరాయడి పాత్రచిత్రణ ఉంది.

రాతిపువ్వు నవలలో మోహన్రావు,మంజుల.

**మోహన్రావు: –**

మోహన్రావును అందరూ మోహన్ అని పిలుస్తారు. మోహన్రావు తండ్రి కృష్ణమూర్తి. మోహన్ అభ్యుదయ భావాలతో పాటు సాంఘిక చైతన్యం కలిగి యువతరానికి మచ్చుతునకగా ఉంటాడు. చిన్నిప్పటినుండి హైద్రాబాద్లో ఉండి చదువుకుంటూ రావూజీ ఉపన్యాసాలకు ప్రభావితుడై బి.ఎ. చదువుకునే రోజుల్లో నటునిగా నాటకాలలో నటిస్తాడు. ఎం.ఎ చదువుతుండగా

ఒక అమ్మాయితో ప్రేమవిఫలమవడంతో తాగుడుకు అలవాటటౌవుతాడు. మోహన్ ఎంతమందిలో నిలబడిన కొట్టొచ్చినట్టుకనపడతాడు. అతని మాటలతీరు ఎదుటివ్యక్తిని సులువుగా,ఆకర్షించేవిగా ఉంటాయి. వెన్నెలలాంటి నవ్వు,నిర్మలనీలాకాశంలాంటి ముఖం, చిరుమబ్బులా ఆడుకుంటున్న ఉంగరాలజుట్టు,నిష్కల్మషమైన చూపులతో,అందరితో నవ్వుతూ, తుళ్ళుతూ,కలిసిపోయి అందరిని పలకరిస్తూంటాడు. నాటకసమాజంలో మోహన్ చిన్నవాడు కావడంతో ఆచారి వేషం వేస్తాడు. క్రమంగా రావూజీ నాటకాల్లో హీరోగామోహన్,హీరోయిన్‌గా మంజుల నటిస్తారు. అక్కడ వారిద్దరూ ఆకర్షణ ప్రేమగామారి పార్కులకు,షికార్లుకు,సినిమాలకు, వెళ్తుండటమేకాక,తన కాళ్లమీద తాను నిలబడిన తర్వాత మంజులను పెళ్ళిచేసుకోవాలనుకుని ఐ.పి.యస్.పరీక్షరాసి పాసైట్రైనింగ్ మోహన్ వెళ్తాడు. తన కొడుకు ప్రేమ వ్యవహారం తెలిసి మోహన్ తండ్రి లంచం ఇచ్చి ఒక పోలీస్ఇన్‌స్పెక్టర్‌చేత మంజులను అత్యాచారం చేయిస్తాడు.

మోహన్‌రావు ట్రైనింగ్‌లో ఉండగా మంజులకు ఎన్నో ఉత్తరాలు రాసినా,ప్రత్యుత్తరాలు రాలేదని ట్రైనింగ్ పూర్తికాగానే,పెద్దఆఫీసర్‌గా,హోదాలో పెళ్ళిచేసుకోవాలని మంజుల ఇంటికి వెళ్తాడు. సర్వాధికారాలుగల పోలీస్ఆఫీసర్‌వి,నన్ను ప్రేమించేవు కాబట్టి ఎంతో విశాల హృదయంతో నన్ను స్వీకరించడానికి చేతులు చాస్తున్నాం. మనం పెళ్ళిచేసుకుని సుఖంగా వుంటాం. కాని నాలాంటి వారి గురించి ఆలోచించి ఉద్ధరించాలి నీవు. ఈ వ్యవస్థను సంస్కరించాలని మంజుల కోరుకుంటుంది. అలా మోహన్‌రావు సమాజం గురించి ఆలోచించటం ప్రారంభిస్తాడు.

మోహన్‌రావు చిన్నప్పటినుండి తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్‌లో ఉండి చదువుకునే విద్యార్థిగా,రావూజీ ఉపన్యాసాలకు ప్రభావితమైనయువకునిగా,చక్కని నటునిగా,స్త్రీలను ఇతర నటులను గౌరవించే వ్యక్తిగా,స్నేహితునిగా,మాటకారిగా,కష్టపడి చదివిపోలీస్ఆఫీసర్‌ఉద్యోగిగా, నమ్మినవారికి ఇచ్చిన మాటకు కట్టుబడిఉండే వ్యక్తిగా,అభ్యుదయభావాలున్నవ్యక్తిగా, ఆదర్శోన్ముఖమైన పాత్రగా మోహన్‌రావు పాత్ర వుంది.

**మంజుల: –**

మంజుల అసలు పేరు మాణిక్యం. తండ్రి రాజయ్య,తల్లి,అక్కశారద,ఇద్దరుతమ్ముళ్ళు ఉన్న కుటుంబంలో పుట్టిన రెండవఆడపిల్ల మంజుల. తండ్రి బాధ్యత మరచినప్పుడు కుటుంబాన్ని పోషించడంకోసం తల్లితో కలిసి ఇళ్ళల్లో పాచిపనులు, పొలంపనులకు వెళ్ళడం, పొగాకు కంపెనీలో పనికి,హోటల్లో వంటపాత్రలు కడగడం, తండ్రి సారాకొట్టునుండి సారా సీసాలు తెచ్చిస్తుండడం ఆలస్యమైతే తండ్రిచేతిలో చావుదెబ్బలు తినడం, ఆకలితో ఉండడం

మొదలయినవి మంజుల జీవితనిత్యకృత్యాలు. మంజల తన అక్కకన్నా వయసుకు మించిన వళ్ళుచేసి,13సంవత్సరాలుకు పెద్దమనిషికావడంతో చాలీచాలని చీరుగులగుడ్డలు.ఉబికే వయసునుదాచడం కష్టంగా ఉండేది. అంతపేదరికంలో కష్టపడుతూనే స్కూలుకు వెళుతుండేది. క్లాసులో బాగాచదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడంతో అరుణాటీచర్ అభిమానాన్ని పొందడమేకాక, విద్యార్థినులు వేసి, శకుంతల నాటకంలో ప్రియంవద వేషం వేసిన మంజుల నటనను అందరూ మెచ్చుకుంటారు. పేదరికాన్ని దారిద్ర్యాన్ని, ఆకలిబాధలను తట్టుకోలేక కన్న తండ్రి వెయ్యి రూపాయలకు మంజులను ముంబాయి వేశ్యా గృహానికి అమ్మడంతోఅర్థరాత్రి అక్కడినుండి పారిపోయి పోలీసుస్టేషన్‌కు వెళుతుంది.వారి రక్షణ సహాయంతో విజయవాడ చేరి, అరుణాటీచర్ ఆశ్రయంపొందుతుంది. ఆవిడ తమ్ముడు రవిబాబు ద్వారా రంగస్థల నటిగా మంజుల పేరుతో నూతన నటిగా ప్రవేశిస్తుంది. మంజుల నటిగా తన కాళ్ళమీదతను నిలబడి మంచి పేరుతెచ్చుకుంటూ ఒక సంవత్సరం తరువాత తల్లి వెంట ఇంటికి వెళూతూ తన సంపాదనను ఇస్తుంది. మంజులను చూడటానికి అక్కతో కలిసివచ్చిన బావ మంజుల అందాన్ని చూసి మోహితుడై మంజులను తీసుకుని వచ్చి కాపురం చేయమని భార్యని పుట్టింటిదగ్గరే వదిలివేస్తాడు. దానికి మంజుల ఒప్పుకోదు. తన అక్కను ననాటకాల్లో దింపడానికి ప్రయత్నంచేసి, ఆ స్టేజిమీద నుదురుగా కనిపించకపోవడంతో అవకాశాలు రాకపోవడంతో ఈర్ష్యతో ఇల్లువదిలివెళ్ళి ఒళ్ళు గుల్ల చేసుకుని, శరీరంనిండా పుండ్లతో ఇంటికి చేరిన అక్కను తల్లిని ఇద్దరు తమ్ముళ్ళను నాటకాలు వేస్తూ, సంపాదించి మంజుల పోషిస్తూ ఉంటుంది.

మంజుల 13వ ఏటనే నాటకరంగంలోకి ప్రవేశించి,నటిగా నటిస్తూ తోటినటులతో సరదాగా కలుపుగోలుగా మాట్లాడడం,సీనియర్ నటులు ఏమేఅనిపిలిచినా నవ్వుతూనే మాట్లాడడం,ఇతరమగనటులతో కలిసి రిక్షాలో,స్కూటర్ వెనుక కూర్చుని ప్రయాణం చేయడంతో సమాజాలలో అనుకూలమైన నటి అని పేరుపొందుతూనే మంచినటనతో ఉత్తమనటి బహుమతిని పొందింది.మంజుల నటిగా మంచిపేరును తెచ్చుకోవడంతో మంజుల మామయ్య సినిమాల్లో అవకాశాలను ఇప్పిస్తానని ఆశలు కల్పిస్తుంటాడు.సినిమాల్లో ఛాన్స్ పేరుతో సిక్కుచొక్కాలవాళ్ళకి తార్చి తను సొమ్ముచేసుకోవాలనుకుంటున్నాడని గ్రహించిన,తతాను ఒప్పుకోవడమే కాగ, తోటి మీనకు సినిమాలవాళ్ళకు మన నటన చూసికాదని,అందరికీ ఉపయోగపడే వస్తువులము అవుతతామని చెప్పి మాన్పిస్తుంటుంది మంజల.అలా ఇతర నటులతో కలివిడిగా కలిసిపోయి ఉండడంచూసి,ఇంటిలోవాళ్ళు,వీధిలోవాళ్ళు నీచంగా మాట్లాడినా అవమానంచేసిన, పటించుకునేదికాదు.తాను పుట్టిపెరిగింది పేదరికంలోని పూరి ఇంటిలోనని ఇంటిదగ్గర కూకో,

లెగే,ఒసే,ఒలే,మాటలే వినిపిస్తాయని,షకి బదులు స పలకడంలేదని డైలాగ్‌చెప్పే విషయంలో అవమానించినవారికి తన పరిస్థితిని ధైర్యంగాతెలియజేస్తుంది. ఒక పల్లెటూరిలో నాటకప్రదర్శన తరువాత హీరోయిన్‌కు అయ్యే ఖర్చును ఆ ఊరి ప్రెసిడెంట్ గార అబ్బాయి ఇస్తాడని,హీరోయిన్‌కు మాత్రమే ఒంటరిగాపార్టీ ఇస్తున్నాడని,దానికి రాకపోతే ఊరిదాటి వెళ్లలేరని బెదిరించిన వ్యక్తులకు ఆ డబ్బును ఆయన్నే ఉంచుకోమని రాత్రివేళ ఒంటరిగా మైలున్నర నడిచి మేయిన్‌రోడ్డుకు వచ్చి లారీ ఎక్కి మంజుల ఇంటికి చేరుకుంటుంది.

మంజుల ధైర్యంగా,మొండిగా బతుకుతున్ననూ19సంవత్సరాలు నిండడంతో గున్నమామిడిలా అందంతోపాటు మంచి నటనను కనబరచడంతో ఎన్నో నాటకాల్లో నటించే అవకాశం వస్తుంది. మంచి దర్శకుడని పేరున్న రావూజీ నాటకంలో నటించడానకి వచ్చి వారి ఇంటిలో ఉండడంతో అతని భార్య పిల్లలకు బాగా దగ్గరవుతుంది. మంజుల తన వాళ్లదృష్టిలో డబ్బులు సంపాదించే రంగులబొమ్మఅని,తన కుటుంబపరిస్థితులను,తాను నటిగా ఎలా ఎదిగిందో తన కథను చెప్పడమేకాక,ఆనాటకంలో హీరోగా నటిస్తున్న మోహన్‌రావుతో ప్రేమలో పడ్డాననే విషయాన్ని రావూజికి చెబుతుంది. మంజుల,మోహన్‌రావు ల ప్రేమ వ్యవహారం తెలిసిన మోహన్‌రావు తండ్రి తన పలుకుబడిని ఉపయోగించి మంజులను జైలులో వేయిస్తాడు. మంజుల అందాన్ని చూసి, పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అత్యాచారం చేస్తాడు. తరువాత లాడ్జిరైడింగ్‌లో దొరికిన ఆడవారితో కలిపి కోర్టుముందు హాజరుపరచగా జరిమాన కట్టించుకుని వదిలివేస్తారు. ఇన్నాళ్ళకు తన అందాన్ని కుక్క ముట్టుకుందని,ముంబాయిలో తన మానాన్ని కాపాడిన పోలీసులు, సొంతఊరిలో(బెజవాడ)తనమానాన్ని పోలీసులు భక్షించారని అది వృత్తిదోషంకాదని, మనుషుల్లోని మనసుల దోషమని తెలుసుకుంటుంది మంజల. తనను పెళ్ళిచేసుకోవడానికి వుద్యోగిగా వచ్చి మోహన్‌రావుకి ఇంటిలో మంచినీళ్ళను ఇవ్వలేనని,అమ్మని,అక్కని,ఇద్దరు తమ్ముళ్ళను నిరాశ్రయుల్ని చేయలేనని ఏవరంతట వాళ్ళు తమకోసం తాము బతకటంకాదని, అందరికోసం అందరూ బతకాలని ఉద్యోగిగా అతనికివున్న పెద్దబాధ్యతను గుర్తుచేస్తూ పంపించి వేస్తుంది. మంజుల మనసులను రాయిగా, మనిషిరాతి బొమ్మ గా మారి, తన వాళ్ళకోసం తన జీవితాన్ని త్యాగంచేస్తుంది.

మంజుల చిన్నతనం నుండి కష్టాలుపడుతూ కన్నీటిని విడుస్తూ,తనకన్నీటిని తానే తుడుచుకుంటూ కష్టాల్లో కృంగిపోకుండా ధైర్యంగా ముందడుగువేసి,వేశ్యగృహం నుండి పారిపోయి ముంబాయి పోలీసులరక్షణనుపొంది అరుణాటీచర్ ఆశ్రయంతో రంగస్థలనటిగా, తల్లి,అక్క,ఇద్దరుతమ్ముళ్లకోసం తన జీవితాన్ని త్యాగంచేసిన స్త్రీమూర్తిగా,డబ్బుకోసం పేరుకోసం,

పాకులాడకుండా సులభంగా డబ్బును సంపాదించే అవకాశం ఉన్నప్పటికీ,ఎందరో మగనటుల మధ్య తిరుగుతన్ననూ సినిమా అవకాశాలు ఉన్నాయని మాయమాటలు చెప్పే వారి మాటల ప్రలోబాలకు లొంగకుండా,అవమానాలు,ఛీత్కారాలు,బరిస్తూ,మంచిపేరును తెచ్చుకున్నది. వుత్తమరంగస్థలనటిగా,రక్షించాల్సిన పోలీసులు భక్షించినప్పుడు మలినమైన శరీరాన్ని ప్రేమికుడికి అర్పించడానికి ఇష్టపడనిప్రేయసిగా,తనను పెళ్ళిచేసుకోవడానికి సిద్దపడిన భాగస్వామికి సున్నితంగా వద్దు అని చెబుతూనే అధికారిగా అతనికి ఉన్న పెద్దబాధ్యతను గుర్తిచేసినసంస్కర్తగా, తనవారందరికోసం,తనలాంటి వారందరికోసం తన జీవితాన్ని త్యాగంచేసిన యువతిగా, కష్టాలు కన్నీళ్ళుబరిస్తూనే తనసొంతకాళ్ళపైనఎదిగి,ఆదర్శమైన మంచినటిగా,త్యాగానికి నిర్వచనంగా నిలిచినపాత్రగా,ఆదర్శవంతమైన మంజుల పాత్రచిత్రణ వుంది.

అమ్మకావాలి నవలలో వాసు,పద్మావతి.

**వాసు:–**

వాసు తతల్లితండ్రిలేని ఒక అనాధ. తల్లిదండ్రి ఇద్దరిలో ఒక్కరు చేసిన పాపానికో, ఇద్దరుచేసినపాపానికో ఈ భూమిమీద పడిన పాపఫలం అని, తనను ప్రేమించే వాళ్ళుకు తనగతంవింటే అసహ్యించుకుంటారని అనుకుంటాడు. అనాథాశ్రమంలో పెరిగి బాగా చదువుకుని ఇంజనీర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తాడు. వాసు ఇంజనీర్‌గా ఉన్నప్పటికీ ఎవరింట్లోనూ కప్పుకాఫీ తాగిఎరుగడు. ఏదైనా క్యాంపుకు వెళ్ళినా తనసొంత ఖర్చులతోనే కావాల్సిన ఏర్పాట్లు చేసుకుంటాడు. వాసు నిజాయితీ పై ఆఫీసర్లకూ తెలుసు,ర ఆ నిజాయితీకి కొందరు ఇబ్బందిపడేవారు. పెళ్ళికాలేదని, ఒంటరివాడని, పిల్లలు సంసారం ఏర్పడితే దారిలో పడతాడని కొందరు ఆఫీసర్లు అనుకునేవారు. వాసు ఈ విషయాలను పట్టించుకోకుండా ముక్కుసూటిగానే వెళ్ళాడు. నవ్వుతూ మాట్లాడేతీరును చూసి, పనితనాన్ని చూసి సరిపెట్టుకునేవాడు. జూనియర్ ఇంజనీర్‌గా చేరిన మూడేళ్ళలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా వాసు ప్రమోట్ అవడంతో, అరకులోయలో సరిగంగ జలపాతంమీద డ్యాం నిర్మాణంకోసం ప్రభుత్వం వాసును నియమిస్తుంది ఆ బాధ్యతను భుజానవేసుకుని తొలిసారిగా ఆప్రాంతానికి వెళ్ళి, కాంట్రాక్టర్ గోవిందరావు ఇంటిలో మూడురోజులు ఉండి తర్వాత వర్క్‌స్పాట్‌లో చిన్నకాటేజిని వాసు నిర్మించుకుంటాడు.

వాసు ఏవ్యసనాలు లేనివ్యక్తి. సిగరెట్,మందు, తాంబూలంకాని అలవాటు లేనివ్యక్తి. కాటేజిలో స్వయంగా వంట చేసుకుంటూ, పనివేళలతో నిమిత్తం లేకుండా కష్టపడి పనిచేస్తూ, ప్రాజెక్టు కోసం ప్లానింగ్‌గీస్తుంటాడు. అడవిలో పులిగాండ్రిస్తూ ఇద్దరు యువతులపైకి రావటం

చూసినవాసు తనప్రక్కనున్న గార్డు చేతిలోని తుఫాకీ తీసుకుని పులినికాల్చి వారిని రక్షించి తనపనిలోతాను నిమగ్నమౌతాడు. పులిబారినుండి కాపాడినట్లు మనిషిరూపంలోని మృగం తనమెళ్ళో తాలికట్టడానికి వస్తున్నాడని, తనను కాపాడమని వచ్చిన పద్మావతికి తనగతం చెప్పి వివాహం చేసుకుంటాడువాసు. పద్మావతి బంధువులు తమపైదాడి చేస్తారేమోనని ముందస్తుగా పోలీస్‌రిపోర్ట్‌ఇచ్చి, జీవులో వర్క్‌స్టాట్‌కు వాసుపద్మావతిలు వస్తుండగా దారిలో వారిపై గోవిందరావు అనుచరులు దాడిచేయటం, వెనుకనే పోలీసులు వచ్చిరక్షించటం జరుగుతుంది.వాసుఆప్రాంతంలో పనిచేస్తున్నప్పుడు రెండుసార్లు హత్యాప్రయత్నం జరిగిననూ తృటిలో తప్పిపోతాయి.తర్వాత వాసుధవళేశ్వరంట్రాన్స్‌ఫర్‌అవగా, గోదావరిఒడ్డున వారికాపురం హాయిగా ఉంటుంది. వాసుకు, ఇద్దరు కొడుకులు రవిచంద్రలు పుట్టడంతో అదృష్టంకలిసివచ్చి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ప్రమోషన్ పొందుతాడు. నాఅన్న వాళ్ళెవరు లేనివాసుకు పద్మావతి సర్వస్వంగా ఉంటుంది.పద్మావతి వంటి భార్య దొరకటం తన అదృష్టంఅని వాసు భావిస్తాడు.

వాసు పిల్లలిద్దర్ని హైద్రాబాద్‌లోని పబ్లిక్‌స్కూల్‌లో చేర్పిస్తాడు. రాజమండ్రిదగ్గర గోదావరి మీద నిర్మిస్తున్న రోడ్డుకమ్‌రైలు బ్రిడ్జికి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్‌గా ట్రాన్స్‌ఫర్ కావడంతో రాజమండ్రికి మకాం మార్చుతాడు వాసు.గోదావరి వరదలు వచ్చేసరికి బ్రిడ్జి పనులుపూర్తికావాలని ప్రభుత్వానికి లేఖ రాసి రెండు క్రేనులు తెప్పించి పనులు చేయిస్తూ,కూలీలకు పనులు పురమాయించి, గదమాయిస్తూ,త్వరత్వరగా పనులు పూర్తయ్యేటట్లు వాసు చూస్తుంటాడు.ఒక స్తంభానికి అమర్చాల్సిన ఇనుపగడ్డరును క్రేన్‌పైకి లేపుతుండగా దానికి అమర్చిన గొలుసులింకులు సడులుతుంటాయి.దానికింద పనిచేస్తున్న కూలీలమీద పడబోతుండగా తప్పుకోండి,దూరంగా పోండి,గొలుసుతెగేలాఉంది అని అరుస్తూ,పరిగెత్తుకువచ్చి చేతికి అందిన కూలీలను కాపాడటం కోసం వారిని దూరంగా గెంటేస్తుండగా ఆగడ్డరు వాసుమీద పడుతుంది.పనివాళ్ళందరూ అరుస్తూ తమ చేతులతో గడ్డరును పైకిలేపి వాసును బయటికితీసి హాస్పటల్‌లోచేర్చుతారు. ఒక కూలివాడి ప్రాణాలు కాపాడటంకోసం తనప్రాణాన్ని కాపాడిన మహానుభావుడని పని వాళ్ళందరూ వాసును కొనియాడతారు.చీకటిపడ్డాక స్పృహ వచ్చిన వాసుకు ఎదురుగా వున్న తన భార్య పద్మావతితో 'మనబాబులిద్దర్నీ నేనుండగా ఎలాపెంచానో నా తర్వాత కూడా నువ్వు అలాగేపెంచి పెద్దవాళ్ళను చెయ్యాలనిచివరి కోర్కెను కోరి చేతిలో చెయ్యివేయించుకుని శాశ్వతంగా వాసు కన్నుమూస్తాడు.

వాసు అనాథ అయినప్పటికి చక్కగా చదువుకుని ఇంజనీర్‌గా,ఏ వ్యసనాలులేని వ్యక్తిగా, స్త్రీలనుగౌరవించే వ్యక్తిగా,ప్రాణాలకుతెగించి పులిబారినుండి స్త్రీలను కాపాడిన ధైర్యవంతునిగా,

తనను నమ్ముకుని కాపాడమని వచ్చిన పద్మావతిని వివాహమాడిన పురుషునిగా,భార్యను ప్రేమగాచూసుకునే భర్తగా,కొడుకులిద్దర్నీ చక్కగాచదివించేతండ్రిగా,పనివారిప్రాణాలను కాపాడలనుకుని తనప్రాణాలను పోగొట్టుకున్న మంచివ్యక్తిగా,చదువువిలువ తెలుసుకాబట్టి కొడుకులిద్దర్నీ చక్కగా చదివించమని భార్యదగ్గర మాటతీసుకున్న బాధ్యతగలతండ్రిగా, నిజాయితీపరునిగా,ఆదర్శోన్ముఖమైన పాత్రగా వాసు పాత్ర చిత్రణవుంది.

**పద్మావతి: –**

పద్మావతి భర్త వాసు.కొడుకులు రవి,చంద్రలు.సవతిఅన్న గోవిందరావు. వదిన కనకమహాలక్ష్మి. పద్మావతికి చిన్నతనంలో తల్లిదండ్రిచనిపోవడంతో అన్న దగ్గర పెరుగుతుంది. నాగపంచమి రోజు పుట్టలోపాలు పొయ్యడానికి వెళ్లినపద్మావతి మీద పులిదాడి చేయబోతుండగా వాసుతుపాకీతో పులిని చంపి పద్మావతిని కాపాడతాడు. వాసుమంచి తనానికి, ధైర్యాన్ని చూసి, పద్మావతి ఇష్టపడుతుంది. తనఅన్న అవసరంకోసం స్వార్థంతో తనకు చెప్పకుండానే పెళ్ళికుదిర్చాడని, ఆపెళ్లికొడుకు మృగంలాంటి మనిషనితెలుసుకుని, బాధపడి రాత్రివేళ ఇంటినుండి పారిపోయి వాసుదగ్గరకు వచ్చి 'ఆదరించి మీ నీడని ఇంతచోటిస్తే జీవితాంతం మీ కాళ్లదగ్గర బతుకుతానని'అంటూ తనమాటలతో వాసును ఒప్పించి పెళ్ళిచేసుకుంటుంది పద్మావతి.వివాహమైన తర్వాత కాటేజికి తిరిగివస్తున్న తమపై అన్న మనుషులు దాడి చేసినప్పుడు భర్తకు అండగా నిలబడి వారిని ఎదరిస్తుంది పద్మావతి. భర్తను చంపాలని విషంపూసిన బాణంవేసినప్పుడు అన్నఇంటికి వెళ్ళి అన్నకు వార్నింగ్ ఇస్తుంది పద్మావతి. తనభర్తకు ధవళ్వేరం ట్రాన్స్‌ఫర్‌కావడం ఇద్దరుమగబిడ్డలు రవి, చంద్రలకు జన్మనించటం, వారిని స్కూల్‌లో చేర్పించడంతో అందరూఉండి, అందరికీ దూరమైనపద్మావతికి తనభర్త వాసుయే జివితం అవుతుంది.పద్మావతికి పెళ్ళైపన్నెండు సంవత్సరాలైనప్పుడు 'తెల్లచీరగట్టుకుని మల్లెపువ్వులు ముడుచుకుని పాలగ్లాసుతో భర్తదగ్గరికివస్తే కిన్నెరకన్నెలా ఉన్నావని, అక్కున చేర్చుకుని అప్యాయత కురిపిస్తున్న భర్తదొరకటం తన అదృష్టంఅని' భావిస్తుంది. పద్మావతికి తనభర్త ఇనుపగడ్డరు కిందపడి చనిపోతూ మనబిడ్డలిద్దర్నీ నేనుండగా ఎలా పెంచానో నా తర్వాత కూడానువ్వు అలాగే పెంచాలని కోరిన చివరికోర్కెను తీరుస్తానని మాట ఇస్తుంది. అప్పుడు పద్మావతి భార్యగాచనిపోయి తల్లిగామాత్రమే మిగిలాలని అంటుంది.

పద్మావతి కొడుకులచదువు కోసం ఇంటిని, కారును, ఇంటిలోనిసామాన్లను అమ్మిఫీజులు కడుతుంది. తానుచిన్నఇంటిలోకి అద్దెకుదిగి, ఇళ్ళలోపాచిపనికి వెళ్ళేది. తనఅందాన్ని చూసిఇద్దరు యజమానులు బలత్కారం చేయబోగా తప్పించుకుని ఇళ్ళలో పనికివెళ్ళటం

మానేస్తుంది. పద్మావతికి తనభర్తఉన్నప్పుడు చెల్లెమ్మఅని తనను పిలిచినవ్యక్తి దగ్గరకు సహాయంకోసం వెళ్ళగా, అతనుఉంపుడుగత్తెలా ఉంచుకుంటానన్నప్పుడు అతన్ని గడ్డిపరకలా చూస్తుంది. అడవిలోపుట్టిపెరగడం వలన పద్మావతికి చదవటం,రాయటంరాదు తన ఇంటిపక్కన ఉన్న టీచర్పేపర్లో అమ్మకావాలి ప్రకటనను చూసి సారంగధర మెట్ట రాజావిశ్వసుందరం కోటకువెళ్లమని చెప్పగా పద్మావతిఅక్కడికి వెళ్తుంది. పద్మావతి వివరాలన్నింటిని ఆకోటలోని రాణిగారు తెలుసుకుని తనభర్తద్వారా ఒక వారసుణ్ని కనియిచ్చే అమ్మాయికావాలని చెప్తుంది. పద్మావతిమొదట ఒప్పుకోకపోయినా తనకొడుకుల చదువులకోసం ఒప్పుకోవడంతో వారి చదువులు ఆటకంలేకుండా సజావుగా సాగుతాయి. రాజాగారి ద్వారా పద్మావతి గర్భవతి అయి నెలలునిండి మగబిడ్డను ప్రసవిస్తుంది. తన ఇద్దరిబిడ్డల్ని ప్రాజ్ఞుల్నిచేయడానికి తన భర్తకు ఇచ్చినమాటను నిలబెట్టుకోవడానికీ మరోబిడ్డను కని అమ్ముకోవాల్సివచ్చిందని ఆవేదనతో బాధపడుతూ అమ్మబాధ్యతనలు నెరవేర్చడానికి కాంట్రాక్టుఅమ్మను అయ్యాననే వ్యథతో చనిపోతుంది.అదే క్షణంలో రాజుగారి ఇంటిలో పుట్టినబిడ్డకూడా చనిపోతాడు. ఉద్యోగస్తులై ఇంటికివచ్చిన కొడుకులకు 'మీ అమ్మను మర్చిపోండి, నాన్నపేరే చెప్పండి. నాన్నపిల్లలుగానే నాన్నలాగ తలయెత్తుకుని బతకండి మీఅమ్మ' అని రాసిఉన్న ఉత్తరందొరుకుతుంది. తనవల్ల తనపిల్లలు చులకనకారాదని పద్మావతి భావించి ఉత్తరంరాసి చనిపోతుంది.

పద్మావతి అడవిలో పుట్టిపెరిగిన యువతి.అక్షరాస్యతలేనిస్త్రీ.తల్లిదండ్రులు చనిపోవడంతో అన్నచాటు చెల్లెలుగా పెరిగినా,అన్నస్వార్థంతో దుర్మార్గుడైనవ్యక్తితో పెళ్ళిచేయబోతున్నాడని గ్రహించి పారిపోయి గుణవంతుడైన వాసును ఒప్పించి వివాహం చేసుకున్న ధైర్యంగల స్త్రీగా,భర్తపై దుండగులుదాడి చేసినప్పుడు భర్తకు అండగానిలబడి భార్యగా, భర్త ఆప్యాయతానురాగాలను పొందిన ఇల్లాలిగా,భర్తకిచ్చినమాటను నిలబెట్టి కొడుకులను చదివించి ప్రాజ్ఞులుగా తీర్చిదిద్దిన తల్లిగా,ఇంటియజమానురాలిగా,కడుపున పుట్టినబిడ్డను అమ్ముకున్నాననే బాధతో వేదనకు లోనైనమాతృమూర్తిగా,తనవల్ల తనకొడుకులను సమాజం చిన్నచూపుచూస్తుందని భావించి,తాను చేసినతప్పు తనతోనే అంతమవ్వాలని ఉద్బోధచేసిన కన్నతల్లిగా,ఒకమాతృమూర్తి వ్యథగాథగా,ఆదర్శోన్ముఖమైన తల్లిపాత్రగా పద్మావతి పాత్ర వుంది.

భాగవతంలో రుక్మిణి పారిపోయి శ్రీకృష్ణుడిని వివాహం ఆడటం అనే సంఘటనతో పద్మావతికూడా పారిపోయి వాసును ఒప్పించి పెళ్ళిచేసుకోవడంలో ఒకే రకమైన పోలిక కన్పిస్తుంది.దుర్మార్గుడైన వ్యక్తులను పెళ్ళిచేసుకోవటంకన్నా పారిపోయి ధైర్యంగా గుణవంతుడిని వివాహంచేసుకోవటం మంచివని రుక్మిణీ,పద్మావతిలలో కన్పిస్తుంది.తెలుగు సినిమాచిత్ర

రంగంలో మాతృమూర్తి గొప్పతనాన్ని తెలియజెప్పిన చిత్రం‘మాతృదేవేభవ’.ఆసినిమాలో కథానాయిక అమ్మగా నటి మాధవిపాత్రలోని సంఘర్షణ,బిడ్డలకోసం తల్లిపడే ఆరాటంలోనూ, వేదనలో ఎంతబాధ ఉందో పద్మావతి పాత్రలోకూడా అదే సంఘర్షణ బిడ్డలకోసం తల్లిపడే ఆరాటంలోనూ వేదనలోనూ ఒకే సారుప్యత ఉండటం గమనించదగ్గ విషయం.

కమలమ్మకమతం నవలలో రాముడు,రత్నం,పుత్రమ్మ,సీతాలు.

**రాముడు: –**

కమలమ్మకమతం నవలలో ప్రధానమైన పాత్ర రాముడు. దళితయువకుడు రాముడు. చిన్నతనంలోతల్లి చనిపోగా,తండ్రి మరొకపెళ్ళి చేసుకోవడంతో అమ్మమ్మ దగ్గర పెరిగి పెద్ద వాడౌతాడు.రాయలుదగ్గర పశువుల కాపరిగా చేరతాడు.రాముడికి ఊహతెలిసేసరికి ఆ ఇంటిలోనే పెరుగుతాడు.రాయలకు కమలమ్మతోపెళ్ళిజరగడం,ఒకమగబిడ్డపుట్టిన కొంతకాలానికి రాయలు చనిపోవడంతో,బిడ్డ భవిష్యత్తుకోసం ఆఇంటిబాధ్యతలు స్వీకరించిన కమలమ్మకు నమ్మకస్తునిగా రాముడు మాత్రమే ఉంటాడు.రాముడు‘ఇరవైమైళ్ళ చురకత్తిలా వుంటాడు.రేగిన ఉంగరాలజుట్టు,కండలు మెలితిరిగిన జబ్బలు,విశాలమైనఛాతీ,గుండెలమీద నూనూగుగాఎదిగిన వెంట్రుకలు,సన్నని నడుమూ,మోకాళ్ళ వరకు ఉన్న నేతపంచె,బనీను తొడుక్కొని బలమైన పిక్కలు కలిగి ఉంటాడు.కష్టపడి పొలంపని చేయడంవల్ల శరీరంకండలు తిరిగిఎక్కడ ఉండాల్సిన పుష్టిఅక్కడకలిగి చూడముచ్చటగా ఉన్నాడు.రాత్రిపగలు అనేతేడా లేకుండా ఒళ్ళుదాచుకోకుండా పనిచేస్తాడు.రాముడు నీతినిజాయితీని యజమాని అంటేవాడికి ఉన్న విశ్వాసంవల్ల ఇతరుల వలలోపడకుండా ఉంటాడు.యజమాని తనమీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని 50యకరాలభూమిని 60యకరాలచేస్తాడు.వ్యవసాయానికి పెట్టినఖర్చుకు రెండింతలు రాబడినిపొంది యజమాని దోసిట్లోపోస్తాడు.అందుకే యజమాని తనకమతాలకు ఉద్ధారకుడివి నువ్వు అని మెచ్చుకుంటుంది.

రాముడికి,యజమాని కమలమ్మకు మధ్య గొడవలు సృష్టించి,రాముడ్ని ఆ ఇంటినుండి తప్పించాలని ప్రెసిడెంట్,పూజారిలు ప్రయత్నం చేస్తారు. పూజారి గుడికి ఏకాదశినాడు ఒక అరటి గెలకావాలని రాముడ్ని అడుగుతూ‘వెర్రిమొహమా ఇంతపండిస్తున్నావ్,ఇంతవ్యవసాయం చేస్తున్నావ్ అమ్మగారికి తెలియకుండా ఒక్కఅరటి గెల దేవుడికిచ్చే స్వాతంత్ర్యం లేదునీకు, కావాలనుకుంటే అన్ని అధికారాలు సంపాదించుకోవచ్చునీ, పుణ్యం మూటకట్టుకోవచ్చునీ, పదెకరాలపొలం పొందవచ్చునీ,గూడెంవదిలి ఊరిలోనే డాబాయిల్లు కట్టుకోవచ్చునీ ఆశపెడుతూ ఈసీజన్లో రోజుకీ రెండులారీలు చొప్పున ఈ చేలోపి ప్రెసిడెంట్ ఎకౌంట్‌లో పడేలాచూసేవనుకో,

పదివేలు తక్కువకాకుండా సంపాదిస్తావు,నువ్వు సైఅంటే ప్రెసిడెంట్‌సిద్ధమే'అని చెప్పడంతో రాముడు నిప్పురవ్వలా మండుతూ,పూజారి ముఖంలోకి చూస్తూ'బాబూ దేవుణ్ణి కొలవడానికి వచ్చేవోళ్ళు పాపాలు చెయ్యెచ్చు,రోజూదేవుడి దగ్గరే ఉంటూ దేవుడి మనిషిగా చెలామణిఅయ్యే మీలాంటిపెద్దోళ్ళు,ఇలాంటి లుచ్ఛాపనల్లకీ దిక్కొదదు బాబూగారూ,ఆ దేవుడేవొచ్చిసెప్తే మాత్రం నాతల్లిని మోసంజేత్తానా?గోచిపాతతో నేను కమతంలో చేరితే ఈనాటికి నన్ను ఇంతటోడిని చేసింది.నన్నునమ్మి సేరిఅంతా నాకప్పజెప్పింది.డబ్బుకోసం గడ్డితినడం నాచేతకాదు బాబూ'అని ముఖంమీద కొట్టినట్లు చెప్తాడు.ప్రెసిడెంట్ ప్రోత్సాహంతో దుండగులచేత కమలమ్మ పొలంలో వేసినపంటను తగలబెట్టించినా,దానిని ఆర్పేప్రయత్నంలో రాముడి శరీరం,చేతులు కాలుతాయి. 'నేనుపడిన యాడాది కష్టమూ బుగ్గయిపోయిందమ్మ గారూ అంటూ కమలమ్మ పాదాలదగ్గర పడిపోతూ'ఎంతోబాధపడ్తాడు.రాముడికి,యజమానికమలమ్మకు మధ్యఅక్రమ సంబంధంవుందని ప్రచారం చేస్తున్న మంగమ్మను పట్టుకుని'ఆ దవడా ఈదవడా వాయిస్తూ ఈమాటఇంకెవరి దగ్గరైనాఎత్తేవంటే ఉప్పుపాతర ఏసేత్తాను జాగ్రత్త'అని రాముడుహెచ్చరిస్తాడు.ఈవిధంగా ప్రెసిడెంట్,పూజారిలు వేసిన ఎత్తులు అన్నింటినీ రాముడు చిత్తుచేస్తాడు.

రాముడు తన అమ్మమ్మ సంరక్షణలో పెరగడంవల్ల వాడికి ఆ ముసల్దీ..ఆ ముసల్దానికి వాడు..వుంటాడు.రాముడు అప్పుడప్పుడు అమ్మమ్మదగ్గరకు వెళ్ళివస్తుంటాడు. తన అమ్మామ్మ చావుబతుకుల్లో ఉన్నప్పుడు ఆమె చివరికోరికను అనుసరించి రత్నంనుపెళ్ళి చేసుకుంటాడు.వారిరువురి దాంపత్యం అన్యోన్యంగా జీవిస్తున్ననూ ఎన్నడూ యజమాని వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చెయ్యడు.యజమాని కమలమ్మ అశ్లీల పుస్తకాలు చదవటంతో కలిగిన శారీరకవాంఛలు రాముడిద్వారా తీర్చుకోవాలని,చూపులతో,సరసాలాడుతూ రెండర్థాలు వచ్చేలా మాట్లాడుతూ వీలైనప్పుడల్లా తాకడానికి ప్రయత్నం చేసేది. ఒకసారి తనగదిలో ఏదో బుసకొడుతుందని అరుస్తూ, భయంతో రాముడ్ని కౌగిలించుకుంటుంది.దానితో రాముడు ఆమెనుండిపట్టువిడిపించుకుని మీమీద ఏదో దెయ్యం వాలినట్టుంది పొద్దున్నే రచ్చరేకు తెత్తానుండండి అని దేవునిపటం పక్కలోపెట్టివెళ్ళిపోతాడు.అలా రాముని ప్రవర్తనలో ఏమార్పురాదు.ఎప్పటిలాగే మాట్లాడటం భక్తి,గౌరవాన్ని కలిగే ఉంటాడు.ఎన్నిరకాలుగా రాముడిని గిలిగింతలుపెట్టినా వాడి మనస్సు చలించకుండా ప్రవర్తనలో మార్పురాకపోవడంతో కమలమ్మకు తనకు కాదన్నాడనే కోపంతో రాముడిపై పగను పెంచుకుంటుంది.

రాముడు తనభార్య రత్నానికి నెలలు నిండాయని, ఇంటికి వెళ్తున్నానని యజమానికి చెప్పడంతో,ఆమె కోపంతో కొత్తగౌడుగేదె ఈనకొచ్చిందనీ అది ఈనితే మాయి ఎవరుతీస్తారని,

రకరకాల మాటల్తో తిడుతుండగా తెల్లరాకేవెళ్తానని రాముడు గొడ్లపాకలోకి వెళ్తాడు. తెల్లవారుజామున ఈనినగేదె దూడకు గోళ్ళుగిల్లి,వద్లుదంచిపెట్టి మాయి పారేసి పాలుపితికి ఇంట్లో ఇచ్చి గూడానికి బయలుదేరాతాడు.రాత్రంతా రాముడు గేదెదగ్గరే ఉన్నా మనస్సు రత్నం దగ్గరే ఉంటుంది.తన ఇంటిముందు గుమిగూడిన జనాన్నిచూసి పరిగెత్తుకు వెళ్తాడు. ఆగూడెంలోఒక పెద్దరాత్రి రత్నానికి పురుడొచ్చిందని,శిశువుఅడ్డం తిరిగిందనీ,వైద్యం కోసం సవారీకట్టి ఏరుదాటించాలని భావించి,నీకు కబురుపంపామని మీఅమ్మగారు నువ్వు పట్నం వెళ్ళావని చెప్పిందనీ,చివరిచూపుకు నీవు నోచుకోలేదని రాముడితో అంటాడు.రాముడు తన భార్య చావుకు కారణం తాను నమ్మిన యజమాని కమలమ్మ అని తెలుసుకొని,కోపంతో కత్తిచేత పట్టుకునివెళ్ళి కమలమ్మ ముందునిలబడి'నేను రాత్రి పట్నంఎళ్లేనా?లోగిట్లోలేనూ, నీరెండువేలరూపాయలగేదె కోసం నా పెళ్ళాం పేనం బలిగొంటావా? గేదె పోతే మళ్ళీ సంతలో కొనుకుంటావమ్మా నువ్వు,నేనుపోతే నాలాంటి పాలేరుని నీదగ్గర డబ్బుతో కొనుకుంటావమ్మా? నువ్వు కాని నారత్తిని నేను మళ్ళీ తెచ్చుకోగలనా?నాదగ్గర డబ్బులేదు నీదగ్గర డబ్బుతో రత్తిని తెచ్చినాకు ఇవ్వగలవా?నాపేనం ఇచ్చయినా రత్తిని నేను తెచ్చుకోగలనా?గొప్పింట్లో గేదెపానం కంటె పేదోడిపెల్లాం పానంచవకమ్మా నీదృష్టిలో తప్పునీదికాదు,నా కండలు కరిగించి నీఏభై యకరాల కమతాన్ని అరవైఎకరాలు సేసేను.అందుకే నీకళ్ళు డబ్బుతో పొరలు కమ్మేశాయి. నీకళ్ళు ఎలాతెరిపించాలో నాకుతెలుసు అని చేతిలో ఉన్నకత్తిని ఎగరేసి పట్టుకుంటాడు రాముడు.అప్పుడు కమలమ్మ అరుస్తూ నన్ను చంపకురా ఇలా జరుగుతుందని అనుకోలేదురా అంటూ చేతులు జోడించి ప్రాధేయపడగా'ఛ..నిన్ను చంపుతాననుకున్నావా అమ్మా!అన్నంపెట్టే తల్లిమీద కత్తిఎత్తేంత ఎదవని కాన్నేను నిన్ను కన్నతల్లిగా చూసుకునేవాణ్ణి,కామించేబుద్ధి ఆడి కొంపకూల్చే బుద్ధి నీదమ్మా...నాకలాటియిచేతకాదు,నీకెలాబుద్ధిచెప్పాలో నాకు తెలుసు'అని ఇంటిలోని ఇనుపెట్టెలోని కొంతడబ్బు తీసుకుని పొలందగ్గరికివెళ్తాడు.రాముడు చుట్టూ తాను పెంచిన చెరకుఅరటితోటలు కనబడగా,కోపంతో కత్తిఎత్తిచేతులునొప్పి వచ్చేదాకా కసిగా నరుకుతూ ప్రతి చెరకుగడలో,అరటి బొదల్లో కమలమ్మ కూపాన్ని చూస్తాడు.చివరకు చీకట్లో కలిసిపోతాడు.ఆమర్నాటినుండి రాముడు ఆ ఊరిలోగాని, మకాంలోగాని,లోగిలిలోగాని ఎవరికీ కనిపించకుండా ఊరువిడిచి వెళ్ళిపోతాడు.

రాముడు నూటికి నూరుపాళ్ళు శ్రీరాముడు అంతటివాడే.నీతికి,నిజాయితీకి, నిఖార్సయిన మనిషిగా కన్పిస్తాడు.నమ్మినవారిని మోసంచేయనివ్యక్తిగా,మనమడిగా, పాలేరుగా, మంచిభర్తగా,ఉద్ధారకుడిగా,ఆస్తిని కాపాడేసేవకుడిలా చెడువ్యసనపరులను,వ్యసనాలను

దూరంగా ఉంచిన మనిషిగా,ఆదరించి అన్నం పెట్టినవారికి అన్యాయంచేయని వాడిగా,పరస్త్రీల ఆకర్షణలకు లొంగని మనిషిగా,కష్టపడి పనిచేసేయజమాని అభివృద్ధికి ఆధారమైన పునాదిగా రాముడిపాత్ర చిత్రించబడింది.రాముడి వ్యక్తిత్వాన్ని గురించి'కృష్ణుడిలా బ్రతకరా అని చిలక్కి చెప్పినట్టుచెప్తే విన్నాడు కాదురాముడు.రాముడిలాగే బతుకుతానని అడవులపాలైపోయాడు'అని పూజారి మాటల్లో ఔన్నత్యం గొప్పతనం తెలుస్తుంది.యజమాని మోసానికి బలైపోయి, తనసర్వస్వాన్ని పోగొట్టుకొని తనభార్య మరణానికి కారణమైన యజమానిని మోసం తెలుసుకుని, తిరగబడి అహంకారానికి కారణమైన ధనాన్ని తీసుకుని ఆమె అభివృద్ధికి ఆధారమైన పంటలను ధ్వంసంచేసి,ఊరువిడిచి వెళ్ళిపోయినవ్యక్తిగా,చైతన్యవంతుడైనవ్యక్తిగా,ఆదర్శోన్ముఖమైనపాత్రగా రాముడి పాత్రచిత్రణవుంది.

**రత్నం: –**

దళితకులంలో పుట్టిన స్త్రీ రత్నం.రత్నం భర్త రాముడు.రత్నం తండ్రి అప్పల్రాయుడు. అప్పల్రాయుడి తల్లి అక్కపుత్రమ్మ.పుత్రమ్మ కూతురు కొడుకురాముడు.పుత్రమ్మ తన మనుమడైన రాముడికి,తనఅక్క మనుమరాలు రత్నంతో పెళ్ళిచేస్తుంది.అందరూ రత్నంనురత్తిఅని పిలుస్తారు. రత్నం'చెరికాకుపసల్లా వంపు తిరిగిన చెంపకు చారడేసికళ్లూ... సెంపెంగమొగ్గలాంటి ముక్కూ.. చిరుగాలికి ముఖంమీదికి జారిన ఉంగరాలు తిరిగిన ముంగురులూ...కళ్ళకు నల్లగా మెరిసేకాటుకా..మడమలపైన ఎగిరెగిరిపడేలంగా కుచ్చెళ్ళూ....చూడ్డానికి రత్తి తొలికాపుకు వచ్చిన గున్నమామిడి మొక్కలా'కనిపిస్తుంది.రత్నం రాముడు చిన్నప్పటినుండి కలిసిమెలసి పెరుగుతారు.రత్నంకు రాముడంటే అమితమైనప్రేమ.చిన్ననాటినుండే తనభర్తగా తన సర్వస్వంగా భావిస్తుంది.ఉగాదికి కొత్తబట్టలు కట్టుకున్న రాముడ్ని'ఈవేసమేంటి?గ్లేస్కామల్లు పంచీ సిలుకు సొక్కా తొడిగేవ్,పెల్లికొడుకులాగా?పండగముత్తాబా?పెల్లి సూపులకెల్లోచ్చేవా?' అని రత్నం ఆటపట్టిస్తుంది.

రత్నం రాముడుల పెళ్ళైనతర్వాత యజమాని కమలమ్మ దర్శనానికి వెళ్తారు.ఆభార్యభర్త లిద్దరూ యజమాని పొలమే ఇల్లుగా,ఇల్లేపొలంగా అన్యోన్యంగా,పాలునీళ్ళలా కలిసిపోతారు. రాత్రికి తనభర్త ఇంటికి రాకపోతే తానే భర్త దగ్గరికి ఏరుదాటి మకాందగ్గరకు వెళ్తుంది రత్నం. ఒకసారి తిండిగింజల కోసం వచ్చిన రత్నానిచూసి'పరికిణీ కచ్చాపోసి బిగించి వోణిని నడుంలోకి దోపుకొని తట్టనెత్తిని పెట్టుకున్న రత్తినిచూసి పల్లెలోని అందం అంతా రత్తిలోనే దాగి వుందని పిస్తుందని'కమలమ్మ అనుకుంటుంది.రాముడికి కమలమ్మకు అక్రమసంబంధం ఉందనే ప్రచారం తెలిసిన రత్నం తనభర్తను ధైర్యంగా నిలదీస్తుంది.ఈవిషయమై మరొకవ్యక్తి నారాయుడిని

అడగ్గా,అదంతా ఒట్టిప్రచారం అని చెప్పగా మిక్కిలిఆనందాన్ని పొందుతుంది.తొలుత మంగమ్మనుహత్య చేసింది తన భర్తేనని అనుమానించినా,చివరకు నిజం తెలియడంతో సంతోషపడుతుంది రత్నం.యజమాని పొలంలో వేసిన పంటకుప్ప తగలపడుతున్నప్పుడు దానిని ఆర్పేక్రమంలో భర్తకు అందంగా నిలుస్తుంది.తనభర్త నిర్లక్ష్యంవల్ల కుప్పకాలిపోయిందని పెద్దలు అంటుంటే ఆ తప్పును రత్నం తనమీద వేసుకోడానికి'ఆడిసేతనామెళ్ళో తాళికట్టించుకున్న యేళ మంచిదికాదు.నాపాదం శనిపాదం..నేను అడుగుపెట్టగానే మా అమ్మమ్మపోయింది. పొలంలో మోటార్ పోయింది ఏడాది తిరక్కుండానే కుప్పలు తగలబెట్టేరు.నేపోతేనేకాని ఈ శనిపోదమ్మా..?ఆ తగలబెట్టినోళ్ళు నన్ను తగలబెట్టినా తమరి కమతం పచ్చగా ఉండేది.నా రాముడు మాటపడాల్సిచ్చేదికాదు'అని జీరపోయినగొంతుతో అంటుంది.నెలలు నిండిన రత్నం ప్రసవవేదన పడుతతుండగా పక్కింటిఇల్లాలు సహాయం చేస్తుంటారు.ఆ సమయంలో తనభర్త రాముడు తనపక్కన ఉంటే బాగుణ్ణు అనిపించిరాముడు వచ్చాడా?అని అడుగుతుంది.రాకపోతే రాముడికి రమ్మని కబురుపంపమని చెప్తుంది.తొలిచూలుకాన్పు కావడంతో శిశువు అడ్డం తిరగడంవలన,సందకాణ్ణించినొప్పులుపడుతూ,ఏమితెలియని పరిస్థితిలో అలసిపోయి తోటకూర కాడలావాడిపోతూ,రాముని రాకకై ఎదురుచూస్తూనే చివరిశ్వాసను విడుస్తుంది రత్నం.గొప్పింట్లో గేదెపానంకంటే పేదోడి పెల్లాంపానం చవకమ్మా?అనేమాట రత్నం చావుకు కారణంగా రచయిత చిత్రించాడు.

అచ్చమైన,స్వచ్ఛమైన పల్లెటూరి దళిత ఆడబడుచు రత్నం చలాకీగా,హుషారుగా గెంతుతూ,ఆడుతూ,పాడుతూ,అమాయకత్వంనిండిన స్త్రీ రత్నం.చిన్ననాటినుండి రాముడ్ని భర్తగా భావించి పెళ్ళిచేసుకున్న యువతి.భర్తను తప్పుబట్టి, తిడుతున్నారని బాధపడుతూ ఆ తప్పులన్నింటిని తనమీదే వేసుకున్న భార్యగా,తొలిచూలుకాన్పు సమయంలో తనభర్త తనదగ్గర ఉంటే ధైర్యంగా ఉంటుందని భావించిన భార్యగా,నిజమైన భారతీయ గ్రామీణపు ఇల్లాలుగా, ఆదర్శోన్ముఖమైనపాత్రగా రత్నం పాత్ర కనిపిస్తుంది.

**పుత్రమ్మ: –**

దళితగూడెంలోని దళితవృద్ధస్త్రీ పుత్రమ్మ.అందరినీ కోల్పోయి ఒంటరిగా వృద్ధాప్యంతో ఉన్న సమయంలో కూతురు మరణించడంతో,అల్లుడువేరే పెళ్ళిచేసుకుని పుట్టిన మగబిడ్డను అనాధను చేస్తాడు.పుత్రమ్మ ఆమగబిడ్డను పెంచిపెద్దచేస్తుంది.రాయలుదొర ఇంటిలో పుత్రమ్మ పనిమనిషిగా జీవిస్తుంది.తన మనమడిని ఆ ఇంటిలో పశువుల కాపరిగా చేర్పిస్తుంది.రాముడు అంటే పుత్రమ్మకు ప్రాణం.పుత్రమ్మ తన మనమడు పెద్దవాడైన తర్వాత ఇంటికి రావడంలేదని

'కాతంత ఇంటికొత్తాపోతాఉండరా...ఆగొడ్లపాకలో తొంగునే బదులు ఇంటికొచ్చి తొంగుని పొద్దునేపోకూడదా!పాలేర్తనం నువ్వొక్కడివే సేత్తన్నావా...'అని గట్టిగా చెప్తుంది.ఉట్టిమీద కుండలోని పేలాలు,బెల్లంతీసి తినమని ప్రేమతో పెడుతుంది.పుత్రమ్మకు వయస్సుమళ్ళడంతో కూలి పనులకు వెళ్ళదు.తనకు తోడుగా తన అక్క మనమరాలు రత్నాన్ని తీసుకువస్తుంది.రాముడు, రత్నంల మాటలకు సరదాలు చూసి ఆనందపడ్తుంది.తనచివరికోర్కెగా రాముడు రత్నంల పెళ్ళిచేసుకోమనిచెప్తుంది.చావుబతుకుల్లో ఉన్నపుత్రమ్మ,పెళ్ళిచేసుకున్న మనమడు, మనమరాలినీ కళ్ళారాచూసుకుని దీవించి,తన మనమడిని ఒక ఇంటివాడిని చేసాననే సంతృప్తితో ఆనందంగా కన్నుమూస్తుంది.

పుత్రమ్మ ఎవరూలేని ఒంటరి స్త్రీ అయిననూ ధైర్యంగా బతికింది.కూతురు మరణంతో అనాథగా మిగిలిన మనమడిని తీసుకునివచ్చిపెంచిపెద్దచేయటమేగాక,ఒకఇంటివాడిని చేస్తుంది.'కన్నవారి ప్రేమకన్నా పెంచినవారి మమకారం ఎక్కువ'అనే మాట పుత్రమ్మవంటి మహిళలలో నూటికి నూరుపాళ్ళు సమంజసం.ఒంటరిదైనా,ధైర్యంగలస్త్రీగా,పెంచినవారిపై ప్రేమను పంచిన మాతృమూర్తిగా,బంధుత్వాలను కలుపుకునే పెద్దగా, మనమడినో మనమరాలినీ ఇద్దరినీ ప్రేమగా చూసినఅమ్మమ్మగా,నమ్మకస్తురాలైన పనిమనిషిగా,రాముడు రత్నంల ప్రేమను ఇరువురికి తెలియజెప్పే మధ్యవర్తిగా,ఆత్మీయానురాగాలను పంచిన తల్లిగా,ఆదర్శోన్ముఖమైన పాత్రగా పుత్రమ్మపాత్రను చిత్రించారు.

**సీతాలు: –**

సీతాలు భర్త వీరిగాడు.ఆమె ఒక దళిత స్త్రీ.తనభర్త ఊరిప్రెసిడెంట్‌దగ్గర పాలేరుగా ఉంటాడు.సీతాలుకూడా ఆ యజమాని దగ్గరే పొలంపనులు, కూలిపనులు చేసుకుంటూ వుంటుంది.సీతాలుఅందాన్ని చూసిన ప్రెసిడెంట్ పాకలోకి పిలిచి సీతాలు చెయ్యిపట్టుకుంటాడు. దానికి సీతాలు ఎదురుతిరిగి'పెద్దోరు మిలాంటిరికిదేం బుద్దండి?కూటికోసమని పన్లో కొచ్చేంగానీ, కులం సెరుపుకొందికి కావు?మాది తక్కువ కులమేయినా మాకూగుణము వుంటుంది.మా మావకి తెలిస్తే గొడవ సానాదూరం పోద్ది!అని చీవాట్లు పెట్టివెళ్ళిపోయింది'ఎలాగైనా సీతాలును అనుభవించాలని ప్రెసిడెంట్ రాత్రిపూట సీతాలును కుప్పదగ్గర కాపలాగా ఉన్న వీరగాడికి ముంతతెమ్మని కబురంపుతాడు.వీరగాడికి ఏదో పనిచెప్పి పక్కఊరికి పంపిస్తాడు.ముంతతెచ్చిన సీతాలును బలవంతంగా చెరిపేస్తాడు ప్రెసిడెంట్.ఆఅవమానం తట్టుకోలేక సీతాలు బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంటుంది.

సీతాలు గుండెధైర్యం గలస్త్రీ.యజమాని అయిన ప్రెసిడెంట్‌ను ఎదిరిస్తుంది.కులంకన్నా గుణం ముఖ్యమని చెప్తుంది.కూటికోసమే కూలి పనికొస్తున్నాంగానీ,కులాన్ని నాశనం చేయటానికి

కాదనీ,పడుపువృత్తిచేసి సంపాదించటానికి రావటంలేదనీ,తన చెయ్యిపట్టుకున్న విషయం తన భర్తకు చెపితేచాలా పెద్దగొడవ అవుతుందనీ బెదిరిస్తూ,ధైర్యంగా నిలబడి,ఎదిరించిన పాత్రగా, ఆదర్శోన్ముఖమైనపాత్రగా సీతాలు పాత్రవుంది.

రవళి నవలలో రవళి,ప్రసాద్.

**రవళి:–**

రవళి నవలలోరవళి అభ్యుదయభావాలుగల యువతి.సాహిత్యంలో 32సంవత్సరాలకు అకాడమీ బహుమతిని పొందిరచయిత్రిగా ఎదిగిన యువతిపాత్ర రవళి.'నుదుటి పావలాఅంత బొట్టు.ఆమెనడకకులయంగా,వొయ్యారంగా ఊగేవాలుజడ,శరీరానికినప్పేకాశ్మీర్‌సిల్కుచీరా, మోచేతులదాకా బ్లౌజూ,తగుమాత్రమేఎత్తు,ఎత్తుకుతగినవొళ్ళు అన్నిటికీ మించి ఆమె కళ్ళల్లో, ఒకరమైన తీక్షణతా,ఒక్కక్షణం ఆగిమరీ చూడాలనిపించే ఆకర్షణఉంది.ఆమెను ఎవరు ఎప్పుడు చూసిన అందంగానే ఉంటుంది.ఆమె ఏమగాడివంకైనాచూస్తే ఎంతటివాడైనా ఒక్కక్షణం రవళిని చూడకుండా వెళ్ళలేడు.ఆమెలో ఏదోహుందాతనంఉంది.రవళి స్నేహితులందరూ ఆల్ట్రామోడరల్స్‌గా ఉన్ననూ రవళి అంటే ఇష్టమేగాక గౌరవంకూడా,రవళిచక్కని మాటకారి వాస్తవాన్ని గ్రహించే మనిషి ఊహల్లో జీవించటం కంటే ప్రాక్టికల్స్‌గా ఆలోచించగలిగే యువతి.

రవళికి చిన్నతనంలో తల్లిదండ్రులు చనిపోవడంతో తాతదగ్గరే పెరుగుతుంది.పై చదువుకోసం హైద్రాబాద్‌లో ఉంటుంది.రవళికి కావల్సినంత స్వేచ్ఛ ఉన్నప్పటికీ విచ్చలవిడిగా తిరిగే అమ్మాయికాదు.సాహిత్యం అంటే ఇష్టం మార్కెట్‌లోకి వచ్చే కొత్త నవలనుకొని,చదివి రచయితకు ఉత్తరంద్వారా స్పందనను తెల్పుతుంది.అలా రవి అనే యువరచయితతో పరిచయమవటమేగాక,అభిమానియై,సహజీవనం చేయటానికి సిద్ధపడుతుంది.కాని ఆ రచయిత రవళిని అనుభవించుదామని అనుకుంటున్నాడని గ్రహిస్తుంది.రవళిధైర్యానికి,నిర్భయంగా మాట్లాడుతున్న తీరుచూసి భయపడిన రచయిత ఈ సంఘటనతో నవలరాసి సమాధానం చెప్తానంటాడు.ఆ నవలలో నాయిక నవలాంతంలో ఆత్మహత్యచేసుకోవటం,పరోక్షంగా రవళికి చెప్తాడు.రవళి ఆవేశపడకుండా ఆలోచించి రచయిత్రి కావాలని నిర్ణయించుకుంటుంది.రవళి సాహిత్యాన్ని బాగాచదువుతుంది.స్నేహితురాలుభర్త ఒక రచయిత.అతనికి శిష్యురాలై రచనలు చేస్తుంది.రవళి పదిసంవత్సరాలలో రచయిత్రిగా అనేక కథలు,నవలలు రాస్తుంది.ఆమె రాసిన రచనలు ప్రచురించని పత్రికలు లేవనవచ్చు.తర్వాత రచయిత్రలమధ్య వేదికలెక్కి మాట్లాడటంతో మంచివక్తగా పేరొందుతుంది.

రవళి తనతాతకు ఆరోగ్యం బాగుండలేదని,ఒంటరిగా ఉంటున్నాడని అక్కడే వుంటుంది. అనేక పుస్తకాలు చదివి తాతకు వినిపించటమే,చర్చిస్తుంది.తాతఅనుభవంతో చెప్పినమాటలు సమాజం,ధర్మం,ధైర్యం,ధనవంతుడు,రచనల గురించి ఇచ్చిన సలహాలు శ్రద్ధగా ఆచరిస్తుంది. చివరిక్షణంలో తాత వెంట ఉంటుంది.కొడుకుగా రవళి అన్నికార్యక్రమాలు,కర్మకాండ, దశదానాలు,పెట్టిస్తుంది.పూర్ణిమ దంపతులవెంట వారింటికి వెళ్తుంది.రవళి ఎగ్జిబిషన్‌కు వెళ్ళినప్పుడు స్నేహితురాలు మంజు అన్న ప్రసాద్‌తో పరిచయం స్నేహంగా మారుతుంది. ఆదిలాబాద్‌లోని గోండుల జీవితం గురించి నవల రాయాలని భావించి ప్రసాద్ సహాయంతో తోడుతో ఫీల్డువర్కుకు వెళ్తుంది.అప్పుడు రాసిన రెండు నవలలు మంచిపేరు రావడమేగాక అకాడమీ అవార్డు వస్తుంది.ఢిల్లిలో బహుమతిని తీసుకోడానికి వెళ్ళిన కార్యక్రమంలో న్యూస్‌రిపోర్టర్‌గా వచ్చిన వ్యక్తి,ఒకనాడు తాను అభిమానించిన రచయిత రవిని గుర్తిస్తుంది. అతను అన్నివిధాల ఆశ్రయాన్ని కోల్పోయి ఉంటాడు.రవళికి వివాహం కాలేదని దగ్గరవటానికి ప్రయత్నిస్తున్నాడని గ్రహించిన రవళి తనవెంట స్వగ్రామానికి రవిని తీసుకువచ్చి చిన్నప్పుడు ఆడుకున్న బొమ్మలు,కొయ్యగుర్రం,సైకిల్‌లను చూపిస్తూ తాత,తల్లిదండ్రుల గురించిచెప్తూ'మనిషి ఎదగనప్పుడు కొన్ని వస్తువులకు విలువనిస్తాడు ఎదిగాక వాటి సంగతి పట్టించుకోకపోవచ్చు, వాటి అవసరంలేకపోవచ్చు,వాటి అవసరం లేకపోవచ్చు'అని సూటిగా స్పష్టంగా రవికి తానుచేసిన తప్పు తెలుసుకునేలా చూస్తుంది.రవళి చివరకు తన ఎదుగుదలకు,రచనావ్యాసంగంలో తోడునీడగానిల్చి ప్రోత్సహించిన ప్రసాద్‌ను తనజీవితభాగస్వామిగా చేసుకోవడానికి నిర్ణయించుకుని ముందడుగు వేస్తుంది.

రవళి విద్యార్థిగా,యువతిగా,రచయిత్రిగా,కుటుంబబాధ్యతలుచూసేమహిళగా, స్నేహితురాలిగా,గోండుల జీవితాలను దగ్గరుండి చూసిన సంస్కగా,మేధావిగా,ఆత్మీయురాలిగా, అభ్యుదయభావాలున్న మహిళగా,ఎన్నో వైవిధ్యముఖీనమైనప్రజ్ఞను కల్గిన పాత్రగా రవళి కన్పిస్తుంది.వాస్తవాన్ని చెప్పడంకంటే అనుభవపూర్వకంగా తాను చేసిన తప్పును తప్పుఅని తెల్సుకునేటట్లు విజ్ఞతతో తెలియజెప్పిన పాత్రగా రవళి చూపించినదారి మార్గదర్శకంగా వుందని తెలియజెప్పాలనే భావంతో రచయిత సి.యస్.రావు రవళిపాత్రను చిత్రించారు.

**ప్రసాద్:–**

ప్రసాద్ వయస్సు 35సంవత్సరాలు.తల్లి యశోదమ్మ,చెల్లెలు మంజు.మేనల్లుడు మురళీ, ఎం.బి.ఎ.ను స్టేట్స్‌లో చదువుకుని,సొంతంగా ఇండస్ట్రీ పెట్టుకుని బాగా సంపాదిస్తూ హాయిగా ఉంటాడు.పెళ్ళికాని యువకుడు.బాగా సంపాదించాలనే కోరికకంటే జీవితాన్ని హాయిగా

గడపాలనుకునే యువకుడు.కాలేజిరోజుల నుండీ కల్సరల్ ఏక్టివిటీస్ అంటే ఇష్టపడేవాడు. మూడేళ్ళు అమెరికాలో ఉండివచ్చిన ఆ కల్చరర్‌ను తన ఒంటికి పట్టించుకోనివాడు. కవులన్నా, కళాకారులన్న అభిమానమేగాక పుస్తకపఠనం ఎక్కువగా చేస్తాడు.సొంతలైబ్రెరీ వుంటుంది. మార్కెట్‌లోకి వచ్చే కొత్తపుస్తకాల్నికొని చదువుతుంటాడు.ఒకసారి రవళి రాసిన పుస్తకంకొని చదువగా నచ్చడంతో రవళి రాసిన పుస్తకాలన్నింటినికొని చదివేవాడు.

ప్రసాద్ తన కుటుంబాన్ని తీసుకుని ఎగ్జిబిషన్‌కు వెళ్తాడు.అక్కడ ఓదొంగకుర్రాడు రవళిబ్యాగ్‌ను లాక్కొని పరిగెత్తుతుంటే,వెంబడించి పట్టుకుని ఆమెకు అప్పగిస్తాడు.అప్పుడు అక్కడికి మంజువచ్చి పలకరించి తన క్లాస్‌మేట్స్ అని స్నేహితురాలని రవళిని పరిచయం చేస్తుంది ప్రసాద్‌కు.రవళికూడా వారితో కలిసి ప్రసాద్ ఇంటికి వెళ్తుంది.ప్రసాద్ ఇంటిగోడలకి చెక్కపెయింటింగ్స్ గదిమూలల్లో మక్కాలు బల్లలమీద మనీప్లాంట్స్,అల్మరాల్లో పుస్తకాలకింద మొత్తటికాశ్మీర్ తివాసీ,చూడ్డానికీ గదీ.ఇల్లు,మొత్తం కూడా చక్కగాఉంటుంది.వాటిని చూసి ప్రసాద్ మంచిటేస్ట్‌గలవారని రవళి మెచ్చుకుంటుంది.

ప్రసాద్ నవలలు,సాహిత్యం గురించి ఇతర భాషల్లోని రచయితల శ్రమను పరిశీలనను గురించి రవళితో విమర్శనాత్మకంగా చర్చిస్తాడు.అలా ప్రసాద్ రవళి దగ్గరై స్నేహితులౌతారు. రవళి గోండుల జీవితాలను గురించి నవల రాయాలని భావించి పరిశీలనకోసం ప్రసాద్ సహాయం కోరుతుంది.తనకు బాగా తెలిసిన జాయింట్ కలెక్టర్ సహాయంతో ఆదిలాబాద్‌లోని గోండువారి బతుకుల్ని,సంస్కృతిసంప్రదాయాలను పరిశీలించడంకోసం ప్రసాద్ తోడుగా నాలుగైదురోజులు ఆ ప్రాంతం అంతా తిరిగి విషయపరిశీలన చేస్తుంది రవళి. తిరిగి వచ్చేటప్పుడు రవళి మీ బంధువా అని జాయింట్ కలెక్టర్ అడగ్గా అంతకంటే ఎక్కువ అని సమాధానమిస్తాడు ప్రసాద్.ఫీల్డువర్క్‌చేసి సేకరించిన సమాచారంతో రవళి చేత రెండు నవలలు దగ్గరుండి పూర్తి చేయిస్తాడు.ఆ నవలలు రవళికి గొప్పపేరును మాత్రమేగాక అకాడమీ అవార్డును పొందుతాయి. రవళి ఆరెండు నవలా పుస్తకాలు ప్రసాద్‌కు ఇస్తూవాటిమీద 'ప్రతిగొప్ప వ్యక్తి వెనుకా ఒకస్త్రీ వుంటుందంటారు.నా వెనుక మాత్రం మీరే ఉన్నారు'అని రాసి సంతకం చేసిన రవళిపేరును చూస్తాడు.వాటిని చదువుకుని మీరు నిజంగా రచయిత్రే అంటూ ఆమె కుడిచేతిని తీసుకుని నిస్సంకోచంగా ముద్దుపెట్టుకుంటాడు ప్రసాద్.ఢిల్లీలో అవార్డు తీసుకుని ఇంటికి వచ్చిన రవళిని అభినందించడానికి ప్రసాద్ వాళ్ళింటికి వెళ్లగా,తనకు కాబోయే శ్రీవారు ప్రసాద్‌ను పరిచయం చేస్తానని రవికి చెప్తుంది రవళి.రవళి తన జీవిత భాగస్వామిగా ప్రసాద్‌ను కోరుకుంటుంది.

ప్రసాద్ యువకునిగా,విదేశాలలో చదువుకున్న భారతీయసంస్కృతినిమరచిపోనివ్యక్తిగా, బిజినెస్ మ్యాన్‌గా,వ్యాపారం చేస్తున్ననూ డబ్బు వ్యామోహం లేనివాడిగా,కవులను,కళాకారులను

గౌరవించే వ్యక్తిగా,కళారాధకునిగా,తల్లిని చక్కగా చూసుకునే కొడుకుగా,చెల్లెలి ఆప్యాయంగా చూసేఅన్నగా,మేనల్లుడిని ప్రేమగా చూసే మేనమామగా,చక్కని పాఠకునిగా,సహాయపడేవ్యక్తిగా, తనకు నచ్చిన భాగస్వామిని తనజీవితంలోకి ఆహ్వానంపల్కిన యువకునిగా,సమాజానికి ఆదర్శప్రాయంగా నిలిచిన అభ్యుదయభావాలుగల వ్యక్తిగా ప్రసాద్ పాత్ర చిత్రణ జరిగింది.

ప్రేమమజిలీలు నవలలో అభినేత్రి,ఇందిర,షీలా,లత,నీరజ

**అభినేత్రి: –**

అభినేత్రి అక్క నరసమ్మ.వారిద్దరూ తిమ్మరాజుగారనే తాసీల్ధారుగారిఉంపుడుగత్తె కూతుర్లు అభినేత్రి అక్కతోతో కలిసిఉంటూ,కాలేజిలో బి.యస్.సి చదువుతుంది.ఆమె క్లాస్‌మేట్ నారాయణరావు.అభినేత్రి అందగత్తె గాయని,నర్తకి,కొనతేరిన ముక్కు చూసేకొద్దీచూడాలనిపించే అందంఆమెది.ఆమె సన్నమూకాదు,లావుకాదూ,అయినాఆమె నాజూకుకుమరోరూపం యవ్వనం ముచ్చటపడింది ఆడదై పుడితే అభినేత్రి.ఆమెక్లాసులోకిరాగానే నిండుగా కప్పుకుని తలవంచుకుని క్లాసులోకి వచ్చేది.క్లాసుకాగానే మళ్ళీ అలాగే బయటికి వెళ్ళిపోయేది.ఎవరితోటి మాట్లాడటంకానీ, తనతోటి వారిని జోక్‌చేయడంకానీ,ఫ్రీగా కాలేజిలో ఎప్పుడూ కనిపించదు.కాలేజివార్షికోత్సవంలో అభినేత్రినృత్యం చాలా అధ్భుతంగా ఉంటుంది.ఆమె హావభావాలు,పదవిన్యాసం,వివిధ భంగిమల ప్రేక్షకుల మన్ననలను అందుకుంది.ఆనృత్యాన్ని చూసి నారాయణరావు ముగ్ధుడై పరిచయం పెంచుకుంటాడు.అభినేత్రికి బాగాదగ్గరై ఏకాంతంగా ఒకరికొకరు దగ్గరవుతారు. పెళ్ళిచేసుకోకుంటానని మాటకూడా ఇస్తాడు.ఆవిషయాన్ని తండ్రికి చెప్పగా ఆమె వివరాలు కనుకుంటాడు.అప్పుడు అభినేత్రి ఒక వేశ్యకుటుంబంలో పుట్టినపిల్ల అని తెలుస్తుంది.తండ్రి ఆదేశంతో నారాయణరావు మేనమామ కూతుర్ని పెళ్ళిచేసుకుంటాడు.అభినేత్రి మరెవరితోటి ప్రేమలోపడలేదు.పెళ్ళిచేసుకోలేదని,గజ్జెకట్టి ప్రదర్శన ఇవ్వలేదు.సంఘసేవకురాలిగా జీవిస్తూ తనను తాను మరచిపోయి సంఘంకోసమే బతుకుతుంది.పదిమంది మగవాళ్ళమధ్య ఆమెకలిసి తిరుగుతున్నా ఆమె శీలాన్ని గురించి మాట్లాడగలిగిన వారుకానీ,వేలెత్తి చూపగలిగినవారుకానీ లేరు.ఆమె నిప్పు అని అందరికీ తెలుసని నారాయణరావు తన కొడుకుతో చెప్తాడు.

అభినేత్రి చెల్లెలిగా,విద్యార్థిగా,యువతిగా,నారాయణరావును ప్రేమించిన ప్రేమికురాలిగా,తనను ప్రేమించిపెళ్ళిచేసుకుంటానని మాటిచ్చిమోసం చేసిననూ పల్లెత్తు మాటఅనని ప్రేయసిగా,వేశ్యకులంలో పుట్టిన తులసి మొక్కలా తనశీలాన్ని కాపాడుకునే స్త్రీగా, సంఘసేవకురాలిగా,జీవితాన్ని కొనసాగించిన స్త్రీమూర్తిగా,తన జీవితంలో ప్రేమ,పెళ్లిఅనేవాటిని త్యజించి సంఘసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహిళామణిగా,ఆదర్శోన్ముఖమైన మహిళగా అభినేత్రి పాత్ర ఉంది.

**ఇందిర: –**

ఇందిర రీసెర్చిస్కాలర్‌గా,యూనివర్సిటీలో ప్రొఫెసర్ మిశ్రాదగ్గర చదువుతుంది.ఆ యూనివర్సిటిలోనే ఎం.ఎస్.సి చదవటం కోసం నారాయణరావు చేరతాడు. అక్కడ ఉన్న చాలామంది అమ్మాయిల కంటే ఇందిర అందంగా ఉంటుంది.అందానికే మెరుగులు దిద్దేఅందం ఆమెది. ఆమె చీరకట్టు, నడక తీరుచూసేకొద్ది, చూడాలనిపిస్తుంది.సన్నంగా, ఉన్నా అందులో ఏదో లావణ్యం ఉంది.ఆమె నడుస్తుంటే ఎక్కుపెట్టిన విల్లును వదిలిన చూపులంత తీక్షణంగా ఉండేది. బాబ్డ్‌హెయిర్‌తో అధునాతనంవుట్టిపడేట్టు ఉండేది.ఆమె పక్కన నడవడానికి ఆమెతో మాట్లాడడానికి ఏ స్టూడెంటయినా సరదాపడతారు. ఇందిర అందంగా నవ్వితే ఆ నవ్వులో ఎంతో ఓర్పు,మంచితనం, అన్నింటికి మించి స్నేహం కనిపిస్తాయి.

మిశ్రాపెట్టిన టెస్ట్‌లో నారాయణరావు ఫస్టురావడంతో మెచ్చుకుంటూ తన ప్రక్కనున్న షి ఈజ్ మిస్ ఇందిర రీసెర్చిస్కాలర్ ,షి విల్ హెల్ప్‌యూ అని పరిచయం చేస్తాడు.అలా ఇందిర సబ్జెక్టుకు సంబందించిన పుస్తకాలు కొన్ని ఇస్తూ ఏ అధ్యాయాలు చదవాలో కూడా వివరిస్తూ, తాను ఎం.ఎస్.సి చదివినప్పుడు రాసుకున్న నోట్సులు ఇచ్చేది.ఇందిర అంటే గౌరవం. అభిమానం పెరుగుతాయి నారాయణరావుకు ఇద్దరూ కలిసిలైబ్రెరికి వెళ్ళటం, మార్నింగ్ వాకింగ్ వెళ్ళటం, సినిమాలకు షికారులకు, టాంగాలో తిరుగుతుంటారు.ఒకసారి సినిమాకి వెళ్ళివస్తుండగా వర్షంతోనూ,గాలిలోనూ బయలుదేరటం మంచిదికాదని,భావించిహోటల్ ఆ రాత్రికి ఒకే గదిలో ఉంటారు.హోటల్‌వాడిచ్చిన టవల్స్‌తో తలను తుడుచుకని ఎవరిబెడ్‌లమీద వారుపడుకుని మాట్లాడుకుంటుండగా పెద్దఉరుమురావడంతో ఇందిర బయపడి నారాయణ రావును కౌగిలించుకుంటుంది.అలావారిద్దరు ఆరాత్రేకాక మరెన్నో రాత్రుళ్ళుగా గడుపుతారు.

ఇందిర థీసెస్‌సబ్మిట్‌చేయటం, నారాయణరావు ఎం.ఎస్.సి ఫైనల్ పరీక్షలు కూడా అవడంతో ఇద్దరూకలిసి బయలుదేరుతారు.దారిమధ్యలో హోటల్లో దిగి ఒకరిఒడిలో మరొకరు పడుకున్నప్పుడు ఇందిర తనకు అమ్మానాన్నలేరని, అన్నగారింట్లో ఉంటునాన్నని, ఇంటికెళ్ళాక తనను మర్చిపోకుండామీ పెద్దవాళ్ళతో మాట్లాడి ఒప్పించి, మీదాన్ని చేసుకోవాలని అంటుంది’ఆ మాటలకు నారాయణరావు మౌనంగా నిలబడి తనకు పెళ్ళయిందని రెండోభార్యగా చేసుకుంటానని చెప్పడంతోఓ “ఇందిర నెత్తిన పిడుగుపడినట్లనిపించి, మీఅప్లికేషన్‌లో అన్ మేరీడ్ అని రాసుంది పెళ్లయిన వాడిని అని ముందుగా చెప్పక్కర్లేదూ? ఇంతమోసగాడివని అనుకోలేదు.యు ఆర్ ఏ క్రూక్ ఛీట్‌నిలువెల్లా విషయే నువ్వు నన్ను మోసం చేసావు. నా జీవితాన్ని నాశనం చేసావంటూ విరుచుకుపడుతుంది.తాను రెండో భార్యగా ఎవరికీ కాలేనని

రెండవ మగవాడు తనకక్కర్లేదని, తాను తలుచుకుంటే నీ జీవితాన్ని నాశనం చేయగలనని, ప్రొఫెసర్‌తో చెబితే నీకు థర్డుక్లాసే వస్తుందని, తనను బలవంతంగా తీసుకొచ్చి రేప్‌చేసావని అరెస్ట్ చేయింగలనని కానీ నిన్ను ఏమిచేయదలచుకోలేదు ఎందుకోతెలుసా? ఒకనాడు నిన్ను మనసారా ప్రేమించిన పాపానికి, జరిగిందంతా శాపంగా, భరించదలచి, నీకు అపకారం చేయలేను, చేతకాదు గెటవుట్ అని బోరున ఏడవటం ఇందిర ఆరంభిస్తుంది. ఇందిర చెప్పినవిధంగానేపెళ్ళిచేసుకోకుండా ఒక పాఠశాలనునెలకొల్పి నిర్వాహకురాలిగా ఉండి పేదవిద్యార్థులకు విద్యాదానం చేస్తుంది.

ఇందిర స్కాలర్‌గా, ప్రొపెసర్‌మెప్పు పొందిన విద్యార్థిగా, ఆరోగ్యసూత్రాలు పాటంచే యువతిగా, తల్లిదండ్రులు లేకపోయినా అన్న ఇంటిలో ఉండి పెద్దచదువులు చదువుకున్న యువతిగా, ప్రేమలో పడినస్త్రీగా, ప్రేమికుడుమోసం చేసాడని తెలిసిననూ అతని జీవితాన్ని నాశనం చేసే అవకాశం ఉన్నప్పటికి ఆపని చేయని ప్రేయసిగా, తనకు రంబఎడవ మగాడికి భర్తగా తనకు అక్కర్లేదని చెప్పినమాట ప్రకారంగానే పెళ్ళిచేసుకోకుండానే ఉండిపోయిన మహిళగా, పాఠశాలను స్థాపించిన నిర్వాహకురాలిగా, పేదపిల్లలకు విద్యాదానం చేసే విద్యావేత్తగా, ఆదర్శోన్ముఖమైన పాత్రగా ఇందిరపాత్రచిత్రణ వుంది.

**షీలా:**

షీలా విదేశాలలో పుట్టిపెరిగింది. చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తాత దగ్గరే పెరుగుతుంది. ఆమె తాతది గుజరాతీ కుటుంబం. అయినప్పటికి హైద్రాబాద్‌లోఫ్యాక్టరీ స్థాపించగా,ఆఫ్యాక్టరీలో నారాయణరావు నమ్మకస్తుడైన ఉద్యోగిగా ఉంటాడు. షీలా ఎం.బి.ఏ పాసవుతుంది. సిగ్గుతక్కువ. కావాల్సింది అడిగేధైర్యం,పచ్చిగాకవ్వించే చనువు షీలాసొత్తు. ఏది ఏమైనా ఆమె వేషంలోనూ,మాటల్లోనూ,ప్రవర్తనలోనూ ఆడతనంకంటే మగతనం ఎక్కువగా కనబడుతుంది.

షీలా చ దువుపూర్తనాక హైద్రాబాద్ వస్తుంది. హైద్రాబాద్‌లోని అన్ని టూరిస్ట్ ప్రదేశాలు చూపించమని నారాయణరావును యజమాని ఆదేశిస్తాడు. ఇద్దరూ కారులోరెండుమూడురోజులు ఉదయం బయలుదేరి వెళ్ళటం చూడాల్సినప్రాంతాన్ని చూడటం,మధ్యాహ్నం హొటల్‌లోలంచ్ తీసుకోవటం,కారులో తిరిగేటప్పుడు హోటల్‌కు వెళ్ళినప్పుడు ఓపెన్‌గాస్మోక్‌చేయటం, భోజనంతోపాటు డ్రింక్స్ తీసుకునేది. మంచిమూడ్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా డ్రింక్స్ తీసుకుని జాలీగా ఉంటూ నారాయణరావును గట్టిగా కౌగిలించుకోవడంతో ఆసమయంలో ఇద్దరూ ఒక్కటవుతారు. తనతాత ఆఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ షీలాకు అప్పజెప్పతూ నారాయణరావుకు

పదిశాతం వాటా కల్పించి ఇద్దరూ జాగ్రత్తగా మేనేజ్‌చేసుకోమని చెప్పి వేరేఫ్యాక్టరీస్టార్టు చేయాలని గుజరాత్ వెళ్లిపోతాడు.

షీలాయజమానిగా,తన కిందపనిచేసే ఉద్యోగిగానే నారాయణరావును చూసేది. యజమానిగా ఆమె సంతోషానికి, వినోదానికి సంబంధించిన ఆదేశాలు ఇస్తూ,ఆటబొమ్మలా చూస్తూ,పగలూరేయీ అనే తేడాలేకుండానే ప్రవర్తించేది.తనగదిలోకి పిలిచిగట్టిగా కౌగలించుకున్నప్పుడు తనకు పెళ్లి అయ్యిందని నారాయణరావు చెప్పగా, యూసిల్లీమాన్ నిన్ను పెళ్ళాడనులే, ఇటీజ్ జస్ట్ ఫర్‌ఫన్ అదికాకపోయినా నేనుపెళ్ళాడతానంటే పెద్దపెద్ద బిజినెస్ మాగ్నెట్స్ క్యూలో ఉంటారు.నువ్వంటే ఇష్టపడ్డాను దట్సాల్ అంటుంది.ఆనాటినుండి షీలాతో ముభావంగా వుంటున్న నారాయణరావును చూసి,తనమనసుకు వచ్చినట్టు ఉండకపోవడానికి కారణం అతని భార్యే అయిఉంటుందని, ఇంటికివెళ్తుంది.అతనిభార్య లక్ష్మి స్వరూపం వ్యక్తిత్వం,గృహిణిగా తనధర్మాలను నిర్వర్తించడాన్ని దేవుడిమందిరంలో తనభర్త నారాయణరావు ఫోటోను చూడడంతో, షీలాలోపూర్తిగా మార్పువస్తుంది.తన కంపెనీలో నారాయణరావుకు ఉన్న వాటాలో వచ్చిన లాభంతోపాటు అదనంగా,కొంతడబ్బును అప్పుగా ఇచ్చి బయటికి పంపగా సొంతంగా ఫ్యాక్టరీ పెట్టుకోవడానికి ప్రోత్సాహమిస్తుంది.ఆఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి షీలావెళ్ళి మీ జీవితానికి తన లాంటివాళ్ళు ఎవరైనా ముందు ముందు ప్రవేశిస్తే నిగ్రహం పాటించమని సలహానిస్తుంది.

షీలా కొంతకాలం వ్యాపారంలో మునిగితేలాక ఆధ్యాత్మికచింతనలోపడి భారతీయ తత్త్వశాస్త్రాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని,చివరికి మానవసేవే మాధవసేవ అని గ్రహించి తన సర్వస్వాన్ని అనాథస్త్రీ జనోద్ధరణకు అంకితం చేస్తుంది.ఒక ఆశ్రమనిర్మాణానికి చందాకోసం నారాయణరావు దగ్గరకువెళ్తుది.శీలాన్ని తృణప్రాయంగా భావించే షీలా ఒక్కసారిగా మారిపోవడం,మంచిని మంచిగా చూడగలిగేశక్తి తననుతాను అవగాహన చేసుకునే తెలివి, ఆమె హృదయవిశాలత,తన తప్పు తానుతెలుసుకుని,ఇతరులను చేయవద్దని హెచ్చరించే షీలాను చూసి,ఆమె శీలం సెక్స్‌పరంగా చూడరాదని,షీలా శీలం,మనస్సు కూడా ఎంతో ఉన్నతమైందిగా నారాయణరావుకు అనిపిస్తుంది.

షీలా విదేశాలలో పుట్టిపెరిగిన యువతిగా,పాశ్చాత్య అలవాట్లను పూర్తిగా అలవర్చుకున్న మహిళగా,సప్తవ్యసనాలున్నమహిళగా,అహంకారంతో కూడుకున్న ధనవంతురాలిగా, యజమానురాలిగా,కన్నిపస్తున్నప్పటికి భారతీయత సంస్కృతికి పునాదిగా నిలబడిన భారతీయ గృహిణి,లక్షణాలను,రూపాన్ని చూసిమార్పు చెందిన స్త్రీగా భారతీయ తత్త్వశాస్త్రాన్ని చదువుకుని అర్థంచేసుకున్న షీలాసఫర్‌గా,వ్యాపారాన్ని వదిలి ఆధ్యాత్మికత వైపు అడుగులు వేసిన స్త్రీగా,

తన సర్వస్వాన్ని అనాథ స్త్రీజనోద్ధరణకు తన జీవితాన్నే అంకితం చేసిన మానవమూర్తిగా, ఆదర్శోన్ముఖమైనపాత్రగా షీలా పాత్రచిత్రణ ఉంది.

**లత: –**

లత గెస్ట్‌హౌస్‌లో పనిచేసే వాచ్‌మెన్ కూతురు. గుండ్రని మెడ,ముఖంలోఅయస్కాంతం లాంటిచూపులు,బయటినుండి వీచేచల్లగాలికి కదిలేముంగురుల,మడమలదాకా దిగకుండా మడమలకి మోకాళ్ళకీ మధ్య ఆగిపోయిన లంగా,నడుముకి పటకాలా బిగిసి ఉన్న లంగాబొందు, జాకెట్టుకీలంగాకీ మధ్య నున్నని బొజ్జ. ఆబొజ్జనుపూర్తిగా,కప్పకుండా లంగాకుచ్చెళ్లనుండి పైకి ఎగబాకినవోణితో నిండుగా కన్పిస్తుంది. ఆగెస్ట్‌హౌస్‌కు నారాయణరావురాగా,ఆరోజు వాచ్‌మెన్‌కు జ్వరంరావడంతో లత అతనికి కావాల్సినసదుపాయాలు,భోజనం,ఏర్పాట్లుచేస్తుంది. చీకటిపడ్డాక ఒంటరిగా కూర్చుని తాగుతున్న నారాయణరావులో చపలత్వం బయటకురావడంతో లత మీదికి దృష్టిపడగా వెయ్యిరూపాయల డబ్బులు కట్టగా తీసి ఆమె కందిస్తూ, దగ్గరకు లాక్కుంటాడు. దానితో లత తోకతొక్కినతాచులా కస్సుమనిలేచి ఒక్క ఉదుటున విదిలించుకుని మందుసీసా తీసి నీనెత్తినపగుల్తుంది అని గర్జించి,మీకు భోజనం వడ్డించటం నాపని,భోజనంవడ్డించి మీరు తిన్నాకే వెళతాననిచెప్పి,చేసిన పనికి అసహ్యించుకోకుండా ఎంతోఆప్యాయంగా కోసరికొసరి వడ్డిస్తుంది. తమరు పెద్దవారు డబ్బుకలవారు పెద్దరికంతోటి డబ్బుతాటి ప్రతిఆడదాన్ని కొనేయచ్చని అనుకోకండిఅని హెచ్చరిస్తుంది. అప్పుడు నారాయణరావుకు నెత్తికెక్కిన మైకం దిగిపోయి సంస్కారం మేల్కొంటుంది. అక్కడినుండి వెళ్లిపోతూ లత తండ్రికి డబ్బులివ్వగా, ఆ డబ్బును లత తిరిగి అతనికే ఇచ్చేస్తూ, దేవుడు డబ్బివ్వడు దేవెనలిస్తాడు. సంపాదించుకోడానికి కాళ్ళు,చేతులు ఇచ్చాడుమాకు అనడంతో కొనడానికి అందనిది ఆడది'అనే కొత్తనిజాన్ని గ్రహించి పేదరికంలో ఉన్న తానిచ్చిన డబ్బునుకాదని,తన గుణమే కొండంత ధనమని నమ్మిన లతను చూసి గౌరవాన్ని పెంచుకుని నారాయణరావు ఆమెకు వివాహం జరిపిస్తాడు.

లత పనిమనిషిగా,తనబాధ్యతలు నిర్వర్తించినస్త్రీగా,పేదరికాన్ని అనుభవిస్తున్న ఆత్మాభిమానాన్ని పోగొట్టుకోనటువంటి స్త్రీగా,ధనంకంటే గుణం గొప్పదని నమ్మినమహిళగా, తప్పుచేయబోయిన యజమానికిసైతం ఎదిరించిన పనిమనిషిగా,ఆడదాని గొప్పతనాన్నిచాటి చెప్పినయువతిగా,ఆదర్శవంతమైన పాత్రగా లత పాత్రకనిపిస్తుంది.

**నీరజ: –**

నీరజ యువతిగా ఆకర్షణలోపడి మురళీప్రేమలో పడుతుంది. మురళీ తనను వివాహం చేసుకుంటానని మాటివ్వడంతో కలిసి చెట్టపట్టాలేసుకుని సినిమాలకీ,షీకారులకు కలిసి

తిరుగుతుంది నీరజ.కొంతకాలానికి మురళీ తండ్రినారాయణరావు దగ్గరకు వచ్చినందుకు సిద్ధపడ్డాడని తెల్సుకుని మురళీ తండ్రి నారయణరావు దగ్గరకు వచ్చి తనగురించి,వివరాలు తెల్పడంతో న్యాయంచేస్తానని నారాయణరావు మాటఇస్తాడు.తరువాత తన కొడుకును పిలిచి, నువ్వు నీరజను పెళ్ళాడతానంటే అడ్డుచెప్పనని ఆపిల్ల ఎవ్వరైనా పరవాలేదని అంటూ తన జీవితకథను కొడుకుకు చెబుతాడు.

నీరజ ఆధునిక యువతులకు ప్రతీకగా కనిపిస్తూ,యవ్వనాక్షణనే ప్రేమగా భావించిన యువతిగా, ప్రేయసిగా,సినిమాలకు, షికారులకు, చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ప్రేమికురాలిగా, ప్రియుడు మోసం చేసాడని గ్రహించి అతని తండ్రిని కలిసి తనకథను చెప్పిన ధైర్యంగల యువతిగా నేటి ఆధునిక మహిళయువతరానికి ఆదర్శవంతమైననిలిచిన పాత్రగా నీరజ వుంది.

శివగంగ నవలలో శివుడు,గంగ,రత్తి

**గంగ:-**

గంగ తండ్రి శ్రీరాములు,నాయనమ్మ నాగమ్మ,బాబాయి దొరయ్య,తమ్ముడు చిన్న, మేనమామ భూషణంల ఉన్న పెద్దకుటుంబంలో పుట్టిన గంగకు చిన్నతనంలో తల్లి చనిపోవడంతో అందరూ అల్లారుముద్దుగా పెంచుతారు.గంగకు 18యేళ్ళు నిండిననూ పెళ్ళి చేయకుండా చదువు సంధ్యఅనే ఏ వ్యాపకాలు లేకుండా ఇంట్లోనే ఉంటుంది.తన ఎదురింటిట్రైలర్ శివుడు పాటలు బాగా పాడతాడని మెచ్చుకుంటుంది.గంగ తన ఇంటిముందు వేసిన ఇంద్రునిరథం, ముత్యాలముగ్గులు చూసి అలానే గంగ కుట్టమని ఇచ్చిన జాకెట్‌మీద డిజైన్‌గా కుట్టిన శివుడిని అభినందించిడబ్బులతోపాటు మిఠాయిలు పంపిస్తుంది.తీర్థంలో నాయనమ్మతో కలిసి కుందనపు బొమ్మలాంటి గంగనడుస్తుంటే ఆడామగ చిన్నాపెద్దా ఆమెనే చూస్తున్నారు ఆమెకట్టుకున్న పట్టుపరికిణిపైన వేసుకున్న నీలిరంగువోణి జబ్బలమీద ముగ్గులు అల్లి, శివాఇచ్చిన జాకెట్‌లో గంగ చూడముచ్చటగాఉండి పల్లెసీమలోని అందం సరదాపడి అమ్మాయిగా పుట్టింది అని అనుకుంటారు.గంగమీద వచ్చిన యనబోతును కాపాడేప్రయత్నంలో శివుడుకు గాయమౌతుంది. తరువాత గంగ రాత్రికి శివుడిదగ్గరకు చేరగా ఇద్దరూ పొలాలవైపుకువెళ్ళి ఒక్కటవుతారు. గంగ తనకోసం ప్రేమతో శివుడిముగ్గువేసి కుట్టించిన జాకెట్ చాకలివేసుకుందని కోపపడినను చాకలి బ్రతిమిలాడడంతో ఊరుకుంటుంది.తనఇంటికి వచ్చిన శివుడుతల్లి శాంతమ్మను అత్తమ్మ అని పిలుస్తుంది.తన మేనమామదగ్గర పనిచేసే పాలేరుతో చుక్కమ్మకు పెళ్ళిజరగడానికి సహాయం చేస్తుంది.

గంగ తన మేనమామ ఇంటికివెళ్ళి నెలరోజులుఉండివచ్చాక కుట్టమని కొన్ని బట్టలు, స్వీట్లుతోపాటు త్వరలో ఏకాంతంగా కలవాలని రాత్రికి తాను లాంతరుఊపగా పెరటితోవను

వచ్చేయమని నీకోపంతగ్గేలా ఏ శిక్షవిదిస్తావో విధించు తప్పకుండారావాలని రాసిన ఉత్తరాన్ని చదువుతాడు శివుడు. ఓణికట్టుకుని తెల్లలంగాలో వాలుజడలోమల్లెపూలుపెట్టుకుని, వెన్నెలబొమ్మలా తయారయినగంగ గోడదూకి వచ్చి శివుడిచేతిని తనచేతిలోకి తీసుకుని తన గదిలోకి తీసుకువెళ్ళి లాక్కోని మైమరచిపోయిమాట్లాడుకుంటూ,నవ్వుకుంటుంటారు. ఆనవ్వులు పక్కగదిలోని గంగ బాబాయికి విడపడగా వస్తాడు. వారిద్దరిని చూసిగంగను చెంపమీదకొట్టి శివుడ్ని కాలితోతన్నుతూ తీసుకువెళ్ళి నదిలోపడేస్తాడు. తెల్లారాకా తండ్రికి తెలిసికత్తితీసుకుని గంగను చంపబోతుండగా నాయనమ్మ అడ్డుపడగా గంగచెంపమీద కొట్టినదెబ్బ తట్టుకట్టగా వెన్నరాస్తుంది నాయనమ్మ చివరకు గంగను మేనమామ ఇంటికి పంపేస్తారు.

గంగకు వేరొకరితో వివాహం కుదిరినప్పుడు శివుడు పేరును పచ్చబొట్టుగా పొడిపించుకుంటుంది. పెళ్ళికూతురు ముస్తాబులో గలగలాడాసిన గంగప్రాణంలేని తాటాకు బొమ్మలా ఉండడం నవ్వుతూ,తుళ్ళుతూ ఉండాల్సినగంగ ఎండిపోయిన ఇసుకకర్రలా వుండడంచూసి,శివుడుఎంతో బాధపడి కలవాలనుకుని గుడిలోపాటపాడడంతో ఆపాటను గంగవిని ఆ గొంతుశివుడిదేనని గ్రహించి,సాయంత్రం గుడికివెళ్ళగా పొదలచాటున ఉన్న శివుడ్ని చూస్తుంది. తిరిగివెళుతూ శివుడికి కనిపించేలా పొదల్లోకి తనచేతి రుమాలును గంగ విసిరేస్తుంది. అందులోశివా,చివరిగడిదాక బ్రతకదలుచుకుని బ్రతుకుతున్నాను. తాళికట్టించు కోవాల్సివస్తే నాకట్టేకేగాని నాకుకాదని నిర్ణయించుకున్నాను. మనం కలుస్తామని నామనసు చెబుతుంది. కాబట్టే ఏ అఘాయిత్యం చెయ్యలేదు. రేపురాత్రికి పెళ్ళిపీటల కూర్చోబెట్టపోయే ముందు గుడికి వస్తాను. గర్భగుడిలో దేవునివెనుక ఉండు అక్కడి నుండిమనం బయటకు వెళ్ళడమా అని రాసిఉన్న ఉత్తరాన్ని చదువుతాడుశివుడు. అనుకున్న ప్రకారంగానే గంగ గుడిలోశివుడ్ని కలిసినీతో ఎన్ని జీవితాకాలాలు ఒకజీవితంగా గడపాలని ఉందని,ఇక్కణ్ణుంచి దూరంగావెళ్ళిపోదాం అనుకుంటుండగా మేనమామమనుషులు శివుడ్ని పట్టుకుని లంకమధ్యలో బంధిస్తారు. గంగను ఇంటికి తీసుకెళ్ళగా నాబొందిలో ప్రాణంఉండగా ఈపెళ్ళి జరగదు తాళికడితే నాశవానికీ అని ఏడుస్తూ, అరుస్తుంది. అక్కడికి వచ్చిన చాకలితో శివాదగ్గరికి వెళ్ళేమార్గం చెప్పమనగా అందిరితో కలుపుగోలుగా,కలివిడిగా ఉండిఈపెళ్ళిఇష్టమేనట్లు మాట్లాడి అందర్ని నమ్మించగలిగితే శివుడిదగ్గరికి తీసుకెళ్ళగలనని చుక్కమ్మచెప్తుంది.

గంగ ఆ సలహావిని తండ్రి దగ్గరికివెళ్ళి పెళ్ళికి ఊళ్ళో అందర్ని పిలిచావా అని ఆప్యాయంగా అడగటం,బాబాయి దగ్గరికివెళ్ళి తాగడానికి మంచినీళ్ళు,కాఫీ ఇవ్వటం,మేనత్త వద్దకువెళ్లి అత్తా నాకు జడవేయ్యమని అడగటం,తమ్ముడితో ఆడుకోవటం,తనను చూడటానికి

వచ్చిన మగపెళ్ళివారి తాలూకా ఆడవారితో కలివిడిగా మాట్లాడటంతో అందరూ సంతోషిస్తారు. ఉక్కపోతవంకతో స్నానానికివెళ్ళి,చాకలిచుక్కమ్మ బట్టలు కట్టుకుని ఏటిగట్టుకు వెళ్తుంది. అక్కడికి చుక్కమ్మ వస్తుంది. ఇద్దరూ పడవలో లంకకు వెళ్తుండగా వారికి తప్పించుకుని వస్తున్న శివుడు ఎదురౌవుతాడు. గంగ,శివుడు,కలిసి పడవఎక్కి గోదావరిలో వెళ్తుంటారు. తెల్లవారడంతో నాలుగు వైపులు నుండి పడవలు చుట్టుముడతాయి. ఆపడవల్లో ఉన్న తండ్రి,బాబాయి,మేనమామలను చూసిధైర్యంతోగంగ'మమ్మలిద్దర్నీ మీరెవ్వరూ వేరుచేయలేరు. బతికితే ఇద్దరం కలిసే బతుకుతాం చస్తే ఇద్దరం చస్తాం,సారాచీరా పెట్టమనలేదు,కట్నకానుకలు ఇమ్మనలేదు నాన్నా...నచ్చిన వాడితో నన్ను బతకనిమ్మన్నాను. ఈచిన్నకోరికకూడా తీర్చలేవానాన్నగా? అంటూ గంగ,శివుడ్ని కౌగిలించుకుని,కలిసి గోదావరిలో దూకేస్తారు.

గంగ కూతురిగా,మనమరాలిగా,అక్కగా,మేనకోడలిగా కుటుంబసభ్యులతో కలిసిపోయే అమ్మాయిగా,పెద్దింటిఆడపిల్లగా,పనివారితో ప్రేమగా ఉండే అమ్మాయిగా,ఆకర్షణకులోనై ప్రేమలోపడినఅమ్మాయిగా,ప్రేమించినవాడినే తనసర్వస్వంగా భావించిన యువతిగా,ప్రేమ కోసం పెద్దలనుఎదురించిన మహిళగా,పెద్దలు కలిసిబతకనివ్వరని తెలుసుకుని కలిసి చనిపోయిన ప్రేమికుల జంటలోని ప్రేమికురాలిగా,మంచి గుణగణాలున్న స్త్రీగా,విషాదాంతమైన పాత్రగా కనిపిస్తున్నప్పటికీ ఆదర్శోన్ముఖమైన పాత్రగా గంగపాత్ర ఉంది.

**శివుడు: –**

శివుడు తల్లి శాంతమ్మ. తండ్రి చనిపోవడంతో మిషన్‌కుట్టుకుంటూ జీవిస్తూంటాడు. శివుడు స్నేహితులు సుబ్బారావు,కిట్టప్ప,పుల్లయ్య,అబద్ధంలు. శివుడు తన ఇంటి ఎడమపక్క అరుగుమీద మిషన్ తొక్కుతుండగా,కుడిపక్క అరుగుమీద స్నేహితులుచేరి హార్మోనియంతో పద్యాలు పాటలు పాడతారు. వారందరిలోకెల్లా శివుడు చక్కగాపాటలురాయగలడు, పాడగలడు. శివుడుపాట విన్నవారు చేస్తున్న పనులను సైతం మర్చిపోయి తన్మయత్వాన్ని పొందుతారు. పాటపూర్తైనాక ఆడపిల్లలు తననుచూసి నవ్వారని సిగ్గుపడుతూ శివుడు ఇంట్లోకి వెళ్తాడు.

శివుడు ఎదురింటి ఇల్లు భూస్వామి శ్రీరాములుది. అతని కూతురుగంగ,మరదలు వర్ధనమ్మ,తల్లి నాగమ్మలు జాకెట్లు శివుడి దగ్గరే కుట్టించుకుంటాడు. ఇంటిముందు వేసిన ముత్యాలముగ్గును గంగజాకెట్ మీద డిజైన్‌గా కుట్టడం,పాటలుబాగా పాడతాడని శివుడ్ని మెచ్చుకుంటుంది గంగ. తీర్థంలో ఎనబోతు గంగ,నాగమ్మ చిన్నాలపైకిరాబోతుండగా శివుడు దాని నుండి వారిని రక్షించే ప్రయత్నంలో దానికొమ్ము శివుడివీపుమీద గాయంచేస్తుంది. ఆరాత్రికి గంగవచ్చి,'నీప్రాణాలు తెగించి మమ్మల్ని కాపాడావని గాయమైనచోట చేతితో పామడంతో ఆ

స్పర్శకుహాయిగా అనిపించిన శివుడు తనసందింటిల్లోకి గంగను తీసుకోవడంతో ఒకటవుతారు. ఆనాటినుండి శివుడు కన్నుమూసినా,కన్నుతెరిచిన గంగతోగడిపినా ఆక్షణాలు కళ్ళముందే కదులాడుతాయి.గంగకనబడితే ఎక్కడలేని ఆనందంతో మనసునిండిపోయేది. కొంతకాలం శివుడు,గంగలమధ్య ఉత్తరాలతోరాయబారాలు జరగగా,ఒకసారి గంగరాసిన వుత్తరం శాంతమ్మకు దొరగ్గా,కొడుకును తిట్టికొట్టడంతో కొంతకాలం గంగకు దూరంగా వుంటాడు. కొంతకాలానికి శివుడు రాత్రివేళ గంగదగ్గరకివెళ్ళి,గదిలోఏకాంతంగా మాట్లాడుకుంటూ నవ్వుకుంటారు.ఆనవ్వులువిని గంగబాబాయి దొరయ్య గదిలోకివెళ్ళి శివుడ్ని పట్టుకుని బలంగాకొట్టి అరవకుండా ఉండేందుకు నోటిలో గుడ్డలుకుక్కి లాక్కుని గుర్రంమీద వేసుకుని తీసుకువెళ్లి నదిలోపడేయగా ఈతరాని శివుడు రెండుసార్లు అడుక్కుపోయి పైకితేలడం చూసిన ఒక ఇంజనీర్ తన సరంగులచేత రక్షించి,తాగిననీళ్ళుకక్కించి,జరిగినవిషయాన్ని తెలుసుకుని జాలిపడి పుత్తూరుపంపించి కాలుచేతికి కట్లువేయించి,బాగుచేయించి తగ్గినా తనకుతెలిసిన షాపులో టైలర్‌గా జేర్పిస్తాడు.తనకొడుకు కనిపించలేదని తల్లిశాంతమ్మ పిచ్చిదై రోడ్లుమీద తిరుగుతూ చివరకు దొరయ్యపెట్టిన విషం కలిపిన అన్నాన్ని తినిచనిపోగా స్నేహితులు దగ్గరుండి కర్మకాండ జరిపిస్తున్నప్పుడు చివరిక్షణంలో శివుడువచ్చి తల్లికి తలకొరివిపెట్టి వెళ్ళిపోతాడు.

శివుడు మేనమామ భూషణంఇంటిలో గంగకు వేరేవివాహం చేస్తున్నారని తెలుసుకుని గుడిలో చాటుగా గంగను కలుసుకున్నపుడు భూషణం మనుషులు శివుడ్ని పట్టుకుని గోదావరి మధ్యలో ఉన్నలంకపొలాల్లో బందిస్తారు.శివుడు అక్కడనుండి తప్పించుకుంటాడు.ఆఇంటిచాకలి సహాయంతో గంగకూడా పెళ్లిఇంటిలోనుండి పారిపోయి శివుడ్ని బంధించిన చోటుకు వెళు తుండగా శివుడే ఎదురవడంతో ఇద్దరూకలిసి గోదావరిలో పడవవేసుకుని పారిపోతుంటారు. దొరయ్యమనుషులు వెంబడించడంతో గంగ శివుడ్ని గట్టిగాకౌగిలించుకుని ఇద్దరూకలిసి గోదావరిలోకి దూకేస్తారు.

శివుడు తల్లిరుణం తీర్చుకున్న కొడుకుగా,మంచిస్నేహితునిగా,పాటలురాసే రచయితగా, గాయకునిగా,సిగ్గరిగా,మంచివాడిగా సృజనాత్మకతకలిగిన డిజైనర్ టైలర్‌గా,గంగను ప్రేమించిన ప్రేమికునిగా,ప్రియురాలిప్రేమకోసం ప్రాణాన్ని త్యాగంచేసిన ప్రేమికునిగా,ప్రేమకోసం భూస్వాములను ఎదురించిన పేదవాడిగా,విషాదాంతమైన ప్రేమికుడిగా,కనిపిస్తున్నప్పటికి ఆదర్శోనుఖమైన పాత్రగా శివుడిపాత్రవుంది.

**రత్తి: –**

రత్తి భర్త సింహాద్రి.తన భర్త తనను ఏలుకోవడంలేదని ఊరిపెద్దలముందు తగువు పెడుతుంది.పంచాయితీలో శ్రీరాములు అడగ్గా సింహాద్రి తనమొగుడని తాను అతగాడి

పెళ్లానండి.నాతోమొగుడిలామసులుకోవాలి.తనను పెళ్లాంగా చూసుకోవాలని కానివాడు నాతో మాట్లాడి ఏడాదయిందని ఇద్దరం ఒకే గూటిలోనిద్రచేసి ఏడాదిపైనే దాటిపోయిందని పేరుకాడి పెళ్ళాన్నాండి నా రెక్కలకష్టంచేసుకుని తాను బ్రతుకుతున్నానని అతగాడి పావలా కూడా తాను తింటంలేదని,మొగుడంటే తిండీ బట్టాపెడితే సరిపోతుందేంటండీ,ఆడుపెట్టే తిండీబట్టా రెక్కల కష్టం చేసుకుని తాను సంపాదించుకోగలనని తనకు కావాల్సిందీ తనమొగుడని వాడుతనతో ఉండాలని కుక్కతిరుగుడు తిరుగొచ్చి తనను కుక్కినపేనులా పడిఉండమంటే తానుండలేనని చెప్తుంది.ఈమాటలకు ఏమీ మాట్లాడకుండా మౌనంగా నిల్చున్న సింహాద్రిని చూసి ‘ఆడునోరిప్పడండి,బాబయ్యా....నేచెబుతాను అవునోకాదో తలూపమనండి’ ఓ ముండను తీసి పక్కూళ్ళో పెట్టాడండి,ఊళ్ళో కూలిపని చేయడంమానేసి అరటిగెలలు,కూరగాయలు పట్నం తీసుకెళ్ళిఅమ్ముతున్నాడండి వచ్చినడబ్బుల్తో దానికి సబ్బులూ,పూలుకోని సింగారించి మురిసి పోతున్నాడండి తాళి కట్టించుకున్న తనను మర్చిపోయాడని రత్తి చెప్తుంది.పెద్దలముందు రత్తి ఏతప్పు చెయ్యలేదని తనతప్పును ఒప్పుకుని భార్యగా రత్తిని ఏలుకుంటానని సింహాద్రి మాట ఇస్తాడు.

రత్తి ధైర్యంగా తనకు జరుగుతున్న అన్యాయాన్ని పెద్దలద్వారా పరిష్కారం చూపించకున్న స్త్రీగా,భర్తనుండి తనకున్న హక్కులను పొందాలనుకునే భార్యగా,చక్కని మాటకారిగా,కష్టాన్ని నమ్ముకుని బతుకుతున్న ధైర్యంగల మహిళగా,భార్యగా,తనకున్న గుర్తింపును నిలబెట్టుకున్న పరిపూర్ణ మహిళగా,భార్యభర్తల అనుబంధానికి తాళిని గౌరవించే ఇల్లాలిగా,భర్తపై ప్రేమవున్న భార్యగా ఆదర్శోన్ముఖమైన పాత్రగా రత్తి పాత్రచిత్రణ జరిగింది.

సమాగమం నవలలో వేణుగోపాలరాయడు,భీమశంకరం,వేణుగోపాల్,శ్రావణి.

**వేణుగోపాలరాయుడు:–**

వేణుగోపాలరాయుడు భార్య వరలక్ష్మీ.కొడుకు సీతారామయ్య.కోడలు సీతాదేవి. మనమడు వేణుగోపాల్ కూతురు వర్ధనమ్మ.అల్లుడు ఆదినారాయణ,మనమరాలు దుర్గ.

వేణుగోపాలరాయుడు నెరిసీనెరియని గిరజాల జుట్టుమీసాలు నుదుట సన్ననిపొడవైన జుట్టు.వొత్తయిన కనుబొమ్మలు.తెల్లనిదోవతి,లాల్చీ మెడలో మోకాలనుతాకే పొడవైనజరీ కండువ.మీసాలమాటున చాటునుండి తొంగిచూస్తున్న రూపంఆయనది.వేణుగోపాల రాయుడు కుటుంబం సంపన్న కుటుంబంకావడంతో 1955నాటికి గ్రాడ్యుయేట్ అయినను ఆఊరిలో నున్న వ్యవసాయాన్ని చూసుకున్నాడు. ఆఊరిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి ధర్మకర్తగా వ్యవహరిస్తాడు.ఆగుడిలోసంగీతకచేరిలు,హరికథాకాలక్షేపం,తోలుబొమ్మలాటలు,పురాణ

పఠనాలుచెప్పిస్తుంటాడు. ఆయనకి సంగీతసాహిత్యాలంటే ప్రాణం. వేణుగోపాల్‌రాయుడు తండ్రి సీతారామయ్య. ఆపేరును కొడుక్కుపెట్టుకోగా,తనపేరును మనమడికి పెడతాడు. ఆచుట్టుపక్కల గ్రామాలలో వేణుగోపాలరాయుడంటే గౌరవం. గౌరవంతోపాటుభక్తి,ఏ నాయకుడు ఆ ప్రాంతానికి వచ్చిన ముందుఆయన ఇంటికే వెళ్ళడం ఆనవాయితి. అలా ఇంటికి వచ్చిన అతిథులను, సగౌరవంగా ఆహ్వానించి అన్ని ఏర్పాట్లు యోగక్షేమాలను అడుగుతాడు. పనివారందరూ పెదబాబూ అనిపిలుస్తారు.

వేణుగోపాలరాయుడు తన వంశోద్ధారకుడు మనమడు తన పేరును నిలబెట్టేవాడని బలంగా నమ్ముతూ తనవెంట దేవాలయానికి తీసుకువెళతాడు. మనమడికి ఇచ్చినమాటప్రకారం చుట్టలను తాగడం మానివేస్తాడు. ఎమ్.ఎ.పూర్తిచేసిన మనుమడితో చదువుఎంత ముఖ్యమో పెళ్లి అంటేముఖ్యం అంటాడు. మనమడు వేణుగోపాల్‌మనసు తనకుతెలుసు మనమరాలి దుర్గ ఆశ తనకుతెలునని ఇద్దరూ మనసుపడి ఇష్టపడితే పెళ్లిచేస్తాముకానీ, ఇద్దరిలో ఏ ఒక్కరికి ఇష్టంలేకపోయినా పిల్లలమెడలు వంచి బలవంతంగా పెళ్లిల్లు చేయలేమని, పెద్దవాళ్ళం మనం మాట్లాడుకోవడం కాదు ముందు ఎదిగినపిల్లలతో మాట్లాడిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలని అల్లుడు కొడుకుతో చెబుతాడు. పక్కఊరిలో రామాలయం సప్తాహానికి వేణుగోపాలరాయుడి కుటుంబాన్ని ఆగ్రామపెద్దలు ఆహ్వానించడంతో కుటుంబంతో సహా పారిజాతం కచేరి, గానాన్ని విని పరవశుడై మనందరం చక్కటి సంగీత కచేరి విన్నాం. మనందరిలో భక్తిభావం కలిగేట్టు చేసినందుకు మెచ్చుకుంటూ తన ఊరిలోని వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవానికి ఆహ్వానిస్తాడు. తరువాత మనవడితో సంగీతానికి కావాల్సిన నిరంతర సంగీత సాధన చేస్తూ, తన ఆనందంకోసం చేసేవాడు నిజమైన గాయకుడు అని అంటాడు. పెళ్లికి పిహెచ్.డి అడ్డుకాదని అది సావదానంగా చేసేదంటాడు. ఇంటికి వచ్చిన అతిథిలను గౌరవించడం మన పద్దతని, దైవకార్యం సుభకార్యమని, ఒక దైవకార్యం సందర్శిస్తే పది శుభకార్యాలు జరుగుతాయని పెద్దలు చెప్పేవారని పూర్వం పెళ్ళిల్లు అయిదురోజులు జరిగేవని ఒక పెళ్లి, పదిపెళ్ళిలకు దోహదం చేసేవని,మనిషి ఒకస్థాయికి ఎదగడానికి ఎంతో కృషీ, శ్రమ ఉంటుందని,మొదలైన విషయాలు ఎన్నింటినో మనమడితో చర్చిస్తుంటాడు.

వేణుగోపాలరాయుడు తన మనమడితో కలిసి సాంస్కృతికకార్యక్రమాల్లోపాల్గోని ప్రథమ బహుమతి సాధించిన శ్రావణిని ఫోటో ఆల్బమ్‌లో చూస్తాడు. శ్రావణి ఒకసారి ఆ ఇంటికిరాగా, ఆల్బమ్‌లోని అమ్మాయియని మొదటగా గుర్తిస్తాడు. మనమడు శ్రావణి ప్రేమవ్యహారం తెలుసుకుని, ఆమె తండ్రి భీమశంకరంకు కబురుపంపి ముహుర్తాలు పెట్టిస్తాడు. ఆతరువాత

శ్రావణి భీమశంకరం కూతురు కాదని పారిజాతం తెలుసుకుంటాడు. భీమశంకరం కథంతా విని దగ్గరకు వెళ్లి అభినంందన పూర్వకంగా హత్తుకుని ఎంగేజ్‌మెంట్ పెడతాడు. ఆగ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో తన మనమడి పెళ్ళిజరిపిద్దామని చెప్పి, పారిజాతం కచేరి ఏర్పాట్లుచేయిస్తాడు. పెళ్లైనతరువాత శ్రావణిని పారిజాతం దగ్గరకు తీసుకువెళ్ళి కూతురుగా పరిచయం చేయించగా వారిద్దరి కలయిక చూసి ఏదో తెలియని ఉద్వేగంతో అందర్నీ చూస్తూ, వేణుగోపాలరాయుడు ఆనందిస్తాడు.

వేణుగోపాలరాయుడు కొడుకుగా,భర్తగా,తండ్రిగా,తాతగా,చదువుకున్న వ్యక్తిగా,ఆలయ ధర్మకర్తగా,ఇంటియజమానిగా,గ్రామపెద్దగా కనిపిస్తున్నా వేశ్యకూతురిని తన మనమడికి ఇచ్చి పెళ్ళిచేసిన గొప్పసంఘసంస్కర్తగా,సంస్కృతీ సంప్రదాయాలను రక్షించే ప్రతినిధిగా,గొప్ప సంస్కార వంతునిగా,ఆదర్శోన్ముఖమైన వ్యక్తిగా వేణుగోపాలరాయుడి పాత్రచిత్రణ జరిగింది.

**భీమశంకరం:-**

భీమశంకరం కూతురు శ్రావణి.శ్రావణి.చెల్లెలు మాణిక్యాంబ. భీమశంకరం వయస్సు 46సంవత్సరాలు తెలుగువాడైనప్పటికి ఢిల్లిలో సిర్థపడి సుప్రీంకోర్టులో లాయర్ చేస్తుంటాడు. భీమశంకరం ఒక అవిటివాడు. మోకాలుకిందనుండి కాలుచచ్చుబడి పోతుంది. భీమశంకరం అతనిచెల్లెలు చిన్నవాళ్ళగా ఉన్నప్పుడు వరదలలో తల్లిదండ్రి కొట్టుకొని చనిపోవడంతో మేనమామ ఇంట్లో పెరుగుతారు. భీమశంకరంను బి.ఏ వరకు చదివిస్తాడు.సంపన్నుడైన మేనమామ భీమశంకరం ఆ ఇంటినుండి బయటికి వచ్చి ఓ స్నేహితుడిరూమ్‌లోఉండి ట్యూషన్స్ చెప్పుకుంటూ లా పాసై,కొంతకాలం లెక్చరర్‌గా,జూనియర్‌గా పనిచేసి,సుప్రీంకోర్టులో లాయరు అవుతాడు. కాలుకు ఆర్టిఫిషియల్ లెగ్ పట్టించుకుంటాడు. భర్తచనిపోయిన చెల్లెల్ని చేరదీసి తన ఇంట్లో ఆశ్రయం కల్పిస్తాడు.

భీమశంకరం వేసవికాలం సెలవులకు ఆంధ్రాప్రాంతానికి వచ్చి ద్రాక్షారామం దేవుడ్ని దర్శించుకుని,చిన్నప్పుడుచూసి మేజువాణీపాటలు వినాలనిపించి రిక్షావాడిద్వారా వేశ్య పారిజాతం ఇంటికి వెళ్తాడు. ఆమె మాటలు పాటలు, విని ఆనందిస్తూ, ఆమెకూతురు రెండేళ్ళపాపను చూసి వేసవికాలంకదా గ్రేప్‌వాటర్‌పట్టండి మంచిదని అంటుండగా పోలీసులురైడ్ చేసినప్పుడు వారినుండి ఆమెను రక్షిస్తాడు భీమశంకరం. ఆమె కోరిక ఆ రెండేళ్ళపాపను తీసుకుని తన కూతురిగా స్వీకరించి, శ్రావణిపేరుపెట్టి పెంచిపెద్దచేసి, చదివిస్తాడు. భీమశంకరం ఉదయాన్నే లేచి నిష్టగా స్నానంచేసి పూజచేసుకుని విష్ణుసహస్రనామం చదువుతాడు. తనకూతురికి అన్ని విషయాలు వివరంగా చెప్పడం అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ సంగీతం నేర్పిస్తాడు.

కూతురి హైస్కూల్ చదువువరకు ఢిల్లీలో చదివించి పైచదువుకోసం విశాఖపట్నంలో చదివిస్తుంటాడు. భీమశంకరంకు పుట్టిపెరిగిన ప్రాంతమన్నా కళలపట్ల అభిమనం. పండుగలు, ఉత్సవాలు, తీర్థాలు, జాతర్లు పుష్కలాలలోపాల్గొనడం అంటే ఇష్టంగా భావిస్తాడు.

భీమశంకరం తన కూతురు రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటిల్లో ప్రథమస్థానం సాధించిందని ఆనందిస్తూ ఆప్రోగ్రామ్ ఆల్బమ్స్‌లోని ఫోటోలను చూస్తూ గత జ్ఞాపకాల్ని గుర్తుతెచ్చుకుని ఒక ఫోటోనుతీసి తన స్నేహితుడు శేషగిరిద్వారా పారిజాతానికి అందజేస్తాడు. తనకూతురు వేణును ఇష్టపడుతుందని తెల్సుకుని స్వయంగా వేణు చదివిన కాలేజికి వెళ్లి ఎంక్వరీ చేసి, వేణును కల్సి వారింటి అడ్రాస్సు తీసుకుని అక్కడికి వెళ్ళి కుటుంబసభ్యులతో మాట్లాడిపెళ్లిఖాయం చేసి. ఆకుటుంబంమొత్తాన్ని ఢిల్లీకి ఆహ్మానించి నిశ్చితార్థం జరిపించి పెళ్ళిముహుర్తాలు పెట్టిస్తాడు. తర్వాత భీమశంకరంకు పెళ్ళికాలేదని, శ్రావణి ఒక వేశ్యకూతురని తెల్సుకున్న వేణుగోపాల్ తండ్రి ఆపెళ్ళికాదంటున్నాడని తెలిసి, వారింటికి వస్తాడు. ఆకుటుంబసభ్యులకు, వేణు,శ్రావణిలు తనకథంతా భీమశంకరం వివరిస్తాడు. అప్పుడు ఆఇంటిపెద్ద 'మీరు ఒక సాంఘిక దురాచారానికి ఆ తరంలో తెరదించటంకోసం ఆమెబిడ్డనే తెచ్చిపెంచారు. అభిమానించారు, ఆదరించారు. ఆ తల్లినీడను ఆపిల్ల మీద పడనివ్వలేదు. చెప్పించిచేసినవాడు సంఘసంస్కర్త. గతించిన వారి గురించి విన్నాంకాని మమ్మిల్ని కళ్ళముందు చూస్తున్నాం. మీ వయసు నాకు తెలీదుకాని మీ నిజాయితీకి మానవీయతకూ మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నానంటూ భీమశంకరాన్ని మెచ్చుకుంటాడు. ఆ మాటలకు భీమశంకరం'కళ్ళుచెమ్మగిల్లి ఆర్థతలో నేనుపెంచి పెద్దచేసినంత మాత్రంచేత ఈ సంస్కరణపూర్తికాదు. శ్రావణి ఒక ఇంటిఇల్లాలైనప్పడే పారిజాతంతో ఆతరానికి తెరపడినట్టు శ్రావణితోకొత్త తరానికి మార్గం ఏర్పడుతుందని అంటాడు. అప్పుడు శ్రావణి'ఈ మహానుభావుడు నాకు నాన్నయి ఇన్నేళ్ళుపెంచి ఉన్నతమైన ఆలోచనలతోపాటు ధైర్యానిచ్చాడు ఈయన రుణం ఎలా తీర్చుకోగలను'అంటూ భీమశంకరం పాదాలమీద పడి ఏడుస్తుంది. వేణు,శ్రావణిలు దంపతులై పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటూ భీమశంకరం పాదాలకు నమస్కరిస్తరు. తర్వాత పారిజాతం దగ్గర ఆశీర్వచనాలు తీసుకుంటూ ఆ ఆనంద క్షణాన్ని చూసి పారిజాతం ఆనందంతో భీమశంకరం పాదాలకు నమస్కరించగా, ఉలిక్కిపడిలేవండిఅంటాడు కాని భుజాలుపట్టుకుని లేపకుండా భీమశంకరం వెనక్కుజరుగుతాడు.

భీమశంకరం తల్లిదండ్రులనుకోల్పోయిన కొడుకుగా, చెల్లెల్ని చేరదీసిన అన్నగా, అవిటివాడైనప్పటికి స్వయంకృషితో ఒక్కొక్కమెట్టుఎక్కిపేరుపొందిన లాయర్‌గా, దైవభక్తునిగా,

సాహిత్యసంగీతాలంటే ఇష్టపడేవ్యక్తిగా,దైవకార్యాల్లో పాల్గొనే భక్తునిగా,వేశ్యదగ్గరికి శారీరక సుఖంకోసంకాకుండా స్త్రీలాలిత్యంకోసం మానసికానందంకోసం వెళ్ళిన వ్యక్తిగా,లంచగొండి పోలీసులనుండి ఒక వేశ్యను కాపాడిన బాధ్యతగలపౌరునిగా,పసిపిల్లలంటే ఇష్టపడే వ్యక్తిగా, వేశ్యకూతుర్ని తన బిడ్డగా చేసుకుని పెంచిపెద్దచేసి బాధ్యతలు నిర్వర్తించిన తండ్రిగా,సంఘ సంస్కర్తగా,ఒక సాంఘికదురాచారానికి అడ్డుకట్టవేసిన సంస్కర్తగా,మంచివ్యక్తిత్వంగల పురుషునిగా,ఉత్తమభావాలున్న వ్యక్తిగా,ఆదర్శోన్ముఖమైన పాత్రగా భీమశంకరం పాత్రజరిగింది.

**వేణుగోపాల్:–**

వేణుగోపాల్ తల్లిదండ్రులు సీతాదేవి సీతారామయ్య.తాతనాయనమ్మలు వేణుగోపాల్‌రాయుడు వరలక్ష్మిలు.మేనత్త దంపతులు వర్ధనమ్మ, ఆదినారాయణ. మరదలు దుర్గ వేణుగోపాల్ ఆరడుగులమనిషి అందంగా ఉంటాడు.చిన్నప్పటినుండి చలాకీగావుంటూ, కవితలురాస్తాడు,పాడతాడు,చక్కగాచదువుకుంటాడు.తనఇంటిలోని పనివారిని సైతంగౌరవంగా, మర్యాదగా పిలుస్తాడు.ఉంగరాలజుట్టుఉంటుంది.తనతాతగారి పేరుపెట్టారని గర్వంగా ఫీలవుతాడు.వేణుగోపాల్‌కు తన తాతమాటంటేగురి,తాతవెంట అనేకదేవాలయాలకు,అనేక ధార్మికప్రసంగాలలో,వ్యవహారాల్లో పాల్గొంటాడు.తాతనాయన్మతోకలిసి,ఆడుకుంటూ అనేక చర్చలుచేస్తుంటాడు.శాస్త్రీయసంగీతంపట్ల ఆసక్తిచూపిస్తాడు.సాయంత్రంవేళలో దేవాలయానికి వెళ్లిపండితులచర్చల్లో పాల్గొంటాడు.ఇంటికి వచ్చిన అతిథుల్ని చక్కగాపలకరిస్తాడు. తన ఇంటిలోతనలాగేపెరిగిన అమ్మాయికాబట్టి దుర్గను భార్యగా ఊహించుకోలేను అంటాడు. తాతవెంట పక్కఊరిలోని జరిగేరామాలయం సప్తాహంకు హాజరైనప్పుడు పారిజాతం గానకచేరిని విని ఆమెవద్దకు వెళ్లి మీరుబాగాపాడారని వేణుగోపాల్ మెచ్చుకుంటాడు.

వేణుగోపాల్ డిగ్రీచదివి పూర్తయినాక ఎమ్.ఎ.చదువుకుంటుండగా,యూనివర్సిటి అంతర్‌కళాశాలలో సాంస్కృతికి పోటీలుజరుగుతాయి.అందులో వేణుగోపాల్ పాల్గొని కాలేజి స్థాయి నుండి యూనివర్సిటికీ అక్కడనుండి రాష్ట్రస్థాయికి ఎంపికవుతాడు.ఫైనల్‌పోటీల్లో లాటరీపద్ధతిద్వారా శ్రావణితోకలిసి ప్రథమస్థానం పొందుతాడు.ఆ ప్రోగామ్ ఆల్బమ్‌ను ఫోటోగ్రాఫర్‌ద్వారా తీసుకుంటాడు.ఆప్రైజ్‌ను తన కాలేజి ప్రిన్సిపాల్‌కు చూపించి గురుభక్తిని చాటుకుంటాడు. వేణుగోపాల్ వినయానికి,భక్తికి మెచ్చుకున్న ప్రిన్సిపాల్ సహాయంతో విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి స్కాలర్‌గా చేరి దేవాలయాలమీద పరిశోధనకు పూనుకుంటాడు. అదే యూనివర్సిటీ చదువుతున్న శ్రావణితో స్నేహంఏర్పడి ప్రేమగా మారుతుంది. ఆ విషయం ఇరువురి పెద్దలకు తెలియపరచి నిశ్చితార్థంచేయించుకుంటారు.అప్పుడే వేణుగోపాల్‌కు శ్రావణి

ఒక వేశ్య పారిజాతం కూతురని తెలుస్తుంది. ఒక మంచి సాంప్రదాయకుటంబంలో పుట్టి, గతంలో ఎంతోకీర్తిగల వంశంనుండి వచ్చి పతనమైన వ్యక్తిగా,సమాజపరంగా,వ్యక్తిగతంగా పతనమైన కుటంబంనుండి వచ్చిన మంచిని సంతరించుకుని పవిత్రంగా బ్రతుకుతున్న వ్యక్తి మరొకడు ఉన్నాడు. వారిద్దరిలో మంచివ్యక్తిని స్వీకరిస్తాం.కాని గతకీర్తిని దృష్టిలోపెట్టుకుని చెడ్డవారిని స్వీకరించలేమని శ్రావణి గతచరిత్రతో తనకు పనిలేదని తనకు తెలిసిన శ్రావణికి ఏమచ్చాలేదని తాను పారిజాతంకూతురు కావడం నాదృష్టిలో మచ్చేకాదని అంటాడు.శ్రావణినే వ్యక్తిగా ప్రేమించాను,పెళ్లాడతానని పెద్దలందరిముందు ఆత్మవిశ్వాసంతో వేణుగోపాల్‌చెప్పడంతో అందరూ మెచ్చుకుని వేణుగోపాల్‌లాంటి యువకులే సమాజానికి ఎదురునిలిచి బ్రతకగలరని పొగుడుతారు.వేణుగోపాల్ శ్రావణీల వివాహం పారిజాతం గానకచేరిఏర్పాట్లుకాగా, దంపతులిద్దరూ ముందుగా తాతానాయనమ్మకు,తల్లిదండ్రులకు,మామగారికి,చివరిగా పారిజాతానికి పాదాభివందనాలు చేయడంతో అందరూ సంతోషంగా ఉంటారు.

వేణుగోపాల్ యువకునిగా, తల్లిదండ్రులప్రేమను పొందిన కొడుగుకుగా,తాత నాయనమ్మ అనురాగాలను పొందిన మనవడిగా, తాత గౌరవాలకు నిలబెట్టే వారసునిగా, మర్యాదస్తునిగా,సంస్కృతి సంప్రదాయాలంటే ఇష్టపడే వ్యక్తిగా,మంచివిద్యార్థిగా,ఉత్తమ శిష్యునిగా, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన కళాకారునిగా, ప్రేమికునిగా,పెద్దలసమక్షంలో పెళ్లిచేసుకున్న యువకుడిగా, కాబోయే భార్యవేశ్య కూతురైనప్పటికి గతచరిత్రకంటే ప్రస్తుతం ఉన్న వ్యక్తిగత మంచిస్వభానికే ఓటువేసినవ్యక్తిగా,గొప్పభావాలున్న వ్యక్తిగా,అభ్యుదయ భావాలుకల్గి ఆదర్శోన్ముఖమైన వ్యక్తిగా వేణుగోపాల్ పాత్రచిత్రణ జరిగింది.

**శ్రావణి: –**

శ్రావణిని పెంచిన తండ్రి భీమశంకరం.తల్లి వేశ్యపారిజాతం. మేనత్త మాణిక్యాంబ, శ్రావణి ఢిల్లీలోపెరిగి, పదోతరగతివరకు చదువుకుని లా కోసం విశాఖపట్నంలో చేరుతుంది. శ్రావణి వయస్సు 21 సంవత్సరాలు. తండ్రిదగ్గర విష్ణుసహస్రనామాలు నేర్చుకుంది. తండ్రిదగ్గర అన్ని విషయాలు అడిగితెలుసుకునేది. చిన్నప్పటినుండి సంగీతం నేర్చుకుంది. ఆకాలేజిలో సాంస్కృతిక పోటిల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికవుతుంది. లాటరీద్వారా వేణుగోపాల్,రాజా శ్రావణి, రాణిలు ఒక టీమ్‌గా ఎన్నికవుతారు. ఆపోటీలో వేణుపాడేపాటలకు తగ్గట్టుగా శ్రావణి, శ్రాస్త్రీయ, జానపద లలితసంగీతంలో నాట్యంచేయడంతో ప్రథమ బహుమతి వస్తుంది.ఆ ప్రోగామ్‌మొత్తం ఫోటోల ఆల్బమ్‌ను ఒకటి ఫోటోగ్రాఫర్‌నుండిశ్రావణి తీసుకుంటుంది.

శ్రావణి స్నేహితురాలు రాణి.శ్రావణి ఫ్రెండు పదాన్ని చవకగా వాడరాదని,ఫ్రెండ్‌షిప్ అంటే చాలావిలువయినదని చెబుతుంది.శ్రావణీ కలిసిన వేణుపరిచయం ప్రేమగామారి వారి మనస్సులు ఒక్కటవుతాయి.ఆవిషయాన్ని తండ్రికి ఫోనులో చెబుతుంది.శ్రావణి తను కాపురాన్ని చేయవయాల్సి అత్తవారింట కుటుంబపరిస్థితులు తెలుసుకోవాలని వేణుఇంటికివెళ్తుంది.శ్రావణి తనమాటలతో వుదయంపూటవిష్ణుసహస్రనామ గానస్వరంతో ఆ ఇంటిలోని వారందరి మనస్సు గెలుచుకుంటుంది.తండ్రినిపంపిముహుర్తాలు పెట్టించి,ఢిల్లీలో వైభవంగా,నిశ్చతార్థం చేయించుకుంటుంది.పారిజాతం గానకచేరిని మెచ్చుకుని దగ్గరికి వెళ్లి బాగుందని చెప్పడమేగాకా, విపరీతమైన భక్తి,గౌరవం ఏర్పడుతుంది.

భీమశంకరం తనకథను శ్రావణి జన్మవృత్తాంతాన్ని శ్రావణితోపాటు కాబోయే భర్త వేణుగోపాల్ కుటుంబ సభ్యులందరికి చెబుతాడు. శ్రావణి చరిత్రనాకనవసరం. శ్రావణిని వ్యక్తిగా ప్రేమించాను పెళ్ళాడతాను అంటాడు. ఆమాటలు విని శ్రావణి 'వేణుకు నేను అంటరాని దాన్ని అయితే నాకు వేణు అంటరానివాడే. ఇద్దరూకలిసి బతకడానికి వ్యక్తిత్వాలు నమ్మకాలు, ఒకరిపట్ల ఒకరికి గౌరవమే ప్రాతిపదిక అంటుంది.తన తల్లిపారిజాతం వేశ్య అని తెలిసి, నా తల్లి నాహితంకోరి, నాకోసం కన్నప్రేమను త్యాగంచేసిన నా తల్లినిచూస్తే గర్వపడుతున్నానని చెబుతుంది.నాకన్న తల్లి కన్నబిడ్డ భవిష్యత్తుబాగుండాలనే స్వార్థంఉంది. కాని నాకు నాన్నయి ఇన్నేళ్ళు పెంచి ఇంతదాన్ని చేసి ధైర్యాన్నిచ్చిన ఈతండ్రి రుణాన్ని ఎలా తీర్చుకోగలనంటు బోరున ఏడుస్తూ భీమశంకరం పాదాలమీద పడుతుంది.శ్రావణి వేణుగోపాల పెళ్లిలో పారిజాతం గానకచేరిని ఏర్పాట్టుచేయగా, శ్రావణి నవవధువుగా తల్లిదగ్గరకు వెళ్లిపాదాలకు నమస్కరిస్తుంది. అలాశ్రావణి 21ఏళ్ళతర్వాత తల్లిని కలుసుకుంటుంది.

శ్రావణి తండ్రి ఆప్యాయతను పొందిన కూతురిగా,నృత్యకళాకారిణిగా,యువతిగా, దైవభక్తిపరురాలిగా,మనస్సుకు నచ్చిన వ్యక్తినిపెళ్ళాడిన ప్రేమికురాలిగా,ఆత్మవిశ్వాసంగల మహిళగా లా విద్యార్థినిగా,తనజన్మ రహస్యాన్ని తెలుసుకుని తన తల్లి వేశ్య అని గర్వంగా ప్రకటించిన కూతురిగా,తల్లిత్యాగాన్ని,పెంచిన తండ్రి నిస్వార్థమైన ప్రేమను సమాజానికి వెలుగెత్తి చాటిన కూతురిగా,అభ్యుదయ భావాలున్న యువతిగా,నేటియువతులకుఆదర్శోన్మోఖమైన పాత్రగా శ్రావణి పాత్ర వుంది.

### 4.5.ఉదాత్త పాత్రలు:-

ఉదాత్తత కల్గివుండి మంచిచెడులను గ్రహించే బుద్ధిని ప్రదర్శిస్తూ,అన్యాయమయిన వారిపట్ల ప్రేమ ఆప్యాయతలు కనపరుస్తూ,వారిని చేరదీసి,ఆదరించి,వారికి సహాయం చేసే పాత్రలు ఉదాత్తపాత్రలు.ఈ పాత్రల ద్వారా రచయితలు తమ భావాలను వెల్లడిస్తూ ఈ పాత్రలను సృష్టిచేస్తారు.

సి.యస్.రావుగారు కూడా తన నవలల్లో ఉదాత్తపాత్రలను చిత్రించారు.ఆ పాత్రల సంఖ్య మొత్తం 20 వున్నాయి.అవి
కాంచనకుటీరం నవలలో రాజేశ్వరి,శ్రావణి,కృష్ణశర్మ,స్రవంతి.
హంసమంజీరాలు నవలలో పార్వతమ్మ,లక్ష్మీ,రాజాచంద్రశేఖరం.
రాతిపువ్వు నవలలో రావూజీ,జానకమ్మ,అరుణ.
అమ్మకావాలి నవలలో కళ్యాణీ.
కమలమ్మకమతం నవలలో వెంకన్న,నారయ్య.
రవళి నవలలో రాఘవేంద్రరావు.
ప్రేమమజిలీలు నవలలో లక్ష్మీ,కస్తూరి.
శివగంగ నవలలో నాగమ్మ,ధనమ్మ.
సమాగమం నవలలో వరలక్ష్మీ,సీతాదేవి.

కాంచనకుటీరం నవలలో రాజేశ్వరి,శ్రావణి,కృష్ణశర్మ,స్రవంతి.

**రాజేశ్వరి: –**

రాజేశ్వరి భర్త రాజారాజశేఖరం.కొడుకులు రాజేష్,చైతన్య.స్నేహితురాలు శ్రావణి. రాజేశ్వరికి పెళ్ళినాటివయస్సు 18సంవత్సరాలు.మేనత్త కొడుకురాజశేఖరంతో పెళ్ళిఅవుతుంది. రాజేశ్వరిపుట్టింటినుండి వెంటతెచ్చుకున్నవీణను భర్తముందు శృతిచేసి, వీణాగానంచేస్తూ భర్తకు ఉల్లాసాన్ని కల్గిస్తుంది.రాజేశ్వరి భర్తవెంటమద్రాసుకు వెళ్తుంది.అక్కడ బీచ్‌కు,పోర్టుకు, మహాబలిపురం,తంజావూరు,రామేశ్వరం హైకోర్టు అన్ని పుణ్యక్షేత్రాలు సందర్శిస్తుంది.అక్కడే రాజేశ్వరి నెలతప్పటం,నెలలునిండాక పుట్టింటివారు చూడిదెలుతెచ్చి,సీమంతం జరిపించి, తొలికాన్పుకోసం పుట్టింటికి తీసుకెళ్తారు.అక్కడ మగబిడ్డకు జన్మనివ్వగా నెలతిరకుండానే కాంచనకుటీరానికి తీసుకువచ్చి బిడ్డకు రాజేష్ అని నామకరణం జరిపించి ఆయారాజీ సంరక్షణ బాధ్యత అప్పగిస్తారు.రాజేశ్వరి తనబాబునవ్వేటప్పుడో,ఆయారాజీ చంకలో వున్నప్పుడో ఒక్కసారి ముద్దాడివెళ్ళేది

రాజేశ్వరి భర్తతో కలిసి కాశ్మీర్ విహారయాత్రకు వెళ్తుంది. అక్కడపూలు అమ్మేశ్రావణి అందం, వచ్చీరానితెలుగుమాటలకు ఆకర్షింపబడి ఆప్యాయంగా చేరదీయడంతో రాజేశ్వరికి మంచి ఆత్మీయురాలు అవుతుంది. రాజేశ్వరితనవెంట శ్రావణిని కాంచనకుటీరానికి తీసుకొచ్చి తెలుగును,వీణాగానాన్ని నేర్పిస్తుంది. రాజేశ్వరికి తనభర్తతో ఏకాంతంగా ఉన్నప్పుడు చనువుగా శ్రావణిలోపలికెళ్ళరాదని ఆయారాజీచెప్పిందని తెలిసి'చూడు ఆయానీబాధ్యత పిల్లల్ని

పెంచడంవరకే పెద్దవాళ్ళకు బుద్దులుచెప్పడంకాదని' రాజేశ్వరిని మందలిస్తుంది.రెండోసారి నెలతప్పిచైతన్యకు జన్మనిచ్చే సమయంలో రాజేశ్వరిదగ్గరుండి అన్ని సపర్యలు శ్రావణిచేస్తుంది. ఆబిడ్డపుట్టిన ఆరునెలలకు రాజేశ్వరికి క్యాన్సర్‌రావడం,అదిబాగా ముదరడంతోవైద్యంచేయించినా ప్రయోజనంవుండదు. రాజేశ్వరి చివరిదశలోవున్నప్పుడు పిల్లలిద్దర్నీ చూడాలంటుంది. శ్రావణిని దగ్గరకుపిలిచి'నేను ఈ లోకాన్ని వదిలిపోయాక నువ్వు ఈ దేశాన్నివదిలిపోకూడదని,నా భర్తపద్దతులూ,ఇష్టాయిష్టాలు నాకెంత తెలుసో నీకూ అంతేతెలుసునని,ఆయన్ని కంటికిరెప్పలా నువ్వే చూసుకోవాలని మాటపుచ్చుకుని శాశ్వతంగా కన్నుమూస్తుంది.

రాజేశ్వరి జమిందార్‌భార్యగా,మంచివీణావాయిద్యకారిణిగా,ఇద్దరుబిడ్డలతల్లిగా,భర్తపై అపారమైనప్రేమవున్న భార్యగా,స్నేహానికి విలువనిచ్చేమిత్రురాలిగా,ఉన్నప్పటికి తన కడుపున పుట్టినబిడ్డల ఆలనాపాలనా చూడనితల్లిగా,తనస్వార్థంకోసం ఒక అమ్మాయిజీవితం నాశనం కావడానికి కారణమైన మహిళగా,తనమరణంతర్వాత తనభర్తకు మరోమహిళతో సంబంధం ఏర్పాటుచేసిన భార్యగా,ఒకస్త్రీని నమ్మించిమోసంచేసిన స్త్రీగా,స్వార్థపరురాలిగా కనిపిస్తున్నప్పటికీ మాతృమూర్తిగా,ఉదాత్తమైన పాత్రగా రాజేశ్వరిపాత్రవుంది.

**శ్రావణి**: –

శ్రావణి కూతురు కళ్యాణి.మనమరాలు భారతి.అల్లుడు మాధవరావు.శ్రావణి ఒకఅనాథ. కాశ్మీర్‌లోపెరిగిన అమ్మాయి. వయస్సు16సంవత్సరాలు.శ్రావణికాశ్మీర్‌లోని దాల్‌సరస్సుదగ్గర బోట్‌హౌస్‌విడిదిచేసిన టూరిష్టులకు పూలు అమ్ముకునే అమ్మాయి.ఆమె ముఖారవిందం ఆకర్షణచూసి ఆటూరిష్టులు చేరదీయగా వారితోకలిసిపోయి ఆప్యాయతను పెంచుకోవడంవల్ల అన్ని భాషల్లోనూ పొడిపొడిగామాట్లాడేది.అలా రాజశేఖరం,రాజేశ్వరి దంపతులిద్దరిచేత ఆకర్షింపబడి ఆప్యాయంగా దగ్గరవుతుంది.రాజేశ్వరి ఎక్కువగా అనురాగాన్ని చూపిస్తూతెలుగును, వీణాగానాన్ని నేర్పించడంతోశ్రావణి మరింతదగ్గరై వారికి అన్ని రకాలసపర్యలు చేసేది.దానితో రాజేశ్వరివెంట కాంచనకుటీరానికి శ్రావణివస్తుంది.శ్రావణికి దారిపొడవునా కనిపించే రకరకాల జనం, స్త్రీలకట్టూబొట్టూసంప్రదాయాలు ఆశ్చర్యాన్ని కల్గిస్తాయి.శ్రావణికిఆదివాణంలోని పద్దతులు వింతగా అనిపిస్తాయి.రాజేశ్వరిదంపతులు ఏకాంతంగా వున్నప్పుడు శ్రావణిచనువుగా వెళ్ళటంచూసి ఆయాఅలా వెళ్లరాదనిచెప్పడంతో రెండుమూడురోజులు వెళ్ళదు.దానితోరాజేశ్వరి విషయంతెల్సుకుని ఆయానుమందలించి నా మనస్సుకు నచ్చినస్నేహితురాలివి నా గదిలోకి ఏవేళప్పుడైనా నువ్వురావొచ్చుఅనడంతో శ్రావణిఅలాగే వుండేది.శ్రావణితెలుగును,వీణాగానాన్ని రాజేశ్వరిదగ్గర నేర్చుకుంటుంది.రాజేశ్వరి జబ్బుపడినప్పుడుశ్రావణి దగ్గరుండి

అన్నిసపర్యలుచేసేది.రాజేశ్వరికి ఇచ్చినమాటప్రకారం చనిపోయాక భార్యవియోగంతోవున్న రాజశేఖరంకు దగ్గరుండి అన్నిచూసుకోవటం, ఆయనముందు రోజూ వీణాగానం చేయడంతో శ్రావణిబాగా దగ్గరౌతుంది. రాజశేఖరం తనవెంట శ్రావణిని మద్రాస్‌తీసుకువెళ్తాడు.అక్కడే శ్రావణిగర్భవతి కావడంతో ఆమె కోరిక ప్రకారం కాశ్మీర్‌తీసుకెళ్ళగాఅక్కడ కళ్యాణికి జన్మనిస్తుంది.అప్పుడు రాజశేఖరంకు వంశప్రతిష్టలు గుర్తుకువచ్చి'నువ్వు సుఖపడాలంటే నీబిడ్డ అనాథగా బ్రతకాలి నీ బిడ్డ అల్లారుముద్దుగా పెరగాలంటే నువ్వు ఏకాకిగా ఉండాలన్నప్పుడు నాబిడ్డ ఎక్కడున్నా సుఖంగావుంటే చాలుతాను ఏకాకినైనా బాధలేదనిబిడ్డను అతనికే శ్రావణిఇచ్చేస్తుంది. ఈ విషయంతెలిసిన దివాన్ రాఘవయ్య ఇంటినుండి వెళ్ళిపోయిన చైతన్యను నీలగిరిలోవుంచి,కాశ్మీర్‌లోవున్న శ్రావణిని వెతికి చైతన్యదగ్గరకు చేరుస్తాడు. తర్వాత ఆమెకూతురుకళ్యానికి అక్కడికి పంపిస్తాడు.తన కూతురికి పెళ్ళిచేసిపుట్టిన మనమరాలుభారతిని కంటికిరెప్పలా చూసుకుంటుంది.భారతిని పెళ్ళాడటానికి వచ్చినక్రాంతిబాబు గురించి తెల్సుకుని అతనితాతమీద కోపాన్ని,బాధనూ ఉక్రోషాన్ని తనకు జరిగినఅన్యాయాన్ని శ్రావణిచెప్తుంది.క్రాంతిబాబు శ్రావణిని నాయనమ్మఅని పిలవగా ప్రేమగా దగ్గరకు తీసుకుంటుంది.చివరకు క్రాంతిబాబు భారతిలుపెళ్లిచేసుకున్నాక శ్రావణిదీవిస్తుంది.

శ్రావణి అనాథగా,పూలుఅమ్మేపిల్లగా,టూరిష్టులతో ఆప్యాయతను పంచుకునే అమ్మాయిగా,రాజేశ్వరికి నచ్చిన చెలికత్తెగా,స్నేహితురాలిగా,వీణవాయిద్యకారిణిగా,ఇచ్చిన మాటకోసం తనసర్వస్వాన్ని రాజశేఖరంకు అర్పించిన మహిళగా,బిడ్డసుఖంకోసం తానుఏకాకిగా మిగిలినతల్లిగా,భారతికి అమ్మమ్మగా,క్రాంతిబాబుకు నానమ్మగా,జమిందార్‌లచేతిలో మోసగింపబడినస్త్రీగా,చివరకు తనకు జరిగిన అన్యాయాన్ని బాధను తెలియజెప్పిన మహిళగా, నిజమైన మాతృమూర్తిగా,ఉదాత్తమైనపాత్రగా శ్రావణి పాత్రవుంది.

**కృష్ణశర్మ:–**

కృష్ణశర్మ కాంచనకుటీరం జమిందార్ రాజామహేంద్రవర్మ దగ్గరదివాన్‌గా ఉండేవాడు. కృష్ణశర్మ ఎంతో శ్రోత్రియుడు.ఎన్నిపనులున్నా నిత్యాగ్ని హోమాన్ని వెలిగించేవారుకాదు. వేడినీళ్ళతోస్నానం చేసిఎరుగడు.ఊహతెల్సిననాటినుండి గోదావరిస్నానంమానలేదట.ఆఖరికి క్షురకర్మ కూడా ముహూర్తంప్రకారమే జరగాలట?తలనెరిసికాస్త నడుం వంగిడస్కుపెట్టెముందు కూర్చున్న ఆయన్నుచూస్తువుంటే సురగురువులు బృహస్పతి ఇలాగేవుండేవారా అనిపించేది. ఉదయం కృష్ణశర్మకు ఎదురైన జమిందార్ నమస్కరించేవాడు.జమిందార్ తన కొడుకు రాజశేఖరంకు అక్షరాభ్యాసం కృష్ణశర్మదగ్గరే చేయిస్తాడు.ఆయనదగ్గరే సకలధర్మశాస్త్రాలూ,

సకలపురాణపుణ్యగాథలు వివరించి చెప్పేవాడు.జమిందార్ ఆదేశానుసారం కృష్ణశర్మదగ్గర రాజశేఖరంతోపాటు రాఘవయ్యకూడా చదువుకుంటాడు.జమిందార్ మహేంద్రవర్మ గుండెపోటుతో మరణించడంతో కర్మకాండజరిగేదాకా కృష్ణశర్మ పెదవివిప్పిమాట్లడలేదు. కర్మకాండముగిసిన రోజునరాజశేఖరంకు అతనిమేనమామగారి ముందు దివాణం బాధ్యతల్ని అప్పగిస్తాడు.చేతిలో తాళాలగుత్తిపెట్టి బాధ్యతంతా బాబూ ఇకనువ్వే నిర్వహించగలవు. మీనాన్నగారూ నేను కలిసి మసిలిన ఈకాంచనకుటీరంలో వారులేకుండా నేను మసలలేను సెలవు అని వెనుదిరిగి చూడకుండా వెళ్ళిపోతాడు.

కృష్ణశర్మ అసలుసిసలు శ్రోతియుడిగా,నిష్టాగరిష్టుడైన బ్రాహ్మణునిగా,గురువుగా, మంచిపండితునిగా,దివాన్‌జిగా,జమిందార్‌కు మంచి స్నేహితునిగా,జమిందార్ వారసుడికి అన్ని అధికారాలు అప్పగించినపెద్దగా,జమిందార్ మరణాన్ని తట్టుకోలేని మంచి మిత్రునిగా, ఉదాత్తమైనపాత్రగా కృష్ణశర్మపాత్రవుంది.

**స్రవంతి: –**

స్రవంతి తండ్రి వెంకటపతిరాజు,తల్లిలక్ష్మీస్రవంతి భర్తరాజేష్.కొడుకు క్రాంతిబాబు మామగారు రాజశేఖరం,మరిది చైతన్య.రాజారాజశేఖరం కట్టించిన కాలేజిలో స్రవంతి చదువుతుంది.సహాధ్యాయి చైతన్య వారిద్దరిమధ్య చదువులో,వకృత్యపుపోటిల్లో పోటిపడేవాడు. స్రవంతి ఒకరోజు కాలేజికి ఆలస్యంగా వస్తుండగా కారులో చైతన్యకూడా ఆలస్యంగా వస్తుంటాడు.తనకారులో ఎక్కమనగా స్రవంతిరానని చెప్తుంది.కాలేజిలో జరిగిన వకృత్వపుపోటీల్లో స్రవంతిద్వితీయబహుమతి పొందగా,ప్రథమబహుమతికి మీరు అర్హులని చైతన్యను మెచ్చుకుంటూ తన ఓటమిని అంగీకరిస్తుంది.ఒకరోజు స్రవంతి తన స్నేహితురాళ్లతో కలిసికాలేజి మేడమెట్లు వేగంగా ఎక్కుతుండగా చెప్పుజారికాలు మడతపడిచెణకడంతో నిలబడలేదు. నడవలేకపోతుంది. దాంతోస్రవంతినిఆమె స్నేహితురాళ్ళనుపట్టుకుని చైతన్యకారులో హాస్పటల్‌కు చేరుస్తాడు. మర్నాడు పలకరించడానికొచ్చిన చైతన్య మీకాలుకారుఎక్కించిందనగా,నవ్వుతూ స్రవంతి ‘మీకారుఎక్కకూడదని ఆడదానిగా తాను తలెత్తుకోలేనని జనానికి భయపడాలని అంటుంది. ఇంకొక సాంస్కృతికపోటిల్లో స్రవంతిపాల్గొనటంలేదని చైతన్యకూడా పాల్గొనలేదని తెలిసి స్రవంతిలోలోపల మురిసిపోతుంది.ఆకాలేజీవార్షికోత్సవంలో కాలేజిస్థాపకులు రాజారాజశేఖరం చేతులమీదుగా చదువులో ఆటపాటల్లో వకృత్వపుపోటీల్లో స్రవంతి అయిదుసార్లు వేదికమీదకు వచ్చి బహుమతిఅందుకుంటుంది. ఆరోసారి బహుమతితీసుకుని వెళ్తుండగా ఆమె జడలోని పువ్వుకిందపడిందని ఆయన చెప్పగా నేలరాలిన పువ్వులను ఏరుకునే అలవాటు లేదని ధైర్యంగా

సమాధానమిస్తుంది.స్రవంతి బి.ఏ ఫైనల్‌పరీక్షలురాసాక తాను వివాహం ఆడబోయేవ్యక్తి చైతన్య అనిభావిస్తుంది.కాని శుభలేఖలో పేరుచూసి చైతన్యఅన్న రాజేష్‌తో పెళ్ళి అని తెలిసినప్పటికి తండ్రి ఇచ్చిన మాటకోసం ఆపెళ్ళిచేసుకుంటుంది.పెళ్ళిలో చైతన్య ఉత్తరభారత విహారయాత్రలో వున్నాడని తెలుస్తుంది.

స్రవంతి పాలగ్లాసులో తొలిరేయి గదిలోకి అడుగుపెట్టినా భర్తపట్టించుకోలేదని బాధపడ్తుంది.వారంరోజులతర్వాత దివాన్‌తన భర్తగురించి అన్నివిషయాలు తెల్పుతాడు. తనభర్తకు నిద్రలోలేచినడిచే వ్యాధివుందని తెలుస్తుంది.స్రవంతి తనను కాదని తన అన్నను పెళ్ళిచేసుకుందని చైతన్య వ్యసనపరుడు అవుతాడు.దానికి కారణం తానేనని స్రవంతి భావించి మందలించడానికి అతని గదిలోకి వెళ్తుంది.అప్పుడు స్రవంతిపై దాడి చేయబోయిన చైతన్యచెంపను చెళ్ళుమనిపిస్తుంది.తర్వాత'నువ్వుపశువ్వు నీలోమనిషిచనిపోయాడు.అన్నభార్యగా తల్లితర్వాతతల్లిగా నిన్ను ప్రేమించిన మనిషిని చేద్దామని వచ్చినందుకు బాధపడ్తున్నానని' చెప్పి వెళ్తుండగా ఎదురుపడిన మామగారితో' క్షమించండి మామగారు ఒకనాడు చైతన్యకు స్నేహితురాల్నేకావచ్చు ప్రియురాల్ని మాత్రంకాదంటుంది.'అప్పుడు ఆయన'వంశగౌరవాలు నిల్పటం ఆడదాని చేతుల్లోనే వుంటుందమ్మా'అనిచెప్పి ఆదివాణం అధికారబాధ్యతల్ని అప్పగిస్తాడు.ఆనాటినుండి స్రవంతి 'ఇదినాయిల్లు ఈ ఇంటిపరువు ప్రతిష్టల్ని కాపాడటం తన బాధ్యత అని భావిస్తుంది.తనభర్తకు ఇష్టమైన కళ్యాణివస్త్రాల్ని తానుధరించి భర్తకుచేరువై నెలతప్పి క్రాంతిబాబుకు జన్మనిచ్చానని మామగారికి దివాన్‌జీ చెప్తుంది.అలా స్రవంతిభర్త ఆదరణ పొందలేకపోయినా తెలివితేటలతో ఒకబిడ్డనుకని తల్లిగౌరవాన్ని పొందుతుంది.ఆ దివాణం యజమానురాలిగా,క్రాంతిబాబుకు తల్లిగా అన్ని కోర్కెలను చంపుకుని బాధ్యతకు ధర్మానికీ ప్రతిరూపంగా మారుతుంది.ఆ దివాణం సాంప్రదాయాలన్నా వంశగౌరమన్నా ప్రాణంపెడ్తుంది. మామగారి సలహాతో క్రాంతిబాబును మద్రాస్‌లో వుంచి ఎంతవరకు చదివించి ఆ దివాణం బాధ్యతలను అప్పగిస్తుంది.

స్రవంతి మధ్యతరగతి కుటుంబంలో పుట్టినప్పటికీ కాంచనకుటీరం మెట్టినిల్లుకావడంతో జమిందార్ ఆచారాలను తూ.చా పాటిస్తుంది.తన కొడుక్కి భారతితో పెళ్ళిచేయమని వచ్చిన చైతన్యతో'అక్రమసంబంధం కారణంగా పుట్టిన కళ్యాణి కూతురితో తనకొడుకు వివాహాన్ని అంగీకరిచమని, ఇంత ఉన్నతవంశానికి వారసుడు ఈ దివాణం పరువుప్రతిష్టలు నిలబెట్టాల్సిన బాధ్యుడైనవ్యక్తికి జన్మత: కళంకంతో పుట్టిన ఒకతల్లిబిడ్డను పెళ్ళాడటానికి వీల్లేదనని మామగారు తనకు అప్పగించిన వంశప్రతిష్టనూ గౌరవాన్ని కంటికిరెప్పలా కాపాడుతున్నానని ఆ బాధ్యతలు

నిర్వర్తించడంతో తననుతా మర్చిపోయి పుట్టింటికిదూరమైన కోర్కెలు చంపుకుని వంశప్రతిష్టత కోసమే బతుకుతున్నానని తెల్పుతుంది.

చివరకు క్రాంతిబాబు,భారతిని వివాహమాడి ఆ దివాణానికి వచ్చితల్లిస్రవంతికి తన వంశీకుల కారణంగా అనాథలైనవారిగురించి,అన్యాయంకాబడినవారి గురించి తెలియజెప్పి మరబొమ్మలా బతుకుతున్న తల్లిలో మార్పును ఆశించి ఆ దివాణాన్ని ఒక అనాథాశ్రయంగా చేసితల్లి స్రవంతిని కూడా ఒక ధర్మకర్తగా నియమిస్తాడు.

స్రవంతి మంచికూతురిగా,బాగాచదివే విద్యార్థినిగా,తల్లితండ్రులమాటను గౌరవించే కూతురిగా,భర్తనిరాదరణకు గురైన భార్యగా,భర్తఇష్టాన్ని తెల్సుకుని భర్తకునచ్చే విధంగా మారిన భార్యగా,భర్తద్వారా బిడ్డనుకని వంశాన్ని నిలబెట్టిన తల్లిగా కన్నబిడ్డకు ప్రేమను అందించలేని మాతృమూర్తిగా,వంశగౌరవంకోసం శిలలామారి బంధాలు బంధుత్వాలు మరిచిన మహిళగా, కాంచనకుటీరం జమిందారిణిగా,మామగారిమాటల్ని గౌరవించేకోడలిగా,వ్యసనపరుడైన మరిదిని మార్చడానికి పూనుకున్న వదినగా,జమిందారిణిగా, స్నేహితురాలిగా,మంచి మాటకారిగా,జమిందారీ వంశగౌరవాలు ప్రతిష్టలు అనే పంజరంలో బంధించబడిన యజమానురాలిగా,ఉదాత్తమైనపాత్రగా స్రవంతి పాత్రవుంది.

హంసమంజీరాలు నవలలో పార్వతమ్మ,లక్ష్మీ,రాజాచంద్రశేఖరం.

**పార్వతమ్మ: –**

పార్వతమ్మ కొడుకు కృష్ణమరాయడు.కోడలులక్ష్మి.మనమడు నాగార్జున.మనమరాలు శాంతి.మామగారు మాధవరాయలు.ఆడపడుచు,వియ్యపురాలు కామాక్షమ్మ.పార్వతమ్మ తమ కుటుంబ ఇలవేల్పు వేణుగోపాలస్వామి ఆలయానికి తన భర్త, తనకొడుకు ధర్మకర్తలుగా, వ్యహరిస్తారు.ఆస్వామి ఉత్సవాలకు వచ్చేభక్తులకు ఏలోటు జరగరాదని దైవకార్యం బరువని భావించకూడదని స్వామిలేదా మనబోటి సామాన్యులకు అర్థంకావని కొడుకుకు చెప్తుంది. ఆలయంలో గజ్జకట్టి ఆడే దేవదాసి రాధనుతన కొడుకు ఉంచుకున్నాడనే విషయం తెలుసుకుని పార్వతమ్మ చాలా బాధపడ్తుంది. ఆడపడుచును కూతురితోసహా ఇంటికి రప్పించి, ఆడపడుచుచేత తన కూతురిని పెళ్ళిచేసుకోమని అడిగిస్తుంది.పార్వతమ్మ తన కొడుకుపెళ్ళి ఆడపడుచుకూతురితో జరగాలని ఆశపడుతుంది. గుడిలో పార్వతమ్మనుచూసి, దగ్గరకు వచ్చిన రాధ ఆశీర్వదించమ్మఅని పాదాలమీదపడడంతో ఏమని ఆశీర్వదించాలో అర్థంకాని, పరిస్థితతిలో ఉండి దీర్ఘసుమంగళిగా వర్థిల్లమ్మా అంటుంది.తరువాత నువ్వు నాకోవరమివ్వాలని అడిగి,తనకొడుకు ఒక ఇంటివాడు కావాలి.మా వంశంనిలబడాలి.తోటి ఆడదానిగా ఆలోచిస్తే నేను అడిగిన వరం నీపాలిటశాపమని

తెలుసు.తల్లిగా,అడక్కుండా ఉండలేకపోతున్నానంటుంది. చివరకు కొడుకు పెళ్లికి ఒప్పుకున్నాడని శుభలేఖను రాధకు పంపిస్తుంది.రాధచేత తనకోడలికి నల్లపూసలదండ గుచ్చిఇవ్వమంటుంది. పార్వతమ్మ తన కొడుకు పెళ్లైనాక కోడలితో చక్కగా ఉండడంలేదని, కూతురికాపురం అలా అవ్వడంతో వియ్యపురాలు కంటతడి పెడుతుందని ఇంటిలో ఎవరికి మనశ్శాంతిలేదని రాధకు చెప్తుంది.తన కొడుకు పొరుగూరు వెళ్ళినప్పుడు రాధకు కబురంపగా వస్తుంది. రాధ దగ్గరుండి తనకోడల్ని సిసలైన ఆడదానిగా తయారుచేయడంతో ఆమె తల్లితోపాటు పార్వతమ్మ ఆశ్చర్యపోతుంది.దానితోకొడుకు,కోడలికి ఆకర్షితుడవడంతో నెలతప్పి పండంటి ఆడపిల్లకు, తరువాత మగపిల్లాడికి జన్మనిస్తుంది.

పార్వతమ్మ తతమపోలాన్ని అప్పునెపంతో తనకొడుకుచేత వీరేంద్రరావు రాయించుకున్నాడని ఆలస్యంగా తెలుసుకుని బాధపడ్తుంది. తనమనమడికి ఆస్తి ఉండదేమో, రానురానూ ఆస్తి తగ్గిపోయి ఇల్లుగడవడమే కష్టమవుతుందేమోనని భయపడుతూ బెంగతో మంచంపడ్తుంది.వియ్యపురాలు పాముకరిచి చనిపోయిందని తెలిసి పార్వతమ్మ మరింత కుంగిపోతుంది.పార్వతమ్మకు అనారోగ్యం ఎక్కువయిందని పట్నం డాక్టరు వచ్చి చెప్తాడు. ఆ విషయం తెలిసిరాధ చూడడానికి వచ్చినప్పుడు 'తనకింకా ఏకోరికాలు లేవని, ఆకరికి మనవడ్ని కూడా కళ్లారా చూసుకున్నానని కాకపోతే నీరుణం ఈజన్మలో తీర్చుకోలేనని వచ్చే జన్మలో ఎలాగైనా తీర్చుకుంటానని' అంటుంది.తరువాత కోడలితో వేణుగోపాలస్వామి మనకులదైవం రాధ,మన ఇలవేల్పు.ఆమెను ఎట్టిపరిస్థితుల్లోనూ మనవాళ్ళు ఎవ్వరూ నొప్పించకూడదు. ఈవంశాన్ని నిలబెట్టిన దేవత రాధఅని చెప్తుంది.చివరకు పార్వతమ్మ తన కొడుక్కి,కోడలికి అన్ని జాగ్రత్తలుచెప్పి తుది శ్వాస విడుస్తుంది.

పార్వతమ్మ మంచితల్లిగా,ఇంటివ్యవహారాల్నింటిని చూసేయజమానిగా,ఇంటి గౌరవాన్ని వంశ ప్రతిష్టలను కాపాడుకునేందుకు తాపత్రయపడే ఇంటిపెద్దగా,దైవకార్యక్రమాలకు కొడకుచేత చేయించే తల్లిగా,కొడుకు కోడలితో సరిగ్గా కాపురం చేయిడంలేదని తెలుసుకుని కొడుకు కాపురం దిద్దడానికి పూనుకున్న తల్లిగా,కోడలికి అన్ని ఇంటిబాధ్యతలను అప్పగించిన అత్తగా, మనమడికి ఆస్తిఉండదని బాధపడిన నాయనమ్మగా,రాధత్యాగాన్ని గుర్తించిన తోటి మహిళగా,మాతృమూర్తిగా,ఉదాత్తమైన పాత్రగా పార్వతమ్మ పాత్ర ఉంది.

**లక్ష్మి: –**

లక్ష్మి తల్లి కామాక్షమ్మ.లక్ష్మికి చిన్నతనంలో తండ్రి చనిపోవడంతో తల్లి సరక్షణలో పెరుగుతుంది.లక్ష్మి 18సంవత్సరాలవయస్సు వుంది.నున్నగా,నిండుగా వెన్నముద్దలా ఉండి,

పట్టుపరికిణి,మెడలో కంటికి కాసులపేరు,కాళ్ళకు కడియాలు,చెవులకు జూకాలు,పదహారణాలా పల్లెటూరిపిల్ల.లక్ష్మి మేనత్త పార్వతమ్మ.బావ కృష్ణమరాయడు.లక్ష్మి సాదాసీదాగాపెరగడంతో ఫ్యాషన్,ముస్తాబులు సరిగ్గా తెలియవు.ఎంతో గారాబంగా ముద్దబంతిపువ్వులో పల్లెటూరిలో పెరిగింది.నవ్వితే సొట్టలుపడే బుగ్గలు,స్వేచ్ఛగా పరుగులెత్తే లేడిపిల్ల చూపుల్లాంటి చూపులు, ఉంగరాల జుట్టు,బొద్దుగా శరీరంతో ఉంటుంది.వయసుకుతగ్గ ప్రపంచజ్ఞానంలేకుండా అమాయకంగా ఉంటూ తోటి ఆడపిల్లలతో వామనగుంటల ఆటలుఆడటం,కుక్కపిల్లల్ని ఆడించడం తన స్నేహితురాళ్ళతో గుడిలోకివెళ్ళి ప్రసాదాలు పెట్టించుకోవడం,వసపిట్టలా మాట్లాడడం చేస్తుంటుంది.లక్ష్మీ వాళ్ల అమ్మతో అరుంధతీ నక్షత్రం అంటే ఏమిటి?ఉంచుకోవడం అంటే ఏమిటి?దెయ్యాలు లేవని ఇదివరకు బావచెప్పాడని,మంచంమీద పడుకుని ఆకాశంలోని చుక్కలు లెక్కపెట్టడం చేస్తుంటుంది.

లక్ష్మికి తన బావతో వివాహమవుతుంది.శోభనంనాడు లక్ష్మి సిగ్గుపడుతూ నిల్చున్నప్పుడు తనను మాటల్లోకిదింపి నిద్రపోయాక భర్త బయటకు వెళుతున్నాడని,అత్త,తల్లితో చెబుతుంది. లక్ష్మికి తన భర్త రోజూ రాధ ఇంటికి వెళుతున్నాడని తెలుస్తుంది.లక్ష్మికి పెళ్ళైఏడాదైనా భర్త దగ్గరకు తీసుకోవడంలేదని తెలుసుకున్న రాధ వారి ఇంటికి వచ్చి లక్ష్మిలోని అందాలు ప్రస్ఫుటం అయ్యేట్టుగా కట్టూబొట్టులోనూ,మాటల్లోనూ మార్పులు చేస్తుంది.అప్పుడు లక్ష్మి మాటతీరు తీర్చదిద్దిన అందచందాలు చూస్తూ తనకే తెలియకుండా భర్త దగ్గరవడంతో భర్త అభిరుచికి తగినట్టుగా నడుచుకుంటుంది.లక్ష్మి నెలతప్పి మొదటికాన్పులో శాంతి,రెండవకాన్పులో నాగార్జున జన్మిస్తారు.కొంతకాలానికి లక్ష్మికి అత్త,అమ్మ ఇద్దరూ చనిపోతారు.అత్తగారు చనిపోతూ రాధను మనవాళ్లు ఎవ్వరూ నొప్పించకూడదని మాట తీసుకుంటుంది.లక్ష్మికి క్షయరోగమని తెలిసి చనిపోతూ కూతురుకి ఒక పొట్లాని ఇస్తూ రాధకు అందించమని చెప్తుంది.ఆపొట్లంలో లక్ష్మి తన మంగళసూత్రాలతోపాటు అక్క నాకోసం నీవు ఏమిత్యాగం చేసావో నాకు అత్తయ్య చెప్పాక తెలిసింది.నీరుణం తీర్చుకోలేను.ఇక నుంచి శాంతికి,నాగార్జునకు నువ్వే అమ్మవి అని రాసిపెట్టిన ఉత్తరం చదివి రాధ బాధపడుతుంది.

లక్ష్మీ అమాయకపు అమ్మాయిగా,నాగరికత తెలియని పల్లెటూరి అమ్మాయిగా,మొదల్లో భర్తప్రేమను పొందలేని భార్యగా ఉన్నప్పటికి రాధద్వారా అన్ని విషయాలు తెలుసుకుని నేర్చుకుని భర్తకు అనుకూలవతిగామారి భర్తప్రేమను పొందిన భార్యగా,రాధత్యాగాన్ని గుర్తించిన తోటిస్త్రీగా, తన పిల్లలబాగోగులు చూసేతల్లిగా,తన తదనంతరం తన మంగళసూత్రాలని రాధకు ఇస్తూ, తన బిడ్డలకు తల్లిగా రాధను ఏర్పాటుచేసిన తల్లిగా,ఉదాత్తమైన మాతృమూర్తిగా లక్ష్మిపాత్ర వుంది.

**రాజాచంద్రశేఖరం: –**

రాజాచంద్రశేఖరం పక్కఊరి జమిందార్.రాజాచంద్రశేఖరంకు కృష్ణమరాయడు వంశస్థులలో తరతరాలుగా స్నేహం ఉంది.రాజాచంద్రశేఖరానికి, కృష్ణమరాయడి తండ్రి మంచి స్నేహితుడు.ఇద్దరూ కలిసి వేటికి వెళ్ళటం,విందులు ఆరంగించటం,వినోదయాత్రలు చేస్తారు. వారిద్దరిది అపురూపమైనస్నేహం.ఆస్నేహం బంధుత్వంగా మారాలని తన మనమడికి, కృష్ణమరాయడి కూతురి పెళ్ళిజరగాలంటాడు.వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగే యాగానికి రాజా చంద్రశేఖరం తన కుటుంబపరివారంగా వస్తాడు.అక్కడ కృష్ణమరాయడి కూతుర్ని చూసి తనమనమడికి తగిన ఈడూజోడు అనిభావించి మధ్యవర్తిగా,పూజారికి తెలుపుతాడు. కృష్ణమరాయడు తన కుటుంబం తమతో సరితూగదని అనడంతో రాజాచంద్రశేఖరం మనసు నొచ్చుకుని పేరుప్రఖ్యాతల్లో,దానధర్మాలవిషయంలో,కృష్ణమరాయుడి వంశస్థులకంటే చిన్నవారమేనని అంటాడు.ఆ ఇంటిపిల్ల మాఇంటికోడలుకావాలని ఇద్దరి జాతకాలుచూపించి, ముహుర్తాలు నిర్ణయించి,శుభలేఖలు కొట్టించి,ఘనంగా పెళ్ళిజరిపిస్తాడు.

రాజాచంద్రశేఖరం జమిందార్‌గా,మంచిస్నేహితునిగా,స్నేహితులను బంధువులుగా మార్చుకోవాలని ఆశించే వ్యక్తిగా,స్నేహానికి విలువనిచ్చే వ్యక్తిగా,ఉదాత్తమైన పాత్రగా రాజాచంద్రశేఖరం పాత్ర ఉంది.

రాతిపువ్వు నవలలో రావూజీ,జానకమ్మ,అరుణ.

**రావూజీ: –**

రావూజీ భార్య జానకమ్మ.కూతరురు రాధ.రావూజి వయసు 40సంవత్సరాలు.వృత్తిరిత్యా డాక్టరు అయినందువల్ల చిన్నడిస్పెన్సరీ పెట్టుకుని వైద్యం చేస్తుండంతో అందరూడాక్టరు రావూజి అనిపిలుస్తారు.రావూజికి నాటకాలు అంటే అభిమానం.రావూజికి వైద్యుడు అనేకాక,నటునిగా గొప్పనాటకదర్శకుడని మంచిపేరువుంది.రావూజి దర్శకత్వం వహించేనాటకల్లో నటించే నటులతో మర్యాదగా ప్రవర్తిస్తూ ఎవరిమనసును నొప్పించకుండా మాట్లాడుతూ,రాళ్ళచేతకూడా రాళ్ళులాంటిసంభాషణలు పలికించగలడనికీర్తివుంది.నటీమణులకు తన ఇంటిలోనే ఆతిధ్యాని ఇస్తుంటాడు.రిహార్సల్స్ మధ్యలో ఎవరైనా నటులు మాట్లాడుకుంటుంటే చేస్తున్న వాళ్ల ఎటెన్షన్ దెబ్బతింటుందని మాట్లాడుకుంటున్న మోహన్, మంజుల మీద కేకలువేస్తాడు.నాటకంలో అంతటి క్రమశిక్షణని రావూజి పాటిస్తాడు.

తన నాటకంలో నటీనటులుగావున్న మోహన్,మంజులలు ప్రేమించుకని పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నారని తెలుసుకున్న రావూజి మీఇద్దరి పెళ్ళికి ఎవరు ఒప్పుకున్నా

తన ఇంటి తలుపులు తెరిచేఉంటాయని,పెద్ద ఆఫీసర్ అయ్యాక పెళ్ళిచేసుకోవటం మంచిదన్న రావూజీ ఇచ్చిన సలహాను పాటిస్తాడు మోహన్.అమ్మా మంజులా....నీ కథ ఏమిటో చెప్పే సహృదయంతో వినేఓర్పు,మనస్సు ఉంది.నీ కథ ఎలాందైనా నిన్ను చులకనగాచేసి అసహ్యించుకునే రాతిగుండె కాదమ్మా,మనసులోని బాధను ఎవరికైనా మనసువిప్పి చెప్పుకుంటేనే కాస్తతేలికవుతుందమ్మా అని ఆప్యాయంగా తల నిమిరుతాడు రావూజి.మంజల కథంతా విని చలించిపోయి మీఇద్దరికి పెళ్ళిచేస్తానని హామీనిస్తాడు.మోహన్ తండ్రి ఈ పెళ్ళికి ఒప్పుకోకుండానే మంజల వివరాలు అడగ్గా మంజల మంచిపిల్ల అని చెబుతూ రావూజీ అడ్రసుఇస్తాడు.

రావూజి వృత్తిపరంగా వైద్యుడుగా,నాటకకళాభిమానిగా,నటునిగా,దర్శకునిగా,మంచి వ్యక్తిత్వంకలిగినవాడిగా,తోటినటీనటులను గౌరవించేవ్యక్తిగా,నటీమణులను ఆప్యాయంగా ఆదరించే వ్యక్తిగా,సంఘసంస్కర్తగా,క్రమశిక్షణ కలవాడిగా,అభ్యుదయభావాలున్న వ్యక్తిగా, సహృదయునిగా,ఉదాత్తమైన పాత్రగా రావూజిపాత్ర వుంది.

**జానకమ్మ: –**

జానకమ్మ భర్త రావూజీ,కూతురు రాధ,ఇద్దరు పిల్లలతల్లిగా కుటంబబాధ్యతను నెరవేరర్చే ఇల్లాలిగా జానకమ్మ ఉంటుంది.చిన్నప్పుడే చనిపోయిన కూతురు రాధను పదేపదే తలుచుకుంటూ బాధపడుతుంది.జానకమ్మ తన భర్తవేస్తున్న నాటకాలలో నటించడానికి వచ్చిన నటీమణులను వాళ్ళఇంటిలో దిగినవారిని ఎంతో ఆప్యాయంగా ఆదరిస్తుంది.అలా వచ్చిన మంజుల ఆ ఇంటిలో పిల్లలతో పిల్లలా కలిసిపోవడంతో చనిపోయిన తన కూతురిలా ఉంది అని తలపై చేయివేసి,నిమిరి,తనచీరల బీరువాదగ్గరకు తీసుకునివెళ్ళి ఒక్కొక్కచీరను తీసిఒంటిమీద కప్పుతూ చివరకు ఈ చీర నీకు చాలా బాగుంటుంది కట్టుకో అని దగ్గరుండి కట్టిస్తుంది.ఆ చీరలో మంజుల అందాన్ని చూసి తనకూతురు ఈపాటికి అలానే ఉండేదని అనుకుంటుంది. మోహన్‌తో కలిసి,సినిమాకు వెళుతున్న మంజులను చూసితన కూతురు కూడా అల్లుడుతో కలిసి సినిమాలకు, షికారులకు,వెళుతుండేదని,అంతటి అదృష్టాన్ని చూసేందుకు తనకళ్ళు నోచుకోలేదని బాధపడుతూ భర్త దగ్గర ఏడుస్తూ,మంజల చాలా మంచిపిల్లండి మనంపెంచుకుందామా? అని అమాయకంగా అడుగుతుంది.అప్పుడు ఆమె భర్త'నీకుతెలీయదే జానకీ డబ్బుతోకొనలేనిదల్లా ఒక మంచి మనసు మాత్రమే,ఈ నాలుగుగోడలచేత ఉండడంచేత నీకు తెలీయదు కానీ... అంటాడు.జానకమ్మను చూసి మనషులందరూ మనుషులేకారు మనుషుల్లోనూ అడక్కుండానే వరాలిచ్చే దేవుళ్ళు దేవతలు ఉంటారని మంజుల అనుకుంటుంది.మంజుల కథనువిని ఆవేదనను అర్థంచేసుకున్న జానకమ్మ మనసును కలిచివేస్తుంది.

జానకమ్మ మంచిభార్యగా,ఇల్లాలిగా,ఆప్యాయతలు పంచేతల్లిగా,మంచిమనసున్న మాతృమూర్తిగా,మంజులవంటి నటీనటులను ఆదరించేస్త్రీగా,పెద్దముత్తయిదువుగా,స్వార్థంలేని మహిళగా,భర్తతో అమాయకంగా మాట్లాడేభార్యగా,చిన్నతనంలోని చనిపోయిన కూతురి మరణాన్ని తట్టుకోలేని అమ్మగా,ఎదుటివారి ఆడపిల్లల్లోకూడా తన కూతురిని చూసుకుని వారిని అదరించేతల్గిగా,మంచి మనసుతో ప్రేమనుమాత్రమే పంచినతల్లిగా,మాతృమూర్తిగా,ఉదాత్తమైన పాత్రగా జానకమ్మ పాత్రచిత్రీకణ జరిగింది.

**అరుణ: –**

అరుణ ఒక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది.తమ్ముడు రవిబాబు.పిల్లలు పెద్దలందరూ అరుణాటీచర్ అని పిలుస్తారు.తనక్లాసులో పిల్లలందరిలో మాణిక్యం(మంజుల) బాగా చదువుతుందని పరీక్షల్లో మంచిమార్కులు వస్తాయని,అభిమానించడమేగాక మాణిక్యం కుటుంబం పేదరికం గురించి తెలుసుకుని మధ్యాహ్నం తాను తెచ్చుకున్న క్యారియర్‌లోంచి అన్నంపెడుతుండేది.విద్యార్థినులువేసిన శకుంతలనాటకంలో శకుంతల వేషంవేసిన, హెడ్‌మిస్ట్రెస్ వాళ్ళఅమ్మాయికంటే ప్రియంవద వేషంవేసిన మాణిక్యమే బాగానటించిందని మెచ్చుకుంటూ ఎప్పుడోఒకప్పుడు నువ్వుపెద్దతారవైపోతావు అని అరుణ దీవిస్తుంది.కన్న తల్లిదండ్రులు మాణిక్యంను బొంబాయి వేశ్యాగృహానికి అమ్మడం,అక్కడనుండి పారిపోయి పోలీసులరక్షణలో అరుణాటీచర్ ఇంటికి చేరుతుంది.మాణిక్యం కథ అంతావిని కడుపునిండా భోజనంపెట్టి చీరనుతీసి ఇచ్చికట్టుకోమనిఇస్తూ,నీకేంభయంలేదమ్మా నువ్వునాదగ్గరే వుండిపో అని అభయమిస్తుంది.

అరుణను చూడటానికి వచ్చిన ఆమె తమ్ముడు రవిబాబు ఎవరీ ఈఅమ్మాయి అని అడగ్గా నా స్టూడెంట్‌రా..ఎవరూలేరు పాపం నాటకాలు ఎంతోచక్కగావేస్తుంది. నువ్వు నాటకాలవాడివి కదూ ఆ సంగతి మరచిపోయిచెప్పానంటుంది.రవిబాబు తన అక్కను ఒప్పించి మాణిక్యం పేరుమార్చి మంజులపేరుతో నూతనరంగస్థలనటిగా పరిచయంచేస్తాడు. అలా రెండేళ్ళు అరుణ ఆశ్రయంలో ఉన్న తర్వాత మంజుల తల్లివచ్చి‘కన్నతల్లిని నేనైనా బిడ్డను కసాయివాళ్లకు అమ్మేసాను.కళ్ళను కన్న మమకారంతో నా బిడ్డను తల్లిలా సాకావుతల్లి.నీకు నాచర్మం చెప్పులు కుట్టించి ఇచ్చినా నీరుణం తీర్చుకోలేను’అంటూ తనవెంట తనకూతురిని తీసుకువెళ్ళతానంటుంది.దానికి అరుణ‘కటువుగా వీల్లేదన్నాను,నీ బిడ్డను నీవు తీసుకువెళ్ళడానికి నాకేం అభ్యంతరంలేదుకానీ,నువ్వు గుర్తుంచుకో నీమాణిక్యం ఏనాడో చచ్చిపోయింది.ఇప్పుడు నాకళ్లముందున్నది నా మంజుల.తెలుగునాటకరంగంలో ఉత్తమనటిగా పేరుతెచ్చుకుంటున్న

మంజల ఇప్పుడిప్పుడే తనకాళ్లమీద తాను నిలబడుతున్న మంజుల బొంబాయినుండి వాళ్ళు ఎవరైనా మరలా రావచ్చు.నీప్రాణాన్ని ఒడ్డిఅయినా నా మంజులను కాపాడుతాను అంటే తీసుకువెళ్ళు అని ఆవేశంగా అంటూ లోపలకివెళ్ళి ఐదువందల డబ్బులు తీసుకువచ్చి ఇస్తూ ఇది మంజుల సంపాదన అని అరుణ ఇస్తుంది.

అరుణ ప్రభుత్వపాఠశాలలో పనిచేసే టీచర్‌గా,క్లాసులో బాగా చదివే విద్యార్థుల్ని మంచి మార్కులు వస్తున్నాయని మంజులను అభిమానిస్తూ తాను తెచ్చుకున్న భోజనంలో కొంచెం అన్నంపెట్టిన ఉపాద్యాయురాలిగా,నాటకంలో నటించిన మంజుల నటనను మెచ్చుకోవడమేగాక పెద్దతారవవుతావని దీవించిన గురువుగా,ఆపదలో ఉన్న మంజులను ఆదరించి తన ఇంటిలో ఆశ్రయమిచ్చి నటిగా ఎదగడానికి తోడ్పాటును అందించిన మహిళగా,మంజుల తల్లి తన కూతురుని తీసుకెళ్లాలన్నప్పుడు మొదట్లో కుదరదుఅని ఆవేశంగా చెప్పినా చివరకు మంజులను కాపాడుతానని మాటను తీసుకుని ఆమె సంపాదనను తల్లికిస్తూ జాగ్రత్త అని హెచ్చరించిన టీచర్‌గా అరుణకనిపిస్తుంది.

అరుణ టీచర్‌గా,విద్యార్థుల్ని అభిమానించే గురువుగా,బాగా చదివే విద్యార్థినులను ఆదరించే ఉపాధ్యాయురాలిగా,మంజుల ఆకలితీర్చే టీచర్‌గా,ఆప్యాయతా,అనురాగాలను పంచే మాతృమూర్తిగా,ఆపదలో ఉన్న ఆడపిల్లను ఆదుకునే స్త్రీమూర్తిగా,అభయమూర్తిగా, అనుబంధాలను పంచేమహిళగా,అక్కగా,ఆదర్శవంతమైన స్త్రీగా,ఉదాత్తమైన పాత్రగా అరుణపాత్ర చిత్రణ జరిగింది.

అమ్మకావాలి నవలలో కళ్యాణీ.

**కళ్యాణీ: –**

కళ్యాణి అన్న రాజావిశ్వసుందరం.కళ్యాణి వయస్సు 30సంవత్సరాలు.విదేశాలలో చదువుకుని స్వదేశానికి వచ్చినస్త్రీ.ఎప్పుడు బెల్‌బాటంఫాంటు,టీషర్టు వేసుకుని బాబ్డ్‌హెయిర్‌తో ఉంటుంది.విదేశాల్లో ఒక అబ్బాయిని పెళ్ళాడి కొన్నాళ్ళకు తర్వాత నచ్చక విడాకులిచ్చి వదిలేసి స్వదేశానికి అన్నవదినల దగ్గరకు వస్తుంది.పాశ్చాత్యపు నాగరికత సంస్కృతిని బాగావంట పట్టించుకుంటుంది.విస్కీగ్లాసుచేతపట్టుకుని తాగుతూ దివాణమంతా తిరుగుతూ వదినతో 'ఈభూమిమీద పుట్టినప్పుడు వంశం అనేపదంలేదని,మనిషికోతిలోంచి పుట్టాడని,భూమిమీదకు ప్రతిమనిషీ వచ్చాడని,మనిషితోబాటే వంశాలురాలేదని,మన వంశం మా అన్నయ్యతో ఆగిపోతే వచ్చే లాస్ఏమిటని,భూమితలకిందులై సముద్రాలుఇంకిపోయి,సృష్టిఆగిపోదుకదా'అని నిర్లక్ష్యంగా కళ్యాణి అడుగుతుంది.బొట్టుపెట్టుకొని పద్మావతిని చూసి మీభర్త ఆఖరివీడ్కోలు తీసుకుని

వెళ్ళిపోగా నాభర్త విడాకులు తీసుకునివెళ్ళిపోయాడు నీకూనాకూ పెద్దతేడాలేదని, బొట్టెందుకు తీసేశారు?మొగుడితో బొట్టురాలేదుగా అని కళ్యాణి ప్రశ్నిస్తుంది.రాజావిశ్వసుందరం ద్వారా మగబిడ్డను ప్రసవించి స్పృహవచ్చాక పక్కలో బిడ్డను వెతుకుతూ,మూలుగుతున్న పద్మావతి దగ్గరకు వచ్చిన కళ్యాణీ'ఏమిటలా వెతుకుంటున్నావ్?కన్నబిడ్డ కనబడటంలేదనా?యిన్నాళ్ళు కంటికిరెప్పలాచూసుకున్న దివాణంజనం కనబడటంలేదనా?వర్రీఅవ్వకు ఎవరూ పట్టించుకోనప్పుడు పట్టించుకోవడమే నా అలవాటు.ఇంతమంది ఇన్నాళ్లు నిన్ను యింతగా పట్టించుకున్నా నేనెప్పుడు మాట్లాడలేదు నీతో,ఎందుకో తెలుసా?ఒక కాంట్రాక్టుకి కట్టుబడి నీ బిడ్డల చదువులకోసం ఈ వంశానికి ఒక బిడ్డని కనివ్వడానికి రావడంచూసాను,నెలతప్పడం, నెలలునిండుతూ ఉండటం,నిండుచూలాలిగా ఈ ఇంట్లో తిరగటం,బిడ్డనుకనడం,కన్నబిడ్డ కనబడపోతే తల్లి మనసుపడే ఆరాటాన్ని నీలో చూసానని,తాను తల్లిని కాకపోయినా నీవల్ల యింత థ్రిల్ అనుభవించాననంటుంది.నిన్నటిదాకా నువ్వు అవసరంవున్న మనిషివి,ఈరోజు నుంచి అనవసరం.పాలివ్వకపోతేసలుపులొస్తాయని,జ్వరంవస్తుందని విన్నానని,ఇప్పుడేవస్తానని వెళ్ళిపోయినా కళ్యాణి వదినగారి ఒడిలో నిద్రపోతున్న పసిబిడ్డను చేతనైతంత మృదువుగా తీసుకుని పద్మావతి దగ్గరకు తీసుకువచ్చి పాలివ్వడంతో జ్వరంతగ్గుతుంది అంటుంది. పద్మావతి ఆబిడ్డను తనివితీరా అక్కున చేర్చుకుని పాలివ్వటమైన తర్వాత ఆవిడగారికి మెళకువవస్తే నిన్నూ నన్నూఆడిపోసుకుంటుంది.బిడ్డను తీసుకెళ్ళి ఉయ్యాలలో పడుకోబెట్టిస్తే నా డ్యూటీ అయిపోతుందని పద్మావతి అంగీకారం లేకుండానే,ఆమెపక్కలోని బిడ్డను కళ్యాణీ తీసుకుపోతుంది.

కళ్యాణి విదేశాలలో పెరిగి,చదువుకుని స్వదేశానికి వచ్చినయువతిగా,మోడ్రన్ డ్రస్సులు వేసుకోవటం,విస్కీతాగటం,నిర్లక్ష్యంగామాట్లాడటం,పెళ్ళిచేసుకున్న కొన్నిరోజులకే భర్తకు విడాకులు ఇచ్చివచ్చిన పాశ్చాత్యపు అలవాట్లను వంటపట్టించుకున్న యువతిగా, భారతీయ సంస్కృతి మీద నమ్మకంలేని నాగరికపు మహిళగా కన్పిస్తున్నప్పటికీ అభ్యుదయ భావాలుకలిగిన స్త్రీవాదిగా,చక్కగామాట్లాడే మహిళగా,వారసుడులేకపోతే వంశం ఏమికాదని మొగుడితోపాటు బొట్టురాలేదుకదాఅని ప్రశ్నించే సంస్కర్తస్త్రీగా,బిడ్డకోసం తల్లిపడే బాధనూ,ఆవేదననూ ఆరాటాన్ని చూసి తల్లిఒడికి బిడ్డను చేర్చినతొలి మహిళగా,మాతృమూర్తి ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని గుర్తించిన స్త్రీగా,ఉదాత్తమైన పాత్రగా కళ్యాణీ పాత్రచిత్రణ కన్పిస్తుంది.

కమలమ్మకమతం నవలలో వెంకన్న,నారయ్య.

**వెంకన్న:-**

వెంకన్న రామన్నపాలెం గ్రామపెద్ద.బాగా'తల నెరిసిన పెద్దవాడు. పండినతల నుదుటినిండానామాలు,గుండెలమీదా,బబ్బలమీదా కూడాదిద్దుకున్న తిరుచూర్ణపు నామాలు. తెల్లనిబుగ్గ మీసాలు,అతన్ని చూస్తే ఆగ్రామంలో కట్టుబాట్లకూ,దైవభక్తికీ,సంప్రదాయానికీ చిహ్నంలా అన్పిస్తాడు'.వెంకన్న ఉగాదిరోజు రామాలయంకు పంచాంగ శ్రవణం కోసం వస్తాడు. అప్పటికీ ఆ గుడిఅరుగులమీద పేకాటఆడుతూ ప్రెసిడెంట్,మున్సబ్, పూజారి అప్పలాచారిలు, నరసింహం ఉంటారు.వారందరిని ఒక్కక్షణం చూసి'ఏమండీ ఆచారిగారు!ఇంకా పంచాంగ పఠనం మొదలెట్టరా!పండగపూటా పేకాటేమిటియ్యా!మందలింపుగా,గొంతుసింహగర్జనలా అనడంతో పూజారి లేచివచ్చి వెంకన్న చేతిలోని పళ్లాన్ని తీసుకుంటాడు.ఆపళ్లెంలోపంచాంగ పఠనం చేయబోయే ఆచారికి కొత్తబట్టలు,పచ్చని అక్షింతలూ,తాంబూలం ఉండడంతో పూజారి ఆనందంగా తీసుకుంటాడు.వెంకన్న ధ్వజస్తంభంమెట్లమీది,గుడికి ఎదురుగా ఉన్న చింతచెట్టు దుంగలమీద అక్కడ కూర్చున్న రైతులను ఉద్దేశించి పంచాంగం విందాంరమ్మనిపిలుస్తాడు. వెంకన్న'నీపద్ధతి కాస్తమార్చుకోవాలయ్యా ఆచారిగారూ,పూజారిని చూస్తే దేవుణ్ణి చూసినట్టన్పించాలి.నీలాంటి పూజార్ల మూలంగానే జనానికి భక్తి తగ్గిపోతుంది.దేవుళ్ళమీద నమ్మకమూపోతుంది'అంటాడు.

పూజారిపంచాంగ పఠనం ప్రారంభించిన తర్వాత సంవత్సర ఫలంచెప్తూ వె,వో,వా,వే...వెంకన్న కదూ మీపేరు?మేషరాశి,మీకు ఆదాయం ఆరు, ఖర్చుఎనిమిది,ఆరోగ్యం బాగుంటుంది.ఇకపోతే పుణ్యకార్యాలుచేస్తారు.అవమానం తొమ్మిది, గౌరవం పదకొండు.. మిమ్మల్ని ఎవరుఅమానిస్తారు?అనడంతో మధ్యలో నీవ్యాఖ్యానం ఎందుకులే అందులో వున్నది చదివితేచాలు?మాబావ సుబ్బన్నదీ,లక్ష్మయ్యదీ,వీరన్నచౌదరిదీ,కోటయ్యకాపుదీ, ఎలా వుందో చెప్పండి ఈ సంవత్సర ఫలంఅంటాడు.వెంకన్న'ఒరే వెంకటయ్యా పంచాంగం వినేటప్పుడు శ్రద్ధగా వినకమధ్యలో ఆపేకాటఏంట్రా?ఊరుపెత్తనంచేసేవాడిలా ఉంటే ఊరుకట్టుబాటు ఏమి ఉంటుంది.కాసేపు ఆటకట్టేసి ఇటురండి'అంటాడు.ఒక్కోరైతు సంవత్సర ఫలాలు చెప్పించుకుని విన్నవాళ్లు వెళ్ళిపోతున్నారు.వెంకన్న కూర్చొనిఉన్నాడు.అలా కొంతసేపటికి విసుగువచ్చిలేచి వెళ్ళిపోతాడు.

వెంకన్న గ్రామపెద్దగా,దైవభక్తిగలవాడిగా,ఊరుకట్టుబాట్లకూ,సంప్రదాయానికీ,ధర్మానికి ప్రతినిధిగా,నలుగురిని కలుపుకుపోయే వ్యక్తిగా,తప్పుచేసిన వాడిని నిలదీసే ధైర్యంగల వ్యక్తిగా,

పూజారిపద్ధతిని మార్చుకోవాలని,ప్రెసిడెంట్ ప్రవర్తనసరిచేసుకోవాలని చెప్పటమేగాక, ఆఊరిపెద్దలపేర్లుతో సంవత్సరఫలంచెప్పించడమేగాక,రైతులకు తమ పేరుబలాలను దగ్గరుండి చెప్పించిన వ్యక్తిగా,పంచాంగశ్రవణం చేయించే వ్యక్తిగా,నలుగురిని కలుపుకునిపోతూ,నలుగురికి ఆదర్శంగా,పెద్దగా నిలిచిన వ్యక్తిగా,ఉదాత్తమైన పాత్రగా వెంకన్న పాత్రవుంది.

**నారయ్య:-**

నారయ్య దళితగూడెంలోని 80ఏళ్ళ వృద్ధుడు.చిన్నతనం నుండి పాలేరుగానే జీవించాడు.ఆ దళితగూడేనికి పెద్దగా,అనుభవశాలిగా వ్యవహరిస్తుంటాడు.రాముడి ఇంటి పక్కనే నారయ్య గుడిసె ఉంటుంది.కర్రపోటు వేసుకుంటూ నడుస్తూ చుట్టకాలుస్తూ ఉంటాడు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న వ్యక్తిగా నారయ్య కన్పిస్తాడు.నారయ్యపాత్రద్వారా మూడు విషయాలను రచయిత తెలియజేసాడు.అవి పాలేరుల జీవితాలుగురించి,రత్నం పడిన ప్రసవవేదనను రాముడికి చెప్పటం,కమలమ్మ చేసిన నమ్మకద్రోహాన్ని రాముడికి తెలిసేటట్లు చేయటం.

నారయ్య పాలేరుల జీవితం అంతా యజమానులకు సేవచేయటానికే పరమావధిగా బ్రతుకుతుంటారని'ఏకమతంపట్టెడు మెతుకులుపెడ్తుందో ఆ కమతానికి మన వామనసంతతీ కూడా బలైపోవడానికి పుట్టిన జాతిరా మనం!మనం పనిచేసిన కమతాలు పెరుగుతాయి కాని మనం ఇలాగే ఉంటామురా,మన బ్రతుకులే అంతరా కన్నబిడ్డల్ని కట్టుకున్న పెళ్ళాన్నీ సూసుకునే అదృష్టం మనకు లేదురా'అంటాడు.రాముడి భార్యరత్నం ప్రసవవేదనతో బాధపడుతూఉంటే ఇద్దరు ఇల్లాళ్ళు గుడిసెలోపల సహాయం చేస్తుంటారు.గుడిసెబయట నారయ్య,మరికొందరు మగవారు నిద్రపోకుండా ఉంటారు.నారయ్య కూడా చుట్ట కాల్చుకుంటూ జాగారం చేస్తాడు. రాముడుకోసం ఒక మనిషిచేత కబురుపంపుతాడు.ఈ కష్టసమయంలో రాముడొస్తే బాగుణ్ణు అనుకుంటాడు.కాని రాముడు లోగిలిలో లేదని పట్నం వెళ్లాడనే విషయం యజమాని చెప్పిందని వెళ్ళిన మనిషి తిరిగొచ్చి నారయ్యకు చెప్తాడు.ఆరాత్రి ప్రసవవేదనతో రత్నం చనిపోతుంది. ఆ మర్నాడు ఉదయాన్నే వచ్చిన రాముడ్ని చూసి'ఇప్పుడెందుకురా ఏడుత్తావు నిన్నరాత్రి నువ్వుండే లోగిలికాడికి మడిసిని పంపేం నువ్వు పట్నం ఎల్లేవని లోగిట్లో లేవని మీ అమ్మగారు సెప్పిందట. నువ్వుగూడెంలోఉంటే మంచం సవారీకట్టేనా యేరుదాటించి ఊళ్ళోకి తీసుకెళ్ళి వొయిద్యం చేయించేవాళ్ళం.మడిసిదక్కునోలేదో,నీకు కడసారిసూపేనా దక్కేది.సివరికి దానిక్కూడా నోసుకోలేదురా నువ్వు.ఎల్లిపుల్లలడిగి తెచ్చుకుని శవాన్ని తగలబెట్టుఅని నారయ్య చెప్తాడు. రాముడు గర్భవతిఅయిన రత్నాన్ని ఒంటరిగా వదిలిపెట్టడానికి నువ్వేకనుక దగ్గరఉండి వుంటే

రత్నంను బ్రతికించుకునేవాడివని చెప్తూ,ఆశవాన్ని ఎక్కువసేవు ఉంచకూడదని పుల్లలుతెచ్చుకుని కర్మకాండజరిపించమని పెద్దగా నారయ్య ఆజ్ఞాపిస్తాడు.

నారయ్య దళితపెద్దగా,పాలేరుగా,యజమానుల మోసాలను తెలియజెప్పే గ్రామాధికారిగా,పాలేరుతనంవల్ల కుటుంబాలను కొల్పోతామని చెప్పిన పెద్దగా, అనుభవశాలిగా,రత్నం ప్రసవవేదనను చూసి భాదపడిన వ్యక్తిగా,పాలేరు వ్యవస్థ నిర్మూలించబడాలని భావించిన వ్యక్తిగా,ఉదాత్తమైన పాత్రగా నారయ్య చిత్రణ జరిగింది.

రవళి నవలలో రాఘవేంద్రరావు.

**రాఘవేంద్రరావు: –**

రాఘవేంద్రరావు మనమరాలు రవళి.రాఘవేంద్రరావు వయస్సు 60సంవత్సరాలు. 'ఎత్తయిన విగ్రహం పచ్చటి శరీరఛాయ,వయస్సు అంతఉన్నా శరీర దారుఢ్యం తగ్గలేదు. జుట్టుతెల్లబడలేదు.కొద్దిగా చెంపలుమాత్రం నెరుస్తాయి.ఆయన ప్రతికదలికలోనూ ఏదోరకమైన హూందాతనం స్పష్టంగా కనబడుతున్నాయి.ఆయన చూపుల్లో తీక్షణత కొట్టోచ్చినట్టు కనబడుతుంది.'మద్రాసులో బి.ఎవరకు చదువుకుని పల్లెటూరిలో జీవిస్తుంటాడు. రాఘవేంద్రరావుకు ఉన్న ఒక్కకూతురును హైద్రాబాద్‌లో ఉంచి చదివిస్తుండగా ఆమె తన క్లాస్‌మేట్‌ను ప్రేమించి,పెళ్ళికాకుండానే సహజీవనంచేయగా ఒక ఆడపిల్లకు జన్మనిచ్చిన తర్వాత భార్యభర్తలిద్దరూ యాక్సిడెంట్‌లో చనిపోతారు.కూతురు చేసిన పనికి బాధపడిననూ ఏమనకుండా మనమరాలిని కూడా హైద్రాబాద్‌లో ఉంచి చదివిస్తుంటాడు.నెలకొకసారి వెళ్ళి మనమరాలిని చూసుకుని,కావాల్సినవస్తువులను,పుస్తకాలను కొనిచ్చి వస్తుంటాడు.

రాఘవేంద్రరావు తన మనమరాలు రవళి రచయిత్రిగా ఎదుగుతున్నప్పుడు సమాజం, రచయితలు,ధైర్యం,ధనవంతుడు,బలవంతుడు,బంధువులు,స్నేహితులు గురించి శకుంతలోపాఖ్యానంలోని విషయాల గురించి సలహాలు ఇస్తాడు.తన పేరుమీద ఉన్న మొత్తం ఆస్థిని తన మనమరాలి పేరుమీద లాయర్ చేత రాయిస్తాడు. మధుమేహవ్యాధి బాధపడుతూనే ఆవకాయపచ్చడిఎక్కువగానే తినేవాడు.కొంతకాలానికి ఆయాసం కూడా ఎక్కువై రాఘవేంద్రరావు చనిపోతాడు.

రాఘవేంద్రరావు తండ్రిగా,తాతగా,వృద్ధుడైనప్పటికీ సమాజాన్ని క్షుణంగా పరిశీలించిన వ్యక్తిగా,అభ్యుదయ భావాలు కలిగిన సీనియర్ సిటిజన్‌గా. స్త్రీలకు స్వేచ్ఛ ఉండాలని విద్యకావాలని భావించిన వ్యక్తిగా,అనాథ అయిన మనమరాలికి అన్నీ తానై పెంచిన పెద్దగా,ఇంటి యజమానిగా, కుటుంబపెద్దగా,స్నేహితునిగా,సలహాదారునిగా,అన్ని విషయాలను చర్చించి తప్పొప్పులను

తన మనమరాలికి ఉదాహరణలతోసహా తెలియజెప్పేమేధావిగా,విమర్శకునిగా,చక్కని పాఠకునిగా శ్రోతగా,బాధ్యతలనుగుర్తెరిగి సకలయోగ క్షేమాలుచూసే పెద్దగా,ఆస్తులను వారసులకు పంచే కుటుంబయజమానిగా,ఉదాత్తమైన పాత్రగా రాఘవేంద్రరావు పాత్రవుంది.

ప్రేమమజిలీలు నవలలో లక్ష్మీ,కస్తూరి.

**లక్ష్మీ: –**

లక్ష్మీ భర్త నారాయణరావు,కొడుకు మురళీ,తండ్రివెంకటపతి,మేనమామ రాఘవయ్య. లక్ష్మీ వయసుకు తగిన అందం,మాటపొందిక చూడ్డానికి బాగానే ఉంటుంది.ఒక్కటే కూతురు కావడంతో గారాన్నిమరిగికాస్తపట్టుదలతో తమాటే నెగ్గాలనే అహంపెంచుకుంది.లక్ష్మీ ఇంటర్మీడియట్ వరకు చదివిమానేస్తుంది.చిన్నప్పుడు మేనమామ గారింట్లో ఎక్కువరోజులుండి బావ నారాయణరావుతో కలిసిఆడుకునేది.బాగా ఊహతెలిసిన తర్వాత నారాయణరావు నీభర్త అని అందరూ అనడంతో చివరకు నారాయణరావును లక్ష్మీనిపెళ్ళిచేసుకుంటుంది.లక్ష్మీతన భర్తతో దాంపత్యజీవితాన్ని గడుపుతూ భర్తపట్ల అనురాగం,అభిమానం,మనసావాచా కర్మణా భర్తగా భావించి చేస్తున్న సపర్యలు చూపేప్రేమ,భర్తక్షేమంకోసం చేసే కుంకుమ నోములు, వ్రతాలు,దేవునిపట్లభక్తి విశ్వాసం లక్ష్మీతో ఎక్కువగా ఉండడంతో భర్తగా ఆమెవాడినిచేసాయి. తన భర్తపెళైన తర్వాత యూనివర్సిటిలో చదువుకోసం వెళ్ళినప్పుడు రోజూ ఉత్తరాలు లక్ష్మీ రాస్తూ ఇంటికొచ్చిన భర్తను యూనివర్సిటీ విషయాలు అడిగేది.

లక్ష్మి తన భర్త ఉద్యోగిగా బాధ్యతలు నెరవేరుస్తుంటే,ఇంటిబాధ్యతలను తాను చూసుకుంటూ మగవాళ్ళకు తొంభైపనులుంటాయని సరిపెట్టుకోవటం అలవాటు చేసుకుంటుంది.లక్ష్మి తలంటుపోసుకున్నజుత్తు,నుదురుకుంకుమబొట్టు,ముఖం నిండా పసిడికాంతుల పసుపుముఖంతో ఏదోతేజస్సు కనిపిస్తూ,చిరునవ్వుతూ ఆప్యాయంగా పలకరిస్తుంది.తన ఇంటికొచ్చిన షీలాను ఎంతో ఆదరంతో ఆహ్వానించే ఇల్లంతా చూపిస్తూ, పడకగది,డ్రాయింగ్‌రూమ్,వంటిల్లు చివరకిపూజా మందిరంలో దేవుని ప్రక్కన భర్త ఫోటోనుపెట్టి పూజించడంచూసి షీలా ఆశ్చర్యం పొందుతుంది.భార్యగా లక్ష్మిని పొందగలిగిన మీరు అదృష్టవంతులు.లక్ష్మి ఇంట్లో మసులుతూ ఉంటే ఆయిల్లు దేవాలంయంలా ఆమె ఒక దేవతలా కన్పిస్తుంది.ఆమెకు అన్యాయం చేయవద్దని నారాయణరావును షీలాహెచ్చరిస్తుంది.లక్ష్మి స్వరూపంవ్యక్తిత్వంగుణగణాలు,భర్తపై అచంచలమైన ప్రేమ,దైవభక్తిచూసి పాశ్చాత్యప్రభావాలున్న షీలాలో పూర్తిగా మార్పువచ్చి ఆధ్యాత్మికతవైపుకు దారిమళ్ళుతుంది.

లక్ష్మీ పుట్టినరోజు అక్టోబర్ ఆరు అని ఆ రోజున భార్య పేరుమీద లక్ష్మిమార్కు ఎరువుల కంపెనీనిస్థాపించగా దానికి బాగా పేరువస్తుంది.దానితో ఆమె భర్త లక్ష్మీని పట్టించుకోవటం

మానేసినప్పటికి పనుల బిజీవల్ల పట్టించుకోవలం లేదని సర్దిచెప్పుకుంటుంది..కాని తన తల్లితండ్రులతో కలిసి తిరుపతి వెళ్ళినప్పుడు తన భర్త వేరోక స్త్రీ వుండటం చూసి తట్టుకోలేక ఇంటికి వచ్చి ఈ వయసులో మీకు అందించలేని దాని వృద్ధాప్యంలో మీకు ఏం సుఖం అందించగలను అని ఒక ఉత్తరం రాసిపెట్టి చివరి శ్వాస విడుస్తుంది.

లక్ష్మీ భార్యగా,తల్లిగా,కూతురిగా,భర్తపై అపారమైన ప్రేమ ఆప్యాయతలు వున్న స్త్రీగా,భర్తను దైవంతో సమానంగా పూజించే భార్యగా,సుగుణవతిగా,ఆప్యాయతాఆనురాగాలు పంచే మహిళగా,దైవభక్తి మెండుగా వున్న స్త్రీగా,భర్త ప్రవర్తనను చూసి కూడా పల్లెత్తుమాట అనని భార్యగా,ఉదాత్తమైన పాత్రగా లక్ష్మీ పాత్రవుంది.

**కస్తూరి: –**

కస్తూరిఇంటర్మీడియెట్ బై.పి.సి విద్యార్థిని.క్లాస్‌మేట్‌గా నారాయణారావు ఉంటాడు. కస్తూరి చాలా అందంగా ఉంటుంది.చక్కని శరీరఛాయ,మెరిసేకళ్ళు,నవ్వితే సొట్టలుపడే బుగ్గలు, పిరుదులకిందకు దిగినవాలుజడ,ఇన్ని అందాలు ఉన్న అలంకరణలో ఆడంబరం ఎక్కడా కనబడదు.చాలా సాంప్రదాయంగా ఉంటుంది.ముక్కుమీద మాత్రం ఎడమపక్క చింతగింజంత పుట్టుమచ్చ ఉంది.ఆపుట్టుమచ్చ పుట్టుకతో దేవుడుపెట్టిన బేసరిలా అనిపిస్తుంది.ఆమచ్చను చూసి కొందరు అబ్బాయిలు కాలేజిలో చింతపండుఅని నిక్‌నేమ్ పెడతారు.

కస్తూరి స్నేహితురాలితోకలిసి కూర్చున్న బెంచివెనుక నారాయణరావు అతడి స్నేహితులు కూర్చుంటారు.స్నేహితులు విసిరినసవాలను తీసుకుని నారాయణరావు కస్తూరి తలలోని గులాభిపువ్వును తీస్తాడు.ఆమర్నాడు ప్రాక్టికల్స్‌ల్యాబ్‌లో కస్తూరికి ఎదురుపడితన నారాయణరావుతో నీకు గులాభిలంటే నీకిష్టమాకావాలంటే మాపెరట్లో నాలుగైదు గులాబి మొక్కలున్నాయి.మాఇంటికి వచ్చి రోజూ ఓ పువ్వుకోసుకున్నా అభ్యతరంలేదు.కాదంటే రోజూ ఒకటితెచ్చి ఇస్తాను.కాని తలలోపెట్టుకున్న వాడినపువ్వులకోసం ఆశపడవద్దని చెప్పడమేగాక, ఆమర్నాడు ఓ గులాభితీసుకువచ్చి ఇస్తూ,తలలోదికాదు,కొమ్మనుండితుంపి తెచ్చిందని సాధాధరణంగా మగవాళ్లు పువ్వులు తెచ్చి ఆడవాళ్లకు ఇస్తారు.అలాంటితాను తెచ్చి ఇవ్వడం తలుచుకుంటే మనిద్దరిలో ఎవరు..అని కొంటెగా చూస్తూ నవ్వుతుంది.ఆ సమాధానానికి నారాయణరావు సిగ్గుపడి క్షమాపణలు చెప్పగా తొలిస్నేహితురాలవుతుంది.ఆకాలేజీలో సాంస్కృతిక వారోత్సవాల్లో భాగంగా కస్తూరి చాలా చక్కగా వీణను వాయిస్తుంది. నారాయణరావు కూడా ఒక నాటకంలో నటుడిగా,నటించినతరువాత పాటపాడతాడు.పాటపాడడంకన్నా బాగారాసావని కస్తూరిమెచ్చుకుంటుంది.ఇంటర్‌పూరైనాక కస్తూరికి వివాహం జరుగుతుంది.ఆ తర్వాత మరిఏప్పుడు కూడా నారాయణరావుకు కన్పించదు.

కస్తూరి విద్యార్థినిగా,ఆడంబరం ప్రదర్శించనయువతిగా,వీణవాయిద్యకారిణిగా,క్లాసులో తన తలలో గులాభిపువ్వును తీయడం తెలిసనను తెలియనట్టుగా ఉండి నారాయణరావు ఒంటరిగా ఉన్నప్పుడు తెలివిగా హెచ్చరించిన యువతిగా,మంచి సమయస్ఫూర్తిగల స్త్రీగా, నవ్వుతూ తానుచేసిన తప్పును తెలుసుకునేటట్లు మాట్లాడిన ధైర్యంగలయువతిగా, మాటకారితనం కలిగిన అమ్మాయిగా,పాటపాడిన నారాయణరావును మెచ్చుకున్న మహిళగా, మంచిస్నేహితురాలిగా,ఆప్యాయతానురాగాలను పంచే ఉదాత్తమైనపాత్రగా కస్తూరిపాత్రవుంది.

శివగంగ నవలలో నాగమ్మ,ధనమ్మ.

**నాగమ్మ:-**

నాగమ్మ భర్త చిన్న.నాగమ్మ తల్లీదండ్రులది ఉన్నతమైన భూస్వామికుటుంబం.రెండు ఎకరాలుమాత్రమే ఉన్న మేనత్తకొడుకు చిన్నతో వివాహమైవుతుంది.నాగమ్మ ఆమెభర్త కష్టపడి పనిచేసి,రెండుఎకరాలని వందఎకరాలుచేస్తారు.నాగమ్మకు శ్రీరాములు,దొరయ్య ఇద్దరుకొడుకు పుడతారు.వారిద్దరికి వడ్డుదంచి,అన్నంవండిపెట్టే కొడుకులిద్దరికి చెరొక యాభైఎకరాలు ఇచ్చి ఇద్దరికోడళ్ళకు బంగారకాసులపేర్లు చేయిస్తుంది.కొడుకులిద్దర్ని మోతుబర్లున్ని చేస్తుంది.నాగమ్మ పెద్దకొడుకు శ్రీరాములకు భార్యచనిపోవడంతో మనమరాలు గంగను,తనభర్తపేరుపెట్టిన మనమడు చిన్నాను అల్లారుముద్దుగా చూస్తుంది.చిన్నకోడలు వర్ధనమ్మను చక్కగాచూస్తుంది. నాగమ్మకు వయసుపెరగడంతో చెవుడువచ్చి,పెద్దగా అరచిచెప్పాల్సివస్తుందని కొడుకులు అనుకుంటారు.నాగమ్మ పెళ్ళికాని ఆడపిల్లల్ని ఆటపట్టిస్తూ,అందర్ని గౌరవంగా పిలిచి మాట్లాడుతుంది.తెల్లవారుజామున ముగ్గులువేస్తున్న ఆడపిల్లల ముగ్గుల్నిచూసి'ముగ్గేసినోళ్ళని పెళ్ళాడేవోడుంటే రూపాయికట్నం అడక్కుండా పెళ్లిచేసుకుంటాడని,పెళ్ళయినాక ముగ్గులుల్లేవు, గిగ్గుల్లేవు,చలిలోమొగుడ్ని ఒక్కణ్నే పక్కమీద వదిలేసి వీధిలో ముగ్గులేత్తానంటే మొగుడొదుల్తాడా? మొగుడు వదిలినా సందిట్లోంచి మీరు బయటకొత్తారా?అంటూ'శ్రీరంగరంగా,కావేటిరంగరంగా, పాటపాడుకుంటూ పాలకోసం ఆవుదగ్గరకు వెళుతుంది'.తన భర్తచనిపోయినప్పటినుండి తాను రవికే కట్టుకోవడం ఎరగనని మనమరాలి పోరుపడలేక రవికలు తొడుక్కుంటున్నానని వీలైనంత వదులుగా కుడితే గాలేస్తుందని కుర్రపిల్లకైతే బిగుతుగా ఉండాలని తనకెందుకని శాంతమ్మ ఆమె కొడుకు శివుడు మర్యాదస్తులని మర్యాద ఇచ్చుపుచ్చుకోవడం వాళ్ళకు తెలుసునని నాగమ్మ చెప్తుంది.

నాగమ్మ తన మనమరాలు,మనమడితోకలిసి పక్కఊరిలోని తీర్థానికి ఎడ్లబండిలో వెళుతుంది.అక్కడ ఇన్‌స్పెక్టరు ఎనబోతు బలికార్యక్రమాన్ని ఆపించి ఎనబోతును వదిలేయడంతో

అది నాగమ్మ,గంగ,చిన్న ఉన్నవైపుకురావడం చూసిన శివుడు పరుగెత్తుకొచ్చి నాగమ్మను పక్కకుతోసి,గంగచిన్నాలను తనసందిట్లోకి తీసుకునే క్రమంలో ఎనబోతు కొమ్ము శివుడి వీపుకు గాయంచేస్తుంది.ఆఘటనకు తేరుకున్న నాగమ్మ చూసిన తీర్థంచాల్లేతల్లీ,బిడ్డదేవుడిలా వచ్చి కాపాడాడు పదండి బండిదగ్గరకు అంటూ తీసుకుపోతుంది.గంగ ఎదురింటి టైలర్ శివుడ్ని ప్రేమించిందని కొడుకులిద్దరూ గంగను చంపడానికి వస్తున్న వారిని నాగమ్మ అడ్డుపడి మీరు ఊళ్ళోమోతుబరులేకావచ్చు,నాకంటికి మీరిద్దరూ కుర్రకుంకలేరా నేనుబతికుండగా దాన్ని నరకనివ్వనురా నన్నునరికినాకే దాన్ని నరకాలి.ఆపిల్ల చేసిన తప్పుఏమిటిరా?మిషన్‌కుట్టుకుని బ్రతికేలేనివాడ్ని ప్రేమించడమేగా,వయసొచ్చిన పిల్లకుపెళ్ళిచేయకుండా ఊళ్ళో తగువులకే సమయం సరిపోతుందని పెద్దకొడుకుని,పెళ్ళాంఇంటిలో ఉండగా ఉంచుకున్న దానితో పడుకుని తెల్లారక గుర్రమెక్కి ఊరేగే నీలాంటి జులాయికి తప్పొప్పులు ఎంచే హక్కులేదని చిన్నకొడుకుని తిడుతుంది.అందంగా తయారయినదనిభార్యను కొట్టిన చిన్నకొడుకుని తిట్టి కోడల్ని ఓదార్చుతుంది.

నాగమ్మ తనమనమడి జ్వరం తగ్గలేదని పట్నానికి తీసుకువెళ్ళగా అక్కడకనిపించి శివుడు తన కథంతా చెప్పగా ఆ ఊళ్ళోకిరాకు నాకొడుకులు నిన్ను చంపేస్తారు.మీఅమ్మను నీదగ్గరకు నేనుపంపిస్తానని మాటనుఇస్తుంది.శివుడుఅంటే తనమనమరాలు గంగకు ఇష్టమని శివుడు బ్రతికే ఉన్నాడని ఆపిల్లకు చెబితే పెళ్ళికి ఒప్పుకోదని నాగమ్మ అనుకుంటుంది.శివుడు గంగ కలిసి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారని వార్తవిన్న నాగమ్మ క్షణంపాటు కొయ్యబారిపోయి'ఆడే తనమొగుడనుకుంది మనసారా కట్టుకున్నవాడ్ని కాదని మరొకడికి కట్టబెడితే సంసార్ని వ్యభిచారిగా మార్చడమే.ఆమాత్రం జ్ఞానం తనకొడుకులిద్దరికిలేదని తిట్టుకుంటూ నామనమరాలికి తప్పుచెయ్యడంరాదని ఆవేశంగా అంటుంది.దానికిపెద్దకొడుకు వారిద్దరూ బ్రతికివుంటే చాలుఅనగా వాళ్ళబతికుంటే ఈభూమ్మీద మీరు బ్రతకనిస్తారంటారా? అంటూ వెటకారంగా నాగమ్మ చెబుతుంది.

నాగమ్మ తనకన్నా ఆస్తిలోతక్కువైన మెట్టింటికి కోడలుగావెళ్ళి కష్టపడి కుటుంబాన్ని వృద్ధిలోకి తెచ్చిన యజమానురాలిగా,భర్తకు తోడునీడగా అండగా నిలబడినభార్యగా, ఇద్దరుకొడుకుల్ని మోతుబరుల్ని చేసిన కన్నతల్లిగా,కొడుకుల దుర్మార్గాలను తప్పొప్పులను ఎత్తిచూపి తిట్టే పెద్దగా,మనమరాల్ని, మనమడిని ప్రేమగాచూసుకునే నాయనమ్మగా,భర్తపేరును మనమడికి పెట్టుకున్నభార్యగా,నాయనమ్మగా,కోడల్ని ఆప్యాయంగా చూసే అత్తగా,మర్యాద ఇచ్చే పేదవారిని గౌరవించే వ్యక్తిగా,పెళ్ళికాని ఆడపిల్లల్ని ఆటపట్టించే ముసలమ్మగా,పేదవాడైన

శివుడ్ని ప్రేమించిన మనమరాలు గంగప్రేమను ఆమోదించిన ఇంటిపెద్దగా,కొడుకులిద్దర్ని ఎదిరించిన మాతృమూర్తిగా,మనమరాలి మరణాన్నితట్టుకోలేని వృద్ధస్త్రీగా,చమత్కారంగా మాట్లాడే స్త్రీగా,ఆప్యాయతానురాగాలుపంచే మహిళగా,ఉదాత్తమైనపాత్రగా నాగమ్మ పాత్రవుంది.

**ధనమ్మ: –**

ధనమ్మ భర్త భూషణం.ధనమ్మ పూలరథంలా వుంటుంది.వారికిపిల్లలులేకపోవడంతో తన ఆడపడుచుపిల్లలు గంగా,చిన్నాలను తనపిల్లలుగానే భావిస్తుంది.గంగ కలుపుగోలుతనంవల్ల చిన్న తనతెలివైనమాటలతో మనుషుల్నేకాకుండా మనసుల్నికూడా ఆకట్టుకోవడంచేత పరాయివాళ్ళుగా అనిపించరని వాళ్ళిద్దర్ని తమ ఇంట్లోనే ఉంచుకుంటే బాగుటుందని ఒకటి రెండుసార్లు భర్తతో చర్చిస్తుంది.గంగ ధనమ్మను అత్తయ్యా అని పిలిచినా, గంగపట్ల తల్లిలానే ప్రవర్తిస్తూ తల్లిచూసే ప్రేమనేచూపుతూ,మేనమామభార్యగా చూపాల్సిన స్నేహాన్ని,చనువును గంగకు అందజేస్తుంది.గంగవచ్చిన నాటినుండి నచ్చినపిండివంటలు వండిపెడుతూ, రెండుమూడు రోజుల్లో గంగవెళ్తుందనగా పక్కటౌన్‌కు తీసుకెళ్లి రకరకాల లంగాబట్టలూ ఓణీలు, జాకెట్ కొని ఇస్తుంది.ఇంతఅందమైన కోడల్ని పరాయి ఇంటికోడలిగా చేయడానికి మనసొప్పటం లేదంటుంది.గంగ పనివాడిని దబాయిస్తుంటే అన్నీ మేనమామ పోలికలేకోడలానీవి.ఆయన నీలాగే పనివాళ్ళని అదమాయిస్తాడని అంటుంది.ధనమ్మకు చిన్నా అంటే ఎక్కడలేని ప్రాణం. ఒకసారి చిన్నారాలేదని చాలాసార్లు బాధపడుత్తుంది.ధనమ్మ వేణుగోపాలస్వామిగుడిలో గంగచిన్నాల పేర్లమీదపూజారిచేత అర్చనకూడా చేయిస్తుంది.అమ్మా గంగా పుణ్యంకొద్దీ పురుషుడుంటాడు.మంచివాడు నిన్ను సుఖపెట్టేవాడు భర్తగా కావాలని దేవుణ్ని కోరుకో రుక్మిణీ కళ్యాణం రోజునకోరిన కోరికల్ని స్వామివారు తీరుస్తాదట.ఆడపిల్ల పెళ్ళితన ఇష్టాయిష్టాలతో జరగదమ్మా ఆడదానిజీవితం సాఫీగాసాగిపోవాలంటే సొంతంగా ఆలోచించకూడదు పెళ్ళయ్యేదాకా తండ్రి అదుపులో పెళ్లైయ్యాక భర్తఅదుపులో,తల్లేయ్యాక కొడుకులఅదుపులో ఉండిపోతే ఏగొడవాఉండదని చెబుతుంది.

గంగ ప్రేమికుడైన శివుడిపేరును పచ్చబొట్టుపొడిపించుకోగా గంగ బాబాయ్ చూసి గదిలోకి తీసుకువెళ్ళి కత్తితోచీలుస్తాడు.పిల్లని చంపేసేటట్టున్నాడే అంటూ లోపలకివెళ్లి రక్తం కారుతున్న గంగచేతికి తనపమిటికొంగును చింపికట్టుకడుతూ లంకనుపుట్టినవాళ్ళంతా రాక్షసుల ే అన్నట్టు మీరందరూ మొండిగటాలేనమ్మా అని ధనమ్మ అంటుంది.చాటుగా శివుడ్ని గంగ కలుసుకోవడంచూసి భూషణం తనమనుషులచేత శివుడ్నిబంధించి,గంగను ఇంటికి తీసుకువచ్చి గడపదాటి బయటకు వెళ్లనివ్వద్దని అనగా వరసకి మేనకోడలేగాని నిన్ను కన్నకూతురిగానే

చూసుకున్నాని నలుగురికి తెలిస్తే తలెత్తుకోగలనా?ఎలాజరిగేది అలా జరుగుతుందని గంగనుఓదార్చుతూ తాను కళ్లనీళ్ళుపెట్టుకుంటుంది ధనమ్మ.పెళ్లిఇంటినుండి పారిపోవాలని ఇంట్లోనివారితో కలివిడిగా గంగ ఉండడంతో అందరూ మార్పువచ్చిందని సంతోషిస్తారు. వేసవికాలం కావడం ఈమాయదారి ఉక్కపోతతో ఎన్నిసార్లు స్నానంచేసినా చెమటలు పడుతున్నాయని ధనమ్మ మాటలవంకతో చాకలితోడుగా గంగస్నానాలగదిలోకివెళ్లి చాకలిబట్టలను కట్టుకుని పారిపోయిన కాసేపటికి ధనమ్మ స్నానాలగదివైపుకువచ్చి ఇంకా స్నానమవ్వలేదంటే అడగ్గా చాకలి అయిపోయిదండి వచ్చేత్తూన్నారని బదులుచెప్పి తాను అక్కడినుండి వెళ్ళిపోతుంది.

ధనమ్మ భర్తమాటలను జవదాటని భార్యగా,తనకుపిల్లలు లేనప్పటికి ఆడపడుచుపిల్లలనే తన పిల్లలుగా భావించిన తల్లిగా,ఆడవారు సొంతంగా ఆలోచిస్తే సమస్యలొస్తాయని చెప్పే సాంప్రదాయస్త్రీగా,దైవభక్తి మతవిశ్వాసాలుఉన్న మహిళగా,పరువుకోసం ఆలోచించే పెద్దింటే స్త్రీగా,పిల్లలంటే ఎంతో అనురాగం,ప్రేమా ఆప్యాయతలు చూపించిన అమ్మగా,ఉదాత్తమైన పాత్రగా ధనమ్మ పాత్రవుంది.

సమాగమం నవలలో వరలక్ష్మీ,సీతాదేవి

**వరలక్ష్మీ: –**

వరలక్ష్మీ భర్త వేణుగోపాలరాయడు.కొడుకుకోడలు సీతారామయ్య ,సీతాదేవి.మనమడు వేణుగోపాల్ కూతురు అల్లుడు వర్ధనమ్మఆదినారాయణ,మనమరాలు దుర్గ.

వరలక్ష్మికి దైవకార్యాలు అంటే ఇష్టంకావడంతో భర్తవెంట దేవాలయాలకు,సంగీత కచేరిలకు వెళుతుంది.వరలక్ష్మి తన భర్త స్నానానికి వెళ్ళేటప్పుడు తలకునూనెరాసి మర్ధనచేస్తుంది. కాళ్ళూచేతులను పాముతుంది.వారిద్దరిని చూసి మనమడు కొత్తదంపతుల్లా కనిపిస్తున్నారనగా, అందుకే మమ్మల్ని చూసి నీపెళ్ళాం నువ్వూ నేర్చుకుంటారని త్వరగా పెళ్లిచేసుకోరా మనమడా అని మూడేళ్ళబట్టి బ్రతిమిలాడుతున్నామని అంటుంది.వరలక్ష్మీ తన భర్తకాపురానికి వచ్చినప్పటినుండి వున్న చుట్టకంపు మానేసాకపోయింది.మరలాకాలిస్తే పసిగట్టలేనా అంటుంది. కాలేజి చదువులకు ఇంటికి వచ్చిన మనమడు తనను పలకరించకుండా తన భర్తతో కబుర్లు చెబుతున్నాడని ఉడుకుబోతనంగాకాస్త మీకబుర్లు ఆపి వాడిని స్నానం చేసి,టిఫిన్ తిననియ్యండి అని భర్తతో వరలక్ష్మి అంటుంది.తన మనమరాలు రోజూ ఇంటకి రావడంచూసి ఈమధ్య నీరాకపోకలు ఎక్కువయ్యాయి పిల్లా ఏమిటీ ఆకథ అని వరలక్ష్మి ఆటపట్టిస్తుంది.పారిజాతం కచేరికి వెళ్లినప్పుడు భర్త ఆదేశానుసారం ఆమెకు బొట్టుపెట్టి పూలమాలవేసి,సరస్వతీదేవిలా

ఉన్నావంటూ ఆప్యాయతతో వరలక్ష్మి కౌగిలించుకుంటుంది. తన భర్త తనను ఏమీ,ఏయ్ అని పిలుస్తాడు. మనమడికి శ్రావణితో వివాహంకుదుర్చుకున్నాక, తన ఇంటికి వచ్చిన, కూతురిని సముదాయిస్తూ చిన్నతనంలోనే పెళ్లిళ్లు అయితే పెద్దవారి ఇష్టప్రకారం సాగుతాయి. కానీ పిల్లలు ఎదిగిన తరువాత మనచేతుల్లో ఏమీ ఉండదే తల్లీ?వేణు యే ఆ పిల్లకావాలని ఇష్టపడుతున్నాడు. నీకూతురితో పెళ్లికాకపోతే వాడు నీ అన్నకొడుకు మేనల్లుడు కాకుండాపోతాడా?నువ్వునా కూతురివికావా?దుర్గ నా మనమరాలుకాదా? ఇవాన్ని గతంనుంచి ఉన్న రక్తసంబంధాలు. ఇప్పుడు ఓ కొత్తసంబంధాన్ని కలుపుకుంటున్నాం కదా అని ఉన్న సంబంధాన్నితుంచుకోగలమా?ఇవన్నీ మనసులో పెట్టుకోక నిశ్చితార్థానికి మీరు కూడా బయలుదేరండి అని వరలక్ష్మి కోరుతుంది. శ్రావణీ కథంతావిని చలించి,ఆప్యాయంగా వరలక్ష్మి హత్తుకుంటుంది. వధూవరులు ఇద్దరూ ముందుగా వరలక్ష్మి దంపతులకు పాదాభివందనం చేస్తారు.

వరలక్ష్మి భార్యగా,తల్లిగా,అత్తగా,అమ్మమ్మగా,నానమ్మగా,ఇల్లాలిగా,రక్తసంబంధాలకు విలువనిచ్చే ఇంటిపెద్దగా,దైవచింతనగలమహిళగా,భర్తఅడుగుజాడల్లో నడిచే భార్యగా, ఆప్యాయతానురాగాలను పంచే మాతృమూర్తిగా,ఆదర్శంతమైన గృహిణిగా, పెద్దముత్తయిదువులా,ఉదాత్తమైనపాత్రగా వరలక్ష్మి పాత్రవుంది.

**సీతాదేవి: –**

సీతాదేవి భర్త సీతారామయ్య. కొడుకువేణుగోపాల్,అత్తమామలు వేణుగోపాలరాయడు వరలక్ష్మి. ఆడపడుచు వర్ధనమ్మ ఆమె భర్త ఆదినారాయణ మేనకోడలు దుర్గ.

సీతాదేవికి అత్తమామలంటే అపారమైన గౌరవం భక్తిఉంటాయి. తన కొడుక్కి మామగారి పేరుపెట్టారని చిన్నతనం నుండీ ఏరా,ఒరేయ అని పేరుతోనూ పిలవకుండా,నాన్నఅనో, కన్నా అనోపిలుస్తుంది. కొడుకుదగ్గరకి వెళ్లితనకంటే ఎత్తుగా ఉన్న కొడుకుని తృప్తిగా,చూసుకుని భుజాలు తడిమి ప్రేమగా ముద్దాడుతుంది. సీతాదేవి ఇంట్లో పనులు చేస్తూ, భర్తకు,అత్తామామలకు కావాల్సిన టీ,టిఫిన్లు,భోజనాలు ఏర్పాట్లుచేస్తుంటుంది. ప్రతిరోజు ఉదయం,సాయంత్రం వేళల్లో పూజాగదిలో విష్ణుసహస్రనామం చదువుతుంది. ఇంటికొచ్చిన పారిజాతం ఆమె బృందానికి కావాల్సిన అన్ని సదుపాయాలు దగ్గరుండి సీతాదేవిచూస్తూ అన్ని పిండివంటలు,నిన్న ఈనిన ఆవుజున్నును,దేవుడికి నివేదనచేసితెచ్చిన ప్రసాదం కూడా వడ్డిస్తుంది. పారిజాతానికి బొట్టుపెడుతూ మీకుఎంత బొట్టునైనా తనలో ఇముడ్చుకుంటుందని సీతాదేవి కితాబిస్తుంది. పనిమనిషి బాత్రూమ్‌లోనుండి తెచ్చిచ్చిన బంగారుగొలుసు తనది,అత్తగారిదికాదని,అది పారిజాతానిదేనని చెప్తుంది.

సీతాదేవి ఒకసారి విష్ణుసహస్రనామం చదువుతూ తడబడినప్పుడు శ్రావణి వినసొంపుగా పాడడంతో మెచ్చుకుంటుంది.తన ఆడపడుచు కూతురు దుర్గ కంటే శ్రావణి అందంగా, వినయంగా ఉందని కాదంటే అత్తమామగారు ఏమనుకుంటారోనని భయపడ్తుంది.వాని అత్తమామలిద్దరూ వేణుగోపాల్‌కు తగిన భార్యశ్రావణి అనడంతో సీతాదేవి కూడా ఆనందంగా పెద్దవారైనా మీరిద్దరూ ఎలా చెబితే అలా నడుచుకుంటామంటుంది.శ్రావణికథ తెల్సుకుని చలించిపోయి సీతాదేవి ఓదార్చుతుంది.పెళ్ళైన తర్వాత నూతన దంపతులిద్దరూ సీతాదేవి దంపతులకు పాదాభివందనంగా చేస్తారు.అదె చూసి సీతాదేవి ఆనందంతో వారిద్దరినీ కౌగిలించుకుంటుంది.

సీతాదేవి భార్యగా,తల్లిగా,కోడలిగా,గృహిణిగా,సంస్కారమూర్తిగా,అతిథులనుపెద్దలను ఆదరించే గృహిణిగా,దైవభక్తిపరురాలిగా,అత్తమామగారిని గౌరవించేకోడలిగా,శ్రావణిని కోడలిగా స్వీకరించిన అత్తగా,ఆప్యాయతానురాగాలనుపంచే మాతృమూర్తిగా,ఉదాత్తమైన పాత్రగా సీతాదేవి చిత్రణ ఉంది

## 4.6.వేశ్యల పాత్రలు:-

కొందరు వ్యక్తులు నిజజీవితాలలో తమతమ కర్మల ఫలితంగా ఎదురుదెబ్బలు తిని దైవోపహతులుగా అంటే దురదృష్టవంతులుగా మిగిలిపోతారు.అలా దైవోపహతులుగా పురుషులు అయితే పర్వాలేదు కాని స్త్రీలు అయితే ఆమె పరిస్థితి ఆగమ్యగోచరం అవుతుంది.అలాంటి సమయంలో బతకడానికి పడుపువృత్తినే ఎంచుకునే పరిస్థితి ఏర్పడుతుంది.అలా వారు వేశ్యలుగా, వ్యభిచారులుగా మారిపోయి సంఘవిచ్ఛిన్నానికి దోహదపడుతుంటారు.వారిలో కొందరు మాత్రం కొంతకాలం ఆ వృత్తిని చేసినప్పటికీ తర్వాత మంచి మార్గంలో నడవటానికి ప్రయత్నిస్తారు.

తెలుగు సాహిత్యంలో వేశ్య పాత్రలకు ఒక ప్రత్యేకమైన స్థానం వుంది.వేశ్య పాత్రలు అనగానే వెంటనే మదిలో కదలాడే రెండు పాత్రలు గుర్తుకువస్తాయి. అవి శూద్రకుని మృచ్ఛకటికం కావ్యంలో వసంతసేన,గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకంలోని మధురవాణి పాత్రలు.ఈ రెండు వేశ్య పాత్రలు గుణగణాలు,ధర్మప్రబోధాలు,నీతి సూత్రాలు,వారి త్యాగబుద్ధి పరోపకారపరాయణత్వం,వారు సంధించే ప్రశ్నలు పండితులు సైతం హర్షించేట్లు చేసాయి.

సి.యస్.రావుగారి నవలల్లో వ్యభిచారం చేసిన స్త్రీలు కొందరు,కొంతకాలం ఈ వృత్తి చేసాక దానిని త్యజించిన వారు మరికొందరు,వారంగనలుగా,భోగాంగనలుగా,దేవదాసీలుగా వుంది చివరకు గృహిణిలుగా మారినవారు ఇంకొందరు కన్పిస్తారు.అలా సి.యస్.రావుగారు కూడా తన నవలల్లో వేశ్యలపాత్రలు 21 వున్నాయి.అవి

హంసమంజీరాలు నవలలో పుష్పావతి,రాధ,సంపంగి,చంద్రిక,పంకజం.

రాతిపువ్వు నవలలో రజనీ,యాస్మిన్,సముద్రం,జార్జి.

కమలమ్మకమతం నవలలో బేబి,మంగమ్మ,కనకాంబరం.

శివగంగ నవలలో పారిజాతం.

సమాగమం నవలలో పారిజాతం(శ్రావణితల్లి).

ప్రేమమజిలీలు నవలలో కిన్నెర,తిలకం,రాజ్యం,సంపంగి,కనకాంబరం,కాంతమ్మ, బెజవాడసత్యవతి.

హంసమంజీరాలు నవలలో పుష్పావతి,రాధ,సంపంగి,చంద్రిక,పంకజం.

**పుష్పావతి: –**

పుష్పావతి కూతరు రాధ.పుష్పావతి ఒక దేవదాసి.ఆ దేవదాసివాడకు పెద్ద పుష్పావతి. పుష్పావతి కూతురు పదేళ్ళనుండి నేర్చుకుంటున్న నృత్యాన్ని తొలిసారి దేవుడిప్రదర్శన ఇవ్వబోతుంది.పుష్పావతి బ్రహ్మముడిచుట్టకుని తలనిండా మల్లెపూలుపెట్టుకుని ముస్తాబై సడలి పోకుండా సభలో పెద్దలకు కనిపించాలని ఆరాటపడుతుంది.అందరూకలిసి వేదికదగ్గరక వెళ్ళగా,పుష్పావతి సభలోని జమిందార్‌లకు,పెద్దలకు నమస్కారాలు చేస్తుంది.రాధ నృత్యాన్ని చూసి రాజావీరేంద్రరావు పిల్లనచ్చిందని నువ్వు సై అంటే నేను సై అని పుష్పావతితో అంటాడు. పుష్పావతి తన కూతురి కన్యరికానికి దేవదాసీవాడవాడంతా ఎదురుచూస్తుందని, తెచ్చిన కానుకలు ఖర్చులకే సరిపోవని వీరేద్రరావు దివాన్జీతో మాట్లాడుతుండగా కృష్ణమరాయడు రాధతో కలిసి వుండటంచూసి దివాన్జీ తిరిగివెళ్ళిపోతాడు.పుష్పావతి గడపదాకా వచ్చిన సిరిగడప నుంచే తిరిగివెళ్ళిపోయిందని బాధపడుతూ తాము తిండున్న తిండి కృష్ణమరాయడు ముత్తాతలు ఇచ్చిన మాన్యాలనుంచి వచ్చిన పంట అనిలోలోపల మదనపడుతూ కూతురిని తిడుతుంది. పుష్పావతి తన కూతురు జమిందార్ వీరేంద్రరావును అవమానించిందని అతడేంచేస్తాడోనని భయపడుతుంది.పుష్పావతి తన కూతురు తన మాటవినడంలేదని యాత్రలకనిచెప్పికాశీకి వెళుతుంది.అక్కడినుండి తిరిగి ఇంటికి రాకుండా ఉత్తరాలు మాత్రతమే పుష్పావతి రాస్తుంది.

పుష్పావతి దేవదాసీగా,ఒక దేవదాసీకి తల్లిగా,కూతురికన్నెరికాన్ని వెలకట్టిన తల్లిగా, మగవారిని ఆకర్షించాలని ప్రయత్నించే వేశ్యగా,జమిందారులకు భయపడే స్త్రీగా,మంచి మాటకారివేశ్యగా,వేశ్యగా పుష్పావతి పాత్రకనిపిస్తుంది.

**రాధ: –**

రాధ తల్లి పుష్పావతి. చెలికత్తెలు చంద్రిక,సంపంగి. మేనమామ భీముడు. రాధ దేవదాసీ కులంలో పుట్టిన చక్కని చుక్క. వయస్సు పద్దెనిమిది సంవత్సరాలు. ప్రతిరోజూ సూర్యోదయానికి ముందుగానే ఆలయానికి వెళ్ళివచ్చే నిష్టాగరిష్ఠురాలు. భాగవతోత్తమురాలు. అన్నింటికి సకల శాస్త్రాలను అధ్యయనంచేసి మేటినర్తకి అని మెప్పుపొందిన సకలకళావిశారద రాధతొలిసారి గజ్జకట్టి గుడిలో నృత్యప్రదర్శన ఇస్తుంది. రాధచేసిన జావళినృత్యానికి అభినయానికి హాజరైన భక్తులు పులకించగా,వీరేంద్రరావు భేష్ అంటూ నోట్లకట్టలుచల్లగా,కృష్ణమరాయడు లేచివెళ్ళితన మెడలోని పచ్చలపులిగోరుపతకాన్ని రాధమెడలోవేసి నీలాంటినర్తకి మాగ్రామంలో ఉండడం మా గ్రామానికే గౌరవం. అని మెచ్చుకుంటాడు. అలా రాధ కృష్ణమరాయడిపై ఆకర్షణకులోనై దగ్గరవుతుంది. తరువాత కృష్ణమరాయడు ముందు ఏకాంతంగా గజ్జెకట్టిఆడడం తనకుతృప్తి ఆనందం అని రాధచెప్తుంది.

పార్వతమ్మ తన కొడుకు దేవదాసి రాధవద్దకు వెళుతున్నాడని తెలుసుకుని రాధదగ్గరకు వెళ్లి తనకొడుకును ఒక ఇంటివాడిని చేయమని, రాధను అభ్యర్థిస్తుంది. అప్పుడు రాధ తన దగ్గరకు వచ్చిన కృష్ణమరాయడితో మీఆవిడ హంసమంజీరాలు కావాలని కోరుతుంది. దానితో కృష్ణమరాయడిని పెళ్ళికిఒప్పించడంలో రాధధర్మం త్యాగం ఉంటాయి. ఆపెళ్ళికూతురికి రాధ నల్లపూసలదండగుచ్చి ఇస్తుంది. తొలిరాత్రి కృష్ణమరాయడు భార్యపాదాలకు ఉన్న హంస మంజీరాలు తీసుకుని రాధవద్దకు వెళతాడు. అతనికి పెళ్లైఏడాదియినప్పటికి భార్యతో చక్కగా కాపురంచేయడంలేదని తెలుసుకుని వీరేంద్రరావుతో ఏకాంతంగా ఉండేటట్లు రాధ ప్రవర్తించడంతో కృష్ణమరాయడికి కోపం,ద్వేషం వచ్చి దూరమౌతాడు. తరువాత రాధ తన ఇంటికి కృష్ణమరాయుడు రాకుండా ఉండేందుకే మీకు కబురంపానని చెప్పడంతో వీరేంద్రరావు దుర్భాషలాడతాడు. తనకొడుకు కోడలితో కాపురంచేయడంలేదని పార్వతమ్మ చెప్పగా అతను ఇంటిలోలేనప్పుడు రాధ ఆ ఇంటికి వెళ్ళి లక్ష్మీతో చనువుగా,ఆప్యాయంగా మాట్లాడుతూ బాగా దగ్గరయి పలకరింపులో,రూపంలో మార్పులుచేసి పరిపూర్ణమయిన ఇల్లాలిగా తయారుచేసి, భర్తకు దగ్గరయ్యేట్లుచేయడంతో లక్ష్మినెలతప్పి ఆడపిల్లకు జన్మనివ్వగా,ఆబిడ్డకుతానేతల్లి అయినంతగా పొంగిపోతుంది. రాధపుట్టుకే రాధకు మచ్చ. రాధ మనసు వెన్నెలలాచల్లనిది, నిర్మలమైనది. అసలురాధే వెన్నెల. రాధమామూలు మనిషికాదమ్మా ఈఇంటిఇలవేల్పుఅని పార్వతమ్మ తన కోడలితో అంటుంది.

రాధ ఆరాధించిన కృష్ణమరాయడు దూరమైనప్పటినుండి ఆజ్ఞాపకాలతో బ్రతుకుతూ తన శరీరఅలంకరణలుమానేసి యోగినిలా తయారై ఆడంబరంలేకుండా పెదవులపై చిరునవ్వు

లేకుండా చివరకు వేణుగోపాలస్వామి ముందుకూడా నృత్యం చేయకుండా అన్ని కోరికలను చంపుకుని ఎంతో నిరాడంబరంగా బ్రతుకుతూ రోజూ ఆస్వామిని పూజిస్తూ, కృష్ణమరాయడు బహుకరించిన పులిగోరుపతకం,హంసమంజీరాలు భద్రంగా దాచుకుంటుంది.రాధ త్యాగాన్ని గుర్తించిన లక్ష్మి చనిపోతూ తన మంగళసూత్రాలున్న పొట్లంతోపాటు అక్కా నా కోసం నువ్వు ఏమి త్యాగం చేసావో అత్తయ్య చెప్పాక తెలిసింది.నీరుణం తీర్చుకోలేను.ఇక ఇవి నీవే.ఇకనుంచి పిల్లలిద్దరికి నువ్వేఅమ్మవు.అని నీ చెల్లెలు లక్ష్మి అని రాసివున్న ఉత్తరాన్ని చదివిఏడుస్తూ కూలబడుతుంది.

కృష్ణమరాయడు చేసిన అప్పుతీర్చలేదని శెట్టి నడివీధిలో అడిగాడని తెలిసి తన ఇంటికి పిలిపించి అప్పుమొత్తానికి తన నగలన్నింటిని ఇచ్చి రాధ అప్పును తీర్చేస్తుంది.శాంతి పెళ్ళి ఆగిపోయే స్థితిలో ఉన్నప్పుడు రాధతన స్వాధీన హక్కుభుక్తాలతో ఉన్న 15ఎకరాలపొలాన్ని అమ్మి 50వేలరూపాయలు పూజారిద్వారా కృష్ణమరాయడికి అందిస్తుంది.తొలిసారి అత్తింటికి వెళుతున్న శాంతికి తనదగ్గర ఉన్న హంసమంజీరాలను పాదాలకుపెడుతుంది.అప్పుడు శాంతి అమ్మా ఆని పిలవడంతో రాధ పరవశురాలవుతుంది.కృష్ణమరాయడి ప్రజాసేవ దృక్పధాన్ని తెలుసుకున్న కలెక్టరు జమిందారుహోదాను ఇవ్వడంతో ఆవార్త తెలిసి రాధ ఆనందాశృవులతో దేవునికి అభిషేకం చేస్తుంది.20ఏళ్ళతరువాత కృష్ణమరాయుడికి కనిపించిన రాధ ఆశ్రమ జీవితం గడుపుతుందని తెలుసుకుంటాడు.అప్పుడు శాంతి తమ కుటుంబంకోసం రాధ త్యాగాన్ని గురించి వివరిస్తుంది.అప్పుడు కృష్ణమరాయడు పిచ్చిరాధ నాకోసం ఇంత చేసిన నిన్ను అనుమానించి అవమానించాను నేను ఎప్పుడూ ఏమి కావాలని అడిగినా నేను తప్పా ఇంకోటి అక్కరలేదన్నావు.నేనిప్పుడు జమిందారుని ఏంకావాలో కోరుకో,అనగా రాధ తనచేతిలోని మంగళసూత్రాన్ని చూపించగా, తీసుకుని నువ్వుచేసిన త్యాగాలముందు ఇదిచాలా చిన్నకోరిక అంటూ మూడుముళ్ళువేస్తూ చివరికి ఈ సమయంలోకూడా త్యాగంచేసావా?ఇన్నాళ్ళూనేను ధర్మకర్తనే చివరిగడియలో నీమెడలో తాళికట్టించుకుని సంస్కర్తను చేసావని రాధను గుండెలకు హత్తుకుంటాడు.

రాధదేవదాసిగా,దైవభక్తుపరురాలిగా,నృత్యకారిణిగా,నిజమైనప్రేమకు అర్ధాన్నిచ్చినస్త్రీగా, ప్రేమంటే త్యాగమని చూపించిన మహిళగా,మనసావాచాకర్మణా నమ్మినవ్యక్తిని భర్తగా, తలుచుకుంటూ బతికినభార్యగా,ప్రేమించిన వ్యక్తికోసం తననగలను,పొలాలనుఅమ్మి,అతని గౌరవంగా నిలబడేటట్లుచేసిన ఇల్లాలిగా,అభిమానించిన వ్యక్తిబిడ్డలనే తనబిడ్డలుగానే భావించిన తల్లిగా,ఆదర్శోన్ముఖమైన దేవదాసిపాత్రగా రాధపాత్రఉంది.

**సంపంగి:-**

సంపంగి ఒక దేవదాసి. ఆ దేవదాసివాడలో పెద్ద పుష్పావతి. ఆమెకూతురు రాధ చెలికత్తె సంపంగి. తొలిసారి రాధదేవుడిముందు నృత్యప్రదర్శన చేయబోయేముందు పాదాలకు సంపంగి పారాణి దిద్దుతుంది. అప్పుడు రాధతల్లివచ్చి అది పాదాలకు పారాణి దిద్దేసరికి పొద్దు పడమటికి వాలిపోతుదంటుంది. అంత తొందరయితే ఎలా? వంకరటింకరగాపెడితే నువ్వు తిడతావు మళ్ళీ అని సంపంగి సమాధానమిస్తుంది. రాధ ముస్తాబయిన తరువాత ఒక పక్క సంపంగి, మరోపక్క చంద్రిక తోడుగా మేనాలో ఆలయానికి వెళతారు.

సంపంగి దేవదాసిగా, మరొపెద్దదేవదాసికి చెలికత్తెగా, చక్కగా పాదాలకు పారాణిని దిద్దేస్త్రీగా, దేవదాసీగా సంపంగిపాత్ర ఉంది.

**చంద్రిక:-**

చంద్రిక ఒక దేవదాసీ. ఆ దేవదాసివాడలో పెద్ద పుష్పావతి. ఆమె కూతురురాధ చెలికత్తె చం(ంద్రిక. రాధ దేవుడిముందు తొలినృత్యప్రదర్శన చేయబోయేముందు చేతులకు గోరింటాకు చంద్రిక పెడుతుంది. రాధ చంద్ర, చంద్రా అని పిలుస్తుంటే అలా పిలవవద్దని చంద్రిక అని పిలవమని చంద్రిక చెబుతుంది. మేనాలో రాధా ఆలయానికి వెళుతుండగా, ఒక పక్క సంపంగి ఉండగా, మరోపక్క చంద్రిక ఉంటారు. రాధాకృష్ణమరాయడు ఒకరినొకరు తొలిచూపులోనే మనసులు ఇచ్చిపుచ్చుకున్నారని చంద్రిక గ్రహిస్తుంది. కోనేరుదగ్గర రాధకు తోడుగా, చంద్రిక ఉన్నప్పుడు అక్కడకు వచ్చిన కృష్ణమరాయడితో మీరు కనిపించనంతసేపు మిమ్మల్ని ఎలాచూడాలా? ఎక్కడ చూడాలా? అని కలలోనూ, మెలకువలోనూ మీధ్యాసే, ధ్యానమేనని చెబుతూ మీఇద్దరిమధ్య నేనందుకని అక్కడనుండి చంద్రిక వెళ్ళిపోతుంది.

చంద్రిక దేవదాసిగా, మరోపెద్ద దేవదాసికి చెలికత్తెగా, చక్కగా చేతులకు గోరింటాకు పెట్టే స్త్రీగా, ప్రేమికులప్రేమను గౌరవించే మహిళగా, ప్రేమికులమధ్య మాటల రాయబారాన్ని నడిపిన స్త్రీగా, దేవదాసీగా చంద్రికపాత్ర ఉంది.

**పంకజం:-**

పంకజం ఒక దేవదాసీ. ఆ దేవదాసివాడలో నివసిస్తుంటుంది. ఆ దేవదాసీలలోని పెద్ద పుష్పావతి ఇంటిపక్కన ఉండే ఇల్లు పంకజంది. పుష్పావతి తన కూతురు రాధ కన్నెరికాన్ని జమిందర్ వీరేంద్రరావు అడిగాడని చెబుతుంది. ఇంతకంటే చక్కనిఅవకాశం రాదు. ఎలాగో అలాగో మెడలువిరిచి, ఒప్పించు, నీఇంటిని బంగారంతో మలామా చేయిస్తాడు. వయస్సు వుండగా జ్ఞానంరాదు, జ్ఞానంవచ్చేసరికి వయస్సుఉండదు. అందుకే మనబ్రతుకు ఇలా ఏడుస్తున్నాయని

పంకజం అంటుండగా,వీరేంద్రరావు పంపిన దివాన్జీ,పురోహితుడు కన్నెరికంకోసం ముహూర్తాలు పెట్టించడానికి వెండిపళ్ళెంతో వస్తాడు.వచ్చిన అతిథులను పుష్పావతితోపాటు పంకజాల తళు బెళుకులకు మాటకారితనానికి,మర్యాదలకూ వారిద్దరూ చకితుడైపోతారు.

పంకజం దేవదాసిగా,దేవదాసీలు వయస్సులో ఉండగానే ఎక్కువధనాన్ని సంపాదించు కోవాలని ఆశపడే స్త్రీగా,దేవదాసీల బ్రతుకుబాగుండడంలేదనిచెప్పే మహిళగా, మంచి మాటకారిగా,దేవదాసీగా పంకజం పాత్రకనిపిస్తుంది.

రాతిపువ్వు నవలలో రజనీ,యాస్మిన్,సముద్రం,జార్జి.

**రజనీ:–**

రజనీ వ్యభిచారవృత్తిని బొంబాయిలో చేసే స్త్రీ.రజనీకి చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో తల్లితోకలిసివుండేది.పేదరికం భరించలేక ముంబాయికి వెళ్ళి వ్యభిచార వృత్తిని స్వీకరించి సంపాదించిన డబ్బుతో సకలసౌకర్యాలతో,ఇల్లుకట్టుకుని తల్లిని చూసుకుంటూ అప్పుడప్పుడూ ఇంటికివచ్చివెళుతుంది.తన ఇంటికి వచ్చిన బాబాయ్ కూతురుని చూసి,వ్యభిచార వృత్తిలోకి దింపాలని భావించిన రజని రెండు బిస్కెట్ప్యాకెట్లు,యాపిల్స్ తీసుకుని బాబాయి రాజయ్య దగ్గరకువెళ్ళి ఎన్నాళ్ళు బాధపడతావు బాబాయ్ కాస్తకట్టుదిట్టంగా మందో మాకో పుచ్చుకుంటే మళ్ళీపిడుగులా తయారవుతావు.ఎవడూ దయదలచి రూపాయి ఇవ్వడు.మనమే రూపాయి సంపాదించుకోవాలి.బొంబాయిలో నేనేంచేస్తున్నానో నీకుతెలుసు.ఆనాడు తెగించి వెళ్ళకపోతే అమ్మ నేను పేదరికంలో ఉండేవాళ్ళం అని చెబుతుంది.నీతిని పట్టుకుని వేలాడి పస్తులతో చావడంకంటే ఒక్కసారి నీతినిపక్కనపెట్టి డబ్బుసంపాదించుకున్న తరువాత కావాలంటే నీతిగా బ్రతకడం మంచిదికదు...నేనుచేస్తున్న పనిమీ అందరికి నీచంగాతోస్తున్న నేను దేశాన్ని, రకరకాల మనుషుల్ని చూసాను.ఐదారు బాషలు మాట్లడగలుగుతున్నాను.నేనెవరినో తెలియనంతసేపు నన్ను అందరూ గౌరవిస్తారు.నేనెవరినో తెలిసినా గౌరవించేవాళ్ళు కొందరు ఉన్నారు.నేను చెడిపోయానని నాకు తెలుసు అలా చెడిపోవడంవల్లే నేను బాగుపడ్డాను అని అనుకుంటాను.సొంతపెళ్లాన్ని పైఆఫీసరుకు అప్పజెప్పి ప్రమోషన్స్ తెచ్చుకునే ఆఫీసర్లు అయినవాళ్ళు ఉన్నారు.ఆఫీసరు అయ్యాక మళ్ళీ కిందవాడి పెళ్ళాన్ని కోరేవారు ఉన్నారు. డబ్బు మరీ ఎక్కువచేసుకోవాలని ఇంజనీర్లకు,పైఅధికారులకు,పెళ్ళాల్నితార్చేకాంట్రాక్టరులు ఉన్నారు.ఓడినరాజులు ప్రాణాల్ని రక్షించడం కోసం అధికారాన్ని కాపాడుకోవడం కోసం గెలిచిన రాజులకు సొంతకూతుర్నే అప్పజెప్పి కయ్యాన్నివియ్యంగా మార్చుకునేవాళ్ళట.పదవిని నిలబెట్టుకోవడంకోసం మనుషులు ఎంత దిగజారిపోతున్నారో నీతిని ఎంతలోతుగా తవ్వి

పాతేస్తున్నారో నీకు తెలియదంటూ ఒక పిల్లను నాకు అప్పగించు,మిగిలిన పిల్లల్ని నీతిగాపెంచి, నీతిమంతుల్ని చేయవచ్చని చెబుతూనే బాబాయ్‌కి డబ్బు ఆశచూపిస్తుంది.అతనిచేతిలో వెయ్యిరూపాయలు పెట్టి అతనికూతురిని తన వెంట బొంబాయికి కారులో తీసుకుపోతుంది. బొంబాయిదాకా కంటికి రెప్పలాకాపాడుతూ బజారుకు తీసుకువెళ్ళి, కొత్తబట్టలను కొనిచ్చి, వేయించి సేట్ ముందు నిలబెట్టగా కోప్పడుతున్న సేటుకు సర్ధిచెబుతూ ఐదువేలకు కొన్నానని ఈ రంగంలో మంచి అనుభవం ఉందని చెబుతుంది.రజనీ రాత్రికి తన పక్కలోపడుకోబెట్టుకుని దగ్గరకు గట్టిగా లాక్కుని నిద్రపోతుంది.రజని రోజుకు ఐదుబేరాలు చేస్తున్నా ఇంకా సంపాదించాలనే ఆశ ఈ రజని.....లంజకి ఉందని,జార్జ్ తిడతాడు.

రజని పడుపువృత్తిచేస్తూ డబ్బును సంపాదించే వ్యభిచారిగా,తాను చేస్తున్న తప్పును సమర్థించుకోవడంకోసం ఉపన్యాసాలు ఇచ్చే స్త్రీగా, బాగాలోకజ్ఞానం ఉన్న మహిళగా,లోకంలో జరిగిన తప్పుల్ని తనకు అనుకూలంగా మార్చుకుని పేదరికంలో ఉన్నవారికి డబ్బు ఆశచూపించి, స్త్రీలను,యవ్వనప్రాయపు ఆడపిల్లల్ని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి దింపే తార్పుడుస్త్రీగా, నీచపుపనిచేస్తూ, డబ్బులు సంపాదించి ఇంకా సంపాదించాలనే ఆశ ఉన్న అత్యంత దుర్మార్గురాలిగా,స్వార్థపరురాలిగా,వ్యభిచారిగా,వేశ్యగా రజనీపాత్రచిత్రణ వుంది.

**యాస్మిన్:-**

యాస్మిన్ ఒక వేశ్య.బొంబాయి రెడ్‌లైట్ ఏరియాలో ఉన్న వేశ్యలగృహానికి అధిపతి.ఆ వేశ్యాగృహాన్ని వెనుకనుండి నడిపించే పనివాడిగా యాస్మిన్ జార్జిలు ఉంటారు.ఆవేశ్యాగృహానికి తీసుకువచ్చే మహిళలకు డబ్బులనుఇవ్వడం,వేశ్యల పొందుకోరే మగవారిదగ్గరికి వేశ్యలను పంపడం యాస్మిన్‌పని.ఉదయంమధ్యాహ్నం ఇంటిలో ఉన్న వేశ్యలతో కలిసి ఉంటుంది. సాయంత్రం ఎక్కడనుండే ఫోనులు రావడంతో ఒక్కొక్క వేశ్యను పంపించడంతో చివరకు ఆ ఇంటిలో యాస్మిన్, జార్జి,మాణిక్యం మాత్రమే ఉంటారు.మాణిక్యం వివరాలు అడుగుతున్న జార్జీని చూసి కొత్తపిట్టకి వలవేస్తున్నావా?రా...రా.. మళ్లీ వాళ్ళు వచ్చేస్తారు.అంటూ యాస్మిన్ బయటకువచ్చి,జార్జి చేయిపట్టుకుని లోపలికి లాక్కెళ్ళిపోతుంది.అలా యాస్మిన్‌కు చాలా దగ్గరగా జార్జి ఉంటాడు.జార్జి వేరే స్త్రీలతో కలిసి ఉండటాన్ని యాస్మీన్ ఇష్టపడదు.

యాస్మిన్ వేశ్యగా జీవితాన్ని ఆరంభించి,వేశ్యలను సరఫరా చేసే నాయకురాలుగా ఎదిగిన స్త్రీగా,ఎవరూలేనప్పుడు జార్జితో చాలా దగ్గరగా ఉండే వేశ్యగా,పచ్చితిరుగుబోతు వ్యభిచారిగా,వేశ్యాగృహానికి అధిపతిగా,వేశ్యగా యాస్మిన్‌పాత్ర కనిపిస్తుంది.

**జార్జి: –**

జార్జి తెలుగువాడైనప్పటికి బొంబాయి వేశ్యాగృహంలోని ఆడవారికి కాపలాకాసే వ్యక్తి. అక్కడి ఆడవారందరూ అన్నయ్య అని పిలుస్తారు.కానీ వారందరినీ ఏమే,ఏవే అని పిలుస్తాడు. రకరకాల భాషలు మాట్లాడే రకరకాల వయస్సుల్లో అందమైన ఆడవారు మేకలమందని, కాపలాకాసే వేటకుక్కలా వీళ్ళందరినీ కాపలాకాస్తూ,చూడడానికి ఎంతో క్రూరంగా అగుపించే లా జార్జ్ ఉంటాడు.సాయంత్రం ఆరుగంటలకు ఫోన్‌లురాగా,జార్జ్ వచ్చి ఇరవైమందిలోనూ ఎవరినో ఒకరిని తీసుకువెళ్ళి టాక్సీ ఎక్కిస్తాడు.రాత్రి ఎనిమిదిగంటయ్యేసరికి జార్జ్,యాస్మిన్, మాణిక్యంలు మాత్రమే ఉంటారు.మాణిక్యం తనవాళ్ళకు రజనీ వెయ్యిరూపాయలు ఇచ్చిందని తన వయసు పదమూడు సంవత్సరాలు నిండలేదని,చెప్పడంతో జాలిగా,మాణిక్యం వైపుచూస్తూ చెడిపోయినదానిని కంపెనీలో చేరిస్తే పర్వాలేదుగానీ కొత్తపిల్లను చేర్చడానికి కంపెనీకి తీసుకువస్తే పాపంకాదు?రోజుకు ఐదుబేరాలు చేసినా ఇంకాసంపాదించాలనే ఆశే ఈ రజనీని ఐదువేలకు కొన్నానని ఎంతపెద్ద మెగాడొచ్చినా వచ్చినా చిటికెలో మెప్పించి,రప్పింపించడంలో,సేట్‌తో చెప్పిందంటాడు.ఆ  రజనీచెప్పినట్టు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు నటించు.లేకపోతే నిన్ను దయాదాక్షిణ్యాలులేని దళారులకు అమ్మేస్తారని ఇద్దరుముగ్గురు కలిసి బలవంతంగా చెరుపుతూ, కొడుతూ,శరీరంమీద వాతలువేస్తూ,అందమైన ముఖాన్ని సిగరెట్లతో ఎర్రగా కాల్చాక,గుడిసెలో వుంచి చాయ్,రోటి పెడుతూ చావనివ్వకుండా చేస్తారని,వచ్చేఆదాయాన్ని పట్టుకుపోతారని, ఏడాదిలో చచ్చిపోతే కార్పోరేషన్‌వారు వాళ్ళు ఈడ్చేస్తారని జార్జి చెప్తాడు.ఆడపిల్లల శరీరంమీద వ్యాపారం చేసిన తల్లిదండ్రులు రజనీ,సేటు,యాస్మిన్ దళారులవంటి వారందరూ పెద్దపులుల్లా కన్పిస్తున్నప్పటికి ఆ పులుల మధ్య బతుకుతున్న గోవులా జార్జి కన్పించాడని మాణిక్యం అంటుంది. అంతలో యాస్మిన్ బయటకు వచ్చి కొత్తపిల్లకు వలేస్తున్నావా.రా...వాళ్ళు వచ్చేస్తారంటూ జార్జి చెయ్యిపుట్టుకుని లోపలికి తీసుకుపోతుంది.

జార్జి యాస్మిన్ నిర్వహణలోనున్న వేశ్యవృత్తిని చేపట్టిన గృహంలోని స్త్రీలకుకాపలాకాసే వ్యక్తిగా,మాణిక్యం వివరాలు తెలుసుకుని చలించిపోయి కాపాడతానని మాటయిచ్చిన వ్యక్తిగా, పాపంపుణ్యం మానవత్వం గురించి ఆలోచించే వ్యక్తిగా,తన కర్తవ్యం తానుచేస్తూనే ఇతరులకు సహాయం చేసే వ్యక్తిగా,కన్పిస్తున్నా వ్యభాచార వృత్తిని ప్రోత్సహిస్తున్న వ్యక్తిగా, వేశ్యాసంబంధితమైన పాత్రగా జార్జి పాత్ర వుంది.

**సముద్రం –**

సముద్రం సారాకొట్టులో నారా అమ్మే మహిళ.పోతవిగ్రహంలా ఉండి రూపాయంత బొట్టుపెట్టి,పెద్దకొప్పు పెట్టుకుని మెడలో బంగారపునాను,పట్టడీవేసుకుని కాళ్ళకీ అందెలూ,

కడియాలు,పెట్టుకుని మోకాళ్ళ దగ్గరికి చీరకచ్చాపోసుకుని సారాదుకాణం మీద సముద్రం కూర్చుంటే ఎంతటి కొమ్ములు తిరిగిన మగాడైన పిల్లిలావచ్చి చప్పుడు చెయ్యకుండా తాగిబయటికిపోతారు.ఎవ్వరికీ అణాఅరువు ఒప్పుకునేది కాదు.అలాంటి సముద్రం వయస్సుకొచ్చాక రాజయ్యతో సరసాలాడుతుంది.తర్వాత ఎవరికీ వాళ్ళు వేరేవాళ్ళను వివాహమాడతారు.మంచం పట్టినరాజయ్య కోసం కూతురు మాణిక్యంచేత సారాసీసాలు సముద్రం దగ్గరనుండి తెప్పించుకునేవాడు.సారాసీసాలు తీసుకువెళ్ళడానికివచ్చిన మాణిక్యంను చూసి'అలా నిలబడిపోనేవేటి గుంటా,కట్రాటినాగా,ఆఖాళీసీసాలక్కడ యెట్టి ఈనిండుయి అట్టికెళ్ళ అని రెండుసీసాలు ఇస్తూ కూదుతున్నావంటే అడుగుతూ లోపలికి తీసుకెళ్ళి అన్నంపెట్టి పంపుతూ 'మీ అయ్య ఆడుండినిన్నిలా పంపడమెందుకూ నే సెప్పేనని సెప్పు ఈడుకొచ్చిసి నాకాడ పడుండమను,ఓగుక్కెడుతాగి,గుక్కెడుమెతుకులు తిని ఈడనే పడుంతాడని సముద్రం అంటుంది. ఈ మాటలు ఇంటికివచ్చి తల్లిదండ్రులకు మాణిక్యం చెప్పగా దాని మనసు మంచిదని రాజయ్య, కట్టుకున్న పెళ్ళాంకంటే ఉంచుకున్న ముండతీపి ఈ మగాళ్ళకు ఏదో చిన్నప్పుడు ఏడ్చిన ఏడ్పు చాలక ఈ వయసులో దానికి సరసం కావాల్సివచ్చిందా అని అతనిభార్య తిడుతుంది.

సముద్రం సారాదుకాణం పెట్టి నడుపుతూ సారా అమ్మేస్త్రీగా,వయసులో రాజయ్యతో ప్రేమకలాపాలు సాగించిన యువతిగా,వయస్సుమళ్ళాక కూడా రాజయ్యపై మనసుపొరల్లో ఉన్న అనురాగాన్ని మాటలద్వారా,అరువుకు సారాసీసాలు ఇస్తూ,అతని కూతురుకు అన్నం పెడుతూ ప్రేమను పంచిపెట్టినస్త్రీగా,తాగుబోతులకు సారాఅమ్ముతూ కుటుంబవిధ్వాంసాలకు, తద్వారా సమాజనాశనాలకు కారకురాలౌతున్న మహిళగా,వ్యసనాలకు తాగుడును ప్రోత్సహిస్తున్న స్త్రీగా,వ్యభిచార లక్షణాలున్న మహిళగా సముద్రం పాత్ర కనిపిస్తుంది.

కమలమ్మకమతం నవలలో బేబి,మంగమ్మ,కనకాంబరం

**బేబి: –**

బేబి ఒక చిన్నపట్టణంలో వుండే వేశ్యపేరు.బేబీ అంటే పసిపాపకాదు.పసిడిబొమ్మలా వుంటుంది. రాత్రికి రెండువందలు రూపాయలు ఇవ్వగలిగినవాడ్ని,తనగడప తొక్కనిస్తుంది. గడపదాటి లోపలికి అడుగుపెట్టిన వాడికి అన్ని సుఖాలు అందిస్తుంది.అన్ని సదుపాయాలు సమకూరుస్తుంది.సాధారణంగా ఆ గడపలోకి అడుగుపెట్టినవాడు డబ్బుజేబులో ఉన్నంతవరకూ ఆమెను మర్చిపోలేడు.డబ్బుఅయిపోయాన తర్వాత గుర్తించుకున్నా అలాంటివారిని బేబీయే మర్చిపోతుంది.బేబిఇల్లుపేకాటక్లబ్ ప్రక్కనేఉంది.అక్కడికి డబ్బులతో వచ్చేవారిని,బాగా డబ్బుగెలిచినవాడిని తనదగ్గరకు తీసుకురావడానికి క్లబ్‌లో పనిచేసే కుర్రాడి ద్వారా

రప్పించుకుంటుంది. అలా నరసింహాన్ని తన మాటలచాకచక్యంతో తన ఇంట్లోనే వుంచుకుంటుంది. తెచ్చుకున్న డబ్బులు,గెలుచుకున్న డబ్బులు అన్నీ అయిపోయాక నరసింహాన్ని వదిలించుకోవాలని ఇంటికి తాళంపెట్టి హైద్రాబాద్ వెళ్ళిపోతుంది. వారంరోజులు బికారిగా బతికిన నరసింహం తిరిగి ప్రెసిడెంట్ సహాయంతో పేకాటలో డబ్బులు గెలిచాడని తెలుసుకుని కుర్రాడిచేత కబురంపిననూరాలేదని బేబీయే స్వయంగా ఆహ్వానించాలని రిక్షాలో వస్తుంది. నరసింహాన్ని చూసి చూడగానే దొంగకన్నీళ్ళు రాలుస్తూ ఏడుస్తూ 'మా పిన్నిగారింటికి వెళ్ళాను. దానికిఒంట్లో బాగాలేదంట అదిపోయింది నన్ను పెంచింది. అంతమాత్రం దానికే ఇంత కోపగించాలా? అది మీ ఇల్లుకాదా? అని చిలకపలుకల్లా,కపటప్రేమను కురిపించితన వెంట నరసింహాన్ని తీసుకెళ్తుంది.

బేబీ చాలా తెలివైనది. నరసింహంలాంటి వాళ్ళనీ,నరసింహంకంటే రసికుల్నీ చాలామందిని చదరంగంలో పావుల్లా నడిపించింది. ఎదుటివారికి తాను లేకపోతే బేబీ బతకలేదోమో అనేట్లు నమ్మిస్తుంది. బేబీ మనిషివేరు,మనసువేరు,అగుపించే మనిషికీ,అగుపించని మనసుకిచాలాతేడాఉంది. బేబీమాయమాటలతో నరసింహాన్ని ఒప్పించిహైదరాబాద్ మద్రాస్‌లలో ఉండే రేసుకోర్సులకు తీసుకెళ్తుంది. హోటల్‌లో మిస్టర్ అండ్‌మిసెస్ నరసింహంగా దిగుతుంది. శని,ఆదివారాలు రేసులకు వెళ్ళటం,కొద్దోగొప్పో గెల్చుకోవటం,వారం అంతా కులాసాగా గడపటం,హోటల్‌రూంలో కాపురం పెట్టడం వారిజీవితంలా ఉండేది. బేబీ ప్రక్కన నరసింహం ఉన్నప్పుడు ఒకలా ప్రవర్తిస్తుంది. లేనప్పుడు పెద్దవాళ్ళతో చూపులతోటే ఎగ్రిమెంట్లుచేయటం, పరిచయస్తుల్ని మాటల్తోకవ్వించటం,మత్తుకళ్ళతో ఆహ్వానించటం వంటిపనులు చేస్తుండేది. అక్కడ ఒకచక్కటిసొసైటీ లేడిగా బేబీ ఉండేది. కొంతకాలానికి నరసింహం పాతగాకనిపించడంతో చలపతికిదగ్గరౌతుంది. బేబీకి లాటరీటిక్కెట్‌లో లక్షాఏభైవేలు సంపాదించిన నరసింహాన్నిపార్టీకి ఆహ్వానించిన చలపతి గెస్ట్‌హౌసుకు తీసుకెళ్తాడు. బేబి తనమాటలతో,చేతలతో,కళ్ళతో చలపతికి దగ్గరౌతుంది. ఇద్దరూకలిసి నరసింహానికి మత్తుమందుఇచ్చిచంపేస్తారు. తనకు అదృష్టంగా, ఆత్మీయుడిగా చలపతితో మరొకకొత్తజీవితాన్ని ప్రారంభించడానికి బేబి సిద్ధమౌతుంది.

బేబి వేశ్యగా. వ్యభిచారం చేస్తూ బతికేస్త్రీగా,రెండందలు ఇస్తేనే ఇంటిలోకి రానిచ్చే వ్యభిచారిణిగా,వచ్చిన మగాడ్ని పీల్చి పిప్పిచేసిడబ్బులు మొత్తం ఖాళీచేసే వేశ్యగా,డబ్బులు వున్నంతకాలం నరసింహాన్ని చేరదీసింది. డబ్బులు అయిపోగానే వదిలించుకోవాలని ఇంటికి తాళంవేసి ఊరికి వెళ్తుంది. అతనికి మరల డబ్బులు సంపాదించేసరికి కపటప్రేమను నటిస్తూ, ఏడుస్తూ,తనమాటలతో దగ్గరైన వేశ్యగా, పేకాటలో నరసింహం బాగా రాణిస్తున్నాడని గ్రహించి

చాకచక్యంతో ఒప్పించి రేసుకోర్సులకు తీసుకెళ్లిన మహిళగా,అక్కడ నరసింహం ప్రక్కన వుంటే భార్యలా ప్రవర్తించే స్త్రీ,ప్రక్కన లేకపోతే ధనవంతులను,పెద్దవాళ్ళను,చూపులతో,మాటలత్తో కవ్వించే వేశ్యగా,కొంతకాలానికి మోహం మెత్తిన నరసింహాన్ని చంపివేసి,అతని డబ్బును తీసుకుని చలపతికి చేరువ అయిన స్త్రీగా,చలపతితో కొత్తజీవితం ఆరంభించిన వుంపుడుగత్తెగా,వేశ్యగా బేబి పాత్ర చిత్రణ వుంది.

**మంగమ్మ :-**

మంగమ్మ రజక కులస్త్రీ. ఊరుమ్మడి కులవృత్తి జీవనంపై ఆధారపడి బతుకుతున్న స్త్రీ. కమలమ్మ ఇంటి చాకలిగా ఉంటుంది. 35సంవత్సరాలు వయసస్సు. పెళ్లైనకొత్తలో మొగిడితో రెండేళ్ళుపాటు నిష్టగానే కాపురం చేసింది. ఎక్కడుండవలసిన పుష్టి అక్కడకలిగి,ఎప్పుడూ నవ్వు మొహంతో గుమ్మడిపువ్వులా ఉండేది. మంగమ్మ భర్తతో అత్తగారితో కలిసి ఊరందరిబట్టలు వుతికినాచాలీచాలని తిండితోనే జీవించేవారు. ఎంతరెక్కలు ముక్కలు చేసుకుని చాకిరిచేసినా తిండికి కటకటలాడడంతో ఆమె అత్తగారు,మంగిని తీసుకెళ్ళి ప్రెసిడెంటుకు అప్పజెప్తుంది. మంగికిఇష్టంలేకపోయినా పేదరికంవల్ల ఎదిరించలేదు. అలా బలవంతంగా పడుపువృత్తిలోకి దింపబడుతుంది. ప్రెసిడెంట్‌తో కలిసి పట్నానికి వెళ్ళటం,షికార్లు, సినిమాలుచూడటం, పేషన్లకు అలవాటుచేసుకుంది. ప్రెసిడెంట్ తన అవసరాలకు,అధికారాల దగ్గరకు మంగమ్మ విలాస వస్తువుగా పంపేవాడు. అలా మంగమ్మ అత్తద్వారా ప్రెసిడెంట్‌కు,ప్రెసిడెంట్‌ద్వారా మున్సబ్‌కు, ఇతర ఆఫీసర్లతో వ్యభిచారం చేసింది. తనని చూసిన మగవారికి,కుర్రకారుని గిలిగింతలుపెట్టి ముచ్చటతీరుస్తూఉండేది. మంగమ్మ సంగతి భర్తకుతెలిసి నిలదీసాడని ప్రెసిడెంట్‌కు చెప్పి కొట్టిస్తుంది. ఆమెను ఏమీ అనలేక తన కొడుకును తీసుకుని పట్నం వెళ్ళిపోతాడు. అత్తకూడా చనిపోవడంతో విచ్చలవిడిగా తిరుగుతుంది. చివరకు ఊరిలోని కుర్రాళ్ళకు'మంగితో సరసం గతిలేని సరసంలా హేళనఅవుతుంది. అప్పుడు మంగికి గంతకుతగ్గబొంతలా పూజారి అండ దొరుకుతుంది.

మంగమ్మ ఊరందరి చాకలిగా ఉండడంతో ఆ గ్రామంలోని మహిళల చీరలు అన్ని తన ఇంట్లోనే ఉంటాయని భావిస్తూ,తనకు నచ్చిన చీరకట్టుకునేది. అలా కమలమ్మ చీరలు, రవికలు కట్టుకుంది ప్రెసిడెంట్ ఇచ్చే రాత్రి మందుపార్టీలలో పాల్గొని మందుకూడా పుచ్చుకుంది. రాముడు,రత్నంకు గొడవపెట్టాలని ప్రయత్నించి విఫలమౌతుంది. ప్రెసిడెంట్,పంపగా కమలమ్మకు రాయబారాన్ని మంగమ్మ తీసుకెళ్ళగా'ఓచేత్తో మంగికొప్పుపట్టుకొని,రెండోచేత్తో కాలుకున్న జోడుతీసి ఆదవడా ఈదవడా తగిలేచోటు,తప్పేచోటూ అనికాకుండా శక్తికొద్ది

మంగినికొడ్తూ,వాడు కబురంపితే నువ్వొస్తావా?నువ్వు చెడింది కాకుండా,ఊళ్లోప్రాణాల్తో వుండవుపో,అవతలికి అని మెడపట్టి మంగమ్మను గెంటివేస్తుంది'.అంతఅవమానం పొందినందుకు మంగమ్మ ప్రతీకారంతో కమలమ్మకు రాముడికి అక్రమసంబంధం ఉందని ప్రచారం చేస్తుంది.ఆ విషయం తెలిసిన రాముడు రేవుదగ్గర మంగమ్మను తిట్టికొడతాడు. పట్నంలో ఉంటున్న ఆమె కొడుకు,తల్లిదగ్గరకు వస్తాడు.మంగమ్మ ఇంటిలో వేరొకవ్యక్తితో పడుకుని ఉండటం చూసి తట్టుకోలేక చంపివేసి పోలీసులకు లొంగిపోతాడు.అలా కొడుకు చేతిలో తన జీవితాన్ని మంగమ్మ.ముగించుకుంది.

మంగమ్మ రజకస్త్రీ,కులవృత్తిని స్వీకరించి జీవిస్తున్నా,పేదరికాన్ని భరించలేక, ప్రెసిడెంట్‌ను ఎదిరించే ధైర్యంలేక లొంగిపోయిన వ్యభిచారిగా,కట్టుకున్నభర్తను,కడుపున పుట్టిన బిడ్డను వదిలి ఒంటరిగా,జీవిస్తూ,విచ్చలవిడిగా తిరుగుతూ,విశృంఖలమైనజీవితాన్ని కొనసాగించిన స్త్రీగా,రంకునేర్చినమ్మ బొంకు నేర్పుతుంది అన్నట్టుగా పడుపువృత్తిచేస్తూ, ఇతరస్త్రీలను అందులోకి దింపాలని రాయబారాలు చేసే మహిళగా,తాగుతూ,తనకు గిట్టని వాళ్ళమీద అపవాదాలువేసి ప్రచారంచేసే స్త్రీగా,చివరకు వయసులో ఉన్న కొడుక్కు అబద్దం తల్లిగా,సప్తవ్యసనాలు కలిగివుండి వ్యభిచారంచేసే వేశ్యగా మంగమ్మ పాత్రవుంది.

**కనకాంబరం:-**

కనకాంబరం ఒక రికార్డ్ డ్యాన్సర్.పట్నంలో రికార్డింగ్ డాన్స్‌లుచేస్తూ, అప్పుడప్పుడు గ్రామాలలో ఉండే సర్పంచ్, మున్సబ్‌ల ముందు ఆడటానికి వస్తుంది.అశ్లీల నృత్యంచేస్తూ పాటలుపాడుతూ చివరకు వ్యభిచారానికి పాల్పడుతుంది.కనకాంబరం తనదగ్గరకు వచ్చే కష్టమర్లనుమాటలతో రెచ్చగొడుతోంది.పూజారి 'గిల్లుళ్ళకు నా రెండు బుగ్గలూ వాచిపోయి వుంటాయంటుంది.

కనకాంబరం వేశ్యగా,రికార్డింగ్ డ్యాన్సర్‌గా,ధనవంతులముందు,పెద్దలముందు, అధికారులముందు,రాజకీయనాయకుల ముందు డాన్స్‌చేసే స్త్రీగా,పాటలుపాడుతూ,మందు, విందుపార్టీలు చేసుకుంటూ చివరకు తన పొందును కోరేవారికి సుఖాన్ని అందించే వేశ్యగా, కనకంబరం పాత్రవుంది.

శివగంగ నవలలో పారిజాతం.

**పారిజాతం:-**

పారిజాతం పడుపువృత్తిని చేస్తూ దొరయ్యకు ఉంపుడుగత్తెగా ఉన్నస్త్రీ.దొరయ్య రాకకోసం ఇంటిగడపకు జారబడి చక్కగా అలంకరించుకుని నిలబడిన పారిజాతాన్ని

దీపంవెలుగులోచూసి విరబూసిన పారిజాతంలా కనిపిస్తున్నావని నీమాటలు పారిజాతాలు,మాటలతో మనిషిని కట్టేస్తావు.చేష్టలతో మనసును సొంతం చేసుకుంటా వంటాడు. అతనికోసమే సిద్ధంగాఉంచిన మంచం కిందనుండి మందుసీసానుతీసి, ముక్కాలుపీట మీదునవున్న గ్లాసులోపోసి,చేతికి అందిస్తూ,ఊరుమాటుమణిగాక వస్తారు.ఊరు నిదట్లోఉండగానే వెళతారు.పగలంతా మీకోసం ఎదురుచూస్తూ ఒంటరిగా ఉండాల్సి వస్తుందంటున్న పారిజాతంతో పరువుప్రతిష్టతలుగల వంశంనాది పదిమందికి చెప్పేవాళ్ళమేగానీ,చెప్పించుకునే వాళ్ళంగాదు.అందుకే చీకటిలో సరసంఅంటూ బయలుదేరేముందు మొగుడు సరిగా ఏలుకోవడంలేదని పెళ్ళాల తగువు తీర్పుకోసం ఉన్నానని తీర్పులో ముండను వదిలేసి పెళ్ళాన్ని బుద్ధిగా ఏలుకోమని చెప్పానని, పెద్దవారు చెప్తారు.తప్పా చెయ్యరని చెపుా ఈవేళ ఫుల్‌బాటిల్ కూడా కిక్ఇచ్చేలా కనబడటంలేదని తస్సాదియ్యా...నువ్వే డబుల్‌విస్కీ బాటిల్‌లా ఉన్నావని కొత్త గోదారివడిలా ఉన్నావంటూ పారిజాతాన్ని దగ్గరకు దొరయ్య లాక్కుంటాడు.

పారిజాతం తాను గర్భవతిని అయ్యానని కడుపులో బిడ్డకు తండ్రివి మీరేననగా ఒకసానిని నాఅండర్లో పెట్టుకున్నంత మాత్రాంచేత ఈపదేళ్ళనుంచి రానికడుపు ఈవేళ వచ్చేసిందని చెబితే ఆకడుపు నావల్లేవచ్చిందంటే తానునమ్మలేనని తన నైజంప్రకారం నువ్వు సానివికాబట్టి అనుమానిస్తాను.అదికాకపోయినా నీలాంటిదానికి పిల్లలెందుకు?పిల్లాపాపలతో సంసారం చేసుకోవాలంటే ఇంట్లో ఫ్యామిలీస్‌లేవూ...ఏఅడ్డూ బాదరబందీ లేకుండా ఉంటుందనే కదా నీలాంటిదాని ఇంటికిరావడం,ఇకనీతోనాకు పనిలేదు.ఈవ్యభిచారంమానేసి ఎవరైనా దొరికితే సంసారంచేసుకో,ఈపాతహార్మోనియంపెట్టితో ఇంకెన్నాంటూ దొరయ్య లేచివెళ్ళిపోతాడు. అప్పుడు పారిజాతం పెదవులపై విరిగిననవ్వుతో నన్ను ప్రేమించావని నమ్మానని నేను వేశ్యనే అయినా ఆడదాన్నేని తనువూ మనసు నీకే అర్పించాను.నీరూపంనాలో పెరుగుతుందంటే నన్నే అనుమానించావు.అనుమానింపబడటం నా తలరాత.నాపాలిట శాపం అని కళ్ళు తుడుచుకుంటుంది.తాళికట్టినవాడు కన్నుమూస్తే కన్నబిడ్డలకోసం ఎంతమందిబ్రతకడంలేదు. నిన్నటిదాకా స్త్రీని నేటినుంచి తల్లిని ఇకఅమ్మగా బ్రతుకతాను.ఒకవేళ ఆడపిల్లనే కంటే నాగతి దానికి పట్టకుండాఉండడానికి నారక్తమాంసాలైనా దారపోస్తాను.అవసరమయితే తూకానికి అమ్ముడవుతాను ఇకనుండి నేను అమ్మనని పారిజాతం అనుకుంటుంది.

పారిజాతం ఉంపుడుగత్తెగా,జీవితాన్ని కొనసాగించినస్త్రీగా,చమత్కారంగా మాటలతో మగాడిని కట్టివేయగలనేర్పుఉన్న మాటకారివేశ్యగా,మనసుకునచ్చిన మగాడి ఇష్టానికి అనుకూలంగా ప్రవర్తించే స్త్రీగా,ఒకపురుషుడ్నే నమ్ముకుని జీవించిన వేశ్యగా,సానికులంలో

పుట్టినందుకు అనుమానించబడే జీవితాన్ని కొనసాగించిన మహిళగా,తల్లినయ్యానని తెలియగానే ఉంచుకున్న మగాడిచేత తిరస్కరించబడిన స్త్రీగా,స్త్రీనుండితల్లిగా,వేశ్యనుండి అమ్మగా మారి ఆబిడ్డకోసం తనసర్వస్వాన్ని అర్పించడానికి సిద్దపడిన మాతృమూర్తిగా,వేశ్యగా పారిజాతం పాత్రఉంది.

సమాగమం నవలలో పారిజాతం(శ్రావణితల్లి)

**పారిజాతం:–**

పారిజాతం ఒక వేశ్య.అసలుపేరు వై.పారిజాతం.బిరుదు భక్తిగానచూడామణి. పారిజాతం వయస్సు 40 సంవత్సరాలు.చాలా ఆకర్షణీయంగా నిండైన విగ్రహంతో ఉంది. పారిజాతం ఒక వేశ్యకూతురుకావడంతో తల్లిని ఉంచుకున్న ఒక పెద్దమనిషి మంచివాడు కావడంతో కాలేజిలో చేర్పించి బి.ఎవరకు చదివిస్తాడు.ఆ తరువాత ఆపెద్దమనిషి,తల్లి చనిపోవడంతో చదువుమానేసి ఉద్యోగప్రయత్నం చేస్తుంది.పారిజాతం ఏ ఉద్యోగానికి వెళ్లినా తన గతం తెలిసినవారు ఆపాత రొచ్చులోకి లాగడానికి ప్రయత్నించడంతో తప్పని పరిస్థితులో తల్లిచేసిన వ్యభిచార వృత్తిలోకే దిగుతుంది.అలా రెండేళ్ళుగడిచాక ఒక పాపకు జన్మనిస్తుంది. సంగీతంమీద అభిమానంతో పారిజాతం చక్కగా పాటలుపాడుతుంది.అందంగా నవ్వుతుంది. పారిజాతం దగ్గరకు వచ్చిన భీమశంకరం ఆమె పాటలను,మాటలను నువ్వును మెచ్చుకుంటాడు. పారిజాతం తన గతచరిత్ర అంతా భీమశంరంకు చెప్పి ఆ పాపను ఇస్తూ,'నేను ఎన్ని మెట్లెక్కినా నాగతం చెరిగిపోదు నాగతం నావ్యవస్థ,నాతోనే ముగిసిపోవాలంటే నాబిడ్డ మీద నాఛాయ పడకూడదు.ఈబిడ్డను తీసుకెళ్లి మీబిడ్డగా చేసుకుని పెంచి,దానికి ఓ క్రొత్త బ్రతుకును సమాజంలో ఒక గౌరవమైన అడ్రసు ప్రసాదించమని'అడుగుతుంది.నేను తల్లినన్న సంగతి ఎప్పటికి చెప్పకండి,తండ్రిగా నిలబడండి,అనిచెబుతూ అతడిచ్చిన విస్టింగ్కార్డును ఆయన జేబులోనే పెట్టేస్తుంది.

పారిజాతం వేశ్యావృత్తిని వదిలివేసి,పూర్తిగా సంగీతంమీదే మనస్సు కేంద్రీకరించి,భక్తి సంగీత కచేరిలు చేసుకుంటూ జీవిస్తుంటుంది.అప్పటినుండి పారిజాతం చిన్నబొట్టుతీసి, పెద్దబొట్టు పెట్టుకోవడం ప్రారంభిస్తుంది.ఆబొట్టు వయస్సు 20ఏళ్ళని చెబుతుంది.పారిజాతం స్తోత్రాలు,కృతులు,కీర్తనలను,గాత్రాలతో,రాగలాపానచేస్తుంటే భక్తిభావం కలుగుతుంది.ఆగానం పండితపామరులతోపాటు వేణుగోపాలరాయుడికి నచ్చి మెచ్చుకుని తన ఊళ్ళో జరిగే కృష్ణాష్టమి వేడుకల్లో గానకచేరికి ఆహ్వానిస్తాడు.పారిజాతం ఆఇంటి ఆతిధ్యానికి ఆనందపడుతుంది.అక్కడ పారేసుకున్న బంగారపు గొలుసును ఆ కుటుంబ సభ్యులు తెచ్చి ఇవ్వడంతో వారి సంస్కారాన్ని

పారాజాతం పొగుడుతుంది.

పారిజాతంకు పుట్టినబిడ్డ పెళ్ళీడుకొచ్చిన ఫోటోను భీమశంకరం అందజేయగా,దానిని దేవుడిమందిరంలో దేవీవిగ్రహం ముందుంచి పూజచేస్తుంది.ఆ ఫోటోను సీతారామయ్య అన్ని వివరాలు తెలుసుకుని తన కొడుకుతో శ్రావణి పెళ్లికి కాదంటాడు.చివరకు శ్రావణి జన్మ వృత్తాంతం పారిజాతం కథంతా ఆ కుటుంబసభ్యులతోపాటు శ్రావణికి భీమశంకరం వివరిస్తాడు.అప్పుడు శ్రావణి తాను వేశ్యపారిజాతం కూతురని తెలిసి గర్వపడుతున్నానని తొమ్మిదినెలలుమోసి,ఏడాది పెంచి తననీడ నామీద పడి తన కుటుంబచరిత్ర నాచరిత్ర కాదని దూరంగా ఉంచి,మంచివ్యక్తి చేతిలోపెట్టి నాభవిష్యత్తు ఆశించి త్యాగంచేసిన తల్లినిచూస్తే నాకెప్పుడూ పారిజాతం నాతల్లి అని గర్వంగా చెప్తానంటుంది.పారిజాతం గానకచేరిని వేణుగోపాల్ శ్రావణిల పెళ్లికి ఏర్పాట్లుచేస్తారు.ఆనూతన వధూవరులిద్దరూ పారిజాతం పాదాలకు నమస్కరిస్తారు.పారిజాతం ఆనందబాష్పాలు కారుస్తూ,భీమశంకరం పాదాలకు నమస్కారం చేస్తుంది.ఇరవైఒక్కయేళ్ళ తర్వాత పారిజాతం,దానికూతురు శ్రావణిల కలయిక అందరికి ఆనందాన్ని కల్గిస్తుంది.

పారిజాతం ఒక వేశ్యగా,ఒక వేశ్యకూతురిగా,వేశ్యవృత్తిని స్వీకరించాల్సివచ్చిన స్త్రీగా,బి.ఎ చదువుకున్న స్త్రీగా,సంగీతమంటే ఇష్టంఉన్న మహిళగా,తనతల్లినీడ తనమీద పడిందని తన నీడ తనకూతురి భవిష్యత్తుమీద పడకూడదని ఆలోచించిన ఒక సంస్కారవంతురాలిగా,తన బిడ్డను దత్తత ఇచ్చేసిన తల్లిగా,వేశ్యవృత్తిని వదిలేసి పాటలుపాడే గాయకురాలిగా,ఒక సాంఘిక దురాచారానికి ముగింపును పల్కించిన సంస్కారవంతమైన వేశ్యగా పారిజాతం పాత్రఉంది.

ప్రేమమజిలీలు నవలలో బెజవాడసత్యవతి,తిలకం,రాజ్యం,సంపంగి,కనకాంబరం, కాంతమ్మ,కిన్నెర.

**సత్యవతి: –**

సత్యవతి అసలు పేరు బెజవాడ సత్యవతి.వయస్సు20సంవంత్సరాలు.రబ్బరుబంతిలా అందంగా ఉంటుంది.సత్యవతి ఒక వ్యభిచారిణి.మగాళ్ళకుసుఖాన్ని అందించే వేశ్య.అందరికి అందుబాటులో ఉన్న మనిషి,వర్షంవస్తుందని తన ఇంటి చూరుకింద నిలబడిన నారాయణ రావును లోపలికిపిలిచి,తలతుడుచుకోమని,తువ్వాలను అందిస్తూ,కాఫీ ఇస్తూ ఏమిచేస్తుంటావు? అనగా బి.యస్సీచదువుతున్నానని అంటాడు.బి.ఎ కంటే ఎక్కువా తక్కువా అని అనగా రెండూ సమానమే అని అంటాడు.పెద్దచదువే అని అంటూ దువ్వెన తీసుకుని అతని తలను దువ్వుతుండగా,ఆమె శరీరసౌష్టవాలు అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుండడంతో నిగ్రహించుకోలేక

గట్టిగా కౌగిలించుకుంటాడు.దాంతోశారీరక సుఖాన్ని సత్యవతి అందిస్తుంది.కలివిడిగా మాట్లాడుతూ నలిగిన బట్టలను సరిచేసుకుంటూ ఎప్పుడైనా రావచ్చు.తలుపులు మూసుకుని వున్నప్పుడు తట్టడం మోహమాటమయితే సెంటర్‌లో నిలబడి రిక్షావాడిని పంపండి బెజవాడ సత్యవతి అంటే వారందరికి తెలుసునని అంటుంది.అప్పటికి కానీ నారాయణరావు ఆమె ఒక వేశ్య అనే విషయం తెలుస్తుంది.ఆమెదగ్గర పొందిన అనుభవం ఊపిరాడనివ్వని ఉప్పెనని రోడ్డునపోయే తనను లోపలికి పిలిచి రూపాయికూడా ఆశించకుండా సత్యవతి సుఖపెట్టిందని ఆక్షణంలో ఆమె చూపించిన ప్రేమను మరువలేకపోతాడు. పెద్ద వ్యాపారవేత్తగా ఎదిగిన తర్వాత నారాయణరావు తనకు తొలి ఆనందాన్ని అందించిన అభిమానంతో సత్యవతిని వెతికి పట్టుకుని ఆసుపత్రిలో చేర్పించి,వైద్యఖర్చులకోసం నెలనెలా డబ్బులను పంపిస్తాడు.

సత్యవతి శరీరాన్ని అమ్ముకుని బ్రతికే వేశ్యగా,లోకజ్ఞానం ఉన్న మనిషిగా,కలివిడిగా మాట్లడే స్త్రీగా,ప్రేమను పంచే స్త్రీమూర్తిగా,అనాథస్త్రీగా,వ్యభిచారంచేయడంవల్ల రోగగ్రస్తురాలైన వేశ్యగా,వ్యభిచారిగా,వేశ్యగా సత్యవతి పాత్ర ఉంది.

**తిలకం:–**

తిలకం వేశ్యకుటుంబంలో పుట్టిన స్త్రీ.తరతరాలనుండి వస్తున్న కళను అమ్ముకుని బ్రతుకుతుంది.మండపేటలో నివాశముంటూ భామవేషంకట్టి ప్రదర్శనను ఇస్తుంది.తిలకంకు ఒక కూతురు ఉంది.ఆకూతురిని తిమ్మరాజు వారిని ఒక తాసీల్దారుగా,ఉంపుడుగత్తెగా, వుంచుకొనగా,అభినేత్రి,నరసమ్మ అనే ఇద్దరు ఆడపిల్లలు పుడతారు.తిలకం తన మనమరాళ్ళను దూరంగా ఉంచి,విశాఖపట్టణంలో చదివిస్తుంది.

తిలకం వేశ్యకులపు స్త్రీగా,బతుకుతూ కూతురికి వివాహంచేయకుండా ఉంపడుగత్తెగా చేయించిన తల్లిగా,వేషాలపేరుతో వ్యభిచారంచేసే స్త్రీగా,వేశ్యగా తిలకం పాత్రఉంది.

**రాజ్యం:–**

రాజ్యం వ్యభిచార వృత్తిచేసుకుంటూవృత్తిచేసుకుంటూ బ్రతికే స్త్రీ.ఎవరైనా బుక్‌చేసుకుంటే తన వెంట సంపంగి,కనకంబరంను తీసుకెళుతుంది.వెంకటపతిరాజు ఆతిథ్యం పేరుతో నారాయణరావుకు ఏర్పాటుచేసిన ప్రోగ్రామ్‌లో రాజ్యం,సంపంగి,కనకంబరం అనే వేశ్య స్త్రీల పొందు విందును ఏర్పాటుచేస్తాడు.ఆ ముగ్గిరిలో రాజ్యంపెద్దది.ఆమె చూపుల్లో ఆవకాయలోని వెల్లుల్లినమిలిన పొగరు కనిపిస్తుందంటాడు నారాయణరావు.రాజ్యం అతనిదగ్గరిగా వచ్చి తన ఒంటిని తగిలీతగలకుండా చేస్తూ బుగ్గమీద ముద్దుపెట్టుకోగా మిగిలిన ఇద్దరూ రాజ్యాన్ని అనుసరిస్తారు.

రాజ్యం శరీరాన్ని అమ్ముకుంటూ బతికే వేశ్యగా,ఇతరస్త్రీలను వేశ్యవృత్తిలోకిదించే వేశ్యగా, రాజ్యం పాత్రఉంది.

**సంపంగి:-**

సంపంగి వ్యభిచారం చేసూకుంటూ బతుకుతున్న స్త్రీ.వెంకటపతిరాజు అతిథ్యాన్ని నారాయణరావుకు ఏర్పాటుచేసిన ప్రోగ్రామ్‌లో సంపంగి,కనకంబరం,రాజ్యం,అనే వేశ్యలపొందు విందును ఏర్పాటుచేస్తాడు.ఆ ముగ్గురిలో పెద్దదైన రాజ్యం పిన్నిగారి అమ్మాయి సంపంగి. చిన్నతల్లి వయస్సుఉన్న రాజ్యం ఈ వృత్తిలోకి సంపంగిని దింపుతుంది.నారాయణరావును తొలుతుగా రాజ్యం ముద్దెట్టుకోగా తరువాత సంపంగి కౌగిలించుకుంటుంది.

సంపంగి శరీరాన్ని అమ్ముకుని బ్రతికేవేశ్యగా,పిన్నమ్మ ద్వారా వ్యభిచార వృత్తిలోకి దింపబడిన స్త్రీగా,వ్యభిచారిగా,వేశ్యగా సంపంగి పాత్ర ఉంది.

**కనకాంబరం:-**

కనకాంబరం వేశ్యవృత్తిని చేసుకుంటూ బ్రతికే స్త్రీ.కనకాంబరం తల్లి కాంతమ్మకూడా ఈ వృత్తిలోనే బ్రతకడంతో తల్లిని చూసి కూతురుకూడా వేశ్యవృత్తిని ఎంచుకుంది.వెంకటపతి రాజు ఆతిథ్యం పేరుతో నారాయణరావుకు ఏర్పాట్లుచేసిన కనకంబరం,సంపంగి,రాజ్యం అనే ముగ్గురు వేశ్యల స్త్రీలపొందు విందును ఏర్పాటుచేస్తాడు.నారాయణరావును మొదటగా రాజ్యం ముద్దుపెట్టుకోగా,సంపంగి కౌగిలించుకోగా,చివరిగా కనకంబరం ముద్దుపెట్టుకుని కౌగిలించుకుంటుంది.

కనకాంబరం శరీరాన్ని అమ్ముకుని బ్రతికే వేశ్యగా,తల్లినిచూసి కూతురు కూడా వేశ్యావృత్తినే ఎంచుకున్న కూతురిగా,వ్యభిచారిగా,వేశ్యగా,కనకాంబరం పాత్రఉంది.

**కాంతమ్మ:-**

కాంతమ్మ వ్యభిచార వృత్తిచేసుకుని బ్రతికే స్త్రీ.అందరూ కాంతమ్మ అత్తా అని పిలుస్తారు. ఆడవాళ్ల పొందుకావాలనుకునే మగవారికి వేశ్యస్త్రీలను తార్చుతుంటుంది.కాంతమ్మ వ్యభిచారం చేయడమేగాక,తన కడుపున పుట్టిన కూతురు కనకంబరాన్ని వేశ్యావృత్తిలోకి దింపుతుంది.ఎంతో మంది ప్రముఖలతో కూడా కాంతమ్మకు పరిచయాలు ఉంటాయి.

కాంతమ్మ వ్యభిచారం చేసిబ్రతుకున్న వేశ్యగా,వేశ్యా స్త్రీలను మగవారికి తార్చేవ్యక్తిగా, వేశ్యాగృహానికి అధిపతిగా,కూతురిని సహితం వేశ్యావృత్తిలోకి దింపిన నీచపు లక్షణాలున్న వేశ్యస్త్రీగా,కాంతమ్మ పాత్ర ఉంది.

**కిన్నెర: –**

కిన్నెర ఒక నృత్యకళాకారిణి. నృత్యసాధన వలన ఆమె వయస్సు 32సంవత్సరాలు అయినప్పటికి అంతవయస్సు కనిపించదు. కూతురు రాణి. కిన్నెర పెద్దకుటుంబంలోనే పుట్టింది. చిన్నప్పటినుండి డాన్స్అంటే ఇష్టం ఉండడంతో గురువు దగ్గర చేర్పించగా, డాన్స్‌నేర్పిస్తూ, లొంగదీసుకుని కిన్నెరను లేవదీసుకుపోతాడు. ఆయన చనిపోయాక ఇల్లువదిలి బయటకు వస్తుంది. నృత్యకారిణిస్థాయికి చేరడానికి కొందరు పెద్దవాళ్ళకు లొంగిపోవడంతో పేరుతోపాటుగా, అంతస్తులు పెరుగుతుంది. తాను ఏమగవాడికి రెండవ ఆడదికాకూడదని అనుకుంది. కాని పేరు అంతస్థులకోసం ఏ ఒక్కమగవాడికి మొదటి ఆడది కాలేకపోతుంది. చాలామంది మగవారు వారి అవసరాలకోసం అభిమానిస్తూ, ఆమె వెంటపడతారు. ఆ కలను పేరును వదులుకోలేక జీవితమనే పాకుడురాళ్ళమీద జారిపోయానని కిన్నెర అంటుంది.

నారాయణరావు స్నేహితుడు మాధవరావు. సోప్‌ఫ్యాక్టరీ బాగా వృద్ధిచెందడంతో సుగంధి నైట్‌పేరుతో పెద్దఫంక్షన్‌లో ప్రేక్షకులఆకర్షణ కోసం కిన్నెరనాట్యాన్ని ఏర్పాట్టుచేస్తాడు. కిన్నెర నృత్యం చేసిన తారాశశాంక నాట్యం ప్రతిపురుషుడ్ని ఆకర్షిస్తుంది. ఆనృత్యం గురించి, నారాయణరావు మాట్లాడుతూ కిన్నెర శరీర సౌష్టవం తీర్చిదిద్దినట్టుగా ఉన్న వంపులు చూసేకొద్ది చూడాలనిపించాయని, అంగంగ పరిపూర్ణము సరళాంగ సౌందర్యం అమె సొత్తుఅని ఆమె కనుచూపులు అయస్కాంత వలయాలని, పెదవులు అరవిరిచిన అనార్‌మొగ్గలని, కిన్నెరను ఆమె నృత్యాన్ని గొప్పగా పొగుతాడు. అలా నారాయణరావు ముందుగా కిన్నెర నృత్యాన్ని మెచ్చుకుని తరువాత కిన్నెరను అభిమానించగా, కిన్నెరకూడా నారాయణారవు కళాహృదయానికి ఆకర్షితురాలు అవుతుంది. ఒకసారి నారాయణరావును తన ఇంటికి తీసుకువెళ్ళి ఏకాంతంగా, నృత్యాన్ని ప్రదర్శించి, తనకథను చెప్పి, తనకు ఉంపుడుగత్తెగా ఉండేందుకు సిద్ధపడుతుంది. అతని అండతో సినిమాపరిశ్రమలోకి ప్రవేశించి పెద్దనర్తకిగా పేరొందుతుంది. అతనితో కలిసి కిన్నెర అనేక ప్రదేశాలు చూసి వస్తుంది. చివరకు తిరుపతికి వెళ్ళగా అక్కడ నారాయణరావు భార్య వారిద్దరిని చూసి మనోవేదనతో మరణిస్తుంది.

కిన్నెర నృత్యకళాకారిణిగా, సినీనర్తకిగా, తల్లిగా, పెద్దకుటుంబంలో పుట్టినస్త్రీగా, పేరుకోసం పడుపువృత్తిని అవలంబించిన వేశ్యగా, పెళ్ళిచేసుకోకుండానే గురువుతో లేచిపోయినస్త్రీగా, భర్తలేకుండానే తల్లిఅయిన మహిళగా, తన ఎదుగుదల కోసం పెద్దపెద్ద వ్యాపారస్తులకు వుంపుడుగత్తెగా, ఒక గృహిణి మరణానికి కారణమైన స్త్రీగా, వేశ్య లక్షణాలు కలిగిన వ్యభిచారిగా కిన్నెరపాత్ర ఉంది.

## 4.7.పనివారి పాత్రలు:-

నవలల్లో నాయికానాయకులకు,ప్రతినాయకులకు కొన్ని పాత్రలు సహాయంగా,రక్షణగా వుంటూ వారి అడుగులకు మడుగులు ఒత్తుతూ వుంటాయి.ఆ పాత్రలు పనివారిపాత్రలుగా, పనిచేసుకంటూ ప్రధాన పాత్రల చుట్టూనే తిరుగుతుంటాయి.పనివారి పాత్రలు అంటే నాయికా నాయకులను పెంచిన స్త్రీలుగా,నాయికలకు ఎప్పుడూ తోడుండేవ్యక్తులుగా,స్నేహితులుగా, చెలికత్తెలుగా,డ్రైవర్‌లుగా,వంటమనుషులుగా,కూలివారిగా,ఇంట్లోపనివారిగా,క్లబ్‌లలో హోటల్స్‌లో పనిచేసే వ్యక్తులుగా,బేరర్‌లుగా వున్నారు.ఈ పాత్రలన్నీ కూడా అమాయకత్వం కల్గివుండి నిరక్షరాస్యులైన వ్యక్తులు.సొంతంగా ఆలోచించకుండా యజమానుల ఆదేశాలను, ఆజ్ఞలను పాటించటమే వారి విద్యుక్తధర్మంగా కన్పిస్తుంది.

సి.యస్.రావుగారి నవలల్లో పనిపారి పాత్రలు 23 వున్నాయి.అవి

కాంచనకుటీరం నవలలో ఆయారాజీ.

హంసమంజీరాలు నవలలో భీముడు,కొండయ్య.

అమ్మకావాలి నవలలో సముద్రం,కోటయ్య,కొండడు.

కమలమ్మకమతం నవలలో చుక్కమ్మ,కిష్టిగాడు.

రవళి నవలలో యాదమ్మ,కొండయ్య,దస్తయ్య.

ప్రేమమజిలీలు నవలలో బాబూలాల్,మస్తాన్,రాంబాబూ.

శివగంగ నవలలో చుక్కమ్మ,సింహాద్రి,కొండయ్య,గన్నిగాడు,పోలిగాడు,బండోడు,దుక్కోడు.

సమాగమం నవలలో చంద్రయ్య,రాములమ్మ.

కాంచనకుటీరం నవలలో ఆయారాజీ.

### రాజీ:-

రాజీ కాంచనకుటీరంలో పిల్లలను పెంచిపెద్దచేసే ఆయాగా పనిచేస్తుంటుంది.అందరూ ఆయారాజీ అని,రాజీఅయా అని పిలుస్తుంటారు.రాజామహేంద్రవర్మ దగ్గరదాసీగావుండి రాఘవయ్యకు జన్మనిచ్చి చనిపోయింది ఆయారాజీ పెద్దతల్లి.జమిందార్ రాజశేఖరంభార్య రాజేశ్వరి నెలతప్పిందని'అమ్మాగారు అమ్మకాబోతున్నారని పాలువద్దని పులుపుకావాలంటున్నారని రాజీచెప్తుంది.నెలలునిండిరాజేశ్వరి పుట్టింటికి వెళ్ళగాతోడుగా ఆయారాజీ వెళుతుంది.పుట్టిన బిడ్డ రాజేష్ సంరక్షణనను ఆయారాజీకే అప్పగిస్తారు.కాంచనకుటీరానికి వచ్చిన శ్రావణికి 'తల్లిలేదని తెల్సుకుని బాధపడుతూ దగ్గరకు తీసుకుని తలనిమిరి ఇకనుండి నేను మీ అమ్మను అనుకోమని రాజీఆయాచెప్తుంది.రాజేశ్వరికి పుట్టిన రెండవబిడ్డ చైతన్యకు జన్మనివ్వగా అతని

సంరక్షణ రాజీ ఆయానే తీసుకుంటుంది.రాజశేఖరం భార్యవియోగంతోఒంటరిగా తన గదిలోనే వుండిపోయి అన్నపానాదులు ముట్టకుండా ఉన్నాడని శ్రావణితో'అయ్యగారి అలవాట్లు, అవసరాలు ఏమిటో తెల్సుకుని తీర్చమనిచెప్పి పంపించి,అతనికి చేరువఅయ్యేట్లు ఆయారాజీ చేయగా వారిద్దరికి పుట్టినబిడ్డ కళ్యాణి సంరక్షణను తనకే అప్పగిస్తారు.

అలా రాజీఆయా ఆ దివాణంలోని రాజేష్,చైతన్యలతోపాటు కళ్యాణిని పెంచిపెద్ద చేస్తుంది.రాజశేఖరంను ఇద్దరు మగపిల్లలిద్దరూ నాన్నగారూ అని కళ్యాణి బాపూజీ అని పిలవమని చెప్తుంది.కొంతకాలానికి ఆ దివాణం నుండి కళ్యాణి మాయంకావడంతో బెరుకుబెరుకుగా పెంచిన మమకారంతో స్రవించే కళ్ళతో దివాన్‌దగ్గరికివెళ్ళి,కళ్యాణి ఎక్కడికి వెళ్ళిందని అడుగుతుంది రాజీఆయా.రాజేష్,స్రవంతిలకు పుట్టినబిడ్డ క్రాంతిబాబును పెంచే బాధ్యత రాజీఆయాకే అప్పగిస్తారు.క్రాంతిబాబు జమిందార్ అయ్యాక రాజీఆయా అతనికి 'కాఫీపట్టుకెళ్ళి ఇవ్వగా,ఇన్నిమెట్లెక్కి నువ్వేందుకు తెచ్చావు ఇంకా పనివాళ్ళు ఉన్నారుగా అంటాడు. అదేమిటి బాబూ అలా అంటావు నీచిన్నతనంలో నిన్ను చంకనెత్తుకుని బతిమాలి,గోరుముద్దలు తినిపించే దాన్ని ఇప్పుడు పెద్దవాడవయ్యావు,నా చేతులతో నీకు కాఫీ ఇవ్వటం నాకేదో తృప్తి అని కల్మషంలేని అప్యాయతతో అంటుంది.ఇల్లువదిలిపెట్టి వెళ్ళిన చైతన్య 25 సంవత్సరాల తర్వాత దివాణానికి రాగా రాజీ ఆయా చూసిగుర్తుపట్టి ఉబ్బితబ్బిఅవుతుంది.చైతన్యబాబు వచ్చాడు,చైతన్యబాబు వచ్చాడు అని గెంతుతూ అరుస్తూ వెర్రి ఆనందంలోప్రతి ఒక్కరికి పెద్దగా చెప్తుంది.అతనికి కావాల్సిన ఏర్పాట్లుదగ్గరుండి చూస్తుంది.క్రాంతిబాబు తన పూర్వీకులైన ముత్తాత,తాత,తండ్రి, బాబాయిల గురించి తెలుసుకునే సమయంలో ఆ దివాణం దివాన్‌జీ రాఘవయ్య,తనపెద్దతల్లి, కొడుకని,రాజామహేంద్రవర్మ ద్వారా పుట్టిన బిడ్డఅని ఆయారాజీ చెప్తుంది.

రాజీ ఆయాగా,నలుగురు పిల్లల్నిపెంచిన మాతృమూర్తిగా,తాను పనిచేసే దివాణంలోని పిల్లలే తన బిడ్డలని భావించిన తల్లిగా,రెండుతరాల పిల్లల్నిపెంచిన ఆయాగా,తన జీవితంమొత్తం ఆ దివాణంలోని పిల్లల్ని పెంచే ఆయాగానే,కల్మషంలేనిప్రేమానురాగాలను చూపించిన తల్లిగా, పనిచేసేస్త్రీగా,పనివారిపాత్రగా రాజీ ఆయాపాత్ర వుంది.

హంసమంజీరాలు నవలలో భీముడు,కొండయ్య

**భీముడు:-**

భీముడు దేవదాసీ కుటుంబంలో పుట్టిన పురుషుడు.అక్క పుష్పవతి.మేనకోడలు రాధ. భీముడు ఎప్పుడు రాధకు రక్షణగానేగాక గుడికి,వూరికి తీసుకెళ్ళాలంటే భీముడు తోడుగా వుంటాడు.రాధకృష్ణమరాయడు కలిసి వుండటంచూసి భీముడు చాలా ఆనందపడతాడు.

పార్వతమ్మకు ఇచ్చిన మాట ప్రకారం కృష్ణమరాయడిని పెళ్ళికి ఒప్పించటమేగాక,పెళ్ళికూతురికి నల్లపూసలు గుచ్చటానికి రాధ వస్తానన్నపుడు భీముడు'రేపు నిన్నుబలిఇస్తారు.నీచేత్తోటే తోరణాలుకడితే దేవునికి ఇష్టం నీబలి దేవుడికి సరాసరి ముడుతుంది.ఆవిడగారి కోరిక అని కఠినంగా మాట్లాడతాడు.వీరేంద్రరావుతో రాధ కన్నెరికం వద్దని అక్కక అడ్డుచెప్పటమేగాక రాధ కావాలని కృష్ణమరాయడ్ని దూరం చేసుకుందని తెల్సినా భీముడు ఎవరికీ చెప్పడు.

భీముడు తమలపాకులు కొనడానికి కిళ్ళీకొట్టుకు వచ్చినిలబడి దొమ్మరివారి ఆటను చూసి పావలాఇస్తాడు.కృష్ణమరాయడు వందరూపాయలు ఇవ్వటంచూసి ప్రయాణంపెట్టుకుని బయలుదేరినా కూడా జేబులోవున్న వందను దానంచేశాడు మహానుభావుడు.ఆమనసుకి దానం విషయంలో వెనకాముందు ఆలోచనా ఆయన చేతికి ఎముకాలేదనుకుంటాడు.ఆలోచించేవాడు దానం ఏమీ చేయగలడు అని భీముడు తనకు తాను సమాధానం చెప్పుకుంటాడు.కృష్ణమరాయడి అప్పుకోసం వెంకటశెట్టి రోడ్డుమీద అడిగాడని భీముడు బాధపడ్తూ మంచితనానికి రోజులు కావమ్మాయి అని రాధకు చెప్తాడు.భీముడు ద్వారా కబురంపగా వచ్చిన వెంకటశెట్టి అప్పును రాధ తన నగలను ఇచ్చితీర్చివేసినప్పుడు ఆ అప్పు పత్రాలు భీముడు తీసుకుని బీరువాలోపెడుతూ తెలిసిన అప్పుతీర్చావు,తెలియని అప్పులు ఇంకా ఎన్ని వున్నాయో,తాతముత్తాతలు చేసిన అప్పులు కూడా కృష్ణమరాయడు తీర్చుతాడని భీముడు తెల్పుతాడు.

భీముడి రక్షణలోవున్న రాధ ఒకసారి చీకటిపడ్డాక గుడినుండి వస్తుండగా దొంగలు దాడిచేయగా వారిని ప్రతిఘటిస్తూనే కృష్ణమరాయడి ఎడ్లబండి మువ్వలచప్పుడు విని దొంగలు, దొంగలు రక్షించండి బాబూ అని అరవడంతో కృష్ణమరాయడికి వినపించేలా అరుస్తాడు.ఆ అరుపులు కృష్ణమరాయడు తన చేతికర్రతో దొంగలను చితకబాది రాధను రక్షించి బండి ఎక్కించి ఇంటికితెచ్చి అప్పగించమని భీముడితో అంటాడు.చివరకు కృష్ణమరాయడు జమిందార్ అయ్యాడని భీముడికి తెల్సి ఆనందంతో రాధకు చెప్తాడు.

భీముడు దేవదాసీలకు పుట్టిన పురుషునిగా,తమ్మునిగా,మేనమామగా కన్పిస్తున్నప్పటికీ దేవదాసీలకు సంరక్షకునిగా,కాపలాదారునిగా,నమ్మకమైన పనివాడిగానే భీముడి పాత్రవుంది.

**కొండయ్య:-**

కొండయ్య ఒక పనివాడు.కృష్ణమరాయడు ఇంటిలో పనులు వ్యవసాయం పనులు చూసుకునేందుకు నలుగైదుగురు పనివాళ్ళందరిలో పెద్ద కొండయ్య.యజమాని కృషమరాయడు ఆదేశానుసారం వేణుగోపాలస్వామి ఆలయంలో విగ్రహప్రతిష్ఠకోసం జరుగుతున్న ఏర్పాట్లులో పాతికమంది పనివారిచేత పందిళ్ళు దగ్గరుండి కొండయ్య వేయిస్తుంటాడు.ఆ ఏర్పాట్లును

చూడటానికొచ్చిన యజమానికి దండాలు పెట్టి ఏర్పాట్లు గురించి చెప్తాడు. యజమాని తల్లి పార్వతమ్మ ఆదేశానుసారం కృష్ణమరాయడి పెళ్ళి శుభలేఖను రాధకు కొండయ్య ఇచ్చివస్తాడు. యజమాని భార్య రాసిన ఉత్తరాన్ని నాగార్జునకిచ్చి రాధదగ్గరకు పంపినప్పుడు కొండయ్య వెంట తోడుగా వెళ్తాడు.

కొండయ్య పాలేరుగా,యజమానుల ఆదేశాలతో పనులు చేసే పనివాడిగా,యజమాని ఇంటిలో పెద్దపనివాడిగా,నమ్మకస్తుడైన పనివాడిగా కొండయ్య పాత్ర ఉంది.

అమ్మకావాలి నవలలో సముద్రం,కోటయ్య,కొండడు.

**సముద్రం:-**

సముద్రం పనిమనిషిగా గోవిందరావు ఇంటిలోపనిచేస్తుంది. గోవిందరావు చెల్లెలు పద్మావతికి చెలికత్తెగా,సహాయకురాలిగా,పనిమనిషిగా సముద్రం ఉంటుంది. నాగపంచమి రోజు పుట్టలో పాలుపోస్తే మంచిభర్త వస్తాడని అడవిలోఉన్న పుట్టలో పాలుపోయడానికి వెళ్తున్న పద్మావతికి తోడుగా సముద్రం ఉంటుంది. ఆ అడవిప్రాంతంలో కట్టబోయేప్రాజెక్టుకు ప్లానింగ్ గీస్తున్న వాసుకు టెలిస్కోప్‌లో పాదాలకు పసుపు రాసుకుని నడుస్తున్న ఒక స్త్రీ,ఆపాదాలవెనుక మరోరెండు కాస్త నల్లటిపాదాలు కనిపిస్తాయి. పాదాలకు పసుపురాసుకుని నడుస్తున్న పద్మావతి వెంట పాదాలకు ఏమీరాసుకోకుండా సముద్రం తోడువస్తుంది. అలావారిద్దరూ ప్రతియేడు పుట్టలో పాలు పోయడానికి వస్తుంటారు. కాని ఈసారి వారిద్దరిమీద పులిదాడి చేయబోగా వాసు తుపాకితో దానినిచంపి వారిద్దరిని రక్షిస్తాడు. వారిద్దరి వేషాన్ని రూపాన్నిబట్టి ఒకరు యజమానురాలని మరొకరు పనిమనిషి అని గ్రహిస్తాడు. అప్పుడు సముద్రం'అమ్మాయిగారు ఇలా ఏటా వస్తామండి,ఈఏడే ఇలాంటి ప్రమాదం జరిగిందని గోవిందరావుగారి ఇంటికి వెళ్ళాలండి,వారి చెల్లెలేనండి. ఈవిధంగా పద్మావతి'గారు అంటుంది. ఆ భయంనుండి తేరుకుని, సముద్రం కంటపడకుండా దొంగతనంగా వాసును చూస్తూ నడుస్తున్న పద్మావతిని దారి చూసుకోదమ్మా అని హెచ్చరించడమేగాక,ఇంటికొచ్చాక యజమానికి పులి బారినుండి వాసు కాపాడాడని సముద్రం చెబుతుంది.

సముద్రం విశ్వాసంగా పనిచేసే పనిమనిషిగా,పద్మావతికి చెలికెత్తగా,స్నేహితురాలిగా, సహాయకురాలిగా,పనిమనిషిగా,సముద్రం పాత్ర కనిపిస్తున్నప్పటికి ఈ నవలలో కథానాయిక పద్మావతి పేరును పరిచయం చేసిన పాత్రగా సముద్రం పాత్రవుంది.

**కోటయ్య:-**

కోటయ్య పనివాడిగా,డ్రైవర్‌గా గోవిందరావు ఇంటిలో పనిచేస్తుంటాడు. కోటయ్య తన ఇరవైసంవత్సరాలనుండి గోవిందరావు దగ్గర జీపు డ్రైవర్‌గా ఉంటాడు. కోటయ్య వయస్సు

50సంవత్సరాలు.అరకులోయ అడవిప్రాంతంలో మలుపుల రోడ్డులో ఏకాగ్రత చెదర నీయకుండా,అడవిజంతువులు అరుపులకు భయపడకుండా,కొన్ని జంతువులు జీపుకు అడ్డుపడినా గుండె ధైర్యాన్ని పోనీకుండా,చల్లగాలులకు కంటిమీద కునుకును రానీయకుండా ఎంతో జాగ్రత్తగా యజమాని నమ్మకాన్ని చెడనీయకుండా జీపును డ్రైవింగ్ చేస్తుంటాడు.అందుకే యజమాని అధికారులకు ఇచ్చే మందుపార్టీల్లో కోటయ్యకు ఆహ్వానం వుంటుంది.

కోటయ్య పనివాడిగా,డ్రైవర్‌గా గోవిందరావుకు నమ్మకమైన డ్రైవర్‌గా మాత్రమే కోటయ్య పాత్రచిత్రణ కనిపిస్తుంది.

**కొండడు:–**

కొండడు అసలు పేరు కొండయ్య.అందరూ కొండడని కొండా అని పిలుస్తారు. గోవిందరావు ఇంటిలోని నౌకరు కొండడు.గోవిందరావు తన ఇంటికి తీసుకువచ్చే గెస్ట్‌లకు అధికారుల కోసం ఉన్న గెస్ట్‌హౌస్ ఇంటినౌకరు కొండడు.అక్కడికి వచ్చినవారి సామానులు పట్టుకువెళ్ళి రూమ్‌లలో పెట్టడడం,స్నానాలకు,మంచినీళ్ళలకు,భోజనాలకు ఏర్పాట్లుచేస్తుంటాడు. గోవిందరావు ఇంటిలోకి కావాల్సిన కిరాణా సామాన్లు పట్టణం నుండి తీసుకురావడమేకాకుండా అతిథులకోసం మందుపార్టీలను కొండడు ఏర్పాట్లుచేస్తుంటాడు.

కొండడు నౌకరుగా,యజమాని గోవిందరావుకు విశ్వాసపాత్రునిగా కొండడు పాత్రచిత్రణ కనిపిస్తుంది.

కమలమ్మకమతం నవలలో కిష్టిగాడు,చుక్కమ్మ.

**కిష్టిగాడు:–**

కిష్టిగాడు పేకాటక్లబ్‌లో పనిచేసే సర్వర్ కుర్రాడు.పేకాటలో బాగా డబ్బులు గెలుస్తున్న వాళ్ళను,ఎక్కువ డబ్బులు తెచ్చినవాడిని గమనించి వారికి కావాల్సిన టి,సిగరెట్లు,మందును, తెచ్చిస్తాడు.విశ్రాంతి కావాలని,కాస్త ఆడదాని సుఖం పొందాలని ఆశించే మగాళ్ళను బేబి దగ్గరకు తీసుకెళ్తుంటాడు.అలా నరసింహాన్ని బేబి దగ్గరకు తీసుకెళ్ళినవాడు కిష్టిగాడు.తెచ్చుకున్న గెల్చుకున్నడబ్బులు అయిపోయాక నరసింహం టీతెచ్చిపెట్టమని అడిగితే'ఉందండీపెద్దటేబుల్ దగ్గర పనివుంది.బైటకెళ్ళి తాగిరాకూడదూ అని చిరాకుపడ్తాడు'కిష్టిగాడు అదృష్టంతో నరసింహం కొంతడబ్బుగెలిచాక,అతను అడక్కపోయినా టీపట్టుకుని పక్కనేనిలబడి,మందుతెమ్మంటారాసార్? అని పలకరిస్తాడు.నరసింహం పేకాటలో డబ్బులు గెలుస్తున్నాడని తెలుసుకున్న కిష్టిగాడు టేబుల్ దగ్గరికివచ్చి'మీకోసం అమ్మగారు వచ్చిందండి అని చెవిలో చెప్తాడు,ఒక్కసారి కన్పించి వెళ్ళిపొమ్మంటున్నారండి అమ్మగారూ'అనిమళ్ళీచెవిలో చెబుతాడు.

కిష్టిగాడు చేసేది సర్వర్‌పని,డబ్బుంటే గౌరవం ఇస్తూ,చేతులుకట్టుకుని నిలబడి 'సార్' అని సంబోధిస్తాడు.డబ్బులు లేకపోతే విసుక్కంటూ చీత్కారంగా మాట్లాడతాడు.ఆడదానిపొందు కోరుకునే మగవారికి వేశ్యల దగ్గరికి పంపే తార్పుడుగాడుగా,పనివాడిగా,సర్వర్‌గా కిష్టిగాడు పాత్రవుంది.

**చుక్కమ్మ: –**

కమలమ్మ ఇంటిలో వంటమనిషిగా,పనిమనిషిగా చుక్కమ్మ వుంటుంది.కమలమ్మ కోడలిగా ఆ ఇంటిలో అడుగుపెట్టక ముందునుంచే పనిచేస్తూ ఉంటుంది. చుక్కమ్మ చాలా నమ్మకస్తురాలు.ఆ యజమాని ఇంటి ఆచారం ప్రకారం ఆ ఇంటిస్త్రీలు బయటిపురుషులతో ముఖాముఖిగా మాట్లాడరు.అందుకే బయటి వ్యక్తులకు,యజమాని కమలమ్మకు మధ్యవర్తిగా చుక్కమ్మ వ్యవహరిస్తుంది.కమలమ్మనమ్మే వ్యక్తులలో రాముడి తర్వాతస్థానం చుక్కమ్మది.ఇంటి వ్యవహారాలను గ్రామంలోని విశేషాలను,పెద్దవారి వ్యక్తిత్వాలు,పొలాలోపండే పంటలుగురించిన అన్ని విషయాలను చుక్కమ్మ ద్వారానే యజమాని తెలుసుకుంటుంది.చుక్కమ్మ నిద్రలేచి వుదయం వీధిగుమ్మంలో కల్లాపుచల్లి ముగ్గులువేయడం,వంటచేయడం,వడ్డించటం,ఇంటికి వచ్చినవారికి కాఫీ,టీలుఅల్పాహారం ఇవ్వటం,రాముడికి,కూలీలకు ముంతలు పట్టుకెళ్ళటం,పట్నంలోవున్న యజమాని కొడుకుకోసం పిండివంటలు చేసిపట్టుకెళ్ళడం,ఆ అబ్బాయికి జ్వరం వస్తే ఆచారిని తీసుకువచ్చి మందులు ఇప్పిస్తుంది.ఎప్పుడు కమలమ్మను అంటిపెట్టుకుని చుక్కమ్మ ఉంటుంది 'రావుడొచ్చినకాణ్ణించి మనపొలం మరీ బంగారమైపోయిందని'కమలమ్మతో చెప్తుంది. కమలమ్మకూ,రాముడికీ అక్రమసంబంధం ఉందని కనపడిన ప్రతిమనిషి మంగమ్మ చెప్తుంది. ఆ విషయం ఆ నోటాఈనోటా చుక్కమ్మకు తెలిసిననూ యజమానితో చెప్పదు.ఈ విషయం రాముడికి తెలిసి ఎవర్ని తిడుతున్నాడని అడిగిన యజమానితో'మీ గురించి రావుడిగురించే ఇట్టవొచ్చినట్టు మాట్లాడ్తందండి..అని చుక్కమ్మకు చెప్తుంది.కమలమ్మలో రాముడి విషయంలో వచ్చిన మార్పును చుక్కమ్మ పసిగట్టగలుగుతుంది.కమలమ్మకు ఫిట్సువచ్చి పడిపోయిన తర్వాత వైద్యంకోసం పూజారిని తీసుకువస్తుంది.చుక్కమ్మ వెంట పడకగదిలోకి కమలమ్మ దగ్గరికి వెళ్తాడు.కొన్ని మందుపొట్లాలు తీసిచ్చి,ఒకరకం తైలంతో మర్ధనాచేయమని చుక్కమ్మకు చెప్పగీ అలాగే చేస్తుంది.చివరకు ప్రెసిడెంట్,మున్షబు,ఆచారిలు ముగ్గురు కలిసి కమలమ్మను వశం చేసుకునేటప్పుడు చుక్కమ్మ పక్కనే వున్నప్పటికి వారిక భయపడి ఏమీ మాట్లాడదు.

చుక్కమ్మ యజమానురాలిఇల్లే,తన ఇల్లుగా భావించిన పనిమనిషిగా,తనకు వచ్చిన పనులను చేస్తూ,యజమాని ఆజ్ఞలుపాటిస్తూ,ఆమెకోపగించినా,దగ్గరకుతీసుకున్నా,చిరాకుపడినా

ఏ విధమైన భావాన్ని చూపించక తన పనితాను చేసుకుపోయే పనిమనిషిగా,కమలమ్మ ఇంటిపని వంటపని వ్యవహారాలను ఒక్కటే భుజానవేసుకుని కష్టసుఖాలలో అండగానిలబడి నమ్మకమైన వ్యక్తిగా,పనిమనిషిగా,చుక్కమ్మ పాత్రవుంది.

రవళి నవలలో యాదమ్మ,కొండయ్య,దస్తయ్య.

**యాదమ్మ:-**

యాదమ్మ వంటమనిషిగా,పనిమనిషిగా రవళి ఇంట్లో పనిచేస్తుంది.రవళికి తోడుగా యాదమ్మను ఉంచుతాడు రవళితాత.ఉదయాన్నే లేవగానే యజమానికి టీఇవ్వటం,టిఫిన్ వండిపెట్టడం,కాలేజిలో మధ్యహ్ననికి లంచ్‌బాక్స్‌పెట్టడం,తలస్నానం చేసినరోజు సాంబ్రాణి పొగవేయటం,ఇంటిని శుభ్రంగాచూడటం,అతిథులు,స్నేహితుళ్ళువచ్చినప్పుడు వారికి కావల్సిన వాటిని వండిపెట్టడం అప్పుడప్పుడు యజమానితో కలుపుగోలుగా మాట్లాడటం..మొదలైన పనులన్నింటిని యాదమ్మ చేస్తుంది.యాదమ్మ బెడ్‌టీ తాగినతర్వాతే రవళి తనరోజువారీ ఇతర కార్యక్రమాలను మొదలుపెడుతుంది.ఒకసారి రవిని కలవాలని రవళి తెల్లవారుజామునేలేచి తలస్నానంచేస్తుంది.తడితలతోఉన్న రవళినిచూసి'అదేంటమ్మా వొంటిమీదనుంచే స్నానం చేస్తున్నరనుకున్నాను.తలస్నానం చేసారా?నిప్పులు తెస్తానుండండి పొగేసుకుందురుగాని... కంగారుగావెళ్ళిఓపళ్ళెంలోనిప్పులుపోసుకుని,డబ్బాలో సాంబ్రాణిపొడి వేసుకుని తీసుకునివచ్చి నిప్పులమీద పొడివేస్తూ,వస్తున్న పొగలో రవళి జట్టునుపాయలుపాయలుగాతీసి ఆరబెడుతూ, పొడిబట్టతో గట్టిగా తుడ్చుకోవాలిగదమ్మా ముందు,అసలు వెలుగురాకుండానే తలస్నానం ఎందుకు,వెలుగొచ్చాక ఎండలో ఆరబెట్టుకోవచ్చు,తడితలతో ఎక్కువసేపు ఉంటే దగ్గు పడిసెం రాదూ..అంటుందియాదమ్మ.ఆ తడితలఆరిన తర్వాత టీతెమ్మని రవళి ఆదేశించగా, వంట అయిపోయిందిగదా,భోజనంముందు చాయెందుకు అనినయాదమ్మను ముందునేను చెప్పినట్టు చెయ్,చాయ్‌తీసుకురా...అని చిరాకుపడిన రవళి గద్దింపునుచూసి మారుమాట్లాడకుండా టీ తెచ్చిఇస్తుంది.టీతాగినరవళి 'నాకీ పూట ఆకలిగాలేదు,టిఫిన్‌బాక్సు కూడా పట్టుకెళ్ళను నాకోసం ఎదురుచూడకుండా నువ్వు భోజనం చెయ్యమని యాదమ్మకు చెప్తుంది.

యాదమ్మ పనిమనిషిగా,వంటమనిషిగా,ఎవరూలేని అనాథగా,రవళి ఇంట్లో వంటపని ఇంటిపనిచేసే మనిషిగా,యజమానిఅంటే ప్రేమ,గౌరవం,ఆప్యాయతలేగాక తమ సొంతమనిషిగా భావించిన మహిళగా,యజమాని ఇష్టాయిష్టాలకు అనుగుణంగా నడుచుకుంటూ, ఎదురు చెప్పకుండా పనిచేసేస్త్రీగా,యజమానికి ఆరోగ్యం గురించి శ్రద్ధతీసుకునే కేర్ టేకర్‌గా, పనిమనిషిగా,యాదమ్మ పాత్రవుంది.

**దస్తయ్య: –**

దస్తయ్య హోటల్లో పనిచేసేరూమ్ క్లీనింగ్‌బాయ్.రవి,హరిలు దిగినహోటల్ రూమ్‌ను శుభ్రంచేసే పనివాడు దస్తయ్య.గదిని ఊడ్చటానికి ఏడున్నరకు వస్తేడోన్ట్‌డిస్టర్బ్ లైట్ వెలిగివుందని వెనక్కువెళ్లిపోతాడు దస్తయ్య.తొమ్మిదిగంటలకు ఆ గదికి రవళికి వస్తుంది.రవి,హరి,రవళిలు కూర్చుని మాట్లాడుకుంటుండగా రూమ్‌క్లీనింగ్ చెయ్యడానికి వచ్చిన దస్తయ్యను పేరుఅడిగి, పేరు భలేగా ఉందని మెచ్చుకుంటూ?'మేమెవ్వరం డిస్టర్బ్ అవుతామని మా గురించి నువ్వు వర్రీగాక త్వరగా క్లీన్‌చేసి బేరర్‌ను పంపించమని హరి ఆర్డర్ వేస్తాడు.అగదిని శుభ్రంచేసి వెళ్తాడు.

దస్తయ్య హోటల్‌లో రూమ్ క్లీనింగ్ బాయ్‌గా జీవిస్తూ,హోటల్‌కువచ్చినవారితో మర్యాదగా మాట్లాడుతూ,గౌరవం ఇస్తున్నట్లు కన్పించే పనివాడిపాత్రగా దస్తయ్య పాత్రవుంది.

**కొండయ్య: –**

కొండయ్య నౌకరుగా రాఘవేంద్రరావు ఇంటిలో పనిచేస్తుంటాడు.ఒంటరిగా ఉంటున్న రాఘవేంద్రరావుకు వంటవాడిగా,కొండయ్య ఉంటాడు.రాఘవేంద్రరావు మనమరాలు రవళి చిన్నతనంనుండే కొండయ్య నౌకరుగా ఉంటాడు.కొండయ్య పాత్రప్రవేశం రెండుసార్లు జరిగింది. మొదటగా రాఘవేంద్రరావును చూడటానికి సిటీనుండి రవళి చీకటిపడ్డాక కారులోరాగా, బాగున్నావా కొండయ్య అని పలకరించి,తాతగారెక్కడ?అనగా'ఓగంటక్రితమేభోంచేసి మేడమీదకెళ్ళారమ్మా,ఇంకా పడుకోలేదు,చదువుకుంటున్నట్టున్నారు.లైటువెలుగుతూనే వుందంటాడు'కొండయ్య.తర్వాత రవళి తనకారుడ్రైవర్‌కు భోజనంపెట్టి,తనకు భోజనాన్ని మేడమీదకు పంపించమని కొండయ్యకు ఆర్డర్‌వేస్తుంది.రెండవసారి నవలాంతంలో మేడపైన రవి మాట్లాడుతున్న రవళి దగ్గరకువచ్చి ప్రసాద్‌బాబుగారూ,పూర్ణిమగారు,ఆయన భార్య వచ్చారమ్మా డ్రాయింగ్‌రూమ్‌లో కూర్చోబెట్టినానని కొండయ్య చెప్తాడు.ఈ మాటలనుబట్టి కొండయ్య అతిథులను గౌరవించే వనివాడిగా కూడా కన్పిస్తున్నాడు.

కొండయ్య నమ్మకస్తుడైననౌకరుగా,విశ్వాసంగా ఉంటూ యజమానిదగ్గరేగాక, యజమాని సంతానం దగ్గరకూడా అంతే విశ్వాసాన్ని చూపించిన పనిమనిషిగా,ఆఇంటిఅన్ని వ్యవహారాలు తెలిసి,చక్కగా మసులుకునే వ్యక్తిగా,అతిథులకు చక్కని ఆతిథ్యాన్ని ఇచ్చే నౌకర్‌గా, కొండయ్యపాత్రవుంది.

ప్రేమమజిలీలు నవలలో బాబూలాల్,మస్తాన్,రాంబాబూ

**బాబూలాల్:–**

బాబూలాల్ టాంగాను నడుపుకునిబ్రతికేవ్యక్తి. ఒకమర్డర్‌చేసి,నేరంరుజువు కాకపోవడంతో శిక్షను తప్పించుకుని హాయిగా బ్రతుకుతుంటాడు.మొలలో కైజారు,మెడలో జంధ్యంలాసైకిల్ చైన్‌లావాడి నిత్యాభారణాలు.పైగా చెయ్యిఎత్తుమనిషి.గుర్రంవంటిమీద దెబ్బ లేకుండా మాటలతో నడిపిస్తాడు.సాగర్‌యూనివర్సిటిలోని రీడర్స్,ప్రొఫెసర్,వార్డెన్స్‌కూడవాడిని బాబూలాల్‌జి అని గౌరవంగా పలకరిస్తారు.చాలామంది విద్యార్థులు వాడంటే జంకుతారు. బాబూలాల్ టాంగా(గుర్రం)ఏయూనివర్సిటిలోని కాంపౌండులో మేతమేస్తూ తిరుగుతుంటుంది. ఆ యూనివర్సిటిలో ఆంధ్రవిద్యార్థులకోసం,ఆంధ్రమెస్‌ను విద్యార్థులే నడుపుతుంటారు.ఆమెస్ సెక్రటరిగా నారాయణరావు ఉండడంతో బాబూలాల్ టాంగామీదే వారానికి రెండుసార్లు సిటికి మెస్‌కు కావాల్సిన సామాగ్రినికొనితెచ్చేవారు.అలా నారాయణరావుకు నమ్మినబంటులా గురు భావంతో సొంతమనిషిలా ఉంటూ తన గదిపక్కనే బాబూలాల్ పడుకునేవాడు.బాబూలాల్ టాంగాలో నారాయణరావు,ఇందిరలు చాలాసార్లు సినిమాలకు వెళతారు.వారిద్దరూ రిజర్వుడు టికెట్‌కువెళ్ళగా,బాబూలాల్‌ను బెంచీటికెట్‌కు పంపిస్తారు.అలా ఒక్కసారి సినిమాచూసి బయటకు వచ్చేసరికి ఈదురుగాలితో కుండపోత వర్షంరావడంతో బయలుదేరడం మంచిదికాదని గాలికి చెట్లు దారికి అడ్డంగాపడొచ్చని రాత్రికి ఏదైనాహోటలో ఉండి వర్షం వెలిసాక ఉదయం వెళ్ళడం మంచిదని బాబూలాల్ చెప్పడంతో నారాయణరావు సరేనంటాడు.

బాబూలాల్ మర్డర్‌చేసి తప్పించుకున్న హంతకునిగా,టాంగానడుపుకుని బ్రతుకుతున్న వ్యక్తిగా,అందరిని భయపెట్టేఆహార్యంగలవ్యక్తిగా,సరుకులు రవాణాచేసేవ్యక్తిగా,నమ్మినబంటుగా, పనివాడిగా,బాబూలాల్‌పాత్ర ఉంది.

**మస్తాన్:–**

మస్తాన్ వంటమనిషిగాఉంటాడు.వెంకటపతిరాజు సొంతగెస్ట్‌హౌస్‌లో వంటవాడిగా పనిచేస్తుంటాడు.నారాయణరావుకు ఆతిథ్యంపేరుతో మందు విందుకార్యక్రమాలను వెంకటపతిరాజు ఏర్పాటుచేస్తాడు.అందులో మందుపార్టీగా విస్కీతాగడం ఆరంభించగానే వంట మనిషి మస్తాన్ డిన్నర్‌ప్లేట్లులో రకరకాల చికెన్,పిట్టమాంసం,చేపవేపుడు,నాటుకోడిమాంసం పట్టుకొచ్చిపెట్టగా వెంకటపతిరాజు తన వంటమనిషి వంటలను గొప్పగామెచ్చుకుంటాడు.

మస్తాన్ వంటమనిషిగా,యజమానిఆదేశానుసారంగా అతనికి ఇష్టమైన ఆహార పదార్థాలను రుచికరంగా వంటిపెట్టే వంటమనిషిగా,పనివానిగా,మస్తాన్ పాత్రవుంది.

**రాంబాబు: –**

రాంబాబు పనివాడిగా వెంకటపతిరాజు దగ్గర పనిచేస్తుంటాడు. అతన్ని బాబాయ్ అని రాంబాబు పిలుస్తాడు. గెస్ట్‌హౌస్‌లో నారాయణరావుకు మందుపార్టీ ఇస్తుండగా ఇంటిబయట కారువచ్చి ఆగినశబ్ధాన్నివిని వెంకటపతిరాజు'కారుఅనుకుంటున్నార్రా చూడు సరుకు దిగుమతి చేసిలోపలికి చేర్చరా రాంబాబూ అని ఆదేశిస్తాడు. ఒక్కపరుగున వీధివైపుకు వెళ్లిచూసి మరలా దగ్గరకువచ్చి ఆ కారే బాబాయ్,కావాలంటే చూడు అని చెప్తాడు. మరల ఆ కారు దగ్గరికివెళ్ళి కారులోవున్న ముగ్గురు వేశ్యస్త్రీలను గదిలోపలకి రాంబాబు తీసుకువెళ్ళతాడు.

రాంబాబు పనివాడిగా,తాగుబోతుగా,వ్యసనపరునిగా,యజమానిని బాబాయ్అని పిలిచే వ్యక్తిగా,యజమానితో మంచిఅనుబంధం వున్నవాడిగా,పనివాడిగా,రాంబాబు పాత్రవుంది.

శివగంగ నవలలో చుక్కమ్మ,దుక్కోడు,బండోడు,సింహాద్రి,కొండయ్య,గన్నిగాడు,పోలిగాడు.

**చుక్కమ్మ: –**

చుక్కమ్మ వయస్సు 20సంవత్సరాలు. ఊరుమ్మడిబ్రతుకైన చాకలివృత్తిచేసుకుని బ్రతికే రజకస్త్రీ. అరవై సంవత్సరాలుదాటిన తండ్రితోకలిసివుంటుంది. తాను ఎవరినోఒకరిని పెళ్ళిచేసుకుని తాను వెళ్ళిపోతే తండ్రికి గంజినీళ్ళు పోసేవారు ఉండరని పెళ్ళిచేసుకోకుండా వుండిపోతుంది. ఆ తండ్రి తన కూతురికి పెళ్ళిచేయకుండా ఇంకోపెళ్లిచేసుకుని ఇంటికి తీసుకు రావడంతో ఆడుసుఖం ఆడుచూసుకున్నాక తనసుఖం తాను చూసుకోవడం తప్పుకాదని భావిస్తుంది. చుక్కమ్మ ఆ ఊరిపెద్ద శ్రీరాములు ఇంటిలోనివారందరి బట్టలను ఉతుకుతుంది. శ్రీరాములు కూతురు గంగతో మంచిస్నేహంకుదురుతుంది. శివుడు ఇష్టంగా కుట్టించిన జాకెట్టును చుక్కమ్మ వేసుకుందని కోప్పడుతున్న గంగతో చాకలికట్టుకున్న బట్టలుకట్టుకుంటే కడుపు చలవంటారు పిల్లాపాపలతో పదికాలాలపాటు చల్లగా ఉంటారండి...మా తల్లికదూ...అని బ్రతిమిలాడడంతో ఊరుకుంటుంది. తీర్థంలో గంగను హేళనుచేస్తున్న కుర్రాళ్ళదగ్గరకు చుక్కమ్మ వేలాడుతున్న కచ్చాపు బిగించి తనస్నేహితురాలల్లను వెంటతీసుకునివెళ్ళి ఓ కుర్రాడిని మోచేత్తో డొక్కలో ఓ పోటుపొడిచి మరొకడికాళ్ళమీద తనకాళ్ళతో తొక్కుతూ ఒంటరిగా అమాయకమైన ఆడపిల్ల కనిపిస్తే ఏడిపిస్తే పెద్దమగాళ్ళమనుకోవద్దు. చాకిరేవుపెట్టి పిండేస్తేను ఇకనుంచి బుద్ధిగా బ్రతకమని హెచ్చరిస్తుంది.

గంగమేనమామ భూషణందగ్గర రక్షకులుగా ఉన్న ఇద్దరిలో దుక్కోడును ప్రేమించానని గంగద్వారా రాయబారం నడిపి వివాహోమాడుతుంది చుక్కమ్మ. మేనమామ ఇంటిలో గంగకు పెళ్లివుతుందని చుక్కమ్మ వెళుతుంది. ఇద్దరం ఒక ఊరివాళ్ళం చిన్నప్పటినుండి మీ ఇంటిచాకలిని

మీరులేచి ఇల్లంతా తిరుగుతూ అందరితో కలివిడిగా కలుపుగోలుగా మాట్లాడమని చుక్కమ్మ చెప్పగా గంగ అలాగే ప్రవర్తిస్తుండంతో అందరూ ఆనందంగా ఉంటారు. ఉక్కపోతవల్ల ఎన్ని సార్లు స్నానంచేసినా చేయాలనిపిస్తుందంటూ గంగను స్నానాలగదిలోకి తీసుకువెళ్ళి తనబట్టలు గంగకు కట్టిబెట్టి జుట్టుకొప్పుగాపెట్టి బట్టలమూట నెత్తినపెట్టుకుని ముఖంఎవరికి కనిపించకుండా చెంగుతోకప్పించి అక్కడినుండి ఏటుగట్టుకు పంపిన కాసేపటికి చుక్కమ్మ వచ్చి కలుస్తుంది. ఇద్దరూ కలిసి పడవలో లంకకుచేరగా ఎవరోవస్తుండంతో రెల్లుదుబ్బుచాటుకు తప్పుకోగా ఆ వచ్చిన వ్యక్తి శివుడనిగ్రహించిన చుక్కమ్మ శివయ్య బాబు అనిపిలిచి దగ్గరకు చేరి గంగను కలపడంతో ఒకరినొకరు హత్తుకుని మాట్లాడుకుంటుంటే తరువాత మాట్లాడుకుందురు ముందు పడవెక్కండి దూరంగా ఎక్కడికో మీఇష్టమొచ్చినంతసేపు ఊసులాడుకోవచ్చు.ఇక్కడ ఇంక క్షణంసేపు ఉన్నామళ్ళీ మీరెటుపోవడమో అవుతుంది.ఈపాటికి ఇంటికాడ మీకోసం వెతుక్కుంటూ ఉంటారు.ముందు పడవెక్కండి అంటూ తొందరచేసి ఇద్దర్నిఎక్కిస్తూ,మీరు సల్లగా ఉండాలని కోరుకుంటున్న చుక్కమ్మకు చేతులెత్తి గంగ,శివుడులు నమస్కరిస్తారు.

చుక్కమ్మ చాకలివృత్తిని చేసుకుని బ్రతికే రజకస్త్రీగా,తండ్రికోసం వివాహంచేసుకోకుండా ఉన్న కూతురిగా,వృద్ధుడైన తండ్రి మరోపెళ్ళిచేసుకోవడంతో తాను పెళ్ళిచేసుకోవాలనుకుని తనకు నచ్చినవరుడుని దుక్కోడిని ప్రేమించి రాయబారంనడిపించి పెళ్ళిచేసుకున్న మహిళగా, గంగను హేళనచేస్తున్న యువకులకుబుద్ధిచెప్పిన ధైర్యవంతురాలైన మహిళగా,ప్రేమికులను ఒకటిచేసి దూరంగావెళ్లి బ్రతకమనిఆశీర్వదించిన పాత్రగా,పనివారిపాత్రగా,చుక్కమ్మపాత్రవుంది.

**దుక్కోడు: –**

దుక్కోడు పెద్దలకు రక్షణగా,సెక్యూరిటీగా ఉండేవ్యక్తి.దుక్కోడుభార్య చుక్కమ్మ.భూషణం పక్కన బల్లెంపట్టుకుని కండలు తిరిగిన శరీరంతో తుమ్మదుంగలా వస్తాదులా దుక్కోడు వుంటాడు.దుక్కోడిని చూసి చుక్కమ్మ మనసుపారేసుకుని గంగద్వారా ప్రేమరాయబారం నడిపించి పెళ్ళిచేసుకుంటుంది.దెయ్యాలున్నాయని అంటే దుక్కోడుమనం ఆటికి దొరుకుతావేంటీ అంటూ గంగ ఉన్న బండిని పరిగెత్తిస్తాడు.దుక్కోడుకి సహచరుడిగా బండోడు ఉంటాడు. పెళ్ళైన కొత్తలో దుక్కోడికి భార్య చుక్కమ్మ స్నానంచేయిస్తుండగా,బండోడు వచ్చి ఓరినీ తస్సాదియ్యా నీబాగోగులు తర్వాతగాని భూషణం మనిద్దరినీ ఊళ్ళోకి కొత్తమనిషి ఎవరొచ్చినా లాక్కురమ్మన్నాడడని దుక్కోడుని తీసుకెళ్తాడు.శివుడుని బంధించిన లంకమధ్యలో కాపలాగా దుక్కోడు కూడా ఉంటాడు.

దుక్కోడు వస్తాదులా,రక్షకుడిగా,బల్లెంపట్టుకునిఉన్న యోధునిగా,ప్రేమించిపెళ్లిచేసుకున్న యువకునిగా,చీకటిలోదెయ్యాలంటే భయపడే పిరికివాడిగా,పనివాడిగా,దుక్కోడు పాత్రవుంది.

**బండోడు: –**

బండోడు పెద్దలు రాజకీయ నాయకులకురక్షణగా ఉండేవ్యక్తి.భూషణానికి రక్షణగా, తుపాకీచేతపట్టుకునివెంట బండోడు ఉంటాడు.అప్పుడప్పుడు భూషణానికి కాళ్ళుపట్టడం,ఇంటిలో తాళ్ళుపేనడం చేస్తాడు.బండోడు సహచరిగా దుక్కోడు ఉంటాడు.వయస్సులో దుక్కోడు కంటే పెద్దోడు బండోడు.భూషణం ఊళ్ళోకి కొత్తమనిషి ఎవరొచ్చినా తన దగ్గరకు తీసుకురమ్మాన్నాడనే ఆదేశాన్ని విని దుక్కోడు కోసం ఇంటికివెళ్లగా,దుక్కోడికి చుక్కమ్మ స్నానంచేయిస్తుండడం చూసి,ఓరినీ తస్సదియ్యా... నీబాగోగులు తరువాతకాని మనిద్దరికి ఓ పెద్దపని అంటగట్టాడురా బాబుగారు కొత్తమనిషి ఎవరొచ్చినా లాక్కురమ్మన్నాడుగా,సరేనని ఇద్దరూబయలుదేరివెళుతూ నీపెళ్లం సిసింద్రియేరా అని దుక్కోడు పొగుడుతాడు.కొత్తమనిషికోసం ఊరంతా వెతుకుతూ హిజ్రామనిషిని మగపెళ్లివారి బంధువైన రాజును పట్టుకునితీసుకెళ్ళి యజమానిచేత చీవాట్లు తింటారు.గంగను కలుసుకున్న శివుడ్ని యజమాని ఆదేశానుసారం పట్టుకుని లంకమధ్యలో బంధిస్తాడు,అతనికి కాపలాగా దుక్కోడు,బండోడు వుంటారు.

బండోడు రక్షకునిగా,సెక్యూరిటిగా,తుపాకీధరించినవాడిగా,తెలివితక్కువవాడిగా, అమాయకుడిగా,యజమాని ఆదేశాను పాటించేపనివాడిగా,బండోడు పాత్రవుంది.

**సింహాద్రి: –**

సింహాద్రి భార్య రత్తి.సింహాద్రి భర్తగా రత్తితో కాపురం చేయడం లేదని ఆ ఊరిపెద్దలు శ్రీరాములు,దొరయ్యలు దగ్గర తగువు పెడుతుంది.నీ సమాధానమేంటని శ్రీరాములు అడగ్గా విడాకులిచ్చేమనండీ నాకూదానికీ కుదరంటాడు.పక్కన ఉన్న దొరయ్య తస్సాదియ్యా..నువ్వు తీర్పు చెప్పేస్తున్నావ్ ఊరికి పెద్ద మా అన్నయ్యా?నువ్వా?చెయ్యాకాలో విరిచేసి గుర్రంచేత తొక్కించేస్తాను నాకొడకా అంటూ తన చేతిలోని కర్రను సింహాద్రి మీదకు విసిరేస్తాడు. తప్పయిపోయింది బాబూ..అందంటే పడకచటుక్కున నోరు జారిందికానీ తమరి మాటకెదురు చెబుదామని కాదని అంటూ విసిరిన కర్రతెచ్చి దొరయ్యకు ఇస్తాడు సింహాద్రి.చివరకు శ్రీరాములు తాళికట్టినీకు నచ్చిననన్నాళ్ళూ కాపురం చేయడం నచ్చనప్పుడు దాని మోహం చూడకపోవడం తప్పుకదర్రా,అదేమన్నా పశువనుకున్నావా...పనికొచ్చినన్నాళ్లు వాడుకుని పనికిరానినాడు తోలేయ్యడానికి రేపటినుండి రత్తిని బుద్దిగా ఏలుకో మళ్ళీనీముండదగ్గరకు వెళ్ళినట్టుతెలిసిందో అని సింహాద్రినిహెచ్చరిస్తాడు.చివరకు తనభార్య రత్తీని ఏలుకుంటానని పెద్దలకుమాట ఇస్తాడు.

సింహాద్రిభార్యను విడిచిపెట్టినభర్తగా,పెళ్లిబంధానికి విలువనివ్వని వ్యక్తిగా,స్త్రీలోలుడిగా, ఊరిపెద్దలకు కట్టుబాట్లుకు భయపడి వారిమాటలను జవదాటనివ్యక్తిగా,పనివాడిగా, సింహాద్రి పాత్రచిత్రణజరిగింది.

**కొండయ్య: –**

కొండయ్యను అందరూ కొండడు అని పిలుస్తారు.కొండడు పాలేరుగా శ్రీరాముల ఇంటిలోపనిచేస్తుంటాడు.ఆఇంటిలోని వారందరూ కొండా అనిపిలుస్తారు.యజమాని ఇంటిఆడవాళ్ళు బయటకు వెళ్లాలంటే ఎడ్లబండి చుట్టూ తెరనుకట్టి బండిముందు కొండడు పరుగెత్తుతాడు.కొండ ఆ ఎడ్లబండిమీద గంగను మేనమామగారి ఇంటిలో దింపిరావడం, ఆడవారిని తీర్థాలకుతీసుకెళ్ళడం,చిన్నాకు జ్వరంఎక్కువైందని డాక్టరుదగ్గరకు పట్నం తీసుకెళతాడు.డాక్టర్ ఆసుపత్రిలో రెండురోజులు ఉండమనడంతో కొండ ఒక చెట్టుకింద బండినివిప్పి,నాగమ్మ చిన్నాలకు కావల్సిన ఆహారం,పళ్ళు,రొట్టెలకోసం బజారుకెళ్లగా శివుడు కనిపిస్తాడు.'ఏమిటి శివయ్యబాబూ...నువ్విక్కడున్నావా?నువ్వుఅగపడ్డంలేదని మీ అమ్మ ఊరంతా గాలించేసి,కనపడిన మడిసినల్లా నీ గురించే అడుతావుంది బాగా సిక్కిపోయిందయ్య ఎక్కడెక్కడో నీకోసం తిరుగుతూ బెంగెట్టుకుంది.పిచ్చెక్కిందనికొందరంటునాన్నారు.పాపంచెప్పాచెయ్యకుండా ఊరివదిలేసి వచ్చేసేమిటయ్యా?ఏదైనా పనిచూసుకునేందుకు వెళ్ళేప్పుడు చెప్పివెళ్ళోచ్చుగా, ఎవత్తినో లేవదీసుకుపోయినట్టు ఎవరికి సెప్పకుండా చెయ్యకుండా వచ్చేసావు అంటూ గంగను తానే మేనమామ ఇంటిలో తీసికెళ్లి దిగబెట్టానని పెళ్ళీడు వచ్చిందని అక్కడే సంబంధాలు చూస్తున్నాడని చెప్తాడు.

కొండా దగ్గరుండి శివుడిని హాస్పిటల్ ఉన్న నాగమ్మ దగ్గరకు తీసుకెళ్తాడు.అప్పుడు నాగమ్మ శివుడి కథంతా తెల్సుకుని జాగ్రత్త అనిచెప్పిపంపేస్తుంది.కొండాని పిలిచి మన ఊళ్ళోఎవరితోటి శివా కనిపించాడాని ముఖ్యంగా మా దొరయ్యతో అసలు చెప్పవద్దని అనగా కొండడు సరేనంటాడు.ఒకసారి కొండడు రోడ్డునవెళ్తుంటే శాంతమ్మ ఎదురై'ఇదిగో కొండా....మాశివా నీకు కనపడ్డాడు కదూ నిజంచెప్పుమని పట్టుకోగా ఉన్నాదులే...నే చెప్పకూడదు చెప్తేగొడవలొస్తాయని అంటున్న కొండడి మాటలు విన్న శివుడు స్నేహితులు లంక పొగాకు కాడును చూపిస్తూ కొండాను దగ్గరకు పిలిచి చెవిలో శివుడు ఉన్న ప్రాంతాన్ని తెలుసుకుంటారు.

కొండడు పాలేరుగా,నమ్మకస్తునిగా,అమాయకునిగా,కల్మషంలేనివ్యక్తిగా, మంచి లంకపొగాకు కాడకు లొంగిపోయేవ్యక్తిగా,ఎవరు ఏది ఎవరికి చెప్పొద్దంటే చెప్పనని చెప్పిన నమ్మకస్తుడిగా,ఎడ్లబండిని నడిపే పాలేరుగా,పనివాడిగా,కొండడు పాత్రవుంది.

**గన్నిగాడు: –**

గన్నిగాడు పాలేరుగా దొరయ్య దగ్గర పనిచేస్తాడు.దొరయ్య గుర్రంమీద ఇంటికిరాగానే గన్నిగాడు పరిగెత్తుకుంటూ వెళ్లి గుర్రంకళ్లెం పట్టుకుంటాడు.దొరయ్య గుర్రందిగి ఇంటిలోపలికి

వెళుతూ 'ఒరేయ్ గన్ని... గుర్రాన్ని బాగా మాలీష్‌చేసి,దాణాపెట్టిసిద్ధంచేయ్యి మధ్యాహ్యాన్నానికల్లా గుర్రం రడీఅయ్యి ఉండాలి.బద్ధకించావంటే చెయ్యో కాలో తీసేస్తాను నాకొడకా...అనగా చిత్తంబాబు అంటూ మారుమాట్లడకుండా గుర్రాన్ని సాలలోకి తీసుకెళతాడు.

గన్నిగాడు పాత్ర పనివాడిగా,గుర్రానికి మాలీష్‌చేసేవాడిగా,పాలేరుగా మాత్రమేవుంది.

**పోలిగాడు: –**

పోలిగాడు కూలిపనులు చేసుకుంటూ రోడ్లవెంట,పొలాలవెంట,జామతోటల్లో తిరుగుతుంటాడు.దొరయ్య జామతోటలో కిందపడిన చిలక్కొట్టినకాయలు ఏరుకుంటాననే వంకతో మంచికాయలుకోసి కండువాలో మూటకట్టుకుని పోతున్న పోలిగాడిని చూసి దొరయ్య గుర్రంమీద వెంబడించి పట్టుకుని కండువాలో కాయల్నిలాగడంతో కిందపడిన జామకాయల్లో ఎక్కడ చిలకకొట్టిన ఆనవాలులేని కాయలను చూసి,చెవల్లంజాకొడకా,కళ్ళతోకోసావా? చేత్తోకోసావా?అని గర్జిస్తూ అడుగుతాడు.కళ్ళతోకోస్తేకళ్ళుపీకేస్తాను.చేత్తో కోస్తేచెయ్యి విరిచేస్తాడని పోలిగాడు భయపడుతూ చేత్తోనే కోసాను బాబూ...ఈసారికి తప్పుకాయండిబాబూ,చచ్చి నీ కడుపున పుడతానంటూ కాళ్ళమీదపడతాడు.అప్పుడు దొరయ్య నీలాంటి దొంగలంజకొడుకు నా కడుపున ఎందుకురా పుట్టడం నన్ను దొంగోడి బాబుననిపిద్దామనా,అని చెయ్యిపట్టుకుని మెలిపెట్టి ఒక్కలాగు లాగడంతో పెళపెళమనే శబ్దంరావడంతో పోలిగాడు కెవ్వున అరుస్తాడు. వేలాడిపోయిన చేతితో ఏడుస్తూ పొలాలమీదుగా వెళుతున్న పోలిగాడిని చూసిన కూలీలు జాలిపడతారు.గట్టుమీద నిలబడి చుట్టకాలుస్తున్న శ్రీరాములు కాళ్ళమీదపడి ఏడుస్తూ రెండోచేత్తో వేలాడుతున్న చేతినిఎత్తి తమ్ముడుగారండి అంటాడు.శ్రీరాములు తన జేబులోని డబ్బునుతీసిఇస్తూ పట్నంపోయి కట్టుకట్టించుకోమనగా దండాలుబాబు అంటూ పోలిగాడు వెళ్ళిపోతాడు.

పోలిగాడు కూలివాడిగా,భూస్వాముల జామతోటలో దొంగతనంచేసేవ్యక్తిగా,అబద్దాలు ఆడేవ్యక్తిగా,డబ్బులకోసం పెద్దవారిపాదాలకు దొంగనమస్కారాలు చేసేవ్యక్తిగా,సోమరిపోతుగా, దొంగగా,పనివాడిగా,పోలిగాడి పాత్రఉంది.

సమాగమం నవలలో చంద్రయ్య,రాములమ్మ

**చంద్రయ్య: –**

చంద్రయ్య నౌకరుగా వేణుగోపాలరాయడు ఇంటిలో పనిచేస్తుంటాడు.చంద్రయ్య చాలా కాలంనుండి ఆ ఇంటినౌకరు వుంటాడు.వేణుగోపాల్‌రాయడు కొడుకు సీతారామయ్య వయస్సు కంటే నాలుగైదేళ్ళుఎక్కువే.చంద్రయ్య పనిచేయడానికి వీలుగా బిగించి కట్టుకున్నపంచే,దానిపై గుడ్డబనీను,తలకి చుట్టుకున్నగళ్ళతువాలుతో ఉంటాడు.చంద్రయ్య ఆ ఇంటియజమానిని

పెదబాబుగారుఅని,యజమానికొడుకును చినబాబుగారని,యజమాని మనమడిని చిన్నబ్బాయి గారని పిలుస్తాడు.ఆ యజమాని మనమడు తాతా అని చంద్రయ్యను పిలుస్తాడు.ఇంటికొచ్చిన అతిథులను లోపలికి తీసుకెళ్లి కూర్చోబెట్టి గాజుగ్లాసులో కొంచెం మంచినీళ్ళు,కొద్దిగా అల్లం కొత్తిమీరవేసిన మజ్జిగను తెచ్చిఇస్తుంటాడు.ఆఇంట్లో పనిచేసే రాములమ్మతో గొడవ పడుతుంటాడు.చంద్రయ్య యజమాని పొలం పనులు చేస్తుంటాడు.

చంద్రయ్య నౌకరుగా,ఇంటిపాలేరుగా,వ్యవసాయ కూలీగా,పనివాడిగా,చంద్రయ్య పాత్రవుంది.

**రాములమ్మ:-**

రాములమ్మ ఇంటిలో పనిమనిషిగా వేణుగోపాలరాయుడి ఇంటిలో పనిచేస్తుంది.ఆ ఇంటి యజమాని భార్య,కోడలు,ఇంటికొచ్చిన అతిథులకు రాములమ్మచేత టీలు,కాఫీలు, అందిస్తూ,టిఫిన్లు,భోజనాలు వడ్డిస్తుంది.రాములమ్మ ఆ ఇంటిలో వంటమనిషిగా కూడా పనిచేస్తుంది.రాములమ్మ ఆ ఇంటి యజమాని భార్యను పెద్దమ్మగారు అని,యజమాని కోడల్ని చిన్నమ్మగారని పిలుస్తుంది.రాములమ్మ పనిచేస్తున్న ఇంటిలో పనిచేసే పాలేరు చంద్రయ్యతో చిన్నచిన్నగొడవలుపడ్తుంది.రాములమ్మ ఆ ఇంటిలోని బాత్రుమ్‌ను శుభ్రంచేస్తుండగా అక్కడే ఉన్న బంగారూ గొలుసుచూసి యజమానురాలికి అందిస్తుంది.

రాములమ్మ ఇంటిపనిమనిషిగా,వంటమనిషిగా,నమ్మకస్తురాలైనపనిమనిషిగా, నిజాయితీగలపనిమనిషిగా,పనిమనిషిగా,రాములమ్మ పాత్రవుంది.

**4.8.కళలకు అంకితమయిన పాత్రలు:-**

సమాజంలోవలె నవలల్లో కూడా కళలకు సంబంధించిన వ్యక్తులు కన్పిస్తారు.ఆ పాత్రలు కొన్ని కళలకు అంకితమౌతాయి.కవులు,రచయితలు,పూజారులు,బ్రాహ్మణపండితులు, శిల్పకారులు,జానపదకళాకారులు,సంగీత విద్వాంసులు,డాన్స్‌మాష్టారు,పాటలరచయితలు, గాయకులు మొదలైన వారినందర్ని కళాకారులుగా,కళలకు చెందిన పాత్రలుగా చెప్తాం.అలాంటి కళలకు సంబంధం కల్గివున్నాయి.

సి.యస్.రావుగారి నవలల్లో కళలకు అంకితమయిన పాత్రలు 12 కన్పిస్తున్నాయి.అవి హంసమంజీరాలు నవలలో పూర్ణయ్య,విష్ణుశర్మ,రాఘవాచారి.

ప్రేమమజిలీలు నవలలో కృష్ణశాస్త్రి,శ్రీశ్రీ.

శివగంగ నవలలో సాతానయ్య,రామాచారి.

సమాగమం నవలలో బిస్మిల్లాఖాన్,శ్రీరమణ,సుందరరామ్మూర్తి,యశోనాథ్,అర్జున్.

హంసమంజీరాలు నవలలో విష్ణుశర్మ,రాఘవాచారి,పూర్ణయ్య.

**విష్ణుశర్మ: –**

విష్ణుశర్మ ఒక శిల్పకారుడు.దేవతామూర్తులను విగ్రహాలుగా చెక్కుతుంటాడు.విష్ణుశర్మ వేణుగోపాలస్వామి విగ్రహాన్నిచెక్కుతూ దానిపై పట్టుపీతాంబరాలు కప్పిఉంచి ఎవరికంట పడకుండా శిల్పసాంప్రదాయాన్ని పాటిస్తుంటాడు.విష్ణుశర్మ పూర్వీకులు కూడా శిల్పకళాకారులే. ఆ విగ్రహాన్ని చూడటానికి విచ్చన కృష్ణమరాయడు.పూర్ణయ్యలు వస్తారు.ఆవిగ్రహరూపాన్ని చూసి ఇద్దరూ క్షణంపాటు ముగ్దులవుతారు.కృష్ణరాయడు విష్ణుశర్మ కళానైపుణ్యానికి మెచ్చుకోగా పూర్ణయ్య మాత్రం దేవదాసీవాడలోని రాధ ముఖం గుర్తుకు వస్తుందంటాడు.దానికి విష్ణుశర్మ ఆ రాధను నేనెప్పుడు చూడలేదు.ఆరాధ రూపురేఖలే ఈ మూర్తిలో ప్రతిబింబిస్తే నిజంగా ఆమె రాధ అయిఉండాలి.రాధాకృష్ణుల తనువులువేరుకానీ వారిని వేరుచేయగలిగినదెవరూ?వేరుగా ఊహించడమెలా?అంటాడు.రాధానృత్యాన్ని చూసి బాగుందని విష్ణుశర్మ మెచ్చుకుంటాడు.

విష్ణుశర్మ శిల్పకారునిగా,శిల్పసాంప్రదాయాలనుపాటించేవ్యక్తిగా,రాధాకృష్ణుల ఏకత్వాన్ని తెల్పిన భక్తునిగా,నృత్యాన్ని చూసిమెచ్చుకున్న ప్రేక్షకుడిగా,శిల్పకళాకారునిగా,శిల్పకళకు జీవితాన్ని అంకితం చేసిన కళాకారునిగా విష్ణుశర్మ పాత్రవుంది.

**రాఘవాచారి: –**

రాఘవాచారి భద్రాచలం రామాలయంలో పెద్దపూజారి,పేరుమోసిన వాస్తుశాస్త్రవేత్త. ఆయన చేతులమీదుగా దాదాపు పదివైష్ణవాలయాలు కట్టించిన పెద్దవాస్తుకారుడు.మాధవగిరి వేణుగోపాలస్వామి ఆలయం పూజారి పూర్ణయ్య బావమరిది.ఆఊరుకి తుఫానుకు ముందు రోజు రాఘవాచారి వస్తాడు.ఆలయంలో వరిగిఉన్న ధ్వజస్తంభాన్ని చూసి'బహుశా తుఫానుకు ముందే ఈస్తంభం వరిగి ఉంటుంది.అందుకే ఇంత తుఫాను వచ్చింది.ధ్వజస్తంభం వరగడం గ్రామానికి అరిష్టంఅని రాఘవాచారి చెప్తాడు.ఆ ధ్వజస్తంభం పున:ప్రతిష్టకు ఆలయధర్మకర్తగా కృష్ణమరాయడు ఒప్పుకోవడంతో అనుకున్నట్లుగానే నెలరోజులు వ్యవధిలో ధ్వజస్తంభప్రతిష్ట ముహూర్తంపెట్టి,వరిగిన స్తంభం నిలబెట్టడం కంటే కొత్తస్తంభం తెప్పించడమే శ్రేయస్కరమని మనుషుల్ని అడవికి పంపి భారీగా,లావుగా ఉన్న దానిని తెప్పించి,దానిచుట్టూ కంచిరేకును రాఘవాచారి కప్పిస్తాడు.ఆ చుట్టుపక్కల గ్రామాలనుండి,పుణ్యక్షేత్రాలనుండి బ్రాహ్మణ పండిత శ్రేష్ఠులనుపిలిపించి ముహుర్తం ప్రకారం దగ్గరరుండి రాఘవాచారి పున:పత్రిష్ట జరిపిస్తాడు.

రాఘవాచారి పురోహితునిగా,వాస్తు శాస్త్రవేత్తగా,దేవాలయాలను కట్టేవాస్తుకారునిగా, ముహుర్తాలుపెట్టే పండితునిగా,ధ్వజస్థంభాల పున:ప్రతిష్టలు చేసే శ్రేష్టునిగా,పూజారిగా,గొప్ప

వాస్తుకళాకారునిగా,దైవసేవను చేసే వ్యక్తిగా,భక్తునిగా,వాస్తుకళకు జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిగా,వాస్తుకళాకారునిగా,రాఘవాచారి పాత్ర ఉంది.

**పూర్ణయ్య: –**

పూర్ణయ్య ఒక బ్రాహ్మణుడు.మాధవగిరి వేణుగోపాలస్వామి ఆలయంలోపూజారిగా వుంటాడు.ఆగుడిలో రెండువేళలాస్వామికి పూజచేసి గుడికి వచ్చే భక్తులకు ప్రసాదాలు పెట్టుంటాడు.రెండుపూటలా ఆలయానికి వచ్చే భక్తులలో ఆలయధర్మకర్త కృష్ణమరాయడు, దేవదాసీ రాధ,ఆమెవెంటవుండే భీముడు వుంటాడు.ఆఆలయంలో ప్రతియేడు జరిగే కృష్ణాష్టమి వుత్సవాలకు,విగ్రహపున:ప్రతిష్టలకు భక్తులకు ఏలోటు జరగరాదని పూర్ణయ్య దగ్గరుండి ఏర్పాట్లు చూస్తుంటాడు.విష్ణుశర్మ చెక్కుతున్న విగ్రహాన్ని చూసి దేవదాసీ రాధ పోలికలు కన్పిస్తున్నాయని పూర్ణయ్య అంటాడు.వేణుగోపాలస్వామి ఆలయధర్మకర్త కృష్ణమరాయడి కుటుంబంతో పూర్ణయ్య సన్నిహితంగా,శ్రేయోభిలాషిగా వుంటాడు.కృష్ణమరాయడు,రాధతో అన్యోన్యంగా వుంటున్నాడని అతని తల్లి పార్వతమ్మ,తనకొడుకును మందలించమని పూర్ణయ్య దగ్గరకు వెళ్ళిఅడుగుతుంది. పూర్ణయ్య ఆవిషయం గురించి కృష్ణమరాయడితో మాట్లాడలేను.నాకంటే చిన్నవాడైనా అతనిమీద గౌరవంతో ఏమీ అడగలేను.మీవదినగారిని,మేనకోడలు లక్ష్మీని రమ్మని కబురుపెట్టమంటాడు. కృష్ణమరాయడికి,లక్ష్మీతో పెళ్ళిజరగడానికి రాధను అడగమని సలహానిస్తూ,ప్రేమను ప్రేమతో జయించాలంటూ ఆగుడిలోని వేణుగోపాలున్ని చూసి నటసూత్రధారి అంటాడు.పూర్ణయ్య చివరకు వారిద్దరికి ముహుర్తంపెట్టి దగ్గరుండి పెళ్ళిచేయిస్తాడు.తనకూతురి కాపురం చెడిపోతానికి కారణం రాధ అని కామాక్షమ్మ నానావిధాలుగా తిడుతుంటే పొగడ్తలకు,తిట్లకు చలించే స్త్రీకాదు రాధ అని అంటాడుపూర్ణయ్య.కొంతకాలానికి కృష్ణమరాయడి ఆస్తిలో సగభాగాన్ని బాకీ కింద వీరేంద్రరావు రాయించుకోవడంతో కృష్ణమరాయడికి రాబడితగ్గి పేదరికాన్ని అనుభవిస్తుండగా పూర్ణయ్య తన దగ్గర కృష్ణమరాయడి కూతురు శాంతికి భారత,భాగవతరామాయణాలు నేర్పిస్తూ, చదువు చెప్తుంటాడు.కృష్ణమరాయడు భార్య లక్ష్మీకి జబ్బుచేసినపుడు పూర్ణయ్య తనకు తెలిసిన ఆయుర్వేద వైద్యం చేస్తాడు.వ్యాధివిషయంలో వుపేక్షించడం మంచిదికాదని చెప్పి పట్నంకు తీసుకెళ్తారు.ఆమెది క్షయరోగం అని తెలిసి ఇంటికి తీసుకొచ్చాక'అమ్మకివేళకి మందులు ఇస్తూ జాగ్రత్తగా చూసుకోవాలని శాంతితో చెప్తాడు.

పూర్ణయ్య తన శిష్యురాలు శాంతికి,రాజాచంద్రశేఖరం మనమడి కిషోర్‌తో వివాహ సంబంధం కుదుర్చుతాడు.ఆపెళ్ళి ముహుర్తానికి కృష్ణమరాయడు ఇస్తానన్న కట్నాన్ని ఇవ్వగలగా అని సందేహిస్తాడు.అతడు కూతురి పెళ్ళికి తెచ్చిన ధనాన్ని ధ్వజస్తంభం ప్రతిష్టకోసం వాడాడని

పూర్ణయ్య తనకు మాలిన ధర్మం వుండకూడదు కృష్ణమరాయా?అంటూనే గ్రామానికీ,ఆలయానికీ ధర్మకర్తగానే ఆలోచిస్తున్నావుగాని ఆడపిల్ల తండ్రిగా ఆలోచించడంలేదని అంటాడు.శాంతిపెళ్ళి పదిరోజులన్నప్పటికీ ఏ కార్యక్రమాలు పూర్తికాలేదని రాధకు చెప్పడంతో ఆమె తనకువున్న పొలాన్ని ఆస్తిని అమ్మగా వచ్చిన డబ్బుల్ని పూర్ణయ్యకు ఇచ్చి శాంతిపెళ్ళికి ఏర్పాట్లుచేయించ చెప్తుంది.ఆపెళ్ళి ఏర్పాట్లు దగ్గరుండి చేస్తుంటాడు.ఆయనద్వారా రాధ డబ్బులిచ్చిన సంగతి శాంతికి తెలుస్తుంది.చివరకు కృష్ణమరాయడు ఇంటికి కలెక్టరు వచ్చినప్పుడు వారి విందుకోసం తనచేతి ఉంగరాన్ని కుదువపెట్టి డబ్బులుతెమ్మని పూర్ణయ్యకిస్తాడు.తర్వాత జమిందార్‌గా కృష్ణమరాయడు గుడిలో అభిషేకం చేస్తుండగా అక్కడికి వచ్చిన రాధను చూసి ఎవరామె అనగా పూర్ణయ్యనవ్వి ఇరవైసంవత్సరాలు గడిస్తే మాత్రం అంత పరిచయంవున్న మనిషినెలా గుర్తుపట్టలేకపోయారు?ఆమె రాధ,ఆమె ఆశ్రమజీవితం గడుపుతుందని చెప్తాడు.అక్కడ రాధ గొప్పతనాన్ని శాంతితోపాటు పూర్ణయ్య వివరిస్తాడు.

పూర్ణయ్య బ్రాహ్మణునిగా,పూజారిగా,భక్తునిగా,ఆడపిల్లలకు నైతికవిలువలున్న చదువుచెప్పే గురువుగా,ఇతిహాసాల గొప్పతనాన్నిచెప్పే ప్రవచనకారునిగా,కుటుంబమిత్రునిగా, సన్నిహితునిగా,శ్రేయోభిలాషిగా,మంచిసలహాలుఇచ్చే పెద్దగా,పెళ్ళిళ్ళుచేసే పురోహితునిగా,రాధ గొప్పతనాన్ని తెలియజేసిన వ్యక్తిగా,వేదపారాయణ పండితునిగా,దైవభక్తునిగా,దైవుని సేవలో జీవితాన్ని తరించాలనుకున్న వ్యక్తిగా,వేదపారోహిత్యునిగా,దైవసేవకే జీవితాన్ని అంకితం చేసిన పురోహితునిగా,పూర్ణయ్య పాత్రవుంది.

సమాగమం నవలలో శ్రీరమణ,సుందరరామ్మూర్తి,యశోనాథ్,అర్జున్,బిస్మిల్లాఖాన్.

**శ్రీరమణ: –**

శ్రీరమణ ఒక ఐ.ఎ.యస్ అధికారిగా,సెక్రటరీగా,డిపార్టుమెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో పనిచేస్తున్నాడు.రాష్ట్రస్థాయిసాంస్కృతిక పోటీలకు అన్ని యూనివర్సిటీలనుండి ఎన్నికైన విద్యార్థులను సమావేశపరచి,ఆ పోటీలగురించి ఏర్పాట్లు సదుపాయాలను శ్రీరమణ వివరిస్తాడు. ఈపోటిల్లో గెపలుపొందిన వేణుగోపాల్‌శ్రావణిల టీమ్‌కు ప్రభుత్వం తరుపున శ్రీరమణ సన్మానం చేస్తాడు.

శ్రీరమణ ఐ.ఏ.ఎస్.అధికారిగా,విద్యాశాఖ సెక్రటరిగా,ప్రభుత్వఉద్యోగిగా,కళలకు సంబంధించిన వ్యక్తిగా,శ్రీరమణ పాత్ర ఉంది.

**సుందరరామ్మూర్తి: –**

సుందరామ్మూర్తి గీతరచయితగా,సినిమాలకు పాటలు రాస్తాడు.ఆయన పాటలు ఇటు

సాధారణజనాన్ని,అటుపండితజనాన్ని సమంగా మెప్పించి,ఒప్పించగల ప్రతిభాశాలి. సుందరామ్మూర్తి.రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలకు వచ్చిన ముగ్గురు న్యాయనిర్ణేతలలో సుందరామ్మూర్తిమొదటివాడు.

సుందరామ్మూర్తి గీతరచయితగా,సినిమాపాటలరచయితగా,న్యాయనిర్ణేతగా, గీతగానకళాకారునిగా,కళకు అంకితమైన పాత్రగా సుందారామ్మూర్తి పాత్రవుంది.

**యశోనాధ్:–**

యశోనాధ్ ఒక సంగీతదర్శకుడు.ఎలాంటిగీతానికైనా,అటుసాంఘికానికైనా,ఇటు పౌరాణికమైనా,జానపదమైనా,చారిత్రకమైన స్వరకల్పన చేయగల సంగీతకారుడు యశోనాధ్. రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలకు వచ్చిన ముగ్గురున్యాయనిర్ణేతలలో యశోనాధ్ రెండవవాడు.

యశోనాధ్ సంగీతదర్శకునిగా,న్యాయనిర్ణేతగా,సంగీతానికి సంగీతకళకు జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిగా,యశోనాధ్ పాత్రవుంది.

**అర్జున్:–**

అర్జున్ ఒక డాన్స్‌మాష్టారు,నృత్యబాణీలకు కొత్తపోకడలను ప్రవేశపెట్టి ప్రేక్షకులను ఆకట్టుకునేలా స్టెప్స్‌వేయగల నృత్యకళాకారుడు.అర్జున్‌రాష్ట్రస్థాయి సాంసృతిక పోటీలకు వచ్చిన ముగ్గురున్యాయనిర్ణేతలలో అర్జున్ మూడవవాడు,చివరివాడు.

అర్జున్ డాన్స్‌మాష్టారుగా,న్యాయనిర్ణేతగా,నృత్యానికి జీవితాన్ని అంకితం చేసిన కళాకారునిగా,అర్జున్ పాత్రవుంది.

**బిస్మిల్లాఖాన్:–**

ఈ నవలలో భారతరత్న అవార్డు గ్రహీత షెహనాయి విద్వాంసుడు బిస్మిల్లాఖాన్‌ను పాత్రగా రచయిత సి.యస్.రావుగారు ప్రవేశపెట్టారు.ఢిల్లీలోని సుప్రీంకోర్టులోని లాయర్ అయిన భీమశంకరం కూతురు శ్రావణి,వేణుగోపాల్‌ల నిశ్చితార్ధంరోజున బిస్మిల్లాఖాన్‌చేత షెహనాయి సంగీత ప్రోగ్రామ్ ఏర్పాట్లు చేయబడుతుంది.ఆ షెహనాయి నాదం చక్కనివాతావరణంలో నిశ్చితార్ధంలో హాలులో అతిథులకు ఆనందాన్ని కల్గిస్తుంది.

బిస్మిల్లాఖాన్ షెహనాయి విద్వాంసునిగా,తన జీవితాన్ని ఆ షెహనాయి వాయించడానికే జీవితాన్ని అంకితం చేసిన కళాకారునిగా బిస్మిల్లాఖాన్ పాత్రవుంది.

శివగంగ నవలలో సాతానయ్య,రామాచారి

**సాతానయ్య:–**

సాతానయ్య ఒక జానపద కళాకారుడు.తంబురవాయిద్యకారుడు.సాతానయ్యను

సాతాని,సాతానిజియ్యర్ అని పిలుస్తారు.సంక్రాంతి పండుగకు గ్రామాల్లో తిరుగుతుంటాడు. తెల్లవారుజామున చిడతలచప్పుడుతో,తుంబరనాదంతో గొంతెత్తి పాడుతుంటే ఆ గానానికి ఆఊరిప్రజలు మేలుకుంటారు.ఆ గ్రామస్తులు ఇచ్చే బియ్యాన్ని దానంగా పుచ్చుకుంటాడు.

సాతానయ్య జానపదకళాకారునిగా,తంబురవాయిద్యకారునిగా,హరిదాసునిగా,సంగీత కారునిగా,కళకు జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిగా సాతానయ్య పాత్రవుంది.

**రామాచారి: –**

రామాచారి పురోహితునిగా,వేణుగోపాలస్వామి ఆలయంలో ఉంటాడు.వేణుగోపాల స్వామి వారికళ్యాణమహోత్సవం రోజున నిర్వహించే కార్యక్రమాలు రుక్మిణీకళ్యాణం నాటకంలో రామాచారి సూత్రధారునిగా ఉంటాడు.నాటకం గురించి ప్రస్తావనచేసి రుక్మిణికళ్యాణం కథాసంగ్రహం ఎట్టిదన్న రామాచారి మాటలతో నాటకం ఆరంభమౌతుంది.ఆగుడికి వచ్చిన శివుడికి శతగోపంపెట్టి,తీర్థప్రసాదాలుఇస్తూ,ఈఊరి వాడిలా లేవని అడుగుతాడు.శివుడు పాటను విని మెచ్చుకుంటాడు.పెళ్ళీడుకొచ్చిన కన్నెపిల్లలు తప్పకుండా రుక్మిణీదేవికి అర్చనచేయిస్తే మనసుకు నచ్చినవాడు భర్తవుతాడని స్థలపురాణం చాటుతుందని అంటాడు.గంగకు పెళ్ళి సంబంధాన్ని కుదిర్చి ముహుర్తం రామాచారి పెడతాడు.పెళ్ళిరోజున పెళ్ళిపీటలముందు కూర్చోబోయేముందు పెళ్ళికూతురిని తీసుకువచ్చి స్వామివారికి దేవికి బట్టలుఇచ్చి మనసులోని కోరికను చెప్పుకునివెళితే,మంచిదవుతుందని రామాచారి చెప్తాడు.

రామాచారి పూజారిగా,నాటకాలలో నటించేనటునిగా,పెళ్ళిముహుర్తాలు పెట్టే బ్రాహ్మణుడిగా,పెళ్లిసంబంధాలుకుదిర్చే పెళ్ళిళ్ళపేరయ్యగా,దేవుడి,దేవతలమహాత్యాలను తెలియజెప్పే ప్రవచకునికిగా,దైవసేవకునిగా,తన జీవితాన్ని ఆగుడికి అంకితం చేసిన వ్యక్తిగా, నాటకకళాకారునిగా,రామాచారి పాత్రవుంది.

ప్రేమమజిలీలు నవలలో కృష్ణశాస్త్రి,శ్రీశ్రీ.

**కృష్ణశాస్త్రి: –**

ప్రేమమజిలీలు నవలలో భావకలి దేవులపల్లి కృష్ణశాస్త్రీ పాత్రప్రవేశం ఉంది.కాలేజిలో జరిగిన సాంస్కృతిక వారోత్సవాలలో ముఖ్య అతిథిగా కృష్ణశాస్త్రీ వస్తాడు.కృష్ణశాస్త్రీ ఉపన్యాసం విని అది ఉపన్యాసంకాదు.భావకవిత,భారతీవీణనుచేబూని భావగేయాలాపనలో సభను ఓలలాడించిందని,అది ఆయన ఉపన్యాసవిన్యాసమని,అది విన్నంతసేపు నారాయణరావు అనే పాత్రేకాక,సభంతా తన్మయత్వంలో ఉంటుంది.తొలిసారి తెలుగుకవితలోని మాధుర్యం చవిచూసి, భావకవితలోని మధురభావనలను తరచి,తెలుసుకుని మర్నాడు షాపుకువెళ్ళి కృష్ణపక్షం,కృష్ణశాస్త్రి

గేయాల పుస్తకాలు కొనుక్కుని నిమిషం వృథాచేయకుండా సాయంకాలందాకా చదువుతూనే నారాయణరావు పాత్రధారి ఉంటాడు.

కృష్ణశాస్త్రి కవిగా,రచయితగా,తెలుగుసాహిత్యం యొక్క మాధుర్యాన్ని ఉపన్యాసంద్వారా ప్రేక్షకులకు కలిగించినట్టుగా,నారాయణరావులాంటి సైన్సు విద్యార్థులు తెలుగు సాహిత్యం పై మమకారాన్ని పెంచేటట్లు చేసిన కవిగా, కృష్ణశాస్త్రి పాత్ర ప్రవేశం ఉంది.

**శ్రీశ్రీ: –**

ప్రేమమజిలీలు నవలలో అభ్యుదయకవి,మహాకవి శ్రీశ్రీ కూడా రంగప్రవేశం జరిగింది. ఈనవలలో ప్రధాన పాత్రధారి నారాయణరావు ఇంటర్మీయేట్ చేరిన కాలేజిలో ఆంధ్రసాంస్కృతిక వారోత్సవాలు పేరుతో సాహితీకార్యక్రమాలు జరుగుతాయి.అందులోభాగంగా తొలిరోజు వుదయంపూట ముఖ్యఅతిథిగా కృష్ణశాస్త్రిరాగా,సాయంత్రం ముఖ్యఅతిథిగాశ్రీశ్రీ వస్తాడు.శ్రీశ్రీ అభ్యుదయకవిగా,మనిషిమనుగడ గురించి తరతరాల వర్గసంఘర్షణ గురించి వివరించి చెప్తూ మహాప్రస్థానంలోని గేయాలు ఆలపిస్తాడు.ఆ ఉపన్యాసం విన్న ప్రేక్షకులు తన్మయత్వంతో మునిగిపోతారు.విద్యార్థిగా నారాయణరావు ఆ ఉపన్యానికి ప్రభావితుడై మర్నాడు పుస్తకాలషాపుకు వెళ్ళి మహాప్రస్థానం పుస్తకం కొని చదువుకుంటాడు.

శ్రీశ్రీ కవిగా,అభ్యుదయకవిగా,చైతన్యానికి మార్గాన్ని చూపినవ్యక్తిగా,తన ఉపన్యాసం ద్వారా తెలుగు సాహిత్యం గొప్పతనాన్ని చాటిచెప్పిన సాహితీవేత్తగా,నారాయణరావులాంటి సైన్సువిద్యార్థులు తెలుగుభాషపై అభిరుచిని పెంచుకుని కళలమీద ఆశక్తిని కలగజేసిన మహాకవిగా శ్రీశ్రీ పాత్ర ప్రవేశంవుంది.

**4.9.అప్రధాన పాత్రలు: –**

నవలల్లో పాత్రలు ప్రధాన పాత్రలు,అప్రధానపాత్రలు అనే ఒక విభజన వుంది.ప్రధానం కాని పాత్రల్ని అప్రధాన పాత్రలని అన్నప్పటికీ నవలల్లో ఒక పాత్ర రంగ ప్రవేశం చేసింది అంటే దానికి ఒక ప్రయోజనం ఖచ్చితంగా వుంటుంది.అందుకే ఆ పాత్రలన్నీ అప్రధాన పాత్రలని సులభంగా గుర్తుపట్టడం కోసం విభజన చేసినప్పటికీ ఆ పాత్రలు కథాగమనానికి ఎంతో తోడ్పాటును అందిస్తాయి.ఈ పాత్రలు ఒకసారి మెరుపులా,మరోసారి వురుములా వచ్చిపోతుంటాయి.కాని ప్రాధాన్యత మాత్రం ఎక్కువగానే వుంటుంది.అందుకే అప్రధానపాత్రల్ని కథాగమనపాత్రలనీ, సహాయకపాత్రలనీ,మధ్యవర్తిత్వపు పాత్రలని వివిధ పేర్లుతో పిలుస్తారు.

నవలల్లో ఈరకం పాత్రలు ఒక సన్నివేశం కోసం,సంఘటనకోసం సృష్టించబడ్డాయి.ఆ కార్యపరిసమాప్తితో ఆ పాత్రల ప్రాధాన్యం తగ్గిపోతుంది.ఒక్కోసారి అక్కడిత ఆ పాత్రలు

కనిపించకుండాపోతాయి. అలా ఈ పాత్రలు మధ్యలో ప్రవేశించి,మధ్యలోనే అంతమవుతాయి. లేకపోతే అవి నవలాంతం వరకు కొనసాగుతాయి. ఈ అప్రధానపాత్రలకు కొన్ని గుణాలతో పాటు,కొంత వ్యక్తిత్వాన్ని కల్గి పరిణామరహితంగా వుంటాయి.

సి. యస్. రావుగారి నవలల్లో కథాగమన పాత్రల చిత్రణ ఎంతో వైవిధ్యగా కల్గివున్న అప్రధాన పాత్రల సంఖ్య 91వున్నాయి. అవి

కాంచనకుటీరం నవలలో రాజేష్,చైతన్య,కళ్యాణి,మాధవరావు,రఘు,లక్ష్మీ,విల్సన్‌దొర, డాక్టరుమైనర్.

హంసమంజీరాలు నవలలో కామాక్షమ్మ,శాంతి,నాగార్జున,కిషోర్,రాజాజగపతిరావు, సావిత్రమ్మ,కనకమ్మ,రాబర్ట్‌సన్‌దొర,రామన్నపంతులు.

రాతిపువ్వు నవలలో రాధ,రాణి,రవిబాబు,ప్రసాద్,కమల,మీనా.

అమ్మకావాలి నవలలో రవి,చంద్ర,రాంబాబు,రాజావిశ్వసుందరం.

కమలమ్మకమతం నవలలో నాంచారమ్మ,రమణయ్య,గంగయ్య,వీరిగాడు,నారాయుడు, కొండమ్మ,పుల్లి,అప్పలరాయుడు,సుబ్బన్న,లక్ష్మయ్య,వీరన్నచౌదరి,కోటయ్యకాపు.

రవళి నవలలో రాణీ,వనజ,మంజూ,హరినాధ్,కళ్యాణి,మోహనరావు,పూర్ణిమ,మురళీ, యశోదమ్మ,మురళీ,శ్రీలేఖ.

ప్రేమమజిలీలు నవలలో ప్రసాద్,సుబ్బారాయుడు,శర్మ,గోపాలం,రాంబాబూ,రామకృష్ణ, వాసుదేవరావు,హరి,భూషణం,రెడ్డి,ఎంకటస్వామి,మాధవరావు,మిశ్రా,వెంకటపతి,తిమ్మరాజు,విశాల, వనజ/నరసమ్మా,రాజకుమారి,రాణీ.

శివగంగ నవలలో శాంతమ్మ,వర్ధనమ్మ,చిన్న,సుబ్బారావ్,కిట్టప్ప,పుల్లయ్య,అబద్ధం, వీరాస్వామి,రుద్రయ్య,రాజు.

సమాగమం నవలలో సీతారామయ్య,వర్ధనమ్మ,దుర్గ,రాజా,రాణి,శేషగిరిరావు, మాణిక్యాంబ,విశ్వనాధం,రామకృష్ణ,రంగనాధం,రమేష్,పెద్దచౌదరి.

### 4.10. పేర్లులేని పాత్రలు:-

నవలా రచనలో వుండే పాత్రల్ని పేర్లువున్న పాత్రలు,పేర్లులేని పాత్రలుగా చెప్పవచ్చు. రచయిత నవల సృజన జరిపేటప్పుడు ఎన్నో పాత్రలు సృష్టించి,వాటి చుట్టూ నవలగమనాన్ని రూపొందిస్తాడు. ప్రధాన పాత్రధారి చుట్టూ ఎన్నో పాత్రల్ని తిరుగాడేట్లు చేస్తారు. ఆ క్రమంలో ప్రతి పాత్రలకు పేర్లు పెట్టడం,వాటికి పాత్రచిత్రణ చేయటం జరగదు. అప్పుడు కొన్ని పాత్రలకు పేర్లు లేకుండా వారు చేసే పనిని,వృత్తిని మాత్రమే తెలపటం జరుగుతుంది. కొన్ని పాత్రలకు

పేర్లు లేకపోయినప్పటికీ వాటికి ప్రాధాన్యం ప్రాముఖ్యంతోపాటు పరిణామం కూడా వుంటుంది. ఈ పాత్రలు నవలారంభం నుండి నవలాంతం వరకు కొనసాగుతూనే వుంటాయి.

తెలుగు సాహిత్యంలో పేర్లులేనిపాత్రలు అనగానే వెంటనే స్ఫురణకు వచ్చే పాత్ర తెనాలి రామకృష్ణుని కావ్యం పాండురంగ మహాత్మ్యంలో నిగమశర్మఅక్క పాత్ర.ఆ కావ్యంలోనేగాక సాహితీ లోకంలో ఎంతో ప్రాధాన్యాన్ని కల్గివున్న పేరులేని పాత్ర నిగమశర్మఅక్క.ఆ పాత్ర ఎంతటి ప్రాముఖ్యతను కల్గివున్నదో సాహితీకారులకు సుపరిచితమే.

సి.యస్.రావుగారి నవలల్లో కూడా పేర్లులేని పాత్రలు 122 వున్నాయి.అందులో కొన్ని పాత్రలు ప్రాధాన్యతను సంతరించుకుని ఆ నవలకు పరిపుష్టిని కూడా కల్గించాయి.అలాంటి కొన్ని పాత్రలను రచయిత చేసిన చిత్రణను వివరించటం జరుగుతుంది.

కాంచనకుటీరం నవలలో పేర్లులేని పాత్రలు11.అవి ముత్తవ్వ,రాజీపెద్దమ్మ, రాజేశ్వరితండ్రి,తెల్లగుర్రం,తెల్లదొరలు,పూసపాటివారు,రామాపురంతాసీల్దారు,రఘుతల్లి, కాలేజీప్రిన్సిపాల్,డ్రాయింగ్మాష్టార్,తోటమాలి.

హంసమంజీరాలు నవలలో పేర్లులేనిపాత్రలు15.అవి రాజాచంద్రశేఖరంభార్య, రాజాచంద్రశేఖరంపరివారం,వీరేంద్రరావుపరివారం,స్వామీజీ,తాసీల్దారు,దొమ్మరివాళ్ళు, రెవెన్యూఇన్స్పెక్టర్,వెంకటశెట్టిమనమడు,కంసాలి,నాట్యాచార్యుడు,డాక్టర్లు,పూర్ణయ్యమేనల్లుడు, సత్రపుగుమస్తా,అత్తగారు,బోయిలూ.

రాతిపువ్వు నవలలో పేర్లులేనిపాత్రలు10.అవి మంజులతల్లి,రజనీతల్లి,మీనాతల్లి, పోలీసులు,మంజులతమ్ముళ్ళు,మంజులమావయ్య,మోహన్రావుతల్లిఅక్క, ప్రెసిడెంట్గారమ్మాయి, హెడ్మాష్టర్గారమ్మాయి,కాంపౌండర్కూతురు.

అమ్మకావాలి నవలలో పేర్లులేనిపాత్రలు 8.అవి దివాన్జీ,పురోహితుడు, పోలీసులు, టీచర్,ఇద్దరుగిరిజనపెద్దలు,రాజమండ్రిచౌదరిగారబ్బాయి,వాచ్మెన్,ఇద్దరుఫారెస్టుగార్డులు.

కమలమ్మకమతం నవలలో పేర్లులేని పాత్రలు 14.అవి కమలమ్మకొడుకు, కమలమ్మతండ్రి,బేబిపిన్నిగారు,మంగమ్మఅత్త,మంగమ్మభర్త,మంగమ్మకొడుకు,పోలీసులు, రాముడుతండ్రి,డాక్టరు,ఇద్దరుహరిజనపెద్దలు,ఇద్దరుహరిజనస్త్రీలు, పేకాటరాయుళ్ళు,బేరర్, రిక్షావాడు.

రవళి నవలలో పేర్లులేనిపాత్రలు 15.అవి రాణీనాయనమ్మ,రాణీతండ్రి,కలెక్టర్, జాయింట్కలెక్టర్,లాయరు,ప్రిన్సిపాల్,డాక్టరు,పత్రికాసంపాదకుడు,బేరర్,రూంబాయ్, విద్యార్థిసంఘనాయకుడు,మంజూభర్త,వంటమనిషి,దొంగకుర్రాడు,రవళికారుడ్రైవరు.

ప్రేమమలీలు నవలలోపేర్లులేనిపాత్రలు 20.అవి లక్ష్మీతల్లి,కరణంగారబ్బాయి,ప్రిన్సిపాల్, డాన్సగురువు,డిమాన్స్ట్రేటర్,చినాన్నగారిఅమ్మాయి,బేరర్,గుజరాతీఫ్యాక్టరీయజమాని, వెంకటపతిరాజుకొడుకు,ప్రవేట్సెక్రటరీ,డ్రైవర్,నౌకరు,పిన్నిగారు,వాచ్మెన్,కాటేజీకుర్రాడు, ఇద్దరుకెమిస్టులు,ఇద్దరులాబ్అసిస్టెంటులు,తిమ్మరాజుఉంపుడుగత్తె,రిక్షావాడు,సప్లయర్.

శివగంగ నవలలో పేర్లులేని పాత్రలు 20 వున్నాయి.అవి సబ్ఇన్స్పెక్టర్,ఇంజనీర్దొర, ముగ్గులేస్తున్నఅమ్మాయి,దొరయ్యగుర్రం,ఆడకూలీలు,పదేళ్ళకుర్రాడు,వీరస్వామిగారమ్మాయి, బస్తీకుర్రాళ్ళు,నాగమ్మభర్త,చుక్కమ్మతండ్రి,కాటికాపరి,ఇద్దరుసరంగులు,డాక్టర్&డాక్టరమ్మ, పచ్చబొట్టుమనిషి,కొజ్జామనిషి,కిట్టప్పపాలేరు,ఊరికాపరి,ఇద్దరుకాపలాదారులు,చిన్నపూజారి, పెళ్ళికొడుకు&పెళ్లికొడుకుతండ్రిఅక్కలు.

సమాగమం నవలలో పేర్లులేనిపాత్రలు 9.అవి ముసలమ్మ,భీమశంకరంమేనమామ కూతురు,జూనియర్లాయర్,పోలీస్ఇన్స్పెక్టర్,కానిస్టేబుల్,చౌదరిగారితమ్ముడు,పారిజాతంతల్లి, ఫోటోగ్రాఫర్,రిక్షావాడు.

# అయిదవ అధ్యాయం

## 5.సి.యస్.రావు నవలలు-రచనా శిల్పం

### 5.1. శిల్పం పరిచయం:-

శిల్పం అంటే రాతితో చేసిన విగ్రహం.కేవలం రాయియే అయితే మనం దానికి నమస్కరించాల్సిన పనిలేదు.ఆరాతివిగ్రహం మనలోఏదోఒక మంచిభావనను స్ఫురింపజేస్తుంది. ఆభావనఏదోఒకశక్తికి ప్రతీకగా నిలిపిమనల్ని ఆ శిల్పంముందు మోకరిలేట్లుగా చేస్తుంది. భాషావిషయంలోకూడా అలాగే జరుగుతుంది."సాహిత్యంఅనగానే అక్షరాలు, పదాలు, వాక్యాలసమ్మేళనమేకాదు ఇవన్నీ కలిసిఒక భావనను స్ఫురింపజేయాలి. ఆభావన పాఠకుడ్ని మరోఉన్నతస్థితికి తీసుకుపోవాలని అలాంటిసాహిత్యాన్ని మనం గౌరవిస్తాం అట్లామనచేత గౌరవింపబడే సాహిత్యం అంతర్స్థితే శిల్పం". అనబడుతుంది.(ముదిగంటి సుజాతారెడ్డి రచనలు సమగ్రపరిశీలన,పుట:204-డా॥వి.త్రివేణి)

లోకంలో జీవితానికి రచయిత ఒక విచక్షణతో కొంత కొంతనుతీసి, దాన్నొంతాఒక్కటే ననిపించేటట్లుగా ఫ్రేమ్ చేసిఒక విశిష్టఖండంగా చూపెడతారు. దీన్ని ఇంగ్లీషులో ఫార్మ్అని అన్నారు. ఫార్మ్అనేది కేవలం రచయితసృష్టే అదిరచయితయొక్క సొంతం.నిర్మాణంలేక స్ట్రక్చర్అన్నదికూడా దీన్లోఒకభాగమే రచనలోని భిన్నాంశాలకు ఏకతనుకలిగించడానికి రచయిత తానేన్నుకున్న వస్తువుతో తపస్సునేశిల్పం అనిముదిగొండ వీరభద్రయ్యగారు అభిప్రాయపడ్డారు.

నవల ఇలాఉండాలి ఇలాఉండకూడదనే నిర్ధేశకసూత్రాలు, అలాంకారాశాస్త్రాలులేవు. ఈ శాస్త్రాలు, సూత్రాలులేకపోవడమే నవలాప్రక్రియకున్న గొప్పతనంగా భావించవచ్చు.నవలలో ప్రధానంగాలుగా చెప్పబడే కథ,కథావస్తువు,పాత్రలు, నేపథ్యాలతోపాటు శిల్పంకూడా ఒకఅంగంగా పరాశ్రయంగాపేర్కొంటున్నారు.

శిల్పంఅనేదానికి కొలబద్దలులేవు. అందంవలే శిల్పం అనుభవైకవేద్యం.శిల్పంలో మరింతనైపుణ్యత సాధించడం రచయితబాధ్యతగా,గుర్తించాలి.అసలు శిల్పంఅంటే సమగ్రకావ్య స్వరూపస్వభావాన్ని తెలియజెప్పడానికి సంక్షిప్తరూపమని విమర్శకపండితులు అంగీకరించారు. శిల్పంఅనేది కేవలం భౌతికరూపంగానేకాక,ఆంతరికలక్షణాన్నికూడా ప్రతిబించేదిగా గుర్తించాలి. అందుకే సాహిత్యకారులు శిల్పాన్ని విశేషణంగా గ్రహించి,కావ్యశిల్పం,నాటకశిల్పం, నవలాశిల్పం,కథానికాశిల్పం,విమర్శకశిల్పం,నాటికాశిల్పం వంటి సమాసపదాలు అందరికి అంగీకారమై ఆమోదయోగ్యమైనాయి.ఆయాసాహిత్యప్రక్రియల రచనలపరిశీలనకు మార్గదర్శకం అవుతున్నాయి.ఆవిధంగా అనుశీలన చేయదలచుకున్నప్పుడు ముందుగాప్రక్రియను,ఆప్రక్రియ

సాఫల్యత చెందినతీరును అందులోని భిన్నాంశాలను, గుర్తిస్తే శిల్పం ఏవిధంగా విజయవంతమైందో స్పష్టంగా గుర్తించవచ్చు.

ఒకసాహిత్యప్రక్రియకు కథావస్తువు శరీరంవంటిదైతే శిల్పం ప్రాణంవంటిదని చెప్పవచ్చు. కథావస్తువులేకుండా నవలాలేక మరొకప్రక్రియ ఏదైనా రూపొందటం ఎంతఅసంభవమో శిల్పంలేకుండా అదిప్రక్రియగా రూపొందటం కూడాఅంతేకష్టం. అందువల్లనే ఈరెండూ అభిన్నాలు. పరస్పరపూరకాలు. నిజానికి శిల్పంకథావస్తువులోని ప్రత్యేకతను రచయిత అభిప్రాయాలను ముఖ్యంగా ఆ రచనలోని వస్తుగతమైన విలువలను వెలువరించడానికి రచయిత చేతిలోవున్న ఒకేఒక్కసాధనం. దీనిని తనకథావస్తువుకు తగినవిధంగా ఉపయుక్తంచేసుకున్న నవలాకారుడు పదికాలాలు మనగలుగుతాడు. అలాకాక తనకు తెలిసినదంతా పాఠకులకు ఏదో విధంగా చెప్పాలనే ఉత్సాహంతో శిల్పాన్ని పట్టించుకోని రచయితలు ముఖలోపుట్టి పుబ్బలో అంతరిస్తారు. ఈ విషయం ప్రఖ్యాతనవలారచయితల విషయంలోకూడా జరుగుతుంది. ఒక ప్రసిద్ధ రచయిత రాసిన అన్ని నవలలు ఒకే ప్రమాణానికి చెంది ఉండకపోవడానికి ఆయన స్వీకరించిన శిల్పవిధానంలోఉన్న ఎగుడుదిగుడులే కారణం అని చెప్పవచ్చు. కథకు దానికథనవిధానానికి గలఅవినాభావ సంబంధాన్ని గుర్తించి, తనకథకు ఆ కథద్వారా తాను చెప్పదలచుకున్న ఉద్దేశానికి అనువైన శిల్పాన్ని, విధానాన్ని రచయిత స్వీకరించడం ఏంతైనా అవసరంవుంది.

## 5. 2. శీర్షికాశిల్పం: –

రచయిత కవిత్వంరాసినా, నవలను సృష్టించినా, కథనుసృజించినా, నాటకాన్నిరాసినా, ఆ కథావస్తువుకు ఒకశీర్షికనుపెట్టాలి. సాహిత్యప్రక్రియలద్వారా రచనావ్యాసంగాన్ని రాయటం ఒకఎత్తు. దానికి శీర్షికను అమర్చడం మరోఎత్తు. రచనావ్యాసంగానికి శీర్షికనుపెట్టడంలోని రచయిత ప్రతిభవ్యక్తమవుతుంది. కాబట్టి రచయిత ఈ విషయంలో చాలా జాగ్రత్తవహిస్తాడు. సాధారణంగా నవలాకారుడు నవలకు పెట్టినపేరులోనే ఆనవలలోని విషయం అర్థమవుతుంది. తద్వారాపాఠకుడిలో ఆ నవలచదవాలనే ఆసక్తి పెంపొందుతుంది. నవలలకి పేర్లుపెట్టడానికి ఒక్కోరచయిత ఒకొక్క విధానాన్ని ఎన్నుకుంటారు.

సాధారణంగా ఏనవలారచయిత అయినా తననవలకు ఆకర్షణీయమైన శీర్షికను పెట్టాలని ఆశిస్తాడు. శీర్షికపేరును చూడగానే చదవాలనే ఉత్కంఠను కలిగించాలని భావించి పేరునుపెడతారు. కొందరు నవలల్లోని ప్రధానపాత్రల్ని ఆధారంగాచేసుకుని పేర్లుపెడుతుంటారు. ఇంకా ఆనవలలోని ప్రధాన సంఘటనల ఆధారంగా పేర్లుపెడతారు. అయితే సంఘటనల

ఆధారంగా చారిత్రకనవలల్లో ఎక్కువగాను, మిగిలిననవలల్లో అరుదుగానూ కనిపిస్తాయి. ఇంకొంతమంది అయితే నవలలకు సంకేతాత్మకమైన శీర్షికల్ని ఎన్నుకుంటారు. ఒక్కో సందర్భంలో రచయిత తననవలకు పేరుపెట్టడం సమస్యగా ఉన్నప్పుడు పాఠకుల్ని ప్రశ్నించినట్లుగా, పేరుపెట్టే ఒకపద్ధతికూడా కనిపిస్తుంది. అలా పాఠకుల్ని ప్రశ్నించినట్లు శీర్షికలు పెట్టడం సరైనదికాదు. ఒక్కోసారి రచయితకు ఉపయుక్తమైన శీర్షికవెంటనే తట్టనప్పుడు ఆ నవలలోని ప్రధాననాయకుని పేరునో, నాయికపేరునో శీర్షికగాకూడా వాడుకుంటారు. ఉదాహరణకు కందుకూరి వీరేశలింగంపంతురాసిన రాజశేఖరచరిత్ర, సత్యవతిచరిత్రలాంటివి. కొందరు నవలాకారులు తమనవలకు పెట్టినపేరు సరిగ్గాలేదని భావించినప్పుడు దానికి శీర్షికను పెట్టమని మరొకరచయిత సలహాను అభిప్రాయాన్ని అడగవచ్చు. వారిచ్చిన సూచననచ్చి ఆ శీర్షికను పెట్టవచ్చు. ఉదాహరణకు జ్ఞానపీఠ్అవార్డు గ్రహీత రావూరి భరద్వాజరాసిన పాకుడురాళ్ళు నవలకు పెట్టినతొలిపేరు జారుడుమెట్లు. తరువాత దానికి రమణగారు పాకుడురాళ్ళుగా నామకరణంచేసారు.

ఆవిధంగా నవలలకు శీర్షిక ఏవిధంగా పెట్టాలో అదిపూర్తిగా నవలాకారుని చేతిలోనే ఉంటుంది. అనేకమంది సాహితీవేత్తలు,పరిశోధకులు అభిప్రాయాలను పరిశీలించినమీదట శీర్షికలను 8 విధాలుగా పెట్టవచ్చునని తెలుస్తుంది.

1.పాత్రసంబంధంకలిగిన శీర్షిక / ప్రధానపాత్రలపేర్లు సూచించేవి

అడవిబాపిరాజు – నారాయణరావు, చిలకమర్తి లక్ష్మీనరసింహం– గణపతి

మొక్కపాటినరసింహారావు– బారిష్టరుపార్వతీశం,వేలూరి శివరామశ్రాస్త్రి –ఓబయ్య.

2.ప్రధానపాత్రల వృత్తిని తెలిపే శీర్షికలు

వట్టికోట ఆళ్వారుస్వామి– ప్రజలమనిషి, వాసిరెడ్డి సీతాదేవి – మట్టిమనిషి

మహీధర రామ్మోహన్‌రావు– రథచక్రాలు, కొల్లాయిగట్టితేనేమి,

3.ప్రధానపాత్రల మనస్తత్వాలను తెలిపేశీర్షికలు

రావిశాస్త్రి – అల్పజీవి, త్రిపురనేని గోపిచంద్ – అసమర్ధునిజీవితయాత్ర,

నవీన్ – అంపశయ్య, జి.వి.కృష్ణారావు– కీలుబొమ్మలు,

4.వస్తుసంబంధంకలిగిన శీర్షికలు

కొడవటిగంటి కుటుంబరావు–చదువు,బోయిజంగయ్య –జాతర,

ఉన్నవలక్ష్మీనారాయణ– మాలపల్లి

5. ముఖ్యసంఘటనలను తెలిపే శీర్షికలు

దాసరథిరంగాచార్య – చిల్లరదేవుళ్ళు, డి.కామేశ్వరి – కొత్తమలుపు,

ముదిగంటి సుజాతారెడ్డి – మలుపుతిప్పిన రథచక్రాలు,

6.ప్రతికాత్మకమైన శీర్షికలు/ సంకేతాత్మకమైన శీర్షికలు.

చలం– మైదానం, శశిరేఖ, బలివాడకాంతారావు– గోడమీదబొమ్మ, దగాపడినతమ్ముడు,

ముప్పాళ్ళరంగనాయకమ్మ – బలిపీఠం,

7.కవితాత్మకమైన శీర్షికలు

విశ్వనాథసత్యనారాయణ – వేయిపడగలు, వద్దెరచండీదాస్ – హిమజ్వాలా,

భాస్కరభట్ల కృష్ణారావు – వెల్లువలో పూచికపుల్లలు

8.భావానుగుణమైన శీర్షికలు/ ధన్యాత్మకమైన శీర్షికలు.

బుచ్చిబాబు– చివరకు మిగిలేది,పి.శ్రీదేవి – కాలాతీతవ్యక్తులు లత – మోహనవంశీ.

సి.యస్.రావుకూడా తమనవలలకు శీర్షికలుపెట్టడంలో ఎంతోజాగ్రత్తవహించి పెట్టినట్టు తెలుస్తుంది.ఆ నవలలకు పెట్టిన శీర్షికలు నాలుగురకాలుగా ఉన్నాయి.

1.ప్రతీకాత్మకమైన శీర్షికలు :–కాంచనకుటీరం, రాతిపువ్వు.

2.ముఖ్యసంఘటననుబట్టి పెట్టినశీర్షికలు:– హంసమంజీరాలు,అమ్మకావాలి.

3.పాత్రసంబంధంకలిగిన శీర్షికలు:– రవళి, శివగంగ, కమలమ్మకమతం.

4.వస్తు సంభంధంకలిగిన శీర్షికలు:– ప్రేమమజిలీలు, సమాగమం.

## 5.2.1.ప్రతీకాత్మకమైన శీర్షికలు:–

నవలాకారుడు నవలలను చిత్రీంచేటప్పుడుకొన్ని సంఘటనలనుకానీ, పాత్రల మనస్తత్వాలనుకానీ, వారిజీవితాలను సమాజంలో ప్రసిద్ధమైన ప్రతీకలతో, సంకేతాలతో పోల్చి నవలలకు పేర్లు పెడుతుంటారు. అలా సి.యస్.రావుకూడా కొన్నినవలలకు ప్రతీకాత్మకమైన శీర్షికలనుపెట్టారు అవి కాంచనకుటీరం, రాతిపువ్వు.

కాంచనకుటీరం నవలలో కాంచనకుటీరంఅనే పేరుగల దివాణం చుట్టూ ఆ దివాణం పాలకులైన జమిందారుల చుట్టూకథతిరుగుతుంది. అసలు నిజానికి కాంచనం అంటే బంగారం కుటీరానికి ఇల్లు, గుడిసె,పంజరం అనే పర్యాయపదాలు ఉన్నాయి. ఇక్కడ కాంచనకుటీరం అంటే బంగారు పంజరం అని అర్థం.ఆకాశంలో ప్రకృతిలో హాయిగా తిరిగే పక్షులను పట్టిపంజరంలో భందించి అపురూపంగా చూస్తుండడంతో అవి సహజత్వాన్ని కోల్పోతాయి.ఆ పంజరమే బంగారంతో చేసినదయినప్పుడు బంధించబడిన చిలుకను మరింతజాగ్రత్తగా చూసుకుంటాము. అలాగే సహజంగా సాధారణ జనాలలలో కలిసిమెలిసి జీవించిన వ్యక్తులు

అధికారంపేరుతో హోదాను అనుభవిస్తూ ఏదికావాలంటే దానిని తీసుకువచ్చే పనివారు అడుగులకు మడుగులువత్తుతూ ఉంటే వారి పరిస్థితి ఎంతో ఇబ్బందిగా ఉంటుంది. అలా కాంచనకుటీరం అనే బంగారుపంజరానికి జమిందార్ అనే హోదాలో బంధీలుగా మారిన వ్యక్తులు సామాన్యప్రజానీకంతో కలిసిమెలిసి ఉండలేక వంశగౌరవం,పరువు, ప్రతిష్టలు అనేవాటితో మూడుతరాలవారు జీవిస్తుంటారు. చివరకు నాలుగోతరం వ్యక్తిక్రాంతిబాబు జమిందార్ హోదాను, వదిలివేసి ఆకాంచనకుటీరం దివాణాన్ని అనాథాశ్రయంగా మార్చి, నిజమైన ఉన్నతమైన ఉత్తమగృహంగా బంగారపు ఇల్లుగా మారుతుంది.నిజంగా ఈ నవలకు బంగారంలాంటి నవల శీర్షికగా కాంచనకుటీరం పేరు సార్థకతను సాధించింది.

రాతిపువ్వు నవలాశీర్షికకూడా ప్రతీకాత్మకమైనది.రాతిని కఠినమైనదిగా,గట్టిదిగా, తనకు తాను ఉపయోగపడనిదిగా, ఎలాంటి స్పందనలు ఇవ్వలేనిదిగా, చెబుతారు. ఆరాయి మంచి శిల్పకారుని చేతిలోపడితే మంచిమూర్తిమత్త్వంగల విగ్రహంగా మారుతుంది. అదే వాస్తుకారుని చేతిలోపడితే మంచిగృహనిర్మాణం జరుగుతుంది. చిత్రకారునికి దొరికితే దానిపై మంచి చిత్రం గీయవచ్చు. అదే పిచ్చివాడిచేతిలోపడితే సమాజంలోని వ్యక్తులవిచ్చిన్నానికి తోడ్పడుతుంది. అందుకే 'పిచ్చివాడిచేతిలోని రాయి అనే సామెత వచ్చింది.

పువ్వు అంటే సుకుమారంకలిగివుండి సువాసలను వెదజల్లుతూ కంటికి మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. స్త్రీ పురుషులు ఇరువురూ పుష్పాలను ఇష్టపడి మరీకొనుక్కుని ఆనందిస్తుంటారు. ప్రతిమంచి చెడుకార్యక్రమాలు అన్నింటిలోనూ పుష్పాలను విరివిగా ఉపయోగిస్తుంటారు. పుష్పాలు సుకుమారంగా ఉంటాయికాబట్టి స్త్రీలనుకూడా పుష్పాలతో ప్రతీకలుగా కవులు పోల్చారు. స్త్రీలు పుష్పాలంత సున్నితమనస్కులు కానప్పటికీ సహజంగా కాలక్రమంలో స్త్రీలను పువ్వులతో పోల్చడం స్థిరపడిపోయింది.

రాతిపువ్వు నవలలో ప్రధానపాత్రధారి మంజులు ఆమె తనకుటుంబంకోసం తనజీవితాన్ని త్యాగంచేసింది. ప్రేమించిన వ్యక్తి స్వయంగా ఇంటికివచ్చి వివాహంచేసుకుంటానని అడినప్పుడుకూడా తన దారితాను చూసుకోకుండా తన స్వార్థంకోసం వెళ్ళిపోకుండా ఉండిపోతుంది.మంజులను కాపాడాల్సిన పోలీసులే భక్షించినప్పుడు గుండెధైర్యాన్ని తెచ్చుకుని, కృంగిపోకుండా తనకోసం తానుఅని కాకుండా తనలాంటి అనాథలకోసం తనకుటుంబంకోసం మనస్సును గుండెను దిటువుచేసుకుని రాయిలా 'రాతిపువ్వులా' మారుతుంది.అందుకే ఇక్కడ రచయిత సి.యస్.రావు పువ్వులాంటి మంజులా రాతిపువ్వులా మరిందని భావించి రాతిపువ్వు శీర్షికను పెట్టడం ఉత్తమంగా కన్పిస్తుంది.

### 5.2.2.ముఖ్య సంఘటననుబట్టి పెట్టిన శీర్షికలు:-

నవలాకారుడు నవలల్లో చూపించే సన్నివేశాలు, సంఘటనలు, నిజజీవితాలకు దగ్గరగా ఉండాలి.రచయిత నవలను కథలను, నాటకాలను, రాసేటప్పుడు అనేకసంఘటనలతోకూడిన సన్నివేశాలను సృష్టిస్తుంటాడు. అలాంటి కొన్ని సంఘటనలు నవలను ఒకమలుపుతిప్పుతాయి. ఆ మలుపులో నవలాప్రయాణం మరింతవేగంగా మునుముందుకు నడిచిపోతుంది. ఆదారిలో మరెన్నో సంఘటనలు సృష్టించబడతాయి. వాటిల్లో అతిప్రధానమైన ఒకసంఘటనను తీసుకుని కొందరు కవులు, రచయితలుకూడా తమరచనలకు వాటిని శీర్షికలుగా నిర్ణయించారు.

ప్రధాన సంఘటన ఆధారంగా సంస్కృతంలో కొన్ని నాటకాలకు శీర్షికలుగా పెట్టారు వాటిల్లో ప్రసిద్ధిచెందిన మహాకవి శూద్రకుడు రాసిన మృచ్ఛకటికం, కావ్యనాటకం ప్రసిద్ధమైనది.దానికి చారుదత్తలేక దరిద్రచారుదత్త అనే మరో పేరుఉంది. కాని శూద్రకుడు మృచ్ఛకటికమనే పేరును పెట్టాడు. మృత్- మట్టి, శకటం - బండి.అనే అర్థాలు చారుదత్తుని కొడుకు రోహసేనుడు మట్టిబండితో ఆడుకుంటుంటాడు. తనకు మట్టిబండివద్దని పక్కింటి బాలునికి ఉన్నటువంటి బంగారపు బండికావాలని ఏడుస్తుంటే బంగారపు బండి చేయించుకోమని గణిక వసంతసేన తననగలను తీసి ఆ మట్టిబండిలోపెడుతుంది. వసంతసేన నగలకోసం చారుదత్తుడు ఆమెను చంపాడని నగలతోకూడిన ఆమట్టిబండి న్యాయస్థానానికి తెస్తారు. ఆ సాక్షంఆధారంగా చారుదత్తుని దోషిగా నిర్ణయించి మరణదండనను విధిస్తారు. ఆ విధంగా మట్టిబండి ఆ నాటకంలో మహత్త్వపూర్వకమైన పాత్రను వహించింది. అందుకే శూద్రక మహాకవి ఈనాటకాన్ని ఈ చిన్నసంఘటన ఆధారంగా నామకరణం చేసాడు. అలాగే భాసుడు సూర్యవంశరాజుల ప్రతిమలను ప్రవేశపెట్టి 'ప్రతిమానాటకం' అనే పేరుపెట్టాడు. అదేవిధంగా కాళిదాసు రాసిన అభిజ్ఞానంగా అంగుళీకాన్ని సృష్టించి'అభిజ్ఞానశాకుంతలం' అనే పేరును పెట్టారు.

సి.యస్‌రావుగారు కూడా కొన్నినవలలకు ముఖ్యసంఘటనలనుబట్టి శీర్షికలను నిర్ణయించారు. అవి హంసమంజీరాలు, అమ్మకావాలి. ఈరెండునవలల్లో హంసమంజీరాలు, అమ్మకావాలి అనే మాటలు చాలా పరిమితంగా వాడబడ్డాయి.

హంసమంజీరాలు అంటే కాలిఅందెలు, కాళ్ళకు పెట్టుకునే పట్టీలు, కాళ్ళపట్టాలు. ఈనవలలో ప్రధాననాయకుడు కృష్ణమరాయుడు తనకు ఇష్టసఖి దేవదాసీఅయిన రాధాదగ్గర ఏకాంతంలో ఉన్నప్పుడు తనభార్య హంసమంజీరాలు కావాలని కోరుతుంది. అప్పటికి అతనికి వివాహం కాదు అతడు వివాహంచేసుకోవాలని అతని తల్లికి మాట ఇచ్చినందుకు రాధ ఆవిధంగా

అతన్ని కోరడం విశేషం. అవే ఎందుకు కావాలని అడిగిన అతనితో 'మీరు ఒక ఇంటివారయ్యాక కూడా మీ భార్యకంటే నన్నే ఎక్కువగా ప్రేమిస్తున్నారనిపించుకోవడం నాకానందం. మన తరగని ప్రేమకు చిహ్నం మీ ఆవిడ హంసమంజీరాలు అంటుంది రాధ. చివరకు అతనికూతురు శాంతి పాదాలకు ఆ హంసమంజీరాలను రాధపెడుతుంది.

ఈ నవలలో మొత్తంగా హంసమంజీరాలు అనేమాటను రచయిత ఏడుసార్లు వాడినట్లు తెలుస్తుంది. 1.మీ ఆవిడ హంసమంజీరాలుకావాలి.(పుట:76)

2.కాళ్లకు ఉన్న ఈ హంసమంజీరాలు(పుట:90)

3.మాఆవిడ హంసమంజీరాలు తెచ్చాను(పుట:92)

4.ఈ హంసమంజీరాలు నేనుధరించి మలినంచేయలేదమ్మా(పుట:208)

5.మూడు ఈ హంసమంజీరాలు(పుట:208)

6.హంసమంజీరాలు శాంతిపాదాలకు అలంకరించి(పుట:209)

7.కృష్ణమరాయుడిని తాను దూరంచేసుకున్నందుకు కోరితెప్పించుకున్న హంసమంజీరాలు (పుట:172)

ఈనవల 228 పేజీలున్న ఈనవలల్లో అతిసూక్ష్మంగా వాడినపదాన్ని తద్వారా నవలకు ఒక మలుపును కలుగజేసిన సంఘటనను సృష్టించి రచయిత సి.యస్.రావు ఈనవలకు హంసమంజీరాలు అనే పేరునుపెట్టారు.

అమ్మకావాలి నవలలో ప్రధానపాత్రధారి పద్మావతి భర్తను కోల్పోయి ఇద్దరుబిడ్డల పెంపకాన్ని అమ్మగా బాధ్యతను స్వీకరిస్తుంది. వారిని పెంచివృద్ధిలోకి తీసుకురావటంకోసం ఎన్నో కష్టాలను పడుతుంది. బిడ్డలులేని జమిందార్ రాజావిశ్వసుందరం భార్య రాణిగారు పేపరులో అమ్మకావాలి అనే ప్రకటనను ఇస్తుంది. జమిందార్ద్వారా ఒకమగబిడ్డకు జన్మనిచ్చే అమ్మకావాలనే విచిత్ర ఒప్పందం జరుగుతుంది. మొదట్లో పద్మావతి అంగీకరించకపోయినా అమ్మగా, బిడ్డలపెంపకంకోసం మరోసారి అమ్మ అవ్వడానికి ఒప్పందాన్ని కుదుర్చుకుంటుంది. ఈ ఘటన ఆధారంగా రచయిత సి.యస్.రావు ఈ నవలకు అమ్మకావాలి అనే శీర్షికను నిర్ణయించారు. ఈనవలలో అమ్మగొప్పతనాన్ని త్యాగాన్ని అమ్మలోని ప్రేమను తెలుపుతుంది కాబట్టే అమ్మకావాలి నవలగా ఆవిర్భవించడం విశేషం.

### 5.2.3.పాత్ర సంబంధం కల్గిన శీర్షికలు:-

సాధారణంగా నవలారచయితలు తమ నవలల్లోని ప్రధాన నాయకుడిపేరునో నాయికపేరునో ఇద్దరి కలయికతోకూడిన పేరునో జంటవ్యక్తుల పేర్లు కలిసేట్లుగానో, నవలకు

శీర్షికలుగా పెడుతుంటారు. అలా పాత్రలపేర్లుతో సంబంధంకలిగివున్న పేర్లునో, ప్రధానపాత్రల పేర్లునో, ప్రధానపాత్రల వృత్తిని సూచించే పేరునో ప్రధానపాత్రల మనస్తత్వాన్ని, వ్యక్తిత్వాన్ని బట్టికూడా శీర్షికలు నిర్ణయించడం జరుగుతుంది.

సి.యస్.రావు కూడా పాత్రసంబంధంకలిగిన శీర్షికలు పెట్టిననవలలు మూడు ఉన్నాయి. అవి కమలమ్మ కమతం, రవళి, శివగంగ. ఇందులో ప్రధానపాత్రధారులు కమలమ్మ, రవలి, శివవుడు, గంగ.

కమలమ్మకమతం నవలలలో ప్రధానపాత్రధారి కమలమ్మ ఆమె కమతాన్ని కలిపి కమలమ్మ కమతం అయింది. పెద్దవ్యవసాయ భూభాగాన్ని కమతం అంటారు. కమలమ్మ ఆవిడపొలాలను కలిపి రచయిత కమలమ్మ కమతంగా నామకరణం చేసాడు. భూస్వామి కమలమ్మ కాస్తా కమలమ్మ కమతంగా మారింది. జీతగాడిని పాలేరనే కాకుండా కమతగాడని కూడా పిలుస్తారు. కౌలుకు లేక పాలికి సేద్యం చేయడాన్ని కూడా కమతం అంటారు. పాలేర్లు జీతానికి, భూస్వాములదగ్గర పనిచేయడం కౌలుకుపొలాలను తీసుకోవడం, ఎక్కువపొలాలు ఉంటే కమతాలు అని పిలుస్తుంటారు. కామత్ అనే శబ్దంనుండి కమతం ఏర్పడింది. ఈ పేరుతో కర్ణాటకలో ఇంటిపేరును కలిగినవారు ఉన్నారు. కమతం ఇంటిపేరుకలవారు మొదట ఆవాసం ఏర్పరుచుకోవటం, వలన ఏర్పడిన గ్రామం కమతంవారి పాలెం(అత్తోట శివారుగ్రామం, కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా ఆంధ్రప్రదేశ్) కమతంపాడు అనే పేర్లుగల గ్రామాలు వున్నాయి. కమలమ్మను, ఆమె కమతాన్ని లోబర్చుకోవాలని, ఆఊరి దుర్మార్గులయిన ముగ్గురు వ్యక్తులు చేసిన పన్నాగాలు కుతంత్రాలకు లొంగిపోవడంతో కమలమ్మ, కమలమ్మకమతం వారి స్వాధీనంలోకి వెళుతుంది. అందుకే ఈనవలకు కమలమ్మ కమతం శీర్షిక పాత్రసంబంధంతో చక్కగా కుదిరింది.

రవళి నవలలో ప్రధాననాయకుడు ఉండడు. ప్రధానపాత్రధారే రవళి.ఎక్కువగా నవలాకారులు ప్రధాననాయకుడు పేరుతోనే శీర్షికలను నిర్ణయిస్తుంటారు. కానీ స్త్రీవాదసాహిత్యోద్యమం ప్రవేశించిన తరువాత రచయిత్రులు నవలాలోకంలోకి ప్రవేశించి స్త్రీ పేర్లనే శీర్షికలుగా ఎక్కుగా ఎన్నుకోవడం జరుగుతుంది. సి.యస్.రావుగారుకూడా రచయిత అయివుండి నాయకుడి పేరులేకుండా నాయకుడి పేరును కాకుండా నాయికపేరునే శీర్షికగా పెట్టడం విశేషం. రవళి నవలమొత్తం రవళి అనే యువతియొక్క జీవితం ఎదురైన సంఘటనలతో ఎదిగినతీరును రచయిత శక్తివంతంగా చిత్రించాడు. అందుకే ఈ నవలకు రవళి అనే పేరు సార్థకంగా కనిపిస్తుంది.

శివగంగ నవలలో ప్రధాననాయకుడు శివుడు. ప్రధాననాయిక గంగ. వారిద్దరూ ప్రేమించుకుని పెళ్ళిచేసుకోవాలనుకుంటారు. కాని నాయిక తండ్రి,బాబాయిలు ఒప్పుకోకపోవడంతో ఇద్దరూ కలిసి గోదావరి పడవవేసుకుని పారిపోతుంటారు. గంగ కుటుంబీకులు మనుష్యులు వారివెంటపడి బంధించడానికి ప్రయత్నిస్తుంటే ఇద్దరూ కలిసి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంటారు. అందుకే రచయిత సి.యస్.రావు ఈనవలలోని శివుడు గంగ, పేర్లుకలిపి ఒక సమాసపదంగా మార్చి శివగంగ అనే శీర్షికను నిర్ణయించడం ఉపయుక్తంగా ఉంది.

### 5.2.4.వస్తు సంబంధం కలిగిన శీర్షికలు:-

రచయిత నవలల్లో పాత్రలు, సంఘటనలు,ప్రతీకాత్మకలు,భావాలకు అనుగుణంగా తన ఉద్దేశాలను ఆధారంగా చేసుకుని పాత్రలమనస్తత్వాలని వృత్తులనుబట్టి శీర్షికలను నిర్ణయించడం జరుగుతుంది. కానీ నిజానికి నవలలోని ప్రదానమైన కథావస్తువు ఆధారంగా శీర్షికానామకరణం చేయాలి. అప్పుడు ఆ శీర్షిక స్త్రీనొసటను ఉన్న కుంకుమవలే అందంగా శోభిల్లుతుంది.

సి.యస్.రావుగారు వస్తుసంబంధంగలిగిన శీర్షికలు పెట్టిన నవలలు ప్రేమమజిలీలు, సమాగమం.

ప్రేమమజిలీలు నవలలో ప్రేమ, మజిలీలు అనే విభిన్న అంశాలనుగురించి రచయిత అంతర్లీనంగా వివరించారు. ఇక్కడ ప్రేమ అనేపదం ఉదాత్తమై అర్థంలో వాడబడలేదు. ఇంగ్లీషులో సాధారణంగా వాడే లవ్ అనేమాటకు సమానంగా ఇక్కడ వాడబడింది. ప్రేమ లవ్ అంటే కామం మోహం అనే అర్థాలు చెప్పవచ్చు. మజిలీ అంటే సేదతీరటం, విశ్రాంతిని పొందటం, ప్రయాణంచేయటం, అనే అర్థాలు ఉన్నాయి.

ఇంగ్లీషు చదువులతో స్త్రీపురుషులు ఇద్దరూ పెద్దచదువులు చదవటంతోనో సాంఘిక వ్యవస్థలోని కొన్ని కొత్తమార్పులు వచ్చాయి. పూర్వం గ్రామాలకే పరిమితమైన చాలాకుటుంబాలు చదువులపేరుతో ఉద్యోగాలకోసం పట్నాలకు చేరుతున్నారు. పట్టణవాతావరణం అనగానే కొంత స్వేచ్ఛా, కొత్తలో ఆశ్చర్యంగా కనిపించే కొత్తనాగరికతను అలవర్చుకోవటం తప్పదు. నిత్యజీవిత విషయాలలో ఈ పట్టణీకరణం తెచ్చిన మార్పులు రెండురకాలుగా ఉన్నాయి. ఒకటి ఆర్థికసంబంధాలు కాగా, రెండవది సంఘంలో యువతీయువకులమధ్య పెరుగుతూ వస్తున్న పరస్పర ఆకర్షణకు సంబందించిన దానిని ప్రేమ అంటున్నారు. ఈ ప్రేమ అనేది సినిమాల్లో కనిపించే లవ్‌కు ఉన్న ప్రాముఖ్యాన్ని ఇస్తున్నారు. యవ్వనోద్రేకమైన ప్రేమను లవ్

ఎట్ ఫస్ట్‌సైట్ అనేది యువతీయువకుల సూత్రం.నూతన యవ్వనంలో ఎన్ని శారీరకంమై స్పందనదలు, మార్పులు రావడానికి అవకాశం ఉందో వాటినన్నింటిని లవ్‌గా చెబుతున్నారు.

ప్రేమమజిజీలు నవలలో ప్రధానపాత్ర నారాయణరావు క్రమంక్రమంగా ఆర్ధికంగా ఎదిగినవ్యక్తి. కాముకత్వం అధికంగా కలిగివుండి తన మోహవ్యాపార యాత్రలో కలిగిన అనుభవాలను మజిలీలుగా ఎంచుకున్నాడు. ఇందులో నారాయణరావు శృంగారనాయకుడిగా వర్ణించబడుతూ స్త్రీలతో పొందిన శృంగారపు అనుభూతులను మజిలీలుగా తనకుతానే వర్ణించుకోవడానికి కారణం తనకొడుకు తనలాగే విచ్చలవిడిగా తిరుగుతున్నాడని తెలుసుకుని అతనిలో మార్పురావాలని తన కథంతా చెబుతాడు. నిజానికి ఈ నవలకు నారాయణరావు చరిత్ర అనే పేరుపెట్టాలికాని ప్రేమమజిలీలు అనే శీర్షికను నిర్ణయించడంతో రచయిత సి.యస్.రావుగారి ప్రతిభ, విజ్ఞత, తేటతెల్లమవుతుంది.

ప్రేమ, మోహం, కామం, అనే మూడు మనిషిని వివాహబంధంలోనికి ప్రముఖంగా దించుతాయి. వీటిల్లో ప్రేమ ఉదాత్తమయినది. మోహం కామం తరువాత అంతస్తులు. ఆకర్షణ పోగానే కాముక శక్తి నశించగానే వాటిమీద ఆధారపడే వివాహాలు అంతరిస్తాయి. ఈమూడింటిలో దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనే విషయం మనుషుల వ్యక్తిత్వం పరిణితిమీద ఆధారపడుతుంది. పాశ్చాత్య స్త్రీపురుష సంబంధాల అనుకరణవాదం నేడు భారతదేశంలోనికి ప్రవేశించింది. భారతీయ వైవాహిక బంధంప్రమాదంలో పడే పరిస్థితి ఎక్కువగా కనిపిస్తుంది. వయస్సువచ్చిన అబ్బాయిలు అమ్మాయిలు స్వతంత్రంగా తమకాళ్ళమీద తాము ఆర్థికంగా నిలబడుతూ డేటింగ్‌లు, పార్టీలు, లవ్,సహజీవనం, అనే పేర్లుతో కలిసి బతుకుతూ పెళ్ళిళ్లుచేసుకుని కొంతకాలానికి విడిపోతున్నారు. యువతీయువకులు పెద్దల అంగీకరారం ఆమెదంలేకుండా సొంతంగా చేసుకునే ఏ పెళ్ళిళ్లు ఎక్కువకాలం నిలబడలేవనే విషయాన్ని గ్రహించలేకపోవడంతో ఆ ప్రేమపెళ్ళిలు విచ్ఛిన్నమవుతున్నాయి.

సి.యస్‌రావుగారి ప్రేమమజిలీలు నవలపేరు చదవగానే బలివాడకాంతారావుగారు రాసిన ఢిల్లీ మజిలీలు అనే నవలపేరు గుర్తుకు వచ్చింది.అలాగే మరికొందరు నవలాకారులు మజిలీలు పేరుతో మరికొన్ని నవలలు రాసారు. అవి పోతుకూచి సాంబశివరావు రాసిన ఏడు రోజుల మజిలీ, వీరాజి రాసిన తొలిమజిలీ నవలలు.

సమాగమం నవలలో సమాగమం అంటే కలయిక, కలిసిపోవుట, కూడివుండుట, ఐక్యంకావటం, అనే అర్థాలు ఉన్నాయి. ఈ నవలలో తల్లీకూతుళ్ళకలయిక ఒకటి, సాంప్రదాయక విశ్వాసాలకు మారుపేరుగా నిలిచిన కుటుంబం వేశ్యకుటుంబంలో పుట్టిన అమ్మాయిని కోడలిగా

కలుపుకోవటం, మరొకటి. ఈరెండూ విభిన్న ధృవాలకుటుంబాల కలయిక. వేశ్యగా జీవిస్తున్న తననీడ తనకూతురి భవిష్యత్తును కాటువేయకుండా ఉండాలని జాగ్రత్తపడి తన బిడ్డను దూరంచేసుకున్నప్పటికి అనుకోకుండా మళ్ళీకలిసే అవకాసం కల్పించినందుకు ఈ నవలకు సమాగమం అనే పేరును పెట్టినట్టు తెలుస్తుంది.

**5. 3.ప్రారంభాలు–ముగింపులు:–**

పూర్వకాలంలో అనగనగా ఒకరాజువుండేవాడు.అని కథలు, నవలలు, రాయటం ప్రారరంభిస్తే చదివేకాలంకాదిది.'ఏదో ఒక ఆకర్షణను కలిగించాలి.కథపఠనాశక్తిని ఉత్పత్తిచేయడానకి అసలు ఆరంభంఒక పెద్దఅవస్థ' అని మహాకవి శ్రీశ్రీ అన్నారు. అలాగే ముగింపు ఎంత సొంతపుగా ఉంటే పాఠకులలో అంత ఇంపుఅయిన ముద్రవేసుకుంటుంది ప్రారంభం ఉత్సుకతనుపెంచి చదివేటట్లుచేసే ముగింపు ఆ కథాసందేశాన్ని అందిస్తుంది. అసలు నవలపుట్టుకే పాశ్చాత్యగాలితగిలి జన్మించింది.

'కెవ్వుకేకవేసి ఆమె పక్కమీంచిలేచింది' అని సోమర్‌సెట్‌మామ్ అనేరచయిత ఒకనవలను ప్రారంభిస్తాడు. అదిఅతని మొదటినవలల్లో ఒకటి. ఆతర్వాత అతను చాలా నవలలు రాసిప్రపంచప్రఖ్యాతి సంపాదించేక ఎవరో అతన్ని ఇంటర్‌వ్యూ చేస్తూ 'ఆనవలమీరు అలా మొదలెట్టాలేమిటి? అని అడిగారు. దానికి సోమర్సెట్‌మామ్ఇచ్చిన వివరణ ఇలావుంది.నవలగాని కథగాని ఏక్షన్‌తో ప్రారంభిస్తే మంచిఫలితాలువస్తాయి. ప్రారంభవాక్యంవల్ల చదివేవాళ్ళు మనసులో ఎన్నో ప్రశ్నలు క్షణంలో ఉత్పత్తి అవుతాయి. ఆమె ఎందుకు కెవ్వునకేకవేసింది? పక్కమంచిలేచింది అంటే ఆపక్కమీద ఆమెకాక మరొకరెవరైనా ఉన్నారా? లేచింది నిద్రలోంచి లేచిందా? అదిరాత్రా? పగలా? ఇంట్లో పడుకుందా?మరెక్కడైనా?అని ఇంక చదువరికి ఆ ప్రశ్నలకి సమాధానాలు తెలిస్తే తప్ప అక్కణ్ణుంచి వెళ్ళలేని నిస్సహాయపరిస్థితిలో పడిపోతాడు. ఆనవలను ఎలాగైనా కొనుక్కునే, అద్దెకు తెచ్చుకునో చదవాలనే ఉత్సుకతను కల్గి ప్రలోభంలో పడిపోతాడు. అదంతారచయితకు లాభమే.

కావ్యమైనా, కథైనా, నవలైనా, నాటకమైనా కథావస్తువును చెప్పేటప్పుడు కథాప్రారంభం మధ్యభాగం, ముగింపు అనేమూడు రంగాలుంటాయి. అందుకేశ్రీశ్రీ 'ప్రారంభంనిర్వహణ ఉపసంహారం, ఇవే కళావస్తువు నాణ్యంచేసే నిఖషాలు అని తెలిపారు.

సి.యస్.రావుగారు తన నవలల్లో కథాప్రారంభాలను ఎలా చేసారో చూద్దాం.

కాంచనకుటీరం నవలలో "మానవచరిత్ర ఒక మహాప్రవాహం ఆ ప్రవాహానికి విసుగు విరామాలు లేవు.అలాగే విసుగు విరామాలకు అతీతంగా నిరంతరం ప్రవహించే జీవనది

గోదావరి. ఎక్కడపుట్టిందో అందరికి తెలుసుకగానీ ఎప్పుడు పుట్టిందో ఎవరికి తెలియదు. నాసిక్ పుట్టినిల్లంట, సాగరం మెట్టినిల్లంట, ఆ పుట్టినింటమధ్య ఈ మెట్టినింటమధ్య నిరంతరం ప్రయాణం ఈ ప్రయాణం పొడవునా ఆ ఒడ్డునా ఈ ఒడ్డునా ఎన్నో గ్రామాలు పట్టణాలు వెలిసాయి".అంటూ వర్ణనాత్మకమైన ప్రారంభం జరిగింది.

హంసమంజీరాలు నవలలో "మాధవగిరి అన్ని హంగులు గల పెద్దఊరు. ఆ ఊరికి ఉత్తరాన,తూర్పున యెత్తయిన కొండలు.కొండవాలుల్లో ఏపుగా యెదిగిన చిట్టడవులు. కొండకూ,వూరుకూ మధ్య పంటచేలు. దక్షిణాన విశాలమైన పంటచెరువు. పడమట వేణగోపాలస్వామి ఆలయం"అంటూ వర్ణనాత్మకమైన ప్రారంభం జరిగింది.

రాతిపువ్వునవలలో "రావూజీ డిస్పెన్సరీలో పేషంట్స్ వొత్తిడి తగ్గుముఖం పట్టింది. సిస్టర్‌రాణి స్ప్రింగ్‌డోర్ తోసుకుని బయటకు వచ్చి వరండాలో బల్లమీద కూర్చున్న ముగ్గురు రోగుల్లో ఒకరిని మీరురండని రావూజీగదిలోకి దారిని చూపింది".అంటూ పాత్రల పరిచయంతో ఆరంభమైయింది.

అమ్మకావాలినవలలో "నిండుపున్నమిరాత్రి కురుస్తున్న వెన్నెలలో ప్రకృతితడిసి ముద్దయి తడి బట్టల్లో ఉన్న వనకన్యలా వుంది.రోడ్డుకు ఒకపక్క ఎతైన కొండలు, మరొకపక్క వెన్నెలవెలుగులు చేరలేనంత అగాథం".అంటూ వర్ణనాత్మకమైన ప్రారంభం అవుతుంది.

కమలమ్మ కమతం నవలలో "రామాలయం అరుగుమీద పేకాట ముమ్మరంగా సాగుతుంది. పేకలోంచి ముక్క గుంజుకొని చేతిలోని ముక్కల్లో పెట్టుకున్నాడు మునసబు". అంటూ సంఘటనాత్మకమైన ఆరంభం జరిగింది.

రవళినవలలో "చుట్టూ ఎతైన ప్రహరిదానికి అవతల గోడనుఆనుకుని రకరకాల షాపులు రోడ్డుమీద రద్ది, లోపలకాలేజి వయస్సును గుర్తుచేస్తూ గుబురుగా ఎదిగిన చెట్లు". అంటూ వర్ణనాత్మకమైన ప్రారంభం అవుతుంది.

ప్రేమమజిలీలు నవలలో "జూలై 2, 1948 ఆదివారం సాయంత్రం విశాఖపట్నం సముద్రతీరాన ఇసుకలో తలకింద చేతులు పెట్టుకుని వెల్లకిలా పడుకున్నాను".అంటూ స్వగతంతో కూడిన సంభాషణాత్మకమైన ప్రారంభమైయింది.

శివగంగ నవలలో"పుష్యమాసం సంక్రాంతి దగ్గరపడుతుంది. చలిబాగా ముదిరింది. తూర్పుతెల్లవారకముందే కొంత వూరుమేల్కొంది.సాతాని జియ్యరుల చిడతల చప్పుడు".అంటూ పాత్రలపరిచయం కలిగిన ప్రారంభం అవుతుంది.

సమాగమం నవలలో "సాయంకాలమైయ్యింది. కాలేజి మేయిన్‌హాలుల్లోని గోడ గడియారం నాలుగు గంటలు కొట్టింది. మెయిన్‌హాలుల్లో చేరిన బి.ఎ విద్యార్థులు ఎం.ఎ విద్యార్థులు, బిఎస్సీ విద్యార్థులు, ఎమ్మెస్సీవిద్యార్థులు, వారివారి స్థానాల్లో కూర్చున్నారు". అంటూ సంఘటనాత్మకమైన ఆరంభం జరిగింది.

మహాకవి గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకంలో కూడా ప్రారంభం"సాయంకాలమైంది. పూటకూళ్ళపెద్దమ్మ ఇచ్చిన డబ్బులు డాన్సింగ్ క్లబ్బులో వాడేసాను. అని గిరీశం అంటాడు".

ఈవిధంగా సి. యస్. రావుగారి నవలల్లో ఎత్తుగడలను చూద్దాం.

పాత్రల పరిచయంప్రారంభంగల నవలలు – రాతిపువ్వు, శివగంగ.

సంఘటనాత్మకమైన ప్రారంభాలుగల నవలలు – కమలమ్మకమతం, సమాగమం.

సంభాషణాత్మకమైన ప్రారంభంగల నవలలు – ప్రేమమజిలీలు.

వర్ణనాత్మకమైన ప్రారంభంకల్గిన నవలలు – కాంచనకుటీరం,హంసమంజీరాలు, అమ్మకావాలి,రవళి.

**ముగింపు:–**

నవల, నాటకం, కథకు, ఎత్తుగడ, ఒక్కటేకాదు ముగింపుకూడా ముఖ్యమే. ప్రారంభాన్ని చూసే కాకుండా ముగింపునుచూసి కూడా సాహిత్యాన్ని చదివేవాళ్ళువున్నారు. అందుకనే రచయితలు సాధారణంగా ముగింపుతోకూడా ఒక సందేశవాక్యామో,సంతోషప్రసంగమో రాస్తారు. కొన్ని ముగింపుల్లో విషాదసూచికలు కూడా ఉంటాయి.

సి. యస్. రావుగారి నవలల్లోని ముగింపు వాక్యాలు పరిశీలిద్దాం.

కాంచనకుటీరం నవలలో క్రాంతిబాబుభారతి వివాహం చేసుకుని తమ దివాణాన్ని అనాథాశ్రయంగా మార్చుతాడు. 'రాజులుపోయారు, రాజ్యాలు పోయాయి. జమిందార్లుపోయారు. జమీలుపోయాయి. అందరూ జనంతోకల్సి జనంలో జనంగా కలిసిభారతీ, నేనూ మాకాళ్లమీద బ్రతకదల్చుకున్నాం. పెద్దలు కనక దివాన్‌జీని, కన్నతల్లిని కనుక నిన్నూ, నన్ను చూసిన మరుక్షణం నుంచీ కన్నబిడ్డకంటే మిన్నగా నన్ను ప్రేమించిన బాబాయిని, మనమడిగా ముద్దాడిన మానాయనమ్మ శ్రావణిని ఆశీర్వదించమని కోరుతున్నాను. మనసుంటే ఆశీర్వదించండి సెలవు అని క్రాంతి, భారతిని వెంటదీసుకొని కాంచనకుటీరం సింహద్వారం ఆఖరిసారిగా దాటాడు' ఇది సంభాషణాత్మకమైన ముగింపు.

హంసమంజీరాలు నవలలో కృష్ణమరాయుడి చేతతాళికట్టించుకుని దేవదాసిరాధ మరణిస్తుంది. అప్పుడు చివరిఘడియల్లో నాచేత నీమెడలో తాళికట్టించుకుని సంస్కర్తనుకూడా చేసావు. ఏదీ ఒక్కసారి నీ ముఖం నన్నుచూడనీ అంటూ కృష్ణమరాయుడు రాధముఖం తన గుండెలమీదనుంచి తనవైపుకు తిప్పుకున్నాడు. తృప్తిగా స్థిరనిద్రలో మునిగిపోయిన రాధముఖాన్ని చూసి వణుకుతున్న పెదవులతోరాధకు మాత్రమే వినపడేలా రాధా అని పిలిచి ఆమెను హృదయానికి హత్తుకున్నాడు. ఇది సంఘటనాత్మకమైన ముగింపు.

రాతిపువ్వునవలలో మంజులను ప్రేమించి పెళ్ళాడతానని ఇంటికివచ్చిన మోహన్‌కు తన కుటుంబపరిస్థితిని వివరించి తిరిగి పంపించివేస్తుంది. "త్యాగం తనబాధ్యత నిర్వర్తించడానికి మంజులరూపంలో, తనవాళ్లకోసం ఇంటికి తిరిగివచ్చింది ఒంటిరిగా! మంజుల కలకాలం అందరికోసం ఒంటరిగానే ఉండిపోయింది. ఇదివస్తుసంబంధమైన ముగింపు.

అమ్మకావాలి నవలలో పద్మావతికిభర్త చనిపోవడంతో ఇద్దరికొడుకుల్ని పెంచిపెద్దచేసి ప్రయోజకుల్ని చేయడానికి అమ్మగా మరొక బిడ్డకు జన్మనిస్తుంది. ఈవిషయం సమాజానికి తెలిస్తే తనబిడ్డల్ని చిన్నచూపుచూస్తారని శ్వాసవిడుస్తుంది. ప్రయోజకులై వచ్చిన బిడ్డలిద్దరూ 'తల్లిగా నీఋణం తీర్చుకున్నావు బిడ్డలుగా మేము నీరుణం తీర్చుకోనివ్వకుండానే వెళ్ళిపోయావా అంటూ వెక్కివెక్కి ఏడుస్తారు. తమకోసం అమ్మపెద్దింటితో సంబంధంపెట్టుకుందికానీ, యెటువంటి సంబంధయో వారిద్దరికీ అంతుచిక్కలేదు. పెద్దింట్లో అమ్మపెట్టుకున్నసంబంధానికి ఫలితంగా ఆ ఇంటవిరిసిన వువ్వు అమ్మతోబాటే అదేక్షణంలో రాలిపోయిందని వాళ్ళిద్దరికీ తెలియదు. ఇది విషాదాత్మకమైన ముగింపును కల్గివుంది.

కమలమ్మకమతం నవలలో యజమాని కమలమ్మ స్వార్థానికి బలైన పాలేరురాయుడు ఎవరికీ కన్పించకుండా ఆ ఊరినుండి వెళ్ళిపోతాడు. దీనికోసం "చాలాకాలంగా పొంచివున్న ముగ్గురు గుంటనక్కలకీ (ప్రెసిడెంట్, మున్సబు, ఆచారి) చివరకు కమలమ్మ కమతం గుప్పిట్లో చిక్కాయి. కృష్ణుడిలా బ్రతకరా అని చిలక్కిచెప్పినట్టు చప్తేవిన్నాడుకాదు రాయుడు రాముడిలాగే బతుకుతానని అడవులపాలైపోయాడు. కమలమ్మకమలతం మనపాలయ్యింది. మధ్యగుమ్మం తెరవాలిపోయింది అన్నాడు ఆచారి. ఇది సంభాషణాత్మకమైన ముగింపు.

రవళినవలలో రవళిని మోసం చేయాలనుకున్న రవినుండి తప్పించుకుంటుంది. చివరకు ఆ రవే సహాయంకోసం రవళిముందు మోకరిల్లుతాడు. అప్పుడు రవళి మనిషిఎదగనప్పుడు కొన్ని వస్తువులకు విలువనిస్తాం, ఎదిగాక వాటిసంగతి పట్టించుకోకపోవచ్చు. వాటిఅవసరం లేకపోవచ్చు అని చెప్తుంది. రండి రవిగారూ! నాగురువునూ, గురుపత్నినీ, నాకాబోయే శ్రీవారినీ పరిచయం చేస్తాననుకుంటూ ముందడుగువేసింది రవళి. ఇదివస్తుబంధం కల్గినముగింపు.

ప్రేమమజిలీలు నవలలో నారాయణరావు జీవితం మొత్తం స్రీలలత్వాన్ని కల్గియున్నానని అలా తనకొడుకు మురళి వుండరాదని తన కథంతాచెప్తాడు. తండ్రి తాగుబోతూ, తిరుగుబోతూ, అయిన తనకొడుకు నీతిమంతుడుకావాలని కోరుకోవడం, తల్లిపచ్చివ్యభిచారి అయినా తన కూతురు మంచి ఇల్లాలు కావాలని కోరుకోవడం సహజం.న కాని మనిషిని మార్చేవి పరిస్థితులూ, పరిసరాలు అని అనుకున్నాడు మరళీ.ఇది సంభాషణాత్మకమైన ముగింపు.

శివగంగనవలలో శివుడుగంగ ప్రేమించుకుంటారు. దానికి గంగవైపు తండ్రిబాబాయిలు ఒప్పుకోకపోవడంతో ఇద్దరూకలిసి గోదావరిలో పడవలో పారిపోతూ ఆత్మహత్యచేసుకుంటారు. గంగనాయనమ్మ వారిద్దరిచావుకు తన కొడుకులిద్దరే కారణమని తిడుతుంది. అప్పుడు అంతా అనుకున్నారు మనస్సులోనే వాళ్ళిద్దరూ ఎక్కడున్నా బతికుంటే బాగుండునని! అంతమందీ వాళ్ళు బ్రతికే వుండాలని మనస్పూర్తిగా కోరుకుంటూంటే వాళ్ళుబతికే వుంటారు.ఎక్కడో! ఇది విషాదాంతమైన సంభాషణాత్మకమైన ముగింపు.

సమాగమం నవలలో వేశ్యపారిజాతం తననీడ బిడ్డమీదపడరాదని చిన్నప్పుడు తనకూతురిని వేరొకరికి ఇచ్చివేస్తుంది.ఆబిడ్డ పెద్దదయి కోడలిగా ఒక ఉన్నతకుటుంబంలోకి వేళుతుంది.ఆ పెళ్ళికి గాయకురాలిగా ఆతల్లిరావడంతో ఆతల్లీకూతుళ్ళు కలుసుకుంటారు. అప్పుడు “రంగరంగ వైభవంగా జరిగిన ఆపెళ్ళికి ఊరంతా ఆహ్వానితులై అందరిముఖంలోని ఆనందంపరవళ్ళు తొక్కుతుంది”.అనే చివరి మాటలతో ఈ నవల పూర్తి అవుతుంది.కాబట్టి ఇది సంఘటనాత్మకమైన ముగింపును కలిగివుంది.

సి.యస్.రావుగారి నవలల్లో వున్నటువంటి ముగింపు వాక్యాలను జాగ్రత్తగా పరిశీలించిన పిదప కింది విధంగా ముగింపు చేసిన నవలలను వర్గీకరించడం జరిగింది.

సంఘటనాత్మకమైన ముగింపుగల నవలలు:- హంసమంజీరాలు, సమాగమం.

విషాదాత్మకమైన ముగింపుగల నవలలు:-అమ్మకావాలి, శివగంగ.

వస్తుసంబంధంగలిగిన ముగింపునవలలు:- రవళి, రాతిపువ్వు.

సంభాషణాత్మకమైన ముగింపుగల నవలలు:-కాంచనకుటీరం,కమలమ్మకమతం, ప్రేమమజిలీలు.

## 5.4.సన్నివేశాల శిల్పం:-

నవలల్లో ఇతివృత్తం ఎంతముఖ్యమో దానికి అనుగుణంగా సన్నివేశాన్ని కల్పించి రాయడం అత్యంతముఖ్యం.ఎందుకంటే ఆనవల చదువుతున్న పాఠకుల మనస్సుకు హత్తుకునేలా ఉండాలన్నా లేకపోతే ఆనవలద్వారా ఆలోచన రేకెత్తించాలన్నా సన్నివేశకల్పనలు

ఉండాలి. అదికూడా అందరినీ ఆకట్టుకునే విధంగా ఉండాలి. పాత్రలచుట్టూ ఉన్న పరిసరాలుకాలం,వాతావరణం అన్నీకలిపి ఉమ్మడిగాసన్నివేశం అవుతాయి.

జీవితాన్ని కథగా మలిచే సాహిత్యప్రక్రియనవల. రచయిత నవలల్లో చూపించే సన్నివేశాలు సహజంగా నిజజీవితానికి దగ్గరగా ఉండాలి. అంటువంటిసంఘటనలనే రచయిత సన్నివేశాలుగా చిత్రిస్తాడు. సంఘటనలు పాత్రలు ప్రవర్తించేతీరు సన్నివేశకల్పనతో ముడిపడి ఉంటాయి. రచయిత తానుతీసుకున్న వస్తువుకూ చెప్పేపాత్రలకూ, సన్నివేశకల్పనకు, సంబంధించిన దేశ,కాల పరిస్థితులను చెప్పడం మర్చిపోకూడదు. సన్నివేశం అంటే అక్కడ కల్పించబడిన వాతావరణం, పరిస్థితులు, పాత్రలు వాటిప్రవర్తన ఇవన్నీకూడా సన్నివేశకల్పనతో ముడిపడి వుంటాయి. సన్నివేశంలో ఏదోఒక స్థలం నిర్ధేశిస్తారు. వాతావరణం సన్నివేశకల్పనకు అనువుగా ఉండాలి. సన్నివేశకల్పన, వాతావరణం ఇవన్నీకూడా ఒకవరుసక్రమంలో ఉండేటట్లు రచయిత చూసుకోవాలి. సన్నివేశాలను రచయిత తనకళాకౌశలంతో నేర్పుతో, ఓర్పుగా, చిత్రించి పాఠకుల, మనస్సులో మర్చిపోలేని ముద్రపడేటట్లు చేయగల్గితే అతి ఉత్తమ నవలగా ఏర్పడుతుంది.

కథావస్తువును అర్థంచేసుకోవడానికి సమాచారాన్ని యిచ్చి అనుభవించడానికి అవసరమైన మూడ్‌ను సృష్టించుకోవడానికి సాధారంణంగా వాతావరణకర్తవ్యం. అనివల్లంపాటి వెంకటసుబ్బయ్య అభిప్రాయపడ్డారు. రచయిత నవలలోని సన్నివేశాలను చిత్రించేటప్పుడు పరిచయంలేని కొత్తప్రపంచాన్ని అనుభవంలోకి తీసుకురావడంతోపాటుగా ముందుగానే పరిచయం ఉన్నపాత్రప్రపంచాన్ని పాఠకుడితో ఆలోచింపచేయాలి.

రచయిత ఎవరైనా తనుచెప్పే కథల్లో నవలల్లో నాటకాలలో విలక్షణమైన సంఘటనల్ని చొప్పించుకోలేకపోతే అతనికి పాఠకులప్రేమాభిమానలు దొరకవు. సంబంధం కల్గివున్న సంఘటనలు కథకిప్రాణం.సన్నివేశాల్లో సహజత్వం, కృత్రిమత్వం కూడావాటిపాత్రలను అవి పోషిస్తాయి. ఇతివృత్తం రచనాక్రమంలో రచయిత సన్నివేశాలు కొన్నింటిని ఊహించుకోవాల్సి వస్తుంది. అలా ఊహించుకుని కథకి ఉపాంగాలుగా నియమించుకునే సన్నివేశాలు రచయితని పాఠకులకి దగ్గరగా తీసుకువెళ్లాయి. సన్నివేశాల నియామకం కథాకథన రచనాశిల్పంలో ఒక ముఖ్యమైన అవసరం. కొన్నిసన్నివేశాలుగాని సంఘటనలుగాని ఒక్కొక్కప్పుడూ ప్రధానకథకి సంబంధించని పిట్టకథలుగా కూడా వుండవచ్చు.

సహజంగా నవలాకారుడు తననవలా రచనలో సుదీర్ఘమైన ఇతివృత్తాన్ని కల్గివున్నప్పుడు ఎన్నో సన్నివేశాలను సృష్టించుకుంటూ నవలారచనను మునుముందుకు కొనసాగిస్తాడు.

సుదీర్ఘమైననవలను పాఠకుడు ఏకబిగిన చదివేటప్పుడు కాస్త విరామాన్ని కల్గిస్తాడు. అదేనాటకంలో అయితే అంకాలు, రంగాలుగా ఉండిపాఠకులను కాస్త ఊపిరిపీల్చుకునే అవకాశం కల్పిస్తారు. అలానే నవలకు కూడా విరామాలను కల్గించే భాగాలు వుంటాయి.వాటిని సన్నివేశాలుగా గుర్తించవచ్చు. అలావిరామాలను ప్రతినవలాకారుడు చేయాల్సిన బాధ్యతవుంది. అలాగే సి.యస్.రావుగారుకూడా తనవలల్లో విరామాలుగా చెప్పబడే సన్నివేశాల కల్పనలు సృష్టించారు.

కాంచనకుటీరంనవల 232 పేజీలగ్రంథంఅందులో 30 విరామాలు భాగాలున్నాయి. నవలమొత్తంలో 45 ప్రధాన సన్నివేశాలున్నాయని తెలుస్తుంది.అవి

1. కాంచనకుటీర దివాణం వర్ణనతో ప్రారంభమైన నవల ఆదివాణం జమిందార్‌గా క్రాంతిబాబు నియామకం చేయటం.

2.క్రాంతిబాబు తనకు కన్నతల్లి ప్రేమలభించలేదని బాధపడేసన్నివేశం

3.స్రవంతి తనగురించి ఆ దివాణం గురించి కొడుకు క్రాంతిబాబుకు తెలపటం.

4.దివాన్‌జీ రాఘవయ్య కొత్తగా జమిందార్ అయిన క్రాంతిబాబుకు ఆదాయం ఖర్చులు గురించి మాట్లడం.

5.క్రాంతిబాబుకు తనముత్తాత గొప్పతనాన్ని గురించి దివాన్‌జీ చెప్పటం.

6.క్రాంతిబాబు తనస్నేహితుడు రఘుకు విదేశాలలో చదువుకోసం ధనసహాయం చేయటం.

7.క్రాంతిబాబు తన తాతరాజశేఖరం నాయనమ్మ రాజేశ్వరిల గురించి దివాన్ చెప్పటం.

8.రాజశేఖరం రాజేశ్వరి దాంపత్య జీవితం గురించి తెలియబడింది.

9.నెలలునిండిన రాజేశ్వరికీ సీమంతం జరిపించి పుట్టింటికి తీసుకెళ్లగా రాజేష్‌కు జన్మనివ్వటం.

10.రాజశేఖరం రాజేశ్వరి దంపతులు కాశ్మీర్‌యాత్రకు వెళ్ళటం. అక్కడ పరిచయం అయిన శ్రావణిని తమవెంట దివాణానికి తీసుకురావటం.

11.శ్రావణి ఆ దివాణం పద్దతులు చూసి ఆశ్చర్యపోవటం.రాజేశ్వరి రెండోకాన్పులో చైతన్యకు జన్మనిచ్చి మరణించటం.

12.భార్యవియోగంతో రాజాశేఖరం వున్నప్పుడు శ్రావణిని దగ్గరచేయడానికి దివాణ్‌జి ప్రయత్నం చేయటం.

13.రాజశేఖరం శ్రావణిలు బాగాచేరువకావటం.

14.రాజశేఖరం శ్రావణిలు మద్రాస్‌లో గడపటం.

15.శ్రావణినెలతప్పి ఆడబిడ్డను ప్రసవించగా, ఆ బిడ్డను తీసుకుని రాజశేఖరం దివాణానికి చేరటం.

16.ఆ ఆడపిల్లకు కళ్యాణి అనే నామకరణాన్ని దివాన్‌జీ పెట్టడం.కళ్యాణి ఆ దివాణంవారసులైన రాజేష్, చైతన్యలతో కలిసిమెలిసి అన్యోన్యంగా వుండటం.

17.రాజేష్ చిత్రలేఖనం, చైతన్య పాఠశాలలో విద్యాభ్యాసం, కళ్యాణి సంగీత, విణను నేర్చుకోవటం.

18.రాజశేఖరందగ్గరకు విజయపురిరాజా తనజిల్లాబోర్డు ప్రెసిడెంట్ పదవికోసం సహకారం అందించమని అడగటానికి రావటం.ఆ ప్రాంతంలో రాజారాజశేఖరం పేరుమీద కాలేజీ స్థాపనకు ఒప్పుకోవటం.కాలేజినిర్మాణం పూర్తికావటం.

19.ఆకాలేజిలో చైతన్య,స్రవంతీలు క్లాస్‌మేట్స్‌గా వకృత్త్వపుపోటీల్లో పోటీపడటం.స్రవంతి మెట్టమీద కాలుజారి పడ్డప్పుడు చైతన్యహాస్పటల్‌కో చేర్పించటం.

20.రాజేష్‌గొప్ప చిత్రకారుడుకావటం. దివాణంలో కళ్యాణిబొమ్మగీస్తూ ఆమె అందానికి ముగ్ధుడై ముద్దుపెట్టుకోవడంతో తండ్రి, గన్‌తో కళ్యాణినీ చంపబోగా, దివాన్‌జీ అపిస్తాడు. ఆమర్నాడు నుండి కళ్యాణి దివాణంలో కన్పించటం లేదనిరాజేష్ బాధపడటం.

21.కళ్యాణిని చంపివేస్తానని దివాన్, రాజశేఖరంతోచెప్పటం.

22.రాజశేఖరాన్ని ఆకాలేజి వార్షికోత్సవానికి ప్రిన్సిపాల్ ఆహ్వానించటం.

23.కాలేజి వార్షికోత్సవంలో ప్రధానఅతిథిగా పాల్గొన్న రాజశేఖరం బహుమతులు అందిస్తూ స్రవంతి తెలివితేటలను మెచ్చుకోవటం, ఆమె తల్లితండ్రిని పిలిపించి సంబంధం కుదుర్చుకోవటం.

24.స్రవంతీ ఆ వివాహానికి ఒప్పుకుని భర్తగా చైతన్యను ఊహించుకోవటం.

25.పెళ్ళిశుభలేఖలో రాజేష్ పేరువుండటంచూసి స్రవంతి ద్రిగ్భాంతి చెందటం. తండ్రి ఇచ్చినమాటప్రకారం మౌనంగా స్రవంతి ఉండిపోతుంది.

26.రాజేష్, స్రవంతిల వివాహం జరగడం.

27.తొలిరాత్రి గదిలో స్రవంతిని పట్టించుకోకుండాత రాజేష్ బొమ్మగీస్తుండటం.

28.రాజేష్ గురించి దివాణ్‌జీ అన్ని విషయాలు స్రవంతికి వివరించటం

29.చైతన్యతన అన్న రాజేష్ భార్య స్రవంతి గురించి తండ్రి దగ్గర మాట్లాడటం.

30.చైతన్య వ్యసనపరుడుకావటం, స్రవంతీచేతిలో చెంపదెబ్బతినడంతో ఆ దివాణం వదిలివెళ్ళిపోవటం.

31.చైతన్య ఆచూకీకోసం దివాన్‌జీ వెతికించటం.

32.రాజేష్ నిద్రలోలేచి తోటలో కళ్యాణి వున్నపుట్లగా భ్రమించి మాట్లాడటం.

33.స్రవంతి తనరూపాన్ని కళ్యాణిలా మార్చుకుని భర్తకు దగ్గరై నెలతప్పటం.

34.స్రవంతి మగబిడ్డ క్రాంతిబాబుకు జన్మనివ్వటం. ఆ దివాణం వదిలిపెట్టివెళ్ళిన రాజేష్ బొంబాయిలో మరణించటం, ఆ శవాన్ని తీసుకొచ్చి కర్మకాండ జరిపించడం జమిందార్‌గా స్రవంతి అధికారాలు చేపట్టడం.

35.దివాన్‌జీ చెప్పిన తన ముత్తాత తాత, తండ్రి, బాబాయి, తనపుట్టుక గురించి అన్నివిషయాలు క్రాంతిబాబు తెల్సుకోవటం.

36.క్రాంతిబాబు తనదివానంలో తన పూర్వీకులు వున్నగదులన్నీంటినీ పరిశీలించటం. తనవంశం వల్ల శ్రావణి,కళ్యాణిలు అనాథలైనారని తెల్సుకోవటం.

37.క్రాంతిబాబు తనతల్లి దగ్గరికివెళ్ళి కొడుకుగా ఒడిలోతలపెట్టుకొని ఆప్యాయంగా మాట్లాడుకోవటం, క్రాంతిబాబు మద్రాస్‌కు వెళ్ళటం.

38.క్రాంతిబాబు మద్రాస్‌లో తనగెస్ట్‌హౌస్‌లో దిగి భారతికి వైరిచ్చి మద్రాస్ రప్పించటం, స్టేషన్‌నుండి తనకారులో భారతిని తీసుకురావటం.ప్రేమించుకున్న వారిద్దరూ పెళ్ళిచేసుకోవటం, కోసం భారతి కుటుంబసభ్యులతో మాట్లాడాలనిక్రాంతిబాబు, భారతిలు ఊటికి వెళ్ళటం.

39.భారతిక్రాంతిబాబును వాళ్లింటికి తీసుకెళ్ళి తనప్రేమనుగురించి తల్లితోచెప్పటం.

40.క్రాంతిబాబు తన కుటుంబంగురించి తాతముత్తాత తండ్రి గురించి భారతి కుటీంబీకులకు వివరించటం.

41.భారతి కుటుంబీకులైన తల్లికళ్యాణి, అమ్మమ్మ శ్రావణి, బాబాజీ చైతన్యలు, తన వంశీకులవల్ల అన్యాయం కాబడ్డావారని క్రాంతిబాబు తెల్సుకోవటం.

42.క్రాంతిబాబు, భారతి వివాహానికి శ్రావణి ఒపుకోకుండా ఆ వంశీకులను తూలనాడటం, ఆ సమయానికి దివాన్‌జీ రావటం.

43.క్రాంతిబాబు భారతిల వివాహంకోసం రాయబారిగా చైతన్యస్రవంతీని కలవటం, ఆవిడ ఒప్పుకోకపోవటంతో తిరిగి చైతన్యఊటికి చేరటం.

44.దివానీ రాఘవయ్య తమ దివాణం వల్ల అన్యాయంకాబడిన వారినందర్ని ఒకచోటుకి చేర్చి, చైతన్యవారిదగ్గరుండి వారి యోగక్షేమాలు చూడటం.

45.విజయదశమినాడు దివాణంలో దానధర్మాలు కార్యక్రమం జరగటం,అప్పుడే క్రాంతిబాబు, భారతిలు వివాహం చేసుకునిరావటం,ఆదివాణం జమిందారులవల్ల ఎందరో అనాథలు అయ్యారని అందరికీ తెలియజెప్పి దానినిమార్చి తామిద్దరూ సామాన్యజనుల్లా బతకడానికి క్రాంతిబాబు నిర్ణయించుకోవడంతో నవల ముగుస్తుంది.

హంసమంజీరాలు నవల 228 పేజీలు 55 భాగాలున్న గ్రంథం.నవల మొత్తంలో 67 సన్నివేశాలు కన్పిస్తున్నాయి.

1.మాధవగిరి పట్టణంలో వేణుగోపాలస్వామి దేవాలయవర్ణన,ఆవేణుగోపాలస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ ఏర్పాటుకోసం తల్లి పార్వతమ్మతో కొడుకు కృష్ణమరాయడు మాట్లాడటం.

2.కృష్ణమరాయడు వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాట్లుచూడటం.

3.వేణుగోపాలస్వామి విగ్రహాన్ని శిల్పి విష్ణుశర్మ చెక్కడం,దానిని చూడటానికి పూజారి కృష్ణమరాయడు రావటం.

4.కోనేరులో ఇద్దరు పడుచులు దేవదాసీ రాధగురించి మాట్లాడటం.

5.ఆలయానికి భక్తులు కొత్త విగ్రహాన్ని దర్శించుకోవటం

6.రాధతొలిసారినృత్యాన్ని తయారవటం.

7.దేవదాసీరావు నృత్యాన్ని చూసిఅందరూ మెచ్చుకోవటం, కృష్ణమరాయుడుతన పులిగోరుపతకం బహుమతిగా ఇవ్వగా వీరేంద్రరావు నోట్లడబ్బు కట్టలుచల్లడం

8.కృష్ణమరాయుడు తనమనస్సులో రాధను స్మరించటం

9.కోనేటి దగ్గర కృష్ణమరాయుడు రాధను కలవటం.

10.కృష్ణమరాయుడు, రాధ ఇంటిలో ఏకాంతంగా వుండటం.

11.రాజావీరేంద్రరావు తన దివాన్‌ను పురోహితుడిని రాధకన్నెరికం కావాలని ఆమెతల్లి వద్ద రాయబారం పంపటం.

12.కృష్ణమరాయుడిదగ్గర ఏకాంతంలో రాధ నృత్యం చేయటం

13.కృష్ణమరాయుడు రాధను ఉంచుకున్నాడని ఊరంతా చెప్పుకుంటటున్నారని తల్లిపార్వతమ్మకు తెలపటం.

14.ఆవిషయం గురించి పార్వతమ్మ, పూజారిని కలిసి మాట్లాడటం

15.కృష్ణమరాయుడు రాధను వివాహం చేసుకుంటానని రాధకు బాసచేయటం.

16.కామాక్షమ్మ, కూతురులక్ష్మి కలిసి వదిన పార్వతమ్మ ఇంటికి రావటం, కృష్ణమరాయుడు లక్ష్మిలవివాహంగురించి ఇద్దరూ మాట్లాడుకోవటం.

17.కామాక్షమ్మ తనకూతుర్ని పెళ్ళిచేసుకోమని కృష్ణమరాయుడ్ని అడగ్గా ఇష్టంలేదని చెప్పటం.

18.కృష్ణమరాయుడు రాధ ఏకాంతగా ఉన్నప్పుడు మేనకావిశ్వామిత్రుల కథ చెప్పుకోవటం.

19.గుడిలో లక్ష్మీ రాధలు ఒకరినొకరు చూసుకోవటం.

20.పూజారి సలహాను అనుసరించి పార్వతమ్మ రాధ దగ్గరికి వెళ్ళడానికి నిర్ణయించుకోవటం.

21.గుడిలో పార్వతమ్మ తనకొడుకు ఒక ఇంటివాడు కావాలని దానికి నీవే ఒప్పించాలని రాధ దగ్గర మాటపుచ్చుకోవటం.

22.పార్వతమ్మ గుడిలో జరిగిన సంభాషణను కామాక్షమ్మకు చెప్పటం.

23.ఇచ్చినమాటకోసం రాధ,తనదగ్గరికి వచ్చిన కృష్ణమరాయుడ్ని మీఆవిడ హంసమంజీరాలు కావలని కోరటం.

24.కృష్ణమరాయుడు లక్ష వివాహానికి ఒప్పుకోవటం, ముహూర్తం పెట్టించటం,రాధచేత నల్లపూసలు గుప్పించటం జరుగుతుంది.

25.కృష్ణమరాయుడు లక్ష్మీల పెళ్ళి వైభవంగా జరగటం.

26.కృష్ణమరాయుడు తొలినాటిరాత్రి భార్య హంసమంజీరాలు తీసుకుని బయటకువెళ్ళటం.

27.హంసమంజీరాలు తీసుకుని వచ్చినకృష్ణమరాయుడిదగ్గర వాటిని తీసుకుని తన ఇంటినుండి అతన్ని రాధ పంపించటం.

28.మూడు రాత్రులు కృష్ణమరాయుడు గదిలోలేదని లక్ష్మీతన తల్లి అత్తకు చెప్పడం

29.కామాక్షమ్మ గుడిలో రాధను, పూజారిని కూడా నానావిదాలుగా తిట్టడం.

30.తనబద్దరాధ మాటవినడంలేదని తల్లిపుష్పావతి బాధపడటం, రాధ కృష్ణమరాయుడికాపురం దిద్దాలని అనుకోవటం.

31.కృష్ణమరాయుడు ఎప్పుడు కావాలంటే అప్పుడు రాధ ఇంటికి వెళ్ళటం.

32.కృష్ణమరాయుడు తనపైన ద్వేష&ంరావాలని రాధతన ఏకాంతమందిరంలోకి వీరేంద్రరావుతో వుండటం, అదిచూసి అసహ్యించుకుని కృష్ణమరాయుడు ఇంటికి వెళ్ళటం.జరిగిన విషయం చెప్పడంతో అవమానిస్తావా అంటూ తిట్టుకుంటూ వీరేంద్రరావు వెళ్ళిపోవటం.

33.కృష్ణమరాయుడు రాధలు ఇద్దరూ మనసులు చెదిరి బతకడం.

34.కృష్ణమరాయుడు ఎప్పుడూ రాధ ఇంటికి వెళ్ళరాదని నిర్ణయించుకోవటం.

35.ధర్మకర్తగా కృష్ణమరాయుడు శ్రీకృష్ణజన్మాష్టమికి ఆలయంలో ఏర్పాట్లు కోసం వెంకటశెట్టి దగ్గర అప్పుచేయటం.

36.పార్వతమ్మ కోరికమేర రాధ వాళ్ళి:ంటికి వచ్చి లక్ష్మీలో మార్పును తీసుకువచ్చి కృష్ణమరాయుడి దగ్గరచేయటం.

37.పార్వతమ్మ, లక్ష్మీలు రాధ గొప్పతనం గురించి చెప్పుకోవటం.

38.లక్ష్మీనెలతప్పి శాంతికి జన్మనివ్వటం, మరో రెండేళ్ళకు నాగార్జునను కనడం

39. వీరేంద్రరావు మోసంతో కృష్ణమరాయుడి పొలాన్ని రాయించుకోవటం, కామాక్షమ్మ మరణం, ఈవరెండు విషయాలు తెల్సి పార్వతమ్మబెంగతో చనిపోతుంది.

40.కృష్ణమరాయుడు పేదవాడై కుటుంబాన్ని ఆలయవ్యవహారాన్ని అప్పులుచేసి నడిపించటం

41,దొమ్మరివాళ్ళ కళాప్రదర్శన జరుగుతుంది.

42.వెంకటశెట్టి తన అప్పుతీర్చమని రోడ్డుమీద కృష్ణమరాయడ్ని నిలదీయటం.

43.రాధ తన బంగారం అంతాఇచ్చి కృష్ణమరాయుడి అప్పును వెంకటశెట్టి దగ్గరతీర్చటం.

44.రాధ గుడిలో కృష్ణమరాయుడిని చాటుగా చూడటం.

45.గుడిలో పూజారితో, రాధ కృష్ణమరాయుడి గురించి అడగటం.

46.చీకటివేళలో గుడినుండి వస్తున్న రాధ భీముడిపై దొంగలు దాడిచేయగా కృష్ణమరాయుడు కాపాడటం.

47.లక్ష్మీకి వ్యాధిచేయగా పట్నానికి తీసుకెళ్ళిడాక్టరుకు చూపించి తీసుకురావటం.కొద్దిరోజులకు లక్ష్మీ చనిపోవటం, లక్ష్మీ తన మంగళసూత్రాలు ఒక ఉత్తరాన్ని రాధకు అందించటం.

48.కృష్ణమరాయుడు వేణుగోపాలస్వామి ఆలయంలో యాగంఏర్పాటు చేయటం.అక్కడ శాంతి రూపాన్ని చూసిన రాజా చంద్రశేఖరం తన ఇంటికోడలుకావాలని పూజారితో మాట్లాడడం.

49.రాజాచంద్రశేఖరం మనమడు కిషోర్‌తో కృష్ణమరాయుడికూతురు శాంతితో వివాహం నిశ్చయించటం.

50.కూతురుపెళ్ళికోసం వున్న పొలాన్ని కృష్ణమరాయుడు అమ్మటం.

51.కృష్ణమరాయుడు కూతురుపెళ్ళికోసం తెచ్చినడబ్బులో సగంతుఫాన్‌కారణంగా గుడిసెలు పోయిన పేదవారిని ఆదుకోవటం కోసం ఖర్చుచేస్తాడు.న

52.మిగిలిన డబ్బును గుడిలోని ధ్వజస్థంభం పున:ప్రతిష్టకోసం ఖర్చుచేస్తాడు.

53.కృష్ణమరాయుడు తన ఇంటిని అమ్మడానికి సిద్ధపడటం.

54.శాంతి పెళ్ళికోసం పూజారి రాధకు వివరించడం

55.రాధ తన పొలాన్ని ఇంటిని వెంకటశెట్టికి అమ్మివేయటం.

56.రిజిస్ట్రార్ ఆఫీసులో రాధ పొలం ఇల్లు అమ్మినట్టుగా పూజారి సాక్షిగారావడంతో వెంకటశెట్టి ధైర్యంగా ఉండటం.రాధ ఆ డబ్బును శాంతిపెళ్లికి వాడమని పూజారికి ఇవ్వడం.

57.శాంతి తన అత్తింటినుండి చీరలు నగలు, పంపించారని తండ్రితో చెప్పడం.

58.రాధ ఇచ్చిన ధనాన్ని పూజారి తీసుకువచ్చి శాంతిపెళ్ళికోసం కృష్ణమరాయుడికి ఇస్తూ తన మేనల్లుడు అప్పుగా ఇచ్చాడని అబద్దం చెప్పడం.

59.కిషోర్ శాంతిల పెళ్ళి ఘనంగా జరగటం.

60.తొలిసారిగా శాంతి అత్తవారింటికి బయలుదేరటం.

61.రాజవీధిగుండా మేనాలో, అత్తారింటికి వెళ్తున్న శాంతి, దారిమధ్యలో వున్నరావుఇంటికి వెళ్తుంది.రాధ తన దగ్గరవున్న హంసమంజీరాలు శాంతిపాదాలకు పెడుతుంది.

62.వేణుగోపాలుని జన్మాష్టమి సందర్భంగా పండుగ ఏర్పాట్లుచేస్తుండగా ఆ పండుగ రోజున ఉ ఊరిగుండా కలెక్టర్ వెళ్తున్నాడని తాసీల్దారు, ఇన్‌స్పెక్టర్ ఆ కార్యక్రమాన్ని వాయిదా వేయమని కృష్ణమరాయడికి చెప్పటం.

63.వేణుగోపాలుని రథోత్సవం జరిగేవీధిలలోనే కలెక్టర్‌రావటం, జనంపైతుపాకీలు ఎక్కుపెట్టడం, కృష్ణమరాయుడు దానిని ఆపించి, కలెక్టర్‌తో ధైర్యంగా మాట్లాడటం జరుగుతుంది.దానికి ముగ్ధుడైన కలెక్టర్ ఆ ఉత్సవంలో పాల్గొని అతిథిగా కృష్ణమరాయుడి ఇంటికి రావటం.

64.కలెక్టర్ రాబర్ట్‌సన్‌దొరకు దుబాసీ, రామన్నపంతులు, కృష్ణమరాయుడి తాత, ముత్తాలగురించి వారిదానధర్మాలుగురించి వివరించడం.

65.కృష్ణమరాయుడు ఇంటికివచ్చిన అతిథులకు ఆతిథ్యంకోసం తనవేలిఉంగరాన్ని తాకట్టుపెట్టివిందు ఏర్పాటు చేయటం.

66.కలెక్టర్ ఆ చుట్టుప్రక్కల గ్రామాలకి జమిందార్‌గా కృష్ణమరాయుడ్ని నియమించటం.

67.జమిందార్‌గా కృష్ణమరాయుడు గుడికి రాగా రాధను చూడటం.కూతురిశాంతి , పూజారిద్వారా రాధ తన కోసంచేసిన త్యాగాలు తెలపటం చివరగా కృష్ణమరాయుడు, రాధ మెడలో తాళికట్టగా రాధ చనిపోవడంతో నవల ముగుస్తుంది.

రాతిపువ్వు నవల 72పేజీలున్న గ్రంథంకాగా అందులో 20భాగాలున్నాయి. 28.సన్నివేశాలున్నాయి.

1. డాక్టర్ రావూజితో,హాస్పటల్ మోహన్‌రావు మాట్లాడటం.

2.రంగారావు నాటకం రిహర్స్‌లో మంజులను తిట్టడానికి మోహన్‌రావు తిరగబడటం, తర్వాత రావూజీ రావడంతో సద్దుమణిగి రిహార్సల్స్‌ను చేయటం.

3.మంజుల మోహన్‌రావులు ప్రేమించుకోవటం.

4.మంజుల తతాను ప్రేమించిన మోహన్‌రావు కోసం నువ్వుతూ మాట్లాడాలని నిర్ణయించుకోవటం.

5.నాటకం రిహర్స్‌ల్ మంజుల, మోహన్‌రావు మరింత దగ్గరఅవటం, సినమాకి వెళ్ళదామని నిర్ణయించుకోవటం.

6.సినిమాలకోసం మంజుల అందంగా రడీఅవటం తర్వాత చీరొకటి మంజులకు ఇవ్వటం.ఇద్దరూసినిమాకు వెళ్తూంటే చూసి ఆనందపడటం.

7.మోహన్ మంజులలు సినిమాచూసి మోహన్‌గదికివెళ్ళటం,తర్వాత మీనాఇంటికివెళ్ళి మీనాను సినిమారంగంలోకి వద్దనిమంజుల చెప్పటం.

8.నాటకంపోటిల్లో స్క్రూటీనీ షోప్రదర్శించాక మంజుల తనవూరు వెళ్ళటం.

9.రావూజీ ఇంటికివచ్చి మీనాతల్లి రకరకాలుగా మంజులదుర్భాషలాడటం.

10.రావూజీ పోటీల్లో తన నాటకం సెలెక్టుకావడంతో రిహెర్స్‌ల్స్‌కోసం మంజులను తీసుకుని రమ్మని మోహన్‌ను పంపిస్తాడు.

11.మంజుల తన కథంతా రావూజీ చెప్పటం.

12.మంజుల చిన్నప్పుడు పడ్డకష్టాలు తండ్రివ్యసనపరుడుకావటం అన్నింటిని తెల్పటం.

13.ఆకలిబాధలను తట్టుకోలేక మంజుల తమ్ముళ్ళు చెత్తకుండీల్లో అన్నంతినటం.

14.తండ్రికి జబ్బు చేయగాడబ్బుకోసం మంజుల తన పెద్దమ్మ వాళ్ళింటికి వెళ్ళగా రజనీని చూసిఆశ్చర్యం చెందటం.

15.రజనీతన బాబాయికి డబ్బులిచ్చి తనవెంటమంజులను బొంబాయికి తీసుకువెళ్ళటం.

16.బొంబాయిలో వేశ్యాగృహంలో మంజుల బిక్కుబిక్కుమంటూ గడపటం.జాకీతోమాట్లాడిరజనీ మోసం తెల్సుకోవటం.ఆరాత్రి అక్కడినుండి పారిపోయి పోలీసుల రక్షణ పొందటం.

17.మంజుల పోలీసులసహాయంతో విజయవాడ చేరి అరుణాటీచర్ ఇంటికి వెళ్ళి ఆశ్రయం పోందుతుంది.

18.అరుణా తమ్ముడు సహాయంతో నాటకాలలో నటిగా మంజులగా వెలుగులోకి రావటం.

19.కొంతకాలానికి మంజులనుచూసి ఆమెతల్లి ఇంటికి తీసుకువెళ్లటం.అక్కడికి అక్కభర్త రావుడు రావటం, మంజులఅందాన్ని చూసి మోజుపడి భార్య బిడ్డను కన్నందుకు పుట్టింటికి పంపటం.

20.చెల్లెలిమీద అసూయతో శారద ఇల్లు వదిలిపోవటం, కొంతకాలానికి గంగతో ఇంటికిచేరటం.

21.రావూజీ మోహన్ మంజులకు వివాహంచేస్తానని చెప్పడం. మోహన్‌ను పెద్దఆఫీసర్ కావాలని ఉద్యోగానికి బాగా చదవమని ప్రోత్సహించటం.

22.మోహన్ మంజులలు ప్రేమించుకుంటున్నారని తండ్రికృష్ణమూర్తికి తెలపటం.

23.మంజుల తాను మోహన్‌ను పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నానని తల్లికి చెప్పగా కష్టంగానే ఒప్పుకోవటం.

24.మోహన్ ఐ.పి.యస్.కు సెలెక్టు కావటం ట్రైనింగ్‌కు మంజులదగ్గరుంతడి పంపిస్తుంది.

25.కృష్ణమూర్తి రావూజీ ఇంటికి చేరి మంజులఅడ్రస్సు తీసుకుని అన్ని విషయాలు తెల్సుకుంటాడు.

26.కృష్ణమూర్తి విజయవాడ చేరితెల్సిన ఇన్‌స్పెక్టర్‌కు మంజుల అడ్రస్సుఇచ్చిరావటం.

27.రిహార్సల్స్ చేసుకుని వస్తున్న మంజులను ఆపి, పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్ళి, కటకటాల్లో వేయడం, మంజుల అందాన్నిచూసి అక్కడే అత్యాచారంచేయడం.

28.మోహన్ ట్రైనింగ్ పూర్తిచేసుకుని ఉద్యోగిగా మంజుల ఇంటికివెళ్ళగా తన కుటుంబంకోసం పెళ్ళిచేసుకోనని చెప్పి పంపివేయడంతో నవల ముగుస్తుంది.

అమ్మకావాలి నవల 53పేజీల గ్రంథం,20భాగాలు22 సన్నివేశాలు వున్నాయి.

1.ఇంజనీర్‌గా వాసు జీపులో అరకులోయ ప్రాంతానికి వెళ్ళటం.

2.వాసు ఇంజనీర్‌గా డ్యాంప్లానుగీయాల్సిన వర్క్‌స్పాట్‌కు వెళ్ళి గిరిజనపెద్దతోమాట్లాడటం.

3.గోవిందరావు రాత్రికి వాసుకు విందుభోజనం ఏర్పాటు చేయటం.

4.వాసు తన వర్క్‌స్పాట్‌లో ఎత్తైన కొండపైన ఇంటినినిర్మాణం చేయించుకుని అక్కడనుండి తన ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను పూర్తిచేయడానికి రాత్రి, పగలుతేడాలేకుండా ఇంజనీర్‌ప్లాను తయారుచేయటం.

5.నాగపంచమి రోజు అడవిలో పుట్టలో పాలుపోయడానికి వచ్చిన పద్మావతిపై పులిదాడిచేయబోతుంటే వాసు తుపాకీతో దానిని కాల్చి రక్షించటం.

6.గోవిందరావు వేసిన టెండరునుప్రభుత్వం ఆమోదంతెల్పగా తన దగ్గర ఉన్నడబ్బుసరిపోదని బాధపడ్తుంటే భార్యకనకమహాలక్ష్మి అప్పుకోసం అప్పలస్వామి దగ్గరకు వెళ్ళటం.

7.గోవిందరావు అప్పుకోసం అప్పలస్వామి దగ్గరకు వెళ్ళటం.

8.డబ్బుకోసం గోవిందరావు తన చెల్లెపద్మావతినిచ్చి అప్పలస్వామికొడుకు నరసింహంతో పెళ్ళినిర్ణయం చేయటం.

9.పద్మావతికి ఆ పెళ్ళిఇష్టంలేకపోవడంతో వాసుదగ్గరికి వెళ్ళితనను పెళ్ళిచేసుకోమని అడగటం.

10.పెళ్ళి మండపంలో పెళ్ళికూతురులేదని అప్పలస్వామి మనుషులు గోవిందరావు ఇంటిలో నానాహంగామా చేయటం.

11.పెళ్ళిచేసుకుని పద్మావతి వాసులు జీపులో వస్తుండగా గోవిందరావు మనుషులు దాడిచేయటం, పోలీసులు వచ్చి రక్షించటం.

12.వాసు పద్మావతిలకు ఇద్దరుకొడుకులు పుట్టడంతో వారిద్దరూ అన్యోన్యంగా వుండటం.

13.గోదావరిపై రోడ్డురైలు బ్రిడ్జి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్‌గా వాసు నిలబడటం, అక్కడకూలీలలను

రక్షించపోయి గడ్డరుకింద వాసుపడి హాస్పటలో చేరాక చనిపోవటం.

14.పద్మావతి తన కొడుకులు రవి, చంద్రలు చదువులకోసం ఇల్లుఇంటిలో వస్తువులు అమ్మి చదివించటం, ఇళ్ళల్లో పనులుచేయటం చివరకు అమ్మకావాలి ప్రకటన చూడటం.

15.రాజా విశ్వసుందరం భార్య రాణీ గారు పేపర్లో ఇచ్చిన అమ్మకావాలి ప్రకటన చూసిపద్మావతి వెళ్ళటం.రాణీగారు తన భర్తద్వారా వారసుడ్ని కనివ్వాలని పద్మావతిని కోరగా మొదట ఒప్పుకోకపోవటం.

16.పద్మావతిని భర్తవున్నప్పుడు చెల్లెమ్మా అనిపిలిచిన ఆనందం దగ్గరకు ఫీజుకు డబ్బులు పంపమని కొడుకులు రాసిన ఉత్తరం తీసుకుని వెళ్ళటం. అతను ఆ వరసలు పర్మినెంటు అనుకుంటే ఎలాఅంటూ కొడుకులుగా భావించి చేస్తాననడంతో పద్మావతికి కోపంతో వెనుదిరుగుతుంది.

17.పద్మావతి మరల కొడుకులు అర్జంటుగా డబ్బులను మనియాడర్ చేయమని పంపిన టెలిగ్రామ్‌తో బిడ్డలకోసం తాను ఏమైపోయినా పర్వాలేదని నిర్ణయం తీసుకోవడం.

18.రాణీగారు దగ్గరికి వెళ్ళి చిత్రమైన కాంట్రాక్టును పద్మావతి ఒప్పుకోవటం.

19.రాణీగారు తన పురోహితుల చేత ముహుర్తం పెట్టించి రాజావిశ్వసుందరంకు,పద్మావతికి మూడురాత్రులు ఏర్పాటుచేయటం.

20.పద్మావతి నెలతప్పాక తన కొడుకులు రవి, చంద్రలను చూడటానికి వెళ్ళటం.

21.నెలలు నిండిపద్మావతి ఒక మగబిడ్డకు జన్మనిచ్చాక పుట్టిన బిడ్డను చూడకుండా పాల్విప్వకుండా చేయడం. పద్మావతిని బాగా పరిశీలించిన కళ్యాణి రాత్రిపూట బిడ్డను తెచ్చి పొత్తిళ్ళలోవేసి కాసేపువుంచి తీసుకెళ్ళటం.

22.పద్మావతి మనోవ్యథతో మరణించడం.కొడుకులు ప్రయోజకులులై తిరిగిరావటం, తల్లిమరణానికి కారణం వారిద్దరికీ తెలియకపోవడం. చివరకు జమిందార్ దగ్గర పుట్టిన బిడ్డ ఆ క్షణంలో చనిపోవడంతో నవల ముగుస్తుంది.

కమలమ్మ కమతం నవల 98పేజీలు,19 భాగాలు కల్గి 35 సన్నివేశాలున్నాయి.

1.రామాలయం అరుగులమీద ప్రెసిడెంట్ వెంకటయ్య,మున్సబురంగారావు, పూజారి అప్పలాచారి, ముగ్గురూకలిసి పేకాట ఆడటం.

2.ఉగాదినాడు యజమాని కమలమ్మ ఇచ్చిన కొత్తబట్టలు పాలేరు రాయుడు కట్టుకొని పాలేరురాయుడు కట్టుకొని పొలం వెళ్ళటం.

3.రాయుడు పొలంలో కొత్తఉగాదికి పనులు చేసిరావటం, ఉగాదిపండుగ గురించి వివరించటం.

4.ఆచారిభార్య నాంచారమ్మ ఉగాదినాడు పచ్చడి, గారెలు వండటం, కొన్నిచాకలికి పెట్టడం.
5.పెద్దలు రాయాలయంలో పంచాంగశ్రవణం వినటం, అందరూవెళ్ళిపోయాక ముగ్గురు కలిసి పేకాటాడటం.
6.ప్రెసిడెంట్, మున్సబు, ఆచారిల గురించి చెప్పడం, ఆముగ్గురు రాయుడ్ని వెక్కిరింపుగా మాట్లాడటం, ఇంటికొచ్చి రాయుడు యజమానిదగ్గర బాధపడటం.
7.కమలమ్మ భర్తరాయలు చనిపోవటం, పుట్టినకొడుకుకోసం అధికారాన్ని చేపట్టడం.
8.రాయుడు ఇంటికివెళ్ళగా అమ్మమ్మ పుత్రమ్మ మరదలురత్తితో సరసాలు ఆడటం.
9.గుడివెనుక ఆచారి, మంగమ్మలు కలిసుండటం, తర్వాత ప్రెసిడెంట్ మున్సబ్‌లతో ఆచారి మందుపార్టీ ఏర్పాటుచేయటం.
10. నరసింహం తమదగ్గర అప్పుతీసుకున్నట్లుగా రెండు దొంగప్రాంశరీ నోట్లు ప్రెసిడెంట్, మున్సబు, రాయించుకోవటం.
11.రాయులుదగ్గర వెంకటయ్య సహాయకునిగా, వుండటం, రాయలు మరణంలో వెంకటయ్య ప్రెసిడెంట్ అయిన ఎన్నోఅకృత్యాలకు తెరతీయడం.
12.పొలంలో రాయుడు రత్తిల సరసాలు ఆడటం.
13.రాయుడికి యజమానిని మోసగించి సొంతిల్లుకట్టుకోవచ్చని పూజారికి చెప్పటం, రాయుడు 'దేవుడిమనిషిగా వుండే మీలాంటివారు' ఇలాంటిలుచ్చా పనులు చెప్పరాదని చివాట్లు పెట్టడం.
14.కమలమ్మ కొడుక్కి జర్వం రావడంతో పూజారివచ్చి మందుఇవ్వటం.
15.అన్ననరసింహం రాసిచ్చిన నోట్లుకు కమలమ్మ డబ్బులు ఇచ్చి అప్పుతీర్చటం, ప్రెసిడెంట్ తీసుకోవటం.
16.నరసింహం కమలమ్మలు అన్నా చెలెళ్ళుగా వున్నజీవితం తెలపటం, కమలమ్మ పెళ్ళిజరిగిన విధానం తెలియజేయటం.
17.కమలమ్మ తన భర్తంటిగౌరవం అన్ననరసింహం వల్ల పోతుందని గ్రహించి ఇరవైవేలుడబ్బు లిచ్చి ఇంటినుండి పంపివేయటం.
18.నరసింహం ఆ డబ్బుల్తో నగరం చేరిపేకాట ఆడుతూ బేబిదగ్గరకు చేరటం.
19.రాయుడు రత్తీలు ఏటిగట్టున కూర్చుని కబుర్లు చెప్పుకోవటం.మర్నాడు రత్తివాళ్ళింటికి వెళ్లిపోవటం.
20.కమలమ్మ తన కొడుకును పట్నంలో బడిలో చేర్పించటం.
21.నరసింహం బేబీలు కలిసి నగరాలలోగుర్రం రేసుల్లో పాల్గొనటానికి వెళ్ళటం.అక్కడ

22.బాగాడబ్బులు సంపాదించి నరసింహాన్ని పార్టీపేరుతో బేబి, చలపతిలు కలిసిచంపటం.

23.కమలమ్మకు, రాయుడికి మధ్య అపార్థాలు సృష్టించాలని ప్రయత్నాలు అన్నీ విఫలంకావటం.

24.రాత్రివేళ కమలమ్మ తన పొలాలను చూడటానికి వెళ్ళటం.అక్కడ పాముబారినుండి ఆమెను రాయుడు రక్షించడం.

25.కమలమ్మ నిద్రలో రాయుడితో గడిపినట్లు కలకనటం.

26.ఒకరాత్రి కమలమ్మ గుడిలో పాయురావడంతో భయంతో అరవటం, రాయుడువచ్చి ఆ పామును బయటికి పంపటం.ఆరాత్రి ఆగదిలోనే రాయుడుకింద పడుకోవటం.

27.ప్రెసిడెంట్, చాకలిమంగమ్మద్వారా కమలమ్మ మధ్యరాయబారం నడపటం.దానితో కమలమ్మ చేతిలోమంగమ్మ చెప్పుదెబ్బలు తినటం.

28.తన అమ్మమ్మ చావుబతుకుల్లో ఉందని రాయుడు రత్నంను పెళ్ళాడటం.

29.మంగమ్మ ఊరంత కమలమ్మకు, రాయుడు అక్రమసంబంధం ఉందని పుకార్లు పుట్టించడం, ఆ విషయం రత్నంకు తెల్సి భర్తను నిలదీయటం.రాయుడు చాకిరేవురదగ్గర మంగమ్మను కొట్టడం.

30.మంగమ్మను హత్య చేసింది రాయుడేనని రుజువులు కావడంతో పోలీసులుఅరెస్టు చేయగా మంగమ్మ కొడుకు తన తల్లిని హత్య చేశానని పోలీసులముందు లొంగిపోవటం.

31.కమలమ్మ పొలంలోని పంటకుప్పను ప్రెసిడెంట్ తగలబెట్టించినప్పుడు రాయుడు దానిని ఆర్పేప్రయత్నంలో ఒళ్లంతాకాల్చుకోవటం, రాయుడి గాయాలకు కమలమ్మ దగ్గరుండి చూసుకోవటం.

32.కమలమ్మ పశువులపాకలో గేదె ఈనడానికొచ్చిందని ఆరాత్రికి అక్కడే వుండమని రాయుడికి చెప్పడం.ఆరాత్రి రత్నంకు పురుటినొప్పులతో బిడ్డ అడ్డంతిరగి మరణించటం, మర్నాడు ఇంటికి వెళ్ళగా, రాత్రిమనిషిని పంపామని, నీవు లేవని కమలమ్మ చెప్పిందని చెప్పటం, నారయ్య పాలేర్లజీవితం అంతా యజమానుల కోసమేనని అనుభవాన్ని వివరించటం.

33.రాయుడు తన భార్య మరణానికి కమలమ్మే కారణం అని కత్తి పట్టుకుని ఆ ఇంటికి వెళ్ళి తిట్టి బెదిరించటం, తర్వాత తాను పెంచిన అరటి, చెరకు తోటలను నరికివేసి ఎవరికీ కన్పించకుండా వెళ్లిపోవటం.

34.రాయుడి యొక్క కోపాన్ని చూసి కమలమ్మ భయంతో వణికికోతూ ఫిట్సువచ్చి పడిపోవటం.వైద్యం పేరుతో ఆచారి ఆమె ఇంటిలోకి ప్రవేశించటం,

35.ఆచారి, ప్రెసిడెంట్, మున్సుబ్‌లు రోజుకొకరు కమలమ్మకు తైలమర్ధన వైద్యం చేయాలని వెళ్ళటం, ముగ్గురూ కలిసి రాయుడిగురించి మాట్లాడుకోవడంతో నవల పూర్తవుతుంది.

రవళి నవల 86పేజీలు 10 భాగాలువుండి 16సన్నివేశాలున్నాయి.

1.రవళి తన స్నేహితురాళ్ళతో కలిసి సినిమాచూసిరావటం, కాసేపుపార్కులో కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుని ఎవరి ఇళ్ళకు వారువెళ్ళిపోవడం.

2.రవళి తన స్నేహితురాళ్ళతో క్లాసుఅయ్యాక లంచ్‌చేయటం, తర్వాత రచయిత రవిరాసిన ఉత్తరాన్ని రవళి చదవటం.

3.రవళి తనకు ఇష్టమైన రవిని కలవటంకోసం చక్కగా అలంకరించుకుని హోటల్‌కు వెళ్ళటం.

4.హోటల్ లో రవళి తో తన రచనలగురించి రవి ఎంతోగానో ముచ్చటించటం రచయిత అనుభవాలకు, రచనల్లోని వస్తువునుగురించి చర్చించుకోవటం.

5.రవళి రచయిత రవితో సహాకాలేజిఫంక్షన్‌కు హాజరుకావటం, రవిమాటలకు విద్యార్థులు ముగ్ధులు కావటం, ఆటోగ్రాఫ్‌ల పేరుతో అమ్మాయిలు రవిని చుట్టుముట్టడం.మరల రవళి, రవితో కలిసిహోటల్‌కు రావటం.

6.రవళి రయిచతగా రవి ఆరాధించటం తెల్సుకున్నరవి అనుభవించాలనుకోవటం, దానితో రవళి ధైర్యాన్ని చూసిరవి ఈఘటన ఆధారంగా నవలరాస్తానని చెప్పటం.

7.రవి కొత్తగా రాస్తున్న నవలలో రవళి రవిలమధ్యజరిగిన విషయాలను సన్నివేశాలుగా రాయటం.నవలాంతంలో నాయిక ఆత్మహత్య చేసుకున్నట్టుగా చిత్రించడంతో రవళికి పట్టరాని కోపంవచ్చి తన తప్పును తెల్సుకుని అతనికన్నా బాగా రచనలు చేయాలని నిర్ణయించుకుని చదవటం ఆరంభించడం.

8.రవళి తన స్నేహితురాలు కళ్యాణి ఆహ్వానంమేర ఆవిడపెళ్ళిరోజు కార్యక్రమానికి హాజరుకావటం, అక్కడ పూర్ణిమ అనే రచయిత పరిచయం కావటం.

9.పూర్ణిమకోరికమేర రవళి వారింటికి వెళ్ళి రచయితలు, రచనలు వంటి విషయాలగురించి విపులంగా చర్చించటం.

10.రవళిరాసిన తొలికథను పూర్ణిమ పత్రికకు పంపడం, అదిఅచ్చుకావడం,ఆ అచ్చులో తన పేరును తాత రాఘవేంద్రరావుకు చూపించటం, ఆయనకొన్ని సలహాలు ఇవ్వటం.

11.రచయిత్రిగా రవళి పేరుపొందటం, ఒకకాలేజి వార్షికోత్సవంలో అతిథిగా పాల్గొని అక్కడనుండి వక్తగా పేర్గాంచటం.

12.ఆరోగ్యం బాగోలేదని రాఘవేంద్రరావు దగ్గరే రవళి ఉండిపోవటం, రాఘవేంద్రరావు తన ఆస్తినంతా మనమరాలి పేరున మార్చటం, మరికొద్దిరోజులకే ఆయన మరణించడంతో పూర్ణిమ దంపతులు రవళికి అండగానిలబడి అన్ని కార్యక్రమాలు దగ్గరుండి చూడటం.

13.పూర్ణిమతోకలిసి రవళిని హైద్రాబాద్ తీసుకెళ్ళటం, రవళిసరదాగా ఎగ్జిబిషన్‌కు వెళ్ళగా అక్కడ మరో స్నేహితురాలు మంజూ కలిసివారింటికి తీసుకువెళ్ళడం, వాళ్ళ అన్నయ్య ప్రసాద్ తో రవళి పరిచయం అవటం.

14.రవళి ప్రసాద్‌లమధ్య బాగాపరిచయం పెరిగి వారివురు దగ్గరవ్వటం, అన్ని సాహితీ విషయాలను గురించి చర్చించుకోవటం, గోండులగురించి నవలరాయదలచి రవళి తోడుగాప్రసాద్‌ను తీసుకెళ్ళడం, అక్కడ అయిదురోజులు గడిపాక రాసిన రెండునవలలు రవళికి మంచిపేరును తేవడంతో ఇద్దరిమధ్య మంచి అన్యోన్యత కల్గటం.

15.రవళికి సాహిత్య అకాడమిఅవార్డు రావటం, ఆ ఫంక్షన్‌కు రవి రిపోర్టర్‌గా వచ్చి రవళిని కలవడం.

16.రవళి తనవెంట రవిని పెద్దపల్లికి తీసుకురావటం, తన ఆస్తిపాస్తులు, కారు,హోదాలన్నింటినీ చూపించటం, చివరకు తనకు కాబోయే భర్త ప్రసాద్‌ను గురవుగురపత్నీ శ్రీమతి పూర్ణిమలను పరిచయంచేయటంతో నవల ముగుస్తుంది.

ప్రేమమజిలీలు నవల 96పేజీలు 12భాగాలు 22 సన్నివేశాలున్నాయి.

1.విశాఖబీచ్‌లో నారాయణరావు పడుకొన్నప్పుడు క్లాస్‌మేట్ అభినేత్రిని నీళ్ళల్లో ఆడుకోవడంచూడటం.

2.గ్రామంనుండి నగరానికి వచ్చిన నారాయణరావు అమాయకత్వం తెలపటం.

3.క్లాసులో కస్తూరితో స్నేహం నారాయణరావుకు ఏర్పడటం, ఇద్దరూ సాంస్కృతిక పోటీల్లో పాల్గొనటం.

4.నారాయణరావుకు సాంస్కృతికకార్యదర్శిగా కాలేజివల్ల క్షన్స్‌ల్లా గెలుపొందటం.

5.నారాయణరావుకు అభినేత్రితో బాషాపరిచయం ఏర్పటడం.

6.నారాయణరావుకు బెజవాడసత్యవతితో తొలిమజిలీ అనుభవం పొందటం.

7.నారాయణరావుకు అభినేత్రితో రెండవ మజిలీ అనుభవంపొందటం.

8.నారాయణరావు తండ్రి ఆదేశంతో లక్ష్మీతో వివాహం జరగటం.

9.సాగర్ యూనివర్సిటీలో ఎం.ఎ చదవటానికి నారాయణరావు వెళ్ళటం.

10.నారాయణరావుకు, స్కాలర్ ఇందిరతో పరిచయంఏర్పడి, వాకింగ్‌కు,సినిమాలకు9 వెళ్ళటం.

11.తొలి సంవత్సరం పూరైశెలవులకు నారాయణరావు ఇంటికి రావటం, భార్యలక్ష్మీతో అన్యోన్యంగా వుండటం.

12.నారాయణరావు ఇందిరతో మూడవమూజిలీఅనుభవం పొందటం.

13.నారాయణరావు ఉద్యోగిగా చేరటం.హోదాఅధికారం,యజమానికి నమ్మకం కల్గించటం.

14.యజమాని మనమరాలు షీలాకు, నారాయణరావుకు ఫ్యాక్టరీవ్యవహారాలు అప్పగించటం, షీలా ఆటబొమ్మలా నారాయణరావును ఆడించటం.

15.షీలా తనవ్యాపారంలో వాటాను ఇచ్చివేసినారాయణరావును బయటికి పంపటం.కొత్తగా సొంతవ్యాపారాన్ని నారాయణరావు చేపట్టడం.

16.లక్ష్మీ గొప్పతనాన్ని షీలా,నారాయణరావుకు చెప్పే నాలుగువమజిలీ.

17.నారాయణరావు ఎరువుల కంపెనీకి పేరురావటంతో పెద్దవ్యాపారవేత్త కావటం, ఏజెన్సీషాపుఇచ్చిన వెంకటపతిరావు దాని ప్రారభోత్సవం నారాయణరావు చేతచేయించి ఆరాత్రి ముగ్గురు స్త్రీలతో పొందుకార్యక్రమం ఏర్పాటు చేయటం.

18.నారాయణరావు గెస్ట్‌హౌస్ వాచ్‌మెన్‌కూతురు లతను బలాత్కారించక లతచేతిలో అవమానం పొందటం.

19.నారాయణరావు ఉంపుడుగత్తెగా కిన్నెరను ఏర్పాటుచేసుకోవటం. ఆవిడంతోకలిసి తిరుపతి వెళ్ళటం. అక్కడ అతనిభార్యచూసి, ఇంటికి వచ్చి ఉత్తరంరాసి ఆత్మహత్య చేసుకోవటం.

20.నారాయణరావు నృత్యకారిణి కిన్నెరనాట్యాన్ని మెచ్చుకోవటం.

21.నారాయణరావు దగ్గరకు నీరజ అనే అమ్మాయివచ్చి తన కొడుకుమురళి మోసం చేసాడని చెప్పడం.

22.నారాయణరావు తన జీవితం మొత్తాన్ని కొడుకుమురళికి చెప్పటం.

శివగంగ నవల 107పేజీలు13భాగాలు 30సన్నివేశాలున్నాయి.

1.సంక్రాతి పండుగరోజు తెల్లవారుజామున అమ్మాయిలు ముగ్గులు వేయటం.

2.దొరయ్య తన జామతోటలో జామకాయలుకోసిన పోలిగాడి చేతిని విరిచివేయటం.

3.శివుడు మిషన్ తొక్కుతూ పాటపాడటం.దానికి స్నేహితులు హార్మోనియం వాయించటం.

4.గంగ, వర్ధనమ్మలు జాకెట్ ముక్కలుచిన్నాకు ఇచ్చి ట్రైలర్‌దగ్గరికి పంపటం.

5.వర్ధనమ్మ తనను ఇంటికి రమ్మని శివుడికి కబురుపెట్టిందని బయపడటం.

6.గంగ వేసిన ముగ్గునుచూసి జాకెట్‌మీద శివుడు డిజైన్‌గా కుట్టడం.

7.సింహాద్రి రత్తిని ఏలుకోవటంలేదని శ్రీరాములు పంచాయితీ తీర్పునివ్వటం.

8.దొరయ్య తన ఉంపుడుగతై పారిజాతం ఇంటికి వెళ్ళటం.

9.శ్రీరాములు ఇంటికి బావమరిది భూషణం రావటం.

10.గంగ డిజైన్ జాకెట్టులా తనకు కుట్టమని శివుడ్ని చుక్కమ్మ అడగటం.

11.నాగమ్మ తన మనమరాలు గంగ, మనమడు చిన్నాతో కలిసి తీర్థానికి వెళ్లడం, తిరుణాలలో ఎనబోతుబలిని ఇన్‌స్పెక్టర్ ఆపడం. అది గంగవైపుకు వస్తుండగా శివుడు వెళ్ళి కాపాడటం.రాత్రికి శివుడుదగ్గరికి గంగ చేరి ఒకరికి ఒకరు దగ్గరవ్వటం.

12.శివుడు గంగలు ఆనాటి తీయటి జ్ఞాపకాలు గుర్తుతెచ్చుకుంటూ గడపటం.

13.చుక్కమ్మ తనకు రుక్కోడితో పెళ్ళి చేయటం కోసం గంగను రాయబారం నడపమనికోరటం.

14.గంగ పండుగకు తన మేనమామ ఇంటికివెళ్లటం.చుక్కవిషయంలో దుక్కోడిని ఆటపట్టించటం.

15.గంగరాసిన ఉత్తరాలు శివుడు తల్లిశాంతమ్మ చూసి కొడుకును తిడుతూ బయపడటం.

16.శివుడు స్నేహితులతో సినిమాలకి వెళ్ళి వచ్చాక గంగ గదిలోకివెళ్ళటం.అక్కడ దొరయ్యపట్టుకుని చావబాది నదిలో పడేయటం.

17.దొరయ్య అన్న శ్రీరాములుతో రాత్రికూతురుగంగ, శివుడుతో వున్నాదనిచెప్పడందానికి తల్లి నాగమ్మ అడ్డుచెప్పడం.

18.శాంతమ్మ తన కొడుకు కన్పించటంలేదని శ్రీరాములు దగ్గరకు ఫిర్యాదు చేయటం.తర్వాత కొడుకు మీద బెంగతో పిచ్చిదికావటం.

19.గంగను మేనమామ ఇంటికి పంపి పెళ్లిసంబంధాలు చూడటం.

20.దొరయ్య వల్ల కడుపు వచ్చిందని చెప్పిన పారిజాతాన్ని అవమానించి వదిలేయగా బిడ్డకోసం బతకడానికి పారిజాతం నిర్ణయం తీసుకోవటం.

21.అందంగా ముస్తాబైయున్న భార్య వర్ధనమ్మను దొరయ్య చితకబాదటం.

22.నీళ్ళల్లో పడివున్న శివుడిని ఒడ్డుకు తెచ్చి కాపాడి ఒక ఇంజనీర్ చేరదీయటం.

23.దొరయ్య అన్నంలో ఎలుకలమందు పెట్టి శాంతమ్మను చంపటం.

24.శాంతమ్మ శవానికిచివరి క్షణంలో శివుడు వచ్చి తలకొరివిపెట్టడం.

25.దొరయ్య శివుడి ఆచూకీ చెప్పమని స్నేహితులను హింసించడం.

26.శివుడు గంగను కలవటంచూసిన భూషణం మనుషులు పట్టుకుని లంకలో బంధించటం.

27.గంగ చుక్కమ్మ సలహావిని తండ్రి బాబాయితో కలివిడిగా వుండటం.

28.చుక్కమ్మ చీరకట్టుకుని గంగ పెళ్ళిఇంటినుండి పారిపోయి శివుడిని చేరటం.

29.శివుడు గంగలు కలిసి పడవెక్కి గోదావరిలో పారిపోవడం.తన తండ్రిమనుషులు దొరక్కుండా వుండేందుకు నీళ్ళలో దూకి ఆత్మహత్య చేసుకోవటం.

30.శవుడు గంగలు ఎక్కడో ఒక చోట బ్రతికే వుంటారని అందరూ కోరుకునే సన్నివేశంతో నవలపూర్తవుతుంది.

సమాగమం నవల 90పేజీలు 9 భాగాలు 20సన్నివేశాలు.

1.అంతర్కళాశాలల సాంస్కృతిక పోటీలగురించి విదార్థులుకు ప్రిన్సిపాల్ తెలపటం.

2.రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలకు ఎంపికైన వారికి పోటీలస్వరూప స్వభావాలు చెప్పటం.ఎంపికైన విద్యార్థులందరూ సెలయేరుకు వెళ్ళటం.అక్కడ వేణు శ్రావణిలకు పరిచయం అవటం.

3.ఆపోటీల్లో వేణుశ్రావణిల టీమ్లు గెలుపొందటం.వారివురికీ ప్రెస్మీట్ ఏర్పాటు చేయటం.

4.ఆ పోటీల్లో ఆల్బమ్ను వేణు శ్రావణిలు తీసుకోవటం.

5.వేణ, తమకాలేజిలో ప్రిన్సిపాల్చేత ఇతర గురవులదగ్గర అభినందనలు పొందటం.

6.వేణు ఇంటికి చేరి తాత, నాయనమ్మ, తల్లితండ్రులకు తన ఆల్బమ్ను చూపించటం.

7.శ్రావణి ఢిల్లీకి చేరి మేనత్త మాణిక్యం,తండ్రి భీమశంకరంలకు పోటీల ఆల్బమ్ను చూపించటం.

8.ఆదినారాయణ తనకూతురు దుర్గను వేణుకు ఇచ్చిపెళ్లిచేయాలనుకోవటం.దానికి వేణు కాదనడంతో కోపంగా ఉండటం.

9.పక్కఊరి రామాలయం, సప్తాహకార్యక్రమానికి వేణుగోపాలరాయుడు తన కుటుంబసమేతంగా రావటం.పారిజాతం గానకచేరివిని ముగ్ధుడుకావడం.

10.వేణు విశ్వవిద్యాలయంలో స్కాలర్గా చేరటం.అక్కడ శ్రావణినిబీచ్లో కలవడం.

11.వేణు శ్రావణిలు ప్రేమించుకుని పెళ్లిచేసుకోవాలనుకోవడం.

12.భీమశంకరం, తనకూతురి వివాహం గురించి వేణుగోపాలరాయుడితో మాట్లాడటం. పెళ్లికుదుర్చుకోవటం.ఢిల్లీలో నిశ్చితార్థం జరగటం.

13.వేణుగోపాలస్వామి కళ్యాణానికి పారిజాతం గానకచేరి ఏర్పాటు చేయటం, వేణుగోపాలరాయుడు తన ఇంటిలోనే అతిథ్యం ఇవ్వడం.

14.స్నానాలగదిలో పారిజాతం గొలుసుదొరకగా దానినివ్వడానికి పారిజాతంఇంటికి వెళ్లిన సీతారామయ్యను పారిజాతం దేవుని మందిరం శ్రావణి ఫోటోనుచూసి అన్ని వివరాలు కనుక్కోవటం.

15.భీమశంకరం తన కథంతా చెప్పి శ్రావణి తనకూతురుకాదని పారిజాతం కూతురని చెప్పటం.

16.భీమశంకరం పోలీసుల బారినుండి పారిజాతాన్ని రక్షించడం.

17.పారిజాతం తనపుట్టుక, తనకు కూతురు జన్మించడం, ఆబిడ్డను భీమశంకరానికి ఇవ్వాల్సివచ్చిన సందర్భాన్ని భీమశంకరం వివరిచడం.

18.శ్రావణి తన పుట్టుక తెల్సుకుని గర్వంగా కన్నతల్లి, పెంచినతండ్రిల గొప్పతన్నాన్ని తెలపడం.

19.వేణు, శ్రావణిల వివాహం జరపటం.ఆ వివాహానికిపారిజాతం గానకచేరి ఏర్పాటుచేయటం.
20.తల్లికూతుళ్ళు కలవటం. అందరూ ఆనందంగా ఉండే సన్నివేశంతో నవల ముగుస్తుంది.

**5.5.వర్ణనల శిల్పం:-**

నవలను రాయడంలో కథాకథనం, సన్నివేశకల్పనలు, ఎంతముఖ్యమో వర్ణనలు కూడా అంతేముఖ్యం. తన మనోనేత్రాలద్వారా దర్శించిన రమణీయ దృశ్యాన్ని కవిమాటలరూపంలో వివరించి చెప్పడమే వర్ణన. ఒకసాధారణ వ్యక్తి దర్శించలేని, దర్శించినా వివరించి చెప్పలేని, చెప్పినా రమ్యంగా రసవంతంగా చెప్పలేనికవి వాగ్వ్యాపారమే వర్ణన. ప్రతిసాధారణవ్యక్తిలోనూ ఈ వర్ణన సహజంగా వుంటుంది.ఇరువురు వ్యక్తుల పరస్పర సంభాషణల్లో ఒక అపరిచిత వ్యక్తినో, వస్తువునో వివరించి చెప్పాల్సిన వచ్చినప్పుడు అందరికీ తెలిసిన ఫలానా వ్యక్తిలాగా అనోచ ఫలానా వస్తువులాగా అనో వివరించి చెప్పడం చూస్తుంటాం.ఇది వర్ణనయొక్క ప్రాథమిక ధర్మంగా చెప్తాం. ఒక దృశ్యాన్ని మాటలరూపంలో ఒక విషయాన్ని విపులీకరించడం లేదా ఒక వస్తువు గుణగణాల్ని తనకు తెలిసిన జ్ఞానంతో రసవంతంగా, రమ్యమైన పదాలతో వివరించి చెప్పగలగడమే వర్ణన.

వర్ణనలు ఎన్నివిధాలు? అనే విషయంపై భేదాభిప్రాయాలున్నాయి ప్రాచీనకావ్యాలలో, పురాణాలలో అక్కడక్కడ వర్ణనలు స్వల్పంగా కన్పించినప్పటికీ కాలక్రమంలో కవులు ఈవర్ణనలు కథాగతికి చేయూతనిచ్చే స్థితికి చర్చారు. సంస్కృతంలో మొదట వర్ణనలునుగురించి దండి తన 'కావ్యాదర్శనంలో' వివరించారు.

'నగరార్ణవ శైలర్తుచంద్రార్కోదయ వర్ణనై:
ఉద్యోన సలిలక్రీడా మధుపాన రతోత్సవై:
విప్రలంభైర్వివాహైశ్చ కుమారో దయవర్ణనై:
మంత్ర ద్యూత ప్రయాణాజి నాయకాభ్యుదయైరపి:

దండి అష్టాదశవర్ణనలు(18) వుండాలని చెప్పగా, భోజుడు తన సరస్వతీకంఠాభరణంలో 26 వర్ణనలు వుండాలని, విశ్వనాథుడు 'సాహిత్యదర్పణంలో 18కంటే ఎక్కువ వర్ణనలుండాలని, కేశవమిశ్రుడు 34వర్ణనలుండాలని తెలియజేశారు. సంస్కృత అలంకారికులు వర్ణనలు విషయంలో భిన్నాభిప్రాయాలు వెలువడగా కొందరు తెలుగులో లాక్షణికులు కూడా వర్ణనలు గురించి తెలిపారు. తెలుగులో మొట్టమొదట నన్నెచోడుడు 'కుమారసంభంవం'కావ్యంలో

"వనజన కేళిరవిశశి
తనయోదయ మంత్ర రతిక్షితిపరణాం

ఋనిధి, మధు, ఋతు, పురోద్వా

హనగ విరహద్యూత వర్ణనాష్టాదశములే" (పుట:44)

ఇలా దండివలె, నన్నెచోడుడు అష్టాదశసంఖ్య వర్ణనలుండాలని చెప్పగా, పాల్కురికి సోమనాథుడు 18వర్ణనలు కావ్యంలో తప్పనిసరిగా ఉండాలన్నాడు. విన్నకోటపెద్దన 'కావ్యాలంకార చూడామణిలో 18 వర్ణనలు చెప్పగా, భట్టుమూర్తి 'నరసభూపాలీయం'లో అష్టాదశ వర్ణనలలును ప్రస్తావించాడు. అప్పకవి మాత్రం 22వర్ణనలు ఉండాలని పేర్కొన్నారు.

మొత్తంమీద సంస్కృత,తెలుగు, లాక్షణికులో ఎక్కువమంది వర్ణనలు సంఖ్యా విషయంలో 18 సంఖ్యనే సమర్థించినట్టు తెలుస్తుంది.

వర్ణనలు కవి ప్రతిభకు గీటురాయి. కాబట్టి వర్ణనాత్మకశైలి కావ్యశోభను ద్విగుణీకృతం చేస్తుంది. అష్టాదశవర్ణనలను అన్నింటిని విధిగా కావ్యంలో చొప్పించలేకపోయినా సందర్భానుగుణంగా,కథౌచిత్యానికి భంగంకల్గకుండా వీలైనన్నివర్ణనలు వర్ణిస్తే అది బంగారానికి తావి అబ్బినట్లౌతుంది. వస్తువు ఎలాంటిదైనా మనోరంజకమైన వర్ణనలు లేకుంటే పాఠకుని మనస్సుయాంత్రిక పఠనంలా సాగుతుంది.

తెలుగుసాహిత్యంలో అష్టాదశ వర్ణనలను మొట్టమొదట ప్రస్తావించినవాడు నన్నెచోడుడు. తర్వాత తిక్కన, ఎర్రన, శ్రీనాథుడు, పోతనలు తమతమ కావ్యాల్లో మనోహరంగా వర్ణనలు చేసారు. ప్రబంధయుగంలో కృష్ణదేవరాయలుతో సహా, అష్టదిగ్గజ కవులు వర్ణనార్ణవ పారీణులు శ్రీకృష్ణదేవరాయలు సామన్యుల ఆచారవ్యవహారాలు, జీవనవిధానం, సహజత్వం వర్ణనల్లో కన్పిస్తుంది. అల్లసానిపెద్దన కావ్యంలో ఋతువర్ణనలు సహజ వాతావరణాన్ని తలపిస్తాయి. నందితిమ్మన కావ్యంలో చేసిన వర్ణనలు ఒక చిత్రకారుడు గీచిన రమణీయ చిత్రాల్లా భాసిస్తాయి. ధూర్జటి కావ్యంలో శివభక్తి పారవశ్యంతో చేసిన వర్ణనలు మిక్కిలి రమణీయంగా మనోరంజకంగా, శోభిల్లుతూ భక్తికి దోహదకారిగా ఉన్నాయి. తెనాలిరామకృష్ణుడు వర్ణనలు ధారళంగా కురిసే వర్షంలా కావ్యం అంతటా వర్షించి కావ్యశోభను పెంచాయి. వర్ణనారచన శిఖరాయమణుడిగా రామరాజుభూషణుకి పేరు ఆయన కావ్యంలో వర్ణనలు అత్యంత చమత్కారంగా ఉండి రసికులతలలూపింపజేస్తాయి. అతనిలో భావనాశక్తిని, శబ్దాధికారాన్ని వర్ణనలు ఎత్తి చూపుతాయి. పింగళిసూరన వర్ణనలు సహజంగా, సందర్భయుతంగా ఉన్నాయి.

రాయలు అనంతరకాలంలో చేమకూరవేంకటకవి వర్ణనానైపుణ్యం ప్రబంధకవులతో పోటీపడుతుంది. ఇక తంజావూరు నాయకరాజుల కాలంలో వర్ణనలు అతిపేలవంగా వర్ణింపబడి,

వర్ణనానియమాలు త్రోసివేసి విశృంఖలంగా వర్ణించబడంతో వర్ణనలపట్ల, అసలుప్రాచీన కావ్యాలు ప్రబంధాలపట్లనే పాఠకులలో ఒక విధమైన విముఖత పెల్లుబికింది. అట్టి పరిస్థితులలో ప్రబంధకవుల వర్ణనలపై తిరుగుబాటుచేసి, సమాజానికి ఉపకరించే సగటు మనిషి భావాలతో ఏకీభవించే వాస్తవానికి దగ్గర ఉండేరచనలు కావాలని నవ్యత్వానికి నాందిపలికారు ఆధునిక కవులు. నవ్యకవిత ఎలా వుండాలో శ్రీశ్రీ నవకవిత 'ఋక్కులు' గేయాల్లో వివరించాడు.

ఆధునిక సాహితీ ప్రక్రియలైన నాటకం, నవల, కథల్లో వర్ణనలు అవసరమా? అని ప్రశ్నించినప్పుడు నాటకం దృశ్యకావ్యం. స్టేజిమీద వాటిని ప్రదర్శించలేము కాబట్టి పాత్రల యొక్క ఆహార్య రూపాలను మాత్రమే వర్ణించగలం. కథప్రక్రియఅనేది చాలా సంక్షిప్తంగా వుండి ఒక సన్నివేశసంఘటలకు చెందినదిగా చెప్పవచ్చు. నవలల్లో వర్ణనలు తప్పనిసరిగా వుండాలా? అన్నప్పుడు ఆ నియమం ఏమిలేదని, నవలాలక్షణాలలో వర్ణనను ఎక్కడాపేర్కొనలేదని చెప్పవచ్చు. కానీ నవలా రచనలో వర్ణనలు తోడైనప్పుడు కవిపాఠకుని హృదయానికి హత్తుకోవటమేగాక నీరసమైన కథభాగంకూడా నవనవోన్మేష శాలిత్వం పొందుతుంది. వర్ణన అనేది కథయొక్క పరిస్థితికాక ప్రతీక, కవిమానసిక సంబంధమైన ఒక భావన. కథనాత్మకమైన గుణంగల నవలాప్రక్రియలో వర్ణనలు మేళవించడానికి ఎంతో అవకాశం వుంది. వస్తుగతమైన ఆయాపాత్రల బాహ్య,ఆంతరంగిక స్వరూపస్వభావాలను వివరిచడానికి వర్ణనలు ఎంతగానో ఉపకరిస్తాయి. అలాగే సందర్భానుసారంగా ప్రకృతి దృశ్యాలను వివరించటానికి కూడా ఈవర్ణనలు తోడ్పడతాయి. వస్తువులో గతానుగతికంగా సంఘటిల్లే వివిధ సన్నివేశాల్ని చిత్రీకరించడానికి ఈ వర్ణనలు దోహదపడతాయి. అలా రచయిత భావనానేత్రం చూసినంతమేర కథకు మెరుగులు దిద్దటానికి ఈ వర్ణనలు ఎంతగానో ఉపకరిస్తాయి. వర్ణనా విహీనమైన కేవలకథ ఎంత గంభీరమైనదైనా, అది జీవంలేని అస్థిపంజరంలాంటిది. అట్లే ఎత రసహీనమైన కథయైనా వర్ణనలు మేళవించినప్పుడు ప్రతిసరసుడైన పాఠకుడిహృదయాన్ని ఆకర్షిస్తుంది. వర్ణనలలో అంతటి పటుత్వ, మహత్వాలు, ఇమిడివున్నాయి. కాబట్టే నవలల్లో వర్ణనలు తప్పనిసరిగా అవసరమేనని స్పష్టంగా చెప్పవచ్చు.

తెలుగునేలపై ఆవిర్భవించిన తొలినవల నరహరిగోపాలకృష్ణమశెట్టి రాసిన 18722 శ్రీరంగరాజచరిత్ర కాగా, సంపూర్ణ నవలా లక్షణాలతో 1878లో కందుకూరి వీరేశలింగంపంతులురాసిన రాజశేఖరచరిత్ర. వీరేశలింగంపంతులు స్వభావత: సంఘసంస్కారి దానికితోడు ఆయనలో కవితాత్మకత ఉండడంతో ఆ నవలల్లో వర్ణనలు విస్తారంగా చోటుచేసుకున్నాయి. ఇక్కడ ఒక విషయం గమనించాలి. రచయితలో కవితాస్పృహలేకుంటే

వర్ణనలు రచింపబడటం అసాధ్యం. ఈ కవితాస్పృహనే వర్ణనా చాపల్యమని కూడా అంటారు. కందుకూరి వారిలో వర్ణనాచాపల్యం ఎక్కువగా ఉండటంచేత ఆ నవలలోని మొదటిమూడు ప్రకరణాలతో విస్తృతంగా వర్ణనలు చేసారు. ఇంకా పాఠకునితో ప్రత్యక్ష సంభాషణ,రూపంలో వర్ణనలు చేయటం వీరేశలింగం ప్రత్యేకత అలా రాజశేఖరచరిత్ర నవలలో గోదావరినదీవర్ణన, దవళగిరివర్ణన,ప్రకృతివర్ణనలు స్వరూపవర్ణనలు,రాజశేఖరుని కూతురు రుక్మిణీ,సౌందర్య వర్ణనలు,కోనసీమకొబ్బరిచెట్లువర్ణనలు,సందర్భానుసారంగా మనోహరంగా వర్ణించబడి ఆనాటి ఆంధ్రగ్రామీణ జీవిత విధానాన్ని ప్రతిబింబిచే విధంగా ఉన్నాయని చెప్పవచ్చు.

వీరేశలింగంగారి అడుగుజాడల్లో నడిచిన,సంఘసంస్కర్తగా నవలల్లో వర్ణనా సంప్రదాయాన్ని పాటించిన రెండవ నవలా రచయితగా చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులు గారు సుమారు 16 నవలలు రాసారు. ఆయన 1894లో నవలారచన ప్రారంభించి తొలినవల 'రామచంద్రవిజయం' చింతామణి పత్రిక నాటకపోటీల్లో ప్రథమబహుమతిపొందింది.రామచంద్ర విజయం నవలలో కోనసీమ ప్రాంతవర్ణన, అమలాపురం పట్టణవర్ణన, అక్కడి మనష్యుల వర్ణన,శరభరాజువంటిధనికులు, ఉదారులవర్ణన, కోససీమలోని కొబ్బరిచెట్లవర్ణనలో అర్థాంతర విన్యాసాలంకార ప్రయోగం,కనిపించిన వర్ణనలు చిత్రించబడి యథార్థత్మాకమైనవిగా ఉన్నాయి. సందర్భానుచితవర్ణనలు వారి నవలావస్తువుకు నిండుదనాన్ని కలిగిస్తాయి. వీరేశలింగం వర్ణనల వెనుక సంఘసంస్కరణాభిలాష అధికంగా కథాకథన శైలి ఎక్కువగా కన్పించగా చిలకమర్తి లో ప్రాచీనకవుల కావ్య సంప్రదాయ వర్ణనలు కన్పిస్తూ కథాకథన శైలి వర్ణనాత్మక శైలి రెండూ సమపాళ్ళలో కనిపిస్తాయి.ఈ ఇద్దరు మహాపురుషులు 19వ శతాబ్ధపు తొలినవలా రచనలపై తొలివెలుగును ప్రసరింపజేసారు.

20వశతాబ్ధం ఆరంభంలో జాతీయోద్యమం ఉధృతరూపదాల్చుడంతో జాతిజీవన విధానంలో విప్లవాత్మకమైన మార్పులువస్తాయి. ఆకారణంగా ఆకాలంలో వెలువడిన నలలలో రాజకీయ వాతావరణం, సాంఘిక దురాచారాలను చక్కగా చిత్రించారు.గాంధీజీ ఆశయాలల్లో ఒకటైన హరిజన సమస్యను ఇతివృత్తంగా గ్రహించి 1919లో శ్రీవేంకటపార్వతీశ కవులు 'మాతృమందిరం'నవలను రాసారు.ఆ నవలల్లో ప్రాచీన ప్రబంధపద్ధతిలో వర్ణనలు తీర్చిదిద్దబడ్డాయి.ప్రకృతివర్ణనలు ఎక్కువగా ఉన్నాయి.ఉన్నవలక్ష్మీనారాయణ 1921లో రాసిన మాలపల్లి నవలల్లో వర్ణనలు విస్తారంగా ఉన్నాయి.కథాకథనంలో కొంతవ్యవహారికం, మరికంత గ్రాంథికంలో సాగినట్లుగానే అష్టాదశవర్ణనలల అంశాలైన సూర్యోదయం,అస్తమయాలు, రుతువులు,చంద్రోదయం వర్ణనలతోపాటుగా సిగరెట్టు తాగడంవల్ల కలిగే శారీరక మార్పులు

త్రాగేతీరును వర్ణిస్తూ,పొగనోటినుండి ముక్కునుండి వెలువడడం,కాల్చడంవల్ల సిగరెట్టు తరిగిపోవడం అనే అంశాన్ని మన్మథుడ్ని బాణప్రయోగంతో పోల్చడం వంటి సరికొత్త వర్ణనలు కన్పిస్తాయి. అందుకే ప్రాచీన, నవీన వర్ణనలకు మాలపల్లి కేంద్రబిందువయింది.

శ్రీపాదసుబ్రమణ్య శాస్త్రిగారి నవలలు 1917లో ఆంగ్లరాజస్థాపన,1914లో మిథునానురాగం,నీలాసుందరి నవలలు ముఖ్యమయినవి. ఈనవలల్లో వర్ణనలు సంభాషణాత్మకంగా సాగుతాయి. వర్ణనలో నవ్యతకన్పిస్తూ నవీన ఉపమానాలు, విశేషణాలు చూడగలం. నీలాసుందరి నవలల్లో శ్రీకృష్ణుణ్ని బాల్యగాథను మనోహరమైన వర్ణనలతో రూపొందించిన నవల.

తెలుగునవలా సాహిత్యంలో వచ్చిన కాల్పనికోద్యమానికి మూలస్తంభాల్లా నిలిచిన త్రిమూర్తులు గుడిపాటివేంకటాచలం, విశ్వనాథసత్యనారాయణ, అడవిబాపిరాజు. చలం నలలల్లో ప్రకృతివర్ణనలు విస్తారంగా కన్పిస్తాయి. ఇవి సహజత్వానికి దగ్గరగా చిత్రించబడి పండిత పామరజనకాలయినాయి. పాత్రచిత్రణ విషయంలో పురుషపాత్రల చిత్రీకరణ సందర్భంలో సహజత్వం ప్రాతిపదిగా తీసుకోగా,స్త్రీపాత్రచిత్రణలో కవితాత్మక భావన చలం వర్ణనలలో ప్రధానాంశంగా ఉంది.

విశ్వనాథ సత్యనారాయణ తన నవలలో వర్ణనలు గురించి ఇలా అన్నారు. "వర్ణనాధులు కావ్యమును కందమిచ్చును. కానీ ఆ వర్ణన అచ్చట వర్ణ్యముతోనూ,వస్తువులతోనూ, కలిసిపోవునట్లు చేయుట మహాకవుల ప్రతిభ ఈ లక్షణము ముద్రారాక్షసం నందు రాక్షసుడు జీర్ణోద్యానమునందు ప్రవేశించినప్పుడు చేసిన వర్ణనమునందు చక్కగా ఉన్నది. ఇచ్చట ప్రధానమైన విషయం ప్రకృతికి వస్తువుకు అభేదాధ్యదసాయము కల్పించుటయే. ఈరీతిగా కావ్యవస్తువుకు, బహి:ప్రకృతికి తాదాత్మ్యము ఆ కావ్యము నందు సర్వత్రయుండును. వేయిపడగల్లోనిది యుందువడివననందే కలదు. ఇది యుత్తమ రచన"(విశ్వనాథనవలాశిల్పము,పుట:69)

విశ్వనాథ 60కి పైగా నవలలు రాసారు. వేయిపడగలు నవలో వర్ణనలు పుంఖాను పుంకలుగా దర్శినమిస్తాయి. అవి వేయిపడగల సర్పవర్ణన,గణాచారివర్ణన,పినాకినీ,గండేరు నదీవర్ణనలు,సుబ్బన్నపేట,బ్రాహ్మణ,క్రోధ,లజ్జ,కోట,సాంస్కృతిక ఉత్సవాలు సూర్యోదయం, చంద్రోదయం,రుతువర్ణనలు,పక్షులు,కోడికూతలు,కొంగలు,వెన్నెలలు,జరీచీరలు, పట్టాభిషేకతోరణాలు,ఏకాదశనాటివర్ణనలు మొదలయినవి వున్నాయి. ఏకవీర నవల పూర్తిగా వర్ణనాత్మకమైనది ఈ నవలలో ఏకవీర రూపం,కృశించిన ఏకవీరశరీరవర్ణన,వర్షపాతవర్ణనలు ఉన్నాయి. జేబుదొంగలు నవలలో వర్షపాతవర్ణనలతో పాటు దొంగలమనోభావవర్ణన,లలిత

కోపవర్ణన,సీతనవ్వువర్ణనలు ఉన్నాయి.తెరచిరాజు నవలలో,చెలియనికట్ట నవలలో, సముద్రపుకెరటాల వర్ణనలు ఉన్నాయి.మాబాబు నవలలో సిగ్గువర్ణనలు ఎక్కువగా ఉన్నాయి. అడవిబాపిరాజురాసిన నవలలు నారాయణరావు,తుఫాను,కోనంగి,నరుడు,జాజిమల్లి, హిమబిందువు,అడవిశాంతిశ్రీ,గోనగన్నారెడ్డి.నారాయణరావు నవలలో గౌతమీనదీ వర్ణన, శారదాదేవి పూదోటలవర్ణన,గుమ్మిడిపంచావువర్ణన,శాన్‌ఫ్రాన్సిస్కో నగరవర్ణన,లజ్జక్రోధవర్ణన, బ్రాహ్మణవర్ణన,దౌలతాబాద్ కోటవర్ణన,నౌకాప్రయాణ వర్ణన,భోజనమందిరం,కోణార్క్‌లోని గాంగ శిల్పుల స్త్రీ వర్ణన.తాజ్‌మహల్ వర్ణనలు మొదలయినవి ఉన్నాయి.తుఫాను నవలల్లో సైకిల్ వర్ణన,నవ్వువర్ణన,వస్తువర్ణన,గృహాలంకరణ వర్ణన,పుష్పవర్ణన,గంగానదివర్ణన, కోనంగిలో కోనంగివర్ణన,హిమబిందువు నవలలో పుష్పవర్ణన,జాజిమల్లి నవలల్లో జాజిపూల వర్ణన మొదలయినవి.

అడవిబాపిరాజు చిత్రకారుడుకాబట్టి దేశనదులు,సముద్రాలు,ప్రాచీన కళాఖండాలు, చారిత్రక కట్టడాలు,అంటే మక్కువ.కాబట్టి తన నవలలో ఆఅభిరుచిని వర్ణనలుగా ప్రదర్శించారు. విశ్వనాథ సత్యనారాయణగారి నవలల్లో కనిపించే విస్తారమైన వర్ణనలు వారి నిశితధిషణాశక్తికి తార్కాణం. చలం నవలల్లో వర్ణనలు ప్రకృతిదృశ్యాలను కళ్ళముందు దృశ్యాలుగా చూపిస్తాయి. వర్ణనలో చోటుచేసుకున్న ప్రతి దృశ్యం పాఠకుడి మనసుకు హత్తుకునేట్టుగా ఉంటుంది.

ఆధునిక ఉద్యమాలు వచ్చాక నవలల్లో కూడా ఆవిధమైన వర్ణనలు వస్తున్నాయి. బంద్‌ల వర్ణనలలు,రాస్తారోక్ వంటివి.డిటెక్టివ్ నవలలో హింసకుచెందినవర్ణనలు హత్య చేయబడిన శవవర్ణనలు.ఈ చర్చలవల్ల పాఠకుడికి జుగుప్సకలిగి ఆ నవలలను చదవడం ఆపివేసే ప్రమాదం ఉంది.సాధారణంగా నవలలో ప్రకృతిసంబంధమైన వర్ణనలు ఉంటే మరింతగా మానసికానందం కలుగుతుంది.అలాంటి వర్ణనలు సి.యస్.రావుగారు తన నవలలో కథానుగుణంగా సందర్భానుగుణంగా వర్ణించారు.

నవలల్లోని చిత్రించబడిన వర్ణన ఆధారంగా వాతావరణం,పరిసరాలను ఆధారంగా ఆ నవల ఏ కాలానికి ఏ సమాయానికి చెందిందోనని ఊహించడానికి పూర్తిగాకాకపోయినా కొంతవరకు అవకాశం ఉంటుంది.పాత్రల అంతరబాహ్య రూపాలను వర్ణించడం వల్లకూడా పాఠకులల్లో ఆ పాత్రగురించి అవగాహన చేసుకోవడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నవలల్లో వర్ణనలు నవల యొక్క పరిపుష్టిని అందాన్ని కలిగిస్తాయని చెప్పవచ్చు. సి.యస్.రావు గారినవలల్లోని వర్ణనలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.అవి ప్రకృతివర్ణనలు.కట్టడాలవర్ణనలు,ఇతర వర్ణనలు.

## 5.5.1.ప్రకృతి వర్ణనలు:–

ప్రకృతి అనగా మనకంటికి కనిపించే జగత్తు.ఈజగత్తు పంచభూతాలతో నిండినది.అవి భూమి,నీరు,అగ్ని,గాలి,ఆకాశము,ఈపంచభూతాలు ఈ జగత్తుకు ప్రాణాధారంగా నిలిచి వున్నాయి.ఇలాంటి ప్రకృతిలో జన్మించిన జీవరాశి రెండు రకాలు అవి స్థావరాలు, జంగమాలని. స్థావరమనగా ఎటువైపూ కదలక ఒకేచోట నిలిచివున్న ప్రాణులు.దానికి చెట్లు,పర్వతాలు కొండలు.జంగమాలనగా కదిలేప్రాణులు.ఇందులో మానవులు,పశుపక్షాదులు, క్రిమికీటకాలు, మొదలయినవి.ఈప్రాణులన్నింటిలో మానవుడు ఉత్తముడు.ఎందుకంటే అతడు బుద్ధిజీవి. తనబుద్ధితో ఆలోచించి సృష్టిలోని అందాలను పరిశీలిస్తూ, సృష్టిరహస్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తుంటాడు.ఇలాంటిపని పశుపక్షాదులువల్లకానీ, క్రిమికీటకాలవ్లకాని ఎన్నటికి సాధ్యంకాదు.ఈవిధంగా మానవుడు ప్రకృతిలోని దృశ్యాలను బాగా పరిశీలించి, వాటి అందచందాలకు ముగ్ధుడై తన భాషలో చెప్పుకుని పరవశించి ఆనందిస్తాడు. నదులు కొండకోనలు,సెలయేరులు,అడవులు,పశుపక్షాదులు,సూర్యచంద్రఉదయాస్తమయాలు, రుతువులు ఇవన్నీ అతని మనోఫలకంపై ప్రతిఫలిస్తాయి.తన భావాల్ని మాటలరూపంలో వర్ణించి,చక్కని గానరూపంలో పాడుకోవడానికి ప్రయత్నిస్తాడు.ఆ రీతిగా వివేకవంతుడైన మానవుడి మదినుండి వెలువడిన అద్భుతకథనమే వర్ణన.ఈవర్ణన మొదట ప్రకృతిపైనే సాగటం సహజం.తొలినాటి మానవునికి నివాసం ఈ విశాలభూభాగమే స్వేచ్ఛగా సంచరిస్తూ, మానవుడు ప్రకృతిలోని అందచందాలను తనదైన భాషలో గానంచేసాడు.

ఈ ప్రకృతివర్ణనలు మొదటగా ఇతిహాసాలయిన రామాయణ భారతాలలో కనిపించగా అవిప్రబంధయుగంనాటికి రాయల ఆస్థానకవుల ప్రబంధాలలో ఎక్కువగా కనిపించాయి. ఇక ఆధునిక సాహిత్య ప్రక్రియ అయిన నవలలో కూడా ఈ ప్రకృతివర్ణనలను ఎక్కువగానే చూస్తున్నాము. నవలలో వర్ణనలు చేయడం కథాగమనానికి కొంతఅవరోధం అవుతుంది. అందులోనూ వర్ణనలు విశేషించి సుదీర్ఘంగా వర్ణించడం నవలా లక్షణాలకు విరుద్ధమైనప్పటికీ ఆధునిక నవలా ప్రక్రియను ఒక మహాకావ్యానికి ఉండాల్సిన లక్షణాలన్నింటిని ఆపాదించి ఈ ప్రకృతివర్ణనల్ని నిక్షేపించి ఒక మహానవలాకారునిగా కీర్తినిపొందిన రచయతలు ఎందరో వున్నారు.వారిలో కందుకూరి వీరేశలింగంపంతులు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, విశ్వనాథ సత్యనారాయణ, అడవిబాపిరాజు, మొదలయిన నవలాకారులు ఎందరో తమరచనల్లో ప్రకృతి వర్ణనలను చక్కగా వర్ణించారు. అలానే సి.యస్.రావుగారు తన నవలల్లో ప్రకృతి వర్ణనలను వర్ణించారు.

కాంచనకుటీరం నవలలో గోదావరి వర్ణన, సూర్యోదయవర్ణన, గులాభితోటలవర్ణన, కొబ్బరితోటలవర్ణనలు ఉన్నాయి.గోదావరివర్ణన ఇలావుంది.

మానవచరిత్ర ఒక మహాప్రవాహం. ఆ ప్రవాహానికి విసుగూ విరామాలు లేవు. అలాగే విసుగు విరామాలకు అతీతంగా నిరంతరం ప్రవహించే జీవనది గోదావరి.ఎక్కడపుట్టిందో అందరికీ తెలుసుగానీ ఎప్పుడు పుట్టిందో ఎవరికీ తెలియదు. నాసిక్‌పుట్టినిల్లట. సాగరం మెట్టినిల్లట. ఆ పుట్టినింటి మధ్య ఈ మెట్టినింటి మధ్య నిరంతరం ప్రయాణం.ఈ ప్రయాణం పొడవునా ఆ ఒడ్డునా ఈ ఒడ్డునా ఎన్నో గ్రామాలు, పట్టణాలు వెలిసాయి. అలా వెలిసిన గ్రామాలను పట్టణాలను ఎవరెవరో పాలించారు. ఎవరు పాలించినా ఎంతకాలం పాలించినా గోదావరి మెట్టినింటికి చేరినట్టే మట్టిలోకలిసిపోయారు. కానీ ఆగ్రామాలు, పట్టణాలు సజీవంగానే ఉన్నాయి. గోదావరిలో పాతనీరుపోయి కొత్తనీరు ఎప్పటికప్పడే వచ్చినట్టుగానే ఆ పట్టణాలలోనూ గ్రామాలలోనూకూడా పాతజనం మట్టిలోకలిసి కొత్తజనం పుడుతూనే ఉన్నారు.

హంసమంజీరాలు నవలలో కోనేరువర్ణన, కాలం,తుఫాను,ప్రకృతివర్ణననలు ఉన్నాయి. “పున్నమివెన్నెల వాన ఆగలేదు.వెన్నెలను వర్షించే చంద్రుడు అలవలేదు. చిరుగాలితాకిడికి కదిలే చిగురాకు సొమ్మసిల్లలేదు. చిరుగాలి సేదతీర్చుకోవాలనుకోవడం లేదు.పూబోడి సరాగాలలో మధువును గ్రోలిన మధుపం మత్తువదిలి రెక్కలుచాచలేదు. తనను కాదని తనను వీడి మరో పువ్వును చేరాలని మధుపం తలంచునన్న భయం పూబోడి తలపుకు రావడం లేదు”.

కాలంవర్ణనలలో ఇలా ఉంది. కాలం కొన్నింటిని ఇస్తుంది.కొన్నింటినిదోచుకుంటుంది. అది ప్రకృతి సహజంకదా! తెల్లగన్నేరు చెట్టుచూడు వసంతకాలంలో పచ్చగా చిగురిస్తుంది. నిండుగా ఉంటుంది. పూలుపూస్తుంది.వేసవివచ్చేసరికి మోడైపోతుంది.వర్షాకాలం వచ్చాక మళ్ళీ చిగురుతొడగడం మొదలు పెడుతుంది.వర్షాకాలంలో నదులు పొంగుతాయి. వేసవిలో ఎండిపోతాయి. కాలంతోపాటు ప్రకృతే మారేటప్పుడు మనిషి మారకుండా ఎలా ఉంటాడు.

అమ్మకావాలి నవలలో అరకులోయవర్ణన అడవివర్ణనలు ఉన్నాయి. అరకులోయ వర్ణన ఇలా ఉంది.“నిండుపున్నమిరాత్రి కురుస్తున్న వెన్నెలలో ప్రకృతి తడిసి ముద్దై, తడిబట్టల్లో ఉన్న వనకన్యలా ఉంది.రోడ్డుకు ఒక పక్క ఎత్తైన కొండలు, మరోపక్క వెన్నెలవెలుగులు చేరలేనంత అగాధం..అవి అరకులోయ కొండలు సృష్టిచాకచక్యంమధ్య మనిషి తన చాకచక్యాన్ని కూడా గుర్తుగా నిలుపుకున్నట్లు నట్టడవి మధ్యనుంచి నున్నని నల్లని రోడ్డు చూడానికి ఆ రోడ్డు చిత్రంగా ఉంటుంది.శిఖరాగ్రంమీద ఉన్న పరమశివుని కంఠాన్ని చేరడానికి తాపత్రయపడుతూ కొండచుట్టూ మెలికలు తిరిగి ఎగబాకే నాగేంద్రునిలా ఉందారోడ్డు”.

కమలమ్మ కమతం నవలలో ప్రకృతివర్ణనలు వాతావరణ వర్ణనలు ఉన్నాయి.సాయంత్రం వర్ణన ఇలా వుంది.సాయంత్రపు చల్లగాలి గిలిగింతలు పెడుతుంటే ఆకాశం నిర్మలంగా వుంది. అక్కడక్కడా నల్లనిమబ్బులు తెల్లనిమబ్బుల వెనుక చెంగుచెంగున ఎగిరేలేళ్ళవెనక పరుగులు తీసే దుప్పుల్లా పరిగెడుతున్నాయి. క్రమక్రమంగా ఆకాశాన్ని నల్లమబ్బులు ఆవరిస్తున్నాయి. తెల్లమబ్బులు నల్లమబ్బుల్ని సందిళ్ళోకి తీసుకుని తమలో ఐక్యంచేసుకుంటున్నాయి. ఏగూటినుంచో ఒక తెల్లని కొంగ ఒంటరిగా చల్లగాలిలో షికారుకు బయలుదేరింది అది చూసిన మరో అల్లరికొంగ దాన్ని వెంబడించింది. జంటగా ఆరెండు కొంగలు కలిసిమబ్బులో ఎగురుతున్నాయి".

శివగంగనవలలో చీకటివర్ణన ఇలావుంది."మసకవెన్నెలపోయి చీకటిబాగా ముసురుకుంది.ఆకాశంలోని నక్షత్రాలు కాంతివంతంగా కనబడుతున్నాయి. ఇంటిముందు కొబ్బరితోటలోని పశువులు మేస్తూ ఉన్న అలికిడి, వాటిఉచ్ఛ్వాశ నిశ్వాసాలు వినబడుతున్నాయి".

ప్రేమమజిలీలు నవలలో సముద్రందగ్గర యువతులవర్ణన, కొండపైన హెర్బేరియం వర్ణన, తొలిరాత్రివర్ణనలు ఉన్నాయి. తొలిరాత్రివర్ణన ఇలా ఉంది."అది అరమరికలు లేనిరాత్రి.మనసులు విప్పి మాట్లాడుకున్న రాత్రి.నేను సజీవతరువును.ఆమె లలిత లావణ్యలత. నేను సాగరాన్ని,ఆమె నన్ను జేరిన నది.నేను ప్రవాహాన్ని ఆమె నన్నంటిన అల.నేను తుమ్మెదను ఆమె మకరందం.ఆమె ప్రకృతి.నేను కాలాన్ని మేమిద్దరం కలిసి సృష్టికే జీవం.ఆమె స్వేచ్ఛ.నేను స్వాతంత్ర్యం మాఆనందానికి అవధులులేవు. హరివిల్లులోని రంగుల్లా, గాలిలోని పరిమళాల్లా, యెవరు ఏమిటో, ఎవరు ఎవరో తెలియకుండా ఇద్దరం పరవశించిపోయాం".

సమాగమం నవలలో సెలయేరువర్ణన, వెన్నెలవర్ణన, ప్రకృతివర్ణనలు ఉన్నాయి. ప్రకృతివర్ణన ఇలా ఉంది."ప్రకృతిలో ఎన్నో పూలుపూస్తాయి.అందులో చాలాకొద్దిపూలు మాత్రమే దైవసాన్నిధ్యాన్ని చేరగలుగుతాయి.వర్షరుతువులో ఎంతోవర్షం కురుస్తుంది.స్వాతికార్తిలోనూ కొంతవర్షంకురుస్తుంది.ఆ కొంతలో కొన్ని చినుకులే ముత్యపు చిప్పలో పడతాయి. అవే ముత్యాలవుతాయి....అడవిన పూచిన పువ్వు స్వామిసన్నిధినిచేరడమే స్వాతిచినుకు ముత్యపుచిప్పను చేరటం..."

సముద్రపుఒడ్డున వెన్నెలవర్ణన ఇలా ఉంది."పున్నమిరాత్రంటే అందరికి ఇష్టమే.అదే చంద్రుడు సముద్రంనుండి పైకొచ్చాడు.సముద్రపు అలలు ఎగిసి చంద్రకాంతిలో మెరుస్తున్నాయి.చంద్రుని వెన్నెలమూలంగా చీకటిరాత్రుల్లో మెరిసేటంత కాంతివంతంగా నక్షత్రాలు నెరవటంలేదు. చంద్రకళలముందు తారలు వెలుగులు వెలవెలబోతున్నాయి".

### 5.5.2.కట్టడాల వర్ణనలు:-

ప్రకృతిరమణీయతకు భారతదేశం ఆలవాలం.అనేకగ్రామాలు నగరాలు, కోటలు, ఎన్నో నదీనదాలు, సరస్సులు, లెక్కకుమిక్కిలి ఉన్నాయి. ఈ అందాన్ని చూసిన చిత్రకారులు బొమ్మలు గీస్తుండగా కవులు, రచయితలు,వాటిని చూసి ఆనందించి తమ రచనల్లో సందర్భానుసారంగా వర్ణించడం జరుగుతుంది.అష్టాదశవర్ణనలలో నగరం, కోట,గ్రామాల వర్ణనలు కూడా ఒకటిగా ఉన్నాయి. మనదేశంలో రాజులు జమిందారుల పాలనలో వున్న కాలంలో ప్రతిరాజ్యంలోనూ సంస్థానంలోనూ దివాణంలోనూ అనేకకోటలు,భవనాలు, నిర్మించుకున్నారు. ఆకోటలు ఆభవనాలు తమ దాబుదర్పాలకు ప్రతీకలుగా నిల్చివున్నాయి.

సి.యస్.రావుగారినవలల్లో కోటలను, నగరాలను, గ్రామాలను, దళితవాడలను, దేవాలయాలను, రథోత్సవాలను, గ్రామదేవతలగుడులు, తీర్థాలను, వేశ్యావాటికలను వర్ణించడం జరిగింది.

కాంచనకుటీరం నవలలో కాంచనకుటీరం అనే దివాణం వర్ణన. కాశ్మీరునగరవర్ణనలు ఉన్నాయి. కాంచనకుటీరంఅనే దివాణంవర్ణన ఇలాసాగింది."గోదావరి తూర్పుతీరాన్న చైతన్యపురి... గోదారిఒడ్డున ఆనుకుని కాంచనకుటీరం పేరుకే కుటీరంకానీ అదిఒక చిన్న కోట.ఆ కోటవయస్సు అప్పటికే రెండువందలయేళ్ళట.చైతన్యపురిలోని ప్రజలందరూ కాంచనకుటీరాన్ని దివాణం అంటారు...కాంచనకుటీరం చుట్టూ ఎత్తైన పాతమట్టిగోడలు,ఆ ప్రహరీలో ఎత్తుగా ఎదిగిన కొబ్బరిచెట్లను సహితం బయటకు కనిపించనీయకుండా ఎత్తైనగోడలవి. ఆ ప్రహరీకి ఒకే ఒక ద్వారం. ద్వారానికి ఇరుప్రక్కలా రెండు సింహాలబొమ్మలు. ఇనుపకటకటాల గేటు.ముందుగేటునుంచి కాంచనకుటీరం సింహద్వారానికి వెళ్ళేదారికి ఎడమప్రక్క రకరకాల పూలమొక్కలు, క్రోటాన్స్‌మొక్కలు.కుడిప్రక్క దాదాపు ఒక ఎకరంమేర గుబురుగా పెరిగినగులాభిలా తోటలు. చూసేవారికి కన్నులపండుగగా కనిపిస్తున్నాయి.

హంసమంజీరాలు నవలలో మాధవగిరి గ్రామవర్ణన, వేణుగోపాలస్వామి ఆలయవర్ణన, ఆలయంలో పండుగ వర్ణన, రథోత్సవంవర్ణనలు ఉన్నాయి.వేణుగోపాలస్వామి రథోత్సవం వర్ణన ఇలా ఉంది."వేణుగోపాలునిని రథోత్సవము రాజవీధిన బయలుదేరింది. అది మహాజన సాగరజనసందోహం.మాధవగిరి ప్రజలు చుట్టుప్రక్కలగ్రామాల నుండివచ్చిన భక్తజన సమూహం.ఆ ఉత్సవంలో ఆనందావేశాలతో పాల్గొంటున్నారు. రథానికికట్టిన లావుపాటి మోకులను చేబట్టి గోవిందబొబ్బలు మిన్నుముట్టుటుండగా జనంరథాన్ని లాగుతున్నారు. రథం ప్రక్కకు తప్పుకోకుండా ఇటుఇద్దరూ అటుఇద్దరూ బలమైన వస్తాదులు నిలువెత్తు రథచక్రాలకు

కర్రదుంగలతో గంట్లువేస్తున్నారు. దుంగ ఎక్కిరథచక్రం క్రిందికిపడినప్పుడు రథానికి వేలాడుతున్న జేగంటల నినాదాలు మేఘమార్గంలో ప్రతిధ్వనిస్తున్నాయి".

అమ్మకావాలి నవలలో సారంగధరమెట్ట కోటవర్ణన ఉంది.

కమలమ్మకమతం నవలలో రామన్నపాలెం గ్రామంవర్ణన,రామాలయం వర్ణనలున్నాయి.

శివగంగ నవలలో గ్రామదేవత నూకాలమ్మగుడి అక్కడ జరిగే తీర్థంవర్ణన కనిపిస్తుంది.

సమాగమం నవలలో ద్రాక్షారామం ఆలయవర్ణన, గ్రామాలలోని ఇళ్ళవర్ణన.వేశ్యావాటికా వర్ణన, దేవుడిగదివర్ణన, దేవీనవరాత్రులవర్ణన.ద్రాక్షారామ ఆలయవర్ణన ఇలావుంది. "భీమశంకరుని గుడిలో నాలుగుప్రక్కల ఎతైన గోడలు,గుడిని ఆనుకుని తూర్పున సప్తగోదావరి, ఆలయంలోకి అడుగుపెడితే విశాలమైన నాలుగుప్రకారాలు, గుడి సింహద్వారం ప్రక్కనే వినాయకుడి గుడి.లోపలికి అడుగుపెడితే ఎంతో ప్రశాంతమైన వాతావరణం.జయగంట మోతలు,ఆలయప్రాకారాలలో ప్రతిధ్వనిస్తూ ఉంటాయి. చుట్టూఉన్న మండపాలల్లో కూర్చున్న భక్తులు బ్రాహ్మణులు, మంత్రోఛ్చారణ చేసుకుంటూ ఉంటారు".

**5.5.3.ఇతర వర్ణనలు:-**

అష్టాదశవర్ణనలలో ప్రకృతి,నగరకోటవర్ణన కాకుండా మిగిలినవాటిని ఇతరవర్ణనలుగా చెప్పడం జరిగింది.

కాంచనకుటీరం నవలలలో తెల్లగుర్రం వర్ణన, పెళ్లివర్ణన, శోభనంనాటివర్ణనలు వున్నాయి.

హంసమంజీరాలు నవలలో ఆలయంలోని జనంవర్ణన,దొమ్మరిఆటగాళ్ళ వర్ణన వున్నాయి.ఆలయంలో జనంవర్ణన ఇలావుంది.తూర్పుదిగంతం నీలాలవెలుగులోంచి అరుణాగమన కారణంగా అప్పుడే కెంపులు దిద్దుకుంటోంది.వేణుగోపాలుని పున:ప్రతిష్ట వుత్సవాన్ని తిలకించడానికి వస్తున్న రాజబంధువులా సూర్యభగవానుడు కొత్త ముస్తాబులు దిద్దుకొని ఉదయించాడు. చుట్టుపక్కల గ్రామాలనుంచి చాలామంది భక్తులు వచ్చారు. యింకా వస్తున్నారు. సత్రం, ఆలయ ప్రాంగణము జనంతో కిటకిటలాడుతోంది.చలువపందిళ్లకు చాందినీలు కప్పి అలంకరించారు. స్త్రీపురుషులు యెంతో హడావిడిగా ప్రతివొక్కరూ తమయింట్లో పెళ్లి అన్నట్టు పందిళ్ళలో యిటూ అటూ తిరుగుతున్నారు. గాడిపొయ్యి ప్రాంతంలో పోపులవాసన గుబాళిస్తోంది.గర్భగుడి ప్రాంతంలో సుగంధ పరిమళాలు నలుదిశలా విరజిమ్ముతున్నాయి. ఆలయం ఆలయ ప్రాంగణం వేదమంత్రాల ఘోషలో ప్రతిధ్వనిస్తున్నాయి".

కమలమ్మకమతం నవలలో ఉగాదిపండుగ, ఉగాదిపచ్చడి వర్ణనలు ఉన్నాయి.

శివగంగ నవలలో ఎనబోతుబలి వర్ణన, గరగాట, ఆడపిల్లల ముగ్గుల వర్ణనలున్నాయి. ముగ్గులవర్ణన ఇలా వుంది."చలిని లెక్కచేయకుండా లేచిన కన్నెపిల్లలు వీధి వాకిళ్లముందు వత్తుగా కళ్లాపు చల్లుతున్నారు. కళ్లాపు చల్లడం పూర్తియిన కొందరమ్మాయిలు అరుగుమీద పెట్టుకున్న ముగ్గుచిప్పను ఎడమచేతిలో పెట్టుకుని, కుడిచేతిని గడ్డానికి ఆన్చి, ఏం ముగ్గువేయాలా అని ఆలోచిస్తూ ఉన్నారు.అరవిరిసిన ముద్దమందారం లాంటి ఒకమ్మాయి. పరికిణీ కుచ్చిళ్ళను పైకి దోపుకుని వేలాడుతున్న ఓణిని నడుముకు బిగించుకుని ఒక్క క్షణం తాను వేయబోయే ముగ్గును వాకిటముందు ఊహించుకుంది.ఆమె పెదవులపై లేత వెన్నెలలాంటి చిరునవ్వు తొణికిసలాడింది.వొంగి చుక్కలుపెడుతుంది.జడ ముందుకు పడింది.ఒకచేతిలో ముగ్గుచిప్ప మరో చేతిలో ముగ్గ ఉండడంచేత ముందుకు పడినజడను తలవిసిరి వెనక్కు వేసుకుంది. ఆజడ కదిలిక నల్లతాచు బుస్సున లేచినట్లయింది.పెట్టిన చుక్కలను ఎంతో నేర్పుతో ముగ్గుతో కలుపుతుంది".

ప్రేమమజిలీలు నవలలో కాలేజీలో ఎలక్షన్స్‌వర్ణన, ఏకాంత మందిర వర్ణనలున్నాయి.

**5.6.భాషాశైలి: –**

మానవుడికి ఉన్న గొప్పవరం భాష.మాట్లాడగలగటం, తన అభిప్రాయాలు ఎదుటివారికి చెప్పి వారితో ఏకీభవించడంలేదా నిరాకరించడం, మానవుడికి మాత్రమే లభించింది. 'మానవసమాజంలో పరస్పర స్పందనకు సహకారానకి, భావప్రకటనకు యాదృచ్ఛికమైన నిర్మాణ యతిగలిగి ఉపయుక్తమైనట్టి వాగ్రూప సంకేతాలు సముదాయమే భాషఅని జి.యన్.రెడ్డిగారు అన్నారు. అదేవిధంగా "ఒక మానవ సమాజంకలిసిమెలగటానికి ఉపయోగించుకొనే నిర్వ్యాజ వాక్సంకేతాల ప్రక్రియభాష"అని పరిమిరామ నరసింహం అభిప్రాయపడ్డారు.

మానవుడు పరస్పర భావవ్యక్తీకరణకు భాషను ఉపయోగిస్తారు. రచయితలు వారివారి అభిరుచులను బట్టి భాషను రకరకాలుగా ఉపయోగిస్తారు.సులభమైన భాషలో కొంతమంది రచనచేస్తే మరికొంతమంది కఠినంగా ఉండేభాషలో రచనలు చేస్తారు. నవలలో ప్రధానస్థానం భాషది.జన్యవ్యవహారానికి దగ్గరగా చదువునేర్చిన వారికి సులభంగా అర్థమయ్యే పద్ధతిలో భాష ఉండాలి.సమాజభూయిష్టంగా పెద్దపెద్ద వాక్యాలతో వ్యాకరణ ప్రయోగాలతో కూడి వున్నట్లయితే సామాన్య మానవుడు చదవలేడు. రచయిత నవలలో ఉపయోగించే భాషకనుగుణంగా శైలిని ప్రయోగిస్తారు. భావవ్యక్తీకరణకు భాషసాధనంఅయితే ఆ భావాల్ని అందంగా ఆకర్షణీయంగా సూటిగా చెప్పడానికి ఉపయోగపడేసాధనం శైలి.ఇవిరెండూ

ఒకటిలేకుండా ఇంకొకటి లేదు. రెండింటి సమ్మేళనమే నవల.మానవనిర్మిత భాషలో రకరకాల శైలులు, మండలికాలు, సంధులు, సమాసాలు, సామెతలు, జాతీయాలు, అన్యదేశ్యాలు, ధ్వన్యనుకరణపదాలు మొదలైవన్నీ చోటు చేసుకుంటాయి.

భాషను ప్రయోగించే తీరును శైలి అంటారు. రచనలో భాషనువాడుకునే శక్తిని, నేర్పునూ, ప్రత్యేకతను శైలి అన్నదిరచయిత వ్యక్తిత్వానికి ప్రతిబింబం.ఉత్తమమైన శైలిని ప్రయోగించడంలో రచయిత కొన్ని మెలకువలు పాటించాలి.రచనా వైశిష్ట్యంలో శైలిఒకభాగం.రచయిత వుపయోగించే శైలి ఎటువంటిదో వెంటనే బహిర్గతం చేస్తుంది.

శైలి అచేతనంగా ఉన్నవస్తువులలో ప్రాణంతెప్పిస్తుంది.వీలైనంతవరకు కథావస్తువకు అనుగుణంగా ఉండాలి.నవలలోని పదాల ఎంపిక పదబంధాల నిర్మాణం వాక్యాలు మాట్లాడే భాషలో లాగానే రాసే భాషలోనూ శైలిభేదాలు ఉంటాయి.కవిత్వంలో నన్నయ అక్షరరమ్యత, తిక్కన నాటకీయత,శ్రీనాథుడి ప్రౌఢపదగుంఫం, పోతన శబ్దాలంకార ప్రియత్వం, అల్లసానిపెద్దన అల్లికజిగిబిగి, రామరాజుభూషణుడి శ్లేషప్రౌఢి, కృష్ణశాస్త్రి పదవిన్యాసం, శ్రీశ్రీ శబ్ధఘోష మొదలైనవన్నీ శైలి విన్యాసంలో ప్రయోగించే పద్దతులు.

ప్రతిరచయితకు తనదైన ఒక ప్రతేకశైలి ఉంటుంది.భాషలన్నింటిలోనూ మాండలికాలు ఉండకతప్పదు. భాషలో శైలిమాండలికాలు అంతర్భాగాలుగా ఉంటాయి. ప్రతిశైలీ ఒకమాండలికాన్ని ఆశ్రయించి వుంటుంది.ప్రస్తుతం మనసమాజంలో ఇప్పుడు చూస్తున్న రచనాశైలి సజీవశైలి ప్రజల వాడుకలో నలిగిన శబ్ధాలతో నిత్యవ్యహారానికి దగ్గరగా సమాజంలోని అన్ని వర్గాలను ఉద్దేశించి కొనసాగుతుంది.అలాంటిశైలిని మన రచయిత సి.యస్.రావు గారి నవలల్లో కన్పిస్తుంది.కథను చెప్పడంలో కూడా సూటిగా స్పష్టంగా చెప్పదలచుకున్న విషయాన్ని వివరించారు. రచయిత శైలికి, ఆవ్యక్తికిగల ఆలోచనావిధానం, సంస్కారం, సాధన, కృషిఇవన్నీ పరిపోషకాలవుతాయి. రచయితకు తను తీసుకున్న వస్తువుపట్ల సదావగాహన, సృజనాత్మకత, దార్శినికశక్తి, ఉన్నప్పుడు ఆ నవల దానంతటదే ఉత్తమ కళాఖండంగా తీర్చిదిద్దబడుతుంది.

సి.యస్.రావుగారి నవలల్లో ఎక్కువ శాతం వ్యవహారికంలో నిడిచాయి. అక్కడక్కడ మాండలికభాషను ప్రయోగించారు. కథనంలో మాత్రం ప్రామాణిక భాషను, పాత్రలసంభాషణలో మాండలికభాషను సామెతలను, జాతీయాలను,అలంకారాలను, అన్యదేశ్యపదాలను వుపయోగించడం కనబడుతుంది.

## 5.6.1.సామెతలు:–

తెలుగు భాషతోనే తెలుగుసామెతలు పుట్టాయి.అంతటి ప్రాచీనత వీటికుంది.తెలుగు సాహిత్యంతోబాటు ఇవీ ఎదిగాయి. సాహిత్యంలోని అన్ని ప్రక్రియలలో పాలలో పంచదారలా కలిసిపోయి తెలుగు వాఙ్మయానికి సొంపు, ఇంపును చేకూర్చాయి.ముఖ్యంగా నిసర్గమనోహరమైన మనగ్రామీణ వాతావరణం,గ్రామీణుల అలవాట్లు,వానివరుసలు, సాధకబాధకాలు, ఇక్కట్లు సామెతలలో నిండుగా ఉంటాయి.

మానవజీవితంలో ఎదురయ్యే ఒకసన్నివేశాన్నో, సంఘటననో, వ్యాఖ్యానించడానికో, వివరించడానికో, బలపరచడానికో, నిరసించడానికో, నిదర్శనంగానో, దృష్టాంతంగానో, ఒకభావాన్ని కుదిరిక గల మాటలలో సూత్రీకరణ పద్ధతిలో వాక్యంగా విన్యసింపజేయడమే సామెత పుట్టుక.సామెతకు పర్యాయపదాలుగా చాటువులు,ఛలోక్తులు, జనశ్రుతులు, జాతీయాలు, నానుడులు, లోకోక్తులు, నుడికారం, మారులు, న్యాయాలు, వాక్యాలు, సమతలు, సమ్యతలు, సామితలు, సామెతలు, సాటవలు, సాటువులు, సద్దులు, సుభాషితం.

సామెతలు కవిత్రయ భారతంలోనూ, పాల్కురికి సోమన, నాచనసోమన, అన్నమయ్య, తాళ్ళపాక తిరువెంగళనాథుడు, వేమన తదితరుల రచనలలో సామెతలు కోకొల్లలుగా కనిపిస్తాయి. ఆధునిక సాహిత్యంలోనూ కవిపండితులు సామెతలకు పెద్దపీటవేశారు. ఆధునిక శతకాలలో సామెతలకు ఎనలేనిప్రాధాన్యం ఇచ్చారు.వాస్తవానికి సామెత అనేది కమ్మని పదాల మేలికలయిక. భావం, భాష, సామెతలో అందంగా కుదురుకొని ఉంటాయి. మానవజీవితం సుఖసంతోషాల సమ్మిళితం. మానవజీవితంలో ఆనందం, విషాదం, సమస్యలు, వ్యంగాలు, ఎత్తిపొడుపులు, ఒకజీవిత సారంగా ఇందుఇమిడి ఉంటాయి. గుప్తత, సరళత, సులభగ్రాహ్యత సామెతకు పెట్టని సొమ్ములు. సామెతను ఉపయోగించి రాస్తే రచన సులభంగా అర్థం అవుతుంది.

ఈ సామెతల నేపథ్యం ప్రధానంగా గ్రామీణ వాతావరణానికి చెందినది.గ్రామాలలో నేడు, నాడు అతికమ్మని తెలుగుపదాలు, పలుకుబడులలో ఈ సామెతలను వినియోగిస్తారు. జీవితంలో ఉండే కష్టసుఖాలు, ఆవేదనలు, ఆవేశ ఆర్భాటాలు పరిహాస చమత్కారాలనూ వ్యంగ్యంగా చెప్పగల్గిన మాట 'సామెత' ఇవి ఒకరి నోటినుంచి మరొకరి నోటికి వేదాల్లాగా తరతరాలనుంచీ అందించబడుతూ ఉన్నాయి.స్ఫూర్తితో కూడిన భాషణలో సూటిగా ఎదుటివారి మెప్పును పొందివారి మనసులు మైమరపించే చెరగని ముద్రలుగా నిలిచిపోయేవి 'సామెత'లు. ఈ విధంగా ఎన్నో'సామెత' లు నోటిమాటల్లో పుట్టినోటిమాటల్లో పెరిగి చివరకు నోటిమాటలుగానే మిగిలిపోయాయి.

ఏరచయిత అయితే తన రచనా విధానంలో 'సామెతలను''జాతీయాల' ను ప్రయోగించి రచన చేస్తాడో, ఆ రచయత రచనలు రమ్యంగా ఆకర్షణీయంగా ఉండిపాఠకులపై మంచి ప్రభావం కల్గి ఆదరణను పొందే అవకాశం ఉంటుంది.ఎందుకంటే చెప్పదలచుకున్న మాటకు 'సామెత'లు జాతీయాలు వంటివి భాషకే మంచి అలంకారాన్నిస్తాయి.భావవినిమయ సాధనమైన భాషలో భావాన్ని వ్యక్తీకరించడం సందర్భానికి తగినట్లుగా ఉంటుంది. అయితే అటువంటి భావగాఢత కోసం శ్రోత మనసుకు హత్తుకునే విధంగా చెప్పడానికి 'సామెతలు', జాతీయాలు అలంకారాలను' ఉపయోగించడం అవసరం. ఇవి భాషకే నిండుదనాన్ని చేకూరుస్తాయి.

సి.యస్.రావు గారి నవలల్లో కూడా సామాన్య ప్రజలు వాడే ఉపయోగించే సామెతలను ప్రయోగించినట్లు కన్పిస్తుంది. ఎక్కడా అశ్లీలసామెతలు కాకుండా నిజజీవిత అనుభవాలను నుండి పుట్టిన సామెతలనే ఉపయోగించారు. ఈ సామెతలు సి.యస్.రావుగారి రచనలకే నిండుదనాన్ని కలిగించి పాఠకులను ఆనందబరితులను చేసాయి.

కాంచనకుటీరం నవలలో సామెతలు.

1.పిల్లికళ్ళుమూసుకుని పాలుతాగుతూ తననెవ్వరూ చూడడంలేదనుకున్నట్లే

2.ఆడపిల్లను ఇచ్చేటప్పుడు పెద్దింటికి ఇవ్వాలన్నారు- కోడల్ని తెచ్చుకునేటప్పుడు చిన్నఇంటినుండి తెచ్చుకోమన్నారు.

3.మనిషి నెత్తురు తాగమరిగిన పులి శాకాహరంముట్టదు.

హంసమంజీరాలు నవలలో సామెతలు.

1.నరుడుకంట బడితేనల్లరాయికూడా పగులుతుందంటారు.

2.తినబోతూ రుచిని అడగడందేనికి.

3.గుడిచేటియల అందంమగనికి సింగారంకావచ్చుగానీ వూరి ఇల్లాలకి విషం.

4.ఆడదిమెచ్చిందే అందం.

5.చీర కట్టేసరికి ఊరుమాటుమణిగింది.

6.నీ సింగారం పూర్తయ్యేసరికి సభకు విసుగెత్తి లేచిపోయ్యేలా ఉన్నారు.

7.గానానికి నాదం, నృత్యానికి పాదమేగా ప్రాణం.

8.నువ్వు సిగ్గు విడవలేవు వారు పరువు వదలలేరు.

9.మోహమాటానికి పోతే ఏదో అయినట్టు.

10.చందమామకి చకోరానికి మధ్య నల్లమబ్బులా నువ్వేందుకు.

11.మబ్బు అడ్డుకున్నంత మాత్రానా జాబిలివెన్నెల సదులుతుందా

12.తమ మచ్చగురించ తాము పట్టించుకోకుండా ఎదుటిమనిషిలోని మచ్చని వెతకడం లోకంతీరమ్మా

13.కృష్ణుణ్ని రక్షించుకోవడం కోసం వసుదేవుడు వెళ్లిగాడిద కాళ్ళుపట్టుకున్నాడు.

14.చెప్పేవి శ్రీరంగనీతులు దూరేవి దొమ్మరి గుడిసెలు.

15.గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్టు

16.అంతేలే ముందొచ్చిన చెవులకంటే వెనకొచ్చిన కొమ్ములేవాడి.

17.కాకిలా కలకాలం బతకడంకంటే హంసలా ఒక్కరోజు బ్రతికితే చాలు.

అమ్మకావాలి నవలలో సామెతలు:

1.గజ ఈతగాడు పిల్లకాలువకు అడ్డుపడినట్టు.

2.గవర్నమెంటు పనంటే తాంబైసాకులు–అదే సొంతపనైతే నిమిషాలమీద రడీఅవుతుంది.

3.కొండమీదనుంచి ఊడిపడ్డ దేవుళ్ళం కాదుగా

4.ముక్కుకి సూటిగా పోవడం.

5.నిప్పులాంటిమనిషి.

6.ఉయ్యాల్లో బిడ్డను పెట్టుకుని ఊరంతా వెతికినట్టు

7.పొట్టకోసినా అక్షరం ముక్కలేదు.

8.మనసును కుమ్మరిపురుగులా తొలుస్తుంది.

9.ముత్యంకోసం సముద్రంలోకి దూకినట్టుఅవుతుందేమో బ్రతుకు.

10.శాసించే అధికారం ఉన్న వంశమే అయినా ఈనాడు యాచించాల్సిన అవసరం వచ్చింది.

11.చింతచచ్చినా పులుపు చావలేదు.

రాతిపువ్వు నవలలోని సామెతలు:

1.మూలుగేనక్కమీద తాడిపండు పడ్డట్టు.

2.తామరాకు మీద నీటిబొట్టులా.

3.పేదవాళ్లింట్లో ఆడది అందంగా పుట్టడం పులిమీద స్వారీ లాంటిది.

4.కట్టుకున్న పెళ్ళంకంటే ఉంచుకున్న ముండే తీపి ఈమగజాతి లక్షణమే అంత.

కమలమ్మ కమతం నవలలో సామెతలు:

1.పామునోట చిక్కిన కప్పలా

2.దొంగా దొంగాఎదురైతే తప్పుకుపోతారేగానీ తగాదా పడరు.

3.ఆలులేదు సూలూలేదు కొడుకుపేరు సోమలింగం.

4.దొంగకు తేలుకుట్టినట్టు.

5.ఊరకుక్కకి మెడలో పటకా కట్టినంతమాత్రానా జాతికుక్క అయిపోద్దేంటి.

రవళి నవలలో సామెతలు:

1.రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా

2.ఆడది చీర సింగారించుకునే సరికి ఊరుమాటుమణిగింది.

శివగంగ నవలలో సామెతలు:

1.పుణ్యంకొద్ది పురుషుడు పూజకొద్ది పిల్లలు.

2.లంకను కొట్టినవాళ్లంతా రాక్షసులే.

సమాగమం నవలలో సామెతలు:

1.మొదటిపొద పక్కన పెరిగిన మోదుగచెట్టుకుకూడా మొగలివాసన అబ్బినట్టు

2.నీళ్ళుకలపకుండా పాలుదొరకడం అంతకష్టం

3.రాళ్ళు లేకుండా రేషన్ బియ్యం దొరకడం అంతకష్టం.

ప్రేమమజిలీలు నవలలో సామెతలు:

1.తోకతొక్కిన తాచులా కస్సుమంది.

### 5.6.2.జాతీయాలు:-

భాష భావవ్యక్తీకరణకేగాక, మానవసంబంధాల పెరుగుదలకు, సంస్కృతి వృద్ధికి, జాతి అస్థిత్వానికి, జాతిని సుసంపన్నం చేసేందుకు భాష ఒకసాధనం ఒక ఆయుధం. అటువంటి భాషను వ్యక్తం చేయడానికి సందర్భానికి తగినట్లుగా అందంగా మనస్సుకు హత్తుకునేటట్లుగా తీర్చడానికి సామెతలు, జాతియాలు, అలంకారాలు ప్రయోగించటం ఎంతైనా అవసరం. ఇవన్నీ కలిసిభాషకు ఒక పరిపుష్టిని కల్గించి ప్రత్యేకతను చేకూరుస్తాయి. అయితే నిత్యసంభాషణలో ఉపయోగించడం, ఉపయోగించకపోవడం మనిషి వ్యక్తిత్వానికి సంబంధించింది.

తెలుగు జాతీయాలను, పలుకుబడులు, దేశీయాలు, భాషీయాలు, అనే వివిధ పేర్లతో పిలుస్తారు. దీన్నిఆంగ్లంలో ఇడియం అంటారు. భాష బాగా ప్రచారంలోకి వచ్చాక, భాషను సొంపుగా వినియోగించడంలో కొందరు చేసే ప్రయత్నం వలన అలవోకగా జాతీయాల సృష్టి జరుగుతుంది.తర్వాత ఈ జాతీయాలు చిలవలుపలవలుగా అభివృద్ధిచెందాయి. స్థూలంగా చెప్పాలంటే రెండుపదాలకు రెండు అర్థాలు వేరువేరుగా ఉంటాయి. కాని రంఎడు పదాలు కలిస్తే మరో అర్థం వస్తుంది. అదే జాతీయాల ప్రత్యేకత. సామాజిక జీవనంలో వచ్చేమార్పులు జాతీయాల అవిర్భావానికి మూలకారణం.నాడు భాషలో లభించే జాతీయాలు ఎన్ని ఉంటాయంటే

అది లెక్కకు సాధ్యంకానిది.లభించే జాతీయాలు ఒక్కోప్రాంతంలో ఒక్కోరీతిగా రూపాంతరం చెందుతూ వుంటాయి.

భాష వినియోగం పెరిగాక ఒకమాట పలుఛాయలలో విస్తృతి పెరిగింది. పలు జాతీయాల సృష్టికి నిలయమైంది. పదాల జాతీయాల రూపం సంతరించుకుంటే దాని ఉనికి మరింత శాశ్వతరూపం ఏర్పడే అవకాశంవుంది. కాలప్రవాహంలో పదం వాడుక తగ్గిపోవచ్చు. కాని జాతీయం చిరకాలం వుంటుంది. అది జాతీయాల స్వభావం. తెలుగువనితకు తాళి ఎంత ముఖ్యమైనదో తెలుగుభాషకు జాతీయాల ఇంపుసొంపులు అంతేనని చెప్పవచ్చు.

ప్రతిరచయిత తాను ప్రయోగించే శైలీ శిల్పంలో జాతీయాల ప్రాముఖ్యం సమృద్ధిగా వున్నప్పుడే ఆ భాషలో రమణీయకత్వం వెల్లివిరుస్తుంది. కథాకథనానికి, పాత్రచిత్రణకు, సజీవమైన సంభాషణలకు జాతీయాలతోపాటు సామెతలు, వెన్నుముఖలా నిలుస్తాయి. ఇవిలేని ఏ రచన తీసుకున్నా అవి జీవంలేనట్లుగా అందవిహీనంగా చదవడానికి పేలవంగా వున్నట్లుగా కన్పిస్తాయి.

సామాన్యంగా విడివడిగా పొడిమాటలతో ఉన్నవే అయినా వాటియొక్క అపూర్వ కలయికతో ఆ మాటలకు విడివిడిగా దేనికీ లేనిఒక అద్భుతమైన భావవ్యక్తీకరణకు మూలమై విశిష్టపద బంధాలుగా భాషలో, జాతీయలు నిలిచిపోతాయి. జాతీయాలను ఎప్పుడు ఎక్కడ ప్రయోగించాలి అనే విషయానికొస్తే ఖచ్చితంగా ఒక సందర్భంలో, ఒక ప్రదేశంలో అని వుండదు. సందర్భాన్ని బట్టి,స్థాయి అవసరాన్ని బట్టి ఎక్కడైనా, ఎప్పుడైనా అవసరానికి అనుగుణంగా వాడుకున్నట్లయితే వినడానికి చదవడానికి రెండింటికీ అందంగా వుండటం జాతీయాల ప్రత్యేకత.

ఈరకమైన జాతీయాలు సి.యస్.రావుగారి నవలల్లో కోకొల్లలుగా ఉన్నాయి. ఆయా పాత్రలకు, సంభాషణలకు కథాగతికి వన్నెతెచ్చిన భాషా విశేషాల్లో జాతీయాలు ఒకటిగా కన్పిస్తున్నాయి.

కాంచనకుటీరం నవలలోని జాతీయాలు:

1.కన్నులపండుగ 2.సుపరిచితుడు. 3.జీవకళ. 4.కొట్టొచ్చినట్టు కనిపిస్తాయి. 5. సంజాయిషి. 6.బరువుదిగిపోయినట్టు. 7.గతుకులమయం. 8.బంగారుపంజరం. 9.చిక్కబట్టుట. 10.గోరుముద్దలు. 11.కట్టలుతెంచుకోవడం. 12.తప్పటడుగులు. 13.పొంగిపోవుట. 14.ముభావం. 15.యదోచితం 16.నడిమంత్రపుసిరి. 17.నవమాసాలు. 18.అక్కునచేర్చుకోవటం. 19.చేతికి ఎముకలేదు. 20.అడుగులకు మడుగులొత్తు. 21.కుతూహలం. 22.నొక్కివక్కాణించి. 23.చిత్తశుద్ధి 24.కాలక్షేపం. 25.పెంపుడుచిలుక. 26.మూడుపువ్వులుఆరుకాయలు 27.తన్మయుడు

28.తాపత్రయం. 29.ఇసుకవేస్తే రాలనట్టు 30.వేయికళ్ళు. 31.నెత్తినపిడుగుపడ్డట్టయ్యింది. 32.నేలరాలిన పువ్వును కాను. 33.తడుముకోకుండా 34.తత్తరపాటులేకుండా 35.ఆంతరంగీకుడు. 36.క్షణంపాటు మెరిసాయి. 37.భూతలస్వర్గం. 38.దీపం ఆరిపోయింది. 39.ఆగమ్యగోచరం. 40.బతుకుతెల్లారింది. 41.విధివిధించిన శాపం. 42.నిప్పులాంటిది. 43.అరచేతిలో నిమ్మపండు. 44.అస్తవ్యస్తం. 45.అంతర్యుద్ధం. 46.నడివయస్సువాడు. 47.గుండెరాయిచేసుకోవడం. 48.ఉబ్బితబ్బివ్వడం. 49.కంటికిరెప్పలా 50.కోలాహలం.

హంసమంజీరాలు నవలలో జాతీయాలు:

1.దైవనిర్ణయం. 2.మేలిముసుగు. 3.ఉక్కిరిబిక్కిరి. 4.రెప్పార్పకుండా 5.పొదివినట్టు 6.చెవులుకోరుకటం. 7.ఉండబట్టలేక. 8.వెన్నెలవేడిమి. 9.కోడైకూస్తుంది. 10.పూసగుచ్చినుట్టు. 11.కోటితపస్సుల పుణ్యఫలం. 12.సతమతమవ్వడం. 13.ఆడిపోసుకోవడం. 14.చుక్కెదురైంది. 15.తదేకంగా. 16.నిర్లిప్తంగా, 17.దేవుడిపెళ్లికి అందరూపెద్దలే. 18.బిడ్డగొంతుకోసానేమో. 19.కుదుటపడేదాక. 20.తేనేపూసిన కత్తులు. 21.నిట్టూర్చుట. 22.అనుక్షణం 23.ఇలవేల్పు 24.కాలదోషం.

అమ్మకావాలినవలలో జాతీయాలు:

1.ఆశపెట్టుకొను. 2.కనుచూపుమేర. 3.కార్యసాధకురాలు. 4.పంచప్రాణాలు. 5.తేనేపట్టు. 6.అగ్నిపర్వతం. 7.తలంబ్రాలు. 8.అపరంజిబొమ్మ. 9.హారతులుయిచ్చి. 10.చిలకాగోరింకలా. 11.పులివాత.

రాతిపువ్వునవలలోని జాతీయాలు:

1.తగ్గుముఖం 2.కొంపతీసి. 3.నివురుగప్పిననిప్పు. 4.గానుగెద్దులా. 5.అగ్గిమీదగుగ్గిలం. 6.ఎంగిలాకు. 7.పదికాలాలపాటు. 8.రంపపుకోత. 9.కాలగర్భం.

కమలమ్మ కమతంలోని జాతీయాలు:

1.కళ్ళల్లోఒత్తులువేసకుని. 2.ఆబాలగోపాలం. 3.పానకంలోపుడక. 4.చాకచక్యం. 5.వేయికళ్ళతో, 6.క్షణమొకయుగంగా. 7.కన్నీటికళ్లెం. 8.అరమరికలు. 9.చెప్పుడుమాటలు. 10.కొరకరానికొయ్య.

రవళినవలలో జాతీయాలు:

1.నోళ్ళల్లోనానుతుంది. 2.సీతకన్ను 3.పప్పులుడకవు. 4.మెహమాటం. 5.చవకబారు. 6.శ్రీరామరక్ష. 7.దోబూచులాట. 8.ఎత్తిపొడుపు. 9.చిందరవందర.

శివగంగనవలలో జాతీయాలు:

1.లోకకళ్యాణం. 2.నిండుకుండలా. 3.మొండిఘటాలు. 4.మరబొమ్మ.

సమాగమం నవలలో జాతీయాలు:

1.కలకలం. 2.సద్దుమణుగుట. 3.అపురూపం. 4.ప్రాణప్రదం. 5.దాపరికం. 6.చిలకపలికినట్లు 7.గుండెలుమండుతున్నాయి. 8.కళ్ళకద్దుకుని. 9.తత్తరపాటు. 10.కప్పిపుచ్చుట.

ప్రేమమజిలీలు నవలలో జాతీయాలు:

1.మలయమారుతం. 2.అంకురార్పణ.

**5. 6. 3.మాండలికపదాలు: –**

భాషకు మార్పుసహజం.మారుతున్నకాలాన్నిబట్టి భాషలో మార్పువస్తుంది.ప్రజల వ్యవహారంలో నియమనిబంధనలు లేని సులభమైన సువ్యక్తమైన వాగ్రూపవ్యవహార లక్షణం కలిగించేదే మాండలికభాష.సి.యస్.రావుగారి నవలలో వ్యవహారికభాష ప్రధానంగా కనిపించినప్పటికి అక్కడక్కడా గోదావరి మాండలిక భాషాపదాలు ఎక్కువగానే వున్నాయి. ఎందుకంటే సి.యస్.రావుగారు గోదావరిప్రాంత వాస్తవ్యుడుకాబట్టి.

కాంచనకుటీరం నవలలోని మాండలిక పదాలు:

ఒడ్డు, పాతిమట్టి, ముల్లుపంచె, బాలీసులు,నెరసి,నెరయు,ఎడంగానే, హయాం, నడుంవాల్చాడు,సందిటసాచి,చూలింత,దస్కుపెట్టె,సద్దుమణిగారు,సీనాలడ్డు, దోరమగ్గి,ఎబ్బెట్టు కంజాయింపు,నత్తగుల్లమెట్లు.

హంసమంజీరాలు నవలలో మాండలికాలు:

హంసమంజీరాలు, గాడిపొయ్యి, తెములు,గోళాలు,ఊసులు,జంకడు,డోలిక, పావంచాలు,కలిమెడగా,కరాచిబల్ల,మేజువాణి,ఓరువాకిలి,జమాబంది,

కమలమ్మకమతం నవలలో మాండలికాలు:

దీన్సిగదరగ, యవ్వారం,కొత్తమాస,నూగిట్లోని,కావాచి,ఏరువాక,పడగ్గం,ఉద్ధారుడివి,సరంజామా,సాలెండోయి,తొంగొని,సిల్లోబొల్లోమంటే,కూకుంది,ఓపాలొచ్చి,ఇంకాత్త, జంబుకాన,ఈపుసీరుద్ది,సేరీమీదపెత్తనం,పలకమారిన,కొండ్ర,లుచ్చాపనులకి,రంజు,మకాం.

సమాగమం నవలలోమాండలికాలు:

తువ్వాలు,తాయిలాలు,ఉడుకుమోత్తనం,పామేయి,తైతక్కలు,బెట్టు,బాసలు,పెడసరం,

శివగంగనవలలో మాండలికపదాలు:

చెవలంజాకొడకా,వొలకపోసుకొనేటంత,మీదుంపతెగ,బట్టలట్టుకొచ్చానండీ,హెచ్చులుపోయావంటే, కచ్చాబిగించి,కాస్తమజ్జిగతాగత్తా,కొరకంచు,లంఖనం.

అలాగే మిగిలిన నవలయిన ప్రేమమజిలీలు, రవళి,అమ్మకావాలి,రాతిపువ్వునవలలో కూడా ఎన్నో మాండలికపదాలు కన్పిస్తున్నాయి.

### 5.6.4.అన్యదేశ్యాలు:-

సహజంగా ప్రతి భాషలో కొన్ని ఇతరభాషాపదాలు కలవడాన్ని అన్యదేశ్యాలు అని జనులు వ్యవహారంలో ప్రయోగిస్తుంటారు.తెలుగుభాషలో వివిధభాషాప్రజలకు ప్రత్యేకస్థానం కల్పించబడింది.ఉదాహరణకు ఇంగ్లీషు,సంస్కృతం,హిందూస్థాని,ఉర్దూ,మొదలయిన భాషా పదాలు తెలుగుభాషలో ప్రజలునిత్యం వ్యవహరంలో ఉపయోగిస్తున్నారు.అలానే సాహితీ రచనలో కూడా ఇతరభాషాపదాలు చొరబడ్డాయి.

కాంచనకుటీరం నవలలో అన్యదేశాలు:

దివాణం,గ్లాస్కో,గోల్డ్‌ఫ్రేమ్,ఫోర్ట్‌కాన్వాస్‌కార్లు,కాలేజిప్రిన్సిపాల్,సోఫాసెట్టు,తివాచి, ఖరీదు,కంబళి,తైలవర్ణం,తుఫాకి,సాలువా,గడియారం,ఫస్టుక్లాసు,ఎస్టేటు,బర్తేడేకేకు,టేబుల్, కాన్వెంటు,టెలిగ్రామ్,గెస్టుహౌస్,క్రోటాన్స్,సెంట్‌జార్జిఫోర్టు,బోట్‌హౌస్,బ్రెస్ట్‌కేన్సర్,సర్కస్, ఎడ్యుకేషన్,ఫ్రాక్చర్,స్టూడెంట్స్,ఛాందినీకప్పు,ఫెంటాస్టిక్,ఫోర్టికోలో,ఈజిల్,డ్రింక్స్‌సెల్లార్, కాన్వాస్,డైమండ్‌నక్లీస్,పర్సనల్‌సెక్రటరి,బాబాజి,అమ్మాజి,అర్జెంటు,ప్రమోషన్.

రాతిపువ్వునవలలో అన్యదేశాలు:

స్ప్రింగ్‌డోర్,పేషంట్స్,వాష్‌బేషిన్,పర్మిషన్,రివాల్వింగ్‌చయిర్,రిహార్సల్స్,డిస్పెన్సరి, మాడ్యులేషన్,కాంపౌండర్,డిసిప్లేన్,ప్యూకట్నీ,పబ్లిక్‌ప్రాసిక్యూటర్,కాస్మటిక్స్,ఇన్స్పిరేషన్,రేడియో, అల్యూమినియంటిఫిన్‌క్యారియర్,హెడ్‌మిస్ట్రిస్,సీలింగ్‌ఫ్యాన్,చోటి,లడకీ,దళారి,సేటు,డ్రాయర్, ఇంగ్లాండుకవర్,ఆల్సేషియన్‌డాగ్.

శివగంగ-ప్రేమమజిలీలు నవలల్లో అన్యదేశ్యపదాలు:

హమ్‌చేయటం,జంటిల్‌మేన్స్‌మేగా,కంట్రీబ్యూటి,పైజామా,లాల్చీ,నైలేక్స్‌శారీ, హౌస్‌సర్జన్, వైట్‌షర్టు,ఫ్రెండ్సుఫైనార్ట్స్ సెక్రటరీ,హెర్బేరియం,గబర్డిన్‌పాంటూ, టాంగాలు, మోనోయాక్షన్‌కాంపిటీషన్స్, జమాబంది.

కమలమ్మకమతం- సమాగమం నవలల్లో అన్యదేశ్యపదాలు:

షుగర్‌ఫ్యాక్టరీ,లారీ,ప్రామిసరీనోటు,పోస్టుమాష్టరు,లాటరీ,లైసెన్సు,సైజు,బ్లాక్‌స్టాల్, ఓకే, మిష్టర్‌అండ్ మిస్సెస్,కాంబినేషన్స్,గ్రీన్‌సిగ్నల్,రికార్డుప్లేయర్,బెటర్,ఫ్రెంటుసీటు,బ్యాక్‌సీటు, ఎగ్రిమెంటులు,ఇంపాసిబుల్,ఫోక్‌డాన్స్‌డ్రస్,ఆర్కెస్ట్రా,ఒపీనియన్,ఆల్బమ్,ఆర్కియాలజి,డిజపాయింట్, బీచ్,నగిషీ,ఇంటర్‌నెట్,షహనాయీ,పోలీస్‌ఇంట్రాగేషన్,ఇండస్ట్రీ,టైమ్‌వేస్టు,గుడ్‌న్యూస్,విష్యూ స్వీట్‌డ్రీమ్స్,మైడియర్ స్టూడెంట్స్‌అండ్ మెంబర్స్ ఆఫ్‌ది స్టాఫ్.ఐ వెల్‌కమ్ యు ఆల్.ఫర్ దిస్ ఇంపార్టెంట్ మీటింగ్,మెకానిక్,కాంట్రాక్టర్,ఇనుట్య్రూమెంట్స్,ఇంజనీర్,డ్యామ్.

రవళినవలలో అన్యదేశాలు:

పిక్చర్,హెవీహగ్,లట్మ్యూజిక్,రియల్లీథ్రిల్లింగ్,ఉమెన్స్హాస్టల్,లంచ్అవర్,మంకీ, ఆల్ట్రామోడ్రన్,బాబెడ్హెయిర్,టైట్టీషర్ట్,బౌజు,ఎన్సైక్లోపీడియన్,హిస్టరీలెక్చరర్, హేంగర్స్, డోంట్డిస్టర్బ్, ఎగ్జాట్లీ,క్యూరియాసిటి,ఇన్విజిలేటర్,ఎగ్జామినేషన్, రైటర్స్క్లబ్,వెల్కమ్,బ్లడ్ప్లజర్, అల్మారా,ఫోను,ట్రే,కల్చరర్యాక్టివిట్స్,న్యూస్ఎడిటర్,వాటికెన్ఐడూఫర్యూ, సైకాలజీ.

## 5. 6. 5. ధ్వన్యనుకరణ–జంటపదాలు: –

భాషలోకొన్నిశబ్దాలు ధ్వనినిబట్టి ఏర్పాడతాయి. అలాంటి పదాలను ధ్వన్యనుకరణపదాలు అంటారు. ఏదైనా ఒకక్రియను స్పష్టంగా చెప్పదలచినవాటిల్లో ధ్వన్యనుకరణశబ్దాలన్ని ముఖ్యంగా గ్రహించాలి. ధ్యనుకరణశబ్దాలు సందార్భనుగుణంగా శాబ్ధికంగానూ,అర్థవంతంగానూ, ఉండి చదువరులకు ఆసక్తిని కలిగిస్తూ, భాషకు నిండుదనాన్ని కలిగించడానికి సహాయకారిగా వుంటాయి. అలానే జంటపదాలు కూడా భాషకు సహజత్వాన్ని కలిగిస్తుంటాయి.

కాంచనకుటీరం–హంసమంజీరాలు నవలలోని ధ్వన్యనుకరణజంటపదాలు: –

రూపురేఖలు,దానధర్మాలు,పిచ్చాపాటి,ధర్మకార్యాలు,పరువుప్రతిష్టలు,బరువూ బాధ్యతలు,భక్తిగౌరవాలు,చరచరా,గబగబా,తహతహలాడుట,సిరిసంపదలు,గలగలా,వెలవెలా, రానురాను,అందచందాలు,వినయవిధేయతలు,కట్నకానుకలు,మర్యాదలుపద్ధతులు,నిజనిజాలు, ధారాదత్తం,పేదాసాదా,సరాసరి, హేమాహేమీలు,జంకూబొంకూ,తెగతెంపులు,అరమరికలు.

కమలమ్మకమతం–రవళి నవలల్లో ధ్వన్యనుకరణజంటపదాలు: –

పాపంగీపం,చీటికీమాటికీ,సిరిసంపదలు,చకచకా,గుసగుసా,ముక్కూమోహం, కిలకిలా, రండాగొండి,ముసిముసీ,చెదురుమదురు,అంతోఇంతో,చాకచక్యం,గజిబిజి,సలసలా,ఉచ్ఛ్వాస నిశ్వాసలు,సభ్యతాసంస్కారం,బరబరా,కుళ్ళికుళ్ళీ,అల్లరిచిల్లరి,కితకితలు,గడగడా,మహామహులు, మిరిమిట్లు,పేరుప్రఖ్యాతలు.

రాతిపువ్వు–సమాగమం నవలల్లో ధ్వన్యనుకరణజంటపదాలు: –

పొరపొచ్చాలు,ముఖాముఖి,నవ్వుతూతుళ్ళుతూ,అడ్డూఅదుపూ,కలిసిమెలిసి,కట్టూబొట్టూ గిల్లీకజ్జా,ముక్కూమోహం,మమతామమకారాలు,ఆమాటాఈమాటా,రుసరుస,మందోమాకో, కుమిలికుమిలి,గుచ్చిగుచ్చి,హడావుడి,ఇచ్చిపుచ్చుకో,పండుగాపబ్బాలు,ఆడుతూపాడుతూ.

## 5.7.సంభాషణల శిల్పం:-

నవలలోని పాత్రలు నిజజీవితంలోని మానవులకు ప్రతిబింబాలు.వాస్తవ సమాజంలో యధార్థత,స్వరూపస్వభావాలు,వాక్చాతుర్యంలు నవలలోని పాత్రల్లో బాగా చిత్రించగలిగినపుడు పాఠకులకు ఆనందాన్ని కల్గిస్తుంది.ఆ పాత్రల సంభాషణా సంవిధానము,సుందరంగా,సుమనో రంజకముగా,రసవంతంగా,వున్నప్పుడు అవి ఆనందాన్ని కల్గిస్తాయి.కృత్రిమ సంభాషణలు, అసందర్భ ప్రేలాపనలు అసహజమైన ఆలోచనలు నవలకు పుష్టిని చేకూర్చలేవు. సరికదా పాఠకులకు తృప్తిని కలిగించవు.

సంఘటనలు,సన్నివేశాలకు అనుకూలమైన సంభాషణలు జరిగినప్పుడే నవల సజీవముతో మనముందు సాక్షాత్కరించి అది మనలను ఆనంద సముద్రంలో ఓలలాడించును. పాత్రల నోటినుండి వెలువడు ప్రతిమాట,ప్రతిచేష్ట,అర్థవంతంగా,సందర్భోచితంగా వున్నప్పుడే ఆ పాత్రలు ప్రాణవంతమై మనముందు నిలిచి నాలుగుకాలలపాటు నిలబడగలవు.ఆకట్టుకోలేని సంభాషణలను పలికించినపుడు పాఠకులను ఆకట్టుకోలేకపోయినప్పుడు రచయిత పడిన శ్రమమొత్తం వృదాఅవుతుంది.

సి.యస్.రావుగారి నవలల్లో పలికించిన సంభాషణలు కొరడాలను ఝరిపించే దెబ్బలుగా వుంటాయి.కథను నడిపించడంలో సంభాషణలే ఆయువు పట్టుగా కనిపిస్తున్నాయి. సి.యస్.రావు ఎక్కువగా సంభాషణలు ద్వారానే కథను నడిపించడం వల్ల నవలలూ మన కళ్ళముందు జరుగుతున్నట్లుగానే ద్యోతకమవుతుంది.సి.యస్‌రావు మంచి నాటకరచయిత కూడా కావడంవల్ల ఈ నవలల్లో చక్కని నాటకీయ శిల్పాన్ని ఆయన పోషించగల్గాడు.ఈ నాటకశిల్పం కారణంగానే ఈ నవలలకు చక్కని పఠనీయతా గుణం కూడా అబ్బింది.అక్కడక్కడ సంభాషణల్లో పాత్రలచేత రచయిత కొన్ని గొప్ప మాటలు చెప్పించాడు.ఆ సంభాషణలు అత్యంత సహజంగా వున్నాయి.

రాతిపువ్వు నవలలో నాటకాలలో మంజుల హీరోయిన్‌గా నటిస్తుంది.డైలాగ్‌లు చెప్పేవిషయాంలో తడబడుతుంది.'ష' కీబదులు 'స' పలకటంలేదని రంగారావు తిట్టినప్పుడు హీరోగా ఉన్నమోహన్ మధ్య ఆ డైలాగ్స్ పలికే విషయం గురించి వారిద్దరి మధ్య జరిగే వాగ్వాదంతోకూడిన సంభాషణ.

రంగారావు:- అక్షరాలురాని ప్రతిదీ హీరోయిన్ పాత్రచేయడానికి తయారవడం...'స'కీ'ష' తేడా తెలియనప్పుడు నాటకాలు వెయ్యడం?......ఉచ్చారణ అన్నది జన్మత: వస్తుంది.మధ్యలో ఎంత పులుముకున్నా ఎక్కడో అక్కడ ఇలాగే చీదేస్తుంది?.

మోహన్:- జన్మత: అంత స్వచ్ఛమైన ఉచ్ఛారణ వున్న పెద్దకుటుంబాల్లో వాళ్ళు నాటకాల్లో వేషాలు వేయడానికి ఎందుకొస్తారెండి?.... ఆడవాళ్ళు సంగతి..."

పై సంభాషణను బట్టి పేదరికంలో ఉన్న ఆడవాళ్ళు మాత్రమే ఆకలిబాధలను తట్టుకోలేక గౌరవంగా బతకదలచి నాటకాలలో వేషాలు వేస్తూ జీవనంసాగిస్తుంటారు. పెద్దగా చదువుకోని, సరిగ్గా అక్షరాలు పలకటంరాని ఒక నటిని హేళనగా మాట్లాడడంతో లోకరీతి తెలిసిన మోహన్ బాగా చదువుకుని పెద్దకుటుంబంలో ఉన్న ఆడవాళ్ళు నాటకాలలో నటులుగా రారని, వారికి నాటకాలంటే చిన్నచూపు,అసహ్యాభావన వుండటంవల్ల నాటకకళా రంగం స్థాయి దిగజారిపోతుందని నాటక నటీమణులను గౌరవించాల్సిన బాధ్యత మనకు ఉందని తెలియజేస్తుంది.

రాతిపువ్వు నవలలో బొంబాయి వేశ్యా గృహంలో వేశ్యగా రజనీ బతుకుతుంది. దారిద్రంలో వున్న రాజయ్యకు వెయ్యి రూపాయలు ఇచ్చి అతని కూతురు మంజులను కొనుక్కుని తన వెంట బొంబాయి తీసుకెళ్తుంది. అక్కడ జార్జి అనే వ్యక్తికి మంజుల తనకథను చెప్పినప్పుడు వారిద్దరిమధ్య జరిగిన సంభాషణ.

జార్జి: నేను తెలుగువాడినే,... మీవాళ్లకి యెంతిచ్చిందిదీ?.....

మంజుల: వెయ్యి రూపాయలిచ్చింది.

జార్జి: బద్మాష్ లంజ! అయిదువేలకి కొన్నానని చెప్పింది సేటుతో, నీకీ రంగంలో మంచి అనుభవం ఉందటగా?

మాణిక్యం: ఏ రంగంలో?

జార్జి: ఎంతపెద్ద మొగాడొచ్చినా చిటికెలో మెప్పించి పంపించడంలోనూ, మళ్ళీ రప్పించడంలోనూ..."

మాణిక్యం: నేనలాంటి దాన్ని కొను అంటూ తన కథంతా చెప్తుంది.

జార్జి: నీ వయసెంత?

మాణిక్యం: పదమూడింకా నిండలేదు.

జార్జి: చెడిపోయిన దాన్ని కంపెనీలో చేరిస్తే పర్వాలేదుగానీ, కొత్త పిల్లని చెరచడానికి కంపెనీకి తీసుకొస్తే పాపంకదూ? రోజుకు అయిదుబేరాలు చేసినా, ఇంకా సంపాదించాలన్నా ఆశే ఈ రజనీలంజకి!..

ఈ సంభాషణనుబట్టి వేశ్యావృత్తికి భారతదేశంలో ముంబాయి కేంద్రంగా వుందని, అక్కడి అన్ని ప్రాంతాలవారు, రకరకాలభాషలు మాట్లాడే స్త్రీలు అక్కడికి చేర్చబడుతున్నారని

తెలుస్తుంది.గ్రామాలలో నగరాలలో ఆకలికోసం దుర్భరజీవితాలను గడుపుతున్న కుటుంబాలలోని చిన్న వయసు ఆడపిల్లల్ని కొనుక్కుని ముంబాయిలోని రెడ్‌లైట్ ఏరియాకు తరలించటం.మనం నిత్యం పేరుర్లో, టి.వి.ల్లో చూస్తూనే వున్నాం.తల్లిదండ్రులకు డబ్బుల్ని ఆశచూపించి కన్నెపిల్లల్ని తమవెంట తీసుకుపోతుంటారు కొందరు బ్రోకర్లు ఇంకా రజనీలాంటి కొందురుస్త్రీలు వ్యభిచారంచేస్తూనే ఇంకా సంపాదించాలనే డబ్బు ఆశనే, పాపంపుణ్యం లోకం తీరుకూడా ఎరుగని ఆడపిల్లల్ని తక్కువ డబ్బులకు కొనుక్కుని తమ యజమానికి ఎక్కువ ధరకు కొన్నానని అబద్ధాలు చెప్పడం, ఆ సేటు దగ్గర ఎక్కువ డబ్బుల్ని తీసుకోవటం, బ్రోకరుగా అవతారం ఎత్తడం జరుతుంది. ఇలాంటివారి విషయంలో జాగ్రత్తగా వుండాలని రచయిత సి.యస్.రావుగారు హెచ్చరిస్తూనే ముంబాయి వేశ్యా గృహాలలో ఆడవాళ్ళుపడే బాధల్ని, చిత్రహింసల్ని బ్రోకర్లమోసాలను వేశ్యల నీచపుబుద్ధిని మన కళ్లకు కట్టినట్లుగా చిత్రించారు.

అమ్మకావాలి నవలలో అరకులోయ ప్రాంతంలో సిరిగంగ జలపాతానికి రిజర్వాయర్ కట్టించాలని ప్రభుత్వం ఇంజనీర్‌గా వాసును, అక్కడికి పంపిస్తుంది.అక్కడ వాసు ఆప్రాంతంపు ఇద్దరు గిరిజన పెద్దలమధ్య జరిగిన సంభాషణ

వాసు : మీరు తాగేనీరు యేదితాతా?

మొదటిపెద్ద: ఆ సిరిగంగ నీరేబాబూ పశువులకీ మాకూ అదేనీరుబాబూ

రండోపెద్ద: హ....ఈ అడవిలో బతికే మేకలకీ, కుందేళ్లకు కూడా ఆ సిరిగంగనీరే.

వాసు: నీళ్లల్లో సరిపడినంత కాల్షియం ....సున్నం లేకపోతే మనుషులు యెత్తుఎదగరు, ఎముకలు బలంగా వుండవు. అందుకే కాళ్ళు వంకరపోయి, దొడ్డికాళ్ళువస్తాయి...అంటాడు.

రెండోపెద్ద: ఏదో అంతా గొడవగానేవుంది బాబూయిది.

వాసు: గొడవేంలేదు తాతా..... డ్యాం కట్టగా వచ్చిన నీటిని గొట్టాలద్వారా మీకు తాగేనీరుగా అందిస్తే.... ఆ నీరు తాగితే మీ పిల్లలు మీలాకాకుండా...నాలాగ తయారవుతారు.

ఈ సంభాషణనుబట్టి అరకులోయ ప్రాంతంలో గిరిజనులకు తాగడానికి మంచినీరు లేకుండా వున్నారని, వారు తాగేనీళ్ళలో కాల్షియం లేకపోవడంతో మనుషులు ఎత్తుపెరగకుండా, పుష్టిగా ఎముకలలో బలంలేకుండా కాళ్లు చేతులు వంకర్లు పోయి, దొడ్డికాళ్ళతో వుంటున్నారని తెలుస్తుంది. కొండల్లో పడినవర్షం వాగుగా మారినప్పుడు ఆ వాగునీటినే పశువులకు అక్కడి గిరిజనులు ఆ నీటినే వాడుకోవడంతో అనేకరకాల రోగాల పాలవుతున్నారు. అందుకే ప్రభుత్వాలు గిరిజనులపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుని ఆ వర్షపునీటిని ఒడిసిపట్టి డ్యాంకట్టి పైపులద్వారా శు ద్ధిచేసినన నీటిని ఆ ప్రాంతం ప్రజలకు అందిస్తే కనీసం రాబోయే తరాలవారు ఆరోగ్యంగా,

పుష్టికలిగిన మనుషులు తయారవుతారని తెలియజేస్తుంది.

అమ్మకావాలి నవలలో రాజావిశ్వసుందరం భార్య రాణిగారికి పిల్లలు కలగరు. రాణిగారు 'అమ్మకావాలి' అనేప్రకటన ఇప్పించి భర్తద్వారా ఒకబిడ్డను కనియిచ్చే 'అమ్మకావాలి' అని తెలుస్తుంది.దానికి భర్తచనిపోయినే పద్మావతి మొదట్లో ఒప్పుకోకపోయినా తన ఇద్దరు కొడుకు చదువులకోసం ఆ విచిత్ర ఒప్పందానికి ఒప్పుకుంటుంది.దానికి విశ్వసుందరం చెల్లెలు కళ్యాణి బొట్టులేని పద్మావతిని తన వదినతో చేసిన సంభాషణలు చూద్దాం.

కళ్యాణిబొట్టు గురించి పద్మావతి సంభాషణ

కళ్యాణి: విదేశాల్లో ఒక నచ్చిన అబ్బాయిని పెళ్ళాడాను కొన్నాళ్ళతర్వాత నచ్చనవదిలేశాను. మీ భర్త పోయినట్టున్నాడు. పాపం! మీకూ నాకూ పెద్ద తేడాలేదు. నాభర్త విడాకులు తీసుకుని వెళ్ళిపోయారు. మీ భర్త ఆఖరి వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోయాడు. అవునూ మీరు బొట్టెందుకు తీసేశారు? మొగిడితో బొట్టు రాలేదుగా....

కళ్యాణి తన వదిన రాణిగారితో వంశం గురించి ప్రశ్నించే సంభాషణ

కళ్యాణి: వదినగారు! నాకు తెలియక అడుగుతాను ఈ వంశం మా అన్నయ్యగారితోటే ఆగిపోతే యేమవుతుంది?

రాణిగారు: అవేం మాటమ్మా కళ్యాణీ ? అందికాస్త విసురుగా

కళ్యాణి: చిరాకుపడతారెందుకు వదినగారూ? ... యీభూమిమీద పుట్టినప్పుడు వంశం అన్న పదం వుందోలేదో నాకు తెలీదు....మన వంశం కూడా మనతోపాటేచస్తే వచ్చిన లాస్ఏమిటి? భూమి తలకిందులవుతుందా? సముద్రాలు యింకిపోతాయా? సృష్టిఆగిపోతుందా?...

పైరెండు సంభాషణలను బట్టి హేతువాద భావాలున్న వ్యక్తులు సనాతన సంప్రదాయాలను వ్యతిరేకిస్తారు.ప్రతి దానిని ప్రశ్నిస్తారు. భర్త చనిపోయిన భార్య తనబొట్టును తీసివేసినందుకు భర్తతోపాటు బొట్టుదరాలేదని అన్నప్పటికీ సనాతన హిందూ సాంప్రదాయభావజాలం వితంతువు 'బొట్టు' పెట్టుకోవడాన్ని గర్వించదు. ఇక రెండవది చాలామంది తమకు సంతానం కలగలేదని బాదపడుతూ రెండో వివాహానికి పురుషులు సిద్ధపడటం తెలిసిందే ఇంకొందరు తమకు ఆడ సంతానమే కల్గిందని మగపిల్లలు పుట్టడంలేదని బాధపడటం, తమ వంశం నిర్వీర్యమైపోతుందని అనుకోవటం చూస్తూనే వున్నాం. మన వంశం మనతోపాటు పోతే ప్రకృతికి ఏమికాదనే విషయం తెలుస్తుంది.భర్తరాక మునుపే వున్న బొట్టును తీసివేయటం విచిత్రంగా వుందనే విషయాన్ని తెల్పటం తెలుస్తుంది.కాని భారతీయతలో ఈరెండు అంశాలు ప్రాధాన్యాన్ని ప్రాముఖ్యాన్ని పొందేవున్నాయి.

కమలమ్మ కమతం నవల పూర్తిగా గ్రామీణ నేపథ్యంతో రాయబడింది.అగ్రకులాల వారి అధికారం, దళితుల దాసీతనం, వంగివంగి వుండటం, వంటి అంశాలు ఉగాది పండుగ నాడు రామాలయాలలో జరిగే పంచాంగశ్రవణాలు ప్రతి ఒక్కరు ఉగాది సంవత్సరఫలాలు చెప్పించుకోవటం జరుగుతుంది. పూజారి అప్పలాచారి సంవత్సర నామఫలాలు చెప్తుండగా పంచాయితీ హరిజన మెంబరు గంగయ్య తన జాతకం కూడా చెప్పమని అడిగినప్పుడు పక్కన వున్న ప్రెసిడెంట్ వెంకటయ్యతో జరిగిన సంభాషణ.

గంగయ్య: బాబు ప్రెసిడెంటుగారూ! ఈ ఏడునాకెలా ఉందో అడగండి ఆచారిగార్ని

వెంకటయ్య: 'నీ తస్యదియ్య? నీక్కూడా కావాల్సివచ్చిందా జాతకం? నీకేంరా...మనం రిజర్వుసీటు ఒత్తే ఎమ్మేల్యేటి కట్టురావచ్చునీకు... సెప్పవయ్యాయ ఆచార్లు!

ఈ సంభాషణను బట్టి హరిజనులు ముఖాముఖి బ్రాహ్మణులతో మాట్లాడరాదని, పంచాయితీ బోర్డు హరిజన మెంబరైన గంగయ్య తన ప్రెసిడెంట్‌ను అడగడంతో వాడికి కోపం వచ్చి తిట్టుగా మాట్లాడడం, నీక్కూడా మాలాగా జాతకం కావాల్సివచ్చిందా అని ప్రశ్నించడం, మనసులోని అసూయ, ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్‌లుతో దళితులు రాజ్యాధికారానికి వస్తున్నారని బాధతో మనం రిజర్వుడు వస్తే ఎమ్మేల్యే సీటుకూడా వస్తుందని ఆచారిని గదమాయించి చెప్పడం జరుగుతుంది.నేటి సమాజంలో కూడా చాలామంది అగ్రకులాలవారు రిజర్వేషన్ పేరుతో చులకనగా మాట్లాడటం జరుగుతూనే వుంటుంది.

రవళి నవలలో రవళి రాణి, మంజుల వనజలు స్నేహితురాళ్ళు వారిమధ్య అభిమానం గురించి జరిగిన సంభాషణ

రాణి: కమల్ అంటే నాకెంతె ఇష్టమో తెలుసా? నాకు ఛాన్స్ దొరికితేఅతన్ని గట్టినహగ్ చేసుకుని ఆరెండు కళ్లమీద ఆగకుండా వందేసి ముద్దులు పెట్టుకుంటాను.

మంజు: పాటలు పాడిన బాలు సంగతిఎత్తకేం?....బూకెల్లా బుగ్గలు మనిషి లడ్డులా వుంటాడేకానీ ఆ గొంతు? రేంజ్! లైట్ మ్యాజిక్ పాడతాడు కర్నాటక మ్యూజిక్ పాడతాడు. హిందూస్తానీ, పాప్‌వాట్‌నాట్? రియల్లీ థ్రిల్లింగ్, అలా బాలు ముందు కూర్చుని అతను పాడుతుంటే ఆ లైవ్ సాంగ్‌విని, తన్మయత్వం చెందాలి. అలాంటి అవకాశమే నాకొస్తే అతనికి నాలైఫ్ ఇచ్చేస్తాను.

వనజ: కమల్, బాలూ ఏమండి వీళ్ళల్లో? సీ గవాస్కర్ అతను స్టేడియంలోకి ఎంటర్ అవుతుంటే ఓహ్... ఆ స్టేయిలే వేరు. బ్యాట్ పట్టుకుంటే ఎంతమంది ప్యాన్సు!.... అతనంటే పడిచస్తాను. రియల్లీ ఆయ్ డైఫర్ హిమ్ లైఫ్ లో ఎప్పుడో ఒక్కసారి అతనిదగ్గర ఓ షేక్‌హ్యాండ్ తీసుకోవాలి.

రవళి: షటప్....మీకేమైనా మతులుపోయాయా? కమల్ నటనవృత్తి, బాలుకు పాడటంవృత్తి,

గవాస్కర్ ప్రొఫెషనల్ ప్లేయర్, ఒకడాక్టరూ ఒక ఇంజనీరూ, లాయర్‌లాగే వాళ్ళు బతుకుతున్నారు. వాళ్లకీ ఫ్యామిలీస్ ఉన్నాయి. బాధ్యతనలున్నాయి. ఊరికే ఏదో వూహించేసుకుని, ఊహల్లో వివరించేయటంకంటే ప్రాక్టికల్‌గా ఆలోచించండ్రా.మీరు కోరుకున్న వాటిల్లో ఏం జరిగినా నష్టపోయేది మీరేగానీ, వాళ్లుకాదు.

పై సంభాషణను బట్టి నేట యువతరం అభిమానంపేరుతో విచ్చలవిడిగా ప్రవర్తిస్తుంటారు. అబ్బాయిలు విషయంలో అయితే విలువైన సమాయన్ని వృధాచేసుకోవటం, గొడవలు, చదువులను అశ్రద్ధచేయటం జరుగుతుంది. అదే అమ్మాయిల విషయంలో వారిపై అత్యాచారాలు,మోసగించబడటాలు, బలత్కారాలు కావటం వంటివి జరుగుతాయి. సినిమాహీరోలు గాయకులు, క్రికెటర్స్‌లపై యువత బాగా ఆకర్షితులవుతున్నారు. అవి వారివారి వృత్తులను వారు అందులో బాగారాణించగలుతున్నారు తప్ప టీచర్, లాయర్, డాక్టర్, పోలీస్, డ్రైవర్ వంటి వృత్తులు చేసేవారికన్నా ఎక్కువ కాదని వారిని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరంలేదని వాళ్ళు మనలాంటి మనుషులేనని, వాళ్లని కుటుంబాలు, బాధ్యతలున్నాయని, పిచ్చిపిచ్చి ఊహలతో అభిమానంతో వారికై వెర్రిగా అర్రులు చాచరాదని, వాస్తవంగా ఆలోచించాలని రవళి చెప్పినట్టుగానే నేటి యువత నడుచుకోవాలని తెలుస్తుంది.

శివగంగనవలలో గంగ, ధనమ్మల మధ్య సంభాషణ గంగకుపెళ్ళిచూపులు చూసే సమయంలో జరిగిన సంభాషణ.

ధనమ్మ: ఆడపిల్ల పెళ్ళిఇష్టాఇష్టాలతో జరగదమ్మా! ఆడదానిజీవితం సాఫీగా సాగిపోవాలంటే సొంతంగా ఆలోచించకూడదు. సొంతమైన అభిప్రాయాలు ఉండకూడదు. పెళ్ళైయ్యేదాకా తండ్రి అదుపులో పెళ్ళైయ్యాక భర్త అదుపులో తల్లి అయ్యాక కొడుకుల అదుపులో ఉండిపోతే ఏ గొడవా ఉండదు.

ధనమ్మ: పెళ్లికొడుకును చూసావామ్మా

గంగ: లేదన్నట్టు .....అసలునేను చూస్తేగా...

ఈ సంభాషణలో తన కూతురికి పెళ్లిచేయాలనుకున్న తల్లిదండ్రులు తమ కూతురి ఇష్టాయిష్టాలను పట్టించుకోకుండానే వివాహాలు జరుగుతున్నాయి. నేటిఆధునికకాలంలో కొంతమార్పువచ్చినప్పటికి పూర్తిగా అయితే మార్పురాలేదు. ఆడవాళ్ళు పెళ్ళికి ముందు తండ్రి, పెళ్ళైనాక భర్త, తల్లిఅయినాక కొడుకు సంరక్షణలో ఉంటే ఎలాంటి ఇబ్బందులు రావని సనాతన సాంప్రదాయవాదులు గట్టిగా వాదిస్తారు. అందులో పూర్తినిజంలేదు. స్త్రీకి సరైన అవకాశాలు కల్పిస్తే పురుషునికన్నా కూడా కుటుంబాన్నే నడిపించగలదని నేటిమహిళలు నిరూపిస్తున్నారు.

సమాగమం నవలలో భీమశంకరం, పోలీసులమధ్య సంభాషణ.భీమశంకరం, వేశ్య పారిజాతం ఇంటిలో ఉన్నప్పుడు పోలీసులు రైడింగ్ చేస్తారు. అక్కడ ఇన్‌స్పెక్టర్ హుందాగా ప్రవర్తించకుండా దుర్భాషలాడతాడు. భీమశంకరం పారిజాతాన్ని దగ్గరకు లాగి తలలో మల్లెపూలు పీకేసి జాకెట్‌వెనుక జబ్బమీద చింపేస్తాడు.

ఇన్‌స్పెక్టర్: ఏంటయ్యా అది....మా ముందే న్యూసెన్స్?

భీమశంకరం: న్యూసెన్స్ నేను చేయలేదు. నేను రోండో ఆటసినిమా చూసి వీధివెంబడి వస్తుంటే అరుపులు వినబడ్డాయి. ఈ ఇంటిలోనుంచి ఏంటని నేను వచ్చేసరికి నువ్వూ నీ కానిస్టేబుల్ కలిసి ఒంటరిగా ఉండే ఆడదాన్ని ఇలా హింసిస్తున్నారు. ఆమె నన్ను చూసి హెల్ప్ హెల్ప్ అని అరిచింది.నేను లోపలకు వచ్చాను. మీఇద్దరూ నామీదే తిరగబడ్డారు.... ఈ కథకు ఈమె సాక్షం అంటాడు.

ఇన్‌స్పెక్టర్: మీలాగ చదువుకున్నవారుకూడా ప్రాస్టుట్యూషన్‌న్ని ఎంకరేజ్ చేస్తే ఎలా సార్?

భీమశంకరం: చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేందుకు ప్రయత్నంచేయకు చట్టాన్ని అమలుచేయడానికి ప్రయత్నం చేయి. ఇమ్మోరల్ ట్రాఫిక్ యాక్టుకింద ఒక స్త్రీపై కేసుపెడితే ఆమెకు శిక్షవిధించడంతోపాటు ఈ రొంపులోకి మళ్ళీరాకుండా బతికేమార్గంచూపించాలి ప్రభుత్వం. ఒకే వ్యక్తిమీద కేసులుమీద కేసలుపెట్టి జరిమానా వేస్తారు. ఆ జరిమానాలు ప్రభుత్వానికి సోర్స్‌ఆఫ్ ఇన్‌కమ్. ఆలంచాలు మీకు ఒక సోర్స్‌ఆఫ్ ఎక్స్ట్రా ఇన్‌కంమ్ కాకూడదు.

ఈ సంభాషణనుబట్టి సమాజంలో పోలీసుల తీరుకళ్ళకు కట్టినట్టు రచయిత సి.యస్.రావు చిత్రించారు. పోలీసులు రక్షకులు రక్షకుల పేరుతో ఎన్నోలంచాలకు అకృత్యాలకు తెరతీస్తారు. ప్రభుత్వాలు వేశ్యావృత్తిలో ఉన్న స్త్రీలకు ఉపాధిని చూపించడంలో విఫలం అవుతున్నాయని కోర్టులోవేసే జరిమానాలు ప్రభుత్వాలకు ఒక ఆదాయంగా కనిపిస్తుందికానీ వేశ్యవృత్తిని విడనాడేటట్లు చేసేపథకాలు చేపట్టడడంలేదని తెలుస్తుంది.

ఆ విధంగానే ప్రేమమజిలీలు, కాంచనకుటీరం, హంసమంజీరాలునవలల్లో కూడా మరిన్ని సంభాషణలు ఉన్నాయి.

## 5.8.రచయిత అనౌచిత్యాలు:-

రచయిత కూడా సమాజంలోని వ్యక్తే కాబట్టి రచయిత కూడా జీవితంలో ఎన్నో ఆటుపోట్లు,ఇబ్బందులు ఎదుర్కొంటారు.వారికి కష్టాలు,కన్నీళ్ళు,తప్పులు,ఒప్పులు,గొడవలు అన్నీ వుంటాయి.ఒక వ్యక్తి రచయిత అయినంత మాత్రాన తప్పులుచేయరని,అన్నీ ఒప్పులే చేస్తారని అనుకొవాల్సిన అవసరంలేదు.రచయిత సాహితీసృజనను చేసిటప్పుడు ఎంతో తన

మనసును,బుద్ధిని మథించి జాగ్రత్తగా అలోచించి కథను,నవలను,నాటకాలన్ని,కవిత్వాన్ని రాస్తాడు.ఎంతో జాగ్రత్తగా సాహితీసృజనను చేసినప్పటికి ఎక్కడో ఒకచోట తెలిసో తెలియకో ఏమరపాటుతోనో,ఏదో చెప్పాలనే తొందరలోనో,కొన్ని తప్పులు చేస్తుంటారు.దానికి వారిని విమర్శిస్తూ,నిందించటం తగదు.చక్కగా వారి పొరపాట్లను తెలియజేసినట్లయితే మరోసారి ఆపొరపాటు జరగకుండా జాగ్రత్తపడతారు.

సి.యస్.రావుగారు కూడా తన నవలల్లో కొన్ని అనౌచిత్యాలను చేసారు.వాటిని గురించి చర్చించడమే తప్ప రచయితను వ్యక్తిగతంగా,దూషించటంగాని,తప్పులను ఎత్తిచూపించి వారి స్థాయిని తగ్గించి మాట్లాడటంగాని,నావుద్దేశ్యంకాదని తెలియజేస్తున్నాను.పరిశోధకునిగా ఆ అనౌచిత్యాలను చర్చించటం సమంజసం అని నేను భావిస్తున్నాను.

శివగంగ నవలలో దొరయ్య,వర్ధనమ్మలు భార్యాభర్తలు.వారికి సంతానంకలుగదు.ఆ విషయం గురించి,వారి వివాహం అయిన సంవత్సరాల గురించి రచయిత ఏమరుపాటుగా వున్నాడని తెలుపుతున్నాను.

వర్ధనమ్మకు పెళ్ళయి ఏడేళ్ళయినా ఇంతవరకు ఆవిడకడుపు పండలేదు అని ఒక పాత్రచేత అనిపిస్తాడు.(పుట:300)

దొరయ్య పాత్రచేత 'నాకు పెళ్ళయి పదేళ్ళయింది.....ఐదేళ్ళు కట్టుకున్న పెళ్ళాంతో నికార్సుగానే కాపురం చేసాను.ఆ అయిదేళ్ళలో అక్కడరాని కడుపు నీ దగ్గర రావడం అనుమానించ విషయం అని తన వుంపుడుగత్తె పారిజాతం దగ్గర అంటాడు.(పుట:357)

ప్రేమమజిలీలు నవలలో నారాయణరావు భార్య లక్ష్మి,లక్ష్మి పుట్టినరోజుఅక్టోబరుఆరు ఆరోజున నారాయణరావు తన కొత్త ఫ్యాక్టరీ లక్ష్మీమార్క్ ఎరువుల కంపెనీ స్థాపిస్తాడు.(పుట:258)

నారాయణరావు తన కథను తన భార్య లక్ష్మి మరణానికి కారణం తానేనని బాధపడుతూ తన కథంతా తన కొడుకు మురళీతో 'మీ అమ్మ పుట్టినరోజు జనవరి మూడో తారీఖు అనిచెప్తాడు. (పుట:283)

హంసమంజీరాలు నవలలో భాష మొత్తం సరళగ్రాంథికంలో నడుస్తుంది.కథాకథనంలో చక్కగా నడుస్తుండగా పుట:125లో అర్జంటు అనే ఆంగ్లపదం ఆసంభాషణలో కృతకంగా వుంది. అర్జంటు అనే పదం పుట:40లో కూడా లక్ష్మీ అనే పాత్రచేత పలికించటం అనౌచిత్యం.

కాంచనకుటీరం నవలలో రాజారాజశేఖరం,రాజేశ్వరి దంపతులకు తొలిబిడ్డగా రాజేష్ జన్మిస్తాడు.రాజేష్ పుట్టిన మూడేళ్ళకు చైతన్య పుడతాడు(పుట:70)కాని రాజేష్ పన్నెండేళ్ళ వాడయ్యాడు,చైతన్యకు పదేళ్ళు (పుట:103)అని ఒక సందర్భంలోవాడారు.

ఈనవలలోనే శ్రావణి తన గతాన్నంతా వివరిస్తుంది.కళ్యాణికి వరుసకు బావేకావచుగానీ ఆరాజా రాజశేఖరంగారి మనమడు కాంచనకుటీరానికి వారసుడు....(పుట:216)నిజానికి ఇక్కడ కళ్యాణి అనికాదు భారతి పేరును వాడాలి.బంధుత్వం దృష్ట్యా క్రాంతిబాబుకు మేనత్త కళ్యాణి అవుతుంది.ఆమె కూతురు భారతికి బావ అవుతాడు క్రాంతిబాబు.ఇక్కడ రచయిత కాస్త ఏమరుపాటు పడ్డారని తెలుస్తుంది.

సమాగమం నవలలో వేణుగోపాల్,శ్రావణిలు రాష్ట్రస్థాయి సాంస్కృతికపోటీల్లో పాల్గొనడానికి హైదరాబాదు వస్తారు.ఆరోజు పోటీలులేవని కార్యక్రమనిర్వాహకులు చెప్పడంతో సితార హోటల్లో విశ్రాంతి తీసుకుని సాయంత్రం అందరూ కలిసి సెలయేరుకు వెళ్తారు.(పుట:406).ఇక్కడ రచయిత చిత్రించిన సితార హోటల్ పంజాగుట్టలో వుంది. రామోజీఫిలింసిటీ ఆ రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయి.ఇక్కడ రచయిత సి.యస్.రావుగారు ఏమరుపాటుగా వున్నారని తెలుస్తుంది.ఎందుకంటే విద్యార్థులు సాయంత్రం విహారానికి వెళ్ళాల్సిన సన్నివేశం వుంది.అప్పుడు అక్కడ సెలయేరును చిత్రించటం జరిగింది.

# ముగింపు

సమాజం ఎన్నో వైరుధ్యాలను,సంఘర్షణలను కల్గియున్న సంక్లిష్టమైనరూపం. సమాజ ప్రతిబింబమే సాహిత్యమైనపుడు సమాజానికీ,సాహిత్యానికీ అవినాభావ సంబంధం వున్నప్పుడు సామాజిక చైతన్యాన్ని కల్గించడమే సాహిత్యం యొక్క ప్రధాన లక్ష్యంఅవుతుంది. కవులు,రచయితలు తమకు కావాల్సిన వస్తువును సమాజం నుండే తీసుకుంటారు.తిరిగి ఆ సమాజాన్నే చైతన్యపరుస్తారు.ప్రతి రచయితకు తనకంటూ ఒక దృక్పథం వుంటుంది.అది ఏర్పడడానికి ఏదో ఒక బలమైన కారణం వుండి తీరుతుంది.

అభివృద్ధికి,చైతన్యానికి మార్పుకు మారుపేరుగా నిలిచిన గోదావరి ప్రాంతంలో పుట్టిన రచయిత సి.యస్.రావుగారు అన్ని రకాల సాహిత్య ప్రక్రియల్లో రచనావ్యాసంగాలను పండించిన బహుముఖప్రజ్ఞాశాలి.ఆయన రచనలు కాలక్షేపం కోసం రాసినవి కాదని,ఒక లక్ష్యం,ఒక ప్రయోజనం కోసం రాసినవని తెలుస్తుంది.ఆయన రచనలన్నీ జీవితానుభవాల నుండి పుట్టడమే గాక ఒక సామాజిక స్పృహను కలిగి రాయబడ్డాయి.ఆ రచనలన్నీ అట్టడుగు బతుకు జీవుల వ్యథలను,కథలను,పేదవారి సమస్యలను వస్తువులుగా స్వీకరించారు.

మానవత్వానికి మించిన మతంలేదని మనిషిపట్ల ప్రేమ,సమాజంపట్ల బాధ్యతతో భవిష్యత్ ప్రపంచాన్ని మార్చడమే సాహిత్యం లక్షణం.సమాజంలోని వ్యక్తుల ఆర్తి,ఆవేదన, ఆక్రోశాలు,సంఘర్షణలు,వ్యధలు,బాధలు,కష్టాలు,కన్నీళ్ళు,పల్లెపదాలు,మట్టిమనుషులపై వున్న ప్రేమ,అమాయకత్వం,కులాలమధ్యవుండేపోరు,తిరగబడలేని స్త్రీవ్యవస్థ,భూస్వాముల దౌర్జన్యాలు, స్త్రీపురుషసంబంధాలు,గ్రామాలలో వుండే రాజకీయాలు ఎంత మొండిగా,పట్టుదలలు, మనుషుల మీద వున్న నమ్మకం మొదలైన వాటినన్నింటిని దృష్టిలో వుంచుకుని ఆవేదనతో, ఆర్ధ్రతతో రాసిన సాహిత్యం మనకు కనిపిస్తుంది.

రచయితలు,ప్రజల గురించి ఆలోచించి ప్రజలకోసం రాస్తారు అనే మాటలను ప్రతి రచయితలు ఎప్పుడూ గుర్తించుకోవాల్సిన మాట.సామాజిక బాధ్యత కలిగిన వుండి సమాజాన్ని చైతన్యాన్ని కలిగించడం ప్రతి రచయిత బాధ్యత కాబట్టి మారుతున్న సమాజంలోని మార్పులను గమనిస్తూ మనిషి సామాజిక జీవనంలో,విశ్వాసాలలో,ఆలోచనల్లో,అభిరుచుల్లో,ఊహకందని పరిణామాలు సంభవిస్తున్నాయి.ఇవన్నీ సాహిత్యంలో ప్రతిఫలించి దానిని ప్రభావితం చేయడంలో ఆశ్చర్యంలేదు.

పాశ్చాత్య సంస్కృతి ప్రభావితమై ఆధునికయుగం ఆరంభమవడంతో మహావేగంగా మారిపోతున్న సమాజంలోని సంప్రదాయాలను,మార్పులను సంస్కరించుకోవాల్సి వుంది. ఆచారాలు మారినంత మాత్రాన త్వరగా మన ఆలోచనలు మారటంలేదు.ఆ కారణంచేత

సంఘర్షణ ఏర్పడుతుంది. ఈనాటి సమాజంలో ధనానికి ప్రాధాన్యత పెరగడంతో దానివల్ల ఒకతరానికి,మరొకతరానికి ఆలోచనల్లో మనస్తత్వాల్లో వున్న తేడాలవల్ల కుటుంబాలలో అలజడులు,గొడవలు ఆరంభమవుతున్నాయి.

సామాజిక జీవితాన్ని వున్నది వున్నట్లు చిత్రించే ప్రక్రియ నవల.నవలలో ఒక కాలాన్ని,ఒక తరానికి చెందిన విషయాలను సమగ్రంగా వ్యక్తీకరించవచ్చు.అవిధంగా సి.యస్.రావుగారు రాసిన పన్నెండు నవలల్లో వున్నటువంటి సాంఘిక జీవితాల చిత్రణ విపులంగా కనిపిస్తుంది.కాంచనకుటీరంనవలలో జమిందారుల వల్ల సమాజానికి ఎంత నష్టం జరుగుతుందో,వారి వల్ల ఒకతరం వ్యక్తులు అనాధలు కాబడుతున్నారని,వారి హోదాలకు ఎందరో బలిఅయ్యారనే విషయం తెలస్తుంది.హంసమంజీరాలు నవలలో సాంప్రదాయాలకు, మారుతున్న విలువలకు మధ్య జరిగిన ఘర్షణను తెలుపుతుంది.రాతిపువ్వు నవలలో నాటక కళారంగంలోని సటీనటుల చీకటి జీవితాలు,నాటకకళారంగంపై నేటి సమాజంలోవున్న చిన్నచూపును తెలుపగా,అమ్మకావాలి నవలలో అమ్మల యొక్క గొప్పతనాన్ని,బిడ్డలకోసం వారి త్యాగాలను రచయిత చక్కగా తెలిపారు.కమలమ్మకమతం నవలలో భూస్వాముల దౌర్జన్యాలను,పాలేర్ల దోపిడీచేసే విధానాలను తెలుపుతుంది.రవళి నవలలో అభిమానం హద్దులు దాటితే జీవితాలు నాశనం అవుతాయని,మనసును చలించకుండా నిగ్రహించుకోవాలనే వుపదేశం కనిపిస్తుంది.శివగంగ నవలలో ప్రేమ విషయంలో పేదవారికి,ధనవంతులకు తరతరాలుగా జరుగుతున్న ఘర్షణలను,కులాలమధ్య,మతాలమధ్య,జరిగే సంఘర్షణలకు తెలపటం జరిగింది.ప్రేమమజిలీలు నవలలో పల్లెటూరినుండి పట్నానికి వచ్చిన మనుషుల ప్రవర్తనలతోపాటు వారు కొత్తగా నేర్చుకునే అన్ని అలవాట్లు,పద్దతులు,వ్యసనాలను గురించి యువతదారి తెప్పుతున్న విశృంఖల మోహం యొక్క రూపాలను,తెలుపుతుంది.ఇక చివరగా సమాగమం నవలలో ఒక వేశ్యకుటుంబంనుండి వచ్చిన స్త్రీలను,సాంప్రదాయిక కుటుంబీలకు బంధుత్వాల ద్వారా తమ కుటుంబాలలోకి ఆహ్వానించే క్రమంలో జరిగే ఘర్షణలను తెలుపుతుంది.

ఈ విధంగా సి.యస్.రావుగారు తన నవలల ద్వారా సమాజానికి,సమాజంలోని ప్రతి ఒక్కరికి చైతన్యాన్ని కల్గించడానికి నవలలను ఒక సాధనంగా మలుచుకున్నారు.మారుతున్న కాలంలోపాటు మారుతున్న సాహత్య ప్రమాణాలకు,నైతికవిలువలకు నూతన భాష్యాలు చెపుతున్న నేటితరం రచయితలు,కవులు ప్రగతిశీలదృక్పధాన్ని సానుభూతితో,సంస్కారహృదయంతో అర్ధం చేసుకోవాలి.సామాజిక బాధ్యత కలిగివుండి చైతన్యాన్ని కల్గించడం ఈనాటి మేధావులైన విమర్శకుల,రచయితల బాధ్యత.

# ఉపయుక్త గ్రంథాలు


1. అడవి బాపిరాజు నవలాసాహిత్యానుశీలనము; ఆచార్య మన్ననసత్యనారాయణ, శ్రీజపబ్లికేషన్స్,గుంటూరు.
2. అనుశీలన;సాహిత్యవ్యాసాలు;వల్లంపాటివెంకటసుబ్బయ్య,హైదరాబాదు బుక్‌ట్రస్ట్, హిమాయత్‌నగర్,హైదరాబాదు,ప్ర.ము. 1985.
3. అస్తిత్వవాదం; అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి,పల్లవిపబ్లికేషన్స్,డా॥ఎ.ప్రేమ్‌చంద్ కాంప్లెక్స్, అశోక్‌నగర్,విజయవాడ-10.ద్వితీయ ముద్రణ,2011.
4. ఆంధ్రనవలాపరిణామము; డా॥బొడ్డుపాటి కుటుంబరావు,
5. ఆలయాలు అచటివిశేషాలు; పాటిబండ్ల వెంకటపతిరాయలు; శ్రీనికేతన్‌కాలనీ,బంజారాహిల్స్, రోడ్‌నెంబరు. 3,హైదరాబాదు,ము.జులై. 2001
6. కథలబడి కథాసాహిత్యఅలంకారశాస్త్రం; బి.యస్.రాములు
7. కవిత్వతత్త్వవిచారము;కట్టమంచిరామలింగారెడ్డి
8. కొడవటిగంటి కుటుంబరావు సాహిత్యవ్యాసాలు సంపుటం; కూర్పు.కృష్ణాబాయి,ప్రసాద్; విప్లవరచయితల సంఘం,ఆంధ్రప్రదేశ్,ప్ర.ము.మే2001.
9. చారిత్రక భౌతికవాదం; వి.కెల్లెయంకొవల్జోన్,అను.రాచమల్లు రామచంద్రారెడ్డి, ప్రగతిప్రచురణాలయం,మాస్కో,1979.
10. జయంతిపాపారావు కథానికాతత్త్వం-ఆచార్య సి.రాజమౌళి
11. తెలుగు నవల-సమకాలీనత;ఆర్.యస్.సుదర్శనం,ఆంధ్రప్రదేశ్‌సాహిత్యఅకాడమీ, భారతి,ఏప్రిల్,72,సంపుటి-49.సంచిక-4.
12. తెలుగునవలావికాసం;డా॥మొదలి నాగభూషణశర్మ, ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ, హైద్రరాబాదు,ప్ర.ము. 1971.
13. తెలుగునవలానుశీలనం; ఆచార్య ముదిగంటి సుజాతారెడ్డి
14. తెలుగు నవలల్లో సామాజిక చైతన్యం; డా॥పి.సంజీవమ్మ,అభ్యుదయ రచయితల సంఘం, కడప,ప్ర.ము. 1985.
15. తెలుగు పర్యాయపద నిఘంటువు; డా॥జి.యన్.రెడ్డి;సత్యశ్రీప్రచురణలు,నలందానగర్, తిరుపతి,ద్వి.ము.జనవరి1991.
16. తెలుగు సాహిత్యనవలావికాసం; డా॥పుల్లాభొట్లవేంకటేశ్వర్లు,వై.యస్.ప్రెస్,ఖమ్మం,1974.
17. తెలుగు సాహిత్యచరిత్ర; డా॥ద్వానాశాస్త్రి;విశాలాంధ్రపబ్లిషింగ్‌హౌస్. హైదరాబాదు,2011.

18.తెలుగు సాహిత్యచరిత్ర; ఆచార్య వెలమలసిమ్మన్న,దళితసాహిత్యపీఠం,
పెదవాల్తేరు,విశాఖపట్టణం,2006.
19.తెలుగులో ఉద్యమగీతాలు;డా॥యస్.వి.సత్యనారాయణ, విశాలాంధ్రపబ్లిషింగ్‌హౌస్,
హైదరాబాదు,2005.
20.తెలుగులో జానపద కళారూపాలు; మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి,పొట్టిశ్రీరాములు తెలుగు
విశ్వవిద్యాలయం,హైదరాబాదు,2005.
21.తెలుగు నృత్యకళాసంపద;ఆచార్య కె.కుసుమారెడ్డి;కుసుమా ప్రచురణలు,
హైదరాబాదు,ప్ర.ము. 2009.
22.తెలుగు నవల; అక్కిరాజు రమాపతిరావు,ఆంధ్రప్రదేశ్‌సాహిత్యఅకాడమీ,సైఫాబాద్,
హైదరాబాద్500004,మార్చి1986.
23.తెలుగు నవలల్లో కుటుంబజీవనచిత్రణము;డా॥సి.ఆనందారామం,నవజ్యోతి పబ్లికేషన్స్,
ఏలూరురోడ్,విజయవాడ,ప్ర.ము. 1979.
24.తెలుగునవలా సాహిత్యంలో మనోవిశ్లేషణ;కోడూరి శ్రీరామమూర్తి,కిరణ్ కిశోర్ ప్రచురణ,
బొబ్బిలి,విజయనగరంజిల్లా,1979.
25. తెలుగు నవల నూరు సంవత్సరాలు;సంకలనాలు,ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమి,
కళాభవనం,హైదరాబాదు,1973.
26. తెలుగు నవల-మనోవిశ్లేషణ;డి.విద్యేశ్వరి,నితిన్ ఎంటర్‌ప్రైజెస్,విద్యానగర్,
హైదరాబాదు,1980.
27.నవల ప్రజలు;మూలం రాల్ఫ్‌ఫాక్స్,అను.వల్లంపాటివెంకటసుబ్బయ్య,నవచేతన పబ్లిషింగ్
హౌస్,హైదరాబాదు,మే. 2015.
28.నవలా విమర్శ;ఆచార్య సి.ఆనందారామం,పద్మావతి ఆర్ట్‌ప్రింటర్స్,గాంధీనగర్,
హైదరాబాదు,డిసెంబరు. 1994.
29.నవలాశిల్పం; వల్లంపాటి వేంకటసుబ్బయ్య,విశాలాంధ్రపబ్లిషింగ్‌హౌస్,విజ్ఞానభవన్,
బ్యాంకుస్ట్రీట్,హైదరాబాదు,ద్వి.ము. 1994.
30.నవలా-నవలావిమర్శకులు;ముదిగొండ వీరభద్రయ్య,మూసీ సాహిత్యసాంస్కృతిక చారిత్రక
మాసపత్రిక పబ్లికేషన్స్,లింగంపల్లి,కాచిగూడ,హైదరాబాదు,అక్టోబరు2000.
31.పద్మపురాణం-అను.శ్రీపాతూరి సీతారామాంజనేయులు,శ్రీవెంకటేశ్వరఆర్షభారతిట్రస్టు,
గురుకృప,1-10-140/1,అశోక్‌నగర్,హైదరాబాదు-500020.

32.బలివాడకాంతారావు నవలలుపరిశీలన; ఆచార్య జి.యోహాన్‌బాబు,దీప్తేజపబ్లికేషన్స్,
పెదవాల్తేరు,విశాఖపట్టణం,53008;ప్ర.ము.మే2001.

33.మన పండుగలు; డా॥వేదవ్యాస, వేదవ్యాసభారతి,వేదవిశ్వవిద్యాలయం,దుద్దుకూరు,
2003,ద్వి.ము.జనవరి1995.

34.ముదిగంటి సుజాతారెడ్డి రచనలు సమగ్రపరిశీలన;డా॥పి.త్రివేణీ,తెలంగాణ
విశ్వవిద్యాలయం,నిజామాబాదు.

35.రాజశేఖర చరిత్ర; కందుకూరివీరేశలింగంపంతులు; రోహిణిపబ్లికేషన్స్,కోటగుమ్మంవీధి,
రాజమండ్రి,2009.

36.రుంజమ్రోగుతూనే వుంది; ఆచార్య పులిగొండసుబ్బాచారి,

37.విశ్వనాధనవలాశిల్పము; డా॥మంచికలపాటి ప్రసన్నాంజనేయులు,విద్యానగర్‌పోస్ట్,
కోటమండలం,నెల్లూరు-524413.ప్ర.ము.జూన్2007.

38.విజ్ఞానసర్వస్వంరెండవసంపుటం;సంపా.తూమాటిదోణప్ప,పొట్టిశ్రీరాములుతెలుగు
విశ్వవిద్యాలయం,హైదరాబాదు,1988.

39.సమాజం-సాహిత్యము; ఆర్.యస్,సుదర్శనం,చిత్తూరు జిల్లా రచయితల సహకార ప్రచురణ
సంఘం,చిత్తూరు,ప్ర.ము.అక్టోబరు.72.

40.శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు;సంపా.తూమాటిదోణప్ప,పొట్టిశ్రీరాములుతెలుగు
విశ్వవిద్యాలయం,హైదరాబాదు,1988.

41.సాంఘిక నవల-కథనశిల్పం;డా॥సి.మృణాళిని,తెలుగుపరిశోధనప్రచురణలు,
గాంధీనగర్,హైదరాబాదు, ప్ర.ము.ఫిబ్రవరి1988.

42.సాహిత్యప్రయోజనం;కొడవటిగంటి కుటుంబరావు,విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
విజయవాడ,1969.

46.సాహిత్యంలో వస్తుశిల్పాలు;త్రిపురనేని మధుసూదనరావు,పరస్పెక్టివ్‌పబ్లిషర్స్,
హైదరాబాదు,1997.

వివిధ పత్రికా వ్యాసాలు:

సాక్షి పత్రిక,

ఈనాడు దిన పత్రిక

చతురు మాస పత్రిక,

విపుల మాస పత్రిక.

రచయితతో ముఖాముఖి పరిశోధన విషయాలను సేకరిస్తున్న సందర్భంగా కొన్ని ఛాయాచిత్రాలను పొందుపరచడమైంది.




రచయిత సి.యస్.రావు–సూర్యమణి దంపతులు




రచయిత సి.యస్.రావు దంపతులతో పరిశోధకుడు




రచయితను ముఖాముఖి చేస్తున్న పరిశోధకుడు

# సాహితీ సమాలోచనం

సంపాదకులు

**కలవకుంట ఈశ్వరబాబు**

**డా.కె.లక్ష్మణ**

**ప్రియాంక ప్రచురణలు**

సాహితీ సమాలోచనం

ప్రతులు: 500

ప్రథమ ముద్రణ : 2014

©సంపాదకులు

వెల: 150/-

ప్రతులకు:

కలవకుంట ఈశ్వరబాబు

ఫోన్: +91 9441644462

డా,కె.లక్ష్మణ

ఫోన్: +91 9952952172

ISBN : 978-81-922335-8-1

ప్రచురణ:

ప్రియాంక ప్రచురణలు, ఇంటినెం.10-4-37/1

గిర్మాజీపేట, వరంగల్ - 506002

ముద్రణ:

విజయవాణి ప్రింటర్స్

చౌడేపల్లె - 517 257

# విషయసూచిక


ముందుమాట iii

1. రామాయణం-రాయబార ఘట్టాలు 1

– ఆచార్య జి.వి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి

2. రామాయణంలో ఇంద్రుని బ్రహ్మహత్యాపాతక విభాగం కథ – పరిశీలన 6

– ఆచార్య మర్రెబోయిన జయదేవ్

3. జాషువా రచనలు – సామాజిక స్పృహ 13

– ఆచార్య డి.వి.శ్రవణ్ కుమార్

4. కె.రామలక్ష్మి సాహిత్య దృక్పథం 19

– డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్

5. రాయలసీమ నవలలు – సామాజిక దృక్పథం 2001 నుండి 2010 మధ్య వెలువడిన నవలలు 25

– డాక్టర్ యస్.చిన్నరెడ్డయ్య

6. మాతృభాషలో విద్యా బోధన – ఆవశ్యకత 30

– డా.వన్నె గోపాల్

7. తాత్విక నేపథ్య కావ్యంగా "పిపాసి" 35

– డా॥ యం.హరికృష్ణ

8. నిఘంటు నిర్మాణం-అనువాద పాత్ర 41

– తోట వెంకటస్వామి

9. మేలుకొలుపు గీతాలు – ప్రేమానురాగాలు 50

– డాక్టర్ ఎం.మురళి

10. దిగంబర కవిత్వం-రాజకీయ దృక్పథం 56

– డాక్టర్ మానమ మునిరత్నం

11. గురజాడ కవితా వైశిష్ట్యం 62

– డాక్టర్ కె.లక్ష్మణ




6-33

12. పోతన భాగవతము - గోపికలు 69
- కలవకుంట ఈశ్వరబాబు

13. కొలకలూరి ఇనాక్ సాహిత్య సేవ 76
- గల్లా జ్యోత్స్న

14. యాదవుల జానపద కళలు - మందెచ్చుల వారి ప్రదర్శన పద్ధతి 81
- ఆరాల. లింగమల్లయ్య

15. తెలుగు పత్రికారంగం - మహిళాతరంగం 87
- ఆరాల సైదులు

16. వల్లంపాటి విమర్శనా దృక్పథం 93
- శ్రీమతి ఎస్.మమత

17. డి.కామేశ్వరి కథల్లో మహిళా చైతన్యం 98
- శ్రీమతి యస్.జ్యోత్స్నారాణి

18. సి.యస్.రావు కథల్లో బడుగు జీవుల వెతలు 103
- రాజబోయిన శ్రీనివాసరావు

19. తెలుగులో బంధుబోధక పదాలు-విశ్లేషణ 109
- శ్రీమతి పి.రేఖ

20. "తెలుగు సాహిత్యంలో అనేకార్థక కావ్యాలు - ఒక పరిచయం" 114
- జె. రాయమల్లు

21. తెలుగు కథల్లో సంస్కృతి ప్రపంచీకరణ ప్రభావం 120
- శ్రీమతి మేడమోని అలివేలు

22. ఇంటర్నెట్‌లో తెలుగు పత్రికలు 126
- కె. శాంతయ్య

23. మహాభారతం - మానవీయ విలువలు 132
- ఇ.వాసు

వ్యాసకర్తల చిరునామాలు 139

ఈ పుస్తకంలో ప్రచురితమైన వ్యాసాలలోని విషయాలకు, వివరాలకు ఆయా రచయితలే బాధ్యులు.

# సి.యస్.రావు కథల్లో బడుగు జీవుల వెతలు

**- రాజబోయిన శ్రీనివాసరావు**

సామాజిక స్పృహతో కథలు రాసే కొద్దిమంది రచయితలలో సి.యస్.రావు గారు ముఖ్యుడు. రచనా వ్యాసంగం అనేది జీవితానుభవాల నుండే ఆవిర్భవిస్తుంది. సి.యస్.రావు గారి కథలు కూడా జీవితానికి దగ్గరగా ఉండటమే కాదు అవి జీవిత వాస్తవాల నుండే పుట్టాయి. పేదప్రజల సమస్యలను దగ్గరి నుండి చూసి బడుగు జీవుల వెతలను కథలుగా సి.యస్.రావు గారు రాసారు.

**రచయిత పరిచయం:-** సి.యస్.రావు అసలు పేరు చింతపెంట సత్యనారాయణ రావు తూర్పుగోదావరి జిల్లా మాధవరాయుడుపాలెంలో రామారావు,సత్యవతి దంపతులకు 1935 డిసెంబర్ 20న జన్మిచారు. మాధవరాయుడు పాలెంలో పాఠశాల విద్యను కాకినాడ పి.ఆర్.జి కాలేజిలో బి.ఎ ను,మధ్యప్రదేశ్‌లోని సాగర్ విశ్వవిద్యాలయంలో ఎమ్.ఎ ను పూర్తిచేశారు.ఎకనామిక్స్ లెక్చరర్‌గా పదవీ విరమణ చేసి ప్రస్తుతం హైద్రాబాద్‌లో స్థిరపడ్డారు.

**సాహితీజీవితం:-**నటుడిగా,నాటక,సినిమా,కథ,నవలారచయితగా పేరొందిన సి.యస్.రావు గారు బహుముఖప్రజ్ఞాశాలి. ఆయన 18 నవలలు, 100 కథలు, 25 నాటకాలు,25 నాటికలు,10సినిమాలు,15టి.వి.సీరియల్స్‌కు కథలు ఎన్నో వ్యాసాలు రాసి సాహిత్యంలో తనదైన ముద్రను సాధించారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో సన్మాన సత్కారాలతో పాటు,నందినాటకోత్సవ అవార్డులను పొందారు.ప్రతి రచయితకు ఒక ప్రాతినిధ్యరచన ఉంటుంది. ఆ రచయిత ఎన్ని నవలలు రాసినా నాటకాలు రాసిన, ఎన్ని కథలు రాసినా వాటిలో బహుళప్రచారాన్ని పొందిన ఒక రచననే విమర్శకులు, పాఠకులు గాని చెబుతుంటారు. సి.యస్.రావు విషయంలో 'ఊరుమ్మడి బతుకులు' అనే రచననే ఆయన ప్రాతినిధ్య రచనగా చెప్తారు. ఊరుమ్మడి బతుకులు అనగా ప్రేక్షక పాఠకులకు వెంటనే మదిలో మెదిలే రచయితగా సి.యస్.రావుగారు బహుళ ప్రాచుర్యాన్ని పొందారు. ఈ రచనతో సి.యస్.రావు గారు అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలను చిత్రించారు.ప్రతి రచనలోనూ బడుగుజీవుల జీవుల వెతలనే కథలుగా మలిచారు.శ్రీశ్రీ రాసిన"పతితులారా,భ్రష్టులారా బాధాసర్పదష్టులారా అన్న వాక్యాలు నూటికి నూరుపాళ్ళ సి.యస్.రావు కథల్లో కన్పిస్తాయి. వీరి కథలను రాజకీయ, జీవితపోరాట,దోపిడి,అంటరాని కథలు, బడుగుల చైతన్యం కథలుగా వర్గీకరించవచ్చు.

**రాజకీయ కథలు:-** అధికారంతో అందలమెక్కి ప్రజాధనాన్ని రాజకీయ నాయకులు ఎలా దోచుకుంటున్నారో చూస్తూనే ఉన్నాం. ఎన్నికల్లో గెలవటం కోసం ఎలాంటి పనులకైన

వెనుకాడరు. ఈ రాజకీయ నాయకులు కుల,మతం,ప్రాంతం,మద్యం,డబ్బు వంటి మొదలైన వాటినే ప్రాతిపదికగా చేసుకొని ఎలా గెలవాలో అని ఆలోచిస్తుంటారు.

"మంచి కళ్ళ జోళ్ళు కొనుక్కోండి" కథలో బస్సులు లేని కాలంలో మస్తాను గుర్రం బండి ఉండేది. దానిమీద జనం ప్రయాణం చేసేవారు. దాదాపు రోజుకి ఇరవై రూపాయలు సంపాదించేవాడు. తన తిండికి, తాగుడికి బట్టకి, పదిపోగా గుర్రందానాకి, పచ్చిగడ్డికి కొంతఖర్చుపెట్టి మిగిలింది దాచేవాడు మస్తాను.అతన్ని ఆ గుర్రాన్ని చూసేవారికి కన్నుల పండుగగా ఉండేవి. కాలం మారింది. బస్సులు వచ్చాయి. జట్కాబండికి గిరాకి తగ్గింది. మస్తాను అతని గుర్రం చిక్కిపోయాయి. పచ్చిగడ్డి తిన్న గుర్రం ఎండు గడ్డిని తినేది కాదు. మస్తాను బాగా ఆలోచించి తీర్థంలో ఆకుపచ్చరంగు కళ్ళజోడు కొనుక్కోచ్చి గుర్రం కళ్ళకు తగిలించాడు. గుర్రానికి ఎండుగడ్డి పచ్చిగడ్డిలా అగుపించి తినడం మొదలు పెట్టింది. మస్తాను బతకడం కోసం ఒక గ్లాసుడు మంచినీళ్ళుతాగే వాడని గుర్రం కథను కనకరాజు ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ప్రజలకు చెప్పాడు. కనకరాజు ఈ కథలో ఓటర్లు గుర్రంలాంటి వారని మోసం చేయడం చాలా సులభమని నాయకులు భావిస్తుంటారు. నాయకులు ఇచ్చే మాయాహామీలు వాగ్దానాలు రంగురంగుల కళ్ళజోడు లాంటివని నిజదృష్టిని చూసే మంచి కళ్ళజోళ్ళను కొనుక్కోవాలని రచయిత సెటైర్‌గా ఈ కథను సంధించారు.

"పావులు పాములుగా మారిన కథలో" అన్ని ఊళ్ళ మాదిరిగానే రెడ్డిపాలెం గ్రామంలో కూడా పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ ఊరి పెత్తందార్లయిన సూరన్న,నరసయ్య కోసం ఊరిజనం రెండు వర్గాలుగా చీలుతుంది.ప్రత్యర్థులిద్దరు డోలక్‌మేళాల ఊరెగింపులతో ఎదురెదురు పడి కొట్లాడుకుంటారు. ఆ గొడవలో సూరన్న పెద్దపాలేరు కొడుకు రాజిగాడి తలబద్దలై చనిపోతాడు. రాజిగాడి చావుకు ఒక విశిష్టతను ఆపాదించి శవాన్ని ఊరేగించి ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకుని ప్రెసిడెంట్‌గా గెలుస్తాడు సూరన్న అంతలో అసెంబ్లి ఎన్నికలు రావటంతో పెద్దపెద్ద నాయకులు దేశం మీద పడతారు. రెడ్డిపాలెం నియోజకవర్గం ఎం.ఎల్.గా నిలబడిన వ్యక్తి సూరన్న,నరసయ్యలకు పదవులు పంచి రాజీకుదుర్చుతాడు. ఇద్దరూ కలిసి ఒకే కారులో తిరిగి తమకు రాజీకుదుర్చిన వ్యక్తికే ఓటువేయమని జనానికి చెబుతాడు. వారికోసం రెండుగా చీలిన మాలపల్లే,శెట్టిబలిజపేట జనాలకు కనువిప్పు కలిగింది. పెద్దవాళ్ళు పెద్దవాళ్ళు ఒకటని కాలికి కత్తి కట్టి కోడిపుంజును, కోడిపుంజు మీదికి వదిలినట్లు మనోళ్ళని మనోళ్ళమీదకే ఉసి గొల్పారని ప్రజలు తెలుసుకున్నారు.పెద్దవాళ్ళ చేతిలో పావుల్లా బ్రతికినవారంతా పగబట్టిన పాముల్లా బుసలు గొట్టడానికి సిద్ధమయ్యారు. ఎన్నికల చదరంగలో నాయకులు బడుగు బలహీన

ప్రజలను పావులుగా వాడుకుంటారని రచయిత ఈ కథలో తెల్పాడు. "ఇప్పుడు వీస్తున్న గాలి"కథలో ఆలయ ప్రవేశం చేయాలనుకుంటున్న మాలలను అడ్డుకోవాలని ఆ ఊరి పెత్తందారులైన సుబ్బన్న ఆలోచన చేసి మాలపల్లిలోని నూతిలో నీళ్ళు తోడుకోమని మాదిగపేట జనాన్ని ఎగదోస్తాడు. మాలలు, మాదిగలు కోట్లాటకు దిగుతారు. సంఘసంస్కర్తయిన ఆ ఊరి ప్రెసిడెంతు ప్రకాశం వారి ఇరువురి మధ్య గొడవలను మాన్పించి తను దగ్గరుండి వారిని ఆలయ ప్రవేశం చేయిస్తాడు. మాలపల్లిలోని బావినీళు ళ్ మాదిగలు తోడుకునే ఏర్పాటు చేస్తాడు. సామాజిక ఆధిపత్యం కోసం పెద్దకులాలవారు పేదల మధ్య వైషమ్యాలను సృష్టించి, తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తారు అనేది ఈ కథ ద్వారా తెలుస్తుంది.

"భస్మసింహాసనం" కథలో అధికారాన్ని అధిష్టించే నాయకుల లీలలు అతి విచిత్రంగా ఉంటాయి. ఎన్నికల్లో గెలవటం కోసం మాలపల్లిని తగులబెట్టించి, వారిని ఆదుకున్నట్లుగా నటించి వారికి తాత్కలికంగా తిండి, బట్ట, గూడును కల్పించి తద్వారా అధికారాన్ని కైవసం చేసుకున్న నారాయణమూర్తి దౌర్జన్యాన్ని కళ్ళకు కట్టినట్టు చిత్రించారు.

**2. జీవిత పోరాట కథలు :-** రెక్కాడితేకాని డొక్కాడని పరిస్థితి పేదల పరిస్థితి నాలుగు రూపాయల కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కొందరి బడుగుల వెతలే ఈ జీవిత పోరాట కథలు.'పూల పిల్ల' కథలో ధవళేశ్వరం ఆనకట్ట దిగువన వేమగిరి బ్రిడ్జి కట్టాక ఆ ప్రాంత ప్రజల జీవన స్వరూపమే మారిపోయింది. నర్సరీలు, పూలతోటలు,మల్లెతోటల,సువాసనలతో కలకల్లాడుతూ ఉంటుంది. సాయంత్రం ఆ బ్రిడ్జి మీద కొందరు పిల్లలు రోడ్డున పోయో వాహనాలను ఆపుతూ మల్లెపూలను అమ్ముతూ ఉంటారు. పూలమ్మె ఒక పిల్ల రోడ్డు దాటుతూ లారీకింద పడి చనిపోతుంది. వాహనదార్లు కొనే మల్లెపూల కోసం తన ప్రాణాన్నే పణంగా పెట్టింది. ఆ మరుసటి రోజు నుంచి యదావిధిగానే పూలమ్మె పిల్లలు రోడ్డుకు అటు ఇటు పరిగెడుతూ అమ్ముకుంటూనే ఉన్నారు. బడుగుల ఈ జీవిత పోరాటాలు కొనసాగుతూనేఉంటాయి.

" రాళ్ళెత్తిన వాళ్ళు" కథలో ఆలమూరు బ్రిడ్జిని కట్టేసమయంలో ఇంజనీర్ ప్రసాద్‌రావు దాని కాంట్రాక్టర్ గజపతిరాజు పనిని త్వరగా పూర్తిచేయించాలని రాత్రనక, పగలనక కూలీలతోపనిచేయిస్తున్నాడు. కూలీలమేస్త్రీ కనకయ్య ఒక స్తంభానికి సిమెంట్ వేస్తున్నప్పుడు పరంజా తిరగబడి కూలీ పుల్లయ్య కాలు తెగిపోయింది. దాంతో అవిటివాడౌతాడు. తిరిగిపనిలోకి వెళ్ళలేని స్థితి. కనకయ్య జాలిపడి గజపతిరావుతో మొరపెట్టుకోగా గోడౌన్ దగ్గర వాచ్‌మెన్‌గా చేరమంటాడు. కొత్త పిల్లర్ల నిర్మాణం కోసం నీటి ప్రవాహాదిశను మార్చడానికి యిసుక బస్తాలు నీళ్ళలోకి వేస్తుంటే అవికొట్టుకుపోతున్నాయి. ఇంజనీర్

ఒక పడవని ఇసుక బస్తాలతో లోడి చేయించగా అది మునగడానికి సిద్ధంగా ఉండగాకూలీలు ఎవరూ దాని దగ్గరకు వెళ్ళడంలేదనిగజపతిరావు కూలీలను గర్జిస్తున్నాడు. దానితో యజమాని మెప్పు పొందాలని అవటివాడైన పుల్లయ్య ఇసుకబస్తా నెత్తిన ఎత్తుకుని కాలు దేక్కుంటూ పడవెక్కి, తూలి పడ్డాడు. నెత్తిమీద బస్తా గుండెల మీదకు జారటంతో బస్తా బరువుతో పడవ దానితోపుల్లయ్య జలసమాధయ్యాడు. ఆ దృశ్యాన్ని చూసి తల్లడిల్లుతున్నకూలీలతో గజపతి పదిమందికి ఉపయోగపడే పనిలో పుల్లయ్య త్యాగం చేసాడని అంటాడు. అదేవిధంగా నీటిలోని పిల్లర్లకు తీసిన గోతిలోకి దిగి మట్టితీసేపనిలో ఉన్న శంకర్ పిళ్ళైలు కూడా జలసమాధి అవుతారు. బ్రిడ్జి పూర్తయింది. బ్రిడ్జి ప్రారంభోత్సవంచేసిన రాజకీయ నాయకుల పేర్లు కన్పిస్తాయి. ఈకథలో శ్రీశ్రీ అన్నట్లు "తాజ్‌మహల్ నిర్మాణానికి,రాళ్ళెత్తిన కూలీలెవరు?"తాజ్‌మహల్ నిర్మాణానికేకాదు, ప్రతి భవననిర్మాణానికికూలీలశ్రమదానముబలిదానాలుఉంటాయనే విషయంతెలుస్తుంది.

**3. దోపిడి కథలు:-** బడుగులెప్పుడు బలవంతుల చేతిలో దోపిడికి గురవుతూనే ఉంటారు. వారు పేదల శ్రమను దోచుకుంటూనే ఉంటారు. "రాజనీతికథలో" ప్రతి సంవత్సరం లాగానే వరికోతలకాలంలో కూలీలుతూర్పు నుండివస్తారు. కూలీలమేస్త్రీ కొండయ్య కాస్త చదువుకున్నవాడు. ఆప్రాంతంలోనారాయదు, నరసయ్య, సూరన్నలు పెద్ద భూస్వాములు. వారు ఏటామాదిరిగానే మగవారికి మూడు రూపాయలు,ఆడవారికి రెండున్నర అనికూలీరేటుకట్టగా,కొండయ్య శ్రమలో ఆడ,మగా తేడ లేకుండాఇద్దరికి సమానంగా నాలుగు రూపాయలివ్వాలంటాడు. దానికి వారు ఒప్పుకోరు. నారాయుడు కొడుకు కృష్ణమూర్తి కూలీలు అడిగిన రేటుకే ఒప్పుకుని తీసుకెళ్తాడు. పదిహేను రోజులకు సరిపడ కిరాణ సరుకులను షావుకారుల వద్ద అరువుకు ఇప్పిస్తాడు కృష్ణమూర్తి కోతపనులు పూర్తయ్యాక కిరాణా లెక్కల ఖర్చులు పోగా మిగిలింది కూలీలకు ఇస్తారు. ఏటా మూడు రూపాయలు కూలిఉన్నప్పుడు కంటే నాలుగురూపాయలకూలీఉన్నప్పుడు వారి చేతికొచ్చిన ఆదాయంతక్కువయింది. దీనికి కారణం కృష్ణమూర్తి, షావుకారులతో కలిసివారికి అధిక ఖర్చులు చూపించి కూలీల ధనాన్ని శ్రమను దోచుకున్నాడు. ఈ కథచదువుకున్నతరం భూకామందులకొత్తరకం దోపిడి విధానాన్ని బట్టబయలు చేసింది.

**4. బడుగుల చైతన్య కథలు:-**పేదవారనిబలహీనులనివారిపై ఆధిపత్యం చెలాయించే భూస్వాములను ఎదుర్కొన్న బడుగులు చైతన్యవంతులైన కథలు. "ఊరుమ్మడిబ్రతుకులు"కథలోఊరుమ్మడి డబ్బులతో కట్టించిన సావిడిలో ఊరు మొత్తానికి వ్యవసాయపు పనిముట్లు తయారు చేసే ఊరుమ్మడి మనిషి కమ్మరి గనయ్య నోరూవాకూ లేని వాడు. ఏడాదికి ఒకసారి కుప్ప నూర్పిడికి మాత్రమే ధాన్యంకోలుస్తారు జనం

కొలిచినంత పట్టుకుని వస్తాడే కానీ ఎప్పుడు నోరు తెరిచి ఎవరినీ అడిగే వాడు కాదు. రాత్రికి కొంచెం అన్నం వండుకుని ఆ చుట్టు ప్రక్కల ఉన్నఇంటిఆడవాళ్ళిచ్చిన పచ్చడితో కూరతోనో కాలం గడిపేవాడు. ఆ ఊరి భూస్వాములు రమణయ్య, కృష్ణయ్యలు వారికి గన్నయ్యే కమ్మరి పక్కవూరి కమ్మరి నాగయ్య చెల్లెలు రత్నాన్ని గన్నయ్య పెళ్ళి చేసుకుంటాడు. రత్నం కాస్త కండపుష్టి కలది. అందమైనది ఏడాది తిరిగేసరికి ఒక బిడ్డకు తల్లి అయ్యింది. ఆఇద్దరు కామాందులు రత్నంపై కన్నెసి అత్యాచారం చెయ్యబోతే గెన్నెయ్య ఆ ఇద్దరు కామాందుల్ని ఒకరితరువాతఒకరిగాచంపెశాడు. ఒక్క రావణాసురుణ్ణి చంపిన రాముడు దేవుడైతే ఇద్దరు రావణాసురుల్ని చంపిన గన్నెయ్య కూడా దేవుడే అనే దుష్టశిక్షణా వాదాన్నిగన్నయ్య చైతన్యాన్ని ఈ కథలో చిత్రించారు. 'బంగారమ్మ కమతం'కథలోఆస్తికోసం 40 ఏళ్ళ రెండో పెళ్ళి వాడికి 18 ఏళ్ళ బంగారమ్మ భార్యగా వస్తుంది. ఒక కొడుకు పుట్టాక భర్త చనిపోతాడు. కొడుకును ప్రయోజకున్ని చేయటం కోసం పొలాన్ని తన అధీనంలోకి తీసుకుంది. భీమయ్య ఆ ఇంటికి చిన్నప్పటి నుండి పాలేరుగా ఉన్నాడు. మాలవాడైన భీమయ్య భార్య సీతాలు, భీమయ్య బంగారమ్మ కమతాన్ని కంటికి రెప్పల కాపాడుతూ ఆమె ఆస్తిని పెంచటానికి కారకుడౌతాడు. ఇది ఆ ఊరి పెద్దలు మునసబు, కరణానికి మింగుడుపడదు. సీతాలు కూడా బంగారమ్మ కమతంలోనే పనిచేసేది. సీతాలు గర్భవతి అవుతుంది. తనకు లేని శారీరక సుఖం సీతాలుకు ఉందని బంగారమ్మ అసూయ పడేది. ఒక రోజు బంగారమ్మ తన గేదే ఈనుతుందని ఆ రాత్రికి భీమయ్యను చావడిలో ఉండమని ఆదేశిస్తుంది. అదే రాత్రి సీతాలకు ప్రవస నొప్పులు మొదలౌతాయి. ఆమెను ఆసుపత్రికి తీసుకు వెళ్ళెవారు లేక మరణిస్తుంది. భీమయ్య కోసం తనదగ్గరకు కబురు తీసుకు వచ్చిన యువకునితో భీమయ్య తన ఇంటిలో లేడని బంగారమ్మ అబద్ధం చెబుతుంది. ఆ మర్నాడు ఇంటికి వెళ్ళిన భీమయ్యకు విషయం తెలుసుకుని సీతాలుకు అంత్యక్రియలు చేసి బంగారమ్మ మీద ఉన్న కోపం, కసి, పగ, అతని నరనరాల్లోని లావాల ఉడకడంతో తను పెంచిన బంగారమ్మ కమతంలోని చెరుకుతోట మొత్తాన్ని నరికివేస్తాడు. ఏ కమతాన్ని అయితే కంటికి రెప్పల కాపాటి వారికి ఆర్థికతోడ్పాటును అందించాడో అదే కమతాన్ని నరికి వేసి వారిని ఆర్థిక బలహీనులను చేసిన చైతన్యవంతుడైన భీమయ్యను ఈ కథలో చూడవచ్చు.

మనిషికి ప్రాధాన్యతనిస్తూ మనిషికోసమే రాసిన మనుషుల కథలు ఇవి కథల్లోని పాత్రలన్ని సమాజంలో ఉన్న సజీవపాత్రలు సమాజాన్ని సరిదిద్దాలనే ఆశయం పోరాటం,తిరుగుబాటు తప్ప వ్యవస్థను మార్చలేవనే సత్యాన్ని గొంతెత్తి చెప్పాలనే ఆరాటం రచయితలో కన్పిస్తుంది.అందుకే బడుగు జీవుల వెతలకథలు నిప్పురవ్వల కణికలు సి. యస్. రావు కథలు.

సాహితీ సమాలోచనం

**ఉపయుక్త గ్రంథసూచి:-**

1. కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి
2. సి.యస్.రావు కథలు - సి.యస్.రావు కథలు
3. తెలుగు కథకులు కథన రీతులు - మదురాంతకం రాజారాం

# లేఖిన

## సాహిత్య పరిశోధక వ్యాసాలు

**1**

సంపాదకురాలు

**డా॥ పుట్ల హేమలత**



ప్రచురణ

విహంగ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా, రాజమండ్రి

హేలీ ప్రింట్ మీడియా, హైదరాబాదు

అక్టోబరు - **2016**

# లేఖన - 1

# LEKHANA - 1

**EDITED BY PUTLA HEMALATHA**
Year of Publication October,2016

Pages : 230
Price : ₹ 250
$ 10

© Editor

**Publishers**
Vihanga Print & Electronic Media, Rajahmundry.
Haley Print Media, Hyderabad

For Copies :

**Hemalatha Putla,** M.A., Ph.D
86-15-4,G1, Sri Leo towers, Tilak Road,
Rajahmundry- 533103,
Andhra Pradesh (INDIA), Ph: 8143433030
email-vihanga.patrika@gmail.com

**ISBN** : 978-81-920991-32

Printing works :
**Sri Lakshmi Ganapathi Images, Rjy**
Ph : 0883- 2441400

గమనిక : ఈ వ్యాస రచయితలు వెలుబుచ్చిన అభిప్రాయాలకు ఆయా రచయితలే బాధ్యులు. – సంపాదకురాలు.

---

త్వరలో ప్రచురించబోయే లేఖన 2వ సంచిక కోసం సంప్రదించండి
**డా॥ పుట్ల హేమలత,** సంపాదకురాలు, విహంగ సాహిత్య పత్రిక
ISSN- 2278-478 (vihanga.com) vihangamazines@gmail.com
Ph : 9885288630, 8143433030

442

# విషయసూచిక


లేఖనీయం – ఆచార్య ఎండ్లూరి సుధాకర్

సంపాదకీయం – డా॥ పుట్ల హేమలత

| వ్యాసం | వ్యాసరచయిత | పేజి.నెం |
|---|---|---|
| 1. అతడు అడవిని జయించాడు | అత్తలూరి విజయలక్ష్మి | 1 |
| 2. శ్రీపాద రచనల్లో భాషా శైలి | ఎండ్లూరి మానస | 6 |
| 3. విరియాలక్ష్మీపతి నాటకాలు పరిశీలన | కిలారి గౌరినాయుడు | 9 |
| 4. పంచశతి | కె.సుధారాణి | 12 |
| 5. జాషువా చిదానంద ప్రభాతం నాటకం పరిశీలన | మల్లిపూడి వనజ | 17 |
| 6. కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య మంద్రగీత ఆధ్యాత్మికత | చింతల పరశురామయ్య | 21 |
| 7. గురజాడ రచనల్లో సంస్కర్త హృదయం సామాజిక పరిస్థితులు | ఎం. చిన్నితల్లి | 27 |
| 8. "మహాకవి" శ్రీశ్రీ కవిత్వం విప్లవతత్వం | తేళ్ళూరి చిన్నదాసు | 30 |
| 9. దాశరథి రంగాచార్య 'దేహదాసు ఉత్తరాలు' | అనిశెట్టి రజిత | 34 |
| 10. అంబేద్కరిజానికి నిలువెత్తు నిదర్శనం | కొప్పల శైలావతి | 39 |
| 11. తెలుగు భాషలో దేశ్య, అన్యదేశ్య పదాల స్వరూపం | వై. జనార్ధనరావు | 43 |
| 12. ఠాకూర్ బరి మహిళలు జ్ఞానదానందినీదేవి విశిష్టత | శివలక్ష్మి | 48 |
| 13. తెలుగు ప్రాచీన చాటు కవయిత్రులు | అరసి శ్రీ | 55 |
| 14. వేయి పడగలు–నేటి యువతరం | అవధానం సుజాత | 60 |
| 15. అప్పగింతల పాటలు | లక్ష్మీ సుహాసిని | 64 |
| 16. మంగిపూడివారి మాలవాండ్రపాట | డా॥ సింగుపురం నారాయణరావు | 69 |
| | డా॥ రంకిరెడ్డి రామమోహనరావు | 69 |
| 17. రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు సాహిత్య పోషణ | కె.వి.ఎన్.డి.వరప్రసాద్ | 73 |
| 18. చాసో కథల్లో స్త్రీ పాత్రలు | కవిని ఆలూరి | 75 |
| 19. జానపద సాహిత్యంలో బాలల గేయాలు | రుత్తల శ్రీధర్ | 78 |
| 20. గిరిజన చెంచుల శ్రామిక గేయాలు | మురహరి రాథోడ్ | 82 |

21. జయప్రద కథలు - వస్తు వైవిధ్యం -పెరుమాళ్ళ రవికుమార్ 86
23. తెలుగులో దళిత కవిత - డా . పుట్ల హేమలత 90
24. జానపదుల సంస్కృతి - పండుగలు - టి.సుజాత 98
25. స్మైల్ కవిత్వం - వస్తువిశ్లేషణ - మద్దాల పెద్దిరాజు 103
26. నానీలు ఒక పరిశీలన - తాడిమళ్ళ ఆశీర్వాదం 108
27. బహుముఖ ప్రజ్ఞాశాలి సి.యస్.రావు - రాజబోయిన శ్రీనివాసరావు 113
28. దాశరథి కృష్ణమాచార్య కథల్లోని జీవిత సౌధాలు - భండారు విజయ 118
29. శ్రీదాసు శ్రీరాములు రచనల్లో పద్యశిల్పం - యస్.జ్యోత్స్నారాణి 124
30. 'తథాగతుని కథ' నవల - రాజకీయ,సాంఘిక, మత పరిస్థితుల చిత్రణ - పల్లి చిన్నారావు 130
31. వచన కవిత్వము అభివ్యక్తీకరణ - పి.బాల గణేష్ 135
32. నూతన నిఘంటు నిర్మాణాలు-పరిశీలన - డా॥ కె. విజయభాను 139
33. నవీన్ నవల ఉమెన్స్ కాలేజీ-వైవిధ్య పాత్రలు - డా. కొమర్రాజు రామలక్ష్మి 145
34. యార్లగడ్డ మోహనరావు కవితాను శీలన - ఎం.రత్నం 151
35. రాఘవ పాండవీయం - సూరన చెప్పిన శ్లేషలు - పులపర్తి శ్రీనివాసరావు 154
36. నా తల్లి బతుకమ్మ - వద్దేపల్లి సంధ్య 159
37. బోయి భీమన్నప్రబోధాత్మక గేయాలు - ఆర్.సరోజిని 164
38. స్త్రీల సాహిత్యం కథ (1850 -1991) - వి.శాంతి ప్రబోధ 168
39. పపంచీకరణ చేతివృత్తుల కథలు - ఏసుపోగు జాన్‌బాబు 183
40. అనేక కోణాల్లో అమ్మ - డా.అడువాల సుజాత 190
41. జాషువా 'ముంటాజమహలు' - జీవిత తాత్త్వికత -బిరుసు సురేష్ బాబు 194
42. దళితస్త్రీల మనోవేదనను చిత్రించిన కథ 'ఒక విలన్ ఆత్మహత్య' - ఎస్. స్రవంతి 199
43. స్త్రీల జానపద గేయాలు - పరిరక్షణ ఆవశ్యకత - కె.ఎల్.జ్యోతిర్మయి 205
44. స్త్రీవాద సాహిత్య పరిణామం - కవిత్వం -డా॥ పుట్ల హేమలత 211

# బహుముఖ ప్రజ్ఞాశాలి సి.యస్.రావు


- రాజబోయిన శ్రీనివాసరావు

హైదరాబాద్ విశ్వవిద్యాలయం




తెలుగు నేలలోనే గోదావరి ప్రాంతం ఒక విశిష్టతను సంపాదించుకుని అభివృద్ధికి చైతన్యానికి మారుపేరుగా ఉంది. ఆమార్పుకు కారణం కవులు, కళాకారులు, రచయితలు ఎక్కువగా ఉండటమే. వారిరచనా వ్యాసంగాలద్వారా ప్రజలలో చైతన్యాన్ని కల్గిస్తు న్నారు. అలా సాహిత్యంద్వారా ప్రజలను ఉత్తేజితుల్ని చేసి సామాజిక దృక్పథంతో రచనలు చేస్తున్న రచయితలలో సి.యస్.రావు గారు ఒకరు. సి.యస్.రావు బహుముఖప్రజ్ఞాశాలి. నాటకకర్తగా, నవలాకారునిగా, కథారచయితగా ,మాధ్యమాల రచయితగా నటునిగా కూడా ప్రసిద్ధినొందారు. అన్ని రకాల దృశ్య, శ్రవ్య ప్రక్రియల్లో కూడా రచయితగా స్థానాన్ని సంపాదించుకున్నారు. అంతటి ప్రజ్ఞ కలిగిన సి.యస్.రావుగారి బహుముఖీనమైన రచనాసేద్యాన్ని తెలపటమే ఈ ప్రయత్నం. ఒక రచయిత యొక్క సాహిత్యసేద్యాన్ని తెలుసుకోవాలంటే ఆ రచయిత యొక్క సామాజిక జీవితాన్ని, పెరిగిన పరిసరాలను, కుటుంబనేపథ్యాన్ని తెలుసుకోవటం ద్వారా రచయిత యొక్క రచనా క్రమవికాసం,ఆనాటి సాంఘిక పరిస్థితులు తెలుసుకోవచ్చు. సి.యస్.రావు గారిఇంటిపేరు చింతపెంట. అసలుపేరు సత్యనారాయణరావు. ఆ రెండింటిని కలుపుకుని సాహిత్యంలో పొట్టిపేరును సి.యస్.రావుగా కలంపేరుగా మార్చుకుని ఖ్యాతినొందారు.

తూర్పుగోదావరి జిల్లాలోని కడియం మండలం మాధవరాయుడుపాలెం గ్రామంలో చింతపెంట రామారావు,సత్యవతి దంపతులకు 1935 డిసెంబర్ 21న తొలిసంతానంగా సి.యస్.రావుగారు జన్మించారు. ఆ స్వగ్రామంలోనే ప్రాథమిక విద్యను రాజమండ్రిలో యస్.యస్.ఎల్సి వరకు , కాకినాడలో ఇంటర్మీడియేట్, రాజమండ్రిలో ఆర్ట్సుకాలేజిలో పూర్తిచేసుకుని మధ్యప్రదేశ్‌లోని సాగర్‌యూనివర్సిటిలో, ఎం.ఏ.(ఎకనామిక్స్)ను రాజమండ్రిలో బి.ఇ.డి.చదువును పూర్తి చేసుకున్నారు. బి.ఇ.డి చదువుతున్నప్పుడే 1956మే 5న మేనమామకూతురు సూర్యమణితో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒకకుమార్తె సంతానం ఉంది.

బి.యి.డి. పూర్తిఅయిన తర్వాత మాధవరాయుడుపాలెంలోనే ప్రాథమిక పాఠశాలలో కొంతకాలం పనిచేసారు. అప్పుడే ఆ గ్రామం ప్రత్యేక పంచాయితిగా

ఏర్పడడంతో ఆ గ్రామ ప్రజలు కోరిక మీద తన తండ్రి రామారావు గారి అనుమతితో రావుగారిని ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడ్డారు. అలా రాజకీయరంగ ప్రవేశం చేసి అయిదేళ్ళు గ్రామాభివృద్ధికి ఎంతో కృషిచేసారు. గ్రామాలలోని ప్రజల మొండితనం, పట్టుదలలూ, కులాల సంఘర్షణలు, ఎలా ఉంటాయో అర్థమయిందని అవే తన భావి జీవితంమీద, భావిరచనా వ్యాసంగంమీద ఎంతో ప్రభావాన్ని కల్గించినాయి అంటారు సి.యస్.రావుగారు. సి.యస్.రావుగారు సర్పంచ్‌గా పదవీకాలం ముగిసిన తర్వాత హైద్రాబాద్‌లో లెక్చరర్‌గా పనిచేసి, అక్కడే రిటైర్‌అయ్యారు.అప్పటికే అతితక్కువగా రచనలు చేస్తున్నారు. హైద్రాబాద్‌లో త్రిపురనేని గోపీచంద్‌గారబ్బాయి రమేష్ స్థాపించిన గోపిచంద్ ఆర్ట్స్ సంస్థద్వారా నాటకపోటీలు నిర్వహిస్తూ నాటకకళాకారులను ప్రోత్సహిస్తుండేవారు.నటునిగా సి.యస్.రావుగారికి రమేష్‌తో స్నేహంకుదిరింది. అలా నాటక కళాకారునిగా పేరొందారు.

**నాటకకర్తగా సి.యస్.రావు:-**

ప్రజాహృదయాలను సూటిగా స్పందింపజేసే శక్తినికల్గిఉన్న నాటకం ప్రక్రియను తెలుగునాటక కర్తలు ఎందరో సుసంపన్నం చేసారు. నాటకం సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నో మార్పులు చెందుతూ ఏకాంకిక, నాటికలుగా రూపాంతరం చెందింది. సి.యస్.రావు నాటకాలన్ని సామాజిక చైతన్యంలోనే రాసారు. ఆయన రాసిన నాటకాలు,నాటికలు మొత్తం 20. రావుగారు రాసిన నాటిక, నాటికలు అన్నీ ప్రదర్శింపబడి ప్రేక్షకుల మన్ననలు పొందాయి. కొన్నింటిని నంది బహుమతితోపాటు, రాష్ట్రఅకాడమీ అవార్డులు వచ్చాయి. ఈ నాటకాలలోపాల్గొన్న ఎందరో నాటక కళాకారులు, నటులు,ఉత్తమనటులుగా గుర్తింపబడి,సినిమా రంగానికి వెళ్ళటం జరిగింది. సి.యస్.రావుగారి రూపకాలలోని ఇతివృత్తాన్ని బట్టి అయిదురకాలుగా వర్గీకరించవచ్చు.

**1. రాజకీయ నాటకాలు.:-** రాళ్ళకునోళ్ళువస్తే, ఇప్పుడువీస్తున్న గాలి కళ్ళుతెరండిరా?

**2. సాంఘిక నాటకాలు:-** ఊరుమ్మడి బతుకులు, మానాన్నకావాలి, ప్రాణం ఖరీదు, ప్రశ్న, దుర్గ,కోటేల్లో

**3. చారిత్రక నాటకాలు:-** జాతీయజ్యోతి, శ్రీకృష్ణదేవరాయ విజయం, తిరగబడ్డ తెలుగుగడ్డ, భాగవతపోతన.

**4. హాస్య నాటకాలు:-** గర్నమెంటు గిత్త, లవ్‌పాఠాలు, కోతికి కొబ్బరికాయ, విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు,

5. **పద్య.నాటకాలు:-** అన్నసూక్తం,

**కథారచయితగా సి.యస్.రావు:-** రావుగారు నూటికి పైచిలుకు కథలు రాసారు. వారికథలన్నీ జీవితానుభవం నుండేపుట్టాయి. నా కథలు ఒకలక్ష్యం, ఒకప్రయోజనంకోసం రాసినానని చెప్తారు. వారిది గోదావరి ప్రాంతం కాబట్టే కథల్లో గోదావరి వరదపొంగుతుందని, అవి కథల రూపంలో వెలువడ్డాయని తెలుస్తుంది. ప్రజల జీవితాలగురించి క్షుణంగా, అతి సూక్ష్మంగా, పరిశీలించారు. కాబట్టే వారికథల్లో అదే ఆవేశంతోపాటు సాంఘిక న్యాయంకోసం తపన కనిపిస్తుంది.

**సి.యస్.రావు రాసిన కథలను 8 విధాలుగా వర్గీకరించవచ్చు.**

1.**రాజకీయ కథలు:** భస్మసింహాసనం, కోడికేసు, దారితప్పిన తెలిపి, మంచికళ్ళజోళ్ళుకొనుక్కొండి, అబద్ధంఅధికారం.

2. **దళిత కథలు:** పావులు పాములుగా మారినవేళ, మార్పుకి మార్గం, ఇప్పుడువీస్తున్నగాలి,

3. **వేశ్యల కథలు:** పారిజాతం, గంజాయిగొట్టాలు, కుసుమయజ్ఞనం, మళ్ళీఎప్పుడొస్తారు,తొలిరాత్రి.

4. **దోపిడి కథలు:** మంత్రసాని, గుమ్మడి గింజలు, ముసలెద్దు, పేవ్‌మెంట్, రాజనీతి, మల్లెమొగ్గ, వేట.

5. **జీవిత పోరాట కథలు:** రాళ్ళెత్తిన వాళ్ళు, పూలపిల్ల, గుర్రం ఓడిపోయింది. పరధా, రాజీ,

6. **సంస్కరణ కథలు:** దేవుడితో ఇంటర్‌వ్యూ, ప్రశ్న, తీర్థం, అర్పణ, నీడలేని దేవుడు, మనీషి, నమ్మకం.

7.**మానవ సంబంధకథలు:** దోసెడుమల్లెలు, తీయని చేదుపుట, తీయనిఆకలి, మనుషుల్లోదేవేడు, ఖాళీకుర్చీ,

8.**బడుగుల చైతన్యకథలు:** ఊరుమ్మడి బతుకులు, బంగారమ్మ కమతం, కొరడా, లాంగ్‌బెల్, కొండమీద పెళ్ళి

**నవలాకారునిగా సి.యస్.రావు:** కథారచయితగానే కాకుండా నవలా రచయితగాకూడా సి.యస్.రావు గొప్ప పేరు సంపాదించుకున్నారు. వారు రాసిన మొత్తం నవలలు 12. అలభ్యాలు 3.ఆ నవలలను నాలుగు రకాలుగా విభజించవచ్చు.

1. **సాంఘిక నవలలు:-** హంసమంజీరాలు, కాంచన కుటీరం, ప్రేమమజిలీలు, సమాగమం, శివగంగ,

**2. స్త్రీ నవలలు :-** అమ్మకావాలి, రాతిపువ్వు, రవళి,
**3. దళిత నవల:-** కమలమ్మ కమతం
**4. అలభ్య నవలలు :-** అగ్నిపర్వతం, తపస్వీ, సమాగమం,

ఈయన నవలల్లో 5నవలలు చతుర మాసపత్రికలో ప్రచురించారు. చతురమాసపత్రిక నెలకు ఒక నవలా పరిచయంగా 36 సం॥నుండి వెలువడుతూనే ఉంది. అందులో తొలి నవలగా సి.యస్.రావుగారి కమలమ్మ కమతం నవల ముద్రించటంకావటం విశేషం.

**దృశ్యమాధ్యమ రచయితగా సి.యస్.రావు:-**

సి.యస్.రావును మీడియా రైటర్ అనే పేరుంది. ఎందుకంటే వారు ఎన్నో రచనలు మీడియా మాధ్యమానికి ఇచ్చినవే. అవిఅన్నీ సినిమాలుగా, టీవి.సీరియల్స్‌గా రేడియో సీరియల్స్‌గా , టెలీఫిలిమ్స్‌గారావుగారికి ఎంతో పేరును తీసుకురావటమేగాక ఎన్నో అవార్డులు వచ్చాయి. ఈనాటి సినిమా రంగంలో అగ్రశేణి కథానాయకుడిగా ఉన్న మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ప్రాణంఖరీదు' చిత్రానిక రచయిత సి.యస్.రావుగారే రావుగారు రాసిన సినిమాకథలు ప్రాణంఖరీదు , ఊరుమ్మడి బ్రతుకులు, నాయకుడు వినాయకుడు, మల్లెమొగ్గలు, కమలమ్మ కమతం, మొదలైనవి. రేడియో, టి.వీ సీరియల్స్‌గా శిఖరదర్శనం, గణపతి, రాజశేఖరచరిత్ర, ఏగూటిచిలక, విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు, డామిట్‌కథ అడ్డం తిరిగింది, కన్యాశుల్కం, మొదటి నీను మొదలైనవి రాసారు. ఊరుమ్మడిబ్రతుకు సినిమాలు, బంగారు నంది అవార్డుతోపాటు, ఉత్తరప్రాంతీయ చిత్రంగా పురస్కారాన్ని పొందింది

**ఇతర ప్రక్రియల రచయితగా సి.యస్.రావు:-**

రావుగారు కథలు,నవలలు , నాటకాలు, దృశ్యమాధ్యమ రచనలేకాకుండా సంపాదకునిగా వ్యాసకర్తగా, పాటలరచయితగా, గొప్పపేరుపొందారు. సి.యస్.రావు రాసిన తొలివ్యాసం 'చూపులు' అడవిబాపిరాజు వానకథపై సమీక్ష, చతురపత్రిక స్థాపించి 30 సంవత్సరాలు సందర్భంగా చతుర నవలారంగ విన్యాసంపై వ్యాసం, తెలంగాణా, రాయలసీమ, కోస్తామాండలికాలల్లో పోరంకి దక్షిణామూర్తి, ఆధునిక తెలుగుసాహిత్యంలో హాస్యం, భమిడిపాటి కామేశ్వరరావు ప్రహసనాలకు ముందుమాటలు, యిరవైఐదు వసంతాల రసరంజనీ, ప్రతిభకు బందీ, విశ్వనాథ చిన్నకథలు నా అనుభూతి .మొదలైన వ్యాసాలు రాసారు. ఇంకా పిల్లలకోసం బాలగేయాలు, నవ్వులు పువ్వులు పత్రికల్లో పిల్లలగేయాలు, రాజీబుజ్జీ గేయాలు, ఏగూటిచిలుక పాటలు, మొదలైనవి రాసారు.

రాజకీయ నాయకుల అధికార దాహాన్ని, అవినీతిని ఎండగడుతూ ఓట్లపండుగ పేరుతో పాటలు రాసారు.

**" దింపుతామురోయి -గద్దెదింపుతామురోయ్...**

**రోడేత్తనని చెప్పి - కంకరు గుట్టలు పెట్టి**

**రాళ్ళనెక్లెసు నువ్వు - పెళ్ళానికి చేయించావు**

ఎన్నో సాహిత్య సంస్థలలో సభ్యునిగా, కార్యకర్తగా, నాటకకళాకారునిగా, నటునిగా, ఎన్నోనాటకాలలో నటించారు. మరెన్నో సంస్థలలో సభ్యునిగా కూడా ఉన్నారు. అనేకక సంస్థలకు ప్రోత్సహకునిగా సి. యస్. రావు గారి సాహితీ వ్యాసంగానికి ఎన్నో రకాల అవార్డులు, పురస్కారాలుతోపాటు సన్మానసత్కారాలు పొందారు. రకరకాల ప్రక్రియలు ఉన్నప్పటికీ అన్నిటికంటే మించింది నాటకం. హృదయానికి హత్తుకునేది కథ, నాటకం, సినిమా, టి.వీ.... వీటిని రాయడంలో ఏది కష్టం అనిపించలేదు. కథెప్పుడు గింజలాంటిది. అది మొలకెత్తినప్పుడు మొక్కగా మారినప్పుడు గింజ మరుగున పడుతుంది. కానీ గింజలేకుండా మొక్కరాదు.

అది చెట్టుగా మారదు కదా! "అక్షరరూపంలో ఉన్న కథకు చదువరుల సంఖ్య పరిమితం. రేడియో నాటకమైతే చదువులేని వారూ ఆస్వాదిస్తారు. నాటకంలో దృశ్యం బలంగా హత్తుకుపోతుంది. కాబట్టి నాటకం నేను భావిస్తాను"అంటారు సి. యస్. రావు. తన రచనలన్నీ సామాజిక ప్రయోజనాన్ని, చైతన్యాన్ని సాధించినప్పుడే తనకు ఆనందం అని సి. యస్. రావుగారు తెలియజేసారు. అన్ని రకాల సాహిత్యప్రక్రియల్లో రచనాసేద్యాన్ని సృష్టించిన బహుముఖ ప్రజ్ఞాశాలి సి. యస్. రావు.

--0--

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సాహిత్య పీఠం

బొమ్మూరు, రాజమండ్రి - 533 124

## మనోజ్ఞ సాంస్కృతిక సాహిత్య అకాడమీ

సంయుక్త ఆధ్వర్యంలో

## జాతీయ సదస్సు

అంశం : అంతర్జాలంలో తెలుగు సాహిత్యం - తేది : 11-12 జనవరి 2017

# ధృవీకరణ పత్రం

ఆచార్య/డా/శ్రీ/శ్రీమతి ......శ్రీ. శ్రీనివాస రావు......పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బొమ్మూరు/మనోజ్ఞ సాంస్కృతిక సాహిత్యఅకాడమీ, రాజమండ్రి సంయుక్తంగా నిర్వహించిన "అంతర్జాలంలో తెలుగు సాహిత్యం" అనే అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ సదస్సులో పాల్గొని......అంతర్జాలంలో సి.యస్.రావు నవల సాహిత్యం...... అనే అంశం మీద వ్యాస పత్రం సమర్పించారు.

ముఖ్యఅతిథి
ఆచార్య ఎస్వీ సత్యనారాయణ
ఉపాధ్యక్షులు

సదస్సు డైరెక్టర్
ఆచార్య ఎండ్లూరి సుధాకరరావు
పీఠాధిపతి, సాహిత్యం పీఠం

ఆత్మీయ అతిథి
ఆచార్య గజ్జా యోహాన్ బాబు
ఆంధ్ర విశ్వవిద్యాలయం

సదస్సు కన్వీనర్
డా॥ పుట్ల హేమలత
ఇన్స్ట్రక్టర్, సాహిత్యం పీఠం

450

# శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల

స్వయం ప్రతిపత్తి

(నేషనల్ ఎసెస్‌మెంట్ & ఎక్రిడేషన్ కౌన్సిల్ నుండి 'ఏ' గ్రేడ్ పొందిన సంస్థ)

**విజయవాడ - 520 010, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్**

ज्ञान - विज्ञानं विमुक्तये

## యోగ్యతా పత్రం

**యు.జి.సి. సౌజన్యంతో**

**తెలుగు విభాగం మరియు ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో**

## జాతీయ సదస్సు

**23 & 24 డిసెంబరు - 2014**

## స్వాతంత్ర్యానంతర
## "తెలుగు నవలా సాహిత్యం-సామాజిక స్పృహ"

ఆచార్య/డా./శ్రీ/శ్రీమతి ఆర్. శ్రీనివాసరావు పరిశోధక విద్యార్థి

హైదరాబాదు విశ్వవిద్యాలయం గారు

స్వాతంత్ర్యానంతర "తెలుగు నవలా సాహిత్యం-సామాజిక స్పృహ" జాతీయ సదస్సులో పాల్గొని

సి.యస్.రావు నవలలు - సామాజిక చిత్రణ అనే అంశంపై

గోష్ఠిపత్రాన్ని సమర్పించారు.

A. Nagajyothi
ఉప సంచాలకులు

ప్రిన్సిపాల్
Principal
Sri Durga Malleswara
Siddhartha Mahila Degree Kalasala
VIJAYAWADA - 10

# మొదటి అధ్యాయం

# సి.యస్.రావు – జీవనరేఖలు

# రెండవ అధ్యాయం

# సి.యస్.రావు నవలలు – వస్తువు విశ్లేషణ

# మూడవ అధ్యాయం

# సి.యస్.రావు నవలలు – సామాజిక చైతన్యం

# నాలుగవ అధ్యాయం

# సి.యస్.రావు నవలలు – పాత్రల చిత్రణ

# అయిదవ అధ్యాయం

# సి.యస్.రావు నవలలు – రచనా శిల్పం

# అనుబంధం

# ఉపయుక్త గ్రంథాలు

